శ్రీ

ఆంధ్ర విజ్ఞానము

(Telugu Encyclopædia)

మొదటి సంపుటము.

ప్రసాదభూపాలుఁడు

(జమీందార్ ఆఫ్ దేవిడి.)



జ్ఞానోదయము.

మొదటికూర్పు 2000 ప్రతులు.

S. R P. WORKS, COCANADA.

1938.

All Rights Reserved
సర్వస్వామ్యసంకలితము

వెల సాదాప్రతి రు. ౭-౦-౦.
మాంచికాగితము ౧౧-౦-౦.

ANDHRA UNIVERSITY

PREFACE

TO

THE ANDHRA VIJNANAM OR THE TELUGU ENCYCLOPAEDIA

BY

Sri Ijjitasar Kandukuri Balasuryaprasada Rao Bahadur
OF DEVIDI.

Sri Ijjitasar Kandukuri Balasuryaprasada Rao Bahadur, the author of this Telugu Encyclopaedia, which I have the proud privilege to introduce to the public, is one of the most remarkable personalities in the Telugu country. He is a member of one of our old and aristocratic families. His fore-fathers in days gone by occupied no less a position than the Ministership of the then Nizams of Hyderabad. The documentary history of the family goes back to 1803 and beyond. But ancientry is not always the most convincing title for consideration. Personal worth is and ought to be the determining factor. And indeed one may remember in this connection the proud boast of Disraeli that he would rather be an ancestor than a descendant!

Sri Balasuryaprasada Rao Bahadur is not merely a Zamindar, which quite a number are, but a scholar of encyclopaediac range and extraordinary thoroughness and a writer of high standing in Telugu. It would be noted that I have already described him as the *author* of this Encyclopaedia. Usually Encyclopaedias are compiled. In this particular instance, it is almost wholly written by our talented Zamindar - an almost superhuman achievement.

To the scholarship obtained by study of books, he has added the grander equipment of wide travel and varied intercourse with people. And even in his travels the scholar predominated over the tourist and he concentrated his attention on the great countries of ancient civilisations, Egypt, Italy, Greece, Arabia and Palestine, the historic watersheds from which cultures have taken their origin and flowed quenching the spiritual and material thirst of humanity in such gracious measure.

Before I say a word or two about this Encyclopaedia in Telugu or *the Andhra Vijnanam*, as he has styled it, I shall refer to his earlier Works, of which the following are noteworthy:—

(1) **Seemanthani Parinayamu**, a Prabhanda in which the Somavara Vrata Mahatyam is expounded.

(2) **Veedhi Natakamu**, a poetical work after the manner of the great poet, Sreenatha.

(3) **Mathula Suthodvaham**, a love poem.

(4) **Prabodha**, a satire on superstition and the conflict between superstition and true knowledge.

This Telugu Encyclopaedia is remarkable for five qualities:—

(1) As already mentioned, it is far more the work of a single author than a compilation of articles by a number of authors. It has thus the unity and charm of personality.

(2) Secondly, the wide range of subjects covered. It is astonishing how one man, even a capacious genius like Sri Balasuryaprasada Rao Bahadur with his enormous library, could have mastered so many topics

(3) Thirdly, the handling of ancient themes according to modern methods of historical and higher criticism, of which in illustration I will just refer to the article on Angiras. Our Vedic and Puranic legends and all Shastras and theories are treated scientifically and critically. And as one would expect from the satirist of superstition, he will not allow his reverence for religion and for the past, which he possesses in ample abundance, to cloud his judgment as historian and philosopher. A devoted worshipper of Siva, he is no less devoted a worshipper of historical and scientific Truth – a fearless thinker and bold rationalist.

(4) Another element of superb excellence is the direct touch with which ancient Hindu historical geography is described. By way of sample, the article on Anga Desa may be studied. The author has visited the place, studied the topography comparing it with the accounts in our books, and with the legitimate exercise of imagination, not wild but trained, has reconstructed the picture of the region immortalised as the scene of Karna's endowed kingship.

(5) Fifthly, the remarkable beauty and power of the author's Prose. This Encyclopaedia is literature. And it will live, if for nothing else, for the imperishable beauty of its Prose.

The first Encyclopaedia attempted in Telugu is the one organised by the late Mr. Komarrazu Venkata Lakshmana Rao and his associates, amongst whom I too figured in a humble advisory capacity, and entitled *The Andhra Vijnana Sarvasvamu.* This great enterprise received the patrnonage, at my request, of the Maharajah of Mysore, whose Government sanctioned a payment of Rs. 300 for each volume published. But unfortunately only three volumes had been compiled and published when poor Mr. Lakshmana Rao passed away from us to the incalculable loss of Telugu History and Telugu Literature. After a lapse of many years, the illustrious philanthropist and patron of letters, Mr. Kasinadhuni Nageswara Rao, took up the broken task, but before he was able to achieve anything distinctive, he too breathed his last; and it is not known what the future of the *Andhra Vijnana Sarvasvamu* is going to be or whether it will have a future.

This Encyclopaedia was to have been a cooperative compilation, a compilation of articles written by specialists in the various subjects, cooperating closely under the Editorship of Mr. Lakshmana Rao. It is sad to reflect that such cooperative enterprises have not proved the success that was anticipated. At any rate, they cost a great deal in time and in money, as witness the great Telugu Dictionary, *The Surya Râya Andhra Nighantu*, on which the Majarajah Saheb of Pithapur has spent a very large sum of money. Of this Dictionary too, only one volume has been published so far; and here again it is not possible to foretell how soon it will be completed and published, though the patronage of the Maharajah of Pithapur is ample insurance against mishaps and failure. Such Telugu Dictionaries as have been completed with commendable regard to economies of time and expense have been those compiled by individuals, of which the classic example in modern times is *The Andhra Sabda Ratnakaramu* of Bahujanapalli Seetharama Acharyulu, a scholar of unsurpassed erudition and perseverence, whose example is in our own day being successfully followed by Sri Kotra Syamala Kama Sastry, whose Dictionary, *The Andhra Vachaspatyamu* is nearing completion.

It is to be fervently hoped that this Encyclopaedia of Mr. Balasuryaprasada Rao Bahadur will not share the tragic fate of its precursor, but will soon be published in full. I know there are trunk loads of Mss. ready for the Press. The work is almost completed; what remains is rapid publication and the avoidance of delays with their attendant risks.

In many respects, the greatest Encylopaedia is the one that heralded the dawn of the French Revolution, and in the production of which the immortal names of Voltaire, Diderot and D' Alembert are connected–an Encyclopaedia of ideas even more than information. This French Encyclopaedia was charged with the dynamite of the personality of the three greatest rationalists of the Eighteenth Century, and no wonder it shook France and, through France, Europe. I do not mean to say that the present Encyclopaedia is at all of the standing and stature of the historic French classic. But it too is charged with the power of personality. It too is characterised by a spirit of rationalistic enquiry and humanitarian outlook. And it too possesses the grace of style in a peculiarly high measure.

For these reasons, I am confident that Balasuryaprasada Encyclopaedia in Telugu or, as I would prefer to call it, the Balasuryaprasada Andhra Vijnana Samhita, will live as long as Telugu lives as an effective factor in the composite structure of Hindu civilization.

ANDHRA UNIVERSITY,
WALTIAR,
25th. April, 1939.

C. R. REDDY.

శ్రీ ఇజ్జత్ అసార్ కందుకూరి బాలసూర్యప్రసాదరావు బహద్దర్,
జేవిడీ జమీన్‌దార్ వారిచే రచింపబడిన

ఆంధ్ర విజ్ఞానము

లేక తెనుగు ఎన్‌సైక్లోపేడియా అను గ్రంథమునకు

పీఠిక

(ప్రస్తుతము ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు వైస్ ఛాన్సలర్‌గానున్న శ్రీయుతులు డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి గారిచే
ఆంగ్లమున వ్రాయబడిన పీఠికకు శ్రీయుతులు డాక్టరు పోచిరాజు రాజేశ్వరరావు యం. ఓ., ఓ. యస్. గారిచే
[illegible])

శ్రీ ఇజ్జత్ అసార్ కందుకూరి బాలసూర్య ప్రసాదరావు బహద్దర్, జమీన్‌దారువారు ఆంధ్రదేశములో మిక్కిలి పేరు ప్రఖ్యాతులుగాంచి గణింపదగిన పురుషవరేణ్యులలో ముఖ్యులు. వారే యీ ఆంధ్రవిజ్ఞాన గ్రంథరచనా ధురంధరులైన కవిబ్రహ్మలు. అట్టి గ్రంథమును ప్రజా సముదాయమునకు పరిచయము జేయగలుగు అవకాశముపొందిన నా భాగ్యమే భాగ్యము.

వీరుమన దేశములో చిరకాలమునుండి పరిపాలించుచు పేరుపడ్డ పెద్ద జమీన్‌దారుల కుటుంబములలో నొకరు. వీరి తాతలును, వారి తండ్రులును, జరిగిపోయిన ఒక కాలమందు హైదరాబాదు నైజామువద్దగ్గర అమాత్యశేఖరులుగానుండి, బిరుదములు పొందిరి. వారి కుటుంబచరిత్రయొక్క లిఖిత నిదర్శనములు, ౧౮౦౩ సం॥ము వరకును, అంతకుముందుగనుకూడ, కానవచ్చుచున్నవి. కాని పురాతనమే సదా విచారణీయమైన బిరుదుగా తలంపరాదు. వ్యక్తిగత గుణశీలములే ముఖ్యముగా గమనింపవలసిన విషయములు. ఈ సమయమున మహామతియగు డిస్‌రెలీగారు "నేను విఖ్యాతిగన్న వంశముయొక్క సంతతి పరంపరలో నొకనిగా నుండుటకన్న, అట్టి వంశమునకు నే నాది పురుషుని గానుండుటకే ఇచ్ఛగింతును", అను గర్వింపదగిన వాక్యములు స్మరింపదగినవి.

శ్రీ బాలసూర్య ప్రసాదరావు బహద్దర్, అనేకులగు ఇతర జమీన్‌దారులవలె ఒక్క జమీన్‌దార్ మాత్రమే కారు: సర్వతోముఖమగు వారి విజ్ఞానము, ఆ విజ్ఞానమందు వారికి గల అసాధారణమగు సంపూర్ణత్వము, వారి తెనుగు రచనా కౌశలమునకు, తెనుగు కవిత్వమునందు మంచి ఉన్నతస్థానము నొసంగినవి.

ఈ ఆంధ్ర విజ్ఞానమునకు కర్తలు ఈ జమీన్‌దారువారని యిదివరకే నేను వ్రాసియున్న సంగతిని గమనింపవలెను. ఇట్టి విజ్ఞానసర్వస్వములు ఇంతవఱకును పలువురు మేధావులచే రచింపబడి, ఒక వ్యక్తిచే క్రోడీకరింపబడుచున్నవి. ఇపు డీగ్రంథ మట్లుగాక, మేధానిధియా శ్రీజమీన్‌దారువారిచే స్వయముగా ఆదినుండి అంతమువరకును వ్రాయబడి, సంపుటీకరింపబడినది. ఈ శక్తి మానవాతీతము.

సంతతగ్రంథావలోకనమువలన గలిగిన తమ పాండిత్యమునకు శ్రీవారు తమవివిధ దేశపర్యటనమువలనను, ఆయా దేశవాసులతో కలసి మెలసి తిరుగుట వలనను, కలిగిన విజ్ఞానకౌశలమును సమన్వయము చేసికొనియున్నారు. వీరి పర్యటనములలోగూడ, శ్రీవారి పాండిత్యదృష్టియే వీరి దేశదర్శన కుతూహలతకంటె అధికముగా కానవచ్చుచున్నది. పురాతన నాగరికతకలకు పుట్టినిళ్ళగు ఈజిప్టు, ఇటలీ, గ్రీసు, అరేబియా, పాలస్టైయిన్, మొదలుగాగల గొప్పదేశములపై శ్రీవారిదృష్టి ప్రసరించెను. చారిత్రక నిదర్శనములతో, ఈ దేశములనుండి, వివిధ నాగరికతా నదీ లలామములు పుట్టి మానవజాతియొక్క ఆధ్యాత్మిక, ఆధి భౌతికపిపాసను తనివిదీరతీర్చి, జగదేక సుందరముగ నీ ప్రపంచములో ప్రవహించినవి.

తెలుగులో వ్రాయబడిన ఈ విజ్ఞానసర్వస్వము, లేక శ్రీ వారిచే నామకరణము చేయబడిన "ఆంధ్రవిజ్ఞానము" అను ఈ గ్రంథరాజమును గూర్చి, ఒకటి రెండుమాటలు నేను వ్రాయకపూర్వమే, శ్రీవారు రచించిన పూర్వగ్రంథములందు క్రింద నుదాహరింపబడిన ముఖ్యమైనవాటిని గూర్చి కొంచెము ప్రసంగింతును.

(౧) సీమంతినీపరిణయము

ఇదియొక మహాప్రబంధము-ఇందు సోమవార వ్రతమాహాత్మ్యము వర్ణింపబడినది.

(౨) వీథినాటకము

మహాకవి శ్రీనాథుని వీథినాటకము ననుసరించియుండును.

(3) మాతులసుతోద్వాహము

ఇదియొక ప్రేమగాథ.

(౪) ప్రబోధ

జ్ఞానమునకును, మూర్ఖత్వమునకును జరిగిన సమరము. సాంఘికాచారములపై వ్రాయబడిన ప్రహసనము—

ఆంధ్రవిజ్ఞానము—ఇది ఈ క్రింద వివరించిన గుణరత్నపంచకములచే విరాజిల్లుచున్నది.

(౧) ఇదివరకే వివరింపబడిన విధముగా, ఈ గ్రంథము పలువురు మేధావులచే వ్రాయబడి సంపుటీకరింపబడినదికాదు. ఒక్క కవిశేఖరునిచే ఆదినుండి అంతమువరకును వ్రాయబడినది. అందువలననే, గ్రంథకర్తయొక్క వ్యక్తిసౌందర్యమును, ఏకత్వమును, అందెల్లెడల వ్యాపించి యున్నది.

(౨) రెండవ విషయము—ఇందు వివరింపబడిన అనంతములైన విషయములు. ఇంతకును ఒక్కవ్యక్తి, ఎంత మేధానిధియైన బాలసూర్యప్రసాదరావు బహద్దరువారైనను, తమకడనున్నదన్న ఎంతగొప్ప గ్రంథభాండాగార సహాయముతోనైనను, ఇంతటి విశ్వతోముఖమైన విజ్ఞానమయమగు గ్రంథరాజమును రచియింపగలుగుట, ఎంతేని ఆశ్చర్య జనకము.

(3) మూడవ విషయము—

పురాతన విషయములను, చారిత్రికమై-ఉత్కృష్టమై-అభినవమైన విమర్శక మార్గములలో చర్చించుట—ఇందుకు నిదర్శనము, ఆంగిరసునిగూర్చి వ్రాసిన సరస రచనయే. మన వేదములు, పురాణములు, అందలి గాథలు, మన శాస్త్రములు, నవనాగరికతా విధానములతో, సైంటిఫిక్ అని పిలువబడే తీక్ష్ణ విమర్శనలతో వ్రాయుట ఎంతేని మోహావహము.

పూర్వాచారములనుగూర్చి ప్రహసనము రచియించిన మన కవిగారు మన మనుకున్నట్లే మతముపైని పూర్వాచారములపైని పూర్తిగా తమకెంత తక్కువకాని గౌరవమున్నను, నిజమైన వేదాంత శాస్త్ర పరిజ్ఞాతయగు చరిత్రపరిశీలనాదక్షునివలె విమర్శన కాలమందు తన మనోదృక్తేజమును అట్టి అజ్ఞాన మేఘములచే నావరింప బడనొల్లడు. మనకవిగారెంతటి శివభక్తులో, అంతకన్న యెక్కువగా చరిత్రాత్మకమైనదియు, నవీనపదార్థవిజ్ఞాన, రాసాయనికాది శాస్త్రజన్యమగు సత్యమునే ఉపాసించుచుందురు—ఆలోచనలలో వీరు భయవిదూరులు, సన్మార్గావలంబకులు.

(౪) మరియొక గొప్ప విషయము—

హిందూదేశముయొక్క ప్రాచీన చరిత్రాత్మకములైన స్థలములను ఈ కృతికర్త స్వయముగ పర్యటనముగావించి, వర్ణించుట; ఇందుకు దృష్టాంతము అంగదేశముగూర్చి వ్రాయబడిన వ్యాసమే. వీరీస్థలమునకు వెళ్ళి చూచిరి. గ్రంథములలో వర్ణింపబడిన దాని కనుగుణముగా నెంత వరకున్నదో కనుగొనిరి. సుశిక్షితమైన తమబుద్ధినివికసింపజేసికొని, తమమనోవీధిని తామెంతదూరము సృష్టింపగలిగిరో, అంతవరకును సృష్టించిరి; దానిని మన ఊహాప్రపంచమునం దెన్నటికిని మరపు రాని, వినశ్వరమైన కర్ణుని దానరాజ్యముగా తన వర్ణనములో కవిగారు పునర్నిర్మాణ మొనర్చిరి.

(౫) అయిదవది:—అగణితసౌందర్యముగల తెనుగు గద్యరచనా నైపుణి. ఈ ఆంధ్ర విజ్ఞానముకూడ ఒక సారస్వతమే. మరేయితర గుణాతిశయమునకు కాకున్నను, ఎన్నంటికిని నాశ నములేని ఆగద్యరచనా సౌందర్యమే చాలు — ఆ గ్రంథరాజముయొక్క అజరామరత్వమునకు!

తెనుగు వాఙ్మయములో మొట్టమొదటి ఆంధ్రవిజ్ఞానసర్వస్వము మ. శ్రీ. కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారును, వీరిమిత్రులును, కలిసి రచింపప్రయత్నించిరి. ఆప్రయత్నములో నేనుకూడ నాకు తెలిసినంత కించిద్జ్ఞానముతో ఒక సలహాదారుడనుగానుంటిని. మైసూరు మహారాజావారు నా ప్రార్థనపై ఆగ్రంథమునకు రాజపోషకులుగానుండి, ప్రకటితమైన ప్రతిసంపుటమునకును రూ.౩౦౦-లు చొప్పున విరాళమిచ్చుటకు వాగ్దాన మొనర్చిరి; కాని మన దురదృష్టమువలన ఆ గ్రంథముయొక్క మూడు సంపుటములు ప్రచురింపబడిన పిదప శ్రీ. కొ॥ వేం॥ లక్ష్మణరావుగారు కీర్తిశేషులైరి. ఇయ్యది తెనుగుచరిత్రకును, తెనుగు వాఙ్మయమునకును అపారమైన నష్టము కలుగజేసినది. అనేక వత్సరములు గడచినతరువాత, దానకర్ణుడను ప్రఖ్యాతిగాంచి, వాఙ్మయములకు రాజపోషకుడుగా నుండిన శ్రీ. కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు మిగిలియుండిన కార్యము పూర్తి చేయుటకు ప్రయత్నించిరేకాని, వారేమాత్రమును ఇందులో జయము గాంచకపూర్వమే, వీరును మృతులైరి. ఇట్లగుట, ఆ యాంధ్రవిజ్ఞానసర్వస్వము యొక్క భవిష్యత్తు ఏమికానున్నదో తెలియ కున్నది. ఇంతకును ఆ గ్రంథమునకు 'భవిష్యత్తు' అని ఒకటి, కలదో లేదో అనుమానమే. ఆ విజ్ఞానసర్వస్వము వివిధవిషయములలో పండితులైన మేధావులచే వ్రాయబడి శ్రీ. లక్ష్మణ రావుగారి సంపాదకీయత క్రింద తయారుకాబడుటకు నిశ్చయింపబడి యుండెను. అట్టిపరస్పర సహా యావలంబనములచే ప్రయత్నింపబడిన యుద్యోగములు అనుకొన్నంతటి విజయములు పొందజాల కుండుట కడు విచారకరము! అట్టి ప్రయత్నములలో, అమిత ధనవ్యయమును కాలహరణమును ప్రాప్తించుచున్నవి. శ్రీ పిఠాపురము రాజాగారు చాల ధనమువ్యయ మొనర్చి ప్రయత్నించిన తెనుగు నిఘంటువు-'సూర్యరాయాంధ్రనిఘంటువు'-కూడ ఈ స్థితిలోనేయున్నది. ఇప్పటికిని ఆ నిఘంటువు యొక్క ఒక్కభాగమే ప్రచురింపబడినది. కాని మిగిలినభాగము పూర్తియయి ఎంతత్వరలో ప్రచురింప బడునో తెలియనవకాశము కానరాకున్నది. శ్రీపిఠాపురమురాజావారి ప్రాపుననుండుటచే, ఇయ్యది జయ ప్రదముగా రావచ్చును. అటుగాక, ఒక్కొక్క వ్యక్తిచే సాధారణమగుఖర్చువెచ్చములకు లోబడి సరియైన కాలములో కూర్చబడి, ప్రచురింపబడిన తెనుగు నిఘంటువులకు దృష్టాంతము ఆంధ్రశబ్ద రత్నాకరమే. అయ్యది సమకూర్చిన కీ॥ శే॥ బహుజనపల్లి సీతారామాచార్యులుగారు గొప్ప పండితులు. పాండిత్యములో వారికిగల నేర్పరితనమునకును, ఓపికకును మించినవారు మరియొకరు లేరు. ఆతని సన్నివిధముల ననుసరించువారు "ఆంధ్రవాచస్పత్యము" రచించుచున్న శ్రీ కొట్ర శ్యామల కామశాస్త్రిగారు. వీరిగ్రంథము అత్యల్పకాలములోనే పూర్తికాగలదని వినుచున్నాము.

శ్రీ బాలసూర్యప్రసాదరావు బహద్దరువారి ఆంధ్రవిజ్ఞానము ఇంతవరకును ప్రియత్నింపబడిన యితర విజ్ఞానములవలెగాక, జయప్రదముగా ప్రచురింపబడునని అందఱ ఆశయమును. ముద్రణకుపెట్టెలతో సిద్ధపరుపబడిన వ్రాతప్రతులు తయారుగానున్నవని నాకు తెలియును. గ్రంథము దాదాపుగా పూర్తియైనది. ఇక 'ఆలస్య మమృతం విషం' అనునట్లు కాలహరణము కాకుండ త్వరగా ముద్రణ మొనర్చుటే మిగిలియున్నది.

ఫ్రెంచి రాజకీయవిప్లవముయొక్క శుభోదయకాలమున జననమొందిన ఫ్రెంచి విజ్ఞానసర్వస్వమే విజ్ఞానసర్వస్వములకెల్ల తలమానికము. వాల్టెయిర్, డిడిరో, డిఅలంబర్ అను మహాకవులు, ఆ గ్రంథరచనాకారణముననే ఆచంద్రార్కమైనకీర్తి వడసిరి. అందు విషయప్రసంగముల కన్న ఉన్నతభావములే అధికముగా కానవచ్చుచున్నవి, ఈ గ్రంథము పైని పేర్కొనబడిన ముగ్గురు మహాకవులయొక్క వ్యక్తిత్వము అను "డైనామేట్" (ఒక మందుగుండ విశేషము) తో నింపబడియుండెను. అందువలన దానితో ఫ్రెంచిదేశము, ఫ్రెంచిదేశముద్వారా ఐరోపా మహాఖండమంతయును. గజగజవణకిపోయినదన్న వింతగాకనుపించదు. ఫ్రెంచివిజ్ఞానసర్వస్వమువలె అంత గొప్పదిగా మన "ఆంధ్రవిజ్ఞాన" మున్నదని నే నన జాలను గాని, ఇదికూడ వ్యక్తిత్వమను ఒకశక్తిచే పూరితమయియే యున్నది. మానవజాతి కళ్యాణమునకు తగిన సన్మార్గాదేశములనే ఈగ్రంథము ఉపలక్షించుచున్నది. ఇందలి గద్యరచనాశైలి వర్ణనాతీతమై యున్నది.

ఈ పైకారణములచే శ్రీ బాలసూర్యప్రసాద విరచితమైన ఆంధ్రవిజ్ఞానసర్వస్వము (లేక బాలసూర్యప్రసాద ఆంధ్రవిజ్ఞాన సంహిత — అనిన బాగుండునేమో!) అను ఈ గ్రంథము తెనుగు వాఙ్మయము ఉన్నంతకాలమును హైందవనాగరికతాగృహనిర్మాణములో ముఖ్యమైన భాగముగా చిరంజీవియై యుండును.

వాల్తేరు.
తేదీ 25-4-1939.

కట్టమంచి రామలింగా రెడ్డి
వైస్ ఛాన్సలర్,
ఆంధ్ర విశ్వకళాపరిషత్తు.

Vegu-Jukka Printing Works, Berhampur (Ganjam) Aug. 1939.



శ్రీ కంచుకూరి బాలసూర్యప్రసాదభూపాలుఁడు,

(జమీాందార్ ఆఫ్ దేవిడి.)

వి ష య సూ చి క

వ్యాసము		పుట
అంకల్గి - పీఠము	...	1
అంకుడు చెట్టు	...	1
అంకురార్పణము	...	1
అంకుశ రేఖ	...	1
అంకెలు	...	
అంకోలము చెట్టు	...	2
అంగలాకిక దేశము	...	2
అంగటిలోని బెల్లము గుడిలోని దేవునకు -		2
అంగట్లో అన్నివున్నవి కాని అల్లునినోటిలో-		2
అంగదేశికుడు	...	2
అంగదుడు	...	2
అంగదేశము	...	2
అంగములు	...	6
అంగరనృసింహాకవి	...	7
అంగలేష పర్వతము	...	7
అంగారకుడు	...	7
అంగార న్యాయము	...	7
అంగారపర్ణుడు	...	7
అంగారవల్లి	...	8
అంగారోస్ జాతి	...	8
అంగిట బెల్లము, ఆత్మలో విషము		8
అంగిమా గోత్రము	...	8
అంగిరస్సు	...	8
అంగీకరించుట	...	8
అంగీకార అనంగీకార సంజ్ఞలు		9
అంగుడు	...	9
అంగుష్ఠాసనము	...	9
అంగులీదీపిక ధ్వాంతధ్వంసన్యాయము		9
అంగుళ్యగ్రన తైనై వాంగుల్యగ్రేనస్పృశ్యతేతి-		10

వ్యాసము		పుట
అంగుళ్యగ్రేహస్తియూథ శతమాస్తే		10
అంగోరా పట్టణము		10
అంగోలా దేశము		10
అంజన		10
అంజనగిరి	...	10
అంజనత్రయము	...	10
అంజనపర్వతము	...	10
అంజనపర్వుడు	...	10
అంజనసిద్ధి	..	10
అంజనాద్యష్టసిద్ధులు	...	10
అంజయగోత్రము	...	11
అంజలిప్రమాణము	...	11
అంజలిహస్తము	...	11
అంజీరు (పండు) చెట్టు	...	11
అంటాముట్టారాని యగ్రహారము		11
అంటార్కిటిక్ సర్కిల్ (Antarctic Circle)		11
అంటార్కిటిక్ (Antarctic)		12
అంటార్కిటిక్కు ప్రదేశము	...	12
అంటుమామిడి	...	12
అంటురోగములు	...	12
అంటువ్యాధుల జెరమ్సు, మైక్రోబ్సు —		12
అంటూసంటూ ఆసాదివానిదీ, రట్టూ రవ్వా-		14
అండకుక్కుటీ న్యాయము	..	14
అండమాను దీవులు		14
అండర్ ప్రూఫ్		15
అండర్ ప్రొటెస్టు		15
అండర్ రైటర్		15
అండవాతము		15
అండోర్రా దేశపు ప్రభుత్వము		16

వ్యాసము	పుట
అంతఃకరణములు	16
అంతక సన్నిపాతము	16
అంతరగిరి	16
అంతరతామర	16
అంతరంగ బహిరంగ యోరంతరంగం బలీయః	16
అంతరింద్రియములు ...	16
అంతరిక్షుఁడు ...	16
అంతర్ధానుఁడు	16
అంతర్దాహము	16
అంతర్వృద్ధి ...	17
అంతర్వాహినీనది ...	17
అంతర్దీపికాన్యాయము ...	17
అంతర్వేది ...	17
అంతశ్శిలానది ...	17
అంతస్తాపో-బహిశ్శీతమ్ ...	17
అంత్యనిష్ఠురముకన్న నాదినిష్ఠురముమేలు	18
అంతిసారుఁడు లేక మతిసారుఁడు	18
అందని పూలన్నియు దేవున కర్పితమన్నట్లు	18
అందరానిపండ్లు కాశించినట్లు ...	18
అందరికీ నేనులోకువనైతే నాకు నంబి —	18
అందరికీ శకునములు ఎక్కిన బల్లి —	18
అందరూ అందలమెక్కే-వారైతే మోసే.	18
అందితే సిగ, అందకపోతే కాళ్లు	18
అందిరకులగోత్రము ...	18
అందుగచెట్టు	18
అందుగుల వేంకయ్యకవి ...	18
అందేరకులగోత్రము ...	19
అంధ అంధిలానది, చందనానది	19
అంధకవర్తకీయ న్యాయము ...	19
అంధకుఁడు ...	19
అంధగజన్యాయము ...	19
అంధగోలాంగూల న్యాయము	19
అంధదర్పణ న్యాయము ...	20
అంధ నదము ...	20
అంధపరంపరాన్యాయము ...	20
అంధస్యైవాంధ లగ్నస్యవినిపాతః పదేపదే-	20
అంధ్రా సైటు రాక్షస బొగ్గు ...	20
అంధుఁడు ...	20
అంధున కద్దముచూపినట్లు ...	20
అంధేరినగరము ...	20
అంధేలానది ...	21
అంబటి మాటి కూర ...	21
అంబరీషగోత్రము ...	21
అంబరీషపురము ...	21
అంబరీషపురరాజ్యము, దుంపుమారదేశము -	21
అంబరీషమహారాజు ...	22
అంబరీషుఁడు ...	22
అంబరు ...	23
అంబరుగ్రిస్ ...	23
అంబరుదేశము ...	24
అంబలత్తికావనప్రదేశము ...	24
అంబలత్తికావనము ...	24
అంబలిగ్రామము ...	24
అంబలిద్రావువాని మీసము లెత్తిపట్టు—	24
అంబల్లాజిల్లా ...	24
అంబష్టదేశము ...	24
అంబసండ ...	24
అంబాత్రయము ...	24
అంబాలిక ...	24
అంబాళపుచెట్టు ...	24
అంబ్రాసీడ ...	25
అంబిక-అంబాలికలు ...	25
అంబుధారాదేవి ...	25
అంబునిమజ్జన్త్యలాబూని గ్రావాణఃప్లవన్తి—	25

వ్యాసము		పుట
అంశుపంచకము	...	25
అంశుమంతుఁడు	...	25
అకంపనుఁడు	...	25
అకంపన్య గోత్రము	...	25
అకటవికటపురాజున కవివేక్రప్రధాని	—	25
అకడమచక్రము	...	25
అకథహచక్రము	...	25
అకర దేశము	...	25
అకరవేనావంతిదేశము	...	25
అకర్దమము	...	26
అకాలీలు	...	26
అకాలే కృతమకృతంస్యా దితి న్యాయము		26
అక్కన్న బయ్యన్నలు	...	26
అక్కన్న మాదన్నలు	...	26
అక్కమహాదేవి	...	27
అక్కలకఱ్ఱ	...	27
అక్కల్టేషను (Occultation)		27
అక్కెనపల్లి నృసింహాకవి	...	27
అక్రూరుఁడు	...	28
అక్రోటు (చెట్టు)	...	29
అక్రోధనుఁడు	...	29
అక్రోలిథోలజీ (Acrolithology)		29
అక్వీడక్టు (Acquiduct)	...	29
అక్సానోమీటర్ (Auxanometer)		29
అఖండద్వాదశి	...	29
అఖండపురము	...	30
అఖ్వన్నపిటక న్యాయము	...	30
అఖాతము	...	30
అగడ్తలోఁబుట్టిన పిల్లికదియె వైకుంఠము		30
అగతికగతిన్యాయము	...	30
అగముడియన్	...	30
అగరు చెట్టు		30
అగర్తరాదేవి క్షేత్రము	...	30
అగవగోత్రము	...	31
అగస్త్యగోత్రము	...	31
అగస్త్యఉత్తరగణము	...	31
అగస్త్యఉపగణము	...	31
అగస్త్య నక్షత్రగోళము	...	31
అగస్త్యప్రాగ్గణము	...	31
అగస్త్యభ్రాత	...	31
అగస్త్యమహర్షి	...	31
అగస్త్యసాముద్రికము	...	32
అగస్త్యసాంప్రదాయవైద్యము	...	32
అగస్త్యాశ్రమములు	...	35
అగస్తి ఉపగణము	...	36
అగస్తిగోత్రము	...	36
అగస్త్యోత్తరగణము	...	36
అగ్గిపుల్ల వెలుఁగుట	...	36
అగ్గిపుల్లల పరిశ్రమ	...	37
అగ్గిపై నీటిఁజల్లుతరి ధ్వని	...	37
అగ్గిలో మిడుత పడినట్లు	...	38
అగ్గివేండ్రపుఁజెట్టు	...	38
అగ్గువయైతే అందరు కొనుట		38
అగ్ని	...	38
అగ్నికళలు	...	41
అగ్నికి వాయువు సాహాయ్యమైనట్లు		41
అగ్నికుండములు	...	41
అగ్నికులక్షత్రియులు (పల్లీలు)		41
అగ్నిగోత్రము	...	42
అగ్నిచయనము	...	42
అగ్నిజిహ్వా గోత్రము	...	42
అగ్నిత్రయము	...	42
అగ్నిత్రితయము	...	43
అగ్నిదేవుఁడు	...	43

వ్యాసము		పుట
అగ్ని దేహగోత్రము	...	43
అగ్నిద్యోతనుఁడు	...	43
అగ్నినక్షత్రగోళము	...	43
అగ్ని పర్వతములు (Volcanoes)		43
అగ్ని పాలిశాఖక్షత్రియులు	...	44
అగ్నిపురము	...	44
అగ్నిపురాణము (ఆగ్నేయము)		44
అగ్ని బాణవిద్య	...	44
అగ్ని భువుఁడు	...	44
అగ్నిమాంద్యము	...	44
అగ్నిమిత్రుఁడు	...	44
అగ్నివంశక్షత్రియులు	...	44
అగ్నివర్చస్సు	...	45
అగ్నివర్ణుఁడు (అవీక్షిత్తు)	...	45
అగ్ని వేశుఁడు	...	45
అగ్ని వేశ్యగోత్రము	...	46
అగ్నిశర్మాయణగోత్రము	...	46
అగ్నిశిఖాన్యాయము	...	46
అగ్నిష్టోమము	...	46
అగ్నిష్టోముఁడు	...	46
అగ్నిష్వాత్తులు	...	46
అగ్నిస్తంభగోత్రము	...	46
అగ్నిహోత్రుని సప్తజిహ్వలు		46
అగ్నిహోత్రన్యాయము	...	46
అగ్నిహోత్రములో నాజ్యము పడినట్లు		46
అగ్నీధ్రమహారాజు	...	46
అగ్నుల భేదములు (నామములు)		46
అగ్నులు	...	48
అగ్రజన్ముఁడు (విధాత)	...	49
అగ్రదానీ బ్రాహ్మణశాఖ	...	49
అగ్రద్వీపము	...	49
అగ్రఫా (Agrapha)	...	49

వ్యాసము		పుట
అగ్రము	...	49
అగ్రమూలకులగోత్రము	...	49
అగ్రవనము	...	49
అగ్రాయణగోత్రము	...	49
అగ్రావగోత్రము	...	49
అగ్రహారము	...	49
అగ్రిప్పా	...	50
అగేట్ రాయి (Agate)	...	50
అగేటి (Agate)	...	51
అఘమర్షణ గణము	...	51
అఘమర్షణ గోత్రము	...	51
అఘాసురుఁడు	...	51
అచలుఁడు	...	51
అచింత కందరము (గుహ) లు		51
అచితము	...	51
అచిరవల గోత్రము	...	51
అచిరావతి నది	...	51
అచ్ఛావత సరస్సు	...	51
అచ్చివచ్చినభూమి అడుగేఁడే చాలును		51
అచ్యుతకృష్ణానిధి	...	51
అచ్యుతవ్యూహము	...	52
అచ్చు పుస్తకముల పుటల కోత		52
అచ్చువేసి విడిచిన యాబోతు		52
అచ్ఛోద సరస్సు, అచ్ఛోద		52
అజంఘర్జిల్లా	...	53
అజంత గుహలు	...	53
అజకుఁడు	...	53
అజగంధి గోత్రము	...	53
అజగంధి గోత్రము	...	53
అజగరము (కొండచిలువ)	...	53
అజగరవృత్తి న్యాయము	...	53
అజగరుఁడు	...	53

వ్యాసము		పుట
అజగరోపవాసము	...	54
అజగవము	...	54
అజప (లేక అజప గాయత్రి)		54
అజమతి లేక అజయనది	...	54
అజమహారాజు	...	55
అజమీఢుఁడు	...	55
అజమైద గోత్రము	...	55
అజయానది	...	55
అజహల్లక్షణ	...	55
అజపాతిథి గోత్రము	...	55
అజదీమతము	...	55
అజాక్సు (Ajax)	...	55
అజాకృపాణీ న్యాయము	...	55
అజాగళస్తనన్యాయము	...	55
అజాతపుత్ర నామోత్కీర్తన న్యాయము		55
అజాతశత్రుమహారాజు	...	55
అజాతశత్రువు	...	55
అజామిళుఁడు	...	56
అజామోదవృక్షము	...	56
అజ్ఞగోత్రము	...	56
అజ్ఞాత పాండవులు	...	56
అజ్ఞాన చతుష్టయము	...	56
అజ్ఞానభూమికలు (ఏడు)	...	56
అజితనాథుఁడు	...	57
		57
అజీజ్నగరుసెటల్మెంటు (ఆదిద్రావిడక్షేత్రము)		57
అజీమాబాదు		57
అజీవక బౌద్ధమతశాఖ		57
అజీహాయనగోత్రము		57
అజ్మీరుపట్టణము		57
అజైకజిహ్వా గోత్రము		58
అజ్జరపుఁ బేరయలింగకవి		58

వ్యాసము		పుట
అటతాళము		58
అటార్నీ (Attorney)		58
అటుకుల వెంకమ్మ		58
అటోల్ద్వీపములు	..	59
అటోల్వేలీ (Atoll Valley)		59
అట్టుడికినట్లు		59
అట్లతద్దె (తృతీయతిథి)	...	59
అట్లాంటిక్కు మహాసముద్రము		59
అట్లువండే అమ్మకు ఆర్గురు అమర్చవలెనా?		59
అడకొత్తులోనిపోక	...	60
అడగనిదీ చెప్పరాదు, అడిగినఁ జెప్ప —		60
అడవి అనఁటి (లేక అరటి)	...	60
అడవిఆముదపు చెట్టు	...	60
అడవికందచెట్టు (దురదకందచెట్టు)		60
అడవికాకరకాయ	...	60
అడవిగగ్గిరచెట్టు	...	61
అడవింగాసిన వెన్నెల	...	61
అడవిగోధుమలు	...	61
అడ్డదిడ్డము	...	61
అడ్డసరపుచెట్టు	...	61
అడ్వాన్సు (Advance)	...	61
అడిగేవారికి చెప్పువాఁడు లోకువ		61
అడిదము బాల భాస్కరుఁడు		61
అడిదము సూరకవి	...	61
అడిదాసవుఁడు	...	62
అడియాశ పొడిదుఃఖము	...	62
అడుగులోనే హంసపాదు	...	62
అడుసులో స్తంభము	...	62
అడ్వొకేటు (Advocate)	...	62
అణిమాద్యష్టసిద్ధులు		62
అణిమాసిద్ధి		62
అణురపివిశేషోఽధ్యవసాయకరః ఇతిన్యాయః		62

వ్యాసము		పుట	వ్యాసము		పుట
అణువు	...	62	అతిరహస్యము బట్టబయలు	...	65
అణుహుఁడు (నపుఁడు)	...	63	అతివసచెట్టు	...	65
అతలము	...	63	అతివ్యాప్తిదోషము	...	65
అత్త చచ్చినదని కోడలేడ్చినట్లు		63	అతిసారము	...	65
అత్త చచ్చిన ఆరునెలలకు కోడలికి —		63	అత్రిగోత్రము	...	65
అత్త చేజారినది అడుగోటికుండ, కోడలు.		63	అత్రి నక్షత్రము లేక గోళము		65
అత్తచేసిన పనుల కారడములు లేవు		63	అత్రి పుత్రికాపుత్రుల దౌహిత్రుల గణము		65
అత్తనెత్తిని చేతులు అంగటివి కళ్ళు		63	అత్రిమహర్షి	...	65
అత్తపత్తిచెట్టు	...	63	అతీతజాతి ప్రజలు	...	66
అత్త మంచీ, వేము తీపూ ఉండదు		63	అతీతమహిషీస్నేహ న్యాయము		66
అత్త లేనికోడ లుత్తమురాలు; కోడలులేని-		63	అతీతము (గ్రహాలయ)	...	66
అత్తలూరి పాపరాజుకవి	...	63	అతీశ (బిక్షువు) దీపంకరుఁడు	...	66
అత్యంత పరాజయాద్వరం సంశయోపీతి—		63	అతీసుఁడు	...	66
అత్యంతబలవంతోపి (పౌరజానపదాజనాః)-		63	అతుకులకాపురము, చితుకులమంట		66
అత్యంతాభావము	...	63	అథనాసియస్ (Athanasius)		66
అత్వరి, ఆత్వరి గోత్రము	...	63	అథెన్సు పట్టణము	...	66
అత్తా ఒకరింటికోడలే	...	63	అథ్లెటిసిజమ్ (Athleticism)		66
అతికాయుఁడు	...	64	అథెల్‌స్టన్ (Athelstan)	...	66
అతి లేక అత్యగోత్రము	...	64	అథెల్వోల్డు (Athelwold)	...	66
అతితృష్ణా నకర్తవ్యా తృష్ణాం నైవపరిత్యజేత్		64	అదగ్ధదహనన్యాయము	...	67
అతిదేశన్యాయము	...	64	అదర్శావళి పర్వతపఙ్క్తి	...	67
అతిదేశము	...	64	అద్దంకిసీమ	...	67
అతిధన్వుఁడు	...	64	అద్దంకి గంగాధరకవి	...	67
అతిథి	...	64	అద్దము	...	67
అతిథిమహారాజు	...	64	అద్దములోని మూట	...	67
అతినాముఁడు	...	64	అదావం తేచయన్నాస్తి వర్తమానేఽపి		67
అతిబల మహాబల విద్యలు	...	64	అద్రాపిగోత్రము	...	68
అతిబాహువు	...	65	అదితి	...	68
అతిభానుఁడు	...	65	అదితివనము	...	68
అతిమధురము	...	65	అదిరాదు ఇదిపోదు	...	68
అతిమాత్రము	...	65	అదుగోపులంటె ఇదుగో తోకన్నట్టు		68
అతిరథుఁడు	...	65	అదురుటం గూర్చిన శాస్త్రము		68

వ్యాసము	పుట
అదృశ్యంతి (అరుంధతి) ...	68
అదృష్టపాదవేదే శేషరంశోఽపి గ్రుమా-	68
అద్దెకువచ్చిన గుఱ్ఱములు అగడ్తలు దాటునా వృత్తాంతము	68
అద్వైతానందుఁడు ...	72
అద్వైతానందము ...	72
అదోషత్వైవసగుణోఽపిగుణే ...	72
అద్వ్యోహగోత్రము ...	72
అధముని యాలగుటకన్న బలవంతుని —	72
అధర్మము ...	72
అధర్వణకారికలు ...	73
అధర్వణవేదము ...	74
అధర్వణవేదమునందలి ఉపనిషత్తులు	74
అధర్వణశాఖ విశ్వబ్రాహ్మణులు	75
అధర్వణాచార్యుఁడు ...	75
అధసన్నిహితాదపి వ్యవహితం సాకాం—	76
అధ్వలు ...	76
అధ్యాత్మలు ...	76
అధ్యాత్మికశాస్త్రములు మూఁడు	76
అధ్యారోపాపవాదన్యాయము	76
అధ్వాసుగోత్రము ...	77
అధికమాసము ...	77
అధికరణాంగములు ...	78
అధికారన్యాయము ...	78
అధికారి అనుబంధము ...	78
అధికోట ...	78
అధికస్యాధికం ఫలం ...	78
అధిరాజదేశము ...	78
అధిశూరుఁడు లేక అధిశూరజయంతుఁడు	78
అధుగోత్రము ...	78
అధూర్తరజుఁడు ...	78
అధోముఖనక్షత్రములు ...	78
అధోక్షజవ్యూహము ...	79
అనంగత్రయోదశి ...	79
అనంగదేవతలు ...	79
అనంగపాలుఁడు ...	79
అనంగమహారాజు ...	79
అనంతకులగోత్రము ...	79
అనంతనాగపురము ...	79
అనంతనాథుఁడు ...	79
అనంతనార్యకవి ...	80
అనంతపండితుఁడు ...	80
అనంతపంథీవైష్ణవమతసంఘము	80
అనంతపద్మనాభచతుర్దశి ...	80
అనంతపాలుఁడు (రాజప్రతినిధి)	80
అనంతరాజు జన్నయకవి ...	80
అనంతవిజయము ...	80
అనంతామాత్యకవి ...	80
అనగందిపురము (కొంకణపురము)	81
అనఁటిచెట్టు ...	81
అనటోలియా ...	81
అనధీతే మహాభాష్యే వ్యర్థాస్యాత్పద-	81
అనన్యలబ్ధశ్శబ్దార్థరితిన్యాయము	81
అనన్యక్షుధితంపాత్రమ్ ...	81
అనపచిక్కుఁడుచెట్టు ...	81
అనభ్యాసే విషంశాస్త్ర మజీర్ణే భోజనం విషం	81
అనమకుర్తి రంగయ్యకవి ...	81
అనమిత్రుఁడు ...	81
అనరణ్యుఁడు (అనేనస్సు లేక సుయోధనుఁడు)	81
అనర్కచతుర్దశి ...	82
అనర్తదేశము లేక సౌరాష్ట్రదేశము	82
అనర్తుఁడు ...	82
అనర్థక్యప్రతిహతానాం విపరీతం బలాబలం	82
అనలుఁడు ...	83

వ్యాసము	పుట
అనవతప్తసరస్సు	83
అనవసరోక్తిపదముః	83
అనష్టిగోత్రము	83
అనసూయాదేవి	83
అనహిలాపట్టణము (అనహిల్లాపురము)	83
అన్నపుచొరవయెగాని అక్షరపుచొరవ లేదు	83
అన్నంభట్టు ...	83
అన్నభేది ...	83
అన్నముపెట్టినవారింటికిం గన్నము వేయువాడు	84
అన్నముకన్న ఆదరణ హెచ్చు	84
అన్నీ ఉన్నవికాని ఐదవతనముసున్న	84
అన్యథాసిద్ధము ...	84
అన్యవేశ్మస్థితాద్ధూమాన్నవే శ్మాంతర—	85
అన్ఫండెడ్ డెట్స్ (Unfunded Debts)	85
అన్వయవ్యతిరేకన్యాయము ...	85
అన్వష్టక తిథులు ...	85
అనాగతము (గ్రహాలయ) ...	85
అనాత్మవాదసిద్ధాంతము (Materialism)	85
అనాదిశైవము ...	85
అనాధ్యయములు ...	85
అపానస్మృతి ...	86
అనాఫిలీస్ జాతిదోమలు ...	86
అనామలానది ...	87
అనాయు లేక అనుగ ...	87
అనార్యసంగమాద్వరం విరోధోఽపి సతం—	87
అనావతప్తసరస్సు ...	87
అనాశ్వాసితదుఃఖితే మనసి సర్వమసహ్యమ్	87
అనాస (పండు) చెట్టు ...	87
అనాసరోగము ...	87
అనాహతచక్రము ...	88
అనాహము ...	88
అన్యాపదేశప్రయోగము ...	88
అన్యార్థమపి ప్రకృతమన్యార్థం భవతి	88
అన్వారీసుహైలీ ...	88
అనియాదిగణపతిదేవుఁడు ...	88
అనిరుద్ధవ్యూహము ...	88
అనిరుద్ధుఁడు ...	88
అనిర్వేద ప్రాప్త్యాని శ్రేయాంసి	89
అనిలగణము ...	89
అనిలుఁడు ...	89
అనిషిద్ధ మనుమత మితిన్యాయము	89
అనీకుఁడు ...	89
అనుకరణము ...	89
అనుగ ...	89
అనుగీత ...	89
అనుతాపకుఁడు ...	89
అనుపకుల గోత్రము ...	89
అనుపగోత్రము ...	89
అనుపదేవుఁడు ...	90
అనుబంధ చతుష్టయము ...	90
అనుభూతస్వప్నము ...	90
అనుమకుందపురము ...	90
అనుమతి ...	90
అనుమర్షణకుల గోత్రము ...	90
అనుమానపంచకము ...	90
అనుమానుషగణము ...	90
అనుములచెట్టు ...	90
అనురాగోఽనురాగేణ ప్రత్యేష్టవ్యః	91
అనురాయణగోత్రము ...	91
అనులోమవిలోమములు ...	91
అనులోమిగోత్రము ...	91
అనువు ...	91
అనువృత్తిన్యాయము ...	91
అనుపాతకిగోత్రము ...	91

వ్యాసము		పుట
అనుస్వారము	...	91
అనుహ్లాదుఁడు	...	92
అనుక్షరిగోత్రము	...	92
అనూతకిగోత్రము	...	92
అనూపదేశము	...	92
అనూరథుఁడు	...	94
అనూరాధనక్షత్రము	...	94
అనూరాధపురము	...	94
అనూరుఁడు	...	95
అనేనస్సు	...	95
అన్యేనచ అన్యస్య విధిర్భవతీన్యాయము		95
అనోమానది (ఔమి)	...	95
అనోతత్తసరస్సు	...	95
అన్యోన్యాభావము	...	95
అన్యోన్యానుబంధ సంబంధము		95
అనౌపమ్య	...	96
అపక్వభానువాసరవ్రతము	...	96
అపగదేశము (ఆఫ్ఘనుస్థానము —		96
అపగోత్రము	...	96
అపఘువ్యగోత్రము	...	96
అపభ్రంశభాష	...	96
అపరవిదేహదేశము	...	96
అపరశేకదేశము	...	96
అపరాంత లేక అపరాంతకదేశము		97
అపరాజితాదేవిక్షేత్రము	...	97
అపరాద్ధేషోరివ ధానుష్కస్య కంఠాడంబర- —		97
అపరానందానది	...	97
అపరాయణగోత్రము	...	97
అపవాదైరుత్సర్గా బాధ్యంతేతిన్యాయము		97
అపశకునములు	...	98
అపసారితాగ్ని భూతలన్యాయము		98
అపస్మారము (మూర్ఛ)	...	98
అప్పకవి	...	98
అప్పదీక్షితులు (అప్పయదీక్షితులు)		98
అప్పప్ప భట్టురాజకవి	...	98
అప్పర్బర్మాదేశము	...	98
అప్పర్గినియాదేశము	...	99
అప్పర్సిండ్ ఫ్రాంటియరుజిల్లా	...	99
అప్రతిరథుఁడు	...	99
అప్రతిష్ఠము	...	99
అప్సరలు, స్త్రీలు	...	99
అప్-ఎ-క్లోజ్ (Up-a-Close)		100
అప్‌సెట్-ప్రైస్ (Upset-Price)		100
అపాగ్రేయగోత్రము		100
అపానాసనము		101
అపాపపురి		101
అపాయకరములగు వృక్షములు		101
అపాస్ట్రొఫీ (Apostrophe)	...	101
అప్తాల్మోస్కోపు (Aphthalmoscope)		101
అప్పాశాస్త్రికవి	...	101
అప్రాప్తే శాస్త్రమర్థవత్ ఇతిన్యాయము		101
అపికాయనిగోత్రము	...	102
అపిశాయనగోత్రము	...	102
అపిశాలిగోత్రము	...	102
అపిశిల గోత్రము	...	102
అప్పిచ్చినది అవసరమున కక్కరకువచ్చునా?		102
అప్పిచ్చినవాఁడభివృద్ధికోరును, అప్పు —		102
అప్పియన్వే (Appian Way)		102
అపీలవపురము (పల్వాల్)	...	102
అపురూపము	...	102
అప్పుదొరకినచో పప్పువకూడూ		102
అప్పులున్నవానితోడను చెప్పులున్నవారి—		102
అప్పులేనిగంజి దొప్పెడేచాలును		102
అప్పులేనివానికి ఉప్పూగంజియైనను శ్రేయము		102
అపూర్వ (నవీన) పంచకము	...	102
అపొస్తలులు (Apostles)	...	102

వ్యాసము		పుట
అఫిషియల్ (Official)	...	103
అబద్ధాలపంచాంగమున అరువదిగడియలు--		103
అబ్జర్వేటరీ	...	103
అబ్రహాం, ఎబ్రహేము లేక ఎబ్రేము—		103
అబిజా (Abijah)	...	103
అబియతార్ (Abiathar)		103
అబ్బాసైదువంశపు ఖాలీఫాలు		103
అబ్రాకడబ్రా మంత్రము	...	103
అబ్ధిఫేనాన్యాయము	...	104
అబ్బిగాడుచస్తే ఆపంచనాది అన్నట్లు		104
అబ్సీనియాదేశము	...	104
అబ్బే (Abbey)	...	105
అభంగతాళము	...	105
అభంగలీల	...	105
అభయజాతగోత్రము	...	105
అభయదాతాగోత్రము	...	105
అభయుఁడు	...	105
అభ్యంతరాశ్చసముదాయేఽవయవాః		105
అభ్యర్హితంపూర్వమ్ ఇతిన్యాయము		105
అభ్రకము	...	105
అభావములు (అభావచతుష్టయము)		107
అభాస్వరులు	...	107
అభ్యాగతి	...	107
అభ్యాసము కూసువిద్య	...	107
అభ్యాసములేనివాఁ డందల మెక్కితే—		107
అభ్యాసయోగములు మూఁడు		107
అభ్యాసయోగములు నాలుగు		107
అభిఘాతజ్వరము	...	107
అభిచారతంత్రము	...	107
అభిజిత్ నక్షత్రము	...	108
అభిజిత్తు	...	108
అభిజిత్తు క్షత్రియుఁడు	...	108
అభిజిత్ గోత్రము	...	108

వ్యాసము		పుట
అభిధ	...	108
అభిధానచింతామణి	...	108
అభిధాన రత్నమాల	...	108
అభినందన తాళము	...	108
అభినందన నాథుఁడు	...	108
అభినయ (భరత) శాస్త్రము	...	108
అభినవకాళిదాసు	...	115
అభినవగుప్తాచార్యుఁడు	...	115
అభిన్యాస సన్నిపాతము	...	116
అభిభూతి భయాదసూనతః సుఖముజ్జంతి-		116
అభిమంచకులగోత్రము	...	116
అభిమన్యుఖేరా (అమీరాన్)	...	116
అభిమన్యుఁడు	...	116
అభిస్థలి	...	116
అభిసార, అభిసారి లేక హజరదేశము		116
అభిహూ (Abihu)	...	117
అభీరదేశము	...	117
అభీహాహిత్ సరస్సు	...	117
అభువన గణము	...	117
అభూత్యగోత్రము	...	118
అమరకంటకము	...	118
అమరకూటము (పర్వతము)	...	118
అమర గంగానది	...	118
అమరనాథము	...	118
అమరనాశన గోత్రము	...	118
అమరసింహుఁడు కవి	...	118
అమరాంతద్వీపములు	...	118
అమరావతి	...	118
అమరావతి స్తూపము	...	118
అమర్చినదానిలో నత్తగారు వ్రేలుపెట్టినదట		121
అమరుక కావ్యము	...	121
అమరేశ్వరము		121
అమలకులగోత్రము		121

వ్యాసము	పుట
అమ్మకమునందలి విధానము ...	121
అమ్మగారు గృహప్రవేశము, అయ్యగారు-	121
అమ్మ తా పెట్టదు, అడుక్కుతిననీయదు	121
అమ్మదగ్గిర క్రిందపరున్నా అయ్యదగ్గిర—	122
అమ్మ పెట్టేవి నాలుగు అప్పుడే పెడితే—	122
అమ్మబోతే అడవి కొనబోతే కొరవి	122
అమ్మలాచార్యకవి ...	122
అమాంత చాంద్రమాన మాసము	122
అమాల్బర్టు (Amalbert) ...	122
అమావాస్యాయన గోత్రము ...	122
అమావాస్య సోమవారవ్రతము	122
అమితాభుఁడు (బుద్ధుఁడు) ...	122
అమితాయువు (బుద్ధుఁడు) ...	122
అమీలాయనగోత్రము ...	122
అమీన్ (అభిమన్యుఖేరా) ...	122
అమీరు ...	122
అమీబా ...	122
అముస్టర్డమ్ కెనాల్ ...	123
అమృతమథనము ...	123
అమృతఫలము చెట్టు ...	123
అమృతము ...	123
అమృతసర్ స్వర్ణదేవాలయము	123
అమెరికా ...	126
అమెరికా ఖండము ...	127
అమెరికా గొప్పజలమార్గము ...	127
అమెరికన్ ఇండియనులు ...	129
అమెరికా సంయుక్తరాష్ట్రములు	129
అమెరికా సంయుక్తరాష్ట్రమందలి ఏడు	135
అమేరాపని (Amarah work)	135
అమోనియా (Ammonia)	135
అయగోత్రము ...	136
అయనకులగోత్రము ...	136
అయనపుణ్యకాలము ...	136
అయనములు ...	136
అయమపరో గండస్యో పరిస్ఫోటరీతి—	138
అయస్కాంతము ...	138
అయస్కాంతము (కాంతలోహము)	139
అయస్కాంతన్యాయము ...	139
అయ్యకు విద్యాలేదు అమ్మకు గర్వమూ-	139
అయ్యగారి వీరభద్రకవి ...	139
అయ్య దాసరులకూ అమ్మ జంగాలకూ-	139
అయ్యనార్ ...	139
అయ్యరక కులమువారు ...	139
అయ్యరాకపోతే అమావాస్య ఉండి—	140
అయ్యలరాజు నారాయణకవి ...	140
అయ్యలరాజు భాస్కరకవి ...	140
అయ్యలరాజు రామభద్రరాజు కవి	140
అయ్య నాతపెట్టనూ, బర్రె బ్రతకనూనా	140
అయ్యవారిని చెయ్యబోతే కోతి అయినట్లు	141
అయఃపిండము ...	141
అయాచితమండన న్యాయము ...	141
అయిరిదేవి (అహిరిదేవి) ...	141
అయూక్ష్నది ...	141
అయూధ (యూధేయ) దేశము	141
అయెషా ...	141
అయోధనపురి (ప్రాక్పట్టణము)	141
అయోధ్య ప్రోవిన్సు ...	141
అయోధ్య (సాకేతనగరము) ...	142
అయోముఖి ...	143
అరకాన్ప్రోవిన్సు ...	144
అరచేకుక్క కరవదు, కరిచేకుక్క అరవదు	144
అరచేతి వైకుంఠము ...	144
అరజ ...	144
అరటిచెట్టు ...	144
అరటిపండొలిచి అరచేతఁ బెట్టినటుల	145
అరణ్యములు ...	145

వ్యాసము		పుట
అరణ్యరోదనన్యాయము	...	146
అరనోట్లు (Half notes)	...	146
అరపాత్ పర్వతము	...	146
అరబిక్ అంకెలు (Arabic figures)		147
అరబ్బీదేశము (Arabia)	...	147
అరబ్బీ (అరేబియా) దేశపు సామెతలు		147
అరవదేశపు లిపులు	...	147
అరవదేశమున వర్షపాతము	...	148
అరవభాష వ్యాకరణము	...	148
అరవ సంగమములు	...	148
అరవదేశపు సామెతలు	...	148
అరసున్న	...	149
అర్ఘ లక్షణ పరీక్ష	...	150
అర్ఘ్యమూలకులగోత్రము	...	152
అర్చిక పర్వతము	...	152
అర్చిరాదిమార్గము	...	152
అర్జునుఁడు	...	152
అర్జికీయానది	...	152
అర్జునీదేవి	...	152
అర్జునీనది (ధబలా)	...	152
అర్ణవగోత్రము	...	152
అర్థకుఁడు కవి	...	152
అర్ధకూర్మాసనము	...	152
అర్థకృచ్ఛ్రవ్రతము	...	152
అర్ధగంగానది	...	153
అర్ధచంద్రాగ్రము	...	153
అర్ధచంద్రహస్తము	...	153
అర్ధజరతీయన్యాయము	...	153
అర్థపంచకనాటకము	...	153
అర్థపంచకము	...	153
అర్ధపతాకహస్తము	...	153
అర్ధపాదాసనము	...	153

వ్యాసము		పుట
అర్థము సరిగాలేనిమాట కన్నీ అపార్థములే–		154
అర్థరేఖ గోత్రము		154
అర్థలౌకికన్యాయము		154
అర్థవశాద్విభక్తిపరిణామః		154
అర్థవైశాసన్యాయము		154
అర్థశక్తిమూల		154
అర్ధశవాసనము		154
అర్థశాస్త్రము		154
అర్థసమర్థోవిద్యానధిక్రియతే		157
అర్థసాక్షిగోత్రము		157
అర్థస్య పురుషోదాసో దాసస్త్వర్థోనకస్యశిత్		157
అర్మాణము	...	158
అర్హతమత (జైనమత) ము		158
అర్హనాథుఁడు		164
అర్హసాక్షిగోత్రము		164
అరాటదేశము		164
అరారాత్ శిఖరము (Mt. Ararath)		164
అరాళహస్తము		165
అర్కాయణగోత్రము		165
అర్కావతీనది		165
అర్ఘాయణగోత్రము		165
అర్ఘ్యాంగములు ౮	..	165
అర్థాగ్రఫీ (Orthography)		165
అర్థాత్సమర్థో విద్యానధిక్రియతే		165
అర్థానుస్వారము		165
అర్థాదిగోత్రము		165
అర్షాదిగోత్రము		165
అరిచ్ఛత్రము		165
అరిటాకువచ్చి ముల్లుపైఁబడినా అరిటాకుకే		165
అరిదళము	...	165
అరియనిజమ్ సిద్ధాంతము (Arianism)		166
అరియపాద లేక వేలాయుధక్షేత్రము		166

వ్యాసము		పుట
అరిశెట్లగోత్రము	...	166
అరిశిపకులగోత్రము	...	166
అరిషడ్వర్గములు	...	166
అరిష్టనేమి	...	166
అరిష్టపర్వతము	...	166
అరిష్టపురము	...	166
అరిష్టసేనర్షి	...	166
అరిష్టుడు	...	166
అరుంధతీదేవి	...	166
అరుంధతీనక్షత్రము లేక గోళము		166
అరుంధతీప్రదర్శనన్యాయము	...	166
అరుణగోత్రము	...	167
అరుణాచలము	...	167
అరుణాత్రేయగోత్రము	...	167
అరుణానది	...	167
అరుణాయనిగోత్రము	...	167
అరుణాశ్వుడు	...	167
అరుణి	...	167
అరుణోదదేశము- చతురశీతిలింగదేశము		167
అరుణ్యగోత్రము	...	167
అర్బుదగోత్రము	...	167
అర్బుదదేశము	...	167
అర్బుదశిఖరము	...	167
అర్కేతేన్మధువిందేత కిమర్థం పర్వతం	—	168
అరేబియా దేశము	...	168
అరోరా ఆస్ట్రియాలిస్		169
అరోరాబోరియాలిస్ (Aurora Borealis)		169
అర్ధోఘటఘోషముపై తినూనం		170
అర్ధోదయ పర్వకాలము	...	170
అర్ధోదయ వ్రతము	...	171
అలంకారశాస్త్రము	...	171
అలక	...	175
అలకానందనది	...	175

వ్యాస		పుట
అలగ్జాండ్రియా పురము	...	176
అలగ్జాండ్రైటు రత్నము	...	176
అలగిచ్చకూర	...	176
అలచందచెట్టు	...	176
అలచందలు వ్యవసాయము	...	176
అలంపూషానాడి	...	176
అలంబస	...	176
అలంబసుడు	...	176
అలంబిక	...	176
అలబాస్టర్ రాయి (Alabaster)		177
అల్లపుగడ్డ	...	177
అల్పవిద్యామహాగర్వితిన్యాయము		177
అలభిదేశము	...	177
అలవి	...	177
అలసందపురము	...	177
అలసట	...	177
అలహాబాద్ నగరము	...	177
అల్లమరాజు రామకృష్ణకవి	...	180
అల్లము చెట్టు	...	180
అల్లమురాజు సుబ్రహ్మణ్యకవి		180
అల్లము వ్యవసాయము	...	181
అల్లరచిల్లరమూక	...	181
అల్లరిబాజా	...	181
అలర్కుడు	...	181
అల్లసాని పెద్దనామాత్యకవి	...	181
అల్జజీరా	...	181
అల్హాంబ్రా ప్రాసాదము	...	182
అల్టనెర్ (పరగణా)	...	183
అలాండుద్వీపములు	...	183
అలాబూశలాక న్యాయము	...	183
అల్లా (నామము)	...	183
అల్ట్రావయొలెట్ రేస్	...	183
అల్పారంభః క్షేమకరః	...	183

వ్యాసము	పుట
అలిజరైన్ రంగులు ...	183
అల్లి (పండ్లు) చెట్టు ...	183
అలీఫ్ అక్షరము ...	183
అలీయూటియన్ ద్వీపములు ...	184
అల్జీరియా దేశము (Algeria)	184
అల్బేనియాస్టేటు ...	184
అల్లులలో మల్లు పెద్ద ...	184
అల్యూవియమ్ ...	184
అలెగ్జాండరు ది గ్రేటు యుద్ధయాత్ర	184
అలెగ్జాండ్రియా పుస్తకభాండాగారము	185
అలెగ్జాండర్, అలెక్సియస్, అలెక్సిస్ —	186
అల్బెరూనీ చరిత్రకారుడు ...	186
అలేఖ్యమతము ...	186
అలేఖనగోత్రము ...	188
అలోర్మెడా పట్టణము ...	188
అల్లోపతీ (Allopathy) ...	188
అవక్రరాగములు ...	188
అవక్రీతుడు ...	188
అవంతి దక్షిణాపథము ...	188
అవగూదపండుచెట్టు ...	189
అవగ్రామగోత్రము ...	189
అవచ్ఛేదకము ...	189
అవచ్ఛేద్యాఽవచ్ఛేదకములు ...	189
అవంతి లేక అవంతిక (మాళవదేశము)	189
అవంతిపురము (ఉజ్జయని) ...	191
అవతావగోత్రము ...	191
అవతారము ...	191
అవత్సరగోత్రము ...	192
అవధ్యకవచము ...	192
అవధానము ...	192
అవని ...	192
అవమచంద్రషష్ఠి ...	193
అవమచతుర్దశి ...	193
అవయవ ప్రసిద్ధే సముదాయప్రసిద్ధి —	193
అవయవార్థవత్త్వాత్సముదాయార్థవత్త్వమ్	193
అవయవేకృతంలింగం సముదాయస్య —	193
అవరోధకృత్ గోత్రము ...	193
అవరోహణవక్రరాగములు ...	193
అవస్థలు ...	193
అవస్థాపూజ్యతే రామ నశరీరం కదాచన	193
అవ్వ పేరే ముసలమ్మ ...	194
అవాంతరవాక్యములు ...	194
అవ్యాప్తిదోషములు ...	194
అవ్వాకావలయును బువ్వాకావలయును	194
అవ్వాకులు చెవ్వాకులు ...	194
అవికారవాదిశైవము ...	194
అవిగోత్రము ...	194
అవిచారపురీమధ్యేయః పలాయతిజీవతి	194
అవిద్యలు ౨ ...	194
అవిముక్తక్షేత్రము ...	194
అవిరవికన్యాయము ...	194
అవివేకితో స్నేహముకన్న వివేకితో —	195
అవిశచెట్టు ...	195
అవిశనార పరిశ్రమ ...	195
అవిశ్రేణ్యగోత్రము ...	197
అవిష్ఠాయనగోత్రము ...	197
అవిష్ఠిగోత్రము ...	197
అవిక్షితిగోత్రము ...	197
అవీక్షిత్తు ...	197
అవుదూరి కిచ్చయ్యకవి ...	197
అవెస్తా లేక జెండవెస్తా గ్రంథము	197
అశక్తాస్తత్పదంగన్తుంతతోనిందాంప్రకుర్వతే	199
అశక్తోఽహం గృహారంభే శక్తోఽహం —	199
అశక్నినది ...	199
అశనాదేవి ...	199
అశ్మకుడు ...	199

వ్యాసము		పుట
అశ్మక్రవగోత్రము	...	199
అశ్మన్వతీనది	...	199
అశ్మరథ్య గణము	...	199
అశ్మరథ్యగోత్రము	...	199
అశ్మరి (రోగము)	...	199
అశ్మలోష్టన్యాయము	...	199
అశ్రద్ధపితరుల కేతాముతర్పణము		199
అశ్వకచ్ఛదేశము	...	200
అశ్వక్రాంత పర్వతము	...	200
అశ్వగంధి	...	200
అశ్వతరీగర్భన్యాయము	...	200
అశ్వతాపనగోత్రము	...	200
అశ్వతీర్థము	...	200
అశ్వత్థగోత్రము	...	200
అశ్వత్థనారాయణక్షేత్రము	...	200
అశ్వత్థామ	...	200
అశ్వత్థామగిరి	...	200
అశ్వినీకుమారులు	...	201
అశ్వినీనక్షత్రము	...	201
అశ్వినీముద్ర	...	201
అశ్వపతి	...	201
అశ్వపరీక్ష	...	201
అశ్వభృత్యన్యాయము	...	202
అశ్వమేధజుఁడు	...	202
అశ్వమేధయాగము	...	202
అశ్వలాయనగోత్రము	...	203
అశ్వవతగోత్రము	...	203
అశ్వవాతాయనగోత్రము	...	203
అశ్వశాస్త్రము	...	203
అశ్వసేనుఁడు	...	206
అశ్వాయుర్వేద విద్య	...	206
అశితీగోత్రము	...	207
అశిలాదుర్గము	...	207

వ్యాసము		పుట
అశ్మకదేశము	...	207
అశ్మి (లేక అస్మి) గోత్రము	...	207
అశ్వినీదేవతలు	...	207
అశీనది	...	207
అశీలంకస్య నామస్యాన్న ఖలీకార కారణమ్		207
అశుద్ధముం గదుపుట దుర్వాసనకే		207
అశుభశకునములు	...	208
అశుభస్వప్నములు	...	208
అశోకవనికాన్యాయము	...	208
అశోకవృక్షము	...	208
అశోకచక్రవర్తి	...	208
అశోకవర్ధనమహారాజు	...	210
అశోకత్రయోదశి	...	210
అశోకాష్టమి	...	210
అష్టకంప్ర	...	210
అష్టకష్టములు	...	210
అష్టకాదిచతుష్టయము	...	210
అష్టకిగోత్రము	...	211
అష్టకోణరేఖ	...	211
అష్టగంగలు	...	211
అష్టగంధములు (గంధాష్టకము)		211
అష్టగణపతులు	...	211
అష్టగుణమండము	...	211
అష్టగ్రామము	...	211
అష్టచండీశక్తులు	...	211
అష్టదిక్కుల గాలులు	...	211
అష్టదిగ్గజకవులు	...	211
అష్టదిగ్గజములు	...	212
అష్టదంష్ట్రగోత్రము	...	212
అష్టనాగములు	...	212
అష్టపంచాక్షరీమంత్రములు	...	212
అష్టపది	...	212
అష్టపాదపర్వతము	...	212

వ్యాసము	పుట
అష్టపాదశిఖరము	212
అష్టప్రమాణములు	212
అష్టప్రయాగలు	212
అష్టబంధము	212
అష్టబౌద్ధచైత్యములు	213
అష్టభయములు	213
అష్టభువనములు	213
అష్టభోగములు	213
అష్టభైరవులు	213
అష్టమంగళములు	213
అష్టమంత్రులు	213
అష్టమదములు	213
అష్టమిక ప్రమాణము	213
అష్టమాత్రములు	213
అష్టమూర్తి	213
అష్టలోహములు	214
అష్టవర్గము	214
అష్టవసువులు	214
అష్టవిధవివాహములు	214
అష్టవిధాయములు	214
అష్టవినాయకక్షేత్రములు	215
అష్టవిరాగములు	215
అష్టస్వయంవ్యక్తక్షేత్రములు	215
అష్టసాధనములు	215
అష్టస్థానపరీక్షలు	215
అష్టక్షారములు	215
అష్టక్షీరములు	215
అష్టాంగమార్గములు	215
అష్టాంగయోగములు	216
అష్టాదశకులములు	216
అష్టాదశ దేవతాగణములు	217
అష్టాదశ ప్రాకృతములు	217
అష్టాదశ విద్యలు	217

వ్యాసము	పుట
అష్టాదశసిద్ధ వైద్యప్రవర్తకులు	217
అష్టానందములు ...	217
అష్టామ్లవర్గము ...	217
అష్టావక్ర ఋష్యాశ్రమము ...	217
అష్టావక్రుఁడు ...	217
అష్టావధానము ...	217
అష్టావరణములు ...	217
అష్ట్రిగ్రామము ...	218
అష్టోత్తర శతోపనిషత్తులు ...	218
అసంగుఁడు ...	218
అసంభవదోషము ...	218
అసమంజసుఁడు ...	218
అసలువెండి హాలుమార్కు ...	218
అసలే చెట్లులేని దేశములో ఆముదపుచెట్టే -	219
అసహ్యాజ్ఞాతిదుర్వాక్యం మేఘాంతరిత	219
అస్త్రములు ...	219
అస్త్రమస్త్రేణ శామ్యతీతిన్యాయము	219
అస్త్రహృదయము ...	219
అస్వరేశాఖ క్షత్రియులు ...	219
అసాబ్ ప్రొటెక్టరేటు ...	219
అసితుఁడు ...	219
అసిధారామధులేహనన్యాయము	219
అసిపత్రము ...	219
అస్తికుఁడు ...	219
అస్థిగత జ్వరము ...	220
అస్థిపంజరము ...	220
అస్సినియా రేంజి పర్వతములు ...	221
అస్తిదేవి ...	221
అస్సీరియాదేశము ...	221
అసురాచల శిఖరము ...	221
అసురులు లేక రక్కసులు ...	221
అసగ్ధరము ...	229
అస్సే [illegible] యము	229

వ్యాసము		
అహమద్నగర్		229
అహమద్నగరంజిలా		229
అహమదాబాద		229
అహమ్మద నుపురము		229
అహద్యూతి	...	230
అహర్యక్షత్రియులు	...	230
అహల్య	...	230
అహల్యనిర్యాణస్థలము	...	230
అహల్యాశాపవిమోచనస్థానము		230
అహింసాపరమోధర్మః	...	230
అహి	...	230
అహికుండలన్యాయము	...	230
అహిచ్ఛత్రపురము	...	230
అహినకులన్యాయము	...	230
అహినిర్ల్వయినీన్యాయము	...	230
అహిర్నవమి	...	231
అహుఁడు	...	231
అహూగాయకగోత్రము	...	231
అహూక్ క్షత్రియులు	...	231
అహేయిరియా ఉత్సవము	...	231
అహోబలుఁడు లేక అహోబలపతి		232
అహోబిలము	...	
అహోవంశనృపతులు	...	
అహ్రిమాన్	...	232
అళియరామరాజు	...	233
అళీవళీకర్కట వేణురంభావినాశకాలే—		233
అక్షతృతీయ	...	
అక్షపాదగౌతముఁడు	...	233
అక్షపాదమతము	...	233
అక్షయతిథులు	...	236
అక్షయతృతీయ	...	236
అక్షయనవమి	...	236
అక్షరములు	...	236

వ్యాసము		పుట
అక్షరవర్ణములు, వానిధ్వనులు		23/
అక్షరసమామ్నాయము	...	238
అక్షలింగనగరము	...	
అక్షాభూరిగోత్రము	...	238
అక్షితగోత్రము	...	238
అక్షిపత్రన్యాయము	...	238
అక్షిత్రయము	...	238
అక్షుఁడు	...	239
అక్షేత్రే బీజముత్సృష్ట మంతరైవ వినశ్యతి		239
అక్షోభ్యముని		239
అక్షౌహిణి	...	239
అంకోరునగరము	...	239
ఆంగీరసగోత్రము	...	239
ఆంగీరసనక్షత్రము లేక గోళము		239
ఆంగీరసగోత్రము	...	239
ఆంగీరసమహర్షి సంతతి (వంశావళి)		240
ఆంగీరసుఁడు	...	240
ఆంగ్లదేశపు సామెతలు	...	241
ఆంగ్లదేశములందు నావికాదళసైన్యము		242
ఆంగ్లభాషయం దక్షరముల వాడుక		242
ఆంగ్లభాషా సుప్రసిద్ధోక్తులు	...	242
ఆంగ్లమీటియారోలజీ మేరకు దశముఖ్య-		-243
ఆంగ్లలేఖలు వ్రాయుకళ	...	245
ఆంగ్లవివాహ విధానము	...	245
ఆంగ్లవైద్యమున రోగముల కౌషధ —		245
ఆంగ్ల వ్యాకరణము	...	246
ఆంగ్లసారస్వతము	...	246
ఆంగ్లో శాక్సను జాతి	...	248
ఆంగ్లౌషధములు పండ్రెండువిధములు		248
ఆంజనేయుఁడు	...	249
ఆండ్రోసుద్వీపము	...	250
ఆంథ్రోపోమిట్రీ (Anthropometry)		250
ఆంథ్రోపోగ్రఫీ (Anthropography)		250

వ్యాసము	పుట
ఆండీసు (పండీసు) పర్వతప్రదేశము	250
ఆందోళన తృతీయ ...	250
ఆంధ్రకవితా పితామహుఁడు ...	250
ఆంధ్రదేశమందలి ద్రావిడులు	250
ఆంధ్రదేశమందలి గ్రామసాంకేతికములు	250
ఆంధ్రదేశమందలి క్షత్రియులు	252
ఆంధ్రదేశము ...	254
ఆంధ్రబ్రాహ్మణులు ...	254
ఆంధ్రభాష ...	256
ఆంధ్రభాష నాల్గువిధములు ...	256
ఆంధ్ర భృత్యులు ...	256
ఆంధ్రరాజ కవులు ...	256
ఆంథ్రోపోజనీ (Anthropogeny)	257
ఆంధ్రవాఙ్మయము ...	257
ఆకలి ...	260
ఆకలి రుచినెరుగదు, నిద్రసుఖమెరుగదు -	260
స్త్రీక లక్షణపరీక్ష ...	260
ఆకారోహ్రస్వోగుణాస్తువిపులాః	261
ఆకాశగరుడ ..	261
ఆకాశమందలి రంగులు ..	261
ఆకాశమువిరిగి తనపై బడకుండ టీతువపిట్ట	-261
ఆకాశమునకు నిచ్చెనవేయనెంచినట్లు	261
ఆకాశముష్టిహననన్యాయము...	261
ఆకుపత్రికము ...	261
ఆకూతీదేవి ...	261
ఆక్నసునది ...	261
ఆక్లాండు ద్వీపములు ...	261
ఆక్టిలీయన్ ...	261
ఆక్సిజెనుగాలి ...	261
ఆకోసిమీటర్ ...	262
ఆక్షన్ ...	262
ఆఖ్యాతానామర్థం బ్రువతాం శక్తిః —	262
ఆగమములు	262
ఆగమ్మకాకి	262
ఆగస్టసు సీజరు	262
ఆగా లేక అగర్	262
ఆఁగాకర	262
ఆగా బిరుదము	263
ఆగారిక్ (Agaric) ...	263
ఆగియన్ స్టేబిల్ (Augean Stable)	263
ఆగ్నేయపురాణము ...	263
ఆగ్రా, అయోధ్య, సంయుక్తరాష్ట్రములు	263
ఆగ్రానగరము ...	264
ఆగ్రాప్రోవిన్సు ...	265
ఆగ్రాయణ గోత్రము ...	265
ఆగ్రాయణ పౌర్ణమి	265
ఆచరణీయములు లేక ఆచరణ చతుష్టయము	265
ఆచరణీయకృత్యములు ...	266
ఆచారకాండము ...	266
ఆచారః ప్రథమోధర్మః ...	266
ఆచారమునకంతములేదు, అనాచారమున-	266
ఆచెన్-హీలింగుస్పా ...	266
ఆజ్ఞాచక్రము ...	266
ఆటమ్నల్ ఈక్వినోక్సు ...	266
ఆటలమ్మవ్యాధి ..	266
ఆటోగ్రాఫీ (Autography)	267
ఆట్మోమీటర్ (Atmometer)	267
ఆడఁబోయిన తీర్థ మెదురుగా వచ్చినట్లు	267
ఆడభీర ...	267
ఆడలేక మద్దెల ఓటిదన్నట్లు ...	267
ఆడాలు ...	267
ఆడిటరు (Auditor) ...	267
ఆడిఫోన్ (Audiphone) ...	267
ఆడియోమీటర్ ...	267
ఆడేకాలు పాడేనోరు ఊరుకొనలేవు	268
ఆఢకము ...	268

వ్యాసము — పుట

ఆతతాయి ... 268
ఆతపగోత్రము ... 268
ఆతపత్ర రేఖ ... 268
ఆతపస్నానము (Sunbath) ... 268
ఆతుకే నియమోనాస్తి ... 268
ఆత్మ ... 268
ఆత్మచ్ఛిద్రంనపశ్యంతిపరచ్ఛిద్రానుసారిణః 268
ఆత్మభవగోత్రము ... 268
ఆత్మానందము ... 268
ఆత్మానాత్మ వివేకము ... 268
ఆత్రేయగణము ... 268
ఆత్రేయగోత్రము ... 269
ఆత్రేయర్షి గోత్రము ... 269
ఆత్రేయాయణగోత్రము ... 269
ఆత్రేయినది ... 269
ఆదమ్ (Adam) ... 269
ఆదమ్షేత్తెగ మహమ్మదీయులు 270
ఆదాము ... 270
ఆదాముహవ్వలు వసించు తోట 270
ఆదికాలపు ప్రపంచమందలి గొప్పవింతలు 270
ఆదితాళము ... 270
ఆదిత్యగణము ... 270
ఆదిత్యగతిన్యాయము ... 270
ఆదిత్యసేనగణము ... 270
ఆదిద్రావిడ క్షేత్రము ... 271
ఆదిపచ్చఘనా ... 271
ఆదిల్‌వంశ నృపులు ... 271
ఆదివారము (Sunday) ... 271
ఆదివెలమలు ... 271
ఆదిశేషువు ... 272
ఆదిశైవమతము (గురుక్కళ్ తెగ) 273
ఆదొండతీగ ... 273
ఆద్యమాషక ... 273

వ్యాసము — పుట

ఆధారచక్రము ... 273
ఆధు లేక అధుగోత్రము ... 273
ఆధ్వలగోత్రము ... 273
ఆనందగిరిస్వామి ... 273
ఆనందతీర్థస్వామి, మధ్వాచార్యులు 273
ఆనందపురము ... 275
ఆనందమందిరాసనము ... 275
ఆనందమతము లేక రామానందమతము 275
ఆనందములు ౮. ... 276
ఆనందవనము ... 276
ఆనకుండు ... 276
ఆనబ (ఆనప) ... 276
ఆనభిన్నగోత్రము ... 276
ఆనాముదేశము (కొచ్చిన్చీనా) 277
ఆనీకుండు ... 277
ఆన్‌కాల్ (On Call) ... 277
ఆన్ ది కార్పెట్ ... 277
ఆపగానది ... 277
ఆపగోత్రము ... 277
ఆపదమ్రొక్కులు సంపదమరపులు 277
ఆపదలవెన్క నాపదలు సంపదలవెన్క— 277
ఆపస్తంభగోత్రము ... 277
ఆపస్తంభిగోత్రము ... 277
ఆపస్తంభుడు ఋషి ... 277
ఆపుష్టికీ ఈనష్టికీ సరియన్నట్లు ... 278
ఆపొజిషన్ (Opposition) 278
ఆపోస్తలులు (Apostles) ... 278
ఆఫ్ఘనుస్థానదేశము ... 279
ఆఫ్ఘనిస్థానదేశపు సామెతలు ... 280
ఆఫ్టరు సైటు (After Sight) 281
ఆప్టిక్సు లేక ఆప్టికల్ సైన్సు 281
ఆప్తనేత్రవనము ... 284
ఆప్టన్ ... 284

వ్యాసము		పుట
ఆఫ్రికాఖండము	...	284
ఆఫ్రిడీ తెగ మహమ్మదీయులు	...	285
ఆబ్రలో విత్తనాలే అన్నీ	...	285
ఆబువ్వ తీగె	...	285
ఆబ్స్క్యురేషన్ (Obscuration)		285
ఆబూశిఖరము	...	285
ఆబెల్ కాబెల్	...	285
ఆఁబోతుకు ముఁకుదాఁడు	...	286
ఆఁబోతుల కలహము ఆవుదూడలకు—		286
ఆభణకన్యాయము	...	286
ఆమడలు దూరమైతే అంతఃకరణలు దూర—		286
ఆమము	...	286
ఆమలకగ్రామము	...	286
ఆమలకద్వాదశి	...	286
ఆమవసువు (క్షేత్రవృద్ధుఁడు)	...	286
ఆమవిరేచనములు	...	286
ఆమాతిసారము	...	286
ఆముక్తాభరణసప్తమి	...	287
ఆముదపుచెట్టు	...	287
ఆముడారియానది (ఆక్ససునది)		288
ఆమోదషట్పదన్యాయము	...	288
ఆమ్నాయములు	...	288
ఆమ్రసేక పితృతర్పణన్యాయము		288
ఆమ్రాన్పృష్టః కోవిదారానాచష్ట—		288
ఆమ్రేఫలార్థే నిమిత్తే ఛాయాగన్ధ ఇత్యనూ-		288
ఆమ్లఫలపంచకము	...	288
ఆమ్లవర్గము	...	289
ఆయతనాజ్ఞానములు పండ్రెండు		289
ఆయతనములు	...	289
		289
ఆయిల్ పాం, నూనెచెట్టు		289
ఆయిల్సు (Oils)		289
ఆయువత్గోత్రము		290
ఆయాతి	...	290
ఆయాస్య ఉపగణము	...	290
ఆయాస్య గోత్రము	...	290
ఆయుతజిత్తు	...	290
ఆయుతాయువు	...	290
ఆయుధములు	...	290
ఆయుర్దాయరేఖ	...	290
ఆయుర్వేద పంచపల్లవములు		290
ఆయుర్వేద మానము	...	290
ఆయుర్వేదము	...	291
ఆయువు (మహారాజు)	...	294
ఆయుష్మంతుఁడు	...	294
ఆరంగ్ పట్టణము	...	294
ఆరటంతీచతుర్దశి	...	294
ఆరణ్యక దేశము	...	294
ఆరభటి (వృత్తి)	...	294
ఆరవీటి (ఆర్వీటి) బుక్కరాజు	...	294
ఆరా	...	295
ఆరాటపు కదురు ఏరాట్నమునఁ బెట్టినా—		295
ఆరాదనగరము	...	295
ఆరాధ్యత్రయము	...	295
ఆరాధ్యులు	...	295
ఆరామ నగరము లేక ఆరాదనగరము		295
ఆరాముఖము	...	295
ఆరావళి పర్వతములు	...	295
ఆరెంజి రివర్కాలనీ	...	295
ఆరిక (ఆళ్లు) చెట్టు	...	295
ఆరియానాసీమ	...	295
ఆరిస్టాటిల్ పండితుఁడు	...	296
ఆరుకణుపుల. క్రానుగుచెట్టు	...	297
ఆరుగంట్ల కచోరము మొక్క	...	297
ఆరు చెవులలోఁబడినది అసలే రహస్య —		297
ఆరుణి	...	297

వ్యాసము	పుట
ఆరుమూడు ...	297
ఆరెంజినది (Orange River)	297
ఆరెంజి సొసైటీ ...	297
ఆరెచెట్టు	298
ఆరేటరీ (Oratory) ...	298
ఆరోగ్యము బాగుంటే అన్నీ పథ్యపు —	298
ఆరోన్ (Aaron) ...	298
ఆరోరూటు (అర్రోటు) పిండి...	298
ఆరోహణవక్రరాగములు ...	298
ఆరోహణావరోహణన్యాయము	298
ఆర్జంటైనాదేశపు ప్రభుత్వము	298
ఆర్జంటైన్ ప్రజాపాలిత దేశము	298
ఆర్జవంహి కుటిలేషు ననీతిః ...	299
ఆర్డరు ...	299
ఆర్తభాగగోత్రము ...	299
ఆర్థడాక్సీ (Arthodoxy) ...	299
ఆర్నమెంటాలిజమ్ (Ornamentalism)	299
ఆర్మరోగము ...	299
ఆర్యపథగోత్రము ...	299
ఆర్యపురము ...	299
ఆర్యభట్టుఁడు	299
ఆర్యవైశ్యులు ...	299
ఆర్యసంగుఁడు ...	302
ఆర్యసత్వచతుష్టయము లేక చతురార్య—	302
ఆర్యసమాజమతము ...	303
ఆర్ద్రంవస్త్రంసమంతాద్వాతాసీతం —	304
ఆర్ద్రపురుగు (ఇంద్రభోగపు పురుగు)	304
ఆర్షభిగోత్రము ...	304
ఆర్కాడు ...	304
ఆర్గానిజమ్ (Organism) ...	304
ఆర్ష్యాయణగోత్రము ...	304
ఆర్యావర్తదేశము ...	304
ఆర్ద్రానక్షత్రము ...	304
ఆర్ద్రాష్టమి ...	304
ఆర్కిటిక్ మహాసముద్రము ...	304
ఆర్కిటిక్ సర్కిల్ (Arctic Circle)	305
ఆర్కిటెక్చర్ ...	305
ఆర్కియాలజీ (Archæology)	305
ఆర్చిపిలెగో (ద్వీపసముదాయము)	306
ఆర్చిబాల్డు - ఆర్చర్ ...	306
ఆర్చిబ్రిడ్జి (Arch-Bridge)...	306
ఆర్టికిల్సు ఆఫ్ ఎసోసియేషన్...	306
ఆర్కిటిక్సర్కిల్ (Arctic Circle)	307
ఆర్టిజన్ వెల్ (Artisan well)	307
ఆర్టిఫిషియల్ వూల్ పరిశ్రమ ...	307
ఆర్టిఫిషియల్ రేడియమ్ ...	307
ఆర్డినెన్సు సర్వోకాలత ...	308
ఆర్థికసూత్రములు ...	308
ఆర్బిట్రేజి ...	311
ఆర్బిట్రేషన్ ...	311
ఆర్మీనియానిజమ్ (Arminianism)	311
ఆర్మీనియాదేశము ...	312
ఆర్కిమెడిస్ సిద్ధాంతములు ...	313
ఆర్ముజ్డ ...	314
ఆర్యులు ...	314
ఆర్చ్వారేకాని తీర్చ్వారుఁడుట అరుదు	314
ఆర్షేయగోత్రము ...	314
ఆర్థోడాక్సీ - హెటెరోడాక్సీ...	314
ఆర్మోలూలోహము ...	315
'ఆర్' అక్షరమునకుం జెందిన క్రైస్తవ—	315
'ఆర్' అక్షరమునకుంజెందిన క్రైస్తవస్త్రీల—	316
ఆర్ష్టిషేణగణము	317
ఆర్ష్టిషేణగోత్రము ...	318
ఆలపాడి మొన్నాళ్ళు, ఐశ్వర్య మొన్నాళ్ళు—	318
ఆలంభికదేశము, అలభిదేశము, నవదేశము—	318
ఆలవాయనగోత్రము ...	318

వ్యాసము		పుట
ఆలవాలగోత్రము	...	318
ఆలస్యాదమృతంవిషమ్	...	318
ఆలింగనములు	...	318
ఆలింపస్ శిఖరము (Mount Olympus)		318
ఆలికి అన్నమిడుట ఊరికి ఉపకారమా ?		319
ఆలినొల్లనిమగఁడు ఈలకూరలో ఉప్పు—		319
ఆలివ్ బ్రాంచి పిటీషను	...	319
ఆలీమసీదుదుర్గము	...	319
ఆలుమంపలు	...	319
ఆలుబాలుచెట్టు	...	319
ఆలుమగలకలహాము అద్దముపై —		319
ఆలుబొఖారా చెట్టు	...	319
ఆలూరి కుప్పకవి	...	319
ఆలూలేదు చూలూలేదు కొడుకుపేరు—		319
ఆలోల్లక అరవైయేండ్లు, మగడొల్లక—		320
ఆలోపతీవైద్యము (Allopathy)		320
		320
ఆల్కాలోయిడ్ (Alkaloid)		320
ఆల్కోహాల్ (Alcohol)	...	320
ఆల్కెమీ (Alchemy)	...	320
ఆల్టిట్యూడ్ (Altitude)	...	321
సెస్		321
ఆల్బియన్ ద్వీపము	...	321
ఆల్జిబ్రా (Algebra)	...	321
ఆల్టిస్కోప్ (Altiscope)	...	321
ఆల్ట్రూయిజమ్ సిద్ధాంతము	...	321
ఆల్ప్సు పర్వతభాగములు	...	322
ఆల్ప్సు హారన్	...	323
ఆల్పైకామృగము	...	323
ఆల్ఫూల్సుడే (All Fools' Day)		323
ఆల్పైన్‌హారన్	...	323
ఆల్బర్టు మెడల్ (Albert Medal)		323
ఆల్బియన్ లోహము	...	323
ఆల్బైనీ		
ఆల్మనాక్ (Almanac)	...	323
ఆల్రెడ్ రూటు (All red route)		324
ఆల్రైట్సు రిజర్వ్డు	...	324
ఆల్రౌండు ప్రైస్	...	324
		324
ఆల్వాఖావా		324
ఆల్వారు రాజ్యము		324
ఆల్ సెయింట్సు డే		324
ఆల్ సోల్సు డే		324
ఆవ (ఆవాలు) చెట్టు		325
ఆవట గోత్రము		326
ఆవరణత్రయము (ప్రాణికి)		326
ఆవర్త రోగము		326
ఆవాపట్టణము		326
ఆవాపము	...	326
ఆవిరి	...	326
ఆవిరి యంత్రము	...	326
ఆవు చేలో మేస్తే పెయ్య గట్టునమేయునా		327
ఆవుపాలు	...	327
ఆవులింత	...	327
ఆవులూ ఆవులూ కలహించి లేగలకాళ్లు—		328
ఆవేటి	...	328
ఆవేశము	...	328
ఆశ కంతమూలేదు, నిరాశ కాదీలేదు		329
ఆశబోధించునది, అవమానము బాధించునది		329
ఆశాపురీదేవిక్షేత్రము	...	329
ఆశామోదకతృప్త న్యాయము		329
ఆసాయా దాసాయేతే దాసాస్సర్వస్య —		329
ఆశావళము	...	329
ఆశిల గోత్రము	...	329
ఆశీర్షుడ్	...	329
ఆశుకారసన్నిపాతము	...	329

వ్యాసము	పుట

ఆశ్చర్యార్థకచిహ్నము ... 329
ఆశ్మన్వతీనది ... 329
ఆశ్రమచతుష్టయము ... 329
ఆశ్రితుఁడు ... 329
ఆశ్లేష నక్షత్రము ... 329
ఆశ్వలాయనఋషి ... 330
ఆశ్వలాయన గోత్రము ... 330
ఆశ్వస గోత్రము ... 330
ఆస్సీల్లు ... 330
ఆషాఢభూతిగాడు ... 330
ఆషాఢవాతే చలతి ద్విపేంద్రే చక్రీవతో- -330
ఆష్ వెడ్నెస్ డే ... 330
330
ఆసన గండమాల ... 330
ఆసన (నిరీక్షించు) గుణము ... 330
ఆసంసారం జగత్యస్మిన్నేకా నిత్యాహి 330
ఆసనములు ... 331
ఆసఫ్ ... 332
ఆసా ... 332
ఆసాముదేశము ... 332
ఆసియాఖండము ... 333
ఆసియామైనరు ... 334
ఆసీమకృష్ణుఁడు ... 334
ఆసుపత్రి (Hospital) ... 334
ఆస్ట్రలేషియా ... 334
ఆస్ట్రిచ్ 334
ఆస్ట్రియాదేశము 334
ఆస్ట్రేలియా పము 337
ఆ సి 338
ఆస్ఫాల్టు (Asphalt) ... 338
ఆహాయన గోత్రము ... 338
ఆహారముకడను వ్యవహారముకడను 339
ఆహవనీయాగ్ని ... 339

వ్యాసము	పుట

ఆహిక జ్వరము ... 339
ఆహుకి ... 339
ఆహుకుఁడు ... 339
ఆళ్వారులు (౧౨) ... 339
ఇంకిపోవు నములు ... 341
ఇంగ్లండు దేశము ... 341
ఇంగ్లాండుదేశమునం దాంగ్లజాతి 343
ఇంగ్లాండుదేశమున కౌంటీలు, షైరులు 343
ఇంగిలీకము ... 344
ఇంగ్లీషుగోల్డుకోస్టుకాలనీ ... 345
ఇంగువచెట్టు ... 345
ఇంగువ ... 345
ఇంచుపకులగోత్రము ... 346
ఇంటగెలిచి రచ్చఁ గెలువవలెను 346
ఇంట పిల్లివలెను, బయట పులివలెను 346
ఇంట పెళ్ళి, ఊళ్ళో కుక్కల కడావడి 346
ఇంటర్ బార్ను సెక్యూరిటీస్ ... 346
ఇంటర్నల్ కంబస్చన్ ఇంజన్ ... 346
ఇంటర్నేషనల్ డేటులైన్ ... 346
ఇంటర్నేషనలిజం ... 347
ఇంటికి జ్యేష్ఠాదేవి, పొరుగునకు శ్రీమహాలక్ష్మి 347
ఇంటిగుట్టు ఊరుకట్టు 347
ఇంటిదీపమని తాకితే చేయి కాలకమానునా 347
ఇంటిదొంగను ఈశ్వరుఁడైనా పట్టజాలఁడు 347
ఇంటిపేర్లు ... 347
ఇంటిలో ఈఁగలమోత; బయట సవారిమోత-347
ఇంటివారు గొడ్డుగేదంటే పొరుగువారు—— 347
ఇంటివారు వ్రేలుతోచూపితే పొరుగువారు- 347
ఇంటెరిమ్ డివిడెండ్సు ... 347
ఇంటెన్సిటీ ... 348
ఇంట్లోతింటూ ఇంటివాసములు లెక్కపెట్టుట 348
ఇండక్టివ్ మెథడ్ ... 348
ఇండస్ట్రియలిజమ్ ... 348

వ్యాసము	పుట
ఇండియమ్ - లోహము ...	348
ఇండియాదేశము ...	348
ఇండివిడ్యుయలిజమ్ ...	353
ఇంకుప (కాయలు లేక గింజలు) చెట్టు	353
ఇండెంటు ...	354
ఇండెక్సు నెంబర్సు ...	354
ఇండెమ్నిటీ ...	355
ఇండో చైనీస్ పెనిన్సులా ...	355
ఇండోపార్థియను నృపతులు ...	355
ఇండోశాఖ క్షత్రియులు ...	355
ఇండోసిథియను నృపతులు ...	355
ఇందీవరాక్షుడు ...	355
ఇందుమతీదేవి ...	355
ఇందుర్తి సీమ ...	355
ఇంధువరిగోత్రము ...	355
ఇందుక్ష్వేడన్యాయము ...	355
ఇందూరు సంస్థానము ...	355
ఇంద్రకంటి విశ్వపతిశాస్త్రి ...	356
ఇంద్రకీలాద్రి ...	356
ఇంద్రకౌశికగణము ...	356
ఇంద్ర కౌశిక గోత్రము ...	356
ఇంద్రగయ ...	356
ఇంద్రగోత్రము ...	356
ఇంద్రచాపలక్షణపరీక్ష ...	356
ఇంద్రజిత్తు ...	356
ఇంద్రద్యుమ్నము (సరస్సు) ...	357
ఇంద్రద్యుమ్నుడు ...	357
ఇంద్రపురము ...	357
ఇంద్రప్రమదగోత్రము ...	357
ఇంద్రప్రమితి ...	357
ఇంద్రప్రస్థదేశము (ఢిల్లీసీమ) ...	357
ఇంద్రబిలము ...	358
ఇంద్రభోగపురుగు ...	358

వ్యాసము	పుట
ఇంద్రలుప్తము ...	358
ఇంద్రసావర్ణికమనువు ...	358
ఇంద్రసేన ...	358
ఇంద్రధనస్సు (Rain bow) ...	358
ఇంద్రసేనుడు ...	358
ఇంద్రస్తంభగోత్రము ...	358
ఇంద్రాణీక్షేత్రము ...	359
ఇంద్రాతిథిగోత్రము ...	359
ఇంద్రావతీనది ...	359
ఇంద్రావరజుడు ...	359
ఇంద్రియములు ...	359
ఇంద్రియాత్మవాదిమతము ...	359
ఇంద్రుడు ...	359
ఇంద్రుడు (ఋషి) ...	360
ఇంపెర్సనల్ ఎకౌంట్సు ...	360
ఇంప్రెషనిజమ్ ...	360
ఇంప్రెషనిస్ట్ ...	360
ఇంబ్రోద్వీపము ...	360
'ఇ' అక్షరమునకుంజెందిన క్రైస్తవపురుష—	360
'ఇ' అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల-	362
ఇకన్ ...	364
ఇకోనోగ్రాఫీ (Iconography)	364
ఇక్థియోలోజీ (Ichthyology)	364
ఇక్వ్-ఆజు జలపాతము ...	364
ఇకోనోమీటర్ (Iconometer)	364
ఇక్నొలితోలోజీ ...	365
ఇచ్చేవారినిచూస్తే చచ్చేవాడైన లేచి—	365
ఇచ్చేవానికి పత్రము, చచ్చేవానికి ఔషధము-	365
ఇజ్రేలులు (ఇస్రాయేలులు) ...	365
ఇటలీదేశపుపూర్వగాథ ...	365
ఇటలీ ఫారెన్ పొలిసిన్సు ...	365
ఇటలీదేశపు సామెతలు ...	365
ఇటలీదేశము ...	366

వ్యాసము		పుట
ఇటుకలపరిశ్రమ	...	370
ఇడానాడి	...	371
ఇడియమ్	...	371
ఇడీస్ ఆఫ్ మార్చి	...	371
ఇతోవ్యాఘ్ర ఇతస్తటీతిన్యాయము		371
ఇత్తడి (పిత్తళి)	...	371
"ఇటుగో పులి" అంటే "అదుగో తోక".		371
ఇధ్మవాహగోత్రము	...	372
,, వాహుడు	...	372
ఇనకులగోత్రము	...	372
ఇనపకులగోత్రము	...	372
ఇన్ఫాక్యులేషన్	...	372
ఇనుపగుగ్గిళ్ళుకాని మినపగుగ్గిళ్ళుకావు		372
ఇనుపగోలు చెట్టు	...	372
ఇనుపబాట (Railway)	...	372
ఇనుము (ఉక్కు)	...	372
ఇనుముకరిగే కొలిమిలో ఈగల కేముండును?		375
ఇనుముతోచేరినకతన అగ్నిసుత్తెపోటులకు—		375
ఇనుమువిరిగితే అతకవచ్చుంగాని మనస్సు—		375
ఇన్‌కన్వర్టబుల్ పేపర్	...	375
ఇన్సల్టు టు ఇంజరీ	...	375
ఇన్గాడ్వుయి ట్రస్టు చిహ్నము	...	375
ఇన్వార్ లోహము	...	376
ఇన్క్లినోమీటర్	...	376
ఇన్నిస్ఫెయిల్ (Innisfail)	...	376
ఇన్ఫీరియర్ ప్లానెట్సు	...	376
ఇన్సూరెన్సు	...	376
ఇన్ఫ్లూయెంజా జ్వరము	...	376
ఇన్స్ట్రుమెంటలిజమ్	...	377
ఇన్స్పెక్టింగు ఆర్డరు	...	377
ఇన్వోలిడిజమ్		377
ఇనైస్క్రిప్షన్లు		377
ఇన్నాసెల్యూబిల్కలర్సు		377
ఇప్పచెట్టు	...	377
ఇక్ష్వాకువంశ నృపులు	...	378
ఇమాన్యుయేల్ మహాత్ముని గోరీ		378
ఇమామ్	...	378
ఇమారీసామాను	...	378
ఇమిటేషన్ సిల్వర్	...	378
ఇమేడియటిజమ్	...	378
ఇయూజోయియూద్వీపము	...	378
ఇయోనియన్ ద్వీపములు	...	379
ఇరా (ఐరా) వతీనది	...	379
ఇరాకజెమీ	...	379
ఇరాక్ దేశప్రభుత్వము	...	379
ఇరాక్ దేశము	...	379
ఇరాకరాబీ (ఛాల్డియా) దేశము		379
ఇరాకీస్	...	380
ఇరాన్ దేశము (పెరిషియా)	...	380
ఇరాన్ పాలి లిపి	...	380
ఇరిగేషన్	...	380
ఇరిడెంటు సంఘము	...	381
ఇరీడియం లోహము	...	381
ఇరుగుడుచెట్టు	...	381
ఇరువదినాలుగు పరగణాలజిల్లా		382
ఇల	...	382
ఇలబిలాదేవి	...	382
ఇలమంచకులగోత్రము	...	
ఇలావంతుడు	...	382
ఇలివిందచెట్టు	...	382
ఇల్వలపురము	...	382
ఇల్వలుడు	...	382
ఇల్లల్లా తట్టెడు పెంకులు కావు		382
ఇల్లాలు గుడ్డిదగుట ఇంటికుండలకు చేటు		382
ఇల్లు కట్టిచూడు, పెండ్లిచేసిచూడు		382
ఇల్లుకాలుతూంది జంగమయ్యాఅంటే		383

వ్యాసము	పుట	వ్యాసము	పుట
ఇల్లువిప్పి పందిరివైచినట్లు	383	ఇక్ష్వాకుకులగోత్రము ...	387
ఇల్లెక్కి కొరవిఁ ద్రిప్పినట్లు	383	ఇక్ష్వాకులు లేక ఇక్ష్వాకువంశనృపతులు	388
ఇశ్రాయేలులు		ఇక్ష్వాకుశాఖ క్షత్రియులు ...	388
ఇసిరోటారమ్మంటే ఇల్లంతా నాదేఅనేవాఁడు	383	ఈకంటికీకనురెప్పలు దూరమా?	388
ఇషీకహస్తగోత్రము	383	ఈక్వినోక్సు ...	388
ఇషుకారన్యాయము ...	383	ఈక్విటెబుల్ మార్ట్గేజి ...	388
ఇషుపకులగోత్రము ...	383	ఈక్వేటరు గీత ...	388
ఇషుమంతుఁడు ...	383	ఈక్వెటోరియల్ కరెంట్సు ...	389
ఇషువేగక్షయన్యాయము ...	383	ఈక్వెటోరియల్ కామ్సు ...	389
ఇష్యమాణస్యైవప్రాధాన్యం నత్వి —	383	ఈక్వెడోర్ ప్రజాప్రభుత్వదేశము	389
ఇసుక ...	383	ఈక్వేషన్ ఆఫ్ టైం ...	389
ఇసుకగడియారము ...	384	ఈక్వేషన్ లేక ఈక్వియేషన్ ఆఫ్‌పేమెంట్సు	389
ఇసుకతక్కెడగానికి పేడతక్కెడగాడు	385	ఈఁగ ఎక్కడ వ్రాలవలెనో అక్కడనే —	389
ఇసుకతుపాను (Sand Storm)	385	ఈఁగలు ...	389
ఇసుకదారి చెట్టు ...	385	ఈచేతఁజేసి ఆచేత అనుభవించునట్లు	390
ఇసుకదాసరిచెట్టు	385	ఈజిప్టుదేశపు పదిప్లేగుల శాపము	390
ఇసుకరాసికూరచెట్టు ...	385	ఈజిప్టుదేశపు పిరమిడ్లు ...	390
ఇసుకలో నుయ్యిత్రవ్వటయందు ఒడ్లు —	385	ఈజిప్టు (ఐగుప్తు) దేశము ...	391
ఇసోథెరం ...	385	ఈజిప్టు ప్రత్తివ్యవసాయము ...	393
ఇసోబార్, ఇసోహ్యైట్, ఇసోథెరం	385	ఈజ్‌మెంటు హక్కు ...	394
ఇసోమెరిడీస్ ...	386	ఈటెలు, బల్లెములు ...	394
ఇసోమోర్ఫస్ ...	386	ఈడరుడౌన్ ...	394
ఇసోహ్యైట్ ...	386	ఈడుపుకాళ్ళు, ఏడుపుమొగము	394
ఇస్థమస్ (భూసంధి) ...	386	ఈతకల్లుముందర యిల్లాలైనా పనికిరాదు	394
ఇస్ఫాహన్ పురము ...	386	ఈతకుమించిన లోతు, గోచికిమించిన లాతి-	394
ఇస్లామాబాదు ...	386	ఈతకొట్టు నేర్పు ...	394
ఇస్తినమ్మా వాయినమంటే పుచ్చుకుంటి—	386	ఈతకొట్టు విద్య ...	394
ఇస్మైలీశాఖ మహమ్మదీయులు	387	ఈతగింజనిచ్చి తాటిగింజ లాగేవాఁడు	395
ఇహాముత్రార్థ ఫలభోగ విరాగశాస్త్రము	387	ఈతచెట్టు ...	395
ఇక్షుగంధ ...	387	ఈతచెట్టుక్రింద పాలుద్రావినా కల్లుత్రాగె-	395
ఇక్షునది ...	387	ఈత చేతనైతే ఎంతలోతైనా ఒకటే	395
ఇక్షుమతీనది ...	387	ఈతముల్లు విరగద్రొక్కేకాలము	395
ఇక్షురసన్యాయము ...	387	ఈతిబాధలు ...	395

వ్యాసము	పుట
ఈథరు (Ether) ...	395
ఈదబోతే త్రాగనీరు దొరకనట్లు	396
ఈనురుపల్లి భవానీశంకర కవి ...	396
ఈనగాచి నక్కలపాలొనర్చినట్లు	396
ఈయని మొండికి విడువనిచండి ...	396
ఈయూరి కాయూరెంతో ఆయూరికీ—	396
ఈర్భటిగోత్రము ...	396
ఈర్ష్యాహి వివేకపరిపంథినీ ...	396
ఈలకూరచెట్టు ...	396
ఈవినింగ్ స్టార్ (Evening Star)	396
ఈవు జగన్మాతసమాధి (జిడ్డా)	396
ఈశత్వసిద్ధి ...	396
ఈశానుఁడు ...	396
ఈశావాస్యకర్పూరము ...	396
ఈశ్వరకళలు ...	396
ఈశ్వరచంద్రవిద్యాసాగరుఁడు	396
ఈశ్వరిచెట్టు ...	397
ఈషణాత్రయము ...	397
ఈస్టర్న్ తురుష్కస్థానము ...	397
ఈసఫ్‌కథకుఁడు, ఈసఫ్‌కథలు ...	397
ఈస్టు ఇండియా కంపెనీ ...	397
ఈస్టు ఇండీసు (East Indies)	398
ఈళిసుఁడు ...	398
ఉంగరములచేతితో మొట్టితే నొవ్వదందురు	398
ఉంగరముల (లెక్క) పద్యము	398
ఉంటే ఊరు లేచిపోతే పాడు ...	399
ఉండవల్లి గుహలు ...	399
ఉండేదే గట్టి ఊడిపోయినదే పొట్టి	399
ఉండ్రములోకపిండివంటా? ఊదలోకపంటా?	399
ఉండ్రాళ్ళతద్దె (తృతీయాతిథి) ...	399
ఉండ్రాళ్ళచవితి (చతుర్థి) ...	399
ఉక్కు ...	399
ఉక్కుతోఁజేయబడిన పొగయోడ నీటం—	399
ఉక్కు, మచ్చలు, త్రుప్పు లేకుండుట	399
ఉక్తుఁడు ...	400
ఉగండాదేశము ...	400
ఉగాది ...	400
ఉగ్రదోషము ...	400
ఉగ్రశ్రవుఁడు లేక ఉగ్రశ్రవసుఁడు	400
ఉగ్రసేనుఁడు ...	400
ఉగ్రాయుధుఁడు ...	400
ఉగ్రుఁడు ...	400
ఉచ్చనగరము ...	400
ఉచ్చైర్మన్యుగోత్రము ...	401
ఉజని ...	401
ఉజాలికనగరము ...	401
ఉజ్జనకదేశము ...	401
ఉజ్జయంతపర్వతము ...	401
ఉజ్జయినినగరము (అవంతి) ...	401
ఉజ్జయకుంభకము ...	403
ఉట్టి కెగురలేనమ్మ స్వర్గమున కెగురునా?	403
ఉడిపి (రజితపురము) ...	403
ఉడుక్కోలోన్ పరిశ్రమ ...	403
ఉడుత ...	403
ఉడుతకు ఉడుతభక్తి ...	404
ఉడుతకు ఊరిలో పెత్తనాలు తిండికే	404
ఉద్వండ ...	404
ఉడ్యాణదేశము ...	404
ఉడ్డియాణబంధముద్ర ...	404
ఉతకాలకులగోత్రము ...	404
ఉతథ్యగోత్రము ...	404
ఉతథ్యుఁడు ...	405
ఉత్కచతీర్థము ...	405
ఉత్కటాసనము ...	405
ఉత్కలదేశము ...	405
ఉత్కల (ఓఢ్ర) బ్రాహ్మణులు	406

వ్యాసము	పుట
ఉత్కలితము ...	408
ఉత్కలుఁడు ...	408
ఉత్కృష్టదృష్టిర్నికృష్టేఽధ్యాసితవ్యేతి-	408
ఉత్తచేతి మూరకొలత ...	408
ఉత్తమకులగోత్రము ...	408
ఉత్తమమనువు ...	408
ఉత్తమాంగాసనము ...	409
ఉత్తమానస సరోవరము ...	409
ఉత్తముఁడు ...	409
ఉత్తమోజుఁడు ...	409
ఉత్తర ...	409
ఉత్తర (ఉత్తరఫల్గుణి) నక్షత్రము	409
ఉత్తర ఉరిమి వర్షించినా, పాముకరచినా-	409
ఉత్తరకన్నడజిల్లా ...	409
ఉత్తరకుమార ప్రజ్ఞలు ...	409
ఉత్తరకురుదేశము ...	409
ఉత్తరకొంకణముజిల్లా ...	410
ఉత్తరకోసలదేశము ...	410
ఉత్తరగోత్రము ...	411
ఉత్తరఘూర్జరము ...	411
ఉత్తరఁజూచి ఎత్తరాగింప ...	411
ఉత్తరధృవ మహాసముద్రము	411
ఉత్తరధృవరేఖ ...	412
ఉత్తరపంచనదములు ...	412
ఉత్తరపథము ...	412
ఉత్తరపాంచాలదేశము ...	412
ఉత్తరబ్రిటిషు అమెరికా నార్తువెస్టుటెరిటరీ	413
ఉత్తర మద్రదేశము ...	414
ఉత్తర విదేహదేశము	414
ఉత్తరాగమములు	414
ఉత్తరాగ్రము	414
ఉత్తరాభాద్ర నక్షత్రము	415
ఉత్తరాయణము	415

వ్యాసము	పుట
ఉత్తరాషాఢ నక్షత్రము	415
ఉత్తరుఁడు	415
ఉత్తరేణిచెట్టు	415
ఉత్పద్యన్తే ప్రలీయన్తే దరిద్రాణాం మనోరథాః	415
ఉత్పన్నైకాదశి ..	416
ఉత్పలావతీదేవి ..	416
ఉత్పలావతీనది ..	416
ఉత్ఫలారణ్యము ..	416
ఉత్ఫలావతీపురము ..	416
ఉత్సంగహస్తము ..	416
ఉత్సరిగోత్రము ..	416
ఉత్తానపాదుఁడు ..	416
ఉత్తానబర్హి ..	416
ఉత్మాన్ రాజవంశము ..	416
ఉత్రాసితగోత్రము ...	416
ఉత్తీర్ణేచ జలేపారే నౌకాయాం	416
ఉదకమండలము ...	416
ఉదకము (Water) ...	417
ఉదకము దాని రూపములు ...	417
ఉదక్సేనుఁడు ...	421
ఉదఖండపురము ...	421
ఉదఙ్కుఁడు ...	421
ఉదయగిరి గుహలు ...	421
ఉదయపూర్ ...	422
ఉదయాశ్వుఁడు ...	423
ఉదయాస్తమయకాలముల సూర్యబింబము-	423
ఉదరగోత్రము ...	424
ఉదరనిమిత్తో బహుకృతవేషాః	424
ఉదరరోగము ...	424
ఉదరేభృతే కోశోభృతః ఇతిన్యాయము	424
ఉదవాసగోత్రము ...	424
ఉదవేణుగోత్రము ...	424
ఉద్గరగ్రీవిగోత్రము ...	424

వ్యాసము		పుట
ఉద్గట్ట తాళము	...	424
ఉద్దండపురము	...	425
ఉద్యహావ్యగోత్రము	...	425
ఉదావర్తము	...	425
ఉదావసువు	...	425
ఉద్ఘాతదంష్ట్రోరగన్యాయము	...	425
ఉద్దానము	...	425
ఉద్దాలకుఁడు	...	425
ఉద్ధానైకాదశి	...	425
ఉదీచ్యదేశము	...	425
ఉద్దీప్తేభవనేచకూపఖననే ప్రత్యుద్యమః —		425
ఉదుంవరము ఎత్తు	...	425
ఉద్గురికాంత శిఖరము	...	425
ఉదూర్ణవగోత్రము	...	425
ఉద్యోగం పురుషలక్షణము, అది —		425
ఉద్రాహ గోత్రము	...	426
ఉద్వాహకులగోత్రము	...	426
ఉద్ధవుఁడు	...	426
ఉన్నతసంజ్ఞాస్థానములు ఆరు ...		426
ఉన్నమాటచెప్పితే ఊరుమంచిదికాదన్నట్లు		426
ఉన్నవారికొక్కటేయిల్లు అద్దెకున్నవారి—		426
ఉన్నఊరివారికి కాటి(స్మశానము) భయము-		426
ఉన్ని	...	426
ఉన్ని పరిశ్రమ	...	427
ఉన్మత్తుఁడు	...	427
ఉన్మాదము (పిచ్చి)	...	427
ఉపకారమునకు పోతే అపకారము —		427
ఉపకులగోత్రము	...	427
ఉపగవగోత్రము	...	427
ఉపచారములు	...	427
ఉపజీవ్యవిరోధస్యాయుక్తత్వమితిన్యాయము		428
ఉపత్వాయవిగోత్రము	...	428
ఉపదంశము	...	428
ఉపదానవి	...	428
ఉపదేవి	...	429
ఉపధానాసనము	...	429
ఉపనది	...	429
ఉపనివేశదేశము లేక పరశుస్థానము		429
ఉపనివేశపురము	...	429
ఉపనిషత్తులు	...	429
ఉపన్యాసమున వినుఁడు వినుఁడు అనునది		432
ఉపపాండవులు	...	432
ఉపపాతకము లైదు	...	433
ఉపపురాణములు ౧౮	...	433
ఉపప్లవ్యదేశము, మత్స్య లేక విరాటదేశము		433
ఉపప్లావ్యము	...	433
ఉపప్లుతా	...	434
ఉపమన్యు (ఉపమ) కులగోత్రము		434
ఉపమన్యుగోత్రము	...	434
ఉపమన్యుగణము	...	434
ఉపమన్యు గోత్రము	...	434
ఉపమన్యువు ఋషి	...	434
ఉపమితిగోత్రము	...	435
ఉపయన్నపయంధర్మో వికరోతిహి —		435
ఉపయాజుఁడు	...	435
ఉపరత్నములు	...	435
ఉపరసములు	...	435
ఉపరిచరవసువు	...	435
ఉపరిశిష్టకులగోత్రము	...	435
ఉపలయగోత్రము	...	435
ఉపలావృతారణ్యము	...	435
ఉపలోధగోత్రము	...	435
ఉపలోహములు	...	435
ఉపవాయువులు	...	435
ఉపవాసము	...	435
ఉపవాసాద్వరంభిక్షా	...	436

వ్యాసము	పుట
ఉపవింశుగోత్రము ...	436
ఉపవిషములు ...	436
ఉపశమానుస్మృతి ...	436
ఉపసంజనిష్యమాణ నిమిత్తోఽప్యపవాద—	436
ఉపస్మృతులు ...	436
ఉపహాలక ...	436
ఉప్పరులు ...	436
ఉప్పికూరచెట్టు ...	437
ఉప్పు అధికము తినువాఁడే నీరెక్కువ—	437
ఉప్పుతోఁగలసి మంచుగడ్డ అతిశీతలమగుట	437
ఉప్పుపై పన్ను చరిత్ర ...	437
ఉపాంగములు ...	438
ఉపాంగరాగములు ...	438
ఉపాయగోత్రము ...	438
ఉపాయములు ...	438
ఉపాయము తెలుగనివారిని ఊరిలోనుండి—	439
ఉపాయేనహియచ్ఛక్యం నతచ్ఛక్యం —	439
ఉపాస్యదేవతలు ...	439
ఉపేంద్రద్వాదశి ...	439
ఉపేంద్రుఁడు వామనుఁడు ...	439
ఉపేంద్రవ్యూహము ...	439
ఉపేక్ష్యయానము ...	440
ఉబ్బసము ...	440
ఉబేజ్జిమేయు ...	440
ఉభయతఃపాశారజ్జు న్యాయము	440
ఉభయభ్రష్టు ఉపరిసన్యాసి ...	440
ఉభయవక్రరాగములు ...	440
ఉభయవేదాంతములు ...	440
ఉభయశక్తిమాల ...	440
ఉభయాభావే విశిష్టాభావః ...	440
ఉమరావతి పట్టణము (అమరావతి)	440
ఉమాండి గోత్రము ...	440
ఉమామహేశ్వరవ్రత పౌర్ణమి	440
ఉమావనము ...	440
ఉమ్మడిగొఱ్ఱె పుచ్చిచచ్చినట్లు	440
ఉమ్మెత్త (ఉన్మత్త) చెట్టు ...	440
ఉమ్రా లేక సుమ్రాశాఖ క్షత్రియులు	441
ఉరగపురము ...	441
ఉరగ (సర్ప) శాస్త్రము ...	442
ఉరయూర్ ...	443
ఉర్గళిత్రి గోత్రము ...	443
ఉర్జగుండదేశము ...	443
ఉర్దగోత్రము ...	443
ఉరిమిడిచెట్టు ...	443
ఉరిమ్, తుమ్మిమ్ ...	443
ఉరిసిపాలచెట్టు ...	443
ఉరుకుఉరుకుమనేవారేగాని ఉరికేవారుండరు	444
ఉరుగ్వే దేశము ...	444
ఉఱుము మెఱుపులకుముందు గాలివేడియగుట	444
ఉఱుము ...	444
ఉరుశ్రవుఁడు ...	445
ఉరూఢ గోత్రము ...	445
ఉర్మియాసరస్సు ...	445
ఉర్ పట్టణమునందలి చంద్రుని దేవస్థానము	445
ఉలవలు (ఉలవ) చెట్టు ...	445
ఉలవల వ్యవసాయము ...	446
ఉల్కలు ...	446
ఉల్కాపాతము ...	446
ఉల్కాయనిగోత్రము ...	446
ఉల్ముకుఁడు ...	446
ఉలూకుఁడు ...	446
ఉలూఖరేఖ ...	446
ఉలూతబభ్రుగోత్రము ...	447
ఉలూపి లేక ఉలూచి ...	447
ఉల్లి ...	447
ఉల్లి వుంటే మల్లి వంటలక్కే ...	448

వ్యాసము		పుట
ఉల్లేజి	...	448
ఉవ్వచెట్టు	...	448
ఉశంకు	...	448
ఉశనస్సు	...	448
ఉశనుఁడు	...	448
ఉశినార	...	449
ఉశీనరదేశము	...	449
ఉశీనరమహారాజు	...	449
ఉశీరకులగోత్రము	...	449
ఉశేనస్సు	...	449
ఉష్ట్రకంటకభక్షణన్యాయము	...	449
ఉష్ట్రలగుడ న్యాయము	...	449
ఉషాదేవి	...	449
ఉష్ట్రాసనము	...	450
ఉష్ట్రాక్షగోత్రము	...	450
ఉష్ణోదకము	...	450
ఉష్ణోదకముయొక్క రుచి	...	450
ఉసిరికచెట్టు	...	450
ఉసురు (ప్రాణము) నిలిస్తే ఉప్పు అమ్ము-		451
ఉస్తిచెట్టు	...	451
ఉస్మాన్ లేక ఉత్మాన్ రాజవంశము		451
ఉహానగోత్రము	...	452
ఉహ్వాయనగోత్రము	...	452
ఊడికూరచెట్టు	...	452
ఊడుగచెట్టు		452
ఊడుగవితువంటివాఁడు		452
ఊదకూటిబలము, ఉద్యోగబలము అట్టే—		452
ఊపిరి (Breathing)	...	452
ఊపిరిగొట్టునొప్పి (హిద్మ)	...	453
ఊపిరిబిగబడితే ఉదరము నిండునా ?		453
ఊరంతా బంధువర్గమే కాని ఉట్టికట్టుకొన—		453
ఊరందరిదీ ఒకదారి ఓర్వలేనివాని దొకదారి		453
ఊరబిచ్చుకపై చంద్రాయుధప్రయోగమా?		453
ఊర్వసుగోత్రము	...	453
ఊర్ధ్వధనుషాసనము	...	453
ఊర్ధ్వపద్మాసనము	...	453
ఊర్ధ్వముఖనక్షత్రములు	...	453
ఊర్ధ్వరేఖలు	...	453
ఊర్ధ్వశైవము	...	453
ఊర్ధ్వసంయుక్తపాదాసనము	...	453
ఊర్వశి	...	454
ఊర్జాయనగోత్రము	...	454
ఊరిలో కుంటడము అడవిలో పరుగెతడము		454
ఊరిలోనికి రావద్దంటే గుఱ్ఱా న్నెక్కడ—		454
ఊరిలో పెండ్లి ఊరకుక్కల కడావడి		454
ఊరు ఉస్తికాయంతగాని, సిద్ధాంతములు—		454
ఊరికంతా ఒక త్రైభోగంది ఎవరికది ఉంపుడు-		454
ఊరిపై ఊరంత చందాపడిన కరణముపై -		454
ఊరబిడ్డలను రాజుకొడితే రాజుబిడ్డలను—		454
ఊర్మిళాదేవి	...	454
ఊరు పొమ్మంటే కాడు రమ్మంటుంది		454
ఊరువిడచి పొరుగూరికిపోయినా కర్మము-		454
ఊర్ములు ఆరు	...	455
ఊలజీ (Oology)	...	455
ఊషరవృష్టిన్యాయము	...	455
ఊషరక్షేత్రబీజన్యాయము	...	455
ఊహ	...	455
ఊహా ఉద్యోగానికి వ్రాత వాకిళ్ళాడ్వ		455
ఊహాపోహాన్యాయము		455
ఊహాముని		455
ఊళ్ళేలేకుమాఱునివద్దకన్న ఉపాదానంచేసు-		455
ఋక్శాఖవిశ్వబ్రాహ్మణులు	.	456
ఋగ్గాహసన్నిపాతము	.	456
ఋగ్వేదము	.	456
ఋచేయువు	.	456
ఋజుమార్గేణ సిధ్యతోర్థస్య వక్రేణ—		456

వ్యాసము	పుట
ఋణవ్రణకలంకానామ్ కాలేలోపోభవిష్యతి	457
ఋణశేషము, వ్రణశేషము, అరిశేషము—	457
ఋణిగోత్రము ...	457
ఋతుంజయుఁడు ...	457
ఋతుధాముఁడు ...	457
ఋతుధ్వజుఁడు (ప్రతర్ధనుఁడు)	457
ఋతుపర్ణమహారాజు ...	457
ఋతుమహారాజు ...	457
ఋతువులు ౬ ...	457
ఋద్ధిచెట్టు ...	457
ఋషభగోత్రము ...	457
ఋషభనాథుఁడు ...	457
ఋషభపర్వతము (వరాహపర్వతము)	458
ఋషభ (వృష) ము ...	458
ఋషభుఁడు ...	458
ఋషికుండము ...	458
ఋషికుల్యానది ...	458
ఋషిపంచమి ...	458
ఋషులు ...	458
ఋషులు ఏడువిధములు ...	458
ఋష్యశృంగాశ్రమము ...	458
ఋష్యశృంగర్షి ...	459
ఋష్యాయణగోత్రము ...	459
ఋష్టిగోత్రము ...	459
ఋష్టుఁడు ...	459
ఎంగిలిచేతిమెతుకులు కాకికి విదల్చేవాఁడు —	459
ఎంగ్రేవింగు కళ (Engraving)	459
ఎంగ్రేవిస్ట్రీ ...	460
ఎంగ్రోస్ ...	460
ఎంచబోతే మంచమంతా కంతలే	460
ఎంజినీరింగుకళ ...	460
ఎంటొమాలజీ ...	461
ఎంట్రీ ...	463
ఎండార్సీ ...	463
ఎండితే వస్తువు తగ్గితే తగ్గునుగాని సంఖ్య-	463
ఎండురోగము ...	463
ఎండోమెంటు ...	463
ఎంతచెట్టున కంతగాలి ...	463
ఎంతపెంద్రాళేలేచినా తుమ్మలగుంటవద్దనే-	463
ఎందుకేడుస్తావురాఅబ్బాయి అంటే ఎల్లుండి-	463
ఎంపెరర్ డే	464
ఎంబార్గో	464
ఎంబాలిజమ్	464
ఎంబ్యులెన్సుశకటము	464
ఎంబ్రియోలాజీ	464
ఎంబ్రాయిడరీ ఇంకుపరిశ్రమ ...	464
ఎంబ్లెమెటాలాజీ ...	464
ఎకరము ...	464
ఎకనామిక్సు ...	465
ఎకాడమీ ...	465
ఎకానమీ ...	467
ఎకార్టె ...	468
ఎకాలాజీ ...	468
ఎకిన్యాకస్ పురుగు ...	468
ఎకూమెడోర్ ...	468
ఎకౌంటబిల్ రసీట్ ...	468
ఎకౌసిమీటర్ ...	468
ఎక్కౌంటు (లెక్కలు) ...	468
ఎక్కౌంటెంటు ...	470
ఎక్కడ పశువు పొర్లినా మనమందలో —	470
ఎక్క పశువు మేసిన మన పెరట్లో	470
ఎక్కడనైనా బావగాని, వంగపెరటివద్దకాదు	470
ఎక్కాబండి ...	470
ఎక్కితే గుఱ్ఱపురౌతు దిగితే కాలిబంటు	470
ఎక్కినవానికి (మావటీఁడునకు) ఏనుగేలోకువ	470
ఎక్కుమంటె (బండి) ఎద్దుకుకోపము	470

వ్యాసము		పుట
ఎగ్జిక్యూషన్	...	470
ఎక్లిప్టిక్	...	471
ఎక్విడక్టు	...	471
ఎక్వేరియమ్	...	471
ఎక్సాల్	...	471
ఎక్సాలోనైట్	...	471
ఎక్సు ఆకారమునకుం జెందిన క్రైస్తవపురుష		471
ఎక్సు అక్షరమునకుంజెందిన క్రైస్తవస్త్రీల-		471
ఎక్సుడ్రాయింగు	...	471
ఎక్సున్యూ	...	471
ఎక్స్ఛేంజి	...	471
ఎక్సుపార్టీ	...	471
ఎక్సు-మేరో-మోటు	...	471
ఎక్సురే	...	472
ఎక్సుషిప్సు	...	472
ఎక్సెలెన్సీ బిరుదము	...	472
ఎక్సైజుడ్యూటీస్	...	472
ఎక్స టెన్సోమీటర్	...	472
ఎగదీస్తే బ్రహ్మహత్య దిగదీస్తే గోహత్య		472
ఎగురువాతము	...	472
ఎగ్రికల్చర్ (కర్షక పరిశ్రమము)		473
ఎగ్రిప్పా (అగ్రిప్పా)	...	476
ఎటన్వాతశాల	...	476
ఎటర్నీ (అటర్నీపవర్)	...	477
ఎటాచిమెంటు లేక జప్తు	...	477
ఎటావాజిల్లా	...	477
ఎటావిజం	...	477
ఎటిమోలజీ	...	477
ఎటిమోలజీ	...	477
ఎటువంటిభక్తి కటువంటి ప్రత్యక్షమే ఫలము		477
ఎటెస్టేషన్		477
ఎట్మాస్ఫియరు		477
ఎట్మాస్ఫియరిక్ ఇంటరుఫియరెన్సు		477
ఎట్మాస్ఫియరిక్ రిఫ్రాక్షన్సు	...	477
ఎట్రోఫీ జనరల్	...	477
ఎట్రోఫీ లోకల్	...	477
ఎడారి (డిజర్టు)	...	477
ఎడిటోరియల్ పాలిసీ	...	478
ఎడీమోనిజం	...	478
ఎడెన్ తోట	...	478
ఎడెస్సాదేశము	...	478
ఎడ్జూకేషన్ ఆర్డరు	...	478
ఎడ్మిరల్	...	478
ఎడ్రసోగ్రాఫీ	...	478
ఎడ్వర్టైజుమెంటు విద్య	...	478
ఎడ్వాన్సు బిల్ ఆఫ్ గుడ్సు	...	479
ఎడ్వైస్	...	479
ఎత్తైన పర్వత శిఖరములు	...	480
ఎత్నోగ్రాఫీ	...	480
ఎత్నోలోజీ	...	480
ఎథిక్సు	...	481
ఎథిక్సు డిడక్టివ్ లిటరేచర్	...	482
ఎథిమెరియిజమ్	...	482
ఎఫేజమ్	...	482
ఎథోలోజీ	...	482
ఎథ్నోలాజీ	...	482
ఎథ్నొసైకాలజీ	...	482
ఎదుట అనినది మాట, ఎదానపెట్టినది వాత		482
ఎనుగుట	...	482
ఎదుటివారి పొయ్యి మండుటచూచి తన ——		482
ఎద్దీనినదంటే దూడను కట్టివేయమన్నారట		483
ఎద్దు ఎండకు లాగితే ఎనుపోతు నీడకు		483
ఎద్దు కటుకులరుచి ఏమి తెలుసును		483
ఎద్దుతన్నునని గుఱ్ఱము కాళ్ల వెనుక దాగినట్లు		483

వ్యాసము		పుట
ఎద్దును అడిగి గంతగట్టుదురా ?		483
ఎద్దునాల్కచెట్టు	...	483
ఎద్దుపుండు కాకికి నొప్పియా ?		483
ఎద్దువలె తిని మొద్దువలె నిద్రించుట		483
ఎనాటమీ	...	483
ఎనార్కిజమ్	...	483
ఎనాలొజీ	...	484
ఎనిస్టైయిను సిద్ధాంతము	...	484
ఎనిరోయిడ్ బారోమీటర్	...	487
ఎనెమొామీటర్	...	487
ఎనోమెలెస్టిక్ సంవత్సరము	...	487
ఎన్నికలు	...	487
ఎన్నెమ్మ	...	487
ఎన్నోవ్రణములంగోసితినిగాని నాకురుపు—		488
ఎన్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష-		488
ఎన్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల-		488
ఎన్. బి. గురుతు	...	489
ఎన్వేస్డు పేపర్	...	489
ఎపిక్యూరియూనిజమ్	...	489
ఎపిగ్రాఫీ	...	489
ఎపిడిమియొాలొజీ	...	489
ఎపిఫెనీ	...	489
ఎపిస్కోపల్	...	489
ఎపిస్టమొాలొజీ	...	489
ఎపొథియొాసిస్	...	489
ఎప్పటిమాట లప్పటివేనా ?	...	489
ఎప్రెంటిస్	...	490
ఎప్రెయిజర్	...	490
ఎఫిజీ	...	490
ఎఫిమీరాజం	...	490
ఎఫిలియన్	...	490
ఎఫెండిబిరుదము	...	490

వ్యాసము		పుట
ఎఫెక్టివు రేంజి	...	490
ఎఫెమిస్త్రీ	...	490
ఎఫేక్టు	...	490
ఎఫ్రైస్మోటు	...	491
ఎఫ్లుయెంటుట్రీబ్యూటరీ	...	491
ఎఫ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవపురుష-		491
ఎఫ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల-		492
ఎబిస్మోటు	...	492
ఎబెల్	...	492
ఎబోనైటు లేక వాల్కనైటు		493
ఎబొాపార్	...	493
ఎబొాప్రూఫ్	...	493
ఎమజానునది టైడల్బోరు	...	493
ఎమజాన్ మహానది	...	493
ఎమితీస్టు	...	493
ఎమీలియాప్రోవిన్సు	...	494
ఎమ్మెటర్	...	494
ఎమ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ—		494
ఎమ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల-		495
ఎయిట్రియోస్కోపు	...	497
ఎయిడోగ్రాఫీ	...	497
ఎయిరోనాటక్సు	...	498
ఎయిర్గన్	...	499
ఎయిర్ ఫోర్సు క్రాసు	...	499
ఎయిర్ప్రెషర్ (వాతావరణపు ఒత్తిడి)		499
ఎరల్ బిరుదము	...	500
ఎరాండి (ఉరి లేక ఓర్) నది	...	500
ఎరియూనోపాలి లిపి	...	500
ఎరుక పిడికెడు ధనమువంటిది	...	500
ఎరుకలమ్మదేవత	...	500
ఎరువునగలు బరువుకుచేటు	...	500
ఎరేటెడ్ వాటరు	...	500

వ్యాసము	పుట
ఎర్త్‌క్వేక్ ...	501
ఎర్నెస్టుమనీ ...	501
ఎర్బియమ్ ...	501
ఎర్రనకవి ...	502
ఎర్రను ఎరబెట్టి చేపం బట్టినట్లు	502
ఎర్రర్సు అండ్ ఒమిషన్సు ఎక్సెప్టెడ్	502
ఎర్రవల్లి ...	502
ఎఱ్ఱాప్రెగ్గడ ...	502
ఎఱ్ఱాప్రెగ్గడ వంశావళి ...	502
ఎఱ్ఱావడచెట్టు ...	503
ఎలకూచి బాలసరస్వతి కవి ...	503
ఎలక్ట్రికల్ ఇంటర్ఫియరెన్సు ...	503
ఎలక్ట్రిసిటీ ...	503
ఎలక్ట్రోకల్చర్ ...	507
ఎలక్ట్రో డైనామోమీటర్ ...	509
ఎలక్ట్రో ప్లేటింగు ...	509
ఎలెక్ట్రోలాజీ ...	509
ఎలారిక్ ...	510
ఎలిమెంటు ...	510
ఎలిమెంట్సు ...	510
ఎలిసీప్రాసాదము ...	513
ఎలుకచెవికూర చెట్టు ...	513
ఎలుక ఏడ్చునని పిల్లికి కనికరమా ?	514
ఎలుకలమీదికోపమున ఇంటికి చిచ్చుపెట్టు-	514
ఎలుగుబంటి జాతులు ...	514
ఎలుగుబంటికి తంటసము ...	514
ఎల్యూవియమ్ ...	514
ఎలోంజి ...	514
ఎల్టిమీటర్ ...	514
ఎల్లప్పశ్రేష్టిగారిలెక్క ఏకలెక్క	514
ఎల్లిప్స్ ...	514
ఎల్లోటుమెంటు ...	514

వ్యాసము	పుట
ఎల్ అక్షరమునకుం జెందిన క్రైస్తవపురుష-	514
ఎల్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల-	516
ఎవరబ్బసొమ్మని వెక్కి వెక్కి ఏడ్చుట	517
ఎవరిపైబట్ట వారికి బరువా ? ...	517
ఎవరి ప్రాణము వారికిప్రియము	517
ఎవరివెఱ్ఱి వారికానందము ...	517
ఎవాపరేటెడ్ మిల్కు ...	517
ఎవార్డు ...	517
ఎవేంజెలికేలిజమ్ మతము ...	517
ఎశ్చుఅరీ ...	517
ఎస్యురెన్సు ...	517
ఎస్కలేటర్ ...	518
ఎస్కాటోలాజీ ...	518
ఎస్టాపల్ లేక ఎస్టోపల్ ...	518
ఎస్కిమోజాతి ...	518
ఎస్టిమేటు ...	519
ఎసెటిసిజమ్ ...	519
ఎసెట్సు ...	519
ఎసెన్షన్ద్వీపము ...	519
ఎసేసిన్ ...	519
ఎస్టేటు ...	519
ఎస్ట్రోనామీ ...	519
ఎస్ట్రోనామీ శాస్త్ర చరిత్ర ...	522
ఎస్ట్రీటు ...	524
ఎసోటెరిజమ్ ...	524
ఎస్తీశియోమీటరు ...	524
ఎస్సైన్ లేక ఎస్సైనీ ...	524
ఎస్టోపల్ ...	524
ఎస్ట్రోయిడ్సు ...	524
ఎసోసియేటెడ్ ప్రెస్ ...	525
ఎస్తోనియా ...	525
ఏ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష -	525

వ్యాసము	పుట
ఏ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల -	528
ఏంగిల్సు ...	530
ఏంగ్లో స్పెక్సెస్ట్రీ ...	531
ఏంట్వర్పు పురము ...	531
ఏంటి క్రేడువిండ్సు ...	531
ఏంటి క్లైను ...	532
ఏంటిడోట్ ...	532
ఏంటీనోమియనిజమ్ ...	532
ఏంటీపతీ ...	532
ఏంటిపోడ్సు ...	532
ఏంటిమనీ ...	532
ఏంటీసైక్లోన్ ...	532
ఏంథ్రొపాలొజీ ...	532
ఏంథోలొజీ ...	532
ఏకచక్రపురము ...	532
ఏకచక్రుఁడు ...	533
ఏకత గోత్రము ...	533
ఏకతాళము ...	533
ఏకత్రింశన్మహర్షులు ...	533
ఏకదేశ వికృత మనన్యవదితిన్యాయము	533
ఏకపాదవృక్షాసనము ...	533
ఏకమనస్సంధిత్సతో అపరం ప్రత్యవతేతి —	533
ఏకలవ్యుఁడు ...	533
ఏకలుఁడు ...	533
ఏకవింశతిమహాదోషములు ...	533
ఏకవింశద్యవతారములు ...	535
ఏకవింశన్మహాదీక్షులు ...	536
ఏకవృత్తగత ఫలద్వయ న్యాయము	536
ఏకశిలానగరము ...	536
ఏకసంబంధిదర్శనేఽన్యసంబంధిస్మరణ —	536
ఏకాకినిప్రతిజ్ఞాహి ప్రతిజ్ఞాతం నసాధయేదితి-	536
ఏకాదశపిత్రులు ...	536
ఏకాదశ వైరాగ్యములు ...	536
ఏకాదశి తిథి ...	536
ఏకాదశులు ...	537
ఏకామసిద్ధిం పరిహారతో ద్వితీయాపథ్య—	537
ఏకామ్రకాననము లేక వనము	537
ఏకాలుజారినా శరీరమునకేబాధ	537
ఏకోహిదోషోగుణసన్నిపాతే నిమజ్జతీందోః	537
ఏక్చ్ఛెఅరీ ...	537
ఏక్టాఫుగాడ్ ...	537
ఏక్టినో మీటర్ ...	537
ఏక్టినోలైట్ ...	537
ఏక్టివ్ బాండు ...	538
ఏక్సిస్ ...	538
ఏక్స్టెన్సు ...	538
ఏగనీ కాలమ్ ...	539
ఏగాలికా తెరచాపపడవయు దెత్తగలవాఁడే	539
ఏగ్నోస్టిసిజమ్ ...	539
ఏచూర్చరిసింగనమంత్రి ...	539
ఏజ్ ఆఫ్ మూర్ ...	539
ఏటిబొందుమట్టి ...	539
ఏటికవ్వలి ముత్యాలు తాటికాయలంతేసి	540
ఏడమ్ అండ్ ఈవ్ ...	540
ఏడమ్సుపీక్ - శ్రీపాదశిఖరము	540
ఏడమ్సుబ్రిడ్జి (శ్రీరామసేతువు)	541
ఏడవశతాబ్దమున భరతదేశమునందుండిన—	541
ఏడవసంఖ్య ...	541
ఏడాకుల పొన్నచెట్టు ...	541
ఏడిస్తే వెలక్కాయచిప్ప చేతికిచ్చి ఊరు—	541
ఏడుగురు క్రైస్తవర్షులు ...	541
ఏడుస్తూ వ్యవసాయం ప్రారంభిస్తే కాడీ—	542
ఏడూకము ...	542
ఏదుపంది (ముండ్లపంది) ...	543
ఏదుపంది వర్షాలకు పాములపుట్టలో దూరి-	544
ఏనిబినెంట్ ...	544

వ్యాసము	పుట
ఏనిమల్ ఆయిల్సు	544
ఏనిమల్ హాస్బెండ్రీ	544
ఏనిమిజమ్ ...	544
ఏనిమోగ్రాఫీ ...	544
ఏనుఁగుబాదము ...	544
ఏనుఁగుకు కాలువిరగడం దోమకు రెక్క-	544
ఏనుఁగకు వెలగకాయలు గొంతుకపడతవా?	544
ఏనుఁగకొక సీమ, గుఱ్ఱానికొక గ్రామము,-	544
ఏనుఁగ దాహామునకు చూరునీళ్ళేపాటివి?	545
ఏనుఁగనుజూచి కుక్కలు మొరిగినట్లు	545
ఏనుఁగు అనంతకవి ...	545
ఏనుఁగుకాలాకు చెట్టు ...	545
ఏనుఁగుచెవి చేమ (బ్రలాకాసి) చెట్టు	545
ఏనుఁగుదంతము ...	545
ఏనుఁగుబలము ఎలుక కెట్లు తెలియును ?	545
ఏనుఁగుబీర ...	545
ఏనుఁగు లక్ష్మణకవి ...	545
ఏపాటుతప్పినా సాపాటు తప్పదు	546
ఏపిచెట్టు ...	546
ఏప్రన్ ...	546
ఏప్లెట్సు ...	546
ఏఫ్థోలామీ ...	546
ఏఁబదిరెండు మహాశక్తిపీఠములు	546
ఏమీలేనివిస్తరి ఎగిరిపడును, అన్నీ పెట్టిన-	546
ఏరండబీజన్యాయము ...	546
ఏరియల్ స్టేమను ...	546
ఏరియాలజీ ...	547
ఏరియోగ్రాఫీ ...	547
ఏరియోమీటర్ ...	547
ఏరుదాటి తెప్ప తగలవేయడము	547
ఏ రెన్నివంకర్లుగ నడిచినా సముద్ర-	547
ఏరోక్లినోస్కోపు	547
ఏరోడైనమిక్సు ...	547
ఏరోడ్రోమ్ ...	547
ఏరోప్లేనులు (వాయు విమానములు)	547
ఏరోమీటర్ ...	552
ఏరోలైట్సు-ఉల్కలు ...	552
ఏరోస్ నక్షత్రము ...	552
ఏలకీలత (ఏలకుల లత) ...	552
ఏలడం కష్టంగాని ఎత్తుకుతినడం కష్టమైన-	553
ఏలడానికి ఊళ్లుండవేమోగాని, ఎత్తుకుతిన-	553
ఏలము ...	553
ఏలికపాములు (నెమిడికపాములు)	553
ఏలిస్‌ద్వీపములు ...	553
ఏలేశ్వరోపాధ్యాయుఁడు ...	553
ఏవరేజి లేక దామాషాయి ...	554
ఏషియాటిక్కు టర్కీ ...	554
ఏషియాటిక్కు రష్యా ...	555
ఏషియామైనరు (చిన్నఆసియా)...	555
ఏసిటిక్ ఏసిడ్ ...	556
ఏసిడ్ ...	556
ఏసిడ్కలర్సు (రంగులు) ...	556
ఏస్బెస్టోస్	556
ఏస్బెస్టోస్ సిమెంటు పరిశ్రమ	556
ఏస్టెరోయిడ్సు	558
ఏస్ట్రోఫోటోమీటర్ ...	558
ఏస్ట్రోయిడిస్ట్రీ ...	558
ఏస్ట్రోలేట్రీ ...	558
ఐ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష-	558
ఐ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల-	559
ఐంద్రాలిగోత్రము ...	560
ఐ. ఓ. యూ. ...	560
ఐకనోగ్రాఫీ ...	560
ఐకమత్యమానందమునకు దగ్గిరమార్గము	560

వ్యాసము	పుట	వ్యాసము	పుట
ఐక్యవాది శైవము	560	ఐతాయువు	560
ఐగుప్తుదేశము	560	ఐతికాయనగోత్రము	560
ఐటికిగోత్రము	560	ఐతిశాయనగోత్రము	560
ఐడియోగ్రాఫీ	560	ఐదువ	560
ఐడియలిజమ్	560		

ఆర్వీటి సంస్థానపు ప్రభువుల వంశావళి

వీరు చంద్రవంశపు క్షత్రి

శ్రీకృష్ణరాయ సార్వభౌమునివంశపు నృపులకు సామం

పిన్నమరాజు.

బుక్కరాజు. శ్రీకృష్ణ ని కాలమున సామంత పతి.
క్రీ. వె. ౧౪౭౩-౧౪౮౧.

ఒకటవ రామరాజు.

తిమ్మరాజు. భార్య గోపయ్య. | కొండరాజు. | శ్రీరంగరాజు.

మరియు నీశ్రీరంగరాజునకు ముగ్గురు కుమార్తెలుండిరి. ౧. లక్కయ్య లేక లక్కమాంబ ఈమె సుతుండు నరసరాజు. నర్సభూపాలీయమనంబడు కావ్యాలంకార చూడామణిని భట్టుమూర్తి వలన కృతినందెను. ౨. ఓబయ్య లేక ఓబమాంబ కుమారుఁడు తిమ్మరాజు పరమయోగివిలాసము రచించెను. (వీరు పన్నిద్రాళ్వారను రామానుజీయమతభక్తాగ్రేసరులు. వీరులు) 3. కోనయ్య క న ంబ.

సింగ జ్యేష్ఠు ఱ

నరసింహ రాజు.

రేపరా

నరసింగ

కృష్ణరాజు.
క్రీ. వె. ౧౫౬౦
ప్రాంతము
పింగళిసూరన్న చేత
కళాపూర్ణోదయము
కృతినందినవాఁడు.
సదాశివరాయులు
పాలనకాలము ౧౫౪౨
ప్రాంతకాలమున కృతి
నందుట.

తిరుమలరాజు.
క్రీ. వె. ౧౫౨౦-౧౫౫౧
బాలభారతమును దోనూరి కోనేరుకవి వలన కృతి నందెను.

విఠల | చినతిమ్మరాజు. | పాపతిమ్మ

తిమ్మరాజు కుమారుఁడు.

చినకొండ

కోనేటి
తిమ్మరాజు.

ఈయనకడ రామరాజు రంగప్పరాజను కవి (క్షత్రియుఁడు) యాశ్రితుఁడైయుండి సాంబోపాఖ్యానమను ప్రబంధము రచించి శ్రీరంగనాథస్వామి కంకితమొసర్చెను.

రామరాజు.
ఈతఁడే కో
రామరాజని
చెప్పఁబడినవా

ఈయనకడ పుష జాల సోమరాజు అను పేరుగల నియోగి మంత్రిగనుండి తెనాలి అ ్యనకవి వలన సుదక్షిణాపరిణయమను ప్రబంధమును కృతినందెను.

కోనరాజు. | తిమ్మరాజు. | తాళికోట యుద్ధమున ౧౫౬౫ మరణించెను. రామరాజు. క్రీ.వె. ౧౫౪౨-౬౫ భార్య తిరుమలాంబ | తిరుమల రాజు. క్రీ. వె. ౧౫౬౫-౧౫౭౨ పెనుగొండ రాజధాని. (వసుచరిత్రను రామరాజభూషణుని వలన కృతి నందినవాడు) | వేంకటపతి రాజు.

శ్రీకృష్ణరాయ
సార్వభౌముని యల్లుఁడు.

పెదతిమ్మరాజు. | కృష్ణరాజు.

వీరు బాల్యులగుట బలవంతుఁడగు శ్రీరంగరాయలు వీరిపినతండ్రి కుమారుఁడు రాజ్యమపహరించెననియు, తర్వాత నాతనితమ్ముఁడు వెంకటరాయులు రాజ్యాధిపతి యయ్యెననియు వాడుకగలదు.

వేంకటరాయలు.
క్రీ. వె. ౧౫౮౫-౧౬౧౪
చంద్రగిరి జధాని వీరి
పాలనముననే చెన్నపట్టణపుజాగా ఈస్టిండియా కంపెనీ వారికి క్రీ. వె. ౧౬౩౯ పట్టాయీయఁబడినది. తరిగొప్పుల మల్లనకవిచే చంద్రభాను చరిత్రముం జేయించిన విద్యాభిమ

శ్రీరంగరాయులు.
క్రీ. వె.
౧౫౭౨-౧౫౮౫.
పరిపాలన ఈతఁడు రామసం వెంకటపతి చేత లక్ష్మీ విలాసము రచింపఁజేసిన విద్యాభిమాని.

ఈ రాజకుటుంబమందు కడపటివాఁడగు గిరిధరరాయలు, విష్ణుభక్తియు వీరవైష్ణవ మతాభిమానము మితిమీ రి తిరుమలయందు శ్రీవేంకటేశ్వర దేవస్థానమునజేరి మహంతు హంతరాము బావాజీకి శిష్యుఁడై రెండవ మహంతాయెను. ఆయన వివాహము జేసికొనలేదు. రాజ్యమస్తమించి మహమ్మదీయులహస్తగతమాయెను.

అత్రిసంతతి చంద్రవంశము నహుషమహారాజు వంశావళి — కర్ణుని వంశావళి (అంగభూపతి) గాంధారభూపతి వంశావళి- పాండ్యభూపతి, చోళభూపతి, కేరళభూపతి, ఉశీనరభూపతి, పుండ్రభూపతి, కళింగభూపతి, వంగభూపతి, మద్రభూపతి, కేకయభూపతి, సువీరభూపతుల పూర్వవంశావళి, నహుషమహారాజు సంతతి, చంద్రవంశము, అత్రిసంతతి.

ఆయువు. ఆర్గురు సోదరులు. వీరు పురూరవుని సుతులు.

నహుష మహారాజు. ఐదుగురు సోదరులు. వీరు ఆయువుమహారాజు సుతులు.

నహుష మహారాజు ఇంద్రత్వముంగూడ యొనర్చినవాఁడు.

నహుషుని పుత్రులు: యతి. ఆయాతి. యయాతి మహారాజు. సంయాతి. ఉద్ధవుఁడు.

యతి. ఈతఁడు విరాగియై యతియాయెనట.

యయాతి మహారాజు పుత్రులు:

యదుమహారాజు. తరువాయి యదుమహారాజు సంతతి చూడుఁడు. (వీరు యాదవులు).

తుర్వసువు — వహ్ని — గోభానుఁడు — కరంధముఁడు — మరుత్తు (మదచిత్తుఁడు) — దుష్యంతుఁడు — కురుధాముఁడు — ఆక్రీడుఁడు.

ఈయన మరుదత్తునకు దత్తకుమారుఁడు.

ఆక్రీడుని పుత్రులు: పాండ్యుఁడు. చోళుఁడు. కేరళుఁడు.

వీరిపాలనలనుండి వీ రేలిన దేశములకు పాండ్యదేశమనియు, చోళదేశమనియు, కేరళదేశమనియు, పేరులు వాడుకయై నేటికిని నిలచియున్నవి.

ద్రుహ్యుఁడు — బభ్రువు — సేతుఁడు — అంధుఁడు — గాంధారుఁడు — ధర్మ్యుఁడు — ధృతుఁడు — దుర్దముఁడు — ప్రచేతస్సు.

గాంధారుని పాలననుండి ఆతఁడేలిన దేశమునకు గాంధార దేశమని పేరయ్యెను. ప్రచేతస్సు తరువాతి సంతతివారు మహమ్మదీయులైరి.

అణువు — సభానలుఁడు — కాలానలుఁడు — సృంజయుఁడు — పురంజయుఁడు — జనమేజయుఁడు — జయద్రథుఁడు (మహాలుఁడు) — మహామనుఁడు (హేముఁడు).

మహామనుని పుత్రులు: వితితిక్షుమహారాజు. ఉశీనరుఁడు.

పూరుమహారాజు. తరువాయి పూరుమహారాజు సంతతి చూడుఁడు. (వీరు పౌరవులు).

వితితిక్షుమహారాజు — బలి.

బలి పుత్రులు: సుబ్రహ్మఁడు (సుహ్మఁడు.) పుండ్రుఁడు. కళింగుఁడు. అంగమహారాజు. వంగుఁడు.

వీరిద్దరిపాలనములచే వీరిరాజ్యములకు పుండ్రదేశమనియు, కళింగదేశమనియు పేరు వాడుకయై నేటికిని వాడుక నిలచియున్నది.

అంగమహారాజు — దధివాహనుఁడు — దశరథుఁడు — రోమపాదుఁడు — చతురంగుఁడు (అతిరథుఁడు) — **కర్ణుఁడు.** — వృషసేనుఁడు.

కర్ణుఁడు కుంతీదేవియందు సూర్యాంశమున గల్గిన కుమారుఁడు.

ఉశీనరుని పుత్రులు: నృగుఁడు. నవుఁడు. శిబి. సువ్రతుఁడు. క్రిమి.

శిబి పుత్రులు: మద్రుఁడు. కేకయుఁడు. సువీరుఁడు. వృషదర్భుఁడు. ఉశీనరదేశాధిపతి.

వంగుని, మద్రుని, కేకయుని, సువీరుని పరిపాలనలనుండి వార్వారుపాలించిన దేశములకు వంగదేశమనియు, మద్రదేశమనియు, కేకయదేశమనియు, సౌవీరదేశమనియు పేరులు ప్రసిద్ధములయ్యెను. ఇక్కాలమున వంగదేశమని పేరు నిలచియున్నది. తక్కినవి మాసిపోయినవి.

అంగమహారాజునుండి ఆతఁడేలిన దేశమున కంగదేశమని పేరయ్యెను. అతని సంతతి వృషసేనునివరకు అంగదేశమేలిన ప్రభువులే. అందు చతురంగుఁ డనంబడిన అతిరథునకుఁ గర్ణుఁడు దత్తపుత్రుఁడు. అతఁడు దుర్యోధనునకు చెలికాఁడు. భారతయుద్ధమున సర్వసైన్యాధిపతియై యర్జునునిచే నిహతుఁ డాయెను.

ఆంధ్ర విజ్ఞానము

అంకల్గి - పీఠము — ఇది లింగాయతుల యాచార్య పీఠము. అంకల్గి గ్రామము మార్కండేయ పర్వత పరిసరముల నున్నది. గోకాక్ జలపాతమునకు నైఋతి దిశగా నున్నది. బెలగాం మండలము, బోంబై రాజధాని, లోనిది.

అంకుడు చెట్టు — (వనౌషధి) దీనికి చిట్టి యంకుడు, కొండచెముడు అనియు నునుట కలదు. దీనిపాలు వెగటుగ, కారముగ నుండి వేడిచేయును. ఆకులు - దద్దురు, తామర, మొలగజ్జి మొదలగు చర్మరోగములను నివారించును. కుష్ఠురోగముపై గూడ బనిచేయునని కొందరందురు. వాతమును, శ్వాసకాసలను తగ్గించును. దీనికి Nerium Antidysentericum అని పాశ్చాత్య నామమును, అంకోలమని సంస్కృతనామమును గలవు. దీని విత్తనములు ఈచెట్టున కంటుకొనిపోవునని చెప్పంబడినది.

అంకురార్పణము — నవధాన్యములు నీటం దడిపి పాలిక (కుండమూకుడు) లందుంచిన నవి యంకురించును (అనగా మొలకలు లేచును). వానిని సమర్పించుటయని యర్థము. ఇది వివాహములోని యొక కార్యము. మరియు ఉపనయన కార్యమున గూడ నిది యాచరించుటయుం గలదు.

అంకుశరేఖ — పురుష సాముద్రికము చూడుడు. స్త్రీ సాముద్రికము చూడుడు.

అంకెలు ఆంధ్రమున అంకెలు భాషాక్షర సంప్రదాయమునకు లోబడి రూపముల నందినట్లు దలంపఁబడుచున్నవి. ఇంక నీదేశమున బ్రచారమునంది వాడుకలోనున్న ఆంగ్లభాష యందలి యంకెలంగూర్చి విచారింతముగాక! అవి 'రోమన్ ఫిగర్సు' అనియు, 'ఇంగ్లీషు ఫిగర్సు' అనియు ద్వివిధములుగ నున్నవి. రోమన్ న్యూమరికల్ అంకెలు, తరుచుగ గడియారములందు గంటలం దెల్పు తావులను, అధ్యాయములం దెల్పు తావుల నరుదుగ వాడుచుందురు. కాని సర్వసాధారణముగ వాడబడుటలేదు. (అవి I, II, III, IV, V మొదలగునవి. రోమను న్యూమరికల్సు చూడుడు). ఇంక మిగిలిన ఇంగ్లీషు ఫిగర్సు 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 0 అనంబడునవి. వీనికి 'అరబిక్ఫిగర్సు' అనియుం బేరుకలదు. అరబ్బుజాతివారు మూరు లనిపించుకొనుచు స్పానియాదేశాధికారులై యుండుతరి వారి నుండి గ్రహింపఁబడినవని వాడుక కలదు. ఇంక నీయింగ్లీషు ఫిగర్సుంగూర్చి యాంగ్ల పండితుల యభిప్రాయములు ద్వివిధములుగ నున్నవి. కొందరు ఆ యంకె ఎన్ని సంఖ్యలందెల్పునో అన్ని గీతలు అందుండునటుల కల్పింపఁబడినవనియును, మరికొందరాయంకె ఎన్ని సంఖ్యలం దెల్పునో అన్ని మూలలు (Angles) లందుండునటుల గల్పింపఁబడినవనియును అభిప్రాయపడుచున్నారు. కాని వారి యూహాల కాధారములు లేవు. వారే ఇంకను నవి ఇంచుక మార్పులకు లోనై యుండుననియు, ఆంగ్లభాషాక్షర సాంప్రదాయముమేర కొకవైపునకు వంచి వ్రాయఁబడుచున్నవనియు నభిప్రాయపడి యున్నారు.

అంకోలముచెట్టు — అంకుడు చెట్టు చూడుడు.

అంగలౌకికదేశము — వితస్తా (జీలమ్) నది చంద్రభాగ (అశక్నీ) నదితో సంగమించు తావునకు దిగువ నుండునని తలంపఁబడుచున్న దేశము. బ్రహ్మాండ పురాణము ౧౮౯ అధ్యాయమున ప్రశంసింపఁబడిన దేశము. మహాలగ్జాండరుయొక్క గ్రీకు చరిత్రకారులు ఈ దేశపు ప్రజలను 'అంగలెసియను' లని వ్రాసిరి. దీనింగూర్చి సరిగా తెలియదు.

అంగటిలోని బెల్లము గుడిలోని దేవునకు నైవేద్యము — ఆంధ్ర లోకోక్తి.

అంగట్లో అన్నివున్నవి కాని అల్లుని నోటిలో శనియున్నది — అల్లునిపై గోపమువలన అత్తగారు సరిగా వండిపెట్టదని భావము. ఆంధ్రలోకోక్తి.

అంగదదేశికుడు — ఈతఁడు శిక్కుమత గురువులలో రెండవవాడు. నానకు దేశికుని తర్వాత గురుపీఠ మధిష్ఠించినవాడు. తండ్రి పీర్మల్లక్షత్రి, తల్లి సుభరాయీజీదేవి. ౧౫౧౯ లో వివాహమాడినవాడు. ౧౫౩౧ లో నానకు జగద్దేశికుని శిష్యుండాయెనట. జననము ౧౫౦౪ అనియు, మృతి ౧౫౫౨ యనియు చెప్పంబడినది. సమాధి ఖండౌర యను గ్రామమునందున్నది. దాతయనియు, సత్యసంధుఁడనియు పేరందినవాడు. నానకు దేశికునకు పుత్రులున్నను యీతని యర్హత నెంచి యీతని కంగదనామము నిచ్చి, గురుపీఠ మధిష్ఠింపంజేసెనట. ఈ మహాత్ముని తొల్లింటి నామము లహానుడట.

అంగదుడు — వాలి కుమారున కంగదుడని పేరు. వాలి కిష్కింధపురాధీశుడు. మరియు శ్రీరామసోదరుండగు లక్ష్మణుని జ్యేష్ఠ పుత్రుం డంగదు డొకడు కలడు.

అంగదేశము — ఇప్పటి భాగల్పూరు, మాంఘీరులప్రాన్తదేశము తొల్లింటి యంగదేశమని పోల్చఁబడినది. దీనియెల్లలు సరిగా తెలియరావు. ఒకప్పుడు **సరయూనది** గంగానదితో సంగమించు తావుదనుక వ్యాపించియుండెనని బలమగు ప్రతీతి కలదు. వీరభూమి (Birbhum) మూర్షడాబాదు జిల్లాలుగ నిక్కాలమునఁ జెప్పఁబడు ప్రాన్తములు కూడ నంగదేశమునందు జేరియుండెనని Sir George Birdwood అను చరిత్రకారుడు దెల్పియున్నాడు. బంగాళములోని సంతాల్పరగణా లిందులోనివని కొందరు చరిత్రకారులనిరి, కాని బలమగు నిదర్శనములు గానవచ్చుటలేదు.

అంగదేశ మను పేరుంగూర్చి రెండు కథనములుకలవు. వేనుని కుమారుఁడగు అంగుని వలన నీపేరు కల్గెనని బలమగు యొక ప్రతీతియు, మన్మథునియంగము శివనేత్రాగ్నిచే దహింపఁబడినదాదిగ నీపేరు కల్గెనని యొక ప్రతీతియుఁ గలదు. రామాయణము బాలకాండ మీా రెండవకథనమునెసూచించెడిని. ఎటులనైనను అథర్వసంహిత పంచమ కాండము, చతుర్థశానువాకమున అంగదేశము ప్రశంసింపఁబడియుంట, నిది పురాతనమని చెప్పక తప్పదు. ఈదేశమును రోమపాదుడుపాలించెనని రామాయణమునను, కర్ణుడు పాలించెనని భారతమునను చెప్పఁబడినది. రోమపాదునికాలమున రాజధానికి మాలినీపురమని పేరుండెననియు, అతని ముమ్మనుమడు చంపాన్నృపతిపాలనమున చంపాపురము

లేక చంపానగరమని మార్చఁబడెననియు నొక ప్రతీతిగ కొందరు వాడుకసాగించిరి. కాని మహాభారతము వనపర్వమున రోమపాదుని రాజధాని చంపాపురమని యుంట, ఇది నిరాధారమని తేలుచున్నది. కర్ణభూపతికాలమున చంపకవృక్షము లీపురిపరిసరముల నిండియుంట మహాభారతమున ప్రశంసింపఁబడినది. మరియు కర్ణునకు గంధలతాభవనమని యొక ప్రాసాదమును, క్రీడాస్థలి యనంబడు వేరొక ప్రాసాదము నుండెనట. గంధలతాభవనపు పాడుగ భాగల్పూరునకు ప్రాగ్దిశగ నేడుమైళ్లలో కార్నాతను గ్రామము కడ నొక దిబ్బను, క్రీడాస్థలి పాడుగ భాగల్పూరు సమీపముననె గంగాకోశీనదుల సంగమముకడ పాతరఘట్టాయనంబడు తావుకడ నొక తావును జూపెదరు. అంగదేశమునకు రాజధాని చంపాపురము లేక చంపానగరమునని చెప్పఁబడినది. ఇది బంగాళములోని భాగల్పూరునకు నాల్గు మైళ్ల దూరమున నుండెను. ఇందు కర్ణుఁడు నివసించిన కోట, పాడు దిబ్బయై కర్ణఘుడ్ యను పేరంబరగుచున్నది. ఈపాడుపడిన నగరమున మానక్షమానన్ద శివలింగము కలదిది కర్ణ ప్రతిష్ఠితమని చెప్పఁబడినది. ఈదేవస్థానము పరిసరములు బౌద్ధవిగ్రహములచే నిండియుంట, బౌద్ధమతాధికారకాలమున నిది బౌద్ధాక్రాన్తమై యుండియుండనోపు ననియు తలంపఁబడుచున్నది. ఇటంగల బౌద్ధక్షేత్రమునకు చంపానగర్, లేక చంపానాగోర్ అని పేరు. ఇది జైనమతస్వామియు తీర్థకరులలో పండ్రెండవవాడునగు వసుపూజ్యనాథుఁడిట జన్మిన్చుట, మృతినందుటం జేసి ఇది జైనుల యాత్రాస్థలమును గూడనైనది.

వసుపూజ్యనాథుని సమాధిపై నాత్నగ (నాత్ నగరము) గరనంబడు తావున దిగంబర జైనుల దేవళముకలదు. అది యుధిష్ఠిరశకము ౨౫౫౯ సంవత్సరమున జయపురసంస్థానాధిపతియగు నొక భూపాలుఁడు నిర్మింపజేసెనని యొక పాటలీపుత్రశాసనమున కలదు. ఇంకను మల్లినాథ, పరశునాథ, వర్ధమానస్వామి విగ్రహములు క్రీ. వె. ౧౨౩౯-౧౨౪౭ సంవత్సరములనడుమ ప్రతిష్ఠింపబడినవిగ ఒక అజమీరు శాసనమునకలదు. జైనతీర్థకరులలో కడపటివాడగు మహావీరస్వామి ఇట మూఁడు పర్యూషణములు (పర్యూషణమన వర్షాకాలనివాసము) గడపెనని చెప్పఁబడినది. ఆ మహావీరాస్వామి శిష్యుఁడై యాయనకుం బిదప మతాధిపతియైన సుధర్మస్వామి యాలయమిట నుండెననియు ఆ మహనీయుండిటకు యజాతశత్రునృపతి పాలనకాలమున నేతెంచి కొంతకాల మిటవసించెననియు, వారికింబిదప మతాధిపతులగు జంబూనాథస్వామియు, ప్రభవనాథస్వామియు, స్వయంభువనాథస్వామియు ఈక్షేత్రముం దర్శించిరనియు, స్వయంభువనాథస్వామి ఇచట వసించుతరినే దశవైకాలికసూత్రమను గ్రంథము రచించెననియు, అది జైనమతసిద్ధాన్తసార మనంబడు దశప్రథానోపన్యాసములగుచు దనరెడి ననియు స్థవిరావళి పరిశిష్టపర్వమునందు చెప్పఁబడినది. చంపానగరపు పాడుదిబ్బలమధ్యముననే స్వేతాంబర జైనులదేవస్థానమును ఒకటికలదు.

చంపానగరముకడ , గంగానదిలో సంగమించునదికి చంద్రావతియని పేరు. దీనినిప్పుడు చందన్ నదియనియు, అంధేలాయనియు అనుచున్నారు. అంగదేశాధీశుడగు పృథులాశ్వనిసుతుఁడగు చంపమహారాజు, చంపా

నగరనిర్మాతయని ప్రతీతికలదు. ఇది నిజమే యగుచో పూర్వపురాజధాని ఎద్దియో, లేక అతని పేరఁబరగుటయె యగునేని, పూర్వనామ మెద్దియో, ఇద మిద్ధమని తెలియరాకున్నది. బ్రహ్మదత్తుఁడను అంగనృపతి, మగధరాజుపై దండెత్తి యోడించెననియు ఇది బుద్ధభగవానుఁడు జన్మించుటకు పూర్వమే జరిగెననియు, అప్పు డతిబాల్యుఁడుగనుండిన బింబసారుఁడు పగ మనసునం దిడికొని పెద్దయైనతరి అంగదేశముపై దాడివెడలి, బ్రహ్మదత్తుని చంపి తాను తన తండ్రియగు శత్రుంజయనృపాలుని రాజప్రతినిధిగ చంపాపురముననె వసించుచు అంగరాజ్యపాలనము నడపుచుండెననియు, మరికొంత కాలమునకుఁ దండ్రి యనన్తరము తాను ప్రభువగుట, మగధసింహాసన మధిష్ఠించుచో నప్పటి మగధరాజధాని యగు రాజగృహమున కేగెననియు, ఇటుల అంగదేశము మగధరాజ్యమునకుం జేరిపోయెననియు Spence Hardy's Manual of Buddhism P. ౧౬౬ యందు చెప్పఁబడినది. ఈసందర్భమున బింబసారుఁడు బుద్ధభగవానుని సమకాలికుఁడై శిష్యుండాయెననియు, అక్కాలమున మగధకుం జేరిపోయియుండెననియు ఎరుంగవలయును. బింబసారునకుం బిదప అజాతశత్రుండు ప్రభుత్వకార్యాలయములను చంపాపురికిమార్చి రాజధానిగ జేసికొనెనట, గాని యాతనికిం బిదప పుత్రుండగు ఉదయనుఁడు రాజై రాజధానిని పాటలీపుత్రముకు మార్చుకొనెను. ఇంకను క్రీ. వె. ఎన్మిదవ శతాబ్దమున (బహుశః పాలవంశపు నృపతులలో మొదటివాఁడగు) గోపాలనృపతి యంగదేశమును స్వాధీనపర్చుకొనెనని, బలమగు ప్రతీతి కలదు. రామపాలుండను నృపతి ఈరాజ్యపాలన మొనర్చుతరి, కనూజపట్టణమున ౧౧౧౪-౧౧౫౪ మధ్య రాజైయుండిన గోవిందచంద్రుని రాణియగు కుమారీదేవి యొక్క మాతామహుండగు మహీనునిట రాజప్రతినిధిగ నిలపెనని Journal of Asiatic Society of Bengal ౧౯౦౮ లో చెప్పఁబడినది. చంపాశ్రేష్ఠకథ యను జైనుగ్రన్థమున సామన్తపాలుని ఏలికగను, వృద్ధదత్తునిమంత్రిగను పేర్కొని యున్నారు. దశకుమారచరిత్రమున చంపాపురము చోరనిలయముగ వర్ణింపఁబడుట విచిత్రము.

ఇంక భూమికొలతలు, సరిహద్దురాళ్లు, కొలతలపటములు, లేని తొల్లింటికాలములం దుప్రభువుల బలాబలములమేరకు సరిహద్దులు మారుట సర్వసామాన్యముగ నడచుచుండెడి ఆ దినములందు సరియైన చరిత్రలు వ్రాయబడక నేఁడు ప్రయత్నించుటయన ఆయాదేశములం దుండినటుల చెప్పఁబడిన పర్వతములు, నదులు, పట్టణములు, క్షేత్రములు, తీర్థములు, ఋష్యాశ్రమములుపై నాధారపడుట సమంజసము. 'హ్యూయనత్స్యాంగ' ను చీనాయాత్రస్థుడు చంపాపురమునకు యాత్రార్థియై అంగదేశ సంచార మొనర్చి సంగతులను తన ప్రయాణచరిత్రయందు వ్రాసెను. అందు తా దర్శించినటుల వ్రాసుకొనిన వాటిలో ముఖ్యమగునది శిలాసంగమము లేక విక్రమశిలాసంఘారామము; ఇవి కొండరాతియందు తొలువబడిన గుహాలు. ఈ పర్వతమునకు పాతర్ఘట్టాయనియు, కాస్తిపర్వతమనియు ననుచున్నారు. ఇందలి గుహాలనే విక్రమశిలాసంఘారామమని చెప్పుదురు. ఇట పాతర్ఘట్టాయను గ్రామమును కలదు. ఈ

గుహాలందే బుద్ధభగవానుడు కొంతకాలము వసించెనట. సంభాషణ వాద మిటనే జరిగెనట. బౌద్ధగ్రన్థములందు దీనింగూర్చి వివరింపఁబడినది. ఇత్తావు ఈస్టు ఇండియ న్రైయిల్వే కజ్రా స్టేషనుకు దక్షిణముగ మూడుమైళ్ల దూరమున గలదు. కహల్గగాన్ సబుడివిజఁలో చేరియున్నది.

విక్రమశైల సంఘారామమున చిత్రింపఁబడినచిత్రములు వింతగొల్పెడిని. అందు బుద్ధభగవానునియొక్కయు, మైత్రేయునియొక్కయు, అవలోకితేశ్వరుని యొక్కయు విగ్రహములు గొప్ప పనితనముం బ్రదర్శించెడిని. అందులవి కొన్నివిగ్రహములు కోలోంగులోని హిల్వాన్ నలంకరింప గొంపోవంబడి అటనుంచబడినవి. విక్రమశైల సంఘారామమందలి పనితనము నాలంద పనితనమువంటిదని పెక్కండ్రుపోల్చియున్నారు. ఇవి ధర్మపాలుని కాలమున శ్రీ బుద్ధజ్ఞానపాదుడు ఈ సంఘారామాధిపత్యము వహించియుండెననియు, దీని యారు ద్వారమూలం దారుద్వరు మహావిద్వాంసులు అధిపతులుగ నుండిరనియు, వారి నోడించి కాని, వారి శలవు గైకొని గాని దీనిం దర్శించవలసి యుండెననియు చెప్పఁబడినది. ఇవి క్రీ. వె. ఎన్మిదవ శతాబ్దమని తేలుచున్నది. గాన ఏడవ శతాబ్దమున సంచరించిన హ్యూయనత్స్యాంగు తన యాత్రాచరిత్రయం దీపనితనముంగూర్చి వివరించలేదు. గుహాలు బుద్ధభగవానునినాడే యుండినవి. ఈ గుహాలందలి పనిచిత్రములు క్రీ. వె. ౧౨౦౩ సంవత్సరమున భక్తియార్కిల్జీ యను తురక భగ్నమొనర్చి పాడుచేసెనని Manual of Indian Buddhism P. ౧౩౩ యందు కెరన్ పండితుడు వ్రాసియున్నాడు. ఆ తోడనె మిథిల విశ్వవిద్యాలయమును నవద్వీప విశ్వవిద్యాలయమును ఏర్పర్చబడినవని యందురు. విక్రమశైల సంఘారామమున గల గుహాలేదు. అందొక గుహాకు ప్రక్కగనే వటేశ్వరనాథ దేవస్థాన మున్నది ఇదియు నాకొండపై నున్నదియే.

భాగల్పూరుజిల్లా భాగల్పూరునుండి యిరువదియైదుమైళ్ల దూరముననుపాతరఘట్టా గ్రామముకు దక్షిణముగ రెండుమైళ్ల దూరముసను ఖాలీపహాడ్ అను కొండపై నెత్తుగు తావున దూర్వాసమహర్షి ఆశ్రమముండిన తావు గలదు. ఆ కహల్గగాఁ అనుపేరు తొల్లింట కలహగ్రామమనియు ఇది ఆ ఋషియొక్కముక్కోపపు లక్షణమునుండియె కల్గెనందురు. ఇట నా మహర్షి నివసించుచుండువాడట. ఈయన కింకను గయమండలమున రాజౌలీ యను గ్రామమున కీశాన్యదిశగా నేడుమైళ్ల దూరమున కొండలలో దుబౌర్ అను గ్రామముకడ వేరొక యాశ్రమ ముండెనట.

ఈస్టిండియన్రైయిల్వే బరియార్పూరు స్టేషనుకు నైఋతిదిశగా నాల్గుమైళ దూరమున ఋషికుండమను గ్రామముకడ ఋషికుండమనుసరస్సుకలదు; అత్తావు తొల్లింటి ఋష్యశృంగుని యాశ్రమస్థలమందురు. మరియు నిప్పటి సుల్తాన్గంజి పట్టణముకడ జహ్నుమహర్షి ఆశ్రమముండిన తావుంజూపుదురు. ఇంకను మాంఘీరను పురముకడ నొక పర్వతమును మోదగిరియనియు, మోదగిరి నానాటికి మాంఘీరుగ మారెననియు నందురు. భాగల్పూరుకు దక్షిణముగ ముప్పదిరెండుమైళ్లదూరమున బన్సీ లేక బౌసీయను గ్రామముకడ మంథరపర్వతమును దానిం జుట్టి కలాపహారనగర ముండిన యానవాళ్లును

కలవు. బొస్సేష్టేషను ఈస్టు బెంగాల్ స్టేటు రెయిల్వే మైమన్సింగు జగన్నాథఘడ్ బ్రాంచిలైనుపై నున్నది. భాగల్పూరునకు దక్షిణముగా నేడుమైళ్ల దూరమున భద్రారియా యను గ్రామముకల దది తొల్లింటి భద్రికాపురము భాదీయనగరమనియు వాడుచుండిరి. ఇది బుద్ధభగవానుని శిష్యురాలై పెక్కండ్ర నీ మతమునకుం గల్పిన విశాఖాదేవి జన్మస్థలమట. ఇట జైనతీర్థకరులలో కడపటివాడగు మహావీరస్వామి రెండుపర్యాషణములు (వర్షాకాలనివాసము) గడపెనట. ఇంక నీయంగదేశముంగూర్చి ముగించుటకుం బూర్వము "లంకావతారసూత్రము" అను ప్రసిద్ధగ్రంథము రచించిన విరాజజైనస్వామియు హస్త్యాయుర్వేదము (ఏనుఁగులవైద్యము) ను రచించిన పాలకాప్యమునియు ఇచ్చట జన్మమంది ఇటనే గ్రంథములను వ్రాసిన పండితులని చెప్పి ముగింతుముగాక! వారు చంపానాగోర్ నివాసులట.

అంగములు — అంగములనిన అవయవములని యర్థము. ఒక విద్య, లేక వస్తువుయొక్క వేర్వేరు భాగములకును నంగములని పేరు. అంగమనిన శరీరమునకును అర్థము కలదు.

గానాభినయ, నాట్యకలాంగములు — ౧ శిరస్సు, ౨ హస్తములు, ౩ వక్షము, ౪ పార్శ్వములు, ౫ కటిస్థలులు, ౬ పాదములు, ౭ స్కన్దములు (మూపురములు) ఈశరీరావయవములు గానకల, అభినయకల, నృత్యకలలం దుపయోగాంగములుగ చెప్పఁబడినవి.

గజాంగములు — ౧ తొండ (తుండము), ౨ ముఖము, ౩ నేత్రములు, ౪ శిరము, ౫ కర్ణములు, ౬ కంఠము, ౭ గాత్రము (శరీరము), ౮ అపరము.

రాజ్యమంత్రాంగములు — ౧ సహాయకులు (సహాయమొనర్చు మిత్రులగు భూపతులు), ౨ సాధనోపాయములు (ఫిరంగులు, తుపాకులు, మోటారుబండ్లు మొదలగు యుద్ధపరికరములు), ౩ దేశకాలవిభాగములు (యుద్ధానుకూలకాలములు, స్థలము మొ॥) ౪ విపత్ప్రతిక్రియలు (ఆపదందప్పించుకొను, ప్రతిక్రియలు), ౫ రక్షణ (బలమగు దుర్గములు, శత్రువులు రాజాలని తావులు మొదలగునవి), ఇవి రాజ్యమంత్రాంగములనఁబడునవి యుద్ధతంత్రమున కంగములని చెప్పఁబడినది.

రాజ్యపరిపాలనాంగములు — ౧ ప్రభువు, ౨ మంత్రులు, ౩ ధనాగారములు, ౪ దుర్గములు, ౫ సైన్యములు, ౬ రాష్ట్రములు, (ప్రజలు), ౭ మిత్రులగు భూపతులు.

రాజసభాంగములు లేక సభాసప్తాంగములు — ౧ ప్రభువు, ౨ కవులు, ౩ విద్వాంసులు, ౪ పౌరాణికులు, ౫ స్తుతిపాఠకులు, ౬ హాస్యకరులు, ౭ గాయకులు.

చికిత్సాంగములు (వైద్య చికిత్సాంగములు) — వీనిని అష్టాంగములనియు, వైద్యాష్టాంగములనియుం గూడ ననుట కలదు. ౧ కాయచికిత్స, ౨ బాలచికిత్స, ౩ గ్రహచికిత్స, ౪ ఊర్ధ్వాంగచికిత్స, ౫ శల్యచికిత్స, ౬ విషచికిత్స, ౭ రసాయన చికిత్స, ౮ వాజీకరణచికిత్స.

సంగీతతాళాంగములు — వీనిని నవతాళాంగములనియు, లయాంగములనియు ననుట కలదు. ౧ అనుద్రుతము, ౨ ద్రుతము, ౩ లఘువు, ౪ గురువు, ౫ కాకపాదము, ౬ ప్లుతము, ౭ విరామము, ౮ శేఖరము, ౯ లఘుశేఖరము, అనంబడునవి. వీని గుర్తులు వేర్వేరు తావులందు జూడుడు.

అధికరణాంగములు — వీనిని అధికరణ పంచక మనియు వాడుచున్నారు. మీమాంసాపంచాంగములనియు గొందరందురు. ౧ విషయము (దేనింగూర్చి విచారణసేయు దురో అది), ౨ విశయము (దానింగూర్చి గల్గెడి సంశయము), ౩ పూర్వపక్షము (కాదనిఖండించుట), ౪ సిద్ధాన్తము (అదియె యగునని స్థిరపర్చుట), ౫ సంగతము లేక సంగతి (పరస్పరానుకూల్యముం జూపించుట)

సేనాంగములు— ౧ రథములు, ౨ గజములు, ౩ గుఱ్ఱములు, ౪ కాల్బలములు.

యంత్రప్రతిష్ఠాంగములు — ౧ దృష్టి, ౨ శ్రోత్రము, ౩ ప్రాణప్రతిష్ఠ, ౪ యన్త్రలేఖనము, ౫ మన్త్రజపము, ౬ తంత్రవిధానమాచరించుట, ౭ మూలగాయత్రీజపము, ౮ దిక్పాలకబీజములు, ౯ పంచభూతబీజములు, ౧౦ సాధకునినామము, ఇవియంత్రప్రతిష్ఠయందుండవలసిన యంత్రదశాంగములని చెప్పఁబడినది.

యోగాంగములు- ౧ యమము, ౨ నియమము, ౩ యోగాసనము, ౪ ప్రాణాయామము, ౫ ప్రత్యాహారము, ౬ ధ్యానము, ౭ ధారణము, ౮ సమాధి, వీనిని అష్టాంగయోగములనియు; ౯ త్యాగము, ౧౦ మౌనవ్రతము, ౧౧ దేశాచారపాటనము, ౧౨ కాలానుగుణ్యావర్తనము, ౧౩ మూలబంధము, ౧౪ దేహసామ్యయోగము, ౧౫ యోగసిద్ధి, వీనిని మనోయోగములనియు, అన్నిటింగల్పి పదునేనింటిని. పంచదశయోగాంగములనియు నందురు.

పూర్వమీమాంసయందు సిద్ధరూపాంగమనియు, సాధ్య (లేక క్రియా) రూపాంగమనియు అంగములు రెండు చెప్పఁబడినవి.

అంగర నృసింహకవి — ఆంధ్ర కవులలో నాధునికులందు పేర్కొనఁబడినవాఁడు. కాని మధ్యకవులలో పరిగణింపబడ దగినవాఁడు. ఈతనింగూర్చిన విషయములు సరిగా తెలియరాకున్నవి. తండ్రిపేరు రామకృష్ణభట్టారకుఁడట. రచించినది 'రాజరాజాభిషేకమ'ను ప్రబంధము. దీనిని కొల్లాపురాధీశుఁడగు కొప్పులవల్లభ భూవరున కంకితమొనర్చెను.

అంగలేష పర్వతము — ఆల్మోడానుండి కైలాసశిఖరముకడకేగు మార్గమున ఆల్మోడానుండి ౧౦౭ మైళ్లదూరమునగల అస్కోటసంస్థానపు రాజధానియగు అస్కోటకడనున్న పర్వతము. దీనిని రాజబార్ సంస్థానమనియు, ప్రజలను బన్మనూన్ అనియు నందురు. ఈ పర్వతముపై మల్లికార్జున శివలింగముకలదు. ఇది రాజబారు మహారాజుగారి కుటుంబ దేవస్థానము. వీరాదిని కర్నూలు మండలము వారని ప్రతీతి కలదు. కార్తీక పౌర్ణమి కిట గొప్ప తీర్థము జరుగును. కాళీనదీతీరము కుమాన్డివిషను హద్దులలో ఆగ్రా అయోధ్య సంయుక్తరాష్ట్రములం దున్నది.

అంగారకుఁడు — ఈతనికిఁ గుజుడనియుం బేరు. నవగ్రహములలో నొకఁడు, ఏకాదశ రుద్రులలో నొకఁడు.

అంగారన్యాయము — అంగారమన బొగ్గని యర్థము. బొగ్గు చల్లారినది ముట్టుకొనిన చేతికి మసియగును. కాలినపిదప ముట్టుకొన వీలులేదు. ఐనను దాని ఉపయోగము లేకపోలేదు.

అంగారపర్ణుఁడు — గంధర్వుఁడు. సోమశ్రవ తీరమున అర్జునునితో గలహించి అతనిచే నాగ్నేయాస్త్రమున దహింపఁబడి, పిదప

గంధర్వ రూపము దాల్చి చిత్రరథుడను నామాంతరమునఁ బరగినవాడు. భార్యపేరు కుంభీనస. ఈ చిత్రరథుని యుపదేశము మేరకు పాండవులు ధౌమ్యుని బురోహితుని గావించుకొనిరి.

అంగారవల్లి — (వనౌషధి) సం. అంగారవల్లరీ. లా. Galadupa Arborea. అగ్నివంటి ఎర్రని రంగు పూవులం బూచును. కానుగచెట్ల జాతిలోనిది. పెద్ద గానుగ, భారంగి, గురువింద యనియు నందురు. దీని చెక్క రసము వెగటుగను, చేదుగను ఉండి తేలిక నిచ్చును. జఠరవ్యాధిని పోగొట్టును. వెర్రి నక్క, వెర్రి కుక్క విషములను హరించును.

అంగారోస్ జాతి — స్పానియా దేశమందు గిప్సీ (హంగేరి దేశపు గిప్సీ) లకు పేరు.

అంగిట బెల్లము, ఆత్మలో విషము— ఆంధ్రలోకోక్తి. పైకింపుగ వచించుట, మనస్సునందు కల్మషులైయుంట కీన్యాయము వచించుచుందురు.

అంగిమాగోత్రము — ఆత్రేయగణము చూడుడు.

అంగిరస్సు — (ఘోర అంగిరస్సు) శ్రీకృష్ణుడీఘోర అంగిరస్సు అను మునీశ్వరుకడ శిష్యుడై జ్ఞానోపదేశము బొందినటుల ఛాందోగ్యమున వివరింపఁబడినది. అట్లాతడు యంగిరస్సుకడ పొందిన జ్ఞానమునకును, గీతలలో దానుపదేశించిన జ్ఞానమునకును సంబంధము కానంబడనందున గీతోపదేశ కృష్ణుం డాకృష్ణుఁడు కాడేమోయని తిలకు మహాశయుడు తన గీతారహస్యమున వ్రాసియున్నాడు. ఇట్లే రామకృష్ణభాండార్కారు కూడ భారతకృష్ణుడు వేఱు, భాగవతకృష్ణుడు వేఱు అని స్పష్టీకరించియున్నాడు. మరియు బ్రస్థానత్రయమున కాంగ్లమున వ్యాఖ్యలను వ్రాసిన శ్రీపండిత సీతానాథతత్వభూషణ రాయిగారు కలకత్తా విశ్వవిద్యాలయ పక్షమున ౧౮౯౯ సం॥డిశెంబరు మాసమున బ్రచురింపఁబడిన పత్రికలో నిట్లు వ్రాసిరి.

మహాభారతకృష్ణు డితిహాస పురుషుడు కాడు. ఋగ్వేదములోని యాంగీరస కృష్ణుడును, అసురకృష్ణుడును, ఛాందోగ్యములోని దేవకీనందను కృష్ణుడును, ఇట్లీ మువ్వురును మిశ్రణమై భారతకృష్ణుడయ్యెను. ఇట్లు మిశ్రణమూర్తి యగుటవలననే యీ కృష్ణునియందు కాలక్రమమున నెన్నెన్నియో గాథలు కల్పింపబడి, చేర్పబడియున్నవి.

అంగిరస్సును మునీశ్వరుకడనే శ్రీకృష్ణుడు జ్ఞానోపదేశము వడసెనని ఛాందోగ్యము నుడువుచుండ, శ్రీకృష్ణుడు కంసవధానంతరము నరువదినాలుగుదినములలో, నవంతిలో సాందీపునొద్ద, కుచేలునితోపాటు సహపాఠియై, అరువదినాల్గు విద్యలును అభ్యసించెనని పురాణములు నుడువుచున్నవి.

ఘోర అంగిరస్సుకడ శ్రీకృష్ణు డుపదేశమొందిన జ్ఞానమునకును, శ్రీకృష్ణు డర్జునున కుపదేశించిన జ్ఞానమునకును, లేశమును సంబంధము లేదని, ఛాందోగ్యోపనిషత్తువలనను, గీతలవలనను, విస్పష్టమగుచున్నది. అట్లగుటనెకదా ఏది నిశ్చయించుటకును వీలు చిక్కకున్నది!

అంగీకరించుట — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. ఏక్సెప్టెన్సు చూడుడు.

అంగీకార యనంగీకారసంజ్ఞలు — ముఖము నిలువున నూపుట యంగీకారసూచకముగను, అడ్డముగ నూపుట అనంగీకార సూచకముగను, అందరెరిగి యాచరించుచున్నదే. ఇది యీయా దేశములందనికాదు. ఎల్లదేశములందునను, ఎల్లఖండములందునను, ఎల్లభాషలు మాటలాడువారి యందునను, ఎల్లజాతులవారియందునను, ప్రపంచమునందంతట నొకేరీతిని అర్థమిచ్చు గురుతులుగాఁ దోఁచెడిని. కాన దీని మానవస్వభావసంబంధ లోకైకభాషయని దలంపనగును. బాలురకు మనమేదేని వారికక్కరలేని పదార్థమును దినిపింపఁబోవుమేని మొగము ద్రిప్పుకొని మూతిని వీలగునంత దూరముగ జేయుదురు. దీనినుండియె యీ మొగ మడ్డముగ ద్రిప్పి అక్కరలేదను అనంగీకారసంజ్ఞ జనించియుండనోపు. ఇంక నంగీకారసంజ్ఞ దీనికి వ్యతిరేకము. ఇంకను నేత్రములు, ముక్కు, పెదవులు, నోటిలోని పండ్లు మొదలగునవియు అంగీకార అనంగీకారసంజ్ఞలయందుఁ దరచుగ బాల్గొనుచుండును. అనిష్టమున మొగ ముముడుచుకొనుటయు, కనుబొమ్మలం దగ్గర జేయుటయు, శ్రద్ధగ వినుటయందొకప్పుడు కండ్లు కొంత మూసికొనుటయు, పూర్వపు మనుష్యులు వాడుకొనిన సంజ్ఞాభాషకు సంతతియె. కాన లోకమం దెల్లదేశములవారును వీనిం గ్రహింపగలరు.

అంగుడు — అత్రిసంతతి, చంద్రవంశక్షత్రియుడు, అంగదేశాధిపతి. బలికి పౌత్రుడు. తితిక్షువునకుఁ గుమారుడు. సుతుడు దధివాహనుడు. ఈతనినుండి ఈతడేలిన దేశమునకు అంగదేశమని పేరుగల్గెనని యొకతావునఁ జెప్పఁబడినది. మరియు ఉల్ముకుని జ్యేష్ఠపుత్రున కంగుడనిపేరు. ఈతని భార్యపేరు సునీధి. కుమారుడు వేనుఁడు. చంద్రవంశము తుర్వసుసంతతిలోని యంగుడు ముప్పదినాలుగవతరము వాడని జెప్పంబడినది. యయాతి నాల్గవసుతుండగు అణువుయొక్క సంతతి యందలి బలియొక్క జ్యేష్ఠపుత్రుడు అంగుడొకడు కలడు.

అంగుష్ఠాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. ఇది త్రివిధము. ౧ ద్విపాదాంగుష్ఠాసనము – కాలివ్రేళ్లను నేలమోపి రెండు మడమలం బైకెత్తి గుదస్థానమున కిరుప్రక్కలనానించి మోకాళ్లను నేల కానింపక కొంచెము పైకెత్తి కూరుచుండి హస్తములను హృదయమున జోడించుట ద్విపాదాంగుష్ఠాసనము. ౨ ఏకపాదాంగుష్ఠాసనము. ఇది తిరుగ ద్వివిధము. ౧ వామపాదాంగుష్ఠాసనము - ఒక్క యెడమకాలి వ్రేళ్లను నేల నానించి పైవిధానముననె కూరుచుండి కుడికాలిని యెడమ కాలి తొడపై నుంచి చేతులు హృదయమున జోడించుట, వామపాదాంగుష్ఠాసనము. ౨ దక్షిణపాదాంగుష్ఠాసనము — ఒక్క కుడి కాలివ్రేళ్లను నేలనానించి దానిపై శరీరభారమానించి పైవలెనే కూరుచుండి యెడమ కాలిని కుడికాలి తొడపై నుంచి చేతులను హృదయమున జోడించుట, దక్షిణపాదాంగుష్ఠాసనము. దీని యభ్యాసమున అపానవాయువు నశించుననియుఁ జెప్పఁబడినది.

అంగుళీదీపిక యాధ్వాన్తధ్వంస న్యాయము — దీనిని అంగుళీదీపికయాధ్వాన్తధ్వంసవిధి న్యాయమనియు వాడుచున్నారు. చేతిదీపముచే చీకటినడంప బ్రయత్నించుట

యని యర్థము. అనగా చిన్నసాధనముచే పెద్దపనిం జేయుటకై ప్రయత్నించుట యని భావము.

అంగుళ్యగ్రనత్త్వైనైవాంగుల్య గ్రేనస్పృశ్యతేతిన్యాయము — వ్రేలికొన దనకు దాను తాకజాలదని భావము (అసాధ్యము). "నహిసుశిక్షితోఽపినటవటుః స్వస్కన్ధమధిరోఢుంపటురితి" న్యాయమునకును దీనికిని భేదము కలదు.

అంగుళ్యగ్రేహస్తియూథ శతమాస్తే- నూరు ఏనుఁగుల గుంపులు నా వ్రేలికడ నున్నవని యర్థము. అనృతమగు డాబులు చెప్పుటయం దీన్యాయమును హేళనగా వాడుదురు.

అంగోరాపట్టణము — కాలీఫాత్ తొలగింపఁబడినపిదప తుర్కీ ప్రజాప్రభుత్వ కార్యస్థానము లిట స్థాపింపంబడి ప్రధాన స్థానముగ నొనర్పఁబడినది. నవీనపద్ధతులతో నున్న నగరము. ఈప్రాంతముల బెంపఁబడెడు అంగోరా మేకల వెండ్రుకలు పొడవుగా నుండును. వాని బొచ్చుతో మొహాయిర్ అనంబడు బట్టలు నేసెదరు.

అంగోలా దేశము — ఇది యాఫ్రికా ఖండమున పశ్చిమభాగమున లోవర్గినియా దేశమున గలదు. పోర్చుగీసు కొలనీ ఆఫ్ అంగోలా చూడుడు.

అంజన — తొలుత నొక యప్సరస శాప వశమున, గామరూపిణియగు వానరమై, కుంజరుడను వానరునకుఁ బుట్టి కేసరుడను వానరునకు భార్యయయ్యెను. ఒకనాడు మనుష్యరూపము ధరించి విహరించుచుండ వాయువు చూచి మోహించి యీమెయందు యాంజనేయునిం గనెనట. అత్తావు పంపా సరోవరముకడ కిష్కింధ కవ్వల ఋష్యమూక పర్వత పరిసరముల నైజాము. రాజ్యమున నిప్పటి యానెగుందిపురముకడ నంజనాద్రి యనుపేరం బరగుచున్నది. విజయనగర రాజ్యము చూడుడు. ఇది హిమవన్నగముపైనున్న తావు కాని, ఇది కాదనియు, మధ్యకాలమున గల్పింపంబడినదనియు నొక వాదుక కలదు. అంజనగిరి (సులైమాన్ పర్వతము) చూడుడు.

అంజనగిరి — సులైమాన్పర్వతము (పాంచాలదేశము చూడుడు. అంజనచూడుడు.)

అంజనత్రయము — మూడు అంజనములు అని భావము. త్ర్యంజనము చూడుడు.

అంజనపర్వతము — దీనిపైన శతర్షి యాశ్రమముండెడిదని చెప్పంబడినది.

అంజనపర్వుడు — తండ్రి ఘటోత్కచుడు. పితామహుడు భీమసేనుడు. తండ్రి తల్లి హిడింబయను రాక్షస స్త్రీ. ఇతడు భారత యుద్ధమున అశ్వత్థామచే నిహతుడయ్యెను.

అంజన సిద్ధి — అంజనాద్యష్ట సిద్ధులు చూడుడు.

అంజనాద్యష్టసిద్ధులు - సిద్ధియన సిద్ధించుట, ప్రాప్తించుట, లభించుట, చేసిన ప్రయత్నము సఫలమగుటయని యర్థము. అంజనాదిసిద్ధులు ఎన్మిది సుప్రసిద్ధములు.

౧ అంజనసిద్ధి: పైపూత (లేపనము) వలన గుణము లేక ఫలముగల్గుట.

౨ ఘుటికాసిద్ధి: (ఔషధము మొదలగు వాని) కుప్పెలమూలమున గుణము లేక ఫలముగల్గుట.

3 పాదుకాసిద్ధి: దీనిని గమనసిద్ధియనియు నందురు. తానోరిన తావునకు గోరినంతనే వెడలగలసిద్ధి. పాదలేపాదులవలన గల్గునది.

४ పరకాయప్రవేశ సిద్ధి: ఇతరశరీరము లందు తనప్రాణిం బవేశింపంజేసి చరింప గల్గుట.

౫ దూరశ్రవణసిద్ధి: దూరపుశబ్దములను వినగలుగు శక్తి.

౬ దూరదృష్టిసిద్ధి: దీనిని దివ్యదృష్టియని యు నందురు. దూరపుసంగతుల నెరుంగు శక్తి.

౭ కాలజ్ఞానసిద్ధి: దీనిని త్రికాలజ్ఞానమని యు నందురు. భూత, భవిష్య, ద్వర్తమాన కాలములందు నడచి, నడువనున్న, నడచు చున్న వానిఁ దెలిసికొనుశక్తి.

౮ ఆకాశగమనసిద్ధి: నారదాదులకుం గలదు. దీనికి పాదలేపాదు లక్కరలేదు. (సిద్ధి, సిద్ధులు చూడుడు)

అంజయగోత్రము — లౌగాక్షి గణము చూడుడు.

ప్రమాణము ఆయుర్వేద మానము చూడుడు.

అంజలి హస్తము — హస్తాభినయము చూడుడు. భరతశాస్త్రము చూడుడు.

అంజీరు (పండు) చెట్టు — (వనౌషధి) లాటిన్ పదము Ficus Caricat. ఆంగ్ల Figs. సం. మంజల, అంజీర. ఇంకను దీనిని అత్తిపండనియు, సీమమేడిపండనియు నందురు. బొడ్డ లేక మేడిజాతులలో నొక తెగ వృక్షము. దీనిపండ్లు బాగాపండినతరిని లేక వాట్ల నెం డలో నెండించి నిల్వయుంచియు భుజింతురు. మంచి యాహారపదార్థము. పచ్చిస్థితియందు వేడిచేయును. బలమి చ్చును. ముఖ్యముగ గుండెలు, ధాతువులు, కార్జము (Liver), గురదాలు (Kidneys) వీట్లకు బలమిచ్చును. అజీర్తి, కఫము, దగ్గు, వికారములను హరించును. రక్తము గల్గించి బలమిచ్చును. పంచదారతో పుచ్చుకొనిన వగరుపు, దగ్గు, శమించును. పండ్లరసము కురుపులం జీము పట్టించి పగులఁజేయును. ఆకుల పసరు శ్వేతకుష్ఠు (బొల్లి) ను నివా రించును.

ఎండబెట్టిన పండ్లు సమధాతువుం గల్గిం చును. బలము, ధాతుపుష్టి, జీర్ణశక్తి, రక్త పరిశుద్ధత అభివృద్ధిపరచును. గుండెలనాల్పెడి రోగమును, మూర్ఛ, పక్షవాతము, విదా హము, శ్లేష్మము, మలబద్ధకరోగము, వగ రుపు, దగ్గు, గుండెలలో నొప్పి, మూల వ్యాధి, నల్లదొబ్బ (Spleen) యొక్క ఉబ్బు, నిస్సత్తువ, మూత్రబద్ధము వీట్లను శమింప జేయును. బాదంపిస్తాలతో కల్పితినిన బల కరము. అక్రోటుతో తినిన విషములను హరించి ధాతువృద్ధికరమై యుండును. అధి కముగ దినిన పండ్లకు జబ్బుచేయును. దీనికి విరుగుడు పెద్దజీలకర్ర, అక్రోటు.

అంటాముట్టారాని యుగ్రహారము— నిరుపయోగమైన యాస్తియని భావము. (తెలుగు సామెత)

అంటార్టిక్ సర్కిల్ (Antartic Circle)- దక్షిణధృవమునకు ఉత్తరపువెల్లగా భావించ బడిన రేఖ. ఇది భూమధ్యరేఖనుండి దక్షి ణముగా నరువదియారున్నర డిగ్రీల దూర మున నుండునది. దక్షిణధృవమునుండి ఇది ఉత్తరముగా నిరువదిమూడున్నర డిగ్రీల దూరము.

అంటార్క్టిక్ (Antarctic) — ఉత్తర ధృవ ప్రదేశమునకు ఆర్క్టిక్ప్రోలని పేరున్నటులనే దక్షిణ ధృవమునకు అంటార్క్టిక్ప్రోలని పేరు. ఇదియు కడు శీతల ప్రదేశమై, జనుట దుస్సాధ్యమై యుండును. శీతకాలమున దీర్ఘనిశులంగల్గి అంధకార బంధురమై యుండెడిని. ఇట్టి దక్షిణధృవ ప్రదేశములందు క్రీ. వె. ౧౮౪౧ సంవత్సరమున Sir James Ross గారు ఎక్కువ కష్టముల కోర్చి యాత్రసల్పి కొన్ని ప్రదేశములంగను గొనిరి. అందు ముఖ్యమైనది సౌత్ విక్టోరియా యను ప్రదేశము.

అంటార్క్టికా భూప్రదేశముల మనుష్యులు లేరని చెప్పఁబడినది. Albatross, Penguins, Seals, Walrus, Whales అనంబడిన జన్తుసముదాయములు తీరములందు సముద్రమునందుండునట.

ఇందు (Graham's Land) గ్రహాంసు లాండు అనియు, (South Shetland) సౌతు షెట్లాండు అనియు, (South Georgian Islands) సౌతు జార్జియన్ ద్వీపములనియు మూడు ద్వీపసమూహములు కలవని పోల్చియున్నారు.

అంటార్టిక్కు ప్రదేశము — దక్షిణ ధృవప్రదేశము చూడుడు.

అంటుమామిడి — మామిడి చూడుడు.

అంటురోగములు — కొన్ని వ్యాధులు అంటువ్యాధులని పేర్కొనంబడినవి. రోగి సాంగత్యమున నన్యులకు వ్యాపించును. అతడు పీల్చివదలిన గాలియు, ముట్టిన యుదకములు అతని సంబంధముగల్గిన బట్టలు మొదలగునవన్నియు వ్యాధిని వ్యాపింపజేయునవియైననియు అందు గాలి ముఖ్యమనియు చెప్పఁబడినది. కొంద రాంగ్లవైద్యులు నోరు మూసికొని ముక్కుతో నూపిరింబీల్చుచుండిన అంటువ్యాధుల వ్యాపకమంత గనుండదని యనుచున్నారు. కాని అట్టి రోగులతో సంబంధముం గలుగక తప్పనితరి ఎక్కువ జాగ్రతగొనుచుండవలయును.

ఎండయు అగ్నియందలి వేడిమియు అంటురోగపు జరమ్ము, బైసిలైలను మాడ్చివేసి నివారించునని చెప్పఁబడినది. కొంతవరకు పరిశుభ్రమగు యుదకమును, గాలియు నివారణకరములే నందురు. అందు సముద్రోదకము బలముగ పనిచేసి నివారించునట. ఇంకను సున్నపుఘాటు గంధకము కాల్చిన ఘాటు చక్కగ నివారించునట. Carbolic Acid, Chlorate of Lime, Sulphate of Lime, Potassium Permanganate, Ozone, Sulphuric Acid ఇంకను ఇటీవలి పరిశోధనలు, అప్పుడు వేయించిన కాఫీగింజల కాఫీ ఎక్కువబలముగ పనిచేయఁగల Deodorant అనియు తేల్చినవి. వేడినీళ్లు చక్కగ శుభ్రపర్చునందురు. కిటికీల ద్వారములు తెరచియుంచుట మంచిది.

అంటువ్యాధుల జెరమ్ము, మైక్రోబ్సు, బేక్టీరియా, బేసిలై — ఒకడొక వ్యాధిచే బాధపడుచుండు తరి, యాతనినుండి యావ్యాధి ఇతరులకు వ్యాపించి యంటి వారింగూడ వ్యాధిగ్రస్తులుగ నొనర్చునేని దానిని అంటువ్యాధియందురు. ఇక్కాలమున, ఆంగ్లవైద్యశాస్త్రజ్ఞానము మేరకు సమస్తవ్యాధులు, జరమ్ము (Germs) వలన గల్గుచున్నవని తలంపఁబడుచున్నవి.

ఈ అంటువ్యాధులు రెండువిధము దురు. అవి కంటేజియస్ అనియు ఇన్ఫెక్షస్ అనియు, రోగిని తాకుట లేక రోగియొక్క వాడుకపదార్థములను, ఆరోగపు జరమ్ము అంటియుండుతరి వాట్లం దాకుటవలన, ఆ రోగియొక్క రోగపు జరమ్ము తాకినవారికి యంటి లోనికింజేరి ఆరోగము తాకినవారికిం గూడవ్యాపించి వ్యాధిగ్రస్తులుగ నొనర్చెనేని, దానిని కంటేజియస్ Contagious Disease అనెదరు. ఇందు జ్వరములు మొదలగునవి చేరియుండును.

తాకుట మొదలగు సంపర్కములమూల మునమాత్రమేగాక, రోగియొక్క రోగపు జరమ్ము, గాలియందు నీరు మొదలగు వాట్ల యందు జేరి, ఊపిరి పీల్చుటవలనను, దాహము త్రాగుటవలనను అన్యులలోనికిం బ్రవేశించి, వారికింగూడ రోగముంగల్గించుటవలన వ్యాపకముంగాంచువ్యాధులకుInfectious Diseases అనెదరు. ఇందు ఉబ్బసపుదగ్గు (Consumption) మొదలగునవియు విషూచి మొదలగువ్యాధులు చేరియుండును. సర్వరోగములకుఁ గారణముగ జెప్పఁబడిన యీజరమ్ము పరమాణురూపములై, అన్నియు నొకటిగ పెక్కండ్రచే తలంపఁబడుచున్నను, పరిశీలనలో వీట్లయందు భేదము గన్పడెడినట. జెరమ్ (Germ) యనునది ప్రారంభదశ యందుండునది. ఇది వెజిటెబుల్ (Vegetable) గనో Animal గనో ప్రారంభమై ముందు పెరుగనై యుండుతరి యీపేరం బరగెడిని.

మైక్రోబు (Microbe). ఇది జరము యొక్క •తర్వాతిదశ. ఇదియును శరీర ధర్మమున వెజిటెబుల్‌గనో ఏనిమల్‌గనో యుండుంగాని సూక్ష్మాతిసూక్ష్మరూపముగ నుండియు జీవితము ప్రారంభమై దనరెడిని. దీని కవయవములుండుటయు ఉండకపోవుటయు కూడ కలదు.

బేక్టేరియా (Ba[illegible]ria). ఇది ప్రత్యేకముగ కల్గినను క[illegible]గును, లేక మైక్రోబు యొక్క వెజిటెబుల్‌శరీరావస్థ ముదిరియైనను కావచ్చును. దీనికి వెజటెబుల్ శరీరము ప్రధానము. క్రోటన్‌చెట్లు మొదలగు మొక్కలకుబట్టు ఫంగస్ Fungus వంటిది. దానికన్న చాలా తక్కువపరిమాణముఁ గలది ఆజాతియో, లేక వేరొక జాతియో పరిశీలనవలన స్పష్టముగాదు. గుండ్రని బంతులుగనో చుట్టుకొనియుండు Spiral గనో యుండెడిని.

బేసిలై(Bacille)యనునది బ్యాక్టేరియాకు తర్వాతియవస్థగ నెన్నబడి యున్నది. ఇది చిన్న చిన్న కర్రలవలె పెరుగుటంజేసి యీ పేరందినదట. బేసిలైయన్నయు, బేక్టేరియా లోనిదని చెప్పనగుంగాని, బేక్టేరియాయన్నయు (ముదిరినపైని) బేసిలైమాత్రము గాదు. ఇంకను వేరురూపముల నంది వేరుపను నొనర్పగలది యగునని తలంపఁబడుచున్నది. రోగకారణమగు జరమ్ము, ఇటుల [illegible]ర్వవిధ ములుగ నాంగ్లవైద్యులు తలన్తు[illegible] ఆయు ర్వేదవైద్యుల పద్ధతివేరు. ఇ[illegible]లి పరిశీలనలు ఒకేవిధమగు లక్షణము[illegible] గల వ్యాధి ఒకేవిధమగు Germ వల్ల కల్గుచున్నవని బయల్పరచినవి. [illegible]గము క్రొత్త తావున అంటుటకు వ్యా[illegible]ంగలుగజేయఁదగిన తీవ్రత, సంఖ్య [illegible]గ్గియుండవలయుననియు తగినన్ని సూక్ష్మ[illegible]వు లుంటకుందోడు అనుకూల పరిస్థితులుగల శరీరక్షేత్ర మమరియుండవలెననియు పరిశీలనలవలన తేలినది.

ఈసూక్ష్మజీవులు రెండు తెగలుగ నుండును. కొన్నివాయుప్రసారము గలతావులందే జీవించును. మరికొన్ని గాలిలేని తావులందే జీవించును. కొన్ని ప్రాణములుగల శరీరభాగములనే తిని బ్రతుకును. కొన్ని కుళ్లిన నిర్జీవ పదార్థములనే తిని బ్రతుకును. కాని వీటి యాహారము కేవలము జంతు సంబంధమే నని చెప్పంబడినది. ఇవియె సూక్ష్మజీవులని చెప్పంబడవలయును. ఇవి శరీరమంతయు నొకేకణముగ నుండు జంతువులు. ఈ ఏకకణ శరీరమునందే ప్రొటోప్లాసమ్ అనంబడు స్వచ్ఛమగు మూల పదార్థముండెడిని (ప్రొటోప్లాసమ్ — బోటనీ చూడుడు). మరియు నీ కణమధ్యముననే ప్రాణము (Nucleus) ఉండవలయును. దానినుండి దొక భాగమును చాచి పొడుగించి శరీరము నొకటి రెండుగ
రెండు నాలుగుగ నొనర్చుటయు, నాల్గు ఎన్మిదిగ నొనర్చుటం జేయుచు, వీటి జాతి సంఖ్య వృద్ధియగుచుండును. దీనివలన ప్రాణమునూ విభజింపబడుచుండునని తేలుచున్నది. కొన్ని జాతుల సూక్ష్మజీవులకు తోకలుండును. తోకలద్వారా యివి ఆహారమును దగ్గనందురు.

చలిజ్వరముంగల్గించు కొన్ని సూక్ష్మజివులు స్త్రీ పురుష భేదములంగల్గి సంతానముంగనునని యిటీవల పరిశోధనలవల్ల బయల్పడినది. తామర శోభి మొదలగు చర్మవ్యాధులం గల్గించు జిరమ్ములునూ, చెట్లపై అగుపడు ఫంగీరోగమునూ ఈజాతివేనని చెప్పంబడినది.

బేక్టేరియా — ఇది శరీరము ముక్కలు ముక్కలుగా విరుగుటవలన వృద్ధిజెందును. ఒక్కొకదాని శరీరపరిమాణము ౧/౫౦౦౦ - ౫౦౦ అంగుళముగ లెక్కించియున్నారు. ఇందు ఈజాతులుంగలవు. కొన్ని కుళ్లును హరించి శుభ్రతం గల్గించునవి. కొన్ని విషమును కల్గించి వ్యాపింపజేసి బాధించునవి. కొన్ని పులియంజేయునవి. ఇందు చీమును గల్గించు బేక్టేరియా గోళాకారముగ నుండును. క్షయదగ్గును గల్గించు సూక్ష్మజీవులు కణికల వలెను, ఆంత్రాకున్న సూక్ష్మజీవులు గొలుసుల వలె నుండును. కలరాగల్గించు సూక్ష్మజీవులు ఇంగ్లీషు కామా (,) గను, ధనుర్వాతముం గల్గించు సూక్ష్మజీవులు బాజాకర్రలగను, సవాయిని గల్గించు సూక్ష్మజీవులు మరమేకులుగను ఉండునని చెప్పంబడినది.

అంటూసంటూ ఆసాదివానిదీ, రట్టూరవ్వా గంగానమ్మది — ఒకరి పేరు పెట్టి తెచ్చి ఇంకొకరు తినివేయుట కీసామెత వాడుచున్నారు.

అండకుక్కుటీ న్యాయము — గ్రుడ్డు ముందా కోడిముందా యను వితర్కమని భావము. గ్రుడ్డులేనిదే కోడి పుట్టదు (కోడి గ్రుడ్డు). ఆ కోడి లేకున్న గ్రుడ్లుపెట్టుటయె సంభవించదు. కాన గ్రుడ్డు ముందా కోడి ముందా యను వితర్కము తేలునదికాదు. విత్తు ముందా చెట్టుముందా యను ఆంధ్ర లోకోక్తికల దదియు నీయర్థమే ఇచ్చునది.

అండమానుదీవులు — ఈ ద్వీపములును నికోబార్ ద్వీపములవలెనే భరతదేశమునకుం జెందియున్నవి. బర్మాకు నైఋతి దిశగా ౧౨౦ మైళ్లదూరమున బంగాళా ఖాతములోనివి. ఇందారు పెద్దవియు ౨౦౦ చిన్న ద్వీపములును కలవు. అడవులుంటచే మంచి కలప వీటియందు కలదు. ౨౫౦౦

చతురపుమైళ్ల వైశాల్యమనియు, ౧౭ జనాభా యనియుం దెలియుచున్నది. పోర్టు బ్లెయిరు రేవుస్థలమును ప్రధాన స్థలముగా యున్నది.

అండర్ ప్రూఫ్ — Under proof ఎబవ్ ప్రూఫ్ అనుట కర్థము.

నిషాగలిగించు పానీయములు అనేకములు కలవు. అందు కొన్నకొన్న పాలుగ నాల్కాహాలు (Alcohol) చేరకపోదు. సారా, విస్కీ, బ్రాంది, షాంపెయన్, గోగనక్, రమ్, బీరు మొదలగు నిషాపానములకు (Spirits) అని వాడుక గలదు. ఇవి యన్నియు మండును. మరియు నివి నీటితో గల్పిన గలియునవి. విక్రయించువారు వీటి యందు నీటింగల్పి విక్రయింతురు. వారు స్వలాభముకొరకు నీటినధికముగ చేర్చి బలముం గోల్పోవజేయకుండ ప్రభుత్వశాఖలలో నొకశాఖోద్యోగులు (Excise Officials) ఈసారాయములం బరీక్షించుచుందురు. దాని విధాన మిది.

కొంచము తుపాకిమందు తీసి, దానిపై నీ సారయముంబోసి దీపముచే ముట్టిస్తురు. నీటిపా లధికముగాకుండిన నాసారాయము తోపాటు మందును అంటుకొని కాలిపోవును. దీనిని ప్రూఫ్ అనెదరు. నీటిపాలు తక్కువ మైయుండిన, మంట అతిత్వరితముగ నడచుటను Above proof అని యందురు. నీరెక్కువ యగుచో ఊదారంగు మంట మండి, నీటిచెమ్మచే మందుతడిసి కాలక దిమ్మకట్టి యుండును. దీనికి Under proof అని యందురు. ఇది సారాయముల ఋజువు (Proof)చేయుట. ఇదిమొగాక ఇంకను సారాయము, ఏబదియేడు డిగ్రీల Fahrenheit వేడి ప్రదేశమున, ఒక ఔన్సు సారాయమును, ఒక ఔన్సు పరిశుభ్రోదకము (Distilled water) ను ఒక త్రాసునందుంచి తూచినచో నీటిబరువు పదమూడు వంతులలో సారా బరువు పండ్రెండువంతు లుండవలసి యుండును. అది ప్రూఫ్‌గ నెంతురు. బరువెక్కువ యగునేని బరువగు నీరెక్కువగ గల్పిరని ఎరింగి అండర్ ప్రూఫ్ (Under proof) అని యును, బరువింకను తగ్గియున్న నీటి పాలు తక్కువయనియెరింగి ఎబవ్ ప్రూఫ్ (Above proof) అనియును గ్రహింతురు. ఆల్కహాలు (Alcohol) కడు తేలికయగుట Fahrenheit ౫౭ డిగ్రీల వేడియు సాయమున కొద్ది భాగముగ గల్పునీరును Distilled water జేసరములని మనసునందుంచుకొనవలయును.

ఇక్కాలమున హైడ్రోమీటరు (Hydrometer) అను ఒక యంత్ర సహాయ్యమున సారాయములం బరీక్షించి అండర్ ప్రూఫ్ నందుగాని ఎబవ్ ప్రూఫ్‌నందుగాని డిగ్రీలం గూడ నెరుంగుటయెగాక వేర్వేరు టెంపరేచరు (Temperature) శీతోష్ణ ప్రదేశములకు వేర్వేరు విధముల పథకములం గల్గి యున్నారు.

అండర్ ప్రొటెస్టు — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Under Protest. సమ్మతిలేక బలాత్కరింపబడి, నిరోధపూర్వకముగ చేసినపని.

అండర్ రైటర్ — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Under writer ఓడలను (నష్టమునకు) భీమా (Insure) చేయువాడు.

అండవాతము — ఆంగ్ల Hernia. అండము (వృషణము) లలో నొకటిగాని వాపు సలుపు పోటులం గల్గియుండు జబ్బు.

అండోర్రా దేశపు ప్రభుత్వము — ఐరోపాఖండమునందలి తూర్పు పైరనీస్‌లోని ప్రజా ప్రభుత్వదేశము. నూటతొంబదియొక చతురపుమైళ్లు వైశాల్యమనియు, ఆరువేలు ప్రజలనియు చెప్పఁబడినది. ఫ్రెంచి ప్రభుత్వమువారి రక్షణయం దున్నదనియు, అండోర్రా ప్రధాన నగరమనియుఁ జెప్పంబడినది.

అంతఃకరణములు — మనస్సు, బుద్ధి, అహంకారము. మరి కొంద రీమూటికి చిత్తముం జేర్చి యన్తఃకరణచతుష్టయ మందురు. వీట్లకే అన్తరిన్ద్రియము లనియుం బేరు.

అంతకసన్నిపాతము — సన్నిపాతదోషము చూడుఁడు.

అంతరగిరి — బంగాళములోని సన్తాల్పరగణాలోనున్న రాజమహాల్ కొండలు. మత్స్య పురాణము ౧౧౩ అధ్యాయమున దీనిం గూర్చిన ప్రశంస కలదు. వంగదేశముఁ జూడుఁడు.

అంతరతామర — లా. Pistia Stratiotes & Cassytha Fileformis; సం. ఆకాశవల్లి (కొందరు దుష్పర్శ్యయనియు ననిరి). చెరువులలో నీటిపై తేలుచుండు లత. దీనివేరు అడుగున భూమియందు బురదలో నాటినను నాటును. లేకున్నను లేక పోవును. దీని యాకురసమును కషాయమును తీపి, కారము గల్గి దగ్గు, కాక, ఉబ్బసము, వాతపైత్యము, కేవలపైత్యము, అతిసారము, గ్రహణి, మూత్రకృచ్ఛ్రము, మేహదోషముల నడఁచును. కొంచెము చలవజేసి, బలము గల్గించును. వీర్యవృద్ధి నిచ్చును. ఆకులను నేతితో వెచ్చజేసి, పైన కట్టుచుండిన మూలశంకవ్యాధి తగ్గును.

అంతరంగ బహిరంగయో రన్తరంగం బలీయః ఇతిన్యాయము — బహిరంగ స్థితికన్న నన్తరంగస్థితి బలమైనదని యర్థము. దూరమందున్నవాటికన్న సమీపస్థమగునవి బలీయములని భావము.

అంతరింద్రియములు — ఇంద్రియములు చూడుఁడు.

అంతరిక్షుఁడు — ఋగ్వేద దశమండలమున నభప్రభేదన, వైరూప శబ్దములు, అంతరిక్ష శబ్దార్థములుగా ధ్వనించుచున్నవి. కూర్మపురాణములో నంతరిక్షుని స్థానమునఁ 'ధర్ముఁడు' అనియుఁ గలదు. ఈతఁడు ఋగ్వేదమునఁ గొన్ని సూక్తములకుఁ బ్రోక్తయై యున్నాఁడు. మురాసురుని కుమారుడు, శ్రీకృష్ణునిచే నిహతుడైనవాడు.

అంతర్ధానుఁడు — ఈతనికి విజయాశ్వుడని యుం బేరుకలదు. పృథుచక్రవర్తి కుమారుడు. ఈతనికి ౧ శిఖణ్డి యనియు ౨ నభస్వతియనియు నిరువురు భార్యలు. శిఖండి వశిష్ఠు శాపమువలన భూమియందు పుట్టినది. ఈమెవలన ౧ పావకుఁడు, ౨ పవమానుడు 3 శుచియను పుత్రులు గల్గిరి. వీరు త్రేతాగ్నులయిరి. రెండవ భార్యయగు నభస్వతి వలన హవిర్ధానుడను కొమరుండు గల్గెను. అగ్నులు చూడుఁడు.

అంతర్దాహము — ఆంగ్ల. Burning sensation inside and restless feeling in the body. పురుషులకుగాని స్త్రీలకుగాని గల్గెడి తాపము లేక వేదన.

అంతర్వృద్ధి ఆంగ Hydrocele. బృహత్తనియు చందురు. శరీరమున ... దోష ... రణముగ దుష్టవము. దుష్ట పదార్థములు కూడి ... కోపము ఏర్పడి పొత్తికడుపులో చెడునీరు వృషణములలోనికి దిగిన (బుడ్డదిగుట) జబ్బు. దీనికి ఆంగ్ల వైద్యముమేరకు శస్త్రము చేయుదురు.

అంతర్వాహినీనది — ఒక పర్వతమునందు గాని, ఒక జలనిలయమునందుగాని జనించి ప్రవహించు మంచినీళ్ల ప్రవాహమునకు నది యని పేరు. నదులు భూమిపైనుండి ప్రవహించు మార్గము పల్లముగనై అం దిసుక జేరి యుండును. అట్టి ఇసుకలేని తావులందు బంకమట్టి నేలగాని, బురదనేలగాని యుండె డిని. వీట్లపై బ్రవహించు నదులు బహిర్వాహినులనఁబడును. వీటిని సర్వసాధారణముగ నదులని వాడుచుందురు.

ఇంక భూమిలోనుండియే ప్రవహించు నదులు కొన్ని కలవు. వాటి కంతర్వాహినులని పేరు. భరతదేశమునం దుత్తరభాగమున సుప్రసిద్ధమగు సరస్వతీనది మైనాకపర్వతములు లేక శివాలిక్ పర్వతమునందు జన్మించియు కొంతవరకు ప్రవహించి భూమిలోనికిం దిగిపోయి ప్రవహించుచు మరికొంత దవ్వేగి తిరుగఁ బయల్పడి భూమిపై ప్రవహించును. అనగా కొంతవర కంతర్వాహినియై నడచియు తిరుగ బహిర్వాహిని యగునని భావము. (సరస్వతీనది చూడుడు)

గయకు ప్రక్కఁబడి ప్రవహించు ఫల్గుణీ నది వేసవికాలమున నిసుకగుండా ప్రవహించుంగాని నిసుకపై బహిర్వాహినియై ప్రవహింపదు. దీనింగూడ నిట నంతర్వాహిని యనియే నందురు. ఇట నిత్తరి నిసుకయందు నిలచియుండు నీరని తలంపరాదు. ప్రవహించుచునే యుండెడిది. దక్షిణ మధురాపురముకడ వైఘవనదియు నిట్లే వేసవియందిసుకక్రింద నంతర్వాహినిగనె యుండును. ఇవను వర్షకాలమున బహిర్వాహినులుగనే ప్రవహించుచుండును.

అంతర్దీపికాన్యాయము — ఎక్కువతావులకుఁ గన్పడునట్లు మధ్యగా దీపముంచుట యని భావము. ఒకపని చేయుటతో బెక్కు కార్యముల కుపచరించుటయందీ న్యాయమును వాడుచుందురు.

అంతర్వేది — గంగా, యమునానదుల మధ్య భూభాగమునకు ఈ పేరుండెనని భవిష్య పురాణము 3 వ భాగము రెండవ అధ్యాయమున వివరింపఁబడినది. దీని నాప్రాంతముల దోఆబ్ అనెదరు. (దో యన రెండనియు ఆబ్ అనిన ఉదకములనియు నర్థము). రెండు జలముల నడుమ నుండునది యనిభావము.

ఇంకను ఆంధ్రదేశమున నిప్పటి పశ్చిమ గోదావరీ మండలమున నరసాపుర ప్రాంతమున అంతర్వేది యని ఒక గ్రామముకలదు. అది నృసింహ దేవస్థానమువలె పేరందినది, సముద్రతీరము. గంగానదియందు రెండు శాఖల నడుమ అంతర్వేది కాన్పూరుకడ బ్రహ్మావర్తముకడ (తూర్) కలదు - వేది యనిన యజ్ఞార్హవేదిక లేక తావు.

అంతశ్శిలానది విన్ధ్యపర్వతమున జనించునది.

అంతస్తాపో - బహిశ్శీతమ్ — ఇది సంస్కృత లోకోక్తి. లోపల వేడి, బైటికి శీతలమూనని యర్థము. లోపల పగయుం

డియు బయటికి తీయని మాటలాడువారిం గూర్చి యీ న్యాయము వాడుదురు. కపటి యని భావము.

అంత్యనిష్ఠురముకన్న నాదినిష్ఠురము — ఒక కార్యముపయోగించునని చేసి అది వారికుపయోగింపక నొప్పిం గల్గించుటకన్న ఆదియందే తాఁబూనక నిరాకరించుట శ్రేయమని భావము.

అంతినారుఁడు లేక మతినారుఁడు— అత్రి చంద్రపూరువంశ క్షత్రియుఁడు. తండ్రి ప్రాచిన్వానుఁడు లేక ఋచేయువు. కుమారులు సుమతి, ధృవుఁడు, అప్రతిరథుఁడు.

అందని పూలన్నియు దేవున కర్పితమన్నట్లు — తేరకబుర్లు చెప్పేవారిం గూర్చిన సామెత.

అందరానిపండ్లు కాశించినట్లు — దురాశ యని భావము.

అందరికీ నేనులోకువైయితే నాకు నంబికొండయ్య లోకువ—లోకోక్తి.

అందరికీ శకునములు వల్కిన బల్లి తాను కుడితిగోలెంలో పడినట్లు-

అందరూ అందలమెక్కేవారైయితే మోసేవారెవ్వరు? — ఇది దురాశను నిరసించుచు నసంభవమని దెల్పు సామెత. అందలమనఁ బ్రక్కలుమూసియుండని సవారీ. దీనిని కొందరు టంజాన్ అనెదరు.

అందితే శిగ, అందకపోతే కాళ్లు — వీలుకల్గిన నపకారము చేయుట, వీలు కాకున్న కాళ్లుపట్టుకుని ప్రాధేయపడుట యని భావము. ఇది దుష్టుని లక్షణముగ నిరసనగా బల్కు సామెత.

అందిరకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. ఆన్దేరకుల చూడుడు.

అందుగచెట్టు — లా. Boswellia Serrata. ఆంగ్ల. Indian Olibanum. సం. కందరుకీ, గజభక్షా, సల్లకీ, గజప్రియా. ఇది జిగురుగల చెట్టు. దీని జిగురు లేక బంకను అందుగపిసును, కుందురుష్కము, ఫిరంగిసామ్రాణి అని యందురు. దీనిచెక్క వగరుగనుండి చలవజేసి కఫము, ఉన్మాదము, జ్వరము, పైత్యప్రకోపము, తాపములను హరించును. వీర్యవృద్ధికరము. దీని కాయ లేతప్పుడు వెగటుగ, చేదుగ నుండి చలవ, శ్లేష్మశాంతి చేయును.

అందుగ బంక (లేక ఫిరంగి సామ్రాణి) గూర్చి ఇటుల చెప్పఁబడినది. దీనికి సంస్కృతమున కుందు, తీక్ష్ణగంధ, బలీ యని పేర్లుకలవు. ఇంకను కుందురుష్కమనియు నందురు. దీనిని సువాసనకై ధూపద్రవ్యముగ వాడుదురు. ఫిరంగిసామ్రాణిని నీళ్లలోవేసి కాచి వడకట్టిన శుద్ధియగును. పిదప పలాస్త్రిచేసిన వ్రణములు మానును. గాయములు మానును. ఇది చలవఁజేయును. త్రిదోషములు, వ్రణములు, గాయములు మానును. జ్వరతీవ్రము తగ్గును. పైత్యప్రకోపము, రక్తపైత్యము, హృద్రోగములు, గ్రహణి, మలబద్ధము, ఉన్మాదము, తాపము, రక్తగ్రహణి, నివారించును. వీర్యవృద్ధిం గల్గించును. నేతితో సేవించిన సెగరోగము తగ్గును. బలము గల్గించును.

అందుగుల వేంకయ్యకవి — ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు, తండ్రిపేరు సూరన్న.

రచించినది రామరాజీయ మను నామాంతరముగల నరపతివిజయము. విజయనగర ప్రభువులకు నరపతులని వాడుకయుండెను. అనగా కాల్బలములు సేన కధికముగ నుండెనని భావము. రామరాజీయముచరిత్రాత్మక కావ్యము. ఇందు రామరాజు పూర్వుల యొక్కయు రామరాజుయొక్కయు చరిత్రలు చెప్పఁబడినవి. ఈయన శ్రీకృష్ణరాయని యల్లుఁడు. ఈకావ్యమును రామరాజు తమ్ముఁడగు తిరుమలదేవరాయని మనుమని మనుమఁడగు కోదండరామరాజునకుం గృతినిచ్చెను. కవి యానాటివాఁడగుట క్రీ. శ. ౧౬౦౦ ప్రాంతముననుండి యుండునని తలంపఁబడు చున్నది.

అందేరకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. వైశ్యగోత్రములు చూడుడు.

అన్దేరకులగోత్రము ఏకాన్నేయగోత్రము (౬౮) దీనిని అన్దిరకుల, చిన్తకుల, చిన్త్యకుల, చిన్తాలకుల, చిన్తమశిష్ఠ అనియు నందురు. సత్యగణము, సత్యస లేక సత్యవ్రాతస అని సంస్కృతగోత్రము, ఆపస్థంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము మత్స్యసూత్రము, వృషభేశుఁడు దేవత, భార్య కుసుమాంబ, కావేరీతీరము తపస్థానము, పుష్పసరస్సుతటాకము, జపముదశలక్ష, దీపసంఖ్య ౨౦, క్షేత్రసంఖ్య ౨౦, ధాన్యము దానము, నేరడిపండు వర్జనీయము.

అంధ అంధిలానది, చందనానది లేక చంద్రావతీనది—దీనిఁగూర్చి దేవీభాగవతము అష్టమస్కంధము ౧౧ వ అధ్యాయమున ప్రశంస కలదు.

అంధకవర్తకీయ న్యాయము — గ్రుడ్డివాఁడు, కొడవలి యని యర్థము. దానంతట నది సంభవించుటవలన జరిగిన పని యని భావము. అజాకంపాణీ న్యాయమును ఇట్టిదియె (చూడుము).

అంధకుఁడు · యదువంశస్థుఁడగు సాత్వతుని కుమారుఁడు. పుత్రులు భజమానుఁడు, కుక్కురుఁడు, శుచి, కంబళబర్హిష్ణుఁడు అను వారలు. మరియు నంధకుఁడను దనుజుఁడు శివునిచే నిహతుఁడైనవాఁడొకఁడుండెను.

అంధగజన్యాయము — గ్రుడ్డివాండ్లు ఏనుగయని యర్థము. కొందరు గ్రుడ్డివాండ్రొక యేనుగ యెట్లుండునో యెరుంగదలఁచి యెటులెటులో నొక ఏనుగును సమీపించి దాని మావటీఁడు సహాయమునంగాబోలు ఒకఁడు తొండమును, ఒకఁడు చెవిని, ఒకఁడు తోకను, ఒకఁడు కాలిందడివిచూచి, తొండముం దడివినవాఁడు పామువలె నుండుననియు, చెవిని తడవినవాఁడు ఏనుగు చేటవలె నుండు ననియు, తోకందడవినవాఁడు చీపురుకట్టవలె నుండుననియు, కాలిందడవినవాఁడు దూలము వలె నుండుననియుం గ్రహించిరట. అజ్ఞానులకుం దెలసినది ఇటులనేయుండునని భావము.

అంధగోలాంగూల న్యాయము — గ్రుడ్డివాఁడు, గోవుతోక యని యర్థము. ఒక గ్రుడ్డివాఁడు దారి తెలియక ఒక యూరిబయట నల్లాడుచుండ నొక దురాత్ముఁడు చూచి ఒక ఆవుదగ్గరకుదెచ్చి దానితోక నాయంధుని చేతనుంచి దానిఁబట్టుకుని వెంటజనిన, గ్రామములోని కేగఁగలవని సలహా యిచ్చెనట. దుర్మార్గులు సాధువుల నపాయస్థితిలోనికిం దించి తాము వినోదించుట లేక లాభించుట కీన్యాయమును వాడుదురు.

అంధదర్పణ న్యాయము — గ్రుడ్డివాని కద్దముఁ జూపుటయని యర్థము. నిరర్థక కార్యమని భావము.

అంధ నదము — బ్రహ్మపుత్రానది.

అంధపరంపరాన్యాయము గ్రుడ్డివారి సమూహము తమలోతామన్యోన్యము దారి చూపుకొనుచు నడచుట కర్థము. అందరూ అజ్ఞానులేగాని ఒక్కఁడైనను తెలివిగలవాఁడా వ్యవహారమందు లేడని చెప్పుటకీ న్యాయము నుపయోగించుచున్నారు.

అంధస్యైవాన్ధలగ్నస్యవినిపాతః పదేప దేతి న్యాయము గ్రుడ్డివానిం బట్టుకొనిన మరియొక గ్రుడ్డివానికి, మొదటి గ్రుడ్డివానికింబోలి అడుగడుగున కంతరాయములేనని భావము. తనకన్న మంచిస్థితియందున్న వాని సహాయము తన్నుద్ధరించునుగాని తనవలె దుస్థితియందున్న వానింబట్టుకొనిన తనకు ప్రయోజనముండదనుటకీన్యాయము వాడుదురు.

అంథ్రా సైటు రాక్షస బొగ్గు — (Anthracite Coal) ఇది యొక జాతి రాక్షసబొగ్గు. దీనిని Highly Fosilised Coal అని యందురు. ఇందు Vegetable origin traces చాల తక్కువగా నుండును. చాలా గట్టిగానుండి పగులుటయందు పెళుసుగా నుండును. Bitumen ఉండమి 90 Percent కార్బనుంగల్గి సన్నముగ నిలచి కాలుచు, ఊదారంగు మంటలతో గొప్ప వేడినిచ్చును. దీని కాలిన వాయువులు ప్రాణాపాయకరములని పోల్చఁబడినవి. అవి గాలింగూడ పాడిగా జేయునని కనిపెట్టఁబడినది. దీనిధర ఐరోపా దేశములందు మామూలు రాక్షస బొగ్గుకన్న రెట్టింపుధర గల్గియున్నను అమ్ముడుపోవుచున్నదనియు, దీనిని రస్తాలు బాగుచేయుటయం దుపయోగించుచున్నారనియుం దెలియుచున్నది.

అంధుఁడు — అత్రిసంతతి, చంద్రవంశపు క్షత్రియుఁడు, తండ్రిపేరు సేతువు, కుమారుఁడు గాన్ధారుఁడు. దృహ్యునిపౌత్రుఁడును, ధానవుఁడగు విప్రచిత్తిసుతుఁడును, అంధుఁడను నామధేయములు కలవారు. బృహస్పతికి జ్యేష్ఠసోదరుండగు ఉతథ్యునకు మమతయందు కల్గిన సుతుఁడు. ఈతనికి దీర్ఘతముఁడను నామాంతరమును గలదు. అంధుఁడు అనగా కన్నుండియు, కనుపాప పనిచేయుచున్నట్టు మనకుఁ దోచియు, అంధునకుమాత్రము కానరాకుండును.

అంధున కద్దముచూపినట్లు — నిరర్థకమని భావము.

అంధేరినగరము — ఇప్పటి యలహాబాదున కెదురుగ గంగ కవ్వలి తూర్పు తీరమున తొల్లింటి ప్రతిష్ఠానపురముండెను. అట ఆదిని చంద్రవంశపు నృపాలురు రాజధానిగ రాజ్యపాలన మొనర్చిరి. ఆదికాలము ముగిసి కాలి బూడిద యాయెను. పిదప దానికి ఝూస్సీయని పేరుగల్గెను. హిందీ భాషయందలి ఝూస్నా (తగులబడుట) ధాతువునుండి యాపేరు వాడుకయయ్యెనట. అంతటితోనాగక తిరుగ నట పట్టణముకట్టఁబడినను ఝూస్సీనామమే నిలచెనట.

ఇప్పటి రీవాసంస్థానపువారగు బేనాబన్సీ (వేనవంశపు) క్షత్రియు లాఝూస్సీనుండి వచ్చినవారేననియు నందురు. ఇంకను ఆల్మోడా పురియందలి జోషీ బ్రాహ్మణ

కుటుంబములవారు తామాది ఝూన్సీనుండి వచ్చినవారేయని చెప్పబడి ... బేనాబన్సి క్షత్రియులు పిదప బాఘేల్ క్షత్రియులచే జయింపబడి ... లనకు లోనై యున్నారు.

ఝూన్సీ తిరుగ కట్టబడిన పిదప నట పాలించు రాజులలో కడకొక పరిపాలనా శక్తిలేనిహీనుడొకడు భూపాలుడాయెనట. ఆతని పరిపాలనయందు ఆపురి కంధేరినగర మనియు, ఆతనికి హర్బాంగురాజాయనియు పేరయ్యెనట. మహాప్రతిష్ఠనందిన ప్రతిష్ఠాన పురమిట్లుండుటకు వగచుచుండిన ప్రజలు హేళనగ "అంధేరినగరీ చౌపట్రాజా టకా శేర్భాజా" అని వాడిరట. నేటికినీ ఆసామెత వాడుచునే యున్నారు. అవ్యక్తతను అస మర్థతను దెల్పుట కిట్లనెదరు.

అంధేలానది — చంద్రావతీనది. అంగదేశము చూడుడు.

అంబటి మాటి కూర — (వనౌషధి) దీనిని అటికమామిడికూర యనియు ననుట కలదు. లా. Boerhavia Diffusa. ఆంగ్ల Spreading Hog-weed. సం. శ్వనాడికః, కుండలచ్ఛద, రక్తపుష్ప యని యందురు. ఇది ఎరుపు, తెలుపు రెండుభేదములు కలదిగ నుండును. ఇది గలిజేరుజాతులలోనిది. తెలుపురంగుకూర, వైద్యదృష్ట్యా, శ్రేష్ఠ మందురు. ఇది వైద్యోపయోగకరమగునది. ఇది కషాయము, రసము, చూర్ణములుగం జేసి చెట్టుసమూలముగగాని, వేరునుగాని ఆకునుగాని వైద్యులుపయోగింతురు. మల మూత్రముల వెడలించును. చలవజేసి క్రిమి హరణ మొనర్చును. శ్లేష్మము, దగ్గులు, వగరుపులు, ఉబ్బసము, ఉబ్బుజాడ్యము, సెగలు హరించును మోతాదు దెక్కువ యిచ్చిన వాంతులగును. ఉబ్బుగలచోట, ... రసమో ... యమో పూయు చుండిన తీయును. కురుపులు గడ్డలు హరిం చును. వేరునందు బలమిచ్చు గుణముకలదు.

అంబరీషగోత్రము — హారిత ఉపగణము చూడుడు.

అంబరీషపురము (అంబర్) — అంబరీష పురరాజ్యము చూడుడు.

అంబరీషపురరాజ్యము, దుందుమార దేశము, మరుధన్వదేశము, అంబరు దేశము — ఆదిని మరుధన్వదేశ మొకటి యుండెను. దానిప్రశంస మహాభారతము, వనపర్వము ౨౦౧-౨౦౩ యందు గాన్పించె డిని. మరుధన్వమనుపేరు రాను రాను ఇప్పటి మార్వార్ గా మారినదనియు, రాజ పుత్రస్థానమున కిది తొల్లింటిపేరనియు బల మగు ప్రతీతిగ నచటి వారనెదరు. తొల్లింటి కాలమున హస్తినాపురమునుండిద్వారక కేగు పెద్దరాజమార్గ మీదేశముగుండా నుండెనట. మరుధన్వదేశముంగూర్చిన ప్రశంస ఇంకనూ భవిష్యపురాణము, ప్రతి 3 యందుకూడ కలదు. ఈదేశమేలిన భూపతులంగూర్చి స్పష్టముగ దెలియకున్నను, కువలయాశ్వ మహారాజు, సుధన్వదేశమున వసించుచుండిన దుందుడను రాక్షసుని వధించెననియు, ఆకువ లయాశ్వుడు శ్రీరాముని పూర్వులలో నొకడగు నికుంభనృపతికి ముత్తాతయనియు దెలియుచున్నది. దుందుని వధించినతావు నకు దుందుమారమని (ఇప్పటిదుంద్రా) పేరు వాడుకయయ్యెనట. నానాటి కదియు రాజ

ధానియై పురమునకు ధుంధుమారపురమని యు, దేశమునకు ధుంధుమారదేశమనియు ప్రసిద్ధియయ్యెనట.

సుప్రసిద్ధుండగు మాంధాత మహారాజు కుమారుండగు నంబరీషమహారా జాపరిసర ముల నొక పెద్ద రాజధానిని నిర్మించుకొని యారాజ్యమేలుకతన నియ్యది అంబరీషపుర మనియు, రాజ్య మంబరీషపురరాజ్యమనియు పేరందెనట. అంబరీషపుర మిప్పటి జయ పూర్ (రాజపుత్రస్థానమున) సంస్థానపు ప్రాతరాజధానిగ అంబర్ అనుపేరం బరగు చున్నది. కొందరు దీనిని అమర్ అనియు ననుచున్నారు. ఇందువలన అంబరీషపుర రాజ్యము ఇప్పటి రాజపుత్రస్థానపు జయ్యపుర రాజ్యముగ గాని, ఇంకనూ కొన్ని పరిసర ములం గల్పికొనిగాని యుండెనని తేలు చున్నది. దీని కంబరీషనగరమనియు వాడుక నామముండెనట.

ఈ రాజ్యమేలిన ప్రభువులలో మాన్సింగ్ అను మహారాజు వంగదేశములోని జస్సూర్ పురాధినాథుండగు ప్రతాపాదిత్యునితో కల హించి, యోడించి, అచట శక్తిపీఠమగు జసరేశ్వరి కాళీదేవతా విగ్రహముం గైకొని పోయి తన పురముకడ కొండపై, తొల్లింట ధుందుని వధించిన తావున ప్రతిష్ఠించెనట. ఆ విగ్రహ మప్లె నేటికిని జసరేశ్వరియను పేరం బరఁగుచు నటనెయుండి సంస్థానముచేఁ బూజింపఁబడుచున్నది.

ఈదేశమునందుఁ జర్మణ్వతి యనంబడు నది కలదు. దీనికి చంబల్ అనివాడుకనామము కలదు. ఈనది రాజపుత్రస్థానమున వింధ్య పర్వతోపరిభాగమున శిఖరములమధ్య చంబేల, గంభీరయను నదులతో సహాజన్మమంది దిగువవరకుఁ బ్రవహించెడిని. మహాభారతము, ద్రోణపర్వము ౬౭ నందు రంతిదేవుని యజ్ఞ పశుచర్మమునుండి జనించుట చర్మణ్వతియను పేరంబరగునదిగ చెప్పఁబడినది. మేఘసందే శము పూర్వభాగము ౪౬ శ్లోకమున మహా కవి కాళిదాసు ఈనదింగూర్చి ప్రశంసించి యున్నాఁడు. ఈదేశభాగము లోకప్పుడు సాళ్వదేశాంతర్గతముగ నుండియుండెను. సాళ్వదేశముఁ జూడుడు.

అంబరీషమహారాజు— షోడశమహారాజు లలో నొకఁడు మహారాజులు చూడుడు. ఈయన ఇక్ష్వాకునుండి నలుబదియవతరము వాఁడనియు, శ్రీరామునకు పూర్వము రెండు వందల సంవత్సరములనా డుండెననియు Lf Col. James Todd పరిశీలకుఁడు అభి ప్రాయపడియున్నాఁడు. మరియు, అంబరీషుని నాడొక విశ్వామిత్రుఁడుండెనని ఆయనయే తలంచెను.

అంబరీషుఁడు— ఈపేరుఁగలవారు సూర్య వంశస్థు లిర్వురు ప్రసిద్ధికులు గలరు. మరీచి ఇక్ష్వాకు సంతతివారు. తండ్రి భగుఁడు. పితామహుఁడు నభగుఁడు. కుమాళ్లు విరూ పుఁడు,శంభుఁడు కేతుమంతుఁడుయనుమువ్వురు ఈతడు విష్ణుభక్తుడు. ఏకాదశి, ద్వాదశి దినముల వ్రతనియమము కలవాఁడు. ఈ వ్రత సందర్భముననె,ఒకతరి దూర్వాసున కీతనిపైఁ గోపముకల్గి ఈతఁడు భస్మమగునటుల శపింప నుద్యుక్తుడై తన జట నొకటిం దెంపి నేల వైచెను. అంబరీషుండును శ్రీహరింబ్రార్థింప విష్ణుదేవుండు తనచక్రముంబంపె. అది జటను చూర్ణముగ నరకి దూర్వాసునివెంట దరుమ

మొదలిడెను. దూర్వాసుండును ఏసికి వేసరి మెట్టకేల కంబరీషునికడకుం జని మొర వెట్ట నాతండు కరుణించి చక్రమును స్తుతించి దూర్వాసునికి రక్షణ కల్గించెను. మరియొక అంబరీషుడు ఇక్ష్వాకు సుతుండగు కుక్షి సంతతిలోనివాడు. తండ్రి మాన్ధాత. పితామహుండు యువనాశ్వుడు. సోదరులు సుసంధి, ధృవసంధి, ప్రసేనచిత్తుడు. కుమారుడు యౌవనాశ్వుడు. అంబరీషపుర రాజ్యము చూడుడు.

అంబరు — (కారుబా). ఆంగ్ల Amber దీనిని కారుబా యనియునందురు. అంబరు పెక్కు సముద్రతీరములందు దొరకెడిని. ముఖ్యముగ బాల్టిక్కు సముద్రతీరమునను, ఇంగ్లాండుదేశపు తూర్పుతీరమునను, సిసిలీ ద్వీపసీమలందుననూ దొరకుచున్నది. ఇది సర్వసాధారణముగ స్వచ్ఛమై పసుపుపచ్చ రంగుననుండును. సిసిలీ అంబరు ఆకుపచ్చ, ఊదాధాతువుల వెలుంగుచు ఎర్రరంగు గల్గి యుండెడిని.

ఐరోపాదేశములందుండు ఫిర్ చెట్టు మొదలగు కొన్నిచెట్లనుండి వెలువడిన బంక లేక సారమనియు, ఆచెట్లు కొన్నిలక్షలసంఖ్య సంవత్సరముల క్రితము జీవించియుండనోపునని పరిశీలకులు తలంచుచున్నారు. అంబరు గట్టి బడియు స్వచ్ఛతం గల్గియుంట, స్పష్టముగ గానున్న దానిగుండా అవ్వలి పదార్థము చూడదగినదియైయుండును. దొరకిన అంబరు నందు ఏదో జంతువుయొక్క ఒక చిన్న శరీరపు ముక్కయో, ఒకచెట్టుకుంజెందిన ఒక చిన్నముక్కయో లోనవిరుకొని యుండుట అప్పటప్పట గానననగుచుండుంగాన తొల్లి యొకప్పు డీలంబరు మెత్తనిపదార్థముగనుండి యుండవలెనని గ్రహింపగల్గుచున్నాము.

దీనింగూర్చి గ్రీకుపండితులు తొల్లింట చక్కని పరిశీలనల నొనర్చిరి. అందు Aristotle పండితుని శిష్యుండగు Theophrastus అను విద్వాంసుడు. ఆతడు అంబరును రుద్దినతరి యందొకవింతశక్తి కలదని గ్రహించి తెల్పియున్నాడు. దానినే Pliny పండితుడునూ పోల్చి తెలిపెను. ఆశక్తియె పిదప Electricity అని తేలినది. విద్యుచ్ఛక్తిని తనయందు శక్తిగల పదార్థముగ మొదట నెరుంగబడినది అంబరనియె చెప్పంబడెను. గ్రీకుభాషయందు అంబరునకు Clektron అనిపేరు. దానినుండియె ఎలెక్ట్రిసిటీ అని పేరేర్పడియెను.

అంబరుపూసలు కంఠహారములుగ నొనర్తురు. ఇతర ఆభరణములుగను రచింతురు. గాన అంబరునకు విలువకలదు. ఆయుర్వేద వైద్యు లుపయోగింతురని తెలిసెడిని. దీని వలన అపస్మారరోగము నివృత్తియగునందురు. లాటిన్భాషయందు Ambar అనియు, ఫ్రెంచిభాషయందు Ambre అనియు, అరబ్బీ భాషయందు అంబార్ అనియు దీనికిపేరు.

అంబరుగ్రిస్ - ఇది ప్రసిద్ధ పరిమళ పదార్థము. తిమింగలము గర్భమునందొక తిత్తి యందుండు పదార్థము. ఇది దాని పైత్య పదార్థమని కొందరు తలంచుచున్నారు. ఫ్రెంచిభాషయందు Amber gris అనగా ఆంగ్లమున Grey ambér అని యర్థము. సంస్కృతమున జలమార్జారకవీర్యమ్ అనిపేరు. నలుపు తెలుపురంగులు కలిసి సీసముంబోలిన రంగుగ నుండును. దీనిగుండా ఎర్రమార్బిల్ రాతిరంగుగల మార్గములుండును. ఇది సముద్రముపై దేలుచుగాని, దరికిజేరిగాని కొన్ని తీరముల దొరకును. వేడిదేశముల సముద్ర

తీరముల లభించుచుండును. ఇది ఒకటౌన్సున కెన్నో పౌనుల ధరకమ్ముచుండినదట. బహామా ద్వీపమునందెక్కువ లభించుచుండును. ఒకప్పుడొక తిమింగిలమునుండి ఐదువందల పౌనుల అంబరెగ్రిస్ దొరకినదట. అంబరుగ్రిస్ ముఖ్యముగ పరిమళద్రవ్యముగ గొప్ప విలువంగల్గియున్నది. ఆయుర్వేదవైద్యులు దీనియందు గొప్ప వీర్యవృద్ధింగల్గించి, బలము తేజములనొసంగి ఆరోగ్యమును మొలకలెత్తునట్లు శరీరమున వ్యాపింపజేయు గుణము గలదందురు.

అంబరుదేశము అంబరీషపురరాజ్యము చూడుడు.

అంబలత్తికావనప్రదేశము — మగధరాజ్యము చూడుడు. ఇచట ఇప్పటి గ్రామమునకు ఖాన్మత యనిపేరు. ఇందే వసించుచుండువాఁడగు గోశాల మఖాలీపుత్తస్వామి అజీవక బౌద్ధమత శాఖానిర్మాత.

అంబలత్తికావనము — మగధదేశములోని ఒక వనము (చూడుడు).

అంబలిగ్రామము — ఇప్పుడు అరెయిల్ అను పేరంబరగుచు యమునానది కవ్వలితీరమున ఇప్పటి అలహాబాదున కెదురుగ (ఆగ్రా అయోధ్య సంయుక్తరాష్ట్రములందు) ఉన్న పల్లెటూరు. దీనింగూర్చిన ప్రశంసలు చైత్యచరితామృతము రెండవభాగమునను Journal of Buddhist Text Society ౫వ సంపుటము ౯౯ పుటయందునను కలవు.

అంబలిద్రావువాని మీసము లెత్తి పట్టుకొనువారొకరా? — దరిద్రునకతిశయముండిన హేళనగా తెల్పు సామెత.

అంబల్లాజిల్లా — అంబల్లా నగరము ప్రధానస్థానము. (పంజాబుదేశము చూడుడు).

అంబష్టదేశము - మెక్ క్రిండిల్ అను గ్రంథకర్త ఈదేశము సింధునది కుత్తరముగ నుండెననియు, అలెగ్జాండరుకాలమున నీరాజ్యముండెననియు McCrindle's Invasion of India by Alexander the Great (P. 155)అనుగ్రంథమున వివరించియున్నాఁడు.

అంబసండ — ఇది ఇప్పటి గిరియాక్ గ్రామముండిన తావున నుండినదిగ తలంపఁబడుచున్నది. ఇటనే ఇంద్రబిలమను గుహాకలదని చెప్పఁబడినది. గిరివ్రజపురము (ఇప్పటి గిరియాక్) చూడుడు.

అంబాత్రయము — ౧ జ్ఞానప్రసూనాంబ-చిత్తూరు మండలములోని శ్రీకాళహస్తియందు, ౨ భ్రమరాంబ - కర్నూలు మండలములోని శ్రీశైలమున, 3 మూకాంబ - బొంబైరాజధాని ముండేశ్వర శివక్షేత్రమునఁ గల మూకాంబాభగవతీదేవి. ఈమెనే మళయాళభగవతి యనెదరు.

అంబాలిక - అంబిక, అంబాలికలు చూడుఁడు.

అంబాళపుచెట్టు — (వనౌషధి) లా. Spondias Mangifera. ఆంగ్ల. Hog Plum లేక Wild Mango. సం. ఆమ్రాతక, కపిప్రియ, తనుక్షీర. కొందరు నలమామిడికాయయనియు నందురు. తెపి. పులుపు, వగరు రుచులంగల్గి చలవ, జఠరదీప్తి, వీర్యవృద్ధి, కఫము, గురుత్వములంగల్గించును. రుచికరము, వాతపైత్యముంజేయును. కండ్లఎరుపుల నివారించును.

దీనికి విరుగుడు శొంఠిపొడుముగల్పిన పాచి నీళ్లు. అంబాళపుచిగురు పులుపుగ రుచి కరము. ధాతుపుష్టికరము.

అంబ్రానీడ ఆప్టిక్సు కుడు. నీడ చూడుడు.

అంబిక–అంబాలికలు — కాశీరాజుగారి కుమార్తెలు. అంబ చెల్లెండ్రు, విచిత్రవీర్యుని భార్యలు. విచిత్రవీర్యుని మరణానంతరము తల్లియగు సత్యవతియాజ్ఞ మేరకు వ్యాస మహర్షి వలన ధృతరాష్ట్ర పాండురాజులను జ్యేష్ఠురాలగు నంబిక గనియెను.

అంబుధారాదేవి — తొమ్మిదవ దక్షసావర్ణి మన్వంతరమున నీమెగర్భమున విష్ణుదేవుండు ఋషభనామకుండై జన్మించి యవతరించునని చెప్పంబడినది.

అంబుని మజ్జన్త్యలాబూని గ్రావాణః ప్లవన్తీ ఇతిన్యాయము — నీటియందానపకాయతుంబ మున్గుననియు, శిలలు తేలుననియు ననుటయందు, నమ్మదగని యన్నృతము వల్కుటయని భావము.

అంశుపంచకము — శ్లో॥ అస్తి భాతి ప్రియం యాన్తి । నామచేత్యంశుపన్చకమ్ ఆద్యత్రయం బ్రహ్మరూపం । మాయారూపం

అంశుమంతుఁడు — ఇక్ష్వాకువంశస్థుఁడగు భూపతి. అసమంజసునిపుత్రుఁడు. దిలీప మహారాజుతండ్రి. రఘుమహారాజు పితామహుఁడు. అంశుమంతునకు పితామహుఁడు సగరుఁడనియు, కుమారుఁడు భగీరథుండనియు వేరొకతావున చెప్పఁబడినది.

అకంపనుఁడు — సుమాలియను రాక్షసుని పుత్రుఁడు. జనస్థానమున ఖరుడు, దూషణుఁడు, త్రిశిరస్కుఁడు (రక్కసులు) శ్రీరాముని చే నిహతులగుకతన నావృత్తాంతమును రావణభూపతికిం చెప్పినవాఁడు. సింహళద్వీపమందలి లంకాపట్టణమధ్యము పశ్చిమద్వారమున నాంజనేయునిచే నిహతుఁడైనవాఁడు.

అకంపన్య గోత్రము — పరాశరగణము చూడుడు.

అకటవికటపురాజున కవివేకిప్రధాని, చాదస్తపుఁబరివారము — ఇది ఆంధ్రలోకోక్తి. ఎట్టివారి కట్టిసజ్జ కుదురుటను హేళనగా తెలుపు సామెత.

అకడమచక్రము రుద్రయామిళమునందుఁ జెప్పంబడినరీతిని గోపాలమంత్రముయొక్క శుభాశుభవిచారోపయోగమునకుఁగాఁ బ్రస్తరింపంబడిన చక్రము. ఇందు రెండు రేఖలు పూర్వపరమధ్యలకుగా లిఖించి, చతుష్కోణములందు నాల్గురేఖలు గీచిన, నది 'అకడమ మండల' మనియు, చక్రమనియుఁ బరగునని చెప్పఁబడినది. దీనింజుట్టి వృత్తము గీచి యందు అకారాది క్షకారాంతము, వర్ణములను లిఖించి, వామావర్తముచే మేషాది వృషాంతముగను, దక్షిణమార్గముగను బరిశీలింతురు.

అకథహచక్రము — (వా) 'అకథహ చక్రము' లేక 'అకథహామండలము'. ఇంకను దీనిని సిద్ధాదిచక్రమని రుద్రయామిళమున వివరింపంబడినది. ఇది సర్వమంత్రముల శుభాశుభ ఫలవిచారోపయోగమునకుఁ బరిశీలింపఁబడునది. (అకడమచక్రముచూడుఁడు.)

అకరదేశము — అవంతిదేశముం జూడుఁడు.

అకరవేనావంతిదేశము — అవంతిదేశముం జూడుఁడు.

అకర్దమము — తమసానదీతీరమందలి యొక తీర్థము. ఇచట నొక వాల్మీకాశ్రమ ముండెడిది.

అకాలీలు — (అకాలీతెగ, శిక్కు-ఖాల్సా శాఖ) శిక్కుమతగురువులలో కడపటివాఁడగు గోవిందశింగుగురుఁడు వీరినేర్పర్చెను. వీరు ఖాల్సాతెగలలో నొకతెగవారు. దేవుఁడు కాలములేని అకాలియగుట వారిభక్తులగు వీరి కీపేరుకల్గెనట. అతిసాహసులగుట నిహంగులని పేరందిరట. మద్యమాంసములం దినని వారు. స్వతంత్రస్వేచ్ఛలంగోరు నైజము కలవారు. బ్రిటీషుసైన్యములందు వీరి పటాలములు కలవట. "సత్ ప్రీ అకాల్" అనుచు వందనమాచరించుకొనువారు.

అకాలే కృతమకృతం స్యాదితి న్యాయము — ఏపనినైనను అర్హకాలముననే చేయవలసియుండును. అట్లర్హకాలమునఁ జేయఁబడనిపని, చేయఁ బడనిపనివలె నొకతరి నిరర్థకమైనం గావచ్చునని భావము. అకాలములోఁ జేసినపని, అసలేచేయని పని వంటిదని ఆంధ్ర లోకోక్తికలదు.

అక్కన్న బయ్యన్నలు — వీరిం గూర్చిన ఇతర సంగతులు సరిగా తెలియకున్నవి. క్రీస్తువెనుక పదమూఁడవ శతాబ్దకాలమునం దలివారని పరిశీలకులనెదరు. వీరు మనుమసిద్ధిభూపాలునకు దాయాదులనియు, గొప్ప బలముంగూర్చుకొని మనుమసిద్ధినోడించి పదభ్రష్టునిం జేయగల్గిరనియు, నాతని మంత్రియగు తిక్కన (తర్వాత సోమయాజి) ఓరుగంటిప్రభుండగు గణపతిదేవుని సైన్యసాహాయ్యమున, తిరుగ అక్కన్న బయ్యన్నల నోడించి రాజ్యము స్వాధీనముచేసెననియుం జెప్పుదురు.

అక్కన్న మాదన్నలు — వీరిర్వురకుంగల బంధుత్వమేమో సరిగా తెలియరాకున్నది. అక్కన్న యన్నగను, మాదన్న తమ్ముఁడుగను వాడుకొనుచుండిరట. ఇంటిపేరు పింగళివారు. భారద్వాజసగోత్రులు. కాన గౌతమసగోత్రజుఁడు పింగళిసూరనార్యుని పింగళి, ఇది కానేరదు. ఋగ్వేదులును గోల్కొండ వ్యాపారులు నగు పింగళివారి గోత్రజులే నైజామురాజ్యమునఁగలరు. వారికీవీరికీ గల సంబంధమేమో పరిశీలననందఁ దగినది. వీరి మేనల్లుఁడు గోపరాజు గోపన్న (రామదాసు) యనునాతఁడు. భద్రాచల శ్రీరామదేవాలయ కట్టడముల నిర్మించినగాథలఁ జెప్పుదురుగాని నిదర్శనములు లేవు. అది నిజమే యగుచో నార్వేలనియోగులుగ నుండియుండవలెను. ఇదినిర్ధారణ చేయఁబడవలెను. గోలకొండలో రాజ్యముచేసిన అబూహాసన్కుతుబ్షాహ (తానీషాయని ప్రతీతి) నామముగలసుల్తానుకడ, (క్రీ. వె. ౧౬౭౪–౧౬౮౭) మాదన్న ముఖ్యమంత్రిగను, అక్కన్న సేనాధిపతియగు ద్వితీయమంత్రిగను, ఉండిరని చెప్పంబడినది. Letters to Fort St. George Vol. II, Pages 105-109 లందు, తానీషా తన సేనానియగు మహమ్మదిబ్రహీమును తొలఁగించి, సైన్యముల నీతనికి వశపర్చెనని కలదు. పిదప నీతఁడెట్లు ప్రధానమంత్రియయ్యెనో, సైన్యాధిపతిగ నెట్లక్కన్న యయ్యెనో సరిగా తెలియదు.

మహారాష్ట్ర చక్రవర్తియగు శివాజీ కుటుంబమునకు తానీషాకుటుంబమునకు స్నేహమును, మొగలు చక్రవర్తియగు నౌరంగజేబుతో నిర్వురకు వైరమును గల్గి

యుంటయు, అప్పటి ఈస్టిండియా కంపెనీవా కౌరంగజేబుతో వైరమును గల్గియుంట, బ్రిటిషువారితోను శివాజీ మహారాజుతోను తానీషాగారికి మైత్రిని అక్కన్నమాదన్నలు నడుపుచుండిరి. కాన వీరిర్వురు వీరందరి గౌరవమునకుఁ బాత్రులైయుండిరి. మాదన్న గారి కుమారుండగు మల్లప్పగారి వివాహ సందర్భమున నీస్టిండియా కంపెనీవారు వీరికి బంగారు గొలుసులను బహుమానకట్నముగ నంపిరట. మాదన్నగారు కడుధర్మాత్ము లనియు, నిరతాన్నదానవ్రతులనియు పేరం దినవారు. అనేక యన్నసత్రములను గట్టి నవారు.

అక్కమహాదేవి — ఈమె గొప్ప శివభక్తు రాలు. వీరశైవ లింగాయత మతస్థాపకుం డగు బసవేశ్వరమంత్రి కనేకవిధముల తోడ్ప డిన మతోద్ధరణ శీల. కర్ణాటదేశస్థులగు లింగ బలిజపుత్రిక, బాల్యమునుండి శివభక్తిగల్గిన పుణ్యశీల, వివాహమాడక, భక్తురాలుగఁ దనకాలముం గడపిన యోగిని, అల్లమప్రభుం డీమె గురుఁడందురు. పార్వతీదేవి యంశంబున జన్మించిన నీమహాదేవి శివభక్తురాలని జను లనుచుండిరట. అనేకు లీమెపేరిప్పటికిని తమ బాలికల కిడుచుందురు.

అక్కలకర్ర (చెట్టు) — (వనౌషధి) లా. Anthemis Pyrethrum. సం. అకల్లః- సర్వసాధారణముగ నీచెట్టువేరు నుపయోగిం చుచు వైద్యులావేరునే అక్కలకర్ర యని వాడుచున్నారు. ఇది పలువిధములగు నౌష ధముల కుపయోగించునది. వేడిచేయును. నోటనిడిన చిమచిమ (లేక జిలజిల) లాడును.

ఇది హరించురోగములు—అరుచి, త్రిదో షములు, శీతపైత్యము, ఉబ్బు, దగ్గు, పాండు రోగము, వగరుపుతోఁగూడిన దగ్గు, విదా హము, పక్షవాతము, తలనొప్పి, ఏకపార్శ్వ పునొప్పి, మూర్ఛజబ్బు, కలరా, మేహవాత పునొప్పులు, అజీర్తి, గర్భవాతము, పంటి నొప్పి, శిరోవాతము, నేత్రవాతరోగములు.

ఇది చేయుగుణములు—నరములకు బలము గల్గించును. దీపనము గల్గించును (Stimu-lent). మలమూత్రముల వెడలఁజేయును. ఋతురక్తమును స్త్రీలకుఁ జక్కగ వెడలిం చును. దీనిగంధము కురుపులను మాన జేయును. ఏకపార్శ్వపు నొప్పిమాన్పును. పండ్లనొప్పిని హరించును. దీనికషాయము జ్వరములపై బాగుగఁ బనిచేయును.

అక్కల్పేషను (Occultation) — దీనికి గుప్తగ్రహణమనియు, నక్షత్రగ్రహణమని యుం బేర్లుకలవు. నక్షత్రములకును భూమికిని నడుమ చంద్రుఁడు వచ్చినకతన, ఆనక్షత్రము భూమిపైవారి కగపడక చంద్రునిఛాయలో మరుగుపడవలసివచ్చును. దీని నెరుంగుటకు గ్రహణములంగూర్చి గుణింపవలెను. ఎస్ట్రో నొమీ చూడుఁడు. గుప్తగ్రహణములు, గ్రహణములు చూడుఁడు.

అక్కెనపల్లి నృసింహకవి — ఆంధ్రకవు లలోనాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. తండ్రిపేరు భోగయ్య. గుంటూరుమండల నివాసియట. కాపురము యెల్లమందగ్రామ మని చెప్పఁబడినది.

ఈతఁడు ౧ ఓఘవతీపరిణయ మను ప్రబంధమును శ్రీ గొడే సూర్యప్రకాశ రాయణింగారికిం గృతియిచ్చెను. ఇది మహా రాజ గొడే నారాయణగజపతిరాయణింగారి వల్ల ప్రకటింపఁబడినది. ౨ ఆదిలక్ష్మీవిలాస

మను ప్రబంధమును అంతర్వేది నృసింహస్వామికిం గృతిసమర్పించెను. 3 వల్లభాంబా పరిణయము. ఇది ప్రబంధము. విఘ్నేశ్వరుని పెండ్లికథ. దీనిం బులిపాక రామమంత్రికిం గృతియిచ్చెను.

అక్రూరుఁడు — అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి శ్వఫల్కుఁడు. తల్లి కాందిని. పదునొకండుగురు సోదరులు కలరని చెప్పఁబడినది; కాని వారిపేర్లు తెలియవు. కుమార్తె సుచారువు. అక్రూరుఁడు శ్వఫల్కుని పెద్ద కొడుకనియు, సాత్యకియు నీతండును తాతాసహోదరులనియుం దెలియుచున్నది. ఈతఁడు ద్వారకకు రాజు. సత్రాజిత్తు తన కుమార్తె యగు సత్యభామను శతధన్వాక్రూరకృతవర్మలలో నొకనికిచ్చి వివాహమొనర్తునని చెప్పినందున, సత్యభామయందలి భ్రాంతిచే నీ మువ్వురును సత్రాజిత్తునకులోఁగి మెలంగుచుండిరి. కాని వీరిలో వీరికంతఃకలహములు లేకపోలేదు. మఱికొంతకాలమునకు శమంతకమణిగాథ జరుగుటవలన నాసత్యభామ శతధన్వాక్రూరకృతవర్మలలో నేరికింగాక, యప్పటివరకు నూహింపఁబడని, శ్రీకృష్ణున కొసంగబడినది. (శమంతకమణి చూడుఁడు.) తా మాసించిన సత్యభామ శ్రీకృష్ణునకుఁ దక్కెగదాయని, ఈశతధన్వాక్రూరకృతవర్మలు శ్రీకృష్ణునిపైఁ బగఁబూనియె యుండిరి.

అక్రూరకృతవర్మల దుర్బోధనమున శతధన్వుఁడు సత్యభామతండ్రియగు సత్రాజిత్తుం బరిమార్చి, ఆతనికడనున్న శమంతకమణి సంగ్రహించి, దేశాంతరము పోఁబోవుచుఁ గొంతజంకి, అక్రూరుకడ నామణిదాపనుంచి, మిథిలంగూర్చి పోవుచుండెను. సత్యభామ వలన నీయుదంతంబంతయు నెరింగిన శ్రీకృష్ణుఁడు సత్యభామకు దుఃఖోపశమనము సేయనెంచెను. మిథిలాపురాభిముఖుండై పోవుచుండిన శతధన్వునిజంపి, వానియొద్ద వెదకియు శమంతకమణిఁగానక నిర్విణ్ణతయుఁ గ్రోధోద్రేకమును జెంది, మరలి ద్వారకకరుదెంచుచుండ, అప్పటి శ్రీకృష్ణునిభీకరాకారమును జూచి, భయచకితుఁడై యక్రూరుఁడు తనకడనున్న శమంతకమణిని సవిధేయుఁడై శ్రీకృష్ణునకుసమర్పించి,యాతనిపాదమూలములం బడియెను. తుదకు శ్రీకృష్ణభక్తుఁడై, సాత్విక శిఖామణియై, యలరారెను.

ఇట్లీ శత్రుత్రయమున నొకఁడు (శతధన్వుఁడు) శ్రీకృష్ణునిచే హతుండగుటయు, నింకొకఁడు (అక్రూరుఁడు) శ్రీకృష్ణుని భక్తుండగుటయు జరిగెను; కాని, ఇంకను మిగిలిన గృతవర్మమాత్రము కడవరకును శ్రీకృష్ణునెడ పగఁబూనియుండి, కురుపాండవ సంగరమున శ్రీకృష్ణుఁడు పాండవపక్షమూనెగదా యని, తాను దుర్యోధనుదెసంజేరి, పాండవులతోఁబోరి తుదకు హతుండయ్యెను. భక్తునిగామారిన అక్రూరుఁడు తరచుగ శ్రీకృష్ణుని జేరి భగవద్విషయాదిక ప్రసంగములు నెరపుచుండిన కాలమున, నొకనాడక్రూరుని శ్రీకృష్ణుఁడు, రాయబారిగ నుపయోగించుకొనెను. కౌరవులచే పాండవు లిడుములంబడుచుండినకాలాన, తనకన్న కొడుకులను జూచుచున్నట్లే, తన తమ్ముండగు పాండునందనులంగూడ గూర్మి మెయింజూడుమని ధృతరాష్ట్రునికడ నివేదింపుమని యాయక్రూరుని రాయబారిగ శ్రీకృష్ణుఁడంపెను. అట్లగుట నీయక్రూరుఁడే భారతయుద్ధకారణములేర్పడునాటి మొదటి రాయబారి.

అక్రోటు (చెట్టు) — (వనౌషధి). లా Aleurites Moluccana & Juglana Regia. ఆంగ్ల. Walnut. సం. అక్షోట. మరియు అక్షోడః, అక్షోడకః అనియు నందురు. ఈ చెట్టుకాయలోని పప్పునకు అక్రోటుపప్పని వాడుదురు. వేడిచేయును. శరీరమందలి నీరార్చును, బలముఁకల్గించును, కొంచము పైత్యముచేయును, నులిపురుగులంజంపి, విరేచనమొనర్చును, వీర్యవృద్ధిఁగల్గించును, గర్భవాతముల హరించును, జీర్ణశక్తిని బలపరచును, వాతములను హరించును, ఆయుర్వృద్ధింగల్గించును, రుచియైనయాహారపదార్థము. ఇదిచేయు దుర్గుణము పైత్యము. దానికి విరుగుడు పంచదార, జీలకర్ర, పుల్లదాడిమపండు, నిమ్మకాయాదుల రసము.

అక్రోధనుఁడు — కురువంశస్థుఁడు. అయుతాయువునకుఁ గుమారుఁడు.

అక్రోలిథోలజీ (Acrolithology) — పైకింగనపడు ముఖము, చేతులు మొదలగు భాగములు చలువరాతితోగాని, దంతము మొదలగు విలువగల పదార్థములతోజేసి, తక్కిన పైకింగనిపింపని శరీరభాగములన్నియు కర్రతోరచించుచు విగ్రహాకారములనొనర్చు శాస్త్రము. తొలింటికాలమున గ్రీసుదేశమున నీ విద్య వ్యాపించియుండెను.

అక్విడక్టు (Acquiduct) — Irrigation (పంటకాల్వల) Engineering నందుఁ జెప్పఁబడిన యొక నిర్మాణమునకు పేరు. (ఇర్రిగేషన్ చూడుఁడు).

నైసర్గికప్రవాహములగు నదుల(Drainage) కు మీద నడ్డముగా నొక (కృతక ప్రవాహమగు) కాలువ దాటింపవలసినప్పుడు నదీనీటిమట్టము పల్లమునను, కాలువనీటిమట్టమెత్తుగనుండెనేని నదీప్రవాహమునకడ్డముగా నొకవంతెనను కాలువనీటిమట్టమున కనుకూలించునటులనిర్మించి, యావంతెనపై బాటను నడపునటుల కాలువనునిర్మించి యవ్వలికి దాటింతురు. అట్టికట్టడమునకు అక్విడక్టు అనిపేరు. ఇట్టిది గోదావరీమండలమున గన్నవరముకడ నున్నది సుప్రసిద్ధోదాహరణము. (సూ్యపర్ పాసేజి సైఫన్ చూడుఁడు.)

ఈసందర్భమున Drainage యన నైసర్గికముగ (తమంతటతామెయై) మెరకయందలి నీటిని పల్లమునకుఁగాని సముద్రమునకుఁగాని వేరొకనదికిఁగాని ఒకసరస్సునకుఁగాని చేర్చునట్టి నదులు, కొండజక్కెరలు, వాగులు మొదలగు జలప్రవాహములని యెరుంగునది. ఇంకఁ గాల్వలు, కృతకములు. వానియందలి జలములు ఒక ఉపయోగమునకుంగాను గొంపోవంబడునవి యనియు నెరుంగునది.

ఇట్టికొండజక్కెరలు వాగులు మొదలగు చిన్నచిన్న Drainage ప్రవాహములపై కాల్వను దాటింపవలసిన తావులందు చిన్న అక్విడెక్టును నిర్మించి దాటింతురు. ఇట్టితరి అడుగుననున్న Drainage ప్రవాహము చిన్న కల్వర్టుమూలమునఁ గ్రిందినుండి ప్రవహించును. ఇట్టితావులందు పై అక్విడక్టు ఇనుపదోనె (Trough) గా నుండిన నుండనగును.

అక్సానోమీటర్ (Auxanometer) — చెట్లు చేమలు పెరుగుట మొదలగువానిం దెల్పు (సయన్టిఫిక్) యంత్రము.

అఖండద్వాదశి — మార్గశిర శుద్ధద్వాదశి. దీనిని మత్స్యద్వాదశి యనియు నందురు. (పండుగలు చూడుఁడు).

అఖండపురము — దీనినిప్పుడు దిల్దార్ నగర్ అనుచున్నారు. బీహారురాష్ట్రమున నున్నది.

అఖ్విన్నపిటక న్యాయము — ఎలుక త్రోయఁగలదుగాని తిరుగ యెత్తగల్గునా ? (ఎత్తలేదని భావము). పాడుపనులు చేయువారు బాగుచేయఁజాలరనియు భావము.

అఖాతము — బే (Bay). వియుక్తాగ్రగుడము లేక అఖాతము సీ పోర్షన్సు (Sea Portions) చూడుఁడు.

అగడ్తలోఁబుట్టిన పిల్లికదియే వైకుంఠము — అజ్ఞానమును సూచించుసామెత. జన్మభూమి రుచికరమని సూచించునది.

అగతికగతిన్యాయము — తనకు గతిలేక, అనర్హుల నాశ్రయించుట యని భావము. 'గతిలేనివాఁడు గాడిదకాళ్లు పట్టుకొన్నట్టు' అని తెలుగున సామెతకలదు.

అగముడియన్ — అరవదేశస్థులు. తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, తిరునల్వేలి జిల్లాలందెక్కువగా గాన్పింతురు. రామనాధపురంజిల్లా యందునను కలరు. వీరు అగముడియనులు, మరవరులు, కళ్లరులు అని మూఁడు భేదములుగ నున్నను, అందరు ఒకటిగనే యున్నారు.

వీరి పూర్వోత్తరములందెలుపు గ్రంథములు దొరకలేదు. ఐనను వీరియందు వాడుకగా ననుశ్రుతపరంపరలచే చెప్పుకొనుచున్న కథనము నిటపొందుపరచితిమి. అహల్యను మోహించి గౌతముఁడునింద్రుఁడునుతగవులాడి వేయివత్సరములు నీటమున్గియుండ పందెములువైచుకొని గౌతముఁడు గెలువ, ఇంద్రుఁడామెనుమోసగించి యామెయందు ముప్పురు సుతులంగాంచెనట. అందు జ్యేష్ఠుం డగముడియ ననువాఁడు. రెండవయాతఁడు మరువర్ పరాక్రమశాలియగు శూరుఁడు. మూఁడవ వాఁడగు కళ్లన్ బలాఢ్యుఁడు శాంతుఁడు. అగం (అహమ్) పెద్దవాని పేరులోనిది. వీరు ముప్వురు మూఁడుకులములకు మూలపురుషులగుటయేగాక రానురాను వీరియందు కొన్ని అంతశ్శాఖలేర్పడినవని విందుము. వీరు తరుచుగ శివభక్తులు, శాక్తేయులైయుందురు.

అగరు చెట్టు — లాటిన్ Aquilaria Agallocha. ఆంగ్ల. Eaglewood Tree సం. రాజార్హా, క్రిమిజ, అగరు. అగరు సుగంధముగ నుండునది. చెమ్మట దుర్గంధములఁ బాపును. ఆరోగ్యకరము. గుణములు:— వేడిచేయును. నరములకు బలమిచ్చును దోషములుహరించును. వాతశ్లేష్మములు, కర్ణరోగములు, నేత్రరోగములు, వ్రణములు, సర్పి, కుష్ఠు సంబంధవ్యాధులు, ఆమవాతము (Gout), మేహవాతములు, అతివిరేచనములు, వాంతులు, తలదిమ్ము, పక్షవాతము, తినినది జీర్ణముకాక విరేచనముతో జెడిపోయెడు జబ్బులను హరించును. అగరుతైలము రక్తపైత్యము, శ్లేష్మము, శిరోవాతము, క్రిమిరోగములు, పొడలు వీటినడంచును. శరీరమున దుర్గంధముగలెడి వ్యాధినిమాన్పును. అగరుశొంఠి, ఈఅగరున కేసంబంధముగలదికాదు. (పాటచెట్టు చూడుఁడు).

అగర్తరాదేవి క్షేత్రము — దేవీపురాణప్రసిద్ధమగు నీమహాదేవిక్షేత్రము తిరుహూత్ జిల్లా బాంగాన్ గ్రామమునందున్నది. ఇది మాంఘీరునుండి స్టీమరుపై నేగినచో, గోగ్రీ స్టీమరు స్టేషనునుండి నాటున ౧౫ మైళ్ల దూరముననున్నది.

అగవగోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

అగస్త్యగోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

అగస్త్య ఉత్తరగణము — ఇది అగస్త్య సంతతిలోని యొకగణము. ఇందు సంకృతి, శౌంగశైశిరి, లౌగాక్షి అను మూఁడు ఉపగణములు కలవు. ఇందలి గోత్రములు ద్విగోత్రములనఁబడును.

అగస్త్య ఉపగణము — (అగస్త్యసంతతి) దీనిని కేవలాగస్త్యోపగణమనియు నందురు. ఇది అగస్త్యప్రాగ్గణమునందలి ఉపగణము. ఇందు ౬౮ గోత్రములు చెప్పఁబడినవి.

బోధాయనసూత్రోక్త గోత్రములు(౧౮)- ౧ అగస్త్య, ౨ ఔపదహాని, ౩ కుల్మాష, ౪ ఖలాయని, ౫ దండి, ౬ పాథోద్గత, ౭ బుధోదరి, ౮ మాంజికి, ౯ మాసలి, ౧౦ రౌహి, ౧౧ లావణి, ౧౨ లావ్య, ౧౩ వరండి, ౧౪ వైరండి, ౧౫ విశాలాద్య, ౧౬ శాల్యాతప, ౧౭ శైవపథి, ౧౮ హారిగ్రీవి.

కాత్యాయనసూత్రోక్తగోత్రములు(౧౫)- ౧ అగవ, ౨ అర్బుద, ౩ అవతాన, ౪ ఉపకుల, ౫ దేవత, ౬ గోవ్యాధి, ౭ నిర్వేరిణి, ౮ మేదినీపంచక, ౯ వారిణి, ౧౦ విత్తప, ౧౧ శైరిష, ౧౨ సుకలాపకారి, ౧౩ సౌరభాగ, ౧౪ హైమవాహ, ౧౫ క్షోమితి.

ఇతర గ్రంథోక్త గోత్రములు (౩౫):- ౧ ఇధ్మవాహ, ౨ కుడ్యాక్షి, ౩ గార్గ్యాయణ, ౪ తండి, ౫ తన్నర, ౬ దామోదక, ౭ దామోష్టిష, ౮ దార్ఢ్యచ్యుత, ౯ పటల, ౧౦ పండోద్వృత, ౧౧ పాండ, ౧౨ పాదురాక్షి, ౧౩ పుత్రి, ౧౪ ప్రాచార్య, ౧౫ బ్రహ్మణ్య, ౧౬ మాంజి, ౧౭ రమ్యాక్షి, ౧౮ రోవాయుధ, ౧౯ లాధ్యామతి, ౨౦ వచన, ౨౧ వాసిష్ఠాయన, ౨౨ వాహ్యాక్షి, ౨౩ వాహ్యాయన, ౨౪ వ్యాహాయన, ౨౫ వైకర్ణాయన, ౨౬ శారగ్జర, ౨౭ శాలంకాయని, ౨౮ సాకాక్షి, ౨౯ సైవక, ౩౦ సౌభరాయణ, ౩౧ సౌమ్యాయని, ౩౨ హృద్రోగ, ౩౩ హేమరత్న, ౩౪ వైరండి, ౩౫ వైహార్యరథి.

ఈ కేవలాగస్త్య ఉపగణమునందలి (౬౮) గోత్రములకు ప్రవరరూపములు రెండు — ౧ అగస్త్య. ౨ అగస్త్య, దార్ఢచ్యుత, ఇధ్మవాహ.

అగస్త్య నక్షత్రగోళము — నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుఁడు.

అగస్త్యప్రాగ్గణము – ఇది అగస్త్య సంతతిలోని యొకగణము. ఇందు కేవలాగస్త్య, అగస్తి, సోమవాహ, సాంభవాహ, యజ్ఞవాహ, పౌర్ణమాస, హిమోదక, పాణికయను నెనిమిది ఉపగణములు చెప్పఁబడినవి. ఆయాగోత్రములు చూడుఁడు.

అగస్త్యభ్రాత – ఈతఁడు తల్లిగర్భమునందుండగనె జ్ఞానముగలుగుటంజేసి వ్యవహారధర్మమునెరుంగక వ్యవహారనామము లేనివాఁడయ్యెను. మరియు నగస్త్య మహర్షి సోదరుఁడుగాన నగస్త్యభ్రాతయని వాడుకగల్గెను. తనకుఁ బేరుప్రతిష్ఠలు లేక మరియొకరినుండి యెగబడుచున్నవాని నగస్త్యభ్రాతయని యందురు. ఇది హేళనగఁ బల్కుట యని యెరుంగునది.

అగస్త్య మహర్షి మిత్రావరుణులు ఊర్వశియందు మోహితులైయుండుతరి వారి తేజంబునుండి యొక కుండయందీతఁడును

వసిష్ఠుఁడును జన్మించుటంజేసి కుంభసంభవుఁలను పేళ్ళంబరగిరి.

మరియు పులస్త్యునకు హావిర్భుక్కను భార్యయందు జనించిన పుత్రుఁడని వేరుతావులందుఁ జెప్పఁబడినది. అగస్త్యునకు గొప్ప కమండలము కలదు. అగస్త్యుఁడొకయెత్తు; కమండలమొకయెత్తు, నని లోకోక్తి కలదు. ఈతఁడు కాలకేయులకొరకు సముద్రోదకముల నాపోశనముంబట్టి త్రావివైచెననియు, నిల్వలవాతాపుల నంతమొందించిన వాఁడనియు, నహుషుఁ డింద్రత్వము వహించుతరి యాతనిం దేవతలహితవుకొరకు సర్పమగునట్లు శాపంబొసంగెననియు, తొల్లి యొకప్పుడు మేరువువింధ్యనగంబుల గలహములందు లోకహితార్థము వింధ్యనగము వంగునట్లొనర్చి, తా దక్షిణసీమలకరగి, ఇప్పటి తంజావూరు మండలములోని వేదారణ్యమనంబడు తావున నాశ్రమము నిర్మించుకొని యటవసించుచు నరవ (ద్రావిడ) భాషకు వ్యాకరణము రచించి, సంస్కరించి, భద్రపరచినవాఁడనియు పెక్కుచరిత్రలఁ జెప్పఁబడినది.

అగస్త్యాశ్రమములు కాశియం దొకటి యున్నటుల స్కాందపురాణము, కాశీఖండమునఁ జెప్పఁబడినది. వింధ్యపర్వతప్రాంతముల యందొకటియు, దక్షిణదేశమున తామ్రపర్ణి నదీతీరమున రెండాశ్రమములును, తంజావూరు మండలమున కావేరీనదీతీరమున వేదారణ్యమున నొక యాశ్రమమును ఉండినటుల తెలిసెడిని. (అగస్త్యభ్రాత చూడుఁడు).

అగస్త్యసాముద్రికము — శివకుమారుఁడగస్త్యమహర్షికి దీనినుపదేశింప దానినాయన లోకమునకు వెల్లడించుటచే నిది అగస్త్యసాముద్రికమనఁబరగెను. దీనిమేరకు ముప్పది రెండు సాముద్రికలక్షణములు వివరింపబడినవి.

నిడుఁదగ నుండదగినవి [illegible] ౧ కండ్లు, ౨ చేతులు, 3 మోకాళ్లు, ౪ ముక్కు, ౫ పురుషులకు దవడలు, స్త్రీలకు కర్ణములు.

మృదువుగ నుండఁదగినవి ౫:— ౧ శిరోజములు, ౨ వ్రేళ్లు, 3 గోళ్లు, ౪ చర్మము, ౫ దంతములు.

పురుషులకు ఉన్నతములై యుండఁదగినవి:— ౧ ముఖము, ౨ భుజములు, 3 ఉదరము, ౪ కటిప్రదేశము, ౫ వక్షము, ౬ మీఁజేతులు.

ఎర్రనైయుండఁదగినవి ౮:— ౧ కంటికొనలు, ౨ అరచేతులు, 3 చేతిగోళ్లు, ౪ కాలిగోళ్లు, ౫ నోరు, ౬ మర్మావయవములు, ౭ అరికాళ్లు, ౮ ఓష్ఠములు.

కురుచగ నుండఁదగినవి 3 :— ౧ మెడ, ౨ మోకాలి క్రిందిభాగము, 3 మర్మావయవము.

తక్కువగ నుండఁదగినవి ౪:— ౧ నడుము, ౨ ప్రక్కలు, 3 ముఖముయొక్క క్రింది భాగము, ౪ నాభి.

ఇట్టి లక్షణములు సంపూర్ణముగ నుండిన ప్రభువగునని చెప్పంబడినది.

అగస్త్యసాంప్రదాయ్యవైద్యము — దీని నగస్త్యవైద్యమనియు నందురు. అగస్త్యమహర్షి ఉత్తరదేశమందలి వారణాశీ క్షేత్రమును వీడి దక్షిణసీమల కరిగి యట నివాసమేర్పర్చుకొనుట స్కాందపురాణ కాశీఖండమునను శ్రీరాముఁడు లంకపై దాడివెడలుతరి దక్షిణ దేశమున నగస్త్యుని యాశ్రమమునకేగుట శ్రీమద్రామాయణమునను వివరింపఁ

బడినది. ఇందువలన నగస్త్యమహర్షి శ్రీరాముని కాలమునాటివాఁడని తేలుచున్నది. ఇంకను శ్రీమద్రామాయణమున యుద్ధమునందు మూర్ఛనొందిన లక్ష్మణునకు సుషేణుఁడను వైద్యశిఖామణి నస్యరూపకముగ సంజీవకరణిని, విశల్యకరణిని, సావర్ణ్యకరణిని, సంధానకరణిని నుపయోగించినట్లు యుద్ధకాండము ౧౦౨ సర్గయందుఁ జెప్పఁబడియుంటనీసుషేణుఁడును, ఆనాఁటివాఁడేయనియుఁ దేలుచున్నది. కాని, ఇంతమాత్రమున నాదేశమున నాయుర్వేదవైద్యము వ్యాపకమునందుండిన దనిగాని లేదనిగాని చెప్పుటకు వలనుపడదు. కాని, యీవైద్యవిధానమున కగస్త్యసాంప్రదాయవైద్య మని పేరుండుటవలన నగస్త్యర్షి దక్షిణసీమల కేగినపిదప నీవైద్యవిధాన మంకురించియుండునేమో యనితోచెడిని. ఉత్తరదేశములం దీవైద్యప్రశంస గానరాకున్నను, ఈవైద్యముంబోలియె టిబెట్టుదేశపు వైద్యము గానగుటచే ననుమానపడుటకుఁదక్క స్పష్టముగాకున్నది. పరిశీలనలింక నీవిషయమున జరుగఁదగును.

మరియు, నీవైద్యవిధానము ఆయుర్వేదముంబోలి వాత, పిత్త, శ్లేష్మ, దోషఁపుఁబద్ధతియే మైయుంటయు మనసునందుంచుకొనఁదగినది. ఇది రెండువిధానములందుఁ బ్రధానప్రమేయములే.

అగస్త్యవైద్యమున ఊహాముని విరచితవైద్యగ్రంథములందు నాదిని పరమేశ్వరుఁడు పార్వతీదేవికిని, పార్వతి నందికేశ్వరునకును, ఆతఁడశ్వనీదేవతలకును, వారు ధన్వంతరికిని వైద్యవిద్య నుపదేశించిరనియు, నాయగస్త్యమహర్షి పులస్త్యులకును, ఆతఁడు తేరయ్యర్నకును, ఈతనిచే నూహామునికిని పిదప నీవిద్య యుపదేశింపఁబడి వ్యాప్తినందినదని చెప్పఁబడినది. ఊహాముని కొన్ని వైద్యగ్రంథములు రచించినవాఁడు.

ఈవిధాన వైద్యవిద్యాప్రవర్తకులు పదునెనమండ్రు కలరు. వారందరు సిద్ధులైనవారే గాన నీవైద్యవిధానమునకు సిద్ధవైద్యమనియు వారినుండియే పేరుకల్గెనట. నేఁటికిని, ఆపేరు వాడఁబడుచునేయున్నది. వారు ౧. నందీశ్వరర్, ౨. అగస్త్యర్, ౩. మత్స్యముని, ౪. పిడినాక్కీశర్, ౫. పులస్త్యర్, ౬. పుణ్ణుండర్, ౭. కరుపూరార్, ౮. తిరుమూలర్, ౯. చట్టముని, ౧౦. రోమర్షి, ౧౧. భోగర్, ౧౨. బ్రహ్మముని, ౧౩. సుందరర్, ౧౪. వామదేవర్, ౧౫. తేరయ్యర్, ౧౬. కపిలర్, ౧౭. కమలముని, ౧౮. కొంగణర్ అనఁబడు సిద్ధులు. ఇంకను కొన్ని గ్రంథములందు ప్రవర్తకులు ఇరువదిమంది యనియు, మరి కొన్ని గ్రంథములందు నలువదెనమండుగురనియు చెప్పఁబడియుంటయెగాని వారి పేర్లు గానవచ్చుటలేదు.

ఇదియిటుండ నీపరంపరర్షులు ప్రవర్తకసిద్ధులందు (అనగా వారురచించిన గ్రంథములఁ జెప్పఁబడినవైద్యవిధానాములందు) వడసాంప్రదాయ (ఉత్తరసాంప్రదాయ) మనియు, తేన్ (దక్షిణ) సాంప్రదాయమనియు, ద్వివిధ సాంప్రదాయము లేర్పడియున్నవి. ఈ రెండు సాంప్రదాయముల విధానములు పరిభాషాపదములు, ఆయుర్వేదీయవిధాన పరిభాషాదులనుండి భేదములంగల్గియె యున్నవి. ఈ సాంప్రదాయమున రచింపఁబడిన గుణపాఠమనుగ్రంథము ఉత్తరదేశపు ఆయుర్వేదీయ సాంప్రదాయమందలి గుణపాఠమునంబోలక కేవల దక్షిణదేశపు వనౌషధులను విస్తార

ముగ వివరించుచు వానిగుణములం దెల్పెడిని. అగస్త్యసాంప్రదాయమున కేవల చికిత్సా గ్రంథములు ఎక్కువగ రచింపఁబడినటుల తెలిసెడిని.

ఈసాంప్రదాయ గ్రంథములందు ఖనిజ వస్తుసామాన్యముంగూర్చి ఎక్కువగ పరిశీలింపఁబడినది. క్షారములు, లవణములు, క్షారజ ద్రవ (ద్రావక) ములు, పాషాణములు, విష సంయోగములు, రసకర్పూరములు, రసముల యొక్క వికారములగు సౌవీరజాతిభేదములు, రసవాదప్రక్రియాభాగములు, పాషాణసంయోగములు, వానియందలి విభాగములు, భేదములు, చక్కఁగఁ బరిశీలింపఁబడి వివరింపంబడినవి. ఇట్టి గ్రంథములు కొన్ని, ఈ వైద్యవిధానగ్రంథములందు కానవచ్చెడిని.

ఈయగస్త్యవైద్యవిధానమున చెప్పఁబడిన కొన్ని యౌషధములును వింతగొల్పెడిని. క్షారలవణములను, శాస్త్రమున జెప్పఁబడిన యోగములమేరకు భాగములంగల్పి, పాతాళయంత్రమునందుంచి, నియమితకాలము భూమిలోనుంచి పిదపఁ దీసిన, నవి ద్రవములై పోవును. ఈ ద్రవములకు "జయనీరు" అని పేరు. జయనీరులు చేయువిధానములు రెండు గలవట.

లవణములు మొదలగువానిం జేర్చి, యోగములయందుఁ జెప్పఁబడిన రీతిని ఓషధీ రసములతో భావనలొనర్చి, అగ్నిచే పచనము చేయుదురు. ఇట్లు చేయఁబడిన యౌషధమునకు "ముప్పు" అని పేరు. వీటిని రోగములందు వాడుదురు. ఇంకను గంధకము మొదలగువానిని భస్మమొనర్చుట యందుఁగూడ వాడెదరట. ఇంకను జయనీరుచేత, పాషాణవర్గములోచేరిన పాషాణములను, రసవర్గములోచేరిన రసములను, ఇంకను సౌవీరము, ఇంగిలీకము మొదలగు వాటిని "చురుకు" అనంబడు సంస్కారమొనర్చి, నిప్పునందుంచినను ధూమమైపోక నిలచియుండునట్లు శుద్ధి నొనర్చెదరు. ఇవి రోగములపైఁ జక్కఁగ బనిఁజేయుననియు స్వల్పభాగమె ఎక్కువగను, త్వరితముగను గుణమిచ్చుననియు నందురు.

ఇంక నీవిధానమున భస్మసింధూరము లొనర్చుటయు వింతగొలుపకఁబోదు. అన్య విధానముచే నూరుపుటములు వేసినంగాని, నిశ్చంద్రికగా (తళుకులు లేకపోవుట) నవని వజ్రాభ్రకభస్మము, ఈవిధానమున నాయిపోహిలై (కుక్కపొగాకు) అనంబడు మూలికా రసముచేనూరి పది లేక పండ్రెండు పుటముల తోనే నిశ్చంద్రికగా నొనర్తురు. ఇది నాగార్జున తంత్రోక్తప్రక్రియలచేఁ జేయఁబడిన యభ్రకసింధూరముకన్న నెక్కువ గుణము నిచ్చునని ఘనవైద్యులు చెప్పుచున్నారు.

మైలతుత్థమునుగాని, సౌవీరమునుగాని, కొన్ని వనమూలికల సంయోగంబున, డమరుకయంత్రమందునిచి, నియమితకాలము పాక మొనర్చి భస్మమొనర్తురు. వీనికిఁ గురుభస్మములని పేరు. వీని చిన్నమోతాదులచే సర్వాంగవాతము, సర్వాంగశీతము, పక్షవాతము, మహోదరవ్యాధు లతిస్వల్ప కాలముననే నివారణయగునట. ఇటులనే ఇనుము, ఉప్పులు, కాంతలోహము, తగరము, తాళకము, బంగారము, వెండి, శంఖపాషాణము, సీసము, క్షారములు, వీనిని పైవిధానముననే భస్మములుగను, సింధూరములుగను, బద్ధములు (కట్లు) గను, ద్రావకములుగను,

గూడ నొసర్చువిధానము అగస్త్యసాంప్రదాయమున చెప్పఁబడియున్నవి.

ఈ యగస్త్యవిధానము చెన్నపట్టణమునకు దక్షిణమునంగల అరవదేశమందునను, మళయాళసీమలు, సింహళ (యాళ్ప్పాణము) దేశమునందు, జాఫ్నాద్వీపమునను ప్రచారమునందియుండుటయెకాక, దక్షిణదేశస్థులతోఁగూడ నేగి వారు వ్యాపించిన బర్మా, సింగపూర్, మొదలగు సీమలందు వ్యాపించియున్నది. ఇంక నీసాంప్రదాయపు వైద్యగ్రంథములం గూర్చి వివరించి ముగింతుము. ఈ వైద్య గ్రంథములు రచించిన అగస్త్యర్, ధన్వంతరి, నిత్యానందసనాదర్ మొదలగు కొందరు ఆగ్నేయ వైద్యవిధానమును దక్షిణద్రవిడ సాంప్రదాయమును (అనగా వడసాంప్రదాయమును, తేన్‌సాంప్రదాయము నని భావము) కూడ నెరింగినవారు. తక్కిన చట్టముని, తేరయ్యర్, కరుపూరార్ మొదలగు మరి కొందరు కేవల తేన్‌సాంప్రదాయ విద్యా ప్రపూర్ణులేనని చెప్పఁబడినవారు. అగస్త్యుఁడు, తేరయ్యర్, చట్టముని, భోగర్, పులిపాణి, కరుపూరార్, తిరుమూలరర్, వీరు సంస్కృతమునను, ద్రావిడభాషను కూడ గ్రంథములు రచించియున్నారు.

అగస్త్యర్ ఆయుర్వేద మనంబడు గ్రంథమునను, ఆయరత్తేరనూరను గ్రంథమునను, వస్తుగుణములు కేవల ప్రభావరూపమునను వివరింపఁబడినవి. అగస్త్యర్ ఆరునూరు, అగస్త్యర్ పరిపూర్ణం నానూరు, అగస్త్యర్ వైద్యకావ్యం, అగస్త్యర్ చెందూరమ్ పులిప్పాణి ఏనూరు, భోగర్ ఏళునూర్, ఊహామునిఆరయమ్, ఉరోమర్షి అయినూర్, తిరుమూలర్ నాడిశాస్త్రమ్ మొదలగు గ్రంథము లీవైద్యవిధానమున గలవు. పరిశీలకులు అగస్త్యమహర్షి దక్షిణదేశమున అగస్త్యవిధానవైద్య మభివృద్ధినందించినపిదప, చాలా కాలమునకు ఉత్తరదేశమున నాగార్జునాదులు రసతంత్రము నభివృద్ధిపరచి వ్రాసిరని తలంచుచున్నారు.

అగస్త్యాశ్రమములు — ౧. అగస్త్యపురి- బొంబాయిరాజధానిలోని నాశికపట్టణమునకు ఆగ్నేయదిక్కుగ ౨౫ మైళ్ల దూరమునగల యగస్త్యాశ్రమము. ౨. అకోలా- బొంబాయిరాజధానిలోని నాశికపట్టణమునకుఁ దూర్పుదిక్కుగ నిప్పటి బీరాప్పు పరగణాలో తపతీనదిలో సంగమించు పూర్ణానది దక్షిణతీరమున (నదినుండి కొంచమున గల) అకోలాపురముకడనున్న యగస్త్యాశ్రమము. 3. కొల్లాపురము-బొంబాయిరాజధానిలోని కొల్లాపురము సంస్థానపు పురమగు కొల్లాపురముకడగల యగస్త్యాశ్రమము. ౪. సరై అఘాట్- సంయుక్తరాష్ట్రములలోని ఎటా జిల్లాయందలి ఫతేఘర్‌పురముకు పడమరగా ౨3 మైళ్ల దూరముననున్న సంకిసా (తొల్లింటి సంకాస్య) పురికి వాయవ్యదిశ నొకమైలు దూరమునంగల సరైఅఘాట్ అను తావున గల యగస్త్యాశ్రమము. ౫. అగస్త్యముని హిమాలయములపై ఇప్పటి గఢ్వాల సంస్థానముకాజ్యమున రుద్రప్రయాగ నుండి పండ్రెండుమైళ్ల దూరమునగల అగస్త్యముని యనంబడు తావునగల యగస్త్యాశ్రమము. మందాకినీ నదీతీరము. ౬. వింధ్యపర్వతశాఖయగు సాత్పురపర్వతములపై గల యరణ్యమునసుండిన యగస్త్యాశ్రమము వైడూర్య పర్వతముపై నున్నది. ౭. దక్షిణదేశమున తంజావూరుజిల్లాలోని వేదారణ్య మనంబడు

తావున ద్రోల్లింటి నొక యగస్త్యాశ్రమ ముండెననియు, ఇదియే యామహర్షి (స్కాంద పురాణ కాశీఖండమునఁ జెప్పఁబడినటుల కాశీపట్టణమును వదలి దక్షిణ దేశముల కేతెంచి యట) స్థిరనివాస మేర్పరచుకొని ఆర్యవిజ్ఞానబోధ యొనర్చుచుండినతావనియు, మహాభారతము వనపర్వము నవమాధ్యాయ మునఁగలదు. మరియు నిచటనే యాతఁడరవభాషకు వ్యాకరణసూత్రరచన గావించె నట. 'అగస్త్యసంహిత, అగస్త్యగీత, సకలాధికారము' అను గ్రంథము లీప్రదేశముననే రచించెను. ౮. అగస్త్యకూటము- తిరునల్వేలి జిల్లా (దక్షిణదేశము) లోని కల్లడకురిచి యనంబడు పురమునకుఁ గతిపయదూరమున మలయగిరి పర్వతశాఖపై తామ్రపర్ణీనదీ జన్మస్థానముకడనున్న అగస్త్యకూటమనంబడు తావునగల యగస్త్యాశ్రమము. ఇట యగస్త్య మహర్షి యింకను జీవించియున్నాడని యచటి వారందురు.

అగస్తి ఉపగణము — ఇది అగస్త్యసంతతి యందలి అగస్త్యప్రాగ్గణములోని ఉపగణము. ఇందు ౧౩ గోత్రములు కలవు. అవి మాత్స్యోక్తములు, కాత్యాయనసూత్రోక్తములును. ౧. అగస్తి, ౨. క్రతు, ౩. కరంభి, ౪. కురుణాఢ్య, ౫. కౌసల్య, ౬. ఖగేవస, ౭. గాంధారాయణ, ౮. దైర్ఘచ్యుత, ౯. పులస్తి, ౧౦. పులహా, ౧౧. మయోభువ, ౧౨. మహేంద్ర, ౧౩. వంస్తవ. ఈ అగస్త్యుపగణమునందలి ౧౩ గోత్రములకుఁ బ్రవర రూపము ౧. ప్రవర - అగస్త్య, మహేంద్ర, మయోభువ.

అగస్తి గోత్రము — అగస్తి ఉపగణము చూడుఁడు.

అగస్త్యేత్తరగణము — ఇది అగస్త్య సంతతిలోని యొకగణము. ఇందు సంకృతి, శాంగశైశిరి, లాగాక్షి యను మూడు ఉపగణములు చెప్పఁబడినవి. మరియు నీమూడు ఉపగణములందలి గోత్రములును ద్విగోత్రము లని చెప్పఁబడినవి.

అగ్గిపుల్ల వెలుఁగుట — అగ్గిపుల్ల తల యందు పొటాశియమ్‌క్లోరేట్ (Potassium Chlorate) పొటాశియమ్ నైట్రేట్ (Potassium Nitrate) అనునవి యుండును. వానికి గాలి తగులకుండునట్లును, కదలకుండునట్లును, ఒకవిధమగు వార్నిషు బంక పొరచేయాయఁబడి బంధింపఁబడును. ఈ కెమికల్సు ఒకటిపైనొకటి ఢీకొనుతరి కొంత ప్రాణవాయువు (Oxygen) ను, భాస్వరము (Phosphorus) ను కల్గించి ప్రేలి మండునవిగాన మనమగ్గిపుల్ల గీయుతరి ఆవార్నిషుపొరచెడి అతిచిన్నధ్వనితో ప్రేలి వేడికల్గి రసాయనవికారము (Chemical Reaction) సంభవించి, చిన్నమంట జనించి అట పులమబడిన గంధకము నంటించి పుల్లను (కర్రను) మండజేయును. ఇది జరగునట్టిపని. అగ్గిపుల్ల వెలిఁగినదనుకొనుచుందుము. ఏ కారణమువల్లనైనను ఈఅగ్గిపుల్ల నానినచో ఈవేడికలుగక నిలచిపోవును.

ఇంక రెండవవిధానమగు సేఫ్టీ మాచ్ (Safety Match) అగ్గిపుల్లల పెట్టెకు రెండు కెమికల్సును ఒకేపుల్లయందుంచబడక ఒకటి పుల్లతలయందునను, వేరొకటి అగ్గిపెట్టెకు ప్రక్కలందునను ఉంచబడియుండును గాన సేఫ్టీమాచిపుల్లను ఆఅగ్గిపెట్టె ప్రక్కను గీచినప్పుడే అగ్నిప్రజ్వరిల్లెడిని. కాన, అగ్గిపుల్ల వెలుఁగుటయన రెండు కెమికల్సు

ఒకటితోనొకటి ఢీకొనుటవలన సంభవించెడి రీపక్షను (Reaction) వలన సంభవించు అగ్నిప్రమాదము (Explosion) గ నెఱుంగవలయును.

అగ్గిపుల్లల పరిశ్రమ (Fire Match Industry) — అగ్గిపుల్లల నెఱుంగని యాదికాలమున భరతదేశపు ఋషులు పవిత్రాగ్నులను రెండుకర్రలను రాపాడించి కలిగించుకొనుచుండువారు. పిదప చెకుముకి రాతింగొట్టి నిప్పుకణములొక నూలుదారముల గుత్తలముపైఁ బడఁజేసి యంటించి, దానినుండి పెంపుఁజేసి యుపయోగించుకొనుచుండువారు. పిదప దీపము వెలిగించుటకుఁ గరగించిన గంధకమునఁ బుల్లలనుముంచి, యెండించి, వానినగ్నిపైమట్టించి మండఁజేయుచుండువారు. మైనపుఁబుల్లలును కొంతకాలము వాడుకయందుండెనని ప్రతీతికలదు. ఇప్పటి అగ్గిపెట్టెలు, పుల్లలు, ఐరోపా మొదలగు విదేశములనుండి దిగుమతియైనవియె. తొలుత స్వీడను నార్వే, ఆస్ట్రియా, ఇంగ్లాండు, పిదప జపానునుండి యివి దిగుమతియగుచుండెను. అందు జపానువారివి చౌకయె విసారము వాడఁబడుచుంటకాననగును. ఈ యగ్గిపెట్టెల దిగుమతి క్రీ. వె. ౧౯౦౦ మొదలు ౧౯౧౦ దనుక నేఁటేట నలుబదిలక్షుల రూప్యములు మొదలెనుబదియొకలక్షుల రూప్యముల వరకుం బెరిగెను. ౧౯౧౩-౧౪లలో తొంబది లక్షలరూప్యముల విలువగల యగ్గిపుల్లలు దిగుమతియయ్యెను. పిదప నిండియాయందీపరిశ్రమ నెలకొల్పఁ బ్రయత్నము లారంభమయ్యెను.

క్రీ. వె. ౧౯౨౧-౨౨ నాఁటికి నూటికి రు ౫-౦-౦ వీనిపై దిగుమతి సుంకము విధింపఁబడియుండెను. క్రీ. వె. ౧౯౨౧ మార్చి నెలలో సుంకము నూటికి రు ౭-౮-౦ చేయఁబడి ౧౯౨౨ మార్చి నెలలో గ్రోసు ౧ కి దిగుమతిపన్ను రూపాయన్నర విధింపఁబడెను. ఈకాలమున విస్తారముగ నగ్గిపుల్లల కర్మాగారములు పెరిగినవి; కాని, అందనేకములు వేర్వేరు కారణములచే భగ్నమైపోయెను.

అగ్గిపుల్లలు Safety Matches అనియుఁ Sulphur Matches అనియుద్వివిధములుగనున్నవి. Safety Matches తమకొరకాయత్తపరుపఁబడిన అగ్గిపెట్టె ప్రక్కలపై గీచిననే వెలుఁగును. Sulphur Matches ఎక్కడగీచినను వెలుఁగును. స్వీడనుదేశముననీయగ్గిపెట్టెలు పుల్లలు నన్నిటిని యంత్రములచేతనే చేయించుచున్నారు. జర్మనీ, నార్వే మొదలగు నితరదేశములందు మనుష్యులచేఁ గూడ కర్మాగారములందుఁ బనిఁజేయింతురు. రానురాను భరతదేశమునందుఁ గూడ నగ్గిపుల్లలంజేయు పెద్ద యంత్రశాలలు బయలుదేరి పనిఁజేయుచున్నవి. విదేశపు దిగుమతి కొంతవరకుఁ దగ్గినది.

అగ్గిపైనీటింజల్లుతరి ధ్వని — ప్రజ్వలించుచున్న యగ్నిపై నీరుజల్లినచో నానీటియొక్క పైభాగము తొలుత నగ్నిందాకును. ఆయగ్ని తక్షణమే యాతగిలిననీటి నావిరిగ మార్చును. ఈలోపున మండుచున్న యగ్నియందుఁ బ్రధానపదార్థమగు గ్యాసు (Gas) అందుఁగలిసికొని పైకివెడలఁబ్రయత్నించును.

వరుసవరుసగ వెంటవెంటనే నీరగ్నిం దాకుచుండుటయు, అగ్నియందలి గ్యాసు, తయారైన యావిరియు నానీటివేగుండఁ దప్పించుకొనవలసియుండును. తప్పించుకొను

తరి నతిసూక్ష్మములగు బుడగలు నీటినుండి పైకివచ్చి, లోనున్నగాలి వేడిమెక్కి పైకిం బోవుచో, నీటియొక్క సన్నపుబొర యగు బుడగనుపగిల్చి, యందుండి తప్పించుకొని బయటంబడును. ఈనీటిపొరయగు బుడగను పగుల్చుతరిఁ చిన్నధ్వనికలుగును. వేలు లక్షలుగ బయలువెడలు నిట్టిబుడగలు పగులుధ్వనులు కలసి, ఒకేవిధమున నెడతెరపి లేని "హిస్" అని ధ్వనివినఁబడును. ఇదియె మనకగ్నిపై నీటింజల్లిన వినబడుధ్వని.

ఇంక నదివరకే వేడిగాలి యచటనుండి వెడలుచుండుగానఁ బైకేగు నీగ్యాసునకు కార్బానిక్ ఆసిడ్ గ్యాసుతో సంబంధము కలుగునేగాని స్వేచ్ఛాప్రసారము గలిగి మహావాయుమండలమునుండి లభింపఁగల ప్రాణవాయువు (ఆక్సిజను) తో సంబంధము గలుగనేరదు. కాన తిరుగ మండనేరదు.

ఇంక నగ్నిపయింబడిన నీరధికమై, అగ్ని యందలి వేడింజల్లార్చి, యగ్నినిజయించనైన జయించును; లేక నీరల్పమైన, యగ్ని బలకరమై నిలువగల్గి సకాలమున నీటిం జయించి తాఁబ్రజ్వరిల్లమొదలిడును. ఎట్లు జరిగినను, కల్గినపనియాగి, ధ్వనిమానును.

అగ్గిలోమిడత పడినట్లు — ఆంధ్ర లోకోక్తి.

అగ్గివేండ్రపుఁజెట్టు — (వనౌషధి). లా. Ammania Vesicatoria. సం. దావాగ్ని, బ్రహ్మసోమా, అల్పదహనా. దీనియాకును, అజ్ఞానపుటాకు, అగ్నిజ్వాల, యనియు నందురు. ఆకు పొక్కును గలిగించును. వాతమును, శ్లేష్మమును హరించును. ఆకునూరి వెన్నునఁబట్టువేసినచోఁ బురాణజ్వరములు గూడ హరించును. నొప్పులుగలచోటఁ బట్టువేసినచో నానొప్పులు మానును. ఆకును మిరియములతోఁ గలిపి నూరి సేవించినచోఁ జలిజ్వరములు మానును. వేరుయొక్క చూర్ణము మేహాశాంతికరము.

అగ్గువయితే అందరు కొనుట ఆంధ్రలోకోక్తి.

అగ్ని — నిప్పు ఆరిపోవుటకుఁ గారణము ప్రధానమైన ప్రాణవాయువు (ఆక్సిజెను) లేకపోవుటయె. ఆక్సిజెనుగాలి అగ్నికడనుంట తగ్గినపుడే అగ్నియు క్షీణించుచుఁ దన తేజమును గోల్పోవు చుండును. అత్తరి, అగ్నియందలి వేడియుఁ దగ్గడిని. ఇట్టి సందర్భములందు నొకవైపునుండి నిప్పారి పోవుచుండును. పైనుండి గాలి చొరరాని మూత . నగ్నిపైమూసిన నిట్టిపరిస్థితి సంభవించును. ఆక్సిజెను లేక నిప్పారినప్పు డింకను కాలఁదగిన పదార్థములు కర్రలందుఁ గాని, రాక్షసబొగ్గునందుఁగాని, దీపపువత్తి యందుగాని, యుండిన నుండుంగాని, ఒక ఆక్సిజెను లేక ఆరిపోవుటంజూడ అగ్నికిఁ గర్రలు మొదలగునవి ఎంత ప్రధానమగు నాస్థరణయో ఆక్సిజెనుగాలియు నంతప్రధాన మగు నాధారమనియె తేలుచున్నది.

కాలఁదగిన పదార్థములన్నియుం గాలి పోయినతరి, కొయ్యబూడిదతప్ప బొగ్గుండదని మనమెరుంగుదుము. గాలియే లేనిచోట ప్రాణులెట్లుచచ్చునో అట్లె ఆక్సిజను లేనిచోట, అగ్ని యంతమొందును. అగ్ని మండుచుండు తరి వేడియు, వెలుతురునుగూడ గల్గించును. వేడిప్రధానమును వెలుతురు వేడినుండిగల్గు ననియు కనిపెట్టబడినది. సూర్యునియందలి మంటలవేడికి, వెలుతురు జనించుచవిగ

పరిశీలకులు కనిపెట్టిరి. విద్యుద్దీపము నందలి తీగకు వేడిగల్గి, వెలుతురు నిచ్చునని చెప్పఁబడినది. కాని సూర్యునినుండి మనకు వచ్చు పదికోట్ల మైళ్ళదూరమునుండి వచ్చుచున్నదనియు, నిందులకు కారణము ఆక్సిజెనుకాదనియు, వేరుభూతముల పను లిందులకుఁ గారణమనియు కొందరు పరిశీలకు లనుచున్నారు.

అగ్ని సేవకుఁడై యుండుతరి చాల నుపయోగకారి గాని యజమానుఁడైనచో బాధించువాఁడని, పాశ్చాత్త్యులనెదరు. అనగా, అగ్నిభూతమును మనస్వాధీనమున నిర్బంధించి యనేకయంత్రములనునడపి, పెక్కుపయోగ కార్యములు నెరపవచ్చుననియు, ఆయగ్నియె మితిమీరి మన స్వాధీనమునందుండనితరి, విజృంభించి అనేకవిధముల నాశనమొనర్చు ననియు వారియభిప్రాయము.

తొల్లింటికాలమున గ్రీకుఫైర్ (గ్రీకుల యగ్ని) యనంబడిన ఒకబాణసంచారి యుండెను. ఒకప్పుడి స్తంబూల్నగరము గ్రీకులస్వాధీనమందుండుతరి, క్రీ. వె. ౬౭౩ మొదలు ౬౭౭ వరకు సరాసెన్సు అనువారు దానిముట్టడించుచు దండయాత్రలు సలుపుచుండిరి. అత్తరి గ్రీకులు ఆగ్రీకుఫైరు బాణసంచారితో వారినెదిరించి దరిఁజేరనీయరైరి. అది ఎట్లుచేయుటయో, దాని పాల్లింతవర కన్యులకు తెలియదు; కాని, కొందరు అందు పెట్లుప్పు, గంధకము, మొదలగునవి చేరియుండునని తలఁచుచున్నారు. ఇక్కాలమున ప్రమాదకరమగు నగ్ని నార్పుటకు యంత్రములుకలవు. కార్బను, హైడ్రోజెను, గాలులు కలసిన కూటమికి ఫైరుడాంపు (Fire Damp) అందురు. అది ప్రమాదకరమగు గ్నిమంటలం గల్గించును.

పారసీకులు, అగ్నిం బూజించుమతము వారు. వారిదేవాలయములం దగ్ని యారి పోకుండనుంచి పోషించుచు నర్చించెదరు. హిందువులు అగ్నియందు హోమములు వ్రేల్చియు, ఆజ్యాహుతులిచ్చుచు దేవతలం దృప్తిపరచెదరు. బైరాగులు (సాధువులు) అగ్నినర్చింతురు. వారి యగ్నికి దుణియని పేరు. అట్టిదేవస్థానము తిరుపతికొండపై నొకటికలదు.

అగ్ని బ్రహ్మమానసపుత్రులలో జ్యేష్ఠుఁడనియు, అభిమానాగ్ని యనియుం జెప్పఁబడినది. భార్యపేరు స్వాహాదేవి (నీలధ్వజుని కుమార్తె). అగ్నికి దుర్యోధనమను వంశనృపతిపుత్రిక సుదర్శన వేరొకభార్య. ఈమెవలని పుత్రుఁడు సుదర్శనుఁడు.

అభిమానాగ్నికిఁ బావకుఁడు, పవమానుఁడు, శుచి యనువారలు మువ్వురు కుమాళ్లు. వీరును అగ్నులే. వీరిలో నొక్కొక్కనికిఁ బదునేనుగురు పుత్రులచొప్పున నలువది యేవురు పుత్రులు గల్గిరి. వారందరు నగ్నులే. కాన, అందరును గలసి అగ్నులు నలువది తొమ్మండుగురని చెప్పఁబడినది.

అభిమానాగ్ని యొకతరి, దేవతలపైనలిగి తనపదవిని వదలిపోయెనట. అట్టితరి దేవత లంగీరసమహర్షిని అగ్నిత్వమునకు నియోగించిరట. ఆతఁడును వల్లెయని యగ్నిత్వము నిర్వహించుచుండెనట. ఆ యాంగీరసాగ్ని భార్యపేరు శివయట. ఆమెయందాతనికి ౧. బృహజ్జ్యోతి, ౨. బృహత్కీర్తి, ౩. బృహన్ముఖుఁడు, ౪. బృహన్మతి, ౫. బృహద్భానుఁడు, ౬. బృహస్పతి, ౭. బృహద్బ్రహ్మ, అను నేడుగురు పుత్రులును, ౧. అనుమతి, ౨. రాక,

౩. సినీవాలీ, ౪. కుహువు, ౫. అర్చిష్మతి, ౬. హవిష్మతి, ౭. మహామతి యనువారేడు గురు పుత్రికలును గల్గిరట. వీరందరు నగ్ని స్వరూపులేయట.

౧. గృహపతి-ఇంద్రాదులకు హవిర్భాగ ములంగొనిపోయి యందిచ్చునగ్ని. ౨. గోపతి-ఆంగిరససంతతివాఁడగు నగ్ని. ౩. జాత వేదాగ్ని-ఆహవనీయాదిరూపుఁడు. పురూర వునివలనఁ గల్గినవాఁడు. ౪. తపుఁడు-పాంచ జన్యాగ్ని. ఈతఁ డాంగిరస సంతతిలోని కాశ్యపుఁడు. వసిష్ఠసంతతిలోని ప్రాణుఁడు. ఆంగిరస చ్యవనులవలన నుద్భవించినవాఁడు. ఈతనికిఁ బదునేనుగురుపుత్రులని చెప్పఁబడినది. ఈ తపుఁడను వహ్నియొక్క పుత్రులు పదునేనుగురు. యాగమొనర్చువారి ఫలముల నపహరించు నిపుణులనియు, వారినివారించు టకు 'అగ్నిచయనము'ను నొక క్రతువును బ్రత్యేకముగఁ జేయవలయుననియుం జెప్పఁ బడినది. ౫. ధనంజయాగ్ని. ౬. పురందరుఁడు-ఆంగిరససంతతివాఁడగు నగ్ని. ౭. ప్రాజా పత్యాగ్ని- ఆంగిరససంతతివాఁడగు నగ్ని. తండ్రి పేరు పురందరుఁడు. ౮. శయుఁడు-ఈతఁడు పుష్టిమతియనంబడిన భరతునితండ్రి. ౯. విశ్వపతి- ఆంగిరససంతతి యగ్ని. ౧౦. విశ్వభుక్కు- ఆంగిరససంతతి యగ్ని. ౧౧. వైశ్వానరుఁడు- తండ్రి పేరు విశ్వా నరుఁడు. ఈతం డాంగిరససంతతివాఁడనియు, శాండిల్యసంతతివాఁడనియుంగూడ గాన్పించు చున్న యగ్ని. ౧౨. శంయుఁడు-బృహస్పతి భార్య సత్యల సుతుఁడగు వగ్ని, మొదటి హవిస్సులం గొనువాఁడు. ౧౩. హుతాశ నుఁడు. ౧౪. పావకుఁడు-త్రేతాగ్నులలో నొకఁడు. ౧౫. పవమానుఁడు-త్రేతాగ్నులలో నొకఁడు. ౧౬. శుచి-త్రేతాగ్నులలోనొకఁడు తక్కిన యగ్నుల పేర్లు పురాణములందుఁ గానరాకున్నవి.

అగ్ని పంచభూతములలోనొకటి. తేజము నకధిదైవతమనంబడును. వేరొకతావున అగ్నిని బ్రహ్మమానస పుత్రుఁడని చెప్పియున్నారు. ఇంకను వేరొకతావున వారణాశిపురంబున విశ్వానరునకు బుత్త్రుఁడై యగ్ని జనించుటంజేసి వైశ్వానరుఁడని పేరయ్యెనని చెప్పఁబడినది.

అగ్నికివాహనము మేషము (అష్టదిక్పా లురుచూడుఁడు). నీలధ్వజుని కుమార్తెయగు స్వాహాదేవియు మనువంశపు భూపతియగు దుర్యోధనుని సుతయగు సుదర్శనాదేవియు నగ్నికిభార్యలని చెప్పఁబడిరి. స్వాహాదేవి యందు పావకుఁడు, పవమానుఁడు, శుచి యనంబడిన ముగ్గురును సుదర్శనాదేవియందు సుదర్శనుఁడును అనుపుత్రులుకల్గిరి.

పావకుఁడు, పవమానుఁడు, శుచియు నగ్నిత్వమందినవారు. వారొక్కొక్కరికిఁ బదునే నుగురు-చొప్పున నలువదియైదుగురు పుత్రులు గల్గిరి. వారును, అగ్నిత్వమందినవారేగాని, పావక, పవమాన, శుచులును, అగ్నియుంగలసి నలువదితొమ్మండుగురు అగ్నులుగఁ జెప్పఁ బడిరి. (అగ్నుల భేదములు చూడుఁడు).

అగ్ని ఆగ్నేయదిక్పాలకుఁడై తేజోవతీ పురము రాజధానిగ నేలుచుండునని చెప్పఁ బడినది. వసువై, వసువులకధినాథుఁడై, యుండుననియుం గొన్నితావులందుఁగలదు.

అగ్నిజిహ్వలు లేక నాల్కలు ఏడు, ౧. కాళీ, ౨. కరాళీ, ౩. ధూమ్రా, ౪. రోహితా, ౫. మనోజవా, ౬. స్ఫులింగినీ, ౭. విశ్వరుచి.

అగ్ని అష్టమూర్తులు. ౧. జాతవేదుఁడు, ౨. సప్తజిహ్వుఁడు, ౩. హవ్యవాహనుఁడు, ౪. అశ్వోదరజుఁడు, ౫. వైశ్వానరుఁడు, ౬. కౌమారతేజుఁడు, ౭. విశ్వముఖుఁడు, ౮. దేవముఖుఁడు.

అగ్నిపీఠశక్తులు తొమ్మిది. ౧. పీతాశక్తి, ౨. శ్వేతాశక్తి, ౩. అరుణాశక్తి, ౪. కృష్ణాశక్తి, ౫. ధూమ్రాశక్తి, ౬. తీవ్రాశక్తి, ౭. స్ఫులింగినీశక్తి, ౮. రుచిరాశక్తి, ౯. జ్వాలినీశక్తి.

అగ్నికిహోమమున షట్సంస్కారములు. ౧. తాపనము, ౨. పవిత్రీకరణము, ౩. అభిద్యాపనము, ౪. ఉత్పవనము, ౫. సంప్లవము, ౬. ఇధ్మ లేక సమిధలు.

అగ్నికళలు — కళలు చూడుఁడు.

అగ్నికి వాయువు సాహాయ్యమైనట్లు ఇండ్లుకాలుతరి గాలికూడవీచి మరింతరగుల్కొని మండఁజేయునని భావము. ఆంధ్రలోకోక్తి.

అగ్నికుండములు — హోమకుండములు చూడుఁడు.

అగ్నికులక్షత్రియులు (పల్లీలు) — వీరికిఁ బల్లీలనియు, వహ్నియాదులనియు, మరకాలనియుఁ బేరులు వాడుకయందున్నవి. అగ్నికులక్షత్రియు లనుపేరు కొంతకాలము నుండియు వీరు వహించి, ప్రకటించుకొని, ప్రభుత్వమువారి 'జనాభా' లెక్కలందుఁ జేర్పించియున్నారు. వీరింగూర్చిన పూర్వపు గ్రంథములు కానరాకున్నవి. ఆధునిక గ్రంథములైనను, పినపోతు పెదవీరాస్వామిగారు రచించిన 'అగ్నికులప్రదీపిక' యను పుస్తకమును, కాటాడ శ్రీరామకృత 'పల్లవశబ్దోత్పత్తి' యను గ్రంథమును, మచిలీపట్టణనివాసియగు శ్రీరామ్ వీరబ్రహ్మముగారు రచించిన 'పల్లవరాజచరిత్ర' యను పుస్తకము తప్ప వేరు గ్రంథములు మాకు లభింపలేదు.

అగ్నికులప్రదీపికయందు, వీరి యుత్పత్తింగూర్చి యిటులఁ జెప్పఁబడినది. ప్రజలందుఁ గలహాము లుద్భవింప వానినడంచి, వారిం బాలింప జంబూమహర్షి పరిముఖమున నొక క్రతువొనర్ప నందు మనువీరుం డుద్భవించెననియు, ఆతనికే పల్లవుఁడు, మకారుఁడు అను నామములుండెననియు, మకారుఁడన (మకారమగ్నిబీజముగాన) అగ్ని లోఁగలవాఁడని యర్థమనియు, మరియు నీమకారుని సంతతివారగు మకారులు సప్తగోదావరీతీర నివాసులైయున్నతరి 'మరకాఁడు' అని పూర్వర్షులు నిర్ణయించినారనియు, మరకాఁడనిన నంతరాగ్నిసంబంధమున కేవల మీశ్వరార్థ మిచ్చుననియు, చెప్పఁబడినది.

ఈకథన మిట్లసంపూర్తిగ నీగ్రంథమున వ్రాసినను క్షత్రియకులము క్షత్రియకులోత్పత్తియను తావుల కొంతదనుక వివరింపఁబడెను; కాన, దానింజూచుట సమంజసము. 'పల్లవరాజు' లను పదముంగూర్చి ఆంధ్రుల చరిత్రయందు, చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు చర్చించుచుఁ దొలుత పహ్లావులని వారికిఁ బేరుండెననియు, వారాదిని బాహ్లీకదేశమునుండి వచ్చిన (పార్థియను లనంబడువారు) వారనియు, పిదప భరతదేశాచారము లవలంబించినారనియు, వ్రాసియుండిరి. దీనింగూర్చి విమర్శించుట యాంధ్రవిజ్ఞానమునకుఁ బనికాదు.

ఇందేదినిజమైననుఁ గావచ్చును. పల్లవుల సంతతివారమని చెప్పుకొనుచున్న వీరికిఁ

బల్లీలను పేరెట్లుకలిగెనో వివరింపవలయును. పల్లవులసంతతియగుట, పల్లీలైరని యెట్టివాని కిని స్ఫురింపకపోదు. ఐనను, అగ్నికుల ప్రదీపికాది గ్రంథములందు, పల్లవరాజులను బుద్ధభగవానుఁడు వశపరచుకొని శిష్యులుగా నొనర్చుకొని, పల్లవశబ్దము పల్లీలుగ మార్చె ననియు, దానికిని బరిపాలించుటయె యర్థ మనియు, వివరింపంబడియుంట నిట వివరిం చుచు దీనిని వదలుటయె సమంజసము. దీనింగూర్చి 'కన్నడచ్ఛందము'ను గ్రంథమున నాగవర్మయు, 'నాలాయిరము'ను ద్రవిడవేద మున నమ్మాళ్వారును ఈయర్థమునే వీరికి ప్రతిపాదించినట్లు గనఁబడుచున్నది.

వన్నియారను పదము వహ్ని (లేక అగ్ని) పదమునుండియే కల్గినదనియు నందురు. తిరు వన్నామలై రాజ్యముం బాలించిన వన్నిరా యర్ భూపాలుఁడు వీరికులమువాఁడేననియు వీరు చోళవంశజులనియు, వీరికిఁ బులిబావుటా బిరుదము కలదనియు, జంబూమహర్షి శిష్య సంతతియనియుఁ జెప్పుచున్నారు. వీరికి ముప్పదిరెండు బిరుదములు పంద్రెండు హార తులు గలవందురు.

వీరియందు—౧. జంబూమహర్షి గోత్రము ౨. భాస్కరగోత్రము, 3. పశుపతిగోత్రము ౪. కళింగగోత్రము, ౫. చోళంగిగోత్రము, ౬. సాంఖ్యాయనసగోత్రము, ౭. కశ్యపస గోత్రము, ౮. ప్రఫుల్లాయనగోత్రము నను నెన్మిది గోత్రములు చోళపాండ్యవంశజులకుఁ గలవనియు. తెలుఁగువారియందు మరికొన్ని వంశములు గోత్రములు కూడ కలవనియు నందురు; కాని, యవి వివరింపఁబడలేదు.

వీరిలో — ౧. పట్టరు, ౨. వన్నియరు, 3. పల్లివరు, ౪. విళ్వదరు, ౫. సామందరు, ౬. పడయాక్షురు, ౭. నాయకరు, ౮. పల్లి గంద్రు, అను కులబిరుదములు కలవనియు, వీరందరు సూర్యచంద్రాగ్నివంశసంభూతు లనియు, అందు చేరదేశస్థులు సూర్యవంశజు లనియు, చోళదేశస్థులు చంద్రవంశజులనియు, పాండ్యదేశస్థు లగ్నివంశజులనియు, మఱియు నీయగ్నికులక్షత్రియులు ఎగుపతిదేశస్థులకు కులగురువులనియు, వీరిగ్రంథములఁ గానవచ్చు చున్నది; కాని, ఎగుపతిదేశమెచ్చటనున్నదో, యెద్దియో వివరింపఁబడియుండలేదు.

పల్లీకులజులలో నొకతెగవారు మేకలను, ఆవులను, ఎద్దులనుఁ బెంచుచుంట వారికిం గొల్లపల్లీలని పేరయ్యెననియు, పల్లవులం దింకను గాంగపల్లవులు, నలంబవాడీపల్లవులు, ద్రావిడపల్లవులు, ఆంధ్రపల్లవులు నను నాల్గు తెగలవారు కలరనియుఁ దెలియుచున్నదని పల్లవరాజ చరిత్రయందుఁ జెప్పఁబడినది.

అగ్నిగోత్రము— నిధ్రువగణము చూడుఁడు.

అగ్నిచయనము ఇది యజ్ఞమునందలి యొకకర్మ. కృపణవృత్తినిపుణు లగు తపుని పుత్రులు యాగమొనర్చువారి మహాఫలముల నపహరించు చుండువారనియు, వారిని శాంతిపరచి, తృప్తులం జేసి యాగఫల మపహ రింపకుండ నొనర్చు యజ్ఞకర్మయనియుఁ జెప్పఁబడినది. తపుఁ డగ్నులలో నొకఁడని యెరుంగునది.

అగ్నిజిహ్వా గోత్రము — శాఙ్ఖాయన ఉపగణము చూడుఁడు.

అగ్నిత్రయము—దీనిని అగ్నిత్రితయమనియు నందురు. తండ్రివలనగల్గిన గార్హపత్యా గ్నియు, తల్లినుండికల్గిన దక్షిణాగ్నియు,

ఆచార్యునివలఁగల్గిన ఆహవనీయాగ్నియు, అగ్నిత్రయమనంబడును.

అగ్నిత్రితయము — అగ్నిత్రయము చూడుఁడు.

అగ్నిదేవుఁడు — ఆగ్నేయదిశాధిపతి. అష్టవసువులలో నొకఁడనియు, వసువులకు నాయకుఁడనియుం జెప్పఁబడినది. ఈతఁడు బ్రహ్మమానసపుత్రుఁడని కొన్ని తావులను, కాశియందు విశ్వానరునకుఁ గుమారుఁడగుట వలన వైశ్వానరుఁడనఁబరఁగువాఁడని కొన్ని తావులను జెప్పఁబడినది. భార్య స్వాహాదేవి. (అష్టదిక్పాలురు చూడుఁడు).

౧. ఆహవనీయాగ్ని-(వేదికిఁబూర్వదిక్కున నుండునది), ౨. దక్షిణాగ్ని-(వేదికి దక్షిణ దిక్కుననుండునది), 3. గార్హపత్యాగ్ని-(వేదికిఁ బశ్చిమదిక్కున నుండునది). ఈ మూఁడును సభ్యములగు త్రేతాగ్నులు. ఈమూఁడును వరుసగ 'పావకాగ్ని, పవమానాగ్ని, శుచి' యనువారల సంబంధాగ్నులు. వీరు అంతర్ధానునకు శిఖండివలనఁ గల్గిన పుత్రులు. మరియు దక్షిణ గార్హపత్యాగ్నులు రెండును వేదికి ఈశాన్యదిశగా నుండుతరి అపసవ్యత్రేతాగ్నులను పేరంబరఁగును.

అగ్నిదేహగోత్రము — శాండిలగణము చూడుఁడు.

అగ్నిద్యోతనుఁడు — వివాహమునకుఁ బూర్వము రుక్మిణీదేవికడనుండి శ్రీకృష్ణునికడ కంపఁబడిన వార్తాహారుఁడగు విప్రుఁడు.

అగ్నినక్షత్రగోళము — నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుఁడు.

అగ్నిపర్వతములు (Volcanoes) — సాధారణముగ వీనినగ్నిపర్వతములని వాడుట కలవాడఁబడియున్నను, అది సరియగుపదము కాదని పరిశీలకులనుచున్నారు. అంతకన్న వేరుపదము వాడుకయందు లేమికాన, వానింగూర్చి వివరించుతరి నుత్పత్తియు, కారణమును చరిత్రగా వివరించుట సమంజసము.

అగ్నిపర్వత శిఖరములు ధూమమును, అగ్నిజ్వాలలను, ఉదకమును, ఆవిరిని పైకెగరఁ గొట్టుచు కాలిన రాతిబూడిదను, కరగిన శిలాద్రావకమును, రాళ్లు, మన్ను మొదలగువానిని ప్రక్కలకుం దెచ్చి పోయుచుండును. అట్లే క్రీ. వె. ౭౦ సంవత్సరమున నిటలీదేశము నందలి పోంపీనగరము వెసూవియస్ అను పేరుగల యగ్నిపర్వతముచేఁ గప్పఁబడి రూపుమాసెను.

కొన్ని యగ్నిశిఖరములు సదా ప్రజ్వరిల్లు చుండునవి కలవు. మఱికొన్ని ఆరిపోయి యుగఁ గొంతకాలమున కుద్రేకించుచుండు నవియుం గలవు. ఈ యుద్రేకమునకు (Eruption) అనిపేరు.

భూమి యాదిని అగ్నిపిండమై యుండు టయు, రానురాను పైపొర చల్లారుటయు, లోపలిపొరలందగ్ని చల్లారక నిలచియుంటయు మొదలగు (Geological) భూచరిత్ర విషయములంగూర్చి (సముద్ర విజ్ఞానము చూడుఁడు) యెరింగినవారు పైపొరయందు బలహీనములగు తావులను, రాళ్లుగల తావులను, అడుగునుండి వేడి యుద్భృతమగు తరి ఆయాప్రదేశము లుడికినట్లగుచుఁ బైకుబుకుటయు సంభవింపగా నవి పర్వతము లాయెననియు నందురు. ఇంకను జియాలోజీ విజ్ఞానులు భూమి తనకుతానై గిరగిరఁ దిరుగుచు సూర్యునింజుట్టి చరించుచుంట

యును, ఆకాశమునందలి యితరగోళముల యాకర్షణ భూమిపైపొరపైఁబడి లాగుచుం టయు, భూమి పైపొరయందలి పగుళ్లు, బలహీనస్థలములు (Faults & Weak Places) ఎక్కువపనియొనర్చి పెద్ద పర్వత పఙ్క్తులు మొదలు చిన్న కొండలవరకును జనించుటకుం దోడ్పడెనందురు. ఇది వారి యూచనయేగాని నిదర్శనములు గానరావు.

ఇట్టి చర్యలవలననే భూమిపైపొర పైకుబుకుటకు మారుగ, క్రిందికిం గ్రుంగుట సంభవించును. అట్టితరి నట్టితావులందుఁ బల్లము లేర్పడి నీరుచేరి సరస్సులాయెనందురు.

ఒక్కొకతావున నచ్చటి పరిస్థితులవలన భూమిలోపలనుండి యుద్భూతములగు నగ్ని జ్వాలలు పైపొరగుండ పర్వతశిఖరములకడ దనుక, నచ్చటచ్చట రంధ్రములు లేక మార్గ ములఁ జేసికొని వానిమూలమునఁ బైకి వచ్చు చుండును. అట్టివాని నగ్నిపర్వతములనియు, నాశిఖరముల నగ్నిశిఖరములనియు వాడు చుందురు. ఆ రంధ్రముల కాంగ్లమున క్రేటరు (Crater) అనిపేరు. లోనియగ్నియొక్క ఉద్భృత ప్రశాంతావస్థల ననుసరించి క్రేటరు గుండా పైకి Eruption వచ్చుట మానుట తోచుచుండును. ఇట్లుఅగ్నిశిఖరము చల్లారుట ఇరప్షన్ సంభవించుచుండుట తెలిసికొను చున్నారు. ఒక్కొకతరి యుద్భృతమునకుఁ బైపొర కదలుటంజేసి భూకంపములుకూడఁ గల్గుచుండును. మాంటెన్సు చూడుఁడు.

అగ్నిపాలిశాఖక్షత్రియులు — క్షత్రి యుల కులము చూడుఁడు.

అగ్నిపురము — మాహిష్మతి (హైహయ లేక అనూపదేశము) చూడుఁడు. ! అనూప (చేది) దేశము చూడుఁడు.

అగ్నిపురాణము (ఆగ్నేయము) — ఇది లింగపురాణమునఁ దొమ్మిదవదిగను శివపురా ణమున నేడవదిగను, దేవీభాగవతమునఁ బ్రహ్మాండవదిగను, కూర్మపురాణమునం దష్టా దశ్శనవానియం దెన్మిదవదిగను చెప్పఁ బడినది. కూర్మపురాణమున దీనిపేరే చెప్పఁబడలేదు. భృగుమహర్షి చెప్పిన పురాణము యజ్ఞాది అగ్నివిషయము లిందు చెప్పఁబడినవి. గ్రంథసంఖ్య శివపురాణ దేవీభాగవత మత్స్య పురాణములందు ౧౬౦౦౦ గను, భాగవతమునను, బ్రహ్మ వైవర్త్యమునను ౧౫౪౦౦ గను, నారదీయ మున ౧౫౦౦౦ గను చెప్పఁబడియున్నది.

అగ్నిబాణవిద్య — బాణసంచావిద్య చూడుఁడు.

అగ్నిభువుఁడు — కుమారస్వామి. షణ్ముఖుఁడు.

అగ్నిమాంద్యము — ఆంగ్ల. Dyspepsia. జఠరాగ్ని మందగించిపోయి, ఆకలిలేకుండెడి రోగము. ఇది ఇంచు కజీర్ణదోషముపై నాధారపడియుండు జబ్బు.

అగ్నిమిత్రుఁడు — శృంగులలోనొకఁడు. మగధదే శాధీశుఁడగు పుష్పమిత్రుని కుమారుఁడు.

అగ్నివంశక్షత్రియులు — అగ్నివంశ్యులను పేరువలననే అగ్నిసంభవులని యర్థమిచ్చు చున్నది. క్షత్రియులనఁగా క్షతమునుండి రక్షించువారు. అగ్నివంశక్షత్రియులనఁగా, అగ్నినుండి సంభవించి, క్షాత్రము నవలం బించినవారు. అగ్నిదేవుఁడు తమయాది పురుషుఁడుగాఁ జెప్పికొనువారి తెగలుహిందూ దేశమునందు నాలుగు గలవు. ౧. ప్రమర

వంశము, ౨. పురహారవంశము, 3. చాళుక్య లేక శోలంకవంశము, ర. చోహానవంశము.

పరశురామునిచే క్షత్రియవంశము నిర్మూలింపఁబడిన యనంతర మర్బుద పర్వత శిఖరమునందు మహర్షులు యాగముచేయగా హోమగుండమునుండి పై నాలుగువంశములు నావిర్భవించినట్లాప్రాంతముల స్థలపురాణములు జెప్పుచున్నవి. వీరిలో ప్రమర వంశమువారు ముప్పదియైదు శాఖలుగా వ్యాపించి ప్రతిశాఖవారు నొక్కొక్క విశాలమగు రాజ్యమును స్థాపించియుండిరి. "ప్రపంచమంతయు ప్రమరులదే" అని యాప్రాంతమునందొక లోకోక్తి కలదు. శతద్రూనది మొదలు సముద్రమువరకు వ్యాపించి యున్న దేశము తొమ్మిదిభాగములుగా ప్రమరవంశీయుల పాలనలోనుండెను.

మహేశ్వర్, ధార్, మండూ, ఉజ్జయిని, చంద్రభాగ, చిత్తూరు, అబూ, చంద్రావతి, మహామైదాన, పర్మావతి, అమరకోట, బిఖార్, లోదుర్వ, పట్టణ మొదలగునవి రాజధానులుగాఁ జేసికొని స్వతంత్రరాజ్యముల నేర్పాటుచేసికొని, వారు పాలించు చుండెడివారు. ప్రమరవంశీయుల పురాతన శాసనములు పాళీభాషలో వ్రాయఁబడినవి. క్రీస్తుకుఁ బూర్వమునుండియుఁ గనఁబడు చున్నవి. స్థలపురాణములయందు వీరి జన్మమునుగురించి యొకచిత్రమైనగాథఁ జెప్పుదురు.

ఆబూపర్వతశిఖరమునందు హోమగుండమునుండి యావిర్భవించినవారిలో మొదటి పూరుషుఁడు "మార్, మార్" అని యాక్రోశించుచు వేత్రహస్తుఁడై యుద్భవించుటచే వానికి ప్రమారుఁడను పేరిడఁబడెనట. ఆబూ, ధార్, ఉజ్జయినీ రాజ్యములు వానికీయఁబడెనఁట. బ్రహ్మదేవుని యంశమున మరి యొక పురుషుఁడొక హస్తమునందు వేదములును, రెండవహస్తమునందొక ఖడ్గమును ధరించి పుట్టెను. అతఁడు యజ్ఞోపవీతము ధరించియుండెను. ఆపురుషునకు చాలూర్ లేక సోలంకియను పేరిడి, అన్హిలపురము నొసంగిరి. (అన్హిల్లానగరము చూడుఁడు). మూడవపూరుషుండు రుద్రాంశమున నావిర్భవించెను. అతఁడు ధనుర్బాణహస్తుఁడై కిరాతరూపమున నుండెను. వానికి 'పురహరుఁ' డను పేరిడి 'నానంగల్ మరుస్థలి' అనఁగా తొమ్మిది యెడారిరాజ్యములు వానికి వశపరచిరి. నాల్గవపూరుషుఁడు విష్ణువంశమున శంఖచక్రగదాఖడ్గాలంకృతములగు చతుర్భుజములతో హోమగుండమునుండి యావిర్భవించెను. చతుర్భుజములతోఁ బుట్టిన పురుషుఁడు వంశకర్తయగుటచే నీ వంశము చౌహాను (చతుర్భుజ) వంశమాయెను. అంత దేవతలు తమ ధన్యవాదములతో మాశావతీనగరమతనికి పట్టముగట్టిరి. దీనికి ద్వాపరయుగమున ఘర్ఘామండలి యను పేరుండెడిదఁట. వీరు హోమగుండమునుండి వెలువడిన వెంటనే శత్రుసంహారమునకుఁ దొడంగిరి.

అగ్నివర్చస్సు — వ్యాసమహర్షి శిష్యుఁడును ప్రసిద్ధపౌరాణికుఁడునగు సూతునకుశిష్యుఁడు. ఈతండును పౌరాణికుఁడే.

అగ్నివర్ణుఁడు (అవీక్షత్తు)—ఇక్ష్వాకుసంతతి. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి శంఖణుఁడు. సోదరులు సుదర్శనుఁడు, శీఘ్రగుఁడు. పుత్రుఁడు మరుత్తు.

అగ్నివేశుఁడు — మరీచి ఇక్ష్వాకుసంతతి; సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి చిత్రసేనుఁడు.

పితామహుఁడు పరిష్యంతుఁడు. ఈతఁడు బ్రాహ్మణుఁడై తపంబొనర్చి జాతకర్ణర్షి యనంబడెను. ఈతని సంతతివారందరును అగ్ని వేశ్యాయనశాఖీయులగు బ్రాహ్మణులైరి.

ఇక్ష్వాకుసోదరుఁడగు అరిష్యుని సంతతి వాఁడగు దేవదత్తుని సుతుండనియు, ఈతఁడు కానీనుఁడాయెననియు, జాతుకర్ణ్యుఁడను పేరితనిదేయనియు, కొన్ని తావులగలదు. ద్రోణాచార్యునిగురుండు వేరొక అగ్ని వేశుఁడును గలఁడు.

అగ్ని వేశ్యగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

అగ్నిశర్మాయణగోత్రము — నిధృవ గణము చూడుఁడు.

అగ్నిశిఖాన్యాయము — అగ్నిశిఖ యన నిప్పుమంట యనియర్థము. ఇది యెల్లప్పుడును మీఁద కేపోవును, గాని తక్కిన దిక్కులకుఁ బోవదు. ఎట్టి అవస్థలయందును ఒకేరీతి నుండువాఁడని భావము.

అగ్నిష్టోమము — వసంతఋతునందైదు దినములాచరించి ముగించెడి యొకయాగము.

అగ్నిష్టోముఁడు — చక్షుర్మనువు కుమారుఁడు.

అగ్నిష్వాత్తులు — పితృదేవతలలోని యొక తెగ. పితృదేవతలు చూడుఁడు.

అగ్నిస్తంభగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

అగ్నిహోత్రుని సప్తజిహ్వలు — ౧. కాళి, ౨. కరాళి, 3. మనోజవ, ౪. లోహిత, ౫. ధూమ్రవర్ణ, ౬. విస్ఫులింగినీ ౭. విశ్వరూపీ (విశ్వరుచి). ఇంకను శ్వేతా, సువర్ణా, పద్మరాగా; యని పాఠాంతరము గలదు. జ్వాలయొక్క సప్తావస్థలుగ వీనిని కొందరు తలంచియున్నారు.

అగ్నిహోత్రన్యాయము — అగ్నిహోత్రము యావజ్జన్మవిధిగాఁ జెప్పఁబడినది కాన, జన్మమున్నంతకాలమును జరుపవలసిన విధిందెల్పుటయం దగ్నిహోత్రన్యాయము వాడుచుందురు.

అగ్నిహోత్రములో నాజ్యము పడినట్లు హోమముకాదు కాన నిరర్థక నష్టము. ఇదియొక భావము. అపాయకరమగు పరిస్థితికి బలముకల్గినట్లని రెండవభావము.

అగ్నీధ్రమహారాజు — తండ్రి స్వాయంభువమనువు. అగ్నీధ్రుఁడు తండ్రి పరిపాలించి తనకొసంగిన రాజ్యమును దనపుత్రులందరకు బంచియిచ్చెననియు, అది జంబూద్వీపమంతయుననియు, అందిప్పుడు భరతవర్షమని పేరందిన భాగము నాభిమహారాజునకును (తనపుత్రులలోనొకనికి) ఇచ్చినభాగమనియుం జెప్పఁబడినది.

అగ్నుల భేదములు (నామములు)- భరతదేశపు ఆర్యశాస్త్రగ్రంథములం దగ్నులంగూర్చి యిటులవివరింపఁబడినది. హోమోపయోగాగ్నులు మూఁడు -

౧. వైవాహికాగ్ని- దీనికి ఔపాసనాగ్ని యనియు, గృహ్యాగ్నియనియుం బేరులు వాడఁబడినవి. ౨. త్రేతాగ్ని- దీనికి వైతానికాగ్ని (వితానికయజ్ఞము) యనియు పేరు వాడఁబడినది. వేదికకుఁ దూర్పుననుండునది ఆహవనీయాగ్ని, వేదికకుదక్షిణముననుండునది దక్షిణాగ్ని, వేదికకుఁ బశ్చిమమున గార్హపత్యాగ్నియునుండును. ఈమూఁడగ్నులును త్రేతాగ్నులని చెప్పఁబడినవి. 3. లౌకికాగ్ని- ఇది యేఁడుభేదములుగ నున్నది.

౧. ప్రదాహ్యగ్ని- వనముందహించునగ్ని, ౨. అభ్యాదాహ్యగ్ని- ఇండ్లందహించునగ్ని, ౩. శవాగ్ని- పీనుగులంగాల్చు నగ్ని, ౪. సూతకాగ్ని- జాతకర్మయందలి యగ్ని, ౫. విద్యుదగ్ని (లేక వైద్యుతాగ్ని)-మెరుము లయందును ఉరుములందును పిడుగులయం దును నగ్ని, ౬. ఉత్తపనాగ్ని- ప్రేత కార్యమందలి యగ్ని, ౭. కపాలాగ్ని- ప్రేతకార్యమందలి యగ్ని, ఉత్తపనాగ్ని, కపాలాగ్నియుంగూడ ప్రేతకార్యమునం దుపయోగించు నగ్నులే.

శ్రౌతాగ్నులు-ఐదుచెప్పఁబడినవి. (పంచ శ్రౌతాగ్నులు) ౧. గార్హపత్యాగ్ని- ఇది గృహస్థు నిత్యమును హోమము వ్రేల్చు చుండు నగ్ని, ౨. ఆహవనీయాగ్ని— ఇది నైమిత్తికములందు గృహస్థు హోమము వ్రేల్చుచుండు నగ్ని, ౩. దక్షిణాగ్ని-యాగా దులయందలి యగ్ని, ౪. సభ్యాగ్ని- ప్రత్యే కము శాంతింగూర్చి దేశరక్షణకై హోమము వ్రేల్చుటకైన యగ్ని, ౫. ఆవసథ్యానాగ్ని- (ఆవసదమనిన గృహమున కర్థము) గృహస్థు గృహశాంతికై హోమమొనర్చు ప్రత్యే కాగ్ని. ఈయైదుశ్రౌతాగ్నులును గృహస్థు నకు సంబంధించినవియే.

వైశేషికతర్కశాస్త్రమున- అగ్ని నాల్గు విధములుగఁ జెప్పఁబడినది. ౧. భౌమాగ్ని- భూమియందుండు వేడి యగ్ని, ౨. అబింధ నాగ్ని— నీటిబుగ్గలందుండు వేడియగ్ని. అప్ = ఉదకము, ఇంధనము = అగ్నింభరించు నాధారమని యర్థము. వేడినీటి బుగ్గలు లేక ఉష్ణగుండములందుండు వేడి యని భావము. మరియుఁ బాడబాగ్ని సముద్ర మందుండు నగ్ని యని చెప్పఁబడినది.

౩. ఔదర్యాగ్ని- ఉదరము (శరీరము) నం దుండు జఠరాగ్ని వేడి, ౪. ఆకరజాగ్ని- ఆకరమనిన గనియని యర్థము (ఖని) రత్న ములు, లోహములు మొదలగునవి ఆకర జాగ్ని సంబంధములుగ జెప్పఁబడినవి.

ఆయుర్వేదీయ ఔషధముల వంటయం దుపయోగించు అగ్నులు మూడు (అగ్ని త్రయము). ౧. దీపాగ్ని-దీపమువలె ఎడ తెగక మండు సన్నని మంట. ౨. కమలాగ్ని- తామరపూవువలె అన్ని దెసలకు మధ్యరక ముగా వేడినిచ్చుమంట. ౩. గాఢాగ్ని- అధికముగమండు గాఢాగ్ని. దీపాగ్నికంటె కమలాగ్నియు,కమలాగ్నికంటెగాఢాగ్నియు హెచ్చుగనుండు బలమగుమంటలని యెరుంగు నది. ఇంకను ఈసందర్భమున ౪. దావాగ్ని- వనములంగాల్చుచు కాలినచెట్లనుండు నగ్ని. ౫. కుకూలాగ్ని లేక తుషాగ్ని- కాలుచున్న యుబుక (ఊక) నంటియుండునిప్పు. ౬. భగ నాగ్ని- పరుబిడకల నంటియుండు నిప్పు. ౭. వానిజాగ్ని, ౮. వత్సలాగ్ని, యనంబడు అగ్నులుకూడ చెప్పఁబడినవి. ఇంకను గొన్ని గ్రంథములం దగ్నులిటులఁ జెప్పఁబడినవి.

వైద్యుతాగ్ని-మేఘములందలి మెరుపునం దలియగ్ని. దీనికధిష్ఠాతపావకుఁడు లేక పావ కాగ్ని. నిర్మంథాగ్ని-ఒకదానినొకటిరాసుకొ నుటవలనగల్గినయగ్ని. దీనికధిష్ఠాతపవమానుఁ డు. శుచ్యగ్ని-సూర్యమండలమునందుండు వేడి అగ్ని యధిష్ఠాత శుచి. పావకుఁడు, పవమా నుఁడు, శుచి యనువారలగ్నికి స్వాహాదేవి యందు కల్గిన సుతులుగ జెప్పఁబడెను. పావకాగ్ని-లౌకికకర్మలందలి యగ్నికిఁబేరు. మారుతాగ్ని-గర్భాదానమునందలి యగ్నికిఁ బేరు. ఇందేగ్ని-(చంద్ర) పుంసవనకర్మయం

దగ్నికిఁబేరు. శోభనాగ్ని-శుంగాకర్మయం దగ్నికిఁబేరు. మంగళాగ్ని-సీమంతకర్మయం దగ్నికిఁబేరు. ప్రగల్భాగ్ని-జాతకర్మయం దగ్నికిఁబేరు. పార్థివాగ్ని-నామకరణకర్మ యందగ్నికిఁబేరు. శుచ్యగ్ని-అన్నప్రాశనకర్మ యందగ్నికిఁబేరు. సభ్యాగ్ని-చౌళకర్మయం దగ్నికిఁబేరు. సముద్భవాగ్ని-ఉపనయనకర్మ యందగ్నికిఁబేరు. సూర్యాగ్ని-గోదానకర్మ యందగ్నికిఁబేరు. అగ్ని-కేశఖండనకర్మయం దగ్నికిఁబేరు. వైశ్వానరాగ్ని-విసర్గకర్మయం దగ్నికిఁబేరు. యోజకాగ్ని-వివాహమునం దగ్నికిఁబేరు. శిఖిఅగ్ని లేక ధృత్యగ్ని-చతుర్థీహోమమునందగ్నికిఁబేరు. విధుఅగ్ని-ప్రాయశ్చిత్తకర్మయం దగ్నికిఁబేరు. పాచకాగ్ని-పాకాంగకమగు హోమములందగ్నికిఁ బేరు. వహ్నిఅగ్ని- లక్షహోమమున యగ్నికిబేరు. హుతాశనాగ్ని- కోటిహోమమునసగ్నికిఁబేరు. మృడాగ్ని-పూర్ణాహుతియం దగ్నికిఁబేరు. వరదాగ్ని-శాంతిహోమమున నగ్నికిఁబేరు. బలదాగ్ని-హాష్టిక (కర్మ) హోమమున నగ్నికిఁబేరు. క్రోధాగ్ని-అభిచార (మారణ) హోమమున నగ్నికిఁ బేరు. శమనాగ్ని-వశ్యకర్మయందగ్నికిఁబేరు. అభిరూపకాగ్ని-వరదానకర్మయం దగ్నికిం బేరు. జఠరాగ్ని-కోష్టమునం దగ్నికిఁబేరు. క్రవ్యాదగ్ని- అమృతభక్షణమునం దగ్నికిం బేరు.

అగ్నులు — బ్రహ్మమానస పుత్రుండగు నభిమానాగ్నికి సుదర్శనాదేవి, స్వాహాదేవి యను నిర్వురు భార్యలుండిరి. అందు సుదర్శనాదేవి వలన సుదర్శనుండను పుత్రుఁడుగల్గెను. ఇతఁడు నగ్నిగొను.

స్వాహాదేవివలన పావకుడు, పవమానుడు శుచి, యని మువ్వురుపుత్రులు కలిగిరి. వారికొక్కొక్కరికిపను నేనుగురుచొప్పున నలువదియైదుగురుపుత్రులుకలిగిరి. వీరలందరునగ్నులైరి.

ఇంకను నభిమానాగ్నికి దత్తపుత్రుండగు నాంగీరసమహర్షియు కొంతకాలమగ్నిత్వము (పదవి) నందినవాఁడె. ఈయనభార్య స్వాహాదేవి. వీరికి బృహజ్జ్యోతి, బృహత్కీర్తి, బృహన్ముఖుడు, బృహన్మతి, బృహద్భానుఁడు, బృహస్పతి, బృహద్బ్రహ్మ, యను నేడ్వురు పుత్రులును అనుమతీదేవి, గాకాదేవి, శినీవాలీదేవి, కుహూదేవి, అర్చిష్మతీదేవి, హవిష్మతీదేవి, మహామతీదేవి అను నేడ్వురు పుత్రికలునుగల్గిరి. ఇంకను యోగసిద్ధి యనంబడు వేరొక పుత్రికకూడ కలదని చెప్పఁబడినది. ఇటుల నాంగీరసాగ్నికి బదునేనుగురు సంతానము. వీరికుటుంబ మిటుల చెప్పఁబడినను ఇందగ్నిత్వమున కర్హతనందినవారు నలువదితొమ్మండుగురు అని చెప్పఁబడినది. వారి పేరులిట వివరించుచున్నాము.

అభిమానాగ్ని ౧, (త్రేతాగ్నులు) పావక పవమానశుచులు ౩, త్రేతాగ్నుల పుత్రులు నలువదియైదుగురు ౪౫ (వీరిపేళ్లు పదమూడుమాత్రము గనబడుచున్నవి.)

ఇటుల నలువదితొమ్మండుగురే అగ్నిత్వమునకర్హులని చెప్పఁబడినది. త్రేతాగ్నుల పుత్రులపేరులలో లభించినవి ౧౩ మాత్రమే. ౧. గృహపతి, ౨. గోపతి, ౩. జాతవేదాగ్ని, ౪. తపుఁడు (ఈతని పాదకుఁడని వేరొకచో జెప్పఁబడినది), ౫. ధనంజయాగ్ని, ౬. పురందరాగ్ని, ౭. ప్రాజాపత్యాగ్ని, ౮. శయుఁడు, ౯. విశ్వపతి, ౧౦. విశ్వభుక్కు, ౧౧. వైశ్వానరాగ్ని, ౧౨. శంయుడు, ౧౩. హుతాశనుఁడు, తక్కిన పేరులు తెలియకున్నవి.

అష్టాగ్నులు — ౧. అగ్ని, ౨. జాతవేదుఁడు, ౩. సహోజుఁడు, ౪. అజరాప్రభుఁడు,

౫. వైశ్వానరుఁడు, ౬. సర్వాపసుఁడు. ౭. పఙ్క్తిరథుఁడు, ౮. విసర్పుఁడు వీరు అష్టాగ్నులనం బడుదురు.

పంచాగ్నులు — ౧. దక్షిణాగ్ని, ౨. గార్హపత్యాగ్ని, ౩. ఆవహనీయాగ్ని, ౪ సభ్యాగ్ని, ౫. అసభ్యాగ్ని, ఇవి పంచాగ్ను లనంభడును.

త్రేతాగ్నులు — ౧. ఆహవనీయాగ్ని, ౨. గార్హపత్యాగ్ని, ౩. దక్షిణాగ్ని, ఇవి త్రేతాగ్నులనంబడును.

అగ్రజన్ముఁడు (విధాత) — ప్రథమమున సృష్టింపఁబడువాఁడగుటచే నిట్టినామముకల్గెను.

అగ్రదానీ బ్రాహ్మణశాఖ — అగ్రమున (ముందు) దానార్హులగువారని యర్థము. అపరకర్మ-ప్రేతకార్యములందు దానములం బట్టువారు. వీరి నన్యశాఖలవారు తక్కువ వారుగ నెంతురట. కాని నిదర్శనములు లేవు. బ్రహ్మవైవర్త్యపురాణమున వీరి ప్రశంస కలదు.

అగ్రద్వీపము—అగ్రవనము వ్రజమండలము లోనిది. ఇప్పటి ఆగ్రాపరిసరములు. అగ్ర ద్వీపము, ఇప్పటి నవద్వీపప్రాంతమున కీపేరు కలదందురు. గోపీనాధస్వామి దేవళము కట్టఁబడినది. అగ్రవనము చూడుఁడు.

అగ్రఫా (Agrapha) — క్రైస్తవులు వాడుపదము. ప్రభువగు క్రీస్తుచెప్పినదియు, గ్రంథములందు వివరింపఁబడనిదియు నగు యుక్తి కీపేరు వాడుచుందురు. మరియు కొన్ని సుప్రసిద్ధోక్తులకుగూడ నీపేరు వాడుట కలదట.

అగ్రము — Head:—Rass Promontory High Land ఎత్తగు ప్రదేశము. అగ్రము సముద్రములోనికిఁ జొచ్చుకొనిపోవు సన్నని భూభాగము. Cape అనియునందురు. ఇది భూమికొన యనంబడుచున్నది. లేండు పోర్లన్ను చూడుఁడు.

అగ్రమూలకులగోత్రము - ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. 'అమలకుల' చూడుఁడు.

అగ్రవనము — దీనినిప్పుడు ఆగ్రా యను చున్నారు. ఇది వ్రజమండల వనములలో నొకటి. ఇందు పెక్కు మహామ్మదీయ కట్టడములు కలవు. అందు తాజమహాలును కోటలోని సమన్బురుజు (Jasmin Tower) అనునవియు కడుపేరొందినవి. ఆగ్రానగరము చూడుఁడు.

అగ్రాయణ గోత్రము — సంకృతి ఉపగణము చూడుఁడు.

అగ్రావగోత్రము —నిధృవగణముచూడుఁడు

అగ్రహారము — బ్రాహ్మణులకు (వృత్తి) జీవనముగా నేర్పాటు చేయఁబడిన భూములు గలగ్రామములు ఆంధ్రదేశమునందు అగ్ర హారములనియు, దక్షిణదేశమునందు మంగ ళములనియు, ఓఢ్రదేశమున శాసనము లనియుఁ బిలువఁబడుచున్నవి. అగ్రహార మనఁగా నేవిధమయిన పన్నులులేనిదని కొందఱును, బ్రాహ్మణగ్రామమని కొందఱును నిర్వచనము చెప్పుచున్నారు. అగరము లేక అకరము అనునది అగ్రహారశబ్దమునుండి వచ్చిన తద్భవరూపముగా నాంధ్రవిజ్ఞాన సర్వస్వము మొదటిసంపుటమునందు వ్రాయఁ బడియున్నది. అకరశబ్దమునకు కరము అనఁగా పన్ను లేనిదని వారియూహ. కరశబ్దము పన్ను అనునర్థమున వాడుక చేయఁబడినపుడు సంస్కృతసమ మగును కాని అచ్చికము

కానేరదు. కాగా కరశబ్దముమీద నఞ్ తత్పురుష సమాసరూపముగావచ్చిన అకర శబ్దము అగ్రహారశబ్దమునకు తద్భవరూపమెట్లగునో మే మూహింపఁజాలకున్నాము.

పూర్వపుసంస్థానాధీశ్వరులు వివిధములగు విద్యలయందును వేదశాస్త్రములందును విశేషప్రావీణ్యముగల బ్రాహ్మణపండితులకు నదీతీరములందును, తృణకాష్ఠ జలసమృద్ధములగు నితర ప్రదేశములందును భూములనిచ్చి వృత్తులుగా విభజించి విద్యార్థులకుచితముగా విద్యాదానము చేయునట్లేర్పాటు చేయఁబడి యుండిన భూవసతులు అగ్రహారములగుటచేఁ బ్రతి యగ్రహారమును నొకవిధమగు గురుకులాశ్రయము, లేక సూక్ష్మమయిన విశ్వవిద్యాలయము (Miniature University) గానుండెడిది. ఉత్తర హిందూదేశమునందు గూడ నీపద్ధతినే యొసంగఁబడిన యనేకగ్రామములు నేఁటికిని గానఁబడుచున్నవి.

అగ్రహారములకు అచ్చతెనుఁగు పేరు నల్లిండ్లు. నల్లిండ్లనఁగా నౌపాసనధూమాదికములచే నల్లబడిన యిండ్లుగ (గలవని) శబ్దరత్నాకరమందు నిర్వచింపఁబడి యున్నది. రానురాను అగ్రహారపుభూములు కుటుంబాస్తులయిపోయి, కుటుంబాభివృద్ధిఁజెందిన కొలఁదిని దాయవిభాగపుఁ బంపకమునకుఁ బాల్పడినవి. వీనిలోఁ గొన్ని యగ్రహారములభూము లింకను చరపంపకములుగానే యున్నవి. ధ్రువపంపకములయిన యగ్రహారములును గొన్ని గలవు. అగ్రహారపు భూములు తరుచుగా వృత్తిసంజ్ఞ గలిగి యుండును. ఆ వృత్తిసంజ్ఞ యన్ని యగ్రహారములయందును సమానమగు పరిమితి గలిగియుండదు. అగ్రహారపు యజమానులకు భుక్తలనిపేరు. ప్రతి యగ్రహారమునందును చాకలి, మంగలి, కుమ్మరి, వడ్రంగి, ఉప్పరి మొదలగు జాతులవారికి "నౌకరీ మాన్యము" లొసంగఁబడియుండును. ఆ మాన్యములు సమిష్టిభూములలోనే ఈయఁబడుట, ఆయా నౌఖరులు అగ్రహారీకు లందరికిని బనివడినపుడు వెట్టిచేయుచుండవలయును. అగ్రహారపు భూములనుండి ప్రభుత్వమువారికి చెల్లింపఁబడు పన్నునకు శ్రోత్రియము అనిపేరు. కొన్ని యగ్రహారములయందలి భూములకు, ఏవిధమయిన పన్ను నుండదు. అట్టివానికి 'సర్వదుంబాలాభూము' లని పేరు.

బ్రాహ్మణులకు విద్యాదానము చేయుటకు భూము లిచ్చినట్లే, శిల్పులు, కులాలురు, స్వర్ణకారులు, కంచరులు మొదలగువారికి వారిపరిశ్రమల నితరులకు నేర్పుటకుఁ గొన్నిచోట్ల పూర్వకాలమునుండియు భూము లొసంగఁబడియున్నవి. ఆంధ్రదేశమునందు గంజాము విశాఖపట్టణమండలములయందగ్రహారములు మెండు. ఇవి యన్నియును ప్రస్తుత సంస్థానాధీశ్వరుల పూర్వికులచే నొసంగఁబడి నేఁటికిని వంశపారంపర్యముగా దానవిక్రయ సత్వాధికారములతో ననుభవింపఁ బడుచున్నవి.

అగ్రిప్పా — ఎగ్రిప్పా చూడుఁడు.

అగేట్ రాయి (Agate) — సెలికాయొక్క రూపాంతరమనియు, లేక పరిణామమనియు, నీటినుండి కలిగినదనియు జెప్పఁబడినది. చాల గట్టిదియు, జిగిగలదియు, బేరింగ్సుగను (Scientific Instruments) కొన్ని ఉపకరణముల భాగములుగను, కల్వములు మొదలగునవిగను చేయఁబడుచున్నది. వేగ

మరుగక నిలచియుండునది. రత్నములవలె నుండు గట్టిరాయి.

అగేటి (Agate) — ఇది Precious Stones నందు చెప్పఁబడిన రత్నము. Chalcedony జాతికిఁజెందినది. Silica యొక్క రూపాంతరము సౌందర్యవంతము. అనేకరంగులిందు పొరలుపొరలుగ నమరియుంట వింతసౌందర్యముంజూపు నీటింగల్గినదిగ నుండును. మధ్యనుండి ఈరంగులు కడవరకును వ్యాపించినట్లుండును. ఇందు కొన్ని Crystals ఉండును.

ఈజాతిసంబంధమైనదేయగు Onyx అనఁబడు రత్నశిలయందొకటి తప్పించి యొకటిగ Alternate Parallel Bands కన్పించుచుండునవి నలుపు, తెలుపు, రంగులవిగ గన్పట్టును. రత్నములు, రత్నము చూడుఁడు.

అఘమర్షణగణము — ఇది విశ్వామిత్ర సంతతియందలి యొకగణము. ఇందు ౧. అఘమర్షణ, ౨. కుశిక, యను రెండు గోత్రములు కలవు. ప్రవర- విశ్వామిత్ర, అఘమర్షణ, కౌశిక.

అఘమర్షణగోత్రము — అఘమర్షణ గణము చూడుఁడు.

అఘాసురుఁడు — శ్రీకృష్ణునిచే అజగరాకారముననుండగా వధింపఁబడినవాఁడు. వీని యన్న బకాసురుఁడు. బకుని శ్రీకృష్ణుఁడే బృందావనమున వధించెనని చెప్పఁబడినది. భీమునిచే ఏకచక్రపురము (చకర్ నగరు) న వధింపఁబడిన వేరొక బకాసురుఁడు గలఁడు.

అచలుఁడు — ఇతఁడొక జైనమతస్థవీరుఁడనియు, అచింత (ఇప్పటి అజంతా) గుహాలు నిర్మించినవాఁడనియుం జెప్పఁబడినది. అచింతకందరము చూడుఁడు.

అచింతకందరము (గుహా) లు — దీనినిప్పుడు అజంతగుహాలు (Ajanta Caves) అనెదరు. ఈ గుహాలు క్రీస్తు వెనుక అయిదారు శతాబ్దముల పనిగాఁ జోల్చుచున్నారు. అందున్న యొక శిలాశాసనమున ఆగుహాలు అచలుఁడను నొక స్థవీరునిచే నిర్మింపఁబడినట్లు కలదు. బౌద్ధమత యోగాచార్య సిద్ధాంతధర్మమునకు నాదిపురుషుఁడనంబడిన యార్యసంగుఁడు లేక అసంగుఁడనంబడిన పండితాగ్రేసరున కిది నివాసమనియుఁ జెప్పఁబడినది. ఎల్లూరా గుహాలనుండి యేబదియైదుమైళ్ల దూరము.

అచితము — ఇరువదియైదు మణుగుల బరువునకు అచితప్రమాణమని పేరు.

అచిరవల గోత్రము — కుండినగణము చూడుఁడు.

అచిరావతి నది — దీనినిప్పుడు రప్తీనది యని వాడుచున్నారు. ఈనదిపై శ్రవస్తీ పురముండెనని వరాహపురాణము ౨౧౭ అధ్యాయమున నుండెను. ఈనదికి అజిరావతి యనియు, ఐరావతియనియుం గూడ పేరులుండెనట. ఇది సరయూనదియందు జేరు నది.

అచ్ఛావత సరస్సు — అచ్ఛోదము చూడుఁడు.

అచ్చివచ్చిన భూమి అడుగేఁడే చాలును — అచ్చివచ్చుట యన ఋణమున్న అనియర్థము. తనకు క్షేమకరమైనదని భావము. ఆంధ్రలోకోక్తి.

అచ్యుతకృష్ణానిధి — ఒక పండితుఁడు. సిద్ధాంతకల్పతరువను మహాగ్రంథమునకుఁ గృష్ణాలంకారమనువ్యాఖ్య నీతఁడురచించెను.

అచ్యుతవ్యూహము — రామానుజీయ వైష్ణవ, చైతనవైష్ణవ మత ధర్మములందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందు ద్వితీయచతుర్వ్యూహములలో నొకటి యనియు, సంకర్షణ వ్యూహము లైదింటిలో నొక ఉపవ్యూహమనియు, విలాస మూర్తి యనియు, వరుసగ గద, పద్మ, చక్ర, శంఖము లాయుధములనియుఁ జెప్పఁబడినది. (విష్ణుదేవాలయ విగ్రహములు చూడుఁడు).



అచ్చుపుస్తకముల పుటలు కోత — తొల్లింట కోతయంత్రము (Guillotine)లు లేనితరి పుస్తకమచ్చొత్తిన పిదప చేతితో కోసియో కత్తిరించియో పుటలను సరిజేయుచుండెడివారు. పిదప కోతయంత్రముతో సరిగా కోయుచున్నారు. ఈపుటలు నాలుగు, ఆరు, ఎనిమిది, పండ్రెండు, పదునారుగ నొకతరి ముద్రించి మడచికుట్టి పిదప కోత యంత్రమునఁ గోయుటచే మధ్యనొకానొక కాగితముగాని, మడతగాని కోతయంత్రము కందక తప్పించుకొనినచో నదియట్లేయుంట అప్పటప్పట కానగును. కాని యీమధ్య చులకన కాగితముల (Feather Weight) పై ముద్రింపఁబడిన కొన్నిపుస్తకములు పుటలంగోయకయే వదలుట ఒకవిధానమైనది. ఇంకను ఎక్కువ విలువకుగాను ధనికులకు విక్రయించు కొన్ని షోకుపుస్తకము లింగ్లాండు దేశమున పుటలంగోయకయె సమముగనుండు నట్లుమాత్ర మొనర్చెదరు. తొల్లింట చేత గాకను విధిలేకననుపద్ధతి నేఁటికి షోకుపద్ధతి యయ్యెనని తేలుచున్నది.

అచ్చువేసి విడిచిన యాబోఁతు — ఒకరి చెప్పుసేతలను పాటింపక స్వేచ్ఛగఁ దిరుగువారింగూర్చిన సామెత.

అచ్ఛోద సరస్సు, అచ్ఛోద — మరీచి సంతతి యగు పితృదేవతాగణముయొక్క మానసపుత్రిక ఈమెయే. తన పితరులచే నిర్మింపఁబడిన సరత్తీరమున గొప్ప తపం బొనర్చుట నాసరస్సున "కచ్ఛోదసరస్సు" అను పేరుకలిగెను. మరియుం దీని నచ్ఛావతమనియు, ననుచుండిరి. బాణభట్టుని కాదంబరియందునను, బిల్హణుని విక్రమాంకదేవచరిత్రమునను, వివరింపఁబడిన యచ్ఛోద మిదియె. బృహన్నారదీయ పురాణమున ౧వ అధ్యాయమునఅచ్ఛోదసరోవరతీరమున సుప్రసిద్ధమగు మహాశ్వేతాశ్రమమనంబడిన సిద్ధాశ్రమ ముండినటులఁ జెప్పఁబడినది. కాశ్మీరదేశము చూడుఁడు. అటుల 'అచ్ఛోద' యొనరించిన తపంబున కచ్చెరువంది యామె పితరులు దివ్యాలంకారభూషితులుగ నామెం జూడవచ్చిరి. అంత నామె వారిలో నొకఁడగు మావసునియందు మోహావేశతత్పరయై యనురక్తయై, మనోవ్యభిచారనిమగ్న యయ్యెను. దానంజేసి యచ్ఛోద తపఃఫలమునెడి యోగభ్రష్టయై క్రిందికిఁబడి దుఃఖించుచు బితరులంగూర్చి, తనదోషమును సైచిరక్షింపుఁడని పలువిధముల విలపించెను. వారట్టకేలకుఁ గరుణించి ద్వాపరయుగమున జప కడుపునఁబుట్టుమని నియమించిరి. ఆమెయె అటుల సత్యవతియను పేరంబరగుచు పరాశర మహామునివలన వ్యాసమహర్షిం గని పిదప శంతనుని భార్యయైదనరుచు విచిత్ర

వీర్యుఁడు చిత్రాంగదుఁడులను నిర్వీర్యసుతులం బడసెను. పిదప అచ్ఛోదమను పుణ్యనదిగ మారి అచ్ఛోదసరస్సునం జేరుకొనెనని చెప్పఁబడినది.

ఇంకనచ్ఛోదకన్యక తపంబొనర్చుతరి మోహించిన పితరుండగు మావసుండు నిశ్చల చిత్తుండై యత్తరి నిలువంబడియుండ పితరులు మెచ్చుకొని నాటిదినమున కాతనిపేర అమవసయనిరి. నేటికిని చాంద్రమాన మాస మందలి కడపటిదిన మమవసయను పేరం బరగుచున్నది. అచ్ఛోద సరోవరతీరముననే కుబేరుని చైత్రవనము లేక చైత్రరథవనమనం బడుపూఁదోటయు నుండెను. అచ్ఛోదానది నేటికి నందు జేరుచు దిరుగనందుండి వెలువడు చుండు చిన్ననదిగ నున్నది. కాశ్మీరదేశము నందు మార్తాండక్షేత్రమున కారుమైళ్ల దూరమునందున్నది. దీనినిప్పటివారు అభిహా వత్తనియు వాడుచుందురు.

అజంఘుర్జిల్లా — అంజఘురు నగరములు ప్రధానస్థానము. ఆగ్రా ప్రానిన్సు చూడుఁడు.

అజంతగుహాలు — అచింతకందరములు చూడుఁడు.

అజకుఁడు — పురూరవుని సంతతియం దొకఁడగు జహ్నుని పౌత్త్రుఁడు. చంద్రవంశ క్షత్త్రియుఁడు. సుమంతుని పుత్త్రుఁడు. వాని కుమారుని పేరు బలాకాశ్వుఁడు.

అజగంధి గోత్రము — ఔతథ్యఉపగణము చూడుఁడు.

అజగంధి–గోత్రము — కారేణుపాలి ఉపగణము చూడుఁడు.

అజగరము (కొండచిలువ) — దీని నాంగ్లమున Python అనియు Boa-constrictor అనియునందురు. గొప్పజాతి పాము. అన్నిపాములవలె కఱచి విషమునిడి చంపుటకుమారుగ, జంతువులు మొదలగు వాటి నేకముగా మ్రింగివైచెడిని. భరతదేశము నుండి మరలిపోవు గజనీమహమ్మదున కఱువదియడుగుల పొడవుగల కొండచిలువదొరకె నట. దానింజంపి చర్మముం దీయించి బాగుచేయించి గజనీపురపు సింహద్వార మునం గట్టించి నటుల అబుల్ బైహాకి యను పేరుగల ఆయనచరిత్రకారుఁడు వ్రాసి యున్నాఁడు.

కొన్నిమోటజంతువులు కొండచిలువకు దొరకగనే దానింజుట్టికొని బిగించి ఎముకలను విరగజేసి మ్రింగుటయుంగలదు. ఎరమ్రింగి మొద్దువలె కదలక పడియుండుటయుంగలదు. మహాభారతమున నహుషుఁ డగస్త్యుని శాప హతి నజగరమై రామవన్నగర ప్రాంతముల నుండుచు భీముఁడు వేటకై యేగ పట్టుకొనె ననియు, యుధిష్ఠిరమహారాజు దాని ప్రశ్నల కుత్తరము లొసంగి విడిపించెననియు, నా చిలువయు శాపవిముక్తిం గాంచెననియు చెప్పంబడినది.

అజగరవృత్తిన్యాయము — కొండచిలువ (పాము) కదలలేనిది. కాని దగ్గరకు వచ్చినదానిని వదలక మ్రింగివేయును.

తానితరులకడకు బోలేక తనదగ్గరకు వచ్చినవారిని మాత్రమె బాధించు దురాత్ముల కీన్యాయము వర్తించును.

అజగరుఁడు — ప్రహ్లాదునకు పరమహంస రహస్య ధర్మముల నెఱింగించిన యొక ఋషి. పిదపఁ గొంతకాలము కావేరీతీరమున నెక్కడనో లేక సహ్యాపర్వత (పడమటి కనుమలు) (Western Ghats) ప్రాంత

మునన్నో యాశ్రమమేర్పరచుకొని వసించు చుండువాఁడని తెలియుచున్నది.

అజగరోపవాసము — త్రికరణశుద్ధి చూడుఁడు.

అజగవము — శివునివిల్లు. ధనుర్విద్య చూడుఁడు.

అజప (లేక అజపగాయత్రి) — ఊపిరి తీయునపు డుచ్ఛ్వాస నిశ్వాసములుగ యోగాభ్యాసప్రయత్న మక్కఱలేకయే పూరక, కుంభక, రేచకములు నడచుచుండు నటుల బరమేశ్వరుఁ డేర్పరచియేయున్నాఁడు. (ప్రాణాయామము, పూరకము, కుంభకము, రేచకము చూడుఁడు.) అట్టియెడ గాలిలోనఁ బ్రవేశించుచో 'సో' అను శబ్దమును, పైకివెడలుచో 'హమ్' అను శబ్దమును గల్గునని అద్వైతులగు యోగవేత్తలు ధ్వనిని పోల్చిరి. ఇట్లూపిరి లోనికిందీయుటయు (పూరకము), పైకివదలుటయు (రేచకము) వలన "సోహమ్" అను శబ్దమేర్పడినదనిరి. ఇదియే అజప మంత్రము. అనగాఁ చేయబడని జపమని భావము. దీని నింకను అజపగాయత్రి యనియు గొందరందురు కాని గాయత్రితో దీని కేసంబంధమును గానరాదు. ఇట్టి యజప "సోహమ్"లు దినమునందు సూర్యోదయాది సూర్యోదయ పర్యంతము ౨౧౬౦౦ లు నడచుచుండునని యోగశాస్త్ర వేత్తలు లెక్కించియున్నారు. ఇంకను గొందఱు పరిశీలనవలన మూలాధారచక్రమున ఆరు వందలును, స్వాధిష్ఠానచక్రమున నారు వేలును, మణిపూరకమున ఆరువేలును, అనాహతచక్రమున ఆరువేలును, విశుద్ధచక్రమున రెండువేలును, ఆజ్ఞేయచక్రమున వేయియు, ఇటుల మొత్తము ఇరువదియొక వెయ్యి ఆరువందలని గూడ వివరించిరి.

యోగాభ్యాస మెఱుఁగనివారు దీనిని పాటింపఁజాలరనియు యోగులు తమయభ్యాసమున వీలగునంతవేగము తగ్గించి, ఊపిరి నడుపుచు తుదకు కేవల కుంభకమునకుం దెత్తురనియుఁ జెప్పఁబడినది. సర్వసాధారణముగ దేహము శ్రమచెందునట్లు పనిచేసినవారూపిరివదలిన గాలి ఇరువదియేడంగుళములుగను, నిద్రించుతరి ఇరువదిరెండంగుళములుగను,నడచునపుడు పదునెన్మిదంగుళములును, భుజించుతరి పదునేనంగుళములుగను, గానమొనర్చుతరి పండ్రెండంగుళములుగను, ఏపనియు లేక విశ్రాంతిగఁ గూర్చుండుతరి తొమ్మిదంగుళములుగను పైకి వెడలుచుండునని లెక్కించి యున్నారు. విశ్రాంతికాలమునందలి తొమ్మిదంగుళముల ఊపిరిగాలిని, యోగాభ్యాసమున నింకను తగ్గించిన నాయుర్వృద్ధికరమని కనిపెట్టఁ బడినది. కేవలము శ్వాస నిలిచిపోయినచోఁ గుంభకఁ కాలమున అజప నిముషమునందు పదునేను సారులచొప్పున నడచుచుండుననియు నింకను యోగాభ్యాసవిశారదులైనవారు నిముసమునకు ముప్పదిసారులు జరుపనగుననియు అట్టితరి మనోన్మనిస్థితిగల్గి అమనస్కయోగి యనంబడుననియుఁ జెప్పఁబడినది. అజపయందలి సకారము శక్తిచిహ్నమును హాకారము ఈశ్వరచిహ్నమునని చెప్పఁబడినది.

అజమతి లేక అజయునది - గాలవ తంత్రమనుగ్రంథమున దీని నజయఅనివాడిరి. మహాకవి జయదేవుఁడు యీ నదీతీరముననే కెందూలియనబడు ఇప్పటి పట్టణమునకుఁ బరి సరములనె జన్మించిన తావుకలదు. ఇది ఇప్పుడు Birbhum (వీరభూమి) జిల్లా యందున్నది. మరియు నీనది బంగాళ

రాజ్యములోని కట్వాపరిసరముల గంగానది యందు జేరిపోవును. జయదేవకవి "గీత గోవిందము" రచించినకవి, చైతన్యవైష్ణవుఁడు.

అజమహారాజు — దిలీపమహారాజునకుఁ బౌత్రుఁడు, రఘుమహారాజునకుఁ గుమారుడు అనియు కొన్నితావులను, రఘుమహారాజు కుమారుఁడు నాభాగుఁడు లేక పృథుశ్రవుఁడను వాఁడొకఁడు కొంచెముకాలముజీవించి తండ్రి జీవితకాలముననే మరణించెననియు ఆతని కుమారుఁడే యజమహారాజని కొన్నిచోట్లను జెప్పఁబడినది. అజమహారాజు భార్య విదర్భరాజ పుత్రికయగు నిందుమతి. యామెగర్భముననే శ్రీరాముని తండ్రియగు దశరథమహారాజు జనించెను. అజమహారాజు గొప్ప జయశీలుఁడని చెప్పఁబడినది. ఇంకను మిథిలాధీశుండగు ధృతునిసుతుండొక యజుండు కలఁడు. మఱియు విధాతకును మన్మథునకును అజుండని పేరువర్తించెడిని.

అజమీఢుఁడు — ఈతని తండ్రి పేరు హస్తిమహారాజు,కుమాళ్లు ౧. బృహావిషుఁడు, ౨. నీలుఁడు, 3. ఋక్షుఁడు, అనువారలు. బార్హాదిమపాంచాలకౌరవసంతతులకు మూల పురుషుఁడుగఁ జెప్పఁబడినవాఁడు.

అజ్మమెద గోత్రము — కణ్వఉపగణము చూడుఁడు.

అజయానది — వంగదేశము చూడుఁడు అజమతీనది చూడుఁడు.

అజహల్లక్షణ — కావ్యమునందలి త్రివిధ లక్షణములలోనొకటి. అజహత్తనిన,అంటియు వీడక యర్థమిచ్చునది యని భావము. లక్షణ త్రివిధము చూడుఁడు.

అజపాతిథిగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అజదీమతము యెజిడి మతస్థులు చూడుఁడు.

అజాక్స (Ajax) గ్రీకుపేరు. గ్రీసుదేశమునఁ బెక్కుమంది శూరులు సైనికుల కీపేరుఁ జెను. ధైర్యవంతుఁడని యర్థము. గృధ్ర (Eagle) కును యర్థము కలదు. పురుషనామము, కైసవ నామములు చూడుఁడు.

అజాకృపాణీన్యాయము — మేకమెడపై కత్తి తనయంతదానేపడినను మేకప్రాణము పోవుటకుఁజాలునని భావము. తనయంతనది సంభవించుటవలన జరుగు పనులకీన్యాయము వర్తించును. అంధకవర్తకీయన్యాయము, కాకతాళీయన్యాయము, ఖల్వాటబిల్వీయ న్యాయము ఈయర్థభావములనే ఇచ్చు న్యాయములు.

అజాగళస్తనన్యాయము — మేకమెడ వద్ద సిరములుండునుగాని అందుపాలుండవు. నిష్ప్రయోజకులంగూర్చి యీన్యాయము వాడుదురు.

అజాతపుత్ర నామోత్కీర్తన న్యాయము — పుట్టనిబిడ్డకుఁ బేరు ప్రకటించుట యని భావము. కలుగకముందే దానిం గూర్చి ఉబ్బితలూగుటయం దీన్యాయము వర్తించును.

అజాతశత్రుమహారాజు మగధ భూపతి. బింబిసారుఁడు. మగధరాజ్యము చూడుఁడు.

అజాతశత్రువు - పాండవాగ్రేసరుండగు యుధిష్ఠిరమహా (ధర్మ) రాజున కజాతశత్రు వనిపేరు ప్రసిద్ధమే. మరియు శిశునాగవంశపురాజులలో నారవభూపతికిఁగూడ నజాతశత్రువనిపేరు. ఈతండు విధిసారునికుమారుఁడు.

ఈతనినే (ఇక్ష్వాకు వంశస్థుఁడగు) బృహద్బలుని సంతతివారిలో శాక్యముని యందురు.

అజామిళుఁడు — ఇప్పుడు 'కనూజ్' యనంబడుచున్న కన్యాకుబ్జపురవాసియగు వాఁడు. మహాపాతకము లొనర్చినవాఁడును, దుశ్చరిత్రుండు నయి యెట్టకేలకు రక్షింపఁబడి ముక్తుఁడైనవాఁడు. ఈతనిచరిత్రము అజామిళోపాఖ్యానమున గాంచనయ్యెడిని.

అజామోద వృక్షము — లా. Carum Rox Burghianum. సం. అజగంధా, విగంధికా. దీనిఆకురసము లేక చెక్కరసము అరుచి, ఉబ్బు, ఊపిరిగొట్టునొప్పి, కడుపు ఉబ్బరము, క్రిమిరోగము, గుల్మము, మూత్రకృచ్ఛ్రము, వాతరోగములు, శూలలు మొదలగునవి హరించును. ఆకలి, ధాతు వృద్ధులనిచ్చును. దీనివిత్తులకు సంస్కృతమున మోద, అజమోద, మాయూరి యని పేర్లుకలవు. వీనిరసము లేక చూర్ణము ఆమ జ్వరములు, ఎన్మిదిగుల్మములు, కఫము, మలమూత్రనిరోధములు, శూలలు, శోష, వీనిని హరించును. ఆకలిని, ధాతువృద్ధినిచ్చి హృదయమునకు బలమిచ్చును.

అజ్ఞగోత్రము — ఇది విశ్వామిత్ర సంతతిలోని అజ్ఞగణముగ చెప్పఁబడిన గోత్రము. ౧. విశ్వామిత్ర మాధుశ్ఛందస అజ్ఞ, ౨. విశ్వామిత్ర దేవరాత అజ్ఞ, 3. విశ్వామిత్ర లోహిత అజ్ఞ యనియుఁ బ్రవరలు.

అజ్ఞాతపాండవులు — మాయజూదమున పాండవు లోడి పన్నెండువత్సరము లరణ్యవాస మొనర్చి, పదమూఁడవవత్సరమున విరటుపురంబున దమ యజ్ఞాతవాస దీక్ష జరుపఁబోవుచు పాండవులు మారుపేర్లిడి కొని విరటుఁగొల్వఁ జేరిరి. అందు ధర్మరాజు "కంకుండ" ను నామధేయంబున ద్యూతక్రీడకు నేర్తునని విరాటాధిపుకడ నిలచెను. భీముండును "వలలుం" డను నామధేయంబున వంటలవాఁడై మెలంగ జొచ్చెను. అర్జునుఁడు పేడిరూపంబున, "బృహన్నల" యను నామంబున విరటుని కూతురగు నుత్తరకు నాట్యాభినయంబులం గఱుప డను నిమిత్తంబున జేరె. నకులుండును "దామగ్రంథి" యనుపేరున నశ్వశిక్షకుండనని మత్స్యవిభుకడ నిలచె. సహదేవుండును గోపవేషంబున "తంత్రీపాలుం" డను పేర విరటుఁగొల్వం జేరెను. ద్రౌపదియు సైరంధ్రీ వేషంబున మత్స్యమహీకాంతునంతఃపురంబున సుధేష్ణం గొలువఁజేరెను. ఇతరులకుఁ దెలియ రాకుండ కాలము పుచ్చినవారగుటచేతనే వీరిని అజ్ఞాతపాండవులనఁ జెల్లును.

అజ్ఞానచతుష్టయము — వైభాషిక బౌద్ధమతము చూడుఁడు.

అజ్ఞానభూమికలు (ఏడు) — ౧. బీజాగ్రము- బ్రహ్మానందమునం దుండక మనస్సుయొక్క వృత్తి బహిర్గతమైయుండుట. ౨. జాగ్రము- కండ్లకు జగత్తునామరూప దృఢమై కాననగుచుండుట. 3. మహాజాగ్రము- సృష్టియొక్క పంచభూతములు వాని పనులు సర్వదా స్ఫురించుచుండునట్టి మెళుకువ. ౪. జాగ్రస్వప్నము- ప్రపంచ వస్తువల నామరూపభ్రాంతి స్థిరముగ దోచుచు పరమేశ్వరస్వరూపలక్షణములై స్వప్నము వలె దోచుట. ౫. స్వప్నము- పరమేశ్వర చింత స్మారకముగ మాత్రముండి, లోక సంసారవాసనల నెల్లకాలము మనస్సున దగిలియుండుట. ౬. స్వప్నజాగరము- పరమేశ్వరునిపట్ల స్మారకము గూడ మరుగు

పడి సంసారవ్యామోహనిమగ్నత, లోక కార్యములం దగిలియుండుట. ౨. సుషుప్తి-పరమేశ్వరచింతనముగాని, లోకనియత ధర్మములంగాని దలంపక వానిఁ బాటింపవలయునను బాధ్యతయె మరచి, స్మారకముఁ గోల్పోయి, కాలముగడపుచు నజ్ఞానమయత నుండుట.

అజితనాథుఁడు — జైనతీర్థకరులలో నొకఁడు, (తీర్థకరులుచూడుడు). వీరు రెండవ తీర్థకరులు. వీరిచిహ్నము ఏనుఁగు. వీరు ఇక్ష్వాకువంశ క్షత్రియులు. తండ్రిపేరు జితశత్రువు. తల్లి విజయాదేవి. జన్మస్థానమయోధ్యానగరము. పొడవు ౪౫౦ ధనస్సులు (ధనస్సుమూడున్నరమూర), సువర్ణచ్ఛాయశరీరులు. డెబ్బది రెండులక్షలుఆయువు, గణధర్ సంఖ్య ౯౦, నిర్యాణముం జెందినతావు సుమేరుశిఖరము, (శిఖరీజీ లేక ఆబు పర్వతశిఖరము). ముప్పదిలక్షలకోట్ల సాగర్ అని వీరింగూర్చి చెప్పఁబడినది.

అజితవతి — నది. దీనిని చిన్నగండకి యనెదరు. హిరణ్యవతియనియుం బేరుకలదు. బుద్ధనిర్యాణస్థలమగు కుశనగర (కుశనార) ఇప్పటి కాశియా యనుక్షేత్రమునకు నుత్తరమున సమీపముననే ప్రవహించెడిని. అయోధ్యసంయుక్తరాష్ట్రములోని (U. P.) గొరఖ్పూర్ (గోరక్షకపురము)న తూర్పుగా ముప్పదేడుమైళ్ల దూరమునను బెట్టియాకు వాయువ్యదిక్కునను ఉండును.

అజీజ్నగరు సెటల్మెంటు (ఆదిద్రావిడ క్షేత్రము) — దక్షిణార్కాటు మండలములోని వెప్పూరుగ్రామనివాసులగు నాదిద్రావిడకులమువారు బందిపోట్లు దొంగతనములకు నొక శతాబ్దమునకు పైగా పేరందిన క్రిమినల్ ట్రైబ్సుగా వాడఁబడుచుండిరి. వీరిబాధ దక్షిణమున కారెక్కాలు మొదలు ఉత్తరమున గుత్తిదనుక గల్గుచుండెనని ప్రతీతికలదు. వెప్పూరునందు వీరైదువందల కుటుంబముల వారుండిరనియు వీరుపోలీసు ఉద్యోగుల నిఘాయందుండిరనియుఁ జెప్పంబడినది. క్రీ. వె. ౧౯౧౩ సంవత్సరమున ప్రభుత్వమువారు ౧౫౦౦ యకరములు ప్రదేశమును ప్రత్యేకించి, మనుష్యునకొక యకరముచొప్పున వీరి కిప్పింప, కాలక్రమమున వ్యవసాయవృత్తికిం గడంగి మర్యాదస్థులుగ జీవనముం జేయుచున్నారని తెలియుచున్నది. ఆ యాదిద్రావిడక్షేత్రము ఈయీవికి మూలకారకుఁడగు జిల్లాకలక్టరు గారిపేరిటం బరగుచున్నదట.

అజీమాబాదు — పాటలీపుత్రము చూడుఁడు.

అజీవక బౌద్ధమతశాఖ — గోబాల మఖాలీపుత్రస్వామి చూడుఁడు. మగధదేశము చూడుఁడు.

అజీహోయునగోత్రము — నిధృవగణము చూడుఁడు.

అజ్మీరుపట్టణము — ఇది అజ్మీరు మేవాడలకు ముఖ్యపట్టణము. రాజపుత్రస్థానమునకుం జేరినది. ఈరెండు పరగణాలును బ్రిటీషుఇండియా ప్రభుత్వమువారి కమీషనరుక్రింద నుంపఁ బడినవి. ఇచటి పర్వతమున కజయపర్వతమని పేరనియు నది యొకప్పుడు మేరుత్వము వహించియుంట అజయమేరువని పేరయ్యెననియు, అది నానాఁటికి మారి అజ్మీరుగ నయ్యెననియుఁ నందురు. ఇప్పటి పట్టణము క్రీ. వె. ౧౪౫౯ లో నజయపాలుండను నృపతి నిర్మించెనట. ఆరావల్లీ

పర్వతశాఖయగుచు, నిపుడు తారాపః ముపై అక్బరునిర్మించిన దుర్గము తారాఘడ మను పేరంబరగెడిని. ఉత్తరదిశయందు అనా సాగరమను నొకగొప్ప చెరువును, లోయలోఁ గతిపయదూరమున ఫోయసాగరమను వేరొక గొప్పచెరువును కలవు. వానినుండియె పురము నీటిగొట్టములగుండా జలములం ద్రాగుచున్నది. శంబరసరస్సునుండి తేబడిన ఉప్పువ్యాపారమును, ప్రత్తివ్యాపారమును, నూనెవ్యాపారము నిచట విశేషముగగలవు. నూలుబట్టల నేతయు, రంగుల అద్దకమును ఇచటివి పేరందియున్నవి. ఇచటి రాజ పుత్రుల విద్యాభ్యాసమునకై నిర్మింపంబడిన మేయోకళాశాలయు, పురమందలిప్రభుత్వపు కళాశాలయు, తారాఘడపు కొండపై మఱి దుగ మార్పంబడిన ఒకజైనుదేవళపు నలుబది స్థంభముల పనితనమును (ఇవి యన్నియు వేర్వేరువిధములగు పనితనమును ప్రదర్శించు నవి) ముయినుద్దనుఛిస్తియను మహమ్మ దీయఫకీరుదర్గాయును (మహమ్మదీయుల యాత్రాక్షేత్రము) చౌహానువంశజుఁడగు విశాలదేవునృపతిచే గట్టఁబడిన గొప్ప కళా శాలంజెరపి, మఱిదుగ నొనర్పంబడిన అర్హాయ్ దీన్‌కాజోంప్రాయు నిట దర్శనీయభవన ములు. ఆర్యసమాజ మతస్థాపనాచార్యుఁడనం దగిన దయానందసరస్వతీస్వామి సమాధియు వారేర్పరచిన యంత్రాలయము, అనాధాలయ మును ఆర్యసమాజికులకు యాత్రాస్థలము లుగ నున్నవి. ఇచటికి పదునేనుమైళ్ళ దూర మునందున్న పుష్కరతీర్థమును బ్రహ్మదేవుని ఆలయమును, హిందూతీర్థయాత్రలుగనున్నవి. (పుష్కరక్షేత్రము చూడుఁడు)

అజైకజిహ్వా గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అజ్జరపుఁ బేరయలింగకవి – ఆంధ్ర కవులలో నాధునికునిగఁ బరిగణింపఁబడిన వాఁడు. ఆర్వేల నియోగి బ్రాహ్మణుఁడు. శైవుఁడు. క్రీ. వె. పదునెన్మిదవ శతాబ్ది మధ్యకాలమున నుండినవాఁడట. రచించినది ఒడయనంబివిలాసమను పేరుగల ప్రబంధము. ఇది వైష్ణవ పురాణగాథ.

అటితాళము — ఇందైదు జాతులు కలవు. జాతి (లయ) ప్రాణము చూడుఁడు.

అటార్నీ (Attorney) — అటర్నీ ప్రతినిధి యని భావము. తొల్లింట సాక్సనుల కాల మున నింగ్లాండులో ప్రతిషైరునుండి ప్రము ఖులు సంవత్సరమునకు రెండుసార్లొకచోట కూడి, షరీఫ్ అను అధికారి యుత్తరువుమేరకు కార్యాలోచనలు సల్పుచుండువారట. ఆ సభలకు షరీఫ్ టోర్న్ అనిపేరట. రాను రాను రాలేనివారు తమ ప్రతినిధుల నంపుట వాడుకయయ్యెనట. ఆ ప్రతినిధి కొసంగిన యధికారపత్రమునకు అటర్నీ లేక టోర్న్ అని వాడుకయుండెడిది. రాను రాను తనకుగాను కార్యనిర్వహణమొనర్చు ఉద్యోగి కిచ్చు అధికార పత్రముకు Power of Attorney అనియు, అతనికి అటర్నీ లేక ఏజంటు అనియు వాడుక నిలచెను. అటర్నీ పదము (టోర్న్) పదమునుండియె కల్గినది. ఎటర్నీ చూడుఁడు.

అటుకుల వెంకమ్మ - యోగ్యత విలువ లేక కష్టజీవిగనుండి తిరుగుచుండు స్త్రీని ఆడువాండ్రీపేరున చులకనగా ననుచుండు ఉక్తి. ఇదిస్త్రీలయందుమాత్రము ప్రచారము నందినపదము. బహుశః అటుకుల నమ లుచుండునది యనియో, అటుకులం దంపు

కొనుటకో యీ అటుకులశబ్ద మర్థమిచ్చును గాంబోలు.

అటోల్ద్వీపములు — హిందూమహా సముద్రమున సింహళద్వీపసమీపమునకడ సింహళ ప్రభుత్వమునకుంజెందిన ద్వీపములు. గవ్వలు సముద్రమున దొరకును. కొబ్బరితోటలు కలవు.

అటోల్వేలీ (Atoll Valley) — భూమధ్య రేఖకు త్తరమున నైదుడిగ్రీల ప్రదేశమునుండి దానిదక్షిణమున నిరువదియైదు డిగ్రీల దూరముదనుకను, తూర్పున ౧౩౦ డిగ్రీలు మొదలు పశ్చిమ ౧౮౫ డిగ్రీల వరకును అటోల్ ద్వీపములు పశ్చిమముగా శాంత మహాసముద్రము (Pacific Ocean) నందు అధికసంఖ్యాకములుగనుంట నాప్రదేశమును సముద్రపుటోడలనావికులు 'అటోల్వేలీ' యని వాడుచుందురు. అటోలనిన పవడపు చట్టుచే జుట్టంబడిన ద్వీపములు అనిభావము. (అటోలుద్వీపములు చూడుడు).

ఒక్కొకతరి అటోలునందు చట్టు అంచు గనున్న పగడపుచట్టు గట్టువలెనుండి లోన భూమికింబడులు నీరునిలచి సరస్సువలె నగును. దానికి 'లెగూన్' అనియెదరు. అంచులపై తరుచు కొబ్బరి, ఈత, తాడిచెట్లు చక్కగ పుట్టిపెరిగియుంట కన్పించుచునే యుండును.

అట్టుడికినట్లు - ఏదేని విడ్డూరముగాని, ఒకనివల్ల కల్గిన లేక కల్గనున్న తాపము, వేదనలకుగాని, ప్రజాసంక్షోభమునకు అట్టు ఉడికినట్లు ఉడుకుచున్నది అనియెదరు. ఉడుకుట యన నిట మనశ్శాంతిలేని వేదనం జెందియుంట యనిభావము.

అట్లతద్ది (తృతీయతిథి) — ఆశ్వీజ బహుళ తృతీయ. బాలికలు తెల్లవారు జామున మేల్కాంచి, భుజించి,యాటలాడుకొని పిదప గౌరీదేవింబూజించి, అట్లను నివేదన మొసర్తురు. వ్రతదినము. (పండుగలు, పర్వదినములు, వ్రతతిథులు చూడుడు.)

అట్లాంటిక్కు మహాసముద్రము — ఈ మహాసముద్రము ఉత్తరమున నుత్తర ధృవసాగరము మొదలు దక్షిణమున దక్షిణ ధృవసాగరముదనుక వ్యాపించియున్నదనియు, దీని పొడవు తొమ్మిదివేల మైళ్లకన్న నధికమే యుండుననియు నందురు. దీని సర్వసామా న్యపు వెడలుపు (మొరాకోదేశము ఫ్లోరిడాల నడుమ) మూడువేల ఆరువందల మైళ్లుండు ననియు, గ్రీనులాండు నార్వేదేశముల నడుమ దీని వెడలుపు ఎన్మిదివందల మైళ్లుండుననియు అంచనావేయఁబడినది. ఇంక బ్రెజిల్ దేశపు తీరమునుండి ఆఫ్రికాతీరమునకు దీనివెడలుపు పదునేనువందల మైళ్లందురు. ఇది యిక్కా లమున వాయువిమానములు దాటు మార్గ ముగ నున్నది. ఈ మహాసాగరము లోతు సర్వసాధారణముగ పదునేనువేల అడుగుల లోతని అంచనావేయుంబడియున్నది.

ఈమహాజలరాశియందు ఐర్లాండుద్వీపము నుండి న్యూఫౌండ్లాండున కరుగు మార్గమున నీటమున్గిన యొక పర్వతపఙ్క్తి కలదనియు దానియెత్తు సముద్రపుటడుగు భూమట్టము నుండి ఆరువేలు మొదలు పదివేల అడుగుల ఎత్తుండి నీట మున్గియున్నదనియు నందురు.

అట్లువండే అమ్మకు ఆర్గురు అమర్ష వలెనా? — చేతగానితనమును సూచించు సామెత. కొలదిపాటికార్యమొనర్ప అధిక

సాహాయ్య మాశించుటయని భావము. ఆంధ్రలోకోక్తి.

అడకొత్తులోనిపోక — అడకొత్త లేక అడకత్తెర యన పోకలం గత్తిరించు కత్తెర. అపాయకరమగు నిరుకునందుండుట యని భావము.

అడగనిదీ చెప్పరాదు, అడిగినఁ జెప్ప వలసినది దాచరాదు — ఆంధ్ర లోకోక్తులు.

అడవి అనటి (లేక అరటి) — చెట్టు. వనౌషధి. లా. Musa Sapientum. ఆంగ్ల. Wild Plantain. సం. కాష్ఠకదళీ, ఫలాఢ్యా, సుకాష్ఠా. దీని కాయకూర-గురుత్వము, నీరసము, శైత్యము, శ్వాసలం గల్గించును. వీర్యవృద్ధిగల్గించును. పైత్యము, తాపము, శోష, విదాహముల నడంచును. దీనిపండు-గురుత్వము, చలవ, అగ్నిమాంద్య ములం గల్గించును. రక్తపైత్యము జేయును. దీనియాకునందు భోజనము- చలవ, అగ్ని మాంద్యములం గల్గించును. దీనిదుంపరసము- రక్తపైత్యము నడంచును. దీనికి విరుగుడు- పండుపైతొక్క, పంచదార, ఏలకులు, మిరియాలు, తేనె, పోగడపండ్లు, ఉప్పు, అల్లము, నెయ్యి.

అడవి ఆముదపుచెట్టు — (వనౌషధి) లా. Jatrpoha Curcas. ఆంగ్ల. Angular Leaved Physic Nut లేక Country Croton Shrub. దీనిని పెద్దనేపాళమనియు నందురు. సం. ఏరండ, కానన లేక కానన ఏరండ. పెద్దనేపాళపు పాలు మర్దనచేసిన వాతములు, మేహవాత ములు హరించును. పుండ్లను మాన్పును, చర్మరోగముల నడంచును. మాను చెక్కగ దంచి ఆముదముతో వెచ్చజేసికట్టిన వాపులు, పోట్లు, మేహవాతపు నొప్పులు మానును. ఆకులు నూరి ఆముదములో వెచ్చజేసి కట్టిన, కురుపులు మానును లేక చితుకును. చర్మ రోగములు, తామర, గజ్జి మానును. మేహ వాతపునొప్పులు శాంతించును.

వేరు చూర్ణము ఉదరరోగముల గుదు ర్చును. గింజలు విరేచనము గల్గించును. దీనికి విరుగుడులు నెయ్యి, పసపు, తంగేటి చిగుళ్లు, తుమ్మ, చంద్ర, మునగ చెక్కల రసములు, నీరుల్లిపాయల రసము, వసకాల్చిన మసి, ధనియాలు, కలకండనూరి కల్పినపెరుగు.

అడవికందచెట్టు (దురదకందచెట్టు)- లా. Dracontium Polyphyllum. ఇది దురదగల్గి యుండును. దుంపనూరి పైనవేసికట్టిన వాతనొప్పులు, మేహవాత నొప్పులు శాంతించును. వాపుతగ్గును. వేడిచేయుపదార్థము. దీపనముగల్గించును. దుంపఉడికించి తినిన రక్తముపడుమూలవ్యాధి శమించును. శరీరము స్థూలముగుట తగ్గును. దగ్గులును తగ్గునని చెప్పుదురు. దుంప నుడికించికట్టిన విషపురుగులుఁగల కురుపులు, నేత్రవ్యాధులు మానును. దీనికి విరుగు డులు :— ౧. నెయ్యి, ౨. పులుసువస్తువులు, 3. బెల్లము, ౪. తమలపాకులు. కంద చూడుఁడు.

అడవికాకరకాయ — లా. Momordica Charantia. సం. వనకటిల్ల. కాకజేయుపదార్థము. త్రిదోషములు, సమస్త విషములు, శ్వాసకాసలు, మూలవ్యాధి, సమస్తక్రిములు, వ్రణములు, హరించును. కుష్ఠురోగమును నిలుపునని కొందర నెదరు.

అడవిగగ్గిరచెట్టు గగ్గెరచెట్టు అడవి గగ్గెర, నల్లగగ్గెర సాదా లేక తెల్లగగ్గెరని త్రివిధములు. అన్నిటికి గుణమొక్కటియె. లా.Ocimum Ballatum, సం. కపిద్ధార్జున సుముఖ, గరఘ్నక. ఈచెట్టుయొక్క వేరు, ఆకులరసము, వేడిచేసి తాపము గల్గించును. దుర్గంధమునడచి నిద్రగల్గించును. కఫము, వాతము, రక్తపైత్యము, శ్వాసకాసలు, విష ములు, పార్శ్వశూలలు, ఉబ్బులు, వాపులు, హరించును. బుద్ధికి వికాసము, బలము లొసంగునది.

అడవింగాసినవెన్నెల — నిరర్థకమని భావము. ఎవ్వరికినుపయోగింపనిదని భావము ఆంధ్రలోకోక్తి.

అడవిగోధుమలు—లా. Coix Barbata ఆంగ్ల Wild Wheat. సం.గవేధురా-గంధ్ర. వెగటుగనుండి కఫ, వాత, మూత్రకృచ్ఛ్ర, హృద్రోగముల శమింపజేయును.

అడ్డదిడ్డము – సరియగు మార్గమున నడచుచుండమిం దెల్పుపదము.

అడ్డసరపుచెట్టు — లా. Adhatoda Vasika & Justicia Adhatoda, ఆంగ్ల Malabar Nut. సం. వాసికా,వైద్యమాతా అటరూష. దీనివేరు ఆకు చేదువెగటులం గల్గియుండును. చూర్ణముగను కషాయము గను దీనిని వైద్యులు వాడుదురు. దీనికషా యము, ఆకు, వేరు, పువ్వులు - దగ్గు, ఎగు పులు, ఉబ్బసపుదగ్గు, వగరుపుదగ్గు, క్షయ, అన్నినొప్పులు, వరసజ్వరములు, క్షయలు, పశువులరోగములునివర్తింపజేయును. మూత్ర నిరోధమునడలించును. నీళ్లవిరేచనములు, రక్తవిరేచనములు, జిగటవిరేచనములు, నివర్తించును. పువ్వులుకండ్లపైవేచి కట్టిననేత్ర రోగములు శాంతించును. చెక్కయొక్కపాగ ఉబ్బసపుదగ్గుల నివర్తించును.

అడ్వాన్సులు (Advance) — (వాణిజ్య పరిభాషాపదము) ముందుగానే ఒనర్ప బడిన ప్రతిపనికీ అడ్వాన్సు అనిపేరు. స్టీమరులో గొంపోవలసిన సామానులమోత సొమ్మును ముందుగా చెల్లించిన సొమ్మును Advance Freight అనిపేరు. కొనవలసిన సరకులకీయదగు విలువయందలి కొంతభాగ మును ముందుగనే చెల్లించుటకు Advance Payment అనిపేరు. చేయవలసిన వ్యయ ములకుగాను, ఏజంటుకు జీతములక్రింద నౌకర్లకు ముందుగా నీయబడిన సొమ్మును Advance లేక Advance Payment అనిపేరు.

అడిగేవారికి చెప్పువాఁడులోకువ— అడుగుటయన, పరీక్షచేయుచు అడుగుట యని భావము. ఆంధ్రలోకోక్తి.

అడిదము బాలభాస్కరుఁడు — ఆంధ్రకవులలో నాధునికుడుగఁ బరిగణింపఁ బడినవాఁడు. ఈతఁడు అడిదము సూరకవి తండ్రి. ఈతడు రచించినది శుద్ధాంధ్ర రామాయణము. ఈగ్రంథము గానరాకు న్నది. అడిదము సూరకవిగారి కుమారుఁడు, భాస్కరుఁడు.

అడిదము సూరకవి — (పేరు సూరప రాజు) ఆంధ్రకవులలో నాధునికుఁడుగఁ బరిగ ణింపఁబడినవాఁడు. విజయనగర సంస్థానా ధీశుండగు పూసపాటి విజయరామగజపతి మహారాజాస్థాన విద్వాంసుఁడు. నియోగి బ్రాహ్మణుఁడు. తండ్రిపేరు బాలభాస్కరుఁడు.

ఈతఁడనేక చాటుధారలు రచించినవాఁడు. తిట్టుకవియని పేరందినవాఁడు. "సూరకవి. తిట్టు కంసాలిసుత్తిపెట్టు" అని చెప్పుకొనిన వాఁడు. ఈతడు రచించిన గ్రంథములు ౧. చంద్రమతీపరిణయము (దీనిని కవిజనరంజనమని వాడుచున్నారు. కొందరు దీనిని పిల్లవసుచరిత్రమని పేరందిన గ్రంథమందురు) ౨. కవిసంశయ విచ్ఛేదము (లక్షణగ్రంథము). ౩. ఆంధ్రచంద్రాలోకము(అలంకారగ్రంథము) ౪. ఆంధ్ర నామశేషము (పద్యరూపక నిఘంటు), ౫. రామలింగేశ్వరశతకము.

ఇందు ఆంధ్రనామశేషము పైడిపాటి లక్ష్మణమంత్రి విరచిత ఆంధ్రనామసంగ్రహములోలేని ఆంధ్రపదములంగల్గి యున్నది. అడిదము సూరకవిగారి సంతతివారమని చెప్పుకొనువారివి కొన్ని కుటుంబములు కలవు. వారి తొల్లింట యింటిపేరు మద్దూరి లేక మోదుకూరివారని యుండె ననియు, ఒక ఖడ్గము (అడిదము) తమ పూర్వులకు బహుమానమీయఁబడినకతన యంతటినుండి వారి కడిదమువారని యింటి పేరుగ వాడుకయయ్యెననియు చెప్పుదురు. అడిదమువారి కాపురము విజయనగరముకడ నున్న పూసపాటిరేగగ్రామము. వీరిది వశిష్ఠ గోత్రము.

అడిదానవుఁడు — అంధకుని కుమారుఁడు. కామరూపి. తనయిచ్ఛవచ్చినపరూమున దా మరణించుశక్తి తనకుంగలుగునటులను, యుద్ధమున మరణింపకుండునటులను, వరములందిన వాడు. ఒకతరి పార్వతిరూపమునశివునిమోసము చేయరా నాతఁడెరింగి, వధించెనని చెప్పఁబడినది.

అడియాశ పొడిదుఃఖము — అడియాశ యనిన కల్లునవెడి యాశయనియు, ప్రత్యాశ యనియు నర్థములు. దురాశ లేక పేరాశయని భావము. తగని యాశయని యెరుంగునది. ఇంకఁ బొడిదుఃఖమనిన తనదికాక, అన్యులనుభవించఁదగినది తా మోహావశమున ననుభవించు దుఃఖమునకుఁ బొడిదుఃఖమనియెదరు.

అడుగులోనే హంసపాదు — ప్రారంభముననే తప్పుపడుట యని భావము. ఆంధ్ర లోకోక్తి.

అడుసులో స్థంభము — ఎటుత్రిప్పిన నటు తిరుగునది. ఎటు జరపిన నటు జరుగునది యని భావము. లోకోక్తి.

అడ్వొకేటు (Advocate)— లాయరనియు, న్యాయవాదియనియు భావము. స్కాట్లాండు దేశపు ఎడ్వొకేటు ఇంగ్లాండుదేశపు బారిస్టరుతో సమానుఁడని చెప్పఁబడినది. భరత దేశమందలి అడ్వొకేటులు న్యాయవాద వృత్తిగైకొనిన B. A., B. L. లేక B.A., LL. B. పరీక్షయం దుత్తీర్ణులైనవారుగ నున్నారు.

అణిమాద్యష్టసిద్ధులు అష్టసిద్ధులు. సిద్ధులు చూడుఁడు.

అణిమాసిద్ధి సిద్ధిసిద్ధులు చూడుఁడు.

అణురపివిశేషోఽధ్యవసాయకరః ఇతిన్యాయః — వాదమున రెండు లేక మూఁడు సంగతులలోఁగల అణుమాత్రపు భేదమైనను వానికి భేదముగల్గింపజాలెడినని భావము.

అణువు — అత్రిసంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. యయాతిమహారాజు పుత్రుఁడు. కుమారునిపేరు సభానలుఁడు.

అణుహుండు (నపుండు) — చంద్రవంశ క్షత్రియుండు. నహుషుని సంతతివాండు. యయాతి సుతుండగు పూరునిసంతతి. తండ్రి ... ండు. భార్యపేరు కృతి. ఈమెను కీర్తిమతి యనియు నందురు. ఈమె శుకుని కూతురని చెప్పంబడినది. బృహచ్ఛేషుని సంతతి వాండనియుం జెప్పఁబడినది.

అతలము — తెల్లనికాంతిఁగల్గిన యొక అధోలోకము. ఇందు పన్నగములు నివసించునని చెప్పఁబడినది.

అత్తచచ్చినదని కోడలేడ్చినట్లు — ఆంధ్రలోకోక్తి.

అత్తచచ్చిన ఆరునెలలకు కోడలికి దుఃఖమువచ్చినట్లు ఆంధ్రలోకోక్తి.

అత్తచేజారినది అడుగోటికుండ, కోడలుచేజారినది క్రొత్తకుండ — అధికారముండినవారు చేసినది తప్పుగా పరిణమించదనియు, అధికారము లేనివారు చేసినది తప్పుగా లెక్కింపఁ బడుననియు భావము. ఆంధ్రలోకోక్తి.

అత్తచేసినపనుల కారడులులేవు — ఆరడి యన రవ్వ లేక రట్టు. ఆంధ్రలోకోక్తి.

అత్తనెత్తినిచేతు లంగటివికళ్లు — అనగా కోడలు, అత్తకుం దలంటుట యని భావము. ఆంధ్రలోకోక్తి.

అత్తపత్తిచెట్టు — నిద్రభంగి చూడుడు.

అత్తమంచీ, వేము తీపూ ఉండదు — వేము = వేపచెట్టు. ఆంధ్రలోకోక్తి.

అత్తలేని కోడలుత్తమురాలు; కోడలు లేని అత్త గుణవంతురాలు — ఆంధ్రలోకోక్తి.

అత్తలూరి పాపరాజుకవి — ఆంధ్రకవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. శైవుఁడు. కౌశికసగోత్రము. తండ్రిపేరు శ్రీగిరిరాజు. తాతపేరు అక్కరాజు. రచించినది చెన్న బసవపురాణము. దీనిని కందుకూరి అమృతలింగామాత్యునకుం గృతియిచ్చెను.

అత్యంతపరాజయాద్వరం సంశయోపీతిన్యాయము — పూర్తిగ నోడుట బయల్పడుకన్న సంశయగ్రస్తముగ వదలి వేసినట్లు ఉంచుట శ్రేయమని భావము. ఇట్టి అర్థమిచ్చునదియె. "సర్వనాశేసముత్పన్నే అర్ధంత్యజతి పండిత రితి" న్యాయము ఒకటి కలదు. (అంతానాశనమగుటకు బదులు బుద్ధిమంతుఁడు సగమైనను వదలి తప్పించుకొనునని యర్థము). దీనినే "సముత్పన్నే అర్ధమ్" ఇతిన్యాయము అనియు వాడుచుందురు.

అత్యంతబలవంతోపి (పౌరజానపదాజనాః) దుర్బలైరపి బాధ్యన్తే పురుషైః పార్థివాశ్రితై రితి న్యాయము — బలహీనులైనను ప్రభువునాశ్రయించిన బలముచే బలవంతులం బాధింపగల్గుదురు. అది ప్రభుబలముగాని వారి స్వబలముకాదని భావము.

అత్యంతాభావము — అభావములు చూడుఁడు.

అత్సారి, ఆత్సారి గోత్రము — కపి ఉపగణము చూడుఁడు.

అత్తా ఒకరింటికోడలే — ఆంధ్రలోకోక్తి.

అతికాయుఁడు— రావణుని సుతుఁడగు. రక్కసుఁడు. బ్రహ్మవలన అవధ్యమను కవచము నందినవాఁడు. సంగరమున శ్రీరామ సోదరుండగు లక్ష్మణునిచే నిహతుఁడైన వాఁడు. తల్లి ధాన్యమాలిని. బ్రహ్మనుండి దివ్యాస్త్రము, కవచము, రథము, (వరుణుని జయించి) వారుణపాశములం బడసినవాఁడు.

అతిరేక అత్యగోత్రము — జాతుకర్ణ్యగణము చూడుడు.

అతితృష్ణా నకర్తవ్యా తృష్ణాం నైవ పరిత్యజేత్ — ఇది సంస్కృతలోకోక్తి అత్యాశకూడదనియుఁ బూర్తిగా నాశవదలుట (అనగా నిరాశ) తగనిదనియుభావము.

అతిదేశన్యాయము — ఏదేశమునందుఁ దానుండునో, ఆదేశాచారపు మర్యాదను బాహ్యమునకు జాగ్రత్తగా నవలంబించి నడపఁదగునుగాని, దానికి తాను దాసునివలె అతి తగదని భావము. "అతి సర్వత్ర వర్జయేత్"ను సంస్కృత లోకోక్తికి నిదియే యర్థము.

— తర్కశాస్త్రమునం దతిదేశ మైదువిధములు. ౧. శాస్త్రాతిదేశము- "నిత్యముతో సమముగ శేష" మనుతరి సమశబ్దముచేత నతిదేశమనియు, ౨. కార్యాతిదేశము- "అప్రయజాస్తాః" అనుతరి కార్యనిషేధమువలన దర్శపూర్ణిమాసధర్మమునం దతిదేశమనియు, 3. నిమిత్తాతిదేశము- వికూతిమేద్గచరుయాగమున, వ్రీహా (కార్యము) చేయు ముద్గములందు (వ్రీహి) కార్యనిమిత్తత్వమువలన ప్రోక్షణాదిధర్మములు కల్పనముచేయఁబడుట నిమిత్తాతిదేశమనియు, ౪. వ్యపదేశాతిదేశము-"మాసమగ్నిహోత్రం జుహోతి" యనుతరి నెలదనుక జేయందగిన అయనయాగము. "అగ్నిహోత్రపదవ్యపదేశతః" అగ్నిహోత్రపదమునకు ధర్మాతిదేశమనియు, ౫. రూపాతిదేశము-"యజమానాద్భిన్నోయూపః" అనుతరి . యూపమున యజమానత్వభిన్నజ్ఞానము కలుగుం గాన యజమానధర్మమునకు దానియొక్క పరిమాణమునం దతిదేశమనియు చెప్పఁబడినది.

అతిధన్వుఁడు — శునకర్షి వంశస్థుఁడు. శిష్యుండగు ఉదరశాండిల్యునకు, ఉద్గీదవిద్యనెంతవఱకు మఱువకుందురో అంతదనుక నైశ్వర్యవంతులుగ నుందురని బోధించిన వాఁడు.

అతిథి — అధ్వయోగేన ఆగంతుకే (గృహాగతే) అతిథిః అని నిర్వచింపఁబడినది. అన్యగ్రామమునుండి మార్గాత్తువచ్చినవాఁ డతిథి. ఈతండు ప్రియుఁడైనను, వైరియైనను, మూర్ఖుఁడైనను, పండితుఁడైనను పూజ్యుఁడనిభావము. వైశ్వదేవానంతరము ఎవ్వరేని అతిథులే తెంతురేమోయని ద్వారమున ముహూర్తకాలము నందెన్మిదవభాగకాలము (అనగా పంద్రెండు మినిట్ల కాలమని భావము). నిరీక్షించి మఱియు భుజింపవలయునని చెప్పఁబడినది. (ముహూర్తము — అభ్యాగతి చూడుఁడు).

అతిథిమహారాజు — తండ్రి పేరు కుశుఁడు పితామహుఁడు శ్రీరాముఁడు.

అతినాముఁడు — చాక్షుషమన్వంతరమున సప్తమహర్షులలో నొకఁడు.

అతిబల మహాబల విద్యలు — విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులను యాగసంరక్షణార్థియై తనవెంటం గొంపోవుచో శ్రీరామునకు అతిబల మహాబలయను రహస్య విద్యలను నేర్పినట్లుఁ జెప్పబడినది. అతిబల మహా

బల అనువారు విధాత పుత్రికలు. తెలుచున్నది.

అతిబాహుండు — కశ్యపపుత్రీయైన ప్రాధకుఁ బుట్టిన గంధర్వులలో నొకఁడు.

అతిభానుఁడు — శ్రీకృష్ణునకు సత్యభామ యందుఁ గల్గిన సుతులలో నొకఁడు.

అతిమధురము — యష్టిమధుకము చూడుఁడు.

అతిమూత్రము — ఆంగ్ల. Diabetes. దీనిని బహుమూత్రమనియు నందురు. శరీరము మేహాగతమై మూత్రము విస్తారము వెడలు జబ్బు. ఇందు మధుమేహమని వేరుజాతి జబ్బుకలదు. బహుమూత్రరోగులకు రాచపుండ్లగును.

అతిరథుఁడు — అంగదేశమేలిన భూపతి. తండ్రి సత్యకర్ముఁడు. చంద్రవంశక్షత్రియ కులము. రోమపాదుని సంతతివాఁడు. అతిరథుని భార్యపేరు రాధాదేవి గాన కర్ణునకు రాధేయుఁడని పేరు కల్గెను. గంగా తీరమున కుంతీసుతుండగు బాలునిగాంచి, కొంపోయి పెంచుకొని అతిరథుఁడు కర్ణుఁడని పేరిడిమెను.

అత్రిరహస్యము బట్టబయలు — ఆంధ్ర లోకోక్తి.

అతివసచెట్టు — లా. Aconitum Heterophyllum. ఆంగ్ల. Indian Atees (Root). సం. అరుణా, అతివిషా, ఉపవిషా. దీని వేరును వైద్యులు చూర్ణము కషాయము మొదలగు పలువిధముల నుపయోగింతురు. కారము, చేదు రుచులం గల్గి అరుచి, దాహము, దగ్గు, శ్లేష్మశైత్యములు, ఆమాతిసారము, అగ్నిజ్వరములు, వ్రణములు, దద్దురులు, కామిలరోగము, గ్రహణి హరించును. జీర్ణముజేయును. పైని గంధముతీసి లేపనముచేయుటవలన వాపులు తీయును.

అతివ్యాప్తిదోషము — లక్షణత్రివిధము చూడుఁడు.

అతిసారము — విరేచనములు మితిలేక నానారకములుగాను, వికృతిగా నగు జబ్బు.

అత్రి గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

అత్రి నక్షత్రము లేక గోళము — నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుఁడు.

అత్రిపుత్రికా పుత్రుల (దౌహిత్రుల గణము — (౬) అత్రిమహర్షి పుత్రికా పుత్రులు ౧౧ గోత్రర్షులీసంతతిలో జేర్పఁబడిరి. కాత్యాయన మాత్స్యసూత్రోక్త గోత్రములు ౧౧—౧. కాలేయ, ౨. కేరేయ, 3. కాథేయ, ౪. పుత్రిక, ౫. బాల్య, ౬. వామరథ్య, ౭. వాలేయ, ౮. శైభ్రేయ, ౯. సాంభేయ, ౧౦. సౌబేయ, ౧౧. హాలేయ. ఈ (అత్రిపుత్రికాపుత్రుల) గోత్రములు ౧౧ కుఁ బ్రవరరూపములు ౪-౧. ఆత్రేయ, వామరథ్య పౌత్రిక. ౨. ఆత్రేయ, వామరథ్య, వాలేయ. 3. ఆత్రేయ, వామరథ్య, కౌబేయ. ౪. ఆత్రేయ, వామరథ్య, సాంభేయ.

అత్రిమహర్షి — బ్రహ్మమానసపుత్రుఁడు. భార్య అనసూయాదేవి. తపోమహిమచే బ్రహ్మాంశమున చంద్రుని, విష్ణ్వంశమున దత్తాత్రేయుని, రుద్రాంశమున దూర్వాసమహర్షిని సుతులుగఁ గనినవాఁడు. అరణ్యవాసమున సీతాదేవితో శ్రీరాముఁడు

దండకారణ్యమున అత్రియాశ్రమమున కరుగుతరి అనసూయాదేవి సీతాదేవికి స్త్రీధర్మములుపదేశించి,దీవించి, సౌమంగల్యరక్షణకుఁగాను అంగరాగమాల్యవస్త్రాభరణములొసంగినటులఁ జెప్పఁబడినది.

అతీత జాతిప్రజలు — వీరు గుజరాతు ప్రాంతములందు కచ్ఛిదేశమునఁ గన్పించుచున్నారు. అజోపాల్, కళ్యాణేశ్వరము, కోటేశ్వరము, అనుతావులు వీరికి ప్రధాన స్థానములు. వీరిశాఖంగూర్చి సరిగా తెలియరాకున్నది. వీరిలో బ్రహ్మచారు లనంబడు వారు మఠదారులను పేరున వాడంబడుచుందురు. గృహస్థులు ఘర్బారీలనంబడుదురు. వీరుశివభక్తులు, పునర్వివాహములున్నవారు.

అతీత మహిషీ స్నేహ న్యాయము — ఒకఁడు గృహస్థుగా నున్నప్పు డొకగేదెను పెంచుచుండెనట. దానిపై నతనికి చాల యాపేక్ష. పిదప నాతఁడు సన్యాసాశ్రమము స్వీకరించియుఁ గేదెపై ప్రేమ వదలకుండెనట. విరాగము చాలక ఆశ్రమము చెడినదని భావము.

అతీతము (గ్రహలయ) — గీతము నడచిన పిదప తాళము నడచుటకు పేరు. ఇది సంగీతశాస్త్రమున దశప్రాణములలో నొకటియగు గ్రహము (లయ) నందుగల నాల్గు భేదములలో నొకటి. గ్రహలయ, దశప్రాణములు చూడుఁడు.

అతీశ (భిక్షువు) దీపంకరుఁడు — వంగీయుఁడగు బౌద్ధభిక్షువు, తంత్రశాస్త్రముం జక్కఁగఁ జదివినవాఁడు. ౧౦౩౮వ సంవత్సరము ప్రాంతముల టిబెట్టుదేశమున కరిగి లామాధర్మముల నభ్యసించి, యచటి పిశాచధర్మముల నిరసించి, మతబోధ గావించుచుండినవాఁడు. ఈయన యనుచరవర్గశాఖకు గెలుగ్ అని పేరుకల్గెనట. పలుగ్రంథము లితని విధానబౌద్ధమున కితఁడు రచించిన వాఁడు. పెక్కుగ్రంథములను భాషాంతరీకరించెను. ఈమహాత్ముని గ్రంథములందు బోధిపంథప్రదీపమనునది ముఖ్యగ్రంథము. క్రీ. వె. ౧౦౫౪ లో నేటాంగునందు నిర్వాణపథమందెను. ఈమహనీయుని సమాధిపై స్థూపము నిర్మింపఁబడినది.

అతీశుఁడు — టిబెట్టుదేశమున సన్యాస (భిక్షు) ధర్మములను సంస్కరించిన బౌద్ధ సన్యాసి. వంగదేశము చూడుఁడు.

అతుకులకాపురము, చితుకులమంట ఆంధ్రలోకోక్తి.

అథనాసియస్ (Athanasius) — గ్రీకు నామము, అమృతుఁడు అని యర్థము. పురుష నామము, క్రైస్తవనామములు చూడుఁడు.

అథెన్సుపట్టణము — గ్రీసుదేశపు రాజధాని (గ్రీసుదేశము చూడుఁడు). ఇది అతీనా దేవిక్షేత్రమగుట నామెనుండియే యీపేరు ఏర్పడినది.

అథెలిటిసిజమ్ (Athleticism) — శరీర వ్యాయామకళ. ఇది పలుదెరంగులు.

అథెల్స్టన్ (Athelstan) — ట్యూటానిక్కు పేరు. Noblestone అని యర్థము. శాక్సనురాజులలో నొకని పేరు. ఇతఁడు Alfred the Great మనుమఁడు (ప్రసిద్ధుఁడు). పురుషనామము, క్రైస్తవనామములు చూడుఁడు.

అథెల్వోల్డు (Athelwold) — ట్యూటానిక్కు పేరు, Noblepower అని యర్థము.

పురుషనామము, ... వ నామములు చూడుఁడు.

అదగ్ధదహన న్యాయము — కాలనిదానినే గాల్చుగాని, కాలిపోయిన దానిం గాల్చదని యర్థము. అనగా బాగున్న వానికే బాధలుగాని, చెడిపోయిన హీనున కేబాధలు నుండవని భావము.

అదర్శావళి పర్వతపంక్తి — దీనినిప్పుడు ఆరావళి (Aravali Mountains) యను చున్నారు. ఇవి ఆర్యావర్త దేశమునకు పశ్చిమపు టెల్లగా పరిగణింపఁబడినవి. (వశిష్ఠ సంహిత ౧-౮). మరియు నిందే యీ పర్వత పంక్తికి వినాశనపర్వతమని వాడుకఁగలదని చెప్పఁబడినది.

అద్దంకిసీమ — ఆంధ్రదేశమున గుంటూరు మండలము, నెల్లూరు మండలముల భాగముల నేలిన రెడ్డిరాజులకు రాజధానియై యుండెను. అద్దంకి సుప్రసిద్ధగ్రామము. ఈప్రాంతదేశమున కద్దంకిసీమయనిపేరు. దీని కొకప్పుడు విదర్భ దేశమని పేరుండెనట. కాని ఇది దమయంతి జన్మదేశమగు విదర్భదేశము గానేరదు (విదర్భదేశముచూడుఁడు) (బిదర్ చూడుఁడు). అద్దంకిగ్రామము గుండ్లకమ్మనదీతీరము. ఇట (ఓరుగంటి) ప్రతాపరుద్రసుతుఁడగు హరి పాలుఁడు బాగుచేయించిన (పాడుపడిన) దుర్గమున్నదందురు. మందపాటివారు వసించుచు నీసీమ నేలిరట. అద్దంకి ధాన్యపు వర్తకస్థలముగ నున్నది.

అద్దంకి గంగాధరకవి — ఆంధ్రకవులలో మధ్యకవులందుఁ జేర్కొనఁ బడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు వీరరాజు. గంగాధరకవి గోల్కొండ నవాబగు మల్కిభరామ్ (మాలికిబ్రహీమ్ ఉల్ములుకు) యాస్థానమున కవియైయుండినవాఁడు. ఇతఁడు తపతీ సంవరణమను శృంగారప్రబంధము రచించి తన ప్రభుండగు మల్కిభరాము నవాబునకుం గృతినిచ్చెను. క్రీ. వె. ౧౫౫౨ మొదలు ౧౫౮౩ కాలము, కృతిభర్త పరిపాలన కాలముగాన ఆనాఁటివాఁడని చెప్పవలయును. మల్కిభరాము బాల్యమునందు విజయనగరమున రామరాజు రక్షణయం దుండెనట. అత్తరి సంస్కృతాంధ్ర భాషాపరిజ్ఞానము సంపాదించెనట.

అద్దము — భరతదేశము యాదికాలము నుండి అద్దము నెరుంగనిదికాదు. గాజులు స్త్రీలు చేతులకుం ధరించుట యాదికాలము నుండియు సౌమంగల్యలక్షణముగ నెన్నఁ బడుచున్నది. అద్దములు దైవారాధనమునందు హిందువులకు ముఖ్యము. ఈజిప్టుదేశమున తొలుత నద్దము చేయఁబడెనని పాశ్చాత్యులనుచున్నారు. ఇది క్రీ. పూ. ౧౫౧౦ సంవత్సరప్రాంత మనియెదరు. అద్దముం గరగించుటకు సెంటిగ్రేడు థెర్మామీటరు ౧౨౦౦ మొదలు ౧౫౦౦ వరకు ... కావలసియుండును. ఇక్కాలమున పాశ్చాత్యుల కీవిద్య హస్తగతమైనది. అద్దములం దనేకజాతులు, ననేకరంగులు కలవు.

అద్దములోని మూట — అద్దములోఁ బ్రతిఫలించు మూటయొక్క నీడయనిభావము. ఆంధ్రలోకోక్తి.

అదావన్తేచయన్నాస్తి వర్తమానే౽పి తత్తథా ఇతిన్యాయము — పుట్టనివాఁడు గిట్టనివాఁడు జీవించనివాఁడే యని భావము. అనగా నాద్యంతముల నున్కి లేకుండెనేని, ఆద్యంతములకు మధ్యకాలమునందును

ఉన్కి లేకుండుటని భావము. ఆదియందు ఉన్కి జన్మమనంబడును. అంత్యమందు ఉన్కి నాశనమనంబడును. వీనియం దున్కి లేకుండిన మధ్యకాలమున నున్కెట్లు పొసఁగును? ఉన్కియె యుండదనుట కీన్యాయము వర్తించును.

అద్రాపిగోత్రము — సంకృతి ఉపగణము చూడుఁడు.

అదితి — దక్షప్రజాపతి కుమార్తెలలో నొకతె. కశ్యపునిభార్య. ఈమె సంతతివా రాదిత్యులనంబడిరి. (కశ్యపుమహర్షి భార్యలు చూడుఁడు).

అదితివనము కురుక్షేత్రవనములలో నొకటి.

అదిరాదు ఇదిపోదు ఆంధ్రలోకో

అదుగోవులంటె ఇదుగోతోకన్నట్టు నిజస్థితిని బరిశీలనఁజేయని వాగ్వ్యయమని యర్థము. ఆంధ్రలోకోక్తి

అదురుటంగూర్చిన శాస్త్రము — చలనశాస్త్రము చూడుఁడు.

అదృశ్యన్తి (అరుంధతి) — వశిష్ఠు భార్య యగు నరుంధతి కీపేరుగలదు. మరియు శక్తి భార్యకును అదృశ్యన్తియని పేరు. ఈమె కుమారుఁడు పరాశరుఁడు, పారాశర స్మృతి యను ప్రసిద్ధధర్మశాస్త్ర గ్రంథము రచించిన వాఁడు. విజయనగర సామ్రాజ్య నిర్మాతయగు మాధవాచార్యుండు పరాశరస్మృతికి వ్యాఖ్య రచించెను. అదియిప్పుడు పరాశరమాధవీయ మను పేరఁబరగుచున్నది. ఈసందర్భమున వేదవ్యాసుని మనుమఁడు పరాశరుఁడని తెలియఁదగినది.

అదృష్టపాదపేదేశేపరండోఽపిద్రుమాయతేన్యాయము — చెట్లులేని దేశములో నాముదపుచెట్టే మహావృక్షము. గోవులులేని యూరిలో గొడ్డుగేదెయె గోమాతయనిపించుకొనును. ఆంధ్రలోకోక్తి.

అద్దెకువచ్చినగుఱ్ఱములు అగడ్తలు దాటునా? — ఆంధ్రలోకోక్తి.

అద్వైతసిద్ధాంతము — ఇది భరతదేశము నందెక్కువగా వ్యాపకమునంది యున్న మతము. సృష్ట్యాదిగ భక్తికింబిదప నేర్పడిన మతమిదియని పెక్కండ్రు పరిశీలకులు తలంచుచున్నారు. ఇది షడ్వైదికమతములలో నొకటి. దీనినింకను వేదాంతవాదిమతమనియు ననుట కలదు. ఈమతసిద్ధాంతము ననేక మంది మహర్షులు తామాచరించియు, నన్యుల కుంబోధించియు, తామురచించిన ఇతరగ్రంథములందు ప్రసంగవశమున సూచించియు నుండిరి. వారియద్వైతవిధానమును సిద్ధాంత మొనర్చుచు నేమతగ్రంథములనైన రచించియుండిరేమోగాని, యిక్కాలమునం గన్పించు గ్రంథములలో నీమతమును సిద్ధాంతమొనర్చు గ్రంథము వ్యాసరచిత బ్రహ్మసూత్రములకు నీలకంఠాచార్య విరచిత బ్రహ్మమీమాంసా భాష్యమైయున్నది. వ్యాసమహర్షి రచించిన సూత్రములు బ్రహ్మమీమాంసయని ప్రతిపాదించియుండుటచేత నదివరకే జైమిని రచించియుండిన కర్మమీమాంస నంగీకరింపక పరమేశ్వరుని ప్రతినామంబగు బ్రహ్మ పారమ్యమున బ్రహ్మప్రతిపాదక సూత్రములను వ్యాసుండు రచించియుండుటచేతను నీయద్వైతమున నిర్గుణపరబ్రహ్మపారమ్యము అందేమైక్యమగుట ముక్తిగను చెప్పఁబడి యుంటను, వ్యాసమహర్షి మత మద్వైత

మేమోాయః సు:ంపకళ

ట ద్వైతమత సిద్ధాంతమును, ద్వైతమత సిద్ధాంతమును, వ్యాసకృత బ్రహ్మసూత్రములకే భాష్యములుగ వ్రాయఁబడియుంట ఇం కనూ పరిశీలన జరుగుటయె సమంజసమని తోఁచెడిని.

ఈవ్యాససూత్రములకే దూర్వాసభాష్యమని వేరొక భాష్యము గాన్పించుచున్నది. కాని, ఇది విపులముగ వ్రాయఁబడక చర్చలతిక్లు ప్తముగనుంట ఇదినిజముగ ముక్కోపియగు దూర్వాసర్షి యీభాష్యమునకుంక ర్త యనుటకుం బరిశీలన లోనర్పందగునని పించెడిని. ఈభాష్యమును అద్వైత ప్రతిపాదకమును పరబ్రహ్మపారమ్యమును దెల్పునదిగాన నిది నిజమున దూర్వాసమహర్షి విరచితమే యగుచో నీలకంఠభాష్యమునకన్న పూర్వపు గ్రంథమె యుండును.

శంకరభగవత్పాదు లొకయద్వైతసిద్ధాంత ప్రతిపాదక భాష్యము నొకటి రచించిరని యెల్లరెరింగినదే. ఇదిశక్తివిశిష్టమగు పరబ్రహ్మపారమ్యముగ వ్రాయఁబడినది. మరియు నిందు పరమేశ్వరునిశక్తికి నెక్కువప్రాముఖ్యత సూచింపఁబడినది. ఇటశక్తియన పరమేశ్వరుని సామర్థ్యమే వారినిజాభిప్రాయమైయుండ నోపు. ఐనను ప్రత్యేక విగ్రహము లిది వరకే పరమేశ్వరుని శక్తికి రచింపఁబడి పూజలందుచుంట శంకరభగవత్పాదులు ప్రజాభిప్రాయముగఁ దలంచి దానినట్లె వదలి యుండిరని తోఁచెడిని. అదివరకు నధిక వ్యాపకముంగాంచియుండిన బౌద్ధమతమును శంకరభగవత్పాదు లెదుర్కొని నిరసించిరనుటకన్న, దానియందలి నిజధర్మమును తా మంగీకరించిరనుటయె కొంతదనుక సమంజసముంజెడిని

ఈపరిశీలన నింతటితోనాపి యద్వైతమతముంగూర్చి విచారింతము. అద్వైతమన రెండు కానిదని యర్థము. అనగా జగత్తునందు పరమేశ్వరపదార్థముతప్ప యన్యపదార్థమే లేదనిభావము. 'సర్వవ్యాపకోనారాయణః' త్యుక్తులచే జగమంతయు, పరమేశ్వరపదార్థమే గాన అందన్యపదార్థమే లేకుండుట నీమతమున కద్వైతసిద్ధాంతమనిపేరిడియుండిరి. సృష్ట్యాదియందు పృధివ్యప్తేజోవాయురాకాశము లెటును సృజింపఁబడియెను. అనగా గల్గెనని భావము. దీనింగూర్చి ఆర్యుల వేదమున, శ్రు॥ ఆకాశాద్వాయుః వాయోరగ్నిః అగ్నేరాపః ఆభ్యఃపృధ్వీ పృధివ్యాఓషధయః ఓషధీభ్యోఽన్నమ్ అన్నాత్పురుషః॥ అని చెప్పఁబడినది. ఆదినాకాశము గల్గెననియు, ఆకసమునుండి (పిదపనని భావము) వాయువు కల్గెననియు, వాయువుమూలముగ నగ్ని యేర్పడియెననియు, అగ్నినుండి యుదకము జనించెననియు, ఉదకసంజాతమై భూమిగల్గెననియు, భూసంజాతమై యోషధులును, ఓషధులనుండి యాహారమును, దానికిం బురుషుఁడును, నేర్పడిరనిభావము. ఇట పురుషశబ్దము, కర్మానుభవమున కాయత్తపరుపఁబడిన ప్రాణియని ఎరుంగునది. ఇది సృష్టివిధానమనియు క్రమక్రమముగ నేర్పడి, వాటివాటిరూపముల నందినవనియుభావము. ఇట్టిసృష్టి పరమేశ్వరునిచే ఉపాదానకారణముగ నెరపఁబడెనని బ్రహ్మమీమాంసా భాష్యమున వివరింపంబడినది. ఇంక నందే ఈ మతమున పతిపశుపాశములను త్రిపదార్థములు చెప్పఁబడినవి. పతియనిన పరమేశ్వరుం

డనియు, పశువనిన ప్రాణియనియు, పాశమనిన బంధమనియు (అనగా,విశిష్టాద్వైతమతమునఁ జెప్పఁబడిన సంసారకళంకమని భావము). ఈసందర్భమునం గ్రహించునది పతిశబ్దమునకు పరమేశ్వరశబ్దమే యర్థము. పశుశబ్దము జీవించియుండియు, కర్మానుభవమున కాయత్తమైయున్న దేహియని యెరుంగవలయును. (ఇట్టిపశువుల కధినాథుండగుటఁ పరమేశ్వరునకుఁ బశుపతియని పేరయ్యెను). ఇంకఁ బాశమనిన, ప్రాణి పరమేశ్వరపదార్థమే యయ్యును, ఆణవ మాయీయ కార్మిక మలములచే పరివృతమై కర్మబద్ధమై పూర్వకర్మలబ్ధఫలానుభవమున కాయత్తమైయుంట పరమేశ్వరుంజేర వీలుగాక నుండు నవస్థా ప్రతిబంధమని భావము.

అద్వైతసిద్ధాంతమున తత్వములు ముప్పదియారు. మానవశరీరస్థములుగను, మానవశరీరాశ్రయములుగను వివరింపంబడినవి. ఈ తత్వములు "తత్వమసి" యను మహావాక్యమునందలి మూడుపదములకు సంభవించినవిగ నుండెడిని. తత్-త్వమ్-అసి అను మహావాక్యమునకు "అది (ఆనిర్గుణపరబ్రహ్మము) నీవు (శరీరస్థప్రాణి) వైయున్నావ"ని యర్థము. కాన నిందలి తత్పదము శివతత్వాత్మక పదమనియు; త్వమ్పదము జ్ఞానేంద్రియ తత్వము లైదు, కర్మేంద్రియ తత్వము లైదు, పంచభూతతత్వము లైదు, పంచగుణతత్వములైదు, పురుషతత్వము, ప్రకృతి తత్వము, మనస్తత్వము, బుద్ధితత్వము, అహంకారతత్వము నను నిరువదియైదు తత్వముల కాత్మకపదమనియు; అసిపదము,రాగతత్వము, కాలతత్వము, కలాతత్వము, శక్తితత్వము, విద్యాతత్వము, నియతితత్వము, మహేశ్వరము, మాయాతత్వము, శుద్ధవిద్యాతత్వము, సదాశివతత్వమునను దశతత్వాత్మక పదమనియు నీలకంఠభాష్యములో, జెప్పఁబడినది. ఈ మతమున వేదము పరమేశ్వరాదాగత మాట పరతఃప్రమాణమని చెప్పఁబడినది. మరియు జగద్వస్తువితతి పరమేశ్వర పదార్థమయ్యు అనగా వస్తుతః సత్యమయ్యు లౌకికవ్యవహారసంబంధమగు నామరూపతః మిథ్యయని చెప్పంబడినది.

పరమేశ్వరుండగు పతికి సత్ చిత్ ఆనందములు లక్షణములని చెప్పఁబడినది. సత్తనిన త్రికాలములు స్వాధీనమైయుండుటయు, చిత్తనిన స్వప్రకాశతయనియు, ఆనందమనిన దుఃఖరహితమగు స్థితియనియుఁజెప్పఁబడినది. ఇట్టి సచ్చిదానంద లక్షణుండగు పరమేశ్వరుండు పంచకృత్య పరాయణుండని చెప్పఁబడినది. పంచకృత్యములన సృష్టి (బ్రహ్మత్వము), స్థితి (విష్ణుత్వము), లయము (రుద్రత్వము), అనుగ్రహము, తిరోభావము లనియు, ఇవి పరమేశ్వరశాసనమున ప్రపంచమున నడచుచుండ పరమేశ్వరుఁడు ప్రశాంతావస్థయందు నిర్గుణుండై యుండు స్థితికి నిర్గుణపరబ్రహ్మావస్థయని సాంకేతిక నామమొసంగఁబడినది. ఇది పతియొక్క పరిణామ స్థితిగఁ జెప్పఁబడినది.

ఇంక పశువనంబడిన ప్రాణము-ఆణవమల (శుద్ధఅజ్ఞానము), మాయామలము (అహంకార మమకారపురస్సరాజ్ఞానము), కార్మిక మలము నను త్రివిధాజ్ఞానములు చుట్టుకొని యుంట కర్మసంచితమేర్పడుచు, పూర్వకర్మ ఫలముల ననుభవింప జన్మములెత్తుచుండునని చెప్పఁబడినది. కాన నిట్టి జన్మపరంపరలు ప్రాణికి విధాయకములనియే చెప్పవలసి

యుండును. వీనినుండి విముక్తిఁగాంచుట కడ్డముగనుండు యాటంకమునకే పాశమని సాంకేతికనామము. ఈపాశమునకే కర్మ బంధమనియు, ప్రతిజన్మమునం దీకర్మబంధమే సంసారబంధముగ నేర్పడి, ధన దార పుత్రేషణల గల్పించుచు, పునఃపునర్జన్మములకుం గారణమై, కలుగంజేయుచుండుననియుఁ జెప్పఁబడినది. దీనికంతకు నజ్ఞానము మూలకారణమని చెప్పఁబడినది.

అజ్ఞానమునుండి తప్పించుకొనిసంసారబంధ విముక్తుఁడై జ్ఞానియగునేని, ప్రాణము కర్మ రహితమగు పరిశుద్ధావస్థంజెంది నిర్గుణ పరబ్రహ్మమున కర్హతకల్గుననియు, ఏల నన, ప్రాణము పరమేశ్వరపదార్థమే యగుట యందేజేరిపో నర్హతకుం బాత్రతగల్గుననియు, నదియే ముక్తియనియు వివరింపఁబడినది. ఈముక్తిగల్గుటకు ప్రతిబంధకమగు పాశము-ఆవణమల, మాయామల, కార్మికమలము లనంబడిన మలత్రయసంబంధమనియు, దీని పరిణామావస్థ జగద్గర్భితరహస్యాత్మికమగు మాయయందుచేరియుండునదియనియుఁజెప్పఁ బడినది. ఈమాయంగూర్చి తెలియఁదగిన దీమతమున విస్తరించిచెప్పఁబడినది. ఈమాయ జగత్తునకంతకు మూలమనియు, జగత్తునందెల్ల డలను వ్యాపించియుండునది యనియుకూడ వివరింపఁబడినది.

నేను నాది యనంబడు యహంకారమమ కారభ్రమ మాయాసంధమేననియు, తాను పరమేశ్వరపదార్థమే యను భావనకు చిహ్నమగు "సోహమ్" అను భావనయందు నమ్మకమునువాపి, తనయందొక ప్రత్యేకతం గల్పించి, బుద్ధిచే నమ్మింపంజేయుటయు, మాయాకార్యముగనే వివరింపఁబడినది. ఇట్టి మాయామహావ్యామోహమును భేదించి, సోహంబు యను భావన గల్గుటకుఁ జ్ఞానమని పేరిడియున్నారు. ఈ జ్ఞానోదయమగుటకు మార్గములును అద్వైత మతమున చెప్పఁబడినవి. శంకరభగవత్పాదబోధలందు జ్ఞానాదేవతుమోక్షః' అని వివరించిన దేశికుఁడు అనగా జ్ఞానము గలుగనిదే మోక్షము సిద్ధింపదని భావము.

మరియు పరమేశ్వరునకు సృష్టి స్థితి లయావస్థల కతీతావస్థ యొకటికలదు. దానికిం బ్రశాంతావస్థ యనిపేరు. ఆయవస్థ యందున్న పరమేశ్వరునకు నిర్గుణపరబ్రహ్మం బని సాంకేతికనామము కల్పింపంబడినది. సృష్టి స్థితి లయకార్యములు పరమేశ్వర శాసనముమేరకు వానివాని పనులనవి క్రమముతప్పక నెరపుకొనుచుండ తాప్రశాంత స్థితియందుండు పరబ్రహ్మము సత్వరజ సమోగుణములను దూరముగ నునిచి యుండు యవస్థ. ఈ అవస్థయందుండు పర బ్రహ్మము సచ్చిదానందలక్షణ యుతము. ఇట్టి పరమేశ్వరునకు నామరూపలక్షణము లారోపించుట నిరర్థకము. ఇట్టి పరమేశ్వ రునియందు కర్మబంధము (అనగా సంసార బంధము) నుండి విముక్తిగాంచి పురుషత్వ మును వీడియున్న ప్రాణి చేరిపోవునని శంకర భగవత్పాదులు బోధించిరి. వారి బోధ ప్రజల నెక్కువగా నాకర్షించుచుంటయు అదివరకుఁ బౌద్ధులైయుండినవా రనేకులు వీరికి శిష్యులగుచుంటయుఁ గాంచి యోర్వ జాలని యసూయాగ్రస్త చిత్తులగువా రామహాత్ముని ప్రచ్ఛన్నబౌద్ధుఁడని చెప్పు చుండిరి. ఇందలి నిజతత్వమేమో ఇట వివరించి ముగింతుము.

చక్కఁగా పరిశీలించినచో శంకరభగవత్పాదులు బోధించిన యద్వైతవిధానము నందలి మతతత్వమును ధర్మవిధులును బౌద్ధమతమునందలి మతతత్వమును, ధర్మవిధులునొకటిగనే యుంటయు, బుద్ధభగవానుఁడు నిరసించిన జంతుహింసాకర కార్యములగు కొన్ని క్రతువులను శంకరభగవత్పాదులును నిరసించి జ్ఞానమార్గమునే ఉపదేశించుచుంటయు బుద్ధభగవానుఁడు మోక్షైకమార్గముగ తన స్వవర్తనపూర్వకముగఁ దెల్పియుండిన సన్న్యాసము శంకరభగవత్పాదులును తా స్వీకరించి బోధించుచు నాచరించుచుండిన తురీయాశ్రమముతోఁ దులదూగుచుంటయు, రెండుమతములందలి సమానధర్మములు ప్రజలమనంబుల నాకర్షించుచుండెను. ఇందింకొక రహస్యమును కలదు. బౌద్ధమతమున పరమేశ్వరుంగూర్చి ఏమియుఁ జెప్పఁబడ లేదు. ఇందునకుంగొందరు బౌద్ధమతమును నాస్తికమనుచుండిరి గాని, దేవుఁడు లేఁడని బుద్ధభగవానుఁ డనినటుల నేతావునను గానరాదు. అదివరకే యుండినటులఁ జెప్పఁబడిన ఇప్పటి టిబెట్టుదేశపు బౌద్ధమునను, నేపాళదేశపు బౌద్ధమునను, స్వయంభూనాథుడు మొదలగు బౌద్ధపరమేశ్వర స్థానములు నేటికి నల్లేయుంటయు, బౌద్ధమతము నిరీశ్వరమతమని చెప్పుట సాహసమని తోపకపోదు.

మరియు, బౌద్ధమతమున వివరింపఁబడిన ప్రకృతియందు అద్వైతవిధానమున వివరింపంబడిన నిర్గుణపరబ్రహ్మమునందలిస్థితి గాననగుచుంటయు, దానినే (ప్రకృతి) ఆరాధించుట యన స్వవర్తనవలన బుద్ధినారాధించుట (అనగా సత్ప్రవర్తన) యగుటయు, శంకరభగవత్పాదులనాటి బౌద్ధము నశించినదనుట కన్న అద్వైతమతమున లీనమైనదని చెప్పుట సమంజసముగనుండును. రెండుమతములందలి ముక్తియు సరిపోవుచునేయున్నది. శంకరులను ప్రచ్ఛన్నబౌద్ధులని నిరసించినవారి యోర్వలేమివంటి యసూయత నేఁటికిని లోకమున నచ్చటచ్చట గాననగుచునే యున్నది. అట్టివారి మనోబలహీనతం గాంచుచు, ప్రాజ్ఞులు కనికరపడఁ దగును. శంకరభగవత్పాదులు కర్మమార్గమును నిరసించియో, వదలియో, జ్ఞానమార్గముం బోధించుట మతసంస్కారమైనను గావచ్చుంగాని, శంకరభగవత్పాదులు అదివరకే యుండిన యద్వైత సిద్ధాంతము నిర్మించినవారు గారనియు, మతోద్ధారకులనియు, చెప్పకతప్పదు.

అద్వైతానందుఁడు — వేదాంతసారమను గ్రంథమునకు వ్యాఖ్యానము రచించినవాఁడు. ఈతని శిష్యుఁడు సదానందుఁడు.

అద్వైతానందము — ఆనందములు చూడుఁడు.

అదోష ఏవ సగుణో విగుణే — దుష్టుఁడు ఒకరికి కీడుచేయకుండుటయే సుగుణము.

అద్యోహగోత్రము — రౌద్ధకగణము చూడుఁడు.

అధమునియూలగుటకన్న బలవంతుని బానిసయైన మేలు — ఆంధ్రలోకోక్తి.

అధర్మము — వరుణునకు జ్యేష్ఠాదేవియందు అధర్మము సంతానమై జనించెను. ఈతనికి నిఋతి కూతురగు హింసయు, మృష యను వేరొకతెయు సహచారిణులు. భాగవతమున నధర్మునకు మృషయందు దం?

ఆదంభమునకు సహచారిణియగు మాయ యందు లోభమును, ఆలోభమునకు సహచారిణియగు నికృతియందు క్రోధమును, క్రోధమునకు హింసయందు కలియు, కలికి సహచారిణియగు దురుక్తియందు మృత్యువును, ఆమృత్యువునకు భీతియందు నిరయుండును గల్గిరనియు, నిరయునకు యాతన సహచారిణియనియుం జెప్పఁబడినది.

ఇంక విష్ణుపురాణమున — అధర్మునకు హింసయందు అనృతమును, ఆయనృతమునకు సహచారిణియగు నికృతియందు భయనరకము లిర్వురుజనించిరనియు, అందు భయమునకు సహచారిణియగు మాయయందు మృత్యువు జనించెననియు, ఆమృత్యువునకు తృష్ణ, క్రోధము, శోకము, వ్యాధి, జరయుం గల్గిరనియు, నరకునకు సహచారిణియగు వేదన యందు దుఃఖము జనించెననియుం జెప్పఁబడినది. మరికొన్ని యితరగ్రంథములందు, అధర్మునకు హింసయందు భయ, మహాభయ, మృత్యువులను సుతులును, సురనింద యను పుత్రికయుం గల్గినటుల మాత్రము చెప్పఁబడినది. ఇదియంత నిరూపితసంతతి యని మేము వేరుగ వ్రాయనక్కరలేదు.

అథర్వణకారికలు — అథర్వణుండను యొక పండితుఁడు, నన్నయభట్టు కాలమునాఁటివాఁడని కొందరును, అంతకించుక తరువాతివాఁడని కొందరును పరిశీలకులు తలంచుచున్నారు. ఈతఁడురచించినవిగ చెప్పఁబడినవి నాలుగుగ్రంథములు కలవని తెలిసెడిని. అవి, ౧. భారతవిరాటోద్యోగపర్వములు, ౨. ఛందస్సు, 3. త్రిలింగశబ్దానుశాసనము, ౪. కారికలు అనియెదరు. ఇందు మొదటి రెండును మనకనవసరములు. తక్కిన రెండును వ్యాకరణగ్రంథములు. మఱియుఁ గడపటిది కారికలై యథర్వణకారికలనంబడు మన ప్రస్తుతాంశము. ఆ అథర్వణకారికలన్నియు నొక పుస్తకముగ లభింపకున్నవి. ఆంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యయందు (గాలి నరసయ్యగారు రచించినది) ఇంచుమించు మున్నూరు కారికలు ఉదహరింపఁబడినవి. ఇంకను పదెన్మిది ఇతరగ్రంథముల నుదహరింపఁబడినవి కలవందురు. రావుబహదూర్ కందుకూరి వీరేశలింగంపంతులుగారు వివేకవర్ధని యనంబడు పత్రికలో 3౭౮ కారికలు ప్రకటించియుండిరి. ఇంకను విజయూరి లచ్చారావుగారను పరిశీలకులును 3౭౮ కారికలు సంపాదించి యొకగ్రంథముగఁ జేర్చిరని ప్రతీతికలదు. ఇది పరిచ్ఛేదములుగ వ్రాయఁబడియుండలేదనియు, పూర్వోత్తర సందర్భములుకూడ సరిగా గాన్పింపకున్నవనియు, పిదప నన్నయభట్టీయమునుండి పరిచ్ఛేదములుగ విడదీసిరనియు వినుము.

అథర్వణ కారికలందు హరికారికల కర్తయగు హరికవిని, శ్రీకవిని, విష్ణుశర్మను, ధూర్వహుని, శృంగారభూషణుండను వైయాకరణుని పేర్కొనియుంట, వీరిం గూర్చి పరిశీలింపవలసియున్నది గాని వీరి వ్యాకరణగ్రంథములలో నొక్క హరికారికలనంబడునవిదక్క, తక్కినవి గానవచ్చుటలేదు. హరికారికలు శిథిలములై నామమాత్రావశిష్టముగ నుండ, కాకినాడ వాస్తవ్యులు శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిగారను విద్వాంసుఁడు, క్రీ. వె. ౧౮౪౦ సంవత్సరప్రాంతకాలమున వానిం బయలుదీసి వృత్తులను ఉదాహరణములను జేర్చి కూర్చిరని తెలియుచున్నవి. వీరి గ్రంథమునకు హరికారికలనియే పేరట. హరికారికలం

బట్టియే మహనీయుండగు పరవస్తు చిన్నయ సూరిగారు బాలవ్యాకరణము రచించిరని యొక వాడుకగలదు. కొందరు పరిశీలకులు అందలి వృత్తులను ఉదాహరణములను, ఇందు పొందుపరచిరని యనుచున్నారు. ఇందెంత వరకు నిజమున్నను, లేకున్నను, బాల వ్యాకరణము ౧౮౫౮ సంవత్సరమున తొలుత ప్రకటింపఁబడియుండుట ఎరుఁగదగినది. ఇంక నీసందర్భమున అథర్వణకారికలంగూర్చి ఒక అహోబలపతితప్ప వివరించినవా రింకొకరు లేరని తేలుచున్నది. అథర్వణకారికలం గూర్చి ఇంకను పరిశీలకులు చక్కని పరిశీలన లంజరపుట శ్రేయము.

అథర్వణ వేదము — వేదవ్యాసుండథర్వణ వేదమును తన శిష్యుండగు సుమంతున కొసంగె. ఆ మహనీయుండును తాన్వ్యాఖ్య లొనర్చుటయెగాక తన శిష్యుండగు కబంధు నకు విధించెను. ఆతఁడు తానును తన శిష్యులగు పథ్యర్షి, దేవదర్శర్షులును దీని నుద్ధరించి వ్యాఖ్యాతలయిరి.

పథ్యర్షి తనకుంబిదపఁ దన శిష్యులగు శౌనక, కుముదాది, జాబాలర్షులను నియమించెను. శౌనకునకు శిష్యులగు సైంధవ, ముంజకేశులును, దేవదర్శర్షి శిష్యులగు పిప్పలాద, శౌష్ఠాయని, బ్రహ్మబలి, మేధర్షులును, వ్యాఖ్యలువ్రాసి పూర్తియొనర్చిరి. ఇటుల వ్యాససంకల్ప మాయన శిష్యప్రశిష్య సంతతి కొనసాగించి పూర్తియొనరించినది వినోదముఁ గల్పింపకమానదు.

అథర్వణవేదమన్ని వేదములవలెనే మంత్రములు, బ్రాహ్మణములు, ఉపనిషత్తులునని మూడుగనే యున్నది. మంత్రభాగమున ౧౧౬౬ కారికలు కలవు. పిదప నింకను తొమ్మిది యథర్వణశాఖలును కలవు. అవి ౧. పిప్పలులు, ౨. శౌనకులు, ౩. దామోదులు, ౪. తోత్తాయనులు, ౫. జాబాలులు, ౬. బ్రహ్మపలాశులు, ౭. కునఖులు, ౮. దేవదర్శులు, ౯. చారణవిద్యులనునవి. వీనికిం బిదప పంచకల్పములు కలవు.

ప్రథమకల్పమున నక్షత్రకల్పము, విధాన కల్పము, సంహితావిధి, అభిచారకల్పము, శాంతికల్పము ననునైదు పరిశిష్టములను గలవు. ద్వితీయ కల్పమునను, తృతీయ కల్పమునను, చతుర్థ కల్పమునను, పంచమ కల్పమునను ఇటులనే నక్షత్ర, విధాన, సంహితావిధి, అభిచార, శాంతికల్పములు కలవు. కాన నీ యైదుకల్పములును ఇరువదియైదు పరిశిష్టములని తెలియగలదు. ఈ కారికలు, శాఖలు, కల్పములు, అథర్వణవేద మంత్రభాగము లోనివే. బ్రాహ్మణము విధి అర్థవాదములుగ ద్వివిధము. మరియు దీనికి గోపథబ్రాహ్మణమని పేరుగలదు. అథర్వణవేదమునందు తొంబది ఉపనిషత్తులు కలిగినవి.

అథర్వణవేదమున ౨౦ కాండలు, ౪౦ ప్రపాఠకములు, ౧౦౦ అనువాకములు, ౭౬౦ సూక్తములు, ౧౦౧౫ వాక్యములు, ౧౨౦౦౦ కారికలును కలవు. ఈ వేదము వైతాయన గోత్రమనియు, బ్రహ్మ దైవతమనియు, అనుష్టుప్ఛందమనియు, తీక్ష్ణప్రకాశము కలదనియు, విశ్వాత్మక విశ్వకర్మతగల్గి, నీలవర్ణ పద్మచ్ఛాయల శరీరము కలదనియుఁ జెప్పఁబడినది. కౌశికకల్పసూత్ర మథర్వణ వేదసంబంధము.

అథర్వణ వేదమునందలి ఉపనిషత్తులు — ఇవి ముప్పదియొకటి కానం

బడుచున్నవి. (ఉపనిషత్తులు, వేదములు, అధర్వణవేదము చూడుఁడు. ప్రశ్నోప నిషత్తు, ౨. ముండకోపనిషత్తు, ౩. మాం డూక్యోపనిషత్తు, ౪. అధర్వశిరోపనిషత్తు, ౫. అధర్వశిఖోపనిషత్తు, ౬. బృహజ్జాబా ల్యోపనిషత్తు, ౭. నృసింహతాపిన్యోపనిష త్తు, ౮. నారదపరివ్రాజకోపనిషత్తు, ౯. సీతో పనిషత్తు, ౧౦. శరభోపనిషత్తు, ౧౧. నారా యణోపనిషత్తు, ౧౨. రామరహస్యోపనిషత్తు, ౧౩. రామతాపిన్యోపనిషత్తు, ౧౪. శాండి ల్యోపనిషత్తు, ౧౫. పరమహంసపరివ్రాజ కోపనిషత్తు, ౧౬. అన్నపూర్ణోపనిషత్తు, ౧౭. సూర్యాత్మోపనిషత్తు, ౧౮. పాశు పతోపనిషత్తు, ౧౯. పరబ్రహ్మోపనిషత్తు, ౨౦. త్రిపురతాపిన్యోపనిషత్తు, ౨౧. దేవీ ఉపనిషత్తు, ౨౨. భావనోపనిషత్తు, ౨౩. భస్మో పనిషత్తు, ౨౪. జాబాల్యోపనిషత్తు, ౨౫. గణ పత్యోపనిషత్తు, ౨౬. మహావాక్యోపనిషత్తు, ౨౭. గోపతాపిన్యుపనిషత్తు, ౨౮. కృష్ణ తాపిన్యుపనిషత్తు, ౨౯. హయగ్రీవోపనిషత్తు, ౩౦. దత్తాత్రేయోపనిషత్తు, ౩౧. గరుడోప నిషత్తు.

అథర్వణశాఖ విశ్వబ్రాహ్మణులు — వీరు విశ్వకర్మ సంతతిలోని ప్రత్నసర్షి సంతతి వారని చెప్పఁబడినది. అథర్వణశాఖవారి మతగ్రంథమునకు ప్రత్నససూత్రమని పేరు. వీరియందు శూద్రవర్ణమనియు, శిల్పి లేక పాషాణవర్ణమనియు, రెండువర్ణములు చెప్పఁ బడినవి. (విశ్వబ్రాహ్మణులు చూడుఁడు.)

శూద్రవర్ణపు విశ్వబ్రాహ్మణులు-పర్యాయ వృత్తివారనియు, వీరిది ఇంద్రసంతతి, శచీదేవి (శక్తి) పీఠముననియు చెప్పఁబడినది. వీరి యందొక్క వాస్తుకగణమును, అందైదు గోత్రములును కలవు. శిల్పి లేక పాషాణ వర్ణపు విశ్వబ్రాహ్మణు లాదివృత్తివారనియు, శిల్పిసంతతి క్రియాశక్తిపీఠమనియు, ఈ శిల్పియె శిల్పమును రచించెననియు, ఈతఁడే యోగమున కధిపతియనియు, వీరనెదరు. వీరియందు ప్రహర్షణగణము, ప్రత్నసగణము, విశ్వభద్రగణము, శక్వరగణము నను నాల్గు గణములును, అందిరువది గోత్రములును కలవని చెప్పఁబడినది.

అథర్వణాచార్యుఁడు — ఆంధ్రకవుల యందుఁ బూర్వకవులలో పరిగణింపఁబడిన వాఁడు. అథర్వణకారిక లీతనిచే రచియింపఁ బడలేదనియు, ఆధునిక (కవి) కృతములయ్యు, నాతని పేరిడంబడినవనియు, నొక వాదము కలదు. (అథర్వణకారికలు చూడుఁడు).

ఈ యథర్వణనామమే వింతగొల్పుచున్న దనియు, నిది బిరుదముంబోలిన నామమనియు, గాలి నరసయ్య యను నామమునకు బదులుగ వచ్చిన "వాతూలాన్వయ అహోబలపతి" యను నామమువంటిదే యనియు, కవిరాక్షస నామముం గూడ నిట్టిదే యనియు, నొక వాదముకలదు.

కాలము:—ఈతని కాలనిర్ణయముచేయుట కెన్నెన్నో పరస్పరవిరోధములగు గాథలు కలవు. అట్లగుట నొక్క యాధారముచేత మాత్రము క్రీ. శ. ౧౧౭౨ కు తరువాతి వాఁడని మాత్రమే చెప్పనొప్పును. (ఉ.) అథర్వణుఁడు, త్రిలింగశబ్దానుశాసనమునందు ప్రథమకాండము, అయిదవ శ్లోకమునందును, తృతీయకాండము పదుమూడవ శ్లోకము నందును, విఖ్యాతప్రాకృతభాషాలాక్షణికుఁ డగు హేమచంద్రుని నామ ముదాహరించి నాఁడు. హేమచంద్రుఁడు క్రీ. శ. ౧౧౭౨ వ

వత్సరమున మృతినొందెను. కావున నీయథర్వణుఁడు క్రీ. శ. ౧౧౭౨ కు తరువాతివాఁడనుటకు మాత్రము వీలున్నది.

తత్కృతగ్రంథములు:— అథర్వణుని పేర పరంపరగ వచ్చుచున్నవి, రెండు వ్యాకరణములు, ఒక ఛందస్సు, ఒక కావ్యము. ఈ గ్రంథములన్నియు నొకేకవి వ్రాసెనా, ఏక కాలమున రచియింపబడెనా, అను నీవాదోపవాదములు కలవు. అథర్వణుఁడు రచియించె నన్న భారతకావ్యముంగూర్చియు, నెన్నో గాథలు కలవు. తన కృతమగు భారతము రాజనరేంద్రునకుఁ గృతినొసంగ రాణ్మహేంద్రము వచ్చి, నన్నయభట్టునకు దన గ్రంథము జూపి తనకు రాజదర్శనము చేయింపుమని కోరుటయు, నన్నయభట్టు స్వగ్రంథ ప్రాశస్త్యము చెడునను వెఱపున, నీఅథర్వణుడింట లేని సమయాన, నాతని గ్రంథమును తగుల బెట్టించెననియు, అట్లుభస్మముకాక మిగిలినది విరాటపర్వము మాత్రమనియు, నొకపలుకు కలదు. ఏదియెట్లున్నను అథర్వణ భారతములోనిదని వాడుకలోనున్న ఒకపద్యమిచ్చుటమచ్చుకుజూపియింతతోవిరమింతుము

తృష్ణాతంతు నిబద్ధ బద్ధులగు రాధేయాదులంగూడి శ్రీ। కృష్ణుం గేవలమర్త్యుగాదలచి మర్దింపంగ నుత్సాహవ। ద్ధిష్ణుండయ్యెసుయోధనుండకట ధాత్రీనాథ యోజింపుమా। యుష్ణీషంబున గట్టవచ్చునె మదవ్యాధోగ్ర శుండాలమున్॥

అథసన్నిహితాదపి వ్యవహితం సాకాంక్షంబలీయుసి ఇతిన్యాయము — సన్నిహితశబ్దమైనను అర్థోపయోగము లేని శబ్దముకన్న, దూరస్థితశబ్దమైనను అర్థోపయోగము కలశబ్దము బలీయమగునది. ఇట్లె సన్నిహితుఁడైనను అనుకూలింపనివాని కన్న దూరస్థుఁడైనను అనుకూలించినవాఁడాప్తుఁడగునని భావము.

అధ్వలు — ౬ విధములు. అధ్వయనగా మార్గము. చిన్మయదీక్షయొనర్చుతరి శిష్యునింగూర్చి గురుఁడు షడధ్వశోధన మొనర్చెడిని. దీనింగూర్చి సిద్ధాంతశేఖరమున విపులముగ దెల్పఁబడినది. ౧. వర్ణాధ్వ- అక్షరములంగూర్చినయధ్వ ౫౦ విధములు. ౨. పదాధ్వ- పదములంగూర్చినయధ్వ (౮౧ పదములు). 3. మంత్రాధ్వ- మంత్రములంగూర్చినయధ్వ ౭౦౦౦౦౦౦౦ (ఏడుకోట్లు). ౪. తత్వాధ్వ- తత్వములంగూర్చినయధ్వ 3౬ విధములు. ౫. భువనాధ్వ- ౨౨౪ భువనములంగూర్చిన యధ్వ. ౬. కలాధ్వ- ౬ కలలంగూర్చిన యధ్వ.

అధ్యాత్మలు — (వాయువులు) ఇవి త్రయోదశవాయువులు. పిండాండ బ్రహ్మాండములం దుండునవిగఁ జెప్పఁబడినవి.

అధ్యాత్మికశాస్త్రములు మూడు — ౧. నిరీశ్వరసాంఖ్యము, కాపిలము, ౨. సేశ్వర సాంఖ్యము, పాతంజల (యోగశాస్త్ర) ము, 3. వేదాంతము, (షడ్విధవేదాంతవాద శాస్త్రములు).

అధ్యారోపాపవాద న్యాయము — అధ్యారోపమన భ్రాంతింగల్గించినయనృతము. దాని యపవాదము నిజమెరింగి యాభ్రాంతిని వదలుట. త్రాడును చూచి (రాత్రియందు) పామనుకొని భ్రమించుట అధ్యారోపము. అది త్రాడేయని నిజమెరింగి యాసర్పభ్రాంతిని వీడుట అధ్యారోపాపవాదము. ఇట్టి నిజమెరింగి భ్రాంతినివీడు సందర్భముల నీన్యాయము వర్తించెడిని.

అధ్వాసుగోత్రము సపిండపగణము చూడుడు.

అధికమాసము - మూడుచాంద్రమాన సంవత్సరముల కొక్కసారి అధికమాస మొకటి తటస్థించునని యెల్లరెఱింగినదే. దీని నిజతత్వమెట్టిదన, చాంద్రమానసంవత్సరము సౌరమానసంవత్సరమునకన్న దిన ౧౦ గంట ౨౧ నిమి ౨౩ సెకండ్లు ౫౩ దనుకతక్కువ పరిమాణముకలది. కాన సంవత్సరము గడచినకొలఁది చాంద్రమానవత్సరము వెనుకం బడుటయు సౌరమానవత్సరము ముందున కుంజరగి పోవుటయు సంభవించెడిని. అటుల గాకుండ నీయధికమాసము లడ్డుపడుచుండును.

వీటిలెక్కమేరకు ౧౯ సౌరమాన సంవత్సరములలో నేడధిక (చాంద్రమాన) మాసములు గల్గుచుండునని తేలుచున్నది. అధిక మాసమువచ్చిన చాంద్రమాన వత్సరమున పదమూడు నెలలుండుటవలన పదమూడు పౌర్ణములును పదమూడమావాశ్యలును కల్గుననియర్థము. దైవికముగగూడ సంభవించిన యీపద్ధతితో నన్నియుం జక్కఁబడుచుంట నైసర్గిక విచిత్రమనిపించెడిని. ఇటుల ౧౯ సంవత్సరముల కాలమున సౌరచాంద్రమాన మాసముల తేడా కలసి పోవుచుంట జరుగుచుండును. ఇంక నీయధికమాసముల పేరులం గూర్చి విచారింతముగాక.

మేషసంక్రాంతి చైత్రమాసముననను,వృషభ సంక్రాంతి వైశాఖమాసముననను, మిధునసంక్రాంతి జ్యేష్ఠమాసముననను, కర్కాటకసంక్రాంతి ఆషాఢమాసముననను, సింహాసంక్రాంతి శ్రావణమాసముననను, కన్యాసంక్రాంతి భాద్రపదమాసముననను, తులాసంక్రాంతి ఆశ్వయుజ మాసముననను, వృశ్చికసంక్రాంతి కార్తీకమాసముననను,ధనుస్సంక్రాంతి మార్గశిరమాసముననను మకరసంక్రాంతి పుష్యమాసముననను, కుంభ సంక్రాంతి మాఘమాసముననను,మీనసంక్రాంతి ఫాల్గుణమాసముననను, సర్వసాధారణముగ సంభవించుచుండెడిని. కాని ఒక్కొకతరి ఒక చాంద్రమానమాసమున (సౌరమాన) నే సంక్రాంతియు లేకపోవుట సంభవించుచుండును. అట్టిచాంద్రమానమాస మధికమాస మనంబడును. అనగా నీనెల రెండుసూర్యసంక్రమణముల నడుమంబడినదని భావము. చాంద్రమానమాసముగాన నిందొక పౌర్ణమియు నొకయమావాస్యయు సంభవింపకతప్పదు. ఆనెలయందు పౌర్ణమినా డేనక్షత్రమో ఆయధికమాసమాపేరం బరగెడిని. ఏచాంద్రమానవత్సరము నందైన నధికమాసమిట్లు సంభవించుతరి దానిని ముందుగనడపి పిదప నిజమాసమును పాటింతురు. ఈరెంటికీ మాసనామ మొక్కటిగనేయుండి నిజమాసమున సూర్యసంక్రమణ ముండితీరును.

ఈసందర్భమున నింకొకతరి యీసంగతినే నుడివెదమనిన ఏనెలయందే సంక్రమణము సంభవింపఁదగునో ఆనెలకడదినమగు అమావాస్యనాఁడు ఆసంక్రమణ మమావాస్యగడియలుండగనే సంభవించిన నది మామూలుగనే యుండుననియు, అమావాశ్యగడియలైపోయినపిదప (నాదినమందే) సంక్రమణము సంభవించిన నది తర్వాతిమాసముననే సంభవించినట్లై యధికమాసమగుటయు జాగ్రతగ నెఱుంగదగినది. ఈసందర్భమున భాస్కరాచార్యుండు, సిద్ధాంతశిరోమణియందు వివరించిన శ్లోకమిట వివరించుట సమంజసము.

శ్లో॥ స్పష్టోఽధిమాసః పతితోఽప్యలబ్ధో
యదాయదావాఽ పతితోఽ పిలబ్ధః।

నైకైర్ని రైకైః క్రమశోఽ ధిమాసైః
స్త్రదాదినా ఘుస్సధియా ప్రసాద్యః ॥

స్పష్టమాసపు లెక్క మేర కధికమాసము వచ్చుచున్నను నిజమున నొకప్పుడు కాదనియు వేరొకప్పుడు లెక్కమేరకు అధికము రాక పోయినను, నిజమున నొకప్పుడు వచ్చుటయె జరుగుననియు, కావున దైవజ్ఞుండగు సిద్ధాంతి అధికమాససంఖ్యనుండి వీలుకొలది ఒకటి తగ్గించిగాని, ఒకటి యెక్కించిగాని, అహర్గణముం గనుగొనదగును అని యర్థము. అధిక మాసము లెప్పుడైనను, చైత్రవైశాఖజ్యేష్ఠ ఆషాఢశ్రావణభాద్రపదములుగనే గల్గుచుం డునుగాని, అన్యమాసములందు గలుగనేరవు. (మాసములు చూడుఁడు, చాంద్రమాన మాసము చూడుఁడు, సౌరమానమాసము చూడుఁడు, నష్టమాసము చూడుఁడు).

అధికరణాంగములు — అంగములు చూడుఁడు.

అధికారన్యాయము — అధికారమన అర్హత యని యర్థము. ఏయే కార్యము లొనర్ప నెవ్వరర్హులో వారే యాకార్యము లొనర్పవలెనని భావము. ఉపనయనసంస్కార మందినవాఁడు వివాహమున కర్హుఁడు. స్వర్గ కాముఁడు కానివాఁడు దర్శపూర్ణమాస క్రతువునొనర్ప ననర్హుఁడు. కొన్ని క్రతువు లొనర్పనిదే పైక్రతువులొనర్ప నర్హత యుండదు. వైరాగ్యము కుదరనిదే సన్యాస మున కర్హత లేదు. ఇటులనే అధికారానధి కారములు (అనగా అర్హత అనర్హతలు) ఎరుం గఁదగినవి. ఈసందర్భముల నీన్యాయము వాడుదురు.

అధికారి అనుబంధము — అనుబంధ చతుష్టయము చూడుఁడు. అందులో నొకటి.

అధికోట — ఉత్తరపాంచాల దేశములోని తొల్లింట రాజధానిగనుండిన అహిచ్ఛత్ర పురపు తావు. (ఉత్తర పాంచాలదేశము చూడుఁడు). వేణుచక్రవర్తి ఇట పాలించెనని చెప్పఁబడినది.

అధికస్యాధికం ఫలం—అధికమునకు అధిక ఫలము అనిభావము.

అధిరాజ దేశము — కరూశదేశము చూడుఁడు.

అధిశూరుఁడు లేక అధిశూరజయుం తుఁడు — వంగదేశపురాజు.

అధుగోత్రము — అధుచూడుఁడు. కధక గణము చూడుఁడు.

అధూర్తరజుఁడు — అత్రిసంతతి. చంద్ర వంశ క్షత్రియుఁడు. తండ్రి కుశికుఁడు (కుశుడు). సోదరులు కుశాంబుఁడు, కుశనా భుఁడు, వసువు అనువారలు. కుమారుఁడు రాజర్షి యగు గయుఁడు. అధూర్తరజుఁడు ధర్మారణ్యనిర్మాతగ చెప్పఁబడినవాఁడు.

అధోముఖనక్షత్రములు — ౧. భరణి, ౨. కృత్తిక, 3. ఆశ్రేష, ౪. మఖ, ౫. పుబ్బ, ౬. విశాఖ, ౭. మూల, ౮. పూర్వాషాఢ, ౯. పూర్వాభాద్ర నక్షత్రములు అధో ముఖములనియు, వీటియందు నూయిద్రవ్వుట, చెరువుత్రవ్వుట, కంచెవేయుట, గణితము ప్రారంభమునం దర్హనక్షత్రములని జ్యోతిష శాస్త్రమునఁ జెప్పంబడినది. (ఊర్ధ్వముఖ నక్షత్రములు, తిర్యఙ్ముఖ నక్షత్రములు చూడుఁడు).

అధోక్షజవ్యూహము — రామానుజీయ వైష్ణవ, చైతన్య వైష్ణవ మతధర్మములందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందు ద్వితీయ చతుర్వ్యూహములలో నొకటిగ చెప్పఁబడినది. దీనిని వాసుదేవ వ్యూహము లైదింటిలో నొక ఉపవ్యూహమనియు, విలాసమూర్తి యనియు, వరుసగ పద్మ, గద, శంఖ, చక్రము లాయుధములనియుఁ జెప్పఁబడినది. (విష్ణుదేవాలయములందలి విగ్రహములు చూడుఁడు.)



అనంగత్రయోదశి — చైత్రశుద్ధ త్రయోదశి, మార్గశిర శుద్ధ త్రయోదశుల కనంగ త్రయోదశి యను పేరుకలదు. వీటియందు శివపూజావ్రత మాచరింతురు. (పండుగలు చూడుఁడు).

అనంగదేవతలు — అనంగదేవీఅష్టకము లేక అనంగదేవతలు. శ్రీవిద్యోపాసకులు. (మంత్ర శాస్త్రమునందు) శ్రీచక్రమున మూడవయావరణమునఁ గల యష్టదళ పద్మమందలి ఎనిమిది దళములందునను, దళమున కొక యధిదేవతను నిల్పి పూజింతురు: ౧. అనంగకుసుమదేవి, ౨. అనంగమేఖలాదేవి, 3. అనంగమదనాదేవి, ౪. అనంగమదనాతురాదేవి, ౫. అనంగరేఖాదేవి, ౬. అనగాంకుశాదేవి, ౭. అనంగవేగినీదేవి, ౮. అనంగమాలినీదేవి.

అనంగపాలుఁడు — తువరవంశపు కడపటిరాజు. రాజధాని ఢిల్లీనగరమని బయల్పడి కొందరు పరిశీలకులీతనినాఁడే, ఇంద్రప్రస్థపురమునకు ఢిల్లీయని పేరుకల్గినదని చెప్పుచున్నారు. ఈయనకు కమలాదేవి, విమలాదేవి యను యిర్వురు కుమార్తెలుండిరి. కమలాదేవిని అజమీరుభూపతియగు సోమేశ్వరున కిచ్చెను. ఆమెసుతుఁ పృథ్వీరాజు. అనంగపాలుఁడు తన కడదినముల బదరికాశ్రమమున కరగుతరి తనఇంద్రప్రస్థరాజ్యమును దౌహిత్రున కొసంగెను. రెండవసుత విమలాదేవిని కన్యాకుబ్జరాకుటుంబమున కొసంగెనట. ఆయనపేరు విజయపాలుండట. కొందరీమెయే జయచంద్రుని తల్లియందురు కాని సందర్భముసరిగాలేదు, నిదర్శనములును లేవు.

అనంగమహారాజు — షోడశమహారాజులలో నొకఁడు. (మహారాజులు చూడుఁడు.)

అనంతకులగోత్రము — వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు.) అనంతకులగోత్రము- ఏకాక్షేయగోత్రము (౨౧). సంస్కృతగోత్రము ఋష్యశృంగస. ఋష్యశృంగగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్ర. ఆద్యప్రవరఖండ, దేవత అనంతేశుడు, భార్య మారాంబ, తపస్థానము మేరుశిఖరము, తటాకము అనంతశామకము, జపము కోటి, దీపసంఖ్య ౬౧, క్షేత్రసంఖ్య ౯౭, అనంత దానములు, అలచందలు వర్జనీయము.

అనంతనాగపురము — కాశ్మీరదేశము చూడుఁడు.

అనంతనాథుఁడు — జైనతీర్థకరులలో నొకఁడు (తీర్థకరులు చూడుఁడు). వీరి చిహ్నము, ఏదుపంది. ఇక్ష్వాకువంశము క్షత్రియుఁడు, తండ్రి పేరు సింహసేనరాజు. తల్లిపేరు

సురజాదేవి, జన్మస్థానము అయోధ్య, పొడవు ౭౦ ధనస్సులు, వర్ణము సువర్ణచ్ఛాయ, ఆయువు ముప్పదిలక్షలు, గణధరసంఖ్య ౭౦, నిర్వాణస్థలము, సుమేరుశిఖరము, అంతరాళము రసాగర్.

అనంతనార్యకవి — ఆంధ్రకవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. తండ్రి పేరు తాళవలింగము. ఈతఁడు గాధేయోపాఖ్యానము రచించి కృష్ణభూపాలునకుఁ కిచ్చెను. ఈ కృష్ణభూపాలుఁడు చిన్నప్రభునకును, కామాంబకును సుతుఁడట.

అనంతపండితుఁడు — తండ్రి పేరు త్ర్యంబక పండితుఁడు. తాతపేరు బాలోపండితుఁడు. ముత్తాతపేరు నీలకంఠపండితుఁడు. నివాసము ఇప్పటి (అప్పటి అహమ్మదునగరు జిల్లాలోని) గోదావరీనదీతీరమందున్న పుణ్యస్తంభము. మహారాష్ట్రబ్రాహ్మణుఁడు.

భానుదత్తుని రసమంజరి కీతఁడు వ్యాఖ్య వ్రాసి పేరందినవాఁడు. శకవర్షములు ౧౬౯౨. కాశీభూపతిగ నుండిన చంద్రభాను మహారాజు యాజ్ఞంగొని రచించెననియు అది కాశియందే యనియుఁ జెప్పుకొనెను.

అనంతపంథీవైష్ణవమతసంఘము — ముండ్వాపట్టణవాసియగు సాధుమున్నాదాస్ గురుం డీమతకర్త. వీరు సువర్ణకారులట. వైష్ణవులలోపు నస్సంస్కారమందిన వైష్ణవులు, దేవుం డొక్కఁడనియు, అనంతుఁడనియు జెప్పెదరు. కరవుకాలమున సాధుమున్నాదాసుగారెందరినో పోషించిరట. సంయుక్త రాష్ట్రములందలి రాయ్‌బరేలీజిల్లా, సీతాపూర్ జిల్లా, బహారెయిబ్ జిల్లా, ఖేరీలందు వీరు గానవచ్చెదరు. విస్తారబాహుళ్యము గల మతముకాదు.

అనంతపద్మనాభచతుర్దశి — భాద్రపద శుద్ధ చతుర్దశి. వ్రతదినము. మళయాళదేశము నను, అందు తిరువనంతశయనపురంబు (తిరువాన్కూరు) నను ఈవ్రత మాచరించి, అనంత శయనుండగు పద్మనాభస్వామిని పూజింతురు. ఈదినముననే ఘూర్జరదేశమున కదళీవ్రతమొనర్తురు. (పండుగలు చూడుఁడు)

అనంతపాలుఁడు (రాజప్రతినిధి) — కల్యాణము రాజధానిగ రాజ్య మేలినపశ్చిమ చాళుక్యుఁడగు త్రిభువనమల్ల ఆరవవిక్రమార్కునిరాజప్రతినిధి. తొలుత దండనాయకుఁడుగనుండినవాఁడు. తండ్రి మహేశ దండనాయకుఁడు. ఈతఁడు బెజవాడయందు కొండపల్లి దుర్గమున నివసించుచు శైవుండగు శ్రీపతి పండితుని శిష్యుఁడాయెను.

అనంతరాజు జన్నయకవి — ఆంధ్రకవులలో నాధునికుఁడుగ పరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు అమ్మయామాత్యుఁడు. తాతపేరు జన్నపరాజు. రచించినది రామకథాభిరామమను ప్రబంధము.

అనంతవిజయము — పాండవాగ్రేసరుఁడగు యుధిష్ఠిర మహారాజు శంఖమున కనంత విజయమని పేరు. ధనుర్విద్య చూడుఁడు.

అనంతామాత్యకవి — పురాతనకవులలో పరిగణింపఁబడినవాఁడు. తండ్రి తిక్కన. తల్లి మల్లమ్మ. ముత్తాత బయ్యన్న. తిక్కనసోమయాజితో సమకాలికుఁడు. మరియు నాతని కవిత్వమున్మెచ్చి తిక్కన 'భవ్యభారతి' యని బిరుదమిచ్చెనట. గురువు గోవిందచక్రవర్తి. కౌండిన్యసగోత్రము. కవి తండ్రినాడు, కృష్ణానదియందు భీమరథి, మలాపహా నదులు కలియుతావున నేర్పడిన యంతర్వేది (మధ్య

ప్రదేశమని భావము). శ్రీకాకుళాంధ్ర (విష్ణు) దేవుని పేరిట కులదైవము. క్రీ. వె. ౧౮౩౯ జనవరి నాటివాఁడు. రచించినవి- అనంతునిఛందస్సు, భోజరాజీయము (ప్రబంధము), రసార్ణవము, ఇంక నేవో గలవందురు.

అనగందిపురము (కొంకణపురము)– ఇది కొంకణదేశపు రాజధానియైయుండెను. ఇది తుంగభద్రానదీ తీరమందున్న ఆనెగొంది (ఏనుగులతావు) కాదు. (జీర్ణవిజయనగరము చూడుఁడు.)

అనఁటిచెట్టు— అరటిచెట్టు చూడుఁడు.

అనటోలియా — ఏష్యామైనరులోని భాగము. ఏష్యామైనరు చూడుఁడు.

అనధీతే మహాభాష్యే వ్యర్థా స్యాత్పదమంజరీ అధీతే౽పి మహాభాష్యే వ్యర్థా సా పదమంజరేతిన్యాయము- పదమంజరియను వ్యాకరణగ్రంథము, వ్యాకరణ మహాభాష్యము చదవనిది చదివిన ప్రయోజనముండదు. అనగా అన్వయించదని భావము. ఇంక మహాభాష్యముం జదివినపిదప నీపదమంజరి చదువ నగత్యమే యుండదు. కాన నా గ్రంథము నిరుపయోగమనిభావము. గొప్పవేషముండియు నిరుపయోగమగు వానింగూర్చి యీన్యాయము వాడుదురు.

అనన్యలబ్ధశ్శబ్దార్థ ఇతిన్యాయము — శబ్దముయొక్క అర్థము, దానివలననే లభించ తగినది, కాని అన్యత్రా లభింపనిదని భావము. ఏశబ్దముయొక్క అర్థ మాశబ్దము వలననే గ్రహింపఁదగినది. దేనిస్థితి దానికే యనుట కీన్యాయము వాడుచుందురు.

అన్నస్య క్షుధితం పాత్రమ్ — ఇది సంస్కృతలోకోక్తి. అన్నముందినుటకు (భుజించుటకు) ఆకలియె యర్హమగుకంచము. అనగా ఆకలి ముఖ్యమని భావము.

అనపచిక్కుడుచెట్టు —కాయలు రుచిగానుండి విషహరమొనర్చును. శ్లేష్మమును పైత్యమును వృద్ధిజేయును. చిక్కుడుకాయను వలెనే అన్నిగుణములం గల్గియుండును. దానికన్న పైత్య మెక్కువజేయును. దీనికి విరుగుడులు - ౧. వాముము, ౨. తెల్లయుత్తరేణికాల్చినబూడిద, ౩. శొంఠి; గింజల పై పొరతీసివేసిన దోషముచేయదు; నీళ్లతో నుడికించి వార్చుట, పుదీనా, లవంగములు, కరక్కాయపిందెలు, ఉప్పుకల్పి యుడికించుట. ఇది చిక్కుడుజాతిలోనిదివలెనే యున్నది.

అనభ్యాసే విషం శాస్త్ర మజీర్ణే భోజనం విషం — అభ్యాసము చేయకుండుటవలన శాస్త్రము ఎట్లు విషతుల్యమగునో (అనగా బాధకరమగునో) అట్లె అజీర్ణస్థితియందు భోజనమును విషతుల్యమగునని భావము.

అనముకుర్తి రంగయ్యకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు తిమ్మరాజు. రచించినది యాదవగిరిమాహాత్మ్యము.

అనమిత్రుఁడు — అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. తండ్రి యుధాజిత్తు. కుమాళ్లు నిమ్నుఁడు, శిని, వృష్ణి.

అనరణ్యుఁడు (అనేనస్సు లేక సుయోధనుఁడు)—ఇక్ష్వాకుసంతతి. సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి పురంజయుఁడను నామాంతరముగల కకుత్స్థుఁడు. సుతుఁడు

పృథుచక్రవర్తి. ఈతనికి అనేనస్సు అనియు, సుయోధనుఁడనియు నామాంతరములు కలవు. వేరొక అనరణ్యుఁడు ఇక్ష్వాకుసంతతి యందు వసుదుఁడను నామాంతరము గల త్రసదస్యుఁడనువాని సుతుఁడొకఁడు కలఁడు. ఇతని కుమారునిపేరు హర్యశ్వుఁడు.

(ఆంజనేయజన్మతిథి)

కార్తీకశుద్ధ చతుర్దశి ఆంజనేయుని జన్మ దినము. ఆంజనేయుని భక్తులు పూజ లొనర్తురు.

అనర్త దేశము లేక సౌరాష్ట్ర దేశము- ఘూర్జర (గుజరాతు) దేశమును మాళవ దేశమందలి యొక భాగమును కలసి యొకప్పు డనర్తదేశమనంబరగెనని తెలిసెడిని. దీని ప్రశంస భాగవత దశమస్కంధమునగలదు. మరియు దీనికొకప్పుడు సౌరాష్ట్రదేశమనియు పేరుండెనట. వైవస్వతమనువు కుమారుండగు శర్యాతికి తనయుండగు ననర్తమహారాజు నిర్మించుటంజేసి యనర్తపురమనియు, ఆతని పాలనమునుండి అనర్తదేశమనియు పేరులందినటుల చెప్పఁబడినది. మరియు నీ యనర్తమహారా జిక్ష్వాకునకు సోదరపుత్రుండట. అనర్తుని కుమారునిపేరు రైవతుఁడు. ఈ దేశమున రాజధానిగ నుండిన యనర్త పుర పరిసరముల కుశ (దర్భ) విస్తారముగ నుంట, దీనికిఁ గుశస్థలియని వాడుకగల్గె ననియు, ఆ పుర మొకప్పుడు పాడగుచుండు గతి సంభవింప నా తావున శ్రీకృష్ణుండు ద్వారకాపురమును నిర్మించినటుల హేమ కోశము ౧౧౨ యందు చెప్పఁబడినది. ద్వారక కింకను ఆనందపురము, చమత్కారపురము, హాటకక్షేత్రము, పవిత్రభూమియని వాడుక నామములు కూడ నుండెను. ఇచట నచలేశ్వర శివలింగము కలదు. అనర్తపుర ముననుండిన అచలేశ్వర శివలింగ ప్రశంస స్కాందపురాణ నాగరఖండమున గలదు. అందే దీనికి హాటకక్షేత్రము, చమత్కార పురము, పవిత్రస్థలి యనుపేరులు చెప్పఁబడి నవి. ఇక్కాలమున అహమ్మదాబాద్ మండలమున సిద్ధపూర్ అనఁబడు తావున కాగ్నేయదిశగా ౭౦ మైళ్లదూరమునగలదు. తొల్లింటికాలపు ద్వారక శ్రీకృష్ణ నిర్యాణమునాటిరాత్రి సముద్రాక్రాంతమై మునింగి పోవ, యా సమీపతీరమున నిప్పటి ద్వారకా పురమును నిర్మించుకొనిరని ప్రతీతి కలదు.

ఘూర్జరదేశ మొకప్పుడు ఉత్తరఘూర్జరము దక్షిణ ఘూర్జరములుగా వేరయ్యెననియు, దక్షిణఘూర్జరమునకే అనర్త లేక సౌరాష్ట్ర దేశమని పేరై, అనర్తపురము, కుశస్థలి, ద్వారక మొదలగుపేర్లం బరగిన పురము రాజధానియయ్యెననియు, ఉత్తరఘూర్జరకు ఘూర్జగపురమే రాజధానిగ నుండెననియు బలమగు ప్రతీతి కలదు. ద్వారక ఇప్పటి వాడ్నగర్ పుర పరిసరముల నున్నది.

అనర్తుఁడు — మరీచిసంతతి సూర్యవంశ క్షత్రియుఁడు, తండ్రి శర్యాతి, పితామహుఁడు వైవస్వతమనువు, సోదరులు ఉత్తానబర్హి, భూరిసేనుఁడు, సుకన్యక యనువారు. ఈతని నుండియె ఈతఁడేలినదేశమున కనర్తదేశమని పేరయ్యెననియు, నీతఁడు నిమిచక్రవర్తికి సామంతుఁడుగనుండెననియు తెలియుచున్నది.

అనర్థక్యప్రతిహతానాం విపరీతం బలాబలం — ఇది సంస్కృతభాషయం దలి లోకోక్తి. అనర్థకకార్యము లొనర్చు దుష్టులకు విపరీతబలము గల్గుచుండునని భావము.

అనలుఁడు — అగ్నికి అనలుఁడని పేరుకలదు. అనలురు ౪౯ గురు కలరట. అందు అభిమానుఁడు మొదటిఅనలుఁడు. ఆతని కుమాళ్లు ౧. పావకుఁడు, ౨. పవమానుఁడు, ౩. శుచియనువార్లు మువ్వురును, వారి కుమాళ్లు ౪౫ గురును అనలురనంబడుదురు. ఇంకను రావణభూపతి సోదరుఁడగు విభీషణుని కనుచరుండును మాలి కొమరుండునగు అనలుఁడొకఁడు కలఁడు. మరియుం గుహునివంశజుఁడగు నిషధుని కుమారున కనలుఁడని పేరు కలదు. (అగ్ని చూడుఁడు).

అనవతప్త సరస్సు — దీనికి అనోతత్త యనియు వాడుకగలదు. రావణాహ్రదము. దీనినిప్పుడు రఖస్థల్ యనుచున్నారు. టిబెట్టు దేశమున కైలాసశిఖరమునకేగు మార్గమున, మానసరోవరముకడనున్న సరస్సు. దీనియం దొక ద్వీపము కలదు. అందు తొల్లింట లంకారాజ్యమేలిన రావణభూపతి యాశ్రమ మేర్పర్చుకొని తపంబొనర్చి, మహాబలలింగ మనంబడు గోకర్ణేశ్వరలింగముం బడసెనని చెప్పఁబడినది.

అనవసరోక్తిపదములు — ఆంధ్రభాష యందుఁ గొన్నిపదములు అనవసరములుగ అనవసరోక్తులై వాడుకనందియున్నవి. అవి దీపపుసెమ్మె, తలపాగ, కాలిచెప్పులు, ముక్కునత్తి, జుత్తుపిలక, మగనాలి, కోటకంతకము, కోటబురుజు.

అనష్టిగోత్రము — లౌగాక్షిగణము చూడుఁడు.

అనసూయాదేవి — అత్రి మహర్షి భార్య. (అత్రి మహర్షి చూడుఁడ

అనహిలా పట్టణము (అనహిల్వా పురము) — దీనికి పిరావళి యనియు పేరుండెను. (ఘూర్జరదేశము చూడుఁడు).

అన్నపుచొరవయొగాని అక్షరపుచొరవ లేదు — విద్య నభ్యసింపఁడని భావము. ఆంధ్రలోకోక్తి.

అన్నంభట్టు — ఈతఁడు తర్కసంగ్రహమను గ్రంథము రచించినవాఁడు. దానికి నీలకంఠ దీక్షిత కృతవ్యాఖ్యానము కలదు.

అన్నభేది — అన్నభేదికి ఆంగ్లమున Sulphate of Iron అనియు, సంస్కృతమున కాసీసమనియుం బేర్లు. కాసీసము మూడు భేదములు కలది. శుద్ధకాసీసమనియు, ధాతుకాసీసమనియు, పుష్పకాసీసమనియు. అందు శుద్ధకాసీసమునకు శుభ్రమనియుం బేరుకలదు. ఇది స్వచ్ఛముగ నల్లఊదారంగున నుండునది. ధాతుకాసీసమునకు ధాతుశేఖరమనియుం బేరు. ఇది నల్లఊదా రంగున ఇంచుక ఎర్రధాతువులం గల్గియుండును. తక్కిన పుష్పకాసీసమునకు మలీమసంబనియుఁ బేరుకలదు. ఇది ఇంచుక తెలుపుధాతువు, పచ్చధాతువులం గల్గియుండును. అన్నభేది ఇనుమునకుఁ జెందినది. అన్నభేదిని నిమ్మపండ్ల రసములో కొంతకాలము నాననిచ్చి వేడి నీళ్లతో కడిగిన శుద్ధియగునని ఆయుర్వేద వైద్యులందురు. దీనిని చూర్ణముగను, సింధూరముగను గూడ చేసి వైద్యులు వాడుదురు. అన్నభేదియందు తనకుందాకిన వస్తువుం గొరకి లోనికిజొచ్చుకొనిపోవు గుణముకలదు, కాన కొంచెము సిరాయందు కల్పుదురు. ఇందు వలన కాగితముపై వ్రాసిన వ్రాత చక్కగ కాగితముపైననగాక ఇంచుక లోనికింగూడ

నానుకొని చక్కఁగ స్థిరపడును. అధికముగ నన్న భేదికల్పిన కాగితముం దినివైచి వ్రాత ముక్కలుగ రాలిపోవును. చక్కఁగ శుద్ధిచేసిన అన్న భేది దోషములులేక చక్కగపనిచేయును.

మురికివ్రణములు, సెలలువేసే పుట్టవ్రణములు, మాంసము కుళ్లిపోయే వ్రణములు, మాంసముందినివేసే వ్రణములు, గండమాలలు, గోరుచుట్లు, పంగలిజ్యేష్ఠలు, మాదలు వీనిని శుద్ధిచేసిన అన్న భేది నీళ్లతోఁగడిగిన శుభ్రపడి మాన్పట్టును. అన్న భేదికన్న అన్న భేదభస్మమును, అంతకన్న అన్న భేది చూర్ణమును బలముగ పనిఁజేయునని చెప్పఁబడినది. అగ్నిదీప్తి, వెంట్రుకలకు బలమునొసంగి, శరీరమునందు మంచిరక్తము పుట్టఁజేసి, స్త్రీలఋతురక్తమును చక్కఁగ వెడలజేసి, క్షయ, పాండువ్వు, బహుమూత్రరోగములు నడంచు గుణ మన్న భేదియందు గలదని చెప్పఁబడినది. చక్కఁగశుద్ధిగాని అన్న భేది గల్గించు వికారదోషములకు గాడిదలద్దె రసము విరుగుడందురు.

అన్నముపెట్టినవారింటికిం గన్నము వేయువాఁడు — అనగా విశ్వాసము లేనివాఁడని భావము. ఆంధ్రలోకోక్తి.

అన్నముకన్న ఆదరణహెచ్చు—లోకోక్తి.

అన్నీఉన్నవికాని ఐదవతనముసున్న — ఐదవతనము = సౌమంగల్యము.

అన్యధాసిద్ధము — నైయాయిక శాస్త్రమునందు కారణముకానిదానికిని, దానికి నిజమైన కారణముతోఁగల సంబంధముంబట్టి కారణమైనదిగనే ఎంచినచో, దానికన్యధాసిద్ధమని పేరిడంబడినది. కార్యమునకు నియతపూర్వ మయ్యును, కారణముగాని దానిని ఇట్లనెదరని భావము. ఒక కుమ్మరి బండితో మన్నుందెచ్చి తన ఆమకడ కుండలం జేయుచుండునను-చో, కుండలకుఁ గుమ్మరి కారణమును, బండి అన్యధాసిద్ధమును అగును. ఇట్టివి నియతిపూర్వక లఘుత్వమనంబరగును. ఇట్టి లఘుత్వములు శరీరకృతము, ఉపస్థితికృతము, సంబాధకృతమునని త్రివిధము. నియతిపూర్వవర్తిత్వము అనగా లఘునియతి పూర్వవర్తిత్వము (తక్కువలో తక్కువ యెంతయుండిన కార్యసిద్ధి కల్గునో అంతయే కారణమగును.) అన్యధాసిద్ధములైదు చెప్పంబడినవి.

౧. కారణవృత్తి- దీనికిం గారణతావచ్ఛేదకరూప ధర్మమనియుం బేరుకలదు. కుమ్మరి వాని చక్రముఁ ద్రిప్పు కర్ర (దండము) కుండయగుటకుఁ గారణమైనను, తద్ధర్మమైన దండత్వము కారణము కాదనియు, అన్యధాసిద్ధమనియు భావము. ౨. కారణగుణము- దండము కుండకుం గారణమైనను, దండముయొక్క ఆకారము, రంగు మొదలగునవి కారణముకాదనియు అన్యధాసిద్ధమనియు భావము. ౩. వేరుకార్యమునకు కారణము (పూర్వవర్తి) యనుతరి అట్లు తెలిసినదానిని ప్రస్తుతకార్యమునకుకారణము కాదనియు, అన్యధాసిద్ధమనియుఁ భావము. ౪. కారణ కారణత్వము, కుమ్మరి కుండకు కారణము, వానితండ్రి కుమ్మరికెగారణము, కాన వానితండ్రి కుండకు కారణముగాక అన్యధాసిద్ధము అనగా కారణముకుం గారణమగును. ౫. ఘటమునకుఁ గుమ్మరి కారణము గాని వానిపరికరము (ఈఘటనిర్మాణమునకైనవియైనను) లు కారణములుగావు. అన్యధాసిద్ధములగును.

అన్యవేశ్మస్థితాద్ధూమాన్న వేశ్మాంతరమగ్నిమతీతిన్యాయము — ఒక ఇంటి నుండివచ్చు పొగంబట్టి మఱియొక యింటియం దగ్నికలదని తలంపరాదని భావము. 'అనుమానవ్యవస్థానాత్తత్సంయుక్తం ప్రమాణం స్యాత్'. కల్గియుండక కేవలానుమానమాత్రమున ప్రమాణము కానేరదని చెప్పఁబడినది.

అన్ఫండెడ్ డెట్స్ (Unfunded Debts)— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. ప్రభుత్వపు Short Loans మొదలగు త్వరితముగ తీర్చివేయబడు అప్పు. ఇంకను ఫ్లోటింగ్ డెట్ (Floating Debt) నకీపేరు వర్తించెడిని.

అన్వయవ్యతిరేకన్యాయము — ఎక్కడ ఒక వస్తువయుంటే మరియొకటికూడా నచ్చటనేయుండునో, ఎచ్చట నదిలేకపోతే యారెండవదికూడా లేకపోవునో, ఆమొదటి వస్తువు రెండవదానికి కారణమైయుండును. అగ్నిఉన్నచోట పొగయు నుండును. అగ్ని లేకున్న పొగయునుండదు. ఇట్టితరి, అగ్ని పొగకు కారణమని భావము.

అన్వష్టక తిథులు — ఎన్మిదవ తిథియగు సప్తమి తరువాతదియగుతిథి (నవమి) అన్వష్టక తిథి. శౌణచాంద్రమాసవిధానపు ఆశ్వీజ, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసములందలి (బహుళ) నవమితిథుల కీపేరు వాడుదురు. ఇవి పితృతిథులు.

అనాగతము (గ్రహలయ) — తాళము నడచినపిదప గీతము నడచుటకుపేరు. ఇది సంగీతశాస్త్రమున దశప్రాణములలో నొకటియగు గ్రహము (లయ) నందుగల నాల్గుభేదములలో నొకటి. గ్రహలయ దశప్రాణములు చూడుఁడు.

అనాత్మవాదసిద్ధాంతము (Materialism)— దీనిని పదార్థవాద సిద్ధాంతమనియు నందురు. పదార్థమే సర్వకారణమనియు, ఆత్మవేరేయుండదను సిద్ధాంతము. జ్ఞాన విజ్ఞానములు చైతన్య జన్యములనియు తలంపు వలననే గల్గుచుండుననియు, ఆత్మయనంబడునది వేరే ఒకటి ఉండదనియు, పదార్థములగు నింద్రియములకూటమి అటులభ్రమింపఁజేయుననియు, మేధస్సుయొక్క వింతదృశ్యమునే ప్రాణియనుచుందురనియు, ఇంద్రియనాశనమే మృతియనియు, విధానము మేరకు సర్వము నడచుచుండుననియు వీరి సిద్ధాంతము. వీరికి దేవుఁడు లేఁడు. (పదార్థము Matter చూడుఁడు.)

అనాదిశైవము — ఇదిచతుర్దశ శైవ, భేద, మతములలో నొకటి (చూడుఁడు). ఈమతమునందు త్రిపదార్థములు మలత్రయము శివసమవాది శైవమునందు వలెనేయుండును. పతియగు శివుఁడు గుణవికల్పము లేనివాఁడు. దీనిని దీక్షాపూర్వక గురుబోధచే నెఱింగి ఆత్మలు, భూతి, రుద్రాక్ష, జటా, యజ్ఞోపవీతములం ధరించి, గురునిశివలింగమును పూజించుచుండుటవలన పాశముల నుండి విముక్తుఁడగును. దానితో శివైక్యము సిద్ధించుననియు, ఇదియె ముక్తియనియు నందురు.

అనాధ్యయములు — వేదాధ్యయనాదులు చేయరాని కాలము లనాధ్యాయములనంబడెను. అశగా అధ్యయ నానర్హములని భావము. ధృతి వైధృతి అనంబడు యోగములు వ్యతీపాత మహాపాతలు కలసిన దినముల నర్థానాధ్యాయంబులు లేక నైమిత్తికానాధ్యాయంబులనిరి. ఇందు సగముదిన మనాధ్యాయమని చెప్పఁబడినది. శుక్లకృష్ణపక్షము

లందలి అష్టమీతిథులు, చతుర్దశలు, అమావాస్యపౌర్ణములు, అనాధ్యాయ తిథులని చెప్పఁబడినది. ఇవి నిత్యానాధ్యాయ తిథులనంబరుగుచున్నవి.

ఇంకను ప్రాతస్సంధ్యాకాలము సాయంసంధ్యాకాలములం దురిమిన దిన మనధ్యాయ తుల్యమైనదే నని మతాంతరము లందని యున్నారు. సదాఉరుముచుండు దినమును అనాధ్యాయముగ వదలివేయవలసిన దని కొందరు ఋషులనిరి. పాడ్యమితిథులుకూడ ననాధ్యాయములేనని పెక్కండ్ర మతమై యున్నది. ఇంకను రాజమార్తాండమను గ్రంథమున పిడుగుపడినదినము, భూకంపము కల్గినదినము, చాతుర్మాశ్యలకడ దినము, అనాధ్యాయములుగఁ జెప్పఁబడినవి. నిర్ణయామృతమునందు మన్వాదులు, యుగాదులు అనాధ్యాయములుగఁ జెప్పఁబడినవి. రాత్రులందు మొదటి రెండు యామములకుం బిదపను, సప్తమి త్రయోదశి ప్రదోషములు అనర్హములని నిర్ణయసింధు మతము.

అపానస్మృతి — ఉఛ్వాస నిశ్వాసములంగూర్చినస్మృతి. దశబౌద్ధాను స్మృతులు చూడుఁడు.

అనాఫిలీస్ జాతిదోమలు — ఇవి సమశీతోష్ణ ప్రదేశములందును, ఉష్ణప్రదేశములందును మలేరియాజ్వరమును వ్యాపింపఁజేయును. ఈజాతిలో నూటయిరువదివరకు నుపజాతులుకలవని కనిపెట్టిరి. ఒక్కొకతెగ ఒక్కొకవిధమగు మలేరియా పురుగునకే యాశ్రయమిచ్చును. ఈజాతి దోమలు నదులు, చెరువులు, మొదలగు సకల జలసముదాయములందును గ్రుడ్లు విడఁచును. ముఖ్యముగ మలేరియా పురుగులను వ్యాపింపఁజేయు దోమలు గృహావరణములయందెచ్చట కొంచము నీరునిలచినను గ్రుడ్లు పెట్టును. అనాఫిలీస్ దోమ ఎండను, వెలుతురును ఇష్టపడదు; కాన, పగటివేళలందు గదులలోని చీఁకటిమూలలందును, పశువుల సాలలందును, చెట్లనీడయందును దాగియుండి రాత్రి బయటికివచ్చును. గూడుపగుల్చుకొని వెడలిన రెండుమూడు దినములకే ఆడుదోమ మనుష్యులను, జంతువులను, కుట్టి రక్తమును పీల్చుట కారంభించును. తరుచుగా సూర్యాస్తమయ సమయమునను, తెల్లవారుఝామునను నివి కుట్టుచుండును. మబ్బువేసి చల్లగానున్నయెడల పగటియందుఁ గూడ నివి కుట్టుచుండును. రక్తమును పీల్చినపిదప నివి చీఁకటిమూలలకేగి, ఆహారము జీర్ణమగువరకు నచ్చట విశ్రమించును. అనాఫిలీసు ఆడుదోమ పెక్కుమంది నొకసారి కుట్టి పెక్కుమంది కొకసారి మలేరియాను వ్యాపింపఁజేయఁగలదు. క్యూలెక్సు దోమ లంత ధ్వనిచేయవు. ఇవి కుట్టినపుడు నొప్పియంతకలుగదు. అనాఫిలీస్ దోమకు లావుగా పొడవైన కొండికలదు. దీని అవయవములు మోటుగానుండును. రెక్కలు లేతవర్ణముగలిగి మచ్చలతో నుండును. దోమ ఏజాతిదో తెలిసికొనుటకు సూక్ష్మదర్శిని సహాయముచే వానిరెక్కలు, తల, కొండియ, మొండెమును చూచి కనిపెట్టుచుందురు. ఇంకను సీటియందు వ్రేలాడుట, గోడలయందు వ్రాలుట, రెక్కలపై మచ్చలునుచూచి సాధారణముగ పోల్చుచుందురు. (మలేరియా చూడుఁడు, అంటువ్యాధులు చూడుఁడు, సూక్ష్మజంతువులు చూడుఁడు).

అనామలానది — ఇప్పుడు అనోమా యనంబరగుచు గోరక్షకపురపు (ఇప్పటి గోరక్పూర్) మండలమున నున్నది. దీనిని జౌమి యనుచున్నారు (Cunningham's Ancient Geography of India Page 423). బుద్ధభగవానుడు తపంబున కేగుతరి, తొలుత నీ నదినె దాటి **అశ్వమును** గృహస్థాశ్రమమును వీడెనని చెప్పంబడినది.

అనాయు లేక అనుగ — తండ్రి దక్ష ప్రజాపతి, భర్త కశ్యపుడు. ఈమె సంతతి వారు సిద్ధులనంబడిరి. (కశ్యపమహర్షి భార్యలు చూడుడు.)

అనార్యసంగమాద్వరం విరోధోఽపి సతంమహాత్మభిః — చెడ్డవారితో స్నేహముకంటె, యోగ్యులతో విరోధమైనను శ్రేయస్సే అనిభావము. ఇట్లే "అరసికజన సంభాషణతో రసికజనేన వాక్కలహః శ్రేయః" (అనగా అరసికులతో స్నేహప్రసంగముకన్న రసికులతో వాక్కలహము శ్రేయమని భావము) అను సంస్కృత లోకోక్తి కలదు.

అనావతప్తసరస్సు — దీనిని **అనోతత్ట** యని వాడుచున్నారు. తొలుత నిది సింహళద్వీపమున, రావణహ్రదమను పేరంబరగుచుండెడిదని కొందరు పోల్చిరి. Spence Hardy పరిశీలకుడు ఇది ఎప్పుడు నుండనే లేదనియు, కేవలభావితమని యనుమానించెను. బౌద్ధమత వాఙ్మయమున నిది కాన్పించెడిని.

అనాశ్వాసితదుఃఖితే మనసి సర్వమసహ్యమ్ — ఓదార్పులేక దుఃఖించుచున్న మనసునకు సర్వము దుర్భరమే; సహింపజాలనిదే నని భావము.

అనాస (పండు) చెట్టు — లా. Ananas Sativus. ఇంగ్ల. Pineapple. దీనిని **అనాసపనస** యనియు నందురు. పుల్లగా తియ్యగానుండి దీనిపండు చలవజేయును. నీరుపెంచును. మేహశాంతిని జేయును. దాహము, పైత్యము, వికారముల నడచును. మురదలను, మదమును వృద్ధిపరచును. పొట్టకు బలమిచ్చును. **అజీర్ణము**, వాతముల నభివృద్ధిపరచును. స్త్రీలకు గర్భమును జెరుపును. దీనిపువ్వు సువాసనగల్గి పొట్టకు బలముగల్గించును. గర్భవాతముల హారించును. జీర్ణశక్తిం బలపరచును. దీనికి విరుగుడులు- ౧. ఉప్పు, ౨. జీలకర్ర, 3. శొంఠి, ౪. సజ్జాక్షారము.

అనాసరోగము — ఇది పసిపిల్లలకు వచ్చుచుండు రోగవిశేషము. జననీజనకుల రక్తదోషమే యీరోగమునకుం గారణమని వైద్యశాస్త్రజ్ఞుల యభిప్రాయము. కాని యిట్టి ప్రత్యేకరోగమునుగూర్చి ఆయుర్వేద, **యూనానీ, అలోపతీ** విధానములయందెచ్చటను చెప్పఁబడియున్నట్టు కన్పించదు. ఈ రోగము తరుచుగా నెలల పిల్లలకే వచ్చుచుండును. ఇందనేకవిధములు కలవు. ఎండు **అనాస**, ఉబ్బు **అనాస**, నొక్కు **అనాస**, పుండ్లయనాస యనునవి ప్రస్తుతము వ్యవహరింపఁబడుచున్న రోగవిశేషములు. ఇవి వైద్యశాస్త్రములలోఁ జెప్పఁబడిన రోగములు కాకపోవుటచేఁ గాఁబోలు, వీనికి ప్రత్యేకముగా చికిత్సచేయుటకు ప్రత్యేక వైద్యులుందురు. ఆ వైద్యులకు తక్కిన రోగములకు చికిత్సచేయు శాస్త్రజ్ఞానముండదు. ఈ రోగములకు బైరాగిచిట్కెల వంటి కొన్ని యోషధులును, మాత్రలును

గలవు. వేరువేరు రకముల యనాసజబ్బులకు వేరువేరువిధములగు మాత్ర లుపయోగింపఁబడుచుండును. విద్యాగంధము లేని పాటకజాతులలోని పసిపిల్లలు సరియైన చికిత్స జరుగకపోవుటచే, తరుచుగా నీ రోగమునకు గురియగుచుందురు. కొంతమంది వైద్యులీరోగమునకు అనాసమంపతో మందు తయారుచేసి యిచ్చుటయుఁ గలదు.

అనాహతచక్రము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన శరీరమందలి షట్చక్రములలో నొకటి. అనాహతచక్రము హృదయస్థానమునందుండునది యనియు, ధూమ్రవర్ణము, ఊర్ధ్వముఖము ననియు, ఇట 'మ్' అనునది బీజమును, రుద్రుఁ డధిదేవతయనియు, ఇందు పండ్రెండు దళములు కలవనియు, వానిపై ఒక్కొక్కటిగ, క-ఖ-గ-ఘ-ఙ-చ-ఛ-జ-ఝ-ఞ-ట-ఠ అను పండ్రెండక్షరము లుండు ననియు, ఈచక్రమునందు అజప దినమునందు ఆరువేలు నడచుచుండుననియుఁ జెప్పఁబడినది.

అనాహము — ఆంగ్ల. Anaha. మల మూత్రములు బంధించి వెడలకనిలచి కడుపు పొంగి ఉబ్బరముగనుండి బాధించెడిజబ్బు.

అన్యాపదేశ ప్రయోగము — ఒక సంగతింగూర్చి తాఁజెప్పుధోరణిచే వేరొక ప్రధానాంశముం దెల్పుట. దీని కాంగ్లమున ఎల్లిగరీ (Allegory) అని యందురు. ఇవి ప్రసంగములందు గల చాల ఆరిందాతనముం దెల్పును. తొల్లింటికాలపు టాంగ్లమున నిట్టి ప్రయోగములు మెండుగగలవు.

అన్యార్థమపి ప్రకృతమన్యార్థంభవతీతి న్యాయము — ఒకవిషయమై కల్పింపఁబడిన పరిస్థితిని వేరొకవిషయమై ఉపయోగింపఁబడినను దోషములేదని భావము.

అన్వారీసుహైలీ — హితోపదేశము చూడుఁడు.

అనియాదిగణపతిదేవుఁడు — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు మాలన్న. రచించినది శివయోగసారము. ఇది పూర్వభాగము, ఉత్తరభాగమూనని రెండు భాగములుగను, భాగమున నాలుగధ్యాయముల చొప్పున నెన్మిది అధ్యాయములుగ నున్నది.

అనిరుద్ధవ్యూహము — రామానుజీయ వైష్ణవ, వైష్ణవ మతధర్మములందు తదేకాత్మ రూప మహావిష్ణువునందు, ఆది చతుర్వ్యూహము లలో నొకటిగను చెప్పఁబడినది. దీనిని అనిరుద్ధ వ్యూహముల లోని ఉపవ్యూహమనియు, విలాసమూర్తి యనియు, వరుసగ చక్ర, గద, శంఖ, పద్మము లాయుధములనియు చెప్పఁబడినది. (విష్ణుదేవాలయములందలి విగ్రహములు చూడుఁడు).



అనిరుద్ధుఁడు — కల్పాదియందు బ్రహ్మను పుట్టించుటకు విష్ణుదేవుండెత్తిన యవతారము. ఇంకను శ్రీకృష్ణుని దౌహిత్రుఁడు (రుక్మిణీదేవి కుమార్తెయందు ప్రద్యుమ్నునకు పుట్టిన కొడుకునకును) అనిరుద్ధుఁడని పేరు. ఈతని భార్య బాణాసురుని కొమార్తెయగు ఉష.

విష్ణుదేవుని యవతారమున కనిరుద్ధవ్యూహ మనియెదరు (అనిరుద్ధవ్యూహము చూడుఁడు).

అనిర్వేద ప్రాప్త్యానిశ్రేయాంసి — సాహసముచేయనిదే ప్రశ్రేయస్సు కలుగదు.

అనిలగణము — వీరు నలువదితొమ్మండు గురు కలరని యగ్నిపురాణమునందు చెప్పఁబడినది. అభిమానాగ్నికి పావకుఁడు, పవమానుఁడు, శుచి యనువారు ముగ్గురు సుతులును అగ్నిత్వమునకు వచ్చినవారు. వారిలో నొక్కొకరికి పదునేనుగురు-నొప్పున పుత్రులు కల్గిరి. వీరందరు అనిలురే, కాన నలుబదితొమ్మండుగు రనిలురైరి. (అగ్ని చూడుఁడు.) అనిలురు నవదేవతాగణముల లోనివారు.

అనిలుఁడు — అష్టవసువులలో నొక యనిలుఁడు కలఁడు. ఒక వాయువునకును అనిల నామము కలదు. ఈతని భార్యపేరు శైవ. కుమాళ్లు పురోజవుఁడు, విజ్ఞానగతి. (అనలుఁడు చూడుఁడు.)

అనిషిద్ధ మనుమత మితిన్యాయము ఆక్షేపింపబడనిది, అంగీకరింపబడినదియె నని భావము. ఇందువలన మౌన మంగీకార మని భావము. కాని మౌన మర్ధాంగీకార మని లోకోక్తియుం గలదు.

అనీకుఁడు — యదువంశక్షత్రియుఁ డగు వసుదేవుని తమ్ముఁడు.

అనుకరణము — ఒకరింజూచి తానట్లు చేయనేర్చుకొనుట, యనుకరణమనంబడును. ఇది ద్వివిధము. ఒకరు పల్కినటుల ఆకంఠ స్వరముననే అట్లె ధ్వనిగపల్కుట శబ్దానుకరణము. ఒకరొనర్చినట్లు తానును చేయుట వ్యాపారానుకరణము. ఇంకను అనుకరణము స్వాభావిక బుద్ధిపూర్వకములని ద్వివిధముగ జెప్పుదురు. చిలుక గోరింక పలుకులు, బాలుఁడు తలిదండ్రులుచెప్పిన పల్కులం బలుకుట స్వాభావికమనియు, గానవిద్య గురువు నుండి యభ్యసించుట బుద్ధిపూర్వకానుకరణ మనియు నందురు. 'డార్విన్' పండితుఁడు పిల్లలకు నాల్గవనెలనుండియు, అనుకరణ వృత్తిగల్గునని చెప్పియున్నాఁడు. కోతులు మనుష్యు లొనర్చిన కార్యముంజేయుట ఈ యనుకరణ వృత్తియె.

అనుగ — అనాయువు చూడుఁడు.

అనుగీత — వేదాంతగ్రంథము, భారతము అశ్వమేధపర్వమున గాననగును. భగవద్గీతకు అనుగీత యని భావము. శ్రీకృష్ణుం డర్జునున కుపదేశించిన కర్మయోగము. దీనినే సంజయుఁడు ధృతరాష్ట్ర మహారాజునకుం దెల్పినటుల జెప్పఁబడినది.

అనుతాపకుఁడు — తండ్రిపేరు దనువు.

అనుపకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). అనుపకుల గోత్రము, ద్వ్యాష్షేయ గోత్రము (3), సంస్కృత గోత్రము, అగస్త్యస, అగస్త్యగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణ గ్రంథములు నిర్ణయసింధు, ధర్మసింధు; అశ్వలాయనసూత్రము, నకులేశుఁడు దేవత, భార్య సర్వాంబ, కనకాద్రి తపస్థానము, సర్వతీర్థము తటాకము, జపము లక్ష, దీపములు ౫౦, క్షేత్రసంఖ్య ౧౭, ఎనుములు దానము. అనుములు వర్జనీయము.

అనుపగోత్రము — భృగుసంతతి. ఆర్ ష్టి షేణగణము చూడుఁడు.

అనుపదేవు(డు — యదువంశక్షత్రియుఁడు. తండ్రి దేవకుఁడు.

అనుబంధ చతుష్టయము — తర్కశాస్త్రమునందు (సంజ్ఞలు) ౧. సంబంధము- దేనినైనను ప్రతిపాదించునట్టిదానికి ప్రతిపాదకమనియు, దేనిని ప్రతిపాదించునో అట్టి దానికి ప్రతిపాద్యమనియు, అట్టి ప్రతిపాదక ప్రతిపాద్య రూపకసంబంధమునకు సంబంధ మనియు సంజ్ఞలు. ౨. విషయము- అట్టి ప్రతిపాదనయందు ప్రతిపాద్యము నెరుంగుటకుగాను వివరింపఁబడిన సాధనసంపత్తి (విధానము) కి విషయమను సంజ్ఞ. 3. ప్రయోజనము- దాని నెరుంగుటవలన గల్గెడి ఫలమునకు ప్రయోజనమని సంజ్ఞ. ౪. అధికారి- అట్టిదాని నెరింగినవాని కధికారియని సంజ్ఞ.

అనుభూతస్వప్నము — స్వప్నశాస్త్రము చూడుఁడు.

అనుమకుందపురము — (పట్టణము). దీనికి అనుమకుందపట్టణ మనియుఁ బేరు కలదు. ఇప్పుడు నైజామురాజ్యములోని వరంగల్లు (ఓరుగల్లు లేక ఏకశిలానగరము) పురమునం జేరియున్నది. తొల్లింటి తెలింగాన దేశములోనిది. (చూడుఁడు.)

అనుమతి — ధాత భార్యలలో నొకతె.

అనుమర్షణకుల గోత్రము — ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలోనొకటి. (వైశ్య గోత్రములు చూడుఁడు). అనుమర్షణకుల గోత్రము, ఏకార్షేయ గోత్రము (౪౨), సంస్కృతగోత్రము, వటుకస- వటుకగణము, స్థూలశిరస్కర్షి, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ఆద్యప్రవరఖండ, సమానగోత్రము స్థూలశిరస్కస, హాలాస్య నాయకుఁడు దేవత, భార్య ముక్తికాంత, మధుర తపస్థానము, జీవన్ముక్తిప దము (సరస్సు) తటాకము, జపము కోటి, దీప సంఖ్య ౫౦, క్షేత్రసంఖ్య ౭౯, ప్రవడము దానము, స్ఫటికములు వర్జనీయము.

అనుమానపంచకము — ౧. నామము, ౨. జాతి, 3. గుణము, ౪. ద్రవ్యము. ౫. క్రియ లని అనుమానములైదు.

అనుమానుష గణము — ఇందైదు గోత్రములు చెప్పఁబడినవి. (యజుశ్శాఖ విశ్వబ్రాహ్మణులు చూడుఁడు). ఇది విశ్వబ్రాహ్మణులయందొక గణము. ౧. అనుమానుషర్షి గోత్రము- అనుమానుష, మార్గణిక, సనత్కుమార, ధార్మిణి, దేశిక (పంచార్షేయప్రవర). ౨. సనత్కుమారర్షి గోత్రము- సనత్కుమార, ధార్మిణి, దేశిక, (త్రయార్షేయ ప్రవర.) 3. ధార్మిణిఋషిగోత్రము- ధార్మిణి, దేశిక, వైధాత్య, (త్రయార్షేయప్రవర). ౪. విధాత్యమనుర్షి గోత్రము- విధాత్య, ద్విజధర్మ, దేవసేన, నిజధర్మ, బోధన (పంచార్షేయప్రవర). ౫. ద్విజధర్మర్షి గోత్రము- ద్విజధర్మ, నిజధర్మ, దేవసేన (త్రయార్షేయ ప్రవర.)

అనుముల చెట్టు లా. Dolichos Lablab. ఆంగ్ల. Senensis Seeds. సం. నిష్పావీ, శింబి. అనుములు దేహపుష్టి, పైత్యము, కడుపుబ్బరము, గురుత్వము, హృదయమునశూల, శుక్లనష్టము, జ్వరము, రక్త పైత్యము, విదాహము, కఫము, వాతము గల్గించును. మలమూత్రముల వెడలించును. స్త్రీలకు పాలనుగల్గించును. ప్రేగులందుజనించు,

పుండ్లను మాన్పును. వాంతులు, నేత్రరోగ ములు, శోషల నడంచును. విషమును హరిం చును. దీనికి విరుగుడు ౧. పంచదార, ౨. మంచిగంధము, ౩. కలినీళ్లు; దీనిని ఉడి కించుట, నానబెట్టుట మూలమున పొరం దీసివైచిన దీని దోష మడంగును. కాక జేయు పదార్థములు దీనిదోష మడంచును. ఎర్రఅనుములను అగిశెలని యందురు. చమురుగల్గి యిదేగుణములం గల్గియుండును. వేడిచేయును. దీనికి విరుగుళ్లు పిప్పళ్లు, ఓమము, కలినీళ్లు.

అనురాగోఽనురాగేణప్రత్యేష్టవ్యః — అనురాగముంజూపియే అనురాగముం గొన వలసియుండును. సంస్కృత లోకోక్తి.

అనురాయణగోత్రము — నిధృవగణము చూడుడు.

అనులోమవిలోమములు — గణిత శాస్త్రమునం దంకెలవరుసల నెడమప్రక్క నుండి కుడిప్రక్కకుఁ గుణించుట కనులోమ విధానమనియు, కుడిప్రక్కనుండి ఎడమ వైపుకుఁ గుణించుట విలోమవిధానమనియుం బేరులు. (గణితము చూడుడు).

అనులోమిగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

అనువు — యదువంశక్షత్రియుఁడు. కురు వశుని కుమారుఁడొకఁడును, కపోతలోముని కుమారుఁడొకఁడును, అనువు అను పేరు గలవారలే. కపోతలోముఁడు విలోమ తనయుని కుమారుఁడు. (యయాతిమహారాజు చూడుడు.)

అనువృత్తిన్యాయము — అనువృత్తి యన ననుసరించుట అభ్యాసమని భావము. అభ్యాసమువలన సర్వము సాధ్య మని భావము.

అనుసాతకిగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుడు.

అనుస్వారము — (పూర్ణార్థములు) అను స్వారమునకుఁ బిందువనియుఁ బేరుకలదు. తెలుఁగున దీనిని సున్నయనెదరు. ఆదికాల మున సంస్కృతలిపి ప్రచారమునందున్న నాఁడు సంస్కృతాక్షరముపై నొకచుక్క నిడిన, అనుస్వారముగ నగుచుండెడిది. దేవ నాగరలిపి వాడఁబడుతరి నేటికిని నిట్లే జరగు చున్నది. ఇది వ్రాతయందలి పద్ధతిగా నెరుంగునది. ఇంక శిలాశాసనాములందీచుక్క పలుచిక్కులకుం గారణమయ్యెనట. ఏదేని ప్రమాదవశమున నక్షరముపై చిన్నదెబ్బ తగిలి, చిన్నరాతిముక్క యూడినచో నది సున్నయేమోనని భ్రమకల్గుటయు, కొన్ని తావుల నపార్థములు, సంశయములు కల్గు టయు సంభవించెనట. కావుననే శిలాశా సనములందు బిందువు వృత్తాకారముఁ దాల్చి నదని సుప్రసిద్ధపరిశీలకులగు శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారనియున్నారు. ఈ మార్పు ప్రారంభదశయం దీయనుస్వారముఁ బేర శాస నములందు సంస్కృతాక్షరములపై గీయం బడు నడ్డుగీతకుంబైని ఇంచుకదూరమున చెక్కఁబడుచుండెంగాని, క్రీ. వె. ౧౩ శతాబ్ద మునకుం బిదప ఆగీత నంటియే పైన చెక్కఁ బడుట కాననగుచున్నది. ఇది సంస్కృత లిపియందలి యాచారము. కాన పరిశీలకు లీయనుస్వార విన్యాస విధానమునుండియే కొన్ని శాసనకాలములను నిర్ణయించి యున్నారు.

ఇంక ద్రావిడభాషయగు తెలుఁగునందు క్రీ. వె. ౧౧వ శతాబ్దమునకుఁ బూర్వ

మనుస్వారము నుపయోగించుటయే లేదని చెప్పుటకు ధైర్యము చాలకున్నను, కానరాకున్నదని చెప్పనగును. ఏలనన, ఆనాడు దండము అని వ్రాయుటకు 'దణ్డ' మనియు, అండము అనివ్రాయుటకు 'అణ్డ' మనియు, అంబరమనుటకు 'అమ్బర' మనియు వ్రాయుచుంటం గానవచ్చెడిని. అనగా వర్గాక్షరములకుం బూర్వము బిందువు వాడంబడుట లేదని భావము. క్రీ. వె. ౧౧ వ శతాబ్దము నుండియు, బిందువు వాడంబడుచుంట గానవచ్చెడిని. ఇప్పటికి నట్లై జరుగుచుంట నీసున్న నకారమునకును, మకారమునకును, ణకారమునకును ప్రతినిధిగ నున్నది. ఈ పద్ధతియే మహారాష్ట్ర, కర్ణాట, ద్రావిడ దేశములందుగూడ కలదని వినుచున్నాము.

తెలుంగులిపియం దాదికాలమున అరసున్న (అర్ధానుస్వారము) వాడంబడుచుండినటుల గానరాదు. వాండు, కోంతి, తోంట, మొదలగు తావులందును, దృతాంతమున వచ్చు క, చ, ట, త, ప, లకు మారుగ విధింపంబడిన గ, జ, డ, ద, బ, లకుం బూర్వమునను నిండుసున్నలనే వ్రాయుచుండిరి. శిలాశాసనములును, ఇట్లే యుండినవి. దీనింబట్టి ఏదేని యొక ప్రత్యేకమగు నుచ్చారణయొకటి ఉండి యుండవలయుననియు తోంచకపోదు. సుప్రసిద్ధాంధ్రపరిశీలకులగు శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు 'అది' అనునాశిక (ముక్కుతో పల్కెడి) స్వరమనియు, విదేశములకు వలసపోయి, అట నాంధ్రమును వీడకున్నవారు అట్టిపదములందున్న అనుస్వారమును అనునాశిక యుక్తముగనే పల్కుచున్నారనియు తెల్పి, ఇప్పటి యర్ధానుస్వారములు (అరసున్న), అట్టి అనునాశికస్వరమునకే, చిహ్నమని యున్నారు. అట్టి యుచ్చారణ ఇటీవల లోపించి, వాడు, కోతి, తోట యని పల్కుచున్నను, అందుండవలసియున్న అరసున్నలుగూడ కొందరు వ్రాయుటమానినను, వానింగూర్చి విమర్శించుట యాంధ్రపరిశీలకులకు విధిగాకపోదు.

అనుహ్లాదుండు — హిరణ్యకశిపుని కుమారుండు, ప్రహ్లాదుని సోదరుండు.

అనుక్షరిగోత్రము — ఉపమన్యుగణము చూడుండు.

అనూతకిగోత్రము — కుశికగణము చూడుండు.

అనూపదేశము (చేదిదేశము, హైహయదేశము, దాహాలమండలము లేక దాహాలదేశము, మహిష లేక మహిషకదేశము, దక్షిణమాళవ, ఛత్తీస్‌ఘుడ్ రాజ్యము) — ఈదేశమున కనేకపేర్లు వేర్వేరుకాలములందుం గుదిరియుండెనని తెలిసెడిని. కార్తవీర్యార్జున మహారాజు తాతయగు హేహాయ పాలితమై హేహాయలేక హైహాయ దేశమని పేరందెను. మరియొకప్పుడు చేదిభూపతి పాలించుటం జేసి, ఛేదిదేశ మనంబరగెను. ఒకతరి మాళవదేశమునకుం జేర్పంబడి దక్షిణమాళవ యనంబడెను. మహిష లేక మహిషకుం డను భూపతిచే నిర్మింపంబడిన రాజధానిపురము మహిష్మతి నుండి మహిష దేశమనియు, మహిషక దేశమనియు, మాహిష్మతిదేశమనియు పిలువంబడియెను. దాహాలమండలంబని పేరుగల (ఇప్పటి బందెల్ఖండ్) బుందేలఖండము ఇందొకప్పుడు రాజనివాససీమమై ప్రాముఖ్యతనందియుంట దానినుండి దాహాలదేశమనంబరగెను. ఈదేశాధిపతికి సామంతరాజులుగ నుండిన ముప్పదియార్గురు భూపా

లురు ముప్పదియారుకోటల (దుర్గము) నుండి ఛత్తీస్‌ఘడ్ (ముప్పదియారు కోటల) రాజ్య మని ప్రసిద్ధమయ్యెను. ఇప్పటికిని, ఆపేరు వాడుకయందున్నది. పశ్చిమమున కాళీ సింధునదులును, తూర్పున తోన్సె యనియు, ఛత్తీసాఘడియ యను ఛత్తీస్‌ఘడ్ భాష లోని యొకపుస్తకమున ఎల్లలుగ చెప్పఁబడిన ఈదేశము ఇప్పటి మధ్యరాష్ట్ర (Central Provinces) ములోని చాలాభాగమును, బందేలఖండము (Bundle Khand) దేశము లోని భాగమును, మాళవ దక్షిణభాగమును, ఔరంగాబాదులోని కొంచము భాగమును కలసి, అనూప లేక చేదిదేశమై యుండునని పోల్చఁదగియుండును. ఈదేశ ప్రశంసలు ఉత్తరరామాయణము ౩౬ యందునను, మహాభారత వనపర్వము ౧౧౮ యందునను, స్కాందపురాణ నాగరఖండము ౬౬ యందు నను గానవచ్చెడిని. బౌద్ధగ్రంథములందు దీని నవంతి దక్షిణాపథ మని వాడిరి. రాజ ధాని మహిస్సతి యనిరి.

ఈ దేశముయొక్క తక్కిన సంగతులు వివరించుటకుఁబూర్వము మిక్కిలి పూర్వ కాలమునాఁటి సంగతి వివరింపఁదగును. ఈ దేశములో జాబాలిపురము (ఇప్పటి జబ్బ ల్పూర్) తొల్లియొకప్పుడు జాబాలిఋషి నివాసమై, ఆశ్రమస్థలియై యుండెను. ఇటకుఁ బశ్చిమముగా నేడుమైళ్ల దూరమున, తిరోరను గ్రామముకలదు. అది తొల్లింటి తారకాసురునితావు. ఇది నర్మదానదీతీరము ననే యున్నది. ఆకాలపు దీని పేరేదియో తెలియకున్నది. తారకాసురుని పుత్రులు - కమలాక్షుఁడు, విద్యున్మాలి, తారకాక్షుఁడు, ననువారలు ముగ్గురును త్రిపురాసురు లనం బరగువారు. వారినుండి త్రిపురాసుర పురమ నియు, త్రిపురమనియు నాతావునకు వాడుక కలిగెను. నానాటికాపేరు తిరో రనంబడు చున్నది. అట నాముగ్గురురక్కసులచేఁ బ్రతి ష్ఠింపఁబడిన శివలింగము నేటికిం గలదు. ఈ త్రిపురాసురులుముగ్గురు లోకులను బాధిం చుచుండినకతన, పరమేశ్వరుండే వధించెనని పద్మపురాణము సర్గ. ౭ వ అధ్యాయమున చెప్పఁబడియున్నది. త్రిపురాసురపురము నుండి కొంతకాల మాప్రాంతదేశమునకుఁ ద్రిపురదేశమని పేరు వాడుకయయ్యెనట. కాని, యచిరకాలముననే మాసిపోయెను. ఈపురమునకు చేదిపురమని పిదపఁ బేర య్యెను. మత్స్యపురాణము ౧౧౬ యందు చేదిపురమును బాణాసురుఁ డేలెనని చెప్పఁ బడియున్నది.

పిదప మహిష్ముఁడు లేక మహిషకుఁడను భూపతిమాహిష్మతిపురమును నిర్మించి రాజ ధానిగ నొనర్చుకొనియెను. ఈసంగతి హరివంశము ౧ అధ్యాయమున మహిష్మం తుఁడనురాజు మాహిష్మతీపురము నిర్మించె నని చెప్పఁబడినది. పద్మపురాణోత్తర భాగమున మహిశుఁడనురాజు నిర్మించెనని చెప్పఁబడినది. దీనికి మహేశపురమనియు, మహేశ్వరపురమనియుకూడ వాడుకనామము లుండెనట. నర్మదానదికిం గుడివైపున నుండెనట. ఇది హైహయ (అనూప) దేశ భూపతులకు రాజధానిగ నుండెనట. కార్త వీర్యార్జున చక్రవర్తికి నిదియే రాజధాని. ఇది అగ్నిదేవునిచే రక్షింపఁబడినదనియు, కావుననే అగ్నిపురమని ప్రసిద్ధమైనదనియు మహాభారతము అనుశాసనపర్వము ౨౯ వ అధ్యాయమునను, జైమిని భారతము ౧౯ వ

అధ్యాయమునను చెప్పఁబడినది. కార్త వీర్యార్జునచక్రవర్తిని, జమదగ్ని రేణుకల పుత్రుఁడై సుబ్రహ్మణ్య శిష్యుఁడగు పరశురాముఁడు వధించెనని భాగవతము నవమ స్కంధము ౧౫ వ అధ్యాయమునఁ జెప్పఁబడినది. మాహిష్మతీపురము నర్మదాతీర ప్రాంతమనియు, అమరేశ్వరమునకును ఓంకారమాంధాతక్షేత్రమునకును సమీపమని చెప్పఁబడినది. ఇక్కాలమున మాహిష్మతీపురముండిన తావుగాని, ఆ జాడలుగాని లేశమును గానరాకున్నవి.

శిశుపాలుఁడు చేదిదేశమేలుతరి, చంద్రావతీపురము రాజధానియై యుండెను. ఇది ఇప్పుడు మధ్యపరగణాలు, లలితపూర్ జిల్లాలో, చాందేరి యనుపేరంబరగుచున్నది. గుప్తవంశపు నృపతు లీదేశము నేలుతరి కాలాంజపురమును, మహాభారతకాలమున శుక్తిమతీపురమును రాజధానులుగ నుండినట్లగుపడుచున్నది. తిరిగి ఇప్పటి తిపోరా (త్రోల్లింటి త్రిపుర) రాజధానియయ్యెననియు తెలిసెడిని. అప్పుడు దాహాలదేశమని వాడుక యుండినటుల Alberuni's India Vol. I, P. 202 నందు చెప్పఁబడినది. కలాచూరిస్ పాలించు కాలమున చేదిదేశమని పేరుండినటుల అనర్ఘరాఘవమున వివరింపఁబడినది. మాల్వ అవంతిదేశ రాజధాని మాహిస్సతి యని, దీర్ఘనికాయమనంబడు మహాగోవిందు సూక్తము (బౌద్ధగ్రంథము) న చెప్పఁబడినది.

పయస్వినీనది (ఇప్పటిపైశుని) తీరమున గల చిత్రకూటపర్వతముపై శ్రీరాముఁడు సీతాసహితుఁడై కొంతకాల మరణ్యవాసవిధి నెరపుటంజేసిరామగిర్యాశ్రమమనిపేరందెను. కాననే, మహాకవి కాళిదాసు తన మేఘసందేశమున మొదటిశ్లోకమునందు 'రామగిర్యాశ్రమేషు' అని వ్రాసియున్నాడు. పయస్వినీనదింగూర్చి మనపురాణము ౧౩–౨౩ యందు ప్రశంసకలదు. ఇంక నొక్కసంగతితో ముగింతుము. రాజగిరియందు జన్మించి మండనమిశ్రుఁడను పేరంబరగి, మాహిష్మతియందు కాపురముండి, శంకరభగవత్పాదులచే వాదమున నోడింపబడి, వారికి శిష్యుఁడై విశ్వరూపస్వామిలేక విశ్వరూపాచార్యుండను పేరందిన విద్వచ్ఛిఖామణి ఇచట నివసించువాఁడనియు, ఇటనె వారివలన నోడింపఁబడెననియు, అది యీమాహిష్మతియెననియు, మాధవాచార్యకృత శంకరదిగ్విజయమునఁ జెప్పఁబడినది.

అనూరథుఁడు — అత్రి, చంద్ర, యాదవ క్షత్రియుఁడు. ఇతని కుమారులు అంశుఁడు, పురుహోత్రుఁడు, మధువు, అనువారలు.

అనూరాధనక్షత్రము — ఇది ఛత్రము వలె నగుపడు మూడునక్షత్రముల సముదాయము. అనూరాధకింకను ఆరాధః, మిత్రం, మైత్రమని పర్యాయపదములు కలవు. దీనికి మిత్రుఁడధిదేవత. దేవగణము, తిర్యఙ్ముఖము, పుంస్వభావనక్షత్రము, ఆడజింక, చిలుక, పనసచెట్టు ఈ నక్షత్ర సంబంధములనియు, ప్రవేశించిన పదిఘటికలపై త్యాజ్యము (విష ఘటికల) నియు, ముప్పదినాల్గు ఘడియలపై యమృతఘటికలనియు,మృదుస్వభావ నక్షత్రమనియుఁ జెప్పఁబడినది.

అనూరాధపురము — సింహళద్వీపము నందలి, పాడుపడి తిరుగఁ ద్రవ్వఁబడిన పట్టణము. కేండీ కు తరముగా ౭౮ మైళ దూరమున నున్నది. ఇది క్రీ. పూ. ౪౩౭

మొదలు ౭౫౦ వరకు రాజధానియై యుండినది. పురాతనపుఁగట్టడము లనేకములు బయలుదేర దీయఁబడినవి. అంను గయనుండి అశోకచక్రవర్తి సుతయగు సంఘమిత్త తెచ్చి నాటిన బోధివృక్షము (రావి) కలదు. (లంకారాజ్యము చూడుఁడు.)

అనూరుఁడు (అరుణుఁడు) - కస్యపప్రజాపతికి వినతయందు అరుణుండును, గరుడుఁడును జనించిరి. వీరు అండజులు. ఈతనియండమును వినత తొందరగ పొదిగినందున నీతఁడు వికలాంగుఁడై జనించెను. ఈ అరుణుఁడు సూర్యుని రథసారథియయ్యెను. గరుడుండు విష్ణుదేవుని వాహనమయ్యెను. ఊరువులు లేకుంట ననూరుఁడనంబరగె. అరుణునిభార్య శ్యేని. సంపాతి, జటాయువు, అనువారలు పుత్రులు. (అరుణుఁడు చూడుఁడు).

అనేనస్సు . తండ్రి ఆయువు, కుమారుఁడు శుద్ధుఁడు, కనిష్ఠసోదరుఁడు నహుషుఁడు- ఇంకను కకుస్థుని కుమారుఁడగు అనరణ్యుడనియు, సుయోధనుఁడనియు నామాంతరములు గలవానికి అనేనస్సు అను పేరుగలదు.

అన్యేనచ అన్యస్యవిధిర్భవతీన్యాయము

ఒకరిమూలమున వారికి విధియగునది అన్యులకుఁగూడ విధియగునని యర్థము. ఇద్దరికి చక్కని యనుబంధము ఉండినచో, అందొకరి కార్యమునందు రెండవవారికింగూడ బాధ్యత కల్గునని భావము.

అనోమానది (ఔమి) — ఇది గోరఖ్పూర్ (గోరక్షకపురము) జిల్లాలో నున్నది. అశ్వఘోషుని బుద్ధచరిత్రయందు గౌతమశాక్యుఁడు (బుద్ధుఁడు) ఇలువెడలి వనమున కేగుతరి నీనదిని (ఇపుడు చందావులియనంబడు గ్రామముకడ) దాటెననియు, అటనుండియె ఆయన ఎక్కిన కాంతపమను నశ్వముంగొని ఛందకుఁడను బంటు కపిలవస్తునగరముకు (రాజధానికి) మరలెననియుఁ జెప్పఁబడినది. కాని దీనింగూర్చి కొందరనుమానింతురు.

అనోతత్తసరస్సు — రావణహ్రదము, రఖస్తల్. (అనవతప్తసరస్సు చూడుఁడు).

అన్యోన్యాభావము — అభావములు చూడుఁడు.

అన్యోన్యానుబంధ సంబంధము — దీనికాంగ్లమున Relativity అనిపేరు. న్యాయతః ఇది గణితశాస్త్ర సంబంధము. ఇందు పరిగణింపఁబడు పదార్థములు, ప్రదేశము, పదార్థము అనునవి రెండు. పిదప కాలముగూడ ఇందుచేర్చి త్రిపదార్థములనిరి. ఇవి పరస్పరము యన్యోన్యసంబంధము కలవిగ నుండునవి. ప్రదేశమున పదార్థము నడుచుటకు కొంతకాలముపట్టును. ఆనడచిన ప్రదేశభాగమునకు దూరమని పేరు. ఐన యాలస్యమునకు కాలమనిపేరు. ఇంతదూరము గడచుట కింతకాలమగునని లెక్కించుటయే అన్యోన్యానుబంధసంబంధవిధికిం బ్రయోజనము. అదే ఈ శాస్త్రఫలితము. భూమియే పదార్థమనియు, ఆకాశమే ప్రదేశమనియు, భూమిగడచినపరిమితియే దూరమనియు, అయిన యాలస్యమే కాలమనియు లెక్కించియున్నారు. కాలముయొక్క హద్దులే సంవత్సరములు, నెలలు, పక్షములు, దినములు, గంటలు, ఘడియలు, విఘడియలు, నిమిషములు, సెకండ్లు మొదలగునవి. ఇంక దూరమును ఈపద్ధతిమేరకే యోజనమనియు, మైళ్లు, ఫర్లాంగులు, గజములు, అడుగులు, అంగుళ

ములు మొదలగు పేర్లతో హద్దుల నేర్పరచి కొలచుచున్నారు.

క్రీ. వె. ౧౯ వ శతాబ్దపు మధ్యకాలమునందు Michaelson and Morley అను ధీశాలురు పరిశీలనలుసల్పి, బయల్పడజేసిన దీచిత్రమే. ౧౯౦౫ సంవత్సరమున ఎనిస్టన్ పండితుఁడు బయల్పరచినదీ 'రిలేటివిటీ' సిద్ధాంతమే. (ఎనిస్టన్ సిద్ధాంతము చూడుఁడు). ఎనిస్టన్ పండితుని యభిప్రాయములకు న్యూటన్ పండితుని 'గ్రావిటేషన్' సిద్ధాంతమునకు గల భేదములను ఇట వివరింపనవసరము లేదు. ఇట వలయునది రిలేటివిటీ సిద్ధాంతము మేరకు బయల్పడు లెక్కయై యున్నది. క్రీ. వె. ౧౯౦౮ లో మాన్కోవిస్కీ (Monkowski) అనిపేరుగల పోలాండుదేశపు గణితశాస్త్రజ్ఞుఁడు కొలతలు పొడవు, వెడలుపు, ఎత్తు లేక లోతు అను మూడేకాక, కాలమునను నాల్గవదికూడ పరిగణింపఁబడఁదగినదిగా నిర్ధారణ యొనర్చెను. (న్యూటన్ సిద్ధాంతము, కాలము, కాలవిధానము చూడుఁడు).

అనౌపమ్య — బాణాసురుని భార్య. చంపావతీదేవి, ఉషాదేవి, ఈమె కుమార్తెలు. వీరిలో నుషాదేవి అనిరుద్ధునిభార్య. చంపావతీదేవి, ఇప్పటి సంయుక్తరాష్ట్రములోని కుమాం డెవిజనులోని చంపావతిపురమున నాశ్రమము నిర్మించుకొనియుంట నాపురమున కాపేరయ్యెను.

అపక్వభానువాసరవ్రతము — నిరశనార్కవ్రతము చూడుఁడు.

అపగదేశము (ఆఫ్ఘనుస్థానము రోహదేశము, రోహిదేశము) — వేర్వేరుకాలములందు వేర్వేరు దేశనామములచే బరగినటుల తొల్లింటి అపగదేశ మిప్పు డాఫ్ఘనుస్థానమనఁ బరగుచున్నది. ప్రజలు మహమ్మదీయులు; ముఖ్యముగ పఠాను జాతివారు. ఇప్పుడు వీరిదేశమును వీరు విలాయత్ అనెదరు. భాష ముఖ్యమగునది పుష్తు. ఈదేశ దక్షిణభాగమున పాషాణపర్వతము (ఇప్పటి పిషాన్ లేక అమ్రాన్)కలదు. దానిలోయ పిషాన్ (Pishan Valley) అని చెప్పఁబడుచున్నది. అవధానకల్పలత ౫౯-౭౭ యందు పాషాణపర్వత ప్రశంస కలదు. (ఆఫ్ఘనుస్థానము చూడుఁడు).

అపగోత్రము — నిధృవగణము చూడుఁడు.

అపఘువ్య గోత్రము — కుశికగణము చూడుఁడు.

అపభ్రంశభాష — ఇది ప్రాకృతములోని ఒక భాషాభేదము. ప్రాకృతజన్యము. అష్టభాషలలో నొకటి. (భాష యొన్మిదివిధములు చూడుఁడు). షట్ప్రాకృతభాషలలో నొకటి. (ప్రాకృతభేదములు చూడుఁడు).

అపరవిదేహదేశము — విదేహామన మిథిలదేశమునకు బ్రతినామమని అందరెరింగినదే. ఇదిఅపరవిదేహదేశము. దీనిసంబంధమేమో తెలియకున్నది. లలితవిస్తారమను గ్రంథమనువదించుచు డాక్టర్, ఆర్. యల్. మిత్రా యను పండితుఁడు (వంగదేశీయుఁడు) అభిప్రాయముం దెల్పియున్నాఁడు. ఇంతకన్న దీనింగూర్చి యేమియు తెలియదు.

అపరశేకదేశము — శేకదేశమునకు దక్షిణదిశగా నుండెను. తొల్లి శేకదేశములోఁ జేరియుండెను. అట్టితరిని (రెండు దేశభాగములను) సహదేవుఁడు జయించినటులఁ జెప్పఁబడినది. రెండును వేరై నపిదప నీయపరశేకదేశమని పేరందెను.

అపరాంత లేక అపరాంతకదేశము— అపరాంత లేక అపరాంతకదేశము పరశురామ క్షేత్రములలోనిది. సప్తకొంకణములలోని కొంకణోత్తరభాగ ప్రదేశము. రాజధాని శూర్పారకపురము. దీనిని శూర్పారకక్షేత్రమనియు ననుటకలదు. పాండవులు ప్రభాస తీర్థమునకేగుచో నిటకొంతకాల ముండినటుల మహాభారత వనపర్వ కథాసందర్భమునఁ జెప్పఁబడినది. శూర్పారకపురమిప్పుడు 'సుపరా' యనుపేరఁ బరగుచున్నది. మార్కండేయపురాణమున నపరాంతకదేశ ప్రశంస కలదు. దీనింగూర్చి పెక్కుమార్పులు జరిగియుండనోపు. పొరుగుననేయుండిన యరణ్యకదేశము పెక్కండ్రం బొరపాటుల పాల్జేసియుండనోపును. టోలేమీ (Ptolemy) పండితుఁడు (చరిత్రకారుఁడు) ఈ దేశము నర్మదానది మొదలు ప్రారంభమై, దక్షిణమునకు వ్యాపించియుండె నని చెప్పెను. భగవన్లాలు ఇంద్రజీ పండితుఁడు హిందూదేశపు పశ్చిమ సముద్రతీరభాగ మపరాంతకదేశమని వ్రాసెను. మాహీ మొదలు గోవావర కీదేశ ముండినదని బొంబాయి గెజిటీర్ ౧ వ భాగము ౩౬ యందున్నది. భట్టస్వామి కౌటిల్యుని అర్థశాస్త్రమునకు వ్యాఖ్య వ్రాయుచు నపరాంతకము కొంకణమేనని సూచించెను. రఘువంశమున మహాకవి కాళిదాసు దీనిని సహ్యాద్రి (Western Ghats) కినీ, సముద్రమునకును నడుమనుండు భూభాగపుపీఠిక యగునట్లు సూచించెను. వీనినన్నిటిం జక్కఁగఁ బరిశీలించిన Dr. Sir, R. G. Bhandarkar భాండార్కరు పండితుఁడు అపరాంత ముత్తరకొంకణమనియు, శూర్పారకపురము రాజధానియై యుండెననియు నభిప్రాయపడి యున్నాఁడు. శూర్పారక, సుపర యనంబరగుచు ఇప్పటి బేసిన్పట్టణ సమీపముననున్నది. మళయాళ కొంకణదేశముల సంధియుండి, యొకప్పుడుండి యున్నదని కొందరు తలంచుచున్నారుగాని, కొంకణోత్తర భాగమనుట కేసందియమును లేదు. అశోకచక్రవర్తి ఈ దేశమునకు క్రీ. పూ. ౨౪౫ సంవత్సరమున యోనధర్మరక్షితుఁడనువానిని బౌద్ధమత వ్యాపకమునకంపెనని బౌద్ధగ్రంథ చరిత్రయందు కలదు. బ్రహ్మపురాణము ౨౭, ౫౮ యందు శూర్పారకపురము రాజధానియని చెప్పఁబడినది. రఘువంశము ౪ సర్గలో మురళానది ఈదేశమున చెప్పఁబడినది.

అపరాజితాదేవిక్షేత్రము —దేవీపురాణ ప్రసిద్ధంబగు నీ మహాదేవి క్షేత్రము ఈస్టిండియన్ రెయిల్వే లూప్లైనుపైనున్న మురా రెయిల్వేస్టేషనునుండి పశ్చిమముగా మూడు మైళ్ల దూరమునం దున్నది.

అపరాద్ధే షోరివ ధానుష్కస్య కంఠాడంబర ఇతిన్యాయము — కార్య చతురత లేని వాగాడంబరము, నేర్పు లేనివాని చేతి ధనుష్టంకారమువలె హేళన కాస్పదమగునని భావము. సంస్కృతలోకోక్తి.

అపరానందానది — అలకానందానది చూడుఁడు.

అపరాయణగోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

అపవాదై రుత్సర్గా బాధ్యన్తేతి న్యాయము — సామాన్య పద్ధతులు ప్రత్యేక పద్ధతులచే నతిక్రమింపఁబడునని యర్థము. అన్నిటికీ సామాన్యముగా వర్తించు

పద్ధతులు, కొన్నిటికే వర్తించు ప్రత్యేక పద్ధతులచే బాధింపఁబడునని భావము.

అపశకునములు — ప్రయాణమేగుతరి పోవలదని వారించి యాపుటయు, భుజించి పొండని వారించుటయు, ఎచటికేగెదరని ప్రశ్నించి యడుగుటయు, తాముగూడవత్తు మని పల్కుటయు, పయనమైయేగువారి చెరఁగుబట్టుకొనియాపుటయు నపశకునములు. అవ్యక్తులవలన నిట్టివి సంభవములు కాకుండ ముందుగ జాగ్రతం గొనవలయునని శకున శాస్త్రవేత్తలగు మహర్షులు నుడివిరి.

అపసారితాగ్ని భూతలన్యాయము— భూమిపైనుండిన యగ్ని నటనుండి తీసివేసి నను పిదప గొంతకాలమువరకు వేడినిలచి యుండును. అట్లే ఒక్కొక్కదోషమును తా దొలఁగినను ఇంకనూకొంతవరకు బాధింప నోపునని భావము. ఇట్టిదే చంపకపటన్యా యము (సంపంగిపూలంగట్టినగుడ్డ ఆపూవులు తీసివేసిన పిదపకూడ కొంతతడ వాపరిమ ళము నిచ్చును).

అపస్మారము (మూర్ఛ) — ఆంగ్ల Hysteria, Unconsciousness శరీర స్మారకము తప్పించెడి మూర్ఛరోగము. ఇది స్త్రీలకువచ్చినతరి 'కాకిసోమాల'యనుటయుం గలదు. నోట చొంగలుగారుట, నురుగు వచ్చుట, మూల్గుట మొదలగు లక్షణములం గల్గియుండును.

అప్పకవి — కాకునూరి అప్పకవి. అప్ప కవీయమను లక్షణగ్రంథము రచించినవాఁడు. ఈ కవి కృష్ణాతీరమునందలి కామేపల్లియను గ్రామమున శాలివాహనశకాబ్దము పదునారవ శతాబ్దమునాఁటివాఁడందురు. కామేపల్లికి తంగేటినగరమనియుఁ బేరుండెనట.

అప్పదీక్షితులు (అప్పయదీక్షితులు)

కవి — సంస్కృతకవి. తండ్రిపేరు నారాయణదీక్షితులు. చిదంబరపుర నివా సియై యటనే మృతినందినవాఁడు. గొప్ప విద్వత్కవి. ఈతనిని శతాధిక గ్రంథకర్త యనెదరుగాని, వీరు రచించిన విశ్కాలమున చిన్నాపెద్దాకలసి ఎనుబది లెక్కింపఁబడినవి. గొప్ప శివభక్తుఁడు. శివభక్తిని వ్యాపింపఁ జేసినవాఁడు. శివార్చనచంద్రిక, శివతత్వ వివేకము, ఆత్మార్పణము మొదలగుగ్రంథము లీయన కృతములు.

అప్పప్ప భట్టురాజకవి — ఈతఁడు రచిం నది, శశిరేఖాపరిణయమను ప్రబంధము.

అప్పర్బర్మా దేశము — ఆసియాఖండమున ఇండోఛైనీస్పెనన్సులాయందు బర్మాదేశ భాగము. బ్రిటీషువారి ప్రభుత్వమునందున్నది (బర్మాదేశముచూడుఁడు). ౧౯౦౦౦౦ చతు రపుమైళ్ల వైశాల్యముకలది. అప్పర్బర్మా యందు ఐరావతినది పెద్దయోడలు, సము ద్రమునుండి ౮౦౦ మైళ్ల దూరమునంగల భామోపురమువరకు పోదగినలోతుం గల్గి యున్నది. ఐరావతీనదీతీరముననున్న మండలీ పురము (Mandalay) ముఖ్యపట్టణము. ఇప్పటి మండలీపురము నవీననిర్మితము. పురాతనపు భూపతులనాడు రాజధానులుగ నుండిన ఆవాపురము, అమరపురము ఈ పరి సరములందున్నవి. అం దమరపురము బౌద్ధుల యాత్రాస్థలమై యున్నది. ఇందు బౌద్ధ దేవాలయము లధికముగాఁగలవు. ఉత్తర ముననున్న భామోపురమున రంగూనునుండి ఓడలును, చీనాదేశమునుండినాటువ ర్తకమును మార్చుకొనుతావు. మరియు నిది రంగూను నుండియు, లోవనుండియు, ఇనుపబాటలు

కలియు సంధిగ నున్నది. గనులందిగుము విస్తారము దొరకుచున్నది. నూతులందు పెట్రోలియమ్ లభించుచున్నది. విగ్రహములు చేయుటకు పనికివచ్చు ప్రశస్తమైన తెల్ల మార్బెలురాయి దొరకుచున్నది. ఉత్తర భాగమున కెంపులు, బేడ్ రత్నములు దొరకు గనులు సుప్రసిద్ధములు. పల్లపుప్రదేశము లందు వరిపంట యధికముగా పైరుచేయం బడుచున్నది. అడవులందు కలపయు, వెదురు పొదలును మితిమీరియున్నవి. చీనాతో నాటునను లోయరుబర్మాతో నదిపై యోడలలో వర్తకము నడచుచున్నది. (లోయరు బర్మా చూడుఁడు).

అప్పర్గినియా దేశము — ఇది ఆఫ్రికా ఖండమున, ఆఫ్రికా పశ్చిమభాగమున నున్న దేశము. ఇది సముద్రతీరమున ఐరోపాదేశములవారిలో కొందరు ట్రేడింగు సెంటరుగను, ప్రొటక్టరేటులుగను, ఏర్పర్చుకొనిన కాలనీ, స్టేషనులు విభాగములుగా గల్గియున్నది. అందు ముఖ్యములు:—౧. సియ్యర్లీయోన్, ౨. లైబేరియా, 3. ఫ్రెంచి ఐవరీకోస్టుకాలనీ, ౪. ఇంగ్లీషు గోల్డుకోస్టుకాలనీ, ౫. జర్మను టోగోలాండు, ౬. డాహోమీ, ౭. లాగోస్, ౮. నైగేరియా (ఇది ఉత్తర నైగేరియా, దక్షిణనైగేరియా యని రెండువిధములు), ౯. జర్మను కామరూన్.

అప్పర్సిండ్ ఫ్రాంటియరుజిల్లా — బొంబాయిరాజధాని సింధు డివిజనులోని జిల్లా. జాకోబాబాదుపురము ప్రధానస్థానము.

అప్రతిరథుఁడు — పూరువంశస్థుఁడగు క్షత్రియుఁడు. మతిసారుని మూఁడవ కుమారుఁడు. కుమారునిపేరు కణ్వుఁడు. సోదరులు ధృవుఁడు, సుమతి.

అప్రతిష్ఠము — ఇది యొక నరకము. ఇందు ఘటీయంత్రశిక్ష ధర్మము.

అప్సరలు, స్త్రీలు — అప్సరలు దేవతలలో నొకశాఖ. ఎక్కువ సౌందర్యవతులని ప్రతీతి. వీరెందరో సరిగా దెలియరాకున్నది. పురాణములందీక్రిందిపేర్లు కానవచ్చెడిని. కశ్యపునకు మునియను భార్యయందుఁ బుట్టిన సంతతి. వీరిని మానేయులనియు ననుట గలదు. అంజన : ఈమె ఒక శాపవశమున కామరూపిణియగు వానరమై జన్మింపవలసివచ్చెను. కేసరి యను వానరుని భార్య. ఈమె తండ్రి కుంజరుఁడను పేరుగల వానరము. ఈమె ఒకతరి మానుష్యరూపమున నుండునపుడు వాయుదేవుండీమెంజూచి మోహించి ఈమెయం దాంజనేయుని గనియెనని చెప్పఁబడినది. అద్రిక. కర్ణిక : ఆనకునిభార్యయు నీపేరుగలదియె గాని యప్సరకాదు. ఘృతాచి. చంద్రరేఖ. జలపద. తార : బృహస్పతిభార్యపేరు తార. తారుని కుమార్తెపేరును తారయె. వేరొక తారాదేవియుం గలదు. తిలోత్తమ. దమనిక : తల్లి మేనక. సుపర్ణగోత్రుఁడగు కందరునిభార్య (పక్షి). కుమారుఁడు తార్క్ష్య. ధాన్యమాలిని: ఈమె రావణునివలన అతికాయుఁడనుసుతునిం బడసెను. నంద : పంచాప్సర తీర్థములలో నొకటి నందాసంబంధము. నంద, సౌరభేయి, సమీచి, వస, లత, యనుపేరుగల యప్సరలైదుగురు ఒక మునిశాపమున మహాగ్రహములైయుండి తీర్థయాత్రలు సల్పు కాలమున నర్జునునిచే శాపవిము గాంచిరి. వారీ యైదు తీర్థములు [illegible]ంచిరి. నంద సౌభద్ర తీరము, సౌరభేయి పౌలోమతీర్థము, సమీచి కారండవతీర్థము, వస ప్రసన్నతీర్థము, లత

భారద్వాజము అను తీర్థముల నిర్మించిరి. (నారీతీర్థము లేక పంచాప్సర తీర్థములు చూడుఁడు). పంచచూడ : నారదునిచేఁ బ్రశ్నింపబడి స్త్రీలస్వభావలక్షణము లీమె యాతని కెఱింగించినటుల చెప్పఁబడినది. ప్లమోచ : ఈమె కండుఁడను ఋషివలన మరీషయను కుమార్తెను కనినట్లు చెప్పఁబడినది. పుంజికస్థల : ఈమె పారుఁడను ఋషివలన కళావతియను కుమార్తెంగనెను. కళావతి సౌందర్యవతియనియు, శివభక్తురాలనియు, పార్వతీదేవి ఈమెకు పద్మినీవిద్య (కోరినసౌఖ్యము లొనగూర్చు విద్య) నొసంగెననియు, ఆమె స్వరోచి కావిద్య నుపదేశించి యాతనిం బరిణయమయ్యెననియుం జెప్పఁబడినది. ఇంకను వరుణుని కూతురునకు పుంజికస్థలయనిపేరు. ఈమెయు నప్సరయే. పూర్వచిత్తి : ఈమె యగ్నీధ్రుని భార్యగఁ జెప్పఁబడినది. మంజుఘోష. మదాలస : మదాలసయను అప్సర యొకతె ఋతుధ్వజుని భార్య. వేరొక మదాలస విశ్వావసుఁడను గంధర్వుని కుమార్తె. కువలయాశ్వుని భార్య. వీరి సుతుఁడు అలర్కుఁడు. మేనక : మేనకయను పేరుగల యప్సర యొకతె విశ్వామిత్రుని తపోభంగమొనర్ప నియమింపఁబడి, యాయనవలన శకుంతలయను సుతంగనెను. మరియు వేరొక మేనక స్థూలకేశుఁడను ఋషిచేఁ బంపఁబడి విశ్వావసుని భార్యయయ్యెను. రంభ : చక్కదనమునకుఁ బేరందిన యప్సర. ఈమెకును, నలకూబరునకును యన్యోన్యానురాగము కలదని చెప్పఁబడినది. వజ్ర: వసయని నామాంతరము (పంచాప్సర తీర్థములు చూడుఁడు). వపుష్య : ఈమె నారదునిచేఁ బ్రోత్సహింపఁబడి దూర్వాసమహర్షి తపోభంగమొనర్ప నేగి యత్నించి, యాతనిచే శపింపఁబడి పక్షియైనటుల చెప్పఁబడిన యప్సర స్త్రీ. వరూథిని : ఈమె గంధర్వ వనితయనియుం గూడ చెప్పఁబడినది. స్వరోచి తల్లియనియు, స్వారోచిషమనువునకు పితామహి యనియు చెప్పుదురు. సమీచి : పంచాప్సరతీర్థము చూడుఁడు. స్వయంప్రభ : హేమయొక్క కుమార్తె. నివాసము కాంచనబిలము. సోమద : ఈ అప్సర చూళియను ఋషి వలన బ్రహ్మదత్తుఁడను సుతునింబడసెను. ఆతనిభార్యలు కుశనాభుని నూర్వురు పుత్రికలు. వీరు వాయుశాపమున కుబ్జలైరి. వీరి సంతతి కన్యాకుబ్జులు. (సౌరభేయి, పంచాప్సరతీర్థములు చూడుఁడు.) హారిణి. హేమ : స్వయంప్రభకు తల్లి. అప్సరలు క్షీరసముద్రసంజాతులనియుం జెప్పఁబడినది.

అప్-ఎ-క్లోజ్ (Up - a - Close) — స్కాట్లండుదేశపు ఉక్తి. పగతురు తన్ను దరముకొనివచ్చుతరి వారినుండి మరుగుపడుటకొఱకు తెలియరాని ఇరుకుసందుమార్గముగాని, బలమైన యావరణగల్గిన యొక స్థలముగాని, దొరకువరకు పరుగిడుచుండు యవస్థకు వాడుచుండు ఉక్తి. ఇక్కాలమున ఏమియుం దోచని దుస్థితికి వాడుచున్నారు.

అప్‌సెట్-ప్రైస్ (Upset-Price) — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. వేలమున తానెంతధరకు విక్రయింపనెంచెనో ఆధర దానికి తక్కువవచ్చినచో నమ్మనిష్టములేదని భావము.

అపాగ్రేయగోత్రము — ముద్గల ఉపగణము చూడుఁడు.

అపానాసనము - యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. స్వస్తికాసనమున గూర్చుని (స్వస్తికాసనము చూడుఁడు) కుడిచేతి అరచేయితో (ఉప్పల వాఁయి ముఖ్యము) కుడివైపు నడుమును, ఎడమచేతి అరచేయితో ఎడమవైపు నడుమునుగట్టిగ నానుకొనియుండుట. దీనివలన అపానవాయువు క్షీణించునని చెప్పఁబడినది.

అపాపపురి — బీహారుదేశములోని బీహారు పట్టణమునకు ఆగ్నేయదిక్కున ఏడుమైళ్ల దూరమునను, గిరియాకునకు ఉత్తరమున రెండు మైళ్ల దూరమునను, ఇప్పటి పావాపురి యని సంస్కారులచేతను, పాపా యని సర్వసాధారణముగ నెల్లరచేతను పిలువంబడుచున్న జైనయాత్రాస్థలము. ఇది జైనతీర్థకరులలో కడపటి (౨౪వ) తీర్థకరుఁడగు మహావీరస్వామి నిర్వాణపథమందిన తావనెదరు. ఆ పవిత్ర స్థలమున నిప్పుడు నాల్గు జైనదేవాలయములు కలవు. (మహావీరస్వామి చూడుఁడు).

అపాయకరములగు వృక్షములు — టెలిగ్రాఫుట్రీ (Telegraph Tree) అనంబడు వృక్షమున విద్యుచ్ఛక్తి ఘనీభవించియుండునని కనిపెట్టఁబడినది. ఈవృక్షముకడకు తెలియక ప్రమాదవశమున నేగినవారికి విద్యుద్ఘాతలు (Electric Shocks) తగులునట. బలహీనుల కపాయకరమని చెప్పఁబడినది. ఈచెట్లు భరతదేశమునఁగూడఁ గలవట. ఆస్ట్రేలియా ఖండమునందలి కేనిబాల్ ట్రీ (Cannibal Tree) మనుష్య శరీరమును బంధించి, ప్రాణమునుబాపి తన యాకులచే నాక్రమించి మూసిపట్టి యాకళేబరమును పీల్చివేసెడి శక్తికలదని గనిపెట్టబడియున్నది. ఇంకను దక్షిణఅమెరికాయందు (A Kind of Vegetable Octopus) ఒకజాతివృక్షము జంతువులంబట్టి బంధించి ప్రాణముందీయు శక్తికలది కలదు. ఒకవృక్షశాస్త్రజ్ఞుఁ డొకయడవియందు తిరుగుచు తన కుక్క గోండ్రించుట విని యాదిశకుంబర్విడి యొక వృక్షము బలమగు త్రాళ్ళవంటి సాలిపట్టుంబోలిః యావరణముకల్గించి దరికేగిన యా శునకమును నిర్బంధించియుంటయు, కుక్క లోన గోండ్రించుటయుంగని కష్టముతో దన మొలకత్తిచే నాపట్టుఛేదించి కుక్కనులాగఁ గల్గెనట. కుక్క శరీరమున విస్తారముగను, ఆతనిచేతులు ముఖములకు కొంచముగను గాయములై రక్తస్రావముకల్గి చర్మము పాడయ్యెను. దీని కాతఁడు ల్యాండు ఆక్టోపస్ (Land Octopus) అని పేరిడెనట.

అపాస్ట్రొఫీ (Apostrophe) — ఇది యాంగ్లభాషా సాంగత్యమున ఆంధ్రభాష లోనికి తెచ్చుకొనిన గురుతు ('), ఒకని యొక్క, అను షష్ఠీవిభక్త్యర్థమును సూచించును. ఇది ఆంగ్లభాషయందు ఉపయోగించునుగాని ఆంధ్రభాషకు నిరుపయోగమని తేలుచున్నది.

అప్తాల్మోస్కోపు (Aphthalmoscope) నేత్రమునందున్న పరిస్థితులను దీనియందుఁ బ్రతిఫలించి, నేత్రమునఁ బడి, చక్కఁగఁ దెలియునట్లు చూపుపరికరము. ఇది రాత్రులందే చూడనగుచున్నది.

అప్పశాస్త్రికవి — ఈతనిం గూర్చి యేమియుం దెలియదు. రచించినది లవలీపరిణయమను నాటకము. సారస్వతాదర్శము. వాదార్థమను నైయాయికగ్రంథము.

అప్రాప్తే శాస్త్రమర్థవత్ ఇతి న్యాయము — అన్యత్రా సిద్ధింపని యర్థ

ప్రయోజనములు శాస్త్రమువలన సిద్ధింపఁ జేయనగునని యర్థము. అనగా, సరియగుయర్థముగాని, సరియగు ప్రయోజనముగాని, సరియగు విధిగాని తెలియనివానికి శాస్త్రమెటుల విధించు చున్నదో అట్లే గ్రహించవలెనని భావము.

అపికాయునిగోత్రము — వాధ్ర్యస్య లేక మిత్రయువగణము చూడుఁడు.

అపిశాయునగోత్రము — వాధ్ర్యస్య లేక మిత్రయువగణము చూడుఁడు.

అపిశాలి గోత్రము జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అపిశిల గోత్రము — వాధ్ర్యస్య లే మిత్రయువగణము చూడుఁడు.

అప్పిచ్చినది, అవసరమున కక్కరకు వచ్చునా ? — ఆంధ్రలోకోక్తి.

అప్పిచ్చినవాఁడభివృద్ధి కోరును, అప్పు పుచ్చుకున్నవాఁడుకీడు కోరును ఆంధ్రలోకోక్తి.

అప్పియన్వే (Appian Way) — ఇది ఇటలీదేశమునందున్న ఒకగొప్పబాట. ఆపేరుగల చక్రవర్తికాలమున వేయంబడుట వారి పేరిడఁబడినది. క్రీ. పూ. ౩౧౨ సంవత్సరము నాటిది. ఆచక్రవర్తిపేరు Appius Claudius. రోమకపురినుండి Caplia మీఁదుగా బ్రిండిసీపురమునకు పోవునది. ౩౫౦ మైళ్ళ పొడవు. ఆదికాలమున చాల సుప్రసిద్ధమైన బాటగానుండి, పిదప పాడై వదలివేయఁబడి ఇటీవల త్రవ్వఁబడి బయల్పడుచున్నది.

అపీలవపురము (పల్వాల్) — మహాభారత ప్రసిద్ధమగు, అపీలమని పోల్చియున్నారు. ఇప్పటి వాడుకపేరు పల్వాల్. తొల్లింటి ఇంద్రప్రస్థరాజ్యములోనిది. క్రీ. పూ. ౫౭ సంవత్సరప్రాంతమున విక్రమాదిత్యుఁడు దీనిని రక్షించెనట పంజాబుదేశములోని గుర్గాంజిల్లాలో నున్నది. గుర్గాం పట్టణమిటకు ౪౪ మైళ్లదూరము. పల్వాలు నుండి గుర్గామునకేగు బాటయందు సగము దూరమున రెండు ఉష్ణకుండములు ప్రసిద్ధములు. ఇవి స్నాన యాత్రాస్థానములై యున్నవి.

అపురూపము — దుష్కరలభ్యమై దొరకక దొరకక లభించినదాని నపురూప మని యందురు. దొరకరానిదయ్యు నెట్లో లభించినదాని నపురూపమని యందురు. ప్రియులైనవారి నపురూప మందురు.

అప్పుదొరికినచో పప్పూకూడూ ఆంధ్రలోకోక్తి.

అప్పులున్నవానితోడను చెప్పులున్నవారితోడను నడవరాదు ఆంధ్రలోకోక్తి.

అప్పులేనిగంజి దొప్పెడే చాలును. ఆంధ్రలోకోక్తి.

అప్పులేనివానికి ఉప్పూగంజీయైనను శ్రేయము — ఆంధ్రలోకోక్తి.

అపూర్వ (నవీన) పంచకము — ౧. సూర్యోదయము, ౨. బంగారముయొక్క సువర్ణత, ౩. భారతకథ, ౪. ప్రియురాలగు భార్య, ౫. మనస్సుకలసిన స్నేహితుఁడు. ఈ యైదును ప్రాతవియయ్యును, ఎల్లప్పుడు క్రొత్తవివలె మనోహరములై యుండును.

అపొస్తలులు (Apostles) — ప్రభువైన ఏసుక్రీస్తు ప్రధానశిష్యులు. పన్నెండుగురు.

౧. సైమను- ఈయనకు పీటరని పేరుకలదు. ౨. ఆంద్రూ. 3. జేమ్సు-జెబిడీ కుమారుడు. ౪. యోహాను (జాన్)- జెబిడీ కుమారుడు. ౫. ఫిలిప్పు. ౬. బర్తొలోమ్యూ. ౭. థామాసు. ౮. మాత్యూ. ౯. జేమ్సు-అల్ఫాకసు కుమారుడు. ౧౦. తడ్డికసు. ౧౧. సైమన్- ఇతనికి జలాత్తనియుం బేరుండెను కనానీయుడు. ౧౨. యూదా (జూదాస్)-ఇస్కారియొట్.

అఫిషియల్ (Official)- ఒద్యోగి లేక ఉద్యోగ సంబంధమని యర్థము స్టాకు ఎక్స్చేంజి సంఘసభ్యునొకని ఒక Defaulting Broker యొక్క ఆస్తులను Wind Up చేయనియమించుతరి, నాయనకు Official Assignee of the Stock Exchange అనెదరు. ఒక Non-delivery సందర్భమున చెప్పఁబడిన సెక్యూరిటీలను కొనుటకు గాని, అమ్ముటకుగాని ఒక బ్రోకరు (కమీషన్ వర్తకు) నకు స్వతంత్రమిచ్చిన నతనికి Official Broker అనెదరు. ఇటులనే Board of Trade మొదలగు సంస్థలు ఒకని దివాలావ్యవహార సందర్భమున అతని యాస్తులను Wind Up చేయుట మొదలగు కార్యములొనర్ప Trustee in Bankruptcy గా అధికారమిచ్చి బాంకిరప్టీ శాసనమునందు విధించబడిన కార్యముల నిర్వహించ నేర్పరచిన నాతనికి Official Receiver అనివాడెదరు. తగాదా లెక్కల సందర్భమున చిక్కులు సడలించి వివరింప న్యాయస్థానము వారిచే నియమింపఁబడిన యుద్యోగికి (Official Referee) అనిపేరు.

అబద్ధాల పంచాంగమున అరువది గడియలు వర్జమే (త్యాజ్యమే) — ఆంధ్రలోకోక్తి.

అబ్జర్వేటరీ — నక్షత్రశాల చూడుఁడు.

అబ్రహాం, ఎబ్రహాము లేక ఎబ్రేము, అబ్రహాం, ఇబ్రహిం (Abraham or Abram) — హిబ్రూపేరు. జనసంఘము నకు జనకుఁడని యర్థము. మహమ్మదీయుల యందీపేరు ఇబ్రహీం అని రూపించును. యూదులలో నీపేరు విస్తారము వాడఁబడు చున్నది. పురుషనామము. అబ్రహాము యూదుల దేవునకు మిత్రుఁడు. ఈపదమును వేర్వేరు భాషలందు వేర్వేరు ఉచ్చారణతో పల్కుచున్నారు. (క్రైస్తవ నామములు చూడుఁడు).

అబిజా (Abijah) — హిబ్రూపేరు. యూదులకు రాజుగా నుండెను. నాతండ్రియే దేవుఁడు (ప్రభువు) అని యర్థము. పురుష. నామము. (క్రైస్తవనామములు చూడుఁడు).

అబియతార్ (Abiathar) — హిబ్రూ పేరు. యూదుల గురువులలో నొకనిపేరు. సమృద్ధికి జనకుఁడని యర్థము. పురుష నామము. (క్రైస్తవనామములు చూడుఁడు).

అబ్బాసెదువంశపు ఖాలీఫాలు — బాగ్దాదుపట్టణమున రాజ్యమేలిన ఖాలీఫాలు.

అబ్రాకడబ్రా మంత్రము — ఇది Gnostic మతసంబంధము. ఈమతస్థులు రెండవశబ్దమున అలెగ్జాండ్రియా పురదేశము

A B R A C A D A B R A
A B R A C A D A B R
A B R A C A D A B
A B R A C A D A
A B R A C A D
A B R A C A
A B R A C
A B R A
A B R
A B
A

లందుండిరి. Serenus Sammonicus గారి వ్రాతలలో నిది ఇటీవల బయల్పడియెను. ఈమంత్రము నిటులప్రస్తరించి వ్రాయుట యందు, మహామహిమావంతమగు భగవన్నామ మొకటి యిందుంట, నది రోగములఁ గుదుర్చుననియు, కీడులం దొలఁగించుననియు, ఆపదలనుండి రక్షించుననియుఁ జెప్పంబడినది. దీనిని తొమ్మిదిదినములు మెడయందు పార్చిమెంటు లేక పాపైరస్ లేక లోహపురేకు పైవ్రాసి ధరించి, పదియవదినమున తన కుడివైపునకుఁ బ్రవహించు నీటిపారుదలలో వదలివేయవలెనని చెప్పఁబడినది.

అబ్ధి పేనాన్యాయము — సముద్రము స్థిరమైనను, సముద్రముచేసిన పనియగు నురుగు (సౌమరూపములు) స్థిరముకాదు. ఇట్టి సందర్భముల నీన్యాయము వాడుదురు.

అబ్బిగాడుచస్తే ఆపంచనాదిఅన్నట్లు - ఎవరు లేకపోతే నాదేపెత్తన మనువారల కీన్యాయము వాడుచుందురు. ఆంధ్రలోకోక్తి.

అబ్సీనియాదేశము — ఆఫ్రికాఖండమున ఈజిప్టున కాగ్నేయదిశగను, న్యూబియా సెన్నారులకు తూర్పునను, బ్రిటీషు ఈస్టు ఆఫ్రికా కుత్తరమునను ఉన్నదేశము. దీనికి తొల్లింటిపేరు ఎథియోపియాదేశము. పరిమాణము ఇంచుమించు 3,20000 చతురపుమైళ్లుండునని అంచనావేయబడినది. దేశమంతయు నించుమించు సముద్రపు నీటిమట్టముపై నెన్మిదివేల యడుగుల ఎత్తుగల పీఠభూములును కొండలంగల్గియుండును. అధిక వర్షములుగల దేశము. ఆరోగ్యప్రదమై చల్లగనుండి ఫలవంతభూములుగల దేశమై యున్నది. ఈదేశపర్వతములందు బ్లూనైలు జన్మించును. ఇది బురదనదియై ఇట్లు పేరందినది. సముద్రతీరపు పల్లపుభూములు వేడిగనుండును. గోధుమలు, జొన్నలు, కాఫీ విస్తారము పైరుచేయఁబడుచున్నవి. బంగారము, రత్నములు, గనులందు దొరకుచున్నవి. ఏనుఁగుదంతము లడవులందు గల ఏనుఁగులనుండి విస్తారము లభించుచున్నవి. ప్రజలు ఎక్కువ నాగరికులు కారనియు, ఎథియోపిక్ భాషాసంబంధ పదములు విస్తారముగాగల వేరుభాషను మాట్లాడుదురనియు, ఏదోఒకమోస్తరు క్రైస్తవమతస్థులేననియుం జెప్పఁబడినది.

అబ్సీనియాదేశము తొల్లి చాలాబలవంత ప్రదేశముగనుండి తర్వాత పటిమచెడి మూడుభాగములుగనై ముప్వురిపాలన పాలయ్యెను. ఆ ముప్వురిభూపతు లన్యోన్యకలహప్రియులై దేశారిష్టకరులై యుండ మూటినేకముచేయ వలసివచ్చెను. అవి మధ్యనున్న అంహారా సీమ- దీని రాజధాని గొండార్పురము; (డింబియా సరస్సున కుత్తరమున) టీగ్రేసీమ- దీని రాజధాని ఏక్జమ్‌పురము; షోవాసీమ- దీని రాజధాని అంకోబార్‌పురము. ఇందు ఏక్జమ్‌పురములోని ప్రధాన స్థానమును అడోవాపురమునకు మార్చియున్నారు.

పిదప నీమూడురాజ్యము లేకముచేయ బడి ఒకే భూపతిపరిపాలనయందుండినవి. దానితో మూడురాజ్యములు లోకేరాజ్యము నందు మూడు ఖండములుగను రాజధానులు వానియందు ప్రధానపురములుగను చేయఁ బడినవి. భూపతికి నీగస్ (రాజాధిరాజు) అని బిరుదముకలదు. ఈయనను ఎథియోపియా చక్రవర్తి యనుచున్నారు. ఇక్కాలమునందు అడిస్సబాపురము రాజధానిగను,

ప్రధాన రాజ్యకార్యనిర్వహణ స్థానమునై యున్నది ఈదేశపు చక్రవర్తియగు మేనేలికు పరిపాలనమున ఇటలీవారీదేశముతోఁ కలహించి క్రీ. శ. ౧౮౯౬ లో అడ్వా యుద్ధమున పరాజితులైరి. ఈ దేశము లోనిదగు మసోవాపురము రేవుస్థలమై ఇటలీవారి వశమునందున్నది. క్రీ. శ. ౧౯౩౬ సంవత్సరమున ఇటలీవారు అబిసీనియాపై యుద్ధము ప్రకటించి, జయించి తమ సామ్రాజ్యములోఁ గలుపుకొనిరి.

అబ్బే (Abbey)-దీనిని కాన్వెంటు (Convent) అనియు నందురు. పండ్రెండుగురు క్రైస్తవ సన్యాసులుగాని, అంతమంది 'నన్సు' గాని ఉండుటకు లోపము రారాదని నియమము కలదట. అట్టిమఠము ఒక అబ్బాటు (Abbot) చే నిర్వహింపఁబడుచు స్వపరిపాలన నెరపుచుండుదానికి అబ్బే యని పేరు. ఇవి క్రీ. శ. ఆరవశతాబ్దకాలమునుండి ఏర్పడుట ప్రారంభమాయెను. ఇందు సాధారణముగ చతుష్కోణముల చౌకముచుట్టు కట్టఁబడిన తలుపులు లేని ప్రార్థనమందిరములు, ఒక చర్చి (దేవాలయము),ఉపన్యాసపుటిల్లు,వంటశాల, కర్మాగారము (Workshop), పరుండు ఇల్లు, ఫలహారములశాల, వైద్యశాల, నూతనాగతుల నివాసగృహము, మఠాధికారుల కార్యగృహము, సామానుల నిలవ కొట్లు, ఉండెడివి. కొన్ని అబ్బేలయందొక పాఠశాల కూడ నుండుటకలదు.

అభంగతాళము — తాళములు చూడుడు.

అభంగలీల — తాళములు చూడుడు.

అభయజాత గోత్రము— జమదగ్ని బీథా ఉపగణము చూడుడు.

అభయదాతా గోత్రము జమదగ్ని బీథా ఉపగణము చూడుడు.

అభయుఁడు— ధర్ముని కుమాళ్లలో నొకఁడు.

అభ్యంతరాశ్చ సముదాయే౽వయవాః చెట్టు కదలుచున్నదనిన దానికొమ్మలుకూడా కదలుచున్నవని వేరే చెప్పనక్కరయుండదు. సంస్కృతలోకోక్తి.

అభ్యర్హితంపూర్వమ్ ఇతిన్యాయము— ఎక్కువ యర్హతగలవియుం దాదరింపఁబడవలెనని భావము.

అభ్రకము — ఆంగ్ల. Mica మరియు Talc. సం. అభ్రమ్, గిరిజామలమ్, నిర్మదం, బహుపత్రం. పాశ్చాత్య విద్వాంసులు మైకా, టాల్కను ఆంగ్లపదము లొకేవస్తువు కీపర్యాయపదములని తలంచినను పెక్కండ్రమతమున రెండును అభ్రకములోని భేదపదార్థముల కన్వయించెడిని. అభ్రకము తెలుత, తెల్లరంగుఁ గల జాతియు, నల్లరంగుగల జాతియు నని రెండు భేదజాతులుగ నున్నది. అందుఁ దెల్ల జాతికి శ్వేతాభ్రకమనియు, నల్లజాతికిం గృష్ణాభ్రకమనియు నందురు. అందొకటి టాల్కు (Talc) అనియు, మైకాయనియు రెండుభేదములుగ నుండును. మైకా పొరలు పొరలుగ నుండునది. అది భూమియందుండుతరి, రసాయన శాస్త్రసంబంధములగు మార్పులనంది, వేడులకుంగరగి, గట్టిపడి, ఘనీభవించి, స్లేటు పలకలవలె శిలత్వము నందియుండును. దానికి Mica Schist (Mica Slate) అనిపేరు. దీని నభ్రకశిల యందురు. లాటిన్భాష యందు మైకా (Mica) అని యందురు. మైకేర్ (Micare) అన మెరయుట లేక ప్రకాశించుట యనియర్థము. దానినుండియే

దీని కీపేరువచ్చినది. ఇది భూమినుండి త్రవ్వి యెత్తబడుఖనిజము. అనేకములగుపల్చనిపొరల కూడికయై యున్నది. అవి యద్దమువలె స్వచ్ఛతం గల్గి తళతళ మని మెరయును. మరియు వేడికిఁ జక్కగ నాగగలవుకాన Gas Lamps ల చిమ్నీలుగను, Boiler లలో Peep Holes గను వాడఁబడుచు, అద్దమునకుఁ బ్రత్యామ్నాయ పదార్థమై యున్నది. అభ్రకమునందింకొకవిశేషముకలదు. ఇది Non-conductor of Heat గాన విద్యుచ్ఛక్తియంత్రము(Electrical Apparatus) లలో నుపయోగింపఁబడుచున్నది. సైబేరియాదేశమున గవాక్షముల తలుపుల కద్దములకు మారుగా నభ్రకపురేకులు వాడఁబడుచున్నవని తెలిసెడిని. తొల్లింట రష్యాదేశపు యుద్ధనావల (Port Holes) రంధ్రములకు అభ్రకపురేకులు వాడుచుండిరట. ఇంక నభ్రకపురేకు లంటుకొని కరగి రాయియైనది పలురూపములుగ దొరకెడిని. ఆరు, నాల్గు, ఎన్మిది, పలకలుగల కడ్డీలుగను, ఇంక ననేకాకారములుగను దొరకెడిని. వానిని, స్ఫటికము (Crystals) లనియెదరు.

ఇంక టాల్కుంగూర్చి వివరింతుము. ఇది Magnesium Silicate అనిపోల్చఁబడినది. ఇది స్వచ్ఛతంగల్గు రేకులుగను, నునుపైన పలకల కడ్డీలుగను దొరకును. ఒకప్పుడు టాల్క్ స్లేటు పలకరాళ్ల యందునను, శానాపురాతి (కఠినశిల) యందునను కలిసియుండుటయుంగలదు. బ్రిటీషు దీవులందు, కార్నివాల్ కడనున్న లిజర్డునంటి బయలుదేరు స్లేటు పలకలలో నెక్కువభాగము Talc కలదు గాన వాటికి Talcky Slates అని పేరయ్యెను. అట్లే శానాపు రాళ్ల (Granite) యందు Talc కలిసియుండుటనారాళ్లను Talcoid Granite అనియు, Talcous Granite అనియు, Talcose Granite అనియు పేర్లుగలవండురు. అట్టివి విక్లో అనఁబడు తావుకడఁగలవు. ఇట్టి రాళ్ల యందుఁగల Talc ను Talcite అని వాడుచున్నారు. ఇవి ఆదేశమున Acid Baths, Sinks, Hearth- stones గా నుపయోగింపఁబడుచున్నవి. Talc అనునది ఫ్రెంచి భాషాపదము. తొలుత అరబ్బీపదమగు Talque నుండి ఏర్పడియెనట. Talc ను గుండచేసి తోళ్లకుఁ బదును వేయుదురు. రబ్బరుకుఁ బదునిచ్చుటయందు వాడుదురు. కొన్నియెడల Dry Lubricate గా నుపయోగించుటయుఁ గలదు. ఈ గుండను రంగులు, వార్ణిషులు చేయుటయందునను, సబ్బుచేయు పదార్థములందునను, కల్పి వాడుటయుంగలదు. అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి యెక్కువ Talc త్రవ్వి యెత్తఁబడుచుండును. అది సబ్బురంగు గల్గి, తాకిన సబ్బుం దాకినటులనుండును. ఇంకను వెండివలె తెల్లని Talc ను, ఆకుపచ్చ రంగు Talc ను, తెలుపు ఆకుపచ్చలు కలిసిన రంగు Talc ను ఇందు భేదజాతులు.

Talc, Acids కు చెడక నిలచియుండునది. ఆల్కలీస్ (Alkalis) నకును చెడదు. ఇది మంచి Insulator అనగా Non-conductor of Heat గాన Electrical Apparatus లందు వాడుదురు. ఆయుర్వేద వైద్యశాస్త్రమున కృష్ణాభ్రకము శ్రేష్ఠమనియు, శ్వేతాభ్రక మధమజాతిదనియుం జెప్పఁబడినది. నూరు పుటములు వేయఁబడిన కృష్ణాభ్రక సింధూరము (ఎఱ్ఱబడిన

భస్మము) అనుపానవిశేషములచే ననేక రోగములు నివారించుననియు, త్రిదోష హారమై, స్వర్ణభస్మముచేయు గుణము నిచ్చుటయందు తక్కువగాదనియు చెప్పఁబడి నది. అభ్రకము సరిగా భస్మముగాకపోయి నను, పుటములు చాలకపోయినను పెక్కు దుర్గుణముల కాస్పదమగును. దానికి, ఉసిరి కాయరసము లేక ఉసిరికపప్పు నీళ్లతోనూరి తీసిన గసము విరుగుడులని చెప్పఁబడినది.

అభావములు (లేకఅభావచతుష్టయము)— అనగా నాలుగువిధములగు లేకుండుటలు. తర్కశాస్త్రమునఁ జెప్పఁబడినవి. ౧. ప్రాగ భావము-ఇప్పుడావస్తువుండినను లేకుండినను, ఒకప్పుడుండినను,దానియుత్పత్తికిఁ బూర్వమా వస్తువులేకుండుట ప్రాగభావ మనంబడును. ఉత్పత్తికి పూర్వమదిలేకుండుట ప్రాగభావ మని యెరుంగునది. ౨. ప్రధ్వంసాభావము- ఒకప్పుడొక వస్తువుయుండి, పిదప నాశనమై, ఇప్పుడు లేకుండుట ప్రధ్వంసాభావ మనఁ బడును. 3. అన్యోన్యాభావము - అనేక పదార్థములలో నొకవస్తువు వేరొక వస్తువు యందు లేకుండుట అన్యోన్యాభావ మనఁ బడును. ౪. అత్యంతాభావము- ఆపదార్థ మనంబడు వస్తు వసలే లేకుండుట (దాని యున్కి యసలే లేకుండుట) అత్యంతాభావ మనఁబడును.

అభాస్వరులు — భాస్వరగణము చూడుఁడు.

అభ్యాగతి—తనకు హితవగు రాకఁగలవాఁడు అభ్యాగతి. అనగా తనను బాధించుట మొదలగు నహితకార్యము లొనర్చుటకుఁ గాక, తనకు ప్రమోదముంగూర్చుట కేతెంచినవాఁ డభ్యాగతియని భావము. (అతిథి చూడుఁడు).

అభ్యాసము కూసువిద్య — అనగా అభ్యాసాతిశయమున విద్యయందు విశారదత్వము కలిగి దానిని చులకనగాఁ (కూసు విద్యగ) జేయుననిభావము. (ఆంధ్రలోకోక్తి).

అభ్యాసములేనివాఁడందల మెక్కితే అటూఇటూ ఊగినదట — అభ్యాసములేని కార్యము చేయఁదలంచిన వక్ర మార్గముం బొందగలదని భావము. (ఆంధ్ర లోకోక్తి).

అభ్యాసయోగములు మూడు — యోగములు చూడుఁడు.

అభ్యాసయోగములు నాలుగు — యోగాభ్యాస మొనర్చువారికి చతుర్విధాభ్యాసములు యోగశాస్త్రమునం జెప్పఁ బడినవి. ౧. ప్రాకృతము లేక మంత్ర యోగము, ౨. వైకృతము లేక లయ యోగము, 3. కుంభకము లేక అఠయోగము, ౪. రాజయోగము (యోగములు చూడుఁడు).

అభిఘాతజ్వరము — విశేష దేహ ప్రయాసవలనఁ గల్గిన జ్వరము. దేహమునకు దెబ్బలు తగులుటవలన సంభవించినను సంభవించును.

అభిచారతంత్రము (మంత్రయోగములు)- ఇది షడ్విధములు. ౧. మారణము, ౨. మోహనము (ముగ్ధులం జేయుట), 3. స్తంభనము (స్తంభింపఁజేసి వశపర్చుకొనుట, వాక్స్తంభనము,అవయవ స్తంభనము మొదలగునవి), ౪. విద్వేషణము (అన్యులందు కలహముఁ గల్గించుట), ౫. ఉచ్చాటనము, ౬. వశీకరణము.

అభిజిత్ నక్షత్రము (బ్రహ్మనక్షత్ర గోళము)- క్షత్రములు భారతీయులు గురించినవి చూడుఁడు.

అభిజిత్తు — అభిజిన్నక్షత్రమునకు బ్రహ్మ అధిదేవత. దీనికింకను అప్రకాశమనియు పర్యాయనామము కలదు. దీనింగూర్చి యేమియుం దెలియదు. అభిజిల్లగ్నము కూడ కలదని జెప్పఁబడినది. దీనినింకను అభిజిన్ముహూర్తమనియు నందురు. అభిజిన్ముహూర్తములు- ఉదయసంధ్యాకాలము, మధ్యాహ్నిక, పూర్వాహ్ణ, పరాహ్ణసంధికాలము, సాయంసంధ్యాకాలము లేక గోధూళికకాలము నని చెప్పంబడినది. ఈమూడుకాలములందు ప్రయాణాదులుజయప్రదములని చెప్పఁబడినది.

అభిజిత్తు క్షత్రియుఁడు — ఇది యొక నక్షత్రమునకుఁ పేరు. మరియు నభిజిత్తని పేరుగల యాదవక్షత్రియుఁ డొకఁడుగలఁడు. ఆతనికి విద్యోతుఁడనియుంబేరుకలదు. అతఁడు దుందుభియను నామాంతరముగల వృష్ణి కుమారుఁడు. కుమారునిపేరు ఆహుకుఁడు. ఇంకను అభిజిత్తను బేరుగల ముహూర్త మొకటిగలదు. అది మధ్యాహ్నము వేళను అనగా ౧౨ గంటలసమయము తెలిపెడిని.

అభిజిత్ గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

అభిధ — లక్షణ చూడుఁడు.

అభిధానచింతామణి — జైనసిద్ధాంతమునకు నిఘంటువు. హేమచంద్రుఁడు కర్త.

అభిధానరత్నమాల — ఒక నిఘంటువు. హాలాయుధుఁడు కర్త.

అభినందన తాళము — తాళములు చూడుఁడు.

అభినందననాథుఁడు— జైనతీర్థకరులలో నొకఁడు (తీర్థములుచూడుఁడు.) వీరి చిహ్నము మర్కటము. ఇక్ష్వాకువంశక్షత్రియుడు. తండ్రి శంబరరాజు, తల్లి సిద్ధార్థదేవి, జన్మస్థానమయోధ్య, పొడవు ౩౫౦ ధనస్సులు (ధనస్సు మూడున్నర మూర), వర్ణము సువర్ణచ్ఛాయ, ఆయువు ఏబదిలక్షలు, గణధరసంఖ్య ౧౦౩, నిర్వాణస్థలము సుమేరుశిఖరము (శిఖరీజీ లేక ఆబు -అర్బుద పర్వతశిఖరము), తొమ్మిదిలక్షలకోట్ల సాగర్, అని వీరింగూర్చి చెప్పఁబడినది.

అభినయ (భరత) శాస్త్రము — అభినయశాస్త్రము లేక భరతశాస్త్రమను పేరు సర్వసాధారణముగ ప్రచారమందున్నను, నిజమున నీశాస్త్రమునకు గంధర్వవేదమునందలి భావాధ్యాయమని పేరు శాస్త్రతః ఒప్పెడిని.

'గాం' అనిన గానమును 'ధర్వ' అన ధరించినవారు గాన, గాంధర్వు లనంబడుదురు. వారి సంబంధవిద్య గాంధర్వమని యర్థము. ఇది నృత్తము, గీతము, వాద్యము లనంబడు తౌర్యత్రిక నైపుణీవిశేషముఁ దెలుపు విద్యయని భావము. ఈవిద్యను గాంధర్వవేదమనియు, నిది సామవేదమున కుపవేదమనియు, శాస్త్రగ్రంథములందు వాడియున్నారు. గాంధర్వవేద మీశ్వరప్రోక్తమని చెప్పఁబడినది.

గాంధర్వవేదమునందు భావాధ్యాయము, రాగాధ్యాయము, తాళాధ్యాయము నని మూడధ్యాయములు కలవు. అందు భావాధ్యాయమున కభినయశాస్త్రమనియు, నాట్యశాస్త్రమనియు, భరతశాస్త్రమనియు వ్యవహారనామములు ప్రచారమునందియున్నవి.

అదియే ప్రస్తుత మీ వ్యాసమున వ్రాయఁ బడునది.

ఇంక రాగాధ్యాయమునకు సంగీతశాస్త్ర మని వ్యవహారికనామము. మరియుఁ బెక్కండ్రు రాగాధ్యాయ తాళాధ్యాయములు కలిసి సంగీతశాస్త్ర మనియెదరు. ఎవరెట్లన్నను, భావ, రాగ, తాళాధ్యాయయుతమగు నీశాస్త్రము తొలుదొలుత సర్వవిద్యాధిపతి యగు పరమేశ్వరప్రోక్తమై వెలువడి, రాను రాను భావము ప్రకటించుటయే (పనిగా) వినియోగముగా గల నాటకములందు (నాటకములు:-౧. నాటకము, ౨. ప్రకరణము, 3. భాణము, ౪. ప్రహసనము, ౫. డిమము, ౬. వ్యాయోగము, ౭. సమవాకారము, ౮. వీథి, ౯. అంకము, ౧౦. ఈహామృగము.) ఉపయోగమున ప్రధానాంగములుగ నెన్నుకొనఁబడినవి. ఇది బహుశః నాటకరచనాప్రారంభకాలమున నీఎన్నిక జరిగియుండనోపు. నేటికిని నాటక ప్రదర్శనమునకు భావప్రకటనయు, రాగ ప్రకటన (రాగయుక్తమని భావము) యు, తాళ నియతియు, ప్రధానాంగములుగనే యున్నవి.

భావాధ్యాయమునందు భావమును వెల్లడించుట ప్రధానముగ గైకొనఁబడినది. తా వచించుదానియొక్క భావమని ఇందలియర్థము. దీనికభినయమనియుఁ బేరుకలదు. అభినయన = ఎదుటను నయము, యనపొందించు (చూచువారలకు, వినువారలకు సూచించి దెల్పు)ట యని భావము. ఎదుటివారలకుఁ దెలుపుట యని ఎరుంగునది. ఇంకనుకొందరు భావప్రకటనము అభినయమనియు, వ్యంజకమనియు ద్వివిధముగ విభజించిరి. వ్యంజించుట యన శోభింపఁజేయుట యని యర్థము.

నందికేశ్వర విరచితమగు భరతార్ణవమను నభినయశాస్త్రమందు దీనింగూర్చి సమగ్రముగ వివరింపఁబడినది. ఇంకను శృంగార తిలకము, రసకలిక, రసమాలిక, రసపదఘటిక మొదలగు కొన్ని గ్రంథములునుకలవు. వీని మేరకు భావప్రకటనకు కావ్యములు రూపక (నాటక) ములు అనుద్వివిధగ్రంథములే సాధకములు.

అభినయము- ౧. ఆంగికము, ౨. వాచికము, 3. ఆహార్యము, ౪. సాత్త్వికము అని చతుర్విధములు:—

౧. ఆంగికము- అంగములచే నొనర్చునది; కనుబొమలు, చేతులు మొదలగు అంగములతోఁ జూపి ప్రకటించునది. ౨. వాచికము- గేయములగు (పాడుచున్న) వాక్యమునందు, అర్థమైన కాకువు మొదలగు స్వరభేదముల నుపయోగించి భావమునెరిగించు ప్రకటనము. 3. ఆహార్యము - శరీరాభరణాది పదార్థ వితతితో, వానినుపయోగించుచు, భావము నెరింగించుప్రకటనము. ౪. సాత్త్వికము- స్వేదము, స్తంభము, రోమాంచ, స్వరభంగ, వేపథు, వైవర్ణ్యా, శ్రు, మూర్ఛలను నెన్మిదివిధ వర్థికలచే భావమునెరింగించుచు ప్రకటించుట.

మరియు నీయభినయమున పదముయొక్క అర్థము నభినయించుతరి నాట్యమనియు, వాక్యముయొక్క అర్థము నభినయించుతరి నృత్యమనియు, అర్థము ననుసరింపక మనోహరమైన తాళముతోఁగూడి, స్వరజతుల ననుసరించి యడుగులువేయు గాత్రవిక్షేపము నృత్తమనియు వాడఁబడుచుండును. ఇట్టి నృత్తమును పురుషులు కఠినప్రయోగముగ నాడుతరి తాండవమనియు, స్త్రీ సుకుమారముగ నాడుతరి లాస్యమనియుఁ బేరులు

కలవు. నాట్యమునం దుపయోగించు శరీరాంగములు ౧౭. వానింగూర్చి వివరింపఁబడును.

౧. శిరస్సు - ఈ అవయవముచే నభినయించు క్రియలు ౧౭ కలవు. ౧. ధుతము, ౨. విధుతము, 3. ఆధూతము, ౪. అంచితము, ౫. కంపితము, ౬. ఆకంపితము, ౭. పరావృత్తము, ౮. అవధూతము, ౯. అధోముఖము, ౧౦. నికుంచితము, ౧౧. ఉత్క్షిప్తము ౧౨. లోలితము, ౧౩. పరివాహితము, ౧౪. సమము, ౧౫. ఆలోలితము, ౧౬. ఉద్వాహితము, ౧౭. సౌందర్యము.

౨. దృష్టిక్రియలు - దృష్టిచేనభినయించు క్రియలు నాల్గుతెరంగులు. అవి ౧. దృష్టి, ౨. రసదృష్టులు, 3. రసస్థాయిభావజనిత దృష్టులు, ౪. సంచారీభావజనితదృష్టులు.

౧. దృష్టిక్రియలు ౧౮ - ౧. సమదృష్టి, ౨. ఆలోకితదృష్టి, 3. సాచిదృష్టి, ౪. ప్రలోకితదృష్టి, ౫. ఉల్లోకితదృష్టి, ౬. అవలోకితదృష్టి, ౭. అనువృత్తదృష్టి, ౮. విలోకితదృష్టి, ౯. పార్శ్వగతదృష్టి, ౧౦. యాతదృష్టి, ౧౧. నిమీలితదృష్టి, ౧౨. అర్ధనిమీలితదృష్టి, ౧౩. ఉన్మీలితదృష్టి, ౧౪. అధస్థలదృష్టి, ౧౫. . అంతర్మీలితదృష్టి, ౧౭. ఊర్ధ ష్టి, ౧౮. వ్యావర్తదృష్టి.

౨. రసదృష్టులు ఎనిమిది విధములు - ౧. శాంతదృష్టి, ౨. కరుణదృష్టి, 3. హాస్యదృష్టి, ౪. రౌద్రదృష్టి, ౫. వీరదృష్టి, ౬. , ౭. ష్టి. ౮ అద్భుతదృష్టి.

3. రసస్థాయీభావజనితదృష్టులుఎనిమిది - ౧. స్నిగ్ధదృష్టి, ౨. హృష్టదృష్టి, 3. దీన దృష్టి, ౪. క్రుద్ధదృష్టి, ౫. దృప్తదృష్టి, ౬. సభయదృష్టి, ౭. జుగుప్సదృష్టి, ౮. విసి ట

౪. సంచారీభావజనితదృష్టులు ఇరువది - ౧. శూన్యదృష్టి, ౨. మలినదృష్టి, 3. 3. శ్రాంతదృష్టి, ౪. లజ్జాదృష్టి, ౫. శంకితదృష్టి, ౬. విషణ్ణదృష్టి, ౭. లలితదృష్టి, ౮. ముకుళదృష్టి, ౯. అర్ధముకుళదృష్టి ౧౦. గ్లానదృష్టి, ౧౧. జింహాదృష్టి, ౧౨. కుంచితదృష్టి, ౧౩. ష్టి, ౧౪. అభితప్తదృష్టి, ౧౫. అకేకరదృష్టి, ౧౬. వికాసదృష్టి, ౧౭. విభ్రాంతదృష్టి, ౧౮. విప్లుతదృష్టి, ౧౯. త్రస్తదృష్టి, ౨౦. మదిరదృష్టి.

3. తారలు (తారా క్రియలు)— కంటిలో నల్లగుడ్డుచే నభినయించు క్రియలు ౯ - ౧. వేపనము (కంపనము), ౨. చలనము (కదలుట), 3. పాతము (పడుట), ౪. భ్రమణము ౫. ప్రవేశనము, ౬. నివర్తనము, ౭. నిష్క్రామము, ౮. సముద్వృత్తము, ౯. ప్రాకృతము.

౪. పుట (కనురెప్ప) - కంటిరెప్పలతో నభినయించు క్రియలు తొమ్మిది- ౧. వివర్తితము, ౨. ఉన్మేషము, 3. పిహితము, ౪. కుంచితము, ౫. సమము, ౬. పితాళితము, ౭. స్ఫురితము, ౮. నిమేషము, ౯. ప్రసృతము.

౫. భ్రూ (కనుబొమలు) క్రియలు - కనుబొమలతో నభినయించు క్రియలు ౭:— ౧. భృకుటి, ౨. నికుంచితము, 3. రేచితము ౪. పాతనము, ౫. ఉత్క్షేపము, ౬. సహజము, ౭. చతురము.

౬. నాశికము (ముక్కు)- ముక్కుతో నభినయించు క్రియలు ఆరు:- ౧. స్వాభా

వికి, ౨. నత, ౩. మందము, ౪. సోచ్ఛ్వాసము, ౫. నికూణితము, ౬. వికృష్టము.

౭. గండములు (చెక్కిళ్లు)- గండస్థలములతో నభినయించు క్రియలు ఆరు— ౧. కంపితము, ౨. కుంచితము, ౩. పూర్ణము, ౪. క్షోణము, ౫. ఫుల్లము, ౬. సమము.

౮. అధరము — అధరముతో నభినయించు క్రియలు ఆరు:- ౧. వివర్తితము, ౨. కంపితము, ౩. విసృష్టము, ౪. వినిగూహితము, ౫. సందష్టకము, ౬. సముద్గకము.

౯. చుబుకము (గడ్డము)- చుబుకముతో నభినయించు క్రియలు ఎన్మిది:- ౧. వ్యాదీర్ణము, ౨. శ్వశితము, ౩. వక్రము, ౪. సంహతము, ౫. చలసంహతము, ౬. స్ఫురితము, ౭. లలితము, ౮. లోలము.

౧౦. కంఠము- కంఠముతో నభినయించి చూపు క్రియలు నాలుగు- ౧. సుందరీకంఠము, ౨. తిర్యగీనకంఠము, ౩. పరివర్తితకంఠము, ౪. ప్రకంపితకంఠము.

౧౧. ముఖక్రియలు - ముఖముతో నభినయించి చూపుక్రియలు ఆరు- ౧. భుగ్నముఖము, ౨. వ్యాభుగ్నముఖము, ౩. ఉద్వాహి హాముఖము, ౪. విధుతముఖము, ౫. వివృత్తముఖము, ౬. వినివృత్తముఖము.

౧౨. హస్తము (చేయి) - హస్తముతో నభినయించి చూపు క్రియలు పెక్కులుకలవు. అందు ప్రధానములు ఐదుకలవు. మరియు నీయైదింటి మతాంతరభేదము లైదుకలవు. వానిని వివరింతుము.

౧. బాహుప్రచారములు ౧౦ -౧. ఊర్ధ్వప్రచారము, ౨. అధోముఖము, ౩. తిర్యక్ప్రచారము, ౪. అపవిద్ధప్రచారము, ౫. సాచితప్రచారము, ౬. అంచితప్రచారము, ౭. మండలగతిప్రచారము, ౮. స్వస్తిక, ౯. ఉద్వేష్టితప్రచారము, ౧౦ పృష్ఠానుసారి

౨. హస్తప్రచారములు ౧౫- ౧. ఉత్తానప్రచారము, ౨. అధస్థలప్రచారము, ౩. [illegible]తలప్రచారము, ౪. అగ్రస్థలప్రచారము, ౫. స్వసమ్ముఖతలము, ౬. ఊర[illegible]ముఖము, ౭. అధోముఖము, ౮. పరాఙ్ముఖము, ౯. సమ్ముఖము, ౧౦. పార్శ్వతోముఖము, ౧౧. ఊర్ధ్వగప్రచారము, ౧౨. అధోగతప్రచారము, ౧౩. పార్శ్వగతప్రచారము, ౧౪. అగ్రగప్రచారము, ౧౫. సముఖాగతము.

౩. హస్తకరణములు ౪ - ౧. అవేష్టితకరణము, ౨. ఉద్వేష్టితకరణము, ౩. వ్యావర్తితకరణము, ౪. పరివర్తితకరణము.

౪. హస్తక్షేత్రములు-ఉత్తమము, మధ్యమము, అధమము అని త్రివిధములు- ౧. ఉత్తమక్షేత్రములు మూడు- ౧. లలాటము, ౨. భుజమధ్యము, ౩. మధ్యము (నడుము); ౨. మధ్యమక్షేత్రములు ఐదు- ౧. కపోలము, ౨. అధరము, ౩. పృష్ఠము, ౪. కటి, ౫. ఊరువులు; ౩. అధమక్షేత్రములు ఆరు- ౧. నాభి, ౨. శ్రవణము, ౩. స్తనాగ్రము, ౪. మణిబంధము, ౫. హనువు (చెక్కిలి మీదిభాగము), ౬. కంఠము.

౫. హస్తక్రియలు ౨౦- ౧. విసర్గము, ౨. ధూనము, ౩. రక్షణము, ౪. సంశ్లేషణము, ౫. మోక్షణము, ౬. విక్షేపము, ౭. ఆందోళనము, ౮. నిగ్రహము, ౯. పరి

గ్రహము, ౧౦. ఆకర్షణము, ౧౧. వికర్షణము, ౧౨. వియోగోత్కర్షణము, ౧౩. తాడనము, ౧౪. మోదనము, ౧౫. భేదనము, ౧౬. ఛేదనము, ౧౭. స్ఫోటనము, ౧౮. ఆహ్వానము, ౧౯. తర్జనము, ౨౦. తోదనము.

ఈ హస్తముతో నభినయించు క్రియలగు బాహుప్రచార క్రియలు, హస్తప్రచార క్రియలు, హస్తకరణములు, హస్తక్షేత్రములు అను నైదింటి మతాంతరముగ వేరు గ్రంథములందు వేరుగ నైదువివరింపఁబడినవి. వానిని వివరింతుము.

౧. మతాంతరహస్తక్షేత్రములు ౧౩ (పదమూడు) - ౧. ఉభయపార్శ్వములు, ౨. అగ్రము, ౩. పృష్ఠభాగము, ౪. ఊర్ధ్వము, ౫. అధోభాగము, ౬. లలాటము, ౭. శ్రవణము, ౮. స్కన్ధము, ౯. వక్షము, ౧౦. నాభి, ౧౧. కటి, ౧౨. శిరము, ౧౩. ఊరుద్వయము.

౨. మతాంతర సంయుత (కలుపఁబడిన లేక మార్పఁబడిన లేక చేర్పఁబడిన) హస్తములు ౩౨- ౧. పుష్పపుట హస్తములు, ౨. చతురిశ్రము, ౩. స్వస్తికచ్ఛదము, ౪. కర్తరీస్వస్తికము, ౫. అవహిత్థము, ౬. వర్ధమానము, ౭. పతాకస్వస్తికము, ౮. ఉత్తానవంచితము, ౯. కలశము, ౧౦. పక్షవంచితము, ౧౧. మిత్రోత్సంగము, ౧౨. ఉత్సంగము, ౧౩. తిలకము, ౧౪. నాగబంధము, ౧౫. వైష్ణవము, ౧౬. అంజలి, ౧౭. శకటము, ౧౮. శంఖము, ౧౯. చక్రము, ౨౦. సంపుటము, ౨౧. కర్కటము, ౨౨. కటకవర్ధమానము, ౨౩. గజదంతము, ౨౪. నిషిద్ధము, ౨౫. భేరుండము, ౨౬. ఖట్వము, ౨౭. కీలకము, ౨౮. మంజులము, ౨౯. వల్లభాయితము, ౩౦. రతామోదము, ౩౧. శివలింగ హస్తము ౩౨. డోలహస్తము.

౩. మతాంతరఅసంయుతహస్తములు౪౫. ౧. పతాకహస్తము, ౨. త్రిపతాకము, ౩. అర్ధపతాకము, ౪. కర్తరీముఖము, ౫. మయూరాస్యము, ౬. అర్ధచంద్రహస్తము, ౭. చంద్రకళాహస్తము, ౮. అరాలహస్తము, ౯. శుకతుండము, ౧౦. ముష్టి, ౧౧. శిఖరము, ౧౨. కపిద్థము, ౧౩. కటకాముఖము, ౧౪. సూచీముఖము, ౧౫. అర్ధసూచీముఖము, ౧౬. పద్మకోశము, ౧౭. బాణహస్తము, ౧౮. సర్పశిరము, ౧౯. చలసర్పశిరము, ౨౦. సర్పచతురము, ౨౧. మృగశీర్షము, ౨౨. సింహముఖము, ౨౩. లాంగూలము, ౨౪. అలపల్లవము, ౨౫. చతురము, ౨౬. ఖండచతురము, ౨౭. భ్రమరము, ౨౮. హంసాస్యహస్తము, ౨౯. హంసపక్షహస్తము, ౩౦. సందంశ హస్తము, ౩౧. ముకుళహస్తము, ౩౨. ఊర్ణనాభము, ౩౩. తామ్రచూడము; ౩౪. మణిహస్తము, ౩౫. గజతుండహస్తము, ౩౬. త్రిశూలహస్తము, ౩౭. ఖంజహస్తము, ౩౮. కపిలహస్తము, ౩౯. వంశాలహస్తము, ౪౦. సాంగకహస్తము, ౪౧. స్వర్ణరంజకహస్తము, ౪౨. యష్టికహస్తము, ౪౩. స్వస్తికహస్తము, ౪౪. విరళహస్తము, ౪౫. రాజమండలము.

౪. మతాంతరహస్తప్రాణములు ౧౨ - ౧. ప్రసారణము, ౨. కుంచితము, ౩. రేచితము, ౪. పుంఖితము, ౫. అపవేష్టితము,

౬. ప్రేరితము, ఉద్వేష్టితము, వ్యావర్తకము, పరివర్తము, ౧౦. సంకేతము, ౧౧. చిహ్నము, ౧౨. పదార్థటీక.

౫. మతాంతర నృత్తహస్తములు ౨౯ - ౧. ఉద్ధృతము, ౨. తలముఖము, ౩. విప్రకీర్ణము, ౪. గజదంతము, ౫. అరాలకటకాముఖము, ౬. అవిద్ధవక్త్రము, ౭. సూచీవిద్ధము, ౮. రేచితము, ౯. అర్ధరేచితము, ౧౦. పల్లవము, ౧౧. నితంబము, ౧౨. కేశబంధము, ౧౩. లతాహస్తము, ౧౪. కరిహస్తము, ౧౫. దండపక్షము, ౧౬. ఊర్ధ్వమండలము, ౧౭. పార్శ్వమండలము, ౧౮. ఉరోమండలము, ౧౯. నలినీపద్మకోశము, ౨౦. ఉరఃపార్శ్వమండలము, ౨౧. కపోతము, ౨౨. మకరహస్తము, ౨౩. జ్ఞానహస్తము, ౨౪. వరదాభయము, ౨౫. ముద్రాహస్తము, ౨౬. గరుడపక్షము, ౨౭. ముష్టిస్వస్తికము, ౨౮. ముకుళస్వస్తికము, ౨౯. ప్రయుక్తాల పల్లవహస్తము.

౧౩. వక్షము- వక్షముతో నభినయించు క్రియలు ఐదు. (వక్షః క్రియలు) - ౧. సమము, ౨. ఉద్వాహితము, ౩. నిభుగ్నము, ౪. ఆభుగ్నము, ౫. ప్రకంపితము.

౧౪. జఠరము (కడుపు)తో నభినయించు క్రియలు మూడు-౧. ఖల్వము, ౨. క్షామము, ౩. పూర్ణము.

౧౫. పార్శ్వము (ప్రక్క)-పార్శ్వముతో నభినయించు క్రియలు ౫- ౧. సమున్నతము, ౨. నతము, ౩. ప్రసారితము, ౪. వినివర్తితము, ౫. అపసృతము.

౧౬. కటి (మొల)-కటిస్థానముతో నభినయించగల క్రియలు ౫- ౧. వివృత్తము, ౨. రేచితము, ౩. భిన్నము, ౪. కంపితము, ౫. ఉద్వాహితము.

౧౭. ఊరు స్థానముచే నభినయించగల క్రియలు ౫- ౧. వలితము, ౨. కంపితము, ౩. స్తంభితము, ౪. ఉద్వర్తితము, ౫. నివర్తితము.

౧౮. జంఘ (పిక్క) స్థానముచే నభినయించగల క్రియలు ౫- ౧. ఉద్వాహితము, ౨. నతము, ౩. క్షిప్తము, ౪. పరివృత్తము, ౫. ఆవర్తితము.

౧౯. చరణ (పాదము) స్థానముచే నభినయించు క్రియలు ౬- ౧. అంచితము, ౨. కుంచితము, ౩. సూచి, ౪. అగ్రతలసంచరము, ౫. ఉద్ఘట్టితము, ౬. సమము.

ఈపందొమ్మిది యవయవ భేదములచే నభినయించు క్రియలే అభినయశాస్త్రమున ప్రధాన క్రియలు. ఇంకను ఈశాస్త్రజ్ఞానమునకు ౩౦ స్థానకములు, ౧౬ భూచారులు, ౧౬ ఆకాశచారులు, ౧౦ భౌమమండలములు, ౧౦ ఆకాశమండలములు, ౧౦౮ కరణాభినయములుకూడ నెఱుంగదగినవికలవు. ఇవియన్నియు నభినయనీయము లేయగును. వానిని వివరింతుము.

స్థానకములు ౩౦- ఇవి పుంస్థానకములు౬ అనియు, స్త్రీస్థానకములు ౩ అనియు, తక్కినవి ౨౧ ఏకవింశతిస్థానకములనియు పిలువఁబడుచుండును. ౧. పుంస్థానకములు ౬- ౧. వైష్ణవము, ౨. సమపాదము, ౩. వైశాఖము, ౪. మండలము, ౫. ఆలీఢము, ౬. ప్రత్యాలీఢము.

౨. స్త్రీస్థానకములు ౩- ౧. ఆయతము, ౨. అశ్వాక్రాంతము, ౩. అవహిత్థము.

తక్కిన ఏకవింశతిస్థానకములు ౨౧- ౧. సంహతము, ౨. సమపాదము, ౩. స్వస్తికము, ౪. వర్ధమానము, ౫. నంద్యావర్తము, ౬. చతురశ్రము, ౭. పార్ష్ణివిద్ధము, ౮. పార్ష్ణిపార్శ్వగతము, ౯. ఏకపార్శ్వగతము, ౧౦. ఏకజానుకృతము, ౧౧. పరావృత్తము, ౧౨. పృష్ఠోత్తానతలము, ౧౩. ఏకపాదము, ౧౪. బ్రాహ్మము, ౧౫. వైష్ణవము, ౧౬. శైవము, ౧౭. గారుడము, ౧౮. వృషభాసనము, ౧౯. సమసూచికము, ౨౦. విషమసూచికము, ౨౧. చండసూచికము.

భూచారులు ౧౬- ౧. సమపాదము, ౨. అర్ధగతి, ౩. స్థిరావర్తము, ౪. త్రయీపితము, ౫. ఊరూవృత్తము, ౬. తము, ౭. బద్ధము, ౮. జనితము, ౯. ఉచ్ఛండితము, ౧౦. స్యందితము, ౧౧ శకటాస్యము, ౧౨. అవస్యందితము, ౧౩. సమాసాదితమత్తల్లి, ౧౪. మత్తల్లీ, ౧౫. ఏకాకి, ౧౬. క్రీడితము.

ఆకాశచారులు ౧౬ - ౧. అతిక్రాంతము, ౨. ఊర్ధ్వజానువు, ౩. సూచి, ౪. నూపురపాదికము, ౫. విద్యుద్భ్రాంతము, ౬. దండము ౭. భుజంగత్రాసితము, ౮. డోలాపాదము, ౯. ఉద్వృత్తము, ౧౦. అక్షిప్తము, ౧౧. మృగప్లుతము, ౧౨. పార్శ్వక్రాంతము, ౧౩. అపక్రాంతము, ౧౪. భ్రమరి, ౧౫. అవిద్ధము, ౧౬. ఆలాతము.

భౌమమండలములు ౧౦ - ౧. భ్రమరము, ౨. శకటాస్యము, ౩. సమము, ౪. స్ఫురితము, ౫. అధ్యర్ధము, ౬. పుట్టకుట్టము, ౭. ఏకక్రీడితకము, ౮. అస్కందితము, ౯. ఆవర్తము, ౧౦. అధోగతము.

ఆకాశమండలములు ౧౦- ౧. అతిక్రాంతము, ౨. దండపాదము, ౩. సూచీవిద్ధము, ౪. అలాతకము, ౫. విచిత్రము, పిహితము, ౭. క్రాంతము, ౮. వలితసంచరము, ౯. వామావిద్ధము, ౧౦. వలితము.

కరణములు ౧౦౮- ౧. తలపుష్పపుటము, ౨. లీనము, ౩. వర్తితము, ౪. వలితము, ౫. మండలస్వస్తికము, ౬. వక్షస్వస్తికము, ౭. అక్షిప్తరేచితము, ౮. అర్ధస్వస్తికము, ౯. పృష్ఠస్వస్తికము, ౧౦. దిక్స్వస్తికము, ౧౧. స్వస్తికము, ౧౨. అంచితము, ౧౩. అపవిద్ధము, ౧౪. సమనఖము, ౧౫. ఉన్మత్తము, ౧౬. స్వస్తికరేచితము, ౧౭. నికుట్టనము, ౧౮. అర్ధనికుట్టనము, ౧౯. కటిచ్ఛిన్నము, ౨౦. కటీసమము, ౨౧. కటీసమము, ౨౨. భుజంగత్రాసితము, ౨౩. ఆలాతము, ౨౪. ఆక్షిప్తము, ౨౫. నికుంచితము, ౨౬. ఘూర్ణితము, ౨౭. ఊర్ధ్వజానువు, ౨౮. అర్ధరేచితము, ౨౯. మత్తల్లీ, ౩౦. అర్ధమత్తల్లీ, ౩౧. రేచకనికృష్టకము, ౩౨. లలితము, ౩౩. వలితము, ౩౪. దండపక్షము, ౩౫. పాదాపవిద్ధకము, ౩౬. నూపురము, ౩౭. భ్రమరము, ౩౮. భిన్నము, ౩౯. భుజంగత్రస్తరేచితము, ౪౦. లతావృశ్చికము, ౪౧. ఆక్షిప్తము, ౪౨. అర్గళము, ౪౩. తలవిలాసితము, ౪౪. లలాటతిలకము, ౪౫. పార్శ్వవికుట్టనము, ౪౬. చక్రమండలము, ౪౭. ఉరోమండలము, ౪౮. ఆవర్తనము, ౪౯. కుంచితము, ౫౦. డోలాపాదము, ౫౧. వివృత్తము, ౫౨. వినివృత్తము, ౫౩. పార్శ్వక్రాంతము, ౫౪. నిసుంభితము, ౫౫. విద్యుద్భ్రాంతము, ౫౬. భుజంగాంచితము, ౫౭. అర్ధరేచితము,

౫౮. చతురము, ౫౯. కటిభ్రాంతము, ౬౦. వ్యంసితము, ౬౧. చక్రాంతము, ౬౨. వైశాఖరేచితము, ౬౩. వృశ్చికకుట్టితము, ౬౪. వృశ్చికరేచితము, ౬౫. అతిక్రాంతము ౬౬. విక్షిప్తము ౬౭. వివర్తితము ౬౮. గజక్రీడితము, ౬౯. గండసూచితము, ౭౦. గరుడప్లుతము, ౭౧. తలసంస్ఫోటితము, ౭౨. పార్శ్వజానువు, ౭౩. గృధ్రావలీకము, ౭౪. సూచి, ౭౫. అరసూచి, ౭౬. సూచీవిద్ధము, ౭౭. హరిణప్లుతము, ౭౮. పరివృత్తము, ౭౯. దండపాదము, ౮౦. మయూరలలితము, ౮౧. ప్రేంఖోలితము, ౮౨. సన్నతము, ౮౩. సర్పితము, ౮౪. కరిహస్తకము, ౮౫. ప్రసర్పితము, ౮౬. అపక్రాంతము, ౮౭. నితంబము, ౮౮. స్ఖలితము, ౮౯. సింహవిక్రీడితము, ౯౦. సింహాకర్షితము, ౯౧. అవహిద్ధకము, ౯౨. నివేశము, ౯౩. అలకాక్రీడితము, ౯౪. జనితము, ౯౫. ఉపసృతము, ౯౬. తలసంఘటితము, ౯౭. ఉద్వృత్తము, ౯౮. విష్ణుక్రాంతము, ౯౯. లోలితము, ౧౦౦. మదస్ఖలితము, ౧౦౧. సంభ్రాంతము, ౧౦౨. విష్కంభము, ౧౦౩. ఉద్ఘట్టితము, ౧౦౪. శకటాస్యము, ౧౦౫. ఊరువృత్తము, ౧౦౬. వృషభక్రీడితము, ౧౦౭. నాగాపసర్పితము, ౧౦౮. గంగావతరణము.

పాదక్రియలు (పాదములచే వేయఁబడు అడుగులకు) ఈశాస్త్రమున అడుగులనియు, అడవలనియు, గంతులనియు, సాధారణముగ నెమ్మదిగ వేయఁబడుచున్నప్పుడు వాడుక పేరులుకలవు. ఆ యడుగులే త్వరితముగ వేయఁబడుతరి కుప్పిలనియు, పేరెములనియు, అల్లీలనియు, మొగ్గలు, మెరములనియు వాడుక పేరులచే బరగుచుండును. పాదముల నెత్తి వేయుట, ఎగురుటలకు చారియనియు, మండలమనియు, స్థానకములనియుం బేర్లుకలవు.

శిరము మొదలు పాదపర్యంతావయవముల అంగోపాంగ ప్రత్యంగాభినయ క్రియలన్నియు తాండవమనియు, లాస్యములనియు ద్వివిధభేదము లని ముద్కు వివరింపఁబడియున్నది. అంగోక్కొకటి - ౧. మార్గము, ౨. కుండలి, ౩. ఉద్ధతము, ౪. విలాసము, ౫. దేశీయము, ౬. బహురూపము అను షడ్విధభేదములం బరగి పండ్రెండు తెరంగులైనవి. మరియు నీ పండ్రెండును ఒక్కొకటి- ౧. భాండము, ౨. శుద్ధపద్ధతి, ౩. బహురూపము, ౪. దండలాసకము, ౫. ప్రేంఖణపద్ధతి, ౬. ప్రేరణపద్ధతి, ౭. కుండలీకృత్యము, ౯. భాండికము, రాసక్రీడ, ౧౦. హల్లీసకము, ౧౧. చిత్రపద్ధతి, ౧౨. దేశ్యపద్ధతి, ౧౩. చర్చరి, ౧౪. కందుకనృత్యము, ౧౫. చారీనృత్యము, ౧౬. కోలాటము అని పదునారు తెరంగులుగ నేర్పడి మొత్తము (౧౨ X ౧౬ =) ౧౯౨ విధములుగ భేదములై తనరారెడిని.

అభినవకాళిదాసు — ఈతనికిది బిరుదనామము. ఈతనిపేరు జగన్నాథమిశ్రుఁడు. కాళిదాసు (సంస్కృతకవి) చూడుఁడు.

అభినవగుప్తాచార్యుఁడు (మహామహేశ్వరాచార్యుఁడు) — ఈ మహనీయుఁడు కాశ్మీరపండితుఁడు. శివభక్తుఁడు. ప్రత్యభిజ్ఞ శైవమతమునకుఁ గర్త. ప్రత్యభిజ్ఞ యన తానే (పరమేశ్వరుండగు) శివుఁడని తెలిసికొనుట కర్థము. జగత్తు శివస్వరూపమైనను శివునుండి వేరుపదార్థమని యూయనమతము

మాయ యనునది ఈతని మతమున పదార్థమే. దాని సంబంధమున ప్రత్యభిజ్ఞా యుండక మరుగుపడుననియు, జ్ఞానోదయ మగుటతో, బంధవిముక్తి కల్గుననియు, నతఁడు ముక్తుండనియు నీతనిమతము. ఈ మహాత్ముని అందరు మహామహేశ్వరాచార్యుం డనుచుండువారట.

అభిన్యాస సన్నిపాతము — సన్నిపాత దోషము చూడుఁడు.

అభిభూతిభయాదసూనతః సుఖము జ్ఝన్తి సదామమానినః — ఇది సంస్కృత లోకోక్తి. మానవంతులు అవమానమునుండి తప్పించుకొనుటకు ప్రాణమును సౌఖ్యమును కూడ వదలిపెట్టెదరని భావము.

అభిమంచకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). అభిమంచకులగోత్రము, ఏకార్షేయగోత్రము(౨౬), సంస్కృతగోత్రము, యాజ్ఞవల్క్యస, యాజ్ఞవల్క్యగణము, ఆపస్తంభసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాద్యప్రవరఖండ, ఆయుతేశుఁడు దేవత, (భార్య) అమృతాంబ, మేరువు తపస్థానము, అమృతాంబోనిధి తటాకము, జపము లక్ష, దీపములు౧౬, క్షేత్రసంఖ్య ౩౦, షోడశమహాదానములు దానము. నెలికాయ వర్జనీయము.

అభిమన్యు ఖేరా (అమీన్) — కురుక్షేత్రమునందు అమీన్ దిబ్బకలదు. అభిమన్యుని దిబ్బయని యర్థము. ఇచట నభిమన్యుఁడు మృతినందెనట. మరియు నీతావృమ చక్రాభ్యువనియు ననుటకలదు. అనగా కేంద్రసైన్యస్థానమని యర్థము. మరియు నిచటనే అదితి తపంబొనర్చి సంతానముఁగనెనట. ఈ ఉన్నతస్థలి ఉత్తరదక్షిణములకు రెండువేల అడుగులును తూర్పుపడమరలకు ఎన్నిది వందల అడుగులును ఉండును. ఇరువదియైదు మొదలు ముప్పది యడుగులవరకు నెత్తుకలది. ఈ దిబ్బపై అదితి దేవాలయమును, దానిం జుట్టి గౌడబ్రాహ్మణులు వసించిన అమీన్ అను గ్రామమునుకలదు. దీనికిం దూర్పుగా సూర్యకుండమను సరస్సుకలదు. మరియు దానికిం బశ్చిమముగ సూర్యదేవస్థానమున్నది. అది సూర్యజన్మస్థానమట.

అభిమన్యుఁడు — పాండవమధ్యముండగు నర్జునునకు శ్రీకృష్ణసోదరియగు సుభద్ర యందు జనించిన కుమారుఁడు. ఇతనికి బలరాముని సుతయగు శశిరేఖయు, మత్స్యదేశాధీశుఁడగు విరటుని కుమార్తె ఉత్తరయు నిర్వురు భార్యలు. భారతయుద్ధమున పద్మవ్యూహ సంగరమున మడసినవాఁడు. అప్పటికి ఉత్తర గర్భవతియైయుండి పిదప పరీక్షిత్తుం గనెను. కాన పరీక్షిన్నరేంద్రుఁడతని సుతుఁడై వీరి వంశము సాగించెను.

అభిస్థలి — సామంతపంచకము చూడుఁడు.

అభిసార, అభిసారి లేక హజర దేశము — ఈదేశము వితస్త (Jhelam) నదికిని, చంద్రభాగ (Chenab) నదికిని మధ్యప్రదేశమని ప్రతీతికలదు. Dr. Stain పండితుఁడు కొంతవరకు దీని నంగీకరించుచు, ఈనదులనడుమ భూమియందు, మధ్యభాగమును, క్రిందిభాగమునందలి కొండల ప్రదేశమును, ఇప్పటి కాశ్మీరరాజ్యమందలి రాజపురి (ఇప్పటిపేరు రాజౌరి) యను పరగణాయును కలసి యభిసారదేశమై యుండెనని యభిప్రాయపడి యున్నాఁడు. గ్రీకు చరిత్ర

కారులు దీనిని అభిసారిస్ అనిపేర్కొనిరి. ఇప్పటి పెషావరు డివిజనుకు వాయవ్యదిశ యందుండునదిగ పెక్కండ్రు పోల్చుచున్నారు. మహాభారతము సభాపర్వము ౨౭ అధ్యాయమున అర్జునుఁడు జయించినటుల చెప్పఁబడినది. పద్మపురాణము ఆది ౬ అధ్యాయమున దీనింగూర్చిన ప్రశంసకలదు.

అభిహూ (Abihu) — హెబ్రూపేరు. ఆరోన్ (Aaron) కుమారునిపేరు. ఈతఁడు దేవుని యాజ్ఞను తిరస్కరించి యగ్నిచేఁ గాల్పఁబడినవాఁడు. 'నాతండ్రి' యని శబ్దార్థము. పురుషనామము. (క్రైస్తవ నామములు చూడుఁడు.)

అభీరదేశము — ఈదేశముయొక్క ఎల్లలంగూర్చి నిర్ణయించుటకు పరికరములు చాలకున్నవి. విష్ణుపురాణము పంచమాధ్యాయమునను, బ్రహ్మాండపురాణము షష్ఠాధ్యాయమునను, సింధునది అభీరదేశముగుండా ప్రవహించునదిగ ప్రశంసింపఁబడినది. మహాభారతము సభాపర్వము ౩౧ అధ్యాయమున అభీరదేశము సముద్రముదనుక సరస్వతీ నదీ తీరముగఁ జెప్పఁబడినది. మరియు నిందు సోమనాథక్షేత్రముండునని, యందే వివరింపఁబడినది. తారాతంత్రమను గ్రంథమున అభీరదేశము తపతీనది పశ్చిమతీరముదనుక కొంకణదేశపు హద్దునుండి వ్యాపించిన దేశమని చెప్పఁబడినది. గ్రీకుచరిత్రకారు లభీరదేశమున బేరియా యని వ్రాసియున్నారు. MacCrindle అనునాతఁడు సింధునది పాయలై డెల్టానేర్పర్చుకడ తూర్పుతీరమందుండెనని వ్రాసెను. Sir Henry Elliot అను పరిశీలకుఁడు సముద్రతీరమునుండి దేవఘడము వర కభీరదేశమని తన Elliots' Supplemental Glossary Vol. I, II, III యందు వివరించెను. W. Scoff అను గ్రంథకర్త గుజరాతుకు దక్షిణదేశమనియు, సూరత్ నగర మాదేశములోనిదే యనియు నభిప్రాయపడియెను. నర్మదానదీ ముఖద్వారము అట కాగ్నేయదిగ్భాగ ప్రదేశసీమల నభీరదేశముండిన తావని పోల్చఁదగియున్నది. వీరు ఉత్తరమహారాష్ట్ర సీమలను, గుజరాతుభాగ (పశ్చిమ ఇండియా) సీమల నేలిన నృపులు. (అభీరదేశము చూడుఁడు). రాజపుత్రశాఖలు ౩౬ లోను కీచీ యను పేరుగల (హిందీపాటల) కవి ౨౯ వ శాఖగను చంద్ అను పేరుగల (హిందీపాటల) కవి పదియవశాఖకును, భయమునెరుంగని శూరులగుట అభీరులని బిరుదనామము గలవా రాశూరులని వ్రాసియున్నాఁడు. వీరి పాలననుండియే అభీర దేశమని పేరుగలైనని చెప్పఁబడినది.

అభీహహిత్ సరస్సు — తొల్లింటి అచ్ఛోదము. (కాశ్మీరదేశము చూడుఁడు).

అభువనగణము — ఇది విశ్వబ్రాహ్మణుల యందొక గణము. ఇందైదుగోత్రములు చెప్పఁబడినవి. (సామశాఖవిశ్వబ్రాహ్మణులు చూడుఁడు). ౧. అభువనర్షిగోత్రము-అభువన త్వష్ట్ర విశ్వరూప (త్ర్యార్షేయప్రవర). ౨. భద్రదత్తర్షిగోత్రము- అభువన త్వష్ట్ర విశ్వరూప త్రిరూప భద్రదత్త (పంచార్షేయప్రవర). 3. కాండవర్షిగోత్రము- చంద్రదత్త, విశ్వగోచర, కాండవ, (త్ర్యార్షేయప్రవర). ౪. విశ్వరూపర్షిగోత్రము- విశ్వరూప, అతిరూప, విశ్వగోచర (త్ర్యార్షేయప్రవర). ౫. శ్రీముఖర్షిగోత్రము- కాండవ కవి శ్రీముఖ (త్ర్యార్షేయప్రవర).

అభూత్యగోత్రము — నిధ్రువగణము చూడుఁడు.

అమరకంటకము — ఇది తొల్లింట మేఖల పర్వతముపైనున్న క్షేత్రము. ఇప్పుడు మధ్య రాష్ట్రములందు (C. P.) గొండ్వానా పరగణాలో నున్నది. బెంగాల్, నాగపూర్ ఇనుపదారి బిలాసపూర్ కత్నీల మధ్యలైనుపై పెండ్రారోడ్డుస్టేషనుకు ౧౭ మైళ్ల దూరమున నున్నది. తొల్లింట అమరకంటకుఁ డను పేరుఁగల రక్కసునితావు. ఇచట కపిల ధారయనంబడు జలపాతమునుండి నర్మద, జోహిల, శోణభద్రానదులుత్పన్నమై వేర్వేరు దిశలకుం జనియెడిని. ఇచటికి కతిపయదూరమున, మార్కండేయక్షేత్రమును, గులేబకావలీస్థానమును కలవు. మహాకవి కాళిదాసు జన్మించినతావు కపిలాశ్రమము. (దీనింగూర్చి మత్స్యదేశము చూడుఁడు). కాళిదాసు మేఘసందేశమున అమరకూటమని వ్రాసిన తావిదియె. (ఉపప్లవ్యదేశము చూడుఁడు.)

అమరకూటము (పర్వతము) — అమరకంటకము (మత్స్యదేశము) చూడుఁడు.

అమర గంగానది — కాశ్మీరదేశము చూడుఁడు.

అమరనాథము — కాశ్మీరదేశమందలి (హిమవన్నగర) భైరవఘాటీ పర్వతముపై నున్న శివక్షేత్రము. అమరగంగానదీతీరము (దీనింగూర్చి కాశ్మీరదేశము చూడుఁడు).

అమరనాశన గోత్రము — కణ్వ ఉపగణము చూడుఁడు.

అమరసింహుఁడు కవి — ఈతఁడు సంస్కృతకవి. బౌద్ధుఁడు. విక్రమార్క మహారాజాస్థానమున నవరత్నములనఁబడిన విద్వత్కవులలో నొకఁడు (విక్రమార్కరాజాస్థాన నవరత్నములు చూడుఁడు). ఈతఁడు రచించినది నామలింగానుశాసనమను పేరుగల అమరకోశము. దీనికింకను అమరమని వాడుక నామము కలదు. ఇది సుప్రసిద్ధనిఘంటువగుట వేరుగ వ్రాయనక్కరలేదు. అక్షర వర్ణక్రమమునగాక, వర్గముల అనుక్రమణిక శ్లోకరూపమున రచించిన నిఘంటువు.

అమరాంతద్వీపములు — ఇందులో ముఖ్యమైనది శేషెల్‌ద్వీపము. అమరాంత ద్వీపములు మారిషస్‌ద్వీపములకుం జెందినవి. బ్రిటీషువారివి. మారిషస్ ద్వీపములకు త్తరముగనున్న పగడపుచట్టుదీవులు.

అమరావతి — ఈపేరుగల పురము లనేకములు కలవు. తొల్లింట నగరహారమను ఉపనామముగల అమరావతీపురము అపగదేశమునందుండెను. అది యిప్పుడు ఆఫ్గనుస్థానములోని జలాలాబాద్‌నకు పశ్చిమముగా నగరాకనంబడు చిన్న పల్లెటూరు జుట్టియున్న పాడుదిబ్బలుగ నున్నది. ఇంకొకటి మధ్యరాష్ట్రములందు (తొల్లింటి విదర్భ) నేటికినీ అమరావతియనంబడుచునేయున్నది. వేరొకటి యాంధ్రదేశమున కృష్ణానదీ తీరమున బెజవాడకు (తొల్లింటి విజయవాడ) పశ్చిమముగ ౧౮ మైళ్ల దూరమున ధరణికోట గ్రామమునకు దక్షిణముగా నది దక్షిణతీరమున నున్నది. ఇట నొక బౌద్ధస్థూపము కలదు. దీనికొకప్పుడు నాగరాజదేశమని పేరుండెనట. ఇచటి స్థూపముండిన వనము నాంధ్రబౌద్ధులు క్రీ. వె. ౩౭౦-౩౮౦ మధ్యను నాటిరని శాసనము కలదు.

బెజవాడనుండి ముప్పదిమైళ్ల దూరమున నిప్పటి గుంటూరుమండలముననున్న పాడు

పడిన తొల్లింటి రాజధాని. (ఆంధ్ర దేశము చూడుఁడు). మరియు (వాసిరెడ్డి వెంకటాద్రి నాయుఁడు చూడుఁడు) వాసిరెడ్డి వెంకటాద్రి నాయుని పరిపాలనకాలమున నిటనొక బౌద్ధ స్థూపమునందు చలువ మార్బెలురాళ్లు మొదలగునవి దొరకిన దీయమరావతియె. క్రీ. వె. మొదటి శతాబ్దకాలమునాఁటి నాణెములు కొన్ని యిటదొరకుట నీస్థలము నాపూర్వకాలమున పట్టణమైయుండెనని తెలుచున్నది. పట్టణముండిన యానవాళ్లు గానవచ్చెడిని. నదీతీరమందు జైనదేవళముండినటులతోఁచెడిని. (అమరావతిస్థూపము చూడుఁడు.)

అమరావతి స్థూపము — ఇది గుంటూరు మండలమున సత్తెనపల్లి తాలూకాలో కృష్ణానది దక్షిణతీరమున మున్నేరు కృష్ణయందు సంగమించుతావున కెదురుగనున్న గ్రామము. పూర్వమిదియు, ఈప్రాంతముననే యున్న ధరణికోటయుం గలసి యొక పట్టణమై, గొప్ప వైభవముల ననుభవించినదిగ నుండెను. ఈప్రాంతమున గల విప్రవినోదులు తాము బ్రాహ్మణ, బౌద్ధ కలహములందు బ్రాహ్మణులకు సహాయపడితిమని గర్వముగ పల్కుచుందురు. అమరావతియందుఁ గల బౌద్ధస్థూపము దేశప్రసిద్ధము. దీనియందు బుద్ధభగవానుని ఎముకముక్క యొకటి యున్నదట. దీనిం జుట్టియున్న ప్రాకారములలో నొకటి నాగార్జునసిద్ధుఁడు కట్టించె నందురు. నాగార్జునునియాశ్రయ మీప్రాంతసీమయందే పల్నాడుతాలూకాలో నాగార్జునుని కొండయను పేరంబరగుచున్నది. దాని తొల్లింటిపేరు విజయపురియనియుండెననియు, అటనిక్ష్వాకువంశజులను నృపులు ఆప్రాంతసీమ నేలుచుండిరనియు, అచటకిం గతిపయదూరముననే, నాగార్జునసిద్ధుని యాశ్రమముండిన తావుగలదనియు, నచటివా రనుచున్నారు. అటఁ ద్రవ్వఁబడిన శాసనముల మేర కారాజుల పాలనకాలమున నది మహాసాంఘికవాదబౌద్ధమున కునికిపట్టుగ నుండవలెనని తెలుచున్నది. ఇటఁ బ్రథానస్థూపమున దొరకిన ఎముకముక్క బుద్ధభగవానునిదిగనెంచి బౌద్ధులు సారనాథమునందలి మూలగంధకుటీవిహారమునందుంచి పూజించుచున్నారు. ఇంక నమరావతీస్థూపము నశోకచక్రవర్తినాఁడే భగవానుని ఎముకముక్క నుంచి నిర్మించినదిగ పరిశీలకులనుచుందురుగాని, శాసననిదర్శనములు లేకున్నవి. స్థూపములందలి ప్రతిభాగమును దేనికో చిహ్నముగ నుండునట. దానిపైనుండు మూడు ఛత్రములు- దేవ, మానవ, నిర్వాణపదచిహ్నములట. అసలు స్థూపమే మేరువకు చిహ్నమట.

అమరావతియందమరేశ్వర శివక్షేత్రము కలదు. దీని కీప్రాంతవాసులు కడుంగడు భక్తితో వినతులొనర్చి పూజింతురు. దీని పూర్వోత్తరములు సరిగా తెలియవు. అమరులచే నర్చింపఁబడెననుట యొక నిజస్థితిగ గైకొనదగినదికాదు. కాని ఆంధ్రదేశమునందలి పంచారామ క్షేత్రములలో నొకటి యనెదరు. అమరావతి జీర్ణస్థితినందియుండ నీప్రాంతసీమలనేలిన (చింతపల్లి భూపతి) రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుఁడుగారిట నివాసమేర్పరుచుకొని బాగుచేయించి విశాలమగు బాటల నిర్మించి, వైశ్యులను రప్పించి యుద్ధరించెనని చెప్పంబడినది. ఆభూపతి కమ్మకులజులగు క్షత్రియులు. అమరేశ్వరునకు నైజాం ప్రభుత్వ



అమరావతి స్తూపము.

మువారినుండి ఏటేటముట్టునగదు మామూలు కలదు. ఇది చందూలాలు మంత్రినాఁడు కల్గెనట. మరియు నారాజ్యముననే కొన్ని యీనాంభూములు కలవట.

క్రీ. వె. ౧౧౮౨ నాఁటి యొకశాసనము నందు - శ్లో॥ అస్తిశ్రీ ధాన్యకటకం। పురం సురపురాత్పరమ్। యత్రామరేశ్వరశ్శంభు । రమరేశ్వరపూజితః॥ అనియుంట నీపేరులు రెండును ఆనాఁటికి పూర్వమే యుండుట తెలియనగుచున్నది. పిదప ధాన్యకటక మెట్లో ధరణికోటగ మారియుండనోపు. బహుశః పురమునందు అమరేశ్వర దేవ స్థానపరిసరవీధుల కమరావతియని పేరుండి తర్వాత యంతకును వ్యాపించెనేమో. పరిశీలననుండి కొందరీయమరావతీస్థూపము క్రీ. పూ. ౨౦౦ నాఁటిదని తలంచుటయుం గలదు. నాగార్జునుని సుహృల్లేఖయందు వివరింపఁబడిన దానపతి, ఆయన మిత్రుఁడగు శాతవాహనుఁడను నాంధ్రరాజు అనేక శాసనము లీస్థూపమున వేయించిన వశిష్ఠీపుత్ర శాతవాహనునకు పుత్రుండే నని పెక్కండ్ర యభిప్రాయము. అమరావతీ స్థూపనిర్మాణ మొకతరిఁగాక నాల్గు వేర్వేరు కాలములందు చేయించి పూర్తిగావించిరని తెలియుచున్నది.

అమర్చినదానిలో నత్తగారు (వేలు వెట్టినదంట — తాంజేసినట్లని భావము. ఆంధ్రలోకోక్తి.

మరుక కావ్యము — అలంకారశాస్త్రమున వివరింపఁబడిన మేరకుశృంగారనాయికానాయకుల లక్షణలక్ష్యములను చేష్టలరూపమున వర్ణనలంగల సంస్కృతకావ్యము. దీనిని అమరుకుఁడు రచించెనని కొందఱనెదరు. శంకరభగవత్పాదులు రచించిరని కొందఱనెదరు. దేనికిని సరియగు నిదర్శనములు కానరావు. అధిక మేమన నీయమరుకుఁడెవ్వరో తెలియదు. కాని కావ్యముప్రౌఢము; రసవంతము. క్రీ. వె. తొమ్మిదవ శతాబ్దమునాఁటివాఁడగు ఆనందవర్ధనాచార్యుఁడు తారచించిన ధ్వన్యాలోకమునందిందలి శ్లోకముల నుదాహరించుటంజేసి యంతకింకను పూర్వకాలమునం దుండినవాఁడని తేలుచున్నది. కాని ఆమహానుభావుఁడగు కవియెవ్వఁడో బయల్పడదు. అమరుకమున కర్జునదేవ, పెదకోమటి వేమభూపాలుఁడు, రుద్రమదేవుఁడు, శేషరామకృష్ణుఁడు, సూర్యదాసుఁడు మొదలగు వ్యాఖ్యాతలు సంస్కృత వ్యాఖ్యలు రచించిరి. అందు వేమభూపాలుఁడు కొండవీటిరాజ్యమును క్రీ. వె. ౧౪౦౦-౧౪౨౦ రాజ్యమేలినవాఁడు.

సీసపద్యములతో దీనినెవ్వరో తెనిగించిరట. మరియొక తిరువేంగళప్పకవి (తాళ్లపాటి వేంకటేశ్వరదీక్షిత పుత్రుఁడట) కూడ తెనిగించెనట. మంగిపూడి శ్రీరామచంద్రశాస్త్రి విరచితాంధ్రానువాదపద్యకావ్యము వేరొకటి కలదట.

అమరేశ్వరము — నర్మదానదీతీరమున ఓంకారమాంధాతక్షేత్రమున కెదురుగ నది కవ్వలిగట్టున (దక్షిణతీరమున) పర్వతముపైనున్న శివక్షేత్రము. స్కాందపురాణ రేవాఖండమునను, శివపురాణమున ప్రథమభాగపు ౩౫ అధ్యాయమునను దీని ప్రశంసకలదు. మరియు బృహత్ శివపురాణమున ద్వితీయ భాగపు ౩-౪ అధ్యాయముల నీశివక్షేత్రము వివరింపఁబడినది. ఇది తొల్లింటి అనూపలేక హైహయరాజ్యములో నుండినది. (అనూపదేశము చూడుఁడు, ఓంకార మాంధాతక్షేత్రము చూడుఁడు).

మలకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). అమలకులగోత్రము, ఏకార్షేయగోత్రము (౭౩)- దీనిని అగ్రమూలకుల, అఘ్యమూలకుల, అనియు నందురు. సంస్కృతగోత్రము, ఆచ్యాయనస, ఆచ్యాయనగణము, ఆశ్వలాయనర్షి, ఆపస్థంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ఆద్యప్రవరఖండ, సమానగోత్రము ఆశ్వలాయనస, నర్మదేశుఁడు దేవత, (భార్య) జంబ్వాంబ, మేరువు తపస్థానము, జాంబూసరస్సు తటాకము, జపము లక్ష, దీపములు ౬౦, క్షేత్రసంఖ్య ౭౦, ఏనుఁగు దానము, మేడిపండు వర్జనీయము.

అమ్మకమునందలి విధానము — విక్రయ వ్యాపారము చూడుఁడు.

అమ్మగారు గృహప్రవేశము, అయ్యగారు శ్మశానప్రవేశము — దుర దృష్టవంతురాలని భావము. ఆంధ్రలోకోక్తి.

అమ్మ తా పెట్టదు, అడుక్కుతిన నీయదు — అపకారమని భావము. ఆంధ్రలోకోక్తి.

"అమ్మదగ్గిర క్రిందపరున్నా అయ్య దగ్గిర నేలపరున్నా ఒక్కలాగే ఉన్నది" అన్నదట ఆంధ్రలోకో. నిష్ప్రయోజనమని భావము.

"అమ్మ పెట్టేవి నాలుగు అప్పుడే పెడితే చెయ్యలేకపోయినానా?" అన్నదట — ఆంధ్రలోకోక్తి.

అమ్మబోతే అడవి కొనబోతేకొరవి- దురదృష్టకాలమని భావము. ఆంధ్రలోకోక్తి.

అమ్మలాచార్యకవి — తండ్రి ఘటిత శత సుదర్శనాచార్యుఁడు. వైష్ణవుఁడు క్రీ. వె. ౧౭ వ శతాబ్దాంతముననో ౧౮ ప్రారంభముననో ఉండినవాఁడు. రచించినవి ౧. యతిరాజవిజయము (దీనినే వేదాంతవిలాసమందురట. రామానుజ దిగ్విజయకథనమట), ౨. వసంతతిలకభాణము, 3. చోలభాణము.

అమాంత చాంద్రమాన మాసము— మాసములు చూడుఁడు.

అమాల్బర్టు (Amalbert) — ట్యూటో నిక్కు పేరు. Wrok Bright అనియర్థము. పురుషనామము. (క్రైస్తవ నామములు చూడుఁడు.)

అమావాస్యాయన గోత్రము — కపి ఉపగణము చూడుఁడు.

అమావాస్య సోమవారవ్రతము — అమావాస్యదినమున సోమవారము సంభవించునేని యీ వ్రత మాచరింతురు. ఇది సూర్య గ్రహణతుల్య పవిత్ర వ్రత దినము.

అమితాభుఁడు (బుద్ధుఁడు) పంచ ధ్యానిబుద్ధులలో నాల్గవబుద్ధుఁడు. సుఖావతీ (పశ్చిమ) స్వర్గాధినాథుఁడనియు, శాంతముగ ధ్యానమొనర్చుననియునందురు. భద్రకల్పమనంబరగు వర్తమానకల్పమున కీతండధిదైవమట. (పద్మపాణి సృష్టిమొనర్చును). రక్తవర్ణుఁడు. మయూరద్వయలాంఛనుఁడు. జలములకు రక్తవర్ణములకు రసనేంద్రియములకు గారకుండై ధ్యానముద్రాంకితుఁడై చేతులం దొడలయందిడుకొనియుండు శాంతికరుఁడు.

అమితాయువు (బుద్ధుఁడు)— బౌద్ధమతపరిణామకర్త. దీర్ఘాయువు నొసంగుట కధిపతి. అమృతకుండికలాంఛనముగగల్గినవాఁడు. కిరీటధారి. త్రయోదశ భూషణాలంకృతుఁడు. అమూల్యాంబరధారి. ధ్యానముద్రాంకితుఁడు తొడలపై చేతులానుకొని యుండువాఁడు. టిబెట్టుదేశస్థులీతని నెక్కువగాఁ బూజింతురు.

అమిలాయన గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

అమీన్ (అభిమన్యుఖేరా) — కురుక్షేత్రము చూడుఁడు. అభిమన్యుఖేరాచూడుఁడు.

అమీరు — మహమ్మదీయ మతగ్రంథములందు ఆజ్ఞనిచ్చువాఁడని యర్థము చెప్పఁబడినది. ఇది సైన్యసంబంధముగాఁ దోఁచెడిని. ఇక్కాలమున నది బిరుదమైయున్నది. హైదరాబాదు రాజ్యమున నెక్కువగఁ బ్రచారము నందియున్నది. ఆఫ్ఘనుస్థాన ప్రభున కమీరని బిరుదముకలదు. ఇవి మహమ్మదీయ బిరుదములు. వారియందు పేరులుగగూడ వాడుట కలదు.

అమీబా — (Worm) ఇది సూక్ష్మజీవుల (Worms) నుండి సంభవించు నంటువ్యాధి. దీనిని నులిగడు పనియు, జిగటవిరేచనములనియు, రక్తవిరేచనములనియు, తెలుఁగు

నను, డీసెంట్రీ యని ఆంగ్లమునను అనుచుదురు. విరేచనములు చీముగాని, రక్తము కలిసిగాని అగుచుండును. లోన మలకోశమున ఒరసినట్లు కురుపుగ నగు నంగురు. గ్రుడ్ల వలన జనించు సూక్ష్మజీవి. దీనిగ్రుడ్లు విరేచనముతో బయటికి వెడలుచు జలసంపర్కదోషమున తిరుగ లోనికరుగుచుండు నంటు వ్యాధిగ నగుచుండు నని చెప్పంబడినది. (అంటువ్యాధులు, సూక్ష్మజీవులు చూడుడు). (రక్తగ్రహణి Dysentery చూడుడు).

అముస్టర్డమ్ కెనాల్ — నెదర్లాండ్సు దేశములోనిది. సముద్రపుటోడలు అముస్టర్డమ్ పురమునకుఁ బోవుటకుఁ ద్రవ్వంబడిన కాలువ. నార్తు సీ నుండి త్రవ్వంబడినది. పదునారున్నరమైళ్ల పొడవును, ఎనుబదిఎన్మిది అడుగుల వెడలుపును, ఇరువదిమూడడుగుల లోతును గలది. దీనిగుండా ఓడలు జూడర్జీ గుండాపోవు కష్ట మక్కరలేక తిన్నగా పోఁగలుగుచున్నవి.

అమృతమథనము — తొల్లి దేవాసురులేకమై సముద్రముంజిలికి మథించిరి. అందు హాలాహాలము, లక్ష్మి, చంద్రుఁడు, ఉచ్చైశ్శ్రవము, కౌస్తుభమణి, పారిజాతవృక్షము, కల్పవృక్షము, కామధేనువు, అమృతమును జనించెనట. పిదప కమండలహస్త వైద్యశాస్త్రవేత్తయగు ధన్వంతరి జన్మించెనట.

అమృతఫలము చెట్టు — జామిచెట్టు చూడుడు.

అమృతము — అమృతమన చావులేనిదియని యర్థము. దేవాసురులు తొల్లి సముద్రమును మథించ నం దమృతము పుట్టెనట. వైద్యశాస్త్రమున,ఆరోగ్యకరములగు వస్తువులని) అమృతములని వాడియున్నారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, ఫలరసములను పంచామృతములని వాడుచున్నారు.

అమృతసర్ స్వర్ణదేవాలయము — దీనికి హారిమందిర్ అనియు, దర్బారు సాహెబ్ అనియుఁ గూడ పేరులు కలవు. కొందరింకను సువర్ణదేవాలయమనియు, స్వర్ణదేవాలయమనియుంగూడ వాడుట కలదు. పాంచాలదేశమున లాహోరుపట్టణమునుండి ముప్పదిరెండుమైళ్లదూరమున రావి (తొల్లింటి రవి) నది, బీయాస్ (తొల్లింటి విపాశా) నదుల నడుమగా అమృతసర్ అనంబడు పురము కలదు. అది చాల ధనవంతమగు నగరమని ప్రతీతినందియున్నపురము. పురమునకు మధ్యభాగమున నమృతసరస్సను చెరువును, దాని మధ్యభాగమున నొకద్వీపమున సువర్ణ దేవాలయమగు హారిమందిరమును కలదు. ఇది సిక్కుమతస్థుల దేవస్థానము. కాన దీని చరిత్ర వివరించుటకుఁ బూర్వము సిక్కుమతముం గూర్చి ఇంచుక వివరించుట సమంజసము.

తొల్లింటి యాదికాలమున రావీనదీతీరమునందలి శాలాతురనగరమున నానక్ అను పుణ్యమూర్తి క్రీ. పె. ౧౪౬౯ వ సంవత్సరమున జనించెను. ఆ మహానీయుండు హారిభక్తుఁడై, అదివరకు దేశమునందు వ్యాపించియుండిన క్రీడాబ్రహ్మవాద సిద్ధాంత మతమునే హారిభక్తిగా జనులకు బోధించుచు, కొన్ని కట్టుబాట్ల నేర్పరిచి, మతమునకు గురుఁడనిపించుకొనియెను. ఆనానకుదేశికుఁడు ఇప్పుడు స్వర్ణ దేవాలయముండిన తావున నొక చిన్న యింటియందు వసించువాఁడట. ఆయన కెక్కువమంది శిష్యులుండిరట.

షడ్గుణైశ్వర్యములను స్వాధీనమందుంచుకొనిన వాఁడనియు, పరిపూర్ణ యాత్రార్థియనియు, గగనసంచారియనియు పేరందినవాఁడు. ఆ జగద్దేశికుఁడు మనస్సునందుకోరిన సర్వమును తనకడకు రా నొనర్పఁగ జేసినవాఁడనియు, జగమునకుఁ దెల్విఁగల్గింపఁ బుట్టిన కారణ జన్ముఁడనియుఁ జెప్పఁబడినది. ఈ గురుస్వామి యవసానదశయందు తన గురుపీఠమును తన కుమారున కీయక శిష్యులలో నగ్రగణ్యుఁడని పేరందిన లహానున కొసంగి, యాతని కంగద గురుండని పేరిడి, శిష్యులం గాచుచుండుమని యాజ్ఞనొసంగెను. రానురాను ఆ గురు పీఠమునకు అకాల్తఖ్తు అనియు, ఆ మతస్థుల కకాలీమతస్థులని పేరయ్యెను. నేఁటికినీ యీపే రీమతస్థులకు సర్వసామాన్యముగ వర్తించుచున్నను, దేవాలయార్చకులను అకాలీలు అని వాడుచున్నారు.

అంగదగురునకుం బిదప అమరదాసుఁడను మహాత్ముఁడు గురుపీఠ మధిష్ఠించెను. ఆతనికిఁబిదప ఆతనిసుతుండగు రామదాసు నాల్గవ గురుఁడయ్యెను. ఆమహానీయుఁడే క్రీ. వె. ౧౫౭౧ సంవత్సరమున తనయింటి ప్రదేశము నొకద్వీపమువలె వదలివైచి చుట్టును అమృతసరస్సు అనంబడు పవిత్ర సరోవరముం ద్రవ్వించెను. నేఁటికిని దేవాలయమునకుం దూర్పున నొకస్నానముల రేవు బహుపవిత్రవంతమైనది కలదు. రామదాసు గురుం డాదిగ తర్వాతి జగద్దేశికులందరూ స్నానము లొనర్చుచుండిరట. నేఁటికిని వేలకొలదిజనులం దనుదినము జలకములాడుచుందురు. రామదాసుగురుఁడే స్వర్ణదేవాలయ నిర్మాణమునకు సంకల్ప మొనర్చినవాఁడట. తనశిష్యుల నాయమృతసరస్సు చుట్టు పట్టణము నిర్మింప బురికొల్పుచుండెనట. ఆతనికిఁ బిదప అర్జునగురుండు పీఠమధిష్ఠించి తండ్రి సంకల్పించిన దేవాలయ నిర్మాణాదులగు పనులం బరిపూర్తినొందించెను. అమృతసర్ పట్టణము మహానగరమై చేతిపనులకును వర్తకమునకునూ పేరంది వన్నెగాంచెను. ఈ మతస్థు లంద రాతనికి శిష్యులగుట నీ మతమున గురుశిష్యధర్మము ప్రధానమగుటయు శిక్కు లనిపేరందిరి. మరియు నీయర్జునదేశికుండే నిజమతరక్షణకు యుద్ధతంత్రము దోబ్ధించినవాడు. పూర్వగురువుల యాజ్ఞలం గూర్చియు, కొన్ని తానందుజేర్చియు నొక గ్రంథముగ రచించినవాఁడు. ఆకాలమునసె నిర్మింపబడి గురువులనివాసమైయుండిన భవన మటనె కలదు. అది అకాలభంగ్ అని నేఁటికి పిలువఁ బడుచున్నది.

అర్జునగురునకుంబిదప హర్గోవింద గురుఁడును, ఆతనికిఁబిదప హరిరాయి గురుడును, పిమ్మట హర్కిషనుడు, నాతనికిఁబిదప తేగ్బహదూర్ గురుఁడును అకాల్తఖ్తు నధిష్టించిన దేశికులు. వీరియభివృద్ధింజూచి యోర్వని యౌరంగజేబు చక్రవర్తితో సంభవించిన సంగరమున తేగ్బహదూరు గురుడు నిజమతరక్షణకై పోరుచు మడసి శ్రీహరిపథముం జేరెనట. పిదప తెగ్బహదూరు సుతుండగు గోవిందసింగు గురుపీఠ మధిష్ఠించి తొమ్మిదవ దేశికుం డాయెను. ఈ మహాప్రతాపసంపన్నుని కాలమున వీరికి ముసల్మానులతో గొప్పయుద్ధము నడచెను. అకాలీ సైన్యముల నన్నిటి నొకచోజేర్చి పంద్రెండుభాగములుగ నొనర్చి ౧. బంగీమిసల్, ౨. రామగడ్ మిసల్, 3. ధనియామిసల్, ౪. నకియామిసల్, ౫. అలువాలామిసల్, ౬. ధలియాలామిసల్

౭. నిశాన్వాలామిసల్, ౮. పైజల్పురియా మిసల్, ౯. ఖోరాసింధియామిసల్, ౧౦. షాహిల్మరినిహాంగ్మిసల్, ౧౧. ఫల్కియామరి ఫేకియామిసల్, ౧౨. సుకర్చకియామిసల్ అని పన్నెండు భాగములు చేయఁబడియెనట. వీరు వైశాఖ పౌర్ణమికి, ఆశ్వీయుజ బహుళ అమావాశ్యలకు అమృతసర్‌నందు కూడుచు జరుపవలసిన విధివిధానముల నేర్పర్చుకొను చుండువారట. అట్లు అప్రమత్తులై ముసల్మానులతో సంగర మొనర్చుచున్నను, వీరికిం గడగండ్లు తప్ప వయ్యెను. ఇక్కాలమున చరత్సింగను శూరుఁడు వీరికి సైన్యాధిపతి యని చెప్పఁబడినది. ఈ సైన్యములు ముసల్మాను సైన్యముల నెదుర్కొనుచుండెనట.

అహమ్మదుషాదురాణి యను ముసల్మాను సైన్యాధిపతి యొకతరి, అమృతసర్ దేవాలయముందోచుకుని, దానినిభగ్నపర్చి, సరస్సుం గప్పించివైచి యందు గోహత్య లొనరించెననియు, అందుల కకాలీశూరులు రోషావేశపరులై ఘోరసంగరమొనర్చి వారిం దును మాడి దరిమివైచి తిరుగ దేవాలయముం గట్టించి, చెరువుంద్రవ్వించి, బాగుచేసి యిప్పటి స్థితికిం దెచ్చిరనియు, నానాటికది బంగారు రేకులమయమై ప్రస్తుతపుస్థితిని విరాజిల్లుచున్నదనియు చెప్పుదురు. పిదప రణజిత్ సింగను ప్రభువుక్రింద వీరు స్వతంత్రులై ఖాల్సా (విముక్తులు) యని పిలువఁబడుచున్నారు. ఇంక నొక్క సంగతితో దేవాలయమునకుం జేరుదము. దేవాలయ మహాద్వారమునకుం గుడిప్రక్కను స్వర్ణ ఖచితములగు ధ్వజములు రెండు కలవు. అందొకటి రామదాసుగురు పవిత్రనామము ధరించియున్నది. రెండవధ్వజముపై "వహావ్వా గురూజీకి ఫత్తే" అను యక్షరములు చెక ధ్వజములు స్వర్ణ మయములు; బహుపురాతనములు. యుద్ధకాలములందు సైన్యాగ్రమునం దుంచుచు జాగరూకతతో కాపాడుకొనుచుండువారట. "వహావ్వా గురూజీకి ఫత్తే" యన, 'భళీ దేశికేంద్రునకు జయము' అని యర్థము. సిక్కులందు 'వహావ్వా గురూజీకిఫత్తే' యను యరపు నేటికిని రణధ్వనియైయున్నది.

గోవిందుసింగు గురునకుం బిదప నాయన యొక గురువును నియమింపక, మతగ్రంథమే తనకుం బిదప గురుస్థానమున నుండగలదనియు, అట్లే నడచుకొనుఁడనియు శిష్యులకాజ్ఞనిచ్చి శ్రీహరిపదముం జేరెను. నాఁడాదిగ శిక్కులందుగురువులు లేరు. మతగ్రంథమును (గ్రంథ సాహెబ్) హర్మందిర మగు స్వర్ణదేవాలయమునందిడి, దానిని దర్బార్ సాహెబ్ అని పిలచెదరు. దానినే గురునిగ నెంచెదరు; పూజించెదరు. స్వర్ణ దేవాలయమున గొప్పగొప్ప సంగీతపాఠకులు నియమింపఁబడియున్నారు. తాళ, మృదంగ యుక్తముగ నీగ్రంథసాహెబును అకాలతఖ్తు కడ నిత్యము పాడుచుండు పాట కడుశ్రావ్యముగ నుండెడిని.

అమృత సరస్సునకు నాల్గువైపులను చక్కని బాటలును, వాటినంటి యవ్వల గొప్పగొప్ప ప్రాసాదములు నిర్మింపఁబడినవి. సరస్సులోనికిం దిగుటకు తెల్లని మార్బెల్ రాతి పలకలతో నిర్మింపఁబడిన సోపానపంక్తులు కలవు. సౌధములు సుందరవంతములు, వైభవోపేతములుగఁ దోచును. వానిపైకెక్కి క్రిందికిం జూచిన నీటదేలుచున్న బంగారు కలశమో యనున ట్లీస్వర్ణదేవాల

యము గప్పబడెను. దక్షిణ తీరమునుండి దేవాలయములోనికేగుటకు వంతెన కట్టఁబడి చంద్ర త శిలాఫలకములచే సర్వత్రా కప్పఁబడి నేత్రానందకరమై గప్పబడెను. బయట వంతెనపైకిగల **మార్గ**మున ఒక మహాద్వారము నిర్మింపఁబడి విభ్రమముం గొల్పుచుండును. వంతెన కిరుప్రక్కలను బంగారు రేకులు మలామాచేసిన దీపస్తంభములు, కడురమ్యముగ నమర్పఁబడియుండెడిని. రాత్రులందు దీపములు, క్రిందిజలములలో ప్రతిఫలించుచుండ దేదీప్యమానమగు దీపకాంతులు స్వర్ణచ్ఛాయలపైఁబడి మెరయుతరి నుదయ సాయంకాలములందు సూర్యునికాంతులు స్వర్ణకాంతులం గలిసికొని యన్యోన్యతేజంబులచే పైకిగల్గించు మహాతేజమునుగాంచిన నిది పవిత్రస్వర్గమో యనిపింపకపోదు. దేవాలయమహాద్వారము చాలాపెద్దది; గంభీరమైన పనితనముకలది. వంతెనపొడవు నూటయేబది యడుగులుండును.

దేవాలయము వెలుపలను, లోపలను ఒకేవిధముగ బంగారు రేకులచే గప్పఁబడియుంట సువర్ణమయమై కాన్పించును. ఆవైభవము చూచితీరవలయుఁగాని వ్రాయనలవికాదు. అచటి యైశ్వర్యవైభవములు గాంచిన నిది కుబేరనగరమో యనిపించును. కొందరి కిది స్వర్గపురియేమో ననిపించుటకుం గారణములు లేకపోలేదు. దేవాలయము రెండంతస్తులం గల్గియున్నది. మధ్యభాగము కప్పఁబడకయుంటంజేసి క్రిందియంతస్తున గల దర్బారుసాహేబునందు గ్రంథసాహేబునకు నడచుపూజలు, గానసంకీర్తనలు, పైయంతస్తునుండి క్రిందికిఁ జూడనగును. క్రింది యంతస్తునందే శ్రీమంటపమను వేదికయందు గ్రంథములను జరీవస్త్రములతోఁజుట్టి సువర్ణమయమగు నొక ఎతగు పీఠముపైఁబెట్టి పూజింతురు. దానిపై యాచ్ఛాదన చాల విలువగలది. దానినుండి చుట్టును రత్నఖచితమైన కుచ్చులును, ఆణిముత్తెముల కుచ్చులును వ్రేలాడుచుండును. ఇదియే ప్రధానస్థానమగు దర్బారుసాహేబు. ఇందీ పీఠమున శ్రీమంటపముపైనుంచి పూజించునదియే గ్రంథసాహేబు.

చూడవచ్చినవారి నీయకాలీలు చాల గౌరవమొనర్చి యాదరించి యన్నిటిం జూపుదురు. ఇచట పుష్పములర్పించుటయే పూజ. ఆపుష్పములనే ప్రసాదముగ నిత్తురు. ఈ మతధర్మములు, కట్టుబాట్లంగూర్చి (క్రీడా బ్రహ్మవాదసిద్ధాంతము చూడుఁడు). శిక్కులకందరికి సింగను బిరుదము పేరుకడ నుండితీరవలయును. వీరందరు క్షత్రియతుల్యులేగాని జాతిభేదము పాటింపరు. ఇతరులను వీరి మతమునందు జేర్చుకొని వీరి దీక్షనిచ్చుట కలదు. విగ్రహారాధన వీరియందు లేదు. శిఖ, గడ్డము, పాగ, కృపాణధారణము వీరియందు ముఖ్యము. స్వమతసంరక్షణ కొనర్చిన సంగరమును, కోల్పోయిన ద్రవ్యమును పరమేశ్వరుఁడగు హారికి సమర్పితములగును. అది ధర్మసంగ్రహము. పరమేశ్వరున కనేక నామములు కలవు. అందు హారి యనఁబడునది కడుపవిత్రమగునది. గోవిందుఁడు మొదలగు మరికొన్ని నామములు పవిత్రవంతములే. ఐనను హారియను నామము ఎక్కువమైనది, లోకసంబంధమైనది యని చెప్పఁబడినది.

అమెరికా — తొలుత నమెరికాఖండమును గనిపెట్టినవాని పేరు 'అమెరిగో వెస్పూచీ.'

ఈతఁడు Naval Astronomer గ నుం డెను. ఫ్లా రెన్సు కాపురస్థుఁడు. తాను కనుంగొనినచరిత్ర నాతఁడువ్రాసెను. అది జర్మను దేశమున జర్మనుభాషయందు సుప్రసిద్ధ గ్రంథమై వ్యాపకమునందియున్నది. అతనినుండి అమెరికాయని పేరుకల్గెనని చెప్పఁబడినది. ఉత్తరఅమెరికా, మధ్యఅమెరికా, దక్షిణ అమెరికాలుకలసి అమెరికాయనంబడుచున్నది. పశ్చిమ గోళార్ధమునందు భూభాగమున కమెరికా యనుట వాడుక నందియున్నది. ఈ మూటియొక్క ఉత్తరదక్షిణముల కొలత ఇంచుమించు పదివేల మైళ్లనియుఁ దలంపఁబడుచున్నది.

అమెరికా ఖండము — అమెరికా మూఁడు ఖండములు కలసినయొకపేరు. ఉత్తర అమెరికా ఒక ఖండముగను, మధ్య అమెరికా ఒక ఖండముగను, దక్షిణ అమెరికా ఒక ఖండముగను భూగోళశాస్త్రజ్ఞులచే నెన్నఁబడినది. (అమెరికా చూడుఁడు). ఉత్తర అమెరికాయందు వెండి, బంగారు లేగాక రాగి, ఇనుము, సీసము, రాక్షసబొగ్గుల గనులు కలవు. బంగాళాదుంప, పొగాకు, అనాస, పనసపండ్లు, చింకోనా తోటలు విస్తారముగ నుండుటయేగాక వీటి నన్యదేశముల కందజేసి విత్తనమిచ్చిన దీయమెరికాదేశమేనని చెప్పఁబడినది. ఉత్తర అమెరికాఖండమున బ్రిటిషు అమెరికాయనియు, అమెరికాసంయుక్తరాష్ట్ర దేశమనియు, దక్షిణభాగమున మెక్సికో, గువాతేమాలా, సాల్వెడోర్, హొండూరాస్, నికారాగువా, కోస్టారికా, వెస్టిండియా ద్వీపములు చేరియున్నవి. బ్రిటిషు అమెరికా యందు న్యూఫౌండ్లాండు, కెనడాదేశమును గలవు. ఉత్తర అమెరికా కీశాన్యదిశగా గ్రీన్లాండు అని పేరుగల గొప్ప ద్వీపమును గలదు. ఇదిగాక ఉత్తరదిశగా సౌతాంప్టన్, కాక్బరన్, మెల్విలి ద్వీపములును, సెంటు లారెన్సు, సంయుక్తాగ్రగుడమున కేప్ బ్రిటన్, ప్రిన్సు ఎడ్వర్డు ద్వీపములు, ఉత్తర దక్షిణ ... దీవులు, బ్రిటిషు అమెరికాకుఁ బశ్చిమమున వెనోకౌర్ ద్వీపము, క్వీన్ ఛార్లొట్టీదీవులు సిర్కాకుఁ దగిన ద్వీపములై యున్నవి.

ఉత్తరదిశను ఆర్కిటిక్కు మహాసముద్రమున ప్రిన్సాఫ్ వేల్సు ద్వీపము, ప్రిన్సుఆల్బర్టు లాండు అనుపేరుగల ద్వీపము, బాంక్సు లాండు ద్వీపమును కలవని చెప్పఁబడినది గాని వాటింగూర్చి ఏమియుం దెలియదు. వాటియందు మనుష్యులుండరనియు, ఉండినను ఎస్కిమోజాతివారే యుండియుందురనియుఁ దలంపబడుచున్నది. సెంటులారెన్సు సంయుక్తాగ్రగుడమునందు ఏంటికోస్టి ద్వీపమును, న్యూయార్కు నగరముకడ లాంగు ఐలండు ద్వీపమును, యునైటెడ్ స్టేట్సునకుఁ దూర్పుగా బ్రిటిషువారివగు బెర్మూడా ద్వీపములును వచింపఁదగిన ద్వీపములై యున్నవి.

అమెరికా గొప్పజలమార్గము (సెంటు లారెన్సునది) — ఇది ఓడలు సముద్రమున నడచు, స్వతస్సిద్ధజలమార్గముంబోలి కొన్ని సరస్సులు, కొన్ని నదులు, కొన్ని కాలువలఁ గూర్చి ఒకటికొకటింజేర్చి ఒకకడనుండి సముద్రములోనికిగుండా నిర్బాధకరముగ నుండునటుల ౨౦౦౦ మైళ్లదనుక చక్కఁజేయఁబడిన మార్గము. ప్రపంచమందిటి కృతకజలమార్గములలో నిదియె గొప్పదనుచున్నారు. తొలుత నిపిగాన్ సరస్సునుండి ఈమార్గ మారంభమగును. అది లోతు గలదియెగాని

ఒకపాటి చిన్న సరస్సు. ఈనిపిగాన్సరస్సునుండి ప్రారంభమైన జలమార్గముకడకు సెంటు లారెన్సునదిగుండాGulf of St.Laurance ఎశ్చ్యుఅరీలోనికిం జేరి మాంట్రీల్ క్వీబెక్కు నగరముల రేవులకుం జేర్చుంగాన దీనికి సెంటు లారెన్సు జలమార్గమని పేరిడియున్నారు. ఓడలు తిన్నగా నిపిగాన్ సరస్సునుండి యటకుం జేర్చును. నిపిగాన్ సరస్సునుండి లేక్ సుపీరియరునదనుక నుండిన వెడలుపులేని ఒక తంపరం ద్రవ్వి లోతుచేసి, ఓడలు నడచునట్లు కుదిర్చిరి. దీనిగుండా ఓడలు సుపీరియరు సరస్సు లోని కరుగును.ఇది చాలాగొప్పది యగు తీయనీటిసరస్సు; ౩౯౦ మైళ్లు పొడవును ఎక్కువ వెడలుపగుతావున ౧౬౦ అడుగుల వెడలుపుండును. సర్వేసర్వత్రా ఇంచుమించు ౯౦౦ అడుగుల లోతుంగల్గి శీతాకాలమం దప్పటప్పట కొన్ని తావులు తీరములందు ఘనీభవించుట, ఓడలకుం గష్టముం గల్గించుచుండునట. దీనియొక్క ఆగ్నేయ దిశనుండి వెడలుచుండు జలప్రవాహమునకు ఆదినే సెంటుమేరీనదియని పేరిడియుండి దానినిత్రవ్వి లోతుగజేసి యోడలను నడపుదురు. ఈనదియంతయు ౫౫ మైళ్ళు పొడవుగలది. ఇందు నడుమను అరమైలుకు కొంచెముపైగా నది పల్లములోనికింబడు మార్గము (Rapids) కలదుగాన ఆతావున కిరు పార్శ్వములందు రెండు కాల్వలంద్రవ్వి రాక కొకటియు, పోక కొకటియు నేర్పర్చి ఓడలను వానిగుండా నడపి, తిరుగ నదికింజేర్చి ప్రయాణముసాగించి హురాన్ సరస్సుకుంజేర్చుదురు.

హురాన్ సరస్సు ౨౭౦ మైళ్లపొడవును, వెడలుపగు తావున ౧౦౫ మైళ్లు వెడల్పును, ఇంచుమించు వెయ్యి అడుగుల లోతుంగల్గియుండును. కాని దీనియం దోడలట్టికాలము నడువక, దీనికొన కంటియున్న మిచిగాన్ సరస్సునం జేరును. ఇది ౩౪౫ మైళ్లు పొడవును, ఎనుబదినాల్గు మైళ్లు వెడల్పును, సగటున వేయిఅడుగుల లోతును గల సరస్సు. దీనితీరముననే నైరుతిదిశను చికాగో నగరమున్నది. మరియు మిచిగాన్ సరస్సు నుండి మిసిసిప్పీ నది కొక ఓడలకాలువయుం గూడ కలదు. మిచిగాన్ సరస్సునుండి బయలుదేరిన ఓడలు సెంటుక్లేయరునది (ఇందుత్పన్నమై లోతుచేయంబడిన నది) గుండా సెంటుక్లేయరు సరస్సున కరగెడిని. దూరము ముప్పదిమూడు మైళ్లుండును. సెంటుక్లేయరు సరస్సు ఇరువదియైదుమైళ్లు పొడవుగల చిన్న సరస్సు. దీని యవ్వలికొననుండి మొదలిడి పదునెన్మిదిమైళ్ల దూరమునకు త్రవ్వి లోతు చేయఁబడిన డిట్రాయిట్నదీప్రవాహము గుండా నడచి ఎర్రిసరస్సునకుం జేరనగును. ఇది ౨౫౦ మైళ్ల పొడవును, ౬౦ మైళ్ల వెడలుపుం గల్గియున్నది గాని లోతుచాలని మెరకసరస్సుగాన, దీనిగుండా ఎర్రికాలువను లోతుగనుంచి ఓడలనడపుచుందురు. మరియు నీలోతులేని సరస్సునకు శీతకాలమున ఘనీభవించు దుర్దశకూడ కల్గుచుండునట.

ఎర్రిసరస్సునుండి ఓడలు నయగారానదిం జేరును. దీనిపొడవు ౨౭ మైళ్లు. ఈనడుమనే జగత్ప్రసిద్ధమగు నయగారా జలపాతమున్నది. (నయగారా జలపాతము చూడుఁడు). జలపాతమును దానికిం బూర్వపు రేపిడ్సును తప్పించుకొనుటకు ఓడలకాలువ యొకటి ప్రక్కగ త్రవ్వఁబడి, దానిగుండా ఓడలు నడచి, నయగారానొర్జింగడచి, శాంతమైన

తావున తిరుగ నది లోనికిం జేరుకొనును. నయగారాగోర్జి ఏడుమైళ్ళ పొడవును, నడుమ నొక సుడిగుండముగల్గి అపాయకరముగ నుండును., పిదప మరి యేడుమైళ్ళలో నయగారానది అంటారియా సరస్సునకుం జేర్చును. ఎర్రి సరస్సునందే బఫెలోపురము కలదు.

అంటారియోసరస్సు ౧౯౨ మైళ్ళపొడవు, ౫౨ మైళ్ళ వెడలుపుంగల్గి, ౪౦౦ అడుగుల లోతుగనుండును. దీనింగడచుటతో సెంటు లారెన్సునది యనంబడు ప్రవాహముగుండా గమనము మొదలిడినను అది (Rapids) దొరలుట విస్తారముగాన ప్రక్కం ద్రవ్వంబడిన కాల్వలగుండా నడువవలసి యుండును. మార్గమున సెంటు లూయీసరస్సు కలదు. అందు ఒటావానది సంగమించును. అచటికిం గతిపయదూరముననే మాంట్రీలు నగరపు రేవుస్థలము కలదు. నది లోతుచేయంబడి ఓడలు సౌఖ్యగమనమున క్వ్యాబిక్కు రేవు గడచి, విశ్చలరీగా నగుచున్న నది సెంటు లారెన్సు సంయుక్తాగ్రగుడ సముద్రముం జేరుకొనును. దీనిని స్వదేశస్థులు ఉత్సాహపూరితులై St. Laurance River అనెదరు.

అమెరికన్ ఇండియనులు — తొల్లింటి యమెరికాదేశవాసులు. క్రిష్టఫర్కొలంబసను నాతండు ఇండియానుగూర్చి వెదకుచు, అమెరికాకువచ్చి అదే ఇండియాయనుకొని అచటి ప్రజలను ఇండియనులని వాడందొడంగెనట. ఇది క్రీ. వె. ౧౪౯౩. ఉత్తర అమెరికా వారిని రెడ్డిండియన్సు అనెదరు. క్రీ. వె. ౧౯౩౦ నాటి లెక్కప్రకారము అమెరికా సంయుక్త రాష్ట్రములందు ౩౫౫౫౦౦౦, కనడాదేశమున ౧౧౦౦౦౦ ఇండియనులు కలరని తెలియుచున్నది. వీరందరు అమెరికా యాదిమ నివాసులే.

అమెరికా సంయుక్త రాష్ట్రములు (United States of America) — ఉత్తర అమెరికాయంద దేశమునకు దక్షిణముగా నున్నది. తూర్పున అట్లాంటిక్కు మహాసముద్రము, పశ్చిమమున పసిఫిక్కు మహాసముద్రము, దక్షిణమున మెక్సికో దేశము, మెక్సికో సంయుక్తాగ్రగుడమును, ఎల్లలు. ఐరోపాఖండమంతటితోనించుమించుగ పరిమాణమున తులదూగు నీదేశమును ఒక ఖండముగ నెన్నందగును. ఇదిగాక ఇంకను అలాస్కాయును, పెక్కు ద్వీపములును, చేరియున్నవి. ప్రజాపరిపాలనదేశము. అనేక సీమ లిందు సంయుక్తమైయుంట సంయుక్త రాష్ట్రములని పేరయ్యెను.

అలాస్కా ౫౩౦౦౦౦ చతురపుమైళ్ళ వైశాల్యముకలది. తొల్లింట దీనికి రష్యన్ అమెరికా యని పేరు వాడంబడుచుండెను. దానిని సంయుక్తరాష్ట్రముల ప్రభుత్వము మూల్యమిచ్చి కొని కలుపుకొనెనని చెప్పంబడినది. ఉత్తరభాగములు శీతలముగను, దక్షిణ భాగములు సమశీతోష్ణముగను ఉండును. ఉత్తరసీమలందు శీతకాలమున ఘనీభవించు మంచునెత్తి నిల్వయుంచుకొని యుపయోగించుకొనియెదరు.

సంయుక్త రాష్ట్రములందు గొప్ప పర్వత పఙ్క్తులు కలవు. వాటినడుమనుండు ఎత్తైన పీఠభూములకు Parks అనిపేరు. అట్టివాటి యందు Yellow Stone NationalPark చాల గొప్పది. పర్వతములందు ఎన్నందగిన శిఖరములు:- లాంగ్సు శిఖరము ౧౪౨౭౧ అడుగులును, పైక్సు శిఖరము ౧౪౧౩౪ అడుగులును, హార్వార్డు శిఖరము ౧౪౩౭౫ అడుగులును, బ్లాంకా శిఖరము ౧౪౪౬౩

అడుగులును, పైకోమా శిఖరము ౧౪౪౪౪ అడుగులును, విట్నీ శిఖరము ౧౪౮౯౮ అడుగులును సముద్రపు నీటిమట్టముపై ఎత్తుగలవి కలవు. ఇవన్నియు మంచుతో దట్టముగ గప్పఁబడియుంటయేగాక ప్రక్కలందు దట్టమైన అరణ్యములు కలవు.

అమెరికా సంయుక్తరాష్ట్ర దేశమువలె ప్రపంచమందలి మరియేయింత పరిమాణ వైశాల్యములుగలదేశమును ఇంతజలసమృద్ధిం గల్గియుండలేదని గొప్ప భూగోళశాస్త్రజ్ఞులు వచించియున్నారు. మంచినీటిసరస్సులేగాక నదులును ఈదేశమున విస్తారముగాగలవు. దేశము కడువిశాలవంతమగుట నైసర్గికముగ నదులు చాలాపొడవుగల్గినవి కలవు అవి చాలాదూరముదనుక విస్తారము లోతుగలవిగను, ఈ భూమియందు లెక్కకుమీరియున్న సరస్సులగుండా ప్రవహించుచుంటయు, పొగయోడలు నడచునవియై రాకపోకలకు, వర్తక వ్యాపారముల కనుకూలించునవిగ నున్నవి. మిసిసిపీ నదిలో మిస్సోరీనది కలియుట కొంత వరకు వింతయనిపించకపోదు. స్వచ్ఛమైన నిర్మలోదక ప్రవాహముగల మిసిసిపీయందు బురదనీరుగల మిస్సోరీ కలిసినపిదప చాలా దూరము రెండుజలములు కలియక ప్రవాహము సంయుక్తమయ్యు, రెంటిజలములు వేర్వేరై తెలియునటుల నడుచుచుండును. ఇది ౪౩౦౦ మైళ్ళ పొడవుగలది. ఇందు ఓహియోనది, ప్లాటీనది, అర్కాన్సాస్‌నది, రెడ్ రివర్ అను నది దీనికుపనదులై దీనియందు జేరుకొనును. ఇవి వరుసగ ౧౦౦౦, ౪౦౦, ౨౦౦౦, ౧౫౦౦ మైళ్ళ పొడవుగలవి. మిసిసిపీయన మహానదియనియు, మిస్సోరీయన పంకజలమనియు అర్థములట. మిస్సోరీనదియె ౩౦౪౭ మైళ్ళ పొడవుకలది. ఇందు ౨౫౭౨ మైళ్ల దూరము పొగయోడలు నడుచునని చెప్పఁబడినది.

కన్నెట్టికట్టనది, హడ్సన్‌నది, డెలవారీనది, సస్క్వెహాన్నానది, పోటోమేక్‌నది, సాక్రమెంటోనది, కొలంబియానది, కొలోరెడో నది (దీనింగూడ రెడ్‌రివర్ అనెదరు) యను నవి గొప్ప నదులుగ జెప్పఁబడదగినవి. ఇంక చిన్నచిన్న నదులు పెక్కులు గలవు. (నయగారానదిం గూర్చి నయగారా జలపాతము చూడుఁడు). సెంటులారెన్సునది అంటారియో సరస్సునందు పుట్టి, మూడు లేక నాల్గు సరస్సులగుండా నడచి, అట్లాంటిక్కు మహాసముద్రమునఁ గలియును. ఈ నది విచిత్రములలో నొకటిగ నున్నది. జన్మించిన తోడనే కనడాదేశముతోగల హద్దున నడచి, వేయిద్వీపముల సరస్సుంజొచ్చును. ఇందలి ద్వీపములు వేయి అనిపేరేగాని చిన్నాపెద్దా ౧౬౭౨ కలవని లెక్కింపఁబడినవి. పిదప నీరొడుపుడుకుగ నించుక పల్లమునకుందిగుచు తొమ్మిదిమైళ్లు నడచి, సెంటుఫ్రాన్సిస్‌సరస్సుం జొచ్చును. ఇది ౨౫ మైళ్లు పొడవు, ౫ మైళ్లు వెడల్పు యుండును. ఇందు ద్వీపములును కలవు. పిదప సెంటులూయీస్ సరస్సుం జొచ్చును. ఇది ౧౨ మైళ్లు పొడవు, ౫ మైళ్లు వెడల్పుగలది. పిదప తిరుగ నొడుదుడుకై Lachine Rapids అనంబరగి, తదుపరి నదిరూపమునను, తర్వాత నదీముఖ ద్వారమువలెను, పిదప సంయుక్తాగ్రగుడాకారమునఁ దనరి సముద్రమునం జేరుకొనును.

ఈ దేశమునఁగల సరస్సులకు మితిలేదు. (కెనడాదేశమునకు, దీనికి నడుమనుండు లేకు సుపీరియర్ చూడుఁడు). మిచిగాన్‌సరస్సు

(౨౨౪౦౦ చతురపుమైళ్లు), హ్యూరోన్సరస్సు (౨౩౦౦౦ చ. మైళ్లు), ఎరీసరస్సు (మిచిగాన్‌తో సగము), అంటారియోసరస్సు ముఖ్యములు. ఇవి యన్నియు నొకటితో నొకటి సంబంధము కలవియై పొగయోడలు నడువ నగినవిగ నున్నవి. నదులయందింకను కొన్ని గొప్పగనో ప్రాముఖ్యతనందినవిగఁ జెప్పఁదగిన నదులు Wiscon Sin నది, ఇల్లినోయిస్ నది, సాక్రమెంటో నది యని చెప్పవలయును.

ఈ పెద్దదేశమున నుత్తరభాగములు శీతలముగను, మధ్యభాగములు సమశీతోష్ణములుగను, దక్షిణభాగము లుష్ణప్రదేశములుగ నుండుననియు; మెక్సికో సంయుక్తాగ్రగుడతీరమున పల్లపుఁ బ్రదేశములనారోగ్యములుగను, జ్వరములం గల్గించునవిగ నుండుననియు; ఆకాశము సర్వసాధారణముగ మేఘములు లేక స్వచ్ఛమై యుండుననియుఁ జెప్పఁబడినది. ఇనుము, సీసము, రాక్షసబొగ్గు, విస్తారము దొరకుచున్నవి. బంగారు, వెండి, కొలఁదిగ రాగి గను లచ్చటచ్చటఁ గలవు. పెట్రోలియమ్ విస్తారముగ భూమినుండి తీయఁబడుచున్నది. కొన్ని Mineral Gases భూమినుండి లభించును.

అలాస్కా మొదలగు కొన్ని సీమలు వ్యవసాయమున కనర్హములైనను, సగటున సంయుక్తరాష్ట్రముల భూమి మంచి దనియే చెప్పవచ్చును. నీటియిబ్బంది లేకుండ సస్యసమృద్ధిగ నున్న దేశ మని చెప్పఁబడినది. గోధుమలు, జొన్నలు, మొక్కజొన్న పొత్తులు, ప్రత్తి, పొగాకు, చెరకు, ధాన్యములు, ఉన్ని, నారలు, వేత్త్వేరుజాతుల కఱ్ఱలు, విస్తారము పైరుచేయఁబడి పెంచఁబడి ఎగుమతి చేయఁబడుచున్నవి. దక్షిణ దేశములందు చెరకునుండియు, మధ్యదేశములందు బీటు దుంపనుండియు, ఉత్తరదేశములందు Sugar Maple Tree రసమునుండియు, పంచదార విస్తారము చేయఁబడుచున్నది. సంయుక్తరాష్ట్రములందుఁ గూలినాలుల ప్రజలు లేరు కావున, ప్రతికార్యమునందు యంత్రసాహాయ్య మధికముగ నుపయోగింపఁబడుచుండును.

ఐరోపాజాతులప్రజలు దినదినాభివృద్ధినందుచు నధికసంఖ్యాకులగుచున్నారు. నీగ్రోలు యథాస్థితినే యుండక యభివృద్ధిగాంచుచున్నారు గాని క్షీణించుట లేదు. ఆదిమనివాసులగు నమెరికా ఇండియన్ జాతులు క్షీణించుచున్నవనియె చెప్పఁదగును. ప్రజలయందు సంచలనమధికము. కార్యదీక్ష ద్రవ్యార్జనయందు గాననగుచుండును. పనిపాటలు త్వరితముగఁ జేసి ముగించుటయందు బాధ్యత మెండు. వర్తకవ్యాపారములందుఁ బ్రజలు నిపుణతగలవారుగను సర్వసాధారణముగ విద్యావంతులుగ నుందురు. స్నేహమున ముందడుగు వైచెదరు. మానమును గంభీరత వహించుట సహింపనివారు. తమ ధైర్యోదారసాహసములను, స్నేహితులగు నన్యులకెరింగించు ప్రసంగములందుసాహసముగలవారు. మొత్తమునఁ గ్రియాశూరులు, కార్యదక్షులుగఁ జెప్పఁబడినవారు. విద్యచక్కగ వ్యాపించియున్నది. దేశమున తూర్పునుండి పడమరగ గొప్ప ఇనుపబాటకలదు. గొప్ప పట్టణము లన్నింటికి చక్కని రైల్వేమార్గములు వేయఁబడినవి. టెలిఫోన్ సమపాయములు దేశమంతటను వ్యాపించియున్నవి. ఆకాశమువైపు చాలా ఎత్తునకు Sky Scrapers అను పేరుగల మేడలు నిర్మించుటయందు అమెరికా వారెక్కువ పేరందినవారు. కొన్నికొన్ని

స్కై-స్క్రేపరు భవనములు ముప్పదియంతస్తు లవికూడ కలవు. ఇట్టి భవనములు సర్వసాధారణముగ నన్ని పట్టణములందుఁ గానవచ్చెడిని. ధనవంతమగు దేశమగుటచే నన్యుల నాదరించుటయందును, ఎక్కువదానధర్మము లొనర్చుటయం దీదేశము పేరందినది.

ఇది ప్రజా ప్రభుత్వదేశము (Federal Republic). ఒక అధ్యక్షుఁడును, ఒక ఉపాధ్యక్షుఁడును నాల్గు సంవత్సరముల కొకసారి ఎన్నుకొనంబడుచుందురు. House of Senators సభయు, House of Representatives సభయు, నిర్వారధ్యక్షులును కలిసి కాంగ్రెస్‌సభ యనఁబడునది శాసననిర్మాణసభగా నుండును. ఈ సంయుక్తదేశమున అనేక రాష్ట్రములు (States) కలిసి యీ సభ నెన్నుకొనుచుండును. ఇదిగాక ప్రతిస్టేటు ఒక్కొక ప్రతినిధిని సభ కనుపుచుండును. వారు మాట్లాడుటకుఁ బ్రశ్నించుటకు సావకాశము కలదుగాని, ఓటుచేయు స్వాతంత్ర్యములేదు.

౧౫౪౦౦౦ జనుల కొక ప్రతినిధి (Representative) ఎన్నుకొనఁబడును. ప్రతిస్టేటునకు శాసనముల నమలుజరుపు నధికారికి గవర్నరు అనియెదరు. ఈగవర్నరులను నియమించు నధికార మధ్యక్షుని యందుండును. టెరిటరీలు ప్రభుత్వమువారి పరిపాలనయం దుండును. ప్రతిస్టేటునకు తన స్వంతపరిపాలనము నెరపుకొను స్వాతంత్ర్యము కలదు. సెనెటరుమెంబరులు ఆరు సంవత్సరముల కొకసారియు, రిప్రజంటెటివ్ ప్రతినిధులు రెండుసంవత్సరముల కొకసారియు నెన్నుకొనఁ బడుచుందురు. క్రీ. వె. ౧౫౮౪ మొదలు ౧౭౩౨ వరకు ఈదేశము కాలనీలనఁబడి బ్రిటీషు ప్రభుత్వము క్రింద నుండెను. పిదప స్టేటుల క్రింద మార్పునందుచున్నను ౧౭౭౬ వఱకు బ్రిటీషువారి పాలన క్రిందనేయుండి, ఒకపన్నుంగూర్చి తిరుగుబాటుజరిగి ప్రజ లేకస్థులై తమస్వతంత్రమును ప్రకటించుకొనిరి. (డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్సు చూడుఁడు.) పిదప నేడుసంవత్సరములు యుద్ధము జరగినది. కడకు నింగ్లాండుపార్లమెంటువారు వీరి స్వాతంత్ర్యము నొప్పుకొనిరి. ఇప్పుడిందు ౪౫ స్టేటులును, ఆరు టెరిటరీలును సంయుక్తమై యున్నవి. వీటి చిహ్నములుగ నమెరికా సంయుక్తరాష్ట్రపు జండా (National Flag) యందు నలుబదియైదు నక్షత్రములు (Stars), ఆరు గీతలు (Stripes) లిఖింపఁబడియున్నవి. దీనినుండి ఈదేశమునకు Land of Stripes and Stars అని వాడుకపేరు (Nick Name) కల్గినది. (నిక్నేమ్సు చూడుడు.)

ఉత్తరపు స్టేట్సు ఆరు — వీటిని న్యూ ఇంగ్లాండు స్టేట్సు అనియు ననుచున్నారు ౧. మెయిను, ౨. న్యూహాంప్‌షైరు, ౩. వెర్మాంటు, ౪. మసాచుసెట్సు, ౫. రోడ్ ఐలెండు, ౬. కనెక్టికట్ అనఁబడునవి. ఇందు మెయిన్ అనఁబడిన స్టేటు తక్కిన యన్నిటికన్న పెద్దది. పిదపనిది యనేక చిన్నభాగములుగ విభజింపఁబడినది. వెర్మాంటు అందలి పర్వతములనుండి అట్లుపేరందినది. ఆపర్వతములకు Green Mountains అనిపేరు. మసాచుసెట్సును Bay State అనియు నందురు. ఇందు సుప్రసిద్ధ పాఠశాలలుకలవు. రోడ్డైలండుస్టేటు చాలాచిన్నది. కన్నెక్టికట్టు స్టేటు నామమునకు దీర్ఘనదమని యర్థము.

మధ్యఅట్లాంటిక్కు స్టేట్సు

౧. న్యూయార్క్కుస్టేటు, ౨. న్యూజర్సీస్టేటు, ౩. పెన్సిల్ వేనియాస్టేటు, ౪. డెలావర్ స్టేటు, ౫. మేరీలాండుస్టేటు, ౬. వర్జీనియాస్టేటు, ౭. పశ్చిమపు వర్జీనియాస్టేటు అనఁబడినవి. ఇందు న్యూయార్క్కు స్టేటును ఎంపైరుస్టేటు యనియు నందురు. యార్క్కుప్రభువు పేరిడఁబడినది. జనసంఖ్య ఇం దధికము. వర్తకము విస్తారము నడచుచుండు సీమ. పెన్సిల్ వేనియా యను నామము, ఇటుకాలనీ ప్రారంభించిన పెన్ అనువారి పేరునంబరగు చున్నది. ఇం దినుము, రాక్షసబొగ్గు, పెట్రో లియమ్ విస్తారములభించుట ధనవంతమై జన బాహుళ్యము కలదిగానున్నది. మేరీలాండు: ఇంగ్లాండుదేశ మేలిన ఒకటవ చార్లెసుభూపతి రాజ్ఞియగు మేరీరాజ్ఞి పేరునంబరగుచున్న సీమ. వర్జీనియా: సర్ వాల్టరురాలెవల్లనీకాలనీ ప్రారంభింపఁబడి Virgin Queen అనం బడిన ఎలిజబెత్ రాజ్ఞిపేరిడఁబడినది. ఇందు పొగాకుపంట విస్తారము. దీనిని తర్వాత భాగములుగ విభజించిరి. దక్షిణ అట్లాం టిక్కుస్టేట్సు నాలుగు, ౧. నార్త్ కరోలినా, ౨. సౌత్ కరోలినా, ౩. జార్జియా, ౪. ఫ్లోరిడా అనఁబడునవి. ఇందు కరోలినా నామము ఒకటవచార్లెసుభూపాలుని పేరం బరగు సంబంధనామము. ఉత్తరకరోలినా యందు తారు, బెండ్లు విస్తారముచేయఁబడు చున్నవి. దక్షిణకరోలినాయందు ధాన్యపు పంట యధికము. జార్జియా: ఆంగ్లదేశ మేలిన రెండవజార్జిభూపతిపేరునంబరగుసీమ. ఫ్లోరిడాపేరు యీసీమయందుగల సౌందర్య వంతములగు పూలజాతులచే, స్పానియా దేశస్థు లిడినపేరు. ఇంచుక నుత్తరముగా మధ్యమున్న స్టేట్సు పండ్రెండు. అవి, ౧. ఓహియో, ౨. ఇండియానా, ౩. ఇల్లినాయ్, ౪. మిచిగాన్, ౫. విస్కాన్సిన్, ౬. మిన్నెసోటా, ౭. ఇయోవా, ౮. మిసోరీ, ౯. నార్త్ డకోటా, ౧౦. సౌత్ డకోటా, ౧౧. నెబ -, ౧౨. కాన్సాస్ అనఁబడునవి. ఇందు ఓహియో ధనవంతము [illegible]వంతము నగు సీమ. [illegible]యోయనిన, [illegible]దర్యవంత మగు నదీసీమ యని యర్థము. ఇండియానా యందు ఇండియను లధికసంఖ్యాకులుగలరు. [illegible]యిస్ అనిన మహాజనుల సీమయనియర ము. దీనిని ప్రైరీస్టేటు (Prairie State) అనియు నందురు. మిచిగాన్ అనిన గొప్పసరస్సుసీమ యనియర్థము. ఇందు రాగి గనులుకలవు. విస్కాన్సిన్ అనిన Wild Rushing River సీమ యని యర్థము. మిన్నెసోటా యన, ఆకాశపురంగు నీటిభూమి యని యర్థము. ఇయోవా యనిన సుందరభూమి యని యర్థము. మిసోరీ యనిన పంకయుత నదీజలదేశమని యర్థము. ఇందు ఇనుము, రాక్షసబొగ్గు అధికముగ దొరకుచున్నది. నెబ్రాస్కా యనిన లోతులేని నీటిదేశమనియర్థము. కాన్సాస్ అనిన ధూమ్ర నదీదేశ మని యర్థము.

దక్షిణముగా మధ్యనున్న స్టేట్సు ఏడు—౧. కెంటకీ, ౨. టెన్నెసీ, ౩. అల్బామా, ౪. మిసిసిపీ, ౫. లూశియానా, ౬. టెక్సాస్, ౭. ఆర్కన్సాస్ అనఁబడునవి. కెంటకీ యనిన రక్తకాళభూమి యని యర్థము. ఇందు గొప్ప గుహలు కలవు. అలబామా యనిన విశ్రామస్థలమని యర్థము. ఇట ప్రత్తి విస్తారము పైరగుతావు. మిసిసిపీ యనిన మహాజలమని యర్థము. ఇదియు

ప్రత్తివిస్తారముగ పైరగుచున్నవి. లూసియానా యందు ప్రచార విచారముగఁ చేయఁబడు చును. అనఁగ మిస్సోరియా విస్తీర్ణ సీమ యని యరము. ఇది చాల విశాలవంత వె. ౧౮౬౭లో సంయుక్త మైనది. దీనిని, Cattle Breeding State అనియెదరు. ఇందు పశువులుతిరుగు బీళ్లకు Ranches రేంచెస్ (Ranges) అనియెదరు.

పశ్చిమమున నున్న ... మున్నవి- ౧. మాంటానా, ౨. వ్యోమింగ్, ౩. కొలరేడో, ౪. ఊటా, ౫. నెవాడా, ౬. ఇదాహో. ౭ వాషింగ్టన్, ౮. కేలిఫోర్నియా ... కొలరేడో: వాని యందుగల రాళ్లకొండనుండి ... ఇందు బంగారు, వెండి గనులు ... ఊటా స్టేటు: మార్మనులకు స్వస్థానము. ఇందు Salt Lake కలదు. ఇది తరువాత సంయుక్తతలోనికిఁ జేరినది. నెవాడాయందు బంగారు వెండిగనులు కలవు. వాషింగ్టన్ స్టేటు మొదటి యధ్యక్షుఁడగు జనరల్ వాషింగ్టన్ సేనానిగారి పేరునం బరగుచున్న సీమ. కేలిఫోర్నియా స్టేటు: పండ్లకు, ధాన్యముల పంటలకు పేరందినది. కేలిఫోర్నియాయన అగ్నికుంపటియని యర్థము. వేసవికాలమున నీసీమయందు వేడియధికముగాన నీపేరయ్యెను. ఈసీమయందుఁగలయూసెమైటు (Yosemite Falls) అరమైలు ఎత్తునుండి పడు గొప్ప జలపాతము కలదు. ఈరాష్ట్రమందు వెండి, బంగారు గనులు కలవు.

ఈ సంయుక్తమునందు ఆరు టెరిటరీలు చేరియున్నవి. అవి ౧. ఓక్లహామా, ౨. న్యూమెక్సికో, ౩. అరిజోనా, ౪. ఇండియన్ టెరిటరీ, ౫. అలాస్కా, ౬. హావాయ్ అనఁబడునవి. అందు అలాస్కా రష్యావారి నుండి కొనఁబడినది. ఇందు బంగారుగనులు గలవు. అవి ... సంయుక్తరాష్ట్రమునందలి పురములలో అగ్రగణ్యము వాషింగ్టను ... పొటోమేక్ నదీతీరమున కొలంబియాయందున్నది. ఇది సంయుక్తప్రభుత్వాధికారస్థానము. ఇందు అధ్యక్షుఁడు వసించుచుండుట కేర్పర్చబడిన భవనమునకు ... అనిపేరు. ప్రభుత్వకార్యాలయములు, ... సభలుకూడు భవనమునకు కేపిటోల్ అనిపేరు. ఈ రెండును మహా గొప్ప భవనములు. పురమున వెడల్పైన బాటలు విస్తారముగ నుండి, ఇరుదెసలఁ జక్కని దివ్యభవనములంగల్గియున్నది. ఇటనే వాషింగ్టన్ మెమోరియల్ కలదు (చూడుఁడు).

న్యూయార్కునగరము గొప్ప జనసంఖ్య గల నగరము. గొప్ప వర్తకస్థలము, ఓడ రేవు. హడ్సన్ నదీముఖద్వారమున మాన్హాటన్ ద్వీపమున నదీజలములమధ్య నున్నది. నదీశాఖల కవ్వల బ్రూక్లీన్ నగరము, జర్సె నగరము ఇరుదెసలను కలవు. వీటికిఁగల్పుటకు ప్రపంచమంతటను పేర్వడసిన గొప్ప వంతెన లిరుదెసల రెండు నిర్మింపఁబడినవి. వాణిజ్యవిస్తారమున నిది ప్రపంచమున రెండవ స్థలమని చెప్పఁబడియున్నది. నగరమంతయు స్కై-స్క్రేపరు మేడలమయమై యుండును. వీధులయందు స్తంభములపై నిర్మింపఁబడిన ఇనుపదారులు కలవు. ఇంకను చికాగో, వాషింగ్టన్ మున్నగు ప్రపంచప్రసిద్ధములగు గొప్పగొప్ప పట్టణములు, వర్తకకేంద్రములు కలవు. వాషింగ్టన్ పురమునందు అమెరికను రిపబ్లికు అధ్యక్షుఁడు నివసించుచుండును. అది అమెరికా ముఖ్యపట్టణము. చికాగోలో ననేకములగు రైల్వేలు కలియును.

అమెరికా సంయుక్త రాష్ట్రములందలి ఏడు గొప్పవింతలు — ౧. సుపీరియర్ సరస్సు (Lake Superior)- ఇది ప్రపంచ ముగ సరస్సులలోనెల్ల పెద్ద సరస్సని చెప్పఁబడినది. ౨. మామత్ కేవ్ (Mammath Cave)- ఇది సంయుక్త రాష్ట్రములలోని కెంటకీస్టేటునందున్నది. ఇది ప్రపంచమందలి గుహాలలోనెల్ల చాల పెద్దదిగ చెప్పఁబడినది. 3. నయగారా జలపాతము (Nayagara Water Falls)- దీనింగూర్చి ప్రత్యేకముగ వివరింపఁబడినది. ఇచటి జలములు ముప్పాతిక మైలు వెడలుపుగలవి. జలపాతము ౧౭౫ అడుగులు గలది. ఇత్తావు అమెరికా సంయుక్తరాష్ట్ర దేశమొకదెసను, కనడాదేశ మొకదెసను గల్గియున్నది. ౪. వర్జీనియా రాతివంతెన (Natural Bridge Over Bedar Creak)- ఇది సంయుక్తరాష్ట్రములందలి వర్జీనియా స్టేటునందున్నది- జలప్రవాహముపై వంతెనవలె నొక శిల సర్వలక్షణములతోఁ దనరారుచున్నది. ౫. వాషింగ్టను మాన్యుమెంటు (Washington Monument)- ఇది అమెరికా సంయుక్తరాష్ట్రములలోని వాషింగ్టన్ నగరమున జనరల్ వాషింగ్టన్ (ప్రెసిడెంటు) గారి జ్ఞాపకచిహ్నముగ నిర్మింపఁబడిన ౫౫౫ అడుగుల ఎత్తుగల స్తంభము. ౬. యోసెమైటు వేలీ (Yosemite Valley) లోవ- ఇది కాలిఫోర్నియా స్టేటునందున్న లోవ. ఎన్మిది లేక పదిమైళ్ల పొడవును, ఒక మైలు వెడలుపును గల్గి ఏటవాలేమియులేని చాల ఎత్తుగనుండు కొండలచే చుట్టుకొనంబడి భయంకరాకారము గలదిగ నుండును. చుట్టుకొనియుండు పర్వతములు మూఁడువేల అయిదువందల అడుగుల ఎత్తనియు, ఉంచోకతాప్పన గోడ వలె నిన్నగా నెత్తుగనుండిన శిలాప్రదేశమే [illegible]మనుగాని యడుగుల ఎత్తుగ నున్నదనియుఁ జెప్పఁబడినది. ఆలోవయందే వేరొకచో ఇంచుమించు ఏటవాలులేని శిలా తలుపుగోడ మూఁడువేల కొండువందల డెబ్బది యడుగుల ఎత్తని చెప్పబడినది. ఈలోవ యందు జలపాతము లేడువందలు మొదలు వేయిఅడుగుల యెత్తునుండి క్రిందికిఁ బడునవి కలవు. ౭. సబ్జువియల్ వంతెన (The Subjhuvial Bridge or Tunnel Under the Hudson River)- ఇది న్యూయార్కు నగరముకడ నున్నది. పెన్సిల్వేనియా రైల్రోడ్ కంపెనీవారి నిర్మాణము. ప్రపంచమున నిట్టి కట్టడములలో మొదటిదట.

అమేరాపని (Amarah Work)—ఇరాక్ దేశమున టైగ్రిస్‌నదీతీరమందు అమెరాయను పట్టణమున తొలుత ప్రారంభింపఁబడిన పని. ఇటీవల నాదేశమం దితర పట్టణములందుఁ గూడ చేయంబడుచున్నపని. వెండిసామానులపై చిత్రవిచిత్రమగు రూపములను వ్రాసి రంగులువేయుదురు. ఎనెమిల్‌వంటి పని, చాలామనోహరమై యుండు గొప్ప విశారదత్వముగలది. ఆరబ్బుపనివాం డ్రీ అమెరాపని యందు నేర్పరులు. ఈసీమయందీపని చేయుచు బహుజనులు జీవనోపాధింగాంచుచున్నారు.

అమోనియా (Ammonia)—గ్రీకుభాషా పదమగు Ammoniakon వెట్లుప్పు అనుపదము నుండి కల్గినది. ఇదియొకగాలి. ద్రవరూపముగఁ జేసి దీని నుపయోగించుచున్నారు. దానికి Carbonate of

Ammonia అని రసాయనశాస్త్రజ్ఞులు పేరిడి యున్నారు. అమోనియా సోడా చేయుటయం దుపయోగించును. రంగులకు పనికివచ్చును. ఇది Bi-product. రాక్షస బొగ్గు దీనికి మాతృక. అమోనియానుండి అమోనియమ్ సాల్టులుతీయుదురు.

అయంగోత్రము— శండిలగణముచూడుఁడు.

అయనకులగోత్రము — ఆర్యవై ల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). అయనకులగోత్రము ఏకాక్షేయ గోత్రము (౧౭). సంస్కృత గోత్రము పింగళస, హారితగణము, ఆపస్థంభ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథ మాధ్యప్రవరఖండ, భోగీశుఁడు దేవత, (భార్య) నాగాంబ, వేదారణ్యము తపస్థానము, పున్నాగసరస్సు తటాకము, జపము కోటి, దీపములు ౫౦, క్షేత్రసంఖ్య ౧౬, షోడశ మహాదానములు దానము, అవిసెకూర ద్వాదశిభోజనము వర్జనీయములు.

అయనపుణ్యకాలము — పుణ్యకాలములు చూడుఁడు.

అయనములు — సంక్రాంతులు, విషువత్తులు- భరతదేశపు విధానమున సంవత్సరమునం దయనములు రెండు. సూర్యుఁడు తిరుగుట భూమిపైవారి కగుపడుచుండు రీతిని, భూమధ్యరేఖ (Equator) దానికుత్తరమునను దానికిఁదక్షిణమున నుండెడిని. ఉత్తరదిశయందుంట నుత్తరాయణమనియు, దక్షిణదిశయందుండుకాలమున దక్షిణాయణమనియు, జ్యోతిషశాస్త్రమున పేరులువాడఁబడియున్నవి. ఈసందర్భమున, సూర్యుఁడయనించుట యనియె భావము. ఇంక సంక్రాంతియనప్రవేశించుకాలము. సూర్యుఁడు మేషాది ద్వాదశ రాసులందుఁ బ్రవేశించు కాలమని భావము. సౌరమున సూర్యుఁడు మేషాది ద్వాదశ రాసులందు సంచరించు కాలములకు ద్వాదశసౌరమాసము లన్నిపేరు. ఈకాలమానము భరతదేశపు దక్షిణసీమలందు (Southern India) వాడుకయందున్నవి. వానినే అరవదేశస్థులు తమిళభాషయందు చిత్రినెల వైయ్యాశినెల మొదలగు ద్వాదశనామములతో వాడుచున్నారు. (నక్షత్రము లిరువదియేడు వివరణము చూడుఁడు.)

భూమిపైవారలకు భూమిచుట్టు సూర్యుఁడు దినమునకొకసారి తిరిగి వచ్చుచుండునట్లగుపడు విధానమున, భూమధ్యరేఖ (ఈక్వేటరు) మధ్యస్థానమునందున్నదని మనము మనసునందుంచుకొనఁదగినది. ఏలనన, ఈవిధానమున సంవత్సరకాలమును లెక్కించుట యన, మేషాది ద్వాదశరాసులందుఁ దిరుగుకాలమే యగును. అనగా, మేషరాశియందుఁ బ్రారంభించి తిరుగ మేషరాశికిం జేరుట కొక సంవత్సరకాల మగునని భావము.

ఈరాసులం దొక్కొక్కదానియందుఁ దొమ్మిదిచొప్పున మొత్తము నూటయెన్మిది పాదము (అంశలు) లున్నవి. ఇరువదియేడు నక్షత్రము లొక్కొక్కటి నాల్గేసి పాదముల చొప్పున నూటయెన్మిది పాదములేయగుటనా యిరువదియేడు నక్షత్రములును ద్వాదశ రాసులందిమిడి, సరిపోయియే యుండుటచే వానింగూర్చి యీ సందర్భమున వేఱుగ వివరింప నక్కరయేలేదు.

ఈ విధానమున సంవత్సర కాలమును లెక్కించుచు, ద్వాదశరాసులందు సూర్య

గమనమును గమనించుచుయున్న, భూమధ్యరేఖకుత్తరముగా మేష, వృషభ, మిథునరాసులం గుర్తించుకొనవలయును. ఇందు మేషరాశి ప్రారంభము (అశ్విని ప్రథమపాదము) భూమధ్యరేఖయందే యుత్తరభాగమునుండెడిని. అచట మొదలిడి, సూర్యుఁడు కొంచము కొంచముగ నుత్తరమున కయనించుచు, చుట్టు తిరుగుచుండునట్లు మేష, వృషభ, మిథునములం గడపి, మిథున రాశి అంతమునకుఁ జేరును. అటనుండి ఉత్తరాయణగతిని మాని, దక్షిణాయనగతితో నడచుట ప్రారంభించి, భూమధ్యరేఖకుం జేరును. అనగా తిరుగుటయందు, కర్కాటక, సింహ కన్యారాసులం గడచునని భావము. ఈ సందర్భమున మిథునరాశినిగడచి, కర్కాటక రాశింజేరు సంధికాలమునకు జ్యోతిషశాస్త్రమునందు అయనపుణ్యకాలమని పేరు.

అటుల భూమధ్యరేఖకడకు సూర్యుఁడు చేరువరకు కన్యారాశియంతముం జేరెడిని. దానింగడచి యివ్వల దక్షిణమునన్న తులారాశికింజేరు (మధ్యసంధి) కాలమునకు విషువత్పుణ్య కాలమని జ్యోతిషశాస్త్రమునందు పేరు.

అటులనే దక్షిణాయన ధర్మముననే యరుగుచు భూమధ్యరేఖందాటి, తులారాశింజేరి, దానింగడచి, వృశ్చికరాశి, దానినుండి ధనూ రాశికింజేరి, దానింగూడ గడచి, మకర రాశికిం బ్రవేశించు సంధికాలమునకు జ్యోతిష శాస్త్రమున అయనపుణ్యకాలమని పేరు. మరియు మకరరాశి ప్రారంభమునుండి దక్షిణాయనగతి సూర్యుఁడు మాని ఉత్తరాయణ గతి ప్రారంభించెడిని. అటుల మకర, కుంభ, మీనరాసులం గడచుటతో (అనగా నుత్తరాయణగమనమునే, భూమధ్యరేఖకడకుం జేరుకొనును. ఇటుల మీనముం గడచి, తిరుగ మేషరాశిం బ్రవేశించు సంధికాలము జ్యోతిషశాస్త్రమున తిరుగ విషువత్పుణ్యకాల మని పేర్కొనంబడినది. ఇక్కడ మేషాది, మేషపర్యంతమొక సంవత్సరకాలమగును.

ఈ సంచార విధానమును చక్కగ గ్రహించినవారలకు మధ్యనున్న భూమధ్య రేఖకడ రెండు విషువత్పుణ్య కాలములును, ఒక అయనమునుండి వేరొక అయనగతికి మరలు స్థానములందు రెండు అయన పుణ్యకాలములును స్పష్టపడకపోవు. ఇంకను ఋత్వాది సమస్త కాలభేదములకు నీ విధానమున కాలమునందు హద్దుల నేర్పరుచుటయుం గూడ తెలినది. అంతమెరుఁగని సూర్య, భూభాగము లేవి యెటులందిరుగుచున్నను, భూమధ్యరేఖయే రెండు అయన గతులకును మధ్యస్థానమనియు, దానికుత్తరముగా దక్షిణాయనగతియందు మూడు సంక్రాంతులును, ఉత్తరాయణ గతియందు మూడు సంక్రాంతులును గడచుననియు, నట్లే దక్షిణముగాఁ గూడ నారుసంక్రాంతులు గడచుననియుం దేలినది. ఇందునుండి సాధారణముగ నెల్లరు కర్కాటకసంక్రాంతి దక్షిణాయనగతికినీ, మకరసంక్రాంతి ఉత్తరాయణ గతికినీ ప్రారంభములుగ నెంచనగుచున్నది. తక్కిన భూమధ్యరేఖపైనంటిన విషువత్పుణ్య కాలములు సమకాలమధ్యస్థములుగఁ దలంపనగుచున్నది. పాశ్చాత్యజ్యోతిషమున మకర సంక్రమణ సమీపమునందున్న అయనపుణ్య కాలమునకు Mid Winter Day యని యందురు. అది డిశంబరు ౨౧ లేక ౨౨ తేదీల నుండును. కర్కాటక సంక్రమణ

సమీపమునందున్న అయనపుణ్యకాలమునకు Mid Summer Day యని యందురు. ఇది జూన్ ౨౧ లేక ౨౨ తేదీలయందుండును. ఇంక భూమధ్యరేఖపైనే సంభవించు మీన మేష సంధికాలమగు విషువత్పుణ్యకాలము కు పాశ్చాత్య జ్యోతిషశాస్త్రమున Vernal Equinox అని పేరు. ఇది మార్చినెల ౨౧ లేక ౨౨ తేదీలందు సంభవించెడిని. తక్కిన కన్యా, తులా, సంధికాలమగు విషువత్పుణ్యకాలమునకు Autumnal Equinox అని పేరు. అది సెప్టెంబరు ౨౧, ౨౨ తేదీలను సంభవించును. (ఈక్వినోక్సు చూడుఁడు).

ఈసందర్భమున అయనగతులకు వేరొక చిత్రగమనము కలదని భరతదేశపు పూర్వ జ్యోతిషవేత్తలు కనిపెట్టిరి. భూమధ్యరేఖకుం గొంతదనుక నుత్తరమునకు, మరికొంతదనుక దక్షిణమునకు అయనగతులు మారుచు మధ్య మధ్య భూమధ్యరేఖకుం జేరుకొనుచుండునటు లనే, ఈవిధాన గమనమంతయును, పైనవివరింపఁబడిన నాల్గు సంక్రాంతి సంధికాలముల నుండి, ఒకతరి ముందునకు ఒకతరి వెనుకకు మారుచు నడచుచు నడుమనడుమ తిరుగ సరిగనుండి కాలములకుం జేరుకొనుచుండెడిని. అటులనే క్రీ. వె. ఆరవశతాబ్ద ప్రాంతముల సంధికాలములందే తటస్థించుచుండెడిది. రాను రాను సంవత్సరకాలమునం దైదు లేక ఆరు లిప్తలకాలము చొప్పున మార్పునందుచు, క్రీ. వె. ౧౫౩౮ నాంటి కిరువదిమూడు దినములు ముందుకు నడచినది. అనగా డిశంబరు ౨౨ లేక ౨౧ తేదీలనే అయనము మార్పున్ను, జనవరి ౧౪ తేదీ ప్రాంతములకు దానిసంక్రాంతి సంధికాలమును సంభవించుచున్నవి.

అయమపరోగండస్యోపరిస్ఫోటరీతి న్యాయము — కురుపుపై మరియొక కురుపు అని యర్థము. ఒక కష్టముపై నింకొకకష్టమనిభావము. సంస్కృతలోకోక్తి.

అయస్కాంతము (Magnet) — ఇది రాయి, ఇనుమును ఆకర్షించుకొను శక్తికలది. చిన్న సూదులు మొదలగు పరికరములను వెతకుకొనుటకు దీనితో తడవి యాకర్షింపఁ జేతురు గాన, దీనికి సూదంటురాయి యని పేరు వాడుకయయ్యెను. Electric Magnet డైనామో మొదలగు యంత్రములయం దుపయోగించుచుందురు. అయస్కాంతమునం దుత్తరదిక్కుం జూపు గుణముకలదు గాన దీనిని పైనలందిన ఇనుపముల్లును కంపసను యంత్రపరికరమునం దుత్తరదక్షిణ దిశలం జూపుయంత్రము(Mariner's Compass) సముద్రమునం దోడలునడచుతరి, నావికులకు దిక్కులం జూప నుపయోగపడుచున్నది. ఈదిశలం జూపు అయస్కాంతగుణమున కాంగ్లమున Ampere's Rule అను సుప్రసిద్ధ నామము కలదు. దీనికర్థముగా "If you try and imagine yourself swimming with the current along the wire, the North Pole will always be on your left" అని చెప్పుచున్నారు.

ఎలక్ట్రిక్ మేగ్నెటు లను నాల్గు టన్నుల బరువు, ఐదడుగుల వ్యాసము (Diameter) గలవానినిచేసి వానిచే నిరువదిటన్నులవరకు బరువుల నెత్తుటకుపయోగించుదురు. ఇనుప దుక్కలు, ఉక్కుదుక్కలు, ఇనుపదూలములు మొదలగునవి, వీనిచే నెత్తంబడుచు ఎగుమతి దిగుమతులు చేయుచుందురు. ఇట్టి ఎలక్ట్రిక్

మేగ్నెట్లు ఎలక్ట్రికు
టిక్కు వరుంగల్గి అని పిలువేయగనే ఇదియు నిలచిపోవుచుండునవి.

అయస్కాంతము (కాంతలోహము)- దీనికాంగ్లమున Magnetic Iron అనియు Load Stone అనియుఁ బేరులు. సంస్కృతమున అయస్కాంతః, కాంతలోహం, కాంతాయనమ్, మహాలోహం, కాంత మనియు ననుటగలదు. ఇది Magnetic Oxide of Iron. దీనికి ధృవానుబంధము కలదు. రసాయనశాస్త్రమున Magnetite అనియుఁ బేరుకలదు. ఇది ముఖ్యముగ స్వీడనుదేశమున లభించుచున్నది. కంపసు (దిక్సూలఁ జూపు యంత్రము) లోని Magnetic Needle చుట్టుపట్ల నుండు ఇతర Magnets వల్ల కలవరపర్చబడకుండ నీ కాంతలోహముతో కంపసుపెట్టెం నీయందా Magnetic Needle నుంచుదురు. కాంతలోహపు రేకులు మెత్తగనుండి పని నిచ్చునట. ఆయుర్వేద వైద్యులు ఈ లోహమును భస్మముఁజేసియు, సింధూరముఁ జేసియు వాడుదురు. అది గంధకదోషమును విరుచును. దీర్ఘరోగములను వాతరోగ ములను నివారించును. లోహభస్మము గుణ ములు దీనికింగలవు. కాని యంతకన్న సౌమ్య ముగ పనిచేయునని చెప్పఁబడినది. స్వర్ణ భస్మమునకుంబదులు దీనిని వాడుచుందురు.

అయస్కాంతన్యాయము — కదలని ఇను పసూదికి అయస్కాంతము చలనము కల్గించు నని భావము.

అయ్యకు విద్యాలేదు అమ్మకు గర్వ మూలేదు — అనగా భర్త విద్యలో భార్య గర్వపడుచుండనని భావము. ఆంధ్ర

అయ్యగారి వీరభద్రకవి — ఆంధ్రకవు లలో నాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. శివభక్తుఁడు, శైవుఁడు, కౌండిన్యసగోత్రుఁడు, తండ్రి పేరు సోమనారాధ్యులు. రచించినది రాఘవ యాదవ పాండవీయము అనుత్ర్యర్థికావ్యము. ప్రౌఢమగు కవిత్వము.

అయ్య దాసరులకూ అమ్మ జంగాల కూ దానంచేసినట్లు ఇద్దరిదీ ఒక మతముకాదని భావము. ఆంధ్ర లోకో

అయ్యనార్. హరిహరపుత్ర దేవస్థానములు చూడుఁడు.

అయ్యరక కులమువారు — వీరు విశాఖ పట్టణ మండలమున అందు ముఖ్యముగ శృంగవరపుకోట తాలూకాయందుఁ గాన నగుచున్నారు. ఈ కులస్థు లీమండలమున పదునేడువేలు కలరందురు. వీరినామముకుం బినప పాత్రుఁడను బిరుదనామముండును. అయ్యారకమన గౌరవతను సూచించు నర్థము స్ఫురించెడిని. కాని వీరింగూర్చిన యితర సంగతులం దెలుపుగ్రంథములు బయల్పడుట లేదు. వీరు కాపులలో నొక తెగయని ౧౯౦౭ విశాఖపట్టణమండల గెజిటీరునందు చెప్పఁబడి నది. అన్యప్రాంతములకరిగి కాపురముకుదిరిన వీరి వారు, తాము ఎడ్లకాపులమని యనుట యుంగలదు. వీరియందు పెదిరెడ్లవారి తెగ యనియు, లంకవారి తెగయనియు, రెండు తెగలు కలవు. ఇరుతెగలవారికిని భోజన ప్రతిభోజనములు సంబంధ బాంధవ్యములును కలవందురు. వీరాదిని యుద్ధవీరులుగనుండిన

పౌరుషశాలురుగఁ గన్పించుదురు. విజయనగర భూపతుల కొలువులందు వీరిని సైనికులుగ నుండిరట. శృంగవరపుకోట తాలూకాయందు కొన్ని ప్రత్యేకగ్రామములు వీరివి కలవందురు. గోలకొండ సైన్యములు వీరిగ్రామములపైఁ ద్రొల్లి దాడివెడలినతరి పురుషులేగాక వీరి స్త్రీలుసైతము ఆయుధములంబూని యుద్ధరంగమునఁ బ్రవేశించి పోరుసల్పి తురకలందరిని వెంచిరట. ఆనాటి వీరిశౌర్య పరాక్రమములం గూర్చినగాథలు నేఁటికిని వారుచెప్పుకొను చుందురు. వీరికిక్కాలమున సేద్యము వృత్తిగా నున్నది. వీరియందు పెదిరెడ్లతెగవారు నాగు పాములేక నాగగోత్రమువారు, వారుపామును ముట్టుకొనరు. చంపినపామును దహనమొన ర్తురు. వారునాగపూజ యొనర్తురు. లంకతెగ వారు తాబేలు నంటరు, వారిది తాబేలు గోత్రమట, వారు తాబేలుం బూజింతురట. వీరి యిండ్ల వివాహకార్యములు నగరాల యిండ్లకార్యములం బోలియుండునట. వారికిని పాత్రుఁడను బిరుదనామముండును. ఆడుపిల్లల కర్తవారింటి పద్ధతియే అవలంబనీయమట.

అయ్యరాకపోతే అమావాస్య ఉండి పోతుందా? — ఆంధ్రలోకోక్తి.

అయ్యలరాజు నారాయణకవి - ఆంధ్ర కవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. క్రీ. వె. ౧౮౦౦ సంవత్సరము కాలమువాఁడు. కౌండిన్యసగోత్రము. తండ్రిపేరు సూరప రాజు. తల్లిపేరు కొండమాంబ. రచించినది హంసవింశతి పద్యకావ్యము.

అయ్యలరాజు భాస్కరకవి అయ్యల రాజు అయ్యలకవి (భాస్కరకవి చూడుఁడు).

అయ్యలరాజురామభద్రరాజు కవి — ఆంధ్రకవులలో మధ్యకవులందుఁ బరిగణింపఁ బడినవాఁడు. ఆరువేలనియోగిబ్రాహ్మణుఁడు. తండ్రిపేరు అక్కరాజు, తాతపేరు పర్వతన్న. ప్రపితామహునిపేరు తిప్పయామాత్యుఁడు. కడప మండలములోని యొంటిమిట్ట నివాసియై యుండి, అచటి వీరరాఘవస్వామిపై నొక శతకముం జెప్పెను. రామభద్రయ్య పరవస్తు వరదాచార్య శిష్యుఁడై విష్ణుభక్తికలవాఁడు. పరవస్తు ముమ్మడి వరదాచార్యుఁడనియు నీతనికి వాడుకగలదు. రామభద్రయ్యకు చాలా సంతానము గల్గియుండ, పిల్లలరామ భద్రయ్యయని వాడుచుండిరట. కొంత కాలము గడచినపిదప విజయనగరముఁ జేరు కొని శ్రీకృష్ణరాయ సార్వభౌముని యాస్థాన కవియై సకలకథాసారసంగ్రహమను గ్రంథ మును రచించెంగాని, అది ముగియకమునుపే శ్రీకృష్ణరాయలు చనిపోవుటంజేసి, కృతి యీయఁబడక నిలచిపోయి, రామభద్రకవి తిరుగ యాశ్రయముం గోల్పోయి దేశములఁ దిరిగి, గుత్తి యప్పలరాజుగారి నాశ్రయించె ననియు, పిదప శ్రీకృష్ణరాయని యల్లుఁడగు రామరాజు మేనల్లుని (గొబ్బూరి నర్సరాజు) యాశ్రయమున జీవనము గడపుచు, రామా భ్యుదయము రచించి యాయనకుం గృతి నిచ్చెననియు చెప్పుచున్నారు. ఈ కవి క్రీ. వె. ౧౫౫౦ వరకును జీవించియుండిన వాఁడట. రామరాజభూషణున కీతనిపై విరోధ భావమని చెప్పఁబడినది.

అయ్య వాతవెట్టనూ, బర్రె బ్రతక నూనా? — చేతకాదని భావము. ఆంధ్ర లోకోక్తి.

అయ్యవారిని చెయ్యబోతే కోతి అయినట్లు — విగ్రహముగా చేయుట యని భావము. ఆంధ్రలోకోక్తి.

అయఃపిండము — ఇనుపముద్ద యని యర్థము. స్కాందపురాణములోని కాశీ ఖండమున కీపేరుండెను. అది చాల కష్టమైన కావ్యము. దీనిని శ్రీనాథమహాకవి యాంధ్రీక రించెను. మరియు నాతఁడే విద్వదౌషధమని చెప్పఁబడిన హర్షనైషధకావ్యముఁ గూడ శృంగారనైషధమనుపేర, నాంధ్ర కావ్యముగ రచించియుంట, సుప్రసిద్ధిగ నేటికిని ఆయన గ్రంథములంగూర్చి "కాశీఖండమయఃపిండమ్ నైషధమ్ విద్వదౌషధమ్" అని చెప్పు చుందురు.

అయాచితమండన న్యాయము — అప్రయత్నముగా శృంగారము (గుణము) లభించుతరి, అయాచితమండన మనంబడును. కుమ్మరి నల్లని గోలెములు చేయుచున్నాఁడను తరి, గోలెములును, నలుపును కూడ చేయు చున్నాఁడనియు, నాసీలత్వము నందే సంక్ర మించుననియు భావము.

అయిరిదేవి (అహిరిదేవి) — తొల్లింట దీనికి అహిరిదేవి యని పేరుండెనందురు. హిమవ న్నగముపై దేవీధురమున గల యీక్షేత్రము సంతానపదక్షేత్రమని పేరందినది. ఆదిని అసిరి యని పేరుండెననియు, అది అహిరి యాయెననియు నందురు. (దేవీధురము చూడుఁడు).

అయుాక్షది — అపగానది చూడుఁడు.

అయూధ (యౌధేయ) దేశము — హైదాస్పిస్ మొదలు సింధునది వరకుం గల దేశమని చెప్పఁబడినది. దీనికొకప్పుడు యౌధేయమనియుఁ జెప్పుదురట. దీనిం గూర్చి యేమియుం దెలియరాకున్నది. దీని [illegible] వాయుపురాణము ౯౯ అధ్యాయము స్కందసంహిత ౧౮ అధ్యాయమునను ఇరకు అలహాబాద్ (ప్రయాగ) కోటలోని సముద్రగుప్తచక్రవర్తి శాసనము నను దీని ప్రశంసకలదు. పాంచాల భూమి యందు సింధునదియు వితస్తా (జీలమ్) నదిచేరు తావునుండి ఆనదుల నడుమనుండు దేశమని పరిశీలనలవలన తెలిసినది.

అయెషా — ఈమె మహమ్మదు జగద్గురుని భార్యలలో నొకతె. ప్రియభార్యగాఁ జెప్పఁ బడిన వనిత. తండ్రిపేరు అబూబకర్‌గారు. మదీనాపురమున క్రీ. శ. ౬౧౧ సంవత్స రమున జన్మము. ఈ దేవిని తొమ్మిదవ యేటనే ఆయనకుం బరిణయమొనర్చిరట. ఆయన అనంతర మీామె యల్లుఁడగు ఆలీని తరువాతవానిగ నిరాకరించి, తన తండ్రిని మొదటి ఖలీఫాగాఁ జేయఁగల్గెనట. భర్త మృతి ౬౩౨ అనియు, ఈమె మృతి మదీనా పట్టణమున ౬౭౮ అనియు, నీమెకు సంతా నము లేకున్నను, మహమ్మదీయ భక్తులకు మాతయని పేరందెనందురు.

అయోధనపురి (ప్రాక్పట్టణము) — పాంచాలదేశమునందలి మాంట్గోమరీజిల్లా లోని మామొక్‌ఘాటునుండి, ఎన్మిదిమైళ్ళ దూరమున రావీనదికి పశ్చిమదిశగా నైదు మైళ్ళ దూరమున నిప్పుడున్న తావు. మహా లగ్జాండరుకాలమున నిది గొప్పనగరమైయుండి నటుల నాతనిచరిత్రకారులు వ్రాసియున్నారు.

అయోధ్య (**పోవిన్సు** (Oudh) — దీని నాంగ్లమున ఔడనుచున్నారు. నేపాళ దేశము గంగా నదుల నడుమనున్నది.

౨౪౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యము కలది. ఉత్తరము తరైమన్యము. ఆగ్రాప్రోవిన్సునకువలె దీనికిం గలదు. (ఆగ్రాప్రోవిన్సు చూడుఁడు) ఇంచుమించు సమతలప్రదేశము. గుమితీ (తొల్లింటిగోమతి) గ్రా (తొల్లింటిఘర్ఘరా) నదులు ముఖ్యములు. ఇతరచిన్నవదు లనేకములుకలవు. వేసవియందు ఉష్ణమధికము, శీతకాలమున చలి యధికము. భూమి సారవంతమై గోధుమలు, ధాన్యములు, ఆముదములు, నూవులు, చెరకు, నీలిమందు, గసగసాలు, ప్రత్తి విస్తారము పైరుచేయఁబడుచున్నవి. హిందీభాష హిందువులును, ఉరుదుభాష మహమ్మదీయులును మాట్లాడుచున్నారు. ఇది తొల్లింటి కోసలదేశము. (ఉత్తరకోసలదేశముచూడుఁడు). ఇది నవాబు నుండి బ్రిటీషువారు లాగికొనిరి. ౧౮౫౬ లో బ్రిటీషు ప్రభుత్వము హస్తగతమై ౧౮౭౭ లో ఆగ్రాప్రోవిన్సుతో సంయుక్తము చేయఁబడినది. (ఆగ్రా, అయోధ్య సంయుక్త రాష్ట్రములు చూడుఁడు). ఇందు లక్నో డివిజను, ఫైజాబాదు డివిజనునను రెండు డివిజనులు కలవు. లక్నో డివిజనునందు ౧. లక్నోజిల్లా, ౨. ఉనావోజిల్లా, 3. సీతాపూరుజిల్లా, ౪. రాయిబరేలీజిల్లా, ౫. హార్డోయిజిల్లా, ౬. ఖేరీజిల్లాలను ఆరును; ఫైజాబాదు డివిజనునందు, ౧. ఫైజాబాదు జిల్లా, ౨. బహారైచిజిల్లా, 3. గొండాజిల్లా, ౪. సుల్తానుపూరుజిల్లా, ౫. పర్తాప్గఘుజిల్లా, ౬. బారాబంకీజిల్లాలను ఆరుజిల్లాలును మొత్తము పండ్రెండుజిల్లాలుగ విభజింపఁబడియున్నది.

లక్నోనగరము దేశమంతకు ప్రధాన నగరము. బ్రిటీషు ఇండియాయందు జనసంఖ్యచే మూఁడవపట్టణముగ నున్నది. గోమతీ నదీ తీరము- ఇది గొప్ప సుందరభవనములచేఁ జెరంగిన నగరము. తొల్లింట శ్రీరామసోదరుఁడగు లక్ష్మణస్వామిపేరఁ బరగుచుండిన లక్ష్మణపురియను పట్టణమిట నుండెనందురు. అది నబాబులనాఁటి పెద్దపట్టణముగనై రాజధానిగ నుండెనట. ఇప్పుడు ఆగ్రా, అయోధ్య సంయుక్తరాష్ట్రములప్రధానస్థానమైయున్నది. ఫైజాబాదుపురము జిల్లాయందుముఖ్యపట్టణం ఈపరిసరముల తొల్లింటి యయోధ్యానగరపు పాడుకలదు. అది పుణ్యక్షేత్రమైయున్నది (అయోధ్య చూడుఁడు). ఇది రామగంగానదీ తీరము. ఇంకను గుమితీనదిపైనున్న సుల్తానుపూరు, రాయబరేలీపురము ఆయా జిల్లాలయందు ముఖ్యపట్టణములు. అయోధ్యయందు కోతులు మెండు.

అయోధ్య (సాకేతనగరము)— ఇప్పటి ఔడ్ ప్రోవిన్సుకుంజెంది అయోధ్య ఆగ్రా సంయుక్త రాష్ట్రములలోని ఫైజాబాదు పురము మ్యునిసిపల్ హద్దులలోని పాడైన యాత్రాస్థలముగ నున్నది. ఆదిని సూర్య వంశపు రాజులకు రాజధానియై యుండిన నగరము. దీనిని మనువు నిర్మించెనందురు. కాని ఏమనువో చెప్పలేదు. అయోధ్య యన, (శత్రువులగు) యోధులకుఁ జొరనశక్యంబైనదనిగాని, అన్యుల కజేయమైనది యనిగాని యర్థము. సరయూనదీ తీరము. దీనికి గోగ్రాయనియు నందురు. అయోధ్యకు సాకేతనగరమనియుఁ బేరుండెను. ఇటీవలి వారు కొందరు రెండును వేర్వేరు పురములనియు, నొకటికొకటి సమీపమునందుంట కొంత కాలమునకుం గలసిపోయి యుండుననియు నొక వాదము బయలుదేరదీసి, బౌద్ధ గ్రంథములందల్లేయుంట నిదర్శనములు

మూపసాగిరి, గాని యది నిరాధార నిర్ధారకవాదమని స్పష్టమగుచున్నది. అయోధ్య మోక్షదాయకములని చెప్పఁబడిన సప్తపురములలో నొకటి (చూడుఁడు). రఘుమహారాజునాఁటికే 'పితురనంతర ముత్తరకోసలాః' అని మహాకవి కాళిదాసు తన రఘువంశమునందు వచించియున్నాఁడు, గాన యానాటికే కోసలము అయోధ్య రాజధానిగ గల యుత్తరకోసలమనియుఁ దేలుచున్నది. దక్షిణకోసలకే మహాకోసలమనియు వాడుకయుండెను. బౌద్ధగ్రంథములం దిద్దానినే తోసలయని వాడుట కానవగును. శ్రీరాముని కుటుంబిదపఁ యయోధ్య క్షీణించుచు రాజధానిపదవిం గోల్పోయి యాత్రాస్థలముగ మాత్రముండగ, ఋషభరాజు పునరుద్ధరించెననియు, నలమహారాజునాఁడు ఋతుపర్ణుం డిటనే రాజ్యమేలుచుండెననియు, పాండవులనాఁడు దీర్ఘయుగ్యుఁడు రాజ్యము చేయుచుండెననియు, నీతండు మహాబల సంపన్నుఁడనియుఁ జెప్పఁబడినది.

జైనులనాఁడు తీర్థకరులలో మొదటివారగు ఆదినాథులును, రెండవవారగు అజితనాథుఁడును, నాల్గవవాఁడగు అభినందనాథుఁడును, ఆరవవాఁడగు సుమంతనాథుఁడును, అయోధ్యయందే జన్మించినవారని చెప్పంబడినది. (జైనతీర్థకరులు చూడుఁడు). బౌద్ధమతకాలమునను, బుద్ధభగవానుఁడిట వసించుచు తన సిద్ధాంతములను బోధించుచుండెననియు, అప్పటిపేరు సాకేతపురమనియు, బౌద్ధగ్రంథములందున్నది. ఎవరో విక్రమాదిత్యుండనుభూపతి యొకడయోధ్యం దిరుగగట్టించి, నాగేశ్వరనాథ శివాలయముం బాగుచేయించెనట. క్రీ. వె. నాల్గవ శతాబ్దమున గుప్తరాజులు అనఁగా సముద్రగుప్తుఁడు (౩౦౦-౩౭౫ కాలమునాఁడు), ఆయన సుతుఁడు అయోధ్యయందే రాజ్యమేలిరట. సరయూ నదీతీరమున తూర్పుకిడను రామఘట్టము మొదలు పడమటికడనున్న గుప్తార్ఘాట్ వరకారున్నొక్కు దూరముండెను. అయోధ్య పరిసరములలో నిప్పుడు ౯౬ హిందూదేవస్థానములు కలవు. అందేడు వైష్ణవమఠములు కలవు. ౯౬ జైనమందిరములు, ౩౬ మసీదులు కట్టంబడినవి. రామ్‌కోటను తొల్లింట అయోధ్య (సూర్యవంశపు రాజులదుర్గము) కనుపవిత్రస్థలిగ నున్నది. అందు శ్రీరామజన్మస్థానము మొదలగునవి కలవు. శ్రీరామునినాఁడే యట తిరిగి పెద్ద కోటంగట్టించి, ఒక్కొకబురుజొక్కొక సేన యధీనమందుంచెననియు, నిట్లే హనుమాన్, జాంబవంత, సుగ్రీవాది బురుజు లిరువది యుండెనందురు. ఇప్పటికట్టడములు ౧౮ లేక ౧౯ శతాబ్దమునాఁటివని పరిశీలకులు పోల్చుచుందురు. పురాతనపువి పాడుపడినవి. కనక భవనము, రత్నభవనము మొదలగు శ్రీరామ మందిరములును, మూడులక్షల రూప్యముల విలువగల బలీలుబేగం గోరీయును నేడు దర్శనీయములైయున్నవి. (అయోధ్యరాష్ట్రము చూడుఁడు).

అయోముఖి — దండకారణ్యమం దుండిన యొక రక్కసి. దీనిని శ్రీరాముని కనిష్ఠ సోదరుఁడగు లక్ష్మణుఁడు ముక్కు, చెవులు తెగగోసి పరాభవించెను. ఈమె గోళ్లు పెద్దవియగుటచే శూర్పనఖయని వాడుకపే రందినది. ముక్కు, చెవులు గోసిన తావు నాశిక యనఁబడుచున్నది.

అరకాన్స్ప్రోవిన్స — లోవరు బర్మాదేశము చూడుఁడు.

అరచే కుక్క కరవదు, కరిచే కుక్క అరవదు — ఆంధ్రలోకోక్తి.

అరచేతి వైకుంఠము — గొప్ప నిర్వాహకము లవలీలగఁ గుదుర్చుదునని మాయ మాటలఁ జెప్పి నమ్మించుట కీ యుక్తిని వాడుచున్నారు. ఇది ఆంధ్రభాషాసాంప్రదాయార్థపదము.

అరజ — శుక్రుని పెద్దకుమార్తె. ఇక్ష్వాకు పుత్రుఁడగు దండకునిఁగూడి ఈమెయు శుక్రాచార్య శాపమున నిహతురాలయ్యెను. (వైవస్వతమనువు చూడుఁడు). దండకుఁడు ఇప్పుడు దండకాటవి యనంబడు యరణ్యమునకు (దన యసురకృత్యములవలన తండ్రిచే ననుపఁబడినవాఁడు) వెడలగొట్టఁబడి, యట మధుమంతమను పురమును నిర్మించుకొని యుండియు, శుక్రుని సుతయగు నరజంగూడ, శుక్రుండలిగి వారలనిర్వురను శాపహతులుగ నొనర్చి పురముం బాడుచేసెను. తొల్లి యాతనివలననే వింధ్యారణ్యమునకు దండకాడారణ్యమని పేరయ్యెను. (దండుఁడు, ఛండా మార్కుఁడు చూడుఁడు).

అరఁటిచెట్టు — అరఁటిచెట్టు నెరుంగనివారాంధ్రభూమియందు లేరు. ఇందనేకభేదములున్నను ముఖ్యమగు భేదములు, కూరకు పనికివచ్చు కాయలుగలవి, పండ్లకుఁ బనికివచ్చు కాయలుగలవి, ఆకులకుఁ బనికివచ్చు అరఁటులు నని త్రివిధముగ నుండెడిని. ఆకులకుం బనికివచ్చు అరఁటి కాయలు పనికిరావు. వీనికి కీసలరఁటి యనియు నందురు. వీని యాకులు భోజనముచేయుటకు వాడుదురు.

ఇంకఁ గూరకుఁ బనికివచ్చు కాయలుగల అరఁటులందు బూడిదబొంతయనియు, సాదా బొంతయనియు, బత్తీసుఫేణాయనియు ముఖ్య భేదములు మూడుగలవు. బూడిదబొంత కాయలుపెద్దవియై పైని తెల్లనిబూడిద ఫులిమినట్లుండును. ఇవి కూరకు మిక్కిలి రుచికరములని యందురు. సాదాబొంతయు, పెద్దకాయలుగ నుండుంగాని బూడిదయుండదు. ఇంక బత్తీసుఫేణాకాయలు గెలయందు విస్తారముండును. అరఁటులందు,పండ్లకుపయోగించు జాతులు నూటికన్న నెక్కుడుగఁ గలవందురు. అవి రుచిభేదములచే గల్గును గాని భేదము కడుస్వల్పముగనుంట అంత ప్రాముఖ్యము కాదు. పండ్లఅరఁటులందు ముఖ్యమగు భేదములు ౧. వామనకేళి (పొట్టిమొక్కయు,గెలపెద్దదియు),౨. బంగారు అరఁటి (పసుపుపచ్చరంగు అరఁటి), ౩. ఎర్ర అరఁటి (పండు ఎర్రగనుండెడిని). తెల్లచక్రకేళి, గిన్ని, అమృతపాణీ మొదలగు కొన్ని మాత్రమే గలవు. అందు అమృతపాణీ జాతియు, గిన్ని (దీనిని వాసన అరఁటిపండనియు నందురు) జాతియు సర్వసాధారణముగ నాంధ్రదేశమున నెల్లెడలను వ్యాపించియున్నవి. ఎర్రఅరఁటి, తెల్లచక్రకేళియు, పచ్చఅరఁటి (ఇది అరవదేశమునఁ జక్కఁగ వ్యాపించియున్నది. పండు పండినపిదపను గూడ ఆకుపచ్చరంగు గల్గియుండును) యు, వామనకేళియు, బంగారు అరఁటియు నరుదుగ నుండును. ఇంక అరఁటిపువ్వులోని కాడలును అరఁటిదూట లేక దవ్వయు, భోజనపదార్థములుగ కూర కుపయోగించునవియే.

అరటికాయ - అగ్నిమాంద్యము, అతిమూత్రము, కుష్ఠురోగము, గ్రహణి, గుద

రోగములు, జ్వరాతిసారము, దగ్గుతో రక్తముపడురోగము, నేత్రరోగములు, నోటి వెంట రక్తముపడు రోగములు, ప్రమేహము, ప్రదరము లేక కుసుమరోగము (స్త్రీలకు), మేహరోగములు, రక్తపైత్త్యము, పైత్త్య రోగములు, విదాహము, సంగ్రహణి, సమస్త క్రిమిరోగముల నడఁచును. వీర్యమునకు చలవజేయును. కొంచెము గురుత్వము, విరేచనబద్ధము జేసి వాతమును బలపర్చును.

అరఁటిపండు- పొడిదగ్గు, విదాహము, ఆకలి నడఁచును. వేడిచేసి నీరుపెంచును. ఆలస్యముగ జీర్ణమగును. భోజనానంతరము పుచ్చుకొనిన, మనోహరముగనుండి ఉత్సాహము గల్గించి, చిక్కని రక్తముంగల్గించును. మేహశాంతి, వీర్యపుష్టి, బలముజేయును. గొంతుకను శుభ్రపర్చి Kidneys కు బలముకల్గించి, గుండెలు పొట్టను బలపర్చును. అజీర్తి, మూలవ్యాధి, దగ్గు, వాతశ్లేష్మములను హెచ్చించును. మూత్రమునందు సుద్దను గల్గించును. మరియు సాధారణముగ నరఁటికాయ గుణములను గల్గియుండును.

అరఁటిమంపరసము- అతిసారము, కుసుమ రోగము, కఫవాతము, తాపము, నోటివెంట రక్తముపడుట, పైత్త్యములు, మేహరోగములు, మూత్రకృచ్ఛములు, రక్తపైత్త్యము, రక్తవిరేచనములు, రక్తస్రావము, విదాహము, సెగరోగము, స్ఫోటకసంబంధ రోగముల నడంచును. చలువ, వాతము, వీర్యపుష్టి జేయును. విరేచనబద్ధము గల్గించును.

ఎండిన అరఁటిఆకులుగాని, ఎండిన అరఁటి పట్టగాని, కాల్చినచూర్ణమునందు పొటాషు సాల్టు కలదు. అది తేనెతో లోనికిచ్చిన దగ్గులు, కడుపునొప్పి, అజీర్తి, గుండెలలో మంట నివర్తించును. ఇంకను అరఁటియొక్క ఉపయోగములు పెక్కుగలవు. బంగారు అరఁటిపండు రుచి, గుణము, శీతలము కూడ నధికములని చెప్పఁబడినది. అరఁటిచెట్టునకు లాటిన్భాషయందు Musa Sapientum అనియు, Musa Paradisiaca అనియును, ఆంగ్లమున Plantain Tree అనియు సంస్కృతమున కదళీ, రంభా, భానుఫలా యనియు నందురు. మరియు నాంగ్లమున అరఁటిపండ్లను Bananas అనెదరు. అరఁటి కాయకు విరుగుడు నేయి అని చెప్పఁబడినది. నువ్వులచెట్టు కాల్చినబూడిదయు విరుగుడే. అరఁటిపండునకు దానిపైతొక్క విరుగుడని చెప్పఁబడినది. మరియు పంచదార, తేనె, ఏలకులు, మిరియాలపొడి, బొగడపండు, అల్లము, ఉప్పు, విరుగుడులని చెప్పఁబడినవి. అరఁటిజాతికి నీరెక్కువ కావలసియుండును.

అరఁటిపండొలిచి అరచేతఁ బెట్టి నటుల — తినుమని భావము. ఆంధ్ర లోకోక్తి.

అరణ్యములు — (పవిత్రారణ్యములు) చతుర్దశారణ్యములు — ౧. నైమిశారణ్యము - తొల్లింట ఋషుల తపస్థలము. సూతుఁడు శౌనకాదులకుఁ బురాణగాథ లెరిఁగించినతావు. శిలాదుఁడు శివున్గూర్చి తపం బొనర్చిన నందికేశ్వరక్షేత్రము, ఈస్టిండియ రైయిల్వే శీతాపూర్ లైనుపైనున్న నిమ్సార్ స్టేషనుకడ నున్నది. సంయుక్తరాష్ట్రముల లోనిది. ౨. బదరికారణ్యము - బదరీనాథము లేక బదరీనారాయణక్షేత్ర పరిసరారణ్యము. నరనారాయణు లనఁబడిన ఋషుల తపస్థానము. 3. దండకారణ్యము- తొలుత వింధ్యారణ్యములోనిది. శుక్రాచార్యునిచే దండకమహారాజునకు రాజ్యముగ నొసంగఁబడి, పిదప వానిచే నరజికొరకై

శపింపఁబడి గ్రహై యాయనపేర దండకా
రణ్య మనఁబడుచున్న యటవీప్రదేశము.
నాశికా త్ర్యంబకము లిందులోని వనియు,
శ్రీరాముఁడిందు వనవాసకాలముఁ గొంత
గడపెననియుఁ జెప్పఁబడినది. ౪. చంపా
రణ్యము లేక చంపకారణ్యము - మధ్య
రాష్ట్రములలోని రాజిమ్‌పురమున కైదుమైళ్ల
లోనున్నది. ఇప్పుడు జైనులకు, బౌద్ధులకు
యాత్రాస్థలమై యున్నది ౫. కామికా
రణ్యము - మహాభారతమున కామ్యకవన
మని చెప్పఁబడిన వనము. సరస్వతీ
నదీతీరము. కురుక్షేత్రముకడ నున్నది.
ద్రౌపది పాండవులకు వండి భోజనమిడిన
తావిందుగలదు. ౬. బృందావనము - వ్రజ
మండలములోనిది. సుప్రసిద్ధము. శ్రీకృష్ణుని
బాల్యక్రీడల స్థలము. ౭. కదళీకారణ్యము-
హిమాలయప్రాంతమునందున్నదని చెప్పఁబడి
నది. ఈ స్థలమునం దాంజనేయుఁడు
జన్మించెను. ౮. గుహారణ్యము, ౯.
దేవతారణ్యము - ఇప్పటి సంయుక్తరాష్ట్ర
ములలోని కుమాన్ డివిజనుకుం జెందిన
చంపావతికడనున్న క్రాంతేశ్వరక్షేత్ర పరిసర
ప్రదేశారణ్య మని పోల్పఁబడుచున్నది.
౧౦. కేదారారణ్యము- ఇప్పుడు కేదారనా
థము లేక బదరీకేదారమనఁబడుచున్న క్షేత్ర
పరిసరారణ్యము. అర్జునునకుఁబరమేశ్వరుఁడు
పాశుపతాస్త్ర మొసంగిన తావిందుకలదు.
పంచకేదారక్షేత్రము లిందున్నవి. సుప్ర
సిద్ధ స్థలము. ౧౧. ఆనందవనము- ఇప్పుడు
బనారస్ నగరమున్న తావునను, ఆపరిసరము
లను తొల్లింట ఆనందవనముండెను. సుప్ర
సిద్ధమగుతావు. ౧౨. దారుకావనము-
దేవదారువనమనియుఁ బేరుండెను. ఇందు
ద్వాదశ తేజోలింగములలో నొకటియగు
నాగేశ్వరనాథ శివలింగముకలదు. నైజాము
రాజ్యములోని జౌంఢాయనంబడు తావుకడ
నున్నది. దారుకావన (శివ) లీలలు సుప్రసి
ద్ధములు. భైరవజన్మస్థాన మీదేశారణ్య
మునందే యుండెడిది. ౧౩. పీఠారణ్యము.-
౧౪. మహావనము- వ్రజమండలములోనిది.
సుప్రసిద్ధ స్థలము. మధుర (ఇప్పటి ముత్రా
నగరమున) కెదుట యమున కవ్వలనున్నది.
శ్రీకృష్ణుని బాల్యవినోదలీలల తావు. (నవా
రణ్యములు చూడుఁడు).

అరణ్యరోదనన్యాయము — అటవియం
దేడ్చిన నోదార్చువా రుండరు. ప్రతిఫలము
కలుగుగతి తావులంబడిన శ్రమంగూర్చి యీ
న్యాయము వాడుదురు. అరణ్యచంద్రికా
న్యాయము (అటవింగాచు వెన్నెల) నకు
నిదియేభావము.

అరనోట్లు (Half Notes) — వాణిజ్య
సంబంధ పరిభాషాపదము. Half Notes
విస్తారము సొమ్మును టపాద్వారా పంపవల
సినతరి, నోట్లను సగము సగముగ రెండు
ముక్కలుగఁజేసి, మొదటి సగముక్కలను
పంపి, అవి యందినట్లు తెలిసినపిదప తక్కిన
రెండవసగము ముక్కలను(Other Halves)
పంపుదురు. ఇట్టితరి రెండవసగము ముక్కలు
చేరువరకు మొదటి సగముముక్కలు పంపిన
వారివేయై యుండునని న్యాయవాదు లభి
ప్రాయపడియున్నారు.

అరపాత్ పర్వతము — అరేబియా
దేశమునందు మక్కానగరమునుండి తూర్పుగా
౧౩ మైళ్ళ దూరమునందున్న యొక పవిత్ర
పర్వతశిఖరము. దీనినరబ్బులు, జుబెల్-ఎర్-
రహీమ్ (అనగా Mountain of Mercy
అని యర్థమట) అనియెదరు. రెండు వందల

అడుగుల ఎత్తుగలది. అరేబియా యందలి తోటనుండి వెడలఁగొట్టఁబడిన పిదప, తిరుగ ఆదమ్ ప్రవక్తయు, ఈవ్ జగన్మాతయు నిచటనే కలసికొనిరట. ఇది ఇస్లాంమతస్థుల యాత్రా స్థలమైయున్నది. మాతస్థులు మక్కా లో కాబాపవిత్రస్థానములోనున్న (పాపపరిహారశిలను) ముద్దిడి జెంజెం తీర్థోదకపానము సల్పి రాత్రి యిటకేతెంచి యొక ప్రార్థనను వినెదరు. పిదప నిటఁజేయఁదగిన కర్మయుం గొంత యాత్రావిధియును కలదని చెప్పంబడినది.

అరబిక్ అంకెలు(Arabic Figures)- అరబిక్కు అంకెలు ఆంగ్లమున సర్వసాధారణముగ వాడఁబడుచున్నవి. ఇవి నిజమున అరబ్బీదేశపు అంకెలుకావు. ఆప్రాంతవాసులగు భరతదేశస్థులు కనుఁగొని వాడుకొనుచుండ నరబ్బు లవలంబించి రఁట. వారినుండి పాశ్చాత్యులు గైకొని ఈపేరిడిరఁట.

అరబ్బీదేశము (Arabia) — ఈదేశము ఇసుకయెడారులమయము. దీనిని స్వదేశస్థులు జజీరా ఆలరబా యనెదరు. మహమ్మదీయ మతస్థులకు సుప్రసిద్ధ యాత్రాస్థలములగు మక్కానగరము, మదీనానగరము, కాఫీగింజల వ్యవసాయ మితరదేశసీమలకుం గల్గించిన మోఛాపురము లీదేశములోనివే. మదీనా పట్టణమును అల్మదీనాతున్నబీ యనెదరు. అనఁగా మహాబోధకుని నగరము అని యర్థము. మక్కాయందు కాబా యనంబడిన బైతుల్లా దేవస్థానమును, జెంజెంబావియుఁ గలవు. ఈదేశప్రజ లరబ్బులనఁబడుదురు. ఇంచుమించు ౧౨౦౦౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యమని అంచనావేయఁబడినది.

అరబ్బీ (అరేబియా) దేశపు సామెతలు — అప్పుడప్పుడు సంభవించే సావకాశములు, ఆకాశమునందలి మేఘములవలె సంతరించునవియేగాని నిలచియుండునవికావు. కుక్కరుపునైపు దారిలోనికిదారి, నక్కరుపు నైపు శ్మశానమునకు దారి. కోపమును స్వాధీనముంచుకొని నడపినపని పరిపాలన వంటిదే. కోపము మనస్సునందలి యగ్నిజ్వాల. కోపము వినాశమునకు లోంగి పోవును. కోర్కెలను దూరముగా నుంచుట యైశ్వర్యముల మూలము. ధనమునకు దాపరికము, విద్యలకు వెల్లడింపు. ధనమువాడితే తరిగిపోవును; విద్యాజ్ఞానములు వాడితే వృద్ధిఁ బొందుతవి. నీ జన్మకాలములో ఒక దినము, నీ జీవచరిత్రలోని ఒక పుట. నీవు చేయవలసిన గొప్ప యుద్ధము నీతోనేయని ఎఱుంగుము. పశ్చాత్తాపము కల్గుట కాదు వాలు, పాపకార్యములు మానుటయే. పశ్చాత్తాపమువల్ల వచ్చే చల్లని కన్నీరు, నేత్రముల కారోగ్యముం గల్గించును. ప్రపంచము పీనుగవంటిది, దానిని అనుభవించ గోర్కెగలిగినంతవరకు మనుజులు నక్కలవంటివారే. ప్రార్థన మతమునకు స్తంభమువంటిది. బాణము వంకరగానుండుట శరము సరిగా తగులుటకు, బలముగా పోవుటకు నని యర్థము. మనస్సున జ్ఞానమే లేకుండెనేని, శరీరమున నేత్రము లుండిన ప్రయోజనమే యుండదు. ముండ్లచెట్ల బంక చాలాశ్లేష్మము; పటుత్వముగలది. రాత్రికలిగే భయము పగలుండదు. లోభి వర్షముకురియని వేసవిమేఘమువంటివాఁడు. సామెతలు మాటలలో దీపాలవంటివి.

అరవదేశపు లిపులు — ౧. అరవలిపి, ౨. గ్రంథాక్షరలిపి, ౩. తుళులిపి, ఇవి

చేరలిపి సంబంధములు. చేరదేశ వైభవ కాలము క్రీ. శ. 3 శతాబ్దము మొదలు 8 శతాబ్దము దనుకనని యెరుంగునది. ఇప్పటి మైసూరు, కోయంబత్తూరు, దక్షిణమళయాళము, కొచ్చిన్ రాజ్యము, తొండైమండలము లేక తొండైనాడులం గల్పుకొనిన యావత్తు దేశము, చేరదేశమై తమిళ వైభవముతో దనరుచుండినది. చేరలిపి, రెండుశాఖలు గలది. అందొకటి చెన్నపురిప్రాంతసీమయగు తొండైమండలమునం దెక్కువ ప్రచారముం గల్గియుండెను. ఇప్పటి యరవలిపి కిదియె మాతృక. ఈసీమ చేరభూపతులకు సామంత రాజ్యముగ నుండెనట. చేరలిపి రెండవ శాఖ. మైసూరు, కొడగు ప్రాంతసీమలందు ప్రచారమునందియుండి క్రీ. శ. ౮౭౭ ప్రాంతములందు చోళులాసీమల నాక్రమింప, వాడుకం దొరంగి నశించినదిగఁ జెప్పంబడినది. అరవలిపి యందక్షరములు తక్కువ. క, ఙ, చ, ఞ, ట, ణ, త, న, ప, మ, అనునవి అనగా వర్గాది, వర్గాంతాక్షరములుమాత్రము కలవు గాన సంస్కృతపద మరవవ్రాతయందు వ్రాయుట తటస్థించుతరి గ్రంథాక్షరములతో వ్రాయుచుందురు.

అరవదేశమున వర్షపాతము — అనినెల పదియవదినమున, ఆడినెల ఎన్మిదవ దినమున, ఆవనినెల ఆరవదినమున, పెరటాశి నెల నాల్గవదినమున, అల్పిశినెల రెండవ దినమున, కార్తికనెల మొదటిదినమున, సూర్యోదయకాలముల తుషారము లేక చినుకులు గల్గినతావులందు ఆసంవత్సరము మంచివర్షములు కురియునని, అరవదేశమునం దొకవాడుకగలదు.

అరవభాష వ్యాకరణము — తమిళభాష వ్యాకరణము చూడుఁడు.

అరవసంగములు — తమిళసంగములు చూడుఁడు.

అరవదేశపు సామెతలు అందవికారపు మొగమున కద్దమేమిచేయును? అథమున కైశ్వర్యము గల్గిన అర్ధరాత్రి వేళ గొడుగు తెమ్మన్నాడట. అధికముగాతింటే అమృతమైనను విషమగును. అరగఁదీసిన గంధపుచెక్క తరుగుంగాని వాసన గోల్పోవునది కాదు. అరిచేకుక్క వేటకు పనికిరాదు. అల్లరిచేసే పిల్ల కనఁటిపండు చూపినట్లు. ఆడి నెలలో ఆకులు రాలిపోయినట్లు. ఇద్దఱు సవతులున్నయింట్లో అగ్నిహోత్రం వేటే ముట్టించనక్కరలేదు, అది తనంతటతానే అంటుకుని ప్రజ్వలించును. ఎండిపోయిన చెట్లెన్నటికి చిగిర్చేవికావు. ఏనుఁగ నెక్కిన వాఁడు దిడ్డిగంతలో దూరగలఁడా? ఓర్వలేని తనమునకు హృదయవేదన ప్రథమశిక్ష. కనుపాపలలోనిదోషము కంటికెట్లగుపడును? కుక్కలున్నచోట దెబ్బలాటలు సిద్ధమే. కోతలకాలంలో ఎలుకకేడుగురుభార్యలున్నా పరవాలేదు. గద్దకెదురుగానున్న పాము. గాలిపాటుచూచి ధాన్యమెగరబోయవలెను. గుడిలోపుట్టి పెరిగినపిల్లి దేముడికి జడియునది కాదు. గొడ్డలికామ స్వసంఘ శత్రువు. గొర్రెలమంద తడిసిపోయినదని తోడేలేడ్చినట్లు. తక్కిన అవయవములకన్న తల ఎక్కువ ప్రధానమైనది. తప్పుకు రాజదండనమవునో కాకపోవునోకాని దేవుని దండన తప్పనిది; కాని అదిఆలస్యము. తలనొప్పి వచ్చినదని తలగడమారిస్తే తగ్గునా? త్రాగుబోతుల యిళ్లన్నీ దారికడ్డపుయిళ్ళే. తింటేనేగాని ఆకలితీరునా? తెల్లకాకులుండవు. నమ్మకమున్న ఔషధము నాఁటికే గుణమిచ్చును. నక్కపిల్లకు అరవడం నేర్పనక్కరలేదు. నిండు

కుండలు తోణకవు; వెల్తివే తోణకుటం. నిల్వచేసినదూక గడించే రెండుహావాయి లంతటిది. [illegible] లుక పులిపిల్లయితే గోర్లుండవావమి ? పెట్టెలో నున్న ంతకాలం [illegible]చు నెవ్వడిగానేయుంచుచు. దుష్టబుద్ధికి ద్రోహచింతను మంకులు-డవు. బయట వ్యర్థుడైనవా డింటా వ్యర్థుడే. భయంకరుడైన మహాత్ముడు ప్రబలమైన దొంగయే. మంగలిబాలునకు మనిషి వెంట్రుక లబ్బురమా? యజమానిమాడనిచేను ఎంతపెరిగినా నిష్ఫలమే. మోగడమ్రింగే వారికి వెన్నవచ్చుటెట్లు? రాజాధిరాజైనా తల్లిదండ్రులకు కుమారుడేయగును. వెయ్యి అబద్ధాలాడి వెంకటేశ్వరపెరుమాళ్ల నారాధించినసరి. స్వర్గమునకుపోతూ చంకను ఏకులరాట్టమెందుకు ? శ్మశానవైరాగ్యం సావిట్లోకి తిరిగివచ్చేవరకే. సాహసం లేని వాడికి కత్తి సరిగా తెగదు. హస్తిమశకముల తారతమ్యము.

అరసున్న — అరసున్నయనగా ఖండబిందువు లేక అర్ధానుస్వారము. ఇది కేవలము ఆచ్ఛికశబ్దములయందు మాత్రమేగల యపూర్వసంజ్ఞ. దీనికి ధ్వనిలేదని కొందరందురుగాని అది పొరపాటు. ఒకవిధమయిన అనునాసిక ధ్వని యీసంజ్ఞయందు ద్యోతకమగుచున్నది. పోఁగు = దారము అను నర్థమిచ్చు శబ్దము పోన్గు అనుదానికి దగ్గరగానుండు అనునాసికధ్వనితో నుచ్చరింపఁ బడుచున్నది. పోగు అని పకార ఓకారగకార ఉకారములు మాత్రమేయుచ్చరింపఁబడుచుండుటలేదు. ఒకే యక్షరములుగల పదము లర్ధబిందుసహితములై యొకయర్థమును, రహితములై వేఱొక యర్థమునుఇచ్చునవి యచ్చ తెనుఁగు నందనేకములుగలవు. ఉదాహరణము వీఁడు = సర్వనామము [illegible]గామము; నాఁడు = ఆదినము, [illegible] = [illegible]. [illegible]క = రా[illegible]; కలుగు = ఉండు, కలుఁగు = రంధ్రము మొదలయినవి. ఈ యర్ధబిందువు సాధారణముగా నచ్చ తెనుఁగు శబ్దములయందుఁ బహువచనములకుముందే కానఁగుచున్నది. ఇది సిద్ధము సాధ్యము అని రెండువిధములుగా నుండును. పూర్ణబిందువువలెనే శబ్దముఁ[illegible]

[illegible] సిద్ధము: ఉ॥ కలఁత, కడఁక, పూఁత, ఈఁదు. మొదలయినవి. శబ్దమునందు స్వతస్సిద్ధముగా లేక వ్యాకరణకార్యములగు సంధి మొదలగు [illegible]నివలన వచ్చినది [illegible]ధ్యబిందువు. ఉ॥ [illegible], గోవ్రుఁదో [illegible]ని మొదలయినవి.

హ్రస్వముమీఁది యరసున్న వైకల్పికముగా నిండుసున్న యగునుగాని, దీర్ఘముమీఁది యరసున్న యెన్నఁడును నిండుసున్న గాదు. నాలుగైదు సంవత్సరముల క్రిందటి శాసనలిపులలో వ్రాతయం దరసున్న వ్రాయఁబడియున్నను ఉచ్చారణయందు నిండుసున్నగానే యుచ్చరింపఁబడుట చూచుచున్నాము. గుంటూరు మండలము, రాయలసీమ మొదలగు ప్రదేశములయందు కొన్ని గ్రామములలో నిప్పటికిని కొన్ని తెగలవారిచే నరసున్న నిండుసున్నగానే యుచ్చరింపఁబడుచున్నది. ఉదా॥ వచ్చిచూడఁగా అనునది చూడంగాయనియు వేంచేసియుండఁగా యనునది ఉండంగా యనియు నుచ్చరింపఁబడుచుండుట మనము వినుచున్నాము. అరసున్న చేర్చుటవలన నొక్కొక్క శబ్దమున ననేకములగు రూపములు కలుగుచున్నవి. ఉదాహరణము: కలఁగు ధాతువునుండి కృదంతరూపము కలఁగుఁడు అని వచ్చుచున్నది. దాని కెన్నివిధములగు రూపాం

తరములు వచ్చుట కవకాశమున్నదో చూడుడు. కలఁగుడు, కలంగుడు, కలఁగుండు, కలంగుండు అన్ని రూపములకును కలఁతయనియే అర్థము. దక్షిణహిందూదేశపు భాషలయందుఁగాని, ఉత్తరాదిభాషలయందుఁగాని నాసధ్వనికి (Nasal Sound) ప్రత్యేకముగా నొకయక్షరము,ఒక తెనుఁగుభాషయందేగాని మఱియేభాషయందును గానరాదు. అనునాసికధ్వని యన్నిభాషలయందును గలదుగాని ఆంధ్రమునందువలె దానికి ప్రత్యేకాక్షరములేక అక్షరసంయోగమువలన కలుగుచున్నది. ఆధునికాంధ్ర గ్రంథములయందు ప్రస్తుతపు నవీనకవులలోఁ గొంతమంది నిరర్థకమని యర్ధానుస్వారమును విసర్జించి కబ్బములల్లుచున్నారు. అది వారికి సాహిత్యమునందుఁగల సంకుచిత దృష్టినే తెలుపునుగాని, అర్ధానుస్వార మెన్నఁటికైనను వ్యర్థమయినది కానేరదు.

అచ్చతెనుఁగు మాటలలో అఁట, ఇఁక, చుఁడు మొదలగువానియం దర్ధానుస్వారము కలదు. ఇది పూర్వోక్తసూత్రము ననుసరించి వైకల్పికముగా నిండుసున్నయగును. కొన్ని కొన్ని శబ్దములయందు సిద్ధముగానున్న పూర్ణబిందు వట్లే యుండుంగాని అది ఖండబిందువు కానేరదు. అట్లే దీర్ఘాక్షరములమీఁది ఖండబిందువును పూర్ణబిందువు కానేరదు. వాఁడు, నాఁడు, నేఁడు అను వానిమీఁది యర్ధానుస్వారమట్లేయుండును. ఈసూత్రమునుబట్టి ప్రాతాదుల తొలియచ్చుమీఁది వర్ణంబులకెల్ల లోపంబు బహుళము, లుప్తశేషంబునకు పరుషసరళంబులు పరమగునపుడు నుగాగమం బగును. ద్రుతముమీఁది పరుషములు సరళములగును. ఆదేశ సరళంబులకు ముందున్న ద్రుతంబునకు బిందుసంశ్లేషంబులు వైకల్పికముగానగును. అను సూత్రచతుష్టయ ప్రయోగమువలన సిద్ధించిన ప్రాఁజదువు, లేఁజిగురు మొదలగువానియందలి యరసున్న యట్లేయుండునుగాని ప్రాంజదువు, లేంజిగురు అనురూపనిష్పత్తి చేయుటకు వీలులేదని చిన్నయసూరి పల్కియుండెను.

అర్ఘలక్షణ పరీక్ష — (కాలవిజ్ఞానము చూడుఁడు). ౧౮. అర్ఘలక్షణపరీక్ష - అర్ఘమన వెలయని యర్థము. పండినవి, ప్రజలకవసరమగునవి, వర్తకమున కాధారమగునవి యగుసరకుల ధరలంగూర్చి పరీక్షించుటయని భావము. సంవత్సరమునందలి పౌర్ణములు, అమావాస్యలం దీపరీక్ష యొనర్తురు. పౌర్ణమి - గత పౌర్ణమినుండి సరిగా ముప్పది దినములకు గల్గిన ధరలు సమముగానుండును. ఒకరోజు తక్కువయైన ధరలుతక్కువయగును. ఒకరోజెక్కువయైన ధర హెచ్చియుండును. పౌర్ణమిని మీనరాశియం దైదుగ్రహములుండిన ప్రజాపీడనమనియు, ఆదినమున శుభగ్రహములు చూచిన సుభిక్షమనియు ఆచంద్రుని పౌర్ణమియందు క్రూరగ్రహములు వీక్షించునేని ధరలు పెరిగిపోవునని చెప్పఁబడినది. ఇంక దర్శ (అమావాస్య) యందు ఇంద్రధనస్సు కల్గుటయు, పరివేషము కల్గి అందు (సూర్యపరివేషము) నల్లనిరేఖలుండుటయు, దశవర్ష ధాతువులు అమావాస్యయందు గల్గియుండుటయు సుభిక్షకరము. ఇతరదినములం దివి సంభవించుట దుర్భిక్షకరము. ౧. చైత్రమాసము — పౌర్ణమి-రాత్రి తుంపరవాన, ఉరుము, ధూమ్రముగు పరిధి, పొగవలెనున్న మబ్బు, పశ్చిమమున నింద్రధనస్సు, వీనిలో నేదైనకల్గిన ధాన్యము ప్రత్తి ధరగల్గియమ్ముడును. అమావాస్య — రవి ఈదినమున వృషభప్రవేశమైనను, అమా

వాస్యనాటి చిహ్నములు తీర్చినను పంటలధికమై, కందమూలాదులు పండియుండును. ౨. వైశాఖమాసము:- పౌర్ణమి- పౌర్ణమి నాటి చిహ్నములు తీర్చియుండిన ప్రత్తి, కుసుమధాన్యములు, పెసలు, వాసనద్రవ్యములు ధరలఁగల్గియుండును. అమావాస్య- నాఁడు సూర్యుఁడు మిథునప్రవేశ మగుట, అమావాస్య చిహ్నములు తీర్చియుండుట గల్గిన పిప్పలి మొదలగు రసవర్గపదార్థములు చౌకయైయుండునని రత్నాకరుఁడు చెప్పెను. 3. జ్యేష్ఠమాసము:- పౌర్ణమి- పౌర్ణమి లక్షణములు తీర్చిన ధాన్యము ధరగల్గియుండును. అమావాస్య-చిహ్నములుతీర్చిన ధాన్యములు సమృద్ధిగాఁబండును. ౪. ఆషాఢమాసము:- పౌర్ణమి చిహ్నములు తీర్చిన గోధుమలు, రాగులు,యవధాన్యము ధరలుకల్గియుండును. అమావాస్య చిహ్నములు తీర్చిన నేయి, నూనె, తేనె, చందనము ధరగల్గియుండును. ౫. శ్రావణమాసము:- పౌర్ణమి- రాత్రియందు పౌర్ణమిచిహ్నములుతీర్చిన నూనె, కందమూలములు ధరగల్గియుండును. అమావాస్య- అమావాస్యచిహ్నములు తీర్చుటయు, చంద్రసూర్యులు కూడియుంటయు, బంగారము, వెండి, మణులు, ఏనుగులు, గుఱ్ఱములు వెలలు గల్గియుండును. ౬. భాద్రపద మాసము:- పౌర్ణమి- పౌర్ణమి చిహ్నములు తీర్చిన సీసము, గంధకము, ఆయుధములు, పెట్లుప్పు, ధరలుకల్గియుండును. ఇది యుద్ధసూచకము. అమావాస్య-చిహ్నములుతీర్చిన జొన్నలు, లోహములు ధరగల్గియుండును. ౭. ఆశ్వీజమాసము - పౌర్ణమి - పౌర్ణమి చిహ్నములు తీర్చిన గోధుమలు, బెల్లము, వరిగెలు, నువ్వులు ధరలుగల్గి యుండును. అమావాస్య - గుర్తులు తీర్చిన నూలు, కంబళ్లు, కుంకుమపూవు మున్నగు రసవర్గములు ధరలుగల్గియుండును. ౮. కార్తీకమాసము:- పౌర్ణమి- పవడములు, కంబళ్ళు, నల్లధాన్యములు, బంగారు ధరలుగల్గి యుండును. ము. అమా స్య- చిహ్న తీర్చినను వృశ్చికరాశియందు రవి [illegible]ండుటయు కందమూలాదులు రత్నములు ధరలంగల్గియుండును. మార్గశీర్షమాసము- పౌర్ణమి - చిహ్నములు తీర్చినచో పంచదార, తేనె, నెయ్యి, [illegible] ధరలం గల్గియుండును. అమావాస్య- ధన్సు ప్రవేశమున ఆకాలమున అమావాస్యచిహ్నములు తీర్చుటయు గల్గిన శంఖులు, పవడములు, ముత్యములు, కుంకుమపూవు ధరలు గల్గియుండును. ౧౦ పుష్యమాసము:- పౌర్ణమి- రాత్రి పౌర్ణమి చిహ్నములుతీర్చిన పోకలు, తగరము, రంగులు, వాసనద్రవ్యములు ధరలుగల్గియుండును. అమావాస్య- మకరమందైనను, కుంభమందైనను రవిప్రవేశించుటయు నత్తరి నమావాస్య చిహ్నములు తీర్చుటయు గలిగిన ధాన్యము, లోహములు ధరలు గలిగి యుండును. ౧౧. మాఘమాసము:- పౌర్ణమి- చిహ్నములు తీర్చునధాన్యము, రసవర్గములు ధరలు గలిగియుండును. అమావాస్య - మీనరాశియందు సూర్యుఁడుండుటయు నత్తరి నమావాస్య చిహ్నములు తీర్చుటయుఁ గల్గిన కందమూలములు, ఇనుము, అనుములు, రసవర్గములు, ధరలు గలిగి యుండును. ౧౨. ఫాల్గుణమాసము: - పౌర్ణమి - పౌర్ణమి నాఁడుండవలసిన చిహ్నములుతీర్చిన గంధకము, కంచు, కందమూలములు ధరలంగల్గియుండును. అమావాస్య - అమావాస్య నాఁడుండవలసిన చిహ్నము లేయుండి తీర్చి

నేని దవనమను ధాన్యము వెల హెచ్చుగ నుండును. ఈయమావాస్యయందు పాపగ్రహ కూటమి ధరల తగ్గుటకు గుర్తనియు శుభగ్రహకూటమి ధర హెచ్చుటకనియు నిటుల కొట్టదైవజ్ఞుఁడు చెప్పియున్నాఁడు.

అర్ఘ్యమూలకుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (అమలకుల చూడుఁడు.)

అర్చికపర్వతము — వైడూర్యపర్వతము

అర్చిరాదిమార్గము — అద్వైతమతమున సగుణబ్రహ్మోపాసకులు బ్రహ్మలోకమునకుం బోవుమార్గమనియు, సూర్య, చంద్ర, విద్యుల్లోకములగుండా జనునదియనియుం జెప్పఁబడినది. (మార్గములు చూడుఁడు).

అర్జునుఁడు (పాండవ మధ్యముఁడు) — పాండవ మధ్యముని తండ్రి పాండురాజు. తల్లి కుంతీదేవి. ఈమె భర్తయనుజ్ఞవడసి, ఇంద్రునివలన నీతనిం గనెనని చెప్పఁబడినది. సోదరులు పాండవులు. గొప్ప నేర్పరి. విలువిద్యావిశారదుఁడు. చీఁకటియందు విలువిద్య నెరప గలవాఁడు. శివునిఁ దపంబున మెప్పించి పాశుపతాస్త్రమందినవాఁడు. భారతయుద్ధమున శ్రీకృష్ణుఁడీతనికి భగవద్గీత యను కర్మయోగ ముపదేశించెను. ఈతనికి ద్రౌపదివలన శ్రుతకీర్తి యను సుతుఁడును (ఈతఁడు పాండవులలోనివాఁడు. అశ్వత్థామ ఈతఁడు నిద్రించుతరి చంపివేసెను) పాండ్యరాజ పుత్రికయగు చిత్రాంగదవలన బభ్రువాహనుఁడను సుతుఁడును, కృష్ణ సోదరియగు సుభద్రవలన నభిమన్యుఁడనువాఁడును ముగ్గురుసుతులు కలరు. పాండవు లైదుగురు సోదరులే. అర్జునుని ధనస్సునకు గాండీవమనియు, శంఖమునకు దేవదత్తమనియుం బేరులు. అర్జునునకు- ౧. అర్జునుఁడు, ౨. ఫల్గుణుఁడు, ౩. పార్థుఁడు, ౪. కిరీటి, ౫. శ్వేతవాహనుఁడు, ౬. భీభత్సుఁడు, ౭. విజయుఁడు, ౮. కృష్ణుఁడు, ౯. సవ్యసాచి, ౧౦. ధనంజయుఁడు అని పది బిరుద నామములు కలవు. అతనికి బృహన్నలుఁడని అజ్ఞాతవాసనామము. (జావా ద్వీపమున నరునిగూర్చిన దురభిప్రాయము చూడుఁడు).

అర్జికియానది — ఇది విపాశా (బీయాస్) నది. పాంచాలదేశము చూడుఁడు. అరాష్ట్రదేశము చూడుఁడు. దశపవిత్ర ప్రవాహములు చూడుఁడు.

అర్జునీదేవి — బాణాసురుని కుమార్తె. (బాణాసురుఁడుచూడుఁడు).

అర్జునీనది (ధబలా) — బాహుదా లేక ధబలానది కిది పూర్వనామము. దీనినే అర్జునీనది యనుచున్నారు.

అర్ణవగోత్రము — ముద్గలగణము చూడుఁడు.

అర్థకుఁడు కవి— కవి కవులుచూడుఁడు.

అర్ధకూర్మాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి మోఁగాళ్లు నేలకుఁ దగులునట్లును మడమలు పిరుదులకు తగులులాగునను కాళ్లుమడిచి మఠముపైచుకొని కూర్చుండి అల్లేముందుకు వంగి బోర్లపరుండు రీతిని మోచేతులు మోకాళ్లకుం దగిల్చి యానించి అరచేతులతో నోటిని మూసినటుల ముందుకు వంగి యుండుట. ఇందువలన శ్వాసగతి తగిలి ఇంద్రియములు స్వాధీనమగునని చెప్పబడినది.

అర్ధకృచ్ఛవ్రతము — ఇదియొక వ్రతము. ఒక దినము సాయంకాలమునం దొకదినము

తెల్లవారుఝామునందు భుజించుటయు, రెండుపక్షములు తానడుగకుండ నితరులు పెట్టినవి భుజించియుండుటయు, రెండుపక్షము లుపవాసముండుటయు నిందుచేతురు.

అర్థగంగానది — దక్షిణదేశమందలి కావేరీనది కీపేరుగలదని హరివంశము ౧ వ అధ్యాయమునఁ జెప్పఁబడినది.

అర్థచంద్రాగ్రము — బాణాగ్రములు చూడుఁడు.

అర్థచంద్రహస్తము — హస్తాభినయము చూడుఁడు, భరతశాస్త్రము చూడుఁడు.

అర్థజరతీయన్యాయము — ఇది చాల సంశయగ్రస్తమగు వాడుకలుగలది. తరుచుగ నేపనియందును స్థిరచిత్తములేక చేయు ప్రయత్నములకీన్యాయమునువాడుచున్నారు.

అర్థపంచక నాటకము—ఇది మన్మథుం గూర్చిన యొకనాటకము. ఇందలి యైదంకములలోను వరుసగ చింతాయోగ, సమారంభ, వ్యాపార, హేతుదర్శన, అభీష్టలాభములు వర్ణింపఁబడియున్నవి. కవి యెవ్వరో తెలియదు గాని దక్షిణదేశస్థుఁడై యుండవలయును. తంజావూరు మండలములోని తిరుక్కణ్ణపురమను విష్ణుక్షేత్రము కలదు. అందు శౌరిరాజప్పెరుమాళ్లకు దేవస్థానమున్నది. శివ నేత్రాగ్నిచే భస్మమై తనశరీరముం గోల్పోయిన మన్మథుఁడు, శౌరిరాజప్పెరుమాళ్ గర్భంబున పుత్త్రుఁడై జన్మించెనట. పుట్టిన పదియవనాఁడే శంబరాసురుఁ డా బాలుని సముద్రమునఁ బారవైచెనట. వాని నొకచేపమ్రింగి శంబరుని సేవకులచేఁ బట్టువడ, దానింగోసి యందలిబాలునిజూచి శంబరుని కూతురు వానింజాగ్రతగఁ బెంచుచుండెనట. (ఇట శంబరపుత్త్రిక రతీదేవి యవతారమని చెప్పఁబడినది). ఆబాలుఁడును పెరిగి శంబరాసురుంజంపి యాతని పుత్త్రికం బరిణయమయ్యెనట. ఆశౌరిరాజప్పెరుమాళ్ దేవస్థానపు మహిమం దెలుపనెసంగతి యిందు వ్రాయఁబడినది.

అర్థపంచకము — జీవము, ఈశ్వరుఁడు, ఉపాయము, ఫలము (లేక పురుషార్థము), విరోధము అనునవి యైదు అర్థములు. మరల నివి యైదును, ఒక్కొక్కటి యైదేసి తెరంగులుగనుంట నన్నియు నిరువదియైదగును. ౧. జీవము- ఇది నిత్యము, ముక్తము, కేవలము, ముముక్షువు, బద్ధము నని యైదు తెరంగులు. ౨. ఈశ్వరుఁడు - పరము, వ్యూహము, విభవము, అంతర్యామి, అర్చ యని ఈశ్వరునియందలి పంచప్రాకారములు. 3. ఉపాయము- కర్మయోగము, జ్ఞానయోగము, భక్తియోగము, ప్రపత్తియోగము, ఆచార్యాభిమానయోగమునని పంచోపాయయోగములు. ౪. ఫలము - ధర్మము, అర్థము, కామము, కైవల్యము, మోక్షము లనునవి పంచపురుషార్థ ఫలితములు. ౫. విరోధము- స్వస్వరూపవిరోధము, పరస్వరూప విరోధము, ఉపాయ విరోధము, పురుషార్థ లేక ఫలవిరోధము, ప్రాప్తివిరోధము నని యైదు విరోధములు. ఇవి విశిష్టాద్వైత వైష్ణవధర్మమున చెప్పఁబడినవి.

అర్థపతాకహస్తము — హస్తాభినయము చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

అర్థపాదాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. ఒంటికాలున నిలిచి, రెండవకాలిమడమను మొదటికాలి మోకాలువద్ద నానించి, చేతు

లను హృదయముకడ జోడించుట అర్థపాదాసన మనంబడును. దీనియభ్యాసమున శరీరము బలపడుట, యుచ్ఛ్వాసగతి తగ్గుటయు సంభవించునని చెప్పఁబడినది. ఇది వామార్ధపాదాసనమనియు, దక్షిణార్ధపాదాసనమనియుం ద్వివిధములుగ నాచరింపఁ బడుచున్నది. ౧. వామార్ధపాదాసనము - కుడికాలివ్రేళ్లపైనాని మడమంబైకెత్తి పిరుదుక్రిందనానించి కుడిమోకాలిపై ఎడమమోకాలి నదిమి బంధించి చేతులను వెనుకనేలనాని కూర్చుండుట వామార్ధపాదాసనమనియందురు. ౨. దక్షిణార్ధపాదాసనము- ఎడమకాలివ్రేళ్లపైనాని మడమంబైకెత్తి పిరుదుక్రిందనానించి ఎడమమోకాలిపై కుడిమోకాలి నదిమి బంధించి చేతులను వెనుకనేలనాని కూర్చుండుట దక్షిణార్ధపాదాసనమనియు నందురు. దీని యభ్యాసమున శ్వాసగతి మందగించునని చెప్పఁబడినది.

అర్థము సరిగాలేని మాటకన్నీ అపార్థములే — ఆంధ్రలోకోక్తి.

అర్థలేఖి గోత్రము — పీతహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

అర్థలౌకికన్యాయము — శబ్దార్థము లోకవాడుకనుండియే తెలియును. ఇది పిల్లి, ఇది కుక్క, ఇది కాగితము అను జ్ఞానము లోకమున, అందరు ఎట్లు వాడుచుందురో తాను నట్లే వాడవలయునని భావము.

అర్థవశాద్విభక్తిపరిణామము:- విభక్తులు ఎనిమిది వాడుకయందున్నవి. అవి ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థి, పంచమి, షష్ఠి, సప్తమి, సంబోధన యని. ఇవి శబ్దముయొక్క అర్థమునుండియే ఏర్పడును అని భావము. సంస్కృతలోకోక్తి.

అర్థవైశాసన్యాయము — సగముం జంపి సగముచంపక వదలుట యని యర్థము. ఇచట భావము ద్వివిధము. ౧. సగము చంపిన, తక్కినసగమును వేఱుగఁ జంపనక్కఱ లేదనియు, అదే చచ్చుననియు నొకభావము. ౨. సగముచంపిన తక్కిన సగము (చావక యుండినచో) మిగుల బాధకరమనియు నొక భావము.

అర్థశక్తిమూల — లక్షణ చూడుఁడు.

అర్థశవాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. భూమిపై వెల్లకిలపరుండి కాళ్లనుమడచి పాదములను పిరుదులక్రిందకు వచ్చునట్లుంచి రెండు చేతులను హృదయకడ జోడించుట. దీని యభ్యాసమున మలబద్ధము నివారణమగునని చెప్పఁబడినది.

థశాస్త్రము అర్థమన పొందఁబడునది లేక ప్రయోజనముగలది యని భావము. ఒక వ్యాపారమునఁ గొంత ధనము వెచ్చించియు లేక ఒక కార్యమునఁ గొంత శ్రమచేసి ప్రయత్నించియుఁ బొందు ఫలితమున కర్థమనిపేరు. ఇట్టి అర్థములు పలుతెరంగులుగ నుండును. వేర్వేరు కార్యములందు వేర్వేరు రూపముల ఫలములు గల్గెడిని. మఱియు నటులఁ బ్రయత్నించిన గలుగు ఫలితములు లాభరూపమునఁ గాని, నష్టరూపమున గాని యుండవచ్చును. అట్టి ఫలితము లన్నియు అర్థములే. వానింగూర్చి తెలుపువిద్య కర్థశాస్త్రమని పేరు. ఈ అర్థవిద్యను కొందరర్థవేదమనియు వాడియున్నారు. వేదములు ౪, వేదాంగములు ౬, ఉపవేదములు ౪, ఉపాంగములు ౪ మొత్తము పదునెన్మిది విద్యలుగఁ బరిగణింపఁ బడుచున్నవి. అందీ

అర్థవిద్య ప్రధానవిద్యయనియు, దీని పరిణామములు తక్కినవనియు, పెక్కండ్రర్థశాస్త్రవేత్తలు నుడివిరి. దీని నాంగ్లమున Science of Wealth అనియు, Political Economy అనియు, Science of Practical Life అనియు నందురు. దీని నెరుంగుట అన్నివృత్తులవారికిని రాజ్యకార్యనిర్వాహకులకు నవసరమేయగును. సర్వవిద్యాధిపతియగు పరమేశ్వరుఁడు విష్ణుదేవునకును, ఆతండు బ్రహ్మకును, బృహస్పతికి నుపదేశించెనని చెప్పఁబడినది. బృహస్పతి ఇంద్రునకును, మరీచునకును నుపదేశించెనట. మరీచి భృగువున కుపదేశించెనట, నాతండు పెక్కండ్ర ఋషులకిచ్చెనట. నానాఁటి కిది వ్యాపించి, నీతిగఁ దనరి, నీతిశాస్త్రమనియు పేరందెనట. ఇప్పటికి నీతిశాస్త్రమని పేరందియుండిన అర్థశాస్త్రము, ఆదియందుఁ బెక్కండ్రచే గ్రంథములుగ రచింపఁబడ నారంభమయ్యెను. ఇందు ధర్మార్థ కామమోక్షములు నాల్గును దెల్పఁబడియుంట ధర్మభాగమును స్వాయంభువమనువు గైకొని మనుస్మృతిగ రచించెనట. అర్థశాస్త్రభాగమును బృహస్పతి గైకొని యొక గ్రంథమును, ఆయననుండి యుపదేశమందిన ఇంద్రుఁడొక అర్థశాస్త్రగ్రంథమును రచించిరి. కామశాస్త్రభాగమును నందికేశ్వరుఁడు గైకొని యొక గ్రంథము రచించెను. మోక్షశాస్త్రభాగమును సనకసనందనాది పెక్కండ్రు ఋషులు గైకొనిరి. మనకుం బ్రస్తుతమగు నర్థశాస్త్రభాగము బృహస్పతి రచించిన గ్రంథము మూఁడువేల అధ్యాయములుగను, ఇంద్రుఁడు రచించినది ఐదువేల అధ్యాయములుగను చెప్పఁబడినది.

శుక్రాచార్యుఁడు ఔశనస మనుపేరున వేయి అధ్యాయముల గ్రంథము రచించినటులం దెలియుచున్నది. ఇతరులగు కొందఱర్థశాస్త్రవేత్తలు చాలతగ్గించి మున్నూరధ్యాయముల పరిమితికిం దగ్గించిరట. అంగదేశాధీశుండగు వశిష్ఠమహారాజు కాలమున నర్థశాస్త్రవేత్తగనుండిన కామందకుఁడనునాతఁడు వేయిశ్లోకముల పరిమితి నొక గ్రంథమును, దండనీతిశాస్త్రమనుపేర సూత్రములుగ రచించెను. దీని నిప్పుడు కామందకమనుపేరునఁ బిలుచుచున్నారు. ఇం దిరువది సర్గలుకలవు. ౧. ఇంద్రియజయాధ్యాయము ౨. విద్యాసముద్దేశములు, ౩. ఆచార్యవ్యవస్థ, దండనీతి, ౪. సప్తప్రకృతిభాగము, ౫. సేనాధర్మములు, ౬. కంటకశోధనవిధులు, ౭. ఆత్మరక్షణవిధులు, ౮. మండలవికల్పము, ౯. సంధివికల్పము, ౧౦. విగ్రహవికల్పము, ౧౧. యానవిధులు, ౧౨. మంత్రవికల్పములు, ౧౩. దూతవికల్పములు, ౧౪. ప్రకృతివ్యసనవిభాగములు, ౧౫. రాజవ్యసనభేదములు, ౧౬. యాత్రావిధులు, ౧౭. స్కంధావారనివేశవిధులు, ౧౮. ఉద్యోగవిధులు, ౧౯. యుద్ధసన్నాహవిధులు, ౨౦. వ్యూహవిభాగాదులు. పిదప కౌటిల్యుఁడను విప్రుఁడొకయర్థశాస్త్రగ్రంథము రచించెను. దీని నిక్కాలమున కౌటిల్యుని అర్థశాస్త్రమనుచున్నారు. ఈతనికి విష్ణుగుప్తుఁడనియు, మల్లనాగుఁడనియు,చాణక్యుఁడనియువాడుక నామములు కలవు. ఈయర్థశాస్త్రవేత్త గొప్పరాజతంత్రజ్ఞుఁడు. కలియుగమునయుధిష్ఠిరశకము ౧౦౧౫ ప్రాంతముననుండినవాఁడు. ఈకౌటిల్యుని అర్థశాస్త్రమే వాడుకయందున్న గ్రంథము. కామందకము, కౌటిల్యుని యర్థశాస్త్రముఁ దప్ప దక్కినఅర్థశాస్త్ర గ్రంథములు దుర్లభ్య

ములుగనున్నవి. ఔశనస మెచ్చటనో గల దందురుగాని సంపూర్తిగఁ గానఁబడుటలేదు. ముద్రారాక్షసనాటకమున కౌటిల్యునిఁ గూర్చి వివరింపఁబడినది. భారతమునందలి విదుర నీతులు భీష్మనీతులు పంచతంత్ర హితోపదేశ గ్రంథములు శుక్రనీతిసారమును, అర్థశాస్త్ర గ్రంథములుగనో లేక నీతిశాస్త్రగ్రంథభాగ ములుగనో పేర్కొనఁబడుచున్నవి. మొత్త మున నర్థవిద్యయందు ఇరువదియేడు పదార్థ ములు పేర్కొనఁబడినవి. వానింగూర్చియె ఈశాస్త్రమున వివరింపఁబడినది.

౧. ద్వైధీభావద్వయము- ఇందు స్వతంత్రము, పరతంత్రము అను రెండును చర్చింపఁబడును.

౨. శక్తిత్రయము- ఇందు ౧. ప్రభుశక్తి, ౨. మంత్రశక్తి, ౩. ఉత్సాహశక్తి. (ప్రభుశక్తి సైన్యబలమనియు, మంత్రశక్తి యోచనాబల మనియు, ఉత్సాహశక్తి సాహసబలమనియు నెరుంగునది).

౩. సిద్ధిత్రయము- ఇది ౧. ప్రభావసిద్ధి, ౨. మంత్రసిద్ధి, ౩. ఉత్సాహసిద్ధి యని త్రివిధము. శక్తిత్రయముం బోలినదియె.

౪. ఉదయత్రయము- దీనికిఁ ద్రివర్గ మనియుం బేరు వాడఁబడినది. ౧. క్షయము (క్షీణింపఁజేయుట), ౨. స్థానము (స్తంభింపఁజేయుట లేక అచ్చే నిలబడునటులఁజేయుట), ౩. వృద్ధి (వృద్ధిజెంది బలవత్తరమగునట్లొనర్చుట).

౫. చతురంగములు- ఇవి సైన్యాంగములు. ౧. ఏనుఁగులు, ౨. గుఱ్ఱములు, ౩. రథములు, ౪. కాల్బలము లేక సైనికులు.

౬. రాజవిద్యలు- ఇవి నాల్గువిధములు. ౧. ఆన్వీక్షకి- సాంఖ్యయోగ తర్కశాస్త్రాది విద్యల నేర్చియుంట, ౨. త్రయి- వేదములఁ బఠింపనేర్చియుండుట, ౩. వార్త- ఇది త్రివిధము. ౧. వ్యవసాయము, ౨. పశుపాలనము, ౩. వర్తకము లేక వాణిజ్యము. ౪. దండనీతి- చతురంగబలసైన్యముల ననునయించువిద్య. దీనికై యుద్ధతంత్రము లేక సైన్యశాస్త్రము ననిపేరు.

౭. ఉపాయచతుష్టయము-౧. సామము (మైత్రిచే లేక స్నేహభావముచేఁ గార్యముఁ జరపికొనుట), ౨. దానము (ఈవివలన కార్యము నెరపికొనుట), ౩. భేదము (అన్యులం దొకరొకరికి విభేదములు కల్పించి తనకార్యము నెరవేర్చుకొనుట), ౪. దండము (తన బలప్రదర్శనమొనర్చి వెరపించియో లేక శిక్షించియో కార్యము నెరపికొనుట).

సప్తోపాయములు - ౧. సామము, ౨. దానము, ౩. భేదము, ౪. దండము, ౫. మాయ, ౬. ఉపేక్ష, ౭. ఇంద్రజాలము.

౧. సామము- ఇది యైదు విధములు. ౧. పరస్పరోపకారదర్శనము, ౨. గుణకీర్తనము (పొగడుట), ౩. అన్యోన్యబంధుప్రవచనము, ౪. ఆయతిసంప్రదర్శనము (స్నేహప్రదర్శనము), ౫. సాధువాదము (మంచి మాటలు, సత్వగుణప్రదర్శనము).

౨. దానపంచకము_ ౧. సంప్రాప్తము, ౨. ఉత్సర్గము, ౩. సంప్రాప్తధరోత్సర్గము, ౪. స్వయంగ్రాహము, ౫. ప్రతిమోక్షము.

౩. భేదము- ఇది మూడు విధములు ౧. స్నేహరాగాపనయనము (స్నేహభావము వదలుట), ౨. సాందర్యోత్సాహము (సోదరభావము వదలుట), ౩. సంతర్జనము (బెదరించుట లేక అదలించిచూచుట).

౪. దండ (ఉపాయ) ము- ఇది త్రివిధము. ౧. దండము- సామదానభేదములకు లొంగని శత్రువునింగాని, తనపైఁ బగఁబూనినవానిం గాని, నరహత్యలు మొదలగు ఘోరకార్యము లొనర్చు చుండినవానిని గాని వధించుట. ౨. అర్థహరణదండము- తనపై యకారణముగ నెదుర్కొనుచుండు శత్రునింగాని, తా బలాఢ్యుఁడను మదమత్సరములచే నన్యుల నకారణముగ వెరగందఁజేసి బాధించు దుష్టునిఁగాని, వానిద్రవ్య మర్హమగునంత దనుక దండుగగొనుట లేక ఇచ్చునటుల బలాత్కరించుట. ౩. పరిక్లేశదండము- దుష్టులను చెరయందు నిర్బంధించి వానికిఁ బుద్ధివచ్చునటుల పరిక్లేశము గల్గించుట.

౫. మాయ.

౬. ఉపేక్ష.

౭. ఇంద్రజాలము.

౮. తంత్రము- ఇది యైదువిధములు. ౧. భేదతంత్రము, ౨. పరీక్షాతంత్రము, ౩. విశ్వాసతంత్రము, ౪. వంచనాతంత్రము, ౫. మిత్రకార్యతంత్రము.

౯. అంగపంచకము- ఐదువిధములు. ౧. సహాయాంగము, ౨. సాధనోపాయాంగము, ౩. దేశ, కాల విభాగాంగము, ౪. వినిపాత ప్రతీకారాంగము, ౫. సిద్ధి.

౧౦. యానపంచకము- ౧. విగృహ్యాయము, ౨. సంధానము, ౩. సంభూయయము, ౪. ప్రసంగము, ౫ ఉపేక్ష.

౧౧. సంధులు- (పదునారు విధములు) ౧. కపాలసంధి, ౨. ఉపహారము, ౩. సంతానము, ౪. సంగతము, ౫. ఉపన్యాసము, ౬. ప్రతీకారము, ౭. సంయోగము, ౮. పురుషాంతరము, ౯. అదృష్టతరము, ౧౦. ఆదిష్టము, ౧౧. ఆత్మామిషము, ౧౨. ఉపగ్రహము, ౧౩. పరిక్రియ, ౧౪. ఉచ్ఛిన్నము, ౧౫. పరదూషణము, ౧౬. స్కంధోపనేయము.

౧౨. విగ్రహము- ఇది ఇరువది భేదములు గలది. ౧. రాజ్యము, ౨. స్త్రీ, ౩. స్థానము, ౪. దేశము, ౫. జ్ఞానము, ౬. ధనాపహారము, ౭. వందనము, ౮. మానము, ౯. విషయపీడ, ౧౦. జ్ఞానార్థము, ౧౧. ప్రభుశక్తి, ౧౨. మంత్రశక్తి, ౧౩. ఉత్సాహశక్తి, ౧౪. దైవము, ౧౫. మిత్రుఁడు, ౧౬. అవమానము, ౧౭. బంధువినాశము, ౧౮. భూతానుగ్రహవిచ్ఛేదము, ౧౯. మండలదూషణము, ౨౦. ఏకార్థాభినివేశము.

వీనికి సాధారణ లక్షణములు, విశేష లక్షణములు, అవాంతరభేదములు, కార్యకారణభావములు, వినియోగక్రమములు వివరింపఁబడినవి. (ఇంకను అరిషడ్వర్గములు, షడ్గుణములు, రాజ్యసప్తాంగములు, రాజసభాసప్తాంగములు, సప్తసంతానములు, సప్తవ్యసనములు, సప్తవర్గములు, అష్టైశ్వర్యములు, అష్టభోగములు, రాజమండలములు చూడుఁడు).

అర్థసమర్థో విద్యానధిక్రియతే — ఎవ్వని కవసరముండునో యాతఁడే ప్రయత్నింపఁ దగినవాఁడు. అవసరము లేకుండినఁ బ్రయత్నించుట నిరర్థకమని భావము. (సంస్కృతలోకోక్తి).

అర్థసాక్షిగోత్రము — వసిష్ఠగణము చూడుఁడు.

అర్థస్య పురుషోదాసో దాసస్త్వర్థోనకస్యచిత్ — ధనమునకు మనుష్యులు దాసులుగాని, ధనమెవ్వరికిని దాసిగా నుండదని భావము. ఇది సంస్కృతభాషా లోకోక్తి.

అర్మణము — ముప్పదిరెండు శేర్ల (శేరు ౨౪ తులములు) ప్రమాణమునకు అర్మణ మని పేరు.

అర్హతమత (జైనమత) ము — ఇది వేదబాహ్య (లేక అవైదిక) మతములలో నొకటి. అవైదికమతములందు ఋగ్యజుస్సామాధర్వణాత్మక వేదమును ప్రమాణముగఁ గైకొనరు గాని వేదమతముల లక్షణధర్మములను గైకొనుచుందురు. ఈమతమునకుఁ బ్రత్యేక వేదములు పండ్రెండు కలవు.

జైనమతమనుపేర తొల్లింటికాలమునుండియు నొకమతముండెనని గన్పించుచున్నది. పిదప నర్హాన్మహర్షి యను గొప్ప మహానీయుఁ డీసిద్ధాంతమును స్థిరపర్చి సంస్కరించియు,చక్కఁబరిచియు, స్పష్టపర్చియు గ్రంథరూపమునకుందెచ్చి యుద్ధరించెనని తేలుచున్నది. ఈ విద్వాంసుఁడు యుధిష్ఠిర శకము ౧౪౪౯ సంవత్సరప్రాంతము వాఁడనియు, పాటలీపుత్ర ప్రాంతవాసియనియు తలఁపఁబడుచున్నవాఁడు. అర్హాతుఁడన పూజ్యుఁడని యర్థముగాన నిది బిరుదనామమేమో యని సంశయముతోఁపకపోదు. కాకున్న జినదేవునివలన జైనమతమని పేర్వడసి నటులనే పూజ్యుఁడగు నాజినదేవునికి నర్హాతుఁడను పేరన్వయించి అర్హాతమతమని వాడదొడంగియుందురనిగూడఁ దలంపవచ్చును. అమితగతి జైనాచార్యకృతమగు సామాయిక పాఠమనఁబడు జైనగ్రంథమున జినదేవుఁ డర్హాతుఁడని పేర్కొనఁబడి యున్నది. కాని సంబుద్ధులందు దేవ, నాథ, మునీశ, ప్రభో, పరమాత్మ, భద్ర, మొదలగు మాటలు వాడఁబడినవి కాని అర్హాతశబ్దము వాడఁబడలేదు. మఱియు నీమతకర్తయో లేక ప్రవర్తకుఁడో స్పష్టముగఁ దెలియరాకున్నను క్షపణికజగద్దేశికుని మతప్రధాన మహానీయునిగ నీమతస్థులందఱు పాటించుచుందురు. క్షపణికుండన లజ్జారహితుఁడని యర్థము.

ఈ మతసిద్ధాంతమున దేవుఁడు, ఆత్మ, లోకము, కాలము, వేదము, కర్మము నను షట్పదార్థములు చెప్పఁబడినవి.

౧. దేవుడు- ఈమతమున దేవుఁడు, జినుఁడు, అర్హాతుఁ (పూజ్యుఁ) డనియు ననుట కలదు. ధర్మచక్రత్రయ విరాజితుఁడు, చతుర్ముఖుఁడు, ఆద్యంతరహితుఁడు, జగద్గురుఁడు, స్వయంనిర్మాత (అనగా తానే చేయునుగాని అన్యులవలన చేయించువాఁడుకాఁడు), జ్ఞానప్రేరేపకుఁడు, భవదుఃఖవిముక్తి గల్గించువాఁడు, సర్వజ్ఞుఁడు, సర్వాంతర్యామి, రాగాదిదోషరహితుఁడు, కర్మకళంకాతీతుఁడు, సమాధిగమ్యుఁడు (అనగా చిత్తస్థైర్య సమాధినందినవారి కగుపడువాఁడు) పరమాత్మ, నిరింద్రియుఁడు, జ్ఞానమయుఁడు, సర్వవ్యాపి, సిద్ధుఁడు, మంగళప్రదుఁడు, దేవుని చూచుటతో విశ్వమంతయు భేదబుద్ధితో ఏవస్తువునకావస్తువును వేర్వేరుగఁ జూచుటయగుననియు, లోకములం బ్రకాశింపఁజేయుగల సూర్యుఁడుసైతము దేవునకెదురై ప్రకాశింపఁజాలఁడనియు అనగా స్వాత్మస్థితి, స్వప్రకాశములం గలవాఁడనియును జెప్పఁబడినది. దేవుని పాదభక్తి మనస్సున స్థిరపడునేని యజ్ఞానము నశించునని చెప్పఁబడినది.

౨. ఆత్మ- ఆత్మకు జీవుఁడనియుఁ బేరుకలదు. ఇది అనాదిసిద్ధముగ నున్నది కాని యొకప్పుడొకరివలన సృష్టింపఁబడినదికాదు. ఆదినుండియు మోహాము మొదలగు దోషయుక్తమై యున్నది. జీవుఁడు భోక్తయగు నాత్మ, స్వరూపనిత్యము, సంకోచ వికాసములు స్వధర్మములుగాఁ గలది. ఆద్యంతరహితము, సర్వజ్ఞత్వసర్వదర్శనజ్ఞానముల సహజముగ గలది. సుఖదుఃఖములను స్వాభావికముగఁ గల్గియుండినదికాదు.

భోక్తయగు నాత్మయన- జీవుఁడజీవపదార్థముల ననుభవించుచుండునదియనియు, స్వరూప

నిత్యమన- బౌద్ధులు చెప్పునటుల సర్వము క్షణిక మను బాధకు లోనగునది కాదనియు, అనగా ఆత్మక్షణికమై క్షణక్షణమునకు మారుచుండు టయే ఆత్మలక్షణము కాదనియు, స్వరూపనిత్య మనియు భావము. క్షణికమై మారుచుండు టయే సంభవించుచుండు నేని, కార్యమొకఁడు చేయుటయు దానిఫలితమింకొకఁ డనుభవించు టయు నను దోషము సిద్ధించును.

సంకోచ వికాసములు, ఆత్మధర్మము లన జీవుఁడు, చీమ, దోమ మొదలగు చిన్న చిన్న శరీరముల నుండుతఱి, ముడుచుకొని ఆ శరీరము నందే యిముడఁగల్గియుండును. దీనికి సంకోచ మని పేరు. ఏనుఁగు మొదలగు పెద్ద శరీరముల నుండుతఱి నెక్కువగ వికసించి, ఆపెద్దశరీరమంత టను వ్యాపించియుండును. దీనిపేరు వికాసము. ఇట్లనుటవలన నాత్మ యెంత చిన్నశరీరమునం దైనను సంకోచావస్థయం దిమిడియుండగల దనియు, ఎంతపెద్దశరీరమునందైనను వికాసావస్థ యందు వ్యాపించి యుండఁగలదనియు నందురు గాన సంకోచ వికాసము లాత్మధర్మములుగఁ జెప్పఁబడినవి.

ఆద్యంతరహిత మన, జీవు లొకరివలన సృజింపఁబడక ననాదిగ నట్లేయుంట, ఆదిలేని వనియు, నశింపుజెందక ఎవ్వరియందు నైక్యమగు బాధలేక నిలచియుండునవి గాన, అనంతము లనియుఁ జెప్పఁబడినవి.

సర్వజ్ఞత్వ సర్వదర్శకజ్ఞానమును సహజముగ గలదియన- ప్రాణికిం గర్మలు, కళంకములు, అజ్ఞానములులేని పరిశుద్ధమగు నవస్థయందు దర్శనజ్ఞానమయవిశుద్ధి గల్గియుండును గావుననే జైనమతవిధానమున సాధనత్రయమునెరపి యంత రాయములం జయింపఁగల్గి పరిశుద్ధుండగునేని దర్శనజ్ఞానమయవిశుద్ధిఁ గల్గి యూర్ధ్వగతిం జెంది జీవుఁడు ముక్తుఁడగుచున్నాఁడు. కర్మకళంకాజ్ఞాన మున నీశక్తులు సదా జీవునియందు మఱుఁగుపడి యుండును.

సుఖ దుఃఖములు స్వభావసిద్ధములుకావు. ఏమన ప్రాణికి సుఖముగాని,దుఃఖముగాని, అవాంత రముగసందర్భించుచుండుఁగాని స్వభావసిద్ధములు కావు. అగ్నిసంపర్కమున శీతలస్వభావముగల యుదకము వేడిగనైనను కొంతసేపటికి తన సహజ లక్షణమగు చల్లఁదనమునకే మరలునటుల, యాత్మ కన్యకారణముల సుఖదుఃఖములు ప్రాప్తించి లోఁబరుచుకొనినను కాలక్రమమున వానినివీడి స్వతఃసిద్ధమగు ప్రశాంతావస్థకుం జేరును. కాన స్వభావసిద్ధలక్షణముగాదని చెప్పఁ బడినది.

జైనమత ధర్మమున, ఆత్మ శరీరమునుండి వేరగునది. అజ్ఞానవశమున శరీరమే నేనని తలంచు నంతటి యహంభావపూరితమై యుండినను, అజ్ఞానము నశించినంత ఆత్మ శరీరమునుండి వేరగునదని స్పష్టముగఁ దెలియనగునని చెప్పఁ బడినది. శరీరేంద్రియములందు జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు నంగీకరింపఁబడినవి. ఇంద్రియ ములును ఆత్మకన్న వేరగునవిగఁ జెప్పఁబడినవి. ఇంద్రియములును భౌతికములే. పుద్గలమయ ములే. ఆపుద్గలములు ధర్మాధర్మప్రేరితములుగఁ జెప్పఁబడినవి.

ఆత్మలకు దేహమునంతటనువ్యాపించి అజ్ఞాన తన్మయత దేహామే "నేను" అను భావము బల పడి దేహాభిమానవంతములై సిగ్గును, మోమోట మును సిద్ధమగును. అందు మోమోటము పలు దోషములకు మూలమగును. సిగ్గు, వస్త్రధార ణాదులం గల్గించుననియు, ప్రాణికి సర్వవ్యాప కత్వ, సర్వదర్శికత్వ, సర్వజ్ఞత్వములను నిరో ధింప శరీరమే యొక అంతరాయమగుచుండ

మఱియొక యంతరాయముగ వస్త్రధారణాదులు సిద్ధమగుట యనర్థమని దిగంబర జైనస్వాములు వస్త్రధారణమును నిరసించి దిగంబరులుగ నుందురు. ఇంక శ్వేతాంబర జైనులంగూర్చి వేఱుతావున వివరింపఁబడినది (చూడుఁడు).

జైనసిద్ధాంతమున ఆత్మ ఏకము అనగా ఏప్రాణి కాప్రాణి ప్రత్యేకప్రత్యేకమేగాని, ఒకదానితో నొకదాని కేసంబంధము నుండదని చెప్పఁబడినది. ఆత్మ శరీరమునం దుండుతరి, శరీరమంతయు వ్యాపింపఁగల్గును. అనగా అడ్డుకలుగువరకు వ్యాపించును. శరీరమందడ్డు లేనిచో జగత్తంతయు వ్యాపింప శక్తిని గల్గియుండును. కాన ప్రాణి పరశుద్ధావస్థయందు సర్వవ్యాపకముగఁ జెప్పఁబడినది. కర్మకళంకవశమున నజ్ఞానపరివృత్తమై శరీరమే తాననుకొనుట ప్రాణి కవాంతరముగ సంభవించిన సంసార వేదనానిపాత హేతువగు వికల్ప (సంశయ) జాలపరివృతావస్థగఁ జెప్పఁబడినది. ఆత్మకుఁ దానున్న శరీరముతో నేసంబంధము లేకుండగా నన్యశరీరధారులగు పుత్రమిత్ర కళత్రాదుల (ప్రాణముల) తో నేసంబంధ ముండజాలదనియు, ఉండునని తోఁచు మోహము, ప్రేమ, యభిమానము మొదలగునవి యజ్ఞానజన్య భ్రాంతులనియుఁ జెప్పఁబడినది.

ఈ మతసిద్ధాంతముమేరకు నాత్మలు ప్రపంచ సుముఖములనియు, ప్రపంచ విముఖములనియు ద్వివిధములుగను, అందు సుముఖాత్మలు బద్ధాత్మలనియు, నారకీయములనియుం ద్వివిధములనియు ప్రపంచవిముఖములగు నాత్మలు, మణిమంత్రౌషధుల ప్రభావమునను బ్రహ్మచర్యాదియోగాభ్యాసమునను పరిశుద్ధములై తనరును. బద్ధాత్మలు కర్మబద్ధములై జననమరణముల పాలగుచుండును. నారకీయములు పాపకార్యము లొనర్చుచు నరకవాసక్లేశము ననుభవించుచుండెడిని.

3. లోకము- జైనమతసిద్ధాంతము మేరకు లోకములు నైసర్గికములుగ ననాదిగ నల్లై యున్నవి. ఒకరివలన సృష్టింపఁబడినవి కావు, నశించునవిగావు గాన నాద్యంతరహితములని ప్పఁబడినవి. అవి పుద్గలములనఁబడు భూపరమాణుసముదాయ పిండములుగ నిర్వచింపఁబడినవి. ఆ పుద్గలసముదాయము లొక్కొకరూపము జెందుచో నొక్కొకనామముచేఁ (సంజ్ఞచే) దనరుచుండి, యారూపముం గోల్పోవుతరి దాని నామములఁగూడఁ గోల్పోవుచుండును. అవి యన్నియు, లోకముల సముదాయమై జగత్తనఁబడును. ఆపుద్గలము లెప్పుడు శాశ్వతముగఁ జెడునవి నశించునవియుగావు గాన సత్యములుగను, నామరూపములం జెందిన భాగములు మాత్రము నశించుచుండి తిరుగ పుద్గలరూపమునకుం జేరుచుండుంగాన లోక (పదార్థ) ము వస్తుతః సత్యమనియుఁ జెప్పఁబడినది. లోకముల వస్తువగు పుద్గలమునందు వర్ణము (రంగు), గంధము (వాసన), రసము (రుచి), స్పర్శము (తాకినఁ దెలియునటులఁ జేయుగుణము) లు కలవని చెప్పఁబడినది.-

ఇక భూపుద్గలములు, జలపుద్గలములు, అగ్ని పుద్గలములు మొదలగునవిగ నుండుతరి సూక్ష్మ భూతరూపమనియు, వీని సంఘాతము (కూడిక) వేర్వేరాకారములుగనై స్థూలభూతరూపములుగ పరిణమించుననియు, అవియే పృథ్వి, జల, అగ్ని, వాయు రాకాశములనంబరగుచు జగమునకుపాదానమగుచున్నవనియుం జెప్పఁబడినది.

లోకములు నూటపదునెన్మిదిగఁ జెప్పఁబడినవి. అందూర్ధ్వలోకము నూరును, మధ్యలోకమొకటియు, అధోలోకము పదునేడును గలవని చెప్పఁబడినది.

ఊర్ధ్వలోకములు ౧౦౦—ఒక జ్యోతిర్లోకము, ఒక వియంతరలోకము,పదునారు దేవలోకములు,

ఎనుబదియొక దేవాధిప లోకములు, ఒక నిర్వాణలోకము (ఇది అన్నిటికన్న ఎత్తైనదిగ జెప్పఁబడినది. ఇందే జినదేవుఁడుండునని చెప్పఁబడినది. మఱియు నూర్ధ్వలోకములు నూటియందు జ్యోతిర్లోకము క్రిందిదియని చెప్పఁబడినది).

మధ్యలోకము ౧- ఇదియే మనుష్యులుండు మర్త్యలోకము.

అధోలోకములు ౧౭— మర్త్యలోకమునకుం దిగువ నరకలోకము లేడును, పవనలోకములు పదియుం గలవని చెప్పబడినది.

ఇటులనుండు లోకములందలి పుద్గలములు భౌతికములుగను, వస్తుతః సత్యములుగను, నామరూపతః మిథ్యగను, దేహములందలిపుద్గలములు ధర్మాధర్మప్రేరితము లనియుం జెప్పఁబడినవి. పంచభూతములందలి యాకాశము ఏకమనియు, అనంతప్రదేశముగలది యనియుం జెప్పఁబడినది.

౪. పదార్థము కాలము- యుగములుగ విభజింపఁబడినది. ప్రతియుగమునందు ఉత్సర్పిణి యనియు, అవసర్పిణి యనియు రెండుభాగములు గలవు. ఉత్సర్పిణి వృద్ధికాలము- అనగా నందు జీవించువారు నుత్తరోత్తరము ఆయుర్వృద్ధిం గల్గి జీవించుచుందురు. అవసర్పిణిక్షీణకాలము: అనగా నందుజీవించువారు ఉత్తరోత్తరము ఆయుఃక్షీణతం గల్గి (తక్కువకాలము) జీవించుచుందురు. గత యుత్సర్పిణికాలమున, పదునల్వురు మనువులుద్భవించిరి. అందు గడపటిమనువు నాభిమహారాజు. ఆయనకాలమున విజ్ఞానమధికరించెను. ఆయనయే విధాత. ఆయన గర్భమున ఋషభతీర్థకరు లుద్భవించిరి. వారికాలముతో నుత్సర్పిణీకాలము ముగిసెనని చెప్పఁబడినది. కాలమణుస్వరూపమనియు, అనిత్యమనియు, దాని గమనమును లెక్కింప నుత్సర్పిణీయవసర్పిణిగతు లేర్పర్చఁబడినవనియుం జెప్పఁబడినది.

౫. వేదము— వేదము లనాదిసిద్ధములు. వేదములకు కర్త లేఁడు. ఇవి ధర్మముల వివరించెడిని. ఇవి ముక్తిదము లనియు, అధ్యయ నార్హము లనియు, స్వతఃప్రమాణములనియు, ఆత్మనిర్వాణ సూచకములనియుం జెప్పఁబడినది. ఈవేదముల కనుబంధము లనఁదగిన మతగ్రంథములు కొన్ని కలవు. అవి ధర్మపరీక్ష, చింతామణి, మహాపురాణము, మేరుమందిరపురాణము, త్రిలోకసారము, పదార్థసారము, రత్నకరండము, నీలకేశివాదము, నయచక్రము, ధవళము, విజయధవళము, మహాధవళము, సుబోధిని యనఁబడునవి.

౬. కర్మము— కర్మములు జైనధర్మమున ౧౪౮ చెప్పఁబడినవి. ఇవి జినదేవుని కంటఁజాలవు. ఇవి శరీరసంబంధముతోఁ గూడిన యాత్మలం బాధించుచుండును. ఆత్మలకు స్వయంకృత కర్మజన్యములగు ఫలములు అనుభవనీయములే యగుచున్నవనియు, స్వకర్మఫలానుభవము ప్రాణికిందప్పని దనియు, దానిం గడకుద్రోసి మఱియే యితర ఫలానుభవములును ఎవ్వరు నీయఁజాలరనియు, ఎప్పుడు కర్మనిరర్థకము గానేరదనియు, అటులగల్గెడిబుద్ధి నిరర్థకమనియుం జెప్పఁబడినది. కర్మఫలానుభవ మాత్మకు శుభాశుభరూపమున సంభవించుచుండును. మఱియు నాసంభవము దృష్టరూపమునను, అదృష్టరూపమునను గూడ సంభవించుటయుఁ గలదు. మఱియు నీయర్హాత సిద్ధాంతమున కర్మజన్యదోషములు వివరింపఁబడినవి. ఇవి ఆత్మలకు శరీరసంయోగమునఁ గల్గు కళంకములుగ నిర్వచింపఁబడినవి. విముక్తిమార్గ ప్రతికూలవర్తనము బుద్ధిని ఇంద్రియములకు వశపర్చెడిని. తోడనే ఇంద్రియములు విజృంభించి బుద్ధియు దుర్బుద్ధియయ్యెడిని. అందువలన చరిత్రశుద్ధి చెడి, ఆత్మకుపాపములు (కళంకములు) కలుగ

నారంభించును. రాగాదిదోషములు ప్రకోపిత ములై అశేషశరీరవర్గమును లోఁబఱచుకొనును. ఈపాప (కళంక) ములను మనోవచఃకాయ కషాయపరిణామములుగను, భవదుఃఖ (సంసార వేదనానుభవ) కారణములుగఁ జెప్పఁబడినవి. ఇవి పదమూఁడు.

మనోదోషములు మూఁడు- ౧. మనశ్శుద్ధి లోపము, ౨. రాగద్వేషాది దోషములు, 3. విషయభోగలంపటమున నతిసక్తదోషము (అనఁగా ఎక్కువగా మనస్సుదవిలియుంట). ఈ సందర్భమున మమకారమన సమబుద్ధిలేకుండుట యని నిర్వచింపఁబడినది.

వాగ్దోషములు నాలుగు- ౧. అర్థహీన, ౨. మాత్రహీన, 3. పదహీన, ౪. వాక్యహీన ప్రసంగములొనర్చుట.

కాయదోషము లారు- ౧. అతిక్రమదోషము (సుచరిత్రకర్మల నతిక్రమించుట), ౨. వ్యతిక్రమ దోషము (సుచరిత్రకర్మలకు వ్యతిరేకించుట), 3. అతిచారదోషము (జినధర్మాతిచార మనఁగా విధికన్న నెక్కువగ నొనర్చుట), ౪. అనాచా రము (జినధర్మానాచారము అనఁగా విధినాచరింప కపోవుట), ౫. విషయభోగలంపటము, ౬. శీల వృత్తివిలంఘనము (శీలములను పాటింపక చేయు వర్తనము)

ఇందు మనోదోషములు వినిందము (నిందించు కొనుట) వలనను వాగ్దోషములు ఆలోచనము (తనవాక్కులను తావిమర్శించుకొనుట) వలనను, కాయికదోషములు నిర్వేదన (గర్హించుకొనుట) వలనను శమించునని చెప్పఁబడినది. ఇంకను, ఆత్మకుంగల్గిన వాక్కళంకము సరస్వతింధ్యానించి క్షమనర్థించుటవలన నశించుననియు, సరస్వతి చిం తితార్థప్రదాన చింతామణియనియు, ఆదేవినర్థించి వేడినచో బోధిసమాధి (శబ్దజ్ఞాననిశ్చలసిద్ధి) ని, వాక్పరిణామశుద్ధి (వాక్పరిశుభ్రత)ని, ప్రసంగార్హ శక్తి ని, స్వాత్మోపలబ్ధి (ఆత్మజ్ఞానము) ని, శివ సౌఖ్యసిద్ధి (మంగళప్రదసౌఖ్యసిద్ధి) ని, ఒసంగు ననియును, కాయికకళంకము జినదేవుని ధ్యానిం క్షమనర్థించుటనుూలమున నశించుననియుం జెప్పఁ బడినది.

జైనమతమునఁ బ్రధాన ములు జీవము, అజీవము అనునవి రెండైనను, వేఱ్వేఱుకాలముల వేఱ్వేఱు విద్వాంసులు పలువిధములుగ చెప్పి యున్నారు. కొందరు జీవము, ధర్మము, అధ ర్మము, పుద్గలము, ఆకాశము నని యైదుగగూడ నుడివిరి. మఱికొందఱు కాలముంగూడఁ జేర్చి యాఱుగనుడివిరి. మఱియుం గొందఱు జీవము, అజీవము, అస్రవము, బంధము, సంవరము, నిర్జరము,మోక్షమునను సప్తతత్వములు నుడివిరి. ఇంకను గొందఱు వీనికి పుణ్యము, పాపము గూడ చేర్చి తొమ్మిది తత్వములనిరి. ఇవి యన్య మతములందు పదార్థములనంబడువాటిం బోలిన విగఁ దోఁచెడిని.

౧. జీవము- భోక్తయగుఆత్మ. దీనిం గూర్చి యిదివఱకే వివరింపఁబడినది. ౨. అజీవము- భోక్తయగు ఆత్మ అనుభవించు పదార్థవితతి. 3. ధర్మము- జంగమములగతికి (గమనమునకు) హేతువగు వ్యాపిద్రవ్యము. ౪. అధర్మము- స్థావరములస్థి (ఉనికికి) హేతువగు వ్యాపి ద్రవ్యము. ౫. పుద్గలము (పరమాణువు). ౬. ఆకాశము. ౭. కాలము- వీనిం గూర్చి యిదివఱకే వివరింపఁబడినది. ౮. అస్రవము- శబ్దాదివిషయములం గూర్చి శ్రోత్రాది ఇంద్రియ ములు పోవుట. అనఁగా శ్రోత్రేంద్రియము వినుటయు, త్వగింద్రియము స్పర్శము నెఱుఁగు టయు, చక్షురింద్రియము రూపముజూచుటయు, జిహ్వేంద్రియము రసమును రుచిజూచుటయు, ఘ్రాణేంద్రియము గంధము నాఘ్రాణించుటయు

నైయున్నవి. ౯. బంధము- దీనినే కర్మ యనిరి. తానొనర్చిన కర్మవలనఁ గల్గిన శరీరముల (జన్మలందు) పరంపగనుండి విముక్తినందుటకు వీలు కాకుండ నిర్బంధమగు నద్దానిని బంధ మనిరి. ౧౦. ఇంద్రియవ్యాపారము దొలఁగింపఁదగిన యమనియమాది యోగసాధనములను సంవర మందురు. ఇవి చిత్తవృత్తికి నిరోధములని సాంఖ్యమతములందు వచింపఁబడినవి; కాని, ఈ జైనమతమున నింద్రియవ్యాపార నిరోధమొనర్చు నవిగఁ జెప్పఁబడినవి. ౧౧. నిర్జరము- పాప పరిహారమగుటకు తప్తశిలారోహణాది కాయశుద్ధి కార్యములొనర్చుట. ఎండవలన కాలుచున్న గండ శిలలపైఁ బరుండియు, కూర్చుండియు, శరీరము దపింపఁజేయుటవలన కాయికదోషము లడంగునని చెప్పఁబడినది. ౧౨. మోక్షము- నిర్వాణ మనియు ననియెదరు. ప్రాణికి కర్మనాశనమై జన్మనిర్బంధము తొలఁగి, దర్శనజ్ఞానమయవిశుద్ధి నంది, జ్ఞానవంతమై ఊర్ధ్వగతిం గల్గియుండుట మోక్షమనఁబడును. ౧౩. పుణ్యము- సత్కార్యాచరణ ఫలితము. ౧౪. పాపము- దుష్కార్యాచరణ ఫలితము.

ఇందు జీవ, ధర్మ, అధర్మ, పుద్గల, ఆకాశముల నైదింటిని పంచాస్తికాయము లందురు. అస్తికాయములన అనేకదేశవర్తియై యున్న ద్రవ్యమనియు, నాస్తికాయములన ఏదేశమునందును వ్యాపించియుండని ద్రవ్యమనియుఁ నెఱుంగునది. ఈ జైనమతతత్త్వముల పేరులం బల్కుతరి సర్వమగునటుల అస్తికాయ యనిగాని, నాస్తికాయ అనిగాని కడంజేర్చి పల్కుచుందురు. అటులఁ బలుకుట అహింసాధర్మమని జైనమతాభిప్రాయము ఖండించుచు నైనను వాదించుతరి నట్టు ప్రయోగించిన మాటలందుగూడ హింసించు భావము లేకుండునని చెప్పఁబడినది. ఇంకను దీనికిందోడు స్యాద్వాదమనంబడు సప్తభంగీ న్యాయమార్గమును గూడ నుపయోగించుచుందురు. (సప్తభంగీన్యాయ స్యాద్వాదము చూడుఁడు).

ఈ మతమునందుఁ బ్రత్యక్ష అనుమాన ప్రమాణము లంగీకరింపఁబడినవి. ఇంకను శబ్ద ప్రమాణము నొకవిధమున నంగీకరింపఁబడిన దనియే చెప్పవలయును. శబ్దప్రమాణమన ఆగమ ప్రమాణమని యీ మతపరిభాష యందలి యర్థము. (ప్రమాణములు చూడుఁడు). ఈ మతమున ధర్మము, అధర్మము అనుమాన ప్రమాణములుగఁ జెప్పఁబడినవి. మఱియు జైనులను తమ మతగ్రంథములంగూర్చియున్నవా, లేవా, యని ప్రశ్నించిన ప్రత్యుత్తర మీయకుందురు. అది దోషముగఁ దలంతురు.

జైనసిద్ధాంతమున జీవము శరీరముచే నావరింపఁబడియుండుటే బంధమని చెప్పఁబడినది. ఈ అంతరాయము సహజముగ ప్రాణికింగల శక్తులను మరుగుపర్చునని ఇదివరకే చెప్పఁబడినది. ప్రాణము స్వకీయకర్మను పరిహరింప వీలు లేకున్నను నిర్వాణకాముఁడగువాఁ డేకముం డైనను కర్మకళంకములు విజృంభింపకుండ సమాధిని బ్రహ్మచర్యవిధానమున నభ్యసించినచో ప్రాబల్యముతగ్గి క్రమముగ నంతరించెడిని. అందువలన నాత్మకు సర్వసమత్వము కుదిరి ఓర్పు కలుగును; మమకారమును అంతరించును. దీనిని విధి నిషేధముల నెఱింగి యభ్యసింపవలయును.

విధులు- ౧. సత్త్వేషుమైత్రిమ్, ౨. గుణిషు ప్రమోదమ్, ౩. క్లిష్టేషుజీవేషుకృపాపరత్వమ్, ౪. మాధ్యస్థభావం విపరీతవృత్తౌ అని చెప్పఁబడినవి. నిషేధములు జంతుహింసాదులు విధులకు వ్యతిరేక కార్యములని యెఱుంగునది.

ఈయభ్యాసము బుద్ధి జ్ఞాన ధర్మములను మూఁటి నర్హమార్గముల నడపుట మూలమునం

జరుపవలయును. సమ్యగ్బుద్ధి లేక క్రమబుద్ధియన మనస్సునందెప్పుడు జైనధర్మముల నాచరింప ననురక్తిం గల్గియుండుట. క్రమజ్ఞాన మన తనకుం గల్గు సుఖదుఃఖముల నోర్పుతో సహించి లోంగిపోక కనిపెట్టుచు నిర్లక్ష్యముగ నుండుట. క్రమధర్మ మన నింద్యవిషయములం దగులక భోగలాలసత్వము తనయందు మితిమీరకుండ జాగ్రతంగొని యుండుట యని చెప్పఁబడినది.

నిర్వాణమోక్షసాధనములు మూడు. అవి ౧. సమ్యగ్దర్శనము, ౨. సమ్యగ్జ్ఞానము, ౩. సమ్యక్చారిత్రము. వీటికి రత్నత్రయమని పేరు. ఈమూడును కలసి యొకటిగనై మోక్ష సాధనమని చెప్పఁబడినది.

౧. సమ్యగ్దర్శనము- అర్హాతుని సూక్తులందు నిసర్గము (స్వభావము) నగాని, గురూపదేశమున గాని కల్గు నాస్తిక్యబుద్ధి, అనఁగా జినదేవుని యందు నమ్మకము. ౨. సమ్యగ్జ్ఞానము- జీవాది పదార్థస్వరూపాదులను ఉన్నవున్నటుల నెఱుంగు సత్యజ్ఞానము. ౩. సమ్యక్చారిత్రము- అహింస, సూనృతము, అస్తేయము, బ్రహ్మచర్యము, అపరిగ్రహము, అను పంచమహావ్రతములం గల్గియుంటయు, పాతకములం గల్గించు కర్మల నాచరింపకుంటయు నీనియమముతో జీవనముం గడపుటయు సమ్యక్చారిత్ర మనంబడును.

మట్టిపూతచే బరువెక్కిన యానపకాయతుంబ నీటమునిఁగియు గ్రమముగ నాపూతమన్ను కరగినకొలఁది తేలికయై నీటిపైఁదేలునట్లు రత్న త్రయాంతర్గతవిశేషము లనఁదగిన మలహరణ, దిగంబరత్వ, విషయవైరాగ్య, పాణిపాత్రభోజన, కేశోల్లుంచన, వాఙ్నియమాది ధర్మనియతులచే నాత్మజ్ఞానాభివృద్ధి కలుగ ప్రకృతిబంధముసడల ప్రాణికూర్ధ్వగతి కలిగి దర్శనజ్ఞానశక్తియు, సర్వ వ్యాపకత్వముంగల్గుట మోక్షమని చెప్పఁబడినది.

స్వాత్మజ్ఞానధ్యానమున తనలో నిశ్చలము గల్గియుంటకు (అనన్యవృత్తి లేకుంటకు) సమాధి యనిపేరు. ఇంక నీమతబోధకులైన స్వాములు తీర్థకరులనఁబడుదురు. వా రిరువదినల్వురు. (జైన తీర్థకరులు, దిగంబర, శ్వేతాంబర జైన విభేదములు చూడుఁడు).

అర్హనాథుఁడు — జైనతీర్థకరులలో నొకఁడు. (తీర్థకరులు చూడుఁడు.) వీరిచిహ్నము చేప. కురువంశ క్షత్రియుఁడు. తండ్రి సుదర్శన రాజా. తల్లిపేరు మిత్రాదేవి. జన్మస్థానము హస్తినాపురము. పొడవు ౩౦ ధనస్సులు (ధనస్సు మూఁడున్నర మూర). సువర్ణచ్ఛాయ. ఆయువు ౮౪ వేలు. గణధరసంఖ్య ౩౦. నిర్వాణ స్థలము సుమేరుశిఖరము. అంతరాళము వేయి కోట్ల వర్షములు.

అర్హసాక్షిగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అరాటదేశము — పాంచాలదేశము చూడుఁడు. (అరాష్ట్రదేశము చూడుఁడు).

అరాటదేశము — హైరాట పురము (గుజరాత్) దేశము. (గుజరాత్ జిల్లాచూడుఁడు).

అరారాత్ శిఖరము (Mt. Ararath) ఇది ఆర్మీనియాదేశములోని ఒక పర్వతశిఖరము. టర్కీదేశమున సుల్తాన్ అబ్దుల్లామీఁదను భూపతి యొకఁడు ఆర్మీనియా యను దేశనామ ముండ రాదని శాసించెను. నాఁటినుండి అన్యనామము లలో నున్నది. బైబిలునందు చెప్పఁబడిన Noa's Ark జలప్రళయకాలమున నీ అరారాట్శిఖరమ్ము నకుందగిలి నిలచెనని చెప్పఁబడినది. అరారాట్శిఖరమున పారసీకరాజ్యము, టర్కీ సామ్రాజ్యము, రష్యాసామ్రాజ్యపు సరిహద్దులతావు కలియుచుండినది. ప్రజలు ఆర్మీనియనులు. ఏర్జెరమ్ పట్టణప్రాంతము.

అరాళహస్తము — హస్తాభినయము చూడుఁడు, భరతశాస్త్రము చూడుఁడు.

అర్కాయణగోత్రము — జమదగ్ని వత్సఉపగణము చూడుఁడు.

అర్గ్యాయణగోత్రము — జమదగ్ని ఉపగణము. జమదగ్ని బీథా ఉపగణము చూడుఁడు.

అర్కావతీనది మైసూరురాజ్యమున నందిదుర్గమున జన్మించి బెంగుళూరుమండలమున ఉత్తరమునుండి దక్షిణవాహినిగఁ బ్రవహించుచు గొప్పగొప్ప వ్యవసాయపుఁ జెరువులను జలములతో నింపి కుముద్వతి, వృషభావతి యను పేళ్లు గల చిన్న నదులను తనయందుఁ గల్పుకొని ౧౨౦ మైళ్లు ప్రవహించి కావేరీ నదియందు సంగమించును.

అర్ఘ్యాయణగోత్రము ఆత్రేయ గణము చూడుఁడు.

అర్ఘ్యాంగములు ౮ (అష్టార్ఘ్యాంగములు) అర్ఘ్యమిచ్చు వస్తువులు ఎన్మిది. ౧. ఉదకము, ౨. క్షీరములు, 3. దర్భలు లేక దర్భోదకము, ౪. పెరుగు, ౫. అక్షతలు, ౬. తిలలు, ౭. యవ (ధాన్యము) లు, ౮. తెల్ల ఆవాలు.

అర్థాగ్రఫీ (Orthography) — సక్రమమగు వర్ణక్రమమును, సరియగు నుచ్చారణను దెలుపు శాస్త్రము. ఇది వ్యాకరణశాస్త్రమునం దొక భాగము.

అర్థాత్సమర్థో విద్వానధిక్రియతే— ఆవిద్యయందెవ్వఁడు పూర్ణుఁడో అతఁడే అర్థము చెప్పఁదగినవాఁడనియు, విద్యలేనివాఁ డర్థము చెప్పఁదగఁడనియు భావము. సంస్కృతలోకోక్తి.

అర్ధానుస్వారము— అరసున్న చూడుఁడు.

అర్ష్ణాదిగోత్రము — కణ్వ ఉపగణము చూడుఁడు.

అరిచ్ఛత్రము — భారత యుద్ధమున కురుసైన్యములు విడిసినతావు.

అరిటాకువచ్చి ముల్లుమైఁబడినా అరిటాకుకే నష్టము — ముల్లువచ్చి అరిటాకుమైఁ బడినా అరిటాకుకే నష్టము — ఆంధ్రలోకోక్తి.

అరిదళము (హరిదళము) — దీనికి ఫ్రెంచిభాషయందు (Orpiment) అనిపేరు. ఇది నైసర్గికముగ పసుపుపచ్చరంగు. మఱియు నిది ట్రైసల్ఫైడ్ ఆఫ్ ఆర్సెనిక్ (Trisulphide of arsenic) అని పోల్చఁబడినది. ఈరంగును Kings Yellow అనికూడ నందురు. ఇది హంగెరీదేశమున గనులందు దొరకెడిని. మునుపు క్యాలికో (Calico) గుడ్డలద్దుటయందు, మందులలోను వాడుచుండిరి గాని ఇక్కాలమున దీని వాడుక కొంతతగ్గినది. అరిదళమునందు వెంట్రుకల నూడదీయు గుణముకలదు గాన, తోళ్లు బాగు చేయువారు చర్మములనుండి వెంట్రుకల నూడదీయ దీని నుపయోగింతురు. అజ్ఞతగా దీనిని హరిదళమనియు వాడుచుందురు. అరిదళమునకు సంస్కృతపుఁబేళ్లు నటమండనము, నటసంజ్ఞకం, ఆరింతాలః. అరిదళమును సరిగా శుద్ధిఁజేసియు, భస్మముజేసియు, ఆయుర్వేదవైద్యు లుపయోగింతురు. విషదోషమును హరించి, విషజ్వరము నివారించి, ఎనుబది వాతముల హరించి, ప్రమేహము, మూలవ్యాధి మొదలగు పెక్కు రోగముల నిర్మూలించుననియు, నిది సరిగాశుద్ధిగాక సరిగా భస్మముకాకపోయినచో దాని లోనికిచ్చుటవలన వాతపైత్యములు ప్రకోపించుట, పంగుత్వము గల్గుట పీత ధూమవర్ణములు శరీరమునఁ బబలి

కుష్టురోగము సైతము కలుగవచ్చునని యనెదరు. దానికివిరుగుడు బియ్యపుకడుగు, సర్వాక్షిరసము శర్కరకల్పి సేవించుట, జీలకఱ్ఱ శర్కరలుకల్పి పుచ్చుకొనుట, దానిమ్మపండ్ల రసము, వాకుడువేళ్లు, నేలవేముల కషాయము నని యందురు. మున్ను భాగవతము వీధి నాడు దినములందు స్త్రీవేషముల ముఖములకు అరిదళముతో కోటా వేయుచుండిరి. ఇప్పటికిని అచ్చటచ్చట కలదు.

అరియనిజమ్ సిద్ధాంతము (Arianism) — క్రైస్తవమతమునందు క్రీస్తుప్రభువు దైవసంబంధికాఁడనియు, దైవసమానుఁడు కానేరఁడనియు సిద్ధాంతము. ఈసిద్ధాంతమును ౪ వె. నాల్గవ శతాబ్దమున అలెగ్జాండ్రియా యందు క్రైస్తవమతగురువుగానుండిన అరియన్ అనుపేరు గల ఆచార్యునిచే బోధింపఁబడినదట. ఈ సిద్ధాంతమును అథానసిసస్ (Athanasisus) అనునాతఁ డెదిరించె నట. కడకు అరియన్ శిక్షింపఁబడెనట.

అరియపాద లేక వేలాయుధక్షేత్రము — తిరువాన్కూరు రాజ్యమున కొల్లం (Quilion) పట్టణమునుండి ముప్పది యారుమైళ్ల దూరమునందున్న సుప్రసిద్ధక్షేత్రము.

అరిశట్ల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. హారిశిష్టకుల గోత్రము (త్ర్యార్షేయము) చూడుఁడు.

అరిశిష కుల గోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. హారిశిష్ఠ కుల (త్ర్యార్షేయము) చూడుఁడు.

అరిషడ్వర్గములు — ౧. కామము, ౨. క్రోధము, 3. లోభము, ౪. మోహము, ౫. మదము, ౬. మత్సరము. వీనిని శత్రువర్గమనియు నందురు.

అరిష్టనేమి — కశ్యపున కీపేరుకలదు. పుష్యమాసమున సూర్యునికడనుండు నొక గంధర్వుఁడును విదేహ వంశజుఁడగు పురుజిజ్జనకుని సుతుండును, శ్రుతాయువు తండ్రియు నీపేరఁ బరగువారె. ప్రాచేతసదక్షుని కుమార్తెల నల్వురం బరిణయమైన యాతఁడొక యరిష్టనేమి కలఁడు.

అరిష్టపర్వతము — సింహళద్వీపము లోనిదనియు, సీతను వెతకుచుపోయిన యాంజనేయుఁ డిందు నిలచెననియు, వాల్మీకిరామాయణము సుందరకాండ కథాసందర్భమున కలదు. పోల్కి తెలియరాదు.

అరిష్టపురము — తొల్లింటి శివిదేశపు రాజధాని. ఆనవాళ్లు తెలియవు.

అరిష్టసేనర్షి — భృగుకులోత్పన్నుఁడని చెప్పఁబడినది. ఇతని వంశజులకు అరిష్టసేనులని పేరుండెనట. యుధిష్ఠిర మహారాజునకితనితోఁ సంవాదము జరగినటుల చెప్పఁబడినదని భారతము వనపర్వము నందుకలదు.

అరిష్టుఁడు — దనుపుత్త్రుఁడు అరిష్టుఁడు. ఇంకను మిత్త్రునకు రేవతియందు కల్గిన పుత్త్రునకును, వృషభరూపియై శ్రీకృష్ణునితోఁ గలహించి నిహతుఁడైన రక్కసునకు నరిష్టనామముకలదు.

అరుంధతీదేవి — ఈమె కరంజ్యోతి యనియుఁ బేరుకలదు. భర్త వశిష్ఠమహర్షి. కర్దమునికూతురు. ఆయ నేవసిష్ఠో తెలియకున్నది. (అదృశ్యంతి చూడుఁడు).

అరుంధతీనక్షత్రము లేక గోళము — నక్షత్రములు భారతీయులు గుర్తించినవి. చూడుఁడు.

అరుంధతీప్రదర్శన న్యాయము — పెండ్లియం దరుంధతీ నక్షత్రమును నూతన వధూవరులకుఁ జూపుచుందురు. కాని నిజమున

నరుంధతీ నక్షత్రమట నేదియో ఎవ్వరికిని తెలియ రాకుండుట సర్వసాధారణమే. బహుశః చూపు వారికే తెలియ కుండెడిని. ఆచారము మేరకు నర్థముందెలియని పనులొనర్చుట కీన్యాయమును వాడుచుందురు.

అరుణ గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

అరుణాచలము (అరుణగిరి) — దీని నిప్పుడు తిరువణ్ణామల (తిరు-అరుణ-మలై) యనుచున్నారు. చెన్నరాజధాని దక్షిణదేశము. ఇట తేజోలింగము కొండపైగలదు. కొండ దిగువను గ్రామమున అరుణాచలేశుని దేవస్థానము కలదు. దీనింగూర్చి బ్రహ్మాండపురాణము ౫౧ ఆధ్యాయమునను, స్కాందపురాణము అరుణా చల మహాత్మ్యమునను ప్రశంసలుకలవు.

అరుణాత్రేయగోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

అరుణానది —సప్తకౌశికలు చూడుఁడు.

అరుణాయుని గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

అరుణాశ్వుఁడు — ఇక్ష్వాకువంశపు క్షత్రియుఁడు. బర్హిణాశ్వుని రెండవ కుమారుఁడు.

అరుణి — దనువుయొక్క పుత్త్రుఁడు.

అరుణోదదేశము-చతురశీతిలింగ దేశము—గద్వాలు సంస్థానరాజ్యము. హిమ వన్నగముపై నున్న గద్వాల సంస్థానపుఁ బ్రాంత దేశము. బదరీకేదారాది మహాస్థలములు,పెక్కు శివలింగములు నీదేశముననుంట దీనికి చతురశీతి (౮౪) లింగదేశమనియుఁ బేరుండెను. స్కాంద పురాణ అవంతీఖండమున నీదేశముం గూర్చిన ప్రశంసకలదు. బదరీనారాయణక్షేత్ర మీదేశము లోనిదే. ఇట నరనారాయణ దేవస్థానమును, బ్రహ్మకపాల మనఁబడు పితృఋణవిముక్తి క్షేత్ర మును. వసుధార యను అలకానంద జన్మస్థాన, తీర్థమును, తప్తకుండతీర్థమును కలవు. అలకా నందను విష్ణుగంగ యందురు. ఇటఁ గల పర్వత మును గంధమాదనమనియు, దీని శిఖరము రామేశ్వరమున నున్నదనియు నందురు. మహా భారతము వనపర్వమున దీనింగూర్చి బదరి, విశాలబదరి యని పేర్కొనఁబడినది. మఱియు బదరీకేదారముండిన తావునంటి దారుకావనము కలదు. దారుకావనలీల పురాణప్రసిద్ధము. అందు నాకేశ్వరనాథ శివలింగము కలదు. మొట్ట మొదటి శివలింగము దారుకావనప్రాంతమున నే గంగాతీరమునఁ బ్రతిష్ఠింపఁబడి నదిగ కూర్మ పురాణము ౨-౩౭-౩౮ యందునను, శివపురా ణము ౪-౧౩-౧౬ యందునను, రామాయణము కిష్కింధాకాండము ౪౩ యందునను చెప్పఁ బడినది.

అరుణ్య గోత్రము విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

అర్బుద గోత్రము అగస్త్య ఉపగణము చూడుఁడు.

అర్బుద దేశము — ఈపేరుగల దేశ మొకప్పుడుండినదని తెలియుటకన్న దీనింగూర్చి యేమియుం దెలియరాకున్నది.

అర్బుద శిఖరము (అబుశిఖరము) — రాజపుత్రస్థానములోని శిరోహిసంస్థానపు హద్దు లలో అరావళీపర్వతపజ్త్రిశిఖరములలో నొకటి. దీనినిప్పుడు మౌంటు అబూ (Mount Abu) అనెదరు. తొల్లింటి వసిష్ఠాశ్రమము. విశ్వామి త్రుఁడు తనకామధేనువును బలాత్కారముగ గొంపోవుతరి వసిష్ఠుఁడు పరమారుఁడనుక్షత్రియుని తనహోమగుండమున నుద్భవింపఁజేసి, యాతని వలన తిరిగి తన ధేనువును తాఁ దెప్పించుకొనియెను. ఆతనిసంతతి క్షత్రియులే ఇప్పటి పరమారరాజకులు

క్షత్రియులుగనున్నారు. ఇట అంబాభవానిదేవాలయమును, ఋషభనాథజైను దేవాలయమును ప్రసిద్ధములు. ఇది చల్లనితావు. సమశీతోష్ణప్రదేశము (Sanatorium). గిరిపంచకము చూడుడు.

అర్కే తేన్మధువిందేత కిమర్థం పర్వతంవ్రజేదితిన్యాయము — సమీపమునఁగల జిల్లేడుచెట్లయందే తేనె లభించునేని దూరమునగల కొండయడవుల కేల తుమ్మెదలు పోవలసియుండునని భావము. అనఁగా సమీపపరికరము లనుకూలములగుటకతన దూరపుస్థితిగతులకై ప్రయత్నించుట కీన్యాయమును వాడుదురు. (సంస్కృతలోకో

అరేబియా దేశము ఆసియాఖండములోని ద్వీపకల్పదేశము. ఇది ప్రపంచమంతటికి పెద్దద్వీపకల్పమని పేరందినది. విదేశస్థులగు ప్రాత్యాశ్చు లరేబియాయని పేరిడిరిగాని, స్వదేశస్థులు దీనిని జజీరాఅలరబా యనెదరు. వైశాల్యము ౧౨౦౦౦౦౦ చతురపుమైళ్లుండునని అంచనావేయఁబడినది. దేశముంజుట్టిన సముద్రతీరములు, పల్లపు ఇసుకమయములుగను, నడుమ ఉత్తరమువైపు ఏటవాలుగల పీఠభూమిగను, మధ్యను కొండలుగను ఉన్నదేశము. దక్షిణమునను, ఉత్తరమునను సముద్రతీరములందు పర్వతప ఙ్క్తి వ్యాపించి యున్నది. సూయజు సంయుక్తాగ్రగుడము, అకబా సంయుక్తాగ్రగుడములనడుమ సీనాయిపర్వతములు కలవు. అందు మోసెసు ప్రవక్తకు జిహ్వాదేవుడు ఆజ్ఞాదశకము (Ten Commandments) ను దెల్పి ఇశ్రాయేలీయుల కాచరణవిధిగఁ దెల్పెనని బైబిలునందు జెప్పఁబడినది. దేశమున నదులు లేవు. ఉన్నను ఓడలునడువఁ బనికిరావు. సరసులు అసలేలేవు. ఇసుక ఎడారు లందచ్చటచ్చట ఖర్జూరపుచెట్లు, నీటివసతులు, ఇంచుక చెట్లుచేమలు, పచ్చికయుంగల ఓయాసిసులనంబడు సుభిక్షస్థానములుండును. దేశమధ్యభాగము సారవంతమైనది. ఉత్తరపశ్చిమదిశలు ఇసుకఎడారులు. అతివేడిగలిగి చెమ్మలేని దేశము. సైమూనులని పేరుగల వేడిగాడుపులు దేశమున నప్పటప్పటవీచుచుండును. ఇవి విషపుగాలులని చెప్పఁబడుచున్నవి.

అరేబియాదేశమం దాకాశము నిర్మేఘమంతమై తరుచు కానంబడుచుండును. ఎండ తీక్ష్ణమై వేడిగాడుపులు (సైమూన్ లేక సమీాయేలు) విసరుతరి, ఇసుక మేఘములంబోలి పైకిగాలిలోనికి ఎత్తఁబడి కాలి నేలరాలుచుండుట చాల బాధకరమైయుండును. శీతకాలమున రాత్రులందు చలిగాలులు వీచుచుండును. పీఠభూమియందు నడుమడు వర్షించుంగాని ఎడారులందు వర్షములు తరుచు కురియకనే గడచుచుండునని చెప్పవలయును. కొండసెలయేరులు కొన్ని కలవుగాని యవియు నతిత్వరితముగ భూమియందింకి యారిపోవునుగాని చెమ్మయుండదు. ఎడారులందు ఒయాసీస్ గల తావుల నంతర్వాహినులగు జలప్రవాహములను వాడీలనియెదరు.

అరేబియాదేశపు జొన్నలకు తొలుత మెక్కానుండి తేబడిన విత్తనము గాన భరతదేశమున మెక్కాజొన్న యనంబడి క్రమముగ మొక్కజొన్నగా మారినది. ఇది ఈదేశమే మాతృస్థానముగా గలది. పెద్దజొన్నలు పైరుచేయఁబడుచున్న పంటలు. ద్రాక్షలు కొంచముగను, ఖర్జూరపుపండ్లు విస్తారముగను, ఒంటెల పాలు భోజనపదార్థములుగ నుపయోగించుచున్నవి. కాఫీ చాలా ప్రశస్తమైనది ఈదేశమునుండియే తొలుత భరతదేశమునకు తేఁబడినది. దేశపు నైఋతిదిశగా కాఫీ విస్తారము పైరుచేయంబడి మోఛా రేవునుండి వెనుక ఎగుమతిచేయంబడుచుండినది. గోపరసమను సాంబ్రాణివంటి బంకయు (సువాసనద్రవ్యము) ను, మసాంబ్రము, సాంబ్రా

ణియు ఈదేశపువని పేరందియుండెనుగాని నిజమున నవి ఈదేశపు పదార్థములుకావు. దేశమున గుఱ్ఱములు చాల శ్రేష్ఠజాతివికలవు. అవి ప్రయాణములకు తఱచు పనికివచ్చుచున్నవి. ఒంటెలు వర్తకపుసరకుల మోయుజంతువులు. నిప్పుకోళ్లును, అడవిగాడిదలు, లేళ్ళు, చిఱుతపులులు దేశమందు కలవు. పరిషియన్ గల్ఫునందు ముత్యాలసలాపము బ్రిటీషువారి హస్తగతమై యున్నది.

జ్యోతిషశాస్త్రము అరబ్బీదేశమున వ్యాపించి యుండెను. అరబ్బులందనేక తెగ లున్నను ముఖ్యముగ వీరు రెండుతెగలవారని చెప్పవలయును. ఒకతావున నివాసగృహమును కాపురమునుగల్గిన అరబ్బులు ఎక్కువ నాగరికతంగల్గినవారు. ఇండ్లు వాకిండ్లులేక మందలతో దేశద్రిమ్మరులై తిరుగుచు, గుడారముల గ్రామములలో నివసించుచు తిరుగుచుండువారు బెడూయీను లనఁబడుచున్నారు. వీరు అపాయకరులు. ఆదికాలమునుండియు దోచుకొనుచుండుటయు, మందలను మేపుకొనుటయు వీరివృత్తి. ఒక్కొకగుంపున కొక పేరు అధిపతి. అందరు గలసి గుడారములగ్రామములతో సంచరించుచుందురు. The hand of Arab has been against every man and every man's hand against his, అని ప్రాశ్చాత్యులు సామెతగా బల్కుచుందురు.

అరబ్బులు మహమ్మదుగురుని స్వదేశస్థులు; మహమ్మదీయ మతస్థులు. భాష అరబ్బీభాష. అదికురాన్షరీఫీభాషయందే జనించినది. మహమ్మదుగురుఁడు జిబ్రెలువలన ఉపదేశింపబడుటయు అరబ్బీభాషలోనే. ఈభాషను కుడివైపునుండి ఎడమవైపునకు వ్రాయుచుందురు. మహమ్మదుగురుఁడు క్రీ. వె. ౫౭౦ లో మక్కాయందు జన్మించి తనమతమును బోధించి, మక్కాప్రజలవలన బాధింపఁబడి క్రీ. వె. ౬౨౨లో మదీనాకుఁ బలాయనుఁడై అటనే క్రీ. వె. ౬౩౨ లో మృతినందెను.

మక్కానగరము మహమ్మదీయుల యాత్రాస్థలము. జిడ్డాపురము దీని రేవుపట్టణము. (మహమ్మదీయమతము చూడుఁడు). మదీనాపురమున మహమ్మదుగారి గోరీకలదు. ఇదియు యాత్రాస్థలమే. దీనిని భక్తిపారవశ్యత అల్మదీనా తున్నబీ యనుచుందురు. మదీనా యనిన పురమని యర్థము. దీనికి యెంబోపురము రేవుపట్టణము. మక్కామదీనాలు కలసియున్న దేశభాగమునకు హెడ్జాజనియెదరు. తొల్లింటి అరేబియాదేశము హెడ్జాజనియు, యీమేననియు, ఓమాననియు మూడుభాగములుగ నుండినది. హెడ్జాజనిన యాత్రాస్థలమని యర్థమట. సానాపురము యీమేనుభాగమున ప్రధానపట్టణము. దీనికి హొడెడ్డాపురము రేవుపట్టణము. రియాదుపురము వహాబీసుల్తానుల రాజధానిపురము. ముస్కాటుపురము వర్తకస్థానము. ఇది ఓమాను సుల్తానులకు రాజధాని. ముత్యాలసలాపముగల బహారెయిన్ ద్వీపము బ్రిటీషువారిది. ఏడెన్ పరగణా బ్రిటీషువారి వశమందుండి ఇండియాకుం జెందినది. ఇట రాక్షసబొగ్గునకై ఓడలు నిలచు రేవు గలదు.

అరోరాఆస్ట్రియాలిస్ — అరోరా బొరియాలిస్ చూడుడు.

అరోరాబొరియాలిస్ (Aurora Borealis) — భూమిగుండా అయస్కాంతశిలాసంబంధమగు నాకర్షణమార్గపు జాడలు కలవనియు, ఆ అయస్కాంతశిలలు భూమియొక్క ఉత్తరపుకొనను, దక్షిణపుకొనను ధ్రువములందు మనుష్యుల కగమ్యమగు శీతలప్రదేశములందు బహుశః సముద్రములందు జలముల పైకిగూడ నగుపడుచు పర్వతములుగ నుండవొప్పు ననియు తలంపఁబడుచున్నవి. కావనే దిక్కులంజూపు

కంపసుముల్లు ఉత్తరదక్షిణదిశల కాకర్షింపబడు చుండుననియు తలంచుచున్నారు. ఈధ్రువము లందాకాశమున నెత్తుగనుండు గాలిపొరలు కడు పలుచనవిగనుండు (Thin air) కొట్టకొనలందు విద్యుచ్ఛక్తి ప్రవాహము లయస్కాంతశిలలచే నాకర్షింపఁబడుచు, ఎల్లప్పు డాదిశలకు బర్వెడుచు మధ్యమార్గమున నొక ప్రవాహముతో వేఱొక్క ప్రవాహ మెదుర్కొని ఢీకొనుటచే నుండుచు, పలురూపములతో వివిధవర్ణములతోఁ బ్రకాశించుచుండును. దీనికె అరోరాబొరియాలిస్ అనిపేరు. ఇవి ఉత్తరధృవముకడ దక్షిణదిశ నుండి ఉత్తరమునకును, దక్షిణధృవముకడ ఉత్తర దిశనుండి దక్షిణమునకును అయస్కాంతశిలల వైపు బర్వెడుచుఁ గాననగుచుండును.

సూర్యరస్మియొక్కపని ఈ ప్రాంతముల గాన రాదు. ఏలనన ఈక్వేటరు (భూమధ్య ప్రదేశము) న కిరుదెసలందు ఉత్తరాయణమున ఉత్తర దిశయందునను, దక్షిణాయనమున దక్షిణదిశయందునను ఆభాగములు సరిగా తలపైనే యుండునట్లు తిరుగు సూర్యుని కిరణములు ప్రక్కవాటుగ కడు దూరము ప్రసరించుటమాత్రమేగాక, పోను పోను వంగుటతో సంబంధదూరముగఁజేయుబడిన ఉత్తర దక్షిణ ధృవములయందు సూర్యరస్మి పగలుగను, రాత్రిగను తెల్పు విభజనకు పనికి రాదు. కాన నుత్తరధృవమున ఉత్తరాయణ మూరు నెలలు ఒకే పగలుగను,దక్షిణాయన మూరు నెలలు ఒకే రాత్రిగను పరిగణింపనగుచు, రోజున కిరువది నాల్గు గంటలుగలభాగము పనిపాటలకు, భోజన విశ్రాంతులకు, నిదురజెందుటకు మాత్రము పరిగణింపఁబడుచుండును. ఇట్లే దక్షిణధృవముకడ ఉత్తరాయణమంతయు సూర్యదర్శనమేలేని ఒకే రాత్రిగను, దక్షిణాయన మూరుమాసములు నొకే పగలుగను కన్పించెడిని.

ఇంక నీ రెండుధృవములందు ఒకేరాత్రిఁగ దనరు ఆరుమాసముల దీర్ఘకాలము నంధకార బంధురముగ నుండునని తోఁచక మానదు. అట్టి యెడ నీ యరోరాబొరియాలిస్ . (ప్రకాశము) మాటిమాటికి నెడతెరిపియనునది లేక భూవలయ రేఖ (Horizon) నాని పెద్దపెద్ద ప్రకాశప్రదేశములుగను (Sheets and Curtains of Light), వంకరలుగల వివిధాకారములుగను, కిరణములుగను, లోనులుగను, వృత్తములుగను, ప్రకాశించుచు, పర్వెడుచు చక్కని వెలుఁగున నంతయుఁ గన్పడునట్లు జేయుచు మరలిపోవు చుండును. ఈ ప్రకాశము తెలుపు, ఎఱుపు, ఆకుపచ్చ, పసుపుపచ్చ, బంగారురంగుల నన్నిటి నొకేతరిగాని, కొన్నిటింగాని, యొక్కొక్కటిం గాని గల్గి ప్రకాశించుచుండెడిని. ఈ అరోరా బొరియాలిస్ ప్రకాశము ధృవప్రదేశములందే కాక ఉష్ణప్రదేశము (Temperate zone) లందు కూడ చాలాదూరము కన్పించునందురు; కాని, ఉత్తర దక్షిణ ధృవప్రదేములనే సంపూర్ణ ప్రదర్శనమని చెప్పఁబడినది. దీని సాహాయ్యముననే అట నా చీఁకటియం దెల్లకార్యములు నెరవేరనగునట.

దక్షిణధృవ ప్రాంతములఁ గనపట్టునట్టి విట్టివే యగు వెలుఁగు (కాంతు)లకు ఆరోరా ఆస్ట్రియాలిస్ (Aurora Austrialis) అని పేరిడి యున్నారు.

అర్ధోఘటిఘోషము్వెతినూనం- వెలితికుండ లెక్కువ ధ్వనిచేయునని భావము. నిండుకుండ తొణకదను తెలుగుసామెతయునిట్టిదే. సంస్కృతలోకోక్తి.

అర్ధోదయ పర్వకాలము — అమావాస్యతిథి - ఆదివారము - శ్రవణ నక్షత్రము వ్యతీపాతలు పుష్యమాసమునగాని మాఘమాస

మునగాని కూడిన నాపుణ్యకాలమున కర్ధోదయ పర్వకాలమనియు, దీని కించుకన్యూనమైన మహోదయపుణ్యకాలమనియుఁ జెప్పఁబడినది. శ్లో॥ అమార్కపాతశ్రవణే ర్యుక్తాచేత్పుష్య మాఘయోః । అర్ధోదయస్సవిజ్ఞేయః కించిన్యూనమ్మహోదయః॥ అని చెప్పఁబడినది. ఇది పుష్య మాఘమాసముల నమావాస్యతిథియందు పైకూటమికల్గినచో సిద్ధించెడిని, అర్ధోదయ మహోదయ పుణ్యకాలములందు సముద్రస్నానము మహాఫలప్రదమని చెప్పఁబడినది. అందు నదీసాగరసంగమ ప్రదేశములం దెక్కువ శ్రేష్ఠముగ నెన్నబడుచున్నది.

అర్ధోదయ వ్రతము — మాఘబహుళ అమావాస్య. బ్రహ్మవిష్ణు రుద్రపూజ.

అలంకారశాస్త్రము— అలంకారములఁగూర్చి ప్రత్యేకశాస్త్రమని యభిప్రాయము గల్గి వానిని వివరించి లోకమున కెఱుకపర్చిన విద్వాంసులు భోజమహారాజు, భామటుఁడు, వామనుఁడు, భట్టనాయకుఁడు, ఆనందవర్ధనుఁడు, ఉద్భటుఁడు, ఆచార్యదండి మొదలగువారీపట్ల చిరస్మరణీయులు. భోజుఁడు తన సరస్వతీకంఠాభరణమున శబ్దచిత్రము శబ్దాలంకారమనియు, అర్థచిత్ర మర్థాలంకారమనియు, నుభయచిత్ర ముభయాలంకారమనియు,అలంకరించుటను త్రివిధములుగవిభజించెనుగాని,తరువాతి యలంకారికులు ఉభయచిత్రాలంకారభాగమును నిరసించి, అన్ని యలంకారములును ఉభయ చిత్రములనుచు, వానికి ప్రత్యేకత నొసంగుట యసంగతమనిరి.

అలంకారికులు తాఁజెప్పదలచిన యుక్తిని వినువారి మనస్సులకుఁ జక్కగ నాటుటకై ఉపమానాదులతో నాకర్షణీయ వాక్యములచే వివరింపఁగల్గుట యలంకరించుటయని నిర్వచించిరి. అనగా కావ్యమును రుచులచే నలంకరించునవిగాన అలంకారములనియు, విశిష్ట శబ్దవిన్యాసము కావ్యమనియు, ఇచట విశిష్టమనిన విశేషతగలవియనియు, శబ్దములనిన శబ్దార్థములు రెండుననియు భావము. ఈ సందర్భమున నింక నొకసంగతిఁ దెలుపఁదగును. ఆదికాలపు టలంకారికులు కావ్యమునం దితరలక్షణములకన్న నలంకారములే ప్రధానములను నభిప్రాయములం గల్గియుండిరి· అట్టివారిని పరిశీలకులు అలంకార సాంప్రదాయమువారనివాడుచున్నారు. వీరు ధ్వని,రసము, గుణము, వ్యంగ్యార్థము, అలంకారాంతర్గతములనియు, అందే చేరదగినవనియు గాని అలంకారేతరములు కావనియు నభిప్రాయపడిరి. వీరియందు కాల మతిక్రమించిన కొలఁదియు నభిప్రాయభేదములేర్పడియెనట· వైశిష్ట్యము,ధర్మరూపమని కొందఱన, వ్యాపారరూపమని కొందఱనిరట. దానినే వ్యంగ్యరూపమని మఱికొంద ఱనిరట. ఇంకనుకొంతకాలముగడువ, కావ్యవైశిష్ట్యము ధర్మరూపమని తలంచువారియందు, అలంకారములే ముఖ్యమనువారు కొందఱును, గుణములేముఖ్యమనువారుకొందఱును, అభిప్రాయభేదము లందిరి. కావ్యవైశిష్ట్యము, వ్యాపారరూపమని తలఁచువారియందు ఉక్తివైచిత్ర్యము(అనగా మాటలసొంపు) ముఖ్యమనువారు కొందఱును, రసవిషయిక వ్యంజనవ్యాపారము ముఖ్యమనువారు కొందఱును, అభిప్రాయ భేదములంగల్గుట చీలికలేర్పడి, ప్రాచీనాలంకారులైదు తెఱఁగులైరని వారి గ్రంథములనుండి కన్పట్టును. కాని తరువాతకాలపు టలంకారములు, సత్కావ్యమునందు, శబ్దార్థములు, శరీరాంగములం బోలినవియనియు, ధ్వని ప్రాణమువంటిదనియు, రసము ఆత్మ లేక అంగివంటిదనియు, ఓజమాధుర్యాదులు శౌర్యాదులవంటివనియు, అలంకారము లాభరణములంబోలిన యలంకారములే యనియు నభిప్రాయములను స్థిరపఱచుకొనిరి. కే. వె. గ.

శతాబ్దమునాఁటి వాఁడగు మమ్మటుఁడు అలంకారములు ఉక్తివై చిత్ర్యములని తనకావ్యప్రకాశమునందు వివరించియున్నాఁడు.

అర్థాలంకారములు క్రీ. వె. యైదవశతాబ్దము నాఁడు భరతుఁడు ఉపమ-రూపక-దీపకాలంకారములు మూఁడేననియు, తక్కినవన్నియు నా మూఁడింటియందు చేరినవే యనియు నభిప్రాయపడియుండెను. ఆచార్యదండినాఁడు ముప్పది నాలుగలంకారములుగ నవి విభజింపబడి, ప్రత్యేకత నీయంబడినవి. మమ్మటుని కాలమున కావ్యప్రకాశికయందు, సంకరసంసృష్టులుగాక వేబదితొమ్మి దలంకారములుగ నాయలంకారవితతియే విభజింపఁబడినదనియు, విద్యానాథుని కాలమున నతని ప్రతాపరుద్రీయమునం దరువది యైదలంకారములుగనవ్వియేవిభజింపబడెననియు, జయదేవుని కాలమున అతని చంద్రాలోకమునం దాయలంకార పుంజమే నూరలంకారములుగఁ జెప్పంబడినదనియు, ఇంక నప్పయదీక్షితులనాఁడు ఆయన కువలయానందమున నాయలంకారములే నూటపదునేనుగ వచింపఁబడినవనియు వివరించిరి. ఇటులపెరుగుట క్రొత్తవి తీసికొనిరాఁబడలేదని తెలుపుటయె ఈవ్యాసమునందలి యభిప్రాయము. కాన ౧౨ వె. పండ్రెండవ శతాబ్దమునాఁటి వాఁడగు హేమచంద్రుఁడు ౨౮ అర్థాలంకారములను వివరించియుంట ఈతండు వీటిసంఖ్యఁ దగ్గింపఁ దలంచెనా యని యనిపించకపోదు. ఇప్పటి యలంకారికుల మతమున అర్థచిత్రమె అర్థాలంకారమనియు, సరియగు అర్థములేని శబ్దచిత్రము నిరర్థకాలంకృతి యనియు, శబ్దచిత్రము అర్థచిత్రయుతమగునేని, అప్పుడది కవిప్రౌఢిమను సూచించుననియు నున్నది. ఇంక నిక్కాలపు మతమున వాని పేర్లను వివరింతుము.

అలంకారములు- కావ్యమునందలి పద్యములను రుచులనే నలంకరించునవి గాన నలంకారములని పేరందినవి. మనుష్యులకు భూషణము లెట్లు అలంకారములో పద్యములకు రుచు లట్టి యలంకారములు. అలంకారశాస్త్రముమేరకు శబ్దాలంకారములు, అర్థాలంకారములు నని అలంకారములు ద్వివిధము. శబ్దముల విన్యాసమునందే రుచులంగల్గించుటచే శబ్దాలంకారములుగను, అర్థముచే రుచులంగల్గించిన నర్థాలంకారములుగను పేరిడఁబడినవి. శబ్దాలంకారములు నాల్గుగను, అర్థాలంకారములు నూరుగను అలంకారికులు విభజించియున్నారు.

శబ్దాలంకారములు- ౧. ఛేకము, ౨. వృత్త్యనుప్రాసము, ౩. లాటానుప్రాసము ౪. యమకము ననునవి శబ్దాలంకారములు. ఇందు నాల్గవదియగు యమకము, ౧. పాదయమకమనియు, ౨. పాదాంతపాదాది ముక్తపదగ్రస్త యమకమనియు, ౩. సింహావలోకన ముక్తపదగ్రస్త యమకమనియు, ౪. పునరుక్తిదాభాస యమకమనియు, ౫. చిత్రాలంకార యమకమనియు, ౬. బంధకవిత్వ యమకమనియు నారుతెఱంగులుగ జెప్పఁబడినది. మఱియుఁ గడదియగు బంధకవిత్వము తిరిగి పదునాలుగు భేదములు కలది.

అర్థాలంకారములు——ఇవిశుద్ధాలంకారములు అరువదినాల్గును, సంకరాలంకారములు ముప్పదియారును కలసి నూరలంకారములుగ నలంకార శాస్త్రమున గాననగు చున్నవి.

శుద్ధార్థాలంకారములు ——(౧) ఉపమాలంకారము. ఇది పూర్ణోపమయనియు, లుప్తోపమనియు, ద్వివిధములు. ౧. పూర్ణోపమ ఆర్థియనియు, శ్రౌతియనియు ద్వివిధము. ౧. ఆర్థి ఇది వాక్యగతమనియు, సమాసగతమనియు, తద్ధితగతమనియుఁ త్రివిధము. ౨. శ్రౌతి, వాక్యగతమనియు, సమాసగతమనియుఁ ద్వివిధము. ౨. లుప్తోపమ ఇది యైదు భేదములు కలది. ౧. అనుపాత్తోపమాన

లుప్త. ౨. అనుపాత్త వాచకలుప్త. ౩. వాచక ధర్మోపాదానలుప్త, ౪. వాచక ధర్మోపమాన లుప్త. ౫. ధర్మోపమ ఇది వస్తుప్రతివస్తూపమయనియు, బింబప్రతిబింబోపమయనియు ద్వివిధము.

(౨) అనన్వయాలంకారము.

(౩) ఉపమేయోపమాలంకారము.

(౪) స్మరణాలంకారము.

(౫) రూపకాలంకారము- ఇది సావయవమనియు, నిరవయవమనియు, పరంపరితమనియుఁ ద్రివిధము. ౧. సావయవరూపకము- ఇది సమస్తవస్తువిషయమనియు, ఏకదేశ (తల) వర్తియనియుఁ ద్వివిధము. ౨. నిరవయవరూపకము- ఇది కేవలమనియు, మాలయనియు, ద్వివిధము. ౩. పరంపరితరూపకము-ఇది కేవలము,మాలయని ద్వివిధము. ౧. కేవలపరంపరితరూపకము- ఇది శ్లిష్టమనియు, అశ్లేషమనియు ద్వివిధము. ౨. మాలాపరంపరితరూపకము- ఇదిశ్లిష్టమనియు అశ్లేషమనియు ద్వివిధము.

(౬) పరిణామాలంకారము- ఇది ఒకేవిధము.

(౭) సందేహాలంకారము- ఇది ౧. శుద్ధసందేహమనియు, ౨. నిశ్చయగర్భితసందేహమనియు, ౩. నిశ్చయాంతసందేహమనియుఁ ద్రివిధభేదములు కలది.

(౮) భ్రాంతిమతి అలంకారము- ఒకేవిధము.

(౯) అపహ్నవాలంకారము- ఇది ఆరుభేదములు కలది. ౧. శుద్ధాపహ్నవము అలంకారము, ౨. హేత్వాపహ్నుతి- అలంకారము, ౩. పర్యస్తాపహ్నుతి అలంకారము, ౪. భ్రాంత్యాపహ్నుతి అలంకారము, ౫. ఛేకాపహ్నుతి అలంకారము, ౬. కైతవాపహ్నుతి అలంకారము,

(౧౦) ఉల్లేఖాలంకారము ఒకేవిధము.

(౧౧) ఉత్ప్రేక్షాలంకారము- ఇదివాచ్యము, గమ్యము అని ద్వివిధము. [౧] వాచ్యోత్ప్రేక్ష- ఇది జాతి, గుణము, క్రియ, ద్రవ్యములని నాల్గు భేదములుకలది. ౧. జాతివాచ్యోత్ప్రేక్ష - ఇది భావము, అభావము అని ద్వివిధము. ౧ భావము- ఇది స్వరూపము, హేతువు, ఫలమునని త్రివిధము. ౧ స్వరూపము- ఇది ఉపాత్తగుణనిమిత్తమనియు, ఉపాత్తక్రియానిమిత్తమనియు, అనుపాత్తనిమిత్తమనియుఁ ద్రివిధము. ౨. హేతువు- ఇది ఉపాత్తగుణనిమిత్తమనియు, ఉపాత్తక్రియానిమిత్తమనియు ద్వివిధము ౩. ఫలము- ఇది ఉపాత్తగుణనిమిత్తమనియు, ఉపాత్తక్రియానిమిత్తమనియు ద్వివిధము. ౨. అభావము- ఇదియు స్వరూపము, హేతువు, ఫలమునని త్రివిధము. ౧ స్వరూపము- ఇది ఉపాత్తగుణనిమిత్తమనియు ఉపాత్తక్రియానిమిత్తమనియు, అనుపాత్తనిమిత్తమనియుఁ ద్రివిధము. ౨. హేతువు- ఇది ఉపాత్తగుణనిమిత్త మనియు, ఉపాత్తక్రియా నిమిత్తమనియు ద్వివిధము. ౩. ఫలము- ఇది ఉపాత్తగుణనిమిత్తమనియు, ఉపాత్తక్రియానిమిత్తమనియు ద్వివిధము. ౨. గుణవాచ్యోత్ప్రేక్ష- ఇదియు జాతివాచ్యోత్ప్రేక్షవలెనే భావాభావభేదములచే రెండై, అందొక్కొక్కటి స్వరూప, హేతు, ఫలములుగ త్రివిధములుగ దనరుచు, తిరుగ అవి వానివలెనే అంతర్భేదములం గూడ గల్గి పదునాల్గుగ నాపేర్లచేతనే తనరెడిని. ౩. క్రియావాచ్యోత్ప్రేక్ష- ఇదియుజాతివాచ్యోత్ప్రేక్షవలెనే పదునాల్గు భేదములుగల్గి ఆపేర్లచేతనే దనరెడిని. ౪. ద్రవ్యవాచ్యోత్ప్రేక్ష- ఇదియు జాతివాచ్యోత్ప్రేక్షవలెనే పదునాల్గుభేదములుగల్గి ఆపేర్లచేతనే తనరెడిని. [౨] గమ్యోత్ప్రేక్ష- ఇదియు జాతి, గుణ, క్రియా, ద్రవ్యము లను నాల్గు తెఱంగులుగను, అందొక్కొక్కటి భావాభావభేదములచేఁ దిరుగ రెండుగను, అందొక్కొక్కటి స్వరూప హేతు ఫలములచే తిరుగ మూఁడేసిగను, అవియు నొక్కొకటి

౧. అనుపాత్త గుణనిమిత్త మనియు, ౨. అనుపాత్త క్రియానిమిత్తమనియు రెండేసిగ నగుచు, మొత్తమున గమ్యోత్ప్రేక్ష యంతయు నలుబది ఎన్మిది భేదములుగ నయ్యెడిని.

(౧౨) సహోక్త్యలంకారము- ఇది ఒకే విధము.

(౧౩) వినోక్త్యలంకారము- ఇది చారుతా వినోక్తి యనియు, అచారుతా వినోక్తియనియు, ఇరుదెఱంగులు.

(౧౪) అతిశయోక్త్యలంకారము- ఇది యైదు విధములు. ౧. సంబంధాసంబంధము, ౨. అసంబంధసంబంధము, ౩. భేదాభేదము, ౪. అభేద భేదము, ౫. కార్యకారణవిపర్యరూపము అని యైదుభేదములు కలది.

(౧౫) సమాసోక్త్యలంకారము- ఒకేవిధము.

(౧౬) వక్రోక్త్యలంకారము- ఒకేవిధము.

(౧౭) స్వభావోక్త్యలంకారము-ఒకేవిధము.

(౧౮) వ్యాజోక్త్యలంకారము- ఒకేవిధము.

(౧౯) మీలనాలంకారము- ఒకేవిధము.

(౨౦) సామాన్యాలంకారము- ఒకేవిధము.

(౨౧) తద్గుణాలంకారము- ఒకేవిధము.

(౨౨) అతద్గుణాలంకారము- ఒకేవిధము.

(౨౩) విరోధాభాసాలంకారము- ఇది పది విధములు. ౧. జాత్యాజాతివిరోధాభాసము, ౨. క్రియయాక్రియవిరోధాభాసము, ౩. గుణేన గుణవిరోధాభాసము, ౪. ద్రవ్యేనద్రవ్యవిరోధాభాసము, ౫. జాత్యాక్రియావిరోధాభాసము, ౬. జాత్యాగుణవిరోధాభాసము, ౭. జాత్యాద్రవ్యవిరోధాభాసము, ౮. క్రియయాగుణవిరోధాభాసము, ౯. క్రియయాద్రవ్యవిరోధాభాసము, ౧౦. గుణేన ద్రవ్యవిరోధాభాసము.

(౨౪) విశేషాలంకారము- ఇది మూడు విధములు. ౧. అధారరహిత ఆధేయవిశేషము, ౨. ఏకానేకగోచరవిశేషము, ౩. అశక్యకరణ విశేషము అని.

(౨౫) అధికాలంకారము- ఇది ౧. అధికాధేయము, ౨. అధికాధారమునని ఇరుదెరంగులు.

(౨౬) విభావనాలంకారము- ఒకేవిధము.

(౨౭) విశేషోక్త్యలంకారము- ఒకేవిధము.

(౨౮) అసంగతాలంకారము- ఒకేవిధము.

(౨౯) విచిత్రాలంకారము- ఒకేవిధము.

(౩౦) అన్యోన్యాలంకారము- ఒకేవిధము.

(౩౧) విషమాలంకారము- ఇది మూడు విధములు. ౧. విరుద్ధకార్యవిషమము, ౨. అనర్థ విషమము, ౩. విరూపమానవిషమము.

(౩౨) సమాలంకారము- ఒకేవిధము.

(౩౩) తుల్యయోగితాలంకారము- ఇది ప్రకృతతుల్యయోగిత, అప్రకృతతుల్యయోగిత యని ద్వివిధము.

(౩౪) దీపకాలంకారము- ఒకేవిధము.

(౩౫) ప్రతివస్తూపమాలంకారము- ఒకే విధము.

(౩౬) దృష్టాంతాలంకారము- ఒకేవిధము.

(౩౭) నిదర్శనాలంకారము- ఒకేవిధము.

(౩౮) వ్యతిరేకాలంకారము- ఒకేవిధము.

(౩౯) శ్లేషాలంకారము- ఇది ౧. ప్రకృత శ్లేషము, ౨. అప్రకృతశ్లేషము, ౩. ప్రకృతాప్రకృతశ్లేషము నని త్రివిధము.

(౪౦) పరికరాలంకారము- ఒకేవిధము.

(౪౧) ఆక్షేపాలంకారము- ౧. ఇష్టనిషేధాభాసమనియు, ౨. అనిష్టనిషేధాభాసమనియు నిది ద్వివిధము.

(౪౨) వ్యాజస్తుతి- ౧. నిందాకృతస్తుతి యనియు, ౨. స్తుతినిందయనియు నిది ద్వివిధము.

(౪౩) అప్రస్తుత ప్రశంసాలంకారము ఒకే విధము.

(౪౪) పర్యాయోక్త్యలంకారము ఒకేవిధము.

(౪౫) ప్రతీపాలంకారము ఒకేవిధము.

(౪౬) కావ్యలింగాలంకారము ఇది వాక్యార్థ హేతుకమనియు, పదార్థ హేతుకమనియు ద్వివిధము.

(౪౭) అర్థాంతరన్యాసాలంకారము. ఇది విశేషసమర్థిత సామాన్యార్థాంతరన్యాసమనియు, సామాన్యసమర్థిత విశేషార్థాంతరన్యాస మనియు ద్వివిధము.

(౪౮) యథాసంఖ్యాలంకారము ఒకేవిధము.

(౪౯) పరిసంఖ్యాలంకారము ఒకేవిధము.

(౫౦) ఉత్తరాలంకారము. ఇది ఉత్తరోన్నేయ ప్రశ్నోత్తరమనియు, ప్రశ్నోత్తరమాలికోత్తరమ నియు ద్వివిధము.

(౫౧) వికల్పాలంకారము ఒకేవిధము.

(౫౨) సముచ్చయాలంకారము. ఇది గుణ సముచ్చయము, క్రియాసముచ్చయము నని ద్వివిధము.

(౫౩) సమాధి అలంకారము ఒకేవిధము.

(౫౪) భావికాలంకారము ఒకేవిధము.

(౫౫) ప్రత్యనీకాలంకారము ఒకేవిధము.

(౫౬) వ్యాఘాతాలంకారము ఒకేవిధము.

(౫౭) పర్యాయాలంకారము ఒకేవిధము.

(౫౮) సూక్ష్మాలంకారము.

(౫౯) ఉదాత్తాలంకారము ఒకేవిధము.

(౬౦) పరివృత్త్యలంకారము. ఇదిసమపరివృత్తి అధికదా నాల్పదానము, అల్పదా నాధికదా నమునని త్రివిధము.

(౬౧) కారణమాలాలంకారము-ఒకేవిధము.

(౬౨) ఏకావళిఅలంకారము- ఒకేవిధము.

(౬౩) మాలాదీపకాలంకారము-ఒకేవిధము.

(౬౪) సారము- ఒకేవిధము.

సంకరార్థాలంకారములు(ఇవిముప్పదియారు.)

(౧) ఆవృత్త దీకము- ఇది పదావృతము, అర్థావృతము, ఉభయావృతము నని త్రివిధము. ఈక్రిందివన్నియు నొకేరూపముగల యలంకార ములు. ౨. పరికీరాంకురము, ౩. ప్రస్తుతాంకు రము. ౪. స్వజనింద, ౫. అసంభవము, ౬. అల్పము, ౭. కారకదీపము, ౮. కావ్యార్థా పత్తి, ౯. వికస్వరము, ౧౦. ప్రౌఢోక్తి. ౧౧. సం భావనము, ౧౨. మిధ్యార్థవసతి, ౧౩. లలితము, ౧౪. ప్రహర్షణము, ౧౫. విషాదము, ౧౬. ఉల్లా సము, ౧౭. అవజ్ఞ, ౧౮. అనుజ్ఞ, ౧౯. వేశము, ౨౦. ముద్ర, ౨౧. రత్నావళి, ౨౨. పూర్వ రూపము, ౨౩. అనుగుణము, ౨౪. తము, ౨౫.ఉత్తరాలంకారము- ఇది శుద్ధమనియు చిత్రమనియు ద్వివిధము. ౨౬. పిహితము, ౨౭. గూఢోక్తి, ౨౮. వివృతోక్తి, ౨౯.యుక్తి, ౩౦. లోకోక్తి, ౩౧. ఛేకోక్తి, ౩౨. అత్యుక్తి, ౩౩. నిరుక్తి, ౩౪. ప్రతిషేధము, ౩౫. విధి, ౩౬ హేతువుఅలంకారము.

అలక — అశ్మక చూడుడు.

అలకానందనది–(విష్ణుగంగ. ధవళీగంగ). గంగానదిలోఁగలియు నుపనది. బదరీనారాయణ మనుపేరుగలబదరీనాథమునకుఁగతిపయదూరము నందుగల వసుధారయనంబడు జలపాతమున జనించిన విష్ణుగంగ (దీని కలకానందయనియు ననుటకూడకలదు) నదితో సరస్వతీనదియొక్క శాఖగ చెప్పఁబడు వేఱొకనది సంగమించినపిదప అలకానందగ పేరందియుండునని పెక్కండ్రయభి ప్రాయము. దీనికిధవళీగంగయనియు ధవళియనియు పేర్లుకలవు. గడవాలు (అరుణోద) దేశపు రాజ ధానియగు శ్రీనగర మీనదీతీరమందేయున్నది. దీని ప్రశంస స్కాందపురాణము, విష్ణుఖండము మూడవ అధ్యాయము ౬ యందు గానవగు చున్నది.

బదరీనారాయణమునకు కతిపయ దూరము ననే వసుధారయనంబడు జలపాతమున జనించి, బదరీనారాయణమను (బదరీనాథము) ప్రక్క గ

బ్రవహించుచుండఁజని, విష్ణుగంగ, సరస్వతి నదులను విష్ణుప్రయాగకడం గలుపుకొని (విష్ణుగంగకు ధవళీనది లేక ధవళీగంగయనియుం బేరుకలదు). బ్రిటీషు గఢ్వాలులోని శ్రీనగరముగుండా ప్రవహించి దేవప్రయాగకడ మందాకినిం జేరి పిదపగంగయందు చేరుకొనును. అలకానందను ధవళీ సరస్వతీ నదులు కలిసిననది యనెదరు.

అలగ్జాండ్రియా పురము — అలసందపురమును చూడుఁడు.

అలగ్జాండ్రైటురత్నము (Alexandrite Stone) — నలుపు ధాతువుగల ఆకు పచ్చరంగుగల (Chrysoberyl) జాతిరత్నము. యూరల్ పర్వతములందు త్రవ్వియెత్తబడును. ఎర్రని కిరణములుండి యానుటయుంగలదు. కొంతవరకు విలువగల రత్నముగ నేయున్నది.

అలగిచ్చకూర — భావంజి కూర చూడుఁడు.

అలచందచెట్టు — లా. Dolichos Catiang లేక Dolichos Sinensis అనియు సంస్కృతమున రాజమాష, నీలమాష అనియు నందురు. అలచందలు (గింజలు) తొక్కలు సహా వగరుగనుండి మలమూత్రములను వెడలించును. కఫమునడంచును. తృప్తిగనుండి పైత్యము, కొంచెము గురుత్వము జేయును. దీనికి విరుగుడు శొంఠి, కరక్కాయ, ఉప్పు కల్పి చేసినచూర్ణము. అలచందపప్పు పొట్టుతీసినది వండినపప్పు గురుత్వము, పైత్యముచేయును. విరేచనబద్ధము గావించును. దీనికివిరుగుడు పైచూర్ణము, పిప్పళ్లు విస్తారము ఉదకము. అలచందకాయలలోని పచ్చిగింజలు గురుత్వము, పైత్యోద్రేకము, విరేచనబద్ధము గావించును. విరుగుడులు పైచూర్ణము, నువ్వులచెట్టు కాల్చినబూడిద, మరియు శీమము, పిప్పళ్లు కూడ దీనికి విరుగుడులే.

అలచందలు వ్యవసాయము — వీనిని బొబ్బర్లనియు నందురు. కొన్నిసీమలందు లంకలనియు వాడుటకలదు. ఇది ఇతరజాతులతో కల్పి జల్లిన నంతగా ఫలించునదిగాదు. ఎక్కువబలిసి ఇంచుమించు పాదులవలె నావరించుకొని ప్రాకును. దీనికి నితరజాతులవలె పురుగులు తినివేయుటవలని నష్టముకన్న దీనియందుగల ఒక విధమగు వాసననుండి దూరములనుండియైనను పశువులు వచ్చి దీనిం దినివేయుటవలని నష్టమధికమై యుండును. కాన జాగ్రతగా కాయుచుండవలయును. తేలికయగు గరపభూము లీపంటకు శ్రేష్ఠములు. నల్లరేగటి యంతయధిక ఫలితము నీయజాలదు. తొలకరి దీని నాటుటకైనకాలము. దీని నజ్జులు చిక్కుడుజాతికిం జెందినదిగ పోల్చెదరు. ఈ చెట్టు సాంగముగ పశుజాతికి చాలా బలకరమైన యాహారమైయున్నది. తక్కిన స్థితియందు పెసర, మినుములంబోలిన పంటయై యున్నది. (పెసరవ్యవసాయము, మినుముల వ్యవసాయము చూడుడు).

అలంపూషానాడి — అష్టాంగయోగములు చూడుఁడు.

అలంబస — ఇక్ష్వాకువంశస్థుఁడగు తృణబిందువుభార్య. విశాలునితల్లి.

అలంబసుఁడు — బకాసురునితమ్ముఁడు. ఘటోత్కచునిచే నిహతుఁడైనవాఁడు.

అలంబిక — ఇప్పుడు అలవియనుచున్నారు. బౌద్ధసలము దీనిని హ్యూయనత్సాంగ్ నవదేవకులమనియు ఫాహియాన్ ఆల్ అనియు వివరించిరి.

కనూజ పట్టణమున ఆగ్నేయముగా ౧౭ మైళ్లును ఇటవానుండి ఈశాన్యముగ ౨౦ మైళ్లు దూరమునను గంగానదిపైనున్నది. తొల్లి ఇది కోసల, మగధ దేశముల మధ్య సరిహద్దుగ

నుండెనని డాక్టరు కెరన్ (Kern) పండితుఁడు అభిప్రాయపడి యున్నాఁడు. అగ్గలవచైత్యమను బౌద్ధమఠమిందుండెను. జైనులు దీనిని **అలభి** యని వాడుచుండిరి. మహావీరజైనస్వామి ఇట నుండినవాఁడందురు. కల్పసూత్రముల వివరింపఁబడిన ఆలంభికాపురమిదియె. బుద్ధ భగవానుఁడిట పదునారవ వర్షకాల (పర్యావణము) ముం గడపెనట. ఈపదునారవ వర్షము బుద్ధత్వ మొందినపిదపనని ఎఱుంగునది.

అలబాస్టర్ రాయి (Alabaster) — దీనిని చంద్రకాంతశిల యని కొందరనెదరు. ఆంగ్ల రసాయనవేత్తలు Translucent Form of Gypsum అని పోల్చిరి. పెట్లుప్పుతో కలసి గనులందు దొరకుచుండు రాయి. విలువ గల రాయి గాన పలకలుగకోసి నేలనుపఱచుటకు గోడలకతికించుటకు అలంకారముగ నుపయోగించుచున్నది. ఆది యందు గ్రీకుదేశమున అలబాస్ట్రన్ (Alabastron) అను తావున దొరకుట నీపేరయ్యెనని ప్లినీ (Pliny) మహాశయుని వ్రాఁతలనుండి తెలియుచున్నది. చాల చల్లగా నుండురాయి. హిందూస్థానదేశమున దీనిని సంగమర్వర్పత్తర్ అనెదరు.

అల్లపుగడ్డి — ఇది గడ్డిమొక్క. దీనిని నలిపి వాసన చూచిన అల్లమువాసన గొట్టెడిని. దీనినాంగ్లమున జింజర్ గ్రాస్ (Ginger Grass) అనియెదరు. దీని కషాయము జ్వరములను హరించును. కాకజేసి వరములకు బలము, పొట్టకు సత్తువ నిచ్చును. దీనితోదీసినతైలము వాతనొప్పులను హరించును.

అల్పవిద్యో మహాగర్వీతిన్యాయము— అల్పవిద్యగలవాఁడు గర్వముగలవాఁడై యుండునని భావము.

అలభిదేశము — ఆలంభిక చూడుఁడు.

అలవి — నవదేవకులము చూడుఁడు.

అలసందపురము (యా) - ఇది యోనదేశపు ముఖ్యపట్టణమై యుండెను. ఇది పాంచాలదేశమున నైరుతిమూలకలియుతావున మహాలెగ్జాండ నిర్మింపఁబడినదట; గాని, దీనిం గూర్చి పెక్కండ్రు సంశయింతురు. వారు దీనిని కాబూలునది కుత్తరముగ నిరువదిమైళ్లు దూరమున పాడుపడిన యొక పట్టణస్థలమని పోల్చెదరు. (ఉపనివేశదేశము చూడుఁడు)

అలసట — ఎక్కువపనిచేసినగాని, విసిగి వేసరినప్పుడుగాని మేదస్సున విషపదార్థ మేర్పడును. అట్టితరి శరీరమునగల్గుస్థితికి అలసట యనిపేరు. ఇట్టిస్థితి ఎండవేడిమికిగాని అగ్ని వేడిమికిగాని బడలు యదనునగూడ గల్గుటకలదు. బడలిక యధికనిద్రనుదెచ్చును. అలసిన జంతు రక్తమించుక తీసి, అలసటంజెందని జంతువుశరీరములోనికి పిచికారిగుండా పంపిననదియు నలసిపోయిన లక్షణములుకలది యగునని ఇటీవల పరిశీలకులు కన్పెట్టియున్నారు. అలసియున్నతరి జీర్ణశక్తి బలహీనమైయుండునుగాన బలకరమైన భోజనము మంచిదికాదు. కాని, సేదందీర్చు పానీయములు మంచివనియందురు. నైసర్గికముగఁ గల్గుచుండు నిద్రకన్న యలసినపిదప గల్గునిద్ర గాఢముగను ఆరోగ్యకరముగ నుండునని కని పెట్టఁబడినది.

అలహాబాద్ నగరము ఉత్తరదేశమున సంయుక్తరాష్ట్రములలోని నగరము. తొల్లింటిపేరు మాధవప్రయాగయనియు (క్లుప్తముగ ప్రయాగయనియు) నుండెను. అనేక యాగములు (క్రతువులు) త్రివేణికడ నిట జరుగుచుంట యాగములకుఁ బ్రధానస్థానమగుట ప్రయాగయని పేరయ్యెను. మత్స్యపురాణాంతర్గత ప్రయాగక్షేత్రమాహాత్మ్యమున నీక్షేత్రము

కుఁ దూర్పున ప్రతిష్ఠానపురము, దక్షిణమున అలార్కపురము, పశ్చిమమున అక్షయవటము, హద్దులుగా గల్గిన త్రికోణాకార మధ్యప్రదేశము ప్రయాగక్షేత్రమని చెప్పఁబడినది. ఇందువలన నీపవిత్రక్షేత్రము ముఖ్యస్థానమగు త్రివేణిసంగమ స్థానమని తేలుచున్నది. ఆసమీప నివాసప్రదేశముకూడ నాపేరుననే పరఁగసాగెనని తేలుచున్నది.

ఈఅక్షయవటముండిన ప్రదేశము అలహాబాదులోని కోటలోనున్న పాతాళపురి దేవాలయమునందుఁ జూపుచున్నారు. ప్రతిష్ఠానపురము (తొల్లింటి చంద్రవంశపురాజుల రాజధాని) కోట కెదురుగ గంగానదికవ్వలి (తూర్పు) తీరము పొడవునను ఉండెనని పరిశీలనవలన తేలినది. అలార్కపురమును, ఇప్పుడు అరెయల్ అనెదరు. ఆగ్రామము కోటకెదురుగ యమునానది కవ్వలి (దక్షిణ) తీరమున గంగాయమునల నడుమ నున్నది. ఇటుల త్రివేణియొక్కతావుగ ప్రయాగ క్రీ. వె. ౧౫౭౮ వఱకు నుండనోపును. అప్పుడు అక్బరుచక్రవర్తి యమునపైరస్తాను తనయధికార స్వాధీనములందుంచుకొనుట కాగ్రాయందు కోటఁ గట్టిన తెఱంగున నిట త్రివేణికడకూడ నీకోటను గట్టియుండెను. మఱియు నాయనభావయం దీపవిత్రస్థలికి దైవనివాసమని యర్థమగు యల్లా బాస్ (అల్లావాసము) అనివాడుచుండ నాపేరును వాడుకనందెను. పిదపనింక నచ్చుట పట్టణము పెరుగ నౌరంగజేబు దానికే అల్లా అబాదని శాసించెను. ఇప్పు డల్లాబాదనఁ బడుచున్నది. త్రివేణికి సమీపముగనుండినయాత్రాగ్రామమునకు షాజహాన్ జ్యేష్ఠపుత్రుండగు దారాపేరునబరగు నటుల దారాగంజియని మార్పుగల్గెను. ఇట్లయ్యు ప్రయాగయనఁబడుపేరు మాసిపోక యస్లేనిలచి యున్నది. మత్స్యపురాణమునను, పద్మపురాణమునను, మహాభారతమునను రామాయణమునను, ఋగ్వేదమునను, ప్రయాగం గూర్చిన ప్రశంసలుండుట నిది కడుపురాతన స్థలమనుట కేసంశయమును లేదు. దీనిని తీర్థరాజ మందురు. ఇచటనె గంగాతీరమున కులపతియనఁబడిన భరద్వాజమహర్షి యాశ్రమముండెడిదనియు, అటనె భరద్వాజుఁడు శ్రీరామభరతులకు విందులొసఁగె ననియు రామాయణమునఁ జెప్పఁబడినది.

శ్లో॥ త్రివేణిం మాధవంసోమం భరద్వాజంచ వాసుకిం । వందేఽక్షయవటం శేషం ప్రయాగేతీర్థనాయకే॥ అనిచెప్పఁబడియుంట ప్రయాగయందు దర్శనీయ యాత్రాస్థానము లేడుగలవు. త్రివేణి గంగాయమునలు బహిర్వాహినులుగను, సరస్వతి అంతర్వాహినిగను సంగమించు తావు. ఇది ఇప్పటి అల్లాబాదునగరమున కాగ్నేయదిశగ కోట కవ్వలనున్నది. మాధవ దేవస్థానములు రెండుకలవు. కోటలో నాదిమాధవుఁడనియు, దారాగంజియందు వేణీమాధవుఁడనియు రెండు దేవస్థానములను యాత్రస్థులు దర్శించుచుందురు. సోమేశ్వరశివలింగము త్రివేణి కవ్వల గంగానది దక్షిణతీరమున నున్నది. భరద్వాజాశ్రమ ప్రదేశమునకిప్పుడు 'కల్నెల్‌గంజి' యనిపేరు. ఇందానాఁటి శివలింగముకలదు. వాసుకిదేవస్థానము దారాగంజి కుత్తరముగ గంగాతీరము నందున్నది. ఇట గంగలోనికి సోపానములు కలవు. ఇట నాగపంచమినాఁడు స్నానయాత్ర జరుగుచుండును. అక్షయముండిన తావు నిప్పుడు కోటలోని పాతాళపురి దేవాలయముగ జూపుచున్నారు. దీనిక్రిందనే కామ్యకూపముండెడిదట. అందే ముకుందబ్రహ్మచారి యనఁబడిన నివసించుచుఁ బ్రమాదవశమున నజ్ఞానకృతముగఁ బాలలో గలసిపోయియున్న గోరక్తమును పానమొనర్చినకతన విరక్తిమై నందుబడి మృతినందెనట. తపోబలమున చక్రవర్తిత్వమును, దోషమున జన్మమును గల్గి అక్బరుచక్రవర్తియై జన్మించె

సనియు, నాతని యం దధికభక్తిం గల్గి గురునితో తానును ప్రాణత్యాగ మొనర్చిన శిష్యుఁడు వీరబల మహారాజుగ జన్మించెననియు వాడుకగలదు. ఈఅక్షయవటమును హ్యూయనత్స్యాంగు క్రీ. వె. ఏడవశతాబ్ద మధ్యకాలమున దర్శించి యున్నటుల వ్రాసియున్నాఁడు. దీనికి శ్యామవటమనియుం బేరుండె నట ఇంక శేషించిన శేషనాగదేవస్థాన మిప్పుడు త్రివేణినుండి మూడుమైళ్ల దూరమున గంగ కుత్తరతీరముననున్న బద్దేవరబడుగ్రామమున గలదు. దేవునిసైత మచ్చటివారు బలదేవుఁడు (బలభద్రస్వామి) యనివాడుచుందురు. తొల్లింటి శేషనాగమను పేరిప్పుడు చాట్నాగ్ అయి హిందూస్థానివారిచేత వాడఁబడుచున్నది. ఇవిగాక పాతాళపురి దేవాలయమున యమునివిగ్రహమును, గోరక్షకనాథగురుఁడని (గురు-గోరఖ్ నాద్)యను చున్నారు.

అలహాబాదు శాసనములలో నొకశాసనమున హర్షవర్థనుని సంతకము "శ్రీమన్మహారాజాధిరాజ శ్రీహర్షస్య స్వహస్తోమమ" అనియుంటఁ గాననగును. ఇది సంతకము గానోపు. దీనిని బన్సేఖరాశాసనమనియునందురు. బుద్ధభగవానుఁ డిటకువచ్చి తన మతబోధఁ గావించెనట. అశోక చక్రవర్తి క్రీ. పూ. మూఁడవశతాబ్దమున నిటకేతెంచెనట. మఱియు నాచక్రవర్తియే ఇప్పుడలహాబాదు కోటయందుఁ బాతఁబడియున్న శాసనముల స్థంభమును ఇచటికి ముప్పదిమైళ్ల దూరమున యమునానదిపైనుండిన కౌశాంబి నగరమున వేయించెనట. కౌశాంబి నగరము, హాస్తినాపురము గంగానదియందుఁ గలసినపిదప పాండవుల సంతతిప్రభువులు రాజధానిగ రాజ్యమేలినతావు. వత్సమహారాజునకిదియే రాజధాని. ఇంకను కౌశాంబి యధికారకాలమున పాడైన ప్రతిష్ఠానపురపు తావున నొక సైన్యదుర్గముండెడి దట. ఈ స్థంభ మెవ్వరివలననో అలహాబాదు కోటకడకుం జేర్పఁబడినదట. ఇప్పుడు కోటలో నిలువంబెట్టి పాతఁబడియున్నది. దీనిపై నారు అశోకశాసనములు, సముద్రగుప్తుని జయశాసనము, రెండితర శాసనములు, జహాంగీరు సింహాసన మెక్కిన పారశీశాసన మొకటియు, నింక మఱి కొన్ని శాసనములును కలవు.

అక్బరువలన అలహాబాదు, సుబాగా నేర్పరుపఁబడెను. అందు బీహారమువరకుఁ గల తూర్పు జిల్లాలును, దక్షిణమున కాలాంజరము వరకుఁ గల ప్రదేశమందలి జిల్లాలును, పశ్చిమమున కారామానిక్పురము వరకుంగల ప్రదేశమందలి జిల్లాలును చేరియుండెను. ఈ నగరముననే ఈస్టిండియా కంపెనీవారికి బంగాళాదేశపు దివానీ యొసంగుచు రెండవ షాలంషాదుషా సనదొసంగెను. అది క్రీ. వె. ౧౭౬౫ వ సంవత్సరము. జహాంగీరు చక్రవర్తి జ్యేష్ఠపుత్రుఁడు తండ్రితోఁ గలహించి, పట్టుబడి, కారాగారవాసము నిటనే గడపెనట. ఆతని గోరీ అలహాబాదునందలి ఖుసురూబాగునందున్నది. ఆప్రక్కనే ఆయన తల్లి షాబేగం గోరీకలదు. ఆమె భర్తకును పుత్రునికిఁగల స్థితింగాంచి ఖేదమంది, పుత్రుని మరణమునకు దుఃఖితయై ప్రాణహత్య గావించుకొనెనందురు. ఆమె క్రీ. వె. ౧౫౮౪ లో జహాంగీరునకుఁ బరిణయమై ౧౫౮౭ ఖుసురును గని ౧౬౦౩ లో మృతిఁజెందెనని చెప్పఁబడినది.

అలహాబాదుకోట ఆంగ్లసైన్య స్థానముగ నొనర్పఁబడి ఈస్టిండియాకంపెనీవారి యాక్రమణ క్రిందికి క్రీ. వె. ౧౭౬౩ లో వచ్చెను. సిపాయిల తిరుగుబాటుకాలమున నాయకుఁడగు లైఖత్ ఆలీ వశమై ౧౮౫౭ మొదలు ౧౮౫౮ వరకు కొలది కాలముండెనుగాని నీలుసేనాని క్రింద మెడ్రాసు పటాలము లరుదెంచగనే యతఁడు పాఱిపోవ ఆంగ్లులవశమాయెను. తిరుగుబాటు చల్లారినకతన విక్టోరియా మహారాజ్ఞి పరిపాలనకుం జేరినటుల

ప్రొక్లమేషను అలహాబాదునందే కోటవెలుపలి బురుజుపై క్రీ.వె. ౧౮౫౮ నవంబరులో మొదటి రాజప్రతినిధిగా కానింగుప్రభువు చదివియుండెను. అలహాబాదునందు దారాగంజికి సమీపమున నలోపీదేవి దేవస్థానము చూడఁదగినదని యందురు. ఇది ౧౦౮ పీఠములలో నొకటి. (శక్తిపీఠములు చూడుఁడు). ప్రతిష్ఠానపుర ముండినతావున నిప్పుడు ఝూన్సీ యను గ్రామము కలదు. (ప్రతిష్ఠానపురము చూడుఁడు). చైతన్య స్వామి యిటకు యాత్రవచ్చినటుల చైతన్య చరితామృతమునఁ జెప్పఁబడియున్నది.

అల్లమరాజు రామకృష్ణకవి — ఆంధ్రకవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడి నవాఁడు. ఆరామద్రావిడశాఖ బ్రాహ్మణుఁడు.హారితస గోత్రము. తండ్రిపేరు రంగనాథము. నివాసము పిఠాపుర ప్రాంతమునసున్న చేబ్రోలు. రచించిన గ్రంథములు కవిచకోరచంద్రోదయము, (ఇది ద్రాక్షారామ భీమేశునకుఁగృతి), వైనతేయ విజయము, సత్యభామావిలాసము, గౌతమీ మహాత్మ్యము, ద్రౌపదీపరిణయము, సుశోభా వివాహము, హనుమదాఖ్యానము, సుకవిజన మనోరంజనము, మదాలసా పరిణయము, శంతను విలాసము, అధ్యాత్మ రామాయణము, అచ్చ తెలుఁగు భాగవతము, రామకృష్ణీయము (ఇది ఆంధ్రశబ్దచింతామణికి వ్యాఖ్యానము).

అల్లము చెట్టు — లా. Zingiber Officinali. ఆంగ్ల Ginger. సం. ఆర్ద్రిక, కటుభద్ర, గుల్మమూల. ఇది చాల వైద్యగుణములు గలది. దుంపజాతి. కారము, వగరు, రుచులఁగల్గి యుండునది. అల్లమునందు హీనపుజాతిని అడివి అల్లము, కాఁగు అల్లము ననియందురు. త్రిదోష ములు హరించును. అజీర్తివిరేచనములు కట్టును. అగ్నిమాంద్యము, అన్నిపైత్యములు, ఉబ్బజాడ్యము, కంఠరోగములు, కడుపునొప్పులు, కాలు సేతుల పొరలూడుట, గుల్మము, నాస రోగములు, పాండువు, పీనస, మూత్రకృచ్ఛ్రము, మలమూత్ర నిరోధము, మేహరోగములు, శ్వాస కాసలు, శ్లీపదము (బోదకాలు), శూలలు, శోష, సన్నిపాతము, క్షయ నివారించును. వేడి చేసిఆర్చును. జఠరదీప్తి, బలము, వీర్యవృద్ధి, దేహ పుష్టి, కాంతి, జ్ఞాపకశక్తి, వీనిని వృద్ధిఁజేయును. జీర్ణశక్తి, కార్జము వీనికి బలముగల్గించును. లోని చెడు పదార్థములను వెడలించి క్రిములఁజంపి లోనశుభ్రపర్చి విదాహమునడఁచును. అజీర్తి విరేచనములనుమాన్పును. మలము వెడలించును. గొంతుక బొంగురుపోజేయును. దీనికి విరుగుడులు_ చందనము, వాతశరీరులకు పాలు, వేడిశరీరులకు బాదంనూనె. ఇంక నీ యల్లము నకుం జెందిన మామిడల్లము ప్రసిద్ధ భోజనపదార్థము. లాటి న్భాషయందు Curcuma amada అనియు, ఆంగ్లమున Mango ginger అనియుపేర్లు.దుంప లందు నీళ్ల విరేచనములు కట్టుగుణము కలదందురు. దీని నూరవైచి ఊరగాయ జేయుదురు.

అల్లమురాజు సుబ్రహ్మణ్యకవి – ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడిన వాఁడు. ఈతఁడల్లమరాజు రామకృష్ణ కవికిం దమ్ముఁడట. రచించినవి శ్రీకృష్ణ కళ్యాణమను ప్రబంధము (ఇది కాకినాడ బచ్చు రామేశం గారికిఁ గృతియీయఁబడినది), మణిధ్వజచరిత్ర, భద్రాపరిణయము, ఆత్మబోధము (ఇది ప్రశ్నోత్తర రత్నమాల యనఁబడుచున్నది), శేష ధర్మము (ఇది లింగంపర్తిలోని శ్రీరాముల కంకితము). ఈ కవి నివాసము పిఠాపురమునకుం గతిపయ దూరముననున్న చేబ్రోలు గ్రామమట. ఆరామద్రావిడ బ్రాహ్మణుఁడు, హారితసగోత్రము, తండ్రిపేరు రంగనాథము.

అల్లము వ్యవసాయము — ఇది పసుపుఁబోలిన వ్యవసాయము. దీనికి భూములు, వేయు ఎరువులు, నీడ, నీరుదోఁడుటలు మొదలగు పరిస్థితులన్నియు పసుపు వ్యవసాయముఁ బోలి యుండును. (పసుపు వ్యవసాయము చూడుఁడు.) ఎకరమునకు ౧౨ వందలుమొదలు ౧౫ వందలు పౌన్లు వరకు ముదరుటల్లము ముక్కలుగఁ గోసి రెండు, మూడు అంగుళముల లోతునకు తొమ్మి దంగుళముల దూరమున కొక్కొక్కటిగా నాటి, వీటి వ్రేళ్లకు చెమ్మమాత్రము తగిలి, నీరు నిలువ కుండ నారిపోవునటుల నీరుగట్టుదురు. అల్లము నకుఁ గలుపుండరాదు గాన, అవసరముబట్టి అయి దారు సార్లు కలుపుఁదీయుదురు. ఇది ఆరునెలల పంట. ఎకరమునకు ౧౨ వేల పౌనులు సిద్ధ పరుపఁబడిన యల్లము ఫలితముగల్గును. అల్లము నకు ఎరువు తక్కువైనను, నీరు తక్కువైనను, ఎండబారినను చక్కగ పెరుగదు. అల్పజాతి అల్లమునందు పీచెక్కువై యుండును. పరిస్థితు లనుకూలించిన యెడల నల్లము కండఁగలిగి, పెద్ద పెద్ద దుంపలుగ నూరును. అల్లమును శొంఠిగఁ జేసి, నిల్వయుంచుకొనెదరు.

అల్లరచిల్లరమూక — ఆంధ్రభాషా సాంప్రదాయార్థపదము. చిల్లరయన తక్కువవా రని యర్థము. అల్లరచే లాతివారని భావము.

అల్లరిబాజా — ఆంధ్రభాషా సాంప్ర దాయార్థపదము. అల్లరిచేయుచు, కేకలు, ఏడ్పు మొదలగు ధ్వని నధికముగనొనర్చుపిల్లలను అల్లరి బాజాయని వాడుటకలదు గాని, యిదిసుప్రసిద్ధము కాదు. ముద్దుకొలది పెద్దవారు చిన్నపిల్లల నిట్లనుటఁ గాననగును.

అలర్కుఁడు — కాశ్యపుని సంతతి వాఁడు. ప్రసిద్ధికెక్కిన మహారాజు. తండ్రి కువల యాశ్వుఁడు. కొడుకు సన్నతి. దత్తాత్రేయునివలన యోగమార్గవిద్యోపదేశ మందినవాఁడు. ఇంకను వేఱొక యలర్కుఁడు చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి కువలయాశ్వుఁడను నామాంతరముగల ప్రతర్దనుఁడు. కుమారుఁడుభార్గవుఁడు. మనుమఁడు భర్గభూమి.

అల్లసాని పెద్దనామాత్యకవి — ఆంధ్రకవులలో మధ్యకవులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. తండ్రి పేరు చొక్కనామాత్యుఁడు. బళ్లారిప్రాంతమున దూపాటిసీమలోని దోరాలగ్రామమీతని పూర్వ నివాసము. తర్వాత విజయనగర రాజధానియం దున్నవాఁడు. శ్రీకృష్ణరాయ సార్వభౌముని యాస్థానమున విద్వత్కవులగు నష్టదిగ్గజకవులలో నగ్రగణ్యుఁడు. మొట్టమొదట ప్రబంధరచనకు మార్గముంజూచి తాను మనుచరిత్రను రచించి, తర్వాతికవులకు మార్గముంజూపినవాఁడగుట, ఆది ప్రబంధకర్త యనఁబడినవాఁడు. చక్రవర్తియగు కృష్ణదేవరాయునివలన ఆంధ్రకవితా పితామహుఁ డను బిరుదమును, గండపెండేరములును బహు మానమంది, యనేకాగ్రహారములఁ బొందిన వాఁడు. మనుచరిత్ర మనఁబడు స్వారోచిషమను సంభవంబను మహాప్రబంధము రచించి, శ్రీకృష్ణ రాయ సార్వభౌమునకుం గృతియిచ్చెను. అద్వై తము మొదలగు కొన్నిగ్రంథముల రచించిన వాఁడు. మఱియు నీతఁడు హరికథాసారమను గ్రంథము మొదలగు ననేకగ్రంథములను పెక్కు చాటుధార పద్యములు రచించెనట. చాల సుప్రద్ధుఁడగు కవివరేణ్యుఁడు.

అల్లజీరా (మెసపొటేమియా లేక మసొల్ దేశము) — ఆశియాఖండమున టర్కీవారి. రాజ్యములోనిది. తొల్లింటిపేరు మెసపొటేమియా మసొలుపురము రాజధానియై ప్రధాననగరమై యుంట, మసొలుదేశ మనఁబరగుచుండెను. కురుడుస్థానమునకు దక్షిణమున టైగ్రిస్ యూఫ్ర

టీసు నదులనడుమ నున్నదేశము. అల్జజీరా యన అరబ్బీభాషయందు ద్వీపమని యర్థము. మెస పొటేమియా యనినను మధ్యభూమి యనియే యర్థము. తొల్లింట గొప్ప ఫలవంతమగు దేశముగా నుండెనది. నీటికాల్వలు మరమ్మతు లేక పాడై డొంకలమయమైపోయిన చక్కని సమతల ప్రదేశము. వేసవికాలమున గాడ్పు లధికముగా వీచును. ఇప్పుడు పట్టణములందున్న వారే ప్రజలు. దేశమందు దేశద్రిమ్మరులగు అరబ్బు బెడోయీనులు తిరుగుచుందురు. ముఖ్యస్థానమగు మసౌలుపురము తొల్లింట మజిలినుతానుల నేతకుఁ బేరందియుండినది. ఈబట్టలనేతకీపేరు ఈ పురము నుండియే కలిగెను. మసౌలుపురము టైగ్రిసు నదీతీరము. ఎదురుగనే తొల్లింటి రాజ్యకాలము నాఁటి రాజధానిగనుండిన నినివేపురపు పాడు కన్పించుచుండును. (కురుడుస్థానము చూడుఁడు). నదియందు డయార్బేకరువరకు ఓడలు పోవును. తొల్లింట ఓర్ఫాపురమిప్పుడు ఉర్ర్ అనియు పిలువఁబడుచున్నది. ఖాల్డీసువారినాఁడు ఎడెస్సా యనంబడుచుండెను.

అల్హాంబ్రా ప్రాసాదము—అరేబియన్ నైట్సు కథలందుఁ బ్రసిద్ధమైన భవనము. స్పానియా దేశమున డారోనదీతీరమున గ్రనడా పట్టణము కడనుకొండపై నున్నది. ఇది గ్రనడారాజ్యమును క్రీ. వె. ౧౨౩౨ మొదలు ౧౨౭౨ వరకు పాలించిన ౧ వ మహమ్మదు సుల్తాను కాలమున బ్రారంభింపఁబడినది యనియు, క్రీ. వె. ౧౩౩౩ మొదలు ౧౩౫౩ వరకూ పాలించిన యూసూఫు సుల్తాను కాలమున బూర్తి చేయఁబడినదనియు దేలుచున్నది. చూడదగిన సుందరతర భవనములలో నొకటి. దీనిని ఆంగ్లభాషా కోవిదులు కొండఱు (Red Castle) అని వాడియున్నారు. క్రీ. వె. ౧౮౧౨ లో ఫ్రెంచి సేనాని యైన మహానుభావుఁ డొకఁడొనర్చిన దుండగపు విధ్వంసనములవలనను, కాలముగడుచుటవలనను ఈ మహా భవన సౌందర్యము కొంత తగ్గినను నేఁటికిని దర్శనీయమై యున్నది. క్రీ వె. ౧౮౨౪ లో కొంతగను, ౧౮౪౭ మొదలు ౧౮౯౦ వఱకు కొంతకొంతగను పునరుద్ధరణము జరిగినది, గాని, చాలదని తోపకపోదు. స్పానియా దేశమందలి గ్రనడా పట్టణమునుండియే దీనింగాంచ నేగవలయును. అత్తరికొండ నెక్కుచు, నొక సుందరోద్యానవనముగుండా నేగవలసియుండును. ఇందు నీటివసతులు మెండుగ సమర్పఁబడియున్నవి. దరికేగువఱకు కీమహాప్రాసాదపు వింత యేమియుఁ గానరాక మరుగుపడి యుండును. ఇది మూరుజాతివాఁడగు సుల్తానును, ఆతని సుతుండును నిర్మించిరట. అల్హాంబ్రా మధ్యభాగమున రెండు గొప్ప వాకిళ్లు కలవు. అందొకటి చేపలంబెంచుకుండుకలది. ఈహజారము పొడ వుత్తరదక్షిణములుగ ౧౩౮ అడుగులు, తూర్పు పడమరలుగ వెడల్పు ౭౪ అడుగు లుండును. రెండవది సింహముల ఔత్కానాయుండు వాకిలి. ఇందుఁ బండ్రెండు సింహములు చలువరాతివి కుక్కలంబోలినవి ద్రిమ్మరయు ఔత్కానా కలదు. ఈ రెండు వాకిళ్లంజుట్టియె తక్కిన భవనభాగము లున్నవి. భవన పార్శ్వములందు ముఖమంటపములనుబోలు కట్టడము లనేకము లున్నవి. అవి చలువరాతి స్తంభములచే భరితములై యున్నవి. ఈమంటపములు వాకిళ్లలోనికిఁ ద్రోసికొనివచ్చినట్లుండును. భవనమునందున్న కొల్వుకూటమ్ములు (చావిడులు) వాకిళ్లలోనికిం దెరువఁబడి యుండును. ఇందు అబెన్సరేజస్ అనఁబడుసావిడి వ్రేలాడు తేనెపట్టులంబోలిన పనితనముం బ్రదర్శించు ప్లాస్టరు (పాలగచ్చులతోనిండి యద్భుతపుఁ జేతి) పనిం బ్రదర్శించుచు నచ్చెరువుఁ గొల్పెడిని. రాతి చెక్కడపు పనియు విచిత్ర మనిపించకపోదు.

అల్టసర్ (పరగణా) — ప్లాసీ చూడుడు.

అలాండుద్వీపములు (Aaland or Aland)-ఈద్వీపసముదాయము బోతినియా సంయుక్తాగ్రమునకడ నున్నది. ఇవి ముప్పదికలవు. ఇపుడు ఫిన్లాండు ప్రజాప్రభుత్వమునకుం జేరియున్నవి. ఇం దన్నియు జననివాసములుగ లేవు. ఇందు బెద్దదియు ప్రధానమునగు ద్వీపము పదునెన్మిది మైళ్ల పొడవుగలది. దానినుండియే ద్వీపసముదాయమునకుం బేరుగల్గెను. ద్వీపములన్నియు గలిసి ౫౮౧ చతురపు మైళ్ల వైశాల్యమనియు, నందు ౨౭౦౯౩ జనులు వసించుచున్నారనియు, క్రీ. శె. ౧౯౩౦ సంవత్సరమున లెక్కింపంబడిరి. క్రీ. శె. ౧౯౨౧ జాతిసమితి (League of Nations) తీర్మానమునను సరించి ఫిన్లాండుకుం జేరియున్నవి.

అలాబూశలాక న్యాయము — ఆనపకాయ యొక రాతినెరదలో పుట్టి పెరుగుటవలన, నారాతినెరద యాకృతినే ధరించునట్లు పరిసరమగు నాశ్రయస్వభావమునే పొందిన దానింగూర్చి చెప్పంబడు న్యాయము.

అల్లా (నామము) — మహమ్మదీయ మత సిద్ధాంతమున అల్లాయనునది దేవునిపవిత్ర నామము. వారిమతమున దేవునకు మూడువేల నామములు కలవు. అందు మిగులపవిత్రవంతమై పరమేశ్వర ప్రీతిగాంచినది "అల్లా" యను నామము. దీనింగూర్చి తఫ్సీరీబహా రనంబడు ఇజ్మాగ్రంథములందు వివరింపంబడియున్నది. దేవదూతలెరింగిన నామములు ౧౦౦౦, దేవునిప్రవక్తలకుం దెలిసినవి ౧౦౦౦, యూదమతగ్రంథమునగలవి ౩౦౦, యూదమత గీతములందుగలవి ౩౦౦, మంత్రములందుగల నామములు ౩౦౦, ఖురాన్ షరీఫునందున్న నామములు ౯౯, ఎవరికీ తెలియక లోకమెరుంగని నామమొకటికలదు ౧, మొత్తమన్నియుకలసి ౩౦౦౦.

అల్ట్రావయొలెట్ రేస్—సూర్యాగ్ర కిరణచికిత్స చూడుడు.

అల్పారంభః క్షేమకర — ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి. కొంచెముగా నారంభించి పనిచేయుట క్షేమకరమని భావము.

అలిజరైన్ రంగులు (Alizarin Paints) — అరబ్బీపదమునుండి కల్గినది. ఆపేరుగల చెట్లరసము ననేకరంగులుగ నొనర్తురు. అన్నియు అలిజరైన్ రంగులుగనే పేరందినవి. ఈరంగులకుం గృతకముగ వేఱు చౌక పదార్థములతో నీరంగు లేతయారుచేయ పెర్కిన్ అనునాయన చాలా ప్రయత్నించి శె. ౧౮౬౮ లో జయప్రదముగ సఫలుండయ్యెను. ఆరంగు చౌకగ కిట్టిన దట.

అల్లి (పండ్లు) చెట్టు — లా. Memecylon tinctorium. ఇది పండ్ల నిమిత్తమై ఉపయోగించు ఒక పాటి చిన్న పొద లేక డొంకచెట్టు. పుష్పములు, పండ్లు నీలవర్ణమై పండ్లు రుచిగానుండెడిని. వర్షాకాలమున పూచి శీతకాలమున పండును. క్రిమింగల్గించును. చెట్టు వేళ్లు ఆకులు కషాయము మేహశాంతిని జేసి విరేచనములను గట్టును. అతిబుతురక్తస్రావము, సెగరోగము, కుసుమ వీనినిందగ్గించును. దీనిఆకు రసము వేడినీళ్లతో కల్పి వడగట్టినది నేత్రరోగములం గుదుర్చును. ఆనీళ్లతో నేత్రములం గడుగుదురు.

అలీఫ్ అక్షరము — అరబ్బి అక్షరములలో మొదటియక్షరము. పరమేశ్వరుండగు అల్లాయొక్క అర్ధస్వరూపము. పరమకల్యాణప్రదము, మంగళప్రదము, గాన మహమ్మదీయులలో పత్రములశిరమున వ్రాయుచుండు యాచారముకలదు.

అలీయూటియన్ ద్వీపములు — సైబీరియాకుం జెందిన కామ్చట్కా ద్వీపకల్పము నుండి అమెరికావరకు వ్యాపించియున్నవి. ఇవి సైబీరియా ప్రభుత్వమువారివి. (సైబీరియా దేశము చూడుఁడు).

అల్జీరియా దేశము (Algeria) — ఆఫ్రికాఖండమున బెర్బరీస్టేట్సు అనంబడుస్టేటు లలో నొకదేశము. (ఆఫ్రికాఖండము బెర్బరీస్టేట్సు చూడుఁడు). వైశాల్యము ౧౮౪౦౦౦ చతురఁపుమైళ్లు. ఇది ఫ్రెంచివారాక్రమించియుంట వారివశమైనదేశమై యున్నది. క్రీ. పూ. ౧౮౩౦ సంవత్సరమున దీని నేలుచుండిన ప్రిన్సు డే (Prince Dey) ను జయించి వారాక్రమించి యుండిరి. ఇందించుమించుగ నేబదిలక్షల జను లున్నారనియు, నందు రెండులక్ష లైరోపాదేశస్థు లనియుఁ జెప్పఁబడినది.

అల్జీరాశబ్దమునకు ద్వీపములపురమనియర్థము. దీని తొల్లింటి రాజధానిపేరు అల్జీరాయనియె యుండెను. బహుశః దానినుండియె దేశమున కీపేరై యుండనోపు. అల్జీరాపురవాసులు తొల్లింట గొప్ప మోసదొంగలుగనుండిరట. వారికడ పెక్కండ్రు క్రైస్తవులు బానిసత్వమునందుండిరట. క్రీ. శ. ౧౮౧౬ లో ఎక్స్మూరు ప్రభు వీపట్టణమును విధ్వంసనమొనర్చి క్రైస్తవ బానిసలను విడిపించెనట. ఈపురముయొక్క రేవున హార్బరునందుగల ద్వీపములనుండి అల్జీరాయనుపురము గల్గియుండును. అల్జీరియాదేశ మెడారి ప్రదేశముగ నుండును. ఫ్రెంచివారీయెడారులయందు ఇనుపబాటలనువేసి నూతులం ద్రవ్వించి దాహాలోదకవసతి నభివృద్ధిపఱచిరి. మంచి తావులందు గోధుమలు, బార్లీధాన్యము, ఎస్పార్టోగడ్డి పైరు చేయఁబడుచున్నవి. ద్రాక్షతోటలు, ఓలివ్ తోటలు, పట్టుపురుగుల పెంపకమునకు మల్బెరీ వృక్షముల తోటలు పెంచఁబడుచున్నవి. ఇప్పుడు అల్జీర్సుపురము పొగయోడలు బొగ్గువేసుకొను స్థానము (Coaling Station) గ నున్నది. కాన్స్టాంటైనుపురము కాన్స్టాంటైను చక్రవర్తి చే తిరుగ కట్టంబడినది. తూర్పున బోనాపురమును; పశ్చిమమున ఓరాన్ పురమున వర్తకము నడచు రేవుపట్టణములు, ఈ దేశమును ఫ్రెంచివారు చాలా అభివృద్ధిపర్చి బాగు జేసియున్నారు.

అల్బేనియా స్టేటు — ఐరోపాఖండమున టర్కీ ఇన్స్యూరపులోనిది (టర్కీదేశము చూడుఁడు).

అల్లు లలో ములు పెద్ద — ఆంధ్ర లోకో

అల్యూవియమ్ — ఏటి ఒండ్రుమట్టి చూడుఁడు.

అలెగ్జాండరు ది గ్రేటు యుద్ధయాత్ర — ప్రపంచమునందనేకుల కనేక వాంఛలు. ఈతనికి సంగరవాంఛ. ఐరోపాఖండమునందలి గ్రీసుదేశమున మేసిడోనియా యనఁబడు చిన్నరాష్ట్రముండెను. దాని నీతని తండ్రి రెండవ ఫిలిప్పు ప్రభువు పాలించుచుండు వాఁడు. తండ్రి జీవితకాలమున నలెగ్జాండరాకాలపు ప్రసిద్ధపండితుఁడగు అరిస్టాటిల్ గారికి శిష్యుఁడై విద్యాభ్యాసమొనర్చెంగాని ఆయన శాస్త్రమీయన పాటించినట్లు కనపడదు. అలెగ్జాండరు క్రీ. పూ. ౩౫౬ లో జన్మించి ౩౨౩ లో మృతినందుటం జేసి ముప్పదిమూడేండ్లు మాత్రమే జీవించినట్లగుపడుచున్నది. విద్యాభ్యాసము ౩౪౩ మొదలు ౩౩౬ వరకు అనగా నేడేండ్లని లెక్క తేలినది. రాచకార్యనిర్వహణ మొనర్ప నీతని ౧౬ వ ఏట నారంభించి తన ఇరువదియవయేట తండ్రి చనిపోగా నీతఁడు ప్రభువయ్యెను.

తొలుత మెసిడోనియాప్రాంత సీమలన్నిటిపై దాడివెడలి వశపర్చుకొని క్రీ. పూ. ౩౩౪ లో యుద్ధయాత్రకు వెడలి యావత్సరమే పెక్కండ్రు పారశీకప్రభువుల నోడించెను. ఫోనిషియా, సైరెన్ రాజ్యములను వశపర్చుకొని ౩౩౨ లో ఈజిప్టును వశపర్చుకొనెను. ౩౩౧ లో పారశీక సామ్రాజ్యమును గెల్చి చక్రవర్తియగు దారా (డెరయసు) నుండి కప్పముంగొని బాబిలోనియా, సుసాదేశముల వశపర్చుకొని కప్పములంగొని పారశీకపుం బురాతనరాజధానియగు పర్సిపోలిస్ నగరముం దోచుకొని, ఆచక్రవర్తి మోసగానిచే జంపఁబడిన కతన తానేప్రభువై క్రీ. పూ. ౩౩౦ మే లో చక్రవర్తి పదమంది ఆఫ్ఘనుస్థానము, బెలూచిస్థానముల నాక్రమించి హిందూకుష్ కనుమలం దాటి బాక్ట్రియాకుంజని యట తన ప్రతాపముం జూపి మరలి కైబరుకనుమమార్గముగుండా భరతదేశముపై పువడచెను. సింధునదిని క్రీ. పూ. ౩౨౬ లో దాటి తన మామూలుపనులనే నెరపుచు హైడాస్పస్ అని తాపేరిడిన సెట్లజ్ నదియొద్దున పురుషోత్తమభూపతిం గెల్చి యాతనికి జోరస్ని పేరిడెనట. అటనుండి విపాశ నదియొద్దునకు వచ్చి (దానికి హి-ఫాసిస్ అనిపేరిడి) దాటఁబోవ నాతనిసైన్యములు తిరుగఁబడి ముందునకుఁ జన నిరాకరించెనట. చేయునదిలేక అలెగ్జాండరు మరలి సింధునదికిం జేరి యోడలలోఁ బయన మొనర్చి ఆనదీముఖమున సముద్రముం జేరి బెలూచిస్థానమున దరిజేరి నాటున సుసాకుఁ జేరెనట. కాన నావీరుఁడు భరతదేశమున మూడేండ్లుండినటుల పరిశీలకు లనుచుందురు. సుసాలో నుండుతరి పారశీకులతోఁ దన గ్రీకుల కనుబంధము బలపరుప నిర్వురు పారశీకాంగనలం బరిణయమాయెనట. కాని, ఆయన తనస్వదేశముం దిరుగఁ జూడనే లేదు. ఆయనకింకను అరబ్బీదేశముపై కన్నుండెనటగాని, కొన్ని పరిస్థితులవలన కార్యము నెరవేరనే లేదు.

అలెగ్జాండరు క్రీ.పూ. ౩౨౩ లో స్వర్గమున కరిగెనని ఆయన చారిత్రకారులు వ్రాసిరిగాని అది యుద్ధయాత్ర కాదు. ఇటులజీవయాత్ర ౩౨ సంత్సరములును, ప్రభుత్వమొనర్చినది ౧౨ సంవత్సరములునని తెలినది. అలెగ్జాండరు పేరు పారశీక భాషలో సికందర్ అనియును, అరబ్బీ భాషలో ఇస్కందరనియును, అశోక శాసనములందు అలకసుందరనియును వాడఁబడినట్లు కానవచ్చెడిని. మహారాష్ట్రులు పారశీకపుఁబద్ధతినే వాడిరి. ఈతని యాత్రనుండి కొన్ని గ్రీసుదేశపుపద్ధతులు వ్యాపించినటులగాననగును. చరిత్రకారులీయనను అలెగ్జాండరు ది గ్రేటు అని వాడియున్నారు.

అలెగ్జాండ్రియా పుస్తక భాండాగారము (Alexandrian Library)_మాసిడోనియాభూపతి మహాలెగ్జాండరు మృతిఁజెందిన పిదప, ఆయన పాలించిన రాజ్యము చీలికలై ఆయన రాజధానిగనుండిన అథెన్సు నగరము వైభవముం గోల్పోయినతరి, అలెగ్జాండ్రియా పట్టణము విజృంభించి విద్యలకాస్పదమై గ్రీకు విజ్ఞానమున కునికిపట్టనంబడియెను. అలెగ్జాండరునకుంబిదప గ్రీకురాజ్యపాలన మొనర్చిన మొదటి టోలెమస్ (Ptolemies I) భూపతి విద్యావినోదియై తనరినవాఁడు. ఇంకను సోటర్, ఫిలడెల్ఫసు, ఎనర్గిటసు (Soter, Philadelphus, Energetes) అనువారు ముష్వురును విద్యావ్యాపకమునకుఁద్రిమూర్తులనఁబడినారు. విద్యల నాదేశమునం దుద్ధరించియుండిరి.

ఫిలడెల్ఫస్ కాలమున వారి ప్రయత్నములు:_ ధనసాహాయ్యమున నిరుతెగలవారిని గ్రంథసంపాదనకై నియమించి, వేర్వేరుతావుల కనిపిరి. వారిగుండా ఎఱిగిన ప్రపంచభాగములనుండి పెక్కు

సాహిత్య గ్రంథములు మొదలగునవి పాపిరస్ రేకులపై వ్రాయంబడి, ఆ చుట్టలు తీసికొని రాఁబడి, రెండు తావుల గ్రంథ భాండాగారము లేర్పరుపఁబడినవి. అందొకటి రాజప్రాసాదమున బ్రూబియన్ భవనమునను, రెండవది సెరఫిస్ దేవస్థానమున నుంచబడినవి. రాజప్రాసాదమున ౪౯౦౦౦౦ పాపైరస్ చుట్టలును, దేవాలయమున ౪౨౦౦౦ చుట్టలు నుంచబడెననియు, నిందొకే గ్రంథమునకు వేర్వేరు భేదముల ప్రతులుండెననియు, అరిస్టాటిలుగారి గ్రంథములే ఐదు వందల చుట్టలుండెననియు చెప్పఁబడినది.

క్రీస్తునకుపు ౪౭ సంవత్సరమున జూలియస్ సీజరు అలెగ్జాండ్రియాపై దాడివెడలుసరికి దేవ స్థానమునందలి గ్రంథసముదాయము సంఖ్య ఇంచుమించు ఏడులక్షలవరకు పెరిగెననియు, కాని అకస్మాత్తుగ సంభవించిన యొక అగ్ని ప్రమాదమున కొన్ని కాలిపోయెననియు, నొక బలమగు ప్రతీతికలదు. ఇంతియేగాక తియో డోసియస్ పరిపాలనకాలమున కొందఱు క్రైస్తవ యువకులు బలాత్కారముగ కొన్ని గ్రంథములం గొంపోయిరందురు. మరియు, కేలిఫ్ ఓమార్ యొక్క సైన్యాధిపతి అమర్ అనునాయన అలెగ్జాండ్రియా కొల్లగొనెననియు అత్తరి గ్రంథ భాండాగారము పాడుచేయఁబడెనని యొక ప్రవాదము కలదుగాని తగిన నిదర్శనములు కానవచ్చుటలేదు.

తక్కిన రాజప్రాసాదస్థ గ్రంథ భాండాగార సంబంధియై ప్రభుత్వవ్యయమున నొక మ్యూజియమును, ఏదోయొకవిధమగు విద్యాపరీక్షాస్థానమునుకూడస్థాపింపఁబడినవనియు, అందు కొందఱు పండితులు గ్రంథములను తరగతులుగను, గ్రంథకర్తల విభజనవారీగను విభజింప నిర్ణయింపఁబడిరనియు, మొదటి గ్రంథ భాండాగారోద్యోగి జెనోడోటస్ (Zenodotus) అను పేరుగలవాఁడనియు పరిశీలనలనుండి తేలుచున్నది. ఇది ఐరోపాదేశములవారి సుప్రసిద్ధ ప్రథమ గ్రంథాలయముగాన దీనిచరిత్ర ఇంచుక ఆంధ్రవిజ్ఞానమునం దుండుట సమంజసమని తలంపనైనది.

అలెగ్జాండర్, అలెక్సియస్, అలెక్సిస్, అలెక్సియా — (Alexander, Alexius, Alexis, Alexia) గ్రీకు పేర్లు. Alexander the Great (King of Masidonia) అలెగ్జాండరు యొక్క పేరునకు helper of men అని యర్థము. ఈపేరు రష్యా దేశమునం దెక్కువ ప్రచారము నం దున్నది. Aleck, Alick, Eck, Sandy, Sawnie అనునవి దీని ముద్దు పేర్లు. ఇందు Sandy, Sawnie అను రెండును స్కాట్లాండు దేశమున విస్తార ప్రచార మందియున్నవి. పురుషనామము. క్రైస్తవ నామములు చూడుడు.

అల్బెరూనీచరిత్రకారుఁడు — గజనీ మహమ్మదుగారి చరిత్రకారుఁడు. క్రీ. వె. ౯౭౩-౧౦౪౮ కాలమునాఁటివాఁడు. ఈతనిపూర్తియగు పేరు అబూరైహాన్ మహమద్ బిన్ అహమద్ అల్ బెరూనీ యట. అరబ్బీ రేఖాగణితము, తర్కము, జ్యోతిషవిషయముల నెఱింగినవాఁడట. చాల దేశములంజూచి భరత దేశమున కొన్ని శాస్త్రములం జదివినవాఁడట. తారీఖుల్ హింద్ అనుపేరున భరతదేశపు ఆనాఁటి చరిత్రను వ్రాసినవాఁడు. గ్రీకుగ్రంథములను కొన్నింటి ననువదించె నందురు. క్రీ. వె. ౧౦౪౮ లో ఆఫ్ఘనిస్థాన్ దేశమున మృతినందెను.

అలేఖ్యతము—వాడుకయందిది ఇటులఁ బేరొంది యున్నను నిజమున దీని కలేఖ్యమహిమా బ్రహ్మమని పేరుండుటయె సమంజస మనిపింపక పోదు. దేవుండగు బ్రహ్మము అలేఖ్యము (వ్రాయశక్యముగాని) లగు మహిమలుగలది యని

భావము. ఇది యోఢ్ర నుత్కలదేశము నం దుద్భ వించిన మతము. సనాతనమగు నాస్తి నుండి కొంతమార్పుజెంది ఎక్కువగా నోఢ్రుల యందును, ఇటీవల చిక్కోలి ప్రాంత మున, గుంటూరు హైదరాబాదు ఆంధ్రు లందు కొంతగను వ్యాపించియున్నది. ఈ మత స్థాపనాచార్యునకు మహిమాగుసాయి యని పేరందురు. ఆయన సిద్ధపురుషుఁడనియు, అయో నిజుం డనియు, ధర్మప్రచారావతారుం డనియు నీమతగ్రంథములందుఁ జెప్పంబడియుంట యీ మహాత్ముఁ కీపే రాయన బోధించిన మతమునుండి కల్గియుండునేమో యని స్ఫురింపకపోదు. ఈ జగద్దేశికుఁడు తామ్ర (రాగి) చ్ఛాయఁగల శరీరుఁడు; మస్తకమునుండి వ్రేలాడు పంచరంగులు గల జటలు గలవాఁడట. విష్ణుదేవుని చిహ్నము లగు శంఖుచక్రాదులను, అంకుశమును ధరించి యుండినవాఁడట.

ఈ మహాదేశికునిం గూర్చి వీరి గ్రంథములందుఁ బూర్తిగఁ దెలియరాకున్నది. ఉత్కల (ఓఢ్ర) దేశమునం దీసిద్ధపురుషుఁడు క్రీ. వె. ౧౮౨౬ సంవత్సరమునం దగుపడెనట. ఘూడొ డెంకనాల్ సంస్థాన రాజ్యమునందు కుంభవృక్ష, వకుళ (చెట్టుయొక్క పైపొర లేక పట్ట) పరిధానముతోఁ గానవచ్చె ననియుం జెప్పఁబడినది. ఆ పవిత్రస్థలి యందే వీరి ప్రధాన మఠము నిర్మింపంబడినది. ఈ ప్రధాన మఠమునే మహిమాఘుసాయి సమాధి కలదు. ఇదిజురుండాయను గ్రామము కడ నున్నది. అం దీమతాధికారియగు గోసాయిస్వామి వసించు చున్నాఁడు. పరిశీలనవలన నచ్చట లోకులకు దర్శన మిచ్చుట క్రీ. వె. ౧౮౩౮ అని యీ మతస్థు లనెదరు. ఈ మఠమిప్పుడు బెంగాల్ నాగపూర్ రెయిల్వే స్టేషనునకుం బదునాలుగు మైళ్ల దూరమునం దుత్కల దేశమున డెంకనాల్ సంస్థాన రాజ్యము నందున్నది.

పూరి (జగన్నాథము) పట్టణమున జగన్నా థుని దేవాలయావరణమునఁ గల ముక్తిమంటపము నం దీమతాచార్యుఁడు వసించుచు, మతబోధ లొనర్చుచు ఏకేశ్వరవాదమును సల్పుచుండు వాఁడు. ఇది క్రీ. వె. ౧౮౪౦ ప్రాంతమని చెప్పంబడుటయు, ఇంచుమించు పండ్రెండు వత్సర ముల కాలమిట మతబోధ కార్యములు నెరపుటయు తెలియుచున్నది. ఈ బోధకుఁడు ఫలాహార మును, దుగ్ధాహారమును గైకొనుచుండు వాఁడని చెప్పఁ బడినది. ఇక్కాలముననే ఈయనకుఁ బ్రధాన శిష్యుఁడనంబడిన సిద్ధపురుషుఁడు గోవింద బాబాగా రీయనదర్శించి, బోధనలంది శిష్యుం డాయెనట. ఇరువదియొకదినము లీమహిమా గోసాయిగారు అనంతశయనమున పద్మాసనా సీనుండై బోధించెనని వీరి మత గ్రంథములందు కలదు. ఈ మత గురువు గోవింద బాబాగారికి, కపిలారణ్యమున ౭౦౦ సిద్ధులకును బోధించెను.

అలేఖ్మహిమా బ్రహ్మ మతమున ప్రపంచము ఉపాదాన కారణముగ పరమేశ్వరునిచే సృష్టింపఁ బడెను. జగత్పదార్థములు వేర్వేఱుగ నామ రూపాత్మకములై పరమేశ్వరునికన్న యన్యములై తోఁచుట భ్రాంతి; అనగా జగమంతయుఁ బరమే శ్వర పదార్థమేనని భావము. పరమేశ్వరుఁడు అలేఖ్యమహిమాన్వితుఁడు, “ అలేఖ్మహిమా స్వామి ” యని స్మరించుచుందురు. చెప్పునపుడు “ అలేఖ్మహిమా బ్రహ్మ”మనియెదరు; నిర్గుణుం డనియెదరు. నిర్గుణత్వమే పరమేశ్వరునియందు సత్య లక్షణము. సాకారము, సగుణారోపణము మిథ్య యనెదరు గాన బ్రహ్మ, విష్ణు, శివారాధన లీమతమున నిరసింపఁ బడినవి. జగమంతయు పరమేశ్వర పదార్థమే గాన బ్రహ్మము సర్వ వ్యాపి. ఇంక ప్రాణులు కర్మ బంధమునందు తగుల్కొని యుంట జన్మ పరంపరలు కల్గుట సహజము. దేవుం డద్వితీయుఁడు గాన అన్య

దేవతారాధకు లీమతమున పాషండులనఁబడుదురు. అజ్ఞానకల్పితములే యగు విగ్రహారాధనలు, తులసిపూజలు, సాలగ్రామ, శివలింగార్చనలు, తీర్థాటనములు, క్షేత్రయాత్రాదులు, అన్యదేవతోపాసనలవలెనే ఈమతమునందు నిషేధములు; తీర్థప్రసాదస్వీకరణముగూడ నీ మతధర్మమున నిషేధింపఁబడినది. ప్రాణి కర్మబంధమునుండి విముక్తిగాంచుటకు భక్తియోగమే సర్వశ్రేష్ఠము, ఇదియే ఈమతమున ప్రాణికి శరణ్యమని చెప్పఁబడినది.

బ్రహ్మముహూర్తమున (సూర్యాస్తమయము నకుంబూర్వము) సూర్యునిదెసందిరిగి ప్రార్థించుట పరమేశ్వరార్చనము. చనిపోయినవారి శరీరముల నీమతస్థులు సమాధి యొనర్తురుగాని, దహన మొనర్పరు. వీరియందు రాత్రిభోజనము నిషేధము. భక్తిముదిరినవారు జేగురురంగు శాటీలనే ధరింతురు. వీరియందు స్త్రీలకు ఋతుదినములు ఏడు పరిగణింపఁబడునట. ఈ మతస్థులందు దారాపుత్రులంగల్గిన గృహస్థులు, స్త్రీసంగమము మితముగ నుండవలయునను విధికలదు. రాక్షస ప్రకృతిగలవారికి పరమేశ్వరకటాక్షము చేకూర దని వీరు నమ్ముదురు. రామనామస్మరణము, సాలోక్య ముక్తిప్రద మనియు, మైత్రేయోపనిష దుక్తకరస్థ ముక్తియు, బ్రహ్మైక్య ముక్తియు, ప్రాణికిం ద్రివిధముక్తు లీమతమునఁ చెప్పంబడినవి. మహిమాధర్మప్రతిపాదనము, సత్యమహిమా ధర్మభాగవతము, బ్రహ్మనిరూపణము, స్తుతి చింతామణి మొదలగు మతగ్రంథములు వీరికిం గలవు. శ్రీయుత విశ్వనాథబాబాగారి సత్య ధర్మమహిమాకమిటీ ప్రాచీనముద్రాక్షరశాల కటక మున వీరి మతగ్రంథకార్యాలయము కలవు.

అలేఖనగోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

అల్మోడాపట్టణము — దీని నాంగ్లు ఎమలు ఆల్మోరా యనుచుందురు. ఆల్మోడా (అయోధ్య, ఆగ్రా) సంయుక్తరాష్ట్రములకుం జేరిన కుమాఁ డివిషన్ నందు ప్రధానపురము. కమిషనరు వసించుతావు. సముద్రపు నీటిమట్టముపై ౫౪౯౪ అడుగుల ఎత్తున పర్వతముపై నున్నది. సంయుక్తరాష్ట్రములు చూడుఁడు. హిమాలయ సీమలకరుగు బాట లనేకము లిచటనుండిప్రారంభ మగును. ఇటనుండి కాఠ్గోడమ్ రైలుస్టేషనుకు మాత్రము బండ్లుపోవురస్తా కలదు. తక్కినవి కాలినడక, డోలీలు మాత్రము పోఁదగినబాటలు.

అలోపతీ (Allopathy) — ఈ కళా విధానమునే ఆంగ్లదేశపువైద్యులు అభ్యసించి నడపుచున్నారు. ఈవిధానమున రోగియొక్క రోగమునకుం గారణములగు పరిస్థితులను మారు నట్లు అర్హౌషధములనడపి ఆరోగ్యము గల్గింతురు. ఫ్రెంచిభాషమాటయగు Allopathie నుండి యీశబ్దము కల్గినది.

అవక్రరాగములు — సంగీతశాస్త్రము మేరకు వక్రగతి (వక్రరాగములు చూడుఁడు) నందని సమస్తరాగములు అవక్రరాగములే యగును. ఇవి రాగరత్నాకరముమేరకు ప్రస్తరింపఁబడిన సంపూర్ణషాడవ ఔడవభేదజములగు కర్తారాగములు, జన్యరాగములు నని యెఱుంగు నది. వీటియందు వక్రగతి యుండదు.

అవక్రీతుఁడు ఋషి. భరద్వాజ మహర్షి కుమారుఁడు. విద్యలను జపమక, తపం బొనర్చి సకలవిద్యలనెఱింగి గర్వియై రైభ్యునితోఁ గలహించి, యాతనికోపాగ్నిచే హతుఁడై రైభ్య పుత్రుండగు అర్థావసునిచే ప్రార్థింపఁబడిన దేవతల వలన పునర్జీవితుఁడైన వాఁడు.

అవంతి-దక్షిణాపథము - అనూప దేశము చూడుఁడు.

అవగూదపండుచెట్టు - (మహాకాల) ఇది చెట్లపై కిఁ బ్రాకుతీగ. చేదుపుచ్చజ రకములోనిది. ఎఱ్ఱనిపండ్లు గల్గియుండును. లా. Trichosanthes palmata ఆంగ్ల. Palmated Gourd. సం. మహాకాలా. హిందీ లాల్ఇంద్రా (అనఁగా ఎర్రచేదుపుచ్చ యని భావము). ఇంకను దీనికి ఉరుకాలః, ఉరుకాలకః, కాలః, దేవదాలికా, కాకమర్దః, కింపాకః, దాలా, దాలికా, జలంగః, ఘోషకాకృతిః యని పర్యాయనామములు గలవనియు పర్యాయముక్తావళియందు చెప్పఁబడినది. దీనికాయలనుకాచిన కొబ్బరినూనెలో కల్పి నూరి చెవులలో బోసిన మానని కురుపులును, ముక్కులోఁబోసిన సమస్త విషయుక్తమగు నాసికావ్రణములును, దుర్గంధపు పీనస మొదలగునవి శమించుననియు, కాయ లెండించి చేసిన ధూమపానము శ్వాసహార మనియు చెప్పఁబడినది. ఈజాతిలోనిదే చిన అవగూదచెట్టు ఒకజాతికలదు. లా. Illecebrum lanatum. దీనివేరు చేదుగనుండును, దాని రసముగాని, చూర్ణముగాని చెవిలోఁబోసిన చెవిలోని పుండ్లు, వాపు, నొప్పి మానును.

అవగ్రామగోత్రము – కుండినగణము చూడుఁడు.

అవచ్ఛేదకము – అవచ్ఛేద్యాఽవచ్ఛేదకములు చూడుఁడు.

అవచ్ఛేద్యాఽవచ్ఛేదకములు — తర్కశాస్త్రమునందలి పరిభాషాపదములు. ఏధర్మమునుండియొకటి ఇతరమునుండి వేఱుచేయఁబడునో ఆధర్మమున కవచ్ఛేదక మనియు, దానివలన వేఱుచేయఁబడినదాని నవచ్ఛేద్యమనియు నందురు. "తెల్లనిమనుష్యుఁ" డనునపుడు తెలుపు ధర్మము. ఈ తెలుపునుండియె అతఁడితరమనుష్యుల నుండి వేఱుచేయఁబడినవాడుగాన, వేఱుచేసిన తెలుపు అవచ్ఛేదకమనియు, వేఱుచేయఁబడిన (తెల్లని) మనుష్యుఁడు అవచ్ఛేద్య మనియు భావము. ఒక్కొక్క (తావున) పదార్థమునందు కొన్నిధర్మములసమూహము అవచ్ఛేదకముగ నుండును. వాటి నన్నిటిని గలిపి యొక్కటిగ నవచ్ఛేదముగం జెప్పవలెనన్న "త్వ" ప్రత్యయము నంతమునందుఁ జేర్చిన, మనుష్యత్వము మనుష్యునకును, ఘటత్వము ఘటమునకు, చక్కఁదనము చక్కని వస్తువునకును అవచ్ఛేదకములగును. ఈ అవచ్ఛేద్యావచ్ఛేదకభావములను సర్వసాధారణముగ ద్వివిధముగ నుడువుచున్నారు. ౧ స్వరూప సంబంధ రూపము: ఇప్పుడు గుఱ్ఱపు సాలలో గుఱ్ఱము లేదనుతరి ఇక్కాలమునకును, గుఱ్ఱము లేకపోవుటకును అవచ్ఛేద్యావచ్ఛేదకభావము చెప్పఁబడినది. ౨ వ్యాప్యవ్యాపక భావరూపము: పృథ్వి గంధవతి యనుతరి గంధమునకును, పృథ్వీత్వమునకును అవచ్ఛేద్యాఽవచ్ఛేదక భావము కలదు. పృథ్వి వ్యాప్యము; గంధము వ్యాపకము. మరికొందఱీ లక్షణములను అవచ్ఛేదకత్వమనగా అనతిరిక్తవృత్తిత్వమనియు, అవచ్ఛిన్నత్వమనగా అన్యూనవృత్తిత్వమనియుఁ జెప్పియున్నారు. అనతిరిక్తవృత్తిత్వము: ఈవస్తువందంతటనుగల ధర్మము అన్యత్రాఉండదని భావము. అట్టిధర్మమని యర్థము. అన్యూనవృత్తిత్వము కొంచమైనను కొదువలేకుండ ఈవస్తువునందుండు ధర్మమని భావము. కొదువ లేక నీవస్తువయందున్నదని యర్థము. ఇంకనుకొందఱు శాస్త్రవిదులు స్వరూప సంబంధరూపమునందు విషయతావచ్ఛేదకమనియు, లక్ష్యతావచ్ఛేదకము, ప్రతియోగితావచ్ఛేదకము, కారణతావచ్ఛేదకము, మొదలగు కొన్ని యంతర్భేదముల వివరించిరి; కాని, అవియంతగా పాటింపఁబడుటగానరాదు.

అవంతి, లేక అవంతిక – (మాళవదేశము)—అవంతిపురము రాజధానిగ నుండు

నీదేశమున కవంతిదేశమని వాడుకగల్గెను- అవంతి పురమున కుజ్జయని యని వాడుకనామము కలదు. ఇంకను ధారానగరము, మండపపురమును వేర్వేఱు కాలములందు రాజధానులుగ నుండిన నగరములు. ఈదేశ మొకప్పుడు తూర్పుమాళవ, పశ్చిమమాళవ యని రెండుదేశములుగ నయ్యెను. తూర్పుమాళవకు అకరదేశమనియు, పశ్చిమమాళవకు అవంతిదేశమనియు పేర్లుండెను. రెండునుకలసిన దేశమునకు అకరవేనావంతి, లేక అకరావంతిదేశమనియు వాడుకనామములు గాన నయ్యెను వరాహమిహిరుని బృహత్సంహితయందు అకరవేనావంతిక యనియు, బ్రహ్మపురాణము ౪౩ అధ్యాయమున, అవంతిదేశమునకు అవంతి (ఉజ్జయని) రాజధాని యనియు, చెప్పఁబడినది. భోజమహారాజు పినతండ్రియగు ముంజుని పరిపాలన క్రీ. వె. ౯౭౪–౧౦౧౦ యనియు, ఆకాలమున హలాయుధుఁడను విద్వాంసుఁడు ముంజభూపతి యాస్థానమం దుండెననియు తేలుచున్నది. ఎట్లైనను, క్రీస్తువెనుక ఏడు, ఎన్మిది శతాబ్దములకు పూర్వము అవంతిదేశ మనియె పేరుండనోపు. పిదప మాళవదేశమని పేరు వాడుక నందియుండునని తోఁచెడిని.

పండితులు:- హలాయుధుఁడు ముంజుని యాస్థానవిద్వాంసుఁ డని మున్ను వచింపఁబడినది. ప్రసిద్ధవైద్యగ్రంథమగు వాగ్భట్టమును రచించిన, వాగ్భటుఁడు భోజమహారా జాస్థానపండితుఁ డని టానీ (Towney's) ప్రబంధచింతామణి ౧౯౮ లో చెప్పఁబడినది. మయూరుఁడు (బాణభట్టుని మామగారు) పెద్దభోజుని యాస్థానవిద్వాంసుఁ డని Indian Antiqueries 113, 114 యందు చెప్పఁబడినది. విక్రమార్కమహారాజాస్థానమున, మహాపండితు లనేకు లుండుట ప్రసిద్ధమే. వారికి నవరత్నములని పేరుండెను. వారు కాళిదాసు, ధన్వంతరి, శంఖుడు మొదలగువారు. వరాహమిహిరుఁడును అచటివాఁడే నని చెప్పఁబడినది. ఎట్లైనను అవంతిదేశము పండితులచే పేరందిన దేశము.

భూపతులు:- ముంజభూపతికాలము సంగతి ఏదిరాజధానియో సరిగా తెలియకున్నను భోజమహారాజుకాలమున ధారానగరము రాజధానియై యుండెను. అంతకు పూర్వకాలమున అవంతిపురము (ఉజ్జయని) రాజధానిగ నుండెను. ఉజ్జయనీపురము గంధవతి లేక కాళీనదీతీరము. ఇచటమహాకాళలింగముగలదు. అదిద్వాదశ తేజోలింగములలో నొకటిగఁ జెప్పఁబడినది. ఇచటగల మహాకాళిశక్తిపీఠము మహాపీఠము. ౧౦౮ శక్తిపీఠములలో నొకటిగ చెప్పఁబడినది. మఱియును అవంతికాపురి సప్తమోక్షదాయకపురములలో నొకటి. ఈపురప్రశంసలు బ్రహ్మపురాణము ౪౩ అధ్యాయమునను, స్కాందపురాణమహేశ్వరఖండము నందునను, కేదారఖండము ౧౭ అధ్యాయమునను కలదు.

కాళికాచార్యుం డనువాని సోదరిని అవంతీపురాధినాథుండగు గార్ధబలుఁడను నృపతి యవమానించెననియు, కాళికాచార్యుఁడు పగబూని తంత్రమునడపి శకవంశనృపతిని రప్పించి అవంతీపురసింహాసనమెక్కించి గార్ధబలుని పదభ్రష్టుని జేసెననియు, కొంతకాలమునకు గార్ధబలుని సుతుఁడు విక్రమాదిత్యుఁడు శకవంశనృపతింజంపి తాను రాజయ్యెననియు చెప్పఁబడినది. కాని ఈ విక్రమాదిత్యుఁడెవ్వరో సరిగా తెలియరాకున్నది. సముద్రగుప్త చక్రవర్తి సుతుండగు రెండవ చంద్రగుప్తుఁడు (ఈతనితల్లి దత్తాదేవి) క్రీ. వె. ౩౭౫ ప్రాంతమున నీరాజ్యాధిపత్యము వహించి, విక్రమాదిత్యుండను నామమువహించిన వాఁడుకలఁడు. అప్పు డేలనో ప్రభుత్వకార్యా

లయములు పాటలీపుత్రమునం దుండినటుల తెలియుచున్నది. అతనితండ్రి నాఁడే ప్రభుత్వస్థానమయోధ్యకు మార్చబడియుంట నాతఁడయోధ్యయందే వసించువాఁడు. ఈతఁడు శకనృపతింజంపి అవంతీరాజ్య మాక్రమించినవాఁడని కొందఱు పరిశోధకులు తెల్పుచున్నారు. మఱియు నా శకవంశనృపతి సత్యసింహుని సుతుండగు రుద్రసింహుఁడని తెలిసెడిని. పరిశీలకులింకను దీనిం బరిశీలించదగును. పిదపఁ బ్రభుత్వకార్యాలయములు క్రీ. వె. ౩౯౫ సంవత్సరముః ఉజ్జయినికి మార్చఁబడినవట.

శంకరభగవత్పాదుల కాలమున నవంతీరాజ్యమును సుధన్వుఁడను నృపతి పరిపాలించుచుండినటులను, బౌద్ధులను మిగుల నొత్తిడిచేసినటులను చెప్పఁబడినది. ఇది క్రీ. వె. ఏడవ శతాబ్దకాలము. క్రీ. వె. ౧౫ వ శతాబ్దమున నొకతరి మహమ్మదీయులు దండయాత్ర సల్పగా ధారానగరమందుండిన రాజధానిని మండపపురమునకు మార్చిరని లలితపూరు శాసనమునఁ గలదు. మండపపురమిప్పుడు మాండూ అనుపేరం బరగుచున్నది. ముల్తాన్ప్రాంత మల్లదేశమునకును మాళవదేశమని ఒకప్పుడు పేరువాడుకయందుండెనట. కాని ఈదేశమే వేఱని ఎఱుంగవలయును. ఈసంగతి హర్షచరిత్ర ౪ అధ్యాయమునను, మహాభారతము సభాపర్వము ౩౨ యందునను ప్రశంసగలదు. అవంతి (ఉజ్జయిని) పురముం గూర్చిన ప్రశంస స్కాందపురాణ అవంతీఖండమునఁ గాననగును. (ఉజ్జయిని చూడుఁడు).

అవంతిపురము (ఉజ్జయిని)

హేమచంద్రుని నిఘంటువునం దీపట్టణమునకు విశాలా, పుష్పకండిని యను పేర్లుపర్యాయ పదములుగ వాడఁబడినవి. మాళవదేశ ముండినకాలమున నిది రాజధానిగనుండెను. ఇప్పుడు సింధియా రాజ్యము నందున్న పురము. సప్త మోక్షదాయక పురములలో నొకటి. కాళీనదీతీరము. దీనిని సిప్రా యనియు, అవంతీనది యనియు కూడ నందురు. సుందోప సుందులు రాజ్యముచేసిన తావిదియె.

వీరు దుర్యోధన పక్షావలంబులై యర్జునునితో బోరి నిహతులైరట. భాస్కరాచార్యుఁడు శ్లో॥ నిరక్షదేశాత్ । క్షితిషోడశాంశే- భవేదవంతీ గణితేనయస్మాత్ - తదంతరం । షోడశసంగుణం స్యాత్ - భూమానమస్మాత్ । బహుకింతమక్త్యా। అనిచెప్పియుంట అవంతిభూమధ్యరేఖనుండి ౨౨౪ అంశలున్నది (అనగా అంశ ౧ కి ౭౦ మైళ్లు). ఆంగ్లజ్యోతిషవేత్తలు ౨౩ అంశలనుచున్నారు. అవంతిదేశము (మాళవ చూడుఁడు).

అవతావగోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

అవతారము — అవతరించుటయన దిగి వచ్చుటయని యర్థము. క్రీస్తుప్రభువు జహోవా యనంబడు సత్యదేవుని కుమారుఁడుగ నవతరించెనని బైబిలునందు చెప్పఁబడినది. దక్షిణామూర్త్యవతారము, శివాంశమున కల్గిన యవతారమని యనెదరు. విష్ణుదేవునికి ఇరువదియొక్క అవతారములు చెప్పఁబడియున్నవి. ఇవి మతభేదములచే ఒకరికొకరు పాటించుకొనరు.

ఏకవింశత్యవతారములు - ౧. విధాత, ౨. యజ్ఞవరాహావతారము, ౩. నారదమహర్షి, ౪. నర (నరనారాయణులలో నొకరు), ౫. కపిలుండను సిద్ధుఁడు, ౬. దత్తాత్రేయుఁడు, ౭. యజ్ఞావతారము, ౮. ఉరుక్రమ (ఋషభ) అవతారము, ౯. పృథుచక్రవర్తి, ౧౦. మత్స్యావతారము, ౧౧. కూర్మావతారము, ౧౨. ధన్వంతరి, ౧౩. మోహినీదేవి(దారుకావనవిహారసందర్భము) ౧౪. నృసింహావతారము, ౧౫. వామనావ

తారము, ౧౭. భార్గవ (పరశురామ) అవతారము, ౧౭. వ్యాసర్షి ౧౮. శ్రీరామావతారము, ౧౯. బలరామ, ౨౦. శ్రీకృష్ణ, ౨౧. బౌద్ధావతారము.

చైతన్యమతధర్మమున పంచవింశద్యవతారములు (౨౫) చెప్పఁబడినవి. వారు కల్క్యవతారమునుకూడ కలిపియున్నారు. పంచదశావతారములు- ౧. సనకుడు, ౨. సనందనుఁడు, 3. సనత్కుమారుఁడు, ౪. సనత్సుజాతుఁడు, ౫. సనాతనుఁడు, ౬. నరుఁడు, ౭. నారాయణుఁడు, ౮. కపిలుఁడు, ౯. ఋషభుఁడు, ౧౦. విష్ణుదేవుఁడు, ౧౧. హయగ్రీవావతారము, ౧౨. వ్యాసమహర్షి, ౧3. ధన్వంతరి, ౧౪. అనంతుఁడు, ౧౫. శ్రీకృష్ణావతారము. దత్తాత్రేయుఁడే బ్రహ్మ, విష్ణు, రుద్రాంశలు మూఁడిటిచేతను అత్రిగర్భమున జనించెనని పెక్కండ్ర మతము.

అవత్సరగోత్రము — శండిలగణము చూడుఁడు.

అవధ్యకవచము — ఇతరులు చంపుటకు అసాధ్యమగు కవచము. ఇది సింహళద్వీప ప్రభువగు రావణుని సుతుఁడగు అతికాయునకు బ్రహ్మ యొసంగెననియు చెప్పఁబడినది. అతికాయుఁడు చూడుఁడు.

అవధానము — అవపూర్వకధాఞ్ ధాతువునుండి జనించిన ఈ అవధాన శబ్దమునకు జ్ఞాపకశక్తిచే మనస్సునందు ధరించి నిలుపుటయని యర్థము. అవధానమన జ్ఞప్తియందు నిలిపియుంచుట (మరువకయుండుట) యనిభావము. తొలుత నీజ్ఞాపకశక్తి వేదపాఠకుల నేర్పుగనుండెడిది. దానినుండియే వేదపాఠకులకు "అవధానులు" అని బిరుదనామము వాడుక గల్గెను. అనగా వేదఋక్కులు, పన్నములు, పనసలు, మొదలగునవి జ్ఞాపక శక్తిచే మనస్సునందు ధరించుటయని యర్థముగాని, వేఱుకాదు. కంఠతఃవల్లెవేయుట యని భావము. దీనిని తరువాత కాలమున కవిత్వరచనయందు దారితేరిన విద్వత్కవులు అవధానశక్తిని అలవడజేసికొనసాగిరి. తొలుదొలుత అష్టావధానములు ప్రారంభమై (అష్టావధానములు చూడుఁడు) రాను రాను శతఘంటావధానమువరకు వృద్ధియాయెను. అక్కాలమున తాటియాకులపై ఘంటములతో వ్రాయుచుంట ఘంట కవిత్వమనియు అనగా నూరు ఘంటములతో వ్రాయుచుండిన నూర్గురు లేఖకులకు ఒక్కొక చరణముచొప్పున కోరిన సంగతులు పద్యములు రచించుటయును, ఇందు తాఁజెప్పిన చరణములను మరచిపోక జ్ఞాపకమున ధరించియుంటయు అవధానమగును. దీనికి శతఘంటావధానమని పేరు. చిత్రభారతమున "శతలేఖ్యవధానపద్యరచనా" అని మొదట సంబోధించియున్నారు. నేత్రావధానమును ఇట్టిదియె యని యెరుంగునది. అవధానములు పెక్కులుకలవు. కవిత్వమున- అష్టావధానములు ౧. కవిత్వరచన, ౨. చతురంగమాడుట, 3. వ్రాయుట, ౪. చదువుట, ౫. గణితమొనర్చుట, ౬, సంగీతము, ౭. యుక్తిచెప్పుట, ౮. వ్యస్తాక్షరి. శైవమతధర్మమున దశావధానములు- ౧. దృష్టి, ౨. దృక్పూజ, 3. త్వగ్వ్యాప్తి, ౪. స్తుతి, ౫. మనోవ్యాప్తి, ౬. సానురాగమనోఽర్చన, ౭. గణప్రణామము, ౮. గణస్తుతి, ౯. గణలీలానందనిమగ్నత, ౧౦. లింగనిమగ్నత.

అవని — మైసూరురాజ్యములోని కోలారు జిల్లా ముల్బగాల్ తాలూకా అవనిగ్రామమును అచటివారు అవంతీక్షేత్ర మనియెదరు. ఈగ్రామమునఁగల శివాలయమునందలి రామలింగేశ్వర శివలింగము శ్రీరామప్రతిష్ఠితమనియు, ఈపరిసరములనేయున్న ఒకపర్వతముపై వాల్మీకాశ్రమ

ముండిన తావుయుఁ జెప్పెదరు. గ్రామమున పెక్కు దేవళములు కలవు. రామ, లక్ష్మణ భరత, శత్రుఘ్నుల దేవాలయము లున్నవి శ్రీరాముడు లంకనుండి మరలుతరి రామలింగేశ్వర శివలింగము ప్రతిష్ఠించెననియు, పిదప సీతాదేవిని శ్రీరాముడు వదలివేసినతరి నామె గర్భవతియయ్యు నిట వాల్మీకాశ్రమమున కేతెంచెననియు, అటనే కుశలవులు జనించిరనియు ఘంటాపథముగ పల్కుచుందురు.

అవముచంద్రషష్టి — భా: బహుళ షష్ఠి చంద్రునిఁ బూజించు పర్వదినము. (పండుగలు, ఘలు, వ్రతదినములు చూడుఁడు. కపిలాషష్ఠి చూడుఁడు).

అవముచతుర్దశి — ఆశ్వీజ శుద్ధ చతుర్దశి (పండుగలు చూడుఁడు).

అవయవ ప్రసిద్ధే సముదాయ ప్రసిద్ధిర్బలీయసీతిన్యాయము అవయవమునుండి సముదాయమునకు ప్రసిద్ధమగునామము (వాడుకనామము) కల్గును. అనఁగా బలమగు వానినుండి వాటిసముదాయము పేరందుననిభావము.

అవయవార్థవత్వాత్సముదాయార్థవత్త్వమితిన్యాయము — వాక్యములోని భాగములకు అర్థమున్ననే వాక్యమంతటికి నర్థము కుదురునని భావము.

అవయవే కృతంలింగం సముదాయస్య విశేషకంభవతి — ప్రత్యేకముగా నవయవమునకుఁ జెప్పఁబడిన లక్షణవిశేషము సముదాయమునకంతకు విశేషనామము తెచ్చును. ఆవునకు కొమ్ములులేకుండెనేని ఒక్కకొమ్ములందుగల లక్షణవిశేషము ఆవుకంతకు బోడియావని పేరుగల్గించును.

అవరోధకృత్ గోత్రము — గవిష్ఠర గణము చూడుఁడు.

అవరోహణవక్రరాగములు— వక్ర రాగములు చూడుఁడు.

అవస్థలు - జీవితమున నవస్థలు మూడు:- ౧. జాగ్రదవస్థ (దీనినే మెలకువ యందురు). ఈ అవస్థయం దహంకారము తీవ్రమై వ్యాపకము గల్గియుండెడిని. అనగా అహంకార మింద్రియములపై బాగుగ వ్యాపించి (కూడి) వ్యాపారము లొనర్చుచుండెడిని. ౨. సుషుప్త్యవస్థ (దీనిని నిద్రయందురు). ఈ యవస్థయందు శరీరము అలసి శీతలసమమై అడగియుండెడిని. అనగా అహంకారము తగ్గిపోయి యుండెడిని. 3. స్వప్నావస్థ (స్వప్నమన నిద్రయందు కలలువచ్చుట యని భావము). ఇందు జాగ్రత కలవాటుపడి బలకరమై యుండు మనోవ్యాపకము తీవ్రమై యుండును. కలలు భోజనాధిక్యత, పైత్యాధిక్యము, జీర్ణలోపములవలన గల్గెడిని. స్వప్నములు చూడుఁడు)

దశమన్మథావస్థలు — ౧. కనులఁ జూచుట. ౨. మనస్సంగమము (మనసుతగులుట). 3. సంకల్పము (కోర్కెగల్గుట). ౪. జాగరము (నిదుర పట్టకుండుట). ౫. కార్శ్యము (కృశించుట). ౬. అరతి (ఇతరవాంఛలు లేకుండుట). ౭. అలజ్జ ౮. ఉన్మాదము. ౯. మూర్ఛ. ౧౦. మరణోద్యమము. కొందరింకను వీటికి జ్వరము, సంతాపము గూడ జేర్చి ద్వాదశావస్థ లనియున్నారు.

అవస్థాపూజ్యతే రామ నశరీరం కదాచన — శ్రీరామునకు భరద్వాజర్షి యొనర్చిన, లంక కేగునప్పటి మొదటివిందునందు దుంపలు మొదలగునవియు, లంకనుండి తిరుగ నేతెంచి యయోధ్య కేగుతరి గొప్ప భక్ష్యభోజ్యచోష్యపానీయములతో మహావైభవోపేతమగు

౦మును, ఒకర్ప శ్రీరాముఁడు "స్వామీ! ఇట్లేల యొనర్పవలసె"నని యడిగెనట. అందుకా మహర్షి "అవస్థాపూజ్యతే రామ శరీరం కదాచన" (ఓ శ్రీరామమహారాజా! అవస్థ పూజింపఁబడును గాని శరీరము కాదు) అని ప్రత్యుత్తర మిచ్చెనట.

శరీరముంగూర్చి, ఎవ్వరు గౌరవింపరనియు, ఆ శరీరము నాశ్రయించిన యవస్థంబట్టి శరీరము గౌరవముఁనుగాని, లాఘవం గాని పొందుచుండున నియు వాడుకొనుచుందురు.

అవ్వ పేరే ముసలమ్మ — ఆంధ్ర లోకోక్తి.

అవాంతరవాక్యములు—వాక్యములు చూడుఁడు.

అవ్యాప్తిదోషములు — లక్షణ త్రివిధము చూడుఁడు.

అవ్వాకావలయును బువ్వాకావల యును — ఆంధ్రలోకోక్తి.

అవ్వాకులు చెవ్వాకులు – ఆంధ్ర భాషా సాంప్రదాయార్థ పదము. అనరాని వాక్కులు, వినరాని వాక్కులు అగుమాటలను ఇట్లనుచున్నారు. అవాక్కనిభావము. తక్కినది ఊతపదమై యుండనోపు.

అవికారవాదిశైవము—ఇది చతుర్దశ శైవ భేదమతములలో నొకటి (చూడుఁడు). ఈ మతమునందు త్రిపదార్థములు, మలత్రయము, శివసమవాది శైవమునందువలెనే చెప్పఁబడినవి. దీనిని కపాలశైవమనియు నందురు. పతి వికారములేనివాఁడనియు, నిత్యుఁడనియు, ఈశ్వరుఁడనియు, అనన్యుఁడనియు, పశువు అజ్ఞానమగు చీకటిలోఁబడి అనేక ఆత్మలుగ ప్రాణులనఁబడు చుండుననియు, పతి, పశు, పాశములు (త్రిపదార్థములు) మూఁడును అనాదిగనున్న విధేయమనియు, ఇది స్వరూపలక్షణమనియు నందురు. ఇంక పతి శీతోష్ణజలములవలె ఐక్యమగుననియు, పశువున కధికారజ్ఞానము, తెల్విగల్గింప సర్వము నెరుంగుననియు, పాశము మరుగుపడి శివస్వరూపము గల్గుననియు, ఇది తటస్థలక్షణమనియు నందురు. మరియుఁ గర్తృత్వమే సంహారము. వీనిం దొలగించి శివధ్యానపరాయణులై, నర కపాలము (మనుష్యుని పుఱ్ఱె) న భిక్షమొనర్చి భుజింపవలెననియు, ఇది వేషలక్షణమనియు నందురు, గాన వీరికి కపాలమతస్థులని పేరయ్యెను.

అవిగోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అవిచారపురీమధ్యేయః పలాయతి జీవతి — ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి. యుక్తము, అయుక్తము నను వివేకము నందుండరాదనియు, దానిని వీడిపోయిన వాఁడు సుఖపడుననియు భావము.

అవిద్యలు ౨ — ౧ మూలావిద్య, ౨ తూలావిద్య. మూలావిద్య- ఈశ్వరుని యందుఁగల్గిన యజ్ఞానము. తూలావిద్య- జీవుని యందుఁగల్గిన యజ్ఞానము.

అవిముక్తక్షేత్రము కాశీక్షేత్రమును అవిముక్తవారణాశీక్షేత్ర మనియెదరు. సనత్కుమారసంహిత ౪౧ అధ్యాయమునను, మత్స్యపురాణ ౧౮౨-౧౮౪ అధ్యాయములను దీని ప్రశంసకలదు. కాశీలోని విశ్వనాథుని దేవాలయములోనే గర్భాలయమునకెదుట అవిముక్త లింగము కలదు.

అవిరవికన్యాయము — అవి, అవిక అను పదములు రెంటికి గొఱ్ఱె యని యర్థమే యైనను, అవిక (గొఱ్ఱెమాంసము) శబ్దమునుండి

అవిశబ్దము ఏర్పాటయ్యెను. ఇట్టిసందర్భముల నీన్యాయము వాడుదురు.

అవివేకితో స్నేహముకన్న వివేకితో వైరము మేలు — ఆంధ్రలోకోక్తి.

అవిశెచెట్టు—లా. Agati grandifera లేక Linum usitatissimum. ఆంగ్. Linseed Tree. సం. అతసీ, ఉమ, అగస్త్య, రుద్రపత్నీ: దీనిని అవిశెచెట్టనియు, అగిసిచెట్టనియు, అగస్తిచెట్టనియు నందురు. వ్రానుపట్ట చూర్ణము బలకరము. ఆకురసము— కఫము, క్రిమిరోగము, పైత్యము, జ్వరము, రక్తపైత్యము నడంచును. విరేచనము జేయును. సర్పవిషము, పురికొసవిషముల నడంచును. అగ్నిమాంద్యము, అరుచిం బోగొట్టును. గవదబిళ్లలు హరించును. గాయములమాన్పును దురదలను శమింపఁజేయును. జ్వరముల ఉద్రేకమును తగ్గించును. కాయలు లేక ఆకులు—కూరగజేసి పుచ్చుకొనిన విరేచనముజేసి సర్పి, శూలలు, కఫవాతములు, గుల్మము, ప్లీహ, పాండువు, హృద్రోగములు, విషములు, హరించును. గింజలు—వేడిచేసి ఆర్చును. వాతము హరించును. వ్రణములమాన్పును. కఫము, పైత్యము, అగ్నిమాంద్యము, కాక, కండ్లయందలి పాండిమరోగము నడంచును. గురుత్వముగ నుండును. వాపులనడంచును. గింజలనూనెయుం దీగుణములే కలవు. గింజల కషాయము నీళ్లవిరేచనములం గట్టును. రక్తగ్రహణి, సెగరోగములు, మూత్రనిరోధము, ఋతుబద్ధముల నడంచును. అవిశెపువ్వులు—వాతము, పైత్యము, దగ్గు, రేజీకటి, నీరసముల నడంచును. పువ్వుల నెండించి చూర్ణముజేసి లోనికింబీల్చిన జ్వరములంగట్టును. పువ్వులరసము కండ్ల మసకలు, మందదృష్టి వీనిని హరించును.

అవిశెనార పరిశ్రమ — “క్రిమికోశోమాణిచత్వారో వస్త్రయోనయ” అని చిరకాలముక్రిందట మనపూర్వులు చెప్పినట్లు నేఁడును, తొక్క, ండు, పురుగు, వెంట్రుక అను నీ నాలుగింటివలన వస్త్రములు నేయఁబడుచున్నవి. అందు లమునుండి ప్రత్తి మొదలగు వస్తువులవలన గలుగు నూలుపోఁచలతో నేయఁబడు వస్త్రములకన్నఁ బురుగులవలనఁ బుట్టు పట్టు, ఆ తిప్పోఁగులతో నేయఁబడు బట్టలు తరచుగా ప్రతిదినపు వాడుకకుపయోగింపఁబడవు. మేకలు, గొఱ్ఱెలు మొదలగు జంతువుల రోమముతోఁ జేయఁబడు దారములతో నేయఁబడు ఉన్ని వస్త్రములు మనదేశపు శీతోష్ణస్థితికి వేసవికాలములో ననుకూలింపవు. ఇఁక త్వక్కుతో నేయఁబడునవి అనఁగా చెట్లతొక్కను చితుకగొట్టి ఆపోఁగులను దారముగాఁపేని నేయఁబడు వస్త్రములు మనమంతఁగా నుపయోగించుటయే లేదని చెప్పవచ్చును. అప్పుడంపులో నరుసుగా నుపయోగింపఁబడునవియైనను నారపంచెలు, రవికల గుడ్డలు, డైమన్ సిల్కుబట్టలుమాత్రమే కనిపించుచున్నవి. ఇదివఱలో నీనారబట్టలు ముమకుగా నేయఁబడుచుండెడివిగాని నిటీవల విదేశీయుల చేతను, కొన్ని స్వదేశీమిల్లులలోను అతి సున్నితముగా నేయఁబడి పట్టుబట్టలను మరపించుచున్నవి. ఇట్టిరకములలో జపానుదేశపు సరకు కడుసున్నితమయినది. అట్టి బట్టలను మనదేశమునందు తయారుచేయించవలెనన్న అందు కుపయోగించు నార మనదేశమునందు లభించునా, ఒకవేళ లభించినను ఆనార నంత నాజూకుగా తయారు చేయు సాధనసంపత్తియు పనివాండ్రును మనదేశమునందు కలరా యని యనుమానింపవలసియున్నది.

మనదేశమునకును తక్కిన మరికొన్ని దేశములకును గావలసినన్ని వస్త్రములను నేసియిచ్చు

టకుఁ దగినంత నూలును, పట్టును, ఉన్నియును మనదేశమున లభించుచున్నవి. కాని పై నివివరించిన సన్నవిడినార బట్టలను నేయఁదగిన నార మాత్ర మింకను లభింపలేదని ప్రత్యేకపరిశోధకులు చెప్పుచున్నారు.

పూర్వకాలమున మనఋషులు కేవలము వల్కలములను, నారచీరలనే యుపయోగించుట వానియం దెన్నియో సుగుణము లుండఁబట్టియే యని మన మూహింపవచ్చును. మఱియు నీజిప్టుదేశస్థులు నారబట్టల యుపయోగమును మన పూర్వులవలననే గ్రహించి వారిదేశమున సమృద్ధిగా వాడుకొనుచున్నారు.

తెల్లని నారబట్ట పవిత్రమైనదనియు, శరీరమునకు సుఖావహమగునదియు గనుకనే సకలదేశములందును జనులకు దానిపై వ్యామోహము గలుగ సాగినది. బట్టలనేత కుపయోగించు నారలలో ప్రధానమైనది అవిసెనార. ఈనార యూరపు ఖండము నందును, అమెరికా యందును విశేషముగా లభించుచున్నది. దీని కాంగ్లేయ భాషలో ఫ్లాక్స (Flax) నియు, దీని గింజలకు లిన్‌సీడ్సని (Lin-Seeds)యు నందురు.

వడికి, నేతకుపయోగించునటు సిద్ధపరచిన వెనుక ఈ నారకు లినెన్ (Linen) అని పేరు. తెనుఁగున ఈ చెట్టునకు అవిసె లేక అగిసె అందురు. ఈచెట్టు విత్తులవలన దీయఁబడు నూనె మన దేశమునందుగూడ సుప్రసిద్ధమయి యున్నది. గంగాతీరమున నీగింజలనుండి నూనె తీయుటకే యీ చెట్లను బెంచుదురు. నూనెకొఱకు గింజల నాసించిన యెడలఁ జెట్లకు నార రాదు. నారకాసించిన యెడల నూనెకు గింజలు పనికిరావు. నారయు, నూనెకు గింజలును గూడ లభించున ట్లమెరికా ఖండమువారు క్రొత్తగా నేదో మార్గము కనిపెట్టిరట. ఈ యవిసె గింజలు పిండిచేసి, యుడికించి వ్రణములకుఁ గట్టిన, అది శులభముగా పగులును. శీతజ్వరములకు, దీని కషాయము మంచిది. అవిసె నూనె రంగులు వేయుట యందుపయోగింపఁబడును. నూనె యాడిన వెనుక మిగిలిన పిండి పశువుల మేతకుఁ బనికివచ్చును. గింజలవలన నిట్టి యుపయోగము లన్నియు నటుండ, చెట్టు నారవలన నుపయోగము మరియు నధికముగా నున్నది.

నారకొఱ కవిసె విత్తులను చైత్ర వైశాఖ మాసములలో జల్లవలయును. ఆ మొక్కలు భాద్రపద మాసాంతమునకు నారకుపయోగించు రీతిని పెరుగును. ఈ యవిసె చేలు వర్షాకాలారంభమున చిన్నచిన్న నీలిరంగు పువ్వులతో కన్నులవిందు చేయుచుండును. భాద్రపద మాసాంతమునకుఁ గాయలుకాచి, మొక్కలు ముదిరి 20, 30 అంగుళముల పొడుగున బెరిగి యుండును. మొక్కలు పైరగుచున్నపుడు వాని కాడలు పసుపురంగు దాల్చుట కారంభించగనే పెరికివేయ వలయును. అప్పటికి గింజలుకూడ ఆకుపచ్చరంగునువిడచి, గౌరవర్ణమును దాల్చుట కారంభించును. పెరికిన మొక్కలను, దువ్వెనలవంటి పండ్లుగల యినుపపన్నెలతోఁ జిక్కుదీసినట్లుదువ్వి కాయలన్నిటిని రాల్చివేసి, కాడల మొదళ్లన్నియు నొకవైపునఁ జేర్చి కట్టలుగట్టవలయును. కట్టలనన్నిటిని జేర్చి నాలుగడుగులు లోఁతుగల నీటిలో నడుగున గడ్డి గాదరలను బరచి దానిమీద నిలువుగానిలిపి పయినిగొంచెము బరువెత్తి పది పదునాల్గు దినము లూరవేయవలయును. వానకారున నీటి యందుఁగల వెచ్చఁదనముచేత కాడలు చక్కగా నూరి నారకును, కాడలోని కఱ్ఱకును గల పట్టు వదలిపోవును. పిమ్మట కాడల కట్టలనువిప్పి,

తడిమూరిపోవున ట్లూరఁబెట్టి, నారతీయవచ్చును. ఈనారను జనుపనారకు ఫ్లాక్సుగఁడికి అగఁబెట్టిన నది మంచి తెల్లఁదనముగలిగి, తళతళ లాడుచుండును. ఒకయెకరము విస్తీర్ణముగల పొలమునందు పైరుపెట్టిన, మొక్కలవలన ౧౫౦ వీసెల నారవచ్చును. వీసెడునార మూడు రూపాయిలు వెలగలిగియుండును. మనదేశము నం దీవ్యవసాయము జోరుగాఁ జేయుటలేదు. కాఁబట్టి విశేషలాభకరమగు దీనిని జను లవలంబించి నార తయారుచేయించి యమ్ముకొనిన యమ్ముకొనవచ్చును. లేదా బట్టలు నేయించిన నేయింప

అవిసెపైరుచేయువిధానము :— కాయధాన్యములు బాగుగా ఫలించు భూములీ పైరున కుపయుక్తములు. చెలకు నీలిమొదలగునవి పెరుగు భూములును ఇందునకనుకూలములు. య ౧ కి రెండుమణుగుల విత్తులు జలవలయును. విత్తనము లధికముగా వేయుటవలన మొక్కలు దట్టముగ పుట్టి, పెరుకువ కంటె నధికముగా నుండక పోయినచో శ్రేష్ఠమైన నార వీనినుండి లభించును. పూర్తిగాఁ బెరిగిన చెట్ల నార బిరుసుగానుండుటచే ధర తగ్గిపోవును. నారకొఱకు పెంచుపద్ధతి యిట్లేయైయున్నది. పూర్తిగాఁ బెరిగిన చెట్ల కాయల గింజలనుండి నూనె తీయఁబడును. ఇది తక్కువమదుపుతో పైరగు పంట. ఒకప్పుడు వానలు ఎద్దడియైనను మంచువలన ఫలించును. చలికాలపుపంట ఆరు మాసములు చాలును. పైరుపెట్టిన నూరు దినములకే నారదీయుటకు సిద్ధమగును. నూనె విత్తునుండివచ్చు పొట్టు య ౧ కి ఆరు మణుగుల చొప్పున లభించును. ఇది పశువుల కాహారపదార్థము. నూనెదీసిన పిండి (అవిసెపిండి) భూమి సత్తువచేయుట కెరువుగను, పశువుల కాహారముగను గూడ నుపయోగించును. భరతదేశము నందు నదీజలము ఉష్ణము సాధారణముగ 60° F అయియుండుటచే గాన అన్ని ఋతువుల యందును అవిసెపైరుచేయుట కవకాశముకలదు.

అవిశ్రేణ్యగోత్రము — అగస్త్య గణము చూడుఁడు.

అవిష్ణాయన గోత్రము — పరా గోత్రము చూడుఁడు.

అవిష్ణి గోత్రము — లౌగాక్షిగణము చూడుఁడు.

అవిక్షితి గోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

అవీక్షిత్తు — కరంధముని కుమారుఁడు. ఈతని జన్మకాల లగ్నమునకు దుష్టగ్రహవీక్షణము లేనందున నీతని కవీక్షిత్తని పేరుకల్గెనట. ఈతని కుమారుఁడు మరుత్తు. అతఁడు చక్రవర్తి యాయెను. (అగ్నివర్ణుఁడు చూడుఁడు.)

అవ్వడూరి కిచ్చయ్యకవి — ఆంధ్ర కవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడిన వాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. హరితస గోత్రము. తండ్రిపేరు గురవయ్య. విద్యాగురువు పేరు చెన్నకృష్ణశాస్త్రి. రచించినది, కాళిదాస కృతమైన రఘువంశ కావ్యమును పద్యకావ్యముగా రచించెను.

అవెస్తా లేక ండవెస్తా గ్రంథము — ఇది జరథుస్త్ర జగద్గురుబోధిత, అహురభక్తి (అగ్నిపూజ) మతస్థుల పవిత్రమత గ్రంథము. జెండుభాష, అవెస్తాపదము, వేద పదమునుండి కల్గినదట. మతవిజ్ఞానగ్రంథమని భావము. ఇందుమూలము వ్యాఖ్య కూడ కలసి యున్నవి. ఇందు ఇరువదిలక్షల శ్లోకరూపకము లగు ఉక్తులు కలవు. తొల్లింట పన్రెండు వేల చర్మములపై వ్రాయఁబడి యుండెనట.

ఇరువదియొక్క భాగములుగనుండి కొంత నాశనమైపోయెనట. ఇరువదియవ అధ్యాయము (భాగము) చెడలేదు. దానిని జరథుస్త్రజగద్దేశికుఁడు ఉద్ధరించెనట. అందు వెండిడాడ్ అనునది ౨౨ అధ్యాయములుగను, యాజ్నా యనఁబడు భాగము ౭౨ అధ్యాయములుగను, విస్పరాద్ అనఁబడునది ౨౩ అధ్యాయములుగను, యాష్ట్సు అనఁబడునవి ౨౫ ను, మరికొన్ని ఇతరములును కలసి అవెస్తా యనఁబడుచున్నవి. ఇందు కొన్ని జరథుస్త్రగురుని రచితములు.

ఇదిపారసీకుల వేదగ్రంథము. జందు వారి పూర్వపుభాష. ఇది వారికి పవిత్రమైనది. పారశీకుల పూర్వులు భరతదేశపు ఆర్యులవలెనే మేరుపర్వత (హర్బరేజా) ప్రాంతసీమల వసించుచుండినవారు. దేవాసుర యుద్ధములనాఁడు రాక్షసపక్షావలంబులై, దేవతలు జయించినకతన భరతదేశమును వీడి, గాంధారాపగాదిదేశములం గడచి యవ్వలి పర్సిపోలిస్‌నకుం జేరి యటనుండి పారశీకు లనంబడిరి. నేటికిని ఆర్యులమనియే చెప్పుకొనుచుందురు. పిదప కొంతకాలమునకు మహమ్మదీయాక్రాంతమైనను, నేఁటికిని పదివేల మంది యాదేశమునందు పూర్వపుమతస్థులున్నారు. పెక్కండ్రు తిరుగ భరతదేశమునకుం జేరి, బొంబాయిప్రాంతముల వసించుచు పారసీకు లనంబడుచున్నారు. వారీ అవెస్తావేదమునే పాటించుచున్నారు.

ఆదికాలమునం దవెస్తాయం దిరువదియొక మండలములు, ౧౨౦౦ సూక్తములు, ౨౦౦౦౦౦౦ (ఇరువదిలక్షల) ఋక్కులు ఉండెడి వందురు. వారి పార్సిపోలీసునం దీగ్రంథము ౧౨౦౦౦ తోళ్ళపై వ్రాయంబడినదందురు. దీనికి జరదుస్త్ర జగద్దేశికుఁడు కర్తయని కొందర నెదరు గాని, కొందరామహాత్ముఁడు అవెస్తా యందలి భగ్నభాగములం గొన్నిటిని పూరించినవాఁడందురు. జరథుస్త్ర శిష్యుండగు విష్టాస్ఫుండను నృపతి (షాఇన్షా) అర్హరీతిం భద్రపరచెం గాని క్రీ. పూ. 33౦ లో సంభవించిన యాపద (అనగా ఇస్కందరు లేక సికందరు) దాడి (అలెగ్జాండరు ది గ్రేటు యుద్ధయాత్ర చూడుఁడు). నగరముం గాల్చుతరి, అవెస్తాగ్రంథమును చాలా భాగము కాలిపోయెనట. నేఁటికిని పారశీకులాతని నామమును శపించుచునే యుందురు. తర్వాత పారశీకులగు రాజులు తమ రాజ్యమునందలి మతగురువులను, పండితులను అవెస్తా (వేద) వేత్తను రావించుచు జ్ఞాపకమున్నంత వరకు అవెస్తాభాగములను వ్రాయించి చేర్చిరని చెప్పంబడినది.

పిదప నరబ్బీల మహమ్మదీయ మతోద్ధృతము పారశీదేశముచు ఇస్లాంమతము పాఱ్జేసెనట. ఇది క్రీ. వె. ౬౫౧ ప్రాంతమని లెక్కించుచున్నారు. అప్పుడే మాజ్దాయాస్నా లేక అహురమతము వీడనొల్లనివారు, దేశమును వీడి భరతదేశమునందు చేరి, ఇప్పటి పారశీకులై యున్నారు.

ఇప్పటి జెండవెస్తా రెండు భాగములుగనున్నది. అందు మొదటిభాగము తిరుగా, ౧. వెందీదాద్ అనియు, ౨. వీస్పెరెద్ అనియు, 3. యాస్న అనియు మూఁడు భాగములై యున్నది.

వెందీదాదునందు పురాణగాథలుగ, మతనియమధర్మములు వివరింపఁబడినవి. విస్పెరెదునందు మంత్రములును, యాస్నయందు కథలును కలవు. ఈకథలు ప్రార్థనలను వివరించునవి. ఇప్పటి జెండవెస్తాయొక్క రెండవభాగమునకు ఖోర్ద అవెస్తా యనెదరు. దీనికిఁ జిన్న వేదమని యర్థమట. ఇందు పఠనీయమంత్రము లుండునట. ఇవి నిత్యపఠనీయములుగను, నైమిత్తిక పఠనీయ

ములుగను (అనగా నెల నెలకు, సంవత్సరమున కొక సారిగను) పఠనీయములట. ఇవి యైదు ప్రార్థనలం గల్గిన గాహామంత్ర మొకటిగను, ముప్పది మంత్రములుగల సీరోజా భాగముగను, మూఁడు సూక్తములుగల ఆఫ్రీన్గాన్ గను, ఆరు పనసలుగల న్యాయిషీగను, నాల్గు భాగములై యున్నది.

పారసీ లగ్నిపూజ లొనర్చువారు. వారి దేవస్థానములం దగ్నినారనీయరు. జెండుభాష తొల్లింటి హిందువుల వేదమునందలి సంస్కృతమునకు దగ్గరగా నుండును.

అశక్తాస్తత్పదంగన్తుం తతోనిన్దాం ప్రకుర్వతే — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. అచటికేగ లేకపోయినవాఁడు దానిని నిందించునని భావము.

అశక్తోఽహం గృహారంభే శక్తోఽహం గృహభంజనేతి న్యాయము — ఇల్లు కట్టుట కష్టముగాని, కట్టిన ఇంటిం గూల్చుట సుకరమనుటయం దీన్యాయమును వాడుచున్నారు.

అశక్నినది — దీనికి చంద్రభాగయనియుం బేరుకలదు. ఇప్పుడు చీనాబ్ అనుచున్నారు. పాంచాలములోని ఐదు నదులలో నొకటి. (ఆరాష్ట్రదేశము చూడుఁడు).

అశనాదేవి — బలిచక్రవర్తి భార్య. కుమారుఁడు బాణాసురభూపతి.

అశ్మకుఁడు — ఇతని తండ్రి కల్మాషపాదుఁడు. కుమారుని పేరు మూలకుఁడు. మూలకునకు నారీకవచుఁడను పేరుండెను. అశ్మకుని తల్లి ప్రసవవేదనకాలమున వసిష్ఠుఁడు రాతితో గర్భముం గీచి, శిశువును బయటకుం దీయుటం జేసి యశ్మకుఁడని పేరయ్యెనని చెప్పఁబడినది. ఒకతరి విదేహదేశమేలుచుండిన జనకమహారాజునకు బంధువియోగదుఃఖము సంభవించి విరక్తుఁడై, సర్వమును త్యజింప సంసిద్ధుఁడైయుండుతరి యశ్మకుఁడు బాంధవ్యనిజతత్త్వమును, సంసారతత్త్వము నెఱింగించి, విరక్తిమూన్పి, రాజ్య బాధ్యత, కుటుంబబాధ్యతలం బోధించి ప్రశాంతవృత్తి మరల్చెనని చెప్పఁబడినది.

అశ్మక్రవ గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

అశ్మన్వతీ నది – ఆక్ససు (చక్షుబక్షు) నది కీపేరు తొల్లింటి నామము. ఈపేరు ఋగ్వేదము ౧౦-౫౩-౮యందు వివరింపఁబడినది.

అశ్మరథ్య గణము — ఇది విశ్వామిత్ర మహర్షి సంతతి అశ్మరథ్య గణము. ఇందు గోత్రములు తొమ్మిదికలవు- ౧. అశ్మ[illegible] ౨. కామలాయన, ౩. కామకాయని, ౪. కౌశిక, ౫. ఘోటముఖ, ౬. పాపాయని, ౭. నేత, ౮. వాధూల, ౯. లాఙ్గలి. ఈ అశ్మరథ్యగణము నందలి తొమ్మిదిగోత్రములకుం బ్రవర, విశ్వామిత్ర, అశ్మరథ్య, వాధూల.

అశ్మరథ్య గోత్రము — అశ్మరథ్య గణము చూడుఁడు.

అశ్మరథ్య గోత్రము— కుండినగణము చూడుఁడు.

అశ్మరి (రోగము)— మూత్రకృచ్ఛ్రము చూడుఁడు.

అశ్మలోష్ట న్యాయము — దూదికన్న మట్టిబెడ్డ (ఇటుక) గట్టిదైనదగుంగాని, రాతితో బోల్చిన గట్టిదికాదని భావము. తనకన్న తక్కువవారిపై తా నధికారియైనను, తనపైవారికన్న తాను తక్కువయే యనుట కీన్యాయమును వాడుదురు. పాషాణేష్టకా న్యాయమును ఇట్టిదే.

అశ్రద్ధ పితరుల కేతాము తర్పణము — ఏతము = నీళ్లు నూతినుండి తోడు యంత్ర పరికరము. ఆంధ్రలోకోక్తి.

అశ్వకచ్ఛ దేశము కచ్ఛదేశము చూడుడు.

అశ్వక్రాంత పర్వతము— కామరూప దేశమున (ఇప్పటి ఆసాములోని గౌహతి నగరముకడ) అశ్వక్రాంత పర్వతముండుట యోగినీ తంత్రమున, ఉత్తరఖండము మూడవ అధ్యాయమున జెప్పంబడినది. (కామరూప దేశము చూడుడు).

అశ్వగంధి — పెన్నేరు (గడ్డ) చెట్టు చూడుడు.

అశ్వతరీగర్భన్యాయము — కంచర గాడిద ఈనగానే చచ్చునని భావము. ఇట్టిదియే అళీవళీకర్కట వేణరంభా (చూడుడు).

అశ్వతాపనగోత్రము—కుశికగణము చూడుడు.

అశ్వతీర్థము — తొల్లింటి కన్యాకుబ్జ దేశమున గంగానదిలో కాళీనదీ సంగమము కడ నున్న స్నానతీర్థము. ఋచికునకు సత్యవతినిచ్చు తరుణమున నొసంగ గాధిమహారాజు కోర్కె మేరకు వేయి అశ్వముల నుత్పత్తి యొనర్చిన తావు గాన అశ్వోత్పత్తి తీర్థమని, తొలుత పేరు గల్గి, పిదప నశ్వతీర్థమని పేరయ్యెనట. మహాభారతము అనుశాసన పర్వము నాల్గవ అధ్యాయమున గంగానది కాళీనది సంగమించు తావని చెప్పఁబడినది. మరియు వామన పురాణము ౮౩ అధ్యాయమునందునను కలదు. కనూజమండలములోనిది.

అశ్వత్థ గోత్రము — కుండిన గణము చూడుడు.

అశ్వత్థనారాయణ క్షేత్రము(పెన్నేరు)- మెడ్రాసు సదరన్మహారాటా రెయిల్వే పెద్దలైను (బొంబైలైను) పైనున్న తాడిపత్రినుండి ఎన్మిది మైళ్ల దూరమునను, గుత్తికి ఇరువదిరెండుమైళ్ల దూరమునను ఉన్న జూతూరుస్టేషనుకు దక్షిణముగా రెండుమైళ్ల దూరమునగల పెన్నేరను గ్రామమున గల దేవస్థానము. పెన్నేరను పేరు గల నదీతీరమునం దేర్పడిన యీగ్రామమ్మునకును అదేపేరు గల్గియుండనోపు. ఈదేవస్థానము నవీనమని తెలియుచున్నది. శింగంభట్టను ఒక మహారాష్ట్ర బ్రాహ్మణుఁడట గొప్ప తపంబొనర్చెనట. గోదావరీమండలములోని ద్రాక్షారామమున సరస్తీరమున నొక రావిచెట్టుక్రింద నొక అశ్వత్థ నారాయణక్షేత్రము కలదు. బహుశః ఇదియు నవీనమే నని యనుచున్నారు.

అశ్వత్థామ —బ్రాహ్మణుఁడు. ద్రోణాచార్యునిసుతుఁడు. విలువిద్యా పారంగతుఁడు. చిరంజీవి. భారతయుద్ధమున కడపటిరాత్రి పాండవుల శిబిరముంజొచ్చి నిద్రించుచున్నవారిని హత్యయొనర్చెను. అత్తరి ద్రౌపదీపుత్రులగు ఉపపాండవు లేవురుగూడ మడసిరి. అందుకై యర్జునునిచే నవమానింపఁబడినవాఁడు. బాలవధ యొనర్చినకతన వ్యాసమహర్షిచే దుర్గంధరక్తదిగ్ధదేహుఁడగునట్లు యశ్వత్థామ శపింపఁబడినవాఁడు. ఈతఁడు పాండవులకును, అందు ముఖ్యముగ యర్జునునకును ప్రబలవిరోధి. ప్రపంచము నపాండవమొనర్తునని శపథమొనర్చి, యభిమన్యుని భార్యయగు ఉత్తర గర్భముననున్న పరీక్షిత్తునిసహావధింప శరప్రయోగ మొనర్చిన వాఁడు. అట్టితరి గర్భస్థుఁడగు పరీక్షిత్తును శ్రీకృష్ణుండు రక్షించెనట. అశ్వత్థామ కామక్రోధాది యరిషడ్వర్గాంశమున జనించినవాఁడని చెప్పఁబడినది. ఈతఁడు భారతయుద్ధమున సర్వసైన్యాధిపత్యకాంక్షచే పలుసారులు ప్రయత్నించియు విఫలుఁడైనవాఁడు.

అశ్వత్థామగిరి — ఇది రానురాను అశీర్, అశేర్, అశేర్ఘర్ ఆయెను. పృథ్వీరాజు

పాలనతో సంబంధముగలతావు. మధ్యరాష్ట్రములలోని బురాన్పూరున కుత్తరముగా పను నొకండుమైళ్ల దూరము.

అశ్వనీకుమారులు వీరు దేవవైద్యులు. కడుంగడు రూపవంతులు. కవల వారుగ జన్మించిన సోదరులు. పెద్దవానిపేరు నాసత్యుండు, రెండవవానిపేరు దస్రుండు అనియు, వీరికి పాండురాజపత్నియగు మాద్రికి వీరిద్వర యంశంబున నకుల సహదేవులు జనించిరనియు చెప్పంబడినది. అశ్వరూపము ధరించిన సరణ్యకు సూర్యునివలన అశ్వనీకుమారులు జనించిరనియు, సరణ్యా దేవశిల్పియైన త్వష్టకుమార్తె యనియుఁ జెప్పంబడినది.

అశ్వనీనక్షత్రము — ఆకసమున అశ్వముఖముం బోలునటుల మూడు నక్షత్రములు కలసియుండు నక్షత్రసముదాయము. జ్యోతిశ్శాస్త్రమునందు దీనికి అశ్వః, అశ్వీ, ఆద్యః, తురగః, తురంగః, తురంగమః, దస్రః, వాజీ, హయః, హరిః అను మాటలను పర్యాయపదములుగ వాడియున్నారు. అశ్వనీదేవత లధిదేవతలనియు, దేవగణ నక్షత్రమనియు, తిర్యఙ్ముఖ నక్షత్రమనియు, పుంస్వభావమనియు, గుర్రము, గండభేరుండపక్షి, ముష్టిచెట్టు దీని సంబంధములనియు, అశ్వని ప్రవేశించినపిదప ఏబది ఘడియలపై త్యాజ్యము (దోషఘటికల) నియు, నలువదిరెండు ఘడియలపై అమృతఘటికలనియు, ఇది క్షిప్రస్వభావనక్షత్రమనియుం జెప్పఁబడినది. చాంద్రమాన సంవత్సరాదిని అశ్వనినక్షత్రముండును.

అశ్వనీముద్ర — యోగాభ్యాస విధానమునఁ జెప్పఁబడిన వింశతి ముద్రలలో నొకటి. గుదద్వారమును ఆకుంచన ప్రసారములు (మూయుట, తెరచుట) చేయుచుండుట, యభ్యసించుట అశ్వనీ ముద్రయనియు, దీని యభ్యాసము వలన గుదరోగ నివారణము, శరీరబలము, చురుకుదనము, కుండలినీ ప్రబోధము సిద్ధించు ననియుఁ జెప్పఁ బడినది.

అశ్వపతి — మద్రదేశ మేలిన యొక భూపాలుఁడు. ౧౮ సంవత్సరములు సావిత్రీదేవిం గూర్చి తపంబాచరించి, యొక కుమార్తెంబడసి సావిత్రియని నామంబిడినవాఁడు. భార్య పేరు, మాళవిదేవి. (సావిత్రి చూడుండు). ఇంకను కేకయదేశ నరపతియును, దశరథ మహారాజు భార్యలలో నొకతె యగు కైకేయికిని యుధాజిత్తు మహారాజునకును తండ్రియగు అశ్వపతి మహారాజునకు నిదే పేరు కలదు.

అశ్వపరీక్ష (ఆంగ్లవిధానము)— గుఱ్ఱములు ఆంగ్లపరీక్షావిధానమున గాడిద, జీబ్రా, క్వాగ్గా, జంతువుల జాతికిం జేరినవి. అనాటోమీ శాస్త్రముమేరకు నివి యన్నియు నొక్క కుటుంబములోనివే. ఇవి యన్నియు నొక్క డెక్కయే గల పాదముపై నిలుచును. చనిపోయిన గుఱ్ఱముల యెముకల పరీక్షనుండి యాదికాలమున గుఱ్ఱములకు నాలుగు చీలికలుగల డెక్కలై యుండినట్లు తెలియుచున్నది. ఇప్పటికిని ఒంటి డెక్క కిరుప్రక్కలను, రెండు చీలికలు గల గురుతులు గన్పట్టుటం జేసి, రెండు డెక్కలు క్రమముగ నేకమై, రెండు డెక్క లంతరించునటులఁ దెలియుచున్నది.

అడవిగుఱ్ఱములు మంగోలియా సీమలందు మాత్రమిపుడు గానవచ్చుచున్నవి. అందునను Przenalsky జాతిగుఱ్ఱములు మెండుగఁ గనబడుచుండును. ఇది చిన్న తట్టువలె నుండును. తోకయందలి వెండ్రుకలు కురుచలుగను, నెత్తిపై జూలుకుచ్చుగను నుండును. దీనిపోలిక సంబంధము జీబ్రాతోడను, గాడిదతోడను గూడ కలిగి యుండును. దక్షిణఅమెరికాయందు ఒక జాతి

యడవిగుఱ్ఱములు కలవందురు గాని, నిజము పరిశీలించిన నవి యడవియందే పుట్టి గిట్టుటగాక, సామాన్యపు దేశీయములగు గుఱ్ఱములకంటె భేద మేమియుఁ గనబడదు. పూర్వ మైరోపా దేశములందు, జనులు గుఱ్ఱపుమాంసమును దినెడివారట. అయినను దానిని స్వారిచేయుట కుపయోగింపక పోలేదు. ఆదినుండియు నరబ్బీ దేశస్థులు, గుఱ్ఱములవర్తకము చేయువారు. ఐరోపా దేశములందు వ్యవసాయపు జంతువులుగ వాడుచుందురు. ఇంగ్లాండుదేశమున షైరుజాతి గుఱ్ఱము ప్రపంచమునందలి గుఱ్ఱము జాతులలో పెద్దది యందురు. దీనియెత్తు పదునేడు మూరలట. బరువు రెండువేల పౌనులట. షెట్‌ల్యాండు పోనీలును, బర్మాదేశపు పెగూలును పరుగెత్తుటకు ప్రసిద్ధి నొందినవి.

అశ్వభృత్యన్యాయము— గుఱ్ఱమెవరిది యన వీఁడెవ్వరిభృత్యుఁడో వారిద నెనట. వీఁడెవ్వరి భృత్యుఁడన గుఱ్ఱముకలవారి భృత్యుఁడ నెనట. ఇట్టి పెడసగపుమాటలు చెప్పెననుట కీన్యాయము వాడుచుందురు.

అశ్వమేధజుఁడు — భారతమున (ఆది పర్వము) శతానీకున కశ్వమేధజుఁ డుద్భవించె నని కలదు. భాగవతమున (నవమస్కంధము) శతానీకునకు సహస్రానీకుఁడు నాతని కశ్వమేధ జుఁడు పుట్టెనని కలదు. మత్స్యపురాణమున శతానీకునకు అధిసీమకృష్ణుఁడు పుట్టెననికలదు.

హరివంశమున శతానీకునకు(చంద్రాపీడునకు) సత్యకర్ణుఁడుపుట్టి హస్తిపురి నేలెననికలదు. మరియు సత్యకర్ణునకు శ్వేతకర్ణుఁడుపుట్టి విరక్తుఁడై రాజ్యమును విడిచిపోవఁగా నాతనిభార్య గర్భవతి యైనను, భర్తతో వనమునకేగి, పర్వతపు లోయలో శిశువునుగని యచటనే విడిచిపోయెననియు, ఆశిశువు రాలనడుమ దొరలుచుండఁ గౌశికగోత్రజులగు బ్రాహ్మణు లాశిశువునుఁ బెనిచి ప్రక్కలు పుండ్లుపడి నల్లని మచ్చలుగా మారుటచే నాతనికి 'అజపార్శ్వుఁడు' అనుపేరు నిడిరనియు, నాతఁడు రాజ్యము జేసెననియుఁగలదు.

భాగవతమున సహస్రానీకునకునశ్వమేధజుఁడు, వానికి ఆసీమకృష్ణుఁడు, వానికి నిచక్షుఁడు పుట్టెననియు, వాఁడు గంగలో హస్తిపురి కొట్టుకొనిపోవుటచే కౌశాంబిఁ జేరెననియుఁ గలదు. మత్స్యపురాణ విష్ణుపురాణాదు లించుమించుగ నీరీతినె చెప్పుచున్నవి. పిమ్మట హస్తిపురి కురురాజ్యమున కెపుడును రాజధాని కాలేదు.

పాండవవంశజులలో ఉదయనుఁడు అనుమహారాజు (క్రైస్తవశకమునకుఁ బూర్వ మేడవ శతాబ్దమున) ప్రసిద్ధినొందియున్నాఁడు. ఆతని రాజధాని కౌశాంబి. ఆతని చరితము కథాసరిత్సాగరమున విస్తారము వర్ణింపఁబడియున్నది. భాస, సుబంధు కవులాతని చరితమును నాటకముగాను, గద్యకావ్యముగాను గ్రంథములజేసిరి. కాళిదాసాది కవులును ఉదయనునిఁ బ్రశంసించిరి. ఉదయన, శతానీకులకు నడుమనుండినవా రనామతరువులగు రాజులై యున్నారు.

అశ్వమేధయాగము — అశ్వమును ప్రధాన యాగపశువుగ గల యాగము. ఇది భూపతులు చక్రవర్తులు ఆచరింపఁదగినక్రతువు. పుణ్యస్థలములయందీ యాగమంటపమునునిర్మించి యాగ మొనర్తురు. కాశీమొదలగు స్థలములందివి యాచరింపఁదగినవి. కాశీయందలి దశాశ్వమేధ ఘట్ట మిటులనే పేరందినది.

క్రతువొనర్చుటకుం బూర్వము చైత్రశుద్ధ పౌర్ణమియందు సాంగ్రహణి, ఇష్టినీ, అమావాస్య యందు సుజ్ఞాని, ఇష్టినీ, వైశాఖశుద్ధ పౌర్ణమి యందు ప్రాజాపత్య పశ్వాలంభమును, నెరపవలె నని చెప్పఁబడినది. అశ్వమేధమునకు శ్యామ

కర్ణాశ్వముండవలయునను నియతికలను. దానిని స్నానార్థము తీసికొనిపోవుతరి, ౧. ప్రాగ్దిశయందు పశ్చిమాభిముఖుఁడై నిలచియున్న యధ్వర్యుఁడు, ౨. ఉత్తరాభిముఖుఁడై దక్షిణ దిశయందు నిలచియున్న బ్రహ్మయు, ౩. పశ్చిమదిశయందు ప్రాగభిముఖుఁడై నిలచియున్న హోత, ౪. ఉత్తరదిశయందు దక్షిణాభిముఖుఁడై నిలచియున్న ఉద్గాతయు, ప్రోక్షించి పవిత్రపర్చెదరు. పిదప దానిని రక్షకులువెంటరా స్వేచ్ఛగా తిరుగ విడచెదరు. ఒక సంవత్సరమైన పిదప దానిం దెచ్చి క్రతు వొనర్చురు. ఈవత్సరము, దేవ యజన మొనర్తురు.

అశ్వమేధమునందు ౨౧ మూరల (అరత్నుల) పొడవు కలవి ౨౧ యూపస్తంభములుండును. ఇది దిగ్విజయ మొనర్చిన భూపతులు తమ పాపములం బరిహరించుకొన నీమహాయాగము లేక మహాభిషేకము నొనర్చుకొందురని చెప్పంబడినది. ఈక్రతువు నొనర్చిన మహారాజులు పండ్రెండుగురని ఐతరేయ బ్రాహ్మణమున కలదు. వారు, ౧. జనమేజయుఁడు, ౨. శార్యాతుఁడు, ౩. శతానీకుఁడు, ౪. అంబష్ట్యుఁడు, ౫. యుధాంశ్రేష్ఠి, ౬. విశ్వకర్మ (భువన పుత్రుఁడు) ౭. సుదాసుఁడు, ౮. మరుత్తు, ౯. అంగుడు,౧౦. భరతుఁడు (దుష్యంత పుత్రుఁడు), ౧౧. దుర్ముఖుఁడు. ౧౨. అరాతి. ఇంకను, దిలీపుఁడు, దశరథుఁడు, శ్రీరాముఁడు, యుధిష్ఠిరుఁడు, పుష్యమిత్రుఁడు ఈ క్రతువు నొనర్చిరని తెలిసెడిని. కలియుగమునందీ క్రతువొనర్చినది చాళుక్యవంశ క్షత్రియుడైన వాతాపి (ఇప్పటి బాదామీ) పురము రాజధానిగ రాజ్యమేలిన రెండవపులకేశి మహారాజనియందురు (మహారాష్ట్ర దేశము చూడుఁడు).

అశ్వలాయనగోత్రము — వాధ్ర్యశ్వ లేక మిత్రయువగణము చూడుఁడు.

అశ్వవతగోత్రము — ధనంజయగణము చూడుఁడు.

అశ్వవాతాయనగోత్రము— నిధృవ గణము చూడుఁడు.

అశ్వశాస్త్రము — అశ్వశాస్త్ర గ్రంథములు తొల్లింట ఎన్నియుండెనోగాని, ఇక్కాలమునకు చాలాభాగము లుప్తమైనవి. హయలీలావతి, రేవంతోత్తరమను గ్రంథములు సరిగాలభించుటలేదు. ఆ శాస్త్రమునుగూర్చిన చిన్నయసమగ్ర గ్రంథము. ఇంక భోజరాజీయము, హాలాస్య మహాత్మ్యములలోని భాగములం దీశాస్త్రముం గూర్చి వ్రాయఁబడినది పాటింపఁదగినదియొకాదు. ఐనను లోకమునందెక్కువ ప్రచారమందియున్న కతన కొంత వ్రాయనవకాశములభించినను పూ యనుటకు వీలులేదు.

అశ్వశాస్త్రమున ఆవర్తములు (సుడులు) వాని స్థానములు, అశ్వముల వర్ణములు, గతులు, స్థానములు, శిక్షాకాలములు, సంచార మార్గములు, ఫలములు మున్నగునవియుండును. ఆవర్తములు శుభావర్తములనియు, అశుభావర్తములనియు రెండువిధములుగఁ జెప్పఁబడినవి. ఇవి ఎన్మిదిభేదములుగల రూపములుగ నుండునని చెప్పఁబడినది. ౧. శుక్తి (ముత్తెపుచిప్పాకారము), ౨. ఆవర్తము (సున్నాకారము), ౩. సంఘాతము (గట్టి దెబ్బతగిలినటుల యానవాలువలె నుండుట), ౪. పాదుక (పాదము), ౫. అర్ధపాదుక, ౬. అవలీఢము (పశువులచే నాకఁబడినట్టి రూపము, నాకుడు ఆనవాలువలె వెండ్రుకలు వాలియుండుట), ౭. శతపది (జెర్రివలెను లేక రోకటిబండవలెను కానవగు ఆనవాలు, ఇదియును వెండ్రుకలనుండియే ఏర్పడునది), ౮. ముకుళము (అరవిరిమొగ్గ లేక చేతియైదువ్రేళ్లను కల్పిపట్టిన

చేతిరూపము), గుఱ్ఱపుసుడు లీయెన్మిది ఆకారములలో నుండును.

అందు శుభావర్తము (సుడులు) లు ధృవులనియు, ఆగంతుకములనియు, ద్వివిధము. ధృవులు పది విధములుగాన దశధృవులని వాడుకనామము కలదు. శ్లో॥ ద్వాపురస్యా శిరస్యాద్వా। ద్వాద్వా రంధ్రోపరంధ్రయోః। ఏకఃఫాలే ప్రపాణేచ। దశావర్తా ధృవాస్స్మృతాః॥ అని రేవంతోత్తరమున చెప్పఁబడియుంట వక్షస్థలమున రెండు సుడు లుండుననియు, శిరమున రెండుసుడులును, మలద్వారముకడ రెండు సుడులును, మూత్రద్వారముకడ రెండుసుడులును, లలాటమున నొక సుడియు, క్రిందిపెదవి యందొక సుడియునుండు ననియును, వీనికే దశధృవులని పేరు కాని, వేర్వేరు ప్రత్యేకపు పేర్లు వీనికి లేవనియు, తెలియుచున్నది. ఇవి హెచ్చు తగ్గులు లేక సరిగా నుండిన అశ్వము శుభప్రదమనియు, లేకున్న దోషమనియు చెప్పఁ బడినది.

ఆగంతుకములు (సుడులు) పదునారు కలవు. ఇవి యోగ్యములగు యశ్వముల కుండదగిన శుభప్రదావర్తములు. ౧. రోచమానము ఒక సుడి, ౨. శ్రీవృక్షము ఐదు సుడులు, ౩. దేవమణి ఒకసుడి, ౪. మేఘుల రెండుసుడులు, ౫. వృషభావర్తములు రెండు సుడులు, ౬. అంగదావర్తములు రెండుసుడులు, ౭. యమళములు రెండుసుడులు, ౮. త్రేతాగ్ని సుడులు మూడుసుడులు, ౯.చాతురంతికమునాల్గుసుడులు, ౧౦. నిశ్రేణికము (నిచ్చెన) మూడుసుడులు, ౧౧. కేశాంతజములు రెండుసుడులు, ౧౨. స్తువజము ఒకసుడి, ౧౩. సృక్విజములు రెండు సుడులు, ౧౪. కంఠాభరణములు నాల్గు సుడులు, ౧౫. శతపది ఒకసుడి, ౧౬. లింగములు రెండు సుడులు.

శ్లో॥ వక్షోభవావర్త చతుష్టయంచ కంఠే భవేద్యస్యతురోచమానః। శ్రీవృక్షకీనామ హయస్సభర్త స్సత్పుత్రపౌత్రార్థవివృద్ధయేస్యాత్॥

అని హయలీలావతియందు జెప్పఁబడియుంట, శుభావర్తములగు రోచమానాది పదునారు సుడులలోను రోచమానము, దేవమణి, మేఘుల, కడుయోగ్యములనియు, అన్నిటికన్నను శ్రీవృక్షకమను సుడి మహాయోగ్యతమమై పుత్రపౌత్రాభివృద్ధిఁ గల్గించు శుభప్రదమైనదనియు తలంపఁబడు చున్నది.

అశుభావర్తము (దోషపు సుడు)లు:—౫౦. ౧. ఉత్తరోష్ఠావర్తము- పై పెదవియందు సుడి. ఒకే సుడి, ౨. ద్వినాసాపుటావర్తము- రెండు సుడులు, రెండు ముక్కురంధ్రములకడను ఉండు సుడులు, ౩. ప్రపానోత్తర ప్రదేశావర్తము - మూడు సుడులు, ౪. ప్రోథావర్తము- ఒక సుడి, ౫. గండావర్తము- బుగ్గలయందు రెండుసుడులు, ౬. అశ్రుపాతావర్తము- కండ్లవెంబడి కారు నీరు ధారలు కలియు చోటనున్న సుడి, ౭. నేత్రకూటావర్తము- రెండు సుడులు, ౮. భ్రూమధ్యావర్తము- ఒక సుడి, ౯. కర్ణాగ్రావర్తము- రెండుసుడులు చెవులకొనను, ౧౦.విద్యావర్తము- ౨ సుడులు, ౧౧. కటావర్తము- ౩, ౧౨. శంఖావర్తము- ౨, ౧౩. ఘోటావర్తము- ౨, ౧౪. హన్వావర్తము- ౨, ౧౫. క్రోడావర్తము- ౧, ౧౬. ఘోణావర్తము- ౧, ౧౭. సేవన్యావర్తము- ౧, ౧౮. కుక్ష్యావర్తము- ౨ (కడుపునందు), ౧౯. పార్శ్వావర్తము- ౨ (ప్రక్కలందు), ౨౦.జాన్వావర్తము-౨ (పిర్రలపై రెండు), ౨౧.జానుపృష్ఠావర్తము- రెండు సుడులు (పిరుదుల వెనుక ప్రక్క), ౨౨. జానుపార్శ్వావర్తము ౨ సుడులు (పిరుదులకు రెండుప్రక్కలను), ౨౩. మందరావర్తము ౨ సుడులు, ౨౪. జంఘా

వర్తము - ౪ సుడులు జంఘములందు, ౨౫. కళావర్తము ౪ సుడులు, ౨౬. కూర్చావర్తము ౪ సుడులు, ౨౭. కుష్టికావర్తము ౪ సుడులు, ౨౮. కక్షావర్తము ౨ సుడులు, ౨౯. హృదయావర్తము ౧ సుడి గుండెలపై, ౩౦. ఉదరావర్తము ౧ సుడి కడుపుపై, ౩౧. నాభికావర్తము ౧ సుడి నాభికడ, ౩౨. కుక్షిస్ఫురణా వర్తము ౪ సుడులు, ౩౩. మన్యావర్తము ౨ సుడులు, ౩౪. గ్రీవావర్తము ౧ సుడి కంఠమున, ౩౫. గళావర్తము ౧ సుడి గళనాళమున (మెడయందు), ౩౬. స్కంధావర్తము ౨సుడులు, ౩౭. మహావర్తము ౨ సుడులు, ౩౮. కాకసావర్తము ౧ సుడి, ౩౯. కకుదావర్తము ౧ సుడి మూపురముకడనున్న సుడి, ౪౦. ఆసనావర్తము ౧ సుడి గుదస్థానముకడనున్న ఒక సుడి, ౪౧. త్రికావర్తము ౧ సుడి, ౪౨. జఘనావర్తము ౧ సుడి జఘనములందు ఒక సుడి, ౪౩. పుచ్ఛావర్తము తోకయందు ఒకసుడి, ౪౪. గుదావర్తము గుదస్థానముక్రింద ఒకసుడి, ౪౫. స్థూలావర్తము ౨ సుడులు, ౪౬. బీజావర్తము ౨ సుడులు, ౪౭. కోశావర్తము ౨ సుడులు, ౪౮. భాసలావర్తము ౨ సుడులు, ౪౯. స్ఫిగావర్తము ౨ సుడులు, ౫౦. పాదావర్తము పాదములందు చెరియొకసుడి (౨సుడులు).

వర్ణము:-అశ్వముల వర్ణములు త్రివిధము. ౧. వర్ణము (ఇది నాల్గుభేదములు), ౨. అనువర్ణము (ఇదిపండ్రెండుభేదములు), ౩. చిత్రవర్ణము (ఇది ముప్పదిభేదములు). ఇటుల అశ్వముల వర్ణములు నలుబదియారుగ జెప్పఁబడినది.

వర్ణములు ౪:-౧. కర్కవర్ణము, ౨. హేమావర్ణము, ౩. హారితవర్ణము, ౪. శోణవర్ణము (తెలుపు, పొగరంగు, పసుపుపచ్చ, ఎరుపు).

అనువర్ణములు ౧౨:- ౧. గంగాజలవర్ణము, ౨. మేఘవర్ణము, ౩. కపిలవర్ణము (నలుపు), ౪. శుకవర్ణము (చిలుకవంటి ఆకుపచ్చ), ౫. నీలోత్పల (నల్లకలువ) వర్ణము, ౬. కుముద (తామరపూవువంటి) వర్ణము, ౭. నీలవర్ణము (నీలిమందువంటి రంగు), ౮. మధుపుష్పవర్ణము (ఇప్పపూవురంగు), ౯. సితాసిత (నలుపుతెలుపు కలసినరంగు), ౧౦. అంజనవర్ణము (కాటుకవంటి నల్లరంగు), ౧౧. రక్తపాటల (ఎర్రపాటల పుష్పపు) వర్ణము, ౧౨. సింధువారవర్ణము (వావిలిరంగు).

చిత్రవర్ణములు ౩౦:- ౧. పంచకల్యాణము, ౨. అష్టమంగళము, ౩. శ్యామకర్ణము, ౪. చతుర్భద్రము, ౫. దివావైజయికము, ౬. నిశావైజయికము, ౭. రక్తాగ్రకర్ణి, ౮. శ్వేతబాహువు, ౯. త్రిభద్రము, ౧౦. శ్వేతఖురి, ౧౧. హరిత దక్షిణపాది, ౧౨. ఊర్ధ్వానేక రేఖప్రోధి, ౧౩. త్రిరేఖప్రోధి, ౧౪. దీర్ఘైకరేఖావిశిష్ట, ౧౫. శ్రీకార రేఖాప్రోధి, ౧౬. వామహనురేఖ, ౧౭. వాలహీమభాగరేఖ, ౧౮. దక్షిణాగ్రశ్విత్రి, ౧౯. వామకర్ణాగ్రశ్విత్రి, ౨౦. జానుశ్విత్రి, ౨౧. అండశ్విత్రి, ౨౨. కంఠశ్విత్రి, ౨౩. కక్షశ్విత్రి, ౨౪. నాభిశ్విత్రి, ౨౫. వక్షశ్విత్రి, ౨౬. మార్జాలవర్ణి, ౨౭. సారంగవర్ణి, ౨౮. హారితాగ్ర, ౨౯. నీలాగ్రకర్ణి, ౩౦. వల్గ (ముఖరజ్జువు=వాగె).

అశ్వగతులు ౧౩:- ౧. ఉత్క్షిప్తగతి, ౨. శిథిలగతి, ౩. ఉత్తరపతి, ౪. మందవైహాయసగతి, ౫. విక్షిప్తైకకరగతి, ౬. అర్ధకంధరము, ౭. సమము, ౮. ఉత్కీర్ణము, ౯. విభక్తము, ౧౦. అత్యుత్క్షిప్తతలము, ౧౧. ఉద్ధృతగతి, ౧౨. వ్యాగూఢగతి, ౧౩. గోకర్ణికగతి.

అశ్వగుణములు ౬:- ౧. సాధ్వసస్ఫురితసత్వము, ౨. సాధ్వసస్ఫురితరజము, ౩. సాధ్వసస్ఫురితతమము, ౪. సతతోత్థితసత్వము, ౫. సతతోత్థితరజము, ౬. సతతోత్థితతమము.

అశ్వసంచార వీథులు (సంచార ప్రదేశములు) ౯—౧. సమతలము, ౨. ఉన్నతస్థలి, ౩. విషమాంబుకీర్ణస్థలి, ౪. శుద్ధస్థలి, ౫. సతాగ్రస్థలి, ౬. తృణవీరుదాఢ్యస్థలి, ౭. స్థానప్రకీర్ణస్థలి, ౮. ఉపలసంప్రకీర్ణస్థలి, ౯. పార్శ్వోన్నతస్థలి యని చెప్పఁబడినవి. మరియు నీతావులంను అశ్వ సంచారపుగతి విశేషములు ఆరు చెప్పఁబడినవి. అవి ౧. ఉరశ్చాలి, ౨. శిరశ్చాలి, ౩. పృథులము, ౪. బధ్యమానకము, ౫. ఆలీఢము, ౬. ప్రత్యాలీఢము, ౭. ఉపధ, పదచారి లేక పాదచారి, ౯. సర్వగము.

అశ్వధార (నడక) లు ౫.— ఆస్కందితము (తెలుగుపేరు రవగాలు నడక), ౨. ధౌరితకము (తెలుగున జోడననడక), ౩. రేచితము (పేరెము నడక), ౪. వల్గితము(చౌకళింపు లేక ఎగిరిపాటు), ౫. ప్లుతము (దువాళము లేక దాడు gallop). వీనికి మతాంతరమున, ౧. గతి, ౨. పుల, ౩. చతుష్క, ౪. మధ్యజవ, ౫. పూర్ణవేగములనియు గూడ గాననయ్యెడిని. మరియు నీధారలు (నడకలు) ౧. లఘ్వీ, ౨. మధ్య, ౩. దీర్ఘయని, త్రివిధమని గూడ చెప్పఁబడినది. దీనినిగూర్చి హయలీలావతి నుండి రెండును, రేవంతోత్తరమునుండి యొకటియు, వైజయంతి నుండి యొకటియు శ్లోకము లిట వ్రాయుట కడు సమంజసమని తోచెడిని.

శ్లో॥ ప్లుతాంప్లవంగా మహు! ర్యాధారాంతులనాభిధా। పునరేనాంచ డోలాయాం। పులామిత్యాహ దేశికః ॥

శ్లో॥ క్షిపతి సమవిశేషా నుత్క్షిపన్నగ్ర పాదాన్। ప్రసరతిపురతోఽశ్వస్సాచేధారాపులాఖ్యా।విలసితసమపాదో త్క్షేపణాకుంచనానామ్। కరణమిహ గతిజ్ఞాః ప్రాహురన్యేపులాఖ్యామ్ ॥ – హయ

శ్లో॥ నతోర్ధ్వవ కుంచిత ముఖం సవరోహసాధ్య। మశ్వం చతుష్కసమయే ముఖసిద్ధ మాహుః॥
— రేవంతోత్తరము.

శ్లో॥ పంక్తీకృతానామశ్వానాం సమనోన్నమనా॥ । అతివేగ సమాయుక్తా గతిర్హార్ద్మి రుదాహృతా ॥ - వైజయంతి.

ఇంకను అశ్వములకు ౧. ఉపవేశకాలము, ౨. నిద్రాకాలము, ౩. స్ఖలితకాలము, ౪. దుష్టచేష్టాకాలము, ౫. బడబా [ఆఁడుగుఱ్ఱము] లోకసౌత్సుక్య కాలము, ౬. వితతహేషిత కాలము, ౭. సంత్రాస కాలము, ౮. దురుత్థానకాలము, ౯. విమార్గ గమన కాలము (తప్పుదారికీడ్చి పరుగెత్తుట), ౧౦. భయమందిన కాలము, ౧౧. శిక్షాత్యాగ కాలము (పద్ధతులనువదలి తిరుగుబాటొనర్చినతరి), ౧౨. చిత్తచాంచల్య (మదించిన) కాలము. ఇవి శిక్షాకాలములనియు, అర్హమగునటుల కమ్చీతో ప్రహరింప (కొట్ట) వలయుననియుంగూడ చెప్పఁబడినది.

అశ్వసేనుఁడు — నాగము. తండ్రి తక్షకుఁడు. ఖాండవవనము నివాసము. పాండవ మధ్యముండగు యర్జునుఁడు ఖాండవవనమును, యగ్నిదేవుని క్షుధకై దహనమొనర్చుతరి, అందు నివసించువాఁడగుట మంటలంజిక్కి, దేవేన్ద్రునిచే రక్షింపఁబడి, అర్జునునిపైఁ బగఁబూని, భారతయుద్ధమున కర్ణునిచే యర్జునునిపై వదలఁబడిన నాగాస్త్రముగ దనరి, యర్జునుని కిరీట మపహరించియు నాతనిచే నిహతుఁడయ్యెను.

నలచక్రవర్తి యరణ్యావాసమున నాతనిఁగరచి విరూపునిగ నొనర్చి ఆపదరోజులు గడచు కతన విముక్తిగల్గించి విషహరణ మొసంగిననాగము.

అశ్వాయుర్వేద విద్య — గుఱ్ఱముల వైద్యము. ఈవిద్యను శాలిహోత్రుఁడు తన సుతుండగు, సుశ్రుతున కుపదేశించెనట. దాను

కాను ఉపదేశపరంపరలుగా జయదత్తుఁడు, గర్గుఁడు విద్య నెఱింగిరట. గర్గుఁ డీవిద్యను "అశ్వాయుర్వేద" మనుపేర శాస్త్రగ్రంథముగ రచించెనట.

. **అశితీ గోత్రము** — శాండిలగణము చూడుఁడు.

అశిలా దుర్గము — దీని నిప్పుడు జూనగడ్ అనుచున్నారు.

అశ్మకదేశము — ఈ దేశముంగూర్చి పెక్కు యభిప్రాయ భేదములు చెప్పఁబడినవి. అశ్మకుఁడనురాజు పాలించుట నీపేరు కల్గెననియు, ఆతని కుమారునిపేరు మూలకుఁడనియు, ప్రతీతి కలదు. దీని ప్రశంస మహాభారతము భీష్మ పర్వము ౯ అధ్యాయమున కలదు.

బ్రహ్మాండపురాణము పూర్వ ౪ వ అధ్యాయమున దక్షిణదేశమందలి రాజ్యమని యున్నది. కూర్మపురాణమున పాంచాలములోని యొక దేశముగ నుడువంబడియెను. బృహత్సంహిత ౧౪ అధ్యాయమున భరతదేశపు పశ్చిమోత్తర దిశయందుండునని చెప్పఁబడియె.

Spencer Hardy's Manual నందుఅస్సక (అశ్మక) దేశము గోదావరీ, నర్మదానదులపైగా మాహిష్మతీదేశమునకు దిగువ నుండుననియున్నది. Prof. Rhys Davids డేవిడ్సు చరిత్రకారుఁడు అశ్మకదేశము అవంతికి వాయవ్యదిశయని తలంచి బౌద్ధగ్రంథములం దస్సకయని వాడినదేశమేనని వ్రాసెను. MacCrindle పరిశోధకుఁడు సరస్వతీ నదికి తూర్పుభాగమందని అభిప్రాయపడెను. ఇటీవల పరిశోధనలు ఈదేశము చేదిదేశమునకు దక్షిణమునను, గోదావరినది కుత్తరముగను ఉండినదని వెల్లడించెను. మరియు దీనిరాజధాని ప్రతిష్ఠానపురమని యుండెనట. అది నైజాము రాజ్యమందలి పైఠణ్ అని కొందరు తలంచుచున్నారు. మహాభారతమున పౌడన్య పురమనియు, ప్రతిష్ఠానపురమనియు పేర్కొనఁబడినవి. బౌద్ధులు పోతనపురమనియు, పోతలీపురమనియు పేరిడిరి. అశోకచక్రవర్తి కాలమున నశ్మకదేశము మహారాష్ట్రముం జేరియుండెనని తెలిసికొనిరి.

టిల్యుని అర్థశాస్త్రమునకు వ్యాఖ్య వ్రాసిన భట్టస్వామి అశ్మకదేశము మహారాష్ట్రమునకుం జేరినదనియు, క్రీ. శ. ఆరవ శతాబ్దమున వ్రాయఁబడిన దశకుమారచరిత్రమునందు దండికవి అశ్మకదేశము విదర్భకు స్వాధీనరాజ్యమనియు నుడివిరి. అనగా నీకాలములం దీదేశపాలనము నెరుఁగునది.

అశ్మి (లేక అస్మి) గోత్రము — గర్గఉపగణము చూడుఁడు.

అశ్వినీదేవతలు—బడబారూప మందిన సంజ్ఞాదేవి (సూర్యుని సంబంధము) యొక్క నాసికమునుండి జనించిన (ఆమడ) వారు. అతి రూపవంతులు. దేవవైద్యులు.

అశీ నది — అశి యన ఖడ్గముయొక్క (వాడి) మొనయని యర్థము. ఇది కాశీ పట్టణమున వారణాశీ క్షేత్రభాగమునకు దక్షిణముగ నున్న చిన్న నది. (ఉత్తరమున వరుణానది కలదు). వరుణకును, అశికిని, మధ్యనుండునది గాన కాశి వారణాశి యని పిలువఁబడెడిని. ఈపదము వ్యాకరణ శాస్త్రముమేరకు ఒప్పనిదైనను, తొల్లింటి కాలమునుండియు నల్లె వాడుకయందున్నది

అశీలంకస్య నామస్యాన్న ఖలీకార కారణమ్ — శీలము లేని దుష్టునికి అవమానము తప్పదని భావము. సంస్కృత లోకోక్తి.

అశుద్ధముంగదువుట
నీచునితో ఏసంబంధము లేకయుండుట శ్రేయమని భావము. ఆంధ్రలోకోక్తి.

అశుభ శకునములు — కడకుం బోయిన యాకుదియు, విధవరాలు, నీచజాతి మనుజులు, కట్టెలమోపు, ఒట్టికుండలు, బొగ్గులు, పయనకాలమున నెదురగుటయు, కాకులఱచుచు గల్లత్తుచేయుటయు, ఆపత్కరమనియు, కుంచెలు, నంబితంబళులు, తెలుకులి, పాములగుంపు, ఎదురగుటయు, మనస్సునకు ప్రోత్సాహము లేకుండుటయు, పయనమునకు ముప్పుగ జెప్పఁబడినవి. మరియు చేతియందున్న గొడుగుగాని, కర్రగాని, తలపైనుండిన పాగ, పైనుండు ఉత్తరీయముగాని, నేలంబడుట దుశ్శకునమనియు, ప్రయాణమున నష్టముం గల్గింపనోపుననియు, సంఖ్య ద్విజులు (బ్రాహ్మణ క్షత్రియ వైశ్య జాతుల వారు), సరిసంఖ్య శూద్రులు, బోడితలలవారు ఎదురగుట ప్రయాణమునకు హానికరమనియు, ప్రయాణమగుతరి పెద్ద ఘోగ గానంబడుటయు, మొండివాఁడు, ముక్కు పోయినవాఁడు, ఎదురగుటయు, అత్తరుణమున పెద్ద కలహముగాని, పెనుగాలి గాని, దుమారముగాని, చినుకులు గాని, తటస్థించుటయు దోషములనియు, అత్తరి ప్రయాణ మాపుట శ్రేయోదాయకమనియు, తలకుబట్ట వేసుకొన్నవాఁడు, తలంటుకొని చమురు రాసుకొనినవాఁడు, విరబోసికొనిన వెండ్రుకలు కలవాఁడు, ఎర్రనిజడలు కలవాఁడు ఎదురగుట ప్రయాణమున మైత్రిచెడి కలహములు గల్గి రసాభాసము సిద్ధమగుననియు ఋషులుదెల్పిరి

అశుభ స్వప్నములు — స్వప్నశాస్త్రము చూడుఁడు.

అశోకవనికాన్యాయము — రావణాసురుఁడు సీతాదేవి నశోకవనమునం దుంచెనని శ్రీమద్రామాయణమునఁ జెప్పఁబడినది. కాని ఆమె నశోకవనమునందుంచుటయం దాయన లోపలి యభిప్రాయమేమో, ఏఉపయోగమును గాంక్షించియో ఎవ్వరికిని గోచరింపలేదు. తమకు చక్కగా సుబోధకము గానట్టి తమ పెరవారిపని గూర్చి యీన్యాయమును వాడుచుందురు.

అశోకవృక్షము (పడాకుల పొన్న చెట్టు)- లా. Alstonia scholaris. ఆంగ్ల. Dita Bark Tree. సం. గ్రహనాశ, గ్రహపతి, గుచ్ఛపుష్ప, సప్తపర్ణ అనియును, పెక్కుగ్రంథములందు విశాలత్వక్, విశారద, విషముచ్ఛద, విద్ధ, విసద, విన్యాక, సారద, దేవవృక్ష, శిరోరుజ, శూతిపత్ర, శుక్తిపర్ణ, బహుపర్ణ, అయుగ్మచ్ఛద, శాల్మలీపత్రక, గంధిపర్ణ, మదగంధ, శరిద లేక శారిదపుష్ప అను పేర్లుకూడ వాడఁబడియున్నవి. కొన్ని దేశములందు దీనిని ఏడాకులయనఁటి యని కూడ వాడుచున్నారు. ఆకులు బూరుగ (శాల్మలీ వృక్షము) ఆకులవలె నుండి కొమ్మకేడేసియాకులుంగల్గియుంట దీనికీపేరు గల్గియుండనోపు. ఇది పెద్దవృక్షముగఁ బెరుగును. దీనివేరు రసముఁదీసియు, చూర్ణమొనర్చియు వైద్యులు వాడుదురు. అది త్రిదోషములను హరించి బలమొసంగునని చెప్పఁబడినది. మఱియును అండవృద్ధిదోషము, అతిశీతదోషము, క్రిమిదోషము, కుష్ఠురోగము, గుల్మరోగము, చెముడు(బధిరము), జ్వరములు, తాపములు, భ్రమలు, వ్రణములు, వాతనొప్పులు, శూలలు, నివారణ మగునని చెప్పఁబడినది. ఇవియన్నియు వేరునందున్న గుణములు. మఱియు అశోకముచెట్టు- లా. Saraca indica లేక Jonicia asoka. సం. అశోక, శోకనాశ, హేమపుష్ప. విస్తారము పుష్పించువృక్షము. చల్లనినీడగలది. దీనిపట్ట మేహవాతనొప్పులు, కుసుమరోగము, ఋతుదోషములు హరించును. వ్రణములు, క్రిమిరోగములు మాన్పును. జంతువిషముల నివారించును.

అశోకచక్రవర్తి (అశోకవర్ధన మహారాజు) — మగధరాజ్య మేలిన మౌర్యవంశపు

ప్రభువులలోఁ జాల గొప్పవాఁడు. ఇచ్చకము నకు, మౌర్యవంశమును మయూరవంశముగా కొందఱు పలుకం దొడఁగిరి. ఇది ఉత్పత్తియందు గల కళంకమును మఱుగుపఱ్చుటకు గాఁబోలును. కాని, వీరి పూర్వులలో కడపటివాఁడగు నందునకు మురయను నాల్గవజాతి స్త్రీయందు కల్గిన సంతానపు వారగుట మౌర్యులని పేరందినవారికి మయూర శబ్దము వర్తించుట యసంభవము. (మగధదేశము చూడుఁడు).

మౌర్యాశోకుడు క్రీ. పూ. ౨౭౨-౨౩౧ నాఁటివాఁడు. బౌద్ధమతస్థుఁడు. రాజధాని పాటలీపుత్రము. ఇప్పటి పాట్నాకడ పాడుపడియున్నది. (చూడుఁడు). తండ్రి జీవించియుండుతఱి నశోకుఁడు తక్షశిల, ఉజ్జయినీ రాజ్యములకు రాజప్రతినిధిగా నుండెను. తండ్రి యనంతర మీతఁడు ౨౭౨ లో ప్రభుత్వమునకు వచ్చి క్రీ. పూ. ౨౬౯ లో పట్టాభిషేకము చేసికొనెను. బౌద్ధకుటుంబమున జన్మించినను, భూతదయ యంతగా నీతనికి మనంబున నెలకొనలేదట. క్రీ. పూ. ౨౬౧ లో కళింగదేశముపై దాడి వెడలి, అచటి బలవంతుఁడగు భూపతి గాంగవంశజుఁడు లొంగి సామంతుఁడగుట, గోదావరీ మహానదుల నడుమనుండు రాజ్య మీతని సామ్రాజ్యములోనిదిగ నేర్పడియెను. కాని ఈ కళింగసంగరమాతనియందొక గొప్ప మార్పును గలుగఁజేసెను. యుద్ధమునందు చక్రవర్తి స్వయముగ పాల్గొనుచుంట పెక్కండ్రు సైనికుల చావులను కండ్లార చూచి, పశ్చాత్తాప నిమగ్నుఁడై తన రాజ్యతృష్ణ ఎన్నిచావులకుం గారణమైనదో ఎఱింగి పరమసాధువుగా మారి, రాజ్యతంత్రమును ప్రజానుకూలముగ నెరపుచు, బౌద్ధధర్మవ్యాప్తికి సర్వప్రయత్నము లొనర్చుచు, తక్కిన జీవితముం గడుప మొదలిడెను.

ఉపగుప్తుఁ డను బౌద్ధభిక్షుప్రబోధ లిత్తఱియాయన మదికి చక్కఁగ నాటి, బౌద్ధధర్మముల ననుష్టింప నారంభించి తా భిక్షువు కాకున్నను పరమసాధువగ ప్రభువై న్యాయమూర్తిగను, ధర్మస్వరూపుఁడుగను పిలువంబడుచు రాజ్యమేలుచుండెను. క్రీ. పూ. ౨౬౭-౨౬౬ లలో రాజ్యమందంతటను ధర్మశాసనములను వేయించ మొదలిడి ౨౪౯ లో బౌద్ధపవిత్ర క్షేత్రములం దర్శింప యాత్ర వెడలెను. నేపాలదేశమును వశపఱ్చుకొని యట లలితపట్టణమను పేరను (ఇప్పటి పటాన్) కాశ్మీరమున, శ్రీనగర మను పేరను, రాజధానులను నిర్మింపఁజేసెను (కాశ్మీర దేశము చూడుఁడు). లలితపట్టణమునకు నాల్గు వైపుల నాలుగు, నడుమ నొకటియు బౌద్ధస్థూపముల నిర్మించెను.

ఆయనతో నీయాత్రయందు కూడనుండిన కుమార్తెయగు చారుమతియు, అల్లుఁడగు దేవపాలుఁడును, పశుపతినాథునికడ దేవపట్టణమను పేర నొకమఠనిర్మాణ మొనర్చుకొని యందు నివాసముండిపోయిరట. క్రీ. పూ ౨౪౨ లో చక్రవర్తి సప్తస్తంభ శాసనముల వేయించి పశువధ అనర్హమని యందు శాసించెను. క్రీ. పూ. ౨౪౦ లో తాను బౌద్ధభిక్షువుగనై సన్యసించి నను రాజ్యపరిపాలనము నెరపుచునే యుండెను. తరువాతి శాసనములు ఆయనపేరింటనే యుంట అధికారము వీడలేదని తెలుచున్నది.

క్రీ. పూ. ౨౫౧ లో అశోకచక్రవర్తి బౌద్ధభిక్షువుల మూడవ పరిషత్తు (మహాసభ) పాటలీపుత్రమునందు జరిపించియుండెను. బౌద్ధగ్రంథములందు చేరిన ప్రక్షిప్తము లీమహాసభయందు వేరుచేయఁబడెనందురు. మహెంజోదారో హారప్పగ్రామముద్రికా శాసనములకుం బిదప మౌర్యాశోకుని ధర్మశాసనములే మనకు

పురాతనములని ఎల్లరందురు. (భరతదేశపు లిపులుచూడుఁడు). అశోకుఁడు బౌద్ధభిక్షువుగ నైనపిదప, ప్రియదర్శి యనునామమును తాను ధరించెనని తరువాతి శాసనములనుండి తెలియుచున్నది.

అశోకుని శాసనములంగూర్చి వివరించుట యందు లఘుశిలాశాసనములను మఱువరాదు. ఇవి క్రీ. పూ. ౨౫౭-౨౫౬ లో నైజామురాజ్యమునందలి రాయచూరుజిల్లా మాస్కి-శాసన మొకటియు, మైసూరు రాజ్యమునందలి కర్నూలు మండలములోని గుత్తికి సమీపమున గల ఎఱ్ఱగుడియం దిటీవల యొకటియు బయల్పడినవి. పరిశిష్టస్తంభశాసనములు, ౭ ఏడు స్తంభశాసనములు, రెండు తెరయిస్థంభశాసనములు, మూడు గుహాశాసనములు (గయకడ బరాబరను గ్రామమున అజీవక బౌద్ధభిక్షువులకు వేయంబడినవి). ధర్మసిద్ధాంత బోధకములై ఏడుతావులందున్న పదునాల్గుశాసనములును ఈతనివి కలవు. తాను భిక్షువుగ నైనపిదప బుద్ధబోధయం దేడు మహావాక్యములు ప్రధానములని వేయించిన బాభ్రా శాసనము అగ్రగణ్యమని బౌద్ధులనుచుందురు.

ఈ చక్రవర్తికాలమున పెక్కుబాటలు నిర్మింపంబడినవి. వైద్యశాలలు, ఔషధశాలలు ఏర్పరుపంబడినవి. ప్ర ధర్మమార్గానువర్తులుగ నుండుటకు ధర్మాధికారులుండిరి. రాజ్యపరిపాలన నడుపుటకు నల్వురు రాజప్రతినిధులుండిరి. భోపాలురాజ్యమునందలి సాంచిస్థూప మీచక్రవర్తి నిర్మాణమనుచున్నారు.

అశోకవర్ధనమహారాజు — అశోక చక్రవర్తి చూడుఁడు.

అశోకత్రయోదశి — ఆశ్వీజ శుద్ధ త్రయోదశి. దక్షిణదేశమున అశోక త్రిరాత్ర వ్రతమొనర్చు వ్రతదినము. (పండుగలు చూడుఁడు).

అశోకాష్టమి — చైత్రశుద్ధ అష్టమి. అశోకగౌరీవ్రతమాచరించి అశోకవృక్షము క్రింద గౌరీదేవిని అశోకమొగ్గలం బూజించి వానిం దినెదరు. ఈదినమున బుధవారము పునర్వసు నక్షత్రము కూడ కలసివచ్చినచో నతిపవిత్రముగ నెంతురు. (పండుగలు చూడుఁడు). ఇంకను భవానీయుత్పత్తిగ నానదీతీరముల పూజలొనర్తురు. ఇంకను కొందరు ఆశ్వీజబహుళ అష్టమిని అశోకగౌరీవ్రతమాచరించుచు దాని నశోకాష్టమి యని వాడుచున్నారు.

అష్టకంప్ర (అష్టకప్ర) — స్థంభపురము లేక స్థంభతీర్థమున కీపేరుండెను. దీనినిప్పుడు కాంబే (రేవుస్థలము) అనుచున్నారు (బొంబై రాజధాని). జైన బౌద్ధగ్రంథములందిది తంబతీర్థమని చెప్పఁబడినది. కుమారపాలభూపతి పాలనమున ఇట శాలిగవశాహిక దేవళమున సుప్రసిద్ధుండగు హేమచంద్రుఁడు సన్యసించి స్వామియాయెనని చెప్పఁబడినది. ఇది క్రీ. వె. ౧౨ శతాబ్దమునాఁడని చెప్పఁబడినది. దీనింగూర్చి ప్రబంధచింతామణి యను గ్రంథమున ౧౮౩ యందు వివరింపఁబడినది. (స్థంభతీర్థము, తంబపురము చూడుఁడు).

అష్టకష్టములు — ౧. దేశాంతరగమనము, ౨. భార్యావియోగము, ౩. ఆపత్కాల బంధుదర్శనము, ౪. ఒకరుతినగా మిగిలినది తాఁ దినవలసివచ్చుట, ౫. శత్రుస్నేహానిర్బంధము, ౬. పరాన్నప్రతీక్షణము, ౭. భంగపడినయవస్థ, ౮. దారిద్ర్యమనుభవించుట అష్టకష్టము లనంబడును. (కష్టములు చూడుఁడు).

అష్టకాదిచతుష్టయము — వీరు యయాతిమహారాజు దౌహిత్రులు. నలుగురు. ౧. అష్టకుఁడు, ౨. ప్రతర్థనుఁడు, ౩. వసుమనుఁడు,

౪. ఔశీనరుఁడు అనువారు. ఔశీనరుని శిబి చక్రవర్తి యనియునందురు. యయాతిచక్రవర్తి వీరికి నీతుల నుపదేశించెనని చెప్పఁబడినది. ఇంకను విశ్వామిత్రుని కుమాళ్లలో నొకనికి అష్టకుఁడని పేరుకలదు.

అష్టకి గోత్రము — లోహిత గణము చూడుఁడు.

అష్టకోణ రేఖ — పురుష సాముద్రికము చూడుఁడు. స్త్రీ సాముద్రికము చూడుఁడు.

అష్టగంగలు — గంగలు చూడుఁడు.

అష్టగంధములు(గంధాష్టకము)- గణపతి ప్రీత్యర్థము ౧. చందనము, ౨. అగరు, ౩. కర్పూరము, ౪. ఆకుపత్రి, ౫. కురువేరు, ౬. రక్తచందనము, ౭. కుంకుమపూవు, ౮. చంగల్వకోష్టు.

దేవతా ప్రీత్యర్థము ౧. చందనము, ౨. కర్పూరము, ౩. నాగకేసరాలు, ౪. కురువేరు, ౫. తుంగముస్త (దుంప) లు, ౬. దేవదారు, ౭. గోరోచనము, ౮. కుంకుమపూవు.

అష్ట గణపతులు — గణపతులు చూడుఁడు.

అష్టగుణమండము — ౧. పాలు బియ్యము, ౨. అరపాలు పెసలు కొద్దిగ వేయించి ఉడకబెట్టుచు, అందులో ౩. సైంధ లవణము, ౪. ధనియాలు, ౫. ఆకుపత్రికం, ౬. శొంఠి, ౭. పిప్పళ్లు, ౮. మిరియాలు, సమభాగములుగ చేసిన చూర్ణముకల్పి (అవసరమగునేని కొంచెము ఇంగువయు కల్పుటకలదు.) పలుచనగ పచనముచేసినది. ఇది జ్వరములు, త్రిదోషములు, హరించి రక్తవృద్ధి, జఠర దీప్తి నిచ్చి సమధాతువు గల్గించును.

అష్టగ్రామము — మైసూరుసీమ యందు శ్రీరంగ పట్టణమున పాలకుండైన యొక రామానుజీయ శ్రీవైష్ణవున కొసంగఁబడిన ఎనిమిది గ్రామముల పరగణా.

అష్టఖండీశక్తులు — ఖండీశక్తులు చూడుఁడు.

అష్టదిక్కుల గాలులు—ఆయుర్వేద వైద్య విధానమున నెన్మిది దిక్కులనుండి వీచు గాలుల క్రిందిగుణములు చెప్పఁబడినవి.

౧. తూర్పునుండి వీచుగాలి, విదాహము కల్గించును, కఫము, పైత్యము, ఉబ్బురోగము, వాతరోగము నుద్రేకింపఁ జేయును. ౨. ఆగ్నేయము నుండి వీచు గాలి జిగటగను, వేడిగను ఉండును. నేత్రములకు బలకరము. ౩. దక్షిణ దిక్కునుండి వీచుగాలి, సౌఖ్యము, ఆరోగ్యము, కల్గించును, త్రిదోషముల శమింపఁ జేయును. ౪. నైఋతి దిశనుండి వీచుగాలి అనారోగ్యమైనది, మేహము, తాపములం గల్గించును. ౫. పశ్చిమమునుండి వీచుగాలి, మిక్కిలి వేడి చేయును. ౬. వాయవ్య దిశనుండి వీచు గాలి ఒంటి నీరార్పును, కఫము, పైత్యము శమింపజేసి, దాహము, తాపము పుట్టించును. ౭. ఉత్తరమునుండి వీచుగాలి జిగటగా వాతకరమై యుండి, శీతపైత్యముల నుద్రేకించును, చల్లగా నుండి, ధాతువులకు బలమొసఁగును. ౮. ఈశాన్య దిశనుండి వీచు గాలి, మధురముగ మనోహరమై సమధాతువు గల్గించును, రక్తపైత్యము నుద్రేకించును, నేత్రరోగములంగల్గించును, కంపవాతము, స్తంభవాతము, కఫవాతము, శీతపైత్యముల నడంచి, ఆకలిగల్గించును.

అష్టదిగ్గజ కవులు — శ్రీకృష్ణదేవరాయ సార్వభౌముని యాస్థానమున నుండిన మహాకవులు. ౧. అల్లసాని పెద్దన -

ఆంధ్రకవితా పితామహుండను బిరుదమును, కాలికి గండపెండేరములును కలవు. పురము దూపాటిసీమలోని ద్రోణాదులయను గ్రామము. రచించినవి మనుచరిత్రము, హరికథాసారము, రామస్తవరాజము అద్వైతము నను గ్రంథములు. ౨. భట్టుమూర్తి భట్టుపల్లెకాపురస్థుఁడు. రచించినవి నరసభూపాలీయము, వసుచరిత్రము. ౩. నంది తిమ్మరాజు- ముక్కు తిమ్మనయని బిరుదనామము. కాపురము గన్నవరమను గ్రామము. రచించినది పారిజాతాపహరణము. ౪. పింగళి సూరన్న - రచించినవి రాఘవ పాండవీయము, కళాపూర్ణోదయము మొదలగునవి. ౫. అయ్యలరాజు రామభద్రకవి- కాపురము ఒంటిమిట్టప్రాంతము కడపమండలము. రచించినది రామాభ్యుదయము. ౬. తెనాలిరామలింగకవి- ఇంటిపేరు ఈశ్వరప్రగ్గడవారు. బాల్యమున మేనమామకడ తెనాలి గ్రామమున పెరుగుటంజేసి ఇంటిపేరు తెనాలియని వాడుకగల్గెను. రచించినది పాండురంగవిజయము లేక పాండురంగ మాహాత్మ్యము. ౭. ధూర్జటి కవి-రచించినది శ్రీకాళహస్తీశ్వరశతకము మొదలైనవి. ౮. శంకరకవి- ఈతనిం గూర్చి చాలా సంశయములు కలవు. ఆస్థానకవికాఁడని తోచెడిని.

అష్టదిగ్గజములు — దిక్పాలురు చూడుఁడు.

అష్టదంష్ట్ర గోత్రము — రథీతర గణము చూడుఁడు.

అష్టనాగములు నాగము లెన్మిది చూడుఁడు.

అష్ట పంచాక్షరీ మంత్రములు పంచాక్షరీమంత్రము లెన్మిది చూడుఁడు.

అష్టపది— జయదేవకవి (చైతన్యుఁడు) రచించిన గీతగోవిందకావ్యము.

అష్ట పాద పర్వతము — టిబెట్టు దేశమున మానసరోవరముకడ నున్న కైలాస పర్వతమున కీపేరు కలదు. (కైలాసపర్వతము చూడుఁడు.

అష్టపాదశిఖరము— గిరిపంచకము చూడుఁడు.

అష్ట ప్రమాణములు ప్రమాణములు ఎన్మిది చూడుఁడు.

అష్టప్రయాగలు — పంచప్రయాగలు చూడుఁడు.

అష్టబంధము — ఇది దేవాలయములందు విగ్రహములను, శివలింగములను, స్థాపించు తరి నంటించి బిగించు జిగురు పదార్థము. (శిల్పశాస్త్రము విగ్రహములు చూడుఁడు). దీనిచే దేవతా విగ్రహములు, శివలింగములు, మొదలగువాని బంధింతురు. ౧. వెన్న, ౨. మునాంబ్రము, ౩. దూది, ౪. కురువిందము, ౫. రాతిపిండి, ౬. జేగురురాయి, ౭. లక్క ౮. మైనము, సమభాగములను ఆవుపాలతో నూరి, సన్నని మంటపై వండిన శ్లేష్మమగు అష్టబంధమయ్యెడిని. ప్రకారాంతమున తేనె, సున్నము, అరటిపండ్లు, మర్దించిగాని, రాతిపొడి, రాతిసున్నము, తేనె, మర్దించిగాని, బంధింతురు. అష్టబంధము— దేవాలయమున శివలింగమును ప్రతిష్ఠించు తరి చేయు బంధము. (బంక లేక జిగురుపదార్థము) ౧. లాక్ష (లక్క), ౨. సజ్జరసము, ౩. శిఖ్యం (మైనము), ౪. కురువిందము (గులివిందగింజలు. నూరినముద్ద), ౫. గుగ్గిలము, ౬. గైరికమ్, ౭. గుడం (బెల్లము), ౮. తైలమ్ (నూనె), శ్లో॥ లాక్షా సజ్జరస స్సిక్థం । కురువిన్దన్చ గుగ్గులమ్ । గైరికంగుడ తైలన్చ । అష్టబన్ధమితి స్మృతమ్॥

అష్టబౌద్ధ చైత్యములు — ఈ యెన్మిది చైత్యములు బుద్ధభగవానుని సంబంధము లగుట బౌద్ధులకు పవిత్రస్థలములై బౌద్ధయాత్రా స్థలులై యున్నవి. ౧. లుంబినీవనము- (కపిల వస్తుప్రాంతము) బుద్ధభగవానుని జన్మస్థలము. ౨. బోధివృక్షము- బుద్ధగయ, గయజిల్లా, బీహారుపరగణా. ఈ వృక్షచ్ఛాయను బుద్ధుఁడైన తావు (దీనిని మహాబోధి యందురు). ౩. మృగదావ- బనారసు నగరము కడనున్న పవిత్రస్థలి, దీనిని సారనాథమనియు నందురు. సంయుక్త రాష్ట్రములలోనిది. ఇట బౌద్ధమత ప్రథమ బోధోపన్యాస మాబుద్ధభగవానుఁ డొసంగెనట. ౫. జేతవనము-ఇది శ్రవస్తికడనున్నది. ఇటబుద్ధభగవానుఁడు కొన్ని మాహాత్మ్యములం జేసి చూపెనట. ౫. శంకాశ్య - ఇది కనూజ మండలములో నున్నది. ఇట త్రయస్త్రింశ స్వర్గములనుండి దిగెనందురు. ౬. రాజగృహ - మగధదేశపు తొల్లింటి రాజధాని. ఇట వసించి శిష్యులకు బోధలొనర్చినతావు. ౭. విశాలి — ఇట ఆనందుఁడను శిష్యునితోఁ దనజీవితముం గూర్చి ప్రసంగించెనట. ౮. కుశినగరము- ఇట సాలవనమునమృతిఁజెందినిర్వాణపదమందినతావు.

అష్టభయములు — భయాష్టకము చూడుఁడు.

అష్టభువనములు —భువనాష్టకము చూడుఁడు.

అష్టభోగములు భోగములు చూడుఁడు.

అష్టభైరవులు—భైరవులుచూడుఁడు.

అష్టమంగళములు మంగళములు చూడుఁడు.

అష్టమంత్రులు— తొల్లి శ్రీరాముని తండ్రియగు దశరథమహారాజుకడ నుండిన యెనమండుగురు మంత్రులు గొప్ప పేరందియుండిరి. వారి కష్టమంత్రులని నేఁటికిని వాడుక గలదు. ౧. విజయుఁడు, ౨. దృష్టి, ౩. మంత్రపాలుఁడు, ౪. సిద్ధార్థుఁడు, ౫. అర్థసాధకుఁడు, ౬. అశోకుఁడు, ౭. జయంతుఁడు, ౮. సుమంతుఁడు.

అష్టమదములు — మదములు చూడుఁడు.

అష్టమిక ప్రమాణము — ఆయుర్వేదమానము చూడుఁడు.

అష్టమూత్రములు — ఆవు, గెదె, మేక, గొఱ్ఱె, ఆడఏనుఁగు, ఆడలొట్టిపిట్ట, ఆడగుఱ్ఱము, ఆడగాడిద మూత్రములకు ఆయుర్వేద వైద్యశాస్త్రమున అష్టమూత్రములందురు.

అష్టమూర్తి — ఇది రుద్రుని పేరు. పరమేశ్వరునకు ఎన్మిది శరీరము లనంబడు ఎన్మిదియాకారములు. ౧. భవుఁడు-స్థానము జలము. భార్య ఉష. కల్గిన పుత్రుఁడు శుక్రుఁడు. ౨. శర్వుఁడు-స్థా. భూమి, భా. సుకేశి, పుత్రుఁడు అంగారకుఁడు. ౩. ఈశానుఁడు-స్థా. వాయువు, భా శివాదేవి, పుత్రు. ఆంజనేయుఁడు. ౪. పశుపతి-స్థా. అగ్ని, భా. స్వాహాదేవి, పుత్రు. స్కంధుఁడు. ౫. భీముఁడు- స్థా. ఆకాశము, భా. దిశ, పుత్రు. స్వర్గము. ౬. ఉగ్రుఁడు-స్థా. స్వధర్మనిష్ఠగల్గిన బ్రాహ్మణరూపము, భా. దీక్ష, పుత్రు. సంతానుఁడు. ౭. మహాదేవుఁడు-స్థా. సోముఁడు, భా. రోహిణీదేవి, పుత్రు. బుధుఁడు. ౮. రుద్రుఁడు-స్థా. సూర్యుఁడు, భా. సువర్చలాదేవి, పుత్రుఁడు శనైశ్చరుఁడు.

ఇంకను పరమేశ్వరుని అష్టమూర్తు లిట్లుకూడ చెప్పఁబడినవి. ఉష్ణమూర్తులు ౨:—౧. సూర్యుఁడు, ౨. అగ్ని. శీతలమూర్తులు ౨:—౩ జలము, ౪. చంద్రుఁడు. సమమూర్తులు ౨:—౫. పృథ్వి, ౬.

వాయువు. అస్పర్శమూర్తులు ౨:-౭. ఆకాశము, ౮. అంతరము.

అష్టలోహములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున బంగారము, వెండి, రాగి, తీక్ష్ణలోహము, ముండలోహము, కాంతలోహము, తగరము, సీసములకు అష్టలోహములని పేరు.

అష్టవర్గము ఆయుర్వేద వైద్యశాస్త్రమున మేద, మహామేద, జీవకము, ఋషభకము, ఋద్ధి, వృద్ధి, కాకోళి, క్షీరకాకోళి, వీటికి అష్టవర్గమని పేరు. ఇంకను దీనికి మతాంతరముగ కొందరు మేదమహామేదలకు ప్రత్యామ్నాయముగ శతావరినీ, జీవకఋషభకములకు ప్రతిగా నీలగుమ్మడిన్నీ, ఋద్ధివృద్ధులకు ప్రతిగా వారాహికందయున్నూ, కాకోళిక్షీరకాకోళికి ప్రత్యామ్నాయముగ పెన్నేరును వాడుచున్నారు. దీనికి కాకోళ్యాది గణమనియుం బేరు వాడుక గలదు. ఋద్ధి, వృద్ధి (శంఖపుష్పి), కాకోళి, క్షీరకాకోళి, మేద, మహామేద, జీవకము, ఋషభకము, వీటి కష్టవర్గమని పేరు. ఆయుర్వేద వైద్యవిధానమున వీని చూర్ణము లేక కషాయము చలువ,వీర్యవృద్ధి, పైత్యవాత శమనము గల్గించునని చెప్పఁబడినది. వనౌషధిశబ్దార్థనిఘంటువునందు, ౧. తిప్పతీగె, ౨. అడవిపెసర, ౩. అడవిమినుములు, ౪. పద్మకాష్టము, ౫. తవాక్షీరి, ౬. కర్కాటశృంగి, ౭. ప్రపౌండరీకము, ౮. జీవంతి (మఱియుం గొందఱి మతమున యష్టిమధుకము, ద్రాక్ష) ఇవి కాకోళ్యాది గుణమని చెప్పఁబడినది.

అష్టవసువులు-భారతమునఁజెప్పఁబడినటుల ప్రజాపతి పుత్రులు ౧. ధరుఁడు-౨. ధృవుఁడు, ౩. సోముఁడు, ౪. అహుఁడు, ౫. అనిలుఁడు, ౬. అగ్ని, ౭. ప్రత్యూషుఁడు, ౮ ప్రభాసుఁడు.

ఇతర పురాణములందుఁ జెప్పఁబడినటుల దక్షప్రజాపతి కుమార్తెలలో పదిమందికి భర్తయగు ధర్ముని భార్యలలో, వసువనునామెకు జనించిన ఎనమండుగురు పుత్రులుగాన అష్టవసువులనబడిరి. వీరొకప్పుడు వశిష్ఠమహర్షి యొక్క హోమధేనువు నపహరించి, ఆయనచే శపింపఁబడి, శంతనచక్రవర్తి యనుంగుసతియగు, గంగాదేవికింబుత్రులై జన్మించిరి. వారిలోనెల్లమిక్కిలి యపరాధియగు ప్రభాసుఁడు, తక్కిన ఏడ్గురుసోదరుల దోషములందలి చతుర్థాంశములను తాను వహించి, భీష్ముఁడను పేరంబరగుచు, చిరకాలము మహాశూరుఁడై, ధర్మవేత్తయునై, జీవించెను.

ఇందు ధరునకు ఆపుడనియు, అహునకుధర్ముఁడు లేక అధ్వరుఁడనియు, అనలున కగ్ని యనియు, నామాంతరములు వాడబడినవి. మఱియును సోమాగ్ను లిరువురకును, నహుషుని జయుని వసువులుగఁబేర్కొనియున్నారు. ఇంకను ధృవునకుఁ బదులుగ విష్ణుని వసువుగ వివరించిరి. ధరుఁడు లేక ఆపునకుఁబదులు వరుణుఁడని కొన్నిచోట్ల ప్రయోగములు కలవు. వసువులలో నగ్ని నాయకుఁడని చెప్పఁబడినది. ఈ భీష్ముఁడను పేరంబరగి బహుకాలము జీవించి మహాశూరుఁడును, ధర్మవేత్తయునై భారతయుద్ధమునందు నంపశయ్యపైఁబడి ఉత్తరాయణపుణ్యకాలము ప్రవేశంబగు మాఘశుద్ధఏకాదశినాఁడు ప్రాణములు వదలెను. అదియాదిగ భీష్మఏకాదశి యనఁబడుచున్నది. (వసుగణము చూడుఁడు.)

అష్టవిధవివాహములు — వివాహములు చూడుఁడు.

అష్టవిధాయుములు— వాస్తుశాస్త్రమున నివాసగృహములు, దేవాలయములు కట్టుటకు గృహముయొక్క పొడవు, వెడలుపు అడుగులను (వెడలుపు అడుగుల సంఖ్యచే పొడవు అడుగుల సంఖ్యను గుణించి) ఎన్మిదిచేత భాగింపగా మిగిలిన శేషమున క్రిందివిధముల ఫలముల గ్రహించవలయును.

౧. ధ్వజాయము : బ్రాహ్మణులకు శ్రేయస్కరము. స్వతస్సిద్ధముగా శుభకరమైనది. ౨. ధూమాయము : ఇది నివాసగృహమునకు శ్రేయస్కరము గాదు. వంట యింటికి, కర్మాగారములు (Mills & Factories), అగ్నిహోత్రములుండు ప్రత్యేకపు గదికిని కుదిరిన శ్రేయస్కరము. 3. సింహాయము : శుభకరమైనది. యులకు శ్రేయస్కరము. ౪. శ్వానాయము : అశుభకరము. కుక్కలు మొదలగు పశువులుండు ఇండ్లకుం బ్రత్యేకముగ గుదిరిన శ్రేయస్కరము. ౫. వృషభాయము : శుభకరమైనది. వైశ్యులకు శ్రేయస్కరము. ౬. ఖరాయము : అశుభకరమైనది. గాడిదలు, గుఱ్ఱములు మొదలగువాని సాలలకు ప్రత్యేకముగ గుదిరిన శ్రేయస్కరము. ౭. గజాయము : శుభకరమైనది. శూద్రకులములవారికి శ్రేయస్కరము. ౮ (లేక సున్న మిగిలినచో) కాకాయము : అశుభకరమైనది. ప్రత్యేకముగ పక్షులుండు ఇండ్లకుం గుదిరిన శ్రేయస్కరము.

అష్ట వినాయక క్షేత్రములు — మహారాష్ట్ర దేశమునందుం బ్రసిద్ధికెక్కినవి. ౧. రంజన్గామ్- ఇది జి. ఐ. పి. రెయి[illegible] నున్నగ్రామము. ఇట మూతామూలానదితో భీమానది కలియుతావున విఘ్నేశ్వర దేవస్థానము; పూనాజిల్లా. ౨. మార్గాన్- (మోరేశ్వరము) జజూరీనుండి ఆరుమైళ్లు దూరము. పూనామండలము, ఎమ్. ఎస్. ఎమ్. రెయిల్వేపై నున్నది. 3. థెయూర్- (పూనామండలము). (స్థేవర క్షేత్రము) జి. ఐ. పి. రైల్వే. ౪. లేనాద్రి- జి. ఐ. పి. రైల్వే తెలిగాన్‌నుండి ౫౦ మైళ్లు. పూనాజిల్లా. ౫. ఒజహార్- పూనామండలము. ౬. పాలి- (బల్లాల) మరుదగణపతి బొంబైనుండి ౪౬ మైళ్ల దూరము. పంట్‌సచివ్ రాజ్యములోని క్షేత్రము. ౭. మాఢ్- (మహాడా) జి. ఐ. పి. రైనున్న క్షేత్రము, తానాజిల్లా. ౮. సిద్ధటేక్- భీమానదీతీరము అహమద్నగర్ జిల్లా, జి. ఐ. [illegible]కాన్ల్‌నుండి [illegible] మైళ్లు. మ[illegible] దేశమునం బ్రసిద్ధికెక్కిన [illegible]వినాయకక్షేత్రములు.

అష్టవిరాగములు — మదములు చూడుఁడు.

అష్టస్వయంవ్యక్త క్షేత్రములు— స్వయంవ్యక్తక్షేత్రములు చూడుఁడు.

అష్టసాధనములు — ౧. నిత్యానిత్య వివేకజ్ఞానము (దీనినే ఆత్మానాత్మవివేకమందురు). ౨. ఇహాముత్రార్థఫలభోగవిరామము, 3. శమదమాదిషట్కసంపద, ౪. ముముక్షుత్వము, ౫. జీవ లేక సర్వప్రాణికారుణ్యము (భూతదయ), ౬. నిర్వంచక (ఇతరులను ద్రోహముచేయని) జీవనము, ౭. అవ్యభిచార (అన్యవ్యాపకము జెందని) భ[illegible]రతః ము.

అష్టస్థాన (పరీక్ష) లు — వైద్యపరీక్షాస్థానములు చూడుఁడు.

అష్టక్షారములు క్షారాష్టకము చూడుఁడు.

అష్టక్షీరములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఏనుఁగుపాలు, లొట్టిపిటపాలు, గుఱ్ఱపుపాలు, ఆవుపాలు, గేదెపాలు, మేకపాలు, గొఱ్ఱెపాలు, చనుబాలు (స్త్రీ) వీటికి అష్టక్షీరము లనిపేరు.

అష్టాంగమార్గములు — (ఆర్యాష్టాంగ మార్గములు) ౮. బౌద్ధమతధర్మమునందు భిక్షువులకు (అర్హమైన) సమ్యగ్మార్గములు. ౧. సమ్యగ్దృష్టి (చూచుట), ౨. సమ్యగ్సంకల్పము (చేయఁదలచుట), 3. సమ్యగ్వాక్కు (మాటలాడుట), ౪. సమ్యక్కర్మ (అర్హమగు పనులుచేయుట), ౫. సమ్యగ్జీవనము, ౬. సమ్యగ్వ్యాయామము, ౭. సమ్యగ్విచారము ౮. సమ్య

గ్నసమాధి (నిష్ఠ) ఇని అర్థముగ నుండవలయునని భావము.

అష్టాంగయోగములు— (యోగాభ్యాసము) — ౧. యమము, ౨. నియమము, ౩. ఆసనము, ౪. ప్రాణాయామము, ౫. ప్రత్యాహారము, ౬. ధారణ, ౭. ధ్యానము, ౮. సమాధి యనునవి అష్టాంగయోగములు- వీని నభ్యసించుటయె యోగాభ్యాసము. వీనిని గూర్చి, పతంజలిమహర్షి సూత్రములు వ్రాసెను. వానిని పతంజలియోగసూత్రము లందురు. ఇందు మొదటిసూత్రముననే యోగశ్చిత్త వృత్తినిరోధ, "యోగము చిత్తముయొక్క (చంచలమగు) వృత్తిని నిరోధించు (నిలుపు) టయె" అని యై యున్నది. కాన యోగాభ్యాసమునకు ఫలము మనస్థిమితము గల్గుటయని తెలుచున్నది.

తొల్లికృతయుగముననే ఉండిన శ్వేతయోగి మొదలు లకులీశునివఱకు యోగాచార్యులనియు, వీరి శిష్యులు ౧౧౨ గురనియు చెప్పఁబడినది. కాని వీరు రచించిన గ్రంథము లెక్కడను గానరాకున్నవి. అష్టాంగయోగములం గూర్చి వివరించుటకు ముందు దశవాయువులు, దశనాడులు, షట్క్రియలం గూడ వివరించుట సమంజసము.

వాయువులు ౫, ఉపవాయువులు ౫ కలిసి దశవాయువు లగును. వాయుపంచకము- ౧. ప్రాణవాయువు, ౨. అపానవాయువు, ౩. వ్యానవాయువు, ౪. ఉదానవాయువు, ౫. సమానవాయువు. ఉపవాయుపంచకము:— ౧ నాగవాయువు, ౨. కూర్మవాయువు, ౩. కృకరవాయువు, ౪. దేవదత్తవాయువు, ౫ ధనంజయవాయువు. దశనాడులు- ౧. ఇడానాడి దీనిని చంద్రనాడి యందురు. ముక్కు ఎడమరంధ్రమున వ్యాపించియుండునది- ప్రాణవాయువునకు ముఖ్యమార్గము, ౨. పింగళానాడి- (సూర్యనాడి) ముక్కు కుడిరంధ్రమున వ్యాపించియుండును. వాయువునకు మార్గము, ౩. సుషుమ్నానాడి (సూర్యనాడి) ఇడా పింగళానాడుల నడుమను, బ్రహ్మరంధ్రము వరకు వ్యాపించియుండును ప్రాణవాయు మార్గము, ౪. గాంధారీనాడి- ఎడమ కంటియందు వ్యాపించి యుండును, ౫. హస్తిజిహ్వ- కుడి కంటియందు వ్యాపించియుండును, ౬. పూషనాడి- కుడిచెవియందు వ్యాపించియుండునది, ౭. యశశ్విని- ఎడమచెవియందు వ్యాపించియుండునది, ౮. అలంపూషనాడి- ౯. కుహూనాడి- లింగస్థానమున వ్యాపించియుండునది, ౧౦. శంఖినీనాడి- గుద (మూల) స్థానమున వ్యాపించియుండునది.

షట్క్రియలు- ౧ ధౌతిక్రియ. ఇది నాల్గు విధములు. ఇది ౧. అంతర్ధౌతి, ౨. దంతధౌతి, ౩. హృద్ధౌతి, ౪. మూలశోధనధౌతి యని.

౧. అంతర్ధౌతి-ఇది వాతసారధౌతి, ౨. వారిసారధౌతి, ౩. వహ్నిసారధౌతి, ౪. బహిష్కృతధౌతి యని నాల్గు తెరంగులు. ౨. దంతధౌతి- ౧. దంతమూలధౌతి, ౨. జిహ్వా (మూల) ధౌతి, ౩. కర్ణధౌతి, ౪. కపాలరంధ్రధౌతి యని నాల్గు తెరంగులు ౩. హృద్ధౌతి- ౧. దండధౌతి, ౨. వమనధౌతి, ౩. వస్త్రధౌతి, యని త్రివిధము. ౪. మూలశోధనధౌతి. ఇందు భేదములు లేవు. ఒకే విధము. ౨. బస్తి లేక, బస్తిక్రియ- జలబస్తి స్థలబస్తి యని ద్వివిధము. ౩. నేతిక్రియ- ఒకే విధము. ౪. నౌళిక్రియ-ఒకేవిధము. ౫. తాటకక్రియ- ఒకేవిధము ౬. కపాలభాతిక్రియ- ౧. వ్యుత్క్రమకపాలభాతి యనియు, ౨. వామక్రమకపాలభాతి యనియు, ౩. సీత్క్రమకపాలభాతి యనియు త్రివిధయోగములం గూర్చి వేఱ్వేఱు తావులందుఁ గననగును.

అష్టాదశ కులములు — భరతదేశమునందలి కులముల యుత్పత్తిని గూర్చిన

కథనములు ఆయాజాతులకుఁ బ్రత్యేక ప్రత్యేక ముగఁ గలవు. అందు సుప్రసిద్ధ వర్ణములగు బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రజాతులకుంగల కథనములు దేశప్రసిద్ధములే. (జాతులు వేత్వేఱు తావులందుఁ గాననగును). (విశ్వబ్రాహ్మణులు చూడుఁడు). తక్కిన పదునాలుగు కులములు కూడ పైవానితో సంబంధములు కలవిగ నగు పడవు. ఏలనన వానికిం బ్రత్యేకములగు నుత్పత్తి కథనములు గాననయ్యెడిని. వీనింగూర్చి స్పష్ట ముగఁ దెల్పు గ్రంథములు కానరాకున్నను ఆయాకులములందు జ్ఞాపకపరంపరగ చెప్పుకొను చుండు కులకథనములు వారివారిలో పవిత్రము లుగ నెన్నఁబడుచున్నవి. వీనింగూర్చి "శబ్ద రత్నాకరమను" గ్రంథమందిట్లు వివరింపఁబడి యున్నది. అవి ౧. వ్యావహారికకులము, ౨. గోరక్షక (గొల్ల) కులము, ౩. శిల్పికకులము, ౪. పంచాణకులము, ౫. కుంభకార (కుమ్మరి) కులము, ౬. తంతువాయ (పద్మశాలీ) కులము, ౭. క్షౌరక (మంగలి) కులము, ౮. రజక (చాకలి) కులము, ౯. వస్త్రఛేదక (దర్జీ) కులము, ౧౦. చర్మకార (గొడారి) కులము, ౧౧. తిలఘాతక (తెలుకుల) కులము, ౧౨. లుబ్ధక(బోయ)కులము, ౧౩. చాండాలకులము, ౧౪. మాతంగ (మాల) కులము. ఈ పదునెన్మిదికులములను అష్టాదశ వర్ణములని గ్రంథములందు వాడియున్నారు.

అష్టాదశ దేవతా గణములు — దేవతాగణములు చూడుఁడు.

అష్టాదశ ప్రాకృతములు — ప్రాకృత భేదములు చూడుఁడు.

అష్టాదశవిద్యలు—విద్యలుచూడుఁడు.

అష్టాదశసిద్ధవైద్య ప్రవర్తకులు— అగస్త్యసాంప్రదాయ వైద్యము చూడుఁడు.

అష్టానందములు — ఆనందములు చూడుఁడు.

అష్టామ్లవర్గము — ఆయుర్వేద వైద్యశాస్త్రమున, నిమ్మపండు, గజనిమ్మపండు, మాదీఫలము, చింతపండు, రేగుపండు, వాకపండు, చుక్కకూర, పుల్లచించలికూర, వీనికి అష్టామ్ల వర్గమని పేరు.

అష్టావక్రఋష్యాశ్రమము—హరి ద్వారమునుండి నాల్గుమైళ్లదూరమున, రఘు గ్రామ మనంబడు తావున, (ఇప్పుడు రైలాలోక రైవాలాయనెదరు) అష్టావక్రా (చిన్న) నదీతీరమున, అష్టావక్రాశ్రమముఁ జూపెదరు. ఇంకను, గదవాలు రాజ్యములోని, శ్రీనగరప్రాంతమున పార్శిగ్రామముకడ అష్టావక్రాశ్రమమని జూపెదరు. ఇటనున్న పర్వతమును అష్టావక్రపర్వతమని పిలచుచున్నారు. ఇది హిమాలయభూమి పైనున్నది.

అష్టావక్రుఁడు — ఈతఁడొక ఋషి. తండ్రి ఏకపాదుఁడు. తల్లి సుజాత. అతితేజోవంతుఁడు. తండ్రిచేతనే అష్టవక్రములతో జన్మించునటుల శపింపఁబడి జన్మించినవాఁడు. లోకవంద్యుఁడై యుండిన మహనీయుఁడు. ఈతని కురూపముజూచి రంభాద్యప్సరలు నవ్వుకొని నందున నీతఁడు వారలను దొంగలచే పట్టుబడు దురుగాక యని శపించెనట. వారు గోపికా రూపముల భూమియందు జన్మించి శ్రీకృష్ణ నిర్యాణానంతరమున యర్జునుని వెంటఁబడి వచ్చుచో దొంగలచే పట్టువడిరట.

అష్టావధానము—అవధానముచూడుఁడు.

అష్టావరణములు — ఆవరణము ప్రహారీగోడల మధ్యప్రదేశమని యందురెటింగినదే. ఇది రక్షణ మనిభావము. శైవాగమములందు ఆవరణములెన్మిదియని చెప్పఁబడినది. ౧. తీర్థము,

౨. ప్రసాదము, ౩. గురుభక్తి, ౪. తా పూజించు ఇష్టదైవభక్తి, ౫. జంగమభక్తి (జంగమ మన తనకు జ్ఞానాభివృద్ధిం గల్గించు అతిథియనిభావము), ౬. తా జపించుమంత్రము, ౭. తాధరించు రుద్రాక్షాదులు, ౮. తాధరించు భస్మ త్రిపుండ్రాదులు అష్టావరణములని చెప్పఁబడినది.

అష్టగ్రామ (ము) — ఇప్పుడు దీనిని రావల్ అనుచున్నారు. ఇట రాధ తన మాతామహుఁడగు శూరబాహునింటబుట్టి ఒక సంవత్సరము వఱకుఁ బెరిగెను. పిదప నాబాలనామె తండ్రి బ్రిషభానుఁడు (తొల్లి యిటనె కాపురముండువాఁడు) బార్షనపురమునకు కాపురము పోవుచు గొంపోయెను. దానికిం బిదపకాలమున బ్రిషభానుపురమని పేరయ్యెనట. ఇది బర్షాను పర్వతపార్శ్వమునను న్న పట్టణము. సంయుక్త రాష్ట్రములలోని మధురజిల్లా ఛాటా పరగణాలోని భరతపూరు సమీపము. (వ్రజమండలము చూడుఁడు).

అష్టోత్తర శతోపనిషత్తులు — ఇవి జ్ఞానప్రతిపాదకములు. (ఉపనిషత్తులు చూడుఁడు.)

అసంగుఁడు— ఆర్యసంగుఁడు. (అచింత కందరము చూడుఁడు. వేఱొకఅసంగుఁడు యదువంశక్షత్రియుఁడు; అక్రూరుని కనిష్ఠసోదరుఁడు.

అసంభవదోషము— లక్షణత్రివిధము చూడుఁడు.

అసమంజసుఁడు — ఇక్ష్వాకు సంతతి సూర్యవంశక్షత్రియుఁడు. తండ్రి సగరచక్రవర్తి. తల్లి సుకేశి (విదర్భ రాజపుత్రిక). కుమారుఁడు అంశుమంతుఁడు. ఈతఁడు బాల్యమున దురాత్ముఁడై యుండి తండ్రిచే రాజ్యభ్రష్టునిగఁ జేయఁబడెనట. పిదప భిన్నోదర సోదరు లరువదివేవురు కపిలమహర్షిచే పాతాళమున భస్మముగ నొనర్పఁబడ వారి సద్గతికై తానును తపం బొనర్చుచు గాలము గడిపినవాఁడు. తపఃఫలితముఁ గాంచకయె తానును మృతినందినవాఁడు.

అసలువెండి హాలుమార్కు — బ్రిటిషుదేశములందుఁ బదునాల్గవ శతాబ్దమున ఒక్కొక ప్రధాననగరమున వెండిబంగారుపనివా రందఱు నొక సంఘముగ జేరి, తమలోనుండి ఎక్కువ నాడెమెఱింగిన ఆరిందాపనివారిని కొందరి నెన్నుకొని వారిమూలమునఁజేయఁబడిన వస్తువులపై 'అసలువెండి' లేక, 'బంగారము' లని పూచీ ముద్ర (Mark) వేయించుట మొదలిడిరట. వారి సంఘకార్యస్థానమునకు కంపెనీగిల్డుహాలు (Company's Guild Hall) అని పేరయ్యెనట. అందు మార్కు వేయఁబడిన వెండివస్తువులకు పూచీనమ్మకములు గల్గుతరి విక్రయమగుటయు సిద్ధముగనే యుండసాగుచుండెనట. ఆ 'డుక ప్రబలి అందు కొంతపేరు తగ్గి హాలు మార్కు అని వాడుచుంట సర్వసాధారణమయ్యెనట. ఆపద్ధతి ఇప్పుడంత యవసరముగ లేకున్నను నమ్మకమునకు హాలుమార్కు (Hall Mark) అని వాడుక నిలచియున్నది

ఈమార్కు పెక్కులు విధములుగఁ బిదప నయ్యెనట. లండనునగరమున చిరుతపులి తలయు, బర్మింగుహామునకు లంగరును, షెఫీల్డునకు కిరీటమును ఇట్లే వేఱ్వేఱు తావులకు వేఱ్వేఱు గురుతు లుండెనట. అన్నిటికిని హాలుమార్కని పేరట.

క్రీ. వె. ౧౮౯౦ సంవత్సరము వఱకు కొంచము సుంకమును తీసికొనుచుండిరట. ఇప్పుడట్టిబాధ లేదు. సింహము ఆంగ్లహాలుమార్కుగ నిప్పుడు నడచుచున్నది. హాలుమార్కుండవలయునను నిర్బంధ మిక్కాలమున లేదు.

అసలే చెట్టు లేని దేశములో ఆముదపుచెట్టే మహావృక్షము — ఆంధ్రలోకోక్తి.

అసహ్యాజ్ఞాతిదుర్వాక్యం మేఘాంతరితర్కాద్రవత్ — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. జ్ఞాతిపల్కెడి దుర్భాషలు, మేఘము లందలి అగ్నివలె సహింపశక్యము గానివై యుండు నని భావము.

అస్త్రములు— ధనుర్విద్య చూడుడు.

అస్త్రమస్త్రేణశామ్యతీతి న్యాయము ఎట్టివిరోధి కట్టిప్రతీకార మొనర్పవలెనని యర్థము. అనగా దుర్మార్గునికి దుర్మార్గ ప్రతీకారమువలనే ప్రత్యుత్తర మీయనగునని భావము. ఆంధ్రమున కత్తికి కత్తియె జవాబు, కర్రకు కర్రెయె జవాబు, మాటకు మాటయె జవాబనియెడి లోకోక్తి వంటిది. ఇంకను శత్రువు లొనర్చు ప్రయత్న మెంతటి బలమగునదో యంతటి బలమగు ప్రయత్నము తా నొనర్చినను గాని శాంతి కలుగదని భావమును కలదు.

అస్త్రహృదయము — సకలరిపు నాశనకరమును యశస్కరమును అగు నొక యస్త్రవిద్య. ఈయస్త్రమును రుద్రుడు స్వాయంభువునకు, అతడు వశిష్ఠమహర్షికి నాతడు చిత్రాయుధుడను గంధర్వునకు, నతడు తన దౌహిత్రి యగు మనోరమకు నుపదేశింప, నామె తన మేనత్త యగు వరూథినీ తనయుడగు స్వరోచికి నుపదేశించి యిచ్చినటుల మార్కండేయ పురాణమున (స్వారోచిషమను సంభవమను మనుచరిత్రయందునను) చెప్పబడియున్నది.

అస్వరేశాఖక్షత్రియులు— క్షత్రియ కులము చూడుడు.

అసాబ్ (ప్రొటెక్ట రేటు — తూర్పు ఆఫ్రికాయందున్నది. (చూడుడు). ఇదియు బేబెల్మాండబు జలసంధికి సమీపము. ఇటలీవారి రక్షణయందున్నది. అసాబుపట్టణమును, మస్సో వాపట్టణమును శ్రేష్ఠస్థలములు.

అసితుడు — ఇక్ష్వాకుసంతతి. సూర్యవంశ క్షత్రియుడు. తండ్రి ధృవసంధి. పితామహుడు మాంధాత. సోదరుడు భరతుడు. కుమారుడు సగరచక్రవర్తి. అసితునకు బాహుకుడనియు పేరుకలదు. ఇంకను అసితుడని పేరుగల పౌరాణికుడు వేరొకడు కలడు. ఇతడు ఋషి. సకలపురాణరహస్యము లెఱింగిన వాడని చెప్పబడినది.

అసిధారామధులేహనన్యాయము- కత్తిదారున తేనెను నాకుటయని యర్థము. అపాయకరమగు సంతోషము దెల్పుటకి యీ న్యాయమును వాడుదురు.

అసిపత్రము — ఇదియొక నరకము. నరకములు చూడుడు.

అస్తీకుడు — నాగము. తండ్రి జరత్కారుడు, తల్లిపేరు జరత్కారువు. ఈమె వాసుకియనుసర్పరాజునకు గనిష్ఠసోదరి. ఈతడు మునియైనవాడు. జనమేజయుడొనర్చిన సర్పయాగబాధలనుండి తక్షకాదులం గాపాడి నిల్పిన వాడీయ స్తీకమునియె (పరీక్షిత్తు చూడుడు).

తక్షకుడు జనమేజయుని సర్పయాగభయమున నుండ నస్తీకుడు తక్షకుని నింద్రుని సింహాసనముం జుట్టుకొనియుండ నియమించి, ఇంద్రుని రక్షణ నిప్పించెను కొంతవడికి జనమేజయుని మంత్ర బలమధికమగుకతన "సహేంద్రతక్షకాయస్వాహా" యని హోమము వ్రేల్చ సింహాసనముపైనున్న ఇంద్రునితోసహా ఆతక్షకనాగము అగ్నిగుండము లోనికి లాగబడెను. అంతట నస్తీకుడే జనమేజయుని వినుతించి, వారలకు జనమేజయు నుండి మన్నన నిప్పించెను.

అస్థిగత జ్వరము — ఆంగ్ల Simple Continued Fever. దీనికిం బురాణజ్వర మనియుఁ బేరుకలదు. శరీరమున జీర్ణించి, అనగా శల్యములదనుక వ్యాపించి, దేహమును క్షయింపజేయు జ్వరము,అదేపనిగ తగులుచుండు జ్వరము. దీనినింకను ఉష్ణము వెన్నున బట్టిన దనుటయుంగలదు.

అస్థిపంజరము — అస్థులన ఎముకలు. ఇవి శరీరమునందలి గట్టిపదార్థము. శరీరము నందలి అస్థిపంజరము ఒక చట్రమని (Frame work) యు, శరీరము నిలువఁబడుటకు సాధనమై యున్నదనియు, పైఁగప్పబడిన చర్మము లోన నిముడ్చంబడిన మాంసాదులును ముడుచుకొని పోకుండ నిదియె కారణమై యున్నదందురు. మఱి యును దీని బలమునను, దృఢత్వమునను లోననున్న అంగములు అపాయములనుండి సురక్షితములై యున్నవి.

శరీరమునందలి యస్థిపంజరము, తల సంబంధపు పుఱ్ఱె మొదలగు ఎముకలు ఇరువదిరెండు, మెడ యందు వెన్నెముకకుం జెందిన మొదటి ఆరెముకలు, వెన్నుప్రక్కలు హృదయము కలసిన తుండెము (Trunk) అనంబడు భాగమునందలి ఎముకలు అనగా వెన్నెముకలు ౨౬, ప్రక్క ఎముకలు పండ్రెండు జతలు (౨౪), హృదయ మధ్యస్థమగు Sternum bone లేక Breast plate అనంబడు ఎముక, మెడ కిరుప్రక్కలం గ్రిందిభాగమునందున్న రెండు Collar bones ఎముకలు, రెండు రెక్కగూటి ఎముకలు (Shoulder blades or Scapulae bones), కటివద్ద ఎముకలు రెండు (Pelvis bones), ఒక్కొక కాలియందు ముప్పది చొప్పున రెండు కాళ్లయందు అరువది ఎముకలు (Lower Limbs), ఒక్కొక చేతియందు ముప్పది చొప్పున రెండుచేతులందు అరువది ఎముకలు (Upper Limbs), ఇటుల అస్థిపంజరమునందలి ఎముకలు ౨౦౬. వీనిని నాల్గు తెగలుగ భాగించిరి.

ఇందు (Femur Bones) తొడ ఎముకలు, (Tibia and Fibula) పిక్క ఎముకలు, (Humurus) దంతఎముకలు, (Radius and Ulna) ముంజేతి ఎముకలు, (long bones) పొడవు ఎముకలని చెప్పఁబడుచున్నవి. పుఱ్ఱె ఎముకలు (Skull bones), హృదయమధ్య శల్యము (Sternum bone), మొదలగునవి Flat Bones అని చెప్పఁబడుచున్నవి. వెన్నెముక సంబంధమగు శల్యములు Cylindrical bones అనంబడుచున్నవి. ముంజేయి చీలమండలకడనున్న ఎముకలు Irregular bones అనంబడుచున్నవి. మీఁజేతులు పాదములందున్న ఎముకలు Short Bones అనంబడుచున్నవి. భాస్వరము (Phosphorous) కర్బనము (Carbon) కేల్సియము (Calcium) ఎముకల యందుండునని చెప్పఁబడినది. ఎముకల మధ్యనున్న కాళీప్రదేశములందు Marrow అనఁబడు పదార్థముండుననియు, అది రక్తమును ఆహారము కొఱకు అనగా శరీర అవయవ భాగముల పోషణ (Nourishment) కొఱకు పీల్చుకొను చుండు ననియుఁ జెప్పఁబడినది. ఎముకలు గట్టి పదార్థములు. వయస్సు ముదురుచున్నకొలది Brittle గా నగుచుండుననియు, లేత శరీరములందు వంగు అవస్థ యందుండుననియు పరిశీలనలవలన తేలుచున్నది. ఈసందర్భమున నెముకలంగూర్చి ఒకటి రెండు సంగతులిట వివరించి ముగించుట సమంజసము. ఎముకలు వేఱ్వేఱుగనుంటయు, అవి ఒకటితో నొకటి Ligament అనఁబడు రబ్బరుంబోలిన పదార్థముల సముదాయముచే నొకటితో నొకటి బిగింపఁబడి యుంటయు, వెన్నెముకలు, మోచేతులు, మోకాళ్లు, చేతివ్రేళ్లు, మొదలగునవి వంగుటకు అవకాశముకల్గు

చున్నది. బుర్రలోని, పుణికెలోని ఎముకలు (Immovable Joint) గట్టిగబిగింపఁబడి యుం డుటచేతఁ వంగజాలవు. ఇట్టికీళ్ళు (joints) నాల్గురకములుగ చెప్పఁబడినవి

౧. Pivot joint- దీనికి శాస్త్రమున atloaxoid joint అనియుం జెప్పియున్నారు. ఇవి వెన్నెముకకుఁ బైభాగమున నున్న మొదటి రెండెముకలం గల్పునదిగా నున్నది. అందు మొదటి ఎముక పుఱ్ఱె కంటియుండును. దానికిని క్రింద axis అనంబడు క్రింది ఎముకకును నడుమ నీ joint ఉండి పైఎముకను పుణికెను కదలునట్లు చేయుచున్నది. దీని ఆకారమును బట్టి దీని కీ పేరు కల్గియుండనోపు.

౨. Hinge joint- దీనికి సాదృశ్యములు మోచెయ్యి, మోకాలు, క్రిందిదవడ, ముంజేయి, వ్రేళ్లు (Phalaugal joint or knuckle joints) నై యున్నవి. ఇవి బందుతో నతకఁ బడిన తలుపుద్వారములం బోలియుంట నీ పే రయ్యెఁ గానోపు.

3. Ball and socket joints- దండకు పైనున్న చంకలకడనున్న కీలును, తొడలకు పైనున్న గజ్జలకడ జాయింటును దీనికి ఉదాహారణములు.

౪. Gliding joint- చేతి, కాలి చీలమండలు అనగా (Wrist and ankle joints) సంధులకడ నున్నవి దీనికి ఉదాహారణములు. వీటి మూలమున నాయాయెముక లుండిన తావులు కదలుట, వంగగలుగుట జరుగుచున్నవి.

ఈ ఎముకలనడుమ Cartilage యను పేరు గల మెత్తనిపదార్థము గలదు. అది మెత్తవలె ఎముకల కేదెబ్బయు, రాపిడియు, ఒత్తిడియుం గలుగనీయక కాపాడుచుండును.

ఇంతియె గాక ఈ పై యెముకల అంచు లందు Synovial అనంబడు జిడ్డుపదార్థము (L ubricating Liquid) అరుగుదలం గలుగ కుండ నమరియుండును. ఈ జాయంట్లు లేకుండిన నడక, వంగుట, పనిచేయుట దుర్లభమే యగును.

అస్సియా రేంజిపర్వతములు— చతుష్పీటపర్వతము. (ఖండగిరిగుహాలు చూడుఁడు)

అస్తిదేవి — జరాసంధుని కుమార్తె, కంసుని పెద్ద భార్య.

అస్సీరియా దేశము — కురుడుస్థానము చూడుఁడు.

అసురాచలశిఖరము వాలుకాదేవి చూడుఁడు.

అసురులు లేక రక్కసులు — కశ్యపునకు సురసయందు జన్మించినవారు రాక్షసులు. ఇంకను వేరుఋషులు మొదలగువారికిని జన్మించిన రాక్షసులలోఁ జేరినవారును కలరు. వీరందరు రాక్షసులనంబడుదురు. దీనియొక్క ఆంధ్రరూపము రక్కసులు. వీరు దానవులు, దైత్యులవంటి అందరు రాక్షసులే. సురసయందు కల్గిన సంతతి, జన్మించినతోడనే క్షుత్పిపాసాతురులై, కొందరు 'రక్షామ' యనియు, కొందరు 'యక్షామ' యనియు నేడ్వసాగిరట. దానంజేసి, వారిరు తెగలై రాక్షసులుగను, యక్షులుగను పేరందిరట. వీరు సురు (దేవత)లకు విముఖులగుట యసురులనియుం బేరందిరి. సర్వసాధారణముగ, దానవులను, దైత్యులనుకూడ రాక్షసులనియు, అసురులనియు వాడుచునేయుందురుగాని యక్షులనుమాత్రము వేఱుగఁబల్కుచుందురు. నిజమునకు వారును రాక్షసులలోని యొక తెగవారేనని తెలియనగును.

అకంపనుఁడు - తంత్రిడిసుమాలి, రావణపక్షమువాఁడు, జనస్థానమున ఖరదూషణత్రిశిరసులు శ్రీరామునిచేజంపఁబడినవార్తను రావణభూపతి కెరింగించినవాఁడు. ముట్టడికాలమున లంకాపుర

పశ్చిమద్వారమున నాంజనేయునిచే నిహతుఁడైన వాఁడు.

అఘాసురుఁడు - బకాసురుని కనిష్ఠసోదరుఁడు. (బకాసురుఁడు బృందావనమున శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు.) అజగరాకారమున నీతఁడును శ్రీకృష్ణునితో పోరి నిహతుఁడాయెను.

అంజనపర్వుఁడు- తండ్రి ఘటోత్కచుఁడు. పితామహుఁడు భీమసేనుఁడు. పాండవులలో నొకఁడు. భారతయుద్ధమున నశ్వత్థామచే నిహతుఁడైనవాఁడు.

అతికాయుఁడు- తండ్రి రావణాసురుఁడు. సోదరులు త్రిశిరుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు, మహాపార్శ్వుఁడు, మేఘనాథుఁడు (లేక ఇంద్రజిత్తు). అతికాయుఁడు లంకాయుద్ధమున లక్ష్మణుని బ్రహ్మాస్త్రమునకు గురియై మరణించినవాఁడు.

అనిలుఁడు- తండ్రి మాలి. అనిలుఁడు విభీషణానుచరుఁడు.

అయోముఖి- దండకారణ్యవాసినియగు నొక రక్కసి. లక్ష్మణుఁడు దీని ముక్కుచెవులుకోసి వంచించినటుల చెప్పఁబడినది.

అయోముఖుఁడు- ఈతని దనువుపుత్రునిగఁ గూడ జెప్పియున్నారు.

అరిష్టుఁడు- వృషభరూపమునవచ్చి శ్రీకృష్ణునితోఁబోరి నిహతుఁడైన రాక్షసుఁడు.

అలంబసుఁడు- ఈపేరుగల అసురు లిర్వురు కలరు. బకాసురుని తమ్ముఁడొకఁడు. ఈతఁడు ఘటోత్కచునిచేఁ జంపఁబడినవాఁడు. రెండవయాతఁడు జటాసురుని కుమారుఁడు. ఈతఁడును ఘటోత్కచునిచే నిహతుఁడైనవాఁడే.

అక్షుఁడు-తండ్రి రావణభూపతి. తల్లి మండోదరి (ఈమె మయునికుమార్తె). సోదరులు అతికాయుఁడు, త్రిశిరుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు, మహాపార్శ్వుఁడు, మేఘనాథుఁడు లేక ఇంద్రజిత్తు. అక్షుఁ డాంజనేయునిచే చంపఁబడినవాఁడని చెప్పఁబడినది.

ఇంద్రజిత్తు- ఈతనికి మేఘనాథుఁడనియుఁ పేరుకలదు (అక్షుఁడు చూడుఁడు). ఇంద్రజిత్తు పదునాల్గు వత్సరములు నిద్రాహారము లెఱుఁగనివానిచేగాని జచ్చువాఁడుగాఁడట కాన లక్ష్మణుఁ డీతనిం గూల్చెనట.

కబంధుఁడు- దండకారణ్యమున నొక వికారరూపముగల రాక్షసుఁడు. శ్రీరామలక్ష్మణులు సీతను వెతకుచుంబోయినతరి వారిని మ్రింగబోయి నరకబడి గంధర్వుఁడాయెను. తొల్లింట నీతఁడు దనువను గంధర్వుఁడట. స్థూలకేశుఁడను ఋషి శాపమున నిట్లైనవాఁడట. మఱియు బాణాసురుని మంత్రియగు కుంభాండుఁడనువానికిఁ గబంధుఁడనియు నామాంతరము కలదట.

కాలకార్ముకుఁడు- సుమాలి కుమారుఁడు.

కాలకేయులు- తండ్రి కశ్యపుఁడు; తల్లి కాల. ఈమె సంతానమందఱు కాలకేయులనఁబడుదురు. వీరు సముద్రమున దాగియుండి, దేవతలను కడు బాధించువారనియు, అగస్త్యమహర్షి వీరు దాగియుండిన సముద్రభాగమును త్రాగివేయ నర్జునుఁడు వీరి నశేషనిహతులం జేసెననియుఁ జెప్పఁబడియున్నది. వీరి రాజధాని హిరణ్యపురమని చెప్పఁబడినది.

కాలనేమి- రావణుని మేనమామ. తల్లి కేతుమతియను గంధర్వస్త్రీ. సోదరుఁడు ప్రహస్తుఁడు. తండ్రి సుమాలి. సోదరి కైకశి. మఱియు తారకయుద్ధమున విష్ణువుచేఁ జంపఁబడిన యొక దానవుఁడును కాలనేమియను పేరుగలవాఁడే.

కిమ్మీరుఁడు- బకాసురునితమ్ముఁడు. కామ్యకవనమున భీమసేనుఁడు వీనిం బరిమార్చెను.

కుంభకర్ణుఁడు- తండ్రి విశ్రవసు, తల్లి కైకశి. భార్య విద్యుజ్జ్వాల. ఏకోదర సోదరులు రావణ విభీషణులు. భిన్నోదర సోదరులు కుబేర, మహోదర, మహాపార్శ్వ, ఖరాసుర, దూషణ, త్రిశిరులు. సోదరి శూర్పణఖ. పుత్రులు కుంభుఁడు, నికుంభుఁడు. ఈతఁడు ప్రమాదవశమున నిద్రవర మందినవాఁడు.

కుజంభుఁడు- ఈతఁడు విదూరథుని కుమార్తె యగు సౌనంద లేక ముదావతి యను కన్య నెత్తుకొనిపోయి పాతాళమునందు దాచెననియు, వత్సంద్రుఁడను భూపతి యీతనిం బరిమార్చి యాబాలం గొనిపోయి తాను పరిణయమయ్యె ననియుం జెప్పఁబడినది. ఈతనికడ సర్వశత్రు నిర్మూలకమగు నొకముసలము (రోకలి) యుండె నట. దానితో నతండు పెక్కండ్రం బరిమార్చు వాఁడట. దాని నీముదావతియే పాడుచేసెనట.

కుంభాండుఁడు- ఇతనికి కబంధుఁడనియుం బేరుగలదు. బాణాసురునికడ మంత్రిగ నున్న వాఁడు.

కుంభీనస- రాక్షసస్త్రీ. సుమాలి కుమార్తె. భర్త విశ్రవసుఁడు. కుమాళ్ళు ఖర దూషణ త్రిశిరులు.

కుంభుఁడు- తండ్రి కుంభకర్ణుఁడు. తల్లి విద్యు జ్జ్వాల. సోదరుఁడు నికుంభుఁడు. సుగ్రీవునిచే నిహతుఁడైనవాఁడు.

కుముదుఁడు.

కైకశి- తండ్రి సుమాలి (రాక్షసుఁడు). తల్లి కేతుమతియను గంధర్వస్త్రీ. సోదరులు ప్రహ స్తుఁడు, కాలనేమి. భర్త విశ్రవసు. (రెండవ భార్య) సుతులు రావణ, కుంభకర్ణ, విభీషణులు.

కైటభుఁడు- ఈతఁడును, మధుఁడును విష్ణు దేవునినుండియె జనించిరనియు విధాతం బాధింప విష్ణుదేవుండు వారించి తనచేత వారుచచ్చునట్లు వారివలననే వరముం గొని వారిం బరిమార్చిన కతమున, విష్ణుదేవునకు మధువైరి, కైటభారియని బిరుదు నామములుగూడ గల్గినవనియుం జెప్పఁ బడినవి.

ఖరుఁడు-(ఖరాసురుఁ) తండ్రి విశ్రవసుఁడు. తల్లి రాక. ఏకోదరసోదరులు దూషణుఁడు త్రిశి రుఁడు. భిన్నోదరసోదరులు కుబేర, రావణ, కుంభకర్ణ, విభీషణ, మహోదర, మహాపా ర్శ్వలు. ఖరాసురుఁడు జనస్థానమందలి రావణ సైన్యమున కధిపతి. (శ్రీ)రాముఁ డీతని వధించెనని చెప్పఁబడినది.

గజకర్ణుఁడు- ఈతఁడొక యక్షుఁడు.

గ్రసనుఁడు- ఈతఁడు తారకయుద్ధమున విష్ణు దేవునిచే నిహతుఁడైనవాఁడు.

ఘటోత్కచుఁడు- తండ్రి పాండవులలో నొకఁ డగు భీమసేనుఁడు. తల్లి హిడింబ. మేనమామ హిడింబాసురుఁడు. కుమారుఁడు అంజనపర్వుఁడు. భారతయుద్ధమున శత్రుసైన్యములం బరిమార్చి, అర్జునునిపై కర్ణునిచేవదలఁబడిన శక్తి బాణాహతిం గూలినవాఁడు.

చండుఁడు- ఈతఁడును, ముండుఁడును, శుంభ నిశుంభుల భృత్యులు. కౌశికీదేవిచే నిహతులైన వారు.

చాణూరుఁడు- ఈతఁడు కంసునికడ మల్లుఁ డుగనుండిన రాక్షసభటుఁడు. మిక్కిలి శూరుఁ డనియు, (శ్రీ)కృష్ణునితోఁ గలహించి మల్ల యుద్ధ మొనర్చుచు నాతనిచే హతుఁడైనవాఁడని చెప్పఁబడినది.

చార్వాకుఁడు- దుర్యోధనుని మిత్రుఁడు. భారతయుద్ధానంతరము యుధిష్ఠిరుని పట్టాభిషేక కాలమున ఋషివేషధరుఁడై వచ్చి విఘ్న మొనర్ప యత్నించి ఋషుల కోపమునకుగురియై నీఱై పోయినవాఁడని చెప్పఁబడినది.

జటాసురుఁడు- గంధమాదనపర్వతమున భీమసేనునిచే జంపఁబడినవాఁడు.

జంభాసురుఁడు- ఇంద్రుని వైరి. తారకయుద్ధమున దేవేంద్రుఁ డీతనిం జంపి, జంభాసురారి యని వాడుక నందెనట. ఈతని కుమార్తె దత్తాదేవి హిరణ్యకశ్యపుని భార్యయయ్యెను.

జంబుకుమారుఁడు- తండ్రి విద్యుజ్జిహ్వుఁడు. తల్లి శూర్పణఖ. మేనమామలు రావణ, కుంభకర్ణ, విభీషణులు. సవతిమేనమామలు కుబేర, మహోదర, మహాపార్శ్వ, ఖరాసుర, దూషణ, త్రిశిరులు.

జంబుమాలి- తండ్రి ప్రహస్తుఁడు. జంబుమాలి రావణసైన్యాధిపతులలో నొకఁడనియు, అశోకవనమున నాంజనేయునిచేఁ జంపఁబడెననియుఁ జెప్పఁబడినది.

త్వష్ట్ర- భార్య రచన. పుత్రులు విశ్వరూపుఁడు, వృత్రాసురుఁడు. త్వష్టి బ్రహ్మమానసపుత్రుఁ డని చెప్పఁబడినది.

తాటక- తండ్రి సుకేతుఁడు. భర్త సుందుఁడు. పుత్రులు మారీచు, సుబాహువు. వీ రిర్వురు అగస్త్యునివలన రాక్షసులగునట్లు శపింపఁబడి రాక్షసులైరని చెప్పఁబడినది. స్వతస్సిద్ధముగ తాటక కొన్ని యేనుఁగుల బలముకలదట. ఈమె గర్భవతిగ నుండ నీమెభర్త చనిపోయెనట. ఆదుఃఖవశమున నగస్త్యుని యాశ్రమమునకుఁ బర్విడి యాతునం బెదరింప మొదలిడ, నాతఁడు నీగర్భముననున్న సుతులు రాక్షసులగుదు రని శపించెనట. ఈమె కడు క్రూరురాలనియు, శ్రీరాముఁడు విశ్వామిత్రుని యాగరక్షణకై యేగుచో మధ్యేమార్గమున నీతాటకను బరిమార్చెననియుం

తాళకేతుఁడు- ఈతని జ్యేష్ఠసోదరుని పేరు పాతాళకేతుఁడు.

త్రిజట- తండ్రి విభీషణుఁడు. తల్లి సరమాదేవి. సీత లంకయందు వనవాస మొనర్చు కాలమున నీమె సీతాదేవి కుపచార మొనర్చుచు నూరటవాక్యములం దెల్పుచుండెనని చెప్పఁబడినది.

త్రిశిరుఁడు- ఈపేరుగల రాక్షసు లిర్వురు గానవయ్యెదరు. అందొకఁడు విశ్రవసునకు రాకయందు కల్గిన సుతుఁడు. సోదరులు ఖరుఁడు, దూషణుఁడు. ఈతఁడు జనస్థానమందలి రావణసైన్యముల కధిపతులలో నొకఁడు. మఱియొక త్రిశిరుఁడు రావణునకు మండోదరియందుఁ గల్గిన సుతులలోనివాఁడు. ఈతనిసోదరులు మేఘనాథుఁడు (ఇంద్రజిత్తు), అతికాయుఁడు, మహాపార్శ్వుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు అనువారలు.

తూపలకుఁడు - ఈతఁడు చాణూర ముష్టికులతోసహా శ్రీకృష్ణునితో మల్లయుద్ధ మొనర్చి యాతనిచే నిహతుఁడైనవాఁడు.

తృణావర్తుఁడు- వీనికి చక్రసమీర దైత్యుఁడనియుం బేరుకలదు. ఈతఁడు దైత్యుఁడనియు, అసురుఁడనియుం గూడ చెప్పఁబడుటచే స్పష్టము గాకున్నది. శ్రీకృష్ణునిచేఁ జంపఁబడెను.

దత్తాదేవి- జంభాసుర పుత్రిక. హిరణ్యకశ్యపునిభార్య. ప్రహ్లాదునితల్లి.

దంతఘాతకుఁడు- వీఁడు విశ్వామిత్ర సృష్టి యనియు, హరిశ్చంద్రుని భ్రమింపఁజేయ విశ్వామిత్రునిచే నియమింపఁబడినవాఁడనియుం జెప్పం బడినది.

దనువు- అయోముఖుని తండ్రి.

దుందుఁడు- ఈతనింజంపుటచేఁ గువలయాశ్వునకు దుందుమారుఁడని పేరు వాడుకగల్గెను.

దూషణుఁడు- తండ్రి సుమాలి. తల్లి రాక. సోదరులు ఖర, త్రిశిరులు. వేరొక దూషణుఁడు జనస్థానముననుండువాఁడు. విశ్రవసునికుమారుఁడు.

దేవాంతకుఁడు- తండ్రి వణుఁడు. తల్లి మండోదరి. హనుమంతునిచేఁ జంపఁబడినవాఁడు

నరకాసురుఁడు- తండ్రి వరాహావతారమున్న విష్ణుదేవుఁడు, తల్లి భూదేవి, సోదరుఁడు మురాసురుడు, రాజధాని ప్రాగ్జ్యోతిషపురము, వాహనము సుప్రతీకమనెడి ఏనుఁగు, కుమారుఁడు భగదత్తుఁడు. నరకమహారాజు అదితినుండి కర్ణకుండలములు, వరుణునుండి ఛత్రము, ఇంద్రునుండి మణిపర్వతమనియెడి అమరాద్రిస్థానము హరించిన వాఁడు. ఈతఁడొకప్పు డింద్రు నోడించి అమరావతీ పురమాక్రమించినవాఁడు. శ్రీకృష్ణునర్థించి యామున సాహాయ్యమున నీతని నింద్రుఁడు జయింపగల్గెనట.

నరాంతకుఁడు- తండ్రి, రావణాసురుఁడు, తల్లి మండోదరి, సోదరులు మేఘవాహనుఁడను నింద్రజిత్తు, అతికాయుఁడు, మహాపార్శ్వుఁడు, దేవాంతకుఁడు, త్రిశిరుఁడు. అంగదునిచే జంపబడినవాఁడు. నికుంభుఁడు:- తండ్రి కుంభకర్ణుఁడు, తల్లి విద్యుజ్జ్వాల, సోదరుడు శుంభుడు. హనుమంతునిచే నిహతుఁడైనవాఁడు. నివాతకవచులు:- వీరు దైత్యులలోని వారనియుం గూడ కొన్నితావుల చెప్పఁబడియున్నది. ప్రహ్లాదుని వంశస్థులట. భాగతమున నివాతకవచులు దానవులని చెప్పఁబడినది. వీరంద ఱొకేరూపము, ఒకేబలము, ఒకే ప్రతాపము కలవారని చెప్పఁబడినది. వీరి సంఖ్య ముప్పది కోట్లు. వీరిరాజధాని పురములు అన్నియు సముద్రమున నుండెడివి. అందు హిరణ్యపురమనునది ప్రధాన నగరమై యుండెడిది. నివాతకవచులు, కాలకేయులు కలసి మెలసి యన్యోన్యమున నివసించువారట. ఇంద్రప్రేరితుఁడై యర్జునుఁడు వీరినందరిం బరిమార్చెనట. అగస్త్యుఁడు కాలకేయులకై ఆసముద్రభాగమును పీల్చివేయ నర్జునుఁడందరిం బూర్తిగ బరిమార్చెనట.

ప్రఘనుఁడు- సుమాలి కుమారుఁడు. సోదరుఁడు కాలనేమి. (రావణుని మేనమామలు).

తోఁబుట్టువ కైకసి (విశ్రవస్సు భార్య). తల్లి కేతుమతి యను గంధర్వస్త్రీ.

ప్రలంబుఁడు- బలరాముని చంపవలయు నని గోపాలరూపమున వచ్చి, అతనితో నాటలాడు నట్లు నటించి అతనిచే నిహతుఁడైనవాఁడు.

బల్వలుఁడు- ఇల్వలుని కుమారుఁడు. బలరామునిచే నిహతుఁడైనవాఁడు.

ప్రహస్తుఁడు- సుమాలికొడుకు. వీనిసుతుఁడు జంబుమాలి.

ప్రహేతి- సృష్ట్యాదిని సృష్టింపఁబడిన రాక్షస ప్రభువు. భార్య కాలభగినియగు భయాదేవి. కుమారుఁడు విద్యుత్కేశుఁడు. సోదరుఁడు హేతి. ప్రహేతి మిగులధార్మికుఁడై కడకు సంసార, సంగమువీడి తపంబొనర్చెననియు, తొలుత తామసుఁడై యుండి రాజ్యమేలెననియుం జెప్పఁబడినది. మరియు నీతఁడు మాల్యవంత రాక్షస వంశపు మూలపురుషుఁడు.

పాకాసురుఁడు- వృత్రాసురుని తమ్ముఁడు. మిగుల బలాఢ్యుఁడు. ఈతనిని జయించుటచేత నింద్రునకుఁ బాకశాసనుఁడని పేరుగల్గెను.

పాతాళకేతుఁడు- ఈతఁడు మదాలసను ఎత్తుకపోయినవాఁడనియు, గాలవర్షికి తపోభంగము గావించినవాఁడనియుఁ జెప్పఁబడినది. ఈతని కనిష్ఠసోదరుఁడు తాళకేతుఁడు.

పూతన- రాక్షసస్త్రీ. శ్రీకృష్ణుని బాల్యమున వ్రేపల్లెకరిగి బాలింతవేషమున శ్రీకృష్ణునకు స్తన్య మిచ్చునటులనటించి విషమీయఁ బ్రయత్నించి యాతరి నాతనిచేఁ జంపఁబడినది.

బకాసురుఁడు- ఈతఁ డేకచక్రపురమును (ఇప్పటి ఇటావాసంధినుండి నైఋతిదిశగా పదునారుమైళ్ల దూరముననున్న చకేర్నగర్) తావున దినమున కొక్కనిచొప్పున భక్షించుచుండువాఁడట. పాండవులు లాక్షాగృహ

దహనగండమునుండి దప్పించుకొని ఇటకేగి మారురూపమున నివసించుచుండుతరి భీమసేనుఁడు బకాసురుని బరిమార్చెనట. పిదపనే ద్రౌపదిం బరిణయమైరని చెప్పఁబడినది.

మఱియు వేఱొక బకాసురుఁడు శ్రీకృష్ణుఁడు బృందావనమున నుండుతరి, కంసుని పంపున బకరూపధారియై వచ్చి శ్రీకృష్ణుని మ్రింగఁబోయి కలహించి యాతనిచే నిహతుఁడైనవాఁడు.

బలాకుఁడు- సుశర్మయనువాని భార్యనెత్తుకొనిపోయినవాఁడనియు, ఉత్తానపాదుని కుమారుఁడగు నుత్తముని భార్యను అతనికి మరల తెచ్చి యిచ్చినవాఁడనియుఁ జెప్పఁబడినది.

భగదత్తుఁడు-నరకాసురుని పుత్త్రుఁడు. ప్రాగ్జ్యోతిషపురము (కామరూపదేశము) నేలినభూపతి. కుమారుఁడు వజ్రదంతుఁడు.

భాసకర్ణుఁడు- తండ్రి సుమాలి.

భీషణుఁడు- బకాసురుని తమ్ముఁడు.

మకరాక్షుఁడు- తండ్రి ఖరాసురుఁడు. శ్రీరాముని వలన లంకముట్టడికాలమున ఆగ్నేయాస్త్రమునకు గురియై నిహతుఁడైనవాఁడు.

మత్తుఁడు- మాల్యవంతుని కుమారుఁడు. సోదరులు విరూపాక్షుఁడు, వజ్రముష్టి, సుప్తిఘ్నుఁడు అనువారలు.

మందేహారిణులు - వీరు సూర్యవిరోధులు. గొప్పవరములందినవారు. త్రికాలములందు సంధ్య అర్ఘ్యము లీమందేహారిణుల నుపశాంతి యొనర్చుటకని చెప్పఁబడినది.

మండోదరి- దితిపుత్త్రుఁడగు మయునికుమార్తె, రావణుని భార్య. సోదరులు మాయావి, దుందుభి. కుమాళ్లు ఇంద్రజిత్తు మొదలగువారిద్దరు. (రావణుఁడు చూడుఁడు) మండోదరి గంభీరాకారముగలదని చెప్పఁబడినది.

మధుఁడు- (కైటభుఁడు చూడుఁడు) లవణాసురుఁడు పుత్త్రుఁడు.

మయుఁడు- తండ్రి కశ్యపుఁడు. తల్లి దితి. కుమాళ్ళు మాయావి, దుందుభి. కుమార్తె మండోదరి (రావణుని భార్య). ఈతఁడు దానవవిశ్వకర్మయనఁబడును.

మహాపార్శ్వుఁడు- ఈపేరుగలవారిద్దరు గానగుచున్నారు. రావణుని పినతల్లి (పుష్పోత్కట) కుమారుఁడొకఁడును, రావణుని సుతుఁడొకఁడు (ఋషభునిచే నిహతుఁడైనవాఁడు) ను మహాపార్శ్వుఁడను పేరుగలవారలే.

మహాబలుఁడు- సుమాలి కుమారుఁడు.

మహోదరుఁడు- ఈపేరుగలవారిద్దరు గానగుచున్నారు. రావణుని పినతల్లి పుష్పోత్కట కుమారుఁడొకఁడును, రావణునికొమారుఁడొకఁడు (నీలునిచే నిహతుఁడైనవాఁడు) ను మహోదరులే. వీరుగాక మూడవవాఁడు మరియొకమహోదరుఁడు గలఁడేమోనని సంశయము గల్గెడిని. వీఁడు శ్రీరామునిచేఁ జంపఁబడినవాఁడట. ఈతని తలపుఱుక ఒక తపస్వికాలికిందగులుకొని రాక గొప్ప వేదన కల్గించుచుండెనట. శుక్రునియాశ్రమముకడనున్న కపాలమోచనమున విముక్తుఁడయ్యెనట.

మారీచుఁడు- తండ్రి సుందుఁడను యక్షుఁడు, తల్లి తాటక. ఈమె సుకేతుఁడను యక్షుని కుమార్తె, సోదరుఁడు సుబాహు, అగస్త్య మహర్షి శాపమువలన రాక్షసులైన కుటుంబము (తాటక చూడుఁడు).

మాల్యవంతుఁడు- తండ్రి సుకేశుఁడు, సోదరుఁడు మాలి.

మాలి- తండ్రి సుకేశుఁడు, సోదరుఁడు మాల్యవంతుఁడు. ఈతఁడు దేవాసురయుద్ధమున

విష్ణువుచే నిహతుఁడైనాఁడు, కుమారుఁడు సంపాతి.

ముండుఁడు- ఛండముండులలోని అసురుఁడు, శుంభనిశుంభులు భృత్యులు, కౌశికీదేవివలన నిహతుఁడైనవాఁడు.

మురాసురుఁడు- తండ్రి వరాహావతారమున నున్న విష్ణువు, తల్లి భూదేవి, సోదరుఁడు నరకాసురుఁడు (ఒకప్పుడింద్రపదవి నాక్రమించినవాఁడు), వీరిది కామరూపదేశపురమగు ప్రాగ్జ్యోతిషము, శ్రీకృష్ణునిచే నిహతుఁడైనవాఁడు, (నరకాసురుఁడు చూడుఁడు) పుత్రుఁడు శ్రవణుఁడు, (శ్రీకృష్ణునిచే చంపఁబడినవాఁడు).

ముష్టికుఁడు- ఈతఁడును, చాణూరుఁడును, తూపలకుఁడును, ముష్టియుద్ధమున శ్రీకృష్ణునిచే నిహతులైనవారు.

మూకాసురుఁడు- శివుఁడు మాయాకిరాతవేషమున అర్జునునకు ప్రసన్నుఁడగుకతన, మూకాసురుఁడు వరాహరూపమున అర్జునుని కలఁతపెట్టినట్లు చెప్పబడినవాఁడు.

మేఘనాథుఁడు- తండ్రి రావణుఁడు. తల్లి మండోదరి. (రావణుడు చూడుఁడు). మేఘనాథుఁడింద్రుని జయించి, ఇంద్రజిత్తని పేరందినవాఁడు. లంకాయుద్ధమున లక్ష్మణునిచే నిహతుఁడైనవాఁడని చెప్పఁబడినది.

యజ్ఞకోపుఁడు- తండ్రి మాల్యవంతుఁడు.

యజ్ఞఘ్నుఁడు- యజ్ఞవరాహావతారరూపియగు విష్ణుదేవునిచే నిహతుఁడైనవాఁడు.

రాక- రాక్షసస్త్రీ. సుమాలి కుమార్తె. విశ్రవసునిభార్య. ఖరదూషణ త్రిశిరసుల తల్లి. మరియుం ధాతభార్యలలో నొక రాక గలదు.

రావణుఁడు- రాక్షసుల ప్రభువు. రాజధాని లంకాపురము. ఇప్పుడు సముద్రముచే నాక్రమింపఁబడి గ్రేటుబెసిన్, లిటిల్ బెసిన్ అనంబడు తావుల సింహళద్వీపముకుంజేరి యుండినతావు. దీనినిప్పటికి రావణుని కోటలతావుగ నచటివారు జూపుదురు. రావణుని మేనమామలు ప్రఘసుఁడు కాలనేమి. తండ్రి విశ్రవస్సు. తల్లి సుమాలి కుమార్తెయగు కైకశి. భార్య మయుని కుమార్తెయగు మండోదరి. కుమారులు మేఘనాథుఁడు (లేక ఇంద్రజిత్తు), అతికాయుఁడు, మహాపార్శ్వుఁడు, దేవాంతకుఁడు, నరాంతకుఁడు, త్రిశిరుఁడు. ఏకోదరసోదరులు కుంభకర్ణుఁడు, విభీషణుఁడు. ఏకోదరసోదరి శూర్పణఖ (ఈమె విద్యుజ్జిహ్వుని భార్య. ఈమెపుత్రుఁడు జంబుకుమారుఁడు). భిన్నోదర సోదరులు కుబేరుఁడు, మహోదరుఁడు, మహాపార్శ్వుఁడు, ఖరుఁడు, దూషణుఁడు, త్రిశిరుఁడు. సవతితల్లులు ఇలబిల, పుష్పోత్కట, రాక అనువారలు. తండ్రి సోదరులు అగస్త్యుఁడు, అగస్త్యభ్రాత. పితామహుఁడు పులస్త్యమహర్షి. మాతామహుఁడు సుమాలి. రావణుఁడు బలాఢ్యుఁడగు భూపతి. గొప్ప విద్వాంసుఁడు. రావణభుజంగస్తోత్రము రచించిన కవీశ్వరుఁడు. హిమవన్నగమున కైలాసశిఖరము కడ రావణహ్రదము (లేక రాక్షసతలము ఇప్పటి రఖుస్థల్) నేర్పరిచి ఘోరతపంబొనర్చి పరమేశ్వర మహాబలమునుంగొని గోకర్ణక్షేత్రమున మహాబలేశ్వరశివలింగమును గోకర్ణరంధ్రమున ప్రతిష్ఠించిన మహాత్ముఁడు. ఇంక నిట్టికార్యము లీమహానీయుఁడొనర్చిన వెన్నియోయున్నను శ్రీరాముని రాణియగు సీత నెత్తుకపోయి లంకాయుద్ధమున శ్రీరామునిచే నిహతుఁడైనవాఁడు. ఈతనికిం బిదప సీతనితమ్ముఁడు విభీషణుఁడు లంకారాజ్యమున కధిపతియయ్యెను.

లవణాసురుఁడు- తండ్రి మధువు. శ్రీరాముని సోదరుఁడగు శత్రుఘ్నునిచే నిహతుఁడైనవాఁడు. ఈతఁడు చాల క్రూరుఁడని చెప్పఁబడినది.

వజ్రజ్వాల- కుంభకర్ణుని భార్య.

వజ్రదంష్ట్రుఁడు- రావణునిభటుఁడు. లంకా పట్టణము ముట్టడింపఁబడుతఱి అంగదునిచే దక్షిణ ద్వారమున నిహతుఁడైనవాఁడు.

వజ్రనాభుఁడు- కుమార్తె ప్రభావతి (ప్రద్యుమ్నుని భార్య), సోదరుఁడు సునాభుఁడు.

వజ్రదంతుఁడు- భగదత్తుని కుమారుఁడు.

వజ్రముష్టి- తండ్రి మాల్యవంతుఁడు. సోదరులు విరూపాక్షుఁడు, మత్తుఁడు.

వత్సుఁడు- కంసుని భటుఁడు. ఈతఁడు కోడెదూడరూపమున వచ్చి, శ్రీకృష్ణుఁడు గోవులను మేపుతఱి పసువులం బాధించి, శ్రీకృష్ణునిచే నిహతుఁడైనట్టు చెప్పఁబడినది.

విటకుఁడు- సుమాలి పుత్త్రుఁడు.

విద్యుత్కేశుఁడు- తండ్రి హేతి. తల్లి భయ.

విద్యుజ్జిహ్వుఁడు- రావణ భటుఁడు. మాయకాఁడు. సీతాదేవి లంకయందు నిర్బంధముననుండుతఱి, శ్రీరామలక్ష్మణుల తలలవలె మాయతలలను కల్పించి యామెకుఁజూపి వెఱపించినవాఁడు.

మఱియొక విద్యుజ్జిహ్వుఁడు శూర్పణఖ భర్త. రావణుని బావమఱిది. (శూర్పణఖ చూడుఁడు). ఈతఁడు కాలకేయుల సంతతివాఁడు. కుమారుఁడు జంబుకుమారుఁడు.

విద్యుద్ధ్వజుఁడు- కుబేరుని అనుచరుఁడు. కంకుఁడను పక్షిని జంపి, కందరుఁడను పక్షిచే నిహతుఁడైనవాఁడు.

విభీషణుఁడు- తండ్రి విశ్రవసుఁడు. తల్లి కైకసి. భార్య సరమాదేవి. కుమార్తె త్రిజట. లంకాయుద్ధమున శ్రీరామపక్షమవలంబించి రావణునితో కలహించినవాఁడు. రావణుని పిదప లంకారాజ్యాధిపతి యైనవాఁడు. ఈతఁడు చిరంజీవి. (రావణాసురుఁడు చూడుఁడు).

విరాధుఁడు- ఈతఁడు తొల్లింట తుంబురుఁడను గంధర్వుఁడనియు, కుబేరశాపమున రాక్షసుఁడై దండకారణ్యమున శ్రీరాముని నెదిర్చి పోరి యాతనిచే నిహతుఁడాయెననియు, దానితో శాపవిముక్తి గల్గెననియుం జెప్పఁబడినది.

విరూపాక్షుఁడు- ఈ పేరుగలవారు అసురులలో నొకఁడును, దానవులలో నొకఁడును గాననగుచున్నారు. అసురుఁడు: తండ్రి మాల్యవంతుఁడు. సోదరులు మత్తుఁడు, వజ్రముష్టి, సుప్తఘ్నుఁడు అనువారు. దానవుఁడగు మఱియొక విరూపాక్షుఁడు- కశ్యపదనువుల సుతుఁడు.

వ్యోముఁడు- కంసుని భృత్యుఁడు. ఈతఁడు శ్రీకృష్ణునిచే వ్రేపల్లెయందు నిహతుఁడైనవాఁడు.

వృత్రాసురుఁడు- తండ్రి త్వష్ట్ర.

శకటాసురుఁడు- కంసుని భటుఁడు. వ్రేపల్లెయందు శ్రీకృష్ణుని (శిశువుగా నుండుతఱి) పాద తాడనమున వికలాంగుఁడై మడిసెను.

శ్రవణుఁడు- తండ్రి మురాసురుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడయ్యెను.

శార్దూలుఁడు- రావణ భటుఁడు.

శుంభుఁడు- శుంభ నిశుంభులలోని వాఁడు. (నిశుంభుఁడు చూడుఁడు).

శూర్పకుఁడు- వీనింజంపుటచేత మన్మథునకు శూర్పకారాతియని పేరయ్యెను.

శూర్పణఖ- రావణ సోదరి, విద్యుజ్జిహ్వుని భార్య, కుమారుఁడు జంబుకుమారుఁడు (రావణుని చూడుఁడు.)

సంపాతి- తండ్రి మాలి, సోదరుఁడు హరుఁడు. ఈతని సోదరులిరువురు విభీషణునికడ మంత్రులు.

సంహ్రాది- తండ్రి సుమాలి.

సుకేశి- మాల్య తండ్రి విద్యుత్కేశుఁడు, భార్య దేవవతి.

సునాభుఁడు- వజ్రనాభుని కనిష్ఠ సోదరుఁడు.

సుప్తఘ్నుఁడు- తండ్రి మాల్యవంతుఁడు, సోదరులు మత్తుఁడు, విరూపాక్షుఁడు, వజ్రముష్టి అనువారలు.

సుపార్శ్వుఁడు- తండ్రి సుమాలి.

సుబాహుఁడు- తండ్రి సుందుఁడు. తల్లి తాటక, సోదరుఁడు మారీచుఁడు. శ్రీరామునిచే విశ్వామిత్రుని యాగకాలమున నిహతుఁడయ్యెను (మారీచుఁడు చూడుఁడు).

సుమాలి- తండ్రి సుకేశుఁడు, సోదరుఁడు మాల్యవంతుఁడు, రావణుని మాతామహుఁడు, కుమారులు ప్రఘసుఁడు, కాలనేమి, కుమార్తె కైకశి (విశ్రవసు భార్య), భార్య కేతుమతి యను గంధర్వస్త్రీ.

హరుఁడు- తండ్రి మాలి, సోదరుఁడు సంపాతి. ఈ యిరువురు విభీషణుని కడ మంత్రులుగ నుండిరట.

హిడింబాసురుఁడు- పాండవ ద్వితీయుఁడగు భీమసేనుని భావమఱది. సోదరి హిడింబి (ఈమె భీమసేనుని భార్య. ఈమెసుతుఁడే ఘటోత్కచుఁడు, భారత యుద్ధమున మడిసినవాఁడు). భీముఁడే వీనిఁ జంపెను.

హిడింబ- సోదరుఁడు హిడింబాసురుఁడు, భీమసేనుఁడు భర్త, కుమారుఁడు ఘటోత్కచుఁడు.

హేతి- సృష్ట్యాది యందు సృజింపఁబడిన రాక్షస భూపతి, భార్య కాలభగినియగు భయాదేవి, సోదరుఁడు ప్రహేతి, కుమారుఁడు విద్యుత్కేశుఁడు, ఈతఁడు మాల్యవంతుఁడు మొదలగు రాక్షస వంశములకు మూలపురుషుఁడు.

అసగ్ధరము (కుసుమరోగము) — ఆంగ్ల. Leucorrhoea. దీనికిఁ గుసుమరోగ మనుటయుఁగలదు. ఇది స్త్రీలకుంగల్గు జబ్బు. ఇది నాల్గువిధములు. మర్మావయవముగుండా నలుపు, తెలుపు, పసుపు, ఎరుపురంగుల ద్రవములు స్రవించుచుండెడి జబ్బు. ఈ ద్రవము జిగటగ దుర్వాసన గల్గియుండును.

అస్నేహదీపికాన్యాయము — చమురంతయు కాలిపోయిన దీపపుకాంతియనియర్థము. త్వరలో పతితుఁడు గానున్నవాని విజృంభణమును (నిరసనగా) దెల్పుటకు ఈన్యాయమును ఁడుదురు.

అహమద్నగర్ ధోండుమన్నాడు ఇనుపబాటయందున్న పట్టణము. జిల్లా ముఖ్య పట్టణము. ఇచటికిఁ గతిపయదూరమున నున్న నగర్ గ్రామమునగల దుర్గము గుజరాతుదేశ మేలినతరి మహమ్మదీయులు నిర్మించిరి. ఇది కొంతకాలము వారికి రాజధానిగ గూడ నుండెనట. అహమ్మదాబాదునకుఁ బదునాల్గు మైళ్ల దూరమందున్న హాపీవెలీ Happy Valley యనంబడు కొండలో వేసవియందు చాలచల్లగను మనోహరముగను నుంట సమశీతోష్ణ ప్రమనంబరగి పెక్కండ్రకు వేసవికాలపు నివాసమై యున్నది.

అహమద్నగరంజిల్లా — అహమద్నగరుపురము ప్రధానస్థానము. (బొంబై రాజధాని చూడుఁడు).

అహమదాబాదుజిల్లా — బొంబాయి రాజధానిరాజ్యము చూడుఁడు. ప్రధానపురము సబర్మతీ నదీతీరమందున్న అహమ్మదాబాదుపురము.

అహమ్మద్బాబాదుపురము — గుజరాత్ దేశమున మహమ్మదీయులకాలమున ముఖ్య పట్టణమైయుంట, ఇట మసీదులు మొదలగు పెక్కు మహా కట్టడములు కలవు

పట్టణమున నూలుబట్టల నేతపరిశ్రమ ఎక్కువగా గలదు. పట్టుపనియు కొంతవరకు బాగుగనే యున్నది. జలతారు ఇట విస్తారముగ జేయుచుందురు. కాన అహమ్మదాబాదు పురము నూలు, పట్టు, జలతారు దారము లాధారముగ వ్రేలాడుచున్నదని సామెత పల్కుచుందురు. జిల్లాయం దిప్పుడు ముఖ్యపట్టణమై యున్నది. అనేక ఫ్యాక్టొరీలుకల పట్టణము. సబర్మతీనదీ తీరము. ఇంచుకదూరమున ఆనదీతీరముననే సబర్మతీ యాశ్రమము కలదు.

అహద్యాతి — పూరువంశస్థుడగు క్షత్రియుడు. తండ్రిపేరు సమ్యాతి. తల్లి భానుమతి. ఈమె చేదిదేశపు నరపతియగు కార్తవీర్యార్జునుని చెల్లెలు అనిచెప్పబడినది.

అహార్యక్షత్రియులు — శిశోదియా క్షత్రియులు చూడుడు.

అహల్య — తండ్రి ముద్గలుడు. భర్త గౌతమర్షి, సోదరుడు దివోదాసుడు. అత్రి, చంద్ర, పూరు సంతతిని జన్మించి, బ్రాహ్మణియైన క్షత్రియవనిత. ఈమె భర్తవలన శపింపబడి శ్రీరాముని పాదము సోకుటవలన శిలయై పడియుండిన రూపమును వదలి శాపవిముక్తి నందినది.

అహల్యనిర్యాణ స్థలము (అహ్యారి)- ఇప్పుడు దీనిని "అహ్యారి" గ్రామముగ పోల్చియున్నారు. దర్భాంగజిల్లా యందు, బెంగాల్ నార్త్‌వెస్ట్రన్ రెయిల్వే (B. N. W. R.) కాంటీపుర్ రెయిల్వే స్టేషను నుండి ఒక మైలు దూరము. శ్రీరామనవమిని ఇట గొప్ప స్నానయాత్ర ఉత్సవము జరుగును. ఈ అహల్య గౌతమమహర్షి భార్య.

అహల్యాశాపవిమోచన స్థానము— (డూమ్రాన్) ఈస్టిండియన్ రైల్వే బక్సార్ స్టేషను నుండి, పదిమైళ్ల దూరమునగల డూమ్రాన్ అను పేరున బరగుచున్న తావు. ఇట గౌతమశాపమున రాయియై పడియున్న అహల్య, శ్రీరాముని పాదము సోకి, శాపవిముక్తి నంది తిరుగ స్వస్వరూపమునందిన తావని చెప్పబడినది.

అహింసాపరమోధర్మః — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. అహింసకన్న ఎక్కువధర్మములేదని భావము.

అహి — అత్రి; చంద్ర, యాదవక్షత్రియుడు. తండ్రి వృజనివంతుడు. కుమారుడు ఉశంకు.

అహికుండల న్యాయము – పాము చుట్టచుట్టుకొని పడగపెకెత్తుకొని కూర్చుండును. ఇందు పాముచేఱు చుట్టవేఱుగ జెప్పబడినను, పరమార్థమున రెండును ఒకటియేయైనట్లు నిజమున నొకటియేయైయుండినస్థితిని రెండుగా చెప్పవలసివచ్చుటయం దీన్యాయమునువాడుచుందురు.

అహిచ్ఛత్రపురము (ఆదికోట) ఉత్తరపాంచాలదేశమునకు రాజధానిగ నుండెను. దీనినే ఛత్రవతియని మహాభారతము ఆదిపర్వమున నొక అధ్యాయమున వివరింపబడినది. శాసనములనిది అధిఛత్రమని చెప్పబడినది. అహిచ్ఛత్రమున కాదికోటయనియుం బేరుండెనట. (ఉత్తరపాంచాలము చూడుడు).

అహినకులన్యాయము – పామునకు ముంగిసకు నెడతెగని జాతివైరము. విరోధమునకీన్యాయము వర్తించును.

అహినిర్లయినీ న్యాయము— పాము కుబుసమని యర్థము. ఇది జైనన్యాయము. పాము కుబుసమును విడుచువరకు తన శరీరమే తానే యనుకొనును. విడిచినపిదప అది వేరని గ్రహించునని భావము.

అహిర్నవమి భాద్రపద బ॥ నవమి.

అహుండు— అష్ట వసువులలో నొకఁడు. (అష్టవసువులు చూడుఁడు). కుమారుని పేరు జ్యోతి. విష్ణుపురాణమున అహుని వసువుగ పేర్కొనక ఆపుఁడని చెప్పియున్నారు. ఆపునికి స్త్రబ్ధుఁడు, శ్రముఁడు, శ్రాంతి, ధుని యని నల్వురు పుత్రులుండినట్లుగఁ జెప్పఁబడినది.

అహూగాయక గోత్రము నిధృవగణము చూడుఁడు.

అహ్వార్ క్షత్రియులు — శిశోదియా క్షత్రియులు చూడుఁడు.

అహేయిరియా ఉత్సవము— అహేయిరియా అనఁగా రాజపుత్రుల భాషలో వసంత కాలపు వేటయని యర్థము. ఇయ్యది వసంత పంచమిగ్గయెన వెనుక ఫాల్గుణమాసములో జరుపుట రాజపుత్రుల యాచారము. ఈ యుత్సవమునకు ముందురోజున రాణావారు తమ దివాణము నందలి రాజపుత్ర యువకుల కందరికిని, వేటలో పాల్గొను వారి వారి పరివారమునకును, మృగయాచిహ్నమగు ఆకుపచ్చ దుస్తుల నిత్తురు. ఆ యుత్సవమునాఁడు వారందరును ఆకుపచ్చని దుస్తులనే ధరింపవలయునను నియమము. గౌరీదేవి కర్పించుటకు అడవిపందిని వేటాడుటకు పురోహితునిచే నేర్పాటుచేయఁబడిన శుభముహూర్తమున రసపుత్ర రాజకుమారులు రాణావారితో బయలుదేరుదురు. అందుచేతనే అహేయిరియాను ఈదేశపుభాషలో "ముహూర్తకాసికార్" అని మరియొకపేరు. ఆ దినమునందలి వేటయొక్క ఫలాఫలములనుబట్టియే రాఁబోవు సంవత్సరములో తమ జయాపజయములు నిర్ణయింపఁబడు నని వారి నమ్మకము. అందుచేత ప్రతి రాజపుత్రకుమారుఁడును ఈ వేటయందు జయము గాంచవలయునను సంపూర్ణోత్సాహముతో అడవిపందులుండు తావులు తెలిసికొని పసిబట్టుటకు వేటకుక్కలను, వాని పోకడల నెఱింగి ముందుగ తెల్పుటకు గూఢచారులను ముందుగానే యేర్పాటుచేసికొని జంభముగా బయలుదేరుదురు. [illegible] రితోడను, వారిపుత్రుల తోడను తక్కిన సర్దారులందఱును యలుదేరుదురు. ప్రతి రాజకుమారుఁడును వేటకై ప్రత్యేకముగా తరిఫీదుచేయఁబడిన ఆజానేయములపై నారోహింతురు. ఆవేటలో నొకరి నొకరతిక్రమింపవలయునను ఉత్సాహ మధికముగా నుండును. ఆరావళీపర్వతప్రాంతారణ్యపు లోయలలో అడవిపందులు విశేషముగా నుండుటచే పందిని సంధించుటకు విశేషప్రయత్నపడ నక్కరలేదు. పందులున్న జాయలను పసిబట్టి ఒకచోటఁ జేరునట్లు అడవియంతయు రుప్పుట కారంభింతురు. ఆ రుప్పుపని మిక్కిలి నేర్పుతోఁ జేయవలసియుండును. మొదట యూథనాయకునివలె నొక యెనుము బయటికి వచ్చును. దీనినే యొంటరి యందురు. దీనిని పొడుచుట మిగుల కష్టము. ఆపాద మస్తకము మిగుల కండఁబట్టి మెడలుదిరుగని శరీరముఁగలిగి నిశాతములగు బలిష్ఠదంష్ట్రలు వెలువడ రోమములు గగుర్పొడువ నొక్కపరి యత్తెత్తిమూచిన దానెంత ధైర్యవంతుడైనను భయభ్రాంతుఁడు కావలసినదే.

ఒక యొంటరి కంటఁబడిన వెంటనే వేట యారంభమగును. ప్రతియాశ్వికుఁడును తనయశ్వమును అదలించి బల్లెమును పట్టుకొని రాయనక, రప్పనక, గట్టనక, మెట్టనక ఆపందిపోయిన మార్గమును విడువక వెన్నాడఁ దొడగును. ఈ యహైరియా వేటలతమకములో నొండొరుల మించవలయునను వీరావేశము విశేషముగా నుండుటచే తరుచుగా ప్రమాదములు సంభవించు

చుండును. ఒకప్పుడు చందావతు రాజకుమారుడు హమీరా్ అనువానికి కుడికాలు సమూలముగా విరిగిపోయినది. చిత్తూరురాణావారి సన్నిహితజ్ఞాతి సురోధనసింగ్సు రెండవకుమారుని గుండెలో దగ్గరనున్న రాజకుమారుని బల్లెము వెన్ను మొయ్య గ్రుచ్చుకొనిపోయినది.

ఈ వేటకు రాజకుటుంబములు తమ కందా సిబ్బందులతోఁగూడ బయలుదేఱుట యాచారము. బయలుదేరి అనువగు నొకస్థలమునందు సపరివారముగా తమ కందరికిని ఒకటే కందా తయారుచేయించి తాము పొడిచిన పందిమాంసముతో నందరు విందారగింతురు.

రసపుత్రవీరులు తాము మహాపదలలో నున్నను, మహాయుద్ధములమధ్యమున మునిగి తేలుచున్నను, శ్రీగౌరీదేవి కర్పించుటకు వరాహామునిమిత్తము చేయు ఈ మృగయావిహారోత్సవము అహేరియా ఆచరించుటమాత్రము మానరు. అందులో చిత్తూరు శిశోదియావంశము వారి కీయుత్సవమున మఱియు పట్టుదల. చిత్తూరు వంశీయుఁడగు లాలాజీ తనకుమార్తెకు వివాహము తలపెట్టెను. ఇంతలో ఫాల్గుణమాసమందు అహేయిరియా దగ్గఱకు వచ్చెను. లాలాజీ తుకరాయి అరణ్యములో పందివేఁటకుబోయెనని కైత్సింగ్ మరియొకని కీ సమాచారము తెలిపి పెండ్లివారి నెదిరించెను. అప్పుడు లాలాజీ అహేరియాలో జయముగాంచి వెంటనే వచ్చి యుద్ధమునందు శత్రుసంహారము చేసి వివాహము నిరాటంకముగా నిర్వహించెను.

అహోబలుఁడు లేక అహోబలపతి — ఈతఁడు నన్నయభట్టీయ సూత్రములకు (ఆంధ్రవ్యాకరణము) వ్యాఖ్య రచించిన పండితుడు. అది అహోబల పండితీయము లేక కవిశిరోభూషణమని ప్రసిద్ధికెక్కియున్నది.

అహోబిలము — ఆంధ్రదేశమున, కర్నూలు మండలమునందలి శిరివేలు తాలూకాలోని యొక నృసింహక్షేత్రము, ఈపర్వతమునకు గరుడాద్రియని పేరు. ఇందు కొండప్రారంభమునం దొక గుహయు, కొండకు సగమెత్తున నొక గుహయు, కొండ పైభాగమున నొక గుహయుం గల్గి మూడింటను నృసింహస్వామి విగ్రహములే కలవు. వీనినంటి దేవాలయముల కట్టడములు నిర్మింపఁబడినవి. ఈ దేవస్థానమును శంకరభగవత్పాదులు దర్శించినటుల శంకరవిజయమునను, మధ్వరాయస్వామి దర్శించినటుల మధ్వచరిత్రమునను, చైతన్యస్వామి దర్శించినటుల చైతన్య చరితామృతమునను చెప్పఁబడినది. ఏటేట ఫాల్గుణపౌర్ణమికి గొప్ప యుత్సవము జరుగుచుండెడిని.

అహోంవంశనృపతులు — ౹. వె. పదమూడవ శతాబ్ది ప్రారంభ కాలమున తూర్పునుండి కామరూప దేశము (అసాం) నకుం జేరినదని చెప్పఁబడినది. (కామరూప దేశము చూడుఁడు). వీరు నరకాసురుని సంతతివారేనని కొందఱు పొల్చుచున్నారు. అట్లేయైనచో కామరూప దేశమేలిన నరకాసురుఁ డతని సుతుఁడు భగదత్తుఁడు కూడ అహోంవంశజులై కావలసియుండును. వీరు దానవులు. అను నరకాసురుడొకప్పుడు దేవతలం జయించి ఇంద్రత్వపదవి నందినవాడని చెప్పఁబడినది.

అ(హిమాన్ — జరథుస్త్ర జగద్గురు బోధిత పారశీక మాజ్దాయాస్నా మతధర్మమునీడు, దోషము, దుర్మార్గము మొదలగు నవి మూర్తీభవించిన రూపము లేక వ్యక్తిత్వమునకు అహ్రిమానని పేరు. ఈతనిం గూర్చి ఉదాసీనత వహించి ప్రతివారును దూరముగ జాగ్రతగానే యుండవలెను. అవెస్తాగ్రంథమగు అవెస్తాయందు

హెచ్చరింపఁబడి యున్నది. ఆహ్రామానుఁడు వందనీయుఁడు పూజనీయుఁడు కాఁడు. (అహ్మజ్ఞ చూడుఁడు).

అళియరామరాజు — చంద్రవంశ క్షత్రియుఁడు. శ్రీకృష్ణరాయ సార్వభౌముని యల్లుఁడు. ఈయన సోదరుఁడగు తిరుమలరాజు వసుచరిత్ర కృతిపతి. రామరాజు కిర్వురు చెల్లెండ్రు కలరు. అందు లక్కమ్మ సుతుఁడు అహోబలనరసరాజు, నరస భూపాలీయమును కృతినందినవాఁడు. రెండవ సోదరి ఓబమ్మ. ఈమె సుతుఁడు గొబ్బూరి నరసరాజు, రామాభ్యుదయమును కృతినందినవాఁడు. (ఆర్వీటి బుక్కరాజు వంశ వృక్షము చూడుఁడు).

అళీవళీకర్కట వేణు రంభా వినాశ కాలే ఫలముద్భవన్తీతిన్యాయము — తుమ్మెదలు, రోకలిబండలు, ఎండ్రకపీతలు, వెదురుపొదలు, అనఁటిచెట్లు నశించుకాలమునకే సంతానముం గనునవి. అనఁగా, ఇవి సంతానముం గనుటతోడనే చచ్చును. వెదురు కాచిన అనతి కాలముననే ఎండిపోయి మృతినందును. అనఁటి చెట్టు కాచి (గెలవేసి) పండుటతో మరణించునని భావము. వినాశకాల ఫలప్రదస్థితిం దెల్పుటకీన్యాయములు వాడుచుందురు.

అక్షతృతీయ — వైశాఖశుద్ధ తృతీయ. ఆంధ్రదేశపు ప్రాగ్భాగమునఁ గల సింహాచల క్షేత్రమున నృసింహదేవున కనుదినము పూయుచుండిన చందనమును కడిగి తీసివైచి, అభిషేకాదులొనర్చి తిరుగ చందనపుపూత ప్రారంభించెదరు. (గంధంఅమావాస్య చూడుఁడు). ఈ దినమున రాత్రి ప్రథమయామమున పునర్వసు నక్షత్రము సంభవించునేని పరశురామజయంతి యనెదరు. (పండుగలు, పర్వతిథులు, వ్రతదినములు చూడుఁడు).

అక్షపాదగౌతముఁడు — ఈ మహాపురుషుఁడు పదార్థ తత్వజ్ఞానమును దెల్పు న్యాయశాస్త్రము రచించెను. గౌతముఁడని యీతని పేరుండినను, అక్షపాదుఁడని పేరు ప్రసిద్ధిగల్గియుంట నిట్లు తెలియఁబడుచున్నవాఁడు. ఇది గొప్ప తర్కశాస్త్రగ్రంథము. అందు బోధింపఁబడిన యీతనిమతమునకు అక్షపాదమతమని వాడుకకల్గెను. (అక్షపాదమతము చూడుఁడు).

అక్షపాదమతము (నైయాయికశాస్త్రమతము) — న్యాయశాస్త్రమునకుం గర్త గౌతమ మహర్షి. ఈతని పాదమునం దొక కన్నుండుటం జేసి, అక్షపాదుండని పేరు కలదని చెప్పఁబడినది. ఈ గౌతముఁడు త్రేతాయుగమునందుండినవాఁడట. ఈమతమునకు కాణాద మతము లేక వైశేషికమతముతో పోలిక కలదు. ఈమతమున పరమేశ్వరుఁడు వేదములకు కర్త. జ్ఞానమయుఁడు (జ్ఞానమును స్వతస్సిద్ధముగ గల్గినవాడు). ఆత్మలకువలె నీశ్వరునకు పదార్థములతో మనస్సంయోగము కల్గి జ్ఞానోదయము కానక్కరలేదు. పుణ్యపాపముల కర్మఫలముల నాత్మల కొసంగుట మొదలగుగాగల సర్వకార్యములు నిర్వహించు నధికారి. అనగా నీశ్వరుఁడు సర్వనిర్వాహకుఁ డని భావము. అద్వితీయుఁడనియు, జగత్కర్తయనియు, శాశ్వతుఁడనియుం గూడ తలంపఁబడినది. దీనియందు జగత్తు పరమాణువులచేఁగల్పింపబడినది. ఇవి పృథ్వి, జలము, అగ్ని, వాయువులను నాల్గు భూతములయొక్క పరమాణువులు మార్పుజెందునవి నశించునవి కావుగాన, స్థిరములనియు, శాశ్వతములుగ నల్లియుండునవి గాన సత్యములనియు, అవి వేర్వేఱు రూపములనందుచు, వేర్వేఱు పేరులం బరగుచుండుంగాన, అట్టి నామరూపముల అవస్థయందు నశించునవి గాన మిథ్యయనియుం జెప్పఁబడినది. ఇంకనైదవభూతమగు ఆకాశము, పరమాణువులచే

రచింపఁబడినది కాదనియు, నశింపక ఎప్పుడు నొకేరీతి నల్లై యుండునదియనియుగాన, మిథ్య కానేరదనియు (సత్యమే ననియుం), జెప్పఁబడి నది. జగత్తు ఈ పంచభూతాత్మకమనియు, వస్తుతః సత్యముగను నామరూపతః మిథ్యగను చెప్పఁబడినది.

ఈమతమునం దాత్మ లనేకములు. అవి శరీర శరీరేంద్రియములకన్న వేఱుగనుండునవి. ఆత్మలు పునర్జన్మములం గల్గి ఒక శరీరమును వీడి వేఱొక శరీరమునకు పోవుటగా జన్మము నిర్వచింపఁబడి నది. ఆత్మలకు, తామొనర్చిన కర్మల ననుస రించి ఫలము లనుభవించుచుండుట చెప్పబడినది. పుణ్యకార్యాచరణము ఆత్మకు సుఖదాయక మనియు, ఉనికిమొక్క అంతము బాధానివారణ మనియుం జెప్పఁబడినది. మఱియు బదార్థతత్వ జ్ఞానముం బడసి, పదార్థ తత్వమునందు మనస్సం యోగము స్థిరపడి ధ్యానమూలముగ తన్ను తాఁ దెలిసికొనుటవలన నాత్మకు సుఖము గల్గు ననియు, పదార్థతత్వజ్ఞానమున మనస్సంయోగము కల్గు కతన జనించిన జ్ఞానమున, పాషాణమువలె అన్యచైతన్యరహిత నిశ్చలజ్ఞాన స్థిమితమునందుండు అవస్థయే, ఈమతమున మోక్షము. ఈశ్వరుఁడు పదార్థతత్వజ్ఞానము నెఱుంగగల్గు వాంఛ కల్గించు టకు ప్రేరేపకుఁడనియు కల్గినపిదపమనస్సంయోగ కారకుఁడనియు, పిదపగల్గు నిశ్చలతత్వమునకు తత్ఫలితముగ నగు మోక్షమునకు ఈ సర్వకార్య ములకు నిర్వాహకుఁ డనియు చెప్పఁబడినది. న్యాయశాస్త్రమతమునకు గౌతముఁడు రచించిన న్యాయభాష్యము ప్రధానగ్రంథము. ఇందైదధ్యాయములుకలవు. పిదప ఉదయనాచార్యకృత మగు కుసుమాంజలియు, మతగ్రంథములు. ఈ మతమునపదార్థతత్వజ్ఞానమును విమర్శించిరెుఱుఁగ నాల్గు ప్రమాణములును, పండ్రెండు ప్రమేయ ములును, ఐదుపదార్థములును వివరింపఁబడినవి.

ప్రమాణములు ౪- ౧. ప్రత్యక్షప్రమాణము, ౨. అనుమానప్రమాణము, 3. ఉపమానప్రమాణము, ౪. శబ్దప్రమాణము. ప్రమేయములు ౧౨- ౧. ఆత్మ, ౨. శరీరము, 3. శరీరేంద్రియములు, ౪. అర్థము, ౫. బుద్ధి, ౬. మనస్సు, ౭. ప్రవృత్తి, ౮. దోషము, ౯. ప్రేత్యము (ప్రాణము శరీరమును విడచినపిదప సంభవించెడి ప్రియతత్వము), ౧౦. భావము, ౧౧. ఫలదుఃఖములు, ౧౨. అపవర్గము. ఈ సంద ర్భమున ప్రమేయసిద్ధికి ప్రమాణ మత్యవసరముగ విధింపఁబడినది. అనగా ప్రమాణసిద్ధి స్పష్టముగ లేకున్న ప్రమేయసిద్ధి అంగీకరింపఁబడరాదని భావము.

ఈశాస్త్రమున వాదపక్ష, ప్రతివాదపక్షముల చర్చ జరపుటకుఁ గథయను సంజ్ఞ. కథత్రివిధము. తత్వనిర్ణయమే ఫలముగాఁగల్గిన కథకు వాదకథ యనియు, ఉభయపక్షములకు సాధనమైన కథ జల్పకథ యనియు, స్వపక్షస్థాపన లేక ఊరక అడ్డుదగులుచుండునటుల వాదించు కథ వితండ కథ యనియుం జెప్పఁబడినది. రాగద్వేషము లీమతమున దోషములుగ జెప్పఁబడినవి. ఇవి మోక్షప్రతిబంధకములు. అనాత్మ యగు శరీరమునందు ఆత్మ యను భ్రమ (బుద్ధి) కల్గుట రాగ మనంబడును. దీనికి మిథ్యాజ్ఞానమనియుం బేరు కలదు. ప్రతికూలములగువాని యందు జనించిన నిరభిలాష మొదలగు భావనలకు ద్వేష మని పేరు. ఇంకను ఇందు వివరింపఁబడిన ప్రవృత్తిద్వివిధము. పాపకార్యములందు వ్యాపించినది పాపప్రవృత్తి యనియు, సత్కార్యము లందు వ్యాపించినది పుణ్యప్రవృత్తి యనియు, ఇవి ఉచ్చనీచజన్మ లొసంగుననియుం జెప్పఁబడినది.

నైయాయికమతమున వాదసౌకర్యమునకు షోడశపదార్థములును, తత్వజ్ఞాన విచారణకు పంచపదార్థములును అంగీకరింపఁబడినవి.

నాదపదార్థములు ౧౬:- ౧. ప్రమాణము ఇది సాధనముకంటెను ఆయుధముకంటెను వేఱు కానిదియయ్యు యదార్థజ్ఞానము గల్గించునదిగ నిర్వచింపఁబడినది (ప్రమాణములు నాలుగు చూడుఁడు), ౨. ప్రమేయము- (ప్రమేయసిద్ధికి ప్రమాణబల మత్యవసరముగఁ జెప్పఁబడినది) (ప్రమేయములు పండ్రెండు చూడుఁడు). 3. సంశయము, ౪. ప్రయోజనము, ౫. దృష్టాంతము, ౬. సిద్ధాంతము, ౭. అవయవము, ౮. తర్కము, ౯. నిర్ణయము, ౧౦. వాదము, ౧౧. జల్పము, ౧౨. వితండ, ౧3. హేత్వాభాసము, ౧౪. ఛలము, ౧౫. జాతి, ౧౬. నిగ్రహస్థానము అనునవి. ఇంక మిగిలిన తత్త్వవిచారణకు వివరింపఁబడిన పంచపదార్థములను గూర్చి విచారింతము. అక్షపాదుని నైయాయికశాస్త్రమున నివియే కడుముఖ్యములు, ప్రధానములు. వీనిం గూర్చి వివరించుచో జాగరూకులై యుండు టత్యవసరము. ఇవి యైదును ద్రవ్యపదార్థములనియు, గుణపదార్థములనియు ద్వివిధములుగఁ జెప్పఁబడినవి. అందు ద్రవ్య పదార్థములు తొమ్మిది. అవి నవద్రవ్యములని చెప్పఁబడినవి. ౧. పృథ్వి, ౨. జలము, 3. వాయువు, ౪. అగ్ని. ఈ నాల్గుభూతములు పరమాణువుల కూడికలని చెప్పఁబడినవి. పరమాణువులు స్థిరములు, నాశముచెందనివి గాన సత్యములని చెప్పఁబడినవి. ౫. ఆకాశము- ఇందు పరమాణువులు లేవు. నాశముచెందునది (మిథ్య) కాదు. ఇదియు సత్యమని చెప్పఁబడినది. ఇవి యైదును పంచ భూతము లనంబడునవి. ౬. కాలము- ఇది మార్పు జెందునది కాదు. నశించునదియుంగాదు. కాన నిత్యము సత్యమని చెప్పఁబడినది. ౭. దిక్కులు- దిక్కులు ౧. తూర్పు, ౨. ఆగ్నేయము, 3. దక్షిణము, ౪. నైఋతి, ౫. పడమర, ౬. వాయవ్యము, ౭. ఉత్తరము, ౮. ఈశాన్యము, ౯. ఊర్ధ్వదిక్కు, ౧౦. అధోదిశ (క్రిందిదిక్కు). ఇంకను కొందర వాంతర దిశలంగూడ పేర్కొని యున్నారు. కాని ఇది లెక్కింపబడలేదు. దిక్కులు సత్యములే. ౮. ఆత్మలు- ఇవి అనేకములు. ఒకటితో నొకటి సంబంధము లేక వేఱ్వేఱుగ వేఱ్వేఱు శరీరములందుండునవి. ఇవి నిత్యములు, సత్యములు.

మనస్సు- ఇది నిత్యము, సత్యము నని చెప్పఁబడినది. ఇవి నవద్రవ్యములు లేక ద్రవ్య పదార్థములు.

౨. గుణపదార్థము- ఇది ఇరువది నాల్గు భేదములు కలది. ౧. రూపము (పైకిగన్పించు ఆకారము), ౨. రసము (రుచి), 3. గంధము (వాసన), ౪. స్పర్శము (తాకుట), ౫. సంఖ్య (లెక్కింపబడుట), ౬. పరిమాణము, ౭. పృథక్త్వము (వేఱుగనుండుస్థితి), ౮. సంయోగము (కలయిక, కలిసియుండు లేక కుదిరియుండు స్థితి), ౯. విభాగము (వేఱగుట, వేఱుగనగుట), ౧౦. పరత్వము (అన్యపదార్థముగనుండుస్థితి), ౧౧. అపరత్వము (స్వపదార్థముగనుండుస్థితి), ౧౨. గురుత్వము (బరువుగ లేక భారముగనుండు స్థితి), ౧3. ద్రవత్వము, (పలుచగను, ద్రవించుచుండుస్థితి), ౧౪. స్నేహము (మైత్రి, ఒకటితో నొకటి విరోధించని స్థితి), ౧౫. శబ్దము (ధ్వని), ౧౬. బుద్ధి, ౧౭. సుఖము, ౧౮. దుఃఖము, ౧౯. ఇచ్ఛ (కోర్కె), ౨౦. ద్వేషము (ప్రతికూలములగు వానియందు గల నిరభిలాష), ౨౧. ప్రయత్నము, ౨౨. ధర్మము (పద్ధతికి లోఁబడువిధి), ౨3. అధర్మము (పద్ధతికి లోఁబడక దాటుట), ౨౪. సంస్కారము, పూర్వవాసన లేక స్మృతి (జ్ఞాపకమునకు) కి సాధనమగు దానికి సంస్కారమని పేరు.

౩. కర్మపదార్థము.- ఇది యైదువిధములు. ౧. ఉత్క్షేపణము (ఎత్తుట లేక పైకి ఎగురుట), ౨. అవక్షేపణము (పడుట లేక క్రిందికిదించుట లేక పడద్రోయుట), ౩. ఆకుంచనము(వంచుట లేక వంగుట లేక ముడుచుకొనుట), ౪. ప్రసారణము (వ్యాపించుట లేక చాచుట లేక సాగుట), ౫. గమనము (నడచుట లేక జరగుట లేక పోవుట).

౪. సామాన్య పదార్థము- ద్వివిధము. ౧. పరసామాన్యము- (చేయుట, చూచుట, తినుట మొదలగునవి). ౨. అపరసామాన్యము- (గోత్వము, ఘటత్వము, వృక్షత్వము మొదలగునవి).

౫. సమవాయపదార్థము- ఇది ఒకే విధమని చెప్పఁబడినను కొందరు యైదు విధము లని యున్నారు. సమవాయమన నిత్యసంబంధమన్ని యర్థము. "ఘటము తెల్లగా నున్న" దను తఱి ఘటమునుండి తెల్లదనము వేఱుచేయఁబడజాలదు. అది నిత్యసంబంధమని ఎఱుంగునది. ౧. అవయవ అవయవులకు గల నిత్యసంబంధము ౨. జాతి-వ్యక్తులకు గల నిత్యసంబంధము. ౩. గుణ-గుణులకు గల నిత్యసంబంధము. ౪. క్రియ-క్రియావంతులకు గల నిత్యసంబంధము. ౫. నిత్యద్రవ్య విశేషములకు గల నిత్యసంబంధము. ఇవి యైదును అక్షపాదుని నైయాయిక మతమున దెల్పఁబడిన పంచపదార్థములు. వీనికిం గాణాదకృతమైన వైశేషికమతమున విశేషమనంబడు ఆరవపదార్థముం గూడ చేర్చియుండుట నా మతమునకు (ఆ ఆరవపదార్థము విశేషమనంబడిన పదార్థమునుండి) వైశేషికమతమని పేరయ్యెను.

అక్షయతిథులు — అమావాస్య తిథి యందు సోమవారమును, సప్తమితిథియందు ఆదివారమును, చతుర్దశితిథియందు మంగళవారమును సంభవించినతఱి, వానిని అక్షయతిథులనెదరు. ఇది జ్యోతిషశాస్త్రప్రసిద్ధము.

అక్షయతృతీయ — వైశాఖ శుద్ధ తదియ యందు కృత్తికరోహిణులు నక్షత్రములు సంభవించునేని, దాని నక్షయతృతీయ యని యెదరని స్కాందపురాణమునను, భవిష్యత్పురాణమునను చెప్పంబడినది. ఇందు దానములు శ్రేష్ఠము లందురు.

అక్షయనవమి — కార్తీకశుద్ధనవమి. వ్రతదినము. మఱియుఁ దీనిని కూష్మాండనవమి యనియు నందురు. (కూష్మాండనవమి, పండుగలు చూడుఁడు).

అక్షరములు — అక్షరములు ౫౦. నశింపనివని యర్థము. ఇవి పంచాశద్రుద్రరూపములని క్రియాసాగరము నందునను, సిద్ధాంతశేఖరమునను వివరింపఁబడినది. తొల్లి సర్గసంహారకాలమున సృష్టి యొనర్చు తలంపు పరమేశ్వరునకుఁ గలుగగనే పరమేశ్వరునియం దడఁగి యుండిన శక్తికి సంక్షోభముగలుగ, నాద ముత్పన్నమయ్యెను (ధ్వని). పిదపబిందువును, కలయుం గలిగెను. ఆనాదము తొలుదొల్త ఆద్యస్వరముగ 'అ'కారముగను, దానినుండి జన్యస్వరములుగ ఇ. ఉ. ఋ. స్వరములును కలిగెను. పిదప వీని వికారరూపములుగ ఆ. ఈ. ఊ. ౠ. ఌ. ౡ. లును ఏర్పడియెను. పిమ్మట మిశ్రస్వరములుగ అ+ఇ కలసి ఏ యయ్యెను. అ+ఉ కలిసి ఓ యయ్యెను. అ+ఏ కలసి ఐ యయ్యెను. అ+ఓ కలసి ఔ యయ్యెను. పిమ్మట బిందువుగ అనుస్వారము కల్గెను. పిదప విసర్గ (ః) కలిగెను. ఇక్కడికి పదునారు స్వరములి ట్లయ్యెను. వీనికి స్వరములనియు, ప్రాణులనియు పేర్లు. వీనిని అచ్చులనియు (అచ్ ప్రత్యాహార మధ్యాక్షరములు) నందురు. శక్తి

యొక్క పంచాంగ (పంచకర్మేంద్రియ) ముల నుండి యిరువదియైదు వర్గాక్షరములు కల్గెను.

క. ఖ. గ. ఘ. ఙ. (కవర్గము), చ. ఛ. జ. ఝ. ఞ. (చవర్గము), ట. ఠ. డ. ఢ. ణ. (టవర్గము), త. థ. ద. ధ. న. (తవర్గము), ప. ఫ. బ. భ. మ. (పవర్గము).

శక్తియొక్క సప్తధాతువులనుండి ఏడు (ధాతువులు) జనించెను. ధాతు అక్షరములు ౭. య. ర. ల. వ. శ. ష. స.

శక్తిప్రాణమునుండి "హ" కారము కల్గెను. వర్గధాతువులకు ఉభయాత్మకమై "క్ష"కారము కల్గెను. ఇట్లు వర్ణ, ధాతు, ప్రాణాక్షరములును, ఉభయాత్మకాక్షరమును మొత్తము ముప్పది నాల్గు వర్గములయ్యె. వీనిని హల్లు (హల్ ప్రత్యాహార మధ్యాక్షరము) లందురు. (భాషలవర్ణముల చూడుడు).

అచ్చులు పదునారును, హల్లులు ముప్పది నాల్గును కలసి ఏబదియక్షరము (వర్ణము) లయ్యెను. ఇవి పంచాశ (ఏబది మంది) ద్రుద్ర రూపములని వివరింపఁబడినవి. ఆరుద్రులపేరులను వివరింతుము. అక్షరముల కన్వయించు రూపములుగల రుద్రులపేరులు ౫౦ :- ౧. ఖడ్గేశ రుద్రుఁడు, ౨. బకేశరుద్రుఁడు, ౩. శ్వేతేశ రుద్రుఁడు, ౪. భృంగీశరుద్రుఁడు, ౫. భగలండేశ రుద్రుఁడు, ౬. ద్విరండేశరుద్రుఁడు, ౭. మహాకాళేశరుద్రుఁడు, ౮. భుజంగేశరుద్రుఁడు, ౯. పినాకీశ రుద్రుఁడు, ౧౦. దారుకేశరుద్రుఁడు, ౧౧. అర్ధనారీశరుద్రుఁడు, ౧౨. ఉమాకాంతేశ రుద్రుఁడు, ౧౩. ఆషాఢీశరుద్రుఁడు, ౧౪. ఛండీశరుద్రుఁడు, ౧౫. అత్రీశుఁడు, ౧౬. మీనేశుఁడు, ౧౭. మేషేశుఁడు, ౧౮. లోహితేశుఁడు, ౧౯. శిఖీశుఁడు, ౨౦. క్రోధేశుఁడు, ౨౧. ఛండేశుఁడు, ౨౨. పంచాంతకేశుఁడు, ౨౩. శివోత్తమేశుఁడు, ౨౪. ఏకరుద్రేశుఁడు, ౨౫. కూర్మేశుఁడు, ౨౬. ఏకనేత్రేశుఁడు, ౨౭. చతురాననేశుఁడు, ౨౮. అజేశుఁడు, ౨౯. శర్వేశుఁడు, ౩౦. సోమేశుఁడు, ౩౧. లాంగలీశుఁడు, ౩౨. సంవర్తకీశుఁడు, ౩౩. శ్రీకంఠేశుఁడు, ౩౪. అనంతేశుఁడు, ౩౫. సూక్ష్మేశుఁడు, ౩౬. త్రిమూర్తీశుఁడు, ౩౭. అమరేశుఁడు, ౩౮. అర్ఘీశుఁడు, ౩౯. భారభూతేశుఁడు, ౪౦. అదితీశరుద్రుఁడు, ౪౧. స్థాణీశుఁడు, ౪౨. హరేశుఁడు, ౪౩. ఝంటీశుఁడు, ౪౪. భౌతికేశుఁడు, ౪౫. సద్యోజాతేశుఁడు, ౪౬. అనుగ్రహేశుఁడు, ౪౭. అక్రూరేశుఁడు, ౪౮. మహాసేనేశుఁడు, ౪౯. లకులీశరుద్రుఁడు, ౫౦. శివేశరుద్రుఁడు.

అక్షరవర్ణములు, వానిధ్వనులు

(Alphabet)తొల్లింటి నాగరాక్షరము లనేక మార్పులనుజెంది, ఇంచుమించు పూర్వాకారము లం గోల్పోయినవని ఎరుంగుదుము. నాగరాక్షరము లేబదియు, రుద్రచిహ్నములని చెప్పబడినవి. ఆంధ్రాక్షరములు వాటి ననుసరించినవే గాని, కొంచెము భేదము పొలైనవి. ౙ, ౘ అక్షరములు పిదప కల్పింపబడి చేర్పఁబడినవి. 'ళ' అక్షరమును నవీనమే. నాదమునుండి తొలుత అకారము పుట్టెననియు, అది ఇ. ఉ. ఋ. లుగ పరిణమించెననియు, వీని వికారరూపములుగ ఆ. ఈ. ఊ. ౠ. ౡ. కల్గెననియు చెప్పఁబడినది. పిదప అ. + ఇ. అక్షరములు కలసి ఏకారముగ నయ్యెను. (ఆంధ్రమున హ్రస్వపు 'ఎ' చేర్పంబడెను). అకారమును, ఉకారమును కలసి ఓ. యయ్యెను. (ఆంధ్రమున హ్రస్వపు ఒ. చేర్పంబడెను). అ. + ఏ లుకలసి ఐ. వర్ణమాయెను. అ. + ఓ. లు కలసి ఔ. వర్ణమాయెను. అనుస్వారము (సున్న) ను విసర్గయు నట్లే కల్గినవి చేర్పఁబడెను. పరమేశ్వ

రుని శక్తి నుండి పంచవర్గాక్షరములు కల్గెను. అనగా కవర్గ, చవర్గ, టవర్గ, తవర్గ, పవర్గాక్షరములని భావము. ఇవి క. ఖ. గ. ఘ. ఙ. యనియు, చ. ఛ. జ. ఝ. ఞ. యనియు, ట. ఠ. డ. ఢ. ణ. యనియు, త. థ. ద. ధ. న. యనియు, ప, ఫ, బ, భ, మ యనియు నెఱుంగునది.

ఇటులనె శక్తియొక్క సప్తధాతువులనుండి య, ర, ల, వ, శ, ష, స యని పల్కు సప్తవర్ణములును, శక్తిప్రాణమునుండి హకారమును కల్గెను. ఉభయాత్మకమగు క్షకారమును కల్గెను. అనగా అంగమునుండి కల్గిన కకారమును, ధాతువునుండి కల్గిన షకారమును, "క్ష" యగుట నది ఉభయాత్మక మనంబడెను. ఇత్తెరిని ఆంధ్రాక్షరములలో 'ర' వర్ణసంబంధమున శకటరేఫ (బండి-ఱ) యొకటి యేర్పడి ఆంధ్రాక్షరములకు చేర్పఁబడినదని చూపింపఁదగినది. ఇంక అరబ్బీ అక్షరవితతియందు అలీఫ్, బె, పె, తె మొదలగు అక్షరములు కలవు. ఇందు 'ఖై' వర్ణమొకటి అధికము. అరవభాషయందు అట్టిదే 'ష' అక్షరమొకటి యధికముగ నున్నది. అక్షరము లన్నియు వేఱ్వేఱు ధ్వనులం దెల్పుచు మాటలుగ వల్కుటకు వీలుగల్గించునవిగ నుండును. గ్రీకుభాషయం దక్షరములలో మొదటి రెండక్షరములగు ఆల్ఫా, బీటా యనంబడు వానినుండి ఆల్ఫబెట్ (Alphabet) అనంబడి, అది ఆంగ్లవర్ణవితతికి పేరయ్యెను.

ఆంగ్లాక్షరవితతి కొన్నివిషయములందు లాటిన్ తెగలోనిదిగఁ జెప్పవలసియున్నది. అచ్చక్షరములను ఇంగ్లాండుసీమలందు రోమన్ టైపు అని ఇంకను అనుచుండుట కలదు. వ్రాత అక్షరములు, నవీనకల్పితములు. అచ్చక్షరములందు కేపిటల్సు అనంబడునవి రోమనుల అచ్చక్షరముల పోల్కిం గల్గియె యుండును. గ్రీకులక్షరములు తొల్లింటి ఫోనీషియన్ (Phoenician) వ్రాతలనుండి రూపము లందినవనియు, అది చాలా పురాతనపు సంగతి యనియు, ఛాలెయిస్(Chaleis) నందు వాడఁబడిన (Euboca) వానిపోల్కిగ గ్రీకు అక్షరవితతి యుండుననియు, క్రీ. వె. ఎనిమిదవ శతాబ్దారంభమున ఇటలీదక్షిణసీమలకు వలస పోయిన గ్రీకువారివలన నట వాడుకలోనికి తేబడి యుండుననియు, క్రీ. వె. ఐదవశతాబ్దమున సెంట్ పాట్రిక్కుమహాత్మునిచే దక్షిణపరాసుసీమలకు ఐరిషుఅక్షరవితతి గొంపోవఁబడినదనియు నూహింపఁబడుచున్నది.

అక్షరసమామ్నాయము — లిపి చూడుఁడు.

అక్షలింగనగరము— ఇప్పటి హనుమకొండ. ఇప్పటి నైజామురాజ్యములోని అనుమకుందపురము (హనుమకొండ) న కొకప్పుడీ పేరుండెను. త్రిలింగదేశములోనిది. ఇట నుండు ఒక పెద్ద శివలింగమునుండి ఈపేరు గల్గినదట. ఏకశిలానగరము. (తెలింగానాదేశముచూడుఁడు.)

అక్షాభూరిగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

అక్షితగోత్రము — కుండినగణము చూడుఁడు.

అక్షిపత్రన్యాయము — అక్షిపత్ర మన కంటిగ్రుడ్డు అని యర్థము. అతిసున్నితమును సూక్ష్మగ్రాహిత్వము గల్గియుండుంగాన, అట్టి పరిస్థితులం దీ న్యాయము వర్తించెడిని.

అక్షేత్రయము — ౧. కామాక్షీదేవి, చెంగల్పట్టుజిల్లా కంచీపురమునందు; ౨.మీనాక్షీదేవి, మధురజిల్లా మధుర (దక్షిణ) యందు; 3. విశాలాక్షీదేవి, ఉత్తరహిందూస్థానమున సంయుక్తరాష్ట్రములలోని (కాశీ) బనారస్ నందు.

అక్షుఁడు — రావణభూపతి కుమారుఁడు. ఆంజనేయునిచే నిహతుఁడైనవాఁడు.

అక్షేత్రే బీజముత్సృష్ట మన్తరైవ వినశ్యతి — పంట కనుకూలించని భూమి యందు నాటిన విత్తనము మధ్యనే నశించెడిని.

అక్షోభ్యముని — విశిష్టాద్వైతమత సన్యాసి, విద్యారణ్యుల సమకాలికుఁడు. ఒకతరి విద్యానగరమున (ఆంధ్ర కర్ణాటక సామ్రాజ్య రాజధాని) బుక్కభూపాల సమక్షమున వీరికి మతవాదము కల్గెనట. వేదాంత దేశికలు చూడ నేగి, "అసినాతత్వమసినా పరజీవప్రభేదినావిద్యారణ్య మహారణ్య మక్షోభ్యముని రచ్ఛినత్" నుడివిరట. ఎవరు జయించినదీ, నిదర్శనములు కానరావు. విశిష్టాద్వైతుల గ్రంథములందు అక్షోభ్యమునియే జయించెననియు, అద్వైతుల మతగ్రంథములందు "అక్షోభ్యాంక్షోభయామాస విద్యారణ్యో మహామునిః" అని చెప్పఁబడినది. అద్వైతులే జయించిరని చెప్పుచున్నారు. నిజమున కత్తరి నెవరు జయమందినది తెలియకున్నది.

అక్షౌహిణి ఇది భారత ప్రసిద్ధము. యుద్ధసైన్య సంఖ్య. రథములు ౨౧౮౭౦, ఏనుఁగులు ౨౧౮౭౦, గుఱ్ఱములు ౬౫౬౧౦, కాల్బలము అనగా సైన్యము ౧౦౯౩౫౦.

ఆంకోరు నగరము — (Angkor Ruined City) — తొమ్మిదవ శతాబ్ది కాలమున నుండియుండిన పురాతన పట్టణములలో నొకటిగ చెప్పఁబడిన ఆంకోరునగర మిప్పుడు పాడుదిబ్బయై త్రవ్వఁబడుచు ఫ్రెంచి కొచ్చిన్ చీనా దేశమునందు కాంబోడియాయం దున్నది. కాంబోడియా ఫ్రెంచి ప్రభుత్వపు ప్రొటెక్టరేటు.

అది కాంబోడియా (తొల్లింటి కాంబోజ) దేశపు రాజుల వైభవమును దెల్పుచుండును. అది వేయి సంవత్సరములు రాజధానియై భవము ననుభవించినతావు. పట్టణముంజుట్టి ౩౬౦ అడుగుల వెడలుపుగల కందకము కలదు. కోట గోడలు శిథిలమై ఐదు ద్వారములు, బురుజులు కన్పించుచున్నవి. గొప్ప దేవాలయమును, ఊరికి నడుమగ రాజనివాస భవనపు పాడునుం గాననగును. అనేక గొప్ప విగ్రహములు కన్పట్టెడిని. ఇది చతురస్రమైనది. కొన్ని చక్కని విగ్రహములు పారిస్‌నగరముకుం గొంపోవఁబడి యున్నవి.

ఆంగీరస గోత్రము — కణ్వ ఉపగణము చూడుఁడు.

ఆంగీరసనక్షత్రము లేక గోళము- నక్షత్రములు భారతీయులు గుర్తించినవి చూడుఁడు.

ఆంగీరస గోత్రము — శిష్టుకరణములవి. (శిష్టుకరణములు చూడుఁడు.) వీరికి ప్రధానర్షి ఆంగీరసుఁడనియు, ప్రవరరూపము ఆంగీరస, ఆయాస్య, గౌతమ యనియు, వీరిలో కొందఱకు వాగీశ్వర, సగంగీరస, ఉపగోత్రము లని చెప్పఁబడినది. శిష్టుకరణములలో ౧. అనంత పట్నాయకునివారు, ౨. కంటిమహంతివార్లు,

౩. కళ్లేపల్లివారు, ౪. జగుమహాంతివారు, ౫. నాగుమహాంతివారు, ౬. నారాయణమహాంతి వారు, ౭. సౌపడావారు, ౮. పట్నాయకుని వారు, ౯. పెదపెంకివారు, ౧౦. పాట్నారి వారు, ౧౧. మక్కువవారు, ౧౨. మండవ కుంటివారు, ౧౩. రఘుపాత్రునివారు, ౧౪. ఉరిటివారు, ౧౫. సంతపురిటివారు అను ఇంటిపేళ్లు గలవారీగోత్రజులైయున్నారు.

ఆంగిరసమహర్షిసంతతి (వంశావళి) — వీరు స్వసంతతివారు. అనఁగా అగ్నితత్వ సంబంధము కల్గినవారుకారు.

ఆంగీరసమహర్షి. ౪.

బృహస్పతి. భార్య తార. ౪-౧

కచుఁడు

కుమారై యోగసిద్ధి. వసువగు ప్రభావసుని భార్య. కుమారుడు విశ్వకర్మ. ౪/౨

ఉతథ్యుఁడు. భార్య మమత. ౪-౩

దీర్ఘతముఁడు. భార్య ప్రద్వేషిణి. ౪-౩/౧

భరద్వాజర్షి. ౪-౩/౨.

గౌతమ మహర్షి. భార్య అహల్య. ౪-౩/౨.

ద్రోణాచార్యుఁడు. భార్య కృపాదేవి. ౪-౩-౨/౧

శతానందుఁడు. ౩

అశ్వత్థామ చిరంజీవి. ౪-౩-౨/౨

శరద్వంతుఁడు లేక సత్యధృతి. ౪.

కృపాచార్యుఁడు చిరంజీవి. ౫.

ఆంగీరసుఁడు — (అంగిరస మహర్షి) బ్రహ్మమానస పుత్రులలో నొకఁడు. ఈతని కాంగీరసుఁడనియుం బేరుకలదు. పుత్రులు- బృహస్పతి, ఉతథ్యుఁడు అనువారలు. బృహస్పతి ఇతనికి అగ్నిత్వము కల్గినప్పుడు పుట్టిన పుత్రుఁడనియుం గూడ కాననగుచుంట స్పష్టముగా దెలుపవీలుగానున్నది. కుమార్తెయోగసిద్ధి. ఈమె అష్టవసువులలో నొకఁడగు ప్రభావసుని భార్య. ఈప్రభావసు యోగసిద్ధుల కుమారుఁడే విశ్వకర్మ. ఆంగీరసుఁడు అగ్నియైన వెనుక కల్గిన సంతానముంగూర్చి అగ్ని చూడుఁడు.

అగ్నియొకతరి దేవతలతోఁ గలహించి వెడః పోవ నంగిరసున కగ్నిత్వ మొసంగిరి. కొంత కాలమున కాదియగ్ని మఱలిరా నాతనిఁ బ్రథమాగ్నిం జేసి యాంగిరసు నాతనికిఁ బుత్రుగా నిలిపిరి. అట్టితరి యగ్నిసారూప్య కాలమున శివ యను పేరుగల భార్య వలన నాంగిరసాగ్నికి నగ్నిస్వరూపులైన యేడుగురు పుత్రులును యేడుగురు పుత్రికలు నుద్భవించిరి. (అగ్ని - అగ్ని జిహ్వలు చూడుఁడు). మఱియు నిక్ష్వాకు సంతతిలోని ఉల్ముకుని కుమారుఁడ కాంగీరసుఁడని పేరుకలదు. అతని భార్య పేరు స్మృతి జ్యేష్ఠ సోదరుఁడు అంగుఁడు.

ఆంగ్ల దేశపుసామెతలు అందఱితోను గుసగుసలాడువాఁ డపాయకరమైనవాఁడు; అద్దాలతలుపులున్న ఇండ్లలో వసించువారితరులపై రాళ్ళు రువ్వరాదు; అధికారమున కంతా హక్కేగాని అన్యాయ మేమిటి? అప్పు లేకుండిన నపాయమే యుండదు; అబద్ధము, అప్పు వీపుపై నెక్కి స్వారీచేయవలసినవే; అభ్యాసము ఆరిందాతనమునకు దారి; అసందర్భపుకారణములు నుడువుటకన్న ఊరకుండుట ఉచితము; అసలుమానుటకన్న ఆలస్యముగనైన నొనర్చుట మంచిది; అసూయాపరుఁ డందఱికిని చెడ్డవాఁడేగాని తనకుతా బాధకుఁడు; ఆత్మస్తుతి శిఫారసు కానేరదు; ఆపేక్ష లేకపోతే అన్నీ తప్పులే; ఇతరులు నీకేమి చేయఁగోరుదురో అదే వారికి నొనర్పుము; ఇనుము ఎఱ్ఱగా కాలియున్నప్పుడే సాగఁగొట్టవలయును; ఊహాపోహ లెక్కువ యైనచో నుధృత ముండదు; ఎంతపెద్దచెట్టున కంత పెద్దపాటు; ఎగరగల్గితే ఉత్సాహంతోడనే యుండును; ఎవ్వరి కష్టకాలమున వారికి ముందాలోచన తోఁచదు; ఏకాభిప్రాయులైనవారెవ్వరైనా మిత్రులే; ఒకఅబద్ధము చాలఅబద్ధాలకు దారితీయును; కుక్కకు తనగుమ్మములో కావలసినంత బలము; గాడిదకు తనకూత శ్రావ్యమే; గాలివానకుం బిదప కావలసినంత విశ్రాంతి; చక్కగాఁ బ్రారంభించుట సమంజసమైనను చక్కగా ముగించుట చాల శ్రేష్ఠము; చక్కగా ముగిసిన వన్నియు చాలాబాగా జరిగినవే; చెడినపనిని తిరిగి రెండు సార్లు చేసియైనఁ సాధింపవలయును; చేసిన తప్పు చేయలేదని బుకాయించుట రెండు తప్పులు చేయుటవంటిది.

జ్ఞానము శక్తివంటిది; తెలియని సంగతులకు ఆచారమే కర్తవ్యము; తేనెటీగకు తీరుబడి లేని పని; దుబారా లేకున్న ఇబ్బందియు నుండదు; ధైర్యసాహసములు ఉన్నచోట అదృష్టముగూడ నుండును; నాల్గునేత్రములు రెంటికన్న బాగా చూడఁగలవు; నేఁడు చేయఁగల్గినది రేపటికుంచకుము; పగసాధించుట భరించి అనుభవించుటకన్న తక్కువే; ప్రతిదీపము వెన్కను క్రీనీడే ఉండును; ప్రతిమనుష్యునకు నేదో యొకటి లోపమే; పనినేర్పు లేనివానికి పరికరము లనుకూలింపవు; పంట లెక్కువమైనకొలదీ బాధ్యతలూ ఎక్కువే; పరిశ్రమలేనిది ఫలము ఉండదు; పెద్ద ఉపన్యాసము లిచ్చేవారు పెద్దపనులు చేయఁజాలరు; పేరుప్రసిద్ధి అయినపిదప పరున్నాసరే పని జరుగుతుంటుంది; బద్ధలైన గంట బాగుగా వాగనేరదు; బుద్ధిలేనివానికి సగముపనిలో ఏదీ చూపకూడదు; మంచిమాటలకు వ్యయముండదుగాని విలువయుండును; మంచిమార్గమునకు మఱలుట మఱియొక మంచికే; మంచిపేరు సంపాదించుటకును గష్టపడవలెఁగాని, పోగొట్టుకొనుట సులభమే.

మాటలు ఆకులవంటివి, చేతలు ఫలములవంటివి; ముసలికుక్కలు ఊరక మొఱగవు; మూఢులు, మూర్ఖులు న్యాయవాదులను బాగుజేయువారు; మెరసిన వన్నియు వజ్రాలుగావు,

పచ్చని దంతయు బంగారము కాదు; రక్తము నీటికన్న చిక్కగ నుండునది; రాకుండగనే జాగ్రతపడుట వచ్చినపిదప కుదుర్చుకోవడంకన్న చాల శ్రేయస్కరమైనది; రాఁగల అపాయము ముందుగా గ్రహింపఁగల్గిన, సగము అపాయము తప్పినట్టే; రాయి యెల్లప్పుడు దొర్లుట అరగిపోవుటకే; రెండు నలుపులుకలిసినా ఒక తెలుపు కానేరవు; లోతునీరైతే నిశ్చలముగా నుండవలసినదే; వజ్రమును భేదించుటకు వజ్రమే కావలయును; విద్యాధిక్యతకడ వివేకము, అవివేకముకూడ నుండవచ్చును; విరుగుటకన్న వంగుట శ్రేయము; సలహామంచిదయినచో నెవ్వరు చెప్పినదైననేమి? సాహసములేనిదీ ఏపనీ జరుగదు; స్నేహితుఁడుకసిరిన కసురు వైరి నమస్కారముకన్న శ్రేష్ఠము; సోమరిపోతు అడుక్కొని తినేవానికిఁ దమ్ముఁడు వంటివాఁడు.

ఆంగ్లదేశములందు నావికాదళ సైన్యము — వీనికి Senior Service అనియు, భూసైనములకు Junior Service అనియుం బేర్లు. ఆంగ్ల జాతీయతఁగల్గిన కాలము నుండియు ఆంగ్ల సైనికదళము, ఆంగ్ల నావికాదళము కల్గియుండినట్లుచెప్పుదురుకాని, రెండును సమానస్థితులందుండియుండలేదు. నావికాసైన్యములు ప్రభుత్వమునకుఁజెందియుండి జాతీయ సైనికవర్గముగ పరిగణింపఁబడుచుండెడిది. ఇంక భూసైన్యములు ఆంగ్లభూపతులకు సామంతరాజులుగ నుండిన ప్రభువుల (Lords) కుంజెందిన దేశరక్షణమున కుపయోగింపఁబడుచుండెడివి.

క్రీ. వె. పదునేడవ శతాబ్ది మధ్యకాలము వఱకు ఆంగ్లజాతీయసైన్యము లనునవి యేర్పరుపఁబడిన జాడలు దేశచరిత్రలందుఁగానరావు. పిదప మఱియేబది వత్సరములకు సైన్యార్థ పరిస్థితుల నంది వృద్ధినందినవి. Royal Dock Yards సైనికపు టేర్పాటుకు మున్నొక శతాబ్దమునకు పూర్వకాలముననే యుండినట్లు కొందఱు నిదర్శనములం గనిపెట్టియున్నారు. కాన నాంగ్లసీమలందు సీనియర్ సర్వీసు (Senior Service)అని నావికాదళ సైన్యములకును, జూనియర్ సర్వీస్ (Junior Service) అన భూమిపై యుద్ధమొనర్పగల కాలిబంట్ల పటాలములకును వాడుకయయ్యెను.

అంగ్ల భాషయం దక్షరముల వాడుక — A అక్షరము ౮౫ సార్లు వచ్చుతరి B ౧౬ సార్లు వచ్చును, C ౩౦, D ౪౪, E ౨౦, F ౨౫, G ౧౭, H ౬౪, I ౮౦, J ౪, K ౮, L ౪౦, M ౩౦, N ౮౦, O ౮౦, P ౧౭, Q ౫, R ౬౨, S ౮౦, T ౯౦, U ౩౪, V ౧౨, W ౨౦, X ౪, Y ౨౦, Z ౨ సార్లువచ్చును. ఇది కేవలము అంచనాలెక్కయని చెప్పకనే తెలియుచున్నది. ఇది సరియగుతరి, ఇన్ని అక్షరములు వాడఁబడిన పదజాలమున ౧౦౬౯ అక్షరము లుండవలసి యుండును. అనఁగా ౧౦౩౯ యక్షరములు ఉపయోగించి వ్రాసిన (ఆంగ్ల) వ్రాఁతయందీ యక్షరము లించుమించు నిన్నేసియుండునని ఎఱుంగవలసియుండును.

ఆంగ్లభాషా సుప్రసిద్ధోక్తులు — ప్రసిద్ధులగువారి ఉక్తులు, అనుభవముగలవారి ఉక్తులు, గొప్పగొప్ప విద్యలంజదివి నేర్చినవారి ఉక్తులు ఇతరుల మనస్సులకు నాటినవి. అవి కలకాలమేగాక తరతరములుగ వాడుకయందు నిలచియుండెడిని. అట్టివి రానురాను ప్రసంగములందు కాలానుగతముగ దృఢపరిచయమంది సామెతలవంటివియే యగుచున్నవి. ఆంగ్లభాషయందలివైనను దాని సహవాసము తరుచుగ గలిగియున్న యాంధ్రులకును ఉపయోగకరములే గాన అంధ్రవిజ్ఞానమున జేర్పఁదగినవియే. వాని నాంగ్లాక్షర వర్ణక్రమమున వివరించుచున్నాము

ఆంగ్లమీటియారోలజీ మేరకు దశముఖ్య మేఘములు – మీటియారోలజీ కళ వాతావరణ పరిస్థితులు, మాన్సూను వర్షపు గాలులు, విజిబిలిటీ (దృశ్యలక్షణములు) మేఘముల స్థితి, గాలి ఒత్తిడి, ధృతములు మొదలగువాని తెల్పును. వీనింబట్టి ఫోరుకేస్టులం దెల్పుచుందురు. ఇది ప్రాత్యాశ్చకళ గాన ఐరోపాదేశములం దాయాభాషలలో వ్రాయఁబడియున్నది. భరత దేశమునందు ఆంగ్లమీటియారోలజీ శాస్త్రమే వాడుకయందున్నది. అందు వివరింపఁబడిన మేరకు, ఆకాశమునందెత్తున నేర్పడు మేఘములు, హైక్లౌడ్సు(high clouds) (medium clouds) అనియు, లోక్లౌడ్సు (low clouds) అనియు త్రివిధములు. అందు హైక్లౌడ్సు త్రివిధములుగను, మీడియమ్ క్లౌడ్సు ద్వివిధములుగను, లోక్లౌడ్సు పంచవిధములుగను మొత్తము దశవిధ మేఘకూటములని చెప్పంబడినవి. ఈసందర్భమున మేఘకూటములం గూర్చి ఇంచుక స్పష్టపర్చుట సమంజసము. ఇవి ఆకాశమునం దాయా ఎత్తుప్రదేశముల గాలిలోఁ దిరుగుచు చేరుకొని, కలసిన మేఘముల సముదాయము. వానియాకారములు మొదలగునవి ముందు వివరింపఁబడును. అట్లు కూడిన మేఘములు ఆ ఎత్తునుండి కదలి రూపమును గోల్పోవుతరి వాని నామములంగూడ గోల్పోవుచుండును. ౧. సిర్రస్ హైక్లౌడ్, (cirrus high clouds) సముద్రపు నీటిమట్టముపై ౩౦౦౦౦ మొదలు ౪౦౦౦౦ అడుగుల ఎత్తున నేర్పడు మేఘము. ఆకారమున పక్షి ఈకెలం బోలియుండునది. దీని సంబధముననే కొంచెము పలుచనగ గట్టులవలె వరుసలం దీర్చియుండు మేఘపఙ్తులను Bands of cirrus అనియు, Mares tails అనియుఁ గూడ వాడుటకలదు. పరిశీలకులివి హైక్లౌడ్సుగ నుండియు సముద్రపు మట్టముపై నైనమైళ్లు లేక ౨౫౪౦౦ అడుగుల ఎత్తునఁ దఱచుగ నేర్పడుచుండునను చున్నారు. సూర్య చంద్రులం జుట్టి కన్పట్టు దూరపరివేషముల కీమేఘములే కారణమనియు, ఈమేర్సుటెయిల్సు మేఘములందు చిన్న చిన్న మంచు ముక్కలు ఏర్పడి, అందు నిలచియుండునవియుఁ గూడఁ దెలియుచున్నది.

ఇంకను ఈ Bands of cirrus మేఘపఙులు కొంత కిందికిఁ దిగి ఆయాకారము ననే ఎక్కువ యందముగ నొక్కొకతరిఁ గన్పట్టుననియు, అత్తరి దానికి Speckled అని పేరనియు, ఆ యాకారమునం దింకను మారి, భేదరూపమున మేర్సుటెయిల్సుకన్నను కొంత దిగువగ నొక్కొకతరిఁ గన్పట్టుననియు, దానికి Mackerl cloud అని పేరనియుఁ జెప్పంబడినది.

(౨) సిర్రస్ స్ట్రేటస్ హైక్లౌడ్ (Sirrus Stratus High Cloud) సముద్రపు నీటిమట్టముపైని, ౨౩౦౦౦-౩౩౦౦౦ అడుగుల ఎత్తు వరకు నేర్పడుచుండును. ఆకారమున నీమేఘకూటము, దూదిపింజలవలె నుండెడిని. ఇది గన్పట్టుట Fair weather ను గల్గించి, ఆరోగ్యవంతపు గాలి వీచుటకు సూచకములని చెప్పఁబడినది.

(3) సిర్రో కమ్యులస్ హైక్లౌడ్ (Sirro-cumulus High Cloud) సముద్రపు నీటిమట్టముపై, ౨౩౦౦౦ మొదలు ౨౫౦౦౦ వేల అడుగుల ఎత్తున నేర్పడు మేఘకూటము. ఆకారమున నిది దూదిబంతులవలెను, పక్షియీకలవలెను, ఒక్కొకతరి ముద్దలుముద్దలుగను గన్పట్టుచుండెడిని. ఈమేఘదృశ్యము Fair weather నకును, Healthy Wind నకును సూచకమని చెప్పంబడినది. ఈమేఘములే సూర్యచంద్రులం జుట్టి యప్పుడప్పుడు గన్పించుచుండు చేరువగుడుల (Short Halo) గల్గించునదిగ జెప్పం

బడినది. మఱియు నీమేఘకూటమి సంబంధమే యగుచు నించుక భేదాకారము గలదానిని (మేఘమును) Dappled Cloud అనియెదరు గాని, దీనిం గూర్చి యభిప్రాయభేదములు కల వందురు.

(౧) ఆల్టోక్యుమ్యులస్ మిాడియమ్ క్లౌడ్ (Alto-cumulus Medium Cloud) ఇది సముద్రపు నీటిమట్టముపైనుండి ౧౩౦౦౦ మొదలు ౨౦౦౦౦ అడుగుల ఎత్తున ఆకసమునం దేర్పడు మేఘకూటము. అకారమున పెద్ద దూది పింజలంబోలిన పొడవువరుసలుగను, అచ్చటచ్చట గుంపులంబోలి గన్పట్టుచుండు మేఘము. బూడిద వర్ణము (Grey Colour) తో సంచులందు తెల్లగ నుండును. ఉదయమునకుఁబిదప తొమ్మిది గంటలనుండి అపరాహ్ణమువఱకు నేర్పడుచు గన్పించుచుండెడిని. ఒక్కొకప్పుడు సూర్య చంద్రులం జుట్టి కన్పట్టు సమిాప పరివేషము (చేరువగుడు) లం గల్గించునదిగ చెప్పఁబడినది.

(౨) ఆల్టోస్ట్రేటస్ మిాడియమ్ క్లౌడ్ (Alto-Stratus Medium Cloud). ఇది సముద్రపు నీటిమట్టముపై ౧౦౦౦౦ మొదలు ౨౦౦౦౦ వేల అడుగుల ఎత్తుననేర్పడి గన్పట్టుమేఘము. ఆకారమున బూడిదవర్ణమున అచ్చటచ్చటను, అచ్చటచ్చట పలుచగను మబ్బుఁగ్రమ్మి ఆకాశ మున వ్యాపించి మూసివేయుచుండునది. ఉదయ మొన్మిదిగంటలనుండి పండ్రెండు గంటలవఱకు నేర్పడుచు గన్పట్టుచుండెడిని. దీనిగాలి ఆరోగ్య వంతముకాదని చెప్పఁబడినది.

(౧) స్ట్రాటోకుమ్యులస్ లోక్లౌడ్ (Strato-cumulus Low Cloud). సముద్రపు నీటి మట్టముపై ౬౫౦౦ మొదలు ౧౩౦౦౦ అడు గుల ఎత్తుననేర్పడి గన్పట్టుమేఘము. ఆకారమున నిది ఏకిన దూదిరూపముగలది. గడులంబోలి పొడవుగట్టులను పోలియు, పలుచని బూడిదరంగు (Grey Colour) బంతులంబోలియు, ఎచ్చుతగ్గు గుబురులంబోలియు శరీరాకారములం గల్గి తరుచు సాయంతనమునుండి రాత్రియం దేర్పడి కన్పట్టు మేఘము. దీనిగాలి ఆరోగ్యవంతము కాదందురు. ఈమేఘమేర్పడినతరి నొక్కొకప్పుడు పెనుగాలి వీచి కురువనున్న వర్ష ముంబోగొట్టును. ఈ మేఘ కూటమి చల్లగాలి తగులుటతో నుదయము లందునను, వర్షము గురిసిన పిదప చల్లఁదనము నందు కూడ నేర్పడునందురు.

౨. క్యుమ్యులస్ లో క్లౌడ్ (Cumulus Low Cloud) సముద్రపునీటిమట్టముపై ౩౦౦౦ మొదలు ౧౦౦౦౦ అడుగులవఱకు నాకాశమునం దెత్తున కూడ గన్పట్టు మేఘము. ఆకారమున నల్లని పెద్దకొండలవలె వరుసలందీర్చి అంచులందు తెలుపుగలమేఘము. సాధారణముగ ఉదయము తొమ్మిది గంటలనుండి సాయంకాలము వఱకు నేర్పడి గన్పట్టుచుండెడిని. ఇవి Fair weather నకును, Healthy Breeze నకును సూచక ములని చెప్పంబడినది. ఒక్కొకతరి నీమేఘ ములు Cumulus nimbus గా మారిపోవుట యుం గలదు. అత్తరి చినుకులు పడుటయు వర్షించుటయు సంభవించెడిని. ఒక్కొకతరి పొగమంచు కల్గెడిని. (కుమ్యులస్ నింబస్ చూడుఁడు).

3. కుమ్యులోనింబస్ లో క్లౌడ్ (Cumulo nimbus Low Cloud) సముద్రపు నీటిమట్ట ముపై ౧౫౦౦ మొదలు ౩౦౦౦ అడుగుల ఎత్తున నాకసమునం దేర్పడి కన్పట్టు మేఘము. ఆకారమున నిది ఎత్తగు కొండలవలె క్రిందిభా గము నలుపు, పైభాగము తెలుపురంగులం గల్గి, చల్లగాలి వీచుటతో చినుకులుగాని, వర్షము గాని, పొగమంచుగాని కల్గించును. ఈ మేఘము

దూదిపింజల (Cotton wool) వలెను, ఫ్యాక్టరీ చిమ్నీ (పొగగొట్టము) ల నుండి పైకివెడలు రాశులవంటి పొగనుబోలు రంగుగ నుండుటయుం గలదు. (కుమ్యులస్ లో క్లౌడ్ చూడుఁడు.) ఇది ఉఱుములం గల్గించు మేఘముగాన, థండర్ క్లౌడ్ అని పేరందియున్నది

౪. నింబస్ లో క్లౌడ్ (Nimbus Low Cloud) సముద్రపునీటి మట్టమునకు ౧౫౦౦ మొదలు ౬౫౦౦ అడుగుల ఎత్తున నాకసమునం దేర్పడి గన్పట్టు మేఘము. ఆకారమున ననేక పొరలం గలిగి, చీఁకటివలె నీలచ్ఛాయను దాల్చి నిబంధనలేక, దళసరిగా చీలిపోయిన ట్లుండు అంచులతో గన్పట్టెడిని. ఇది ఉఱుములు, మెఱుపులును గల్గిన వర్షమేఘము. ఈ నీలమేఘపు పొర లొండొంటితో రాపిడిగలుగ, చల్లగాలి తగులుటతో నీరై వర్షించును. ఒక్కొక తరి నీమేఘము వర్షాంతమున (Alto cumulus)గా మారిపోవుటయు, అత్తరి సుడిగాలి ధూళితుపానులు గల్గుటయును గలదు. ఈ మేఘముల కాకాశమున నడచు వాయువిమానములు భయపడుచుండును.

౫. స్ట్రేటస్ లో క్లౌడ్ (Stratus Low Cloud) సముద్రపు నీటిమట్టముపై ౧౫౦౦ మొదలు ౪౫౦౦ అడుగుల ఎత్తున నాకసమునం దేర్పడి గన్పట్టు మేఘము. ఆకారమున నిది నల్లగా దూదిఏకులం బోలి పొడవున వరుసలుతీరి యుండెడిని. సాధారణముగ గాలివానలకుం బిదప నేర్పడి, పొగమంచును గల్గియుండును. ఇదియే వానపాముగ నగును. Lines Quall Cloud ఒక్కొకప్పుడు ఇది ఏర్పడుతరి పెనుగాలి వీచి వర్షించెడిని.

ఇంకను వీనినుండి స్వల్పభేదములు గల Bands of cirrus లేక Mares tails మేఘమొకటియు, Speckled cloud ఒకటియు, Mackerl cloud ఒకటియు, Dappled cloud ఒకటియు, Wool pack cloud ఒకటియు వీనిసంబంధములుగాన వేఱుగ పరిగణింపఁబడనక్కఱలేదని పరిగణింపక వదలియున్నారట.

ఆంగ్ల లేఖలు వ్రాయు కళ — లేఖలు వ్రాయుట చూడుఁడు.

అంగ్లవివాహ విధానము —ఆంగ్లసీమలందు ౧౭౫౩ సంవత్సరమువఱకు వివాహమునుగూర్చిన శాసనము సరిలేక పలువిధములుగ జరుగుచు ననేక చిక్కులకుఁ గారణమగుచుండెనట. మఱియు వానిఫలితములుగ ననేక అపయశములు వ్యాపించుచుండెనట. పిదప క్రీ. వె. ౧౭౫౩ సంవత్సరమున హార్డ్విక్ శాసనము విధింపఁబడి వివాహమునకుం బూర్వము, ముందు వివాహమాడబోవువార్ల పేర్లు ప్రకటింపఁబడుట పద్ధతి యయ్యెనట. మఱియు వివాహమొనర్చు నుద్యోగికి సర్వకాలపరిమితితో నోటీసునిచ్చి వివాహపు లైసెన్సు (Licence) పొందు నేర్పాటు చేయఁబడెనట. ఆశాసనము మేరకు క్రైస్తవదేవాలయములందు పవిత్రపర్చబడుటకు అర్హకాలముగ చర్చియొక్క కాలముననే (Old Canonical hours) అనగా ఉదయము ఎన్మిది గంటలు మొదలు మధ్యాహ్నము పండ్రెండు గంటలవఱకు విధింపఁబడినదట. పిదప నాశాసనము కొంత సవరింపఁబడుచో నీకాలమును ఉదయము ఎన్మిదిమొదలు మధ్యాహ్నము మూడు గంటలవఱకు హెచ్చించిరి. నేఁటికిని అట్లే యున్నది.

ఆంగ్లవైద్యమున రోగముల కౌషధ నిర్ణయ విధానము — ఆంగ్లవైద్యవిధానమున రోగులం బరిశీలించి, అర్హౌషధముల నిర్ణయించుచుండు పనికి ప్రిస్క్రిప్షన్

(Prescription) అనిమొదలు ఈ ప్రిస్క్రిప్షన్ వ్రాయుట, ఆంగ్లవైద్యవిద్య నెఱుఁగనివారల కగమ్యగోచరముగ నుండెడిని గాన దానినించుక వివరింతుము. ప్రిస్క్రిప్షనునందు నాలుగు భాగము లుండును. ౧. Superscription- దీనికి సర్వసాధారణముగ R అక్షరమును వ్రాయుచున్నారు. ఈయక్షరము Recipere అను లాటిన్ **మాట** సంబంధము గలది. ఈమాటకు (To take) పుచ్చుకొనుట యని యర్థము. తొల్లింటికాలమున నీ R అక్షరము Jupitor గ్రహామునకు చిహ్నముగ వాడఁబడెడిదట.

౨. Inscription- ఇది ప్రిస్క్రిప్షనునందు వాడఁబడు పదార్థములను వానికొలత(మోతాదు) లుం దెల్పెడిని. దీనిని Body of Prescription అనియు ననుట కలదు. ఇందు నాలుగు భాగములు కలవు. దీనియందే రోగి కీయఁదలంచిన ఔషధములు వివరింపఁబడును. ౧. Basis or principal active ingredient రోగముపై పనిచేయు ప్రధానౌషధములు. ౨. Adjuvant- దీనిని Auxiliary అనియు నందురు. ఇది ఔషధముచేయు గుణములకు బలమొసంగునది. ఇట్టిదాని నాయుర్వేద వైద్యు లనుపానమనియె దరు. 3. Corrective- ప్రధానౌషధమునందు గల కొన్ని గుణములు రోగికి ననవసరములు గనో, కొంతవఱకు నపాయకరములుగనో, బాధకరములుగనో తలంపఁబడెనేని వాని శాంతపర్చుటకు నందు చేర్చెడి వేఱుఔషధము లేక ఔషధపదార్థము. ఇది ప్రధానౌషధము గల్గించునని తలంచిన బాధకర గుణమునకు ప్రతిక్రియ యొనర్చునది. అనగా ఔషధ ప్రధానగుణమును ఎదర్చక దాని యితరదుర్గుణముల మాత్ర మెదుర్చుచు, వానిని శాంతింపఁజేయునని యెఱుఁగునది. ౪. Vehicle- దీనిని Exciptent అనియు నందురు. ఇది చేర్చుటవలన ఔషధము పుచ్చుకొన నర్హమై లేక అబాధకరమై లేక రుచికరమై సేవింపనగుట యిందు ప్రధానముగు నభిప్రాయము.

3. Subscription- ఇది ఔషధమును ప్రిస్క్రిప్షనుమేరకుం గలిపి సిద్ధపఱచు Dispenser లేక Compounder కు ఇచ్చు సలహాలం గల్గియుండును. ఇట్టి ఔషధము నెట్లు కలిపి సిద్ధపరచుట**యో** వివరింపఁబడును.

౪. Signature- ఇది రెండు భాగములు గలది. మొదటి భాగమున ఈ యౌషధము సేవించుతరి రోగి గమనించవలసిన విధులును, రెండవభాగమున వైద్యుని సంతకచిహ్నమును గల్గియుండును. ఈ రెండుభాగములును ఆంగ్లమునగాని, లాటిన్ భాషనుగాని, గూడ నుండవచ్చును సాధారణముగ మొదటి భాగమాంగ్లముననే వ్రాయఁబడును. ఆంగ్ల వైద్యమున రోగములకౌషధనిర్ణయ విధానము కొందఱాంగ్లవైద్యులు తమ సంతకమునుగూడ లాటిన్ భాషయందే జేయుదురని వినుట కాశ్చర్యము గొల్పెడిని. ఇంక నాంగ్లవేషధరులగు నాంగ్లవిద్యావిశారదులమనుకొను భారతీయులే భాషలో సంతక మొనర్చినను ఒకటే.

ఆంగ్ల వ్యాకరణము—ఇందు ముఖ్య భాగములు నాల్గు చెప్పఁబడినవి. ౧. ఆర్థాగ్రఫీ. (అక్షరవిచారభాగము), ౨. ఇటిమాలోజీ (పదవిచార భాగము), 3. సింటాక్సు (వాక్యవిచార భాగము), ౪. ప్రోసోడీ (ఛందో విచార భాగము).

ఆంగ్లసారస్వతము — ప్రపంచసారస్వతచరిత్రలో నాంగ్లసారస్వతప్రసక్తి యుత్తమ స్థాన మందఁగల్గును. ఆంగ్లసారస్వత మన్నిట నిక్కాలమున పూర్ణత్వ మందినదనుట నిర్వివాదాంశము. ఆంగ్లసారస్వతకృషిలోఁ జేరందిన మహనీయులు తమరచనలచే విశ్వమున సాహితీ

కన్య కలంకారములు ప్రసాదించిరి. ఆంగ్లసారస్వతమున నవలరచన యొక నవ్యమార్గము. నాటకకృషి ప్రత్యేకశాఖ. వచనరచన వన్నెమీరిన త్రోవ. విమర్శన మొక కళ. వ్యాసరచన భాసురసృష్టి. కవిత సుమనోజ్ఞము. ఈ విశేషములచే సంస్కృతవాఙ్మయము తరువాత నే డాంగ్లసారస్వతమే తక్కుఁగల సారస్వతములకుఁ బురోగామి కాఁగలిగినది. తత్సారస్వతాభివృద్ధి నీక్రిందఁ బొందుపరుపఁబడిన పరిణామావస్థలు తేటతెల్లము గావింపఁగలవు.

క్రీ. శ. ౫౯౭-౧౦౬౬ వఱకుఁ గల నాంగ్లోశాగ్సను యుగమునం దాంగ్లసారస్వతబీజములు గాన్పించును. ఈయుగకాలమున లాటినుభాషా ప్రాబల్యము విశేషము. క్రైస్తవమతవ్యాప్తితో సారస్వతకృషికూడఁ జక్కఁగ సాగినది నాఁటి రచనలన్నియు మతసంబంధములు నైతికములును. పదునొకండవ శతాబ్దమున సారస్వతాభివృద్ధి సన్నగిల్లినను కథారూపముగు వేల్సు (wales) దేశపు కవిత యొక ప్రత్యేకతను సంపాదించుకొనినది. ఆంగ్లసారస్వత ప్రారంభదశ పదునాల్గవ శతాబ్దమధ్యమునఁ బ్రారంభమైనది. ఈ యుగమునే పదునేనవ శతాబ్దాంతమువఱకుఁ బొడిగింపవచ్చును. ఆంగ్లసారస్వతము విలక్షణమగు నొక జాతీయతతో విరాజిల్ల మొదలిడినది. ఇందులకు ముఖ్యకారణము, ఈ యుగకర్తయగు ఛాసరుకవి పరిశ్రమలు. పూర్వసారస్వతానుభూతులతో సమన్వయింపఁబడిన ఇటలీఫరాసు వాఙ్మయమార్గము లీతనిలో నూతనత్వము నందికొనినవి. తొలుత నాంగ్లశైలి జాతీయముగ సృష్టింపఁగల్గిన దీతఁడే. ఇతని కాంటర్బరీకథలు (Conterbury Tales) సుప్రసిద్ధగ్రంథము. క్రొత్తగా కనిపెట్టఁబడిన ముద్రాయంత్రము సారస్వతవ్యాప్తికి తోడైనది. యూరపు నంతయు మతనాగరికతావిషయములలో వింతగ మార్చివేయఁగల్గిన నవజీవనోద్యమము (Renaissance and Reformation) ౧౪౭౭-౧౫౭౯ ఆంగ్లసారస్వతముపై నత్యద్భుతప్రభావము చూపినది. ప్రాచీనసాహిత్యపునరుద్ధరణమునవ్యసారస్వతసాంప్రదాయములకు బాసటమైనది. స్కాట్లండు ఇంగ్లాండుదేశములం దీకాలమున పెక్కు కవులుద్భవించిరి.

పిదప నాంగ్లసారస్వత చరిత్రలో ఎలిజబెతు యుగము ౧౫౭౯-౧౬౬౦ ముఖ్యమైనది. వాఙ్మయము జాతీయతను ప్రతిబింబింపఁజేయునదియై, సాంఘికవ్యవస్థతో సామరస్యము కల్గినదైనది. ఇందు స్పెన్సరు, షేక్స్పియర్లు సుప్రసిద్ధులు. నాటకరచన ప్రజల నాకర్షించిన దినములవి. బెంజాన్సను, బ్యూమంటు, ఫ్లెచరు కవుల నాటక నిర్మాణమున కాలదేశవస్త్వైక్యతలు గమనింపఁదగినవి. మానవ జీవితముల నన్నిత్రోవలలోను చిత్రించుటలో షేక్స్పియరు మహాకవి లేఖిని సిద్ధిఁజెందినది. పిదప బ్రజలపై క్రీ. శ. ౧౭౦౦ నాఁటికి నాటకప్రాబల్యము తగ్గినదనవచ్చును. కాని, గోల్డుస్మితు, షెరిడను మున్నగువారు నాటకరచనా ప్రయత్నములను మానలేదు.

వచనరచన ఆంగ్లసారస్వతములో నొకశాఖ. బన్యన్ గ్రంథకర్త రచనలు (Bunyan's Pilgrim's Progress) వచన గ్రంథములలో నేఁటికీ బ్రసిద్ధమైనది. వచనశైలికి మార్గదర్శకుఁడు డ్రైడన్. ఎడిసన్ స్టీలుతోఁ గలసి ప్రకటించిన స్పెక్టేటర్ టేట్లరు (Spectator and Tatler) పత్రికలు వచనమును వ్యాప్తిలోనికిఁ దెచ్చినవి. వ్యాసరచన వచనమున నొక ప్రత్యేకశాఖ. బేకనుపండితుఁడు వ్యాసముల దొలుత వ్రాసినవాఁడు. తరుపరి వ్యాసరచనలలోప్రసిద్ధులైనవారుడీక్వెన్సీ, రస్కిను, స్టీవెన్సన్.

లేంబ్, హేజ్లిట్ మొదలగువారు. భావనలో గాంభీర్యము, రచనలో రమణీయత, భాషలో పాండిత్యము, వాదమున తర్కము, వీరి ప్రత్యేక లక్షణములు.

విమర్శన మొకకళగా నాంగ్ల సారస్వతమున నభివృద్ధి గాంచినది. పాశ్చాత్య సాహితీవిశారదుల దృక్పథము విమర్శనాయుతమైనది. కావ్యకర్త దృక్పథమునే మనసునందిడుకొని, వ్యక్తిగతాభిప్రాయ రహితమగు విమర్శనములే ఉత్తమములని చూపినవారిలో లేంబ్, హేజ్లిటు, కోల్ రిడ్జి మున్నగు ముఖ్యులు కలరు.

నవలలు విక్టోరియాయుగమున (౧౮౩౭-౧౯౦౧) ప్రజాకర్షణ బొంది వృద్ధిగాంచినవి. ఈనవలలోఁ బ్రదర్శింపఁబడినవి కథాకల్పనము, భాషాపాండిత్యమేకాక, ఉత్కృష్టమగు మానవ జీవితాదర్శములుకూడను. ఈరచయితలలోడికెన్సు థేకరే, ఇలియట్ హార్డీ, స్కాటు మున్నగువారు ముఖ్యులు. ఆధునికులలో వెల్సు బెర్నార్డుషా, గాల్సువర్దీ ప్రముఖుల రచనలు ముఖ్యములు.

ఆంగ్లకవిత షేక్సిపియరు తరువాత మిల్టను రచనలలో నుత్కృష్ట స్థితి నందినది. కలము చేఁబట్టగల్గిన కవులందఱు ప్రసిద్ధ భాషావేత్తలగుట ఆంగ్ల సారస్వతమునకు నవజీవనము కలిగినది. కవితనుదాటి విమర్శనయు, విమర్శనము నతిక్రమించి కవితయు నడచినవి. ఫ్రెంచి విప్లవము ౧౭౮౯ - ౧౮౩౨ కవితలోఁ గ్రొత్తదారులఁ జూపినది. కవిత రాజప్రాసాదములు వెలువడి సామాన్య ప్రజా దృక్పథమును వెలార్చినది. కేవల ఛందోబద్ధమగు పోపు మున్నగు వారి రచనల యందాదరము తగ్గినది. భావనకు దివ్యానందము కలుగఁజేయు సౌందర్య ప్రధానమైనదే కవిత యను సిద్ధాంతము వీరిది. ఈనవ్యమార్గము కోల్‌రిడ్జి వరడ్సు వర్తు కవులు ప్రకటించిన కావ్య సంపుటి (Lyrical ballads 1798) తో ప్రజాహృదయము నాకర్షించినది. ఈమార్గపు కవులలో నింకను షెల్లీ, బైరను, కీట్సు, స్విన్‌బరన్ ముఖ్యులు. నేటి యాంగ్ల కవులగు డ్రింకువాటరు, మేస్‌ఫీల్డు మున్నగు వారి రచనలు కవితనింకను ముందునకుఁ దీసికొనిపోయినవి.

ఆంగ్లో శాక్సను జాతి — ఆంగ్లేయులందు వీరధికముగాఁ గలరు. ఆంగ్లిసీసు తెగవారి సాక్సను తెగవారి మైక్యత ఆంగ్లో శాక్సను జాతిగఁబరిణమించినది. తర్వాత రాజకీయ సందర్భముల కనుకూలించునటుల నందఱు కలసి బ్రిటీషువా రనిపించుకొనుట ఎక్కువ మోదావహమైనది.

ఆంగ్లౌషధములు పండ్రెండు విధములు — ఆంగ్లౌషధములు వైద్యుని నియామకము మేరకు ఓషధీపరిమాణమునందుగాని పుచ్చుకొన నేర్పఱచినకాలమునందుగాని, ఇంచుకైనను ఎచ్చుతక్కువలులేకుండ చూడవలెనని కఠిననియామకము కలదు. మాత్రలు మ్రింగుట కష్టమనితోచినతరి కొంచెముపాటి ఉదకము తోడనే నోటంబోసికొని త్రాగదగునుగాని మాత్ర కరగిపోవుటకును దగినంతవీరు త్రాగరాదనియుఁ జెప్పఁబడినది.

ఆంగ్ల వైద్యవిధానమున ఔషధములు పండ్రెండు విధములుగ నుండును. ౧. Aperients (ఎపరైంట్స్)- ఇవి చులకని Laxatives వంటివి. వీనిని పసిబాలుర కీయుచుందురు. చిరకాలమునుండి వాడఁబడుచున్నవి Brimstone Powder అనునదియును, Treacleఅనునదియు. ఇందు మొదటిది పాలతోనిత్తురు. తక్కినవి Caster Oil (ఆముదము), Jalap, Senna, Epsom Salt, Rhubarb అనుపాన.

౨. Drinks (డ్రింక్సు)- ఇవి లోనికిచ్చునవి.

కములు. కొన్ని వేడియు, కొన్ని చలువయు, కొన్ని జలుబును చేయుటకు లోనికిత్తురు. 3. Emulsions (ఎముల్షన్సు)- ఇవి ఔషధములలోనివే. లోనికిచ్చుతరి రోగముపై పని యొనర్పఁగల బలముగలవియే. ౪. Laxatives (లేక్సటేవ్సు)- ఇవి కాలవిరేచనమును ఇంచుక బలముతో వెడలజేయుంగాని, విరేచనమునకిచ్చు బలమగు నౌషధములుకావు. విరేచనములు చేయించవలసినతరి వీటిపని చాలదు. ఇవి Drugs లోనివి. ౫. Purgatives (పర్గెటివ్సు)- ఇవి విరేచనములుగల్గించు ఔషధములు. మలబద్ధము బలమగుతరి సీయతగినవి. ఇవి Drugs లోనివి. ౬. Powders (భస్మములు)- ఇవి వెనుక నొకప్పుడు తరుచుగ వాడబడుచు సర్వసాధారణములై యుండెడివి. ౭. Pills (మాత్రలు)- వీటిని Tabloids అనియునందురు. ఈమాత్రలందు వేఱ్వేఱు ఔషధపదార్థములం గల్పి మ్రింగవీలుగ నుండునటుల రచింతురు. ౮. Stimulants (దీపనములు)- ఇవి శరీరమునకుగాని, మనస్సునకుగాని తాత్కాలికబలము, ఉత్సాహము లేక నిద్ర లేక మత్తు, వీటింగల్గించి పిదప అది చేయగల పనిం జేయును. ౯. Narcotics— (Drugs చూడుఁడు). ౧౦. Ante Spasmodics— (Drugs చూడుఁడు). ౧౧. Ointments (తైలములు)- వీనికి Emollients అనుటయుం గలదు. పుండ్లు, కాలినపుండ్లు, కొట్టుకుపోయినపుండ్లు, కవుకు దెబ్బలు మొదలగు చర్మమునకుగల్గెడి అపాయములకు, రోగములకు, తామరతీట,గజ్జి,చిడుము, మొదలగు చర్మవ్యాధులకు నుపయోగింతురు. ఇందు Embrocations అనంబడు కొన్ని మందులు కలవు. అవియు వీటివలె నుపయోగింపఁబడునవియే. ౧౨. Tonics— (Drugs చూడుఁడు).

ఆంజనేయుఁడు (హనుమంతుఁడు) వానరుఁడు. తండ్రి కేసరియను వానరుఁడు, తల్లి అంజనాదేవి. ఈమె గౌతమునకు అహల్యయందు కల్గిన కుమార్తె. వాలిసుగ్రీవులు అంజనకు సోదరులు (వాలిసుగ్రీవులు చూడుఁడు.) తొల్లింట అంజన యొక అప్సర, పుంజికస్థలయని పేరుగలది. ఒకప్పు డీమె (అంజన) మనుష్యరూపధారిణిగ విహరించుచుండ, వాయుదేవుం డీమెంగాంచి వలచి యీమెంగూడ, గర్భవతియై హనుమంతుం గనియె. అంజనసుతుండు గాన హనుమంతునకు ఆంజనేయుఁడని వాడుకనామము గలదు. సూర్యునికడ విద్య లభ్యసించినవాఁడు. జన్మస్థానము ఋష్యమూకపర్వతముకడ నున్న అంజనాద్రి. ఈతని మేనమామలగు వాలిసుగ్రీవుల (వాలి అహల్యయందు ఇంద్రునకును, సుగ్రీవుఁడు అహల్యయందు సూర్యునకును జనించినవారు,అంజనకు సోదరులు)కు కలహముకల్గి వాలి సుగ్రీవుని వెడలగొట్టుతరి యాతడు ఋష్యమూకముపై మతంగమహర్షి శరణుజొచ్చి రక్షణనందుతరి, సుగ్రీవున కుపచారము లొనర్చుచు అతనికడ మంత్రిగ హనుమంతుఁ డుండినవాఁడు. పిదప శ్రీరాముఁడు సీతం గోల్పోయి వెతకుచు, ఋష్యమూకముకడ కేగి సుగ్రీవుని మైత్రిబడసి వాలిం జంపి కిష్కింధరాజ్యము సుగ్రీవునకు వశపర్చ, హనుమంతుఁడు రామభక్తుండై లంకాయుద్ధమున మహావీరుడను బిరుదనామము వడసినవాఁడు. నేటికిని ఆబిరుదనామమున వాడబడుచున్నాఁడు. చిరంజీవి. రాఁగలయుగమున హనుమంతుఁడు బ్రహ్మపదవి నందునని చెప్పఁబడినది. లంకాయుద్ధమునకుం బిదప శ్రీరాముండు రామేశ్వరమున రామనాథ (సైకత) శివలింగముం బ్రతిష్ఠించ,హనుమంతుఁడును ఆరామనాథలింగమునకు ప్రక్కగనే,విశ్వేశ్వరలింగమనుపేర ప్రతిష్ఠించెను.

ఆండ్రోసుద్వీపము — గ్రీసుదేశము లోని, ఐలండుగ్రీసు నందలి యొక ద్వీపము, చూడుఁడు.

ఆంథ్రోపోమెట్రీ (Anthropometry) ఫ్రెంచిమాటయగు Anthropometrie యొక్క వికారము. జర్మనుభాషలో Anthropose = మనుష్యుఁడు. Metron = కొలత. వేఱ్ఱేఱు జాతుల మానవుల శరీరములయొక్కయు, శరీర భాగములయొక్కయు, కొలతలు, పరిమాణముల విచారణయొనర్చు కళ. వేఱ్ఱేఱు జాతులవారి శరీరములందలి వేఱ్ఱేఱుఅవయవములు, వేఱ్ఱేఱు అవయవ కాలములందు వాని పరిమాణములు ఒకటితోనొకటి పోల్చిచూచిన గన్పించు భేదములను వివరించు కళ.

ఆంథ్రోపోగ్రఫీ (Anthropography)- ఫ్రెంచిమాటయగు Anthropograpie యొక్క వికారరూపము. వేఱ్ఱేఱుజాతుల మానవులు తొల్లింటికాలముల నేయేతావులనుండి, నేయే మార్గముల జరగుచు, నేయేదేశముల తావుల కేగిరో ఆవివరములందెలుపు కళ.

ఆండీసు (లేక ఏండీసు) **పర్వత ప్రదేశము** — దక్షిణ అమెరికాఖండపు పశ్చిమ భాగమున నుత్తరదక్షిణములకు ౪౪౦౦ మైళ్ల పొడవున వ్యాపించి యున్నది. పర్వత పఙ్క్తికి నడుమగ గొప్ప పీఠభూమియు, ఇటునటు నెత్తగు శిఖరములును కలవు. పీఠభూమి యుత్తరము నుండి నడుమదనుక నూరుమైళ్ల వెడలుపుతో నున్నది. ఈపర్వతముప్రక్క చరియలందు సముద్రపుమట్టముపై ౧౨౫౪౦ అడుగుల ఎత్తున నొక పీఠభూమియు, దానినడుమను టిటికాకా యని పేరుగల యొక గుండ్రని (వృత్తాకారపు) సరస్సును కలదు. ఆండీసంతయు నగ్నిపర్వతములు గలప్రదేశము. దానింబండితులు భూకంపముల ప్రదేశమనియు ననుచుందురు. కొండమడతలలోని లోవలింకను పైకి ఉబుకునటుల నడుగు నుండి త్రోయంబడుచునేయున్నవని పరిశీలకులనుచున్నారు, తూర్పునుండి త్రేడు విండ్సు (Trade Winds) పర్వతములం దాకుటయు, దక్షిణ భాగములందు Westerly Winds పర్వతములం దాకుచుంటయు, అమెజాను నదీలోవయు పశ్చిమమునందున్న ఎడారియు, గొప్పగొప్ప వర్షముల నందుచున్నవనియు, తూర్పున నున్న గొప్పగొప్ప మైదానపుబయళ్లు విశేష వర్షముల నందుచున్నవనియు నందురు. ఇందలి గొప్పశిఖరములలో ఇల్లంపు (లేక సొరాటా) శిఖరము ౨౧౨౧౦ అడుగుల ఎత్తున బొలీవియా దేశమునందున్నది. తరువాతఁ జెప్పఁదగిన ఇల్లిమని శిఖరమును ఆదేశమునందే ౨౪౬౩౩ అడుగుల ఎత్తుగనున్నది. ఛిలీ, అర్జంటైను దేశముల మధ్య హద్దుగనున్న ఏకన్కాగువా శిఖరము ౨౩౦౨౧ అడుగుల ఎత్తునున్నది. బొలీవియా దేశమునందున్న సహామాఅగ్నిశిఖరము ౨౧౪౭౦ అడుగుల ఎత్తు. ఇకువాడోరునందున్న కోటోపాక్సీ అగ్నిశిఖరము ౧౯౬౧౨ అడుగుల ఎత్తని చెప్పఁబడినది.

ఆందోళన తృతీయ — చైత్ర శుద్ధ తృతీయ,ఇది ఉయ్యెలలూగు పండుగ. (పండుగలు పర్వ తిథులు, వ్రత దినములు చూడుఁడు).

ఆంధ్రకవితా పితామహుఁడు — అల్లసాని పెద్దనామాత్య కవి చూడుఁడు.

ఆంధ్రదేశమందలి ద్రావిడులు — ద్రావిడ బ్రాహ్మణులు చూడుఁడు.

ఆంధ్రదేశమందలి గ్రామసాంకేతికములు* — ఏదేశమునందైనను పెద్ద పెద్ద నగరములు బహుస్వల్ప సంఖ్యాకముగ నుంటయు, పట్టణములు అంతకన్న కొంచె మెక్కువగ నుం

టయు, గ్రామములు విస్తారముగ నుంటయు అంద రెరింగినదే. ఇవియన్నియుఁ బ్రజా నివాసమున కేర్పడిన తావులే యైనను, ముఖ్యముగ పెద్ద పెద్ద నగరములను, పిదపపట్టణములను ఎన్నుటకు వానియందేర్పడిన ప్రాముఖ్యతయే కారణము. కాని వాని నామముల సాంకేతముల నెఱుంగ వలయునన్న ఇతర ప్రాముఖ్యతలం బాటింపక గ్రామములను, పట్టణములను, నగరములను గూడ నొకేరీతిం జూచి వాని నామములం దేసాంకేతిక పదములున్నవో పరిశీలింపఁదగును. ఈమూఁడును ప్రజా నివాసస్థానములే యైనను "ప్రజానివాస స్థాన" పదార్థమును సూచించు మాటలే, సాంకేతిక పదములుగ నుండుట యరుదు. కొన్నిటి యందు కేవలము వాడుకయే కారణముగ, వేర్వేఱు అర్థములనిచ్చు పదములు సాంకేతికము లుగ గుదిరినవి. ఇంకను కొన్ని పదములు ఆయా స్థానములందుగల ప్రసిద్ధములగు వాటినుండి గుదిరినవి. కొన్నిటి కేసంబంధము గానరాని సాంకేతిక పదములు గుదిరినవి. ఇందు కొన్ని సంస్కృత నామములుగను, కొన్ని తత్సమ పదములుగను, కొన్ని శుద్ధాంధ్ర పదములుగను గానవచ్చెడిని. ఈసాంకేతిక పదయుక్తములగు ప్రజానివాసస్థలములు పెక్కు ప్రసిద్ధ పురుషుల పేర్లను, దైవ స్థానముల పేర్లను, పుష్ప ఫలాదుల పేర్లను, మెరక పల్లముల పేర్లను, పర్వతముల పేర్లను, వృక్షముల పేర్లను, కులముల పేర్లను, చెరువులు, దుర్గములు, తోటలు, తంపరలు, ద్వీపములు, పక్షులు, జంతువుల పేర్లను, రంగుల పేర్లను, సంఖ్యల (అంకెల) పేర్లను, ధాన్యాదుల పేర్లను, శాలలు, సత్రములు, సముద్రములు, నదులను గూడ స్ఫురింపఁజేయుచున్నవి.

ఇట్లు వహించిన నామసాంకేతికము లందు పెక్కుమార్పులును కానవచ్చెడిని. ఆమార్పులు ఆప్రాంతములతో సంబంధముగల ఇతరభాషా పదముల ననుసరించి కొన్నియును, శబ్దములకు విశేషార్థములు గల్గునట్టుల కొన్నియు, ఆపేర్లకు గంభీరత వినుటకు సొంపు గల్గునట్టుల కొన్నియు, ...ంధము గానర ...డుకయందు కాలాను గతముగ మార్పుగల్గినట్టుల కొన్నియుఁ గాన వచ్చెడిని. ఈ గ్రామనామములలో పెక్కులు. ఆంధ్రకుటుంబములలో ననేకముల కింటిపేరులుగ (Sur names) నమరియుంట ననేకములు గానం బడుచున్నను, అందు కొన్ని పేరుల గ్రామము లిపు డాంధ్రభూమి నెచ్చటను గానరాకున్నవి. అట్టి పేర్లం బరగు గ్రామములు తొల్లింటికాలమున నుండియు. మధ్యకాలముల నంతరించి, ప్రధ్వంసాభావదశ నందెనని తలంపఁబడుచున్నవి.

అయ్యంకి, పోరంకి మొదలగు పేరులందుగల "అంకి" సాంకేతికము. ఉప్పంగలయందు "అంగల" సాంకేతికము. జోనంగి, కోరంగి మొదలగు పేరులందుగల "అంగి" శబ్దము సాంకేతికము. వెంకటాచలము, ద్రోణాచలము మొదలగుపేరులందుగల "అచలము" సాంకేతికము. ఇట్లే ఆచంటయందు గల "అంట" యు, బాపట్ల, అరట్లయందుగల "అట్ల" శబ్దమును, ఉప్పల, చింతల మొదలగు పేర్లయందున్న "అల" శబ్దమును, తుగ్గలి, చావలి, పిన్నలి మొదలగు నామములందుగల "అలి" శబ్దమును, అట్లే సాంకేతికము. ఈ సాంకేతికము లన్నియు ప్రజానివాసస్థలములగు గ్రామమునకో, పట్టణమునకో, మహానగరమునకో సాంకేతికము లని యెఱుంగునది. నైఘంటికపరమగు వీనియర్థము లెట్లున్నను, ప్రజానివాసస్థానమును సూచించు లక్షణమున నీయెల్ల సాంకేతికపదములు ప్రజానివాసస్థానమునకే యర్థమగుచున్నవి. వాని నీ క్రింద వివరింతుము.

అంకి, అంగల, అంగి, అచలము, అంట, అట్ల, అల, అలి (అళి), ఆల, ఆము, ఆడ, ఆలి (ఆళి),

ఆరామ, ఇడి, ఇలి, ఈశ్వరము, ఉట్ల, ఉండి, ఊరు, ఊట, ఎద్ద, ఎల్ల (ఎళ్ల), ఎర, ఏరు, ఓలు (వోలు), కంచి, కట్ల, కటకము, కాని, కిర, కిరి, కుంట (గుంట), కుదురు, కొండ, కొలను (కొల్లు), కోట, కోన, గట్టు, గళ్ల, గామ, గిరి, గుప్తము, గుంట (కుంట), గుండము, గూడెము, గుర్త (గుర్తు), గొప్పుల, గోక, గడ్డ, ఘళ్ల (గళ్ల), చర్ల, చిలి, చెండ్ల (జెండ్ల), చెరువు, చేరు, జెండ్ల, తంపర, తాంద్ర, తిండి (దిండి), తేరు, దరి, దిన్నె (తిన్నె), దీవి, దేపి, దేవము, నగరము, నలి, నాడ, నేని (నీడి), పంగల, పట్ల, పట్టణము, పట్టు, పల్లి (పల్లె), పాలెము, పాళ, పాక, పురము, పూడి, పెద్ది, పెంట, పేట, ప్రోలు (ఫోలు), బాడ, మంచి, మజిలి, మట్ట (మట్టల), మండలము, మడుగు, మని, మర, మరుగు, మత్రి, మల్ల (మళ్ల), మాక, మిల్లి, మిట్ట, ముక్కల, మూడి, మెట్ల, మెట్లు, రాయి, రెడ్డి, రేవు (రేవుల) లంక, వటము, వధి, వరము, వలస, వలి, వల్లి, వహి, వాడ, వాయి, వాసరము, విడి, వీడు (ఊడు), వెలుగు, వృక్షము, శీల, శిల, శాల, సముద్రము, సాని, సాల, శాల.

ఇంకను ఏరు ఏటి, ఓడు ఓటి, కన్ను కంటి, కల్లు కంటి, కుదురు కుదిటి, కుర్రు కుర్తి, తుర్రు తుర్తి, నాడు నాటి, పర్రు పర్తి, పాడు పాటి, బండ బంటి, బంద బంటి, మర్రు మర్తి, వర్రు వర్తి, వెన్ను వెంటి, మొదలగు ద్విరూపసాంకేతికపదములు కొన్నియును, రేవు రేవుల, గంతు గంతుల, మొదలగు బహువచనరూపయుక్తము లగు సాంకేతికములు కొన్నియును, వ్వ, ళ్ల, ట్ల, మొదలగు ఏకాక్షరసాంకేతికపదములు కొన్నియును గానుపించుచున్నవి. ఈ సాంకేతికపద సముదాయ మంతయు గ్రామపర్యాయపదములే.

ఆంధ్రదేశమందలి క్షత్రియులు —

ఇప్పు డాంధ్రదేశమునందున్న క్షత్రియులు, ఉత్తర హిందూస్థానపు క్షత్రియుల సంబంధులు. (క్షత్రియకులము, క్షత్రియకులము నందలి శాఖలు చూడుఁడు). ఐదుగోత్రములవారు దక్షిణముగా నాంధ్రదేశమున కేతెంచిరని తెలుచున్నది. వీరి నుండియె కొందఱు క్షత్రియులప్రాబల్యకాలమున దక్షిణదేశమున కరిగిరనియు, అట స్థిరపడిరనియుఁ జెప్పఁబడినది. ఆంధ్రదేశమున నాంధ్రులవలెను, అరవదేశమున నరవలవలెను వేష భాషలం గైకొనియున్నారు. ఆంధ్రదేశమునం దున్న క్షత్రియులు వసిష్ఠ, ధనంజయ, కౌండిన్య, కాశ్యప యను నాల్గుగోత్రములవారుగను, భరద్వాజగోత్రస్థులు అరవదేశమున తిరునెల్వేలి జిల్లా రాజపాళయను గ్రామమునను, తత్పరిసరములను గానఁబడుచున్నారు.

ఇటీవల నీ యైదుగోత్రముల క్షత్రియుల కింటి పేరు లేర్పడినవి. అవి కొన్ని పౌరుషనామములుగను, కొన్ని మహనీయులగు పూర్వుల నామములుగను, కొన్ని గ్రామనామములుగను దనరుచున్నవి. ఈ యింటిపేర్లం గూర్చి, క్రీ. వె. ౧౪౮౪ సంవత్సరమున కేతవరపు (అనగా గోదావరిజిల్లా, మొగలితుర్తి) ప్రభుం డగు మహామండలేశ్వర పూసపాటి రాచిరాజుమహారాజులుంగారు వసిష్ఠగోత్రమునకుం జెందిన ఏబదియారు కుటుంబములవారి యింటిపేరుల నొక సీసమాలికగా రచించియుండిరి. వీరిది వశిష్ఠగోత్రము. (రాచిరాజుగారి సీసమాలికఁ జూడుఁడు). పిదప కొండూరి చిన్నంరాజుగా రని పేరుగల క్షత్రియపండితుఁ డొకఁడు, నూటఇరువదిరెండు ఇంటిపేరులు గల క్షత్రియకుటుంబముల నొక సీసమాలికగ రచించెను గాని, యది పూర్తిగా లభింపకున్నది. వీరిది ధనంజయగోత్రము. తరువాత మహామహోపాధ్యాయ శ్రీమాన్పరవస్తు రంగాచార్యులయ్యవార్లం గారను మహాపండితుఁ డొక సీసమాలికను రచించి యందు ౧౫౪

క్షత్రియకుటుంబముల ఇంటిపేర్లం బొందుపర
చెను. అందాయన వశిష్ఠ, ధనంజయ, కౌం
డిన్య, కాశ్యప గోత్రములవారి ఇంటిపేరులనే
వివరించెంగాని దక్షిణసీమలందున్న భరద్వాజ
గోత్రస్థులం గూర్చి వివరింపలేదు. (పరవస్తు రం
గాచార్యులవారి సీసమాలిక చూడుడు. క్షత్రి
యకులనామగోత్రములం దెల్పు శిష్టు కృష్ణమూర్తి
గారి సీసమాలికను చూడుడు). ఇటీవల కాకి
నాడపురప్రాంతవాస్తవ్యులు దువ్వూరి జగన్నాథ
శర్మగారను పరిశీలకు లొకరు పై నాల్గుగోత్ర
ములవారిం గూర్చి, క్షత్రియకులగోత్రప్రకాశిక
యను నొక పుస్తకమును ప్రకటించిరి. ఇటుల
దెలియనైనవి ౧౩౦ ఇంటిపేరులు.

౧. వశిష్ఠగోత్రజులు- ఈక్రింది యింటిపేర్లు గల క్షత్రియులు. ౧. అంగరాజు, ౨. అడ్డాల, ౩. అడ్డూరి, ౪. అద్దేపల్లి, ౫. అయినంపూడి, ౬. అల్లూరి, ౭. ఇందుకూరి, ౮. ఇమ్మిడిరాజు (ఇమిడిరాజు, ఇమ్మనరాజు, ఈమనరాజు), ౯. ఇసుకపల్లి, ౧౦. ఈమని, ౧౧ కంతేటి, ౧౨. కాకర్లపూడి, ౧౩. కుచ్చెర్లపాటి, ౧౪. కునంతరాజు, ౧౫. కూనపరాజు (కోనపరాజు, కునంతరాజు), ౧౬. కూసంపూడి, ౧౭. కొలుకులూరి, ౧౮. కోసూరి, ౧౯. గణపతిరాజు, ౨౦. గాదిరాజు, ౨౧. గురజాల, ౨౨. గొడవర్తి, ౨౩. గోకరాజు, ౨౪. గోరింట, ౨౫. చల్లగళ్ల (చల్లబంద, చెర్లబంద, చెల్లబళ్ల), ౨౬. చెరుకువాడ, ౨౭. చేకూరి, ౨౮. చోడ్రాజు, ౨౯. దినముకొండ, ౩౦. దెందుకూరి, ౩౧. ధేనుకొండ, ౩౨. నడింపిల్లి, ౩౩. నందేల, ౩౪. పిన్నమరాజు, ౩౫. పూసపాటి, ౩౬. పెమ్మరాజు, ౩౭. పేరిచర్ల, ౩౮. పొత్తూరి, ౩౯. బోలరాజు, ౪౦. బుద్ధరాజు, ౪౧. బెజవాడ(పూసపాటి), ౪౨. భైర్రాజు, ౪౩. మంతెన, ౪౪. ములగపాటి, ౪౫. రావిపాటి, ౪౬. రుద్రరాజు (రుద్దరాజు), ౪౭. వత్సవాయి, ౪౮. (వనపర్తి), ౪౯. వాడపల్లి, ౫౦. వెలగనాటి, ౫౧. వెలగలేటి, ౫౨. వేగిరాజు, ౫౩. వేగేశ, ౫౪. వేజెళ్ల, ౫౫. వేటుకూరి, ౫౬. సకినేటి, ౫౭. సరిపెల్ల, ౫౮. సాగిరాజు, ౫౯. సామంతపూడి, ౬౦. సిరుగూరు, ౬౧. చిరువూరి (చిలుకూరి, శిరిగూరి, చిరుగూరి, శిరవూరి), ౬౨. సంయపరాజు.

౨. ధనంజయ గోత్రజులు- ౧. అడ్డాల, ౨. కంకిపాటి, ౩. కంతేటి, ౪. కమ్మెల(కమ్మెళ్ల), ౫. కళ్ళేపల్లి, ౬. కూసంపూడి, ౭. కొక్కెర్లపాటి, ౮. కొందూరి, ౯. కొత్తపిల్లి, ౧౦. కొప్పెర్ల, ౧౧. కొలనువాడ (కొల్లాటి, కొలనువాటి, కొలన్వాటి), ౧౨. కొవ్వూరి, ౧౩. గుంటూరి, ౧౪. గూడూరి, ౧౫. గొట్టెముక్కల, ౧౬. గోకరాజు, ౧౭. చంపాటి, ౧౮. చింతలపాటి, ౧౯. చెరుకూరి, ౨౦. చేకూరి, ౨౧. జంపన (వర్ణాటజంపన), ౨౨. జుజ్జూరి, ౨౩. తోటకూరు, ౨౪. తిరుమలరాజు, ౨౫. దండు, ౨౬. దంతులూరి, ౨౭. దాట్ల, ౨౮. దోసపాటి, ౨౯. నల్లపరాజు, ౩౦. నున్న, ౩౧. పత్సమట్ల, ౩౨. పాకలనాటి, ౩౩. పెన్మెత్స, ౩౪. భూపతిరాజు, ౩౫. భేతాళ(భేతాళరాజు), ౩౬. భైర్రాజు, ౩౭. మద్దాల, ౩౮. మృదుండి, ౩౯. వడ్లమూడి, ౪౦. వీపూరి, ౪౧. వేగిరాజు, ౪౨. వేటుకూరి, ౪౩. సాగిరాజు, ౪౪. ఉద్దరాజు, ౪౫. వానపాల.

౩. కౌండిన్య గోత్రములు- ౧. అద్దేపల్లి, ౨. అయినంపూడి, ౩. కలిదిండి, ౪. చామర్తి, ౫. చిట్రాజు (చిట్టిరాజు), ౬. ముదునూరి (ముద్దునూరి), ౭. వేములవాడ, ౮. సరిపెల్ల.

౪. కాశ్యప గోత్రజులు- ౧. ఈదరపలి, ౨. ఈపూరి, ౩. ఉప్పలపాటి, ౪. కఠారి, ౫. కనుమూరి, ౬. గుండ్రాజు, ౭. గోరింట,

౮. దొనుకూరి, ౯. పాతపాటి, ౧౦. బెల్లంకొండ, ౧౧. మందపాటి, ౧౨. సాయపరాజు, ౧౩. నంబూరి.

౫. గోత్రములు తెలియనివారు- ౧. అబ్బరాజు, ౨. అమలరాజు, ౩. ఇమ్మరాజు, ౪. ఈవనరాజు, ౫. ఉయ్యూరి, ౬. ఉలిశి (వులిశి), ౭. ఏటుకూరి, ౮. ఓరుగంటి, ౯. గరికిపాటి, ౧౦. దర్గరాజు, ౧౧. పోచిరాజు, ౧౨. బొమ్మడాల (బొమ్మిడాల), ౧౩. ముమ్మపరాజు, ౧౪. లకమరాజు (లంకరాజు), ౧౫. శేకూరి, ౧౬. అశ్వేటి, ౧౭. సంపతిరాజు.

ఆంధ్రదేశము కృష్ణా, గోదావరీ నదుల మధ్యదేశ మాంధ్రదేశమని కొందఱనెదరు గాని, అది తమ స్వాతిశయముం దెల్పుకొనుటగా నుండును. ఆంధ్రభాష మాటలాడబడు దేశ మాంధ్రదేశమనుట సమంజసము. దీనిప్రభుత్వము వేఱ్వేఱు భాగములు, వేఱ్వేఱు కాలముల వేఱ్వేఱు రాజధానులు గల్గియుండెను.

కృష్ణాతీరమున ధాన్యకటకము శాతకర్ణులకు రాజధాని. ఇచటి స్థూపములం గూర్చియు, చైత్యములంగూర్చియు హ్యూయనత్సాంగు పూర్వ శైల సంఘారామమని వ్రాసెను. నాగరాజను భూపతి పాలించినట్టుల శాసనము కలదు. బౌద్ధుఁడగు ఆంధ్రభూపతి (పేరు తెలియకున్నది) స్థూపమును క్రీ. వె. ౩౭౦-౩౮౦ నిర్మించెనని శాసనమొకటి కలదు. కొంతకాలము వేఁగిపురమును, కొంతకాలము రాజమహేంద్రవరమును చాళుక్య భూపతులగు విష్ణువర్ధనుఁడు, రాజరాజనరేంద్రులకు రాజధాని. వేఁగిపురమును పల్లవులు పాలించిరనియు, వారిని చాళుక్యులు జయించిరనియు, వారిని చోళులు జయించిరనియు, వారిని జైనులును, ధరణికోటరాజులును జయించిరనియు చరిత్రలు కలవు. తొల్లి యాంధ్రభూపతులకు శాతకర్ణులకు కృష్ణజిల్లాలోని శ్రీకాకుళము రాజధానియని తేలుచున్నది. (త్రిలింగదేశము [తెలింగాణము] చూడుఁడు).

ఆంధ్ర బ్రాహ్మణులు — పంచద్రావిడశాఖలలో నొకతెగవారు. (బ్రాహ్మణులు చూడుఁడు). ఆంధ్రదేశవాసులగుట ఆంధ్రులనఁబడుచున్నారు. (ఆంధ్రదేశము చూడుఁడు). ఆంధ్ర బ్రాహ్మణులలో ననేక తెగలు కలవు. మహారాష్ట్రబ్రాహ్మణులు కొంద ఱాంధ్రదేశమున కాపురము కుదిరి, నియోగులలో కొందఱు జేరిపోయిరి. కరణ కమ్మ వ్యాపారులలో కొందరు చేరిపోయిరి. మహారాష్ట్రదేశపు బ్రాహ్మణులును, కన్నడదేశపు బ్రాహ్మణులును, ద్వైతమతస్థులాంధ్రభూమిం గాపురము కుదిరినవారు మధ్వులనంబడుచు, ఉడిపిమఠములకుం జెందినవారయ్యు నాంధ్రులైయున్నారు. అరవదేశమునుండి ఏతెంచిన స్మార్త బ్రాహ్మణులు పేరూరిద్రావిడులనియు, దిమిలి ద్రావిడులనియు, పూమూరిద్రావిడులనియు పేరులంబరగి ఆంధ్రదేశమున నాంధ్రులైయుండుట గాననయ్యెడిని. మఱియు నాంధ్రసీమల నివాసమేర్పర్చుకొనిన ఆరామద్రావిడులాపేరనె ఇట నాంధ్రులైరి. గురుక్కల్ శాఖవా రరవసీమల నుండి యాంధ్రదేశమున కేతెంచి ఆదిశైవులైయున్నారు. అరవదేశపు రామానుజీయవైష్ణవులు ఆంధ్రదేశవాసులై ద్రావిడవైష్ణవు లనంబరగుచు ఆంధ్రులైయుంటయు, వారియందుగల వడగలై తేన్గలై భేదముల్లెి ఆంధ్రభూమియందు పాటింపబడుచుండుటయు గాననగును. వీరందఱు ఆంధ్రదేశమున నాంధ్రులుగనే యున్నారు. ఉత్కలదేశమునుండి ఏతెంచిన శిష్టుకరణములు ఆంధ్రులై గౌడబ్రాహ్మణ శిష్టుకరణములనంబరగుచున్నారు. అరుమగ సారస్వతులు ఆంధ్రదేశమున నాంధ్రసారస్వత బ్రాహ్మణులై యుంట గాననయ్యెడిని.

ఆంధ్రులందే అసలు అంతశ్శాఖలు కొన్నిగలవు. అవి ౧. వెలనాటి శాఖ- వీరిని వైదికులనియు నందురు. వీరియందు వెలనాటి వైదిక బ్రాహ్మణులనియు, పెరుంబేటి వెలనాటివారనియు, వెలనాటి పూజారులనియు మూడు అంతశ్శాఖాభేదములు గలవు. (వెలనాడు చూడుఁడు).

౨. నియోగులు- వీరును వెలనాటి శాఖకాదియందు జెందియు మధ్యకాలములందు చీలిరని తెలిసెడిని. లౌక్యవృత్తియందు నియోగింపబడిన వారని యర్థము. అం దార్వేల కుటుంబములు శ్య వృత్తియందు పేరందియుంట నార్వేల నియోగులనఁబరగిరి. వారియందు ఇంటిపేరులు రాజులనియు, ప్రగ్గడలనియు బిరుద నామములు గల్గిన కుటుంబములు కొన్నిగలవు. ఇంకను నియోగులందు శైవులై లింగధారణ దీక్షనందిన వారు కొందఱు కలరు. నంబులలో కొందఱు శైవులై లింగధారణ దీక్షంబడసి లింగధారి నియోగులలో చేరినవారును, యాజ్ఞవల్క్యుల నుండి శైవ లింగధారణ దీక్ష నందినవారును నియోగులలో చేరిపోయి యున్నారు. ఇంతయె కాక కేవల కృష్ణ యజుర్వేదులగు నియోగుల యందచ్చటచ్చట శుక్లయజుర్వేదుల నియోగుల్నును కలసియే యుండుట గానవగును. రామానుజీయ వైష్ణవ దీక్షయగు సమాశ్రయణ దీక్ష నందిన నియోగులును కలరు. ద్వైత (మధ్వ) మతస్థులగు నియోగులును గలరు.

• ఆరాధ్యు లందఱును నియోగులలో లెక్కగ నెంచుకొనుచుందురు. ప్రత్యేకముగ నియోగులనే ఎంచిచూచినచో ౧. ఆర్వేలనియోగులు, ౨. ఆర్వేలకమ్మలు, 3. బడగలనాటి నియోగులు, ౪. పెసరవాయి నియోగులు, ౫. చక్రధారినియోగులు, ౬. నందవరీకులు, ౭. ప్రాజ్ఞాడు నియోగులు (వీరిని పాకనాటినియోగు లనియు, తూర్పునాటి నియోగు లనియు కూడ నందురు) అని ఏడు అంతశ్శాఖాభేదములు గానవగును. ఇంక నారాధ్యులలో ఆరాధ్యత్రయ మనియు, పండితత్రయ మనియు, రాజత్రయ మనియు, మూడు తెఱంగులుగ నున్నారు. ౧. వేమనారాధ్యులు, ౨. ఉద్భటారాధ్యులు, 3. పండితారాధ్యులు. వీరి సంతతివారు ఆరాధ్యత్రయము.

శ్రీపతి పండితులు, మల్లికార్జున పండితులు, మంచనపండితులు. వీరిసంతతివారే పండితత్రయ మనంబడుచున్నారు. మఱియు గొట్టూరు, బాచిరాజు, సకలేశ్వర మాదిరాజు, మండంగి బసవ రాజు అనువారల సంతతివారు రాజత్రయమనం బరగుచు, ఆరాధ్యులై యున్నారు. ఇవి ఆరాధ్య శాఖలు.

3. కరణకమ్మలు- వీరిని కరణకమ్మ వ్యాపారులనియు ననుట కలదు. వీరు స్మార్త శాఖవారగు నద్వైత మతస్థులయ్యు ద్వైతులగు మధ్వులతో సంబంధబాంధవ్యములం గల్గియున్నారు. వీరియందు ఓగోటికరణకమ్మలనియు, కొలిజేటికరణకమ్మలనియు, బగల్నాటికరణకమ్మలనియు మూడు అంతశ్శాఖలు కలవు.

౪. తెలఁగాణ్యులు- వీరియందు నియోగి, వైదికియను అంతర్భేదములుకలవనికొందఱందురు గాని స్పష్టముగఁ గానరాకున్నది. వీరు వాజసనేయ ప్రథమ శాఖీయు లనంబడుచున్నారు.

౫. మురికినాటిబ్రాహ్మణులు- ఇది ములుకునాడనియు కొందఱనియెదరు. మఱికొందఱు వీరు తొల్లింటి ద్రవిడదేశమునుండి వచ్చిన అరవలనియు, మురుక్కునాడు స్వస్థలమనియు ననెదరు గాని ఏనిదర్శనములు గానరావు. ఇప్పుడాంధ్రులుగనే యున్నారు. వీరియందు చేన్నూరి మురికినాటివారని ఒక అంతశ్శాఖయుం గలదు. వీరును వాజసనేయ ప్రథమ శాఖకుఁ జెందినవారు.

౬. కాసరనాటివారు, ౭. ఉసలనాటివారు,

౮. వేఁగినాటివారు, ౯. వరుణసాలురు, ౧౦. తైలంగ సామవేదులు (త్రిలింగ దేశపు వారు). వీరందఱు స్మార్తవులగు బ్రాహ్మణశాఖలే. ౧౧. ఆంధ్ర శ్రీవైష్ణవులు- వీరు రామానుజీయ వైష్ణవ మతస్థులు, విశిష్టాద్వైత సిద్ధాంతము వారు. ౧౨. తూర్పునాటి శ్రీవైష్ణవులు- వీరు రామానుజీయ వైష్ణవమత, విశిష్టాద్వైత సిద్ధాంత మతస్థులు. ౧౩. బ్రహ్మపుర వైష్ణవులు- వీరు గోల్కొండ వ్యాపారు లనఁబడుచున్నారు. రామానుజీయ వైష్ణవ విశిష్టాద్వైత సిద్ధాంత మతస్థులు. ౧౪. వైఖానసులు- వీరు రామానుజీయ వైష్ణవ విశిష్టాద్వైత మతస్థులు. విఖనస సూత్రము వీరికి ప్రధాన గ్రంథము. వీరు వడగల సాంప్రదాయ నామమును ముఖమున ధరింతురు. అనగా ముక్కుపైకి దిగునట్లు పాదమిడరు. ౧౫. పొన్నాడీ బ్రాహ్మణశాఖ- వీరు స్మార్తవులు, చాల అరుదుగ నున్నారు. ౧౬. నంబులు- వీరు స్మార్త బ్రాహ్మణశాఖ. ఆరామ ద్రావిడులమని చెప్పుదురు గాని, ఆరామద్రావిడులమని చెప్పుకొను వేఱొక శాఖ వారితో వీరికేసంబంధము లేదు. పెక్కండ్రు పౌరోహిత్యము వృత్తిగాఁ గలవారు. జ్యోతిషశాస్త్రమునందారితేరిన విద్వాంసులు వీరియందు గలరు. వైద్యులును అచ్చటచ్చట గాననగుదురు.

ఆంధ్రభాష—ఇది వికృతి. అష్టభాషలలోనొకటి. భాష ఎన్మిదివిధములు చూడుఁడు. (తెలుఁగు చూడుఁడు).

ఆంధ్రభాష నాల్గు విధములు (చతుర్విధాంధ్రములు) — ౧. తత్సమము- సంస్కృతపదమునకే, ఆంధ్ర (విభక్తి) ప్రత్యయముం జేర్చి వాడుకొను పదములు. ౨. తద్భవము- సంస్కృతమునందే పుట్టి సంస్కృత పదము కొంత మార్పు జెందుటతో నాంధ్రమై భాషయందున్న పదములు. ౩. దేశ్యము- ఆంధ్రదేశమున వేఱ్వేఱు భాగములం దచ్చటచ్చట వాడబడుచుండు దేశీయములగు శుద్ధాంధ్రపదములు. ౪. గ్రామ్యము- ఆంధ్రవ్యాకరణములచే గౌరవింపబడకున్నను, ప్రజలచే వాడబడుచుండు నవియగు నాంధ్రపదములు.

ఆంధ్ర భృత్యులు — వీరు శాద్వాహన, శాతవాహన, శాతకర్ణి ప్రభువులని కూడ యనంబడినవారు. ఇవి వారికి బిరుదనామములట. వీరు మగధరాజ్యము నేలుచుండిన కణ్వ నృపతింజయించి పిదప సింహాసనమునకువచ్చిరట. క్రీ. పూ. ౩౧ మొదలు క్రీ. వె. ౩౧౨ వరకు ౩౪౩ సంవత్సరములు పాలించిరి.

గౌతమీపుత్ర శాతకర్ణియను భూపతి ఆంధ్ర దేశమందలి ధాన్యకటకము రాజధానిగ క్రీ. వె. ౧౩౮-౧౫౪ నాప్రాంతరాజ్య మేలెను. శాతకర్ణులకు మూలపురుషుఁడు, శ్రీముఖ శాతకర్ణికి సింధుకుఁడు, శిశుకుఁడు, శ్రీపకుఁడు అనివాడుక పేర్లుండెనట. ఈతఁడే కణ్వనృపతిం జయించి మగధసింహాసన మెక్కెనట. అతని పుత్రుఁడు పులమేయి క్రీ. వె. ౧౫౪ మొదలు నాల్గు సంవత్సరములు రాజ్యమేలెనని చెప్పఁబడినది. (నాగార్జునుని సుహృల్లేఖ, మగధరాజ్యము చూడుఁడు). నాగరాజునకు కృష్ణాజిల్లా శ్రీకాకుళము రాజధానియని శాసనము కలదు.

ఆంధ్రరాజ కవులు — ఆంధ్ర కవిత్వము రచించిన ప్రభువులనైనను, రాజబంధువులనైనను, మంత్రులనైనను రాజకవులని ఇదివరకే వాడుకగలదు. మేము దానిని మార్పనొల్లక ఉన్నదాని నున్నట్లే ఆంధ్రవిజ్ఞానమున నివేదింపఁదలచి, పదునార్గురాంధ్రకవుల నిందు వారి కృతములగు గ్రంథములతో వివరించితిమి. (వారిని వారివారిస్థలములందుజూడనగును). వారు

నన్నెచోడుఁడు, భద్రభూపాలుఁడు, గోకర్ణ నృపతి, శ్రీకృష్ణరాయ సార్వభౌముఁడు, కదిరీపతినాయకుఁడు, కళువే వీరరాజు, కట్టవరదరాజభూపతి, తంజావూరి రఘునాథరాజు, రంగప్పరాజు, మల్లారెడ్డి, సాయప వేంకటపతి, రేచర్ల మాధవరాయుఁడు, గద్వాల సోమభూపతి, పామనృపాలుఁడు, కోటరాయ రఘునాథుఁడు, చిజ్జుళ తిమ్మభూపాలుఁడు. ఇంకను ఎఱ్ఱభూపతి, ఎల్ల విభుఁడు, దామెర వేంకటపతి, దొడ్డరాజు, నంజరాజు, ముద్దళగిరి విజయరఘునాథుఁడు, విజయరాఘవుఁడు మొదలగు కొందరు రాజకవులింకను గలరుగాని వారిగ్రంథములో లేక చరిత్రయో విశదముగా దొరకనందున విచారముతో వదలి వేయఁబడిరి.

ఆంథ్రోపోజనీ — (Anthropogeny) ఫ్రెంచిమాట యగు Anthropogenie యొక్క వికారరూపము. మానవుల యొక్క పూర్వస్థితియు, ఎటులపెరిగి అభివృద్ధి జెందుచు మారిన స్థితియు వివరించు కళ.

ఆంధ్రవాఙ్మయము — సంస్కృత ప్రాకృతముల వికారమగుటఁ జేసి ఆంధ్రభాష వికృతి యనఁబడినది. నానాఁటి కభివృద్ధిఁజెందిన యాంధ్రభాష కొక యాకృతి నన్నయభట్టారకుని కాలమునఁ గలిగినదనవచ్చును. నన్నయకు ముం దాంధ్రభాషారూపము ప్రత్యేకముగ లేదని దీని భావము కాదు. సంస్కరింపఁబడి గ్రంథస్థమైన యాంధ్రభాషారూపము నన్నయనాఁడే కలిగినదని దీని యర్థము. ఇతని ఆంధ్రశబ్దచింతామణి ఆంధ్రభాషకుఁ దొలుదొలుత వ్రాయఁబడిన వ్యాకరణము. తెనుఁగుపద్యములలో నొక ఛందస్సును గూడ నన్నయ వ్రాసినట్లు కలదు. నన్నయకాలము మొదలీ తెనుఁగభివృద్ధికి వచ్చుటంజేసి, తరువాతికవు లందఱీతనినే యాదికవిగా స్తుతించుచుండిరి. నాఁటినుండి నేఁటివఱకు నాంధ్రవాఙ్మయ మనేక పరిణామరూపము లందుచు నభివృద్ధిఁ గాంచినది. మ॥ మహి మున్ వాగను శాసనుండు సృజియింపం గుండలీంద్రుండు ద। న్మహనీయస్థితి మూలమై నిలువ శ్రీనాథుండు ప్రోవన్ మహా। మహులౌ సోముఁడు భాస్కరుండు వెలయింపన్ సొంపువాటించు నీ। బహుళాంధ్రోక్తిమయప్రపంచముఁ దత్ప్రాగల్భ్య మూహించెదన్॥ అను పద్యమున వసుచరిత్రకారుఁ డగు రామరాజభూషణకవి ప్రాచీనాంధ్రవాఙ్మయాభివృద్ధి యెట్టి వరివలనఁ గలిగినదియుఁ గొంతవఱకు సరిగనే నిరూపింపఁ గలిగినాఁడు. ఆంధ్రవాఙ్మయప్రభలను వెలార్చిన మొదటిగ్రంథము ఆంధ్రమహాభారతము. ఇది అనువాదమే యైనను, కొన్ని యెడలఁ బెంచఁబడియు, మఱికొన్ని యెడల సంక్షేపింపఁబడియు, అనేకప్రదేశముల స్వతంత్రరచనలతోఁ గూడి యుంట నాంధ్రవాఙ్మయమున నొక స్వతంత్రగ్రంథము గనే దీని నెన్నవలసియుండును. ఆంధ్రమహాభారత కర్తలగు కవిత్రయములో నొకఁ డగు నన్నయ భట్టారకుఁడే ఆదికవి యని వ్యాసాదియందే వివరింపఁబడియున్నది. ఆతఁడు పదునొకండవ శతాబ్దకాలమున రాజమహేంద్రవరము నేలిన చాళుక్యభూపతియగు రాజరాజనరేంద్రుని యాస్థానకవి. 'ఉభయవాక్ప్రౌఢి' గల పండిత ప్రకాండుఁడుగ నన్నయ స్తుతింపఁ బడినవాఁడు. ఈతఁడు భారతమున మొదటి రెండు పర్వములు మూఁడవది యగు నారణ్యపర్వమున కొంతభాగము నాంధ్రీకరించెను. ఇతని రచన సంస్కృతపద భూయిష్ఠమై తెలుఁగుపదముల తక్కువగాఁ గల్గియున్నది. ఇతనికి ముందు వ్రాయఁబడిన యాంధ్రగ్రంథము లేవియు లేకపోవుటయు, ఈతఁడే ప్రథమాంధ్రకవియు నగుటచే నాంధ్రశబ్ద ప్రాముఖ్య

మంతగ నీతని రచనయందుఁ గాన్పింపకున్నది. కుమారసంభవకర్తయగు నన్నెచోడుఁడు నన్నయకుఁ బూర్వుఁడని కొందఱందురు గాని యా యభిప్రాయము నిర్వివాదమైనదికాదు. ఎట్లైనను ఆంధ్రవాఙ్మయదశ యగు పురాణయుగము నన్నయతోనే ప్రారంభమగుట నాతనినే యుగకర్తగాఁ గైకొనుట సమంజసము. ఈపురాణయుగము క్రీ. వె. పదునాల్గవ శతాబ్దమువఱకుఁ గూడ నున్నదనవచ్చును. ప్రసిద్ధ సంస్కృత కావ్యము లాంధ్రీకరింపఁబడుటయే ఈ యుగ విశేషము.

ఆంధ్రవాఙ్మయాకాశమున స్వర్ణదీధితులతో వెలుఁగొందువాఁడు తిక్కనసోమయాజి. ఆంధ్రకవులలో నగ్రతాంబూలము తిక్కనదే. ఇతఁడు రాజనీతిజ్ఞుఁడు, పండితాగ్రగణ్యుఁడు, కళావిశారదుఁడు, కవి సార్వభౌముఁడు. కవితా రచనయందును, భావనయందునుఁ బరమావధి చూపఁగలిగినవాఁ డీతఁ డొకఁడే. సర్వప్రపంచ మందలి యుత్తమకవులతో స్థానమందఁ గల్గినవాఁడు తిక్కన. భారతమునఁ బదునేను పర్వములును, ఉత్తరరామాయణమును రచించిన కవి సత్తముఁడు. ఈతనికవిత రసాభ్యుచితబంధముగనుండు నదిగఁ బ్రసిద్ధికెక్కినది. ఆంధ్రకవితాస్వరూప స్వభావాదులఁ బూర్తిగ గ్రహించినవాఁడగుటచే తెలుఁగుశబ్దములనే మిక్కుటముగవాడి, తన రచనయంతటను ఆంధ్రజాతీయతను వెలార్చి ఆంధ్రవాఙ్మయగౌరవమును నిలపెను. కవితకుఁ గావలసిన సర్వసుగుణము లీతనిరచనయందుఁ గలవనుటకన్న నీతనింగూర్చి చెప్పుటకలవిగాదు. రామాయణము గూడ నీయుగముననే యాంధ్రీకరింపఁబడినది.

పురాణ యుగానంతరము ప్రబంధయుగ మాంధ్రవాఙ్మయచరిత్రలోఁ బ్రముఖస్థానమలంకరించినది. పదునాఱవ శతాబ్దమందలి పెద్దనార్యునితోఁ బ్రబంధయుగ మారంభమైనప్పటికిని నందులకుఁ దగుప్రయత్నమంతయు పోతన, శ్రీనాథులనాఁడే యారంభమైనది. వీరిద్దఱు క్రీ. వె. పదునేనవ శతాబ్దమునకుఁ జేరినవారు. భాగవతము నాంధ్రీకరించినవాఁడు పోతన. ప్రసిద్ధములగు నైషధ కా డాది కావ్యములఁ దెనిఁగించినవాఁడు శ్రీనాథుఁడు వీరిద్దఱు పురాణములను ప్రబంధరీతి నాంధ్రీకరించిన యుత్తమకవులు. వీరికారణమున నాంధ్రవాఙ్మయమునకు చాల యభివృద్ధికల్గినది. ఉత్తరరామాయణము ననువదించిన కంకంటి పాపరాజ కవి కూడ నీశ్రేణిలోఁ జేరినవాఁడే. వర్ణనావిశేషములు, కల్పనావైచిత్ర్యము, విశేషశబ్దార్థాలంకారములు వీరికవితలో విశేషములు. పోతన కవితావేశమునకు లంత్యప్రాసయుతములగు శబ్దాలంకారము లొకయందము నాకర్షణాశక్తియు నిచ్చినవి. శ్రీనాథుని భాసురమగు నూతనపదసృష్టియు, ప్రౌఢోక్తియు మెండు. ప్రబంధసృష్టికి వీరే మూలకారకులని చెప్పవచ్చును.

ప్రబంధములలో రెండు రకములు గలవు. ప్రాచీనగ్రంథప్రసిద్ధమగు కథాంశములఁ గైకొని స్వకల్పిత వర్ణనాదులచే విశేషముగఁ బెంచఁబడి వ్రాయఁబడినవి మొదటితెగ. మనుచరిత్రాది కావ్యము లీతెగకుఁజెందును. సంస్కృత కావ్యప్రసిద్ధములగు రాజుల కథలను కూర్చి వ్రాయఁబడినవి రెండవతెగ. అనంతుని భోజరాజీయ మిందుఁజేరినదే. ప్రబంధయుగమునాఁటి కాంధ్రకవితకు రాజాదరణము హెచ్చినది. ఆకారణముననే పదునేనవ శతాబ్దము మొదలు పందొమ్మిదవ శతాబ్దము వఱకుఁగల ప్రబంధకవులందఱును రాజాస్థానాశ్రితులు కాఁగలిగిరి. భూపాలుర చిత్తవృత్తి కనుకూలమగునటుల గూడ వారు వ్రాయవలసినవారైరి. ఈ కారణముచేతనే ప్రబంధము లన్నిటియందును శృంగారరసము

ప్రధానమైనది. ప్రబంధరచనలోఁ బురోగామియైన స్వారోచిషమనుసంభవ కర్త అల్లసానిపెద్దన ఆంధ్రకవితా పితామహుఁడను బిరుదునందెను. ప్రబంధకవితకు బాసటయైన భూపతులలో విజయనగరాధిపతి కృష్ణదేవరాయ లగ్రగణ్యుఁడు. ఈతని యాస్థానముననే ప్రసిద్ధులగు నష్టదిగ్గజములుండిరి. (చూడుఁడు). వారే పెద్దన, నందితిమ్మన, ధూర్జటి, రామకృష్ణకవి మున్నగువారు. వీరి కావ్యములన్నియు నాంధ్ర సాహితీకన్య కలంకారప్రాయములైనవి. కృష్ణరాయ లాంధ్ర వాఙ్మయము నభివృద్ధికిఁదెచ్చి పోషించినవాఁడేకాక తాను కవియై విశేషసారస్వతసేవఁ గావింపఁగలిగెను. ఆకాలమున నాతఁడుజన్మింపకుండినచోఁ బ్రబంధసృష్టి తప్పక కొంతవెనుకఁబడియుండెడిది. ప్రబంధములన్నిటిలో భాషాపాండిత్యము, ప్రౌఢకవితారచన, విశేషములగు వర్ణనలు, ఆకర్షణీయములగు శబ్దాలంకారరచన, శృంగారరసాతిశయము ప్రాముఖ్యమునందుచు వచ్చినవి. ఈ కాలముననే శ్లేషకవిత్వమునకుఁ బ్రాముఖ్యము హెచ్చినది. శ్లేషలందు విశేషపాండిత్య మవసరమగుటచే శ్లేషకావ్యకర్తలగు రామరాజభూషణుఁడు, పింగళి సూరన్న మున్నగువారికి విశేష గౌరవము వచ్చినది. ఈకాలముననే ద్వ్యర్థి, త్ర్యర్థి కావ్యములు బయలుపడినవి. ఈవిధమగు కావ్యరచన ఆంధ్రమున ప్రత్యేకముగ వన్నెకెక్కినదని చెప్పవచ్చును. ఇందులకుఁ గావలసిన పాండిత్యము గల కవులశక్తి మఱియుఁ బ్రశంసనీయము. ఇన్ని గుణములున్నను కవితకాదర్శప్రాయమైన సామాన్య ప్రజాజీవితము ప్రబంధ సారస్వతమున స్థాన మందకపోవుట యొక కొఱఁతయే. ప్రబంధకవిత శబ్దాలంకారములకు ప్రౌఢోక్తుల కిచ్చినంత ప్రాముఖ్యతను భావార్థములకీయలేదు. కావలసి తెచ్చిపెట్టుకొనిన యలంకారములు కల్పనలు కలిగియుంట కొన్ని ప్రబంధములు కృతకములై సహజకవితా మాధుర్యము గలిగియుండలేక పోయినవి. ఒకే మూసలో దిగిన వస్తువులవలె ప్రబంధములన్నియుఁ గన్పట్టుట కిదియేకారణము. ఈ కారణముచేతనే వసుచరిత్రానంతరము పిల్ల వసుచరిత్రలెన్నియో బయలువెడలినవి. కొన్ని ప్రబంధములం దానాఁటి తెలుఁగురాజుల వైభవము తెలిసికొనవగును. ప్రాచీనాంధ్రదేశ వర్ణనము శ్రీనాథకృత భీమఖండమునఁ గొంతగలదు. తిక్కననాఁడు తెలుఁగుదనముతో వెలిఁగి ఆంధ్రజాతీయతను వెలార్చిన యాంధ్రకవిత ప్రబంధయుగమున తిరిగి సంస్కృత ప్రభావమునఁబడినది. ఎట్లులైనను ఆంధ్రసారస్వత చరిత్రలోఁ బ్రబంధయుగము ముఖ్యతరమైనది; ప్రబంధకవులు పండితప్రకాండులు.

ప్రబంధయుగానంతర మాంధ్ర వాఙ్మయాభివృద్ధి కొంతసన్నగిలినను, కొన్ని నూతనమార్గము లందు గన్పించుచున్నవి. శతకకవు లభివృద్ధిఁగాంచి శత సంఖ్యానీకములగు శతకములను భక్తిపూరితములుగను, ఆత్మీయములుగను, కవితావిలసితములుగను వ్రాసిరి. ఆంధ్ర విమర్శకులు శతకవాఙ్మయము నశ్రద్ధగాఁజూచుట విచారకరమైన విషయము. ఇంతదనుక ప్రాచీనాంధ్రకవులను విశేషముగ నాకర్షింపని నాటకరచన యీ శతాబ్దమున వృద్ధిగాంచినది. వచనరచన కూడ ననేకవిధముల నాదరింపఁబడినది.

ఇంతవఱకు నాంధ్రవాఙ్మయ మభివృద్ధిగాంచుటకు ముఖ్యకారకులు నియోగు లనవచ్చును. ప్రాచీనకవులందఱును నియోగులగుటయే యిందులకుఁ గారణము. ఈకారణముచే నాంధ్రసారస్వతచరిత్రయందు నియోగి వంశములకు గౌరవస్థానము లభించుచున్నది.

ఇరువదియవ శతాబ్ద ప్రథమ పాదమున నాంధ్రసారస్వత మనేక విధముల నభివృద్ధినొంది

నది. పాండిత్య లోపము గల్గిన యధమ రచనలనేకము లీయాధునిక యుగముననున్నను, విలువ గలవి కూడ గలవు. ముఖ్యముగ నాటకములు, నవలలు (Novels), ఏకాంకరూపకములు(One-act Plays), పరికథలు (Short Stories), వ్యాసములు (Essays), విమర్శనలు (Criticism), వివిధ విజ్ఞాన గ్రంథములవలన నాంధ్ర వాఙ్మయ మభివృద్ధి గాంచి భారతదేశ సాహిత్యములలో నుత్తమ స్థాన మాక్రమించుచున్నది. ఈ యభివృద్ధి కాంగ్ల సారస్వత ప్రభావము కూడ గొంత కారణ మనవచ్చును. ఈ శతాబ్ది సాహిత్యము ప్రజాదరణ పాత్రమై సామాన్య ప్రజా సాంఘిక జీవనమును వెలార్చి జాతీయతను ప్రతిబింబింపఁ గల్గుట ప్రశంసనీయము. పత్రికలు (Journals) గూడ సారస్వతమున కనేక విధములతోడైనవి. భావన కానందము గలుగఁజేయు సౌందర్యనిధిగఁ గవిత నుపాసించి విలక్షణ ఛందో పద్ధతుల భావ ప్రధానములగు కావ్యము లీకాలమున రచింపఁబడుట ప్రశంసనీయము.

ఆకలి (క్షుధ) — శరీరపోషణకు కొంత యాహారము కావలసియుండును. ఆహారము లేకున్న శరీరమందలి శక్తియే బాధనొందిన దగును. శరీరమందలి వేడియె శరీరబలము. ఆ వేడి దహించుకొను శక్తిగలదిగాన దహింపబడుట కేదేని యుండవలయును. శరీరమందలి వేడిచే దహింపబడుటకు, ఆహార మత్యవసరము. దహించుటనే జీర్ణమగుట యందుము. దహించుట యన రూపముమార్చుట. కర్రలురూపము మారి బూడిద యగును. అట్లే ఆహారము దహింపఁబడి వేర్వేఱు రూపములందును. కర్రలు దహింపఁబడునంతటి వేడి శరీరమునందలియాహారమును జీర్ణముచేయుట కక్కర లేదు. కొంచెము వేడి చాలును. ఇదియే ఆహారము జీర్ణమగుట. శరీరమందంతటను వ్యాపించియున్న బలమనంబడు వేడి, కడుపునందు కొన్ని ద్రావకములరూపమున నుండును. ఈద్రావకము పులుసు. ఇది దేనిపయింబడునో దానిని దహింపగలదు. ఆహారపదార్థముల పయింబడుతఱి వాని జీర్ణ మొనర్చెడిని. ఆహారపదార్థము శరీరమందలి వేడికి కావలసినప్పు డీద్రవము బయట పడును. ఆహార మట సిద్ధముగ లేకున్న నది దేనికి తాకునో అత్తావుల మంటగ నుండును. దానినే మన మాకలి యగుచున్నదని తలంతుము. మన కాకలి లేకుండిన, శరీరమందలి వేడికి ఆహార మక్కర లేదనిభావము. అత్తఱి భుజించితిమేని సరిగా దహింపఁబడక, లోన పులిసి చెడిపోవును. దానిని యజీర్తియను కొందుము.

ఆకలి రుచి నెరుఁగదు, నిద్ర సుఖ మెరుఁగదు, అక్కర అవమానము నెరుఁగదు — ఆంధ్రలోకోక్తి.

ఆకస్మికలక్షణపరీక్ష — (కాలవిజ్ఞాన శాస్త్రము చూడుఁడు): ఈ క్రిందిగుర్తులు వర్షమురాగల చిహ్నములని రెట్టవిద్వాంసుఁడు తనపరిశీలనవలన గనుంగొనియెను. బెల్లపుకుండ, ఉప్పుకుండ చెమర్చుట; చీమలు గ్రుడ్లం గైకొని మెరకల కెక్కుట; కుండలదొంతివలె మేఘములు గాననగుట; చికిలి చేయుచున్నను ఆయుధములు త్రుప్పుపట్టుట; అడవియాఁగలు పశువులం జేరుట; కాకు లాకసమున నెగురుచుండుట; నీటినుండి చేపలు బైటకెగిరిపడుట; నీటికోళ్లు భూమిపై వ్రాలుట; నెమలి ఆడుచు కూయుట; నల్లచీమలు బారులుతీర్చి నడచుట; తూరీగలు ఎగురుచుండుట; కుక్క లిండ్లమీదను, చెరువులకడం జేరి కూయుట; పిచికలు పచ్చికం దినుచుండుట; భూమియం దడుసుతావులు బుడబుడ మని పొంగుట; సర్పములు పొదరిండ్లపైకిఁ బ్రాకుట.

ఆకారోహ్రస్వోగుణాస్తు విపులాః — పొట్టివానికి పుట్టెడుబుద్ధులు అని తెలుఁగుసామెత కలదు. పిట్ట కొంచము కూత ఘనము ననెడి సామెతకు నిదియే యర్థము.

ఆకాశగరుడ — (లేక నాగదొండ, మురుదొండ, రాకాశిగడ్డ). లా. Bryonia, epigoea. ఇది తీగ. గబ్బువాసనగల్గి ఎఱ్ఱని పండ్లుంగల్గి యుండును. చేదుఁగ నుండునది. దుంపయందించుక పులుపురుచియు, జిగటయుం గలదు. దుంపను వ్రేలాడదీసినను దీనినుండి వ్రేళ్లు, మొక్కలు లేచును. తత్వమునుమార్చి మేలుకల్గించి క్రిములను హరించును. విరేచనముం జేయును. సవాయి మొదలగు సుఖజాడ్యములను సర్పవిషమును హరించును. రక్తగ్రహణి శమింప జేయును.

ఆకాశమందలి రంగులు — నిజమున నాకాశమునందు కన్పించునవి ఆకాశపు రంగులు కానేరవు. చిన్నచిన్న త్రసరేణువులు రంగులబుగ్గి; ఆకులలముల పరమాణువులు, పుష్పాదులు, కేసరములు మొదలగునవన్నియు వాయుపథమందుచేరి ఆకాశమున కెగరగొట్టఁబడియుంట నట్టి గాలిగుండా నగుపడు ఆకాశమున రంగురంగులు గన్పించెడిని. దానికవ్వల సూర్యచంద్రులు ప్రకాశించుతరి మేఘములందుసహా నివి యిట్టులనే జూపట్టెడిని. (మీటియారాలజీ చూడుఁడు).

ఆకాశము విరిగి తన్నపైబడకుండ తీతువపిట్ట కాళులంబైకెత్తిపరుండు నట్లు — బుద్ధిహీనుని జాగ్రత్తయని భావము. ఆంధ్రలోకోక్తి.

ఆకాశమునకు నిచ్చెనవేయనెంచి నట్లు — సాగనిపని యనిభావము. ఆంధ్రలోకోక్తి.

ఆకాశముష్టి హననన్యాయము — ఆకాశమును పిడికిలితో గ్రుద్దబోవుట యని యర్థము. నిరర్థకప్రయత్నమని భావము. తన కున్న ద్వేషముతో గొప్పవారి నకారణముగ బాధించుట కీ న్యాయమును వాడుచుందురు.

ఆకుపత్రికము — లా. Cassia lignea లేక, Cinnamomum tamala. సం. తేజపత్ర, పాకరంజనపత్ర, లవంగచెట్టు ఆకులుగాన దీనిని లవంగపత్రమనియు నందురు. (లవంగచెట్టు చూడుఁడు).

ఆకూతీదేవి — సర్వతేజస్సుని భార్య, కుమారుని పేరు చక్షుర్మనువు. ఇంకను ప్రజాపతులలో ఆకూతిప్రజాపతి యనియుం గలఁడు. అతనిభార్య ప్రసూతీదేవి. స్వాయంభువమనువునకు శతరూపయందు కల్గిన కుమార్తె. మఱియు నా స్వాయంభువమనువునకు శతరూప యందు కల్గిన కుమార్తెలలోనే ఆకూతియనునామెయుం గలదు.

ఆక్ససునది — చక్షునది; ఇక్షునది; ఆముదారియానది చూడుఁడు.

ఆక్లాండుద్వీపములు — పసిఫిక్కు మహాసముద్రపు దక్షిణదిశనున్న అగ్నిశిఖర పర్వతములుగల ద్వీపములు. ఎవ్వరు వీటియందు నివసించుటలేదు. న్యూజీలండునకు దక్షిణముగ ౧౮౦ మైళ్లు దూరము. ఇవియన్నియు న్యూజీలండునకుఁ జెందినవియే. ఇందు పెద్ద ద్వీపము ఆక్లాండుద్వీపము. అది ౨౮౦ చతురపు మైళ్లుండుననియు, మొత్తమున నివియన్నియు ౩౩౦ మైళ్ల వైశాల్యమనియుఁ జెప్పఁబడినది.

ఆక్టిలీయన్ — న్యూమరికల్సు చూడుఁడు.

ఆక్సిజెనుగాలి — ప్రాణవాయువు చూడుఁడు.

ఆక్సోమీటర్ — Telescope యొక్క గాని, ఇతర optical instruments యొక్క గాని, magnifying power కొలచు పరికరము నకు Auxometer అని పేరు.

ఆక్షన్ — వాణిజ్యసంబంధ పరిభాషా పదము (Auction)- బహిరంగముగ నమ్ముట, ఎల్లరకుం దెలుపుచు బిగ్గరగ ధర నరచుచు దెలుపుచుండుట వేలము. ఇటుల వేలము వేయుచుండుట వ్యాపారముగాఁగలుగు నాతనికి auctioneer అని పేరు.

ఆఖ్యాతానామర్థం బ్రువతాంశక్తిః సహకారిణీతి న్యాయము— చెప్పుచున్న దానిని వినువారు చక్కగా గ్రహించుచుండుట (సహకారిణీ శక్తి) క్రియల యందు పనియొనర్చుట యనిభావము. శ్రద్ధగా వినుట కొంతవరకంగీకార సూచకమని ఇచ్చుట యర్థము. కొందఱు వ్యాఖ్యాతలు, వినలేని చెవిటివారు, గ్రహింపులేని అసమర్థులు ఇట్టి సందర్భములకు అనర్హులని తెల్పుచున్నారు. ఇంకను అప్రయత్న పూర్వకముగ నరాత్తు సంభవించిన ఫలితము జయము గాని, అపజయము (ఓటమి) గాని కాదని వ్యాఖ్యానము చేయఁబడి యుండిన సంగతి మనస్సునం దుంచుకొనవలయును.

ఆగమములు — ఆగమములు (ఆగమములన వచ్చినవని యర్థము) పరమేశ్వరునుండి వచ్చిన ధర్మములని భావము. పరమేశ్వరుఁడే ధర్మములు వచించెనని దీని భావము. ఇవి శైవాగమములు. సిద్ధాంతాగమములు ౨౮. ఇవి వేదసమ్మతములు. పూర్వాగమములు ౧౫. ౧. కామికాగమము, ౨. యోగజము, ౩. చింత్యము, ౪. కారణాగమము, ౫. అజితాగమము, ౬. దీప్తాగమము, ౭. సూక్ష్మాగమము, ౮. సహస్రము, ౯. అంశుమానాగమము, ౧౦. సుప్రభేదాగమము, ౧౧. విజయము, ౧౨. నిశ్వాసము, ౧౩. స్వాయంభువు, ౧౪. అనిలాగమము. ఉత్తరాగమములు, ౧౪, ౧౫. వీరాగమము, ౧౬. రౌరవాగమము, ౧౭. మకుటము, ౧౮. విమలము, ౧౯. చంద్రజ్ఞానము, ౨౦. బింబాగమము, ౨౧. ప్రోద్గీతము, ౨౨. లలితము, ౨౩. సిద్ధాగమము, ౨౪. సంతానము, ౨౫. శర్వోక్తము, ౨౬. పారమేశ్వరము, ౨౭. కిరణము, ౨౮. వాతులాగమము. ఇందు మొదటి పది యాగమములు శివభేదములనియు, తక్కిన పదునెన్మిదియు రుద్రభేదములనియు పేరులఁబరగెడిని. ఇంక వైష్ణవాగమములు పాంచరాత్రములని, వైఖానసములనియు ద్వివిధము.

ఆగమ్మకాకి ఆంధ్రభాషాసాంప్రదాయార్థపదము. ఆదరించి చేరదీసి దిద్దితీర్చువారు లేక తిరుగుచుండువారిం గూర్చి ఆగమ్మకాకి వలె తిరుగుచుండె ననుచుందురు. కాని ఆగమ్మయెవరో పూర్వగాథయేమో సరిగా తెలియరాకున్నది.

ఆగస్టసు సీజరు సీజరు, ఆగస్టసు చక్రవర్తి చూడుఁడు.

ఆగా లేక అగర్ (Aga or Agar) — ట్యూటానిక్కు పేరు. (Love) మక్కువ అని యర్థము. పారశీకులయం దెక్కువ వాడుకగా నున్న మహమ్మదీయ పురుషనామము. (క్రైస్తవ నామములు చూడుఁడు).

ఆఁగాకర (తీగ) లా. Memordica diocia. సం. మహాజాలీ, విషఘ్నీ, కర్కోటకీ. ఇది అడవిజాతితీగె. దీని కాయలు కూరకుఁ బనికివచ్చుంగాన దీనికి వాడుకగలైను. ఆఁగాకరకాయలు- అగ్నిదీప్తినిచ్చి నేత్రములకు బలముగల్గించి త్రిదోషముల నుపశమింపఁజేయుననియు, మూలవ్యాధి నివారించుననియు, తేలికగ జీర్ణమై పథ్యముగ దనరుననియుఁ జెప్పఁబడినది.

ఎక్కిళ్లు, శ్వాసకాసలు,గుల్మము, క్రిమిరోగము, ప్రమేహము, క్షయ, వ్రణములు, గళరోగములు నివారించునందురు. ఆఁగాకర దుంపయొక్క గాని లేక ఆకుయొక్కగాని కషాయము దగ్గు, వగర్పు, జ్వరము, హృద్రోగములం గూడ నివారించునని చెప్పఁబడినది. పైత్యము, వేడిచేయును. ఆకు మూలశంఖవ్యాధిని నివారించును. విషములు హరించును. ఆఁగాకరపువ్వు- మచ్చలు మచ్చలుగా బయలుదేరెడి కిలాసకుష్టువు రోగమును నివారించును. జిహ్వయందు రుచిఁ గల్గించును. ఆఁగాకరదుంప లేహ్యము- రక్త విరేచనములు, రక్తముపడు మూలశంఖవ్యాధి, అతిసారముల నివారించును. అఁగాకరసమూలము కషాయముతీసి ప్రసవస్త్రీలకిచ్చిన ఋతురక్త మందలి మైలను చక్కఁగ వెడలించును. ఈ జాతియందే గొడ్డుఆఁగాకర లేక బోతుఆఁగాకర యని యొక భేదజాతిగలదు. దీనిదుంప, దుంప చూర్ణము, ఆకురసము, సర్పవిషము, ఎలుక కాటువిషముల నివారించుననియు, కంటియందు పుట్టెడు లూతమను వ్రణములను, భగంధర రోగమును, వ్రణములును, కఫవాతమును నివారించుననియు, దీని దుంపచూర్ణము కొంచముగ స్త్రీలఋతుకాలమునందు పచ్చిఆవుపాలతో లోనికిచ్చి, ఉప్పుకారములు మాన్పి పథ్యము నడపిన వంధ్యత్వము నివారణమగుననియుం జెప్పఁబడినది. ఈగొడ్డాగాకర కాయలంగాయదు. దీనికి సంస్కృతమున వంధ్యాకర్కోటకీ యనియు, యోగీశ్వర యనియుం బేర్లుకలవు.

'ఆగా' బిరుదము — తొల్లింట టర్కీ దేశమున జెనిస్సరీస్ అనంబడిన పటాలముల గొప్ప సైన్యముండెడిది. దాని ప్రధానోద్యోగికి 'ఆగా' బిరుదముండెడిది. ఇక్కాలమున నా పటాలము తీసివేయఁబడినది. రాజ్యవిధానమును మారినది. ఆగా బిరుదము మాత్రము మహమ్మదీయులందు నామముగను, గౌరవార్థపదముగను వాడుకొనంబడుచున్నది.

ఆగారిక్ (Agaric) — జర్మను భాషా పదమగు Agarikon పదమునుండి గల్గినది. దానికి ఫంగస్ అర్థము. కొన్ని మొక్కల ఆకుల వెన్కపట్టు తెల్లని ఫంగస్ జాతుల దోషములకు ఆతెగవే యగు కుక్కగొడుగులు(పుట్టకొక్కులు) మొదలగు ఫంగస్ జాతులకన్నిటికి సాముదాయముగ ఆంగ్లవృక్షశాస్త్రమున (Botany యందు) వాడఁబడుపదము.

ఆగియన్ స్టేబిల్ (Augean Stable). Augeas అను పేరుగల ఒక నరపతియొక్క పసువులశాల శుభ్రపర్చబడక చిరకాలము, మల మూత్రములతో నిండి యట్లె యుండెడిదట. కాన చిరకాలముగ నపరిశుభ్రస్థితియందున్న దానిని Augean Stable అని ప్రసంగములందు వాడ నారంభించిరట. మరియు నాభూపతికి మూడు వేల పసువు లుండెడివట. హెర్క్యులిసను వాని నా పసువులశాల యొక రోజులో శుభ్రపర్చ మని యారాజు నియమింప, నా హెర్క్యులిస్ ఒక జలప్రవాహమును మరల్చి, ఆ గోశాల గుండా ప్రవహింపఁజేసి, అట్లె ఒక దినములోపు ననె దాని బరిశుభ్రమగునట్లొనర్చెననియుం జెప్పబడినది. ఆ జలప్రవాహము, ఆల్ఫియస్ నదినుండి యనియుంగూడ చెప్పఁబడినది.

ఆగ్నేయపురాణము— ఇది యొక ఉపపురాణము, భృగుప్రోక్తము. యజ్ఞములు మొదలగు నగ్ని విషయముల నెరింగించు పురాణము. దీని శ్లోకసంఖ్య పదునేను వేలు.

ఆగ్రా, అయోధ్య, సంయుక్త రాష్ట్రములు — దీనిని సంయుక్తరాష్ట్రము లనియు, యునైటెడ్ ప్రోవిన్సెస్ ఆఫ్ ఆగ్రా అండ్ ఔధ్ అనియు, యునైటెడ్ప్రోవిన్సెస్

నియుకూడ వాడుచున్నారు. క్రీ. వె. ౧౮౭౭ లో యీరాష్ట్రపు చేర్పాటు జరగినది. అత్తరి North-western Provinces and Oudh అని పేరిడఁబడెను. అప్పటికి ఆగ్రా ప్రోవిన్సే నార్తు వెస్ట్రన్‌ప్రోవిన్సనంబడుచుండెను. బంగాళమున కిది వాయవ్య (North-west) దిశగా నుండుటయే దీనికిం గారణము. క్రీ. వె. ౧౯౦౧ లో నార్తు వెస్ట్రన్‌ఫ్రాంటియర్‌ప్రోవిన్సును వేరుగ నేర్పర్చుచో ఆ తొల్లింటిపేరును రద్దుపర్చి ఆగ్రా ప్రోవిన్సని వాడునట్లొక ప్రోక్లమేష నొసంగఁబడియెను. సంయుక్తరాష్ట్రములు ౧౦౭౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యముకలది. చదరపుమైలునందు ౪౪౫ జనులున్నట్టు లెక్కింపఁబడినది. (ఆగ్రాప్రోవిన్సు, అయోధ్యరాష్ట్రము చూడుఁడు). మరియుం గొందరాంగ్లేయోద్యోగులు యు. పి. (U. P.) అనెదరు. ఇది ఆంగ్లమున United Provinces అనుటకు గురుతేకాని పేరుకాదు.

ఆగ్రా నగరము — తొల్లింట వ్రజమండలవనములలో నగ్రవనమనంబడిన యిత్తావున గల నగరము ఇప్పు డాగ్రాయనంబరగుచున్నది. దీని చరిత్ర తర్వాతకాలమునం దెట్లున్నదీ తెలియరాదుగాని లోడీవంశపు ప్రభువులకిది రాజధానిగ నుండెను. వారినే పానిపట్టుకడ జరిగిన సంగరమున బేబరు చక్రవర్తి యోడించి రాజ్యమాక్రమించెను. ఆగ్రానగరముయొక్క ఇప్పటి యాకారరూపములు ఇంచుమించు మొగలాయి చక్రవర్తులగు అక్బరు, జహాంగీరు, షాజహానుల వల్లను పిదప ఆంగ్ల [illegible] మువారి వలనను గల్గినవి.

పానిపట్టు యుద్ధమున నీ రాజ్యము స్వాధీనమైనపిదప బేబరు సుతుఁడు హుమయూనునకు కోహినూరు వజ్రము ఈ యూరునందే గ్వాలియరుసంస్థానపు రాజకుటుంబమువారిచే కానుకగ నొసంగఁబడెనట. క్రీ. వె. ౧౫౩౦ డిశంబరు ౨౬ వ తేదిని బేబరిట నేమరణించెగాని యాయన శరీరము కాబూలునకుం గొంపోబడి, అట గోరీచేయఁబడియెను. హుమయూనునకుఆగ్రాతో ఇతర సంబంధములు గాన్పింపవు. తరువాత నక్బరు చక్రవర్తి క్రీ. వె. ౧౫౬౫ లో తనరాజధానిని ఆగ్రాకు ఢిల్లీనుండి మార్చెను. అక్బరు రాజపుత్రస్థానపు ఎడారియందొక చెట్టుక్రింద ౧౫౪౨ అక్టోబరు ౧౫ తేదీని జనించినవాఁడు. తల్లిపేరు హమీదా. ఈమె పారసీకదేశపు వనిత. తండ్రి యనంతరము తన పదునాల్గవ సంవత్సరమున ఢిల్లియందు సింహాసనమెక్కి, అట నేడుసంవత్సరములుపాలించి, రాజధానిని ఆగ్రాకు మార్చెను. తోడనే యమునాతీరమున నిప్పుడున్న కోటంగట్టెను. మైలున్నర పొడవుకలదు. కోటలలో ప్రపంచమున నిది నిరుపమానమైనదిగ చెప్పఁబడుచున్నది.

కోటగోడల ఎత్తు డెబ్బది యడుగులుండును. ఈ కోట యధికారస్థానముగా కాబూలు మొదలు డక్కావరకును, కాశ్మీరము మొదలు దక్షిణమున అహమద్నగరువరకు నుండిన రాజ్యము పాలింపఁబడెను.

అక్బరునకు సంతానముగలుగుట యాలస్యమై ఆగ్రానుండి కొంతదూరమునంగల శిక్రీయనుగ్రామమున వసించుచుండిన షేకు సలీమ్‌ఛిస్తియనంబడు ఒక మహాత్ముని వరప్రసాదముగ జహాంగీరు జనింప మిగుల యుప్పొంగి అక్బరు శిక్రీయందు తనరాజధాని నేర్పర్చుకొనియెను. కాని అక్బరు మరణానంతరము ఏబది సంవత్సరములలో నది వదలివేయఁబడి తిరుగా నాగ్రాకే జేర్పఁబడెను. తర్వాత జహాంగీరును, ఆయనకుంబిదప షాజహానును ఆగ్రాయందలి పెక్కు కట్టడములంగట్టించిరి. అక్బరు గోరీ చాల పెద్దది: అది ఆగ్రా కైదుమైళ్ల దూరముననున్నది. చూడఁదగిన గొప్పకట్టడము: ఆగ్రాకోటలోని మార్బలు కట్టడములును తాజ

మహాలును, ఢిల్లీలోని జుమ్మామసీదును కట్టిన వాఁడు షాజహానుచక్రవర్తియే. (ఫతేపూరు శిక్రీ చూడుఁడు). తాజమహల్ పగటియందు రాత్రి యందు కూడ చూడదగినది. అక్కాలపు జనులకు ప్రయాణమార్గములలో ప్రధానమైయుండిన యమునానదియందలి మార్గమును తన స్వాధీనము నందుంచుకొన నక్బరుచక్రవర్తి యాతావున తన దుర్గమును నిర్మించియుండనోపు. ఆగ్రాయందు చూడఁదగినతావులు చాలకలవు. వానివ్రాయుట కిది తావుకాదు.

ఆగ్రాప్రోవిన్సు — దీని కుత్తరమున హిమాలయము, అయోధ్యరాష్ట్రము, నేపాల దేశము, తూర్పున బీహారుదేశము, దక్షిణమున రీవా బుందేలుఖండము, గ్వాలియరు సంస్థానము, పశ్చిమమున రాజపుత్రస్థానము, పంజాబుదేశమును ఎల్లలు. (ఆగ్రా, అయోధ్య సంయుక్త రాష్ట్రములు చూడుఁడు). వైశాల్యము ౮౩౦౦౦ చతురఁపుమైళ్లు. ఇండియాదేశమంతటిలో శ్రేష్ఠభాగము. ఇందున్న కనూజపురము తొల్లింటి కన్యాకుబ్జ దేశమునకు రాజధానిగ నుండినది. పిదప జయచంద్రునకు (పృథ్వీరాజు ప్రతిస్పర్థి) రాజధానిగ నుండిన పురము. ఆగ్రాపురము (తొల్లింటి యగ్రవనము) ఒకప్పుడు మొగలాయి చక్రవర్తులకు రాజధానిగ నుండినది క్రి. వె. ౧౭౭౫ లో బనారసు నగరము బ్రిటీషువారికి వశమయ్యెను. గత ౧౯ వ శతాబ్దారంభకాలమున ఇతరజిల్లాలు బ్రిటీషు పరిపాలనకుం జేర్పఁబడెను. క్రి. వె. ౧౮౭౭ లో ఈప్రోవిన్సు, అయోధ్య ప్రోవిన్సునకుం జేర్పఁబడి, ఏకపరిపాలనకుఁ దేఁబడెను.

దేశము గొప్ప సమతలప్రదేశము, గంగా యమునా నదులును, వాని యుపనదులును, దేశముగుండా ప్రవహించు నదులు. గంగాయమునల నడుమనున్న దోఆబు మిగుల ప్రాముఖ్యమైనది. నీటికాల్వలు దేశమునం దంతటను గంగాయమునా జలముల నవ్వారిగఁ బ్రవహింపం జేయు సన్నాహకారులమై యున్న దేశముగ నున్నది. హరిద్వారముకడనున్న మహారాణ్పూరు (సముద్రమట్టముపై ౧౦౦౦ అడుగుల ఎత్తు) నుండి (౩౮౭ అడుగుల ఎత్తునున్న) బనారసు నగరము వరకు, ఈదేశ మేటవాలుగ నున్నది. శివాలిక్ (సపాదలక్ష) పర్వతములు గంగానదికిని విపాశ (ఇప్పటి బియాస్) నదికిని నడుమనున్నవి. రామ గంగానది ఉత్తరమునుండియు, వేత్రవతీ నది (ఇప్పటి బేట్వా) దక్షిణమునుండి గంగానదియందు సంగమించెడి యుపనదులు. గోధుమలు, గసగసాలు, నూనెగింజల పంటలు, నీలిమందు, చెఱకు, ప్రత్తి, తేయాకు మొదలగు పంటలవ్వారిగఁ బండుచున్నవి. వర్షము లెక్కువ లేకున్నను కాలువల నీరు సమృద్ధిగాఁ గల దేశము, హిందువులు హిందీభాషను, మహమ్మదీయులు ఉరుదుభాషను మాట్లాడుచుందురు. ఆగ్రాప్రోవిన్సునందు డివిజనులు కలవు. అవి జిల్లాలుగ విభజింపఁబడి యున్నవి.

ఇవి ౧. ఆగ్రాడివిజను, ౨. ఝాన్సీడివిజను, ౩. బనారసుడివిజను, ౪. అలహాబాదుడివిజను, ౫. మీరటుడివిజను, ౬. కుమాన్ డివిజను, ౭. రోహిల్కండు డివిజను.

ఆగ్రాయణ గోత్రము - నిధ్రువ (గణము చూడుఁడు).

ఆగ్రాయణ పౌర్ణమి - ఆగ్రాయణమనిన జూదము, పాచికలాట. కౌముదీ పౌర్ణమి. (జూదముల పౌర్ణమి చూడుఁడు.)

ఆచరణీయములు లేక ఆచరణ షట్కము — ౧. శ్రవణము- శ్రద్ధగా వినుట, ౨. చింతనము- వినినదానిని పిదప తిరిగి

తిరిగి తలపోయుట. 3. నిశ్చయము- తలపోసిన దానిం దన మనస్సున స్థిరపరచుకొనుట. ౪. నిష్ఠ- మనస్సున స్థిరపరచుకొనిన దానిని తనకు నియతిగ నేర్పరచుకొని యాచరింపఁ బూనుట, లేక స్థిరపరచుకొనిన దానిని తాను వాడుకొను చుండుట.

ఆచరణీయకృత్యములు — ౮ (శైవ ధర్మమున నిత్యకృత్యములు) శ్లో॥ రుద్రాక్షధారణం భస్మ ధారణం లింగమజ్జనమ్। (శ్రీమత్షడక్షరీమంత్రో) పాసనాచర పూజనమ్। గురుపూజా చలింగార్చనాదికం య్యైక్య భావనా॥ ౧. భస్మ, ౨, రుద్రాక్ష ధారణలు, 3. మజ్జనము, ౪. షడక్షరీ మంత్రజపము, ౫. గురు, ౬. చరపూజలు, ౭. శివ పూజావిధి, ౮. ఐక్య భావన. ఈ ఎని మిదియు శైవ ధర్మ నిత్య కృత్యములు.

ఆచారకాండము — ధర్మశాస్త్రమగు విజ్ఞానేశ్వరీయములోని ఒకకాండము. ఇందు చతుర్వర్ణములకు విధ్యుక్తాచార ధర్మములు వివరింపఁబడినవి. మఱియు గర్భాధాన, పుంసవన, సీమంత, గర్భదోష నివారణకర్మలు, జాతకర్మనామకరణ చౌలోపనయనాది విధాయక కర్మలు మొదలగునవి వివరింపఁబడినవి.

ఆచారః ప్రథమోధర్మః — సనాతనముగా నడచుచుండు నాచారము మొదటి ధర్మమని భావము. (ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి).

ఆచారమున కంతమూ లేదు, అనాచారమున కాదియూలేదు — ఆంధ్రలోకోక్తి.

ఆచెన్-హీలింగుస్థా— శార్లేమాగాన్ చక్రవర్తి రాజధాని చూడుడు.

ఆజ్ఞాచక్రము ఇది యోగశాస్త్రమున శరీరమందలి షట్చక్రములలో నారవది. భ్రూమధ్యమున (కనుబొమలనడుమ) సుషుమ్నా నాడియందున్నది. దీనిం ద్రికూట మనియు నందురు. ఇట శంభుఁడు లేక పరమశివుం డధిదైవతముగను (ఇది హంసరూపముగవలె నుండును), హాకినీశక్తిగను, ప్రణవమగు ఓంకారము బీజాక్షరముగను, ఈ చక్రముంగూర్చి చెప్పఁబడినది. ఇది భౌతికశరీరమందలి మనస్సుతో సంబంధము కలదనియు, ఇట రెండు యోగనాడులు కలవనియు, ఇట హం, క్షం అను ధ్వను లుత్పన్నమగుచుండుననియు, దీనిని రుద్రగ్రంధి యని వాకుచుందురనియు చెప్పఁబడినది. ఆజ్ఞాచక్రము పూర్ణచంద్రబింబముం బోలి శ్వేతవర్ణముగ నుండుననియు, బిందు, నాద, శక్తు, లిందుండుననియు, మహాలోక సంబంధమనియు, ఇట ధారణ మొనర్చిన కర్మనాశమగుననియు, జీవన్ముక్తి సిద్ధించుననియు, అష్టమహాసిద్ధులు, ద్వాత్రింశ (3౨) ల్లఘుసిద్ధులు స్వాధీనమగుననియు, జ్ఞానయోగులు ప్రణవధారణ మొనర్తురనియు చెప్పఁబడినది. ఆంగ్లవైద్య విద్యావిశారదులు Cavernous Plexus అని పేరిడిన నాడికడ నీచక్రస్థానముండుననియు, ఇది మనస్తత్వసంబంధమనియు, గుండ్రని యాకారము గలదనియు, సంకల్పవికల్పములకు తావనియు, ఐతరేయలింగమనియు ఈ చక్రము వివరింపఁబడినది. ఈ చక్రమునందు అజప దినమునకు వేయి నడచుచుండుననియుఁ జెప్పఁబడినది.

ఆటమ్నల్ ఈక్వినోక్సు (Autumnal Equinox) — సీజన్సు చూడుడు, ఈక్వినోక్సు చూడుఁడు.

ఆటలమ్మ వ్యాధి (Chicken Pox) — ఇది మశూచికముం బోలిన వ్యాధి. అంత బలకరమైనది, అపాయకరమైనది కూడ కాదు. దానియందువలెనె తొలుత తలనొప్పి, జ్వరము,

కల్గిగాని, ఏదో యొకటి కల్గిగాని ఒక్కొకతాపుస కలుగకుండగాని సంభవింపవచ్చును. మఱియు మశూచికమువలెనె శరీరమంతయు పొక్కులు కల్గుంగాని, ఇవి చాల తక్కువగను, తేలికగను ఉండును. ఇది మూడు లేక ఐదు దినములలో దిగిపోవును. దానివలెనె పొక్కులు ఎండి రాలి పోవుట సంభవించును. కొందరు బాలురు ఆడుకొనుచునే యుండగ, జ్వరము తగులకుండ గనే సంభవించుతరి నతిచులకనగ నివారణ మగును. ఇది అంటువ్యాధియగుట జాగ్రతం గొనవలసియుండును. వేపఆకు పసపు దీనికోష నివారకముందురు. రోగి సంపర్కమువలన నీ రోగము వ్యాపించుచుండును. ఈవ్యాధి కుదిరినపైని శరీరమున మచ్చలుండవు. (అంటువ్యాధులు సూక్ష్మజీవులు, మశూచికము చూడుడు). ఈవ్యాధి కోడిపిల్లలకుం గూడ తగులుచుంట, దానింబట్టి ఆంగ్లమున చికెన్ పాక్సు అని పేరయ్యెనందురు.

ఆటోగ్రాఫీ (Autography) — ఒకని స్వదస్తూరిగాని, సంతకముగాని వ్రాతపోలికవలెనే ఒక కర్రబిళ్ల లేక లోహపురేకు మొదలగు వానిపై చెక్కిన,యట్లే పెక్కుముద్రించవచ్చును. అట్లు రచించు కళ.

ఆట్మోమీటర్ (Atmometer) — జర్మను భాషయందు ఆట్మస్ (Atmos) అనిన నీటియావిరికర్థము. మీట్రన్ (Metron) అనిన కొలచుట. నీరు ఆవిరిగ మారుచుండు పరిమాణపు లెక్కందెలుపు పరికరము.

ఆడఁబోయిన తీర్థ మెదురుగా వచ్చినట్లు — అదృష్టమని భావము. ఆంధ్ర లోకోక్తి.

ఆడభీర — భీర చూడుడు.

ఆడలేక మద్దెల ఓటిదన్నట్లు అనగా తన యసమర్థతను పరికరములపైఁగాని, యన్యులపైఁగాని బెట్టుటం దెల్పుసామెత. ఆంధ్ర లోకోక్తి.

ఆడాలు — లా. Arabis chinensis. ఆడాలు ఆవాలవలెనే యుండును. సౌమ్యమగు కాక జేయుననియు, పైకి పట్టువేసిన కవుంు దెబ్బలు, గుండెలు, ప్రక్కలు, ఇంక నిట్టితావుల గల నొప్పులలో రక్తము గూడుకట్టిన బాధలు నివారించి కరిగించునని చెప్పఁబడినవి. గర్భిణీ స్త్రీల కధికముగ నీయరాదు ఇచ్చిన గర్భ స్రావము గల్గించెడిని.

ఆడిటరు (Auditor)— లెక్కలను బరిశీలించి అవి సరిగా నున్నటుల గాని లేక లేనటుల గానిదెల్పు నాతఁడు. గొప్ప గొప్ప వర్తకసంస్థలు ఏటేట నొకసారి ఆడిటరు పరిశీలనల చేత లెక్కలను పరీక్షింపఁ జేయుట యవసరమేనని తలంచుచున్నారు. జాయింటు స్టాకు కంపెనీల లెక్కల కాడిట్పరిశీలన ధర్మమును, శాసనము విధించుచున్నది. పరిశీలనకు ఆడిటింగు (Auditing) అని పేరు. అన్ని కాగితములు, అన్ని పుస్తకములు ఆడిటరుకు చూపి తీరవలసి యుండును. లెక్కలు సరిగానుండిన అందు సరిగా నున్నవని వ్రాసి ఆడిటరు సంతకము చేయును. లేకున్న, కల దోషములను, తేడాలను, తప్పులను వివరించి చూపి సంతకము చేయుచుండును.

ఆడిఫోన్ (Audiphone) — చెముడు గలవారికి వినిపింపఁజేయు పరికరము. ఇది పండ్ల కడ చేర్పఁబడి, పండ్ల గుండా, ఎముకల గుండా మెదడునకు చేరి వినిపింపజేయునని చెప్పఁబడినది.

ఆడియోమీటర్ — ఒక టెలిఫోను (Telephone) న కమర్చి యొకనియొక్క కర్ణేంద్రియమునకుగల శ్రవణ శక్తి ఎంతబలముగ నున్నదో కొలచు పరికరము.

ఆడేకాలు పాడేనోరు ఊరుకొనలేవు — ఆంధ్రలోకోక్తి.

ఆఢకము (కుంచము) — నాల్గుశేరులు. (ఆయుర్వేదమానము చూడుఁడు).

ఆతతాయి — ఆతతాయి అనఁగా విషముపెట్టి చంపువాఁడని సర్వసాధారణముగ నర్థము. ఈ క్రిందివారిని షడాతతాయి లందురు, ౧. విషముపెట్టి చంపుదుర్మార్గుఁడు, ౨. ఇండ్లు గాల్చుదుర్మతి, ౩. ఆయుధములతో పైకురికి కలియఁబడి బాధించుక్రూరుఁడు, ౪. ధనమపహరించిన దుష్టుఁడు, ౫. భూమినాక్రమించు దుర్జనుఁడు, ౬. అన్యస్త్రీలను ప్రోద్బలమున చెరిపి లేవదీసికొనిపోవు దుర్మతి. శ్లో॥ అగ్నిదో గరదశ్చైవ । శస్త్రపాణిర్ధనాపహః । క్షేత్రదారాపహారీచ । షడైతే ఆతతాయినః॥ ఆతతాయివచ్చినచో నాలోచింపక వాని వధింప వలసినదనియు, ఆతతాయిని జంపుటవలనఁ జంపిన వాని కేదోషమును గలుగదనియు వచించి యున్నారు. అనఁగ నంతపాపులని వ్యక్తమగు చున్నది. "ఆతతాయినమాయాంతం హన్యా దేవావిచారయన్ । నాతతాయివధే దోషోహంతు ర్భవతికశ్చన॥"

ఆతపగోత్రము — నిధ్రువగణము చూడుఁడు.

ఆతపత్రరేఖ (గొడుగు) — దీనిని దండ సహితాతపత్రరేఖ యనియు నందురు. (పురుష సాముద్రికము చూడుఁడు, స్త్రీసాముద్రికము చూడుఁడు.)

ఆతపస్నానము (Sunbath) — సూర్యాగ్రకిరణచికిత్స చూడుఁడు.

ఆతురే నియమోనాస్తి — ఆతురత (నిదానము లేకపోవుట) గలవానికి నియమ ముండదని భావము. ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి.

ఆత్మ — ఆత్మయన చైతన్యస్వరూపము. ఇది సర్వసాధారణముగ నగు అర్థము. ఇది జీవాత్మ, పరమాత్మ యని ద్వివిధముగ నుండును. జీవాత్మ యన ప్రాణమనియు, పరమాత్మ యన ప్రాణములకు మూలస్థాన మగునదగు పరమేశ్వరుఁడనియు సర్వసాధారణముగ శాస్త్రములందు వాడిరి. ఇంక పరమేశ్వరు నంగీకరించని బౌద్ధ మతస్థులు మొదలగువారు ఆత్మను బుద్ధి యని గాని, మనస్సనిగాని వారలకనుకూలమగునట్లు వాడిరి.

ఆత్మచ్ఛిద్రంనపశ్యంతిపరచ్ఛిద్రానుసారిణః — ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి. ఇతరుల తప్పుల నెన్నువారు తమ తప్పులం బాటించుకొన్నరని భావము.

ఆత్మభవ గోత్రము — కపిఉపగణము చూడుఁడు.

ఆత్మానందము — ఆనందములు చూడుఁడు.

ఆత్మానాత్మవివేకము — దీనికి నిత్యానిత్యవివేకము అని పేరు. సాధనచతుష్టయము చూడుఁడు.

ఆత్రేయగణము — ఇది అత్రిమహర్షి సంతతియందలి యొక గణము. ఇందు నూటపండ్రెండు గోత్రములు కలవు.

బోధాయనసూత్రోక్త గోత్రములు (౫౩) — ౧. అంగిమా, ౨. అత్రి, ౩. అరుణాత్రేయ, ౪. ఆత్రేయ, ౫. ఇంద్రాతిథి, ౬. ఔద్దాలకి, ౭. కాలాయని, ౮. కావిష్ఠర, ౯. కార్ష్ణాయని, ౧౦. కృష్ణాత్రేయ, ౧౧. కాద్రేయ, ౧౨. గాధిపతి, ౧౩. గోపవన్య, ౧౪. గోభేయ.

౧౫. గౌరగి, ౧౬. గౌరగ్రీవి, ౧౭. గౌరాత్రేయ, ౧౮. చంద్రాతిథి, ౧౯. ఛందోగి, ౨౦. ఛాగల, ౨౧. ఛాంది, ౨౨. తృణబింసు, ౨౩. దత్తాత్రేయ, ౨౪. దాక్షి, ౨౫. ద్రోణనాథ, ౨౬. ధౌరాంగి, ౨౭. నంగి, ౨౮. నీలాత్రేయ, ౨౯. నీలాయన, ౩౦. పుష్పి, ౩౧. పౌష్టిక, ౩౨. బాలేయ, ౩౩. భాగల, ౩౪. భాంగతి, ౩౫. భూమి, ౩౬. భారద్వాజాయన, ౩౭. మహాత్రేయ, ౩౮. మాలరుచ, ౩౯. మాహులి, ౪౦. వామరథ్య, ౪౧. వ్యాలి, ౪౨. వైతభావి, ౪౩. వైదేహ, ౪౪. శ్యామాత్రేయ, ౪౫. శిశుపాల, ౪౬. శ్వేతాత్రేయ, ౪౭. శోద్రేయ, ౪౮. సంచవ్యాని, ౪౯. సాకేతాయన, ౫౦. సుపుష్పి, ౫౧. సోహచ్ఛరాల, ౫౨. సౌగయ, ౫౩. సౌరగి.

కాత్యాయన సూత్రోక్తగోత్రములు (౧౯) - ౧. ఆహాయన, ౨. ఔషస, ౩. కైరజి, ౪. గోపవన, ౫. జానుకి, ౬. చైత్రాయణ, ౭. తైలేయ, ౮. పంచజన, ౯. భాగమాన, ౧౦. బాహుతంత్రి, ౧౧. బాహుమిత్ర, ౧౨. విదర్కి, ౧౩. వైలేయ, ౧౪. శాక, ౧౫. శాంఖరి, ౧౬. శౌనకర్ణి, ౧౭. శ్వేతకి, ౧౮. సౌభృతి, ౧౯. హార.

మాత్స్యసూత్రోక్త గోత్రములు (౧౨) - ౧. ఆర్యపథ, ౨. ఉద్గరగ్రీవి, ౩. కానజిహ్వ, ౪. గోణిపథ, ౫. గౌర్వన్య, ౬. జగలద, ౭. భాగలి, ౮. వైడాలి, ౯. శాకటాయన, ౧౦. సాంఖ్యేయ, ౧౧. సారాపగ, ౧౨. సౌత్కవర.

ఇతరగ్రంథోక్త గోత్రములు (౨౮)-౧. అర్ఘాయన, ౨. ఔతిథి, ౩. ఔపమిత్య, ౪. కృష్ణచేంద్రి, ౫. గణపతి, ౬. చైత్రేయ, ౭. దార్భ్య, ౮. దులాభ, ౯. సమధత్రి, ౧౦. నిశాయన, ౧౧. పాదభూత, ౧౨. పౌర్వతిక, ౧౩. బాదంతి, ౧౪. బాదర్యాయన, ౧౫. బాహ్వాంతర, ౧౬. బాహుమషి, ౧౭. మతంగ, ౧౮. మద్రణ, ౧౯. రామని, ౨౦. రిషమ, ౨౧. వైశాఖి, ౨౨. వైశ్వానికి, ౨౩. శకిలాకి, ౨౪. శాకలి, ౨౫. శాథూలకి, ౨౬. స్వస్తికృత్, ౨౭. సాత్యకి, ౨౮. సాత్వకి. ఈ ఆత్రేయగణమొందలి ౧౧౨ గోత్రములకు ప్రవరరూపముఒకటే. ఆత్రేయ, అర్చనానస, శ్యావాశ్వ.

ఆత్రేయగోత్రము — ఆత్రేయగణము చూడుడు.

ఆత్రేయర్షిగోత్రము — (శిష్టకరణములు చూడుడు). ఈగోత్రమువారికిం బ్రహ్మర్షి అత్రియనియు, ప్రవర, ఆత్రేయ, అర్చనానస, శ్యావాశ్వయనియు చెప్పంబడినది. శిష్టకరణములలో కొండవలసవారు, ములగవల్సవారు, వాండ్రంకివారను ఇంటిపేర్లు గలవారీగోత్రజులై యున్నారు.

ఆత్రేయాయణగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుడు.

ఆత్రేయినది — బంగాళదేశమున రాజషాహిమండలమున మాండాయనంబడిన గ్రామము ప్రక్కంబడి ప్రవహించు నదికి ఆత్రేయి యని పేరు. అట శ్రీరామనవమికి యాత్ర జరుగునట. దినాజిపూరు మండలముగుండా ఆత్రేయీనది ప్రవహించెడిని. త్రిస్రోతనదియందు జన్మించును. ఆత్రేయీనదిం గూర్చిన ప్రశంస కామాఖ్యతంత్రము, ఏడవ అధ్యాయమున కలదు.

ఆదమ్ (Adam) — యూదమతస్థులకు, క్రీస్తుమతస్థులకు, మహమ్మదీయమతస్థులకు మూలపురుషుఁడు. మహమ్మదీయులకు మొదటి ప్రవక్త. భార్య ఈవు, కుమారులు ఆబెల్ కెయిన్ అను వారలు. దేవునివలన ఈడెన్ తోటలో నుంచబడెను. విజ్ఞానమొసంగు

వృక్షపుపండ్లు తప్ప తక్కినవి తినవచ్చునని యాజ్ఞాపింపబడి, ఆయాజ్ఞ మీరి స్వర్గమునుండి బహిష్కరింపఁబడిరనియు, ఆతఁడు సిలోనునందలి ఆడమ్సుపీక్ (సామంతకూట పర్వతశిఖరము) న బడెనట. అట తపంబొనర్చి దిగి వచ్చి, ఏడమ్సు బ్రిడ్జి అనంబడు ఇసుపగట్టుపై నడచి సముద్రముం దాటి భరతదేశమున భార్యం గలుసుకొనెనని బైబిలునందు చెప్పఁబడినది.

ఆదమ్ఖైల్తెగమహమ్మదీయులు — ఆఫ్రిడీతెగ మహమ్మదీయులు చూడుఁడు.

ఆదాము — ఏడమ్ చూడుఁడు.

ఆదాముహవ్వలువసించుతోట — ఏడెన్సుగార్డెన్ (అనంబడిన) ప్రదేశము చూడుఁడు.

ఆదికాలపు (ప్రపంచమందలి గొప్ప వింతలు (Seven Wonders of the World, Old Ages) — ౧. ఈజిప్టుదేశములోని పిరామిడ్సు, ౨. బేబిలన్‌నగరపు ఉద్యానవనము, ౩. మాసోలియస్ సమాధి, ౪. (ఎఫిసస్సునందు) డయానాదేవళము, ౫. రోడ్సుపురమునందలి గొప్ప సూర్యవిగ్రహము, ౬. (ఫిడియస్‌డోన్ రచించిన) జూపిటర్ విగ్రహము, ౭. ఈజిప్టుదేశమందలి ఫరాస్ భవనము (బంగారు భవనము). ఇవి యాదికాలమున ప్రపంచమునందు సప్తమహాశ్చర్యకరములగు నిర్మాణములని చెప్పంబడినవి. వీనిని ఒక కవి ఆంగ్లమున పద్యముగ జేసెను. ఇవి ఆదికాలపు వింతలు (Wonders) గఁ జెప్పఁబడినవి. (ఆయాతావులందు చూడుఁడు). మధ్యకాలములందిట్టివే ఏడు చెప్పఁబడినవి. అమెరికాదేశస్థులు ఇట్టివే ఏడు వింతలు చెప్పుచున్నారు.

ఆదితాళము — తాళములు చూడుఁడు.

ఆదిత్యగణము (ద్వాదశాదిత్యులు) — ౧. ధాత (పాఠాంతరమున అజుఁడని చెప్పఁబడినవాఁడు), ౨. మిత్రుఁడు, ౩. అర్యముఁడు, ౪. శక్రుఁడు (పాఠాంతరమున పర్జన్యుఁడని చెప్పఁబడినవాఁడు), ౫. వరుణుఁడు, ౬. అంశుమంతుఁడు (పాఠాంతరమున ఇంద్రుఁడని చెప్పఁబడినవాఁడు), ౭. భగుఁడు, ౮. వివస్వంతుఁడు, ౯. పూషుఁడు, ౧౦. సవిత (పాఠాంతరమున అర్కుఁడని చెప్పఁబడినవాఁడు), ౧౧. త్వష్ట, ౧౨. విష్ణువు. వైవస్వతమన్వంతరమున శక్రుఁడు, విష్ణువు ఆదిత్యులుగనుండి చక్షుర్మన్వంతరమున తుహితులైరని చెప్పంబడియున్నది. కల్పాదియందు పండ్రెండుగురు దేవర్షులు సృష్టింపఁబడిరనియు, వారికి జయులని పేరుండెననియు, వారు సృష్టికి వ్యతిరేకులై బ్రహ్మచే ప్రతిమన్వంతరమునందు తిరుగతిరుగ జన్మించుచుండుటకు శపింపఁబడిరనియు, వారే ద్వాదశాదిత్యులుగ జన్మించినవారనియు చెప్పఁబడినది. వీరి నామములు సూర్యునకుఁ గూడ నామాంతరములుగ వాడుచున్నారు. ఆదిత్యులు నవదేవతాగణములలోనివారు. (పితృగణము చూడుఁడు).

ఆదిత్యగతిన్యాయము — సూర్యుఁడు తిరుగుట యని యర్థము. చేయఁ కనపడక పని నదేపనిగ జేయుటం దెల్పు న్యాయము.

ఆదిత్యసేనగణము — ఇది విశ్వబ్రాహ్మణులయం దొక గణము. ఇందైదు గోత్రములు చెప్పఁబడినవి. (ప్రణవశాఖ విశ్వబ్రాహ్మణులు చూడుఁడు) ౧. ఆదిత్యసేన గోత్రము- ఆదిత్యసేన, తపనీయ, అర్వంత (త్రయార్షేయ ప్రవర). ౨. అర్వంతర్షి గోత్రము- తపనీయ, అర్చిత, ప్రార్చిత, ప్రియమేధస, అర్వంత (పంచార్షేయ ప్రవర). ౩. అర్చితర్షి గోత్రము- అర్చిత, ప్రార్చిత, ప్రియమేధస (త్రయార్షేయప్రవర). ౪. కర్దమ గోత్రము- అర్వంత, రవిరస్మి, కర్దమ,

(త్రయార్షేయప్రవర). ౫. పరాశ్చిత ర్షిగోత్రము- కర్దమ; రవిరస్మి, ఆర్వాంత, ప్రియమేధస ప్రాశ్చిత, (పంచార్షేయప్రవర).

ఆదిద్రావిడి క్షేత్రము — అజీజ్నగరు సెటిల్మెంటు చూడుడు.

ఆదిపచ్చఘునా — ఇది యొక ఓషధి. దీనిని శునశ్శేఫ మని కొందఱనెదరు. ఇది పైత్యముజేసి, సమస్త వాతములను, సర్వదోషములను నివారించి సర్వాంగములకు వేడి చేయుననియు చెప్పఁబడినది.

ఆదిల్ వంశనృపులు — తొల్లింట బహమనీరాజ్యము క్రీ. వె. ౧౪౮౯ లో ఐదు చిన్న రాజ్యములుగ చీలుటతో నేర్పడిన రాజ్యములలో నొకటియగు బీజపూర్ రాజ్యము నేలిన ముసల్మాను నృపులు. వీరిలో యూసూప్ ఆదిల్షా, అడి ఆదిల్షా మహమ్మదు, ఆదిల్షా మొదలగు వారు పేర్కొనఁ బడఁదగినవారు.

ఆదివారము (Sunday) — ఇది ఆదిత్యవారమను పదమునుండిక్లుప్తపర్చంబడినది. వారమునందలి మొదటిదినమని హిందువులు వాడుదురు. సూర్యప్రతిపాదకమైన దినముగ నెంచుదురు (మాఘమాసమందివి చాల ముఖ్యమగు పవిత్రదినములు).

క్రైస్తవులు వారమునందు కడదినమనియు, జహోవాదేవుఁడు గత ఆరుదినములందు సృష్టియొనర్చి ఏడవదియగు ఆదివారమున విశ్రాంతి గొనెంగాన దీనికి సేబతని పేరుగల్గెననియునందురు. ఆదిని వారి పూర్వులు క్రైస్తవులు కాకమున్ను దీనిని వారమున మొదటి దినముగ నెంచి, ఈదినమున సూర్యునారాధించుచుండిరందురు. బైబిలునం దిది కడదినముగఁ జెప్పఁబడినది, బైబిలునందు మనుష్యుల కేర్పరుపఁబడెంగాని మనుష్యులు సేబతుకొరకు సృష్టింపఁబడ లేదని చెప్పంబడినది.

ఆదివెలమలు — వీరి కులోత్పత్తిని గూర్చి వీరియందొక కథనము గలదు. మూల పురుషులగు పద్మనాయకులు, ఆదినాయకులు ననంబడువారిర్వురుండిరట. వారిర్వురును వైరులై కలహింప నందాదినాయకులు నిలువజాలక నొక జాలరివాని సాహాయ్యమున తప్పించుకొని నదిం దాటి సురక్షితులైరట. వారి సంతతివారే యాదివెలమలట. తక్కిన పద్మనాయక సంతతివారు రాచవెలమలు లేక వెలమదొరలనంబడుచున్నవారట. కాని ఉభయతెగలవారు బలిజవారేనట. జాలరివానియందుగల కృతజ్ఞతా సూచకముగ నేటికిని ఆదివెలమలందు వివాహములలో పాలచెట్టునకు జాలరివలను వ్రేలాడదీసి వానింబహూకరించి వివాహము నెరపెదరట. వీరి వివాహకాలములందు సప్తపదిని (సన్నికల్లు) ద్రొక్కుట యాచారము లేదని తెలిసెడిని. వీరి యందరువదిమూడు గోత్రములు, అన్ని ఇంటి పేరులును కలవందురు. (వెలమవారు చూడుడు)

౧. కోనతుల్లగోత్రము- అయినాలవారు
౨. వంతమారిగోత్రము- అంకాలవారు (౧)
3. అయంబకగోత్రము- అంకాలవారు (౨)
౪. ఆయుస్తగోత్రము- అంకాలవారు (3)
౫. నేమాకులగోత్రము- అమ్మనేనివారు
౬. శ్రీవంతసగోత్రము- ఆకునూరివారు
౭. పాలంకిగోత్రము- ఆకులవారు
౮. ఉల్లంబాకులగోత్రము- ఆరుమాకవారు
౯. పువ్వాడగోత్రము- ఇమ్మానేనివారు
౧౦. కౌండిన్యగోత్రము - ఉతెల్లరువారు
౧౧. పొన్నివెలగలగోత్రము- ఉమ్మడిసింగువారు
౧౨. దేవకలగోత్రము- కనకాలవారు
౧3. వేళ్లమూడిగోత్రము- కనకపల్లివారు
౧౪. పట్టిల్లగోత్రము- కావేరివారు
౧౫. పాలకులగోత్రము- కల్లివారు
౧౬. నలకలగోత్రము- కొప్పిశెట్టివారు

౧౭. వసిష్టగోత్రము- కల్లింబాకవారు
౧౮. పైనూరిగోత్రము- కోకావారు (౧)
౧౯. కూటవల్లి గోత్రము- కోకావారు
౨౦. దేవేంద్ర గోత్రము- కంచివారు
౨౧. రాయకుల గోత్రము- కొలితవారు
౨౨. కాడుల్ల గోత్రము- చిలంబివారు
౨౩. కరికుల గోత్రము- తలగరివారు
౨౪. ఒడివెల్ల గోత్రము- తాయివారు
౨౫. సకుడి గోత్రము- తిక్కానివారు
౨౬. కడవకూళ్ల గోత్రము- తీర్థవారు
౨౭. కాంతళ్ల గోత్రము- నంగిరెడ్డివారు
౨౮. క్షేత్రాల గోత్రము- నాయనివారు
౨౯. శ్రీవత్సల గోత్రము- నానిశెట్టివారు
౩౦. వసవలన గోత్రము- పరిమివారు
౩౧. నేమాకుల గోత్రము- పంచేటివారు
౩౨. యమగాని గోత్రము- పాలల్లువారు
౩౩. యమగాని గోత్రము- పాతానివారు
౩౪. బుగియడుగోత్రము- పాపినేనివారు
౩౫. నెక్కంద్రాగోత్రము- పాకనాటివారు
౩౬. శాండిల్యగోత్రము- పాకలవారు
౩౭. శెట్టెళ్లగోత్రము- పారలివారు
౩౮. కలియుగలగోత్రము- పిల్లారిశెట్టివారు
౩౯. శాండిల్యగోత్రము- పోకలవారు (౧)
౪౦. యమకల్లగోత్రము- పోకలవారు (౨)
౪౧. శెట్టెళ్ళగోత్రము- పోకలవారు (౩)
౪౨. వెలివెల్లగోత్రము- పోకలవారు (౪)
౪౩. ఆత్రేయగోత్రము- పోకలవారు (౪)
౪౪. ఉందంతలగాత్రము- పార్లభూతివారు
౪౫. నేమాకులగోత్రము- పోలుముదేలవారు
౪౬. సప్తర్షిగోత్రము- పోయింతలవారు
౪౭. కార్పతాలగోత్రము- మరగానివారు
౪౮. ఆమాకులగోత్రము- మాదిరాళ్ళవారు
౪౯. ఉద్దండలగాత్రము- మాగర్లవారు
౫౦. తామేలనగోత్రము- మాదిరెడ్డివారు
౫౧. పురసక్యాన్‌గోత్రము- మొగలిశెట్టివారు
౫౨. శెట్టిల్లగోత్రము- మోటుపల్లివారు (౧)
౫౩. కర్మాలగోత్రము- మోటుపల్లివారు (౨)
౫౪. నెమిలికలగోత్రము- రాజనాలవారు
౫౫. కౌండిన్యగోత్రము- పడియారుశెట్టివారు
౫౬. కూటవల్లిగోత్రము- వందివారు
౫౭. కలియుగలగోత్రము- వందంశెట్టివారు
౫౮. పెన్నివెలగలగోత్రము- వరదావారు
౫౯. వెలిసాలగోత్రము- వారణాసివారు
౬౦. వేయికళగోత్రము- వెలమాదివారు
౬౧. హారిదాసగోత్రము- సానంశెట్టివారు
౬౨. కడవకూళ్ళగోత్రము- చిరుతావారు
౬౩. కడవకూళ్ళగోత్రము- చిరుప్రూరివారు

తండ్రి కశ్యపప్రజాపతి, తల్లి కద్రువ, సవతితల్లిపేరు వినత, సవతి తల్లి కుమారుడు (సోదరుడు) గరుత్మంతుడు. ఆదిశేషుడే కద్రువసంతానమున జ్యేష్ఠుడు. ఈతని తల్లి కద్రువ, సవతియగు వినతను మాయ చేసి వంచించిదాసిగఁ జేసికొన నామె సుతుండగు గరుత్మంతుడు, ఈమె సుతులుకోరిన యమృతము దెచ్చియిచ్చి యామె దాస్యమును మాన్పెను. కద్రువసుతుఁ డాదిశేషుండు సహా ఖేదమునంది, గోకర్ణము బదరికాశ్రమము, గంధమాదనమునను గొప్ప తపం బొనర్చి పరమేశ్వరానుగ్రహము కల్గి విష్ణుదేవుని పాన్పుగను, భూభారము వహించునదిగను, నాగులకు రాజుగను పదవులనందెను. ఆదిశేషువున కొకతరి భృగుమహర్షి శాపముకల్గి, శ్రీకృష్ణ జన్మకాలమున, కొంచెము ముందుగ బలరాముఁడై భూమియందే జన్మింపవలసి వచ్చెనని చెప్పఁబడినది. కద్రువ, దక్షుని కూతురు. ఈమెయందు నాగకులము జనించెను. అందు ఆదిశేషుఁ డగ్రజుడు, వాసుకి, కర్కోటకుడు, తక్షకుడు, ఐరావతుఁడు, ఏలాపుత్రుఁడు మొద

లగు నాగములు ఆదిశేషువునకు (స్వాంత) రులే, కద్రువపుత్రులే. వాసుకి శివున కాభరణ మయ్యెను. (నాగకులము చూడుడు).

ఆదిశైవమతము (గురుక్కళ్ తెగ) - ఈమతస్థు లాంధ్రకరాటక ద్రవిడదేశములందు గాననగుచున్నారు. వీరికి గురుక్కళ్ అను బిరుదము గలదనియు, తామె యాదిశైవుల మని యు జెప్పుకొనుచున్నారు. ఆరాధ్యుల లోని శ్రీపతి పండితకృత, శ్రీకరభాష్యము వీరికి గ్రంథమనియు తామే నిజమున శైవులమనియుం జెప్పుకొందురు, వీరు శివాలయములందు పూ రులుగ నున్నారు, వీరికిం దీక్షకలదట. దేవా లయ ప్రతిష్ఠలు వీరు చేయుచుట ఆగమో మనియు, వీరందఱు గురుసాంప్రదాయస్థు లనియు జెప్పుకొందురు. వీరిమతము, అద్వైతుల మతమే యని తెలిసెడిని. వీరియం దాగమోక్తధర్మము లధికము. ఐక్యమే వీరియందునను ముక్తి. పతి పశుపాశములను త్రిపదార్థములును, సకల నిష్కలారాధనయుం గూడ వీరియందు కలదం దురు. బ్రాహ్మణులు. నాల్గు ఆశ్రమములును వీరియందు కలవు.

ఆదొండతీగ — లా. Capparis Zeilancia. సం. అర్జట, అర్తగళ. కొండదొం తీనిని ఆరుదొండ యనియు నందురు. ఆదొండ వేరు-దారుణములగు వాతరోగముల హరించును. విరేచనకారి. దీనిని నాభికి వేసికట్టిన పైగుణ ములు గల్గించును. ఆదొండకాయలు-కొందఱు కూరజేయుదురు. వాతశ్లేష్మము, గళరోగములు, నేత్రరోగములు, విషములు, హరించును. కాక, పైత్యము, అగ్నిమాంద్యము, మలబద్ధము జేయును. క్రిమినిహరించి, హృదయమునకు బలమిచ్చును. దీనికి విరుగుళ్లు- ౧. నువ్వు చెట్టు కాల్చినభస్మము (లేక క్షారము), నెయ్యి, పులుసు.

ఆద్యమాషక — ఐదురతులు (౫ గురి వెందగింజల) ఎత్తు. ఇది బంగారము తూచుట యందుపయోగించు ప్రమాణముగ నుండెనుగాని ఇప్పుడు వాడుకయందు లేదు.

ఆధారచక్రము (మూలాధారచక్రము)- యోగశాస్త్రమునం జెప్పఁబడిన శరీరమందలి షట్చక్రములలో నొకటి. ఆధారచక్రము గుద స్థానమందుండును. రక్తవర్ణము, అధోముఖము, నాల్గుదళములుగల్గి వానికి వ, శ, ష, స, అను నాలుగక్షరములు ఒక్కొకటొక్కొక్కదళముపై గల్గియుండును. 'లం" అనునది బీజమనియు, గణపతిదేవత యనియుఁ జెప్పఁబడినది. ఇందు ...యున కారువందల -నొప్పున అజప నడచునని చెప్పఁబడినది.

ఆధు లేక అధుగోత్రము – కధక గణము చూడుడు.

ఆధ్వల గోత్రము — వశిష్ఠగణము చూడుడు.

ఆనందగిరిస్వామి– తోటకాచార్యుఁడు చూడుడు.

ఆనందతీర్థస్వామి-మధ్వాచార్యులు జగద్గురుఁడని వాడుక నందిన మతాచార్యులలో నొక్కఁడగు నీమహాత్ముఁడు ద్వైతమత స్థాపకుఁ డు; వైష్ణవుఁడు. తండ్రి పేరు మధ్యగేహాభట్టు. తల్లి పేరు వేదవతి. తల్లి దండ్రుల నివాసము శివ రూప్యమనంబడు గ్రామము. ఇందు పాచకులు, (వంటజేయు బ్రాహ్మణులు) నివసించుచుంట పాచ క గ్రామమనియు వాడుక పేరుండెనట. ఇది ఉడిపి గ్రామమునకుం గతిపయ దూరమునందుఁ గలదు. మధ్యగేహాభట్టు గొప్ప తపంబొనర్చినవాఁడు. జన్మకాలము క్రీ. శ. ౧౧౧౯ యనియు, శాలీ వాహన ౧౦౪౦ అనియు విళంబి ఆషాడ బహుళ చతుర్థి యనెదరు. వీరిని వాయుదేవుని

యంశగను, కారణ జన్మునిగను, మధ్వులు చెప్పుచున్నారు. తల్లిదండ్రులిడిన తొల్లింటి నామము వాసుదేవాచార్యులు. రజతపురమనంబడిన ఉడిపి యందలి అనంతేశ్వర స్వామియందు వీరికి భక్తి మెండు. వీరి తమ్ముని పేరు విష్ణుతీర్థులు. వీరిచరిత్రను వివరించిన ద్వైతమతస్థులు కొందఱుపసిబాలురుగ నుండిన వీరిని అడవియందు పిశాచములు నుతించెననియు, ఆరునెలల బాలురుగ నుండినప్పుడు నలుఁబది శేర్లు ఉలవ గుగ్గిళ్లు తినివైచిరనియు, మఱియొకప్పుడు వీరు రెండువందల అనఁటిపండ్లు దినివైచిరనియు మొదలగువాటిని మహిమలుగ నుడివిరి గాని, అంతకన్న నతిశయములగు మతస్థాపనమును మతగ్రంథరచనము మొదలగు కార్యములు ప్రశంసనీయములుగ జీవచరిత్రయందుఁ గాన్పించును.

వాసుదేవాచార్యులవారికి బాల్యమునందే వారి పురాణవైఖరికి మెచ్చి వారికి ఘృతవల్లి గ్రామమును దానమిచ్చిరట. మఱియు విద్యాభ్యాసకాలమున వారినొకపాముకరచి, ఆసర్పమే మృతినందెననియు, వారికేవిషబాధయుం గలుగలేదనియుఁ జెప్పఁబడినది. వీరి కుపనయన మైనటుల జెప్పఁబడినదిగాని, వివాహమైనటులఁ జెప్పఁబడి యుండలేదు. గొప్ప విద్యాధికులు; శాస్త్ర పాండిత్యము కలవారు. వీరు యౌవనారంభకాలముననే తురీయాశ్రమ స్వీకరణ మొనర్చినటుల తెలియనగుచున్నది.

హస్తినావతియను గ్రామమున నివసించుచుండిన అచ్యుతప్రేక్షులను యతివరేణ్యుఁడు వీరికి సన్యాసమొసంగిన గురుఁడని చెప్పఁబడినది. అచ్యుతప్రేక్షులు గొప్ప విరాగి. వీరిని దొలుత ఉడిపియందు కలిసి తమకు సన్యాసమిప్పించుఁడని వాసుదేవాచార్యులు కోరిరటగాని తలిదండ్రులియ్యకొనక విలపించసాగిరట. పిదప కనిష్ఠసోదరుండగు విష్ణుతీర్థులు జన్మించినపిదప సన్యాసస్వీకరణ మొనర్చిరట. వారికప్పుడు అనంతతీర్థులని పేరిడిరట. కాని ఆనందతీర్థులని వాడుక ప్రబలమయ్యెనట. విద్యావిశేషముచే పూర్ణప్రజ్ఞులనియు మధ్వాచార్యులనియు వాడుకలు గలవు. వీరు బోధించిన మతమునకు మధ్వమతమనియు, ద్వైతమతమనియు, పూర్ణప్రజ్ఞమతమనియు, తత్వవాదిమతమనియు, బ్రహ్మవాదిమతమనియు కూడ వాడుక నామములు సుప్రసిద్ధములయ్యెను.

ఆనందతీర్థులు వారిమతమును బోధించుచు దిగ్విజయయాత్ర సల్పిరనియు, అందు వీరి గురుఁడగు నచ్యుతప్రేక్షులు కూడ నుండిరనియు, అత్తరి వీరి కనేకశిష్యబృందము లేర్పడి వీరికడ మతదీక్ష నందిరనియు తెలియుచున్నది. వీరు దిగ్విజయయాత్రయందు భాగవతమునకు వ్యాసహృదయమను వీరి మతసాంప్రదాయార్థమును బోధించుచుండువారు. గురువుగారివల్ల నియమితులై బ్రహ్మసూత్రమునకు ద్వైతమతార్థమిచ్చునటుల భాష్యము వ్రాసిరి.

వీరికి శంకరభగవత్పాదుల మతమును ఖండించుట ముఖ్యముగా నుండెనట. అద్వైతుల నెందఱినో యెదుర్కొని వారిసిద్ధాంతములను ఖండించుచుండువారని చెప్పుదురు. వీరు విష్ణుసహస్రనామంబులు నూరర్థములను జెప్పగల్గినవారట. గీతాభాష్యమును స్వమతానుసారముగ రచించిరట. దానిని బదరికాశ్రమమున నారాయణస్వామికి సమర్పించిరని చెప్పఁబడినది. అట అనంతమఠమును నిర్మించి అందు నిరశనవ్రతము నెరపిరట. పిదప వ్యాసాశ్రమమునకరిగి సన్మానములనంది తమ బ్రహ్మసూత్ర భాష్యమును వినిపించి వారి యామోదమునందిరట. వ్యాసులవారు నిదే వారి స్వాభిప్రాయముగఁ దెల్పి వీరిని బహూకరించిరట. మఱియు నానందతీర్థస్వామి

కెన్మిది సాలగ్రామములను వ్యాసుఁ డొసంగెనట. అవి ఆ సుబ్రహ్మణ్యమునను, ఒకటి ఉడిపియందు నను, ఒకటి మధ్యతాలమను తామ్రనను కలవు. ఇంకను ఈ మహనీయునకు ద్వారకనుండి వచ్చిన ఒక ఓడయందు లభించినట్టి శ్రీకృష్ణ విగ్రహము దైకొని దానికలంగియున్న గోపీ చందనమును తాముధరించి, ఆవిగ్రహము నుడిపి యందు ప్రతిష్ఠించిరని చెప్పఁబడినది.

వీరు రచించిన ముప్పదియేడు మతగ్రంథ ములలో, ఋగ్వేదభాష్యము, ఉపాధిఖండనము, ప్రాపంచిక విద్యాత్వనుమానఖండనము, తత్వ వివేకము, బ్రహ్మసూత్రభాష్యము, ఉపనిష ద్భాష్యము ననునవి సుప్రసిద్ధములు. వీనికి వ్యాఖ్యలు వ్రాయునట్లు వీరిశిష్యులగు జయతీర్థుల కాజ్ఞలొసంగిరట.

శిష్యులలో పద్మనాభతీర్థులు, నరహరి తీర్థులు, మాధవతీర్థులు, అక్షోభ్యతీర్థులను నల్వు రిని వీరి మతప్రచారమునకు నియమించిరని చెప్పఁబడినది. వీరి వయస్సు డెబ్బదియేడు సంవత్సరముల ఆరునెలల ఇరువదిదినములు కాగా తమవెనుక పద్మనాభతీర్థులను మతపీఠాధిపతిగ నియమించి, మఱల వ్యాసాశ్రమమునకరగిరనియు నట జీవించియున్నారనియు మధ్వమతస్థు లను చుందురు.

ఆనందపురము — ఘూర్జరదేశము చూడుఁడు. అనర్తదేశమునకు రాజధానిగ నుండెను. దీనికి అనర్తపురమనియు వాడుక యుండెను. (చమత్కారపురము చూడుఁడు).

ఆనందమందిరాసనము — యోగ శాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. మడమలను పిరుదులక్రిందనునిచి గొంతుకూర్చుని చేతులతో మడమలంబట్టుకొని, కాళ్లవ్రేళ్లను భూమికానించియుంచి మడమలం బైకెత్తి యుండుట. ఇందువలన మలాశయ సుద్ధియగునని చెప్పఁబడినది.

ఆనందమతము లేక రామానంద మతము — మతకర్త కాశీ నివాసియగు రామానందులను విద్వాంసుఁడు. ఈయన బ్రాహ్మణుఁడు. విష్ణుభక్తుఁడు. రామానుజీయ వైష్ణవుఁడనియు, రామానుజదేశికుని శిష్యుఁడని యందురు కాని నిదర్శనములెవ్వియుఁ గానరావు. కాని ఈతని మతధర్మములు పెక్కు రామాను జీయవైష్ణవమతము ననుసరించియే యున్నవి. ఈమతస్థులు తెల్లతిరుమణివలె నామమును గోపీచందనముతో ధరింతురు. ఈ మతమున శ్రీరామపారమ్యము సీతయేశక్తి. వీరికి భక్తిమాల యను పేరుగల మతగ్రంథము కలదు. రామా నందులకు విఠల్‌పంత్ అనువారును, కబీరు అను వారును ముఖ్యశిష్యులు. వీరికాలమున పన్నిద్దరు శిష్యులుండిరందురు. వీరి సమాధి కాశీపట్టణము నందున్నది. వీరిమతమున గృహస్థులందు జాతి భేదముకలదు. కర్మ ఆచారాదులుం గలవు. ఈమతస్థులగు బైరాగిసాధువులు కొందఱు కలరు. వారియందు జాతిభేదములేదు. రామానంద దేశికులు తొలుదొలుత తురకజాతివాఁడగు కబీరును శిష్యునిగ నంగీకరింపక మంత్రోపదేశ మొసఁగనిరాకరించెనట గాని కబీరునకాయన యందు భక్తివీడక వదలకుండెనట. ఒకనాఁటి రాత్రి కబీరు కాశీపట్టణమునందు గంగాతీరమున మెట్లపై నిదురించుచుండ తెల్లవారుజామున రామానందులు గంగాస్నానమునకై యేగి చీఁకటి యందు కబీరునిపై కాలువైచి ఖిన్నుఁడై "రామ రామ, మనుష్యునిం ద్రొక్కితి" నని పశ్చాత్తాప మున వల్కెనట. కబీరందులకు "స్వామీ ఇదియే నాకు మంత్రోపదేశమగుగాక" యన నాతని గాఢ భక్తికిం గనికరమొదవ లెమ్మని స్నానముజేయించి కబీరునకా రామనామమంత్రము నుపదేశించెనట.

అట్టుల కబీరు రామానందుల శిష్యుండాయె నందురు. (కబీరు- కబీరువాడీ చూడుఁడు).

ఆనందములు ౮ — (అష్టానందములు) ౧. బ్రహ్మానందము- నిద్రావస్థవంటి యానందము. ౨. వాసనానందము- పూర్వజన్మ వాసనవలన నైసర్గికముగ నుత్సాహ సంతోషములంగల్గి (బహిర్వ్యాపారమునందు) యుండుట. ౩. విషయానందము- జిహ్వా, నాశికము, కర్ణము, ఉపస్థేంద్రియము మొదలగు నింద్రియముల ద్వారా కల్గిన యానందము. ౪. ఆత్మానందము- తనకే కొఱంతయు లేకుండుటచే గల్గిన యానందము. ౫. విద్యానందము- తాను నేర్చిన విద్యాజ్ఞానమువలన గల్గిన యానందము. ౬. సహజానందము- తాను కృతకృత్యుఁడగుట వలనగల్గిన యానందము. ౭. అద్వైతానందము- తనయాధిక్యతవలన తనకుంగల్గిన యానందము. ౮. యోగానందము- తనకుఁ బ్రాప్తించిన అతిశయములు, ఐశ్వర్యములు, ధనాదులు, వస్తువితతి మొదలగు వానివలన గల్గిన యానందము. ఇవి వేదాంతార్థ సూచకములైనను ప్రపంచ ధర్మము లందిట్టుల నర్థమగుచు వాడఁబడియున్నవి.

ఆనందవనము — అరణ్యములు బనారస్ నగరము చూడుఁడు.

ఆనకుఁడు —వసుదేవుని తమ్ముఁడు, యదువంశక్షత్రియుఁడు.

ఆనబ (ఆనప) తీగ — లా. Lagenaria vulgaris లేక Cucurbita lagenaria. ఆంగ్ల. Bottle gourd. సం. అలాబూ తుంబి, రాజాలాబు. దీనికాయలు కూరకొర కుపయోగించునుగాననీపేరందినది. ఆనబకాయలు నల్లనివి, తెల్లనివి, గుండ్రనివి, పొడుగుపాటివి మొదలగు భేదములు కల్గినను సామాన్యముగ నన్నియు నొకేరీతిని పరిగణింపఁబడుచున్నవి. దేశభేదములచే దదరుకాయ, అనుగుకాయ, సొరకాయ యనుపేరులంగూడ గల్గియున్నది. ఆనబకాయ కూర చలవజేయుచు, దాహమడంచుచు. పైత్యశాంతిమొనర్చి ఆకలి మందగించును. వీర్యవృద్ధి, శ్లేష్మము, వాతము, మలబద్ధము జేయును. మూత్రము వెడలించును. దేహతత్వమును సౌఖ్యపరచును. వాతరోగుల కపథ్యమును మేహ పైత్యతత్వముల వారికి పథ్యముగను ఉండును. శీతపైత్యము నుపశమింపఁజేయును. దీనికి విరుగుడులు- పులుసు, ఆవాలు, శొంఠి, ఉప్పు, జీలకర్ర, తేనె, మోదుగక్షారము.

ముదిరిన ఆనబగింజలలోని పలుకులు (పంచదారతో కల్పితినిన) మేహశాంతిజేసి. వీర్యవృద్ధి, వీర్యస్తంభనము, రతిసౌఖ్యములును గల్గించునని చెప్పఁబడినది. ఆనబతీగ కొనలు కూరగఁ జేసి పుచ్చుకొనిన, ఆమరోగము, అరుచి, క్రిమిదోషము, పైత్యాధిక్యత, విషదోషము, శూల కఫదోషముల నడంచి, అగ్నిదీప్తినిచ్చి, ఇంచుక వాతప్రకోపము గల్గించుననియు, దీనికి పులుసువిరుగుడనియు, జెప్పఁబడినది. మఱియు నానపాకుల కషాయము (పంచదారకల్పి) పాండురోగము హరించునని చెప్పఁబడినది.

చేదుఆనబ - ఆకులపసరు, ఆయాసము లేకుండ వమనముఁ గల్గించును. చేదు ఆనబకాయల గుంజు, ఆకులరసము లందు జ్వరములు, శ్వాసకాసలు, విషములు, పాండువు, ఉబ్బులను జయించుగుణము కలదని చెప్పబడినదిగాని అపాయకర పదార్థముగాన వైద్యులు వాడసాహసింపరు. చేదుఆనబకాయలను నాగస్వరపు కాయ లందురు. పాములవాండ్రు దీనిని గానముచేయ వాడుచుందురు.

ఆనభిన్న గోత్రము కుశికగణము చూడుఁడు.

ఆనాముదేశము (కొచ్చిన్చీనా) — ఆసియా ఖండమున ఇండూ చైనీస్ద్వీపకల్పమునందు తూర్పుతీరమున నున్నది. ఆనామనిన దక్షిణదేశమని యర్థము. స్వదేశరాజ్యము. ఇప్పుడు ఫ్రెంచిప్రభుత్వము రక్షణయందు చేరియున్నది. దీనినికొందఱు కొచ్చిన్చీనా యని యనుటయుంగలదు. ఈదేశము సుప్రసిద్ధమగు కోళ్లకు ప్రసిద్ధికెక్కినది. ప్రజలు చీనావారినించుకపోలియుందురు. బౌద్ధమతస్థులు. హ్యూపట్టణము దీనికి రాజధానిపురము. ఇట దుర్గము ఐరోపాదేశమందలి దుర్గములనుబోలి యుండును.

ఆనీకుఁడు — యదువంశక్షత్రియుఁడు. వసుదేవుని తమ్ముఁడగు అనకుని రెండవ కుమారుఁడు.

ఆన్‌కాల్ (On Call) — అడుగగనే యని వాణిజ్యపరిభాషయం దర్థము. కొంచెము గడువుతోనైనను ఇచ్చివేయునటుల అప్పిచ్చిన సొమ్మునకు లేక అట్టిన అప్పున కీపేరు వర్తించును. ఆన్ డిమెండు (On Demand) అనఁగా అడగగనే యిచ్చివేయు ప్రోనోట్లు. దర్శన హుండీలు యిందుచేరునవియే. దర్శనహుండీలకు చూచినట్లు అంగీకరించుట అవసరములేదు. చూడగనె సొమ్మిచ్చుటయో నిరాకరించుటయో జరగవలసియుండును.

ఆన్ ది కార్పెట్ (What is on the Carpet ?) — ఇప్పుడే యంశము చర్చింపఁబడుచున్నది? యనుట కీయుక్తిని వాడుదురు. తొల్లియొకప్పుడు నార్మండీసీమయందు ఫ్రెంచి దేశమున రాజకీయములు తర్కింపఁబడుచుండు భవనమున ఉపరిభాగము ఎత్తుగనుండి, తివాచీ (Carpet) పరువంబడి, అందుపైన సభ్యులు కూర్చుని చర్చించుచుండ మిగతవారు తివాచీలేని దిగువగనుండి వినుచుండువారట. చర్చలు తివాచీపై జరుగుచుండుటంజేసి యీయుక్తికల్గెను.

ఆపగానది — దీనిని అయూక్ నదియనియెదరు. పాంచాలదేశమునందు పావనదికి పశ్చిమముగ కొంత దూరమున నున్నది. కురుక్షేత్రమునందున్న ఓఘావతిశాఖ (అపాయ లేక మార్కండేయ) ను ఆపగానదియని కొందఱు భ్రమపడిరి. కాని అది సరికానేరదు.

ఆప గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

ఆపగోత్రము — వశిష్ఠగణము చూడుఁడు.

ఆపదమ్రొక్కులు సంపదమరపులు - ఆంధ్రలోకోక్తి.

ఆపదలవెన్క నాపదలు సంపదల వెన్క సంపదలు సిద్ధమౌతవి—ఆంధ్రలోకో

ఆపస్తంభ గోత్రము— భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఆపస్తంభి గోత్రము — భృగుసంతతి. ఆర్ష్టిషేణ గణము చూడుఁడు.

ఆపస్తంభుఁడు ఋషి—ఈమహాత్ముఁడాంధ్రుఁడని బలమగు ప్రతీతి కలదు. ఈయన రచించిన ఆపస్తంభ సూత్రములు సుప్రసిద్ధములు. బోధాయనునకుం దరువాతి వాఁడని కొందఱనుచున్నారు. కడు ప్రాచీనుఁడని వేఱుగ వ్రాయనక్కరలేదు. ఈతని సూత్రములనుండి అక్కాలమున దేశమున వ్యాపించియుండిన దేవరన్యాయాది దురాచారముల నిషేధించి ధర్మోద్ధరణ సంస్కారము నీతండొనర్చినవాఁడని తేలుచున్నది. వింధ్య దక్షిణముగనున్న భరతదేశపు దక్షిణాపథమున నీతనిధర్మసూత్రము లెక్కువ వాడుకయందుంట గాననగును. యజ్ఞయాగాది సమస్త క్రతువులందునను, జాతకర్మ, నామకరణ, చౌల, ఉపనయనాది సమస్తములగు (షోడశ)

కర్మలందునను, ఈతని సూత్రధర్మములు ప్రాముఖ్యము నంది యాచరణ యందుండును. ఇంగ్లాండు నందు మాక్సుముల్లరు (Max Muller) పండితుని సంపాదకత్వమున వెలువడిన Sacred books of the East గ్రంథమాలిక రెండవ సంపుటమున జార్జి బుల్హారు పండితుఁడు ఈసూత్రముల ననువదించి ఆంగ్లమునఁ బ్రకటించెను. (సూత్రములు చూడుఁడు).

పిదపఁ జెప్పఁదగిన ఆపస్తంభ ధర్మసూత్రములందలి ధర్మవిధులు, మనుధర్మశాస్త్రము (మనుస్మృతి) యాజ్ఞవల్క్యస్మృతులకాపత్తియైనవి యలఁ గన్పించెడిని. యాజ్ఞవల్క్యస్మృతికి విజ్ఞానేశ్వరుఁడు రచించిన మితాక్షరయందలి ధర్మములు భరతదేశమున వారసత్వధర్మములై తనరారుచున్నవి.

ఆపస్తంభుఁడు పూర్వజన్మమున కడపటి వశిష్ఠపుత్రుఁడగు శక్తియొక్క శిష్యులలో నొకండగు కాలదమనుఁడను వైశ్యుఁడని వామన పురాణమునఁ జెప్పంబడినది. ఈయన భార్యపేరు అక్షసూత్రయనియు, కుమారునిపేరు కల్కియనియు నందేకలదు. ఆపస్తంభుఁడను పేరు జలస్తంభనవిద్యయందారితేరినవాఁడగుట కల్గెనని పెక్కండ్రు తలంచుచుండినను, ఇతనికి వేఱు నామమెచటం గానరాకుంట నది తల్లిదండ్రులిడిన నామమేమోయని స్ఫురింపకపోదు.

తరువాత చెప్పందగినవి ఆపస్తంభశుల్బసూత్రములు. ఇవి రేఖాగణిత (Geometry) శాస్త్ర సంబంధములు. భరతదేశపు రేఖాగణిత విద్యను కనిపెట్టి ప్రారంభించినవాఁ డీమహాత్ముఁడేయని చెప్పవలయును. శుల్బ సూత్రములు ప్రారంభించినవాఁడు నిజమున బోధాయనుఁడైనను ఆపస్తంభునివలె విరివిగ వ్రాసియుండలేదు గాన నితనినే పేర్కొనుచుందురు. శుల్బమనిన కొలత్రాడు (Measuring tape) న కర్థము. ఆపస్తంభశుల్బసూత్రములు కల్పసూత్రములకుఁ గడభాగముగ నెన్నంబడినవి.

ఆపుష్టి ఈనష్టికి సరియన్నట్లు - ఆంధ్రలోకోక్తి

ఆపొజిషన్ (Opposition) — ఎదురైనట్టి కార్యమున కర్థము. ఎస్ట్రోనమీ శాస్త్రమున గ్రహణ సందర్భమునందు పౌర్ణములందు సూర్యుఁడు, భూమి, చంద్రుఁడు ఒకేతిన్నని వరుసగనుండుచో చంద్రుఁడు సూర్యున కెదురు నడచుచుంట కీపేరిడియున్నారు. (గ్రహణములు చూడుఁడు. ఎస్ట్రోనమీ చూడుఁడు).

ఆపోస్తలులు (Apostles) — రామానుజీయమతమున కాళ్వారులవలెను, జైన మతమునకు తీర్థకరులవలెను, క్రైస్తవమతమునకు ఆపోస్తలులు పన్నెండుగురుకలరు. వీరు క్రీస్తుప్రభునకు శిష్యులై ఆయనవలన, మతవ్యాపకమునకై నియమింపఁబడినవారు వీరు మహాత్ములని ఈమతస్థులనెదరు. ౧. మాత్యూ (Matthew) ఇథియోపియా యందు మతమునకై బలాత్కారముగ చంపబడి martyrdom పొందిరి. వీరిసమాధి, ఇటలీదేశమున Salerno అనుతావున కలదు. ౨. మార్కు (Mark) ఈజిప్టు దేశమున - అలగ్జాండ్రియాపుర వీధులగుండా ఈమహాత్మ నీడ్చి, అలగ్జాండ్రియాయందు బలాత్కారమరణము పాల్జేసిరనియు, వీరిసమాధి ఇటలీదేశమున వెన్నిస్‌నగరమున గలదనియు చెప్పఁబడినది. 3. లూక్ (Luke) ఈమహాత్ముని గ్రీసుదేశమున ఒక ఆలివు చెట్టున కురిదీసిరనియు, ఈయన గోరీ పాడియా యనంబడు తావునఁ గలదనియు (Padua) ఈయన Evangelist అనియుఁ జెప్పఁబడినది. ౪. యోహాను (John) ఈమహాత్ముని కాగుచున్న తైలపుబానలోఁ బడవైచిరట

గాని ఈయన చావలేదట. పిదప వీరిని Patmos అను తావునకు వెడలఁగొట్టిరట. ఈయన గోరీ ఎఫిసస్ (Ephesus) అను తావున కలదని చెప్పఁబడినది. ౯. పీటరు (Peter) - ఈ మహాత్ముని రోమక పురి యందు తల క్రిందుగ వ్రేలాడదీసి శిలువ వైచిరట. వీరి సమాధి రోము నగరమున St. Peter దేవాలయమున కలదని చెప్పఁబడినది. ౬. జేమ్సు (James) ఈమహాత్ముని జరూసలేము నగరమున శిరచ్ఛేదముచేసి చంపిరట. వీరి సమాధి స్పానియా దేశమున St. Jago'de Compostila అనంబడు తావున కలదు. ౭. చిన్నజేమ్సు (James the Less) ఈమహాత్ము నొక దేవాలయపు మంటపమునుండి క్రిందికిం బడద్రోసి, బాది చంపిరట. వీరిసమాధి రోమకపురియందు (ఇటలీ) Church of Holy Apostle అనంబడు దేవాలయమునందుఁ గలదు. ౮. ఫిలిప్పు (Philip) ఈమహాత్ముని ఫ్రిజియా (Phyrgia) యను పురమున ఒక స్తంభమునకు ఉరిదీసి చంపిరట. ఈమహాపురుషుని సమాధి ఇటలీలోని రోమక పురియందు కలదట. ౯. బార్తలోమ్యూ (Bartholomew). ఈ మహాత్ముని జీవించియుండగనే రోమకపురి వాసులుబంటిచర్మమునొలిచిచంపిరట. వీరిసమాధి రోమకపురికడ టైబరునది యందొక ద్వీపమున వీరిపేరుగల చర్చియందున్నది. ౧౦. ఆండ్రూ (Andrew)- ఈమహాత్ముని నేపిల్సు పురవాసులు ఈయన బోధించుచుండుతరి నొక శిలువకుం గట్టి వైచి చంపిరట. వీరిసమాధి నేపిల్సు (ఇటలీ) పురము Amalfi అను తావున గలదు. ౧౧. థామస్ (Thomas)-. ఈ మహాత్ముని భరతదేశమున కోరమండలమను తావునందు పొడిచిచంపిరట. వీరిసమాధింగూర్చి అభిప్రాయ భేదముకలదు. కొందఱు చెన్నపురి యందనియు, కొందఱు నేపిల్సుపురమున ఒర్టానా (Ortana) యనంబడుతావుననియుతలంచుచున్నారు. చెన్నపురిమొకటో సెంటుథామస్‌మౌంటు అయ్యె. ౧౨. యూదా (Jude)- ఈమహాత్ముని తుపాకితో కాల్చిచంపిరట. వీరిసమాధి రోమకపురియందుకలదని చెప్పఁబడినది. ౧౩. మేథియస్ (Matthias)- ఈమహాత్ముని రోమకపురివాసులు రాళ్లతోకొట్టిచంపి తరువాత శిరస్సు నరకిరట. వీరి సమాధి రోమకపురియందు బాసిలికా (Basilica) దేవస్థానముక్రింద పాతఁబడినదట. ౧౪. బెర్నాబాస్ (Bernabas)- ఈమహాత్ముని సాలోనికాయందు యూదులు రాళ్లతోకొట్టి చంపిరట. ౧౫. పాల్ (Paul)- ఈమహాత్ముని రోమకపురియందు నీరో(Nero) భూపతి కత్తితో నరకి చంపెనట. వీరిసమాధి ఎచటనో ఇటలీ దేశమున గలదందురు. వీరినిజంపినకత్తి స్పానియా దేశమున Lalisla అను గ్రామమున ఒక కాన్వెంటు (Convent) నందు కలదు.

అఫ్ఘనుస్థానదేశము — (తొల్లింటి అపగదేశము). ఆసియా ఖండమునన్న ఒక కొండలదేశము. ౨,౧౫,౦౦౦ చతురపు మైళ్ల వైశాల్యము కలది. ఇది పీఠభూముల మయమైన దేశము. ఈశాన్య దిశను హిందూకుష్పర్వతములును, దానిశాఖయగు కోహిబాబా పర్వతపఙ్త్కియు, సియాకో పర్వతపఙ్త్కియు, సఫెద్కోపర్వతపఙ్త్కియునై యుండి దేశమంచున్నవి. తూర్పు సరిహద్దున సులేమాన్పర్వతములు కలవు. నైరుతి దిశను శీస్తాన్ ఇసుకఎడారికలదు. దానియందు హామూననుపేరుగల తంపరసరస్సును కలదు. అధర్వణవేదమున సరస్వతీనదియనియు, జరథుస్త్రపారశీకులు అవెస్తాగ్రంథమున హార్హైతి యనియుఁ జెప్పఁబడిన హెల్మాండునది అఫ్ఘనుస్థానదేశముగుండా నైరుతిదిగ్వాహినియై ప్రవ

హించుచు సింధు సంగమించును. వేదములందు కుభానదిగఁ జెప్పఁబడిన కాబూల్నది యీదేశము గుండా కాబూల్నగరము ప్రక్కంబడి ప్రవహించుచు, సింధునదికుపనదియై యందు జేరుకొనును. ఇదియే దేశమున ముఖ్యమైన నదిగా నున్నది. హారియాజ్నది పశ్చిమముగా ప్రవహించుచు ఇసుకలం దింకిపోవుచున్నది.

దేశమున వేసవియందు వేడియధికము, శీతకాలమున చలి మిక్కుటముగా నుండును. దేశము కొండలమయమై ఎడారులవలెనున్నను, కొన్ని అనుకూల ప్రదేశములందు ధాన్యము, ప్రత్తి, జొన్నలు పైరగుచున్నవి. ఇంగువచెట్ల నుండి ఇంగువయు, ద్రాక్షతోటలు, ఖుర్బానీచెట్ల తోటలు, ఖర్జూరపుతోటలు సుప్రసిద్ధములు. గుఱ్ఱములు, పశువులు, గొఱ్ఱెలు, మేకలు దేశమున ప్రశస్తమైనవికలవు. ఒంటెలుబరువుమోయు జంతువులు. ప్రజలు పఠాన్జాతి మహమ్మదీయులు. వీరియం దనేక తెగలు కలవు. అందు హజా తెగవారును, ఘిల్జాయి తెగవారును అధికముగ వసించుచున్నారు. ఇతర తెగల పఠానులును కలరు. భరతదేశమునుండి అట కాపురము కుదిరిన వైశ్యులు కలరు. అరవదేశస్థులు ఉద్యోగములందు గుమాస్తాలుగఁ గొననగుచుందురు.

దేశభాషకు పుష్తు అని పేరు. వీరు తమదేశమును బిల్లాయ తనెదరు. ఆఫ్ఘనుస్థాన మనునది తొల్లింటి అపగ దేశమను శబ్దమునుండి కల్గిన పేరు. మతము మహమ్మదీయ మతము. వైశ్యులు, అరవలు హిందూమతస్థులు. దేశమున తొల్లింటి బౌద్ధ మతస్థూపములు మొదలగునవి పాడగుచున్నవి కలవు గాని, బౌద్ధులెవ్వరును లేరు. హిందూ దేవస్థానములు ఒకటి రెండు నిలచియున్నవి. (అపగదేశము; గాంధారదేశము చూడుఁడు). (డురాండు లైను చూడుఁడు). చిత్రాల్ సంస్థాన రాజ్యమునకును, ఆఫ్ఘనుస్థానమునకును నడుమ ప్రదేశమునకు ఆఫ్రిస్థాన్ అని పేరు. అది మధ్యకాలమున ఈ రాజ్యమునకుం జేరిపోయినది. ప్రభుత్వ మిటీవల లిమిటెడ్ మోనార్కి యైనది. భూపతికి అమీరని బిరుదునామము. అనేకదండయాత్ర లీదేశముగుండా భరతదేశములోనికి వెనుక వచ్చినవి. ఇప్పటి బ్రిటీషు ప్రభుత్వమువా రీదేశపు హద్దున (పశ్చిమోత్తరమున) గొప్ప సైన్యముల నిల్పియుంచియున్నారు. ఆఫ్ఘనుస్థానమునకు కాబూల్నగరము రాజధాని పురము. కాబూల్ (తొల్లింటికుభా) నదీతీరము గొప్ప వర్తకస్థలము. ఇది సముద్రపు నీటి మట్టముపై ౬,౮౦౦ అడుగుల ఎత్తుగల పీఠభూమి యందొక పెద్ద లోయలోనున్నది. ఖైబరు మార్గముకడనున్న జలాలాబాదనుపురము ఆఫ్ఘను సైన్య స్థానము. కొంత వర్తకమును గలదు. గజనీపురము, గజనీమహమ్మదునకు రాజధానియై యుండినపురము. వర్తక స్థలముగనున్నది. కాంథాహార్పురము- తొల్లింటి గాంధారపురము. ఇది ఒక నదిపై నున్నది. ఆనది హెల్మండునందు కలియును. వాయవ్యదిక్కుగా సరిహద్దున హీరట్పురము కలదు. ఇది పారశీకుల ముట్టడుల ననేకము చూచినపురము. ఉత్తరము బాల్ఖుపురము యొక రాజ్యమునకు రాజధానిగ నుండి ఇప్పుడు పాడగుచున్నది. ఇది జరథుస్త్రదేశికుని జన్మస్థానము. ఆదిని బలిచక్రవర్తి రాజ్యమునందుండి ఆయన పేరఁ బరగినది. బదక్షాను పురముకడ కెంపుల గనులు కలవు. (అపగదేశము చూడుఁడు).

ఆఫ్ఘనిస్థానదేశపు సామెతలు —

లు) ఆపదలు సిద్ధమగునపుడే, అల్లా జ్ఞాపకమునకు వచ్చుట. ఆహారమన్యులదైనా, తినేనోరు తనదే. ఈ టెపోటు నొప్పి మానుట కెంతోకాల మక్కర లేదుగాని, నోటిమాట నొప్పి మానుటకు నాల్గు తలాటము.

లైనను కావలెను. కన్నతల్లి తోడేలైనా, తన పిల్లలను తినదు. కన్నులు పెద్దవైనా, కనుపాపలు చిన్నవిగనే యుండును. కోడి కూయక పోయినా, తెల్లవారకపోదు. గాడిద కన్నీళ్ళు వచ్చినా, యజమాని యింటిని బోల్చలేదు. గాడిదలతో స్నేహము, కాలితన్నులకే. గుఱ్ఱములు తమకు తామే నాళ్ళు వేసికొనగలిగితే, కప్పలుసైతము కాళ్ళు పైకెత్తుతవి. చంకలో ఖురాను, దారిపై దృష్టి. చేను ఎద్దు తినిపోతే, గాడిదకు చెవులు తెగగోసినటుల. ధనము తాననుభవించిన వానిదిగాని, దాచినవానిది కాదు. నల్లదేశంలో తెల్లవస్తువునకు ప్రకాశం ఎక్కువ. పనిచేయుచు కష్టపడడం ఎవరికి సరదా? ప్రపంచము సత్రమువంటిది. బుద్ధిహీనునితో చెలిమి భల్లూకాలింగనము వంటిది. భల్లూక సరసము, బరకడం పీకడమే. మేఘములు నలుపైనా, కురిసేవాన తెలుపే.

ఆఫ్టరు సైటు (After Sight) — చూచినపిదప చేయవలసిన పనులకు After Sight అనియెదరు.

ఆప్టిక్సు లేక ఆప్టికల్ సైన్సు— (దృష్టిశాస్త్రము చూడుఁడు). ఇది కేవలము పాశ్చాత్యవిద్య. అందు భరతదేశమునందు వ్యాపించినది. ఆంగ్లదేశపుకళ. ఇది దృష్టిని గూర్చినకళ. ఒక సుప్రసిద్ధ విద్యావిశారదుఁడు ఆప్టిక్సు అనిన Science of light and Vision అని నిర్వచించియున్నాఁడు. మనకు సమీపముననేయుండినను మనము చూడజాలమి లోపమునకుఁ గల కారణములు వానినిజక్కం జేయు సాధనములంగూర్చి వివరించు కళగా మానవుల కుపయోగించుచున్నది. ఫిజిక్సు లోని యంతర్భాగమగు జామిట్రికల్ ఆప్టిక్సు అనఁబడు శాస్త్రభాగమునం గల మూలసూత్రములం దీవిషయములు చక్కగ వివరింపంబడిన వందురు. ఈ శాస్త్రమునుండి యెఱుంగగల ముఖ్యాంశములు నాల్గు గానంబడుచున్నవి.

లుతురు ఏలక్షణము గలదైనను ఏ రంగుగల దైనను నేత్రమున కెదురుగనున్న వస్తువుయొక్క రూప, ఆకారములను రంగులతోసహా కనుపాప యందు ప్రతిబింబింపఁజేయునది యనియు, అటుల ప్రతిబింబించుటయే అగుపడుట యని ఈశాస్త్రాభిప్రాయము. ఇట్లగుపడుట ఆకనిపించు వస్తువునుండి కనుపాపకడకు ఒక Straight Line గా సరిపోవును. ఈసంగతి కడవరకు మనసునందుంచుకొనఁదగినది.

౧. నీడ- వెలుతురు యొక్క మూలస్థానము నుండి కిరణములు ఏలగునన్ని దెసల కరుగుచుండును. వానికడ్డముగ నేదేని opaque body ఉండినచో ఆకిరణములు దానిందాకి వెనుకకు మఱలును. తోడనే ఆ అడ్డమున్న ఒపేక్ బాడి నుండి యవ్వలకు దాని యాకారపు నీడ కల్గెడిని. అది నల్లగనుండును; దానికే కీ నీడ యనిపేరు. నీడ చీఁకటింగల్గించు గుణముకలది. చీఁకటిరాత్రులందు చీఁకటి కల్గించునది సూర్యుని వెలుతురు కిరణముల కడ్డముగనున్న భూమియొక్క నీడగాని వేఱేమియుఁగాదు. పగలిండ్లయందుచీఁకటింగల్గించునదినీడయే. చంద్రగ్రహణముఁ గల్గించునదియు భూమియొక్కనీడయే.(గ్రహణములుచూడుఁడు). వెలుతురునకు విరోధము చీఁకటి. అది దానివికారాకారమేయగును. నీడ బలవిశాలతలను గల్గిన నందలి చీఁకటియు దట్టమైనదిగనే యుండెడిని. నీడలేక చీఁకటియొక్క నల్లరంగు నంద నేకరంగులు కలసియున్నవనియు నందంచులకడఁ గల రంగులను deffraction ధర్మముల బరిశీలించిన తెలియ నగుననియు నీశాస్త్రవేత్తల యభిప్రాయమై యున్నది. ఈచీఁకటిని reinforced illumination జయించుననియుఁ బరిశీలకు లనుచున్నారు.

ఈ (Shadow) నీడ అంబ్రా (Umbra) యనియు, పెనంబ్రా (Penumbra) యనియు ద్వివిధముగ శాస్త్రజ్ఞులు విభజించియున్నారు. నీడయొక్క ప్రధాన మధ్యభాగము కడునల్లగా నుండును. దానిని అంబ్రాయందురు. దానిచుట్టును Partially illuminated portion of the shadow అనగా కడునల్లననుండి క్రమక్రమముగ తగ్గుచు, నల్లనిరంగుం గోల్పోవుచు, పలుచబడి, కడకు వెలుతురుతో కలసిపోవు నీడ (భాగమున) కు పెనంబ్రాయనియు నందురు. ఇట్లీనీడ నిర్వచింపఁబడినది.

నీడ వెలుతురుయొక్క బలాతిశయము ననుసరించియే యేర్పడునదిగాన, తక్కువబలముగల వెలుతురునందు పెనంబ్రానీడ కడు బలహీనమై ఎక్కువ దగ్గరగా పరిశీలించినంగాని యగుపడకనే యుండెడిని. (ఛాయ లేక నీడ చూడుఁడు).

౨. వెలుతురు— సూర్యుఁడు, చంద్రుఁడు దీపము మొదలగునవి వెలుతురునకు మూలస్థానములని ఈశాస్త్రదృష్ట్యా చెప్పనగుచున్నది. ఇట్టి మూలస్థానములనుండి దెసలకు వెలుతురు వ్యాపించుచు ప్రసరించుచుండును. మఱియు నది కిరణములుగ ప్రసరించుచుండుననియు, ఆ కిరణములు గీతలంబోలి కడు సన్నములై వలము లేక పొడవునుమాత్రము గల్గియుండుననియు, అట్టి కిరణ సముదాయము ప్రసరించుటయే కిరణ ప్రవాహమనియు పరిశీలనలనుండి కన్గొనంబడినది. కిరణము లసంఖ్యాకములు. ఇవి straight lines వలె నుండుననియు, వానికి light rays అని పరిభాషా నామ మనియు; ఆప్టిక్సు శాస్త్రమున చెప్పఁబడియున్నది. వీనింగూర్చి విచారించిన reflection అనియు, refraction అనియు, రెండు సంగతుల నెఱుంగవలసి యుండును. (౧) రిఫ్లెక్షన్- వెలుతురు మూలస్థానమునుండి వెడలి కిరణములుగ ప్రసరించుచుండుతరి నడ్డముగ నేదేని యొక ఒపేక్ బాడి ఉండుట సంభవించెనేని అట నాకిరణములాగి మరలి వెన్కకు గాని ప్రక్కలకుఁ గాని తిరుగ ప్రసరించును. అత్తరి తిరుగ నేదేని వేఱొక ఒపేక్ బాడి.యుండుట సంభవించునేని దానిపై నించుక వెలుతురుపడును. దానిని రిఫ్లెక్షన్అనియెదరు. అనగాప్రతిఫలించుట యని భావము. మఱియు నీధర్మవిధులను పరిశీలించిన నాల్గుసంగతులు బయల్పడును. [౧] ప్రతిఫలించిన కిరణములును మూలస్థానమునుండి ప్రసరించువానివలెనె straight lines గనే సరియగు కిరణధర్మములను వీడక ప్రసరించును. [౨] వెలుతురు ప్రారంభమైన మూలస్థానమునకు కిరణప్రసారమున కడ్డముగనున్న ఒపేక్బాఁ perpendicular గా నుండుట సంభవించునేని కిరణములు తిన్నగ (దిశలకరుగక) వెలుతురు బయలుదేరిన మూలస్థానమునకుం జేరుకొనును. [3] వెలుతురు ప్రసారమున కడ్డముగనున్న ఒపేక్బాడి మెరక పల్లములను కొద్దిగనో, ఎచ్చుగనో గల్గినదగుచో దానిపయిఁబడిన వెలుతురు కిరణములు వీలగునట్లు దెసలకుంజని, వేర్వేఱు కోణములు (Angles) గ ప్రసరించి చెదరిపోవును. [౪] కిరణప్రసారమున కడ్డమైన ఒపేక్బాడి సమతలమగునేని రిఫ్లెక్షను లక్షణములు గాననగును. ఆసమతలము పరిపూర్ణముగ మంచిఅద్దము వంటిదిగనో, లేక నునుపుగలలోహపు రేకువంటిదిగనో ఉండెనేని దాని పయింబడి ప్రతిఫలించిన వెలుతురుకిరణములు regular reflection దశనంది తిరుగ ప్రసరించు కోణమున కర్థ్వస్థలమున ప్రతిబింబమును గన్పడఁజేయును. దానిని రిఫ్లెక్టెడ్ ఇమేజి అనియెదరు. మఱియు నాప్రతిబింబము ఫినామినాయని చెప్పంబడినది. (౨) ఇంక నాకిరణప్రవాహమునకు అద్దము, జలము, గాలి మొదలగు Transparent bodies అడ్డమగుతరి నవి స్వచ్ఛతంగల్గినవి గాన వానిగుండా వెలు-

తురు,కిరణములు ఆవ్వలి కరిగెడిని.(ఇత్తరి అవతలి భాగముననీడయుండదు). అటులఅడ్డముగనుండి తనగుండా కిరణములంబోనిచ్చిన దానిని శాస్త్ర పరిభాషయందు Medium అనియెదరు. సర్వసాధారణముగ నట్టి మీాడియముగుండా నడచి యవ్వలకుంజనిన కిరణములు కొంత వంగును. ఆవంగునట్టి స్థితిని refraction అనియెదరు. ఈ రిఫ్రేక్షను ధర్మములను పరిశీలించుటయందు రెండు Geometrical Statements వివరింపంబడినవి. వానినట్లేవివరింతుము. (౧) The incident ray, the refracted ray and the normal ray are in one plane. (౨) The sine of the angle of incidence bears to the sine of the angle of refraction a ratio which is definite for two given media. గాలినుండి అద్దము దనుక రేషియో $\frac{3}{2}$, అద్దమునుండి గాలివరకు $\frac{2}{3}$, గాలినుండి నీటిదనుక $\frac{4}{3}$, నీటినుండి గాలివరకు $\frac{3}{4}$, నీటినుండి అద్దముదనుక $\frac{9}{8}$, అద్దమునుండి నీటి వరకు $\frac{8}{9}$ రేషోలని శాస్త్రజ్ఞులు లెక్కించి యున్నారు.

3. రీడింగుగ్లాసెస్, టెలిస్కోపులు, కేమెరాలు (Reading Glasses, Telescopes, Cameras) మొదలగువానియందుండు Lenses వలన గల్గింపంబడు ప్రతిబింబములు (Images) మూలస్థానమునుండి వెడలుచుండు వెలుతురు కిరణములు Deviation కారణముగ గల్గింపంబడుచున్నవనియు, అవి Images యొక్క Points గుండా నడచి వేర్వేఱు కోణములుగా రీడైరెక్టు చేయఁబడి Real and Virtual గతులనంది కండ్ల కగుపడుచుండునని గ్రహింపఁబడినది. ఇది జియోమెట్రికల్ మెథడ్డుయొక్క Deduction విధానమున నని యెరుంగునది. దీనికై పెక్కు పరిశీలనలు సల్పియున్నారు. వాటినన్నింటిని వివరించుచు గ్రంథబాహుళ్యమున కాయత్తపడుట యాంధ్రవిజ్ఞానమునకుఁ దగదు. అది కేవల శాస్త్రగ్రంథములం దుండఁదగినది. వాటినుండి Phenomena of interference, Defraction, Polarisation, Chromatic Despersion మొదలగు వానింగూడ నెరుంగనగుచున్నది.

౪. పోలారైజేషన్. ఒక Incident కిరణమునకు ప్లేను పోలారైజేషన్ సంప్రాప్తించినచో అనగాప్రతి రిఫ్రాక్టెడ్ కిరణమునకు వేర్వేఱు ప్లేన్సు ఆకిరణములం గల్గియుంట సంభవించునేని, వేర్వేఱువిధుల పాలగునని చెప్పంబడినది. అందు సర్వసాధారణమగు విధి, ఇటుల శాస్త్రమునందు వివరింపఁబడినది. దాని నట్లే వివరింతుము. "If the ray is directed on to a piece of glass at a definite angle and if the planes of polarisation of the ray is at right angles to the plane of incidence on the glass, no reflection takes place; the entire energy of the ray being transmitted into the the glass" ఇట్టి విషయములం గూర్చి గ్రంథ బాహుళ్యము కాకుండ సుబోధకమగు నటుల వివరించుట యసాధ్యమగును. గత రెండు శతాబ్దములనుండియు నీవిషయము పరిశీలనల నందుచునే యున్నది. దీనికంతను Physical Optics అనియుం బేరు వాడుచున్నారు.

ఇంక నీసందర్భముననే, కొన్ని పరిభాషాపదముల నీ ఆప్టిక్సు శాస్త్రమునం దుపయోగపర్చఁబడినవి వివరింపవలసియుండును. (౧) వెలుతురు కిరణములు వెలుతురు వచ్చు మూలస్థానమునుండి అడ్డుగనున్న ఒపేక్బాడిని తాకుదనుక Normal ray యనంబడును. (౨) అటనుండి మరలి తిరుగ ప్రసరించు కిరణము Incidental ray యనంబడును. (3) ఆ యడ్డమున్న ఒపేక్బాడీ, రిఫ్లెక్టరు లేక పాయింటుసోర్సు అనంబడును.

(౮) అందుగన్పించిన ప్రతిబింబము Point image అనంబడును. ఒక అద్దపు గొట్టముపై వెలుతురు కిరణప్రసారము గల్గించినచో నటనుండి ప్రతిఫలించికల్గిన ప్రతిబింబము (చుక్కవంటి స్థానము) ను ఈపేరుతో వాడుచుందురు. (౯) గిల్టు లేక కళాయి పూయంబడిన నిలువుటద్దమునందు, ఎదుటనున్నవారి రూపము అద్దమునందు చక్కగ ప్రతిబింబించినది Real image అనంబడును. ౬. అద్దమునందు గల హెచ్చుతగ్గు (పోతలోని తప్పులు) వలన, కళాయి చేయంబడిన అద్దమందు కన్పించిన, వంకరటింకర రూపములను బహుముఖము లని యందురు.

ఇంక నీసంగతులను చక్కగ మనస్సున కలవడ జేసికొని కండ్ల దృష్టి స్థితింబట్టి క్రిస్టల్సు రాళ్లతోగాని, వాని గుణలక్షణములతోనే చేయంబడుచున్న Lense glass తో గాని, దృష్టికి వ్రాతలు, వస్తువులు, దగ్గరవి, దూరపువి (Distance) చక్కగను, బలముగను అగుపడునట్లు, సులోచనముల నీ శాస్త్రవేత్తలు రచించుచున్నారు. (ఐస్లాండు స్పార్ చూడుడు). ఇందు క్రిస్టల్సు అన స్వచ్ఛతం గల్గిన Pebbles అని యెరుంగునది. అవి ఐస్లాండుస్పార్ రాళ్లు, ఫ్లోర్‌స్పార్ రాళ్లు, మైకా అరగోనైటు రాళ్లు అనంబడునవియై యున్నవి.

ఆప్తనేత్రవనము — అయోధ్యరాష్ట్రములోని బహరైచ్ జిల్లాలోని ఇకౌనాదరి పాడుగ (Fuhrer's MAI). పోల్పంబడినది. దీనిని హ్యూయనత్సాంగు దర్శించినటుల వ్రాసియున్నాఁడు.

ఆప్షన్ — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. (Option) కొనుగోలు విక్రయముల కొక వర్తకుఁడొకవర్తకునకు కొంత సరకుగాని, కొన్ని వాటాలుగాని కొనుటకో, అమ్ముటకో యిచ్చిన ఆర్డరునందు చేర్చబడు స్వాతంత్ర్యము.

ఆఫ్రికా ఖండము — యూరోపా దేశస్థులు దీనిని డార్కు కాంటినెంటని హేళనగా నను చుందురు. ఇది పూర్వగోళార్థములోనిది. ఉత్తరమున మధ్యధరాసముద్రము, తూర్పున రెడ్సీ హిందూమహాసముద్రము, దక్షిణమునను, పడమరను అట్లాంటిక్కు మహాసముద్రమును దీనికి ఎల్లలు. పరిమాణమించుమించు ౧,౨౦,౦౦,౦౦౦ చతురపుమైళ్లని అంచనావేయఁబడినది. నైసర్గికముగ దీనికింజెందిన ద్వీపములు లేవు. మెడగాస్కరు ద్వీపము దీనికింజెందినదికాదని భూగోళశాస్త్రవేత్తలనెదరు. దీనికి దక్షిణపుకొనను గుడ్హోపు అగ్రము చనువరు లెఱుంగనిది కాదు. ఆదిని నావికుండగు బర్తాలోమ్యూడయెజ్ దీనిని తుపాను అగ్రమని పేరిడెనటగాని, పోర్చుగలు దేశపు భూపతిగానుండిన జాన్‌నరపతి దీనిం గనుగొనుటనుండి ఇండియాదేశమునకు మార్గముం గనుంగొన వీలగునను నమ్మకము తనకు గలిగిన కతన దీనికిప్పటిపేర్దు తగునని పేరిడెనట.

ఆఫ్రికా మధ్యభాగములు ఒకపాటి ఎత్తుగల పీఠభూములు. వానికిని, సముద్రప్రాంత భూములకును నడుమ పర్వతపజ్త్తులు కలవు. ఖండము యొక్క దక్షిణభాగము ఇంచుక హెచ్చుతగ్గులతో సముద్రపునీటిమట్టముపై 3,౫౦౦ అడుగుల ఎత్తుకలదిగ నున్నది. ఇందున్న సహారా ఎడారి లోకప్రసిద్ధముగు నిసుకప్రదేశము. అచ్చటచ్చట దూరముగ నీటియూటయును, దానిం జుట్టి చిన్న చల్లని ప్రదేశమును, అందు కొలదిగ ఖర్జూరపుచెట్లును గల తావులుండును. వానికి ఒయాసిస్సనియెదరు. వానిగుండా పలుదెసలకు ఒంటెలపై నడచిపోవు కాలిబాటలు కలవు. ఈ ఖండమున అట్లాసుపర్వతపజ్త్తి, కాంగుపర్వతపజ్త్తి లుపటాపర్వతపజ్త్తి మొదలగునవి కలవు. అబీసీనియా పర్వతపంజ్త్తియు, కిలిమన్జారో కెనియా పర్వతపజ్త్తియు చెప్పఁదగినవియే.

ఇంత విస్తారపు పరిమితిగల ఈ ఖండమునందు నదులు చాల తక్కువసంఖ్యగలవి. ఉన్నకొలది నదులు దాట శక్యముగాక అపాయకరముగ నుండును. ఇందు గొప్పనదికి నీలానది (Nile) అనుచున్నారు. ఇది ౪౩౦౦ మైళ్ల పొడవు కలది. ఆల్బర్టున్యాసా యనుసరస్సున జన్మించి ఉత్తరముకు ప్రవహించుచు కొన్ని యుపనదులజలము లంగలుపుకొని మధ్యధరాసముద్రమున కలియుచున్నది. ఇందు వైట్నైలునది, బ్లూనైలునది, అతాబానది ఉపనదులై కలియుచున్నవి. కాంగో, ఆరెంజి, జాంబెసీనదులు ముఖ్యములు. ఈభూభాగమున న్యాసా, టాంగనాయికా, బంగ్వియో రూడోల్ఫు, తెహడాసరస్సులు కలవు. వీనికన్న చిన్నసరస్సులును పెక్కులు కలవు.

ఆఫ్రికా ఖండము మూడువంతులు టోరిడ్ జోనునందుంట వేడిప్రదేశమనియే చెప్పవలసి యుండును. ఎఱ్ఱసముద్ర ప్రాంతముల వేడి యధికము. ఈజిప్టుదేశమున నైలునది కిరుప్రక్కల నుండు ఫలవంతమగు ప్రదేశమున వర్షములు ఉండవు. నైలునది నీటియాధారమే లేకుండిన నది నిరుపయోగ వ్యవసాయస్థలమే యైయుండును. ఎఱ్ఱసముద్రమునం జేరు నదియే లేదు. సహారా ఎడారియందు వర్షములేదనియే చెప్పవలయును.

మధ్యభాగమున ఆఫ్రికాఖండమునందు నదుల ఇసుకలందు బంగారము దొరకుచున్నది. దక్షిణ ఆఫ్రికాదేశములందు బంగారము, రత్నములు గనులు కలవు. ఉప్పుగనులంతటను కలవు.

ప్రజలయందనేక జాతులవారుకలరు. హిమిటీ జాతి, కోప్టుజాతి అరబ్బీవారిసంతతివారు. నీగ్రోలు హాటూజాతులు, జూలూజాతి, కాఫరుజాతి, అక్కాన్ జాతి మొదలగు జాతు లెన్నియో లెక్కింపనగును. చాల భాగము చిన్న చిన్న దేశములుగ ఐరోపా ప్రభుత్వముల వశమున నున్నవి. ఈజిప్టుదేశము ఖడీవను బిరుదముగల భూపాలునిపాలనయందు లిమిటెడ్ మోనార్కీయై యున్నది.

ఆఫ్రిడీ తెగ మహమ్మదీయులు — ఏసు పఠాన్ తెగలోని అంతర్భాగము ఆఫ్ఘను స్థానమువైపు సరిహద్దుసీమలందుండువారు. వీరి యందెన్మిది అంతర్భాగములు కలవందురు. కోహాట్ మార్గమున నుండువారు ఆదమ్ఖేల్ తెగవారనియు, ఖైబరుకనుమ మార్గమునందు వసించువ్వారు జక్కాఖేల్ తెగవారనియు చెప్పఁబడినది.

ఆబుర్రలో విత్తనాలే అన్నీ — ఆంధ్ర లోకోక్తి. అందరు సమానులే నని భావము.

ఆబువ్వ తీగె — ఇది వైద్యోపయోగకరమగు లత. దీని వేరు, ఆకులరసము, కషాయము, చూర్ణము వైద్యు లుపయోగింతురు. చేనుగనుండి అతిసారము, కుసుమరోగము, కుష్ఠువు, ఆమపైత్యము, గ్రహణి, చర్మరోగములు, ప్రమేహము, త్రిదోషములు వీనిని హరించును.

ఆబ్స్క్యురేషన్ (Obscuration) — వాణిజ్యసంబంధ పరిభాషా పదము. ఇది ఆబ్కారీ (కష్టమ్సు) ఉద్యోగులు సారాయమును (Spirit) పరీక్షించుతరి సారాయి సరి యగు బలమునకును, పైవేసినబలమునకు గల భేదమును వివరించుటకు (అనఁగా భేదమునకు) పేరు.

ఆబూ శిఖరము — అర్బుద శిఖరము చూడుఁడు.

ఆబెల్ కాబెల్ — ఇది రామేశ్వరమునందు గల రెండు గోరీల ప్రదేశము. ఆబెల్, కెయిన్ అనువారలు సోదరులు. ఆదముప్రవక్త సంతతి. ఈగోరీలు నలుబది యడుగులవి. ఒక

తావున పల్లమున ప్రక్కప్రక్కనే గలవు. ఇందేశాసనములు లేవు. ఇందు కెయిన్, ఆబెలును చంపెనట. పరమేశ్వరుఁడు అర్హమైన యొక గుర్తు నిచ్చుదనుక నాశవమును మోసికొనుచు భూసంచారమొనర్చుటకు విధింపఁబడెనట. అనేక భూముల సంచారమొనర్చి డస్సి, కెయిన్ ఎట్టకేలకు రామేశ్వరముకడ నీతావున కేతెంచువరకు రెండు కాకులు కలహించుచు నందొక కాకి రెండవదానిని జంపుటంగాంచెనట. తన విముక్తికిదియె గురుతని కెయిన్ గ్రహించి అట నలుబది యడుగుల గోరీగోతింద్రవ్వి యం దాబెలును పూడ్చి తానును మృతిజెంది యాప్రక్కనే పూడ్చఁబడియెనట. ఇక్కాలమున నాగోరీలు ఒక మహమ్మదీయముల్లా వశమున నున్నవి. ధనవంతమైన తావుకాదు.

ఆఁబోతుకు ముకుదాడు లొంగ తీయునదని భావము. ఆంధ్రలోకో

ఆఁబోతుల కలహము ఆవుదూడలకు ప్రాణభయముం గల్గించును ఆంధ్రలోకోక్తి.

ఆభణకన్యాయము — సామెత చెప్ప బోయినట్లు అనుటయు అనగా "సామెతచెప్పినట్లు" అని అనుటయు, ఆసామెతఏదో తాఁజెప్పలేకపో వుటయు ననిభావము.

ఆమడలు దూరమైతే అంతఃకరణాలు దూరమగునా?— ఆంధ్రలోకోక్తి.

ఆమము — భుజించు పదార్థములు చక్కగ జీర్ణముగాక దుష్టపదార్థములోన నేర్పడి జిగురుగనై (తెల్లని బళ్లేలుగ) ఘనీభవించుటవలన గల్గిన అసౌఖ్య వేదనకు ఆమ మందురు. ఆమాధిక్యత జ్వరమును గల్గించునని చెప్పఁబడినది. ఆమాతిసారము ఆమమువలననే గల్గునందురు.

ఆమలకగ్రామము — (సహ్యామలక గ్రామము) సహ్యాద్రిపై (పడమరకనుమలు) నుండుటంజేసి సహ్యామలకగ్రామ మనియు వాడుక యయ్యెను. చెన్నరాజధాని తిరునల్వేలి మండలమున నున్నది. తొల్లింటి పాండ్యరాజ్యములోని తావు. దీనింగూర్చి బ్రహ్మాండ పురాణమునను, నారసింహ పురాణమునను ప్రశంసలు కలవు.

ఆమలకద్వాదశి — ఉపేంద్రద్వాదశి చూడుఁడు.

ఆమవసువు (క్షేత్రవృద్ధుఁడు) — చంద్రవంశక్షత్రియుఁడు, నహుషమహారాజు సోదరుఁడు, తండ్రి ఆయువు, కుమాళ్లు సుహోత్రుఁడు కుశుఁడు.

ఆమవిరేచనములు — ఆమాతిసారము చూడుఁడు.

ఆమాతిసారము (గ్రహణి) — ఈరోగమున కాంగ్లమున డిసెంట్రీ (Dysentery) అని యందురు. ఆయుర్వేదవైద్యమున నీవ్యాధి అతిసారము (విరేచనముల) వ్యాధులలో నొకటిగ జెప్పంబడి, ఆమాతిసారమని పేరిడంబడినది. దీనినింకను జిగటవిరేచనము లనియు, రక్తగ్రహణి యనియు, నులిగడుపనియు, ఆమవిరేచనము లనియుఁగూడ వాడుచుండుట కలదు. ఆమాధిక్యత కారణముగ లోన ఒరసి, పుండై చీముగాని, చీము రక్తము కలసిగాని, మలముతో విరేచనమగుచుండును. కడుపునొప్పి, నిస్త్రాణము, ఒక్కొకతరి జ్వరము తగులుట దీనికి లక్షణములు, ఇది చాల మొండిజబ్బు. ఈవ్యాధి రెండు భేదములుగ నుండును. అమీబాయను సూక్ష్మజీవులవలన గల్గునది యొకజాతి. రెండవది ఆమాధిక్యమున గల్గునది. ఈ అమీబా సూక్ష్మజీవి, మనుష్యుల పెద్దప్రేగులలోనికిం జేరి, చిన్న కురుపులను ఒరపువలె గల్గించి, ప్రేగుల నుండి కార్జమునకుం జేరి, దానినిండా చీముతో కూడిన వ్రణములం గల్గించి గ్రుడ్డుపెట్టుచు, నభి

వృద్ధినందుచు, చీము విరేచనములం గల్గించును. ఈవ్యాధి ముదిరినకొలది పురుగులందు మార్పు గల్గును. కాననే చిరకాలము బాధించు వ్యాధిగ నిది చెప్పఁబడినది. మలమూత్రో నీ సూక్ష్మ జీవులు వెలువడుచు రోగవ్యాపనమును గల్గించు నని తేలుచున్నది. అగ్రుడ్లు ఆహారపదార్థము లకుగాని, దాహోదకమునకు గాని ఈగలు, పిల్లులు, కుక్కలు మొదలగు జంతువుల సంచార ముల సంపర్కమున చేరి, మానవశరీరమునందు జేరుకొని రోగమును వ్యాపింపంజేయుచుండెడిని. తడిబట్ట నెక్కువగా ధరించువారును, చలిగాలికి గురి యగువారును, రోగమున కతిసులభముగా పాల్పడుదురని పరిశీలకు లనుచున్నారు. రక్త గ్రహణి కణికవంటి రూపముగల సూక్ష్మజీవివలన గల్గుచున్నది. ఇదియు పైవిధముననే వ్యాపించు చుండునట. రోగి బట్టలు, పాత్రలు రోగమును వ్యాపింపఁజేయును. ఈగలును వ్యాపింపం జేయును. ఉదరభాగమును ఉన్నివస్త్రముచే గప్పి వెచ్చనుంచుట మంచిదని చెప్పంబడినది. (అంటువ్యాధులు, సూక్ష్మజీవులు, అమీబా చూడుఁడు).

ఆముక్తాభరణసప్తమి — భాద్రపద శుద్ధ సప్తమి. పర్వదినము.

ఆముదపుచెట్టు - లా. Recinus communis. ఇం. Castor Tree. సం. ఏరండ, పంచాంగుల, వర్ధమాన. చిట్టిఆముదపు చెట్టునకు రుద్రకమని పేరు. ఆముదపుచెట్టు పెద్దగింజలు కలదానిని పెద్దఆముదపుచెట్టు అనియు, చిన్నగింజలు కలదానిని చిట్టిఆముదపు చెట్టు అనియు ఆముదపుచెట్లు ద్వివిధము. రెంటి యొక్క గుణలక్షణములు ఒకటియేగాని చిట్టా ముదము ఆయుర్వేదవైద్యవిధానమున నెక్కువ బలకరముగ పనిచేయునని చెప్పఁబడినది. మఱియు నీచిట్టాముదమునకు కొన్ని వనౌషధులు, రస ములంజేర్చి మందాముదమని వందుదురు. ఇది పసిపిల్లలకు పట్టిన విరేచనమై ఆరోగ్యకరముగ నుండి పెక్కుజబ్బులను రాకుండ గాపాడునందురు. ఆముదముయొక్క గుణములు:- విరేచనము జేయును, వేడిచేసి ఆర్పును, జఠరమును బల పర్చును, ఊపిరిగొట్టునొప్పి నడంచును, పొత్తి కడుపును శుభ్రపర్చి అచటఁ బుట్టెడిరోగములు, వాతగ్రంథులందలి దోషములు, అండవృద్ధి, అంత్రవృద్ధి హరించును. రక్తముగూడి గట్టిపడి నెడిపోయిన దోషనిలయముం గరగించును. శరీరమునందలి దుష్టజలనిలయములను కదల్చి వెడలించును. శిరోవాతమును హరించును. నరములను శుభ్రపర్చి బలపర్చును. మూత్రపు తిత్తిలోని దోషములు, నడుములోనిదోషములు, స్త్రీలబుతురక్తదోషములు నివారించును. శ్లేష్మ, గుల్మ, మూలశంఖ, విషమజ్వర, దద్రు, గర్భస్థ కీటక దోషములఉద్ధృతమును శాంతింపఁజేయును. వాతదోషము లడంచును. రసదోషములు శిరో వాతములు హరించును. ఆముదపు ఆకుల గుణము:- వేడి, పైత్యముజేయును. వాతము, శ్లేష్మము నివారించును. తలపోటు నివారించును. ప్రసవించిన స్త్రీలకు (ఆముదములో చరిమి వెచ్చ జేసి) పైకట్లు కట్టుచుండుటవలన పాలుపడును. పొత్తికడుపుపైఁ గట్టుటవలన బుతురక్తదోషము వెడలఁజేయును. తలపై కట్టుటవలన శిరో వాతము, తలనొప్పి, మెదడులోనివేడి హరించును. ఆముదపువేరు కషాయముచేసి లోనికిచ్చిన గొప్పవాతములు, శ్లేష్మములు, హృద్రోగములు శమించును. (ఎండుమిరపకాయలు పొగాకులతో నూరి) గుజ్జములకుం దినిపించిన కడుపునొప్పి తగ్గును. ఆముదపుపువ్వు- వేడిచేసి, వాతము హరించి దేహపుష్టి, అగ్నిదీప్తినిచ్చును. ఆము దపుకాయలు- గుల్మములు(కడుపులోని బల్లలు) మూలవ్యాధి నివారించును. దీనికి విరుగుడు

పుదీనా అని చెప్పఁబడినది. మఱియు, అతిసార దోషము, ప్రమేహ, అపస్మార, ఉన్మాద విష దోషములు గలవారును, విషూచి,రక్తపైత్యము, తీవ్రజ్వరము, చర్ది, మూర్చ బాధలుకలవారును ఆముదము త్రాగకూడదని చెప్పఁబడినది.

ఆముడారియానది (ఆక్ససునది) - (మధ్యతురుష్కస్థానము చూడుఁడు). ఈ నదికి తొల్లింట వేర్వేఱు కాలములందు వక్షునది, సుచక్షునది, చక్షునది, ఇక్షునది, అశ్మన్వతీనదియని పేర్లుండెను. ఇది శకద్వీపముగుండా ప్రవహించు నదిగాఁ జెప్పంబడినది. ఇంకను భగవద్గంగ, పటలగంగయనుపేర్లు భాగవతమునఁజెప్పంబడినవి.

ఆమోద షట్పద న్యాయము — వాసనంబట్టి తుమ్మెద పూవులున్న తావులకు వెదకికొనుచు పోవుటందెల్పు న్యాయము.

ఆమ్నాయములు — ఆమ్నాయమనిన విద్యయర్థము. ఉపదేశమగు విద్యయని భావము. ఇది శాక్తేయ సంబంధమువలె నుండును. పరమేశ్వరుఁడగు సదాశివుని ఆరుముఖములనుండి వెలువడినవి ఆమ్నాయము లనంబడినవి. తూర్పుదిశ ముఖము నుండి పూర్వామ్నాయము, దక్షిణదిశ ముఖము నుండి దక్షిణామ్నాయము, పశ్చిమదిశ ముఖము నుండి పశ్చిమామ్నాయము, ఉత్తరదిశ ముఖము నుండి ఉత్తరామ్నాయము, ఊర్ధ్వముఖమునుండి ఊర్ధ్వామ్నాయము, అధోముఖమునుండి అనుత్తర లేక అధః ఆమ్నాయమును వెలువడినవని చెప్పఁబడినది. ఈ షడామ్నాయములం గూర్చి సమయాచార తంత్రమునందలి ద్వితీయపటలమున నిటుల వివరింపఁబడినది. శ్లో॥ శ్రీవిద్యా భేదసహితా- తారాచత్రిపురాతథా। భువనేశీచాన్నపూర్ణా- పూర్వామ్నాయే ప్రకీర్తితాః। బగళాముఖీచ వసీనీ- త్వరితాధనటాతథా (వాలభైరవి)। మహిషఘ్నీ మహాలక్ష్మీ- దక్షిణామ్నాయకీర్తితాః। మహాసరస్వతీవిద్యా- తదావాగ్వాదినీపరా। ప్రత్యంగిరా భవానీచ- పశ్చిమామ్నాయకీర్తితాః॥ కాలికాభేదసహితా- తారాభేదైశ్చసంయుతా। మాతంగీ భైరవీ ఛిన్నా- తథాధూమావతీ పరా। ఉత్తరామ్నాయకథితాః- కలౌ శీఘ్రఫలప్రదాః। సమస్తభేదసహితాః- కాలికాయ్యఃప్రకీర్తితాః॥ ద్వావింశత్యక్షరీతాసాం- దక్షిణామ్నాయకీర్తితాః। ఏకిజటాషడామ్నాయె- మహామోక్షప్రదాయినీ॥ తత్పరా పరమావిద్యా- నవిద్యాంతర గోపితా। పరప్రధానసంతాశ్చ ఊర్ధ్వామ్నాయేప్రకీర్తితాః॥ ఊర్ధ్వామ్నాయోహ్యథశ్చైవ- కేవలం మోక్షదోభవేత్। ధర్మార్థ కామమోక్షార్థేఆమ్నాయాన్యేప్రకీర్తితాః॥

ఆమ్ర సేక పితృతర్పణ న్యాయము— మామిడిచెట్లకు నీరుపోయుటయందు పితృతర్పణ మొనర్చినట్లు బాధ్యత, భక్తి, శ్రద్ధ లేక కార్యములు నెరపుటందెల్పుట కీన్యాయమువర్తించును.

ఆమ్రాన్పృష్టః కోవిదారానాచష్టే తిన్యాయము — మామిడిచెట్లం గూర్చి యడిగితే కోవిదారములంగూర్చి ప్రత్యుత్తర మిచ్చినట్లని యర్థము. అడిగిన ప్రశ్నకు సరి యగు ప్రత్యుత్తరము లేక వేఱొక ప్రత్యుత్తరము వచ్చుటయం దీన్యాయము వర్తించును.

ఆమ్రేఫలార్థే నిమిత్తే ఛాయాగన్ధ ఇత్యనూత్పద్యేతీతి న్యాయము - మామిడిచెట్ల ఫలములకై ముఖ్యముగ నాటఁబడినను చల్లని నీడయు, ఇంచుక పరిమళముంగూడ నఫి కల్గించును. ఒకకార్యమునకై చేయఁబడినపని ఇతర కార్యములంగూడ జేయునని భావము. ఫలవత్సహకారన్యాయమునకును ఇదియె యర్థము.

ఆమ్లఫల పంచకము — (ఆమ్లపంచకము) ఆయుర్వేదవైద్యమున గజనిమ్మ, పుల్ల

నారింజ, ఆమ్లవేతసము (అనగా నిమ్మచెట్టువంటి ఒకజాతిచెట్టు, మతాంతరమున బెత్తపుకాయల చెట్టు), చింతచెట్టు, మాదీఫలముచెట్టు పండ్లకు ఆమ్లపంచఫలములని పేరు. ఇంకను కొందఱు మతాంతరముగ రేగుపండ్లు, చింతపండు, చుక్కకూర, ఆమ్లవేతసఫలము, పుల్లదానిమ్మపండ్లకు ఆమ్లపంచఫలము లనిరి.

ఆమ్లవర్గము — ఆయుర్వేద వైద్య శాస్త్రమున పుల్లచెంచలి, ఆమ్లవేతసము, నిమ్మ, నారింజ, మాదీఫలము, దాడిమ, వెలగ, వాక (పండ్లకు) ఆమ్లవర్గమని పేరు.

ఆయతనాజ్ఞానములు పండ్రెండు
వైభాషిక బౌద్ధమతము చూడుడు

ఆయతనములు — (ద్వాదశాయతనములు) బౌద్ధమతమునందుజ్ఞానేంద్రియములు ౫- ఘ్రాణ, జిహ్వా, చక్షు, శ్రోత్ర, త్వగింద్రియములు. కర్మేంద్రియములు ౫ - వాక్కు, పాణి, పాద, పాయూపస్థలు, ౧౧. మనస్సు, ౧౨. బుద్ధి ఈ పండ్రెండును ద్వాదశాయతనములనిరి. ఇంకను మతాంతరమున జ్ఞానేంద్రియము లైదు, తన్మాత్రలు ౫(శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు), ౧౧. మనస్సు, ౧౨ ధర్మాయతనమును కలిపి ద్వాదశాయతనములని కొందఱనిరి. ఈ ద్వాదశాయతనములందు ఒక్కొక్కటి ౧. కామతృష్ణ (కోర్కెలనెడి విదాహము), ౨. భవ (సంసార) తృష్ణ, 3. విభవ (వైభవము) తృష్ణయనిమూడేసి తెఱంగులుగ నుండెడిని. కాన (౧౨ × 3 = 3౬) ముప్పదియారుగ బౌద్ధమత గ్రంథములందు "స్రోతష్షట్త్రింశతి" యని పేర్కొనఁబడినవి.

ఆయతి — తండ్రి మేరువు. భర్త మృకండుఁడు. అతఁడు ధాత కుమారుఁడు.

ఆయిల్‌పాం, నూనెచెట్టు (Oil-Palm) — ఈచెట్టు ముప్పదియడుగుల ఎత్తున కెదుగును. ఈతచెట్టువలె నుండును. మట్టలు మఱి పదునేను అడుగుల పొడవుగలవి. ఎఱ్ఱటి కోలని కాయలం గాచును. వానిని నీటియం దుడకబెట్టి పిసికిన వెల్లవంటి ముద్ద (పేశము) వచ్చును. దానింగాచి నూనెతీయుదురు. దీని పిక్కలనుండియు నూనె వచ్చును. దీని నూనె సబ్బులుచేయుటయం దుపయోగించుచున్నారు.

ఆయిల్సు (Oils) చమురులు—ఆయిల్సు అనిన, నూనెలని యర్థము జెప్పుచున్నారు కాని పాశ్చాత్యుల భావమునగల యర్థమిది కానేరదు. భరతదేశమున నూనెలు జిడ్డుగల ద్రవపదార్థములుగను, నూనెలు, నేతులు, ఆముదములు అని త్రివిధభేదములు గలవిగను తలంపఁబడుచున్నవిగాని, పాశ్చాత్యాభిప్రాయములం దట్లుగాదు. ఆయిల్సు నాల్గు తరగతులుగ విభజింపఁబడినవి. అవి ౧. Essential oils, ౨. Mineral oils, 3. Vegetable oils, ౪. Animal oils అని. ౧. Essential oils- ఇవి మొక్కలనుండియు, ఆకులు, పువ్వులు మొదలగు వానినుండియు, చెట్లనుండియు తీయఁబడునవి. పరిమళమునకై ఉపయోగింపఁబడునవి. కొన్ని పండ్లనుండికూడ లభించునట. ౨. Mineral oils-ఇవి భూమినుండి తీయఁబడు పెట్రోలియం మొదలగునవి, రష్యా బర్మా, పారశీకము మొదలగు దేశములందునను, అమెరికా సంయుక్తరాష్ట్రము లందునను విస్తారముగా దొరకుచున్నవి. 3. Vegetable oils- ప్రత్తిగింజలు, బాదంగింజలు, నువ్వులగింజలు, ఆముదపుగింజలు మొదలగువానినుండి పిండి తీయఁబడు చమురులు, Olive oil అనునదియు ఈ తెగకుం జెందినదియే. ౪. Animal oils- ఇవి తిమింగలములోని క్రొవ్వునూనె, Cod liver oil మొదలగు జంతువులనుండి తీయఁబడు నూనెలు, క్రొవ్వులు మొదలగునవి.

ఆయువత్సగోత్రము — శాండిలగణము చూడుఁడు.

ఆయవాతి — చంద్రవంశ క్షత్రియుఁడు. తండ్రి నహుషమహారాజు. తల్లి ప్రియంవదా దేవి.

ఆయాస్య ఉపగణము—ఇది ఆంగీరస సంతతియందలి గౌతమగణములోని యొక ఉప గణము. ఇందు ఇరువదియొక గోత్రములు కలవు. ౧. ఆయాశ్య, ౨. కరోర, ౩. కాత్రముగ్రిక, ౪. కారేణి, ౫. కౌశిక, ౬. కాక్షీవ, ౭. కిలాలి, ౮. క్షామారవత్య, ౯. తాండి, ౧౦. దర్భి, ౧౧. దేవకి, ౧౨. నైకరిష్టి, ౧౩. పార్థివ, ౧౪. భౌభ్య, ౧౫. మూఢరథ, ౧౬. హేయ, ౧౭. వాక్షి, ౧౮. శ్రోణీవేషక, ౧౯. సత్యతి, ౨౦. స్వైదేహ, ౨౧. స్తైమకి. ఈ (ఆయాస్య ఉపగణ) గోత్రములకుఁ బ్రవరరూపములు- ౧. ఆంగీరస, ఆయాశ్య, గౌతమ. ౨. ఆంగీరస, ఔతథ్య, గౌతమ. ౩. ఆంగీరస, ఔతథ్య, ఔసిజ.

ఆయాస్య గోత్రము ఆయాస్య ఉపగణము చూడుఁడు.

ఆయాస్య గోత్రము ఔతథ్య ఉపగణము చూడుఁడు.

ఆయుతజిత్తు — యదువంశపు క్షత్రియుఁడు. సహస్రజిత్తు కనిష్ఠసోదరుఁడు.

ఆయుతాయువు — కురువంశ క్షత్రియుఁడు. రథికుని కుమారుఁడు. ఇంకను సింధు ద్వీపుని కుమారుఁడును కలఁడు. ఇతనికి భంగాసరియని నామాంతరము కలదు. పుత్త్రుఁడు ఋతుపర్ణుఁడు.

ఆయుధములు — యుద్ధకాలమున శరీరమునందు ధరించి యుద్ధమొనర్పనగువాని కాయుధములని పేరు. ఇందు తుపాకులు,పిస్తోల్లు, రివాల్వరులు, కత్తులు, కఠారులు, బాకులు, ఈటెలు, బల్లెములు, గండ్రగొడ్డళ్లు, గదలు మొదలగునవి యుండును. ఫిరంగులు ఘన్నులు) ఆయుధములు కానేరవు. ఇవి యుద్ధ పరికరము లనంబడుచున్నవి. దేవతలకు త్రిశూలము, యమపాశము, ముద్గలము, తోమరము, చక్రము, గద, అంకుశము మొదలగునవి భరతదేశమున నాయుధములుగఁ జెప్పఁబడినవి. భిండివాలము, క్రకచము మొదలగు కొన్ని యాయుధములును చెప్పఁబడియున్నను వానింగూర్చిన వివరములు తెలియకున్నవి. కాలములు మారుటతో నాయుధములును మారినవి. ఆయుధములు ముప్పదిరెండని చెప్పఁబడినవి. (వీటింగూర్చి ధనుర్విద్య చూడుఁడు.)

ఆయుర్దాయ రేఖ — పురుష స్త్రీ సాముద్రికములు చూడుఁడు.

ఆయుర్వేద పంచపల్లవములు — పంచపల్లవములు చూడుఁడు.

ఆయుర్వేద మానము—ఆయుర్వేద వైద్యవిధానమున ఈక్రింది రీతిని తూనికలు చెప్పఁబడినవి.

౬ ఆవగింజల ఎత్తు- ౧ యవప్రమాణము.

౩ యవల ఎత్తు (యవధాన్యము)- ౧ రతి (దీనిని గురిగింజమెత్తుయందురు).

౬ రతుల ఎత్తు (గురిగింజలు లేక గులివెందగింజలు)- ౧ అణా.

౧౦ రతుల ఎత్తు- ౧ మాషప్రమాణము (మినపగింజ).

౪ మాషముల ఎత్తు- ౧ ధరణము (దీనికింకను టంకమనియు, కానమనియుం బేరులుకలవు).

౨ ధరణముల ఎత్తు- ౧ తులము (దీనికింకను వటకమనియు, కషూార్ధకమనియు, ద్రంఖనమనియుం బేరులుకలవు).

౨ తులములు- ౧ కర్షము (దీనికింకను అక్షమనియు, ఉదుంవరమనియు, కరమధ్యమనియు, కవడగ్రహాయనియు, కించిత్తనియు, చిందుక యనియు, పానియనియు, పానిమానికయనియు, పానితలయనియు, పిచు యనియు, విడాలపద యనియు, షోడశికయనియు, సువర్ణయనియు, హంసపదయనియుఁ బేర్లుకలవు).

౨ కర్షములు- ౧ కు (దీనికింకను అష్టమిక యనియు, అర్ధపలమనియుం బేర్లుకలవు).

౨ కుక్తులు- ౧ పలము (దీనికింకను చతుర్థిక యనియు, ముష్టియనియు, ప్రకుంచయనియు, షోడశియనియు, విల్వ లేక బిల్వయనియు బేరులుకలవు).

౨ పలములు- ౧ ప్రశ్రిత లేక ప్రశ్రితియనియు నందురు).

౨ ప్రశ్రితములు- ౧ అంజలి (దీనికింకను కుడవ యనియు, అష్టమానమనియు, అర్ధకరవనియుం బేర్లుకలవు).

౨ అంజలులు- ౧ కరవ (దీనికింకను శేరు లేక మానికయనియుం బేరులు వాడుకయందున్నవి).

౨ కరవలు (శేరులు)- ౧ ప్రస్థము.

౨ ప్రస్థములు (లేక ౪ శేరులు)- ౧ ఆఢకము (దీనికింకను కుంచమనియు, భాజనమనియు, •మనియు, పాత్రమనియు కంచమనియుం బేరులు కలవు).

౨ ఆఢకములు- ౧ ద్రోణము (దీనికింకను కలశము, ఆర్మణము, ఉన్మనము, ఘటము, రాశి యను పేర్లుకలవు).

౨ ద్రోణములు- ౧ కుంభము, లేక శూర్పము.

౨ కుంభములు- ౧ ద్రోణి లేక గోని (బస్తా).

౪ ద్రోణములు- ౧ ఖారి.

ఇంకను ౧౦౦ పలముల నొక తులమనియు, ఇన్నూరు పలముల నొకభారమనియు కొన్ని సీమలందు వాడుక గలదు.

ఆయుర్వేదము — దీని నాయుర్వేద వైద్యవిధానమనియు ననుట కలదు. ఆయు విందతి వేత్తివా ఆయుర్వేదః అనివ్యుత్పత్త్యర్థము. అనగా ఆయుస్సుంగూర్చిన జ్ఞానము. ఆయు వన ప్రాణిశరీరమునందు వ్యాపించియుండుకాలమాయు కాలమనంబడుచున్నది. వేదమనజ్ఞానమనియర్థము. ఔషధాది ప్రతిక్రియలచే, ఆయువునకుం గల్గు దోషముల నివారించి ఆయుకాలమును రక్షించునది గాన ఆయుర్వేదవైద్యమని చెప్పఁబడుచున్నది. అధర్వణ వేదమున కాయుర్వేదము ఉపవేదముగ జెప్పఁబడినది. మఱియును ఋగ్వేదమున చికిత్సాబోధకశృతులు కొన్ని కానంబడుచుండుట, నాయుర్వేదమును ఋగ్వేదమంతటి ప్రాచీనమైనదే యని తెలియుచున్నది. ఆయుర్వేదమును, పరమేశ్వరుఁడు విధాతకును, విధాత దక్షప్రజాపతికిని, ఆతఁ డశ్వినీదేవతలకును, వా రింద్రునకును, నాతం డాత్రేయులకును, ఆత్రేయు లగ్నివేశులకును, అగ్నివేశులు జాతూకర్ణ, ధన్వంతరి, భేడ, చరక, శలశ్రుతాదిఋషులకును, పరంపరగ నుపదేశించిరని చెప్పఁబడినది. ఇందు విధాతయొ లేక ఇందలివా రింకెవ్వరోగాని, శృతి రూపకముగ నుండిన నీయాయుర్వేదతంత్రమును ౧. శల్యతంత్రము మొదలగు అష్టతంత్రములుగ విభజించి వేఱ్వేఱు గ్రంథములుగ రచించిరని చెప్పఁబడినది కాని, అట్టి గ్రంథములు గాన వచ్చుటలేదు. ఇవి వీనికి శ్లోకరూపకములనియు, లక్ష గ్రంథమనియు, బ్రహ్మసంహిత యని పేరనియు మాత్రమే తెలియుచున్నది.

౧. శల్యతంత్రము- దీనికాంగ్లమున Surgical Treatment అనియందురు. ఇది శరీరమున కారణాంతరములచే శరీరమునందు చిక్కిన అన్య పదార్థములవలనఁ గల్గెడి బాధానివృత్తికైన శస్త్రవిధానము. ఇంకను విషవ్రణములు, మానని మొండిజాతి కురుపుల నుండి ఆయువుకు

భంగమురాకుండ రక్షించుటకు వలయు శస్త్ర చికిత్సల నొనర్చు విధానము. (శస్త్రచికిత్స చూడుడు).

౨. శాలాక్యతంత్రము- దీని నాంగ్లమున Eye Diseases etc. అని యందురు. ఇది భుజములకు పైభాగమున గళము, నేత్రములు, కర్ణములు, నాల్క, దంతములు, ముఖము, దౌడలు, మెదడు మొదలగు భాగములందు గల్గెడి రోగముల కుపశాంతులం దెల్పునది.

3. కాయచికిత్సాతంత్రమున దీనికాంగ్లమున Treatment of General Diseases అని యందురు. ఇది శరీరమంతటను ఒకేవిధముగ నొకేకాలమునందు బుట్టెడు జ్వరములు మొదలగు రోగముల కుపశాంతులం దెల్పునది. ఇందు అతిసారము, క్షయ, రక్తపైత్యము మొదలగు కొన్ని రోగములు చేరియుండును.

౪. భూతవిద్యాతంత్రము- దీనికాంగ్లమున Mental Diseases అని యందురు. ఇవి మనోభ్రమ సంజాత రోగములం గుఱుర్చు సాధనముల వివరించెడిని.

౫. కౌమారభృత్యతంత్రము- దీనినాంగ్లమున Treatment of Children అనియెదరు. ఇది చంటిపిల్లల రక్షణ, పాలపిల్లల రోగములు ఉపశాంతులు తెల్పునది.

౬. అగదతంత్రము- దీని నాంగ్లమున Texicology అనియు నందురు. ఇది ఎలుక కాటు, సాలెపురుగు కాటు, పాముకాటు, తేలు కుట్టు, వెఱ్ఱికుక్కకాటు, నల్లికళ్లపాము ఊదుట మొదలగు విషజంతుబాధల కుపశాంతులం దెల్పునట్టిది.

౭. రసాయనతంత్రము - దీని నాంగ్లమున Science of Rejuvenation అనియెదరు. ఇది ముదిమి, రోగాతిశయము మొదలగు కారణముల శరీరము పటుత్వము తగ్గియు బలహీనమై శరీరేంద్రియములు సరిగా పనిజేయజాలకుండుతరి పరిహార విధానముం దెల్పునది.

౮. వాజీకరణతంత్రము - దీని నాంగ్లమున Science of Aphrodisiacs అనియెదరు. ఇది కారణాంతరముల క్షీణమగు రేతస్సును బలపర్చి పుష్టింగల్గించు నౌషధవిధానముం దెల్పుభాగము.

వీనిపై వేఱ్వేఱు వైద్యగ్రంథముల వేఱ్వేఱు ఋషులు రచించియున్నారు. అందు ఆత్రేయ, అగ్నివేశ, భేడాదిఋషులు రచించిన కాయచికిత్సా తంత్రమును గూర్చిన గ్రంథములకు ఆత్రేయసాంప్రదాయమని పేరుకల్గెను. ఇటులనే ధన్వంతరి, సుశ్రుత, ఔపధేనవ, ఔరభ్ర, గోపురక్షిత, ప్రభృతి ఋషిసత్తములచే రచింపఁబడిన శల్యతంత్రగ్రంథములకు ధన్వంతరిసాంప్రదాయమని పేరుకల్గెను. ఈ ఆత్రేయధన్వంతరిసాంప్రదాయములను వైద్య విద్యావిశారదులు వైదికసాంప్రదాయములనియెదరు.

ఇటుల వేదముల కాలమున నభివృద్ధినందిన అగస్త్యధన్వంతరి సాంప్రదాయములు వైదికసాంప్రదాయము లనంబడినట్లే, తంత్రముల కాలమున (తాంత్రికయుగమున)నాగార్జునాదిసిద్ధులచే వృద్ధినొందింపఁబడి, ఖనిజవస్తు సమ్మేళనముతో గూడిన వైద్యకపద్ధతులకు, ఆగ్రంథములకు తాంత్రికసాంప్రదాయమని పేరు. మఱియు నీ తాంత్రికసాంప్రదాయమునే రససాంప్రదాయమనియు నందురు. ఇంక దక్షిణదేశమున నగస్త్య సాంప్రదాయమని వేఱొక విధానమున వైద్యము కలదు. ఆ వైద్యవిధానమున కగస్త్యవైద్యమనియుం బేరు వాడుచుందురు. (అగస్త్య వైద్యము చూడుఁడు). దీనిని సిద్ధ వైద్యమనియు నందురు. ఇంక నాయుర్వేద వైద్యగ్రంథకర్తలగు పూర్వులలో ముఖ్యులను, వారి గ్రంథములను వివరించి ముగింతును.

౧. అగ్నివేశుఁడు- ఈఋషి రచించిన గ్రంథము నకు పేరేమో తెలియకున్నది. కాని దానిని చరక మహాముని సవరించి విడదీసియుంట చరకసంహిత యను పేరంబరగుచున్నది. దానింగూర్చి ముమ్ముందు వివరింతుము.

౨. అశ్వనీదేవతలు- దేవవైద్యులని పేరందిన వారు. వీరు కాయచికిత్సను, శస్త్రచికిత్సను వివరించు గ్రంథములను రచించిరట.

3. ఆత్రేయుఁడు- ఈఋషిసత్తముఁడు రచించినది ఆత్రేయసంహిత. మిగుల పురాతన గ్రంథమని పేరందినది. ఐదుభాగములును, నలువది యారువేల శ్లోకములుగల మహాగ్రంథము, ప్రమాణగ్రంథము.

౪. గోపాలదాసు- ఈతఁడు చికిత్సాసారమను గ్రంథమును రచించెను.

౫. చక్రదత్తుఁడు- ఈతఁడు చికిత్సాసంగ్రహమును రచించినవాఁడు.

౬. చక్రపాణి- ఈతఁడు చక్రదత్త, ముక్తావళి యను గ్రంథములను రచించినవాఁడు.

౭. చరకమహాముని- తండ్రిపేరు విషుదముని. కాశీపట్టణమున క్రీ. పూ. 3౨౦ సంవత్సరప్రాంతమున జన్మించినవాఁడనియు, అక్కాలమున ఘనవైద్యుఁడనియు, ఆదిశేషుని యవతారముగఁ దలంపఁబడినవాఁడనియు, జనులచే నెన్నఁబడెనని ప్రతీతి కలదు.

ఈతఁడగ్నివేశుఁడురచించిన సంహితను సవరించి శ్లోకస్థానము, కల్పస్థానము, సిద్ధిస్థానము, నిదానస్థానము, విమానస్థానము, శరీరస్థానము, ఇంద్రియస్థానము, చికిత్సాస్థానము నని అష్టభాగములుగ విభజించి, నూటయిరువది యధ్యాయములుగ నొనర్చెననియు, నాఁటనుండి యాతని పేరంబరగుచున్నదనియు చెప్పుదురు. ఇది కాయచికిత్సలను వివరించుటయం దుత్తమ గ్రంథమని పేర్వడసినది.

అరబ్బులును, వారినుండి గ్రీకులును, దీని ననువదింపఁజేసి తమ భాషలలోనికి దీనిం దీసికొనిరనియు, అది క్రీ. వె. ఎన్మిదవ శతాబ్దకాలమనియు వాడుకలు గలవు.

౮. భట్టమోహేశ్వరుఁడు- వైద్యామృతమును రచించెను.

౯. భావమిశ్రుఁడు- ఈతఁడు మద్రదేశనివాసియనియు, క్రీ. వె. ౧౫౫౦ సంవత్సరము కాలమునాఁటివాఁడనియు, పిదప కాశీయందు వసించుచుండెననియు, పెక్కండ్రకు విద్యఁగరపినవాఁడనియుఁ జెప్పఁబడినది. ఈతఁడు భావప్రకాశమను గ్రంథమును రచించెను. అందు, అప్పటి పూర్వపువారగు ఘనవైద్యుల యనుభవ విశేషములను సంగ్రహముగ పొందుపరచెనట.

౧౦ మాధవాచార్యుఁడు- ఈమహావిద్వాంసుఁడు సన్యసించి విద్యారణ్యస్వామి యని పేరందిన ప్రఖ్యాతపురుషుఁడు. ఈతఁడుమాధవనిదానమను వైద్యగ్రంథము రచించెను. ఇతఁడు నిట్లే మాధవవేదార్థ ప్రకాశమను గ్రంథమును, మాధవవృత్తి, భాషావిషయికవృత్తి గ్రంథమును, కాలమాధవీయమను,జ్యోతిష గ్రంథమును, వ్యవహారమాధవమను న్యాయశాస్త్ర విషయిక గ్రంథమును కూడ రచించినవాఁడు. పరాశరస్మృతికి వ్యాఖ్య వ్రాసినవాఁడు. అది ఇప్పుడు "పరాశరమాధవీయమను పేరఁబరగెడిని. రోగోత్పత్తి రోగవివరణములం దెల్పుటకుమాధవనిదానమును మించిన గ్రంథమింకొకటి లేదందురు. రోగనిదానమున మాధవాచారికిని, యేయే అవస్థలం దేయే రీతుల రోగిని సంరక్షింపనగునో ఆ వైద్యవిధులనెరింగించుటకు వాగ్భటాచారికిని, చికిత్సలందెల్పు చరకాచార్యునకును సాటివారింక లేరని వైద్యశాస్త్రవిదు లనెదరు.

౧౧. లోలంబరాజు- ఈతఁడు సద్వైద్యజీవనమను వైద్యగ్రంథమును రచించెను. దీనికి లోలంబరాజీయమనియు వాడుక పేరుకలదు.

౧౨. వాగ్భటాచార్యుఁడు- ఈమహానీయుఁడు సింధుదేశమున జన్మించినవాఁడు. క్రీస్తు మునుపు రెండవ శతాబ్దమునాఁటివాఁడందురు. అష్టాంగ హృదయమను గ్రంథము రచించినవాఁడు. ఇతని పూర్వ వైద్యవిద్యావిశారదుల యనుభవముల నుండి సంస్కరించినతీరున తనగ్రంథము రచించిన వాఁడు. మఱియు నీతఁడు చరక, సుశ్రుత, అగ్ని వేశ, భేడర్షులకు తర్వాతివాఁడట.

౧౩. శార్ఙ్గధరుఁడు- ఈతఁడు రచించినది శార్ఙ్గధరసంహిత. ఇందిరువది యాధ్యాయములు కలవు. ఉపయుక్తంబులగు పెక్కువిశేషము లీగ్రంథమునఁ జెప్పఁబడినవి.

౧౪. సుశ్రుతుఁడు-ఈతఁడు చరకుని తర్వాత వాఁడట. శ్రీరాముని సమకాలికుఁడగు విశ్వా మిత్రుని సుతుఁడనియు, కాశీరాజును, ధన్వంతరి యొక్క యవతారముగ నెన్నఁబడి శస్త్రవిద్య యందసామాన్యమున మహానిపుణత గలవాఁడని పేరందిన దివోదాసునకు శిష్యుఁడై వైద్యవిద్య నభ్యసించినవాఁడనియు నందురు.

ధన్వంతరి యుపన్యాసమునుండి సుశ్రుత సంహిత యను గ్రంథమును రచించెననియు చెప్పుదురు. ఇందు శస్త్రచికిత్సయు శరీరశాస్త్ర మును వివరింపఁబడినది. ప్రమాణగ్రంథము, యంత్రసాధనములు, శస్త్రములు మొదలగునవి విపులముగఁ జెప్పఁబడినవి. (శస్త్ర చికిత్స చూడుఁడు). ఇంకను రసరత్నాకరము, నాగార్జు నీయము మొదలగు వైద్యగ్రంథములు పెక్కునందగినవి కలవు. (కల్పచికిత్సచూడుఁడు).

ఆయువు (మహారాజు) — తండ్రి పురూ రవ చక్రవర్తి (చంద్రవంశ క్షత్రియుఁడు). తల్లి ఊర్వశియను నప్సరస్త్రీ. పుత్రులు ౧. నహు షుఁడు, ౨. క్షత్రవృద్ధుఁడు, 3. రజి, రంభుఁడు, ౫. అనేనస్సు అనువారలు. రాజధాని ప్రతిష్ఠాన పురము. దీనిస్థల మిప్పు డలహాబాదు పుర మందలి ఝారాగంజి కెదుట గంగానది కవ్వల పాడై కాననగుచుండును (ప్రతిష్ఠాన పురము చూడుఁడు)

ఆయుష్మంతుఁడు — తండ్రి ప్రహ్లా దుఁడు. పితామహుఁడు హిరణ్యకశ్యపుఁడు.

ఆరంగ్ పట్టణము — (భాగేశ్వర దేవస్థానము) మధ్యరాష్ట్రములలో రాయపూర్ జిల్లాయందున్న పట్టణము. మహానది ఇచటికి నాల్గుమైళ్లుండును. ఇది తొల్లింట గొప్ప వైభవ మనుభవించెనందురు. చక్కని కొలనులు, జైనకట్టడములు, పాడుపడిన గొప్ప భవనములు కలవు. బెంగాల్ నాగపూర్ ఇనుపదారి, రాయపూర్ విజయనగరములైనపై ఆరంగ్మహా నది స్టేషనుకు సమీపమున నున్నది.

ఆరటంతీ చతుర్దశి — మాఘబహుళ చతుర్దశి. దీనిని శివభక్తులు మహాశివరాత్రి యనెదరు.

ఆరణ్యక దేశము — మహాభారతము సభాపర్వమున ఉజ్జయనికిని, విదర్భకును దక్షిణ భాగముగ నారణ్యక దేశముండినదని చెప్పఁబడినది. దీనికి దేవీపురాణము ౪౬ అధ్యాయమున నరణ్య దేశమని చెప్పఁబడినది. దీని కరణ్యక్షేత్రమని పేరుండనోపునని కొంద రభిప్రాయపడుచున్నారు. నిజాంరాజ్యములోని ఔరంగాబాదు, దౌలతా బాదు ప్రాంతదేశమని పెక్కండ్రుపోల్చుచున్నారు. రాజధాని తగరపురము. దీని నిప్పటి దౌలతా బాదని పెక్కండ్రు పోల్చిరి.

ఆరభటి- (వృత్తి) — లక్షణచూడుఁడు.

ఆరవీటి (ఆర్వీటి) బుక్కరాజు — (వంశావళి) ఈ చంద్రవంశపు కులావతంసుఁడు శ్రీకృష్ణరాయ సార్వభౌమునికి సామంతుఁడగు

నృపతి. బహు పరాక్రమశాలియై బుక్కశౌరి యని పేరందినవాఁడు. చాల చక్కనివాఁడని ప్రతీతికలదు. తండ్రిపేరు పిన్నమరాజు. కుమారుఁడు ఒకటవ రామరాజు. పౌత్రులు మన్నరాజు, కొండశౌరి, శ్రీరంగరాజు అనువారలు. (వంశావళి చూడుఁడు).

ఆరా — ఆరామనగరము చూడుఁడు.

ఆరాటపు కదురు ఏరాట్టమునఁ బెట్టినా బరబరే — ఆరాటము = పరితాపము. ఇట నల్లరియనిభావము. బరబర నని పెద్దధ్వనియని భావము. ఆంధ్రలోకోక్తి.

ఆరాదనగరము — ఆరామనగరము చూడుఁడు.

ఆరాధ్యత్రయము (ఆంధ్ర బ్రాహ్మణులు చూడుఁడు). ఉద్భటారాధ్యులు, వేమనారాధ్యులు, పండితారాధ్యులు.

ఆరాధ్యులు — ఆంధ్రబ్రాహ్మణులు చూడుఁడు.

ఆరామ (నగర) ము లేక ఆరాద (నగర) ము — దీనినిప్పుడు ఆరా యనుచున్నారు. బీహారు పరగణాలోని షహాబాద్ జిల్లాలోనిది. తొల్లింట బుద్ధభగవానుని విద్యాగురుఁడగు ఆరాముఁడను పురుషుని నివాసమగుటనారాద నగరమని పిదప కొంతవాడుకయుం గల్గెనట.

ఆరాముఖము — బాణాగ్రములు చూడుఁడు.

ఆరావళి పర్వతములు — అదర్వావళి చూడుఁడు.

ఆరెంజి రిపబ్లికలనీ — దక్షిణ ఆఫ్రికాలోనిది. క్రీ. శె. ౧౯౦౦ వఱకు ప్రజాపరిపాలితదేశమై(రిపబ్లికు) యుండెను. ౧౮౯౯లో ప్రజలు ప్రభుత్వమునకు తిరుగుబాటుగావించి యుద్ధమున నిల్వలేక బ్రిటిషు సామ్రాజ్యమున స్వపరిపాలన గల కోలనీగ చేయఁబడినది. ట్రాన్సువాలును ఈఏర్పాటునకల్పి రెంటిని ఏక కోలనీగ చేసియున్నారు. జోహాన్సుబర్గు ప్రధాన స్థానము. దేశమున బంగారుగనులు కలవు. (దక్షిణఆఫ్రికా చూడుఁడు).

ఆరిక (లేక ఆళ్లు) చెట్టు — లా. Paspalum frumentaceum లేక Paspalam scrobiculatum. సం. కోద్రవ, కోరదూష, మదనాగ్రక. దీని బియ్యమును అన్నమువండియు, క్షీరాన్నముచేసియు, పిండిని రొట్టెలు మొదలుగాగల భోజనపదార్థములుగ నొనరురు విషమును హరించును. చలువఁజేసి విరేచనబద్ధముజేయును. పైత్యము (ముఖ్యముగ రక్తపైత్యము), గ్రహణి, సంగ్రహణి, కఫముల నడంచును. మూర్ఛరోగమున కుద్రేకము గల్గించును. ఆళ్లను బాతులకు,కోళ్లకు నిపించుచుండిన అధికముగ గ్రుడ్లనుపెట్టును. ఆళ్ళకు విరుగుడు- అప్పుడుపితికి వేడిచల్లారని ఆవుపాలు, తెల్ల చిరగడమంపలు, బెల్లము గల్పినపుల్ల (బూడిద) గుమ్మడికాయలోని జలము.

ఆరియానాసీమ (ప్రదేశము) — మధ్య ఆసియాయందు దెచ్చటనో ఈసీమ యుండెనని Strabo పరిశీలకుఁడు వ్రాసెను. కాని సరియగు దేశము గానరాకున్నది. పారశీకుల అవెస్తా (జెందుభాష) గ్రంథమున దీనిని, వెరియన్వెజో అని వివరించియుంట గాననగును. ఇది ఆర్యవిజయమను శబ్దవికారమందురు. ఇది చలి ప్రదేశమనియు, భరతదేశమున కుత్తరభాగ మనియు, Belurtagh నకును, Mustagh (హిమగిరి) నకును, పశ్చిమముగ ఆమూనది సైహూన్ నదుల జన్మస్థానప్రాంతమనియు, పామీర్ అను సీమ యిందులోనిదనియువివరింపఁబడెను. ఇటనుండియె

కొంద ఱార్యులు ఐరోపాదేశముల కరిగిరనియు, పిదప మఱికొందఱు పారశీపోలిస్‌నకును, ఇరాన్ దేశమున కరిగి పారశీకు లనంబడిరనియు, మఱి కొందఱు దక్షిణముగ భరతదేశమున కరగిరనియు అభిప్రాయములు కల్గియున్నవి. భరతదేశవాసు లగు ఆర్యుల పూర్వులు తొలుత సరస్వతీ నదీ తీర వాసులుగ నిలచిరని మాక్సుముల్లరు పండి తుని భాషాశాస్త్రము (Max Muller's Science of Language) నందు వివరింపఁ బడినది. కాని, పెక్కండ్రు భరతదేశీయులగు పరిశీలకు లీయభిప్రాయము నంగీకరింపక నిరాక రించుచున్నారు. వీరంద ఱనాదిగ యార్యులు భరతదేశ నివాసులనియు, పైదేశములనుండి దిగిరనుట నిరాధారమనియు ననెదరు.

ఆరిస్టాటిల్ పండితుఁడు —

(Aristotle) ఈమహానీయుఁడాంధ్ర దేశమునకుఁ గాని, భరతభూమికిఁగాని ఏమాత్రపు సంబంధ మును కలవాఁడుకాకున్నను ప్రాత్యాశ్చదేశస్థు లీయనను "Father of Learning" జ్ఞాన పితామహుఁడు అని గౌరవించుచుండు కతన నీపండితుని చరిత్రమించుక వివరించుట ఆంధ్ర విజ్ఞానమునకు సమంజసమని వ్రాయఁబడినది. ఈయన తత్వశాస్త్రవేత్త యందురు. ఐరోపా ఖండమున మాసిడోనియా దేశమునందలి స్థాగిరా పురమున క్రీ. పూ. 3౮౪ వ సంవత్సరమున జనిం చినవాఁడు. Amyntas II భూపతికడ వైద్య విదుఁడై యుండిన Nicomachus భిషగ్మణి పుత్రుఁడు. ఈభూనాథుఁడు సుప్రసిద్ధుండగు అల గ్జాండరు ది గ్రేటు గారి పితామహుండని ఎరుం గునది. బాల్యమున ఆరిస్టాటల్పండితుఁడు ఏథెన్సు నగరమున క్రీ. పూ. 3౬౭ మొదలు 3౪౦ దనుక పదునేడు వత్సరములు Plato పండితుని శిష్యుఁడుగను సహచరుఁడుగను ఉండి విద్యల నేర్చినవాఁడట. పిదప మైసియా కరుదెంచి వసించుచు విద్యాగోష్టి నుండుచుండినతరి క్రీ. పూ. 3౪3 లో అప్పటినరపతియగు ఫిలిప్పు (Philip) భూపాలుఁడు తన సుతుండగు నలెగ్జాండరునకు విద్యాగురునిగ నీతని కుద్యోగమిచ్చి మేసిడో నియాకు రప్పించి తన సుతుని విద్యాభ్యాస విధాన మీపండితుని వశ మొనర్చెను. అప్పటి కలగ్జాండరు పదునాల్గువత్సరముల వయస్సు వాఁడట. ఏడు వత్సరములటుల విద్యలంగరపి ఆ అలగ్జాండరు రాజ్యకార్యములు, యుద్ధ కార్యములు నిర్వహించుకొన మొదలిడుటతో నాతని సహాయసంపత్తిం జేయుటకై కొని ఏథెన్సుపురమున కరిగి Lyceum అనంబడు తావునందొక Peripatatic పాఠశాలను స్థాపించి, తా నధ్యాపకుఁడై కాలముంబుచ్చు చుండువాఁడట.

ఈ నడుమ అలగ్జాండరు ది గ్రేటు భరతదేశ ముపై క్రీ.పూ. 33౪ లో దాడివెడలెను. మరియు నారిస్టాటల్పండితుఁడు తన పాఠశాల యందు విద్య నభ్యసించువారి కుపన్యసించుచుంటయే గాక విద్యాపరిశీలన లొనర్చుచు, విద్యావ్యాసంగ మునసే నిమగ్నుఁడై, అనన్యవ్యాపకచేతస్కుఁడై, అవ్యభిచార విద్యాదీక్షా సమన్విత కాలయాప నుఁడై, విజ్ఞానిమైయుండువాఁడని చెప్పంబడినది.

క్రీ. పూ. 3౨3 లో సంభవించిన అలెగ్జాం డరు ది గ్రేటు గారి మృతి మన ఆరిస్టాటలుగారి జీవితమున గొప్పమార్పుం గల్గించినది. ఆయన అదివరకే యెరింగిన సోక్రటీసు పండితుని దుర్గతిం దలంచుకొని తాను దీనుఁడనై తినను బెంగతో ఈబో అను తావునకుం జేరుకొని విశ్రాంతిగ కాలముగడపుచు మరికొన్నిమాసముల లోనే క్రీ. పూ. 3౨౨ సంవత్సరమున భౌతిక దేహమును విడచి దివంగతుఁ డాయెను. చనిపోవుచో నీమహాపండితుఁడనిన కడపటి పలుకు "Athens must not sin a second

time against Philosophy" అనియుందురు. ఇది సోక్రటీసు పండితునకుం గల్గినదుర్గతిం గూర్చియోయని తోపకపోదు.

ఈపండితుని యభిప్రాయములు, మార్గములు ప్లేటో విధానము ననుసరించియే యుండు ననుట యబ్బురముకాదు. ఎప్పుడు రచించెనో గాని ఈపండితుఁడు రచించిన గ్రంథములు కొన్ని యుండెను. అవి యెన్నియో సరిగాఁ దెలియ రాకున్నది. ఈయనదృక్పథము లోకమున కొక (Science, Philosophy, Learning) విజ్ఞానగ్రంథమని పొగడొందినది. ఈమహనీయుని గ్రంథము లన Letters, Speeches, Poems, Philosophical Dialogues, Treatises on National Festivals, Dramatic Contests, Manuals of Natural History and Rhetoric సంబంధము లనియు, అవి పెక్కునాశనమంది కానరాకున్న వనియుఁ జెప్పఁబడినవి. క్రీ. వె. ౧౮౯౧ లో నీయన గ్రంథములు పాపైరస్ చుట్టలనుండి ప్రకటింపఁబడినవి కొన్ని కలవు. ఆయనను భక్తిపారవశ్యమునఁ Master of "Who Knows" అని నుతించువారును పాశ్చాత్త్యు లందు కలరు.

ఆరుకణుపుల (కానుగుచెట్టు — సం. షడ్గ్రంథః, హస్తివారణః. దీని వేరును, చెక్కయు, ఆకురసము, దీని కషాయమును, ఆయుర్వేదవైద్యమున మూలశంఖ వ్యాధి, కుష్ఠువు, క్రిమిరోగము, ప్రమేహాముల నడఁచు ననియు, శ్లేష్మమును శమింపఁజేయుననియుఁ జెప్పఁబడినది.

ఆరుగంట్ల కచోరము మొక్క — సం. పలాశః. ఇది శీతలముగల్గించి, ఆమరోగము, జ్వరము, దగ్గులు, రక్తదోషములను హరించును. ఇంచుక మలబద్ధముజేయును, తేలికనిచ్చును. ఆరుగంట్లకచోరమును కషాయముగను, చూర్ణముగను గూడ జేయుదురు.

ఆరు చెవులలోఁబడినది అసలే రహస్యమనిపించుకొనదగినదికాదు - ఆంగ్లోక్తి.

ఆరుణి — ధౌమ్యుని శిష్యుఁడగు అయోదుఁడితని గురువు.

ఆరుమూడు – ఆంధ్రభాషా సాంప్రదాయార్థపదము. అదివఱకుండినదానిలో సగము పాడైనదని తెల్పుట కీపదము వాడుచుందురు. ఆరు మూడుగ నగుటయని భావము. జనసామాన్యమున నిది వాడుకలో రానురాను, ఒక కార్యము జరుగుచుండ, మధ్య నవాంతరము వలన చిక్కులోపడి ఆగిపోయినచో, దానికి ఆరుముడి (ఆరు మూడు) అయ్యెనని యను చున్నారు.

ఆరెంజినది (Orange River)—ఆఫ్రికాలోనిది. పొడవు ౧,౧౦౦ మైళ్ళు. దక్షిణ ఆఫ్రికాయందుకురిసిన వర్ష జలములు ప్రవహించు మార్గమిదియే. ట్రాన్సువాలుదేశము ఆరంజి ఫ్రీస్టేటుదేశముల నడుమనుండి ప్రవహించు వాల్ నది దీనియందు చేరును. చేరినదాదిగ ఆరెంజి నదియందలి జలము లింకిపోనారంభించి నిరర్థకపు నదిగ నడచుచు, కడకు సముద్రముం జేరును. నదీముఖద్వారమున నిసుకగట్టు అడ్డుగ నేర్పడి యున్నది. నదీమధ్యభాగమున పొలములకుం గొంత యుపయోగించును గాని పిదప సంవత్సరమునం దెన్మిది మాసము లెండిపోయియుండి వర్షకాలమున కొంచెముపాటి ప్రవాహమును జూపించుచుండెడిని

ఆరెంజిసొసైటీ — ఐర్లాండుదేశమున Armagh పురమున స్థాపింపఁబడిన రాజకీయ సంస్థ. ఇది క్రీ. వె. ౧౭౯౫ సంవత్సరమున బయలు

దేరినది. దీని ముఖ్యోద్దేశము ప్రొటస్టాంటు మతమునకె యున్నది.

ఆరెచెట్టు దీనిని కొందఱు పెద్దఆరె చెట్టు అని కూడ పిలిచెదరు గాని చిన్న ఆరె చెట్టుంగూర్చి ఏమియుం తెలియరాదు. లా. Bauhenia spicata లేక Woodfordia floribunda లేక Grislea tormentosa సం. అగ్నిజ్వాలా, అశ్మాంతక లేక అశ్మాంతక, ధాతకీ, వాలుకాపర్ణా. దీనిని చెక్కరసముగను, కషాయముగను వాడుచున్నారు. చెక్కరసము చేమగనుండి, కాస, కర్ణవ్రణములు, వ్రణములు, పైత్యములు, నాడివ్రణములు, గొప్ప పైత్యములు హరించును. కషాయము చలువజేసి, కఫమును, రక్తపైత్యమును హరించును. ఇంచుక విరేచనబద్ధమును జేయును. దీని పువ్వులు- వీనిని సంస్కృతమున ధాతకీ, అగ్నిజ్వాల, వహ్నిపుష్ప యని వాడిరి. పూవుల చూర్ణము లేక రసము వేడిచేయును. కఫము, అతిసారము, ఉబ్బులు, పాండువు, పైత్యము, విసర్పి, వీనిని హరించును.

ఆరేటరీ (Oratory) — బహిరంగముగ నుపన్యసించుటను గురించిన కళ. వక్తృత్వము (Oration) చూడుఁడు.

ఆరోగ్యము బాగుంటే అన్నీ పథ్యపు వస్తువలే యగును ఆంధ్రలోకోక్తి.

ఆరోన్ (Aaron) హిబ్రూ పేరు, యూదుల మొదటి ప్రధానగురుని పేరు. పురుష నామము. (క్రైస్తవనామములు చూడుఁడు.)

ఆరోరూటు (అర్రోటు) పిండి— లా. Maranta Arundinaces. ఆంగ్ల Arrow-root. ఉష్ణ దేశమునందయ్యెడు కొన్ని జాతుల దుంపల చూర్ణము. ఇది యొకజాతి దుంప కాదనియు, వర్తకపు లాంఛనముగ నిడబడిన నామమాత్రమనియుం దెలిసెడిని. వెస్టు ఇండీసుద్వీపములందలి ఈదుంపలనుండి దీనిని చేయుదురట, లేక ఈదుంప లట లభించు నని తెలుచున్నది. ఇంకను ఈస్టు ఇండీస్‌దీవులు, బ్రెజిల్‌రాజ్యములందుగూడ నివి లభించునని తెలిసెడిని, కాని శ్రేష్ఠమగు జాతివి అమెరికా దేశమునఁ గల Maranta Arundinacea అను దుగల చెట్టుదుంపలని చెప్పఁబడినది. దుంపలం గడిగి, చెక్కదీసి తరిగి, ఎండించి యంత్రములం దిడి గుండజేయుదురట. దీని నాయుర్వేద వైద్యులు జావగాచి రోగుల కాహారముగ నిత్తురు.

ఆరోహణవక్రరాగములు — వక్రరాగములు చూడుఁడు.

ఆరోహణావరోహణన్యాయము — ఎక్కుట దిగుట యని యర్థము. ఒకస్థితియందు లేనివారినిగూర్చి తెలుపున్యాయము.

ఆర్జంటైనాదేశపు ప్రభుత్వము — అమెరికాఖండమునందలి ప్రజాప్రభుత్వదేశము. పదునొకండులక్షల ఏబదిమూడువేల చతురపుమైళ్ల వైశాల్యముగలది. ఒకక్కోటి తొమ్మిదిలక్షల జను లందు వసించుచున్నారనియుఁ జెప్పఁబడినది.

ఆర్జంటైన్ ప్రజాపాలిత దేశము (Argentine Republic)— దక్షిణఅమెరికా యందు లాప్లాటాదేశమున అంతఃకలహములచే వేఱుపడిన ప్రజాప్రభుత్వదేశము. ఇది అట్లు వేఱుపడిన మూడు ప్రజాపాలిత దేశములలోనికెల్ల పెద్దది. ౧౧,౧౮,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యముకలది. (లాప్లాటాదేశము, దక్షిణఅమెరికా చూడుఁడు). బ్యూనోస్ ఐరీసు నగరము ప్రభుత్వకార్యాలయము లున్నతావు. గొప్ప వర్తకస్థానము. ఇది లాప్లాటా నదియొక్క Estuary వద్దనున్నది. ఇంచుమించు తొమ్మిది లక్షల జనులువసించుచున్నారు. దీనికి స్పానియా భాషయందు మృదుతరమైన వాయువు అని

యర్థమట. సమశీతోష్ణ స్థలముగుట ఏపే చెడిరబ. కార్డోబా నగరము మఱియొకపట్టణము. ఇం దెక్కువముంది ఇటలీదేశస్థుల సంతతివారు కలరు. టెర్రాడెల్ఫ్యూగో ద్వీపములందు తూర్పువైపు సగము ద్వీపము లీ ప్రభుత్వమువారివి. ఇందు ఇండియనుజాతులు నివసించుచున్నారు. (ఛిలీదేశము చూడుఁడు). పెటగోనియా దేశము దీనికిం జేరియున్నది. అది తొల్లింట వేఱుదేశముగఁ దలంపఁబడుచుండెనట. పెటగోనియా దక్షిణ అమెరికాకు కడుదక్షిణముగ. కడనున్న దేశము. చాల చలిదేశము. రాళ్లమయమైన నిరుప యోగప్రదేశములచే నిండి ఊసరక్షేత్రముగనున్న భూమి. ఇండియను జాతులవా రిందువసించు ప్రజలు. వారు చాల కౄరులనియందురు. సదా గుర్రములపైం దిరుగుచు వేటాడుచు జీవించు వారు. ఇప్పుడు ఆర్జంటైను ప్రజాప్రభుత్వము వారికిం జెందియున్నది. ఇందు పట్టణములని వేఁతే లేవు. (పెటగోనియాదేశము చూడుఁడు).

ఆర్జవంహి కుటిలేషు ననీతిః — కుటిలాత్ములయందు ఋజుభావన నీతికాదనియు భావము. (అనఁగా కుటిలాత్మునకు కుటిలత్వము చేతనే బుద్ధిగలుగఁజేయవలయునని భావము).

ఆర్డరు — దీనికి ఉత్తరువు అని యర్థము. వాణిజ్యసంబంధమున ఇండెంటు అని యర్థము. (ఇండెంటు చూడుఁడు).

ఆర్తభాగ గోత్రము— జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

ఆర్థడాక్సి (Arthodoxy) — ప్రామాణిక వాదపద్ధతి. శాస్త్రముగాని, ఆచారముగాని ఒప్పునిపని చేయుకుండు విధానము.

ఆర్నమెంటాలిజమ్ (Ornamentalism) — అలంకారముచేయు విధానము. శిల్పము, చిత్రకళ, ఆభరణములు వీనిచే నలంక రించుటలో నేర్పరితనము.

ఆర్శరోగము — ఇంగ్లి. Piles. దీనికి మూలశంక యనియు, మూలవ్యాధి యనియు కూడ వాడుకనామములు కలవు. గుదస్థానము లోపలగాని, వెలుపలగాని పుండయి మాంసపు మొలకలు జనియించి, రక్తము స్రవించుచుగాని, స్రవించకుండఁగాని బాధగల్గించు జబ్బు. దీని కాయుర్వేదవిధానమున ఔషధము పట్టీలును, పాశ్చాత్య వైద్యవిధానమున శస్త్రమును చేయుదురు.

ఆర్యపథ గోత్రము — ఆత్రేయగణము చూడుఁడు

ఆర్యపురము — చాళుక్యరాజుల పశ్చిమపు రాజధానిగ నుండినది. ఏడవ, ఎన్మిదవ శతాబ్దముల నాఁటిది. ఇప్పుడు అహిహోల్ అను పేరం బరగుచున్నది. దీనిని పురాతనపు శాసనములందు అయ్యాబోల్ అని వాడిరని ఆర్కిలాజికల్ సర్వేరిపోర్టు లందు కలదు. బొంబైరాజధాని, బిజాపూరుపూరు జిల్లాలోని బాదామీ తాలూకాలోనున్న తావు.

ఆర్యభట్టుఁడు — సుప్రసిద్ధ జ్యోతిష వేత్త. క్రీ. వె. ౪౭౬. కాలమువాఁడు. ఈతని జన్మస్థానముం గూర్చి మగధదేశము చూడుఁడు. గొప్ప పండితుఁడుగాన నీతని యభిప్రాయముల నార్యభట్టమత మనుచున్నారు. శాలివాహన శకము మూడవదని యనుచున్నారు.

ఆర్యవైశ్యులు — (గవరకోమటులు) వీరిని ఆర్యవైశ్యులయొక్క క్లుప్తరూపముగ ఆర్యులనుటయుం గలదు. అన్యజాతులవారు, వీరిని గవరకోమటులని ఒక్కొకప్పుడు వాడుట యుంగలదు. ఇది అన్యులగు టెకికోమటులు, భేరీకోమటులు, కళింగకోమటులనుండి వేఱుగ వివరించుటకుగాని వేఱుకాదు. గౌరవ శబ్దము వికారరూపములపాలై గవర అనుపద మేర్పడినది.

ఇంకఁ దక్కిన కోమటి యనుపదము గోమతి యనుపదమునుండి కల్గినరూపము. వీరిప్పుడు ఆంధ్రదేశమునను, దక్షిణ (అరవ) దేశమునను నివశించుచున్నారు. తఱచుగ వర్తకులుగ నున్నారు. ధనికులలో కొందఱు వడ్డీవ్యాపారము చేయువారుగను, కొంద ఱుద్యోగముల నిటీవలం బ్రవేశించుట కారంభించిరి. ఎటుల నైనను వీరు వర్తకులని చెప్పకతప్పదు. నైసర్గికముగ వీరియూహాపోహాలు తెల్వితేటలు వర్తక విద్య కనుకూలించునవిగ నుండెడిని. వీరియం దిప్పుడు నూటయొక్క గోత్రములు కలవు. ఆంధ్ర దేశమున ప్రతి పల్లెటూరునందు ఒక్కొక వైశ్య గృహముండకుండిన నాయూరి కొకలోపముగనే యుండెడిని.

ఆదియందు వైశ్యులు బ్రహ్మ, క్షత్రియ జాతులకుం దరువాతిజాతిగ సృజింపంబడిరనియు, అత్తరి వారియందు ఏడునూట పదునాల్గు గోత్రములును, అన్నిగణంబులును గల్గియుండెననియు, వీరికాదికాలమున కృషి, వాణిజ్య, పశురక్షణంబులు వృత్తులుగ నుండెననియుం జెప్పఁబడినది. విధాత్రునకుఁ బులస్త్యుండును, పులస్త్యునకు విశ్రవసుండును, విశ్రవసునకుం గుబేరుండును కలుగ నా కుబేరాంశమున వైశ్యులు కల్గిరనియు, వీరు సృష్టియందిటుల భూమియందు జనించినవారై, యపరార్కుం బురోహితునిగాఁ గైకొని కొంతకాల ముండిరట.

అట్లుండుతరి వారికిం గైలాసవాసముపై వాంఛదగిలి పురోహితుఁడగు యపరార్కుతో సహా విధాతృననుమతిం గైకొని గొప్ప తపంబు లాచరించి, పరమేశ్వరుని మెప్పించి, కైలాస వాసంబునకుం జేర్పఁబడి, యట శివసన్నిధిని వాకిలి హజారము గాచుచుండ నియమింపబడిరి. అట నటుల చిరకాలముండిరని చెప్పఁబడినది.

అక్కాలమున నొకతరి వైశ్యర్షులు సత్యలోకంబున విధాత సభకేగుటయు, అందు దూర్వాసాది మహర్షులుగూడ నుంటయు సంభవించెనట. ఏదియో ప్రసంగవశమునఁ బరమేష్ఠి తన సృష్టియందు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులలో నెక్కువ గోత్రము లెవ్వరియందున్నవని ప్రశ్నింప, వైశ్యర్షులు తమ కేడునూటపదునాలు గోత్రంబులును, మరి యన్ని గణంబులును గలవారమని యతిశయంబుగబల్క, వారియం దారునూరులపండ్రెండు గోత్రములవారితరులం బరిహాసించునట్లులుగ త్తినగిరట. దానికా దూర్వాసమహర్షి కాగ్రహముకలిగి "వైశ్యాధములారా! మీరు గర్వాంధులుగాన, మీరలొకప్పుడు వేదబాహ్యులై కర్మభ్రష్టులగుదురుగాక" యని శపించెనట. పరిహాసింపని నూటరెండుగోత్రములవారు వేడఁ గరుణించి "ఇకమూడు యుగంబులనాఁడు ఒకకన్యకకై మీరు పరిహాసించినవారినుండి వేఱై నిత్యకర్మానుష్ఠానాసక్తులై, ధనవంతులుగ నభివృద్ధిం గాంచెద" రని పలికెనట. (వైశ్యగోత్రములు, చూడుఁడు)

మఱియొకప్పుడు దేవర్షియగు నారదుఁడు శివ సందర్శనార్థియై కైలాసంబున కేగి, వాకిలిం గాచు వైశ్యులచే నడ్డగింపఁబడి, కోపావేశమున "మీరు భూమికిం దిరుగబోవలసివచ్చుంగాక" యని శపించి నిజేచ్ఛం జనియెనట. ఇది ఇట్లుండ భూలోకంబున వైశ్యులుండమి, కృషి చతుర్థకులము వారిపాలయ్యెను. వాణిజ్యము క్షీణించి పండని తావులందు కాటకము గల్గుచుంట తప్పనిదయ్యెను. పశురక్షణమును అభివృద్ధియందుండమి యితరులపాలై తగ్గియుండెను. ధనికులగు వైశ్యకులము లేకుండుట దుస్థితివ్యాపించి, ప్రజ లల్లాడుచుంట గోచరించుచుండెను. వైశ్యకులమునకు మూలపురుషుఁడగు ధనదుం డీశ్వరునికడ విన్నవించి, భూలోకమునకు వైశ్యుల ననుగ్రహించినఁగాని

రీతి తీరదని ప్రార్థించుచుండెను. ఇట్టకేలకు పరమేశ్వరుండును, వైశ్యులులేక భూమి చిన్న బోయి యున్నదని తలంచి, వైశ్యర్షులతో "మీరెచ్చటనున్నను మిమ్ముం గాచుచుండు వాడ, భూమియందుండుఁ" డన నాయార్య "లో దేవా, మమ్మిట్టుల బొమ్మనంజనదు, మిమ్మెడ బాసి మే మేగజాలము. మమ్ముం దయజూచి నెటకుం బొమ్మనకుఁ" డని యెంత మొఱలిడినను నాశివుం డియ్యకొనఁడాయెనట అంత నా వైశ్యులు వైకుంఠంబున కరిగి, విష్ణుదేవునితో విన్నవించినను ఫలితము కలుగదాయెనట. ఆ దేవుఁడు "ఓ వైశ్యులార, నగరేశ్వరుండను పేరున శివుండును, జనార్దనుండను పేర నేనును, ఇందు వాసినియను పేర పార్వతీదేవియు, కోనకమల యను పేర లక్ష్మీదేవియు మీ కిష్టదైవములమై కాచుచుందుము. పరమేష్టి భాస్కరాచార్యుం డను పేర కులగురువై మీయింట సమస్త శుభ కార్యంబుల నడపుచుండు"నని యభయం బొసంగి వారిం భూమికిం గొనిపొమ్మని కుబేరున కొప్పగించెను.

కుబేరుండు వారిని, పదునెన్మిది పురంబులకును జేర్చెను. అవి యన్నియు ఆంధ్రభూమి యందే యున్నవి. అవి ౧. పెనుగొండ, ౨. ఆచంట, ౩. ధనదాఖ్యపురము, ౪. శివపురము, ౫. పాలబాలనిరవద్యము, ౬. జగన్నాథపట్టణము, ౭. వీరనారాయణనగరము, ౮. హేలాపురము, ౯. దెందులూరు, ౧౦. దివ్యఘంటసాల, ౧౧. భీమపురము, ౧౨. ముమ్మడిగ్రామము, ౧౩. విశాఖానగరము, ౧౪. కళింగపురము, ౧౫. పాలకొలను, ౧౬. శ్రీనరసింహనగరము, ౧౭. నగరవీడు, ౧౮. ధర్మనగరము, అనఁబడునవి. ఇందు పెనుగొండ ప్రధానస్థానమై యుండెనని చెప్పంబడినది. మఱియు నక్కాలమున సమాధిశ్రేష్ఠియని పేరుగల వైశ్యశిఖామణి కులపెద్దయై యుండెనట. ఇట్టుల భూమికిం గొనిపోంబడిన వైశ్యవరులు బహుధనవంతులై, సకల భోగంబు లనుభవింపుచు, దానధర్మ నిరతులై, తపోనిష్ఠలను, సత్కర్మలను వీడక, ప్రజలందు ప్రాముఖ్యులై, వాణిజ్యము లొనర్చుచుండ కృతయుగ, త్రేతాయుగ, ద్వాపరయుగంబులు గడచి, కలియుగంబునను చాలకాలము గడచె. అక్కాలమునకు పెనుగొండయందు కులపెద్దగ నుండిన, కుసుమశ్రేష్ఠిగారి కొక పుత్రుండును, ఒక పుత్రికయు సంతానము గల్గియుండిరి. వారిర్వురును ఆదంపతులకు పుత్రకామేష్టి ఫలంబు గల్గిన వరప్రసాదులు. వారు బహుధనవంతులును, సకల ఐశ్వర్యసంపన్నులునై యుండిరి. ఒకనాఁ డాదేశమేలు భూపతి (రాజమహేంద్రవరము రాజధానిగ వేఁగిదేశ మేలుచుండిన) విష్ణువర్ధనుండను క్షత్రియ కులావతసుం డేతెంచి (ఈయన తూర్పుచాళుక్య భూపతులందు రెండవచాళుక్య భీమవిష్ణువర్ధనుం డని తలంచుచున్నారు) పురజనులవలన గౌరవింపంబడి నగరేశ్వరదేవాలయ మంటపమున విడసి యుండ వైశ్యాంగనలు హారతులనిచ్చిరట. అత్తరి నాకుసుమశ్రేష్ఠిగారి కొమరితంగాంచి యామెం దనకిచ్చి పరిణయ మొనర్పుఁడని వారికి వర్తమాన మంపెనఁట. వారును కులమహాజనులతో యోచించి కులాచారముమేరకు మేనల్లునకిచ్చి వివాహ మొనర్ప వలయునేకాని అన్యకులస్థుల కీయనొల్లరైరట. రారాజును పట్టుదలవీడమి వారందఱు భూపతి ప్రతాపమునకు వెరచి, ఆబాలికతోసహా యగ్నిగుండంబునఁబడి భౌతిక శరీరములంబాసి పరలోకగతులైరట. అట్లు గుండంబులంబడినవారు నూటరెండు గోత్రముల వారనియు, తక్కినవారు పారిపోయి చెదరిరనియు, అగ్నిగుండంబునంబడిన ౧౦౨ గోత్రములవారి సంతతివారే ఆర్యవైశ్యులు లేక గవరకోమటు

లనంబడుచుండిరనియుఁ జెప్పఁబడినది. (కన్యకాపరమేశ్వరి చూడుఁడు).

ఆబాలిక వారితో నగ్నిగుండంబునం బడుతఱి తాను పూర్వకారణముమేర కట జన్మమందిన శచీదేవిననియు, తనతో నగ్నింబ్రవేశించినవారి సంతతివారిని రక్షించుచు, వాసవకన్యకాపరమేశ్వరి యనుపేరంబరగుచు, కులదైవంబుగనుండి కాచుచుండెదననియు వరమొసంగెనని చెప్పఁబడినది. నాఁడాదిగ నార్యవైశ్యులు కన్యకాపరమేశ్వరిని కులదైవముగనారాధించుచున్నారు. వారగ్నింబడిన వార్తవినఁగనే విష్ణువర్ధన మహారాజును మృతినందెనట. ఆతని పుత్రుండు మిగిలిన వైశ్యబాలుర నోదార్చి యాదరించెనని చెప్పఁబడినది.

ఈ కథనము కన్యకాపురాణమను గ్రంథమునందు కలదు. ఈగ్రంథ మొక యాధునికునిచే నిటీవల వ్రాయఁబడియుండుంగాని, కథ పూర్వకాలపుదేయైయుండుట కేసందియంబును లేదు. ఆ గ్రంథమునందాపండితుఁడు వాసవకన్యకాపరమేశ్వరితో ఆర్యవైశ్యులగ్నిగుండంబునం బడినకాలము కలియుగమున ౨౪౨౦ సంవత్సరములాయెనని వివరించెను. ఇట్లగునేని అక్కాలము క్రీ. పూ. ౬౮౦ ప్రాంతము కావలసియుండును. ఇటులనే యగుతఱి క్రీ. పూ. ౬౮౦ నాఁటికి రాజమహేంద్రవరమే నిర్మింపఁబడినటులఁగాని, విష్ణువర్ధనుఁడనంబడిన భూపతికి రాజధానిగనుండినటులఁగాని చెప్పఁ వీలుండదు. పరిశీలనల వలన చాళుక్యభూపతు లీదేశమున కేతెంచియే యుండరు. (వేఁగిదేశము చూడుఁడు).

ఇది బహుశః రాజమహేంద్రవరము రాజధానిగ నారాజ్య మేలుచుండిన భూపతి విష్ణువర్ధనుఁడను పేరుగలవాఁడు రెండవ చాళుక్యభీముండను విష్ణువర్ధనుఁడై యుండునని తలంపఁబడుచున్నది. ఈతఁడు బహుబల సంపన్నుండైన జయశీలుఁడని పేరందినవాఁడు. ఈయన క్రీ. వె. ౯౪౫ లో మృతినందినవాఁడు. ఈయన సుతుఁడు అమ్మరాజయాదిత్యుఁడు రాజమహేంద్రుఁడని వాడుకనామము గల్గియుంట, కన్యకాపురాణగ్రంథకర్త పొరఁబడి రాజరాజనరేంద్రుఁడని వ్రాసియున్నట్లు తోఁచెడిని. ఇదియే సరియగునేని కలియుగము ౪౦౪౬ సంవత్సరములును, శాలివాహనశకము ౮౬౭ సంవత్సరములును, క్రీస్తుశకము (క్రీ. వె.) ౯౪౫ ను అయియుండును. దీనింగూర్చి ఇంకను పరిశీలనలు జరుగఁదగుననియే మాతలంపు.

రాజరాజనరేంద్రుఁడు శాలివాహన శకము ౯౪౪ శ్రావణబహుళ ద్వితీయా గురువారము ఉత్తరాభాద్ర నక్షత్రమున పట్టాభిషేకమునందినవాఁడుగాన, క్రీ. వె. ౧౦౨౨ జూలై ౧౯ అయియుండును. ఇది మిగుల వెనుకకాలమగుటయేగాక, ఈ రాజరాజు తండ్రియగు విమలాదిత్యునకు విష్ణువర్ధనుండను పేరులేదు. ఇంక నింకుల చిత్రమేమనిన, రాజరాజనరేంద్రుని పేరే విష్ణువర్ధనుఁడని యుండ మాతామహ సంతతివారందఱు రాజరాజనరేంద్రుఁడని పిలచుచుండిరి. కాన రాజరాజోదార్చెననుటయు, విష్ణువర్ధనుఁడు కామించెననుటయు కాలము సరిగాకుండును.

ఆర్యసంగుఁడు — (అసంగుఁడు) బౌద్ధమత యోగాచార్య సిద్ధాంతధర్మమున కాదిపురుషుఁడనంబడినవాఁడు. గొప్ప పండితుఁడు. అచింతకందరమున నివసించుచుండిన వాఁడు. (అచింతకందరము చూడుఁడు).

ఆర్యసత్వ చతుష్టయము లేక చతురార్య సత్వములు — బౌద్ధమత ధర్మమున ౧. దుఃఖము, ౨. దుఃఖసముదయము, ౩. దుఃఖనిరోధము, ౪. దుఃఖనిరోధగామినీ ప్రతిపదము. (వైభాషిక బౌద్ధమతము చూడుఁడు)

ఆర్యసమాజమతము — మతము. హిందూమతమునం దద్వైతసిద్ధాంత సంబంధము. ఈమతమును స్థాపించినవారు దయానంద సరస్వతీస్వామి. వీరు సంస్కరించిన రూపమున నున్నది- ఈమతమున దేవుఁ డద్వితీయుఁడు. స్థూలదేహమునందుండు ప్రాణము, ఆత్మయనఁబడును. పరమేశ్వరుఁడు పరమాత్మయనంబడును ఆర్యమతసిద్ధాంతము మేరకు ఆత్మపరమాత్మలు వేఱు. ఒకేపదార్థమని (అద్వైతులనునట్లు) అనరాదని చెప్పఁబడినది. విగ్రహారాధన ఆర్యమతమునందు నిషేధింపఁబడినది. జాతిభేదములు వృత్తులనుండి కల్గినవి గాన స్థూలశరీరసంబంధములని తలంచుట పొరపాటనియు; విగ్రహారాధనము, జాతివివక్షతలు, వేదసమ్మతములు కావనియు, వీరందురు. ఏ అన్యమతస్థులైనను, వీరు తమ ఆర్యసమాజమతములోనికి (పరిశుద్ధులుగ నొనర్చి) కలుపుకొందురు.

ఆర్యసమాజ మతస్థులకు విద్య, వీర్యము, బలము, ధైర్యము, న్యాయము, దయ, శాంతి యను సప్తగుణములు ప్రధానములు. ఇవి పరమేశ్వరుని గుణములు గాన ప్రతివారును తప్పక గౌరవించుచు నలవడఁజేసికొనఁదగినవి. ౧. విద్య- ఇది జ్ఞానము. దీనికొఱకై విదేశములకేగినను విద్య నారాధించుటయే యగును. ౨. వీర్యము- పురుషులందు వీర్యమనియు, స్త్రీలయందు రజస్సనియు, వీర్యము ద్వివిధమనియు, పురుషుల కిరువదియైదవయేటను, స్త్రీలకు పదునారవయేటను, వీర్యము పక్వమగుననియు, అంతవఱకు స్త్రీపురుష సంయోగములు నిషేధమనియు, అది పరమాత్మశాసనము నెదురొక్కనుటయనియు, వీరిసిద్ధాంతము గాన వీర్యము పక్వముగానిదే వివాహమాడరాదని వీరిధర్మము. వీర్యము పక్వమైనకొలదియు శరీరమునకు తేజము బుద్ధికి వికాసము గల్గుంగా నంతదనుక బ్రహ్మచర్యముచే వీర్యోద్ధరణ మొనర్పవలయును. శారదాశాసనకర్తయగు హరబిలాస శారదగారు ఆర్యసమాజికులు. రజస్వలాపూర్వ వివాహములు వారికి విరోధములగుట మతపద్ధతియే. 3. బలము- బలముకొఱకార్యులకు బ్రహ్మచర్య వ్రతము, వ్యాయామము (కసరత్తు), భోజనవిధి మూఁడును మతధర్మములే. మనుజులు వీర్యభ్రష్టులై బలముగోల్పోవుట, ఆర్యసమాజధర్మమున, పాపకార్యమని భావము. ౪. ధైర్యము- ధైర్యములేకున్న మనస్సుసరిగానుండదు; బుద్ధి చక్కఁగా యోచింపదు; కాన, సత్యాసత్యవిచక్షణ చెడును. కాన ధైర్యము వీడరాదు. వీడుట దైవాపరాధమగునని ఆర్యమతసిద్ధాంతము. ౫. న్యాయము- దైవసంబంధమగు దీనినితప్పుట పరమేశ్వర శాసనధిక్కారమే. వర్ణాశ్రమాచారము మొదలగు నన్యమతధర్మములు దోషములని వీరి తలంపు. ౬. దయ- ఇది గుణరాజమనియు, ఇదియే లేకుండిన మనుష్యుఁడగుట కష్టుఁడుగాఁడనియు వీరితలంపు. స్త్రీ పునర్వివాహములు దయలోఁ జేరినవియె. ౭. శాంతి- సద్గుణములవలన మనస్సునంగల్గు నెమ్మదికి శాంతియనిపేరు. ఇది పరమాత్మసంబంధము.

ఆర్యసమాజ మతమును వేదమతమనియు, ఆర్యమతమనియు, మతోద్రేకమునకు, వైదికాగ్నియనియు, వీరిధర్మములు లోకుల కందరికినీ బలాత్కారముగనైన వర్తింపఁజేయుట పరమార్థమేననియు, ధర్మాచరణ మాత్మసమర్పణమేననియు, వేదమొక్కటి (ఋగ్యజుస్సామాథర్వణాత్మక వేదసామాన్యము) యే పరమేశ్వర జ్ఞానము బోధించునదియనియు, నిజమగుభక్తియు నాత్మసమర్పణమును, వేదమునుండియే కల్గునవనియు, పరమేశ్వరుఁడు సర్వాంతర్యామి గాన విగ్రహములఁ జేయుటతగదనియు, వీరిమతసిద్ధాం

తము. పంజాబు, అజమీరు ప్రాంతముల నీమ తము వ్యాపించియున్నది. దయానంద సరస్వతీ విరచితమగు గోకరుణానిధియను గ్రంథమును, దయానందస్వామి దిగ్విజయమును వీరి మతగ్రంథములు. వేదము ప్రమాణగ్రంథము. (దయానంద సరస్వతీస్వామి చూడుఁడు)

ఆర్ద్రంవస్త్రంసముంతాద్వాతానీతం రేణజాతముపాదత్తేతిన్యాయము — తడిబట్టలు గాలినుండి మురికిని (దుమ్మును) వేగముగ నాకర్షించుకొనును. ఇది జైనమత సిద్ధాంతమునందలి న్యాయము. కర్మమున నాక్రమింపఁబడినప్రాణి సకలకలుషముల నాకర్షించుకొనునని భావము చెప్పఁబడినది

ఆర్ద్రపురుగు (ఇంద్రభోగపుపురుగు) — లా. Mutella occidentalis ఆంగ్ల. May-bug. ఆర్ద్రికార్తియం దార్ద్రి పురుగులు భూమినుండి వెలువడును. ఇది వర్షాకాల ప్రారంభమునన్నె యుండును. ఎఱ్ఱనిరంగుతో ముఖముల గుడ్డనుబోలిన మేనితో మిక్కిలి మృదువుగ నుండు పురుగు. వీనికి భోగపుఁబురుగులనియు, సూర్య పుటపుఁబురుగులనియుం గూడ వాడుకపేరులు కలవట. వీని చూర్ణము లోనికిచ్చిన పుంస్త్వము దృఢపడి వీర్యవృద్ధి, వీర్యస్తంభనబలము గల్గుననియు, సర్పవిషమును నివారించుననియుఁ జెప్పఁబడినది.

ఆర్ష్టభిగోత్రము — సంకృతి ఉపగణము చూడుఁడు.

ఆర్ష్ణాడు — షడారణ్యము చూడుఁడు.

ఆర్గానిజమ్ (Organism) —అవయవము దేనికది వేఱుగనుండియు నొకదానితోనొకటి సంబంధముకలిగి, అన్నియు జీవితమునకుఁ దోడ్పడుట మనుజునియొక్కగాని, జంతువుయొక్కగాని, చెట్టుయొక్కగాని అవయవములను వర్గవిభజనముజేసి అన్నిటియొక్క సామాన్యధర్మమును నిరూపించు సిద్ధాంతము.

ఆర్ష్యాయణ గోత్రము జమదగ్ని వత్స ఉపగణము చూడుఁడు.

ఆర్యావర్త దేశము — సర్వసాధారణముగ హిమవద్వింధ్యనగముల మధ్యప్రదేశమును ఆర్యావర్తమందురు. ఇటులనే మనుసంహిత ద్వితీయాధ్యాయము ౨౨ శ్లోకమునందునను చెప్పఁబడినది. పతంజలికాలమున ఆర్యావర్త దేశమున కుత్తరమున హిమాలయము, తూర్పున కాలకవనము(రాజమహల్ కనుమల యరణ్యము), దక్షిణమున పారియాత్రకము, పశ్చిమమున ఆదర్శావళి (ఆరావళిపర్వతము) ఎల్లలుగ వివరింపఁబడినవి. మఱియు రాజశేఖరుఁడు నర్మదానదిని ఆర్యావర్త దక్షిణాపథములకు మధ్య సరిహద్దున గుర్తించెను.

ఆర్ద్రా నక్షత్రము — ఇది యాకసమున పవడపువర్ణమునగన్పించు నొకనక్షత్రము. దీనికి జ్యోతిషశాస్త్ర గ్రంథములందు పురజిత్, భవః, శర్వః, స్థాణుః, హరః యను పదములను పర్యాయపదములుగ వాడియున్నారు. దీనికి రుద్రుఁడధిదేవతయనియును, మనుష్య గణము, ఊర్ధ్వముఖము, స్త్రీ స్వభావనక్షత్రమనియు, కుక్క, క్రౌంచపక్షి, వేపచెట్టు, ఈ నక్షత్రసంబంధములనియు, ప్రవేశించిన ఇరువదియొక ఘటికలపై త్యాజ్యము (విషఘటిక) ను, ముప్పదియైదు ఘటికలపై యమృతము ననియు, దారుణస్వభావ నక్షత్రమనియుం జెప్పంబడినది.

ఆర్ద్రాష్టమి — అష్టమి తిథియం దార్ద్రానక్షత్రము సంభవించిన ఆర్ద్రాష్టమి యందురు. పర్వదినము (పండుగలు చూడుఁడు).

ఆర్కిటిక్ మహాసముద్రము — ఉత్తరధృవ మహాసముద్రము చూడుఁడు.

ఆర్క్టిక్ సర్కిల్ (Arctic Circle)-ఉత్తరధృవరేఖ చూడుడు.

ఆర్కిటెక్చర్ — ఫ్రెంచిమాట యగు Architecte యొక్క వికారరూపము Architecture. దేవుని The great architect అని Free masons అనెదరు. ఇండ్లు, భవనములు, వంతెనలు, మార్గములు మొదలగు కట్టడముల నిర్మాణవిధానము గు కళ. ఇందు పెక్కుభేదములు కలవు. ఇందు సున్నముతో రాతినిగాని, ఇటుకలం గాని బంధించికట్టుటను Masonary అనెదరు. ఇక్కాలము Architecture నందు వివిధశాఖ లున్నను ౧. సైనిక (Military), ౨. నావిక (Naval), 3. భవననిర్మాణము (Civil Architecture) లని త్రివిధభేదములు కలవు. తొల్లింటికాలపు శిల్పము (Architecture) నందైదు మోస్తరులు ప్రధానములుగ తలంపఁబడినవి. ౧. Doric- ఇది చాల పురాతన మైనది. గ్రీకుదేవాలయముల నిది కాననగును. ౨. Ionic- ఇదియును గ్రీకుదేశపుదే గాని, చాల తేలికగను, ఎక్కువ శృంగారముగను గాననయ్యెడిని. ఏథెన్సు నగరమున Erichtheum నందు గాననగును. 3. Corinthian- ఇది Alexander the Great కాలమునవాడుక లోనికివచ్చెను. ఇది స్తంభముల తలల యందు మునకు వాసికెక్కినది. పనితనమును బాగుగ నుండెడిని. ౪. Tuscan- ఇది రోమనులు గనిపెట్టినదందురు. డోరిక్ పని పోలికగల గట్టి పనియట. ౫. Composete- ఇది Ionic పద్ధతి. Corinthian పద్ధతియుఁ గలిసియుండి కాల శీతోష్ణముల కనుకూలమై తనరారెడిని. పరిస్థితుల కనుకూలించునది. ఇంకను ఆంగ్ల దేశమున Saxon, Norman, Semi-Norman, Early English or Gothic, Decorated English, Perpendicular English (15 శతాబ్దము A. D.), Debased English (A. D. 1509 మొదలు క్రి. వె. 1640 వరకు) అనఁబడు ఆరు మోస్తరులు గాన నయ్యెడిని. ఇంకను Renaissance style అనియు, Queen Anne style అనియు కూడ కలవందురు. ఇవిగాక Egyptian Style, Assyrian Style, Etruscan Style, Persian Style, Chinese Style, Jewish Style మొదలగునవియుం గాననయ్యెడిని.

ఆర్కియాలజీ (Archæology) ఇది నవీనశాస్త్రము. పురాతన చిహ్నములం బట్టి ఆనాఁటిచరిత్రాంశముల నెఱుంగఁజేయు శాస్త్రము. ఇది అనేకవిధముల నిటీవల వ్యాపించి యభివృద్ధినందుచున్నది. దీనివిజ్ఞాన మింకను అభివృద్ధినందవలసియున్న దని మాతలంపు. ఇంతవఱకు నీశాస్త్రదృష్ట్యా గల్గిన విజ్ఞానము, అస్సీరియాసంబంధము, ఈజిప్టుసంబంధము, హిటిటి సంబంధము, గ్రీకుసంబంధము, రోమన్ సంబంధము, గాల్లోరోమన్సంబంధము, కెల్టిక్కు సంబంధము నని తెల్పునవిగా నున్నవి. ముఖ్యముగ నీ విజ్ఞానమునుండి యెఱుంగఁదగినవి చరిత్రాంశములే గాన, దీనియందలి స్థితిగతుల నీ క్రిందివివరముల క్రింద పరిశీలనల సల్పుచున్నారు. అవి కట్టడములు, చిత్రకళ, నాణెములు, విజ్ఞానములు మొదలగునవి. కాని, ఇంకను ప్రత్యేకప్రత్యేకములుగ శాఖలను విడదీసి వానిం జోల్పదగిన పరిపూర్ణత కలుగవలసియే యుండును.

పురాతనపు చిహ్నముల పరిశోధన మూఁటి యందిమిడియున్నది. ౧. పరిశోధనము (Investigation), ౨. బహిరంగపఱ్చుట (Exposition), 3. స్పష్టపఱ్చుట (Interpretation). ఇందు పరిశోధనమునందు వ్యాపించుట, త్రవ్వించుట, వెదకుట, దొరకిన వస్తువులం బరిశీలించుట మొదలగునవి చేరియుండును. ఈ సందర్భమున

క్రీ. వె. ౧౯౨౨ నాంటినుండి యలవడుచున్న వాయువిమానములనుండి (అనగా ఆకసమునుండి) తీయఁబడుచున్న ఛాయాపటములు అధికోపయోగకరములై యున్నవని వ్రాయవలసియున్నది.

తరువాత చేయఁదగిన రెండవపని దొరకిన వానిని ప్రత్యేక నిర్మితములగు ప్రదర్శనశాల (Museums) లందుఁ జేర్చి యమర్చి, పరిశీలనలకు, యోచనలకు, అధికముగ వీలు కలుగఁ జేయుట, తరగతులుగ విభజించుట, చిత్రవిచిత్ర వస్తువుల భాగములనుజేర్చి కుదురుపర్చుట, ప్లానులను, ఫొటోగ్రాపులను, భోగట్టాలను వ్రాసి సిద్ధపర్చుట, ఇవి అతిజాగ్రతగ ప్రత్యేకవిద్యలం గరచిన ఆరిందాలచేఁ జేయుంబడవలసి యుండును.

ఇంక నిట్టిపరిస్థితులు గల్గించినదానిం బరిశీలించినపిదప తేలినసారాంశములను తీర్మానించి వ్రాయుట, మూడవభాగముగ నున్నది. బ్రిటీషు దేశమున ఆర్కియాలోజీ, విద్యాధికులు యూనివర్శిటీలందు ప్రబోధకులుగ నున్నారనియు, పరిశీలనలకు సంస్థలుకలవనియు వింటిమి. జెరూసలెమ్ పట్టణమున British School of Archaeology కలదు. ఏథెన్సు రోమునగరముల పరిశీలన సంస్థలుకలవు. క్రీ. వె. ౧౮౪౩ లో నేర్పడిన British Archaeological Association అనఁబడిన సంఘము చాలసహాకారియై యున్నదందురు. క్రీ. వె. ౧౮౫౬ సంవత్సరమున గ్లాస్గోనగరమున Scottish Archaeological Society ఏర్పడి, పనుల నిర్వహించుచున్నది. The Royal Archaeological Institute of Great Britan and Ireland పరిశీలనలను నెరవేర్పుటయేగాక, ఒక పత్రికను నడపుచు ప్రకటించుచుండుట ముఖ్యముగ గమనింపఁదగినది.

మఱియు నీవిజ్ఞాన విధానము వేత్త్వేఋజాతుల జంతువుల ఎముకలందు కొలతలు, లక్షణములు, పోలికలు, కాలముందెలుపు చిహ్నములు, పోలిక సాధనములు మొదలగునవి వివరింపఁబడియుండు గ్రంథములు కలవు. చరిత్రక విధానమెక్కువ ఉపకారమొసర్చుచు, తెలియని సంగతులనెఱుంగఁ జేయుట కిక్కముంచు తోడ్పడునను నాశకలదు. చిన్న సామంత ప్రభుత్వములు కూడ భరతదేశమున నీ Archaeological ప్రభుత్వశాఖ నేర్పరచి పరిశీలించుచుండుట మోదావహము.

ఆర్చిపిలెగో — (ద్వీపసముదాయము) Archipelago (Arkipel-a-go) సమీపమున గుమిగూడియుండు కొన్నిద్వీపముల (Islands) సముదాయమునకు Archipelago అని పేరు. ఇందు ద్వీపములును, వానిమధ్యగా నుండు సముద్రభాగమును జేరి యీపేరం బరగును. సర్వసాధారణముగ నైరోపాయందు గ్రీసునకును, ఏష్యామైనరునకును మధ్యంగల ద్వీపసముదాయమును ఆసియాఖండప్రాంతమున సుండా ద్వీపములు, బార్నియోద్వీపము, ఫిలిప్పైన్ ద్వీపములు, సెలిబిస్ ద్వీపము, మలాకాద్వీపములం గల్గిన ద్వీపసముదాయములు ఆర్చిపిలెగో (Archipelago) లను పేరులం బరగుచున్నవి.

ఆర్చిబాల్డు - ఆర్చర్ (Archibald_Archer) — ట్యూటోనిక్కు పేరు. Holy Prince అని యర్థము. ఇందలి ముద్దుపేర్లు Archie, Archy అనునవి. పురుషనామము. (క్రై)స్తవనామములు చూడుఁడు).

ఆర్చిబ్రిడ్జి (Arch-Bridge)— వంతెనలు చూడుఁడు.

ఆర్టికిల్సు ఆఫ్ ఎసోసియేషన్ వాణిజ్యసంబంధ పరిభాషాపదము. (Articles of Association). కొంద ఱొకసంఘముగ జేరి కొన్ని కార్యములం జేయుచుండుటకు కొంత

మూలధనమేర్పరచుకుని వ్రాసికొనిన సమాఖ్య పద్ధతులని యర్థము. ఇది అచ్చు కావలెననియు, పేరగ్రాఫులకు సంఖ్యలు వేయఁబడవలెననియు, అదివఱకు వ్రాయఁబడిన Memorandum of Association కు వ్యతిరేకముగ నుండరాదనియు, కొంతనిర్ణీతమూలధనముతో నియతికి మీరని (వర్తక) సంఘముగ నుండవలయుననియు, ప్రభుత్వశాసనము కలదు.

ఆర్కిటిక్సర్కిల్ (Arctic Circle) — ఇది ఉత్తరధ్రువము నుండి భూమధ్యరేఖవైపున నిరువదిమూడున్నర డిగ్రీల దూరమున నున్నట్లు భావింపఁబడిన రేఖ. దీనికిని, ఉత్తరధ్రువమునకును మధ్యప్రదేశమున ఆరునెలలు పగలుగను, ఆరు నెలలు రాత్రిగను ఉండి Midnight Sun అగుపడుచుండునని చెప్పఁబడినది. (అంటార్కిటిక్సర్కిల్ చూడుఁడు). అంటార్కిటిక్ సర్కిల్ (Antarctic Circle). ఇది South Pole దక్షిణ ధ్రువము నుండి భూమధ్యరేఖవైపున ఇరువదిమూడున్నర డిగ్రీల దూరమున నున్నట్లు భావింపంబడిన రేఖ. దీనికిని దక్షిణధ్రువమునకును నడుమనుండు ప్రదేశమునం దారునెలలు పగలును, ఆరునెలలు రాత్రియు నని చెప్పం బడినది. (అంటార్కిటిక్ సర్కిల్ చూడుఁడు).

ఆర్టిజన్‌వెల్ (Artisan well) — దీనిని పాతాళగంగ యనికొందఱుచెప్పుచున్నారు. ఆర్టిజన్ నూతులందు మామూలు నూతులందు వలె ప్రక్కలనుండి నీరురాదు. నాల్గువేల అడుగులవఱకు త్రవ్వఁబడిన నూతు లచ్చటచ్చట కలవు. అడుగున నీటినిల్వయో లేక వేఱొక ఎత్తగు తావునందు నిల్వయయి భూమిలోని నూతిగొట్టపు టడుగునకుం దాకిన జలమార్గమో తగులువఱకు, ఈ నూతులం ద్రవ్వకొనుచు గొట్టములం దింపుచుందురు. కాన వీనిని ట్యూబ్ వెల్సు (Tube wells) అనియునందురు.

ఈ నూతులు రెండువిధములు. ఆర్టిజన్ వెల్ (Artisan well) అనియు, సబార్టిజన్ వెల్ (Sub artisan well) అనియును. అందు ఆర్టిజన్ వెల్ నుండి నీరెడతెగక, ఒకేరీతిని క్రింది ఒత్తిడివలన తనంతట తానే పైకి ప్రవహించుచుండును. సబార్టిజన్ వెల్సు నందట్లుగాక నూతియందు కొంత ఎత్తునకెక్కి నిలచిపోయి యుండును. దానిని బయటికి పంపులమూలమునం దోడుకొనవలయును. తొలి ఫ్రాన్సు (France) దేశములోని ఆర్టాయిస్ (Artois) అను మండలమున నీనూతులు ప్రారంభమగుట నాపేరునం బరగ నయ్యెను.

ఆర్టిఫిషియల్ వూల్ (Artificial wool) **పరిశ్రమ** — ఇది కృత్రిమమగు ఉన్ని పరిశ్రమ. ఇటీవల ప్రారంభింపఁబడిన విద్య. దీనిని నార (Jute) నుండిచేయుదురు. దీనింగూర్చి కెమికల్ ఇండస్ట్రీస్ "Chemical Industries" నందు వివరింపఁబడియున్నది చూడుఁడు.

25 to 30 percent strenth గల caustic potash నందు కొలఁదికాలము నానునటుల ముంచి ఒక Rotating Drum నందు వుంచు నెండించి, శుభ్రపర్చుదురనియు, అది ప్రత్యేకముగ నేయంబడుటకాని, ఊలుతో కాని, పట్టుతోకాని, ప్రత్తినూలుతోకాని కలిపి నేయవచ్చుననియు, అందే వివరింపఁబడినది. ఇది ఇంకను సరియగు స్థితికి రావలసియుండును.

ఆర్టిఫిషియల్ రేడియమ్ (Artificial Radium) — ఇది కృత్రిమమగు రేడియమ్ పదార్థము. రేడియమ్ లోకప్రసిద్ధద్రవ్యము. కాని అది చాల నరుదు. ఇంతవనుక ప్రపంచ మంతటను ఇరువదియౌన్సులు మాత్రమే యున్నదనిన ఎంతయరుదో గ్రహింపనగుచున్నది. ఇంతవఱకది గొప్పగొప్ప ఆసుపత్రులందు

Specialists కడ మాత్రమేయున్నకతన విలువ లేనిదిగనున్నది. అతిభయంకర వ్యాధులం గుదర్పంగల సీమహత్వదార్థము సులభసాధ్యము కాదు. కొందఱు రసాయన శాస్త్రవిదులు దీనిం గూర్చి కొంతకాలముగ యోచించుచుండిరి. అందు డాక్టరు మిల్లికాను(Dr. A. Millikan) పండితుఁడు చేసిన ప్రయత్నములు కొంతవఱకు ఫలించినవనియే చెప్పవలయును. ఈమహనీయుం డిదివఱకు Cosmic Rays సందర్భమున గొప్ప పేరందియుండెను. కృతకమార్గమున New Radio-active Substances కనుఁగొనెనని తెలియుచున్నది. ఈతండు అమెరికాదేశమున California Institute of Technology సంస్థయందు పరిశీలనలను సాగించుచుండెను. డాక్టరు మిల్లికాన్ (Dr. A. Millikan) పండితుఁడు బయలుదేరఁదీసిన క్రొత్తవింతపదార్థములు రేడియమ్, ఎక్సురే, ట్యూబులనుండి వెడలువాటింబోలు కిరణముల (Gama Rays) ను వెడలించుచు రెండులక్షణములలో వానింబోలియే యున్నదనియు, పరిశీలనలింకను జరుగనున్నవనియు తెలియుచున్నది. (ఆరమ్ చైరు సైన్సు అను పత్రికనుండి. చూడుఁడు).

ఆర్డినెన్సు సర్వేకొలత (Ordinance Survey) — ఇట్టికొలత సైనికకార్యములకుం గాను చేయఁబడునది యని స్ఫురించుచునే యుండెను. తొలుత నింగ్లాండు, స్కాట్లండు, ఐర్లాండు దేశములంగల్పి సైన్యాధికారులచే ముక్కోణములు (Triangles) గా విభజింపం బడి కొలతచేయంబడినదాదిగ నట్టి కొలతలకు ఆర్డినెన్సుసర్వే యని పేరు వాడుకనందెను. భరతదేశమునందునను ఇట్టి సర్వేకొలతల కేర్పాటులుకలవు. తరుచుగ నిట్టి ముక్కోణముల తావులు హద్దుగ పర్వతాగ్రములుగ నేర్పరుచు కొనుట పద్ధతియైయున్నది. అవిలేనితావుల దిమ్మలనుగట్టియు, గొప్ప స్తంభములను పాతియు పనిచేయుచుందురు. వీనిపై నూదాదీపములను వెల్గించి రాత్రులందు సర్వేపనులు నెరపుట సుకర మందురు. ఇటులనే భూమధ్యరేఖ (Equator) నుండి ముక్కోణములతో భూమి యంతటింగూడ గొలుచుటకు వీలుకల్గెను.

ఆర్థికసూత్రములు — (Principles of Economics) నేఁటికాలమున భౌతిక నాగరికత యధికమైనకొలఁదియు నార్థిక విషయము ప్రాముఖ్యము నందుచున్నది. ప్రపంచ చరిత్ర యంతయు నార్థికవ్యవస్థపై నాధారపడియున్న దనిన నత్యుక్తి కాదు. ఆకారణముననే అర్థశాస్త్రము, ఆర్థికసంబంధమగు మానవచరిత్ర (Study of man in relation to wealth) గా నార్థికశాస్త్రకారులచే నిర్వచింపఁబడినది. ఇదియొక ప్రత్యేకశాస్త్రముగా బరిణతినందుచు నింకను నూత్నసాంప్రదాయములచే నభివృద్ధి యగుచున్నది. వెనుకటి దినములలో దీనిని పొలిటికల్ ఎకానమీ (Political Economy) అనువారు. ఈ అర్థశాస్త్రమునకు సంబంధించిన సూత్రముల (Principles of Economics) నీక్రిందఁ బొందుపఱచిన విధమునఁజెప్పఁబడినవి. ఆధునికార్థశాస్త్రము ధనధాన్య వస్తురూపకమగు సంపద యేవిధమున నుత్పత్తిచేయఁబడి తుదకెటు లనుభవింపఁ బడుచున్నదో వివరించును. ఈ శాస్త్రమున నాలుగు విభాగములు కలవు.

౧. ఉత్పత్తి (Production). — ఈ భాగమున వివిధవస్తువితతియొక్క ఉత్పత్తి తెలియనగును. ఉత్పత్తియన ననేకములగు వస్తువుల నొకచోఁగూర్చి ఉపయుక్తి (Utility of an Article) గల రూపముగా నొనర్చుటే కాని క్రొత్తవస్తువును తయారుచేయుటకాదు. ఉదా.

సాలెవాడు ప్రత్తినుండి దారముతీసి ఉపయోగకరమగు వస్త్రముగా నొనర్చునుగాని, వస్త్రము నూత్నసృష్టి కాదు. ఉత్పత్తిసాధనములు నాలుగు.

(౧) భూమి (Land)- ఉత్పత్తికి భూమియే యత్యవసరము. భూమిపైనున్న నదులు, పంట నేలలు, అరణ్యములు, పర్వతములు, సముద్రములేకాక, భూమిలోనున్న గనులు, విలువగల పదార్థములుకూడ వస్తునిర్మాణమున కనుకూలించుచున్నవి. యంత్రము లుపయోగమునకు వచ్చినప్పటినుండియు యంత్రసాహాయ్యమున భూమిపై ననేకయంత్రాలయములు (Factories) నిర్మింపఁబడి మానవున కుపయుక్తములగు వివిధ వస్తునిర్మాణమునకు సాధనము లగుచున్నవి. ధాన్యసమృద్ధములగు పైరు పంటలకు భాగ్యవంతములగు ఖనిజసంపదకుఁ గూడ భూమియే యాధారము; అది లేనిచో నుత్పత్తియే యసాధ్యము.

(౨) కార్మికులు (Labour)- ఉత్పత్తికి రెండవసాధనము కార్మికసముదాయము. ఉత్పత్తిస్థానము భూమియైనను, అందుఁ బనిచేయుటకుఁ గార్మికులవసరము. వ్యవసాయకులుగను, యంత్రశాలలలోఁ బారిశ్రామికులుగను, నేఁడు కోట్లకొలఁది ప్రజలు పనిఁజేయుచున్నారు. ఈమానవశక్తి కూడ నుత్పత్తిసాధనమే. కార్మికు లెంత పనితనము (Skill) చూపిన నుత్పత్తి యంత యెక్కువ ఉపయుక్తమగునదియు, విలువగలదియు నగును. అమెరికా మొదలగు దేశముల పరిశ్రమ లభివృద్ధిలో నుండుట కందలికార్మికుల పనితనమే కారణమందురు. ఉత్పత్తిసాధనము లన్నిటిలో నిదియే ముఖ్యమైనదని సామ్యవాదుల (Socialists) యభిప్రాయము. కార్మికుల పనితనము సామాన్యముగ దేహస్థితి, శీతోష్ణస్థితుల ప్రభావము, విద్య, అభ్యాసము మున్నగువానిపై నాధారపడి యుండును.

(౩) పెట్టుబడి (Capital)-ఉత్పత్తిసాగుటకు, కార్మికులను పోషించుటకు, భూములనద్దెకుఁదీసికొనుటకు, యంత్రాలయములనిర్మించుటకు, ముడివస్తువుల కొనుటకు మూలధనమవసరము. దీనినే పెట్టుబడియందురు. ఉత్పత్తి కుపయోగపడు నుపకరణములు (Several tools, Instruments and Machines) కూడ పెట్టుబడిక్రిందకు వచ్చును. ఈ పెట్టుబడి నొకరే భరించుటకష్టము గాన చాలమంది వాటాదారులుగఁ (Share Holders) జేరి పెద్దపెద్ద యంత్రశాలలునిర్మింపఁ గలుగుచున్నారు. వీరందఱి సహకారము వలననే సంయుక్తవ్యాపారసంఘములు (Joint Stock Companies) వంటి పెద్దపెద్దసంస్థలు బయలుదేరుట కవకాశము గలుగుచున్నది. అప్పు తెచ్చినసొమ్ముపై వడ్డీచెల్లింపగా మిగిలిన లాభము జరిగిన ఒప్పందలప్రకారము వాటాదారులకుఁ బంచుదురు.

(౪) వ్యాపారనిర్వహణము (Business Organisation)- భూమి, పారిశ్రామికులు, పెట్టుబడియున్నను నేర్పుగల వ్యాపారజ్ఞుఁడొకఁడీ కార్యములన్నియు దక్షత బాధ్యతలతోఁ జూడకపోయినచో పనిసాగదు. ఇతనినే వ్యవహారవేత్త (Enterpreneur) అందురు. ఇతఁడుసమర్థతతో సంస్థనంతయుఁ బరిశీలించుచు విడుదలకొనుగోలులు (Buying and Selling) లాభకరమగునటుల వ్యవహారము సాగించుచుండును. ఇతని నైపుణ్యముమీదనే సంస్థ యభివృద్ధి యాధారపడి యుండును. ఉత్పత్తి, పూర్వ గృహపరిశ్రమలనుండి (Cottage Industries) నేఁటి యంత్రశాలలందలి ఉత్పత్తివరకు ననేకదశ లందినది.

౨. మారకము (Exchange)- అర్థశాస్త్రమునందిది యొక ముఖ్యాంగము. ఒక దేశమునందొక జాతికి సంబంధించిన వర్తకమే కాక అంత

ర్జాతీయవర్తకము (International Trade) గూడ నీసిద్ధాంతముపైననే యాధారపడియున్నది. ఒకదేశము తనకు లాభకరమగునటుల నుత్పత్తి జేసిన సరకుల నెగుమతిజేసి యాదేశమునుండి ఎగుమతి సరకుల విలువగల సరకులను తన కుపయుక్తమైనవానిని దిగుమతి జేసికొనును. దిగుమతిసరకుల విలువను ఎగుమతి సరకులచేఁ జెల్లింతురని భావము. (Exports paid for Imports). ఈవిధానము రెండు దేశములకు వీలుగానుండి సరిపడకపోయినచో మూడవదేశము పరముగ సరిజూచుకొందురు. ఇంగ్లాండు తన యినుపయంత్రముల నమెరికాకెగుమతిచేసి దానికి బదులచటినుండి గోధుమలు దిగుమతిచేసికొనును. ఇందు లెక్కలు సరిపోవకపోయినచో కెనడా గూడ వీనిలోజేరును. ఇంగ్లాండునుండి ఉన్ని వస్త్రములు దిగుమతిచేసికొనిన కెనడా, తన సొమ్మునకు తిన్నగ నింగ్లాండునకుపంపక అమెరికా (గోధుమ ఇంగ్లాండున కెగుమతిజేసి యాదేశము నుండి డబ్బు పొందవలసిన) దేశమునకు కాఫీగింజలుపంపి తనయప్పునుతీర్చును. అమెరికాకు ఇంగ్లాండీయవలసిన బాకీలను, ఇంగ్లాండునకు బాకీపడిన కెనడా చెల్లించును. దీనినే త్రివిధాన వ్యాపారము (Tri-corner Trade) అందురు. మాటి మాటికి విదేశములకు ధనమును పంపి తెప్పించుకొనుటకైన ఖర్చులను తప్పించుకొనుటయే ఇందలివిశేషము. పూర్ణాభివృద్ధినందిన బ్యాంకులు (Joint Stock Banks) విదేశ మారకపు బ్యాంకులు, (Foreign Exchange Banks) ఇందులకు మిక్కిలి ఉపయోగపడుచున్నవి.

3. సంపద్విభజనము (Distribution). పైవిధమున నుత్పత్తి చేయఁబడి, దేశదేశముల వ్యాప్తినందిన వస్తువులనుండి కలుగు ఫల మెవరి కేవిధమున విభజింపఁబడినదియుఁ దెలుపుట ఆర్థికసూత్రములలో నొకటి. ఉత్పత్తిసాధనముల కన్నిటికి వానివాని భాగముల ప్రకారము ఫలితము వచ్చును. భూముల కద్దెయు (Rent), కార్మికులకు, జీతములును (Wages for Labour), మూలధనమునకు (పెట్టుబడి) వడ్డీయు (Interest), వానినన్నిటిని సరిచూచు వ్యవహారవేత్తకు (Enterpreneur) పై ఖర్చులు చెల్లింపగా మిగులు లాభము వచ్చును. వీనిలో నేవిషయము మార్పు జెందినను సంస్థకువచ్చు లాభములు కూడ మారును. వీని నిర్ణయములలో, నెవరి యనుకూలము వారు చూచుకొందురు.

౪. అనుభవము (Consumption) — ఉత్పత్తిచేయఁబడుట అనుభవించుట కొఱకే. ఆకారణముచే నిదియు నర్థశాస్త్రమున ముఖ్యాంశముగఁ బరిగణింపఁబడినది. ప్రాచీనులీవిభాగప్రాముఖ్యము నంతగఁ బాటించినట్లగపడదు. మానవులు సహజముగ వాంఛలు (Wants) కలవారు. వాంఛాసిద్ధికై వారు పని జేసి వానిని బొంది యనుభవింతురు. ఇందు వస్తువుయొక్క ఉపయుక్తినే (Utility of an article) వారు పొందుచురన్నమాట. ఈ వాంఛలలో నత్యవసరములు (Necessities), సుఖప్రదములు (Comforts), భోగములు (Luxuries) అను విభాగములుకలవు. జీవితమున కన్నిటికన్న అన్నవస్త్ర గృహాదు లత్యవసరములు. వీనిని పొందుటకే మానవుఁడు మిగుల ప్రయత్నించును. నాగరికత హెచ్చినకొలదియు రేడియో, మోటారుకారుల వంటివి (Comforts and Luxuries) కూడ నత్యవసరము లగుచున్నవి. ఇది నాగరికతకు లక్షణమని కొందఱివాదము. వస్తువుల ఉత్పత్తి, మారకము, విభాగములకు పరమావధి అనుభవము (Consumption) అని తెలిసికొనినప్పు డీవిభాగములకుఁగల యంతస్సంబంధ మర్థమగును. ఆంగ్లమున ఈశాస్త్రము

నకు ఎకనామిక్సు (Economics) అనెదరు. (అర్థశాస్త్రము, ఎకానమీ చూడుఁడు.)

ఆర్బిట్రేజి — వాణిజ్యసంబంధపరిభాషా పదము. (Arbitrage Price) దామాషాయి ధర- వేఱ్ఱేఱు తావుల నొకేకాలమున గల ధరలను దామాషాయి (Average) చేసిన ధర.

ఆర్బిట్రేషన్ — (వాణిజ్యసంబంధపరిభాషాపదము) (Arbitration)- మధ్యవర్తి చేయు ఫైసలాతీర్మానము. ఇది వర్తకవ్యవహారములో నాచారమై యున్నది. కల్గిన ప్రతి తకరరునకు ప్రభుత్వపున్యాయస్థానముల కేగుట ధనవ్యయమే గాక, కాలాతీతముకూడ సంభవించుగాన, ఒక (సంబంధములేని) మధ్యవర్తిచే వ్యవహారము పరిశీలింపఁజేసి యాతని తీర్మానమున కిరుతెగలవారును అంగీకరించుట కీపేరు వర్తించెడిని.

Arbitration of Exchange - ఒక దేశమునుండి వేఱొక దేశమునకు సొమ్మును వర్తకవ్యాపారసంబంధముగ పంపవలసినయపుడు మారకపు రేటు (Exchange rate) ప్రకారము మార్పువట్టము తగులును. ఈమార్పు వట్టము వేఱ్ఱేఱు దేశములమధ్య వేఱ్ఱేఱు (ఎచ్చు, తక్కువ) రేట్లు గల్గియుండును.

ఒక్కొకతరి ఒకదేశమునుండి సరాసరి వేఱొక దేశమునకు సొమ్ముపంపుట కగు మార్పువట్టము కన్న, ఆసొమ్ము ఆదేశమునకే వేఱుగ నింకొక దేశముగుండా పంపినచో మార్పువట్టము తక్కువయై కుదురుచుండుటయుం గలదు. అట్టితరి ముందా దేశమున కాసొమ్ము నంపి, అటనుండి యొక మధ్యవర్తిమూలమున మఱియొక దేశమునకంపుదురు. దానికి Simple arbitration of exchange అని యందురు. మఱియు నిటులనే ఒకటికన్న నెక్కువ (వేఱ్ఱేఱు) దేశములగుండా యీసొమ్మును పంపవలసిన దేశమునకంపుటను Compound Arbitration of exchange అని యందురు. Arbitration of exchange యన సొమ్మమార్పునకు మధ్యవర్తిత్వమని యర్థము.

ఆర్మినియానిజమ్ (Arminianism)-(Protestant Christian Doctrine). Jacobus Arminius లేక డచ్చిభాషయందు Jakob Harmensen అనునాతఁడు హాలండుదేశమున ౧౫౬౦ సంవత్సరమున జనించెను. ఈతఁడు జాన్ కాల్విన్ (John Calvin) బోధించిన సిద్ధాంతమును నిరాకరించినవాఁడు. దేవుడే కొందరిని రక్షించుటకెన్నుకొని తక్కినవారిని నశింపఁజేయుటకు వదలివేయుననుట నిరాకరించి ఈ క్రింది నాల్గుసిద్ధాంతములను ప్రతిపాదించెను. ౧. ఆదినుండియు దేవుఁడు మనుష్యుల ప్రాణములకు రక్షణయే సంకల్పించి, ఏసుక్రీస్తునందు శరణ్యమునంది, నమ్ముకొనియున్నవారల కారక్షణ సిద్ధించుటకు నియమించెను. ౨. ఏసుక్రీస్తునందు శరణ్యము పొంది ఆయనను నమ్మినవారలకే మోక్షరక్షణలు కల్గుటకేర్పాటైనను ఏసుక్రీస్తు మనుష్యులందఱి కొరకు మరణమునందినవాఁడు. 3. మనుష్యులందఱకు సామాన్యముగ తమలో రక్షణసాధనముగు Saving Grace లేకున్న లేకపోవచ్చును. కాని Holy Spirit మూలమున వానిలో నాలక్షణము (Saving Grace) ఉదయించి కలుగవచ్చును. ౪. ఈ Saving Grace ను ఎదుర్కొని ఆపినను ఆపనగును. ౫. ఈ Saving Grace నుండి పతితుఁడైనను నగును. పిదప John Wesley అనునాతఁ డీతనికి శిష్యుఁడయ్యెను. కాన Wesleyan Methodists యొక్క మతసిద్ధాంతములు చాలభాగము యీ ఆర్మినియను (Arminian) సిద్ధాంతముల

ననుసరించుచునే యుండెడిని. ఆర్మీనియనిజమ్ (Arminianism) వాదమున మానవులకు మనోస్వాతంత్ర్యము కలదనియు, నమ్మికయే రక్షణకు ఆధారమనియు, అట్టినమ్మిక మనోస్వాతంత్ర్యమునుండి గల్గినదే యనియు సిద్ధాంతము. దీనిని జాకోబస్ ఆర్మీనియస్ అనునాతఁడు బోధించెను. దీనినెదుర్చుచు నెవ్వరో వాదించె నట హాలండునందు క్రీ. వె. ౧౭ శతాబ్దకాల మట, బోధకుఁడు హాలండుదేశస్థుఁడు. ఆయన గొప్పవిద్వాంసుఁడు. జెనీవాయందు చదువుకొని లెయిడన్ పట్టణమున క్రీ. వె. ౧౬౦౩ నుండి తానుమృతినందువరకు అనఁగా ౧౯ అక్టోబరు ౧౬౦౯ వరకు ప్రొఫెసరుగా నున్నవాఁడని తెలియుచున్నది.

ఆర్మీనియా దేశము — ఆర్మీనియా దేశపు ప్రజలు ఆర్మీనియను లనఁబడుచున్నారు. వీరు భరతదేశమున సర్వసాధారణముగ పెద్ద నగరములందుఁ గాననగుచున్నారు. కలకత్తా చెన్నపురి మొదలగు నగరముల వీరు విస్తారముగ నున్నారు. వీరు ఆసియాఖండపువారే గాని ఐరోపాఖండమువారు కారు.

క్రైస్తవమతప్రారంభమున ఆదిని వీరుక్రైస్తవ మత మవలంబించినవారట. వీరి మతవిధానమున కార్మీనియన్చర్చి యనిపేరు. వీరిదేశ మార్మీనియా మూఁడు ముక్కలుగనై, పర్షియారాజ్యమున కొంతయు, రష్యారాజ్యమునకొంతయు, తురుష్కరాజ్యమున కొంతయుం గలసిపోయి, వీరిలో ననేకులు విదేశములపాలై పోయిరి. యూదుల వలె వీరును చెదరిపోయి, అనేక దేశములందు గాన్పించుచున్నారు. పర్షియాయందలి వర్తక స్థానమగు టెబ్రియజ్జురము ఆర్మీనియాదేశభాగములోనిదే. ఆసియాదేశపు రష్యాలోని ట్రాన్సుకాకాసియప్రోవెన్సునందున్న ఎరివాన్పురమును, షెట్గూపురమును, ఆర్మీనియాదేశ భాగములోనివే. ఆసియాదేశపు టర్కీలోనున్న వర్తక స్థలమగు ఎర్జేరమ్పురమును, సరిహద్దునన్న అరారాత్పర్వతమును, తొల్లింటి ఆర్మీనియా దేశములోనివే. ఇప్పుడాయరారాత్పర్వతశిఖరము కడ టర్కీరాజ్యము, పర్షియారాజ్యము, రష్యారాజ్యము సంధించుచున్నవి.

ఈ దేశమురదృష్టమేమియో కాని ఆర్మీనియా కిచ్చట ప్రారంభమనిగాని, ఇచట కడయని తెల్పుటకు వీలుకాకుండ ఎలలు మాసిపోయి, నామమాత్రావశిష్టమై నిలచియున్నది. వెనుక టర్కీ సుల్తానుగానుండిన రెండవ అబ్దుల్హామీదుగారి పాలనమున ఆర్మీనియనులపై వారికిం గల్గిన యసూయత, వారిరాజ్యమున ఆర్మీనియాయను పేరులేకుండ నీఆర్మీనియను విలాయతులు కురుదుస్థానము మొదలగు ఇతరప్రావిన్సులందు గలిపివైచుటయేగాక వారి సెన్సరులకు ఆర్మీనియాయను పేరుగల ప్రతి పుస్తకమునను, ఆపేరు కొట్టివేయఁబడుట, చెరిపివేయఁబడుట కాజ్ఞల నొసంగిరట. ఒక గ్రంథకర్తయొక్క Kieth Johnston's Book on Geography లోని కొన్నిపుటలు పరిహరింపఁబడినవని తెలియుచున్నది. దేశము పీఠభూములమయమని చెప్పవచ్చును. అరారాత్పర్వత మీదేశములోనిదని చెప్పవచ్చును. యూఫ్రటీసునది దీనిగుండా ప్రవహించుచుననియు, కుర్ నది, అరాస్నది ఈ దేశముగుండానడచి, ఈ దేశపు హద్దుగానుండిన కాస్పియనుసముద్రమును జేరునని చెప్పవచ్చును. అయిదువేల అయిదు వందల అడుగుల ఎత్తునగల ఉప్పునీటివాన్సరస్సు ఈదేశములోనిదే.

వేసవికాలమున కొంతవఱకు వేడి ఎక్కువగానేయుండి శీతకాలము మంచు భూమిపై పేరుకొని యుండునంతటి చలిగానుండును. ఎర్జేరము పురపు వీధులందు దొక్కొక సంవత్సరమున శీతకాలమునందు మంచు ఎక్కువ పడినకతన ద్వార

ములకడకు లోతుగ మంచును ద్రవ్వి మార్గములు జేసికొనెదరట.

ఆర్మీనియనులు తొల్లింటి జలప్రళయాంతమున, నోవామహాత్ముని ఆర్కు ఓడ జలప్రళయాంతర మీయరారాత్పర్వత శిఖరమున తగిలి యాగెననియు, (నోవాస్ ఆర్కు చూడుఁడు) ఆయన కుటుంబ మటదిగి వసించిరనియుం జెప్పుదురు. ఏటేట నాపండుగ నొనర్చుచుందురు. అత్తరిని వారు ఓడయందు మిగిలిన యాహార పదార్థములగు పండ్లన్నిటిం బిసికి ఏదో పిండి వంట జేసికొనిరట. అట్లే నాఁడునుచిక్కిన పండ్లం బిసికి ఏదో పిండి వంటఁ జేసికొనెదరు. వెల్లువజలముల సూచకముగ నొకరిముఖములపై నొకరు కొంచెము జలములం జల్లుకొందురు. భక్ష్యములను పక్షులవలెను, మృగములవలెను జేసికొందురు. ఆరారాత్పర్వతము యొక్క దక్షిణము వైపున ఏటవాలు ప్రదేశముననే నోవామహాత్ముఁడు ద్రాక్షతోటను నాటెనని ప్రతీతి కలదు. నేటికిని ఆసీమ యంతయు ద్రాక్షతోటలు, ఆ తోటల మయమై యున్నది.

క్రీ. వె. మూడవ శతాబ్దాంత కాలమున నప్పటి వీరి భూపతియగు గ్రెగ్రీసనువారిని క్రైస్తవ మతాధ్యక్షుడగు Pope Gregory the Illuminator క్రైస్తవ మతమునకుం జేర్చి దీక్షనిచ్చుటంజేసి వీరి ఆర్మీనియన్ చర్చి గ్రిగోరియన్నీదాన మనియెదరు. ఆర్మీనియనుల స్వభాషయు, లిపియు ప్రత్యేకముగ గలవు. వీరి లిపియందు ౩౮ అక్షరములున్నవి. తొల్లింటి ఆర్మీనియా భాష దేవాలయములందు వాడుటయె గాని అందఱి కర్థము కాదు. ఇటీవల పాఠశాలలందు నేర్పుట ప్రారంభమై ప్రచారములోనికి వచ్చుచున్నదని వినుము. వీరు ఇరువది లక్షల మంది కలరనియు, అందు టర్కీరాజ్యమున పది లక్షలు కలరనియు, ఒక ఇస్తంబూల్నగరముననే లక్షా యాభై వేల మంది కలరనియుం దెలియుచున్నది. వాణిజ్య చతురతలు వీరికిం జక్కగా తెలియును. బద్ధకమనునది లేక పనిపాటు లొనర్తురు. కాని పిరికివారని చెప్పఁబడినది. ఎక్కువ నమ్మకస్థులు. ద్రోహమొనర్చుట వీరియందు గొప్పతప్పు. వీరియందు కూలినాలులం జేయువారికి ఇస్తంబూల్నగరమున హామాలని పేరు. వారు గొప్ప బలాఢ్యులు. ఒక గుఱ్ఱము మోయఁదగిన బరువులో సగముబరువు నొక్కఁడు మోచికొని పోగలఁడట.

ఆర్కిమేడిస్ సిద్ధాంతములు —

ఈ మహనీయుఁడు, ఇటలీదేశమునకు దక్షిణమున నున్న సిసి దేశస్థుఁడు. సైరాక్యూజు పట్టణ నివాసి. అది యక్కాలమున మూడు లక్షల జనాభాగల నగరమని చెప్పఁబడినది. ఆదేశ మక్కాలమున హిరోయని పేరుగల భూపాలుని చే పాలింపఁబడుచుండెను. ఆర్కిమేడిస్ వారికి సమీపబంధువు, ప్రాణమిత్రుఁడు, సంపన్నుఁడు, బుద్ధిశాలి, పరిశీలకుఁడునై యుండువాఁడు. మఱియు హిరోభూపాలుని పుత్రుఁడగు గేలోయువరాజునకు విద్యాగురువు. ఆయన జన్మకాలము క్రీ. పూ. ౨౮౭ గ చెప్పఁబడినది. ఈధీశాలి యొనర్చిన పరిశీలనలనుండి, కొన్ని ప్రకృతిరహస్యములు, లోకమున కెరుకయైనవి. వేఱ్వేఱు లోహములు సమానబహిః ప్రమాణములం గల్గియున్నను, తూనికయందు (భారము) ఎక్కువ తక్కువలు తూగునని, ఎల్లరెరుంగుదురు గదా. వానినే నీటియందుంచుఁదూచిన నింకను తక్కువ తూగునని ఆర్కిమేడిస్ కనుఁగొనెను. ఇటుల తూచుటకు, ఆయన ప్రపంచవస్తువులను నీటమున్నునవియు, నీటం దేలునవనియు ద్వివిధములుగ విభజించెను. నీటిలో మునుగు వస్తువులు, నీటికంటె భారమగుటచే మునింగెడిని. అందలి నిజతత్వమేమన, నీటం బడవైచిన వస్తువు

యొక్క బాహ్యాకారపరిమాణ మెంతయుండునో, అంత పరిమాణమేగలనీటిని, ఆ జలపాత్రమునుండి పైకి ఉబకచేయుటగాని, (పాత్ర పట్టనిచో) పైకి పొంగలచేయుటగాని, యొనరించును. ఇట్లనుట వలన, వేఱొక సంగతి స్ఫురించెడిని. వస్తువు లేకుండ జలము నింపిన పాత్రను తూచి, పిదప ఆవస్తువునందుంచి తూచినయడల (అధికమైన నీరందే నిలచియుండినచో) ఆవస్తువబరువే అధికమై తూగునుగదా. (వస్తువనం దుంచుటవలన నధికమైన) నీరు ఆవస్తువయొక్క బాహ్యాకార పరిమాణ మెంతగలదో అంత పరిమాణము గల నీ రెంత తూగునో, అంత భారమె ఇందు అధికమగును. కాన ఆనీటి బరువే నీటియందుంచి తూచిన ఆవస్తుభారమునుండి తగ్గి (హ్రాసునందు) అగుపడునట్లు తూగెడిని, అనగా గాలియందెక్కువ తూగుటయు, నీటియందు తక్కువ తూగుటయు ధర్మరహస్యమిది.

ఇంక కఱ్ఱముక్కలు, జీలుగుబెండు మొదలగు నీటియందు తేలు వస్తువులు, నీటి శరీరపుభారము కన్న, శరీరభారము తక్కువ కలవి గాన నీటియందు తేలును. అనగా జలకణములచే పైకి నెట్టఁబడునని భావము. అట్టివస్తువులను నీటియందుంచి తూచినచో, అవి నీటిపై తేలుచుండినను, నీటం బడుటవలన, ఎంత నీటిని పై కుబుకఁ జేయునో లేక వెలుపలికి ఒలకనిచ్చునో అంత నీటియొక్క బరువునే (నీటినుంచి తూచినపుడు) తగ్గును. ఈ మహానీయుఁ డీసంగతులను పరిశీలించి కనుగొని లోకమునకు వెల్లడించెను. మరియు నీపరిశీలకుఁడే ఘనమానము (Cubical measure) నందు, గోళమానము (Round measure) మూడింట రెండుపాళ్లుండుటం గన్గొని వెల్లడించెను. ఇంకను ఈతండే మీట (Liver), కప్పీ (Pulley), స్క్రూ (Screw) లంగూడ గన్పెట్టెనట.

ఆర్మ్యజ్డ — పారశీక జరథుష్ట్రధర్మమున మంచికిని, వెలుగున కధిపతియైనవాఁడు. యోగ్యుఁడని చెప్పఁబడినవాఁడు. ఈతని సోదరుఁడు అహ్రిమానునాతఁడు చీఁకటికి చెడ్డకు అధిపతి. దుష్టుఁడని చెప్పఁబడినవాఁడు. మానవుల హృదయములను ప్రేరేపించుచుందురు. ఎట్లు ఎప్పుడు జరగినను ఆర్మ్యజ్డ కడకు జయ మందునని చెప్పఁబడినది.

ఆర్యులు — తొల్లింటికాలమున భరత దేశముననిలచినవారుగాక, ఐరోపాదేశములవైపున కేగినవారు పశ్చిమపు ఆర్యులనియు, తూర్పు ఆర్యులనియు రెండుగనైరి. అందు పడమట ఆర్యులందు ఐరోపాకేగినవారనియు ౧. ట్యూటానిక్కుతెగ, ౨. కెల్టిక్కుతెగ, 3. ఇటాలిక్కుతెగ, ౪. హెల్లినిక్కుతెగయని తిరుగ నాల్గు తెగలవారైరనియు, తూర్పుఆర్యులు ౧. బాల్టోస్లావోనిక్కుతెగ, ౨. ఆల్బేనియన్ తెగ, 3. ఆర్మేనియన్ తెగ, ౪. ఇండోఇరానియన్ తెగ యని తిరుగ నాల్గుతెగలవారైరనియు నాఁగ్లులు పోల్చుచున్నారు. ఆర్యులన సంస్కృత భాషయందు పెద్దలనియు పూజ్యులనియు నర్థము. ఇందువలన తక్కిన పైభాషలకన్న సంస్కృత మాదియందుండిన భాషయని తేలుచున్నది.

ఆర్పేవారేకాని తీర్చేవారుండుట అరుదు — ఆర్పుటయన ఓదార్పుటయనియు, తీర్చుటయన భర్తీచేయుటయనియు భావము. ఆంధ్రలోకోక్తి.

ఆర్ష్ణేయ గోత్రము — జమదగ్ని బీథా ఉపగణము చూడుఁడు.

ఆర్థోడోక్సీ - హెటెరోడోక్సీ — Orthodoxy is my doxy and Heterodoxy is another man's doxy. అనగా అర్థమునరిగా గ్రహింపని పక్షపాతపు వాదమునకీ.

ఉక్తి నుపయోగించుచున్నారు. ఒకప్పుడు బ్రిటీషు పార్లమెంటునందు Test Laws ను గూర్చి చర్చ జరుగుచుండుతరి శాండ్విచ్చిప్రభువు ఆర్థోడాక్సీ హెటెరోడాక్సీ పదములు తాను చాల పర్యాయములు వింటింగాని సరిగా వానియర్థము గ్రహింపజాలకున్నానని నుడువ ఆ ప్రక్కనే కూర్చునియున్న Bishop Warburton ప్రభువు Arthodoxy is my doxy and Heterodoxy is another man's doxy యని చెవియం దేకాంతముగఁ బల్కెనట. ఆర్థోడాక్సీ (Orthodoxy) యన శాస్త్రసమ్మతమైన సనాతన మతము, లేక ధర్మము, లేక సాంప్రదాయ (ఆచార) మని యర్థము. హెటెరోడాక్సీ(Heterodoxy) యన పైవానిం బాటింపక మార్పుంగోరుట యని యర్థము, లేక వ్యతిరేకించునది యని భావము.

ఆర్మొలూలోహము (Ormolu) – రాగి 8౫ పాళ్లు, జింకు 25 పాళ్లు; తగరము 03 పాళ్లుగల్పి చేయఁబడిన ఇత్తడివంటి లోహము. దీనితో చిన్నబొమ్మలు చేయుదురు. ఈ రేకులపై చెక్కఁబడిన రూపమున ఎనేమిలు రంగులంబోసి యారించిన చక్కని పనితన మేర్పడును.

'ఆర్' అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Raleigh- (ఉచ్చారణ Ralley లేక Rawlie అని).

Ralph, Randolph, Randal, Randull- ట్యూటోనిక్కు పదము, House woulf అనిపేరు.

Ramsay- నవీన స్కాచినామము.

Raoul- ట్యూటోనిక్కు పదము, same as Rodolph, Woulf of Fame అనియర్థము.

Raphael, Rafael- హిబ్రూ నామము, medicine of God అని యర్థము.

Rashleigh- (ఉచ్చారణ Rashly అని) నవీన కల్పిత పదము.

Ravengar- ట్యూటోనిక్కు పదము, raven-spur అని యర్థము.

Ravenshaw- నవీన కల్పిత పదము.

Ravenswar- ట్యూటోనిక్కు పదము, raven spear అని యర్థము.

Raudon- నవీన కల్పితము.

Raymond, Raymund- ట్యూటోనిక్కు పదము, wise protector అని యర్థము.

Raynaud- నవీనకల్పితపదము.

Raynard- ట్యూటోనిక్కు పదము, Firm Judgment అని యర్థము.

Rayner- ట్యూటోనిక్కు పదము, warrior of judgment అని యర్థము.

Rayson- నవీన కల్పిత పదము.

Redmond- ట్యూటోనిక్కు పదము, council protection అని యర్థము.

Regenald- ట్యూటోనిక్కు పదము, power-ful judgment అని యర్థము.

Regulus- లాటినుపదము, little king అని యర్థము.

Reuben, Ruben- హిబ్రూపదము, Behold a son అని యర్థము.

Reynard- ట్యూటోనిక్కుపదము, firm judge అని యర్థము.

Reynold, Reynell- ట్యూటోనిక్కు పదము, (same as Reginald) powerful judgment అని యర్థము.

Rhodes- గ్రీకుపదము, గులాబీపూవని యర్థము.

Rhys- వెల్షుపదము, warrior అని యర్థము.

Richard, Richmond- ట్యూటోనిక్కు పదములు, powerful king అని యర్థము.

దీని ముద్దుపేర్లు Dick, Dicky, Dickon. ఆంగ్లభూపాలుర కీ Richard పేరులు వాడబడెను.

Ritchie- స్కాచినామము firm ruler అని యర్థము.

Riversdale - నవీనకల్పిత పదము.

Robert- ట్యూటానిక్కు పదము, famous అని యర్థము. దీనిముద్దుపేర్లు Bob, Bobby, Dob, Rab, Rob, Robin, Robbie. ఇందు కడపటి నాల్గును స్కాట్లాండునందెక్కువ వ్యాపకము గాంచినవి. స్కాట్లాండు రాజుల కీపే రుండెను.

Roderic, Roderich, Roderick- ట్యూటానిక్కుపదము, famous king అనియర్థము.

Rodney- నవీనకల్పిత ఆంగ్లపదము.

Rodolph, Rodolf, Rudolph, Rudolf, Rodolphus, Rudolphus- ట్యూటానిక్కు పదములు, Woulf of fame అనియర్థము. దీనిముద్దుపేర్లు Rond, Rolf, Rolls, Raoul. ఆస్ట్రియాయం దెక్కువ వ్యాపకమునందిన పేరు.

Roger, Rogerson- ట్యూటానిక్కుపదము, Spear of fame అనియర్థము. దీని ముద్దు పేరు Hodge.

Roland, Rowland- ట్యూటానిక్కుపదము, Fame of the land అనియర్థము.

Romanus- లాటిన్పదము, Roman అని యర్థము.

Romeo, Romala- లాటిన్పదము, Fame అని యర్థము.

Ronald- స్కాచిపదము, Judge Power అని యర్థము.

Ronan- స్కాచిపదము, Famous Judge అని యర్థము.

Rory- ఐరిషుపదము, same as Rufus ఎర్రని యని యర్థము.

Rosario- స్పానిషు పదము, Rose అని యర్థము.

Rosslyn- నవీన కల్పితపదము, Scottish Origin.

Rowley- ట్యూటానిక్కు పదము, Fame of the land (Same as Roland).

Roy- స్కాచిపదము, Red అని యర్థము.

Rufus- లాటిన్పదము, Red అని యర్థము. (Same as Rory or Roy)

Rupert- ట్యూటానిక్కు పదము, Famous అనియర్థము. Robert యొక్క రూపాంతరము.

Russell- నవీనకల్పితపదము, ఒక కవీశ్వరుని పేరు.

'ఆర్' అక్షరమునకుంజెందిన క్రైస్తవ స్త్రీలనామములు

Rachel, Rachil- హిబ్రూపదము. యాకోబు (Jacob) భార్య పేరు. ఈమె Joseph, Benjamin లకు తల్లి.

Ravelina- హిబ్రూపదము. దేవుని మందని యర్థము.

Ray- ట్యూటానిక్కుపదము, న్యాయమిచ్చు తీర్పరియని యర్థము.

Rebecca, Rebekah- హిబ్రూపదము. ఐజాకు భార్యపేరు. దీనినుండి కల్గిన ముద్దుపేరులు Rebe, Beck, Becky.

Regan- దీనింగూర్చి, ఏమియు తెలియదు.

Regina- లాటిన్పదము. రాజ్ఞియనియర్థము.

Remia, Renira- నవీనకల్పితపదములు.

Renata- ఇటాలియన్పదము. న్యాయముతీర్చు పీఠలని యర్థము. Rene యొక్కయు, Renato యొక్కయు స్త్రీవాచకపదము.

Rhoda, Rhode, Rhodia, Rhona- గ్రీకుపదములు. గులాబీపూవనియర్థము.

Rita- గ్రీకుపదము. ముత్యమని యర్థము.

Robina, Robinia, Roberta- ట్యూటోనిక్కు పదము. తెల్విగల ప్రసిద్ధియనియర్థము. Robert యొక్క స్త్రీ వాచకపదములు.

Rohesia- నవీనకల్పితపదము.

Roma, Romola- లాటిన్పదము, ప్రసిద్ధియని యర్థము.

Rosa, Rose, Rosalie, Rosalia, Rosanne, Roseta, Rosetta, Rosette, Rosania, Rosina, Rosine, Rosita, Roza, Rozalia, Rozina, Ruzalia, Rosena- లాటిన్ పదరూపములు, గులాబీ పూవున కర్థము. దీనింగల్గిన ముద్దుపేరు Rosie.

Rosabel, Rosabella, Rosabelle — లాటిన్పదములు, చక్కని గులాబీపూవు (వంటినాతి) అని యర్థము. దీనియందలి ముద్దుపేరులు Rosie, Bella.

Rosa Clara- లాటిన్పదము, స్వచ్ఛమగు గులాబిపుష్పమని యర్థము. దీనినుండి గల్గిన ముద్దు పేరులు Rosie, Clare.

Rosalind, Rosalinda, Rosalinde, Rosalynde, Rosaline - లాటిన్పదరూపములు, గులాబిపూవువంటి సౌందర్యమని యర్థము. దీనిం గల్గిన ముద్దుపేర్లు Rosie, Linda.

Rosamond, Rosamonde, Rosamund, Rosamunda, Rosamunde, Rosmund - ట్యూటోనిక్కు పదరూపములు, సంరక్షించబడిన గులాబీపూవని యర్థము. దీనంగల్గిన ముద్దుపేరులు Rosie, Munda.

Rosemary- (మహాన్నత్యమగు) గొప్ప లేక పెద్ద గులాబీపువ్వని యర్థము. లాటిన్పదము. ముద్దుపేర్లు Rosie, Marie.

Roshilda, Rosilde- ట్యూటోనిక్కు పదములు, గులాబీపూవుంబోలిన సౌందర్యము గల యుద్ధప్రుపడచని యర్థము. వీనంగల్గిన ముద్దుపేరులు Rosie, Hilda.

Rosia- ట్యూటోనిక్కుపదము, ప్రసిద్ధినందిన యని యర్థము.

Rowena- కెల్టిక్కుపదము, తెల్ల అంగీ ధరించు నదియని యర్థము.

Roxana- పారసీక పదము, ప్రాతఃకాలమని యర్థము. దీనియందలి ముద్దుపేరు Roxie.

Ruby- నవీనకల్పితపదము, అదృష్టశాలియగు ధార్మికురాలని సూచించెడిని.

Rudolphina- ట్యూటోనిక్కుపదము, ప్రసిద్ధి నందిన తోడేలని యర్థము. Rudolph లేక Rodolph పదములకు స్త్రీవాచకపదము.

Ruperta- ట్యూటోనిక్కు పదము, చక్కని ప్రసిద్ధియని యర్థము. Rupert యొక్క స్త్రీవాచకపదము.

Rutte- హిబ్రూపదము, సౌందర్యమని యర్థము.

ఆర్ ష్టిషేణగణము — ఇది భృగు సంతతిలోని యొకగణము. కేవలగోత్రము ఈ గణమునందు కొందఱు చేర్చుచున్నారు. మరి కొందఱు కేవల భృగుగోత్రమును వేరుగణముగ నెన్నుచున్నారు. ఇందు కేవల భృగుగోత్రము కాక పదునారుగోత్రములు కలవు. భృగు లేక ఆర్ ష్టిషేణగణమున బోధాయన సూత్రోక్తగోత్రములు ౧౦ :- ౧. ఆర్ ష్టిషేణగోత్రము, ౨. కాత్యాయన, 3. గ్రామ్యాయణ, ౪. గారాంభి, ౫. త్వాంద్రాయణ, ౬. నైరధి, ౭. పౌశకలాయన, ౮. రాంభి, ౯. సమునాయన, ౧౦. సింహ్వ.

భృగు లేక ఆర్ ష్టిషేణగణమున మాత్స్య సూత్రోక్తగోత్రములు ౫:- ౧. అశ్వసగోత్రము,

౨. కవి, ౩. చటాయని, ౪. భృగ్వందీప, ౫. మార్గపథ.

భృగు లేక ఆర్ష్ట్రిషేణగణమున కాత్యాయన సూత్రోక్తగోత్రములు ౬:- ౧. అనుప, ౨. ఆపస్థంభి, ౩. కార్దమాయని, ౪. గాదర్భి, ౫. నైకషి, ౬. భాల్లవి.

భృగు లేక ఆర్ష్ట్రిషేణగణమున ఇతర గ్రంథోక్తగోత్రములు ౫:- ౧. నివథిత, ౨. భార్గవ, ౩. బైజవ, ౪. మాఠర, ౫. శాఠర.

కేవల భృగుగోత్రము- ఇది భృగుమహర్షి యొక్క స్వసంతతియని చెప్పఁబడినది. దీనికి భార్గవయని ఏకార్షేయ ప్రవరయును, వత్స, భార్గవ చ్యావన, ఆప్నువన, ఔరవ, జమదగ్న్యయని ఆరుఋషుల ప్రవరయుంగూడ వాడుచున్నారు.

ఈ గోత్రములకు ప్రవరరూపములు (ఆపస్థంభ)- ౧. భార్గవ (ఏకార్షేయప్రవర). ౨. భార్గవ, చ్యావన, ఆప్నువన, ఔరవ, బైదా (పంచార్షేయప్రవర). ౩. భార్గవ, చ్యావన, ఆప్నువన (త్ర్యార్షేయప్రవర). ౪. భార్గవ, చ్యావన, అవట. ౫. భార్గవ, చ్యావన, స్థూలాశిర. ౬. భార్గవ, శాఠర, మాఠర. ౭. భార్గవ, చ్యావన, ఆప్నువన, బైజవ, నిమథిత. ౮. భార్గవ, ఆర్ష్ట్రిషేణ, అనుప. ౯. భార్గవ, చ్యావన, ఆప్నువన, ఆర్ష్ట్రిషేణ, అనుప.

ఆర్ష్టిషేణగోత్రము — భృగుసంతతి, భృగు లేక ఆర్ష్ట్రిషేణగణమందలి భోదాయన సూత్రోక్తగోత్రము. (ఆర్ష్ట్రిషేణగణము చూడుఁడు.)

ఆలపాడి యెన్నాళ్లు, ఐశ్వర్యమెన్నాళ్లు, బఱ్ఱెపాడెన్నాళ్లు, భాగ్యమెన్నాళ్లు — ఆంధ్రలోకోక్తి.

ఆలంభికదేశము, అలభిదేశము, నవదేశము, నవదేవకులదేశము — ఈ దేశముం గూర్చి సరిగా తెలియరాకున్నది. రాజధాని అలంభిక యని కల్పసూత్రమందు చెప్పఁబడినది. జైనులు అలభి యనిరి. డాక్టరు కెరన్ పరిశీలకుఁడు మగధకోసల కిది సరిహద్దుపుర మని అభిప్రాయపడి యున్నాడు. డాక్టరు హెర్నల్ అను గ్రంథకర్త న్యూఆల్ లేక నవాల్ అను నామ ముండెనని వ్రాసెను. హ్యూయనత్స్యాంగు రాజధాని నవదేవకులమని వ్రాసెను. ఫాహియాను ఆల్ అని వ్రాసెను. (క్రీ. వె. 399_413).

కనూజకు ఆగ్నేయముగ ౧౯ మైళ్లదూరము నను, ఇటవానుండి ఈశాన్యదిశగా ౨౭ మైళ్ల దూరమునను గంగానదీతీరమునం దిప్పుడు అలావి అను పేరం బరగుచున్నది. ఈప్రాంతదేశమై యుండనోపు.

ఆలవాయనగోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

ఆలవాల గోత్రము - ముద్గల ఉపగణము చూడుఁడు.

ఆలస్యాదమృతంవిషమ్ — ఇది సంస్కృతలోకోక్తి. ఏపనినైనను సకాలమున నడుపక ఆలస్యమొనర్చుట తగదనియు, అది చెడుననియు భావము.

ఆలింగనములు – కామశాస్త్ర చూడుఁడు.

ఆలింపస్ శిఖరము (Olympus Mount) గ్రీసుదేశపు ఆదిమనివాసుల మతమున నిది వారి దేవతానిలయమైయుండెడిది. థెస్సెలీ, మాసిడోనియాల సరిహద్దునం గల పర్వతశిఖరము. సదా మంచుచేఁ గప్పఁబడి మహాటవీదృశ్యమధ్యమున నుండునది. అప్పుడిది. వారికి పవిత్రదర్శనీయ యాత్రాస్థలమై యుండెను.

క్రైస్తవమతావలంబనమున ప్పుడు దీనిం బాటించుటలేదు.

ఆలికి అన్నమిడుట ఊరికి ఉపకారమా ? — ఆంధ్రలోకోక్తి.

ఆలినొల్లనిమగఁడు ఆలకూరలో ఉప్పు చాలదన్నాడట – ఆంధ్రలోకోక్తి.

ఆలివ్ బ్రాంచి పిటీషను (Olive Branch Petition) — క్రైస్తవులందు ఆలివ్ చెట్లకొమ్మ శాంతిగౌరవములకు చిహ్నము. అమెరికా సంయుక్తరాష్ట్రములకు వలసపోయి యుండిన బ్రిటీషుదేశపు ప్రజలు తమకు రాజ్యపాలనాపద్ధతి (Constitution) ప్రసాదించుమని బ్రిటీషు ప్రభుత్వమువారికంపిన విన్నపపత్రమున పేరిడంబడినది. ఇది క్రీ. వె. ౧౭౭౫ సంవత్సరమున జరిగినది. యుద్ధమునకుం బూర్వమిదియే వారొనర్చిన కడపటి ప్రయత్నమని చెప్పఁబడినది. అదివరకే విరోధభావములు ప్రబలియుంటంజేసి ఈమనవి కాగితము సమర్పింపనేతెంచిన రాయబారులకు సావకాశమీయఁబడలేదని చెప్పఁబడినది.

ఆలీమసీదుదుర్గము — (షహాగై స్టేషను) ఖైబరుమార్గము చూడుఁడు.

ఆలుదుంపలు (బంగాళాదుంప) చెట్టు— ఆం. Potatoes. సం. ఆలు లేక ఆలుక. హిం. ఆలు, అర, ఉరలక్కలంగు. దీనిని సాధారణముగ బంగాళాదుంపయని వాడుదురు. కొందరాలుదుంపలనియు, ఆలుగడ్డలనియు వాడుదురు. ఉరలగడ్డలనియు కొందరనియెదరు. దుంపలు కొంచెము వేడిచేసి బలకరమైయుండును. సుద్దను పెంచును. కొందరికి కడుపుబ్బరము గల్గించి, వాతము నుద్రేకించును. ఆలుకము మిక్కిలి శ్రమపడువారికి, ఎక్కువ గుణము గల్గించునదిగ చెప్పఁబడినది. దీనికి విరుగుడు బియ్యపుకడుగు.

ఆలుబాలుచెట్టు - ఈపండ్లు పుల్లని రుచిగలవి. తియ్యనిరుచిగలవియని ద్వివిధముగ నుండును. మొత్తమున నీపండ్లు అతిక్షుతము (తుమ్ములూరకవచ్చు రోగము) నివారించును. చలవజేసి ఇంచుక విరేచనబద్ధము జేయును. పుల్లని పండ్లు వేడిచేయుననియు, తియ్యని పండ్లు బలకరమనియుఁ జెప్పఁబడినది.

ఆలుమగలకలహముఅద్దమ్ముపై (పెసర) ఆవగింజ తుళ్లుతున్నంతకాలము — ఆంధ్రలోకోక్తి

ఆలుబొఖారా చెట్టు—లా. Prunus communis. ఆంగ్ల Bokhara plum లేక Prunes. పండ్లు పులుపు, ఇంచుక తీపి గల్గి చలవ, మేహశాంతి, పైత్యశాంతి, దాహశాంతి జేయును. జీర్ణశక్తి గల్గించి విరేచనము జేయును. దీనివేరు విరేచనములగట్టును. కషాయము తాపము, దాహము, పైత్యజ్వరముల నాపును.

ఆలూరి కుప్పకవి — ఆంధ్రకవులలో నాధునికులందు పరిగణింపఁబడినవాఁడు. వెలనాటి బ్రాహ్మణుఁడు. ఆపస్తంబ సూత్రము, కాశ్యపసగోత్రము. తండ్రి పేరు వెంకటేశ్వరులు, తల్లిపేరు నరసమాంబ, పితామహునిపేరు వెంకటగిరి. తంజాపూరు నృపతియగు తులజేంద్రుని వలన ఆంధ్ర కాళిదాసను బిరుదమందినవాఁడు. ఈతులజేంద్రుఁడు క్రీ. వె. ౧౭౬౫ మొదలు ౧౭౮౭ వరకు తంజావూరు రాజ్యమేలినవాఁడు. ప్రతాపసింహమహారాజు పుత్రుఁడు, మహారాష్ట్రుఁడు. ఆలూరి కుప్ప కవి, కస్తూరి రంగకవి శిష్యుఁడట. ఈకవి రచించినవి- ఆనందగిరికృత శంకర విజయము నాంధ్ర పద్య కావ్యముగ నొనర్చెను.

ఆలూలేదు చూలూ లేదు కొడుకుపేరు సోమలింగము— ఆంధ్రలోకో

ఆలొల్లక అర్ధవెయేండ్లు, మగ డొల్లక ముప్పదియేండ్లు, బాలప్రాయము పదియేండ్లు, నూరుసంవత్సరములు సరి — ఆంధ్రలోకోక్తి.

ఆలోపతీవైద్యము (Allopathy) ఆంగ్లదేశమున వాడుకయందున్న వైద్యవిధానము. ఒక విధమగు స్థితి లక్షణములుగల రోగమునకు దానికి వ్యతిరిక్తమగు వేరు లక్షణములను శరీరమున గల్గించుటకు ఔషధముల ప్రయోగించి పరిస్థితులను మంచికి మార్చుటకైన యారోగ్య మార్గము.

ఆల్కాలి — అరబ్బీపదమగు కాలీనుండి కల్గినది. దానికి చౌడని యర్థము. ఇప్పుడు ఒక విధమగు Basic compounds కు అర్థమగుచున్నది. సోడా, పొటాష్, అమోనియాలు, ఆల్కాలీలే ఇంకను కొన్ని గలవట. ఆల్కాలీలు Acids తో కలిపిన, వానిని Neutralise చేయును.

ఆల్కాలోయిడ్ (Alkaloid) — ఇవి Nitrogenous organic compounds possessing basic properties గలవిగా చెప్పఁబడినవి. చెట్లయందు, పశువులయందు దొరకును. అందు చెట్లయందు దొరకునవి ముఖ్యములు. అవి ఆంగ్లవైద్య విధానముల మందులందు కలియునవి. ఆ Vegetable ఆల్కాలాయిడ్సుయందు Aconitine, Atropine, Quinine, Caffeine, Morphine, Strychnine అనునవి కల్గిన విభాగపదార్థములు

ఆల్కొహాల్ (Alcohol)— రసాయన శాస్త్రజ్ఞులు దీనిని Ethyl alcohol అనియెదరు. చెరకు, బీటుహూటుదుంపలు, కాయధాన్యములు మొదలగువానినుండి చేయఁబడునదిగ జెప్పఁబడినది. ఇది సారాయము మొదలగు మత్తుపదార్థములం గల్పుదురు. ఇందు కొంచెము నీరుండనగును. 1 Percent తూనిక. స్వల్పభాగముమాత్ర ముండిన దానిని Absolute alcohol అనియందురు. Volume 10 percent నీరుండినదానిని Rectified Spirit అనెదరు. Volume 43 వర కుండిన నది Proof Spirit అనంబడును.

స్పిరిటునం దెక్కువ నీరుండిన అనగా ఇంతకన్న నెక్కువనీరుండిన Under proof అగును. ఇంతకన్నతక్కువనీరుండిన Over proof అగును. (మూఁడుఁడు). ఆల్కొహాలురంగులేని స్వచ్ఛతం గల్గియుండి దీపమున కంటించిన కాలును. దీనిని పరిశీలించు విధానమునకు Alcoholometry అనిపేరు. ఆల్కొహాలుంగల్పిన మత్తుపదార్థము లధికముగ ద్రావుట కలవాటుపడుస్థితికి Alcoholism అనిపేరు.

ఆల్కెమీ (Alchemy) — దీనిని రసాయన శాస్త్రమందురు. ప్రాగ్దేశములందు తొల్లింటికాలములందునుండియు, ఐరోపాదేశములందు, మధ్యకాలములందునను, వాడుకయందుండిన విధానము. తొల్లింటి కాలపు రసాయన శాస్త్రజ్ఞులు స్వర్ణరజితయోగములు దీనిసంబంధమేయనిరి. ఇప్పటి ఐరోపాపండితులు నైసర్గికముగ జరుగు పనిగా నెంచుచున్నారు.

క్రీ. వె. ౧౭౮౩ సంవత్సరమున జేమ్సుప్రైస్ అను పండితుఁడు మరణించెను. ఆతఁడు ఈశాస్త్రమం దారి తేరిన విద్వాంసుఁడనియు, కొన్ని లోహములను బంగారుగను, వెండిగను మార్చినవాఁడనియు జెప్పఁబడినది. తర్వాతనిది నిరర్థక ప్రయత్నముగ వదలివేయఁబడినదట. అరబ్బీదేశమున నీకళకు ఆల్కెమియామనిపేరు. కాన నాదేశమందు గూడ. తొల్లింటి కాలమున నీకళ వ్యాపించియుండునని తోఁచెడిని. ఇప్పుడెచ్చటను గానరాదు.

ఆల్టిట్యూడ్ (Altitude):— (నిమ్నోన్నతము) సముద్రము నీటిమట్టముపై నుండి గాని, పల్లపుభూముల మట్టముపైనుండి గాని, ఆకాశమువైపు పైకి ఎత్తును లెక్కించుతరి వేర్వేఱు ఎత్తులను ఆల్టిట్యూడ్సు (Altitudes) అనెదరు. ఈలెక్క బెలూనులోనుండి ఆకసమునకు లేచునప్పుడుగాని, పర్వతములయొక్క పై భాగముల కెక్కునప్పుడుగాని వేర్వేఱు Altitudes కూడా పైకి జనెదరు. Altitude ఎచ్చైనకొలదియు నెక్కువ చల్లగా నుండునని ఎరుంగునది.

ఆల్బిజినిసెస్ — ఏ ఒక మతస్థులు. అల్బియనుపట్టణమునుండి పేరందిరి. ఈమతము క్రీ. వె. ౧౧ మొదలు ౧౩ వ శతాబ్దాంతము వఱకు వ్యాపించియుండెను. వీరు క్రైస్తవమత విధానమును నమ్మరు. ఏసుక్రీస్తుపరమార్థతః ఉన్నాడనవలయునేగాని తక్కినస్థితి నమ్మదగినది కాదనియు, మానవత్వము జగత్పదార్థములవలెనే పాపభూయిష్ఠమైన దనియు, వివాహాబంధము అనర్హకార్య మనియు, తనను తాను నిరాకరించుకొనుటకన్న పాపవిముక్తికి వేరుసాధనము లేదుగాన ఆత్మాభిమానము వదలి, ఆత్మసన్యాసముం గైకొని పాపపరిహారము గావించుకొనవలెననియు, ప్రాణియొక్క భౌతికశరీరములందు పాపసంబంధము పూర్వాగతమై యనాదిగ వచ్చుచున్నదే యనియు వీరి సిద్ధాంతము. బలవంతులగు క్రైస్తవులు వీరిని చాలా బాధించిరని తెలియుచున్నది.

ఆల్బియన్ ద్వీపము — (శ్వేతద్వీపము) లాటిన్భాషయందు Alba యనిన తెలుపున కర్థము. ఆదికాలమున గ్రీకులు గ్రేటు బ్రిటన్ కేగినప్పుడు అచట పర్వడి స్థిరపడి గంభీరముగ గాన్పించు సీమసుద్ద దిబ్బలం గాంచి యచ్చెరువంది ఈపేరిడిరట. పిదప రోమనుల యధికారకాలమున వారును ఈపేరే వాడం దొడంగిరి. భరతదేశమున బ్రిటీషువారికి శ్వేతద్వీపవాసులని వాడుట యెల్ల రెఱింగినదే.

ఆల్జిబ్రా (Algebra) — ఇది గణితశాస్త్రములోని యొకభాగమగు కళ. ఫ్రెంచి మాటయగు Algebre అనుమాటనుండి కల్గినది. ఈశాస్త్రమున నంకెలకు బదులు అక్షరములు, గురుతులు ఉపయోగింపబడెడిని. అవి కలుపుటకు '+', కొట్టివేయుటకు '−', సమానమని తెలుపుటకు '=', గుణించుటకు '×', భాగించుటకు '÷' గురుతులు. ఇంకను '∴' అనగ "గనుక" యనియు. '∵' అనగ "ఎందుచేతనంటే" యనియు గురుతులు. మఱియు ab యన $a \times b$ యనియు, $\frac{x}{y}$ యన x. యనియు. a^2 యన a యొక్క Square అనియు, a^3 యన a యొక్క Cube అనియు, a^4 అన a యొక్క 4 బలములనియు, a^5 అన a యొక్క అయిదుబలములనియు గురుతులు. ఇట్లే ఎంతబలమైనను చెప్పబడెడిని. ∠a అన a యొక్క Square Root అనియుం దెల్పును. ఈ శాస్త్రవేత్తలు భరతదేశమునను, అరబ్బీదేశమునను యాదికాలములందే యుండిరి.

ఆల్టిస్కోప్ (Altiscope) — అద్దములు (Mirrors) Lenses పొదవున నమర్చబడిన ఒకగొట్టము. దీనిగుండా నీటిలోని అడుగువస్తువులం జూడవచ్చును.

ఆల్ట్రూయిజమ్ సిద్ధాంతము (Altruism):—మంచి పరిస్థితులం దొకరొనర్చిన కార్యము అతనికిగాక అన్యులకు ఫలించునదియే యను సిద్ధాంతము. ఇది తొలుత అగస్టె కాంప్టె Auguste Compte అనువారికి స్ఫురించెనట.

ఆయన ఈసిద్ధాంతమే విజ్ఞానమునకు, నియతికి పరిణామమని బోధించెనట.

ఆల్ప్సు పర్వతభాగములు — ఇవి ఐరోపాఖండమున ఇటలీ, స్విజర్లాండు, ఫ్రాన్సు, హంగేరి, బాల్కను రాష్ట్రములకుం గొలదిగనో, కొంతగనో అంటియున్న సుప్రసిద్ధ పర్వతములు. వీనియొక్క క్రిందిభాగములు, వ్యవసాయముల క్రింద పొలములుగను, అందు మెరక ప్రదేశములు ద్రాక్ష, కొన్నితావుల ఆలివుతోటలు, కలవు. రెండువేల అడుగుల ఎత్తునుండి, నాల్గువేల అడుగుల ఎతుదనుక నుండు ప్రదేశములందు యాపిల్సు, పీర్సు, ప్లమ్సు, ఛెర్రీపండ్లు, ఏప్రికాట్సు, పీచస్, మొదలగు పండ్లతోటలు చక్కగ పెరుగుంగాన, వాని తోటలం బెంచుట గాననగును. పిదప సముద్రమట్టముపై, నాల్గువేల అడుగుల ఎత్తు మొదలు, ఆరువేల అడుగుల ఎత్తువరకు ప్రదేశములందు, పైను వృక్షములు, అడవులు గాన్పించెడిని. వీనికలప వంటచెఱకుగను, కలపగను, క్రింది సీమలవారి కుపచరించుచుండును. ఆపైని మఱి రెండువేల అడుగుల ఎత్తుదనుక నుండు ప్రదేశములందు బలమగు గడ్డిగాదలు చక్కగ పెరిగెడిని. కాన నట్టితావులను పశువుల మేతభూములుగ నుపయోగపర్చుకొనుచు, ఆల్ప్సు అనుచున్నారు. స్విజర్లాండుదేశమునందిట్టి ఆల్ప్సుప్రదేశములు క్రింది ప్రతిగ్రామమునకుం గొలదిగనో, గొప్పగనో, సాముదాయికముగనో, ప్రత్యేకముగనో యుండి తీరునందురు. వీనియందలి పచ్చికమేత పశువుల కధికబల మొసంగుటయె కాక, పాడియావు లెక్కువ పాలీయం జేయును. అవియె గడ్డపాలు డబ్బాలుగ (Condensed Milk Tins) గా దేశదేశముల కమ్ముడుపోవును అటువె ప్రదేశము లెల్లపుడు మంచుచేఁ గప్పంబడియె యుండెడిని.

ఆల్ప్సుపర్వతోపరిభాగము లందలి, ఎత్తగు పటవాలుప్రదేశములందుఁ గల చెట్లు పొట్టిగ నుండునుగాని, చక్కగా పెరుగవు. వేళ్లెక్కువ పొడవుగ భూమిలోనికిం చొచ్చుకపోయి యుండును. ఈపర్వతములందు కొండమడతలలో నీరు నిల్వయగుట సరస్సు లేర్పడియున్నవిం. అందు కాన్స్టెన్సు సరస్సు రెండువందల చతురపుమైళ్లు కలది. దీనిగుండా రైనునది ప్రవహించుచున్నది. ఇంకను ఈనదికి, న్యూఛాటెలు సరస్సు, లూసెరన్ సరస్సుకూడ జలముల నిచ్చెడిని. రోనునదికి జలములను జెనీవా సరస్సు ఒసంగును.

ఆల్ప్సు శిఖరములలో నెత్తగు మాంట్ బ్లేంక్ (Mont Blanc) ౧౫,౭౮౧ అడుగుల ఎత్తనియు, రోసాశిఖరము ౧౫౨౦౦ అడుగుల ఎత్తనియు, మెట్టర్హారన్ శిఖరము ౧౪౭౮౦ అడుగుల ఎత్తనియు, ఫిన్సటరోహారన్ శిఖరము ౧౪౦౨౬ అడుగులఎత్తనియు, జంగ్ ఫ్రౌ శిఖరము ౧౩౬౭౦ అడుగుల ఎత్తనియు, సెంటుగోతర్డు శిఖరము ౧౨౦౦౦ అడుగులనియుం జెప్పఁబడినది. ఇందు సెంటుగోతర్డు శిఖరమున మూడు గొప్ప నదులు జన్మించెడిని. రైనునది ఉత్తరవాహినిగ నార్త్ సీ లో సంగమించును. రోను నది దక్షిణమున మధ్యధరా సముద్రమునం జేరుకొనును. టెసినోనది పోనదియందు జేరుకొని ఎడ్రియాటిక్కు సముద్రమునం జేరును.

దక్షిణపు పటవాలు ప్రదేశముల వానలు పోఎడిజేనదుల గుండా నడచును. ఈప్రాంతముననే కోమో సరస్సు, మగ్గియోరు, గార్డా సరస్సులును కలవు. పర్వతపు తూర్పుననున్న చరియల వర్ష జలములు డాన్యూబునదికిం జేరును. ఈపర్వతములందు కనుమ మార్గములు రెయిల్ టన్నెల్సు అధికము. పండ్రెండుంబాతిక మైళ్ల

పొడవుగల సింప్లను టన్నెలు, తొమ్మిదిమైళ్లుగల సెంటుగోత్తర్డుటన్నెలు, ఎనిమిది మైళ్లుగల సెన్నిసుటన్నెలు అందు ముఖ్యములు.

ఆల్ప్సు హారన్ — స్విజర్లాండు దేశమునందు ఆల్ప్సుపర్వతములు సుప్రసిద్ధములు. ఆల్ప్సుపర్వతములపైఁ బశువులను మేపు పచ్చిక బయళ్లను గూడ ఆల్ప్సుయనియే యందురు. ఇవి పర్వత మధ్యభాగమ్ము లందుండు ప్రదేశములు. ఇందచ్చటచ్చట సేటర్ హౌస్ యనఁబడు చిన్న కుటీరముల నిర్మించుకొని అందు వేసవిని వసించుచు పశువులనుమేపి పాలంబితికి కండెన్సుడు మిల్కు (డబ్బాపాలు) జేయుచు వేసవి గడుపుదురు. (కండెన్సుడు మిల్కు చూడుఁడు). ఆ నిర్జనప్రదేశమందు దూరదూరముగ నుండు యీఆల్ప్సున కన్నిటికి వినబడునటుల నొకకట్టె బాకానూదుచు ధ్వనుల నచ్చటచ్చటం జేయుదురు. అది రెండునిల్వుల కధికముగ నుండికొండ ప్రక్కలకుం ధ్వని వినిపించునటులఁ జేయుచుండును. దీనిని ఆల్పైయిన్ హారన్ అనియునందురు.

ఆల్పేకామృగము ప్రసిద్ధమగు ఆల్పేకాబట్ట ఈమృగముయొక్క బొచ్చునుండి నేయఁబడు బట్ట. మచ్చికయగు మేక, గొఱ్ఱెలం బోలిన జంతువు. దక్షిణఅమెరికాదేశమున విస్తారముగఁ బెంచఁబడుచున్నది. ఒంటెజాతియని కొందఱనుచున్నారు. అడవిజంతువులుగ నున్నప్పుడు ౧౦౦ మొదలు ౫౦౦ వఱకు మందలుగా నుండును. ఇక్కాలమున బొచ్చునకై పెంచఁబడుచున్నవి.

ఆల్ ఫూల్సు డే (All Fool's Day)— ఇంకను దీనిని ఏప్రెల్ ఫూల్సుడే యనియునందురు. ఏప్రెల్ నెలయందు మొదటిదినము. ఆదినమున పరియాచకములు విస్తారమొనర్చుకొనుట ఆంగ్లులయందాచారమైయుంట నిట్లు వాడుక కల్గెను.

ఆల్పైన్ హారన్ — ఆల్ప్సుహారన్ చూడుఁడు.

ఆల్బర్టు మెడల్ (Albert Medal)- క్రీ. శ. ౧౮౬౬ లో విక్టోరియామహారాజ్ఞిగారి వలన నేర్పరుపఁబడిన బహుమానపు గౌరవము. ఇది తొలుత సముద్రమున ప్రాణములు రక్షించుటయందధిక ధైర్యసాహసములం జూపినవారికీయఁబడుట కేర్పర్చబడెఁగాని, క్రీ.శ. ౧౮౭౭లో భూసైన్యములకు, నావికాసైన్యములకు వ్యాపింపఁజేయఁబడినది.

ఆల్బియన్ లోహము (Albian metal) — దళసరి సీసపురేకుపై పలుచని తగరపురేకుపరచి అదిమి ఏకముచేసినది. కత్తిపిడులు, బొమ్మలు, ఆటవస్తువులు, గుండీలు మొదలగునవి చేయుదురు. ఆలోహము నచ్చులలోఁబెట్టి నొక్కి బొమ్మలు మున్నగునవి చేయుదురు. అట్లు చేయఁబడినవస్తువు లవసరమగునంతగట్టిం గల్గియుంటయే గాక చక్కని పనినిచ్చి నిలచునట. దానిపై నికెల్ పూత మొదలగునవి చేయనగునట.

ఆల్బేనీ — అల్బాను చూడుఁడు.

ఆల్మానాక్ (Almanac) — ఆల్మనక్ అనిన సాధారణముగ పంచాంగమని యందురుగాని, అది సరికాదు. ఇది అరబ్బీపదజన్యమని తోఁచెడిని. దీనికాంగ్లమున నైఘంటికముగ Year book అని యర్థము చెప్పఁబడినది. సంవత్సరమున నాయాదినములందు నడచుట కెఱుంగఁదగిన పెక్కుసంగతులను వివరించునదనిభావము. హిందువుల విధానముమేరకట్టిగ్రంథము పంచాంగమనంబడును. ఇతరదేశములందలి విధానములు వారివారి పద్ధతులమేరకుండునుగాన వేఱైయుండును. అందు ఆంగ్లవిధానమునకు ఆల్మనక్ అనిపేరు.

ఆల్రెడ్ రూటు (All red route) — "ప్రయాణమార్గమంతటను, ఎఱ్ఱనిరంగే" యని యర్థము. ఆంగ్లభాషను ముద్రింపఁబడుచున్న భూపటము (Map) లందు బ్రిటిషువారి దేశముల కెఱ్ఱని రంగు ముద్రించుట సర్వసామాన్యమై యున్నది. కాన బ్రిటిషురాజ్యవాసులు అట్టి ఎఱ్ఱదేశములగుండా గలమార్గమునకు ఎఱ్ఱమార్గమని గర్వోక్తిగ ననుచుండుట కలదు. అటులనే ఇంగ్లాండుదేశమునందలి లివర్పూలు లేక గ్లాస్గోనగరములనుండి బయలుదేరి ఓడపై మాంట్రీలునగరమునకుఁ జేరి, అటనుండి కన్నడియన్ పసిఫిక్కు రెయిల్వేపై కన్నడాదేశముం గడచి, వెంకూవరునందు తిరుగనోడనెక్కి ఆస్ట్రేలియాయందలి సిడ్నీనగరమున ఓడ దిగుటకు ఆల్రెడ్ రూటు అనుచుందురు. కాని ఈయుక్తి అన్యదేశస్థులందంతగా వాడుకలో లేదు.

ఆల్రైట్స్ రిజర్వుడు — (ముద్రణ వ్యాపారమున వాణిజ్యసంబంధపరిభాషాపదము). All rights reserved- ఇవి పుస్తకము మొదలగువానిని ముద్రింపించువారితరులు వానిని ముద్రింపించకుండ తమ హక్కును ప్రభుత్వాధికారుల మూలమున నిలుపుకొనుటకుఁ గొంత రుసుము చెల్లించి (తామె ముద్రించు) హక్కును భద్రపర్చుకొనుట.

ఆల్రౌండు ప్రైస్ — (వాణిజ్యసంబంధపరిభాషాపదము). All Round Price- సరకుల నమ్మువారు కొనువారికి నానాసరకు లక్కాలమున గల ధరలను తెలుపుచుందురు. అట్లు తెలుపు ధరలకు quotation అని పేరు. దానితో నాసరకులం బట్టించుటకు గోనెసంచులు లేక పెట్టెలు, తూచుకూలి, పట్టించుకూలి, రైలుకుగాని ఓడరేవుకుగాని వానింజేర్చు బండి చార్జీలు మొదలగు యావద్వ్యయములం జేర్చి యొకే మొత్తముగా తెలుపు ధరలకు ఆల్రౌండు ప్రైస్ అని వాడుదురు.

ఆలోగ్రాఫీ —(Allography). తన కధికారమిచ్చినవారి ఉత్తరువుమేరకు వారి సంతకమును గాని, వారి వ్రాతరూపకమును గాని, లోహము రేకులపై నన్నో లేక కఱ్ఱపలకపై నో చిత్రింపఁజేసి ముద్రించురూపమునకు allograph అని పేరు. ఆకళను allography అనియెదరు.

ఆల్వాఖావా — రాసక్రీడాక్షేత్రము బంగాళములోని దినాజపూర్ మండలమున ఈస్టర్న్ బెంగాల్ స్టేటురెయిల్వే (E. B. S. R) హాల్దిబారి స్టేషనునుండి ౩౬ మైళ్ళ దూరముననున్న అల్వాఖావాగ్రామమునందలి శ్రీకృష్ణదేవుని రాసక్రీడా పౌర్ణమిదినమున ఎండించిన యన్నముతోఁ బూజించి ఉత్సవ మొనర్తురు. ఇది పదునేనుదినములు జరగు నుత్సవము. లక్షజను లేతెంతురట.

ఆల్వారురాజ్యము — (సంస్థానము) ఇండియా దేశములోని రాజపుటానా ఏజన్సీలోని ౨౦ సంస్థానములలో నొక బ్రిటీషురక్షిత సంస్థానము. (తొల్లింటి సాళ్వదేశము చూడుఁడు. రాజపుటానా ఏజన్సీ చూడుఁడు). ఆళ్వారు (తొల్లింటి సాళ్వ) పురము రాజధాని.

ఆల్ సెయింట్స్ డే — (All Saints' Day). క్రైస్తవమతస్థుల పర్వదినము. నవంబరు నెల మొదటిదినము. తొల్లింటికాలమున దీని నాంగ్లసీమలందు ఆల్ హాలోస్ అను పేరున నాచరించుచుండిరట. గ్రీకుచర్చివిధానమున ఈస్టరు పండుగకు పైనవచ్చిన ఆదివారమున నీ పర్వదినము పాటించుచుందురు.

ఆల్ సోల్స్ డే — (All Souls' Day). క్రైస్తవమతమున రోమన్కాథలిక్కులందు నవంబరు నెలయందు రెండవదినమున అన్నిప్రాణులకై ప్రార్థనయందు గడపవలసిన వ్రతదినము.

ఆవ (ఆవాలు) చెట్టు - ఆః లు భోజనపదార్థములం దీదేశమున ముఖ్యముగ వాడబడు కలుపుడువస్తువు. ఇంచుక వైద్యోప యోగమును గలదు. ఆవచెట్టుయొక్క కాయ లోనిగింజలు ఆవాలనంబడును. ఆవాలయు దెఱుపు, తెలుపు, నలుపు మూడురంగుల భేదము లుండును. మఱియు పెద్దగింజలు గల జాతియు, సన్నపుగింజల జాతియు నని ముఖ్యభేదములు మఱిరెండు కలవు. ఎఱుపురంగుగల పెద్దఆవాలు- వీటెని సర్వసాధారణముగ నావాలనియు, కొందరు సరసావాలనియు వాడుదురు. లా. Brassica campestris B. Juncea లేక Dinnapia dichotoma. ఆంగ్ల. Indian Mustard. సం. సర్షప, కటుస్నేహ, తీక్ష్ణగంధ అని పేర్లుకలవు. వెగటు, కారము, ఘాటు లేక పొగరులం గల్గి వేడిచేయును. ధాతువున కించుక నుద్రేకబలములం గల్గించును. జీర్ణశక్తి నుద్రేకించి విరేచనము వెడలించును. అధికముగఁ బుచ్చు కొనిన ఎక్కువవేడిచేసి మలమూత్రముల వెడలు టను తగ్గించును. ఇంచుక పైత్యముజేయును. ఇంకను ఆవాల సామాన్యగుణములు- గ్రంధి వాతము, రేఁజీఁకటి, శుక్లవాతము, శ్వాసలు, శూలలు, పీనస, దద్రు, విసర్పి వీనిని హరించి, తలలోని క్రిములం జంపుననియు, కుష్ఠు, పక్ష వాతము, నీరసము, ఉదరరోగములు, గర్భవాత ములు నివారించుననియు, రక్తపైత్యముం బుట్టించుననియు, ఉష్ణశరీరులకు విదాహము, పైత్యవికారము గల్గించి వమనము జేయించు ననియుం జెప్పఁబడినది. ఇటుల దీనిమూలమున వమనము జేయించుటయుంగూడ కలదు. ఆవాలు కషాయము పైగుణములు చక్కగ నొనర్చు నందురు. శరీరము అపాయస్థితియందు క్షీణా వస్థయందుండుతరి ఆవాల చూర్ణము, రొటి చూర్ణములను డినీళ్లతోఁ గల్పి మడమలకు, అరికాళ్లకు పట్టువైచిన దేహపువేడి జారిపోకుండ ల్చును. ఆవాలు పగులగొట్టకుండ చిన్నచెం చాడు ఆవాలు నీళ్లతో మ్రింగించిన మూత్రమును వెడలించును. విరేచనమగును. ఇవి అన్ని రకముల ఆవాలకు సామాన్యగుణములుగఁ జెప్పఁ బడినవి. ఆవచెట్టు ఆకులు- త్రిదోషములను హరించి, గ్రహణి మూలవ్యాధులను నివారించు నియు, ఇంచుకంత మలబద్ధము జేయుననియుం జెప్పఁబడినది. దీనికి విరుగుడు చంద్రచెక్క పొడి. ఆవనూనె- వెగటు, ఘాటుగల్గి తేలికగ నుండును. వాపులు, నరములపట్ల నొప్పులు, నివర్తింపఁజేయును. నరములకు బలమొసంగును. అవాలగుణము లన్నిటింగల్గి అంతకన్న నెక్కుడు బలముగ పనిచేయును. దీనికి విరుగుడు కలినీళ్లు. ఆవ (గానుగాడిన) పిండి- ఆవగుణముల నే కొంచెము తక్కువబలముగ పనిచేయును. ఆవాలు గుండచేసినది- లోనికిఁబుచ్చుకొనిన నాకలి పుట్టిం చును, జీర్ణము గావించును. సన్నావాలు- వీటికి వర్ణావాలనియుం బేరుకలదు. గింజలు చిన్నవిగను నల్లవిగనుఉండును. లా. Brassica nigra లేక Brassica campestris. ఆంగ్ల. Black mustard (Small). సం. సర్ష, కటుస్నేహ, తీక్ష్ణగంధి. పెద్దావాలకన్న నెక్కువ పొగరు ఘాటులంగల్గి, ఎక్కువబలముగఁ బనిఁ జేయును. వీర్యమునకు వేడింబుట్టించును. దురద లను, విదాహమును, కడుపుబ్బరము మాన్పును. కర్పూరముతో దీనినూనెంగల్పి పైకిరాసిన మెడ నరములబిగింపునొప్పులు, మేహవాతపునొప్పులు, డెంగ్యూజ్వరపునొప్పులు, దగ్గు వగరుపులవలన గల్గిన గుండెలనొప్పులు తగ్గును. ఆవాల గుణ ములం గల్గియుండును. నలావాలకు- లా. Sinapis ramosa. ఆంగ్ల. Black mustard.

సం. రాజసర్షప, రాజకృష్ణకా, అతితీక్ష్ణ యని పేర్లుకలవు. ఎఱ్ఱఆవాల లక్షణములనే కల్గి యుండును. తెల్లావాలు- Brassica alba లేక Sinapis racemosa. ఆంగ్ల. White Mustard. ౧. రాజసర్షప, సిద్ధార్థ. ఇవి యన్నియు నావాల తెగలోనివే.

ఆవట గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము చూడుడు.

ఆవట గోత్రము — జమదగ్ని ౧ధా ఉపగణము చూడుడు.

ఆవరణత్రయము (ప్రాణికి) — ౧. అనృతము, ౨. జడము, ౩. దుఃఖము. ఈ మూడును ప్రాణికి సంసారము లేక కర్మానుభవమునం దావరణములవలె బాధకములై యుండునవి.

ఇంకను ౧. మహత్తు, ౨. అహంకారము, ౩. ఆకాశము, ౪. వాయువు, ౫. అగ్ని, ౬. జలము, ౭. పృథ్వి వీనిని సప్తావరణము లందురు. మఱికొందఱు ప్రకృతింగూడ వీనికి జేర్చి అష్టావరణములందురు.

ఆవర్తరోగము — ఆయుర్వేద వైద్య శాస్త్రమున నాభిరోగమునకుఁ బేరు. మఱియుం దీనిని నాభికంటకమనియు ననుటకలదు.

ఆవా పట్టణము— బర్మా దేశమునకు క్రీ. వె. ౧౭౮౨ లో అమరపురమునకు రాజధాని మార్చబడువఱకు రాజధానిగనుండి తిరుగ క్రీ. వె. ౧౮౨౩ లో రాజధానిగఁ జేయంబడి అట్టి స్థితియందు ౧౮౩౭ వఱకుండినది. పిదప ఆంగ్లప్రభుత్వమున కీదేశము జేరిపోవు కతన వదలివేయఁబడి రంగూన్ ప్రధాన నగర మాయెను. ఐరావతీ నదీతీరమున మాండలే పురమునుండి నైఋతి దిశగా పది మైళ్లదూరమున క్రీ. వె. ౧౩౬౪ లో ప్రారంభింపఁ బడినదందురు. ఇట ఐరావతి నది.

ఆవాపము — ఇది సంగీతశాస్త్రమందలి క్రియాప్రాణములోని మార్గక్రియ యందలి నిశ్శబ్దక్రియలలో నొకటి. (క్రియాప్రాణము చూడుడు).

ఆవిరి — (Vapour or Evaporation) ద్రవపదార్థములకు వేడితో సంయోగము కల్గుతరి నది ఆవిరియై పైకి లేచును. వాయుమండలమున నీరుయావిరి చాలకలదు. మేఘములు ఆవిరియొక్క కూటములే. ఆవిరికి శీతలముతో సంయోగము గల్గిన తిరుగ నీరై బరువెక్కును. ఆవిరి వలన ననేక యంత్రములను నడుపుదురు. ఆవిరియందు కొంత బలముకలదు. ఆవిరియొక్క ప్రవాహబలము బలమగు యంత్రములను నడప గలదు. దానికి Steam అనియెదరు. నీటిని ఆవిరిగఁ జేయు వేడింగల్గించుటకు వలయు కఱ్ఱలు, కిర్సనాయిలు, చమురు మొదలగు కాలు పదార్థములకు Fuels అనిపేరు. ఎలక్ట్రిసిటీయు నట్టిదియే. వేఱ్వేఱు చమురులయొక్క ఆవిరిచేయు శక్తిని లెక్క గట్టియున్నారు. కొంత పరిస్థితి, పరిమాణము కాలమున నేయేపదార్థ మెంత నీటిని ఆవిరిగ మార్చగలదో దానింబట్టి లెక్కించి ఫ్యూయెల్సునందలి ఎవాపరేషన్ వేల్యూ నిర్ణయించెదరు. (ఆవిరియంత్రము చూడుడు).

ఆవిరియంత్రము (Steam Engine)- వేడియందలి (Energy) శక్తిని నీటి ఆవిరియం దారోపింపజేసి దానివలన నుపయోగకరములగు కార్యములం జేయించుచుండుట ఈ యంత్రముల ఉపయోగము. క్రీ. వె. ౧౬౯౮ లో మొదటి ఆవిరియంత్రము పేటెంటుచేయఁబడినటుల తెలిసెడిని. ౧౭౬౯ లో దీనికి Seperate condenser చేర్చబడినదట. దీనిని James

Watt చేయించెనట. పిదప Double acting engine తరువాత నభివృద్ధినందెను.

క్రీ.వె. ౧౮౦౪లో Richard Trevithick అను బుద్ధిశాలి ఆవిరియంత్రమును చక్రములపై నమర్చి, నడిపించి చూపెను. ఇది ఇనుపపట్టాపైఁ బరుగిడునట్లు ఆయనే చూపెనట.

ఆవిరియంత్రములు Single acting యంత్రములనియు, Double acting enginesఅనియు, Condensing engines అనియు, Non condensing engines యనియు, High speed type engines యనియు, Low speed type engines అనియు ముఖ్యభేదములంగల్గియుండును. ఇంకను, అధికముగ జేయంబడిన ఆవిరి రెండుగాని, మూడుగాని, నాల్గుగాని, సిలెండరులలోనికిఁ బోనిచ్చుట కేర్పాటు లొనర్చుకొని, అధికబలముం గల్పించి, ఎచ్చుబరువు పనులం జేయించుకతన నా యంత్రమును Single compound expansion engine అనియు, Triple compound expansion engine అనియు, Quadruple compound expansion engine అనియుననంబడుచుండును. ఆవిరి యంత్రములందు Automatic valve ఆవిరిని "distributes the steam" అని చెప్పఁబడినది. Governor అనునది "Controls the speed" అనిచెప్పఁబడినది. ఇక్కాలమున కర్మాగారములందు ఆవిరియంత్రములు సర్వసాధారణములై యున్నవి. (ఆవిరి చూడుఁడు).

ఆవు చేలోమేస్తే, వెయ్య గట్టున మేయునా ? — ఆంధ్రలోకోక్తి.

ఆవుపాలు – ఆవుపాలయందు సగటున నీరు 87.1, అల్బూమినోయిడ్సు Albuminoids (Casein Albumin) 3.5, Milk Sugar (Lactose) 4.75, వెన్న (Butter Fat) 3.9, Ash 0.75 భాగములని చెప్పఁబడినది. ఇంకను పరిశీలనలవలన Skin Milk నందు 90 Percent (నూటియందు తొంబది పాళ్లను), Whey యందు 93.4 Percent ను ఉదకమని లెక్కింపఁబడినది. (పాలు చూడుఁడు). ఇంకను ఆయుర్వేదవైద్యశాస్త్రమున నల్ల(కపిల) ధేనువుపాలు- కళ్లకు చలువఁ జేయును, బలకరమైనవి, వీర్యపుష్టిజేసి త్రిదోషములు హరించును. పథ్యమైనవి. మఱియు నల్లని (కారునలుపు)రంగు గల ఆవుయొక్కపాలు పైత్యహరమనియుం గూడ చెప్పఁబడినది. ఎఱ్ఱ ఆవుపాలు- కఫము హరించునవియని చెప్పఁబడినది. తెల్లఆవుపాలు- బలకరము, కొద్దిగ గురుత్వము, ధాతుపుష్టిచేయును, విరేచనము జేయును. చారల (మచ్చల) ఆవుపాలు- వాతమును, పైత్యమును హరించి వీర్యవృద్ధిని ఇంచుక కఫముజేయును. ఉదరరోగముల కనుకూలించును, చలువజేయును, త్రిదోషముల హరించును. నిడుపుకొమ్ముల ఆవుపాలు- హృదయమునకు బలమిచ్చి ధాతుక్షీణము గలవారికి, వృద్ధులకు పథ్యమైయుండును. కొమ్ములు లేని బోడియావు పాలు- వీర్యవృద్ధికరము, వాతమును, పైత్యమును శమింపఁజేయును; బలముగల్గించును, పీనసరోగముం దెచ్చును. మొదటియీత ఆవుపాలు- బలకరమై పైత్యశాంతి నొనర్చును. రెండవయీత ఆవుపాలు- వాతహరము. మూడవయీత ఆవుపాలు- శ్లేష్మవాతముల నడంచును. నాల్గవయీత ఆవుపాలు- త్రిదోషహరము. ఐదవయీత ఆవుపాలు- త్రిదోషములం జేయుననియు, పిదప యీతల ఆవులపాలు వర్జనీయములనియుం జెప్పఁబడినది. లేగటిఆవులపాలు వాతముగల్గించుననియు, తరిపి ఆవులపాలు కాకజేయును; వాతముహరించి గురుత్వముగ నుండుననియుం జెప్పఁబడినది. మఱియుం దెలికపిండి విస్తారము తినిన ఆవుపాలు చిక్కగ నుండును. అవి గురుత్వముగనుండి

శూల బుట్టించును. కఫము జేయును. ప్రత్తి గింజలు విస్తారము దినిన ఆవుపాలనుండి ఎక్కువ వెన్నవచ్చును. ఆవుపాలు వాతముజేసి అపథ్యమై యుండును. ఎండుగడ్డిమేసిన ఆవుపాలు త్రిదోషహారమనియు, పచ్చిగడ్డి విస్తారముమేసిన ఆవుపాలు దోషరహితమనియుం జెప్పఁబడినది. ఎండుగడ్డికన్న పచ్చిగడ్డి ఎక్కువ మేసిన ఆవులు చాల పాలిచ్చును. జనుముమేసిన ఆవుల పాలు బలకరము, వాతకరములై యుండును. కుడితి విస్తారముద్రావెడి ఆవుల పాలు పడిసెముగల్గించి దోషకరమై యుండి, అరుచి గల్గించునని ఆయుర్వేదవైద్యవిధానమునఁ జెప్పఁబడినది.

ఆవులింత — (Yawning) మనకు మనస్సువ్యాపారమునం దలసటగల్గి కొంత మనోవిశ్రాంతి యవసరమగుతరి మనము పీల్చు ఊపిరి కొంత తగ్గి నడచుట ప్రారంభించును. ఇది శరీరమునందలి యలసట కాకున్నను మనసునం దలసటకల్గిన ఫలితము. అట్లు సన్నముగ గల్గిన యూపిరివలన కొంచెము కొంచెముగ గాలిలోనికేగుచు, బయటకు విడువబడుచు (ఉశ్వాసనిశ్వాసములు గలిగియు) నుండును. ఇటుల లోనికేగు కొంచెముగాలినుండి లోని పరిశుభ్రత కవసరమగు ఆక్సిజెన్ (Oxygen) చాలినంత సంభవించక కొంతతగ్గుటను లోన పరిశుభ్రతకువలసినంత కుదరక ఊపిరితిత్తులకడ కొంత అవిశ్రాంతి తటస్థించును. అప్పుడు మనకు బద్ధకము గల్గును. పిదప అచిరకాలమున ఆక్సిజెన్‌యొక్క అవసరము ఎక్కువయగును. దానితో ఊపిరితిత్తులు వాటంతట అవే తెఱచికొన నారంభించును. ఇది ఎక్కువగాలి నాశించియె.

ఈ అక్కరను పీల్చు ఊపిరి పూర్తిచేయజాలదు. అది దానిప్రమాణము (Capacity) మట్టునకే లోనికిం గాలిని పంపగలదు. ఇంకను అత్తరుణమున అలికచే నూపిరియు బలముగ పనిచేయక సన్నగిలియుంట అసలే జరుగదు. కాన నోరు తెఱచికొని కొంత బలాత్కారముగ గాలిలోనికేగుటయు, అందునుండి ఎక్కువగా ఆక్సిజెన్ లోన గల్గుటయు జరగును. దీనినే ఆవులింత యందురు. మనోవిశ్రాంతికి నిద్ర యవసరముగాన నిదురకు అంతరమున ఉన్ముఖులమై యుందుము. ఆవులింతలు నిద్రకు చిహ్నము లని తలంతుము.

ఆవులూ ఆవులూ కలహించి లేగలకాళ్లు విరగద్రొక్కినట్లు — ఆంధ్రలోకోక్తి

ఆవేటి — ఈమాట యెట్లేర్పడినదో సరిగా తెలియరాకున్నది. ఆషాఢమాసమున పౌర్ణమికి ఆవేటిపౌర్ణమియనియు, అమావాస్యకు ఆవేటిఅమావాస్య యనియు ఆంధ్రదేశపుసీమలలో కొన్నిటియందు వాడుట కలదు.

ఆవేశము — ఆవేశము మనస్సునకుం గలుగునది. కలుగగనే బుద్ధికి అపరిమితమగు బలము ప్రచారమును గల్గి విజృంభించ శరీరము మనోబుద్ధుల స్వాధీనముగనుండి సాహసకార్యము లొనర్పగలుగును. ఈ ఆవేశ మనేక తెరంగులు. కలహసంబంధమునం గలుగు నావేశమునకు వీరావేశ మందురు. భక్తిసంబంధావేశమున అనన్యవృత్తి మైగ్రమ్మును. దైవసంబంధమగు ఆవేశమున మతగ్రంథరచనలు మున్ముందు జరుగగల లేక సంభవింపఁగల సంగతులం దెల్పుట (ప్రవచించుట) మొదలగునవి సంభవించెడిని.

మహమ్మదుదేశికుఁడు ఖురానును జెబ్రెయిల్ వలన గ్రహించి తెలుపుట ఆవేశయుక్త మని చెప్పఁబడినది. క్రీస్తుప్రభువు కొన్ని భవిష్యత్తులను నుడువుటయు నొకవిధమగు ఆవేశయుతమే. దాసురాండ్రు శివమాడి ప్రవచించుట ఆవేశ

సంబంధమే. దుఃఖభరమున శపించుట, కోపమున తిట్టుట, ప్రేమతో దీవించుటయు, ఆవేశసంబంధములే. మద్యపానజన్యమగు నిషావికార మావేశమువలె యొక్కొకనియందుఁ గన్పించినను ఆవేశము కానేరదు.

ఆశ కంతమూ లేదు, నిరాశ కాదీ లేదు — ఆంధ్రలోకోక్తి.

ఆశ బోధించునది, అవమానము బాధించునది — ఆంధ్రలోకోక్తి.

ఆశాపురీదేవిక్షేత్రము — పాంచాల దేశమున కోట్కాంగ్రాపురమునకు నైఋతిదిక్కున 3౦ మైళ్ళ దూరమునంగల బైజనాద్ నకు నైఋతిదిశగా పండ్రెండుమైళ్ల దూరమున నొక ఎత్తగు కొండపైఁగల దేవస్థానము. ఆశాపురీదేవి దేశప్రసిద్ధమైనశక్తి. (త్రిగర్తదేశము చూడుఁడు).

ఆశామోదకతృప్తన్యాయము — మిఠాయి యిచ్చి సంతోషపెట్టి పంపుట కర్థము అసలుకార్యము చేయుట కిష్టములేక, ఆదరణ తియ్యనిమాటలతోఁ దృప్తిపర్చుటయని భావము.

ఆశాయా దాసాయేతే దాసాస్సర్వస్య లోకస్య ఆశా దాసీయేషాం తేషాం దాసాయతేలోకఃన్యాయము లోకములో నాశాపాశమునకు లోనైన దుర్బుద్ధిగలవారి కిట్టి దురవస్థ కల్పింపఁబడగలదనుటకీన్యాయమును వాడుచుందురు.

ఆశావళము — ఆశావల్, ఎస్సబాల్ లేక ఆశాపల్లిగా నానాఁటికి మారి మహమ్మదీయుల కాలమున అహమ్మదాబాద్ అయిపోయెను. నేటికిని అట్లేయున్నది. ఘూర్జరదేశపుకొనను సబరీమతీ (ఇప్పటి సబర్మతీ) నదీతీరము.

ఆశిల గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఆశీర్ఘడ్ — అశ్వత్థామగిరి చూడుఁడు.

ఆశుకారసన్నిపాతము — సన్నిపాత దోషము చూడుఁడు.

ఆశ్చర్యార్థకచిహ్నము — Note of Exclamation. ఇది యాంగ్ల భాషాసాంగత్యమున నాంధ్రభాషలోనికిం దెచ్చుకొనిన గురుతు (!). ఆశ్చర్యముం గల్గించు సంగతిని వివరింపనీ గురుతు నిడుదురు.

ఆశ్మన్వతీనది — దీనింగూర్చి ఋగ్వేదమున ప్రశంసింప బడినది. దీనిని గ్రీకులాశ్వన్నదియనిరి.

ఆశ్రమచతుష్టయము ౧. బ్రహ్మచర్యాశ్రమము- ఉపనయనమై వివాహము కాక పూర్వము. ౨. గార్హస్థ్యము- వివాహామై భార్య పిల్లలతో నింట కాపురమొనర్చు ఆశ్రమము. 3. వానప్రస్థము- భార్యంగూడి గాని, తానొక్కఁడే గాని విజనప్రదేశమున తపమొనర్చు ఆశ్రమము. ౪. సన్యాసము- సర్వమును త్యజించి (విరాగియై) తురీయాశ్రమమున గృహస్థు లిండ్ల భిక్షయొనర్చుచు దినములు గడపుచు ముక్తిం గాంక్షించుచుండు ఆశ్రమము. ఈసన్యాసమున చతుర్విధాభ్యాసములు కలవు. ౧. హంస, ౨. పరమహంస, 3. బహూదక, ౪. కుటీచక సన్యాసములు.

ఆత్రితుఁడు — అత్రిసంతతి. చంద్రవంశ క్షత్రియుఁడు. కుమాళ్లు పాండ్యుఁడు, చోళుఁడు, కేరళుఁడు అనువారలు. వారలు వేఱ్వేఱు వంశములకుమూలపురుషులైరి. మఱియు పాండ్య, చోళ, కేరళదేశములు వారిపేరుల బరగుచున్నవి. వారు ముగ్గురును భూపతులే.

ఆశ్లేష నక్షత్రము — ఆకసమున సర్పాకారముగఁ గానిపించు ఆరునక్షత్రముల

సముదాయము. జ్యోతిష గ్రంథములందు దీనికి అహిః, ఉరగః, సర్పః, భుజంగః వ్యాళసంజ్ఞకః, సార్పః అనుపదములను పర్యాయపదములుగ వాడియున్నారు. దీనికి ఆదిశేషుండధిదేవత యనియు, రాక్షసగణ నక్షత్రమనియు, అధో ముఖము, స్త్రీస్వభావము గలదియనియు, పిల్లి, చిట్టికుర్విపక్షి, పొన్నచెట్టు ఈనక్షత్రసంబంధము లనియు, ప్రవేశించిన ముప్పదిరెండు ఘటికలపై త్యాజ్యమ (విషఘటికల) నియు, ఏబదియారు ఘటికలపై నమృతమనియు, దారుణస్వభావ నక్షత్రమనియుఁ జెప్పఁబడినది.

ఆశ్వలాయనఋషి — ఆశ్వలాయన సూత్రకర్త. ఇది ఋగ్వేద కర్మల ధర్మములం గూర్చి వివరించు గ్రంథము.

ఆశ్వలాయన గోత్రము — కుశిక గణము, భరద్వాజ ఉపగణము, వసిష్ఠ గణము చూడుఁడు.

ఆశ్వసగోత్రము — ఆర్ష్టిషేణగణము చూడుఁడు.

ఆస్నీళ్లు — టోల్సు చూడుడు.

ఆషాఢభూతిగాడు — అగునని తలంచి ప్రయత్నించుచున్న కార్యమునకు నడ్డముగ సిద్ధమై భంగమొనర్పఁ బనిచేసెడివాని నాషాఢభూతిగాడని యందురు. ఇది పంచతంత్ర ప్రసిద్ధము.

ఆషాఢవాతే చలతి ద్విపేంద్రే చక్రీవతోవారిధి రేవకాష్టా ఇతిన్యాయము — ఆషాఢమాసపు వానగాలికి (అనగా గాలివానకు) ఏనుఁగులు సైతము పరు గెత్తుచుండ, కట్టెపుల్ల సముద్రముం జేరవలసినదే గాని దిక్కేమిటి? ఇది "మహాగజాః పలాయంతే మశకానాంతుకాగతి రితిన్యాయము". ఏనుఁగులు పారిపోతూంటే దోమలకు దిక్కేమిటి ? సామెతకు నిట్టియర్థమే.

ఆష్ వెడ్నెస్‌డే (Ash Wednesday)- బుధవారము క్రైస్తవమత పర్వదినము. లెంటు పండుగదినములలో నాదిదినము. రోమన్కాథలిక్కు క్రైస్తవదేవాలయములలో దీని నాచరించుచురు. ఆ దినమున తలపై బూడిదనించుక పులుముకొనుట యాచారమట.

ఆసదీవతి — ఇదియొక ప్రదేశము. ఈ ప్రదేశమును పోల్చుటకును, గుర్తించుటకును (అనగా యిప్పటి హిందూదేశపు భూగోళపటమున Locate చేయుటకు) పరిశోధకు లింకను ప్రయత్నములు సలుపుచునే యున్నారు. స్థల నిర్దేశ మిప్పటికింకను చేయఁజాలకున్నను, పురాణములననుసరించి తత్ప్రదేశప్రాముఖ్యతమాత్రము తెలుపఁగలము. ఎట్లన, జనమేజయుఁడు 'ఆసందీవత'యనుప్రదేశమున ధాన్యముందినుచున్నట్టియు, లలాటమున బంగరు పట్ట (శ్వేతలాంఛనము) కలిగినట్టియు, పుష్పమాలవలె, దేహమును వ్యాపింపఁజేసి నడచునట్టియు, బలముకలిగి యాగమున కర్హమైనట్టిదియు నగు గుఱ్ఱమును దేవతలకొఱకు బంధించెను. కవషుని పుత్రుఁడగు తురుఁడు, పరీక్షిత్పుత్రుఁడగు జనమేజయునకు మహాభిషేకము సేయుతరి పైవాక్యములు వచియించెను.

ఆసన గండమాల — గండమాల చూడుఁడు.

ఆసన (నిరీక్షించు) గుణము — రాజనీతియందలి షడ్గుణములలో నొకటి. షడ్గుణములు లేక షడ్గుణైశ్వర్యములు చూడుఁడు.

ఆసంసారం జగత్యస్మిన్నేకా నిత్యాహి అనిత్యతా — ఇదిసంస్కృతభాషయందలి లోకోక్తి. ఈ జగమున సంసారివై యున్నంత

కాలము, అనిత్యతయే నిత్యమై (ఎప్పుడు సిద్ధమై) యుండునని భావము.

ఆసనములు — యోగశాస్త్రమున కూర్చుండువిధానమునకు నాసనమని పేరు. ఆసనమనిన కూర్చుండుటకైనది యనియర్థము. శ్వేత యోగి మొదలుగాఁగల ఆదిమయోగవేత్తలు ఎనుబదినాల్గులక్షల యోగాసనములు కలవనిరట; కాని, పాతంజలియోగసూత్రములందు ఎనుబది యూరు పేర్కొనఁబడినవి. మఱియు నందు రెండు ఆసనము లుపయోగానర్హములై యపాయకరములుగనుంట ఎనుబదినాల్గు వాడఁబడుచు నేఁటికి నభ్యసింపఁ బడుచున్నవి. నిద్రయు, ఆలస్యము మొదలగు కొన్ని యోగాభ్యాసమునకు నాటంకములైయుంట వానికి యోగాంతరాయములని పేరుకలదు. మఱియు రోగములును యోగాంతరాయములే. కాన నిద్రాలస్యాదులం జయించుట యెంతముఖ్యమో యోగసాధనమునకు రోగములంజయించి యారోగ్యము స్థిరపడఁజేయుటయు నంతముఖ్యమే. కాన వానింజయించుటయే కాక యోగసాధనమైన ప్రాణవాయువును సుషుమ్నా నాడియందు ప్రసరింపఁజేయ నీయోగాసనములు సాధకములని యోగశాస్త్రమున చెప్పఁబడినది. నాగరాజగు అనంతుఁడు యోగాసనవిధానములకు ఆదిమ దేశికుఁడని యోగులు, యోగాభ్యాస మొనర్చువారును, అభ్యాసమునకుముందు "ఫణిభ్రాజత్ఫణాసహస్రవిధృత విశ్వంభరామండలాయానంతాయ నాగరాజాయనమః" అని యాదిశేషుని స్మరించి నమస్కరించుచురు. సుప్రసిద్ధులగు యోగశాస్త్రవేత్తలు ఆసనవిధానమునందు సవ్యాపసవ్యముగ మార్చుచు ఆసనములు వేయవచ్చునని నుడివియుండిరి. అది ప్రచారమందియు వాడుకయందుండుట కాననగును.

ఇకను యోగాభ్యాసమునఁ బరిపూర్ణులును, అనుభవైకవిదులు నగు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ బ్రహ్మానంద సరస్వతీయతీంద్రులు యోగాసనవిధు లభ్యసించుతరి "ఆసనవిధులందు శిరస్సు నెట్లుంచునదియు చెప్పఁబడనిచో స్వాధీనమగునేని జాలంధరము యోగ్యమనియు, దృష్టి నియమము చెప్పఁబడనిచో స్వాధీనమగునేని భ్రూమధ్యముననిల్పుట యోగ్యమనియు, చేతు లెట్లుంచవలసినది చెప్పఁబడనిచో సిద్ధాసనమునందువలె నుంచుట యోగ్యమనియు, చేతులచే నడుమునైనను పట్టుకొమ్మని చెప్పఁబడనిచో బొటనవ్రేలుతర్జని కల్పిపట్టుట యోగ్యమనియు నుడివియున్నారు.

ఆసనములు ఎనుబదినాల్గు; వానివివరములు :- ౧. సిద్ధాసనము; వజ్రాసనము, గుప్తాసనము, ముక్తాసనము, సంబంధాసనములు. ౨ పద్మాసనము; బద్ధపద్మాసనము, లఘుపద్మాసనము, ౩. దృఢాసనము, ౪. వీరాసనము; ప్రకారాంతవీరాసనము, ౫. పవనముక్తాసనము, ౬. వామపాదపవనముక్తాసనము, ౭. ధీరాసనము, ౮. దక్షిణపాదపవనముక్తాసనము, ౯. శ్వానగమనాసనము; దక్షిణశ్వానగమనాసనము, వామశ్వానగమనాసనము, ౧౦. పశ్చిమతానాసనము, ౧౧. వాతాయనాసనము, ౧౨. మయూరాసనము, ౧౩. మత్స్యేంద్రాసనము; ప్రకారాంతమత్స్యేంద్రాసనము, ౧౪. కుక్కుటాసనము, ౧౫. గోరక్షాసనము, ౧౬. భద్రాసనము, ౧౭. ఊర్ధ్వపద్మాసనము, ౧౮. అర్ధపాదాసనము, ౧౯. పూర్ణపాదాసనము, ౨౦. దక్షిణాసనము, ౨౧. శవాసనము; దండాసనము, అధ్వాసనము, ౨౨. వామదక్షిణపాదాసనము, ౨౩. ధనురాసనము, ౨౪. ద్విపాదశిరాసనము; ప్రకారాంతరద్విపాదశిరాసనము, వామపాదశిరాసనము, దక్షిణపాదశిరాసనము, ౨౫. స్థిరాసనము, ౨౬. వృక్షాస

సనము, ౨౭. చక్రాసనము, ౨౮. తాడాసనము, ౨౯. దక్షిణచతుర్థాంశపాదాసనము, ౩౦. ఊర్ధ్వధనుషాసనము, ౩౧. వామసిద్ధాసనము; దక్షిణసిద్ధాసనము, ౩౨. స్వస్తికాసనము, ౩౩. వివేకాసనము; స్థితివివేకాసనము, ౩౪. తర్కాసనము, పూర్వతర్కాసనము, వామతర్కాసనము, దక్షిణతర్కాసనము, ౩౫. విశ్వాశాసనము, ౩౬. అర్ధకూర్మాసనము, ౩౭. గరుడాసనము; ప్రకాంతగరుడాసనము, ౩౮. సింహాసనము, ౩౯. త్రికోణాసనము (దక్షిణ); వామత్రికోణాసనము, ౪౦. ప్రార్థనాసనము, ౪౧. పాదత్రికోణాసనము; వామపాదత్రికోణాసనము, దక్షిణపాదత్రికోణాసనము, పూర్ణపాదత్రికోణాసనము, ౪౨. భుజాసనము (వామ); దక్షిణభుజాసనము, ౪౩. హస్తాభయంకరాసనము; దక్షిణహస్తాభయంకరాసనము, వామహస్తాభయంకరాసనము, ౪౪ (వామ) అంగుష్ఠాసనము, ఏకపాదాంగుష్ఠాసనము, ౪౫. ఉత్కటాసనము, ౪౬. జ్యేష్టికాసనము, ౪౭. వామార్ధపాదాసనము, దక్షిణార్ధపాదాసనము, ౪౮. హస్తభుజాసనము, ౪౯. వామవక్రాసనము, ౫౦. వామజాన్వాసనము, దక్షిణజాన్వాసనము, ౫౧. శాఖాసనము; వామశాఖాసనము, దక్షిణశాఖాసనము, ౫౨. త్రిస్తంభాసనము, ౫౩. పాద అపాన గమనాసనము; వామపాద అపాన గమనాసనము, దక్షిణపాద అపాన గమనాసనము, ౫౪. హస్త చతుష్కోణాసనము; వామహస్త చతుష్కోణ, దక్షిణహస్తచతుష్కోణ, ౫౫. కూర్మాసనము (గోముఖాసనము), ౫౬. గర్భాసనము, (ఉత్తాన కూర్మాసనమనియు పేరు), ౫౭. ఏకపాద వృషాసనము, ౫౮. ముక్తహస్త వృషాసనము, ౫౯. ద్విపాద పార్శ్వాసనము, ౬౦. కందపీడాసనము, ౬౧. ప్రౌఢపాదాసనము, ౬౨. ఉపధానాసనము, ౬౩. ఊర్ధ్వ సంయుక్తపాదాసనము, ౬౪. అర్ధశవాసనము, ౬౫. అపానాసనము, ౬౬. యోన్యాసనము, ౬౭. మండూకాసనము, ౬౮. పర్వతాసనము, ౬౯. శలభాసనము, ౭౦. కోకిలాసనము, ౭౧. లోలాసనము, ౭౨. ఉత్తమాంగాసనము, ౭౩. ఉష్ట్రాసనము, ౭౪. హంసాసనము, ౭౫. ప్రాణాసనము, ౭౬. కార్ముకాసనము, ౭౭. ఆనంద మందిరాసనము, ౭౮. ఖంజనాసనము, ౭౯. గ్రంథిభేదనాసనము, ౮౦. సర్వాంగాసనము, ౮౧. సమానాసనము, ౮౨. భుజంగాసనము, ౮౩. పవనాసనము, ౮౪. మత్స్యాసనము. అష్టాంగ యోగములు చూడుడు.

ఆసఫ్ (Asaph) హెబ్రూపేరు- కలియువాఁడని యర్థము. పురుషనామము. మహమ్మదీయులందు ప్రచారమందియున్నది. క్రైస్తవనామములు చూడుడు.

ఆసా — (Asa) హెబ్రూపేరు- వైద్యుఁడని యర్థము. పురుషనామము. క్రైస్తవనామములు చూడుడు.

ఆసాముదేశము — ఇండియాలోనిది. (కామరూపదేశము చూడుడు). అహోం వంశనృపాలపాలితమై మధ్యకాలములందు (అనగా కామరూపదేశమను పేరు మాసినపిదప) అహోంస్వామ్యమని పేరం బరగుచు రానురాను ఆంగ్లోచ్ఛారణవిధికి లోనై ఆసామనం బరగుచున్నది. బంగాళాక్రాంతముగనుండి క్రీ. శ. ౧౮౭౪ లో వేఱుచేయఁబడినది. పిదప సిల్హెట్టుమండల మిందుఁ జేర్పఁబడినది. ౪౦,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యము. జనసంఖ్య చాల తక్కువ. బర్మాదేశమున కిది యొట్లో చేరియుండి వారినుండి క్రీ. శ. ౧౮౨౪ లో బ్రిటీషువారి యధీనమైనది. సగటున మైలునకు ౧౧౨ గురు జనులు గలరని లెక్కింపఁబడినది. ఉత్తరదక్షిణ ప్రదేశములు కొండలు,

మయములు. తక్కిన వ్యవసాయానుకూలప్రదేశ ములకు బ్రహ్మపుత్రానది నీరవ్వారిగ ప్రవహించును. రాక్షసబొగ్గుగనులు దేశమునందుఁ గలవు.

ఆసాముదేశమున వరి విస్తారము పంట కలదు. తేయాకుతోటల కీదేశము పేరందినది. ఇండియా దేశమున మొదటి తేయాకుతోట యిటనే నాటఁబడినటుల చెప్పఁబడినది. ఆసాముదేశము ౧. గోఅల్పారాజిల్లా, ౨. కామరూపజిల్లా, 3. డర్రాంగుజల్లా, ౪. నొగాంగుజల్లా, ౫.శిబ్సాగరు (శివసాగరము) జిల్లా, ౬. లకింపూర్ (లక్ష్మీపురపు) జిల్లా యని ఆరు జిల్లాలుగ విభజింపఁబడినది.

కామరూపజిల్లాలోని గౌహాతిపురము ప్రధాన పట్టణము. బ్రహ్మపుత్రానదీతీరము. ఈప్రాంతముననే తొల్లింటి కామరూపదేశపు రాజధానిగ నుండిన ప్రాజ్యోతిషపురము పాడు కాననయ్యెడిని. ఇది చాల చిన్నపట్టణము. శిబ్సాగరు జిల్లాలోని శిబ్సాగరు పురము తేయాకు తోటల సీమయందు నడుమగా నున్నది. తేయాకు వర్తకము జరుగుతావు. డిబ్రుఘర్ పురము- బ్రహ్మపుత్రా నదిలో పొగయోడలు పోఁదగిన లోతుమార్గముకడనున్న రేవు. షిల్లాంగుపురము పర్వతముపై నున్నది. ఇచటి కాసియాపర్వతములు ౬,౪౫౦ అడుగుల ఎత్తుగలవి. చిర్రాపుంజి- ప్రపంచమున నెక్కువవర్షములు కురియుతావని పేరందినది. (చూడుఁడు). కాశియాపర్వతములకు దక్షిణప్రదేశమున సిల్హెట్పురము బంగాళీలున్నతావు. ఈప్రాంతమున నారింజపండ్లు (ప్రశస్తమైనవి) పేరందినవి. సిల్హెటు సురమా నదీతీరము- సురమానదిని స్వదేశస్థులు బరాకునద్ది యనియు నందురు. ఇది మెగ్నానదియందు సంగమించును. సిల్హెటునకు తూర్పుననున్న కాఛారుసీమ తేయాకుతోటలకు పేరందినది. ఇందు సిల్చారు పురము ప్రధానస్థానము. తొల్లింట చీనా దేశమునుండి ఇంగ్లాండున కెగుమతిచేయఁబడుచుండిన తేయాకు యిప్పుడు అస్సాముదేశము నుండియు, సింహళమునుండియు నెగుమతి యగుచున్నది.

ఆసియాఖండము — (Asia). ఇది చాల గొప్ప భూఖండము. ప్రపంచమందలి భూభాగమున నిది మూడవ వంతని చెప్పఁబడినది. సూయజుకాల్వయె లేకుండిన నిది ఆఫ్రికాతోఁ గలసియుండిన ఖండమే. ఐరోపాతోఁ గలసియె యున్నది.

ఇందలి కాస్పియను సముద్రము ప్రపంచమున నెక్కువ పెద్దదియగు నుప్పునీటి సరస్సు. దానికిం దూర్పుగానున్న దిఅరాల్సముద్రము. బైకాల్సరస్సు సైబీరియాలో దక్షిణ భాగమందున్నది. ఇది ఆసియా ఖండమునఁ బెద్దతీయనీటి సరస్సు. అరాల్సముద్రమునకుం దూర్పున బాల్కాషు సరస్సు, దానికిఁ దక్షిణమున ఇస్సిక్కుల్సరస్సు, పారశీకదేశమున ఉరుమియా సరస్సు, వాన్సరస్సు, తుస్జోల్సరస్సు, పాలస్తీనా దేశములోని డెడ్సి, గలిలియో సరస్సులు, టిబెట్టుదేశములోని మానసరోవరము, రావణహ్రద (రఖస్తల్సర) ము, కాశ్మీరదేశములోని డాల్ (లేకు) సరస్సు, మొదలగునవి చెప్పఁదగిన సరస్సులు.

ఉత్తరభాగములు శీతలములుగను, దక్షిణ భాగములు వేడిగను ఉండును. ఆర్కిటిక్కు- సముద్ర ప్రాంతముల నతిశీతలమై యుండును. ఆసియా ఖండమున సర్వలోహములు, రాక్షస బొగ్గు, గనులందు దొరకుచున్నవి. చీనాయందు, ఇండియాయందు జనబాహుళ్యము మధికముగా నున్నది. ప్రపంచమున గొప్ప మతము లాసియా యందే జనించినవి. క్రైస్తవ మతము, బౌద్ధ మతము, మహమ్మదీయ మతము మొదలగున

వన్నియు నీఖండమునందలివే. జరథుస్త్ర మతము, హిందూ మతములు నిందలివె యైయున్నవి.

ఆసియాఖండమున పరిపాలనాభేదముచే రాజ్యములుగఁ జెప్పఁబడినవి కలవు. అవి ౧. ఇండియాదేశము, ౨. సింహళద్వీపము, ౩. ఆర్మీనియా, ౪. బర్మాదేశము, ౫. సయామదేశము, ౬. మలయాదేశము, ౭. స్ట్రెయిట్సు సెటిల్మెంట్సు, ౮. చీనాదేశము, ౯. రష్యాతురుష్కస్థానము, ౧౦. మధ్యతురుష్కస్థానము, ౧౧. చీనాతురుష్కస్థానము, ౧౨. కొరియాదేశము, ౧౩. జపానుదేశము, ౧౪. సైబీరియాదేశము, ౧౫. ట్రాన్సుకాకాసియన్ ప్రొవిన్సు, ౧౬. ఆఫ్ఘనుస్థానము, ౧౭. బెలూచిస్థానము, ౧౮. ఏష్యాటిక్కుటర్కీ (ఏష్యామైనరు, సిరియాదేశము, పాలస్తినాదేశము కలసి), ౧౯. పారశీకదేశము, ౨౦. అరేబియాదేశము, ౨౧. ఇరాకరాబ్, ౨౨. మెసపొటేమియాదేశము. (ఇండియాయందనేకదేశములున్నవి. చీనాయందు మంచూరియా మంగోలియా, చీనా, టిబెట్టులు కలవు). వానిని వేఱ్వేఱు తావులందుఁ గాంచనగును.

ఆసియామైనరు — చిన్న ఆసియా యనంబడును. ఏష్యామైనరు చూడుఁడు.

ఆసీమకృష్ణుఁడు — పాండవసంతతి క్షత్రియుఁడు. తండ్రి అశ్వమేధజుఁడు. పితామహుఁడు సహస్రానీకుఁడు. పుత్రుఁడు నిమి లేక నేమిచక్రుఁడు.

ఆసుపత్రి (Hospital) — రోగులకు, గాయములు తగిలినవారికి వైద్యసహాయమిచ్చు సంస్థ. భరతదేశపు వైద్యశాలల పద్ధతిని గాక, ఆసుపత్రులు ఐరోపాదేశములందు ఏర్పాటులను గాంచిన విధములు వేఱుగనున్నవి. ఇందు రోగపరిశీలన, ఔషధములిచ్చుట, అవసరమగునేని శస్త్రవైద్యము మొదలగునవి జరుపఁబడుచుండును. ఈఆసుపత్రులందు తఱచుగ నాంగ్లవైద్యవిధానమే నడచుచుండును. కలకత్తాయందు హోమియోపతి వైద్యశాల లీపద్ధతినే నడుపఁబడుచున్నవి. ఆంధ్రదేశమునను, అరవదేశమునను ఆయుర్వేద వైద్యవిధానమునను, అగస్త్యవైద్య విధానమునను, సిద్ధవైద్యవిధానమునను, కొన్ని ఆసుపత్రులు నడుపఁబడుచున్నవి. ఆసుపత్రి వైద్యశాలకుఁ బ్రత్యామ్నాయముగ నేర్పడినదనియు, ఆపనినే చేయుచుండుననియు నెఱుంగవలయును.

ఆస్ట్రలేషియా — ఇది ఓసినియాయందలి ద్వీపసమూహములలో నొక ద్వీపసమూహము. స్వదేశీభాషయందు దక్షిణపు ఆసియా యని యర్థమట. ఇందు ఆస్ట్రేలియా, టాస్మేనియా, న్యూజీలాండు అను మూఁడు పెద్ద ద్వీపములును, వానికిఁ జెందిన యితర చిన్నద్వీపములు మూఁడుభాగములుగ నెన్నంబడుచున్నవి. ఈ మూఁడుభాగముల నాయాతావులందుఁ జూడనగును.

ఆస్ట్రిచ్ — నిప్పుకోడి చూడుఁడు.

ఆస్ట్రియాదేశము — ఐరోపాఖండమున ఆస్ట్రియా హంగేరీ యనంబడుచున్న సంయుక్తదేశము. (హంగేరీ వేఱుగ వివరింపఁబడినది చూడుఁడు). ఆస్ట్రియా యన తూర్పుదేశమని యర్థము. అనగా తొల్లింటి కాలపు Charlemagn చక్రవర్తిరాజ్యమున తూర్పుదేశ మని యరథము. ఆస్ట్రియా హంగేరీలు కల్సి ౪,౫౩,౦౦,౦౦౦ చతురపుమైళ్ల వైశాల్యమని చెప్పఁబడినది. చాల చిన్నప్రదేశము ఏడ్రియాటిక్కుసముద్రము నంటియున్నది. కాని దీనికి సముద్ర మధికముగా లేదు. కొన్ని ద్వీపములును కలవు. తూర్పుప్రదేశము సమతలము, బొహిమియాపీఠభూమి. అది వాయువ్యదేశయం దున్నది. దీనిజుట్టి పర్వతములు కలవు.

కార్పేతియను పర్వతము లర్ధచంద్రాకారముగ నుండును. ఇవి ఆస్ట్రియాపోలండులను హంగేరీ నుండి వేఱుచేయుచున్నవి. రహేటి యను పర్వతములు ఆల్ప్సుపర్వత సంబంధములు. వీనిని నారిక్కాల్ప్సు అనియు నందురు. ఓరట్లర్స్పిట్జి శిఖరము పశ్చిమపుహద్దున నున్నది. ౧౨,౭౪౫ అడుగుల ఎత్తుకలది. డాన్యూబు నది, అందుఁ గలియు నుపనదులు మధ్యగుండా ప్రవహించును. ఉత్తరదిశను నీస్టరునది, విశ్చులానది, ఎల్బనది ప్రవహించుచున్నవి. డాన్యూబునది ఆస్ట్రియా హంగేరీదేశము నుండి అవ్వలకేగు తావున దగ్గరగనె యుండు రెండు కొండలనడుమనుండి నడచును. దీనికి వెరస్గేటు అని పేరిడియున్నారు. పశ్చిమదిక్కున కోర్నియోలా యనంబడుతావున నొక లోతైన గుహయు, దానియందు అంతర్వాహిని యగు నొక నదీప్రవాహమును, ఒక అగాధమగు సరస్సును కలవు. అవివింతగొల్పెడిని.

ఆస్ట్రియా హంగేరీదేశమధ్యమున బాలాటర్నను పేరుగల సరస్సు కలదు. దీనిని ప్లాటేన్సీ అనియు నదుచుందురు. ఆస్ట్రియాదేశమున వెండి బంగారము లధికముగా గనులందు దొరకుచున్నవి. రాగి, ఇనుము, సీసము, రాక్షసబొగ్గు, పాదరసము పలుతావుల లభించుచున్నవి. క్రాకో దగ్గరనున్న సైంధవలవణపు గనులు లోకప్రసిద్ధములు. హంగేరీదేశమున ఓపల్ అనఁబడు రత్నములు లభించుచున్నవి. గోధుమలు ధాన్యములు, బార్లీ, ఓట్లు, జొన్న, నారచెట్లు ద్రాక్షతోటలు, ఆలివ్ తోటలు దేశమున చక్కగ పైరగుచున్నవి. రైధాన్యము బంగాళాదుంపలు, ఫలించెడిని. దేశమున నాల్గవవంతు అడవులు కలవు. ఆస్ట్రియాయందు జర్మనులసంతతివారు విస్తారము కలరు. వారు మాట్లాడు భాషయు జర్మనుభాషయె. హంగేరీయందు మ్యాగ్యారు జాతివారు విస్తారము కలరు. (వీరిం గూర్చి హంగేరీదేశము చూడుఁడు). స్లావోనియన్ జాతులు, హంగేరియాజాతి, రుమేనియన్ జాతివారును వేఱ్వేఱు భాషలు మాట్లాడువారు కలరు. ఇందు స్లావోనియన్సు జనాభాయందు సగముమంది కలరనియు, నాల్గవవంతు జర్మను సంతతివా రనియు చెప్పఁబడినది. జర్మనుజాతి విద్యాధికులును పలుకుబడికలవారు నని యందురు. యూదులు కొందఱును, జిప్సీజాతివారు (దేశదిమ్మరులు) లు తర్చు గానఁబడుచుందురు. దేశమున ౧౭ భాషలు వాడుకయం దున్నవందురు. మాగ్యారు తెగవారు వ్యవసాయికులు. నిమ్రోదుచక్రవర్తి సంబంధులని యనుచున్నారు. జిప్సీలు సంగీతప్రియులు; నాట్యకళావినోదులు, పురుషులు కమ్మరముపనిని, గుఱ్ఱములవర్తకమును చౌర్యమును చేయుచుందురట.

దేశమున వర్తకముకన్న వ్యవసాయమధికముగ నున్నది. లినెనుబట్ట, ఉన్నిబట్ట, నూలుబట్టల నేత కొందఱికి జీవనవృత్తియైయున్నది. ప్రజలు క్రైస్తవులు. ప్రభుత్వము రిపబ్లిక్కు (ప్రజాప్రభుత్వము). ఆస్ట్రియాదేశము, హంగేరీదేశము వేఱ్వేఱు చిత్రములం గల్గియున్నవి. దేని చట్టముల నదియే నిర్మించుకొనుచు రక్షణార్థమైక్యతంగల్గియున్నవి.

ఆస్ట్రియాదేశము- ఇది క్రీ. వె. తొమ్మిదవ శతాబ్దమున చిన్న పెరిటరీగా నుండెను. దీనిని మార్గెవు పరిపాలించువాఁడు. క్రీ. వె. ౧౧౫౬లో నిది యభివృద్ధినంది పెద్దదిగాఁ జేయంబడియెను. అత్తరి నిది డచ్చీయయ్యెను. ప్రభువకు డ్యూకను బిరుదనామము గల్గెను. క్రీ. వె. ౧౨౭౬ లో హేప్సుబర్గు కౌంటుగనుండిన రుడాల్ఫ్ (Rudolph) జర్మను చక్రవర్తిగా నెన్నఁబడినతన నాదయన సుతుని నాస్ట్రియా డ్యూకుగాఁ జేసిరి.

క్రీ. వె. ౧౮౦౬ లో ఫ్రాన్సును భూపతి ఆస్ట్రియా చక్రవర్తిగా బిరుదమువహించెను. ఆస్ట్రియా హంగేరీల యైక్యత క్రీ. వె. ౧౮౬౭ సంధి (Compromise) వలన నేర్పడియెను.

ఆస్ట్రియాయందుఁ జేరియున్న రాజ్యభాగములు పదునొకండు కలవు. ౧. బొహీమియా- ఇది ఉత్తరముననున్న ప్రావిన్సు. ఒకప్పుడు ప్రత్యేక రాష్ట్రమైయుండెను. ఇందలి ప్రజలు స్లావోనిక్కు జాతివారు. వీరిని జెక్సు (Czechs) అని యందురు. ఇందు అద్దపుఁబనులు విశేషముగ చేయుంబడు చున్నవి. బొహీమియన్ గ్లాసు లోకప్రసిద్ధమైనది. ప్రేగ్పురము బొహీమియాయందు ముఖ్యపట్టణము. చక్కనిపట్టణము. ఇది విశ్వవిద్యాలయ మున్నతావు. John Huss, Jerome అను పేర్లుగల సంస్కర్తలకిది జన్మస్థానము. ౨. మొరావియా- దీనియందు బ్రన్నుపురము (Brun) ముఖ్యపట్టణయిు. ఈ ప్రాంతముననే గల ఆసరిట్లిజ కడ నెపోలియన్సేనాని ఆస్ట్రియనుల నోడించెనట. ఇది ఉత్తరమున నున్న ప్రోవిన్సు. 3. సైలీషియా-ఇదియు నుత్తరపు ప్రోవిన్సే. ౪. టైరోల్- ఇది దక్షిణమున నున్న ప్రోవిన్సు. ఇన్ నదీతీరముననున్న ఇన్సుబ్రక్కుపురము ముఖ్యపట్టణము. ఎదిగేనదిపై నున్న ట్రెంటుపురము వేఱొకపట్టణము. వర్తకస్థలము. ఇట క్రీ. వె. ౧౫౪3-౧౫౬3 మధ్య నొక రోమన్కాథలిక్కు కౌన్సిలు జరిగినతావు. ౫. స్టైరియా- ఇది దక్షిణముననున్న ప్రావిన్సు. ఇందు గ్రట్జుపురము ముఖ్యపట్టణము. డ్రేవు నదీతీరము. ఇచట ఉక్కుపనులు విస్తారము చేయుంబడుచుండుట నిది పేరందినది. ౬. కోస్టులాండు ప్రోవిన్సు- ఇది ఎడ్రియాటిక్కు సముద్ర తీరము. ట్రిస్టీపురము రేవు ప్రధానస్థానము (Trieste). ౭. డాల్మేటియా- ఇది దక్షిణముననున్న ప్రోవిన్సు. ఇందు రగూసాపురము ప్రధానస్థానము. ఇటఁ దొల్లియొకప్పుడు ప్రజాప్రభుత్వకార్యస్థాన ముండెడిది. ౮. గలీషియా- ఈశాన్యదిశగానున్న ప్రోవిన్సు. ఇందు లెంబర్గుపురము ముఖ్యపట్టణము. గొప్ప వర్తకస్థలము. ౯. పోలాండు- ఈశాన్యదిశగా నున్న ప్రోవిన్సు. ప్రజలకు పోలులని పేరుగూడ కలదు.

పురము తొల్లింట పోలాండుదేశపు రాజధానిగ నుండెను. అది విశ్చులానదీతీరము. తొల్లింటి రాజుల సమాధులు నిటగలవు. తొల్లింట పోలాండుదేశమును రష్యాప్రభుత్వము, ప్రష్యాప్రభుత్వము, ఆస్ట్రియాప్రభుత్వము పంచుకొని కల్పుకొనిరి. ఇప్పుడు ఆస్ట్రియాయందుఁ జేరియున్న పోలాండుభాగమునకు పోలిష్ ప్రోవిన్సు అనుచున్నారు. ౧౦. బుకోవియా- ఇది ఈశాన్యదిశగానున్న ప్రోవిన్సు. ౧౧. ఆర్చిడచీ ఆఫ్ ఆస్ట్రియా- ఇది మధ్యనున్న ప్రోవిన్సు. ఇందు వియన్నా నగరము ప్రధానపురము. ఇదియే ఆస్ట్రియా సంయుక్తదేశముల కంతకు ప్రధాననగరమై యున్నది. డాన్యూబు నదీతీరము గొప్ప వర్తకస్థలము. ౧౬,౭౫,౦౦౦ జనసంఖ్య గల నగరము.

తొలుతనిది నదిని కాయుచుండుట కేర్పర్చఁబడి రోమన్ కాంపుగ నుండినది. క్రీ. వె. ౧౫౨౯ తురుష్కులు ముట్టడించిరి. తిరుగవారే ౧౬౮3 లో కూడ ముట్టడించిరి. రెండవపర్యాయపు ముట్టడి పోలండుభూపతియగుJohn Sobieski యనునాయన లోపాయికారీతో నడచెనట. దానితో పోలండురాజ్యము మూడు ముక్కలాయెను. ౧౮౦౫ లో నున్ను, ౧౮౦౯ లో నున్ను ఫ్రెంచివారి ముట్టడి నీనగరము చూచెను. (హంగేరీదేశము, ఐరోపాఖండము చూడుడు). బొస్నియా ప్రోవిన్సు, హెర్జిగోవినా ప్రోవిన్సు టర్కీవారివియుండునవి. క్రీ. వె. ౧౮౭౮ లో ఆస్ట్రియా దీని ఆక్రమించి కల్పుకొనెను.

ఆస్ట్రేలియా ద్వీపము — ఓసీనియా యందలి ద్వీపములలో ఆస్ట్రలేసియా ద్వీపసమూహమునకుం జెందిన పెద్దద్వీపము. భూమియందలి ద్వీపములలో నిది యెక్కువ పెద్దది. తూర్పు పడమరలకు ౨,౫౦౦ మైళ్ళును, ఉత్తరదక్షిణములకు ౨,౦౦౦ మైళ్ళునుంగల్గి గొప్ప వైశాల్యవంతమైయుండ, దీనిని ద్వీపఖండమనియు, ఆస్ట్రేలియాఖండమనియు ననుచుందురు. ఆస్ట్రేలియా యనిన దక్షిణభూమియనిస్వదేశభాషయందర్థము. ఆస్ట్రేలియాగుండా మకర (Tropic of Capricorn) రేఖ జనుచుండును. పరిమాణముముప్పది లక్షల చతురపుమైళ్ళుండునని చెప్పఁబడినది. తొలుత దీనిని డచ్చివారు క్రీ. వె. ౧౬౦౬ లోఁ గనుగొని న్యూహాలెండు (New Holland) అని పేరిడిరని చెప్పఁబడినది.

ఆస్ట్రేలియాద్వీపము పూర్తిగా పరిశీలించి చూచినవారింకనువెవ్వరును లేరనిఒకవదంతికలదు. ఆగ్నేయదిశగానున్న పర్వతములకు ఆస్ట్రేలియను ఆల్ప్సు అని పేరిడియున్నారు. ఈఖండమునకు ఉత్తరదిశను యార్కు అగ్రము (Cape York) అనియు, ఆగ్నేయదిశగా హ్యూఅగ్రము (Cape Howe) అనియు, నైఋతిదిశగా ల్యూవిన్ అగ్రము (Cape Leuwin) అనియు మూడు అగ్రములుకలవు. ఆస్ట్రేలియా ద్వీపమున ఈశాన్యదిశగా సముద్రతీరమునుండి ముప్పది మైళ్లదూరమున నీటియందు సముద్రము ననుసరించియే ౧,౨౦౦ మైళ్ల పొడవుగల రాళ్లగుట్ట, పగడపుచక్కగట్టునీటియందుమునిగియుండి ఓడలు నడువ నభ్యంతరపర్చుచుండును. దీనికి Barrier Reef అని పేరు వాడుచున్నారు. ఆస్ట్రేలియన్ ఆల్ప్సుపర్వతములందు ౭,౧౭౬ అడుగుల ఎత్తుగల మౌంట్ కోసియస్కో (Mount Kosciusko) అనుపేరుగల శిఖరము ఎత్తైనదికలదు. ఇంకనుబ్లూమౌంటెన్ రేంజి (Blue Mountain range) అను పర్వతపంక్తి సుప్రసిద్ధము. ఆస్ట్రేలియాయందలి ముఖ్యమగు నది ముర్రే. ఇందు డార్లింగునది చేరును. తక్కిన మధ్యభాగపు నదులు సముద్రముదనుక నేగక, అచ్చటచ్చట ఉప్పుపట్టులయందు, ఇసుకనేలలం దింకిపోవును. ఇట్టి యుప్పుపట్టులందు వర్షకాలమున టొరెన్సు (Lake Torrens) అనుసరస్సు ఏర్పడుచు వేసవి కాలమున నింకిపోవుచుండునదికలదు. ద్వీపము యొక్క ఉత్తరార్థము వేడిదేశము, దక్షిణార్థమంత వేడియుండక సాధారణముగ నుండును.

బంగారు, వెండి, రాగి, తగరముగనులుకలవు. రాక్షసబొగ్గుగనులు చాలకలవు. అరణ్యములు, పచ్చికబయళ్ళు, ఇసుకఎడారులు కూడ కలవు. బంకనిచ్చు చెట్లు విస్తారముగనున్నవి. ఫెర్న్ (Ferns) జాతులు విస్తారముదొరకెడిని. గోధుమలు, ఓటుధాన్యము, నారదినుసులు, పొగాకు, ద్రాక్షజాతులు, దక్షిణసీమలందుఁ జక్కగా పైరగుచున్నవి. ధాన్యములు, ప్రత్తి, చెరకు ఉత్తరసీమలందు పైరుజేయంబడుచున్నవి. అడవులందు గట్టికఱ్ఱలు, గట్టి ఆకులుగలచెట్లు విస్తారముగ నున్నవి. కాంగరూమృగములు, నల్లహంసలు, గొఱ్ఱెలు, మేకలు, గుఱ్ఱములు, ఒంటెలు కలవు. స్వదేశస్థులగు నడవిజాతులవారు, విదేశస్థులగు ఐరోపాజాతులవారును ప్రజలు.

ఆస్ట్రేలియా ఆంగ్ల సామ్రాజ్యమున స్వపరిపాలన నందిన దేశమైయున్నది. ఇది Commonwealth of Australia అనంబడుచున్నది. ఇది యైదుకాలనీలుగా విభజింపఁ బడియున్నది.

౧. న్యూ సౌత్ వేల్సు- ఇది చాల పురాతనమైనది. తూర్పుననున్నది. ఇందు బ్లూమౌంటెన్సు కలవు. గొర్రెలం బెంపుట, బంగారముంద్రవ్వుట ముఖ్యమగు వృత్తులు. దీని వైశాల్యము

౩,౧౦,౩౬౭ చతురపు మైళ్లు. ఇందలి ముఖ్యపట్టణము సిడ్నీనగరము ౪౫,౦౦౦ జనులు గలది. ఇది ఆస్ట్రేలియాకంతకు ప్రభుత్వస్థానమై యున్నది. పారామెట్టాయనునది పురాతనపు పట్టణము. సిల్వరు కొనునందు ప్రాంతములందు నొకపాటి వెండి గనులు కలవు.

౨. విక్టోరియా- న్యూ సౌత్ వేల్సునకు దీనికి నడుమ ముర్రే నదికలదు. సమశీతోష్ణసీమ. భూమి సారవంతమైనది. ఆస్ట్రేలియా యందు విస్తారము బంగారము దొరకు కాలనీ యిదియే. ఉన్ని విస్తారము ఇటనుండి యెగుమతి యగుచుండును. ౮౭,౮౮౪ చతురపు మైళ్ల వైశాల్యము కలది.

౩. క్వీన్సులాండు కాలనీ- ఈశాన్యదిశగా నున్న ప్రదేశము. నవీనముగ నాక్రమింపఁబడినది. వేడి ప్రదేశములలో నొకటి. ధాన్యము, చెరకు, ప్రత్తి, ఇందు విస్తారముగ పైరు చేయఁబడుచున్నవి. బ్రిస్బేన్ నగరము ప్రధాన నగరము. బ్రిస్బేన్ నదీతీరమున దాని ముఖద్వారమున నున్న నగరము. ౬,౬౮,౪౯౭ చతురపు మైళ్ల వైశాల్యముగల సీమ.

౪. దక్షిణ ఆస్ట్రేలియా కాలనీ- మధ్యభాగమంతటను వ్యాపించి యున్నది. గోధుమలు, ద్రాక్షలు, విస్తారము పైరు చేయఁబడుచున్నవి. ఆలివ్ ఆయిలును విస్తారము చేయఁబడుచున్నది. రాగి గనులు కొంతవఱకు బాగుగనే పనిచేయుచున్నవి. భరత దేశమునఁ బ్రసిద్ధములగు ఆస్ట్రేలియా గుఱ్ఱములిటనే పెంపఁబడుచున్నవి. ఆసంస్థలు విశేషముగ గలవు. ఈకాలనీయందు ఎడిలేడి నగరము ప్రధానస్థానము. జనసంఖ్య ౧,౬౧,౦౦౦. ఇది విన్సెంటుసింధుశాఖ(Gulf of St. Vincent) తీరముననున్న నగరము. పోర్టు డెర్విన్ కడ పామర్స్టన్ అను తావు టెలిగ్రాఫుల కడ స్థానము. దక్షిణ ఆస్ట్రేలియాయందు టారెన్సు (Lake Torrens) అనియును, ఈరీ (Lake Eyre) అనియుఁ బెద్ద సరస్సులు కలవు. ౯,౦౩,౬౯౦ చతురపు మైళ్లు వైశాల్యము.

౫. పశ్చిమ ఆస్ట్రేలియా కాలనీ- ౯,౭౫,౯౨౦ చతురపు మైళ్ల వైశాల్య ప్రదేశమైనను జనాభా చాల తక్కువ. ఇందు ఎడారిప్రదేశ మధికము. ఇందు ఉప్పు పఱ్ఱలు, బొరుసేలలు ఎక్కువగా గలవు. గొఱ్ఱెలంబెంచుట ముఖ్యమగు వృత్తి. కొంతవఱకు బంగారము దొరకు గనులు కలవు. పెర్తు(జనసంఖ్య ౩౬,౦౦౦) ప్రధాన నగరము. ఇది శ్వాన్ నదిపై నైరుతిదిశగా సముద్ర తీరముననున్న పురము. ఆల్బెనీ పురము రాకసబాగ్గు స్థానము. దీనికిఁ దొల్లింట శ్వాన్ నది కాలనీ యని పేరుండెనని చెప్పఁబడినది.

ఆస్సి - ఎస్సేటు చూడుఁడు.

ఆస్ఫాల్టు (Asphalt) — కోల్తారు (Coal-tar) నందు ఇసుక పాలుగూర్చి, కరగించి ఆస్ఫాల్టు చేయుచున్నారు. ఇది బాటలపై ధూళి రేగక గట్టిపడుటకుం జేయఁబడును. కాని ఆస్ఫాల్టు మెసపొటేమియాదేశమున కొన్ని సరస్సులందు త్రవ్వి తీయుచున్నారు. ఆఫ్రికాఖండమునందలి గోల్డుకోస్టు దేశమున ట్రినిడాడ్పురపరిసరమున నున్న ఒక ఆస్ఫాల్టుసరస్సు జగత్ప్రసిద్ధము. ఇందు త్రవ్వఁబడిన గోతులు కొంతకాలమునకు తిరుగ నాస్ఫాల్టుచే నిండిపోవుచుండును. అనగా భూమిలోనుండి ఆస్ఫాల్టుపైకి నెట్టఁబడుచుండునని తెలుచున్నది. ఈ సరస్సు ౧౧౪ యకరముల ప్రదేశమని చెప్పంబడినది. ఇటీవల ఆల్బర్టాదేశమున అతబాస్కానదీతీరప్రాంతములం దాస్ఫాల్టు గనులు కనిపెట్టఁబడినవని వినుచున్నాము.

ఆహోయస గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

ఆహారము కడను వ్యవహారము కడను మోమాట ముండరాదు ఆంధ్రలోకో.

ఆహవనీయాగ్ని — అగ్నిత్రయము చూడుఁడు. ఇది యాచార్యునివలనగల్గిన యగ్ని.

ఆహ్నికజ్వరము — ఆంగ్ల. Intermittant Fever. ఇది శీతపైత్య జ్వరముల లోనిది. ఏదో యొకవరుస లెక్కమేరకు దినము విడచి దినమో, లేక రెండుదినముల కొకసారిగనో, లేక ఏవోకొన్ని దినములకొకసారియో తప్పక చలితో వచ్చుచుండుజ్వరము. దీనిని మన్యపు జ్వరమనియు, చలిజ్వరమనియు, వరుస జ్వరమనియు కూడ ననుటయుం గలదు. గులాబీ పూవుల చెట్టుఆకులు నలిపి వాసనచూచుటవలన నీజ్వరము రాకుండ నాపనగునని కొంద అనుచున్నారు.

ఆహుకి — దేవకునికి మేనత్త.

ఆహుకుఁడు — అత్రి, చంద్ర, యాదవక్షత్రియుఁడు. తండ్రి విద్యోతుఁ డను నామాంతరము గల అభిజిత్తు. కుమాళ్లు దేవకుఁడు, ఉగ్రసేనుఁడు. దేవకుని కుమార్తె దేవకీదేవి. ఈమె వసుదేవుని భార్య. ఇంక ఉగ్రసేనుఁడు సౌవీరదేశాధిపతి. కుమారుఁడు కంసుఁడు. శ్రీకృష్ణునిచే నిహతుఁడైన విరోధి.

ఆళ్వారులు (౧౨)— (పన్నిద్దరాళ్వార్) రామానుజీయ వైష్ణవమహాభక్తులు. శ్లో॥భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ । శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ । భక్తాంఘ్రిరేణుపర కాలయతీంద్రమిశ్రాన్ శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోస్మినిత్యమ్॥

౧. పూతత్తాళ్వార్ - వీరికి భూతయోగి యనియు, మల్లాపురాధీశ యనియు పేరులు. విష్ణుదేవుని గదాంశసంభూతులు. మల్లాపురి (తిరుక్కడల్మల్లై) యనుగ్రామమున నొకపవిత్ర సరస్సున నల్లకలువపూవులో నయోనిజుఁడై సరో యోగి పుట్టినమఱునాఁడు జనించెనందురు. అల్పిశి నెల తులామాసమున ధనిష్ఠ వీరి తిరునక్షత్రము.

౨. పొయ్‌గైయాళ్వార్ - వీరికి సరోయోగి యనియు, సరోమునీంద్రులనియు, కాసారయోగి యనియుఁ బేర్లుకలవు. విష్ణుదేవుని శంఖము యొక్క అంశమున జనించిరి. కాంచీపురియందు పొయ్‌గైయనఁబడు పుష్కరమున బంగరు తామర పూవులో విష్ణుదేవుని పాంచజన్యాంశమున ద్వాపరయుగాంతమున జనించిరి. అల్పిశినెల తులామాసమున శ్రవణము వీరి తిరునక్షత్రము.

3. పేయాళ్వార్ - వీరికి మహాయోగి యనియు, మైలాపురాధిపులనియుఁ బేరులుకలవు. విష్ణుదేవుని నందకాంశము (ఖడ్గము) న జనించిరి. మాయూరు (మామరైనగర్) అనఁబడుగ్రామమున నొక సరస్సున ఎఱ్ఱకల్వపూవులో నయోనిజుఁడై భూతయోగిపుట్టిన మఱునాడు జనించిరి. అల్పిశినెల శతభిషము వీరి తిరునక్షత్రము.

౪. పెరియాళ్వార్ - వీరికి భట్టనాథులనియు, విష్ణుచిత్తులనియుఁ బేర్లుకలవు. ద్రావిడప్రబంధములందు వీరికి శాణ్ణువణ్ణం శెయిదుపెరుమాళ్ అని పేరుగలదు. వీరు ఆండాళ్ అనఁబడు శ్రీగోదాదేవి తండ్రి, శ్రీరంగనాథస్వామికి మామగారు, వైనతేయాంశసంభూతులు (గరుత్మంతుడు). శ్రీవిల్లిపుత్తూర్ అనఁబడు గ్రామమున నొక పురశ్చూడుఁడగు (ముందుజుత్తుగలవాఁడు) వైష్ణవునకు జనించిరి. (అచటివటపత్రశాయిని పూజించుచుండిరి). అనినెల మిథునమాసమున ... త్రము వీరి తిరునక్షత్రము.

౫. తిరుముఴిషియాళ్వార్ - వీరికి భక్తిసారులనియు, మహాసారపురాధీశు ... బేర్లుకలవు. అష్టాంగయోగముల నభ్యసించినవారు. భార్గ

వాత్మజులు. విష్ణుదేవుని సుదర్శనాంశ (చక్రము) సంభూతులు. పొయ్‌గై, పూధత్త్, పేయాళ్వారులు జనించిన మూడు నెలలకు మహాసార క్షేత్రమున తిరుముఱిషి అను తావునతపమొనర్చు చున్న భృగుమహర్షికి (ఇంద్రునిచే ప్రేరేపింపఁ బడిన) అప్సరస్త్రీయందు జనించిరి. భగవద్భక్తుఁడగు మేదరివాఁడొకఁడు వీరిఁ బెంచెను. తై నెల మకరమాసమున మఖనక్షత్రము వీరి తిరు నక్షత్రము.

౬. (శ్రీ) ఆండాళ్ - వీరికి శ్రీగోదాదేవి, ఆముక్తమాల్యద, చూడికుడుత్త నాంచార్, చూడి = తా ననుభవించి, కుడుత్త = సమర్పించిన, నాంచారనియుఁ బేర్లు కలవు. శ్రీరంగనాథ స్వామి యర్ధాంగి; పెరియాళ్వార్ కూతురు. కటకమాసము (ఆడినెల) పూర్వఫల్గుణి నక్షత్రము వీరి తిరునక్షత్రము.

౭. కులశేఖరాళ్వార్ - వీరికిఁ గుక్కుటపురాధీశు లనియుఁ గొల్లిపురాధీశు లనియును పేర్లు కలవు. విష్ణుదేవుని కౌస్తుభమణి యంశమున జనించిరి. కలియుగాదియందు దృఢవ్రతుఁ డను రాజునకుఁ బుత్త్రుండై జనించి, ధనుర్వేదాది విద్యల నేర్చి జ్ఞానియై భగవత్కటాక్షమును పొందెను. మాశినెల కుంభమాసమున పునర్వసు వీరి తిరునక్షత్రము.

౮. తిరుప్పాణియాళ్వార్ - వీరికి యోగివాహు లనియు, మునివాహు లనియు, గాయక సార్వభౌము లనియుఁ బేర్లు కలవు. విష్ణుదేవుని శ్రీవత్సాంశ (పుట్టుమచ్చ) సంభూతులు. కలియుగమున మూడునూరుల సంవత్సరములకుఁ బిదప చోళనిచుళాపుర (ఒడయూర్) మను గ్రామమున నయోనిజుఁడై జనించెను. బిడ్డలులేని పంచమ దంపతులచేఁ బెంపఁబడి వీణాగాన తుంబురుఁ డని పేరందెను. కార్తికనెల వృశ్చిక మాసమున రోహిణి వీరి తిరునక్షత్రము.

౯. తొండరడిప్పొడియాళ్వార్ - వీరికి విప్రనారాయణు లనియు, భక్తాంఘ్రిరేణువు లనియుఁ బేర్లు కలవు. విష్ణుదేవుని వనమాలాంశమునఁ జనించిరి. చోళదేశమున మడంగుడి అనఁబడు గ్రామమున ఒక పురశర్చాడుఁ (ముందు జుత్తుకలవాఁడు) డగు వైష్ణవునకుఁ బుత్త్రుఁడై కలియుగమున రెండువందలసంవత్సరములప్పుడు జనించిరి. మార్గళినెల ధనుర్మాసమున జ్యేష్ఠనక్షత్రము వీరి తిరునక్షత్రము.

౧౦. తిరుమంగైయాళ్వార్ - వీరికిఁ బరకాళ యతి యనియు, కలిధ్వంసను లనియు, కవిలోక దివాకరు లనియు, చతుష్కవిశిఖామణి యనియు, షట్ప్రబంధకవి యనియు, కలివైరి యనియుం బేర్లు కలవు. విష్ణుదేవుని శార్ఙాంశము (ధనస్సు) న జనించిరి. నీలుఁడను శూద్రునకు జనించి, ధనురాదివిద్యలనేర్చి, చోళభూపతికడ నుద్యోగియై, అయోనిజయగు కుముదవల్లిం గోరి మోహించి, దొంగిలుచు విస్తారధన మార్జించి, ఆ విత్తము తో నామెం బరిణయమయ్యెను. కార్తికనెల వృశ్చిక మాసమున కృత్తిక వీరి తిరునక్షత్రము.

౧౧. నమ్మాళ్వార్ - వీరికి పరాఙ్కుశముని, శఠగోపయతి, శఠారి యనియుఁ బేర్లు కలవు. కారితనూజులు, స్తన్యపానము జేయకనే పెరిగిరి. కారి యను పేరుగల సచ్ఛూద్రునకు, ధర్మపత్ని యగు ఉడయనంగై యందు జనించిరి. కలియుగాది తిరుక్కురుగై (కురుగాపుర) యందు జన్మమంది మహాభక్తులై శ్రీరంగనాథస్వామివలన నమ్మాళ్వార్ (మనయాళ్వారు) అని పిలువఁబడి ఈ పేరందిరట. విష్వక్సేనాంశసంభూతులు. మఱియు వీరు వకుళాభరణు లనియు, విష్వక్సేన శిష్యు లనియుఁ జెప్పఁబడినది. తామ్రపర్ణి తీరమున కురుకా యను గ్రామము వీరి జన్మస్థలము. జన్మనామము 'మారన్'. కలియుగాది ४४ దిన మగు ప్రమాథి సం॥ వైశాఖ శు ౧४ శుక్రవా

రము కర్కాటకరాశి వీరి జన్మకాలము. వైయాశి నెల వృషభమాసమున విశాఖ వీరి తిరునక్షత్రము.

౧౨. మధురకవి యాళ్వార్ - వీరు పరాఙ్కుశ ద్దాసు శిష్యులు. పాండ్య దేశమున తిరుక్కోళూ రను గ్రామమం దొకపురశ్చూడుఁ (ముందరజుట్టు గల) డగు బ్రాహ్మణునకుం గుముదాంశమునఁ జనించిరి. సామవేదముం జదివినవారు. వీరు అయోధ్యకుం బోయి అటనుండగా దక్షిణదేశ మున నమ్మాళ్వారు లవతరించిన యానవాళు తేజోరూపమున వీరికగుపడెనట.

దానినెఱింగి దక్షిణదేశమునకు మఱలి నమ్మాళ్వార్ (పరాఙ్కుశముని) నాశ్రయించి, వారి శిష్యులై జ్ఞాని యయ్యెనట. పన్రెండుగురు ఆళ్వారులలో నమ్మాళ్వార్ అగ్రగణ్యులు, ముఖ్యులు. మధురకవి యాళ్వారును కొందఱు పన్రెండుగురిలోఁ బాటించి పూజించుట లేదం దురు. ఇంక పెరియాళ్వార్ కుమార్తె యగు ఆండాళ్ చాల భక్తురాలుగనుండి 'తిరువాయి మొళి' అను పవిత్ర మహాగ్రంథమును రచించెం గాన దానిని భక్తితో పఠింతురు.

ఇంకిపోవు నదులు (Parched Rivers)

— నదులు పుట్టుతావులందు వర్షాధిక్యమగుటంగాని, గొప్ప జలనిలయములగు సరస్సులుండుటంగాని, మంచు విస్తారము కరగి జలములై యిందుఁ బడుటచేఁగాని, నదులు విస్తార జలములంగల్గి ప్రవహించుచుండునోపుఁ గాని కొంత జనినపిదప భూమి జలములంబీల్చి నది నింకింపఁ జేయునదియైనచో రానురాను అవి నిర్జలము లగును. అందువలన వాని కీపేరిడియున్నారు. వర్షములందు, వరదలందు, వీనియందుఁ గొంత దూరముదనుకగాని, కడవరకుంగాని నీరుండెడిని. ఆస్ట్రేలియాలోని ముర్రేనది, ఆఫ్రికాలోని ఆరెంజి నది, ఆఫ్ఘనుస్థానమున పారశీకముపైపు పారి రూవ్నది, ఇట్టినదులకు సాదృశ్యములు. ఈజిప్టు నందు నై లునదికూడ [illegible] పాల్పడుచుంట తప్పు లేదని కొందఱనుచున్నారు. [illegible] నది కడకు కేవలమింకిపోవునదియే.

ఇంగ్లండు దేశము

— ఐరోపా ఖండమున గ్రేటుబ్రిటన్ ద్వీపమునందున్న దేశము. ఇదియు, వేల్సుదేశము నొకే పరిపాలన క్రింద నున్నవి. ఇవి తొల్లింట యొకప్పుడు కౌంటు లను సామంత రాజులచేఁ బాలింపఁ బడుచుండెను. ఒక్కొక కౌంటు యొక్క రాజ్యమునకు కౌంటీలని పేరయ్యెను. ఇప్పుడట్టి కౌంటీల పాలన లేకున్నను దేశముయొక్క భాగములకుఁ గౌంటీలని పేరు వాడుకయందున్నది. అట్టి కౌంటీలు ఇంగ్లాండునందు నలువదియు, వేల్సునందు పన్రెండును కలవు. ఇవి తిరిగి కూడ పరిపాలన సౌకర్యములకుగాను పారిష్‌ల క్రింద విభాగములు చేయంబడినవి. కౌంటీలకు షైరులనియు వాడుక నామముగలదు. ఇవి భరత దేశమందలి జిల్లాలు తాలూకాల వంటివి.

ఇంగ్లాండు [illegible] చతురపు మైళ్లు గల దేశము. [illegible] చతురపు మైళ్లు.

ఇంగ్లాండనిన ఏంగిల్సు (Angles) అను తెగవారి భూమి యని యర్థము. వేల్సు శబ్దము నకు విదేశమని యర్థము.

ఇంగ్లాండునందు ముఖ్యమగు నదికి థేమ్సు అనిపేరు. ఇది ౨౧౫ మైళ్ల పొడవుకలది. లండను నగరము గుండా ప్రవహించును. ఇది కోట్స్వోల్డు కొండలందు జనించి నార్తుసీ యందు సంగమించును.

ఇక నీదేశమున సెవరన్, ట్రెంటు, ఉజ్, మెడ్వే ఆవన్, మొదలగు చిన్న చిన్న నదులు కలవు. ఆవన్, డోర్వెంటు, ఊజ్, వేయి మొదలగు ననేక నదుల పేర్లు ఉదకము, నీరు, జలము, నది, ప్రవాహము మొదలగు కెల్టిక్కు భాషా పదముల నుండి కల్గినవి. దేశము చిన్నదగుట గొప్పనదు లిందుండుట యసంభవము. ఇంగ్లాండు నందు సరస్సు లనేకములు కలవు. లేక్ డిస్ట్రిక్టు (Lake District) అను భాగము వినోదముగ విహరించు సీమగా మాత్ర మున్నది. ఇంగ్లాండు చెమ్మగనుండు ఆరోగ్యవంతమగు దేశము. దక్షిణపశ్చిమముల నించుక వేడి యధికముగనుండును. మఱియు నిటనే ఎక్కువగా వర్షించును. తూర్పుతీరమం దేటేట ౨౭ అంగుళములును, పశ్చిమతీరములందు ౪౫ అంగుళములును వర్షించుచుండునని చెప్పఁబడినది. కెస్విక్ నందు ౬౧ అంగుళములును, కంబర్లాండులోని సీత్వెయిటు నందు ౧౪౦ అంగుళములును వర్షము తేటేట కురియుచుండునని చెప్పఁబడినది. ఈదేశమున వర్ష కాలమని యొక ప్రత్యేక కాలము లేదు.

ఇంగ్లాండునందినుము, రాతిసబొగ్గు, సైంధవ లవణము విస్తారము దొరకుచుండుటచే నినుపపను లధికముగాఁ గలవు. వేల్సుదేశమున స్లేటురాయి అధికముగ దొరకుచున్నది. సీసము, గ్రాఫైటు అనేకచోట్ల దొరకుచున్నది. ఇది కంబర్లాండునం దధికము. భూమి తక్కువదైనను సారవంత మగుట, గోధుమలు, బార్లీ ధాన్యము, ఓట్సు ధాన్యము పైరగుచున్నగాని వరిధాన్యము పండదు. బంగాళాదుంపలు, టర్నిప్పుదుంపలు, విస్తారము పైరుచేయఁబడుచున్నవి. ఆపిల్పండ్లు, పీర్పండ్లు, ప్లమ్‌పండ్లు, చెర్రీపండ్లు, గూస్బెర్రీపండ్లు, స్ట్రాబెర్రీ పండ్ల తోటలు కలవు. ప్రజలు ఆంగ్లేయులు. చేతిపనులు యంత్రములతో కర్మాగారములందు విస్తారము చేయఁబడుచున్నవి. వర్తక మపరిమితముగ నడచుచున్నది. సముద్రములోని ద్వీప మగుట చాల రేవులు కల్గి ఓడలవర్తకము విశేషమని చెప్పవలసియున్నది. ఇనుపదారు లపరిమితముగఁ గలవు.

బ్రిటీషుప్రభుత్వము చాల బలాఢ్యమైన దగుటచే నితరదేశములపై నధికారము గల్గి యున్నది. నావికాదళము, కాల్బలములు, శతఘ్ని దళములు, వాయువిమానదళములు లెక్కకు మిత్తిమీరి యున్నట్లుండును. ఇంగ్లాండు, స్కాట్లాండు, ఐర్లాండులే గాక ప్రపంచమున నాల్గవ వంతు బ్రిటీషుప్రభుత్వమునకుం జేరియున్నది. ఇంగ్లాండునం దారు యూనివర్సిటీలు కలవు. అందు ఆక్సుఫర్డు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయములు సుప్రసిద్ధములు. వేల్సునం దొక విశ్వవిద్యాలయ మున్నది. సర్వకళాశాల లపరిమితముగ నున్నవి. పుస్తకభాండాగారములకు లెక్కలేదు. ప్రొటెస్టాంటు క్రైస్తవమతము దేశమత మని చెప్పఁబడినది.

పట్టణములు - ఇంగ్లాండు చిన్నదేశమైనను ప్రజాధిక్యతయు, వాణిజ్యాధిక్యతయు, ప్రభుత్వ బలాధిక్యతయు, ధనాధిక్యతయుం గల దేశము గాన, దేశమున పట్టణము లధికముగఁ గలవు. ఇంత చిన్నదేశమున నిన్ని పట్టణములుంట చాల అరుదు. లండన్‌నగరము దీని రాజధాని. గొప్ప

వర్తకస్థలము. థేమ్సునదిపైనున్న నగరము. లెక్కలేని గొప్ప భవనములతో నిండియున్నది. రాజనివాసభవనమునకు బక్కింగ్హామ్ పేలస్సని పేరు. లండనునగరమున భూమిగుండా సొరంగములం ద్రవ్వి ఇనుపబాటలు వేసియున్నారు. నదిని దాటుట కనేకవంతెనలు కలవు. నీటిక్రింద నుండు సొరంగములగొట్టములం జొప్పించి,అవ్వలి కివ్వలికి ఇనుపబాటలను వైచియున్నారు. లండను నగరము పదిమైళ్ల పొడవును, ఏడుమైళ్ల వెడలుపునుగల్గి నలువదియారులక్షలజనులకు నివాసమై యున్నదందురు.

లివర్పూల్, బర్కెన్ హెడ్, బ్రిష్టల్, మాంఛెస్టరు, బర్మింగుహామ్, లీడ్సు మొదలగు పట్టణములు గొప్ప వ్యాపారకేంద్రములు. ఇంగ్లాండు దేశపాలన పార్లమెంటు అధికారమున నున్నది. ఇది ప్రభువుల సభ (House of Lords), కామన్సు సభ (House of Commons) అను రెండుసభలఁ గల్గియున్నది. కామన్సు ప్రజా ప్రతినిధులు. చక్రవర్తి కూడ గలఁడు. కాని సర్వాధికారములు ప్రజాప్రతినిధుల హస్తగతములై యున్నవి.

ఇంగ్లాండు దేశమునం దాంగ్లజాతి (The English) — జట్లాండునుండి జూట్సు (Jutes from Jutland) మొదట వచ్చి కెంటునందు హాంపుషైరునందు కాపురము గుదిరిరి. సాక్సనులు (Saxons), ససెక్సు, వెసెక్సులలో నివాసమేర్పర్చుకొనిరి. ఏంగిల్సు (Angles) నార్తుఫోకు, సౌతుఫోకుల నాక్రమించిరి. ఇందు సౌత్ ఫోకునకు తూర్పుఆంగ్లియా (East Anglia) యని పేరు కూడ గల్గెనట. ఇట్లే వేర్వేరు తెగల వారింగ్లండున కాపురము లేర్పర్చుకొని జాతియతయుండేకమై ఆంగ్లేయులను పేరఁబరగుచున్నను, అటునటు వారివారి పూర్వుల భాషలు వేర్వేరుగ వాడుకగ వినఁబడుచుండును. శతాబ్దములుగ నేకమైయుంటయు, ఐకమత్యము వలని లాభములు పూర్తిగ నెఱిఁగియు ననుభవించియునుంట వీలగునంతదనుక భేదములం బాటింపరు.

ఇంగ్లాండుదేశమున కౌంటీల్సు, షైరులు — తొల్లిఇంగ్లాండుదేశము పెక్కుసామంతరాజులచేఁ బాలింపఁబడుచుండినది. వారు దేశపాలకునకు సామంతులుగ నుండుటయేతప్ప పాలనమున స్వతంత్రులే. తొలుత శాక్సనులు (Saxons)ను, పిదపనార్మనులును(Normans) మరికొందఱును ఈ సామంత పరిపాలకమండలిగ నుండెడివారు.

శాక్సను పదమగు Shire నకు పరిపాలన స్థానమని యర్థము. ఈ షైరు పదమునుండియే ఇప్పటి యాంగ్లపదమగు Share విభజింపఁబడిన భాగము అనుపదముకల్గెనట. షైరును పరిపాలించు శాక్సను సామంతునికి Shire Reeve లేక షెరీఫ్ (Sheriff) లేక Elderman ఎరల్ (Earl) అని వాడుక లుండెనట.

నార్మనులు దేశాధిపతులయినపిదప కౌంటీ (County) పదము సిద్ధమయ్యెను. ఒక కౌంటీని పాలించునాతనికి కౌంటు అనిపేరు. కౌంటునకు స్త్రీలింగరూపము కౌంటెస్ (Countess). కొన్ని షైరులపేర్లు అట్లే నేఁటికి యున్నను, కొన్నిటికి పేరులు మారి కౌంటీలని క్రొత్తపేర్లు వాడుకకల్గెను. శాక్సను రూపమగు Earl నకును, నార్మన్ రూపమగు Count నకును అర్థము సామంతుఁడనియే. స్త్రీలింగ రూపము రెంటికిని Countess అనియే. ఇక్కాలమున వారి పరిపాలనాధికారము వదలిపోయి ప్రభుత్వమునందే చేరిపోయెను.

ఇంక పూర్వపుఅధికారపదములగు డ్యూకు, ఎరల్, కౌంటు మొదలయినవి పిదప బిరుదము

లుగా మారిపోయి నిజార్థములేనివై పూర్వ స్వత్వము దెల్పుచు గౌరవనిర్ణీతములుగ బిరుదులైయున్నవి.

మఱియు దొల్లింటి కాలమున (కౌంటీల యధికారకాలమున) దేశములం దచ్చటచ్చట కౌంటుయొక్క అధికార కార్యనిర్వహణస్థానముండునవి యట. వానియం దాప్రాంతదేశపు ప్రభుత్వకార్యములు నిర్వహింపఁబడుచుండినవి. ఒక్కొకతరి కౌంటు అందువసించినను వసించుచుండువాఁడు. వానికి పేలటైన్ అనియు, కౌంటీపేలటైన్ (County Palatine) లని పేరు. పేలటైనుశబ్దము రాజనగరున కర్థమిచ్చు Palace శబ్దమునుండియె కల్గినది.

ఆంగ్లదేశమున ముఖ్యమగు పేలటైన్ కౌంటీలలో మిగుల ప్రధానములైనవి, లాంకషైరు, డర్హామ్ చెషైరు అనుపేరులు గల కౌంటీలు. ఇవి తమ పరిపాలనా స్వతంత్రతను తక్కిన కౌంటీలకన్న నెక్కువ కాలమువఱకు నిలుపుకొనఁగల్గెనట. నేఁటికిని లాంకషైరు డర్హాములకు ప్రత్యేక న్యాయస్థానములు (Special Courts of Chancery) నిలచియే యున్నవి.

ఇంగ్లాండు దేశమున నిట్టి కౌంటీలు ౪౦ కలవు (ఇంగ్లాండు దేశము చూడుఁడు). ఉత్తరపు కౌంటీలు ౬; కంబర్లాండు షైరు, నార్తంబర్లాండు షైరు, వెష్టుమూరు లాండు షైరు, డర్హామ్‌షైరు, లాంకషైరు, యార్కుషైరు. పశ్చిమపు కౌంటీలు ౬; చెషైరు, షార్పుషైరు, హెరిఫర్డు షైరు, మాన్మొత్ షైరు, గ్లొసెస్టర్, సామర్సెట్‌షైరు. తూర్పుకౌంటీలు౭. లింకన్ షైరు, నార్ఫోకు షైరు, సఫోకుషైరు, ఎస్సెక్సుషైరు, కేంబ్రిడ్జిషైరు. (దక్షిణకౌంటీలు ౯) కెంటుషైరు, సర్రేషైరు, ససెక్సు, బెర్కుషైరు, హాంపుషైరు, విల్టుషైరు, డార్సెట్ షైరు, డెవన్ షైరు, కారన్వాలు షైరు. (మధ్య కౌంటీలు ౧౮) స్టాఫోర్డు షైరు, డర్బీ షైరు, నాట్టింగ్హాం షైరు, వొర్చెస్టరు, వార్విక్కు షైరు, లీచస్టరు షైరు, రట్లాండు, నార్తాంప్టన్, హంటింగ్టన్, ఆక్సుఫర్డు షైరు, బక్కింగ్హామ్ షైరు, మిడిల్సెక్సు షైరు హెర్టుఫోర్డు షైరు, బెడ్ఫోర్డు షైరు, మొత్తము నలుబది కౌంటీలు.

ఇంగిలీకము— లాటిన్. Cinnabar. జర్మను Kinnabari. ఆంగ్ల. Cinnabar. సం. హింగులు, హింగులిః, దరద, పారద. ఇంకను ఆంగ్లరసాయనవేత్తలు Sulphide of Mercury అనియు నందురు. ఇది గనులలో దొరకును. దీనినుండి పాదరసము వచ్చునుగాన పాదరసమునకిది మాతృక యనఁదగును. ఇందు పాదరసము సర్వసాధారణముగ నూటికి ౮౬ పాళ్లుండునని లెక్కింపఁబడినది. మఱియు నిందు గంధకము ౧3.౭౧ భాగములుండెడిని ఇందనేక అపరిశుభ్రపదార్థములుండుటయు, అపరిశుభ్రత లేకుండి కొంతవఱకు స్వచ్ఛతంగల్గియుంటయుఁ గూడ కలదు. ఎఱ్ఱగనుండునది. నలుపువర్ణము లోనికింజేరును. ముఖ్యముగ నిది స్పానియా దేశములోని ఆల్మాడెనునందునను, కార్నీయోలా కడ ఇడ్రియాయందు, మెక్సికో దేశమునందలి న్యూ ఆల్మెడెన్ కడను కాలిఫోర్నియాయందును దొరకుచున్నది. దీనిని గుండచేసి వెర్మిలియన్ రంగులందు కలుపుదురు. ఆయుర్వేదవైద్యులు క్రమముగ శుద్ధిచేసిన ఇంగిలీకమును, శాస్త్రోక్తముగఁ జేసిన ఇంగిలీకభస్మమును కఠినపథ్యము విధించి రోగులకిచ్చెదరు. పథ్యము చాల ముఖ్యము. లేకున్న నపాయము వాటిల్లును. ఇంగిలీకము జాగ్రతగ నడపిన సమస్తరోగములు నివారించునని చెప్పఁబడినది. కుష్ఠురోగము మొదలగు సమస్త చర్మవ్యాధులు నివారణమగునని [illegible]. దీనికి చనుబాలు, పాలసుగంధి

కషాయము, ఫిరంగిచెక్క, మిరియాలపొడిం గల్పిన నెయ్యి విరుగుడులని చెప్పఁబడినది.

ఇంగ్లీషు గోల్డుకోస్టుకాలనీ — అప్పర్గినియా చూడుఁడు.

ఇంగువ చెట్టు — లా. Ferula assafoetida (లేక Alliacea). ఆంగ్ల. Assafoetida. స్సం. హింగు, సూపధూపన, జంతునాశన. దీనిపరిశుభ్రత, వాసనల ననుసరించి యనేకతరగతుల ఇంగువలు కలవు. ఇంగువచెట్టు యొక్క పాలు లేక జిగురు. భరతదేశమున భోజనపదార్థముగను, కొంతవఱకు ఆయుర్వేదీయ ఔషధములందునను వాడఁబడుచున్నది. వేర్వేఱువిధముల నుపయోగించుతరి ననేక గుణములు గల్గియుండుటచే నెక్కువ యుపయోగములందుఁ బేరందినది. దీనికి విరుగుడులు- ౧. మంచిగంధము, ౨. బాదంజిగురు, 3. దానిమ్మకాయ యని చెప్పఁబడినది. (ఇంగువ చూడుఁడు).

ఇంగువ — లా. Ferula assafoetida, Ferula alliacea. ఆంగ్ల. Assafoetida. సం. జంతునాశనం, జంతుఘ్నం, హింగు అని పేర్లు. (హింగుపత్రముసహా) ఇంగువ భోజనపదార్థములకుఁ బరిమళమిచ్చుటకై చేర్చఁబడునది. ఇది ఇంగువచెట్ల పాలనుండి చేయఁబడుచున్నది. ఇంగువచెట్లు కాబూల్, పెషావరు మొదలగు దేశపరిసరముల విస్తారము పెంచఁబడుచుండును. దీనికి వయస్సు వచ్చినతోడనే, కొమ్మల కొనలందుండు చిగుళ్లమధ్యమునందు చిన్న ముత్తెములంబోలి తళతళలాడుకాంతిఁగల్గి, ఇంచుక పసుపురంగు ధాతువుతో పాలుఘనీభవించిన జిగురు యేఁటేట రెండుసారులు బయలు వెడలుచుండును. దీనింగనిపెట్టి చెట్లక్రిందచాపలు, బట్టలు పఱచి, గోధుమపిండి, తుమ్మబంక మొదలగువానింజల్లి చెట్లకు గంట్లుచేయుదురు. చెట్లనతిశయముగ విజృంభించినపాలు కారి, తోడనే బిగియ నారంభించును. ఇది ఇంగువపంట. దీనిం భద్రపర్చి యనేకవిధముల పలురకముల ఇంగువలను చేసి విక్రయించెదరు. ఇంగువలందు మిక్కిలి ప్రశస్తమైనరకము మంచిపాల నొండించినది. ఇంగువయొక్క యతిశయము దానిపరిశుభ్రత, ఇతరపదార్థము లెక్కువ కలియకుండుట ననుసరించి యుండెడిని. ఇంగువ లనేకరకములు విక్రయమునకుఁ జేయఁబడుచు నిటులనే పెక్కు పేరుల నందియున్నవి. ప్రశస్తమైన ఇంగువయందు గుణములు పెక్కు గలవు. ఇది యాకలిని గల్గించుననియు, వీర్యపుష్టి, బలము జేయుననియు, ప్రసవించిన స్త్రీలకిచ్చిన మైలరక్తమును చక్కగ వెడలించుననియు, మూలవ్యాధి రక్తపాతమును నిలుపునందురు. శ్వాసరోగులకు శ్వాస నడచి, విరేచనము వెడలించుననియు, కడుపులోని ఏలికపాములును, నులిపురుగులు మొదలగు పురుగులం జంపుననియు, నారికురుపుల లోని పురుగులం జంపుననియు, నీళ్లలోఁ గలిపి పార్శ్వపు తలనొప్పికి నావైపు ముక్కులోబోసిన నివారించుననియు, స్త్రీలకు గర్భస్రావము గల్గించుననియు చెప్పఁబడినది. ప్రశస్తమైన యనేకమందులందుఁ జేరెడిని. దీనికి దానిమ్మకాయరసము, బాదము, మంచిగంధము విరుగుడులని చెప్పఁబడినది. ఇంగువయందు దధమపుజాతికి కారుఇంగువ యనిపేరు. దీనికి సంస్కృతమున జంతుకా, జంతుకారీ, హింగునాడికా యనిపేర్లుకలవు. ఇది కేవల వైద్యోపయోగమైనది. దీని ధూపమువేసి, ఉన్మాదరోగము నివారింపనగు ననియు దీనివలన నాభియందుఁ బుట్టెడి విద్రధి యను పేరుగల వ్రణము మానుననియు మఱియుఁ గడుపులోనిబల్ల, మూలవ్యాధి, ఉబ్బు జాడ్యము, శూలలు నివారణమగుననియుం జెప్పఁ

బడినది. సంస్కృతమున వాష్పకా, వాష్పికా, వాష్పీ, వాష్పికా యని పేర్లు. దీని చూర్ణ కషాయము కాకజేసి, త్రిదోషములు హరించి, గుల్మరోగము, జలోదరము, ఆమదోషములను, హరించునని యుఁ జెప్పఁబడినది.

ఇంచుపకులగోత్రము — ఆర్య వైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్య గోత్రములు చూడుఁడు). ఇంచుపకులగోత్రము-ద్వ్యార్షేయగోత్రము (ర) దీనిని ఘోటంకకుల గోత్రమనియు నందురు. సంస్కృతగోత్రము గోప కస, గోపకగణము, ఆపస్థంబసూత్రము, యజు శ్శాఖ, ప్రమాణగ్రంథమాద్యప్రవరఖండ, క్రీ శుఁడు దేవత, భార్య చంద్రాంబ, ఇంద్రకీలాద్రి తపస్థానము, చంద్రసరస్సు తటాకము, జపము కోటి, దీపములు ౩౦, క్షేత్రసంఖ్య ౨౬, గోదానము, ఎండుపోక తెల్లకలువ వర్జనీయములు.

ఇంటగెలచి రచ్చఁగెలువవలెను-ఆంధ్రలోకోక్తి.

ఇంట పిల్లివలెను, బయట పులి వలెను — ఆంధ్రలోకోక్తి.

ఇంట పెళ్లి, ఊళ్లో కుక్కల కడావడి — ఆంధ్రలోకో

ఇంటర్ బౌర్సు సెక్యూరిటీస్ — వాణిజ్యసంబంధపరిభాషాపదము. Interbourse Securities. ఒకేరీతిని (మార్కుపు) వట్టముం గల్గి వే ఱు దేశముల నొకేసమయమున విక్ర యింపఁబడు సెకూ పత్రములు.

ఇంటర్నల్ కంబస్చన్ ఇంజన్ (Internal Combustion Engine) — దు పెట్రోలు, కిరసనాయిలు, క్రూడా మొదలగునవి కాల్పఁబడునవి. ఆవిరి నెక్కుడుగా పనిజేయును. అనుభవజ్ఞులగు యంత్రశాస్త్రవేత్తలు బాయిలర్ ఆవిరియంత్రములకన్న నివి నూటికేబది రెట్లధికపు పనింజేయుననుచున్నారు. మోటారుబండ్లయం దమర్పఁబడునవి, వాయువిమానములయం దమర్పఁబడున వీయంత్రములే. వీటికి గాస్ఎంజను లనియు కూడనందురు.

ఈయంత్రములు రెండు భేదములు కలవిగ నుండును. కొన్ని నాల్గు స్ట్రోకుల సైకిల్ (Four Stroke Cycle) నుపయోగించునవి. వీనిని Otto Engines అనియు నందురు. ఇంక కొన్నిటి ప్రతి Revolution నందు ఒక్కొక Power Stroke ఉండునవి. వీనికి Clork అనియు, Two Stroke Cycle Engines అనియు నందురు. ఈ రెండవతెగ ఎంజినులు ఒకటి లేక రెండు గుఱ్ఱముల బలముగల చిన్న ఎంజినులు మొదలుకొని నూరుటన్నుల బరువుగల Fly Wheel అమర్పంబడు మూడువేల గుఱ్ఱముల బలముగల (Horse Power) పెద్ద ఎంజినుల వరకుఁ గూడ చేయఁబడుచున్నవి. సుప్రసిద్ధమగు డీసెలు ఇంజన్సు (Diesel Engines) ఈ గ్యాసు ఇంజనే (Gas Engine) యట. వీనిని క్రీ. వె. ౧౮౮౩ సంవత్సరమున Gottlieb Daimler అను మహనీయుఁడు వాడుకలోనికిం దెచ్చినవాఁడట. వీనిశక్తి వింతగ అధికపరచిన విధానమునకు Super Charging System అని పేరిడియున్నారు. ఇందు Two Stroke Petrol Engines వేఱు విధముగ పనినొనర్చునవి యని చెప్పఁబడెనట. వాని యందు ప్రతి రెండు స్ట్రోకులందు Power Stroke ఉండనేరదు. Four Stroke Cycle నందు అట్లుకాదట.

ఇంటర్నేషనల్ డేట్సులైన్ — డేటు లైన్ చూడుఁడు.

ఇంటర్ నేషనలిజం (Internationalism) — విదేశసంబంధ మైత్రియందు స్వదేశాభివృద్ధిగలదని నమ్మువారి మతము. యుద్ధము తగ్గదనియు, విదేశపుతగాదాలు అంతర్జాతీయ న్యాయస్థానముల (International Courts) ద్వారా తీర్చుకొని శాంతిం గాపాడవలయునని నమ్మువారి మతము.

ఇంటికి జ్యేష్ఠాదేవి, పొరుగునకు శ్రీమహాలక్ష్మి — ఆంధ్రలోకోక్తి.

ఇంటిగుట్టు ఊరుకట్టు — ఆంధ్రలోకోక్తి. ఇంటిగుట్టు ఇంటికి బలము. ఊరుకట్టు ఊరికి బలము అనియర్థము.

ఇంటిదీపమని తాకితే చేయికాలక మానునా? — ఆంధ్రలోకోక్తి.

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టజాలడు — ఆంధ్రలోకోక్తి.

ఇంటిపేర్లు — ఆంధ్రదేశమున ఇంటిపేర్లు మనుష్యులపేర్లకు ముందుంచబడి వాడబడుచుండును. ఇవి పెక్కు (తొల్లి వారిపూర్వులు నివసించుచుండిన) గ్రామనామములుగను, కొన్ని వారి పూర్వులొనర్చిన ఘనకార్యముల గౌరవార్థమగు పౌరుషనామములుగను, మరికొన్ని ప్రసిద్ధులగు వారి పూర్వుల నామములుగను, మరికొన్ని ఏదో వారి పూర్వులతో సంబంధములుగల ఇతరపదార్థ నామములుగను నుండును. ఇవి అనేకులకొక్కటే పేరుండుట తటస్థించుతరి, వారువారు వేర్వేరుగ తెలియ వారికుటుంబముల పేరులందెల్పుటగాని వేరుకాదు. దక్షిణదేశములందు తండ్రిపేరును ఇంటిపేరుస్థానమునను, తర్వాత తనపేరును చెప్పు వాడుకగలదు. దక్షిణదేశమునందు ఇట్టివాడుక యున్నను, అచటనచట గ్రామనామము లింటిపేర్లుగ వాడబడుచుండుట గాననగుచుడిని. ఉత్తర దేశములందు కుటుంబనామములు ప్రత్యేకముగ గలవు. వానిని పేర్లకుంబిదప వాడుదురు. ఐరోపాదేశములందు ముఖ్యముగనింగ్లాండుసీమలందింటిపేరును Surname అనెదరు. ఇది తొల్లింటి Sire name అనగా కుటుంబమునకు మూలపురుషుడుగ నెంచబడువానిని Sire అని వాడిరి. అవియే నేటికిని ఇంటిపేరులుగ (Surnames) పేరులకు బిదప వాడబడుచున్నవి. వీరిలో కొందరికి వారిపూర్వులు వసించిన తావులపేర్లు ఇట్లుకలవు. ఇంకను వృత్తులవలన గొన్నియు, గ్రామములనుండి కొన్నియు, పెట్టుడుపేర్లుగ గొన్నియు (Nicknames) కూడ గలిగియున్నవని తెలియుచున్నది.

ఇంకను ఆంగ్ల క్రైస్తవులకు రెండేసిపేర్లుండెడిని. అందు మొదటిపేరు ఏ సెయింటు(క్రైస్తవర్షి) యొక్క దినమునందా బాలుడు జన్మించెనో లేక ఏ సెయింటుయొక్క రక్షణక్రింద ఆ బాలుడభివృద్ధి నందవలయునని ఆతని తలిదండ్రులు కాంక్షింతురో ఆ సెయింటుపేరు తొలుతనిడుటయు, పిదప బాప్టిజమ్ (క్రైస్తవమత ధర్మములనిచ్చు సంస్కారము) నందు వేరొక క్రైస్తవనామము ఆబాలున కిడుటయుంగలదు. (క్రైస్తవనామములు చూడుడు).

ఇంటిలో ఈగలమోత బయట సవారీమోత అంతది — ఆంధ్రలోకోక్తి.

ఇంటివారుగొడ్డుగేదంటే పొరుగువారు పాడిగేదెయనెదరా? — ఆంధ్రలోకోక్తి.

ఇంటివారు వ్రేలుతో చూపితే పొరుగువారు కాలితో చూపుదురు — ఆంధ్రలోకోక్తి.

ఇంటెరిమ్ డివిడెండ్లు — వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Interim dividends, అసలు డివిడెండు మొత్తము ప్రకటింప

బడకముందు మధ్యమధ్య (వాటాలకు చెల్లింప నగు) డివిడెండు సొమ్ము చెల్లించుటకుపేరు.

ఇంటెస్టెసీ — వాణిజ్యసంధ పరిభాషా పదము. Intestacy ఆస్తికలవాఁడు తనఆస్తిం గూర్చి ఏవిధమైన విల్లు (ఉద్దేశ పత్రము) వ్రాయకుండ చనిపోయిన స్థితి.

ఇంట్లో తింటూ ఇంటివాసములు లెక్కపెట్టుట — కృతఘ్నుఁడని భావము. ఆంధ్ర లోకోక్తి.

ఇండక్టివ్ మెథడ్ – (Inductive Method) హితోపదేశము చూడుఁడు.

ఇండస్ట్రియాలిజమ్ –(Industrialism) పరిశ్రమల (Industry) వలన దేశధన మభివృద్ధి కాఁగలదనియు, కాన industry బల పర్చవలయుననియు నమ్మెడివారి మతము.

ఇండియమ్ - లోహము — అపురూపమైనది. తెల్లగను, మెత్తగను ఉండు లోహము. దీని కెమికల్‌సింబల్ In. atomic weight 114. 8. atomic number 49, specific gravity 7. 42, melting point సెంటిగ్రేడు థెర్మామీటరు 176 డిగ్రీలు వేడికని చెప్పఁబడినది. తగరముకన్న మెత్తని లోహము. వాతావరణశక్తిం జెడక నిలచి, ఎదిరించగల లోహము.

సిలేసియాలోని ఫ్రీయిబర్గుపట్టణముకడనున్న గనులలో జింకుబ్లెండీయందు తొలుత క్రీ. శ. ౧౮౬౩ సంవత్సరమున కనిపెట్టంబడినది. కనిపెట్టిన పరిశీలకులు Reich and Richter అను రసాయనశాస్త్రవిదులు.

ఇండియాదేశము — తొల్లింటి భరతవర్షము, లేక భరతవర్ష దేశము, నామధేయము భరతఖండమనఁ బరగుచుండెడిని. ఇందనేక దేశములు అనేకులగు రాజులచే పరిపాలింపఁబడుచుండెను. (తొల్లింటి రాజ్యములు చూడుఁడు). వారినుండి మహమ్మదీయుల హస్తగతమై, వారి నుండి వేఱ్వేఱు ఐరోపాదేశస్థుల పాలంబడి ఎట్టకేలకు బ్రిటీషుప్రభుత్వమునకుం జేరియున్నది. ఈ మధ్యకాలములందు మహమ్మదీయులనాడు ఉత్తరభాగమునకు హిందూస్థాన మని పేరుకలిగి అది సర్వత్రా వ్యాపించి దేశమునంతను హిందూదేశమని విదేశస్థులు వాడసాగిరట. దాని నాంగ్లేయులు ఇండియా యని చెప్ప మొదలిడిరి. నేఁటికిని అదియె వాడుకయుండినది. దీని కుత్తరమున ముఖ్యమైన ఎల్ల హిమవన్నగపఙ్క్తి; క్రింది మూఁడుదెసలందు సముద్రమే. తూర్పుసముద్రమునకు బంగాళాఖాతమనియు (తొల్లింటి రత్నాకరము), దక్షిణదిశనున్నది మహోదధి. (దీని నిప్పుడు హిందూమహాసముద్ర మనుచున్నారు), పశ్చిమమునన్న పశ్చిమసముద్రమున కరేబియా సముద్ర మని ఆంగ్లేయులచే పేరిడంబడినది.

ఇండియాదేశము వైశాల్యము పదునేనులక్షల చతురపుమైళ్లని యందురు. ఇప్పుడు బ్రిటీషు పరిపాలనక్రింద సామ్రాజ్యమై యున్నది. ఇంగ్లాండుభూపతి ఇండియాచక్రవర్తి యనంబడుచున్నాఁడు. ప్రపంచమున నిండియాదేశము ఎక్కువ పెద్దది యగు ద్వీపకల్ప మని చెప్పఁబడుచున్నది. పెద్దదేశమగుటయు, అనేక దేశములందు చేరియుంటయు, గొప్ప పర్వతపఙ్క్తులు, నదులు, వేఱ్వేఱు శీతోష్ణస్థితులం గల్గియుంట భూగోళశాస్త్రజ్ఞు లచ్చెరువంది దీని నొక ఖండముగా జెప్పనగునని వచించియున్నారు. ఈమహాసామ్రాజ్యచరిత్ర వ్రాయఁబడలేదు. ఉన్న చరిత్ర పురాణములందు చెప్పఁబడినది.

మూఁడువైపుల నిండియాదేశముం జుట్టిన సముద్రతీర మించుమించు నాల్గువేలమైళ్ళ పొడవుండును. కాని భూమిలోనికిం జొచ్చుకొనివచ్చి

పొగయోడలకు మంచి నౌకాశ్రయము నొసంగ తగిన వీలుగలతావు లట్టె కానరావు. ఇట్టివి పశ్చిమమున కాంబే సంయుక్తాగ్రగుడము, కచ్ఛి సంయుక్తాగ్రగుడము, దక్షిణమున మన్నారుసంయుక్తాగ్రగుడము, పాంబన్జలసంధి, ఫాక్సుజలసంధియు నై యున్నవి. బొంబై రేవు పశ్చిమమున చక్కని రేవుగ నేర్పడియున్నది. తూర్పున చెన్నపురికి అట్టి నైసర్గికమైన సనుపాయములు లేకున్నను కృతకముగ నొక నౌకాశ్రయ మేర్పరుపఁబడినది. విశాఖపట్టణపురేవు భూమిలోన నొక తంపరం ద్రవ్వివై చి ంచియున్నారు. చెన్నపురివైపు తూర్పుతీరమునకు కోరమండలతీరమనియు, నైఋతిదిశకు మలబారుతీరమనియు పేరిడఁబడినది. ఇంకను కొన్ని సముద్రతీరపు పట్టణములకడ ఓడలనాపు ఏర్పాటు లేర్పరుపఁబడియున్నవి.

దక్షిణపుదిశను కన్యాకుమారి అగ్రము మళయాళభూమియందు తిరువాన్కూరురాజ్యమున గలదు. ఇట నొక సుప్రసిద్ధదేవస్థానము కన్యాకుమారీదేవిది కలదు. సింధుదేశమున మోంజీ అగ్రమును (పశ్చిమాగ్రము) డియూ అగ్రము కతియ వాడద్వీపకల్పమునకు దక్షిణమ్మునసున్నది. సింహళద్వీపమున కుత్తరకొన కెదురుగ కలిమెరీయగ్రమును, మహానదిముఖద్వారమున కుత్తరముగ పాల్మెయిరా అగ్రమును కలవు.

పర్వతపఙ్క్తులలో హిమాలయమగ్రగణ్యము. ఇది ప్రపంచమంతటిలో నెత్తైన పర్వతస్థలి. దీనియం దెత్తైన గౌరీశంకరశిఖరము (ఇప్పటి ఎవరెస్టు శిఖరము) ౨౯,౦౦౨ అడుగుల ఎత్తుగలది. దీనిని అచటివారు దియోధుంగయనియు ననుచుందురు. నేపాలదేశమునకుం బశ్చిమహద్దున కాంచనగంగ (ఇప్పటి కెంచింజంగ) శిఖరమును కలదు. ఇంకను ధవళగిరి, కైలాసశిఖరము మొదలగు శిఖరము లనేకము లీ హిమవన్నగమున చెప్పందగినవి కలవు. దీనియొక్క శాఖయగుగరళ పర్వతమున గరళశిఖరము, మాంధాతశిఖరము సుప్రసిద్ధములు. మాంధాతశిఖరముకడ నొక గుహయందు సుప్రసిద్ధుం కృతయుగాలంకారభూతుం బరగిన మాంధాతచక్రవర్తి తపం బొనర్చి యోగనిష్ఠచే తన భౌతికశరీరమును వీడిన పవిత్రస్థలియందు నేటికిని ఆయన యస్థులు పూజింపఁబడుచున్నవి. హిమవన్నగము ౧,౫౦౦ మైళ్ల పొడవును, అనేకతావుల నెక్కువతక్కువలతో ౨౦౦ మైళ్ల వెడలుపును కలదిగ జెప్పఁబడినది. హిమవన్నగమునకు దక్షిణమువైపునగల పర్వతములలో నాదినున్న పఙ్క్తికి శివాలిక్పర్వతములని (తొల్లింటి సవాలాకనంబడు సపాదలక్షపర్వతము) లక్షా ఇరువదియైదువేల శిఖరములుంట నా పేరు గల్గినది. ఇం దడవిమృగములు గల అరణ్యములు కలవు. హిమవన్నగపాదభూమికి తరై యని పేరు కలదు. ఇది చాలా చెమ్మనేలయు, అనారోగ్యప్రదేశమునై యున్నది. దీనియం దిటీవల తోటలనాటియు, వ్యవసాయములకనుకూలముగ జేసియు బాగుచేయుచున్నారు.

ఆఫ్ఘను స్థానమునకు, ఇండియా దేశమునకు నడుమనున్న పర్వత పఙ్క్తికి సులైమాన్ పర్వతములనిపేరు. దీనియం దెత్తైన శిఖరము తఖ్తీసులైమానన సోలోమోన్సింహాసనమని యర్థము. ఇది ౧౧,౩౦౨ అడుగుల ఎత్తుకలది. బెలూచిస్థానమునకును ఇండియాకును నడుమ హాలా పర్వత పఙ్క్తి కలదు. గంగానది, సింధునది ప్రవాహ ప్రదేశములనడుమ ఆరావళి (తొల్లింటి ఆదర్శావళి) పర్వత పంక్తి కల దిది ౩,౬౦౦ అడుగుల ఎత్తుకలదని చెప్పఁబడినది. దీనియం దెత్తైన శిఖరము ఆబు (తొల్లింటి అర్బుదము) శిఖరము. ఇది సముద్రపు నీటిమట్టముపై ౫,౬౫౦

అడుగుల ఎత్తుకలదిగనున్నది. దేశమున నడుమగాఁ దూర్పు పడమరలకు వింధ్య పర్వత పఙ్క్తి వ్యాపించి యున్నది. ఇది దక్షిణ హిందుస్థానపు (ఇప్పటి డక్కన్) పీఠభూమినంటిన ఉత్తరపు హద్దుగ కాంబేసంయుక్తాగ్రగుడము నుండియుం గలదు. దీనిశాఖలలో నొకటియగు మేఖల పర్వతమున జనించి అరేబియా సముద్రమున సంగమించు నర్మదా (రేవానది) నదికోవ కుత్తరపు టెల్లగానున్నది. దీనియొక్క శాఖయెయగు కైమూరు పర్వత పఙ్క్తి తూర్పుగానున్నది. తపతీ, నర్మదా నదుల నడుమంగల పర్వత పఙ్క్తికి సాత్పుర (తొల్లింటి సప్తపుర) పర్వతములనిపేరు. తపతీ దక్షిణభాగమునంగల పర్వత పఙ్క్తికి నార్త రఘాట్సు (ఉత్తరపర్వత) అని యనంబడుచున్నది. దీనికి దక్షిణాపథోత్తర పర్వత పఙ్క్తి యనిపేరు. ఇవియన్నియు నించుమించు విద్యాసంబంధములు గనే యున్నవి.

దక్షిణాపథ (డక్కన్) పీఠభూమికి పశ్చిమపు హద్దుగా సహ్యాద్రి పర్వత పఙ్క్తి కలదు. దీని నిప్పుడు పడమటికనుమలు (Western Ghats) అనుచున్నారు. ఇది దక్షిణమున కన్యాకుమారి అగ్రమువరకు వ్యాపించియున్న పశ్చిమాచలము. ఎత్తు ఇంచుమించు సముద్రపు మట్టముపై 3,000 అడుగులు. ఈపశ్చిమాద్రి పర్వత పఙ్క్తికిని పశ్చిమ సముద్రమునకును నడుమ ముప్పది లేక నలుబది మైళ్ల వెడల్పుగల భూప్రదేశము కలదు.

ఇటులనే దక్షిణాపథ పీఠభూమికిం దూర్పు టెల్లగ పూర్వాచల పర్వత పఙ్క్తి కలదు. దీని నిప్పుడు తూర్పు కనుమలు (Eastern Ghats) అనుచున్నారు. పూర్వాచల మించుమించు రెండు వేల అడుగుల ఎత్తుకలదిగను, అనేకతావుల ననేక నామములం గల్గినదిగను యున్న పర్వత పఙ్క్తి. పూర్వాచల పశ్చిమాచలములు దక్షిణపు కడను పళని పర్వతములందునను కలియుచున్నవి. ఇటుల దక్షిణాపథము యొక్క మూడుదిశలను పర్వత పఙ్క్తు లంగల్గి త్రికోణాకార పీఠభూమిగ నున్నది. ఇది పెద్దదియగు పీఠభూమి. దీనిక్రిం బిదప చెప్పందగినది మాళ్వా (మాళవ) పీఠభూమి. ఇది వింధ్యోత్తర పాదము నంటియేయున్న త్రికోణాకారముననున్న పీఠభూమి చిన్నది. ఇది గంగానది తట్ట ఏటవాలు కలది. దక్షిణాపథ పీఠభూమి సముద్రపుమట్టముపై నించుమించు రెండు వేల వరకు అడుగుల ఎత్తుం గల్గియున్న భూప్రదేశము.

గంగానది ప్రవహించు సమతలము ఉత్తరమున హరిద్వారము మొదలు తూర్పునకును, ఇంచుక ఆగ్నేయమునకును వ్యాపించి బంగాళాఖాతముకడనున్న గంగానది డెల్టాకడ ముగియుచున్నది. ఇది ప్రపంచమున గల సమతలములలో గొప్పవాటియందొక్కటి. మిగుల సారవంతమై ఫలవంతమై బహు జనవంతమైనది. పిదపఁ జెప్పఁదగినది సింధునది ప్రవహించు సమతలము. ఇది ఉత్తరమున హిమాలయపర్వత పాదమున ప్రారంభమై దక్షిణమున పశ్చిమ సముద్రము వరకుంగలదు. ఇందు ఉత్తరభాగమున నదికి తూర్పుగా నిసుకప్రదేశము కూడ కలదు. దానికి తార్ అనియు, ఇండియన్ ఎడారి యనియు వాడుకనామములు కలవు. ఈరెండు సమతలప్రదేశములు పాంచాలదేశమున కలియుచున్నవి. ఇట్లయ్యు నివి ఆనదులు ప్రవహించు దిక్కులకు ఏటవాలుం గల్గియున్నవి. ఇంక దక్షిణాపథ పీఠభూమి కిరుదెసలను పూర్వపశ్చిమ పర్వతపఙ్క్తులకవ్వల సముద్రములదనుక వ్యాపించిన సమతలప్రదేశములు కలవు. అందు పశ్చిమమువైపు సమతలము వెడల్పు తక్కువయయ్యు గొప్ప సారవంతమగు భూమి. తూర్పువక్క సమతలము అధికమైన వెడల్పు కలది.

నదులయందు గంగానది అగ్రగణ్యము. దీని సరియగుపేరు భాగీరథి (గంగానది చూడుఁడు). పవిత్రవంతముగ నెంచంబడుచుంటయేగాక వ్యవస్థాయములకు జీవకళనొసంగి ఓడలు నడువందగి నదిగ నున్నది. మిగుల సుప్రసిద్ధము. తరువాతఁ జెప్పఁదగినది బ్రహ్మపుత్రానది. హిమాలయ పర్వతపఙ్క్తి కవ్వలంబుట్టి ఒక పొడవైన లోవ గుండా సేంపూనది యని పేరంబరగుచు తూర్పు దెసగా ప్రవహించుచు దిహాంగునదిం గల్పుకొని ఆసాముదేశము ప్రవేశించుచో పాయలుగ జీలును. పశ్చిమశాఖకు కోనై యనియును, తూర్పుశాఖకు మెగ్నా యనియును, మధ్యశాఖకు బ్రహ్మపుత్ర యనియును వాడుకనామములం గల్గి, వేఱొకశాఖ గంగానదితో కలసి పద్మానది (పుడ్డా) యనఁబేరంది వేఱొకశాఖ సురమా నదితో కలసి గంగతోసహా బంగాళాఖాతము నందు సంగమించును. గంగానది పొడవు ౧,౫౬౦ మైళ్లు, బ్రహ్మపుత్రానది ౧,౮౦౦ మైళ్లు పొడవనియు, వెల్లువలకాలమున ఎక్కువ అపాయకరముగ నుండుననియు, ప్రవాహము ఎక్కువ వడింగల్గి యుండుననియు చెప్పఁబడినది.

గంగానది గంగోత్తరి కించుకయవ్వల గోముఖ హిమనిలయమున భగీరథాశ్రమస్థానమున జనించుచున్నది. గంగోతరి సుప్రసిద్ధతీర్థము. ఇట ఊదారంగు, బంగారురంగు కమలములు గల సరస్సుగుండా వదియుండును. హిందువులకుఁ బవిత్రవంతమగు మహానది. దీనిని నిరసించుటయే విధిగా తలంచు క్రైస్తవులుసైతము పరిశీలనల వలన తేలిననిజము నీటియందు క్రిములు ఉండ నేరవను సిద్ధాంతమును కాదనలేక మౌనముద్రం బూనుదురు. గంగానది కుత్తరమునందు యమునానది, [illegible] నది, హిమవన్నగము నుండియు వింధ్యమునుండి శోణభద్రను, ఇంక నితర తావులనుండి [illegible] లేక [illegible], గోమతి, గండకీనది, కుశీనదుల నుపనదులుగను, దక్షిణమున టోన్సునది, కర్మనాశ నదుల నుపనదులుగను తనయందు చేర్చుకొనుచున్నది. వింధ్యపర్వతమున జనించు చర్మన్వదీ (ఇప్పటి చంబల్) నదియును, వేత్రవతీ (ఇప్పటి బేట్వా) నదియును యమునానది కుపనదులై, అందుఁ జేరుచున్నవి. టోన్సునదికిఁ దొల్లింటిపేరు తమసానది.

గంగానదియు, బ్రహ్మపుత్ర శాఖయుంగలసి పద్మా (పుడ్డా) నది యైనదని మున్ను వివరింపఁ బడినది. అది కోనై నదితో గోవాలేండుకడ సంగమమై నడచును. భాగీరథిగంగయొక్క దిగువభాగమున త్రివేణియను గ్రామమున గంగ మూడుగ చీలును. దీనిని ముక్తవేణియని యందురు. అలహాబాదునగరమందున్న ప్రయాగ (ఇప్పటి దారాగంజి) కడ త్రివేణి యుక్తవేణి యనియు, ఇట సరస్వతీనది యంతర్వాహినియై గంగయందు చేరుననియుఁ జెప్పఁబడినది. కలకత్తా ప్రక్కంబడి ప్రవహించు గంగానదిశాఖకు హుగ్లీ యనిపేరు. ఇది బంగాళములోని హుగ్లీ పట్టణమునంటి ప్రవహించుట నీపేరు. వాడుకయైనదిగాని తొల్లింటిపేరు తెలియుటలేదు. గంగా బ్రహ్మపుత్రలుచేర్చిన గొప్ప డెల్టా ప్రపంచమున పెద్దడెల్టాయని జెప్పఁబడినది. దానికవ్వలనున్న చిన్నచిన్న లెక్కలేని దరిదరినే కడుసమీపమున నున్న దీవులన్నియుంగలసి సుందర వనము (Sunderbuns) అనంబడుచు అనారోగ్య ప్రదేశముగను, పులులకు మొసళ్ళకు నునికిపట్టుగను, వేటలతావుగను ఉన్నది.

పిదపఁ జెప్పఁదగినది సింధునది. ఇది ఇండియాలో పెద్దనది. ౧,౮౦౦ మైళ్ల పొడవుగలది. టిబెట్టుదేశమునందలి హిమవన్నగ కైలాసశిఖర పశ్చిమదిశను రావణహ్రద (రఖస్తల్) సరస్సునకవ్వలి బొడువ[illegible] నీటియూటలందు జనించి,

పశ్చిమవాహినియై నడచును. శతధ్రు (ఇప్పటి సట్లెజ్) నదియు ఈనేలనే జన్మించునది. కాశ్మీర దేశముంజొచ్చి దక్షిణవాహినియై యనేక చిన్న ప్రవాహములం గల్పుకొని బలపడి, పాంచాల దేశముంజొచ్చి దక్షిణవాహినియై, యైదునదులం గల్పుకొని సింధుదేశముగుండా నడచి, పశ్చిమ సముద్రమున సంగమించును. దీనికి పశ్చిమమున ప్రధానమగు ఉపనది కుభా (ఇప్పటికాబూల్నది) నది యనంబడుచున్నది. తూర్పునం గలియు నదులు ౧. రవి (ఇప్పటి రావీనది) దీనికింకను వేఱ్వేఱు గ్రంథములందు ఐరావతి, పరూష్ణి, హైమవతి యను నామములు వాడంబడినవి. ౨. విపాశానది (ఇప్పటి బీయాస్), ౩. అశక్ని (ఇప్పటి చీనాబునది), ౪. వితస్తానది (ఇప్పటి జీలమ్‌నది) ౫. శతధ్రు (ఇప్పటి సట్లెజి) యను నదు లైదింటిని గల్పుకొనును. ఈయైదు నొకటి నొకటి సంగమించి యైన ప్రవాహమే సింధునది యందు సంగమించును. అద్దానికి పంచనదమని పేరయ్యెను. సింధువనిన సముద్రమని యర్థము. ఎక్కువ వెడలుపుంగలిగియుంట నీపేరిడియుండి రని తోచెడిని. ఇట్టి గంభీర నామరూపములం గల్గిన యీనది ఎక్కువలోతైనదికాదు. పురాణ ములందిది నదమని చెప్పంబడినది.

గోదావరి లేక గౌతమీనది- నాశికాత్ర్యంబకముకడ జన్మించి, నైజామురాజ్యముగుండా నడచి భద్రాచలము, రాజమహేంద్రవరముల ప్రక్కంబడిజని బంగాళాఖాతమున సంగమించును. దీనికి వరద మంజీర మొదలగు నుపనదులు కొన్నిగలవు. కృష్ణానది వేణీనదితోఁ గలసి కృష్ణవేణీ లేక కృష్ణానది యనంబరగుచు బెజవాడ ప్రక్కఁబడిచని బంగాళాఖాతమున సంగమించును. తుంగభద్ర ఉపనదియై దీనియం[illegible] కలియును. తుంగానదియు, భద్రానదియుంగ[illegible] తుంగభద్రా నదిగ పేరందినవి. కావేరీనది దక్షిణదేశమును ఫలవంతముగఁ జేయుచున్నది. మహానది మధ్యరాష్ట్రములగుండా ప్రవహించి కటకముం జుట్టి నడచి, ఛండీబాలేశ్వరముకడ సంగమించును. గోదావరి పొడవు ౯౦౦ మైళ్లు. కృష్ణానదిపొడవు ౮౦౦ మైళ్లు, కావేరి ౪౭౦ మైళ్లు, మహానది పొడవు ౫౨౦ మైళ్ళు.

భరతదేశమునవర్ష వాయువులు(Monsoons) రెండుగ నున్నవి. నైఋతిదిశనుండి వీచు వర్ష వాతమొకటియు, ఈశాన్యదిశనుండి వీచు వర్ష వాతమొకటియు వర్షములం గురిపించును. మే నెల మొదలు సెప్టెంబరుదనుక ఈశాన్యదిగ్వర్ష వాతమును, అక్టోబరుమొదలు మార్చినెలవరకు వాయవ్యదిగ్వర్ష వాతము వేఱ్వేఱు తావులందు వర్షములం గురిపించును. ఆంధ్రదేశమున రెండును, అందు ముఖ్యముగ నీశాన్యదిగ్వాతము వర్షింపఁజేయును. హిమాలయ దక్షిణపు ఏట వాలు ప్రదేశములందునను, బ్రహ్మపుత్రానది ప్రవహించు లోయయందునను, వర్షమధికము కురియును. అచటి కాశీపర్వతములందు, అందు ముఖ్యముగ చిర్రాపుంజి యనుతావున నేటేట ౫౨౩ అంగుళముల వర్షము గురియును. ఇది ప్రపంచమున నెక్కువ వర్షముకురియు తావని చెప్పఁబడినది. ఇత్తావు ఆసాముదేశములోనిద్ది. పశ్చిమసముద్రతీరమున వర్షమధికము. అందు మహాబలేశ్వరపు కొండలందు ౨౪౦ అంగుళముల వర్షము కురియును. తూర్పుకనుమల కవ్వలి సముద్రతీరప్రదేశములందు వర్షము తక్కువగా కురియును. ఆదర్శావళి (ఆరావళి) పర్వతపశ్చిమ భాగమున వర్షము బొత్తిగా తక్కువకురియును. దక్షిణాపథ తూర్పుతీరప్రాంతమున ఈశాన్యదిగ్వాతవర్షములును, పశ్చిమతీరముల వైపున నైఋతిదిగ్వాత వర్షములును ముఖ్యములు. బొంబై ప్రాంతమున నేటేట ౭[illegible] అంగుళములును, కలకత్తాయందు ౬౬ అంగుళములును, చెన్నపురి

ప్రాంతమున ౫౦ అంగుళములును, ఢిల్లీప్రాంతముల ౨౪ అంగుళములును, సింధుదేశోత్తరభాగమున రెండంగుళములును, ఏటేట వర్షించుచుండునని లెక్కింపఁబడినది. శీతోష్ణస్థితియు వర్షములం బట్టి చాలవరకుండునందురు. బంగారు, వెండి, రాగి, తగరము, సీసము, తుత్తునాగము, రత్నములు, రాక్షసబొగ్గు, కలప దేశమున కలవు. సముద్రతీరములందు సముద్రలవణమును చేయుచున్నారు. హిందూస్థానపు భాగములందు సైంధవలవణము వాడుచుందురు. రాజపుత్రస్థానములోని సాంబహారు (ఉప్పునీటి) సరస్సునుండి సముద్రపునీటినుండివలెనే ఉప్పును జేయుచుందురు. దీనికి సౌవర్చలవణమని పేరు. సింధుదేశపు గనులందు దొరకుటం జేసి సైంధవలవణ మనఁబరగెను. భరతదేశపు భూములం దన్నితావులందు నుదకస్వాస్థ్య ముండెనేని అన్ని పంటలు పండుచున్నవి. వర్షానుకూలమునగాని, కాల్వలగుండ నదీజలములఁ బ్రవహింపం జేసిగాని భూములను ఫలవంతముగఁ జేయు ప్రయత్నములు చేయంబడుచున్నవి. ఇంకను పంటచెరువులందు నీటినినింపి పొలములకుపయోగించుటయుంగలదు.

దేశమున వసించుప్రజ లనేక జాతులవారు కలరు. అనేకభాషలను మాట్లాడుదురు. అనేక మతములవారు గలరు. జాతులందు బ్రహ్మ, క్షత్రియ, వైశ్యజాతులును, భాషలందు హిందీ, ఉరుదు, ఆంగ్లము, తెలుఁగు, అరవము, బర్మా భాషలును, మతములందు హిందూ, మహమ్మదీయ, క్రైస్తవ, బౌద్ధ, జైన, మతములు, వాని అంతర్భేదములును వ్యాపించియున్నవి. బాటలు, ఇనుపబాటలు బాగుగనే యున్నవి. దేశము బ్రిటీషుప్రభుత్వ పరిపాలనయందున్నది.

రాజకీయముగ పరిపాలన విధానమునుండి ఇప్పటి ఇం ౧. బ్రిటీషు ఇండియా యనియు, ౨. ఫ్యూడేటరీ ఇండియా యనియు, 3. ఇండిపెండెంటు ఇండియా యనియు, ౪. ఫ్రెంచి ఇండియా యనియు, ౫. పోర్చుగీసు ఇండియా యనియు నైదుగా చెప్పవలసియుండును. బ్రిటీషు ఇండియా యన చక్రవర్తిగారి రాజప్రతినిధి యగు వైస్రాయి ద్వారా పరిపాలింపఁబడుచున్న దేశభాగము. ౨. ఫ్యూడేటరీ ఇండియా యన బ్రిటీషు ప్రభుత్వమువారి వైస్రాయి ఇండియాప్రభుత్వపు రక్షణక్రింద స్వదేశీ భూపతులచే పరిపాలింపఁబడుచున్న స్వదేశ రాజ్యము. ఇవి హైదరాబాదురాజ్యము, మైసూరు రాజ్యము, కాశ్మీరరాజ్యము మొదలగు రక్షిత సంస్థానరాజ్యములు. ఇవి దేశమున పెక్కులు గలవు. కొన్ని వైస్రాయి క్రిందను, కొన్ని గవర్నరుల క్రిందను ఉన్నవి. 3. ఇండిపెండెంటు ఇండియా యన నేపాలరాజ్యము, భూటాను రాజ్యము నను స్వతంత్ర రాజ్యములు రెండు. ఇవి రక్షిత సంస్థానములుకాక స్వతంత్ర రాజ్యములై యున్నవి. ౪. ఫ్రెంచిఇండియా యన పుదుచ్చేరి ప్రోవిన్సు, యానాము, కారికాలు, చంద్రనాగోరు, మాహీ లైయున్నవి. ౫. పోర్చుగీసు ఇండియా యన గోవాప్రోవిన్సు (పంజమ్ ద్వీపముసహా) డయ్యూ, డామనులై యున్నవి. వీటివీటింగూర్చి ఆయాతావులఁ గననగును. (భరతదేశము చూడుఁడు).

ఇండివిడ్యుయలిజమ్ — (Individualism). కేవల సాంఘికములుగఁ గాకుండ ప్రత్యేక ప్రత్యేకముగ ప్రతి మనుష్యునకు కర్మ స్వాతంత్ర్యముండునటుల ధర్మము, నమ్మకము. ఇది రాజకీయ మతము.

ఇండుప (కాయలు లేక గింజలు) చెట్టు — లా. Strychnos potatorum ఆంగ్ల Cle -nut tree సం. అంబు ప్రసాద, క

దీని కాయలలోని గింజలను ఇండుప కాయలనియు, ఇండుప పిక్కలనియు, చిల్ల గింజలనియుఁ గూడ వాడుచున్నారు. అరగఁ దీసిన గంధము జిగటగ నుండును. నీటియందలి బురద నడుగంటఁ జేయును. మేహశాంతి, వీర్యపుష్టి జేయును. కంఠ మెఱుపు రోగమును, అగ్నిమాంద్యము, గ్రహణి, మూత్రకృచ్ఛ్రములను నివారించును. పాలతోఁ గల్పి తినుచుండిన ఇంద్రియ నష్టమును మాన్పును. కాయల కూరను కొందఱు తినెదరని తెలియుచున్నది. అది కఫపైత్యము, రక్తపైత్యము, క్షయ నేత్ర రోగములు, మేహము, ప్రమేహము, విష దోషములు హరించును. విరేచనబద్ధము జేయును. ముదిరిన కాయల చూర్ణము నందు వమనము గల్గించుగుణము గలదు.

ఇండెంటు — వాణిజ్యసంబధ పరిభాషా పదము. Indent- దీనిని order అనియు నందురు. ముఖ్యముగ విదేశపు వర్తకులు తమ నిమిత్తము వలయు సరకులంగొని పంపుమని తపిశీళ్లతో ధరలతో తెలుపు పత్రమును ఇండెంటనియు, దేశములో నడచు వానికి ఆర్డరనియు, వాడుచున్నారు.

ఇండెక్సు నెంబర్సు — (Index Numbers). వాణిజ్య సంబంధ పరిభాషా పదము.

ఈ ఇండెక్సు నెంబరును ఒక దేశమునందొక సంవత్సరమున ధర ప్రమాణము (Price Level) ను తెలుపుట కుపయోగింతురు. ఈ అంకెలను ప్రతివత్సరమును లెక్కగట్టుదురు. ఈ లెక్కలను బట్టి వెనుకటి సంవత్సరమున కన్న వస్తువులధరలు పెరిగినదియు తరిగినదియు గ్ర[illegible]పనగును. ఈ [illegible]బట్టి వర్తకము నడచు[illegible]ను. వెనుకటి [illegible] (౧౦౦) అనుకొని ఇప్పటి ధర నూటి కింత పెరిగినదియు, లేక తరిగినదియుఁ జెప్పుదురు. ఇప్పుడిప్పుడు వీని యుపయోగము మిక్కిలిగఁ గన్పడుచున్నది.

ఈ నెంబరును గనుఁగొను మార్గములు నాలుగు- ౧. సగటు ధర తెలిసికొనుట (Simple Average), అన్ని వస్తువుల ధరలను వరుసగ వేసి కూడగా వచ్చినమొత్తమును వస్తు సంఖ్యచే భాగింపగా వచ్చిన అంకె. ౨. ప్రతి ధర యొక్క స్క్వేరు రూటు (Square Root) ను తెలిసికొని వానినుండి సగటు ధర కని పెట్టుట. 3. ధర లన్నియు నణాలు పైసలు నుండియు క్రమముగా హెచ్చునటుల వరుసగ వేసి, వానిమధ్యనున్న ధరను దీసికొనినచో నది సరిగా సగటు ధరను తెలుపును. ౪. దీనిని (Weighted Average) అందురు. సామాన్యముగా దీసికొనిన వస్తువులకన్న ఉపయోగమున ముఖ్యమైన వస్తువులు కొన్నియుండును. ఉదా:- ఉప్పు, వస్త్రములు, మొదలగునవి. తక్కిన వస్తువుల కన్న నది యెన్ని రెట్లు ముఖ్యమైనదో తెలిసికొని అన్నిసారు లా ధరను పట్టికలో జేర్చిన పిదప సగటును తెలిసికొందురు. ఈ విధానమంతగా వాడుకలో లేదు.

ఈ అంకెలను ప్రభుత్వముల్నయుఁ బ్రకటించుచుండును. ఎకనామిస్టు (Economist) మొదలగు పత్రికలు కూడ ప్రకటించుచుండును. రెండు సంవత్సరముల ధరలు పోల్చిచూచినప్పుడు మొదటి వత్సర మెన్నిరకముల వస్తువులు తీసి కొంటిమో మఱుసటి సంవత్సరము కూడ నన్నిటినే, అంత పరిమాణముగల వానినే తీసికొని ధరలు నిర్ణయింప వలెను. ఈ అంకెలిట్లు వాడఁబడుచున్నను [illegible]ప్రమాణమును సందేహించు

ఇండెమ్నిటీ — వాణిజ్యసంబంధపరిభాషా పదము. హామీయని యర్థము. Indemnity- ఒకరిపనికై, లేక ఒకరిపనికై వేఱొకరు హామీ యుందురని పూచీపడుట. అటులాతఁడు వ్రాసిన పూచీపత్రమునకు Indemnity Bond అని పేరు.

ఇండో చైనీ స్పెన్సులా — (ద్వీకల్పము) ఆశియాఖండమున బంగాళాఖాతము నకును, చీనాసముద్రమునకును నడుమనుండిన ద్వీపకల్పము. వరిపండు ఫలవంతమైన లోవలింపు గల భూమి. గొప్ప కలపనిచ్చు అరణ్యములు కలవు. గటపరచాచెట్లు కొంచెము మిగిలి యున్నను అయిపోయినవని చెప్పవచ్చును. టేకు, ఎబొనీ, వెదురు సమృద్ధిగాఁగలవు ఇది అప్పరు బర్మా, లోవరుబర్మా, షాన్‌స్టేట్సు, సయాం దేశము, టాంగ్కిన్‌రాష్ట్రము, అనాందేశము, ఫ్రెంచికొచ్చిన్‌చీనారాష్ట్రము, కొచ్చిన్‌చీనాదేశము, మలయాపెనిన్సులాలు కలసిన దేశభూమి కీపే రిడియున్నారు. (అవి చూడుఁడు).

ఇండోపార్థియను నృపతులు — (లేక ప్లహ్లావనృపాలురు). వీరు శకవంశనృపతులకుం బిదప క్రివి, లేక అరాతిదేశమనం బరగిన పాంచాలదేశభాగముల నేలినవారు. వీరి పాలనము క్రీ. పూ. ౧౫౬ మొదలు ౧౧౪ వఱకు నలువదిరెండు సంవత్సరములు. వీరు ౧. గోండోఫారిస్, ౨. అబ్దాగసీస్, 3. అర్తాగ్నీస్, ౪. అర్సాకీస్, ౫. పకోరిస్, ౬. సనబరిస్ అను నార్గురు. వీరు రాజప్రతినిధులద్వారా ఏలినవారు గాని స్వంతముగ పరిపాలించినవారు కారు.

వీరిలో కడపటినృపతిని కుజల్కత్ఫిసీస్ అను పేరుగల కుషానునృపతి యోడించి పదభ్రష్టునిగ నొనర్చ పరిపాలన యంతమయ్యెను. (క్రివిదేశము చూడుఁడు).

ఇండోశాఖ క్షత్రియులు — పురిహారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ఇండోసిథియను నృపతులు — శకవంశ నృపతులు చూడుఁడు.

ఇందీవరాక్షుఁడు — గంధర్వుఁడు, ప్రభువు. తండ్రి నలనాభుఁడు. అక్క వరూధిని. ఒక ఋషివద్ద మాయోపాయమున నాయుర్వేద్యాభ్యాసమొనర్చి పిదప నాతనిం బరిహసింప నాఋషి యలిగి రాక్షసత్వమందుమని శపించె. నాపాపము వరూధినీసుతుండగు స్వరోచివలన విముక్తియయ్యెనని చెప్పఁబడినది. ప్రశంస మార్కండేయపురాణమునఁ గలదు.

ఇందుమతీదేవి — విదర్భరాజపుత్రిక. భర్త అయోధ్యాపురాధీశుండగు అజమహారాజు. కుమారుఁడు దశరథమహారాజు. మనుమఁడు శ్రీరాముఁడు.

ఇందుర్తిసీమ — కృష్ణా, గుంటూరు మండల భాగములందు వ్యాపించి యుండెను. ఇందుర్తిప్రాంత సీమ యని భావము.

ఇందువరి గోత్రము — కథ లేక కథ్యగణము చూడుఁడు.

ఇందుక్ష్వేడ న్యాయము—చంద్రుఁడు, విషము (హాలాహలము) ఒకేరీతిని పాలసముద్రమున జనించినవేయైనను చంద్రునకు, విషమునకు నేపోల్కియు లేదు. పరమేశ్వరుఁడు చంద్రుని శిరమునధరించి విషమును మ్రింగక, ఉమియక, గళమున నిర్బంధించి యుంచెను.

ఇందూరు సంస్థానము — దీనిని హోల్కారున్న టెరిటరీలనియు నందురు. నర్మదా నది కిరుప్రక్కలను వ్యాపించియున్న రాజ్యము. రాజ్యమున నల్లమం దధికముగ నుత్పత్తి యగుచున్నది. వైశాల్యము ౪,౦౦౦ చతురపుమైళ్లు. రాజ్యమున కొండజాతివారగు భీలుజాతివారు

విస్తారము కలదు. మూలపురుషుఁడు రైతనియు, క్రీ. వె. ౧౬౦౩ లో జన్మించినవాఁడనియు చెప్పఁబడినది. ఇండోర్పురము రాజధాని (దీని తొల్లింటిపేరు ఇందూరు). దేశమునందు వింధ్య పర్వతములు కలవు. (సెంట్రలిండియా ఏజన్సీ సంస్థానములు చూడుఁడు). సుప్రసిద్ధదాత, నిర్మాత యగు అహల్యాబాయి (మహారాజ్ఞి) ఈసంస్థాన రాజ్యమేలిన ధర్మాత్మురాలు.

ఇంద్రకంటి విశ్వపతిశాస్త్రి — కవులలో నాధునికులందుఁ బరిగణింపఁబడినవాఁడు. బ్రాహ్మణుఁడు. తెలఁగాణ్యశాఖ. రచించినది నారాయణమనన మను వేదాంతగ్రంథము.

ఇంద్రులాద్రి (పర్వతము). బెజవాడ చూడుఁడు.

ఇంద్రకౌశికగణము — ఇది విశ్వామిత్ర సంతతిలోని గణము. ఇందు గోత్రములు మూఁడు కలవు. ౧. ఇంద్రకౌశిక, ౨. కౌశిక, ౩. ఇంద్ర అనునవి. వీనికిప్రవర- విశ్వామిత్ర, ఇంద్ర, కౌశిక.

ఇంద్రకౌశిక గోత్రము — ఇంద్రకౌశికగణము చూడుఁడు.

ఇంద్రగయ — మధ్యరాష్ట్రములందు జబ్బల్‌పూర్ నుండి నర్మదా నదీతీరమునఁ గల మార్బిల్‌రాక్సు అనంబడిన తావున గల స్నాన తీర్థము. ఇది ఇంద్రగయ యని చెప్పఁబడుచున్న పిత్రర్చనస్థలము. ఇప్పుడు భేరాఘాటను పేరం బరగుచున్నది. (గయ చూడుఁడు).

ఇంద్ర గోత్రము — ఇంద్రకౌశిక గణము చూడుఁడు.

ఇంద్రచాపలక్షణపరీక్ష — కాలవిజ్ఞానశాస్త్రమునందు చెప్పఁబడిన పరీక్షలలో నొకటి. (కాలవిజ్ఞానశాస్త్రము చూడుఁడు) ఇంద్రచాపమనను అరివిల్లు లేక, ఇంద్రధనస్సు నియు గూడ ననుట గలదు. ఇంద్రధనస్సు సర్వసాధారణముగ వర్షయోగచిహ్నముగ తలంపఁబడుచుండును. ఇది యనేకములగు చిత్రవర్ణములతోఁ గూడి యగుపడును.

౧. పసుపుపచ్చ, ఆకుపచ్చ, నీలము, తెలుపు, ఎఱుపు వర్ణముల నింద్రచాప మగుపడినను, మేఘములం దావర్ణముల జాడలు దోచినను చక్కఁగ వర్షించి పంటలు సుభిక్షముగ పండుననియు, ౨. వాన కురియుచు మెఱుపులు గల్గియుండుతరి పగటియం దింద్రధనస్సు తూర్పు నుండి ఉత్తరమునకుం గాని, పడమటినుండి దక్షిణమునకుం గాని, కన్పించిన సుభిక్షము రానున్నట్లెఱుంగవలెననియు, ౩. అధికవర్షము కురియుచుండుతరి రాత్రియందు ఎఱ్ఱనిరంగుగల మెరుపు చంద్రుడు, ఇంద్రధనస్సు, గాన్పించిన భూపతులకుఁ గీడనియు, ౪. రాత్రియం దేదిక్కున నింద్రచాపము దోచునో ఆదిక్కున ప్రజలకుఁ గీడనియు, ౫. ఇంద్రధనస్సు పచ్చరంగును ప్రధానముగ గల్గియున్నయెడల ప్రజలకుం గీడనియు, తెల్లగ నున్నయడల దేశమునకుం దుర్దశ గల్గుననియు, ౬. వర్షము కురియుతరి సాయంసంధ్యాకాలమున వాయువ్యదిశయందు నగ్నిహోత్రమువలె ఇంద్రచాపము తోఁచుటయు, చంద్రబింబము అగ్నిరంగున నుండుటయు, పాలకపాలితుల కిర్వురకుం గీడనియు, ౭. జ్యేష్ఠాషాఢ శ్రావణమాసములందు పడమటిదిక్కున నింద్రధనస్సు కన్పించిన వర్షము లుండవని యెఱుంగవలయు ననియు రెట్టవిజ్ఞానమయుఁడు తెల్పియున్నాఁడు.

ఇంద్రజిత్తు — రక్కసుఁడు. తండ్రి రావణభూపతి. తల్లి మండోదరి. నామధేయము మేఘనాధుఁడు. ఇంద్రు నొకతరి సంగరమున జయించుటం జేసి ఇంద్రజిత్తని ప్రఖ్యాతి కలిగెను. అతి మాయావికాఁడు. గొప్ప తపం

బొనర్చి పదునాల్గువత్సరములు నిద్రాహారముల నెఱుంగనివానిచేతంగాని హతుఁడుగాకుండ వర మందినవాఁడు. రామాయణ యుద్ధమున శ్రీరామ సోదరుండగు లక్ష్మణునిచే నిహతుడయ్యెను. లక్ష్మణుఁడు నిద్రాహారములు మానెననియు, యాతనినిద్ర నాయనధర్మపత్ని (జనకమహారాజు కూతురు) ఊర్మిళాదేవి యనుభవించుచుండె ననియుం జెప్పఁబడినది. ఇంద్రజిత్తు సింహళము నందలి కుంభిలయనంబడుతావున యాగమొనర్చె నని చూపుచున్నారు. (లంకా రాజ్యము చూడుఁడు).

ఇంద్రద్యుమ్న (సరస్సు) ము — ఉత్కలదేశమున పూరీ (జగన్నాధము) యందు ఇంద్రద్యుమ్న నగరమనంబడు జగన్నాధస్వామి విడిదిగృహముకడనున్న యొక సరస్సు. ఇది యా మహారాజుచే త్రవ్వింపఁబడినదని తలంపఁబడు చున్నది. అతండు దానమొనర్చిన గోవుల త్రొక్కిడిచే నైనదని వ్రాసియున్నారు.

ఇంద్రద్యుమ్నుఁడు — ఒకమహారాజు. ఉత్కలదేశమున, జగన్నాధమున ఇంద్రద్యుమ్న నగరమున విడిదిగృహము దేవునకర్పించినవాఁడు. గొప్ప విష్ణుభక్తుఁడు. మహాదాత. ఇంద్రద్యుమ్నము చూడుఁడు. తండ్రిపేరు సుమతి. పితామహుుడు భరతుఁడు. ప్రపితామహుుడు ఋషభుఁడు. ఇంద్రద్యుమ్నుఁడు అగస్త్యునిచే శపింపఁబడి గజేంద్రమోక్షణకథయందు గజేంద్రుఁడై, తర్వాతిజన్మమున జనించి విష్ణుదేవునిరక్షణ దెనం •నని చెప్పఁబడినది.

ఇంద్రపురము— సంయుక్తరాష్ట్రముల లోని బులాందుషహార్ జిల్లా అనూపషహార్ భాగములోనిది. భాఘు అనంబడుతావు వాయువ్య దిశగా నైదుమైళ్ల దూరమున నిప్పుడు ఇందో రనంబడుచున్నది. క్రీ. వె. ౪౬౫ సంవత్సరమున స్కంధగుప్తుని శాసనముల పేర్కొనంబడినది. నందగిరికృత శంకరవిజయమున చెప్పఁబడిన ఇంద్రప్రస్థమనునది ఢిల్లీలోని ఇంద్రప్రస్థమునకు సరిపోవుటలేదు. ఈ ఇంద్రపురమునకు సరిపోవు చున్నది. కాన ఆనందగిరి పండితుఁడు పొరబడి యుండవలెనని తోచెడిని.

ఇంద్రప్రమద గోత్రము — వశిష్ఠ గణము చూడుఁడు.

ఇంద్రప్రమితి — ఋషి. వేదవ్యాసుని శిష్యుఁడగు పైలునికి శిష్యుఁడు. ఋగ్వేదసంహితను చతుర్విధ మొనర్చిన పండితుఁడు. ఇతని శిష్యులు ౧. బాష్కలుఁడు, ౨. బోధ్యుఁడు, ౩. యాజ్ఞవల్క్యుఁడు, ౪. పరాశరుఁడు, ౫. మాండూకేయుఁడు, ౬. అగ్నిమతి యను వారలు.

ఇంద్రప్రస్థదేశము

ఇంద్రప్రస్థపుర మిప్పటి ఢిల్లీయగుట నాప్రాంత దేశ మింద్రప్రస్థదేశమనుట తెల్లము. తొల్లింటి కాలమున నీదేశమునకు నిగమబోధి యనియు వాడుకయుండిన ట్లగపడును. తొల్లి యుధిష్ఠిర మహారాజు కాలమున నిగమబోధి ఘట్టమనఁ బడిన యమునానదియందలి స్నానముల రేవిప్పటికి నాపేరం బరగుచు సలీమ్ఘడ్ నకు సమీపము నంగల నిగంబోధి ద్వారమనఁబడు నగరద్వారము కడనున్నది. యుధిష్ఠిరప్రతిష్ఠితమగు శివలింగము (నీలఛత్రీ) నేటికి నట్లేయున్నది. ఇట నా మహారాజొక గొప్ప హోమమొనర్చెనందురు. ఇంద్రప్రస్థపురము తొల్లింట ఖాండవవనమగుట నీదేశమునకు ఖాండవప్రస్థమనియుం బేరుండెను. ఢిల్లీపురమున తొల్లింట పాండవులకోట యుండిన తావునకు ఇంద్రపాట్ అనియు, పురానా ఖిల్లా యనియు ననుచున్నారు. ఇది రాజసూయయాగ మాభూశతి యొనర్చినతావందురు. ఇంక నిట

రాజ్యపాలన మొనర్చిన పృథ్వీరాజు కోటయుండిన తావు కుతుబ్ మీనారు కడను లాల్ఖిలా యనం బడుచున్నది. ఆయన యజ్ఞశాలయందు మహమ్మదీయుల యధికారకాలమున నొక మసీదును గట్టిరి. తక్కిన కట్టడములలో నొక్క జయపూర్ మహారాజగు జయసింగు నిర్మించిన నక్షత్రశాల తప్ప తక్కిన కట్టడములు రమారమి తరువాతవే. ఇంద్రప్రస్థమునకు ఖాండవప్రస్థమనియు, వారణావతమనియు, బృహస్థలి యనియుం గూడ పేర్లు వాడఁబడినవి. సామంతపంచకము చూడుఁడు.

ఇంద్రబిలము (ఇంద్రశైలగుహ) — మగధదేశమున రాజగృహమున కారుమైళ్ల దూరమందున్న గిరియెక్ కడనున్న పర్వతమునం దిది కలదని లైడ్లే (Laidlay) పరిశీలకుఁడు వ్రాల్చి యున్నాఁడు. ఇది బైపులా రేంజియందున్న పర్వతము. పంచాననానదీతీరము. ఇటనే గిరియెకన్నెడి బౌద్ధగ్రామమున్నది. పర్వతశిఖరములలో నొకదానిపై "జరాసంధుని" బురుజుగల తావున హంసస్తూపమనంబడు బౌద్ధకట్టడము కలదు. ఇంద్రబిలమను గ్రామమొకటి ఇప్పటి బెంగాల్ నాగపూర్ రెయిల్వే గోమాలైనుపై ఆధ్రాప్రాంతమునఁగలదు.

ఇంద్రభోగపురుగు — ఆరుద్రపురుగు చూడుఁడు.

ఇంద్రలుప్తము — ఇది యొక రోగము. దీనిని ఖలతిః యని సంస్కృతమునఁ బల్కెదరు.

ఇంద్రసావర్ణికమనువు — తండ్రి యింద్రుఁడు. తల్లి శచీదేవి. జ్ఞాని. విష్వక్సేనుఁడని వాడుక యీతనికుండెను. ఆగ్నీధ్ర, అగ్ని, బాహు, శుచి, ముక్తర్షి, మాధవ, శుక్ర, అజితర్షు లనువారు మహర్షులు. జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి ఇంద్రసావర్ణికమన్వాదిః.

ఇంద్రసేన — మౌద్గల్యమహర్షి భార్య కింద్రసేన యని పేరు. నలునికుమార్తె కింద్రసేన యని పేరు. మౌద్గల్యమహర్షి భార్య ఇంద్రసేన. పతివ్రత. తర్వాతిజన్మమున కాశీరాజు కుమార్తెగను, పిదప ద్రుపదమహారాజు కుమార్తె ద్రౌపది గను జన్మించెనని చెప్పఁబడినది.

ఇంద్రధనస్సు — Rain bow. ఇంద్రచాపమనియు, అరివిల్లనియు గూడ నందురు. సూర్యకిరణములు వర్షపు చినుకుల గుండా కన్పించుటలో శ్వేతవర్ణ భాగములగు సప్తవర్ణములతోఁ గన్పించును, దీనినే స్పెక్ట్రమ్ అందురు. అందములగు నన్నిరంగులతో నింద్రధనస్సులు సూర్యుని కెదుటిదెసను (అవ్వలిదెసను) గన్పడుచుండును. ఇది వర్షసూచకమందురు. భూవలయరేఖ కడ సూర్యుఁడుండుతరి నెదుటిదిక్కున అర్ధవృత్తాకారమున తరుచుగ గన్పడి సూర్యునితో మాయును. తరుచుగ నెఱుపు బయటి రంగుగను, ఊదా (Violet) లోపల నుండుంగాని, Double rainbow అగుతరి రంగులు వ్యత్యయమగును. ఇంద్రధనస్సు మధ్యగుండా నగుపడు నాకాశభాగము కన్న వెలుపలఁగన్పడు నాకాశ భాగము గాఢమై కన్పట్టును. వర్షపు చినుకుల పరిమాణస్థితులనుండి దీనియందలి రంగులుమారునని తలంపఁబడుచున్నది. ఇంద్రచాపలక్షణ పరీక్ష చూడుఁడు. ఊదా, నీలి, మబ్బురంగు, ఆకుపచ్చ, పసుపుపచ్చ, వంగపండురంగు, ఎఱుపువర్ణములీ వరుసగ నింద్ర ధనుస్సులయందుఁ బొడగట్టుచుండును.

ఇంద్రసేనుఁడు — నలునికుమారున కింద్రసేనుఁ డని పేరు. మఱియు నరిష్యంతుని సంతతియం దొక ఇంద్రసేనుఁడు కలఁడు. ఇంకను యుధిష్ఠిరుని (ధర్మరాజు) రథసారథి పే రింద్రసేనుఁడు.

ఇంద్రస్థంభగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఇంద్రాణీక్షేత్రము — బంగాళమున బర్ద్వాన్ మండలములోని కట్వా సమీపమున అజయనదిపై నున్న క్షేత్రము.

ఇంద్రాతిథి గోత్రము — ఆత్రేయ గణము చూడుఁడు.

ఇంద్రావతీనది — ఇది బస్తరు సంస్థానములోని జగ్దల్పూరు ప్రక్కఁబడి ప్రవహించు నది. గోదావరీనదియందు సంగమించును. దీని జగధరపురమని కూడ ననుటయుం గలదు. ఈ నదియందు గొప్ప వంతెన గట్టియున్నారు.

ఇంద్రావరజుఁడు — ఉపేంద్రున కింద్రావరజుఁడని పేరుకలదు.

ఇంద్రియములు త్రివిధములు. ౧. జ్ఞానేంద్రియములు, ౨. కర్మేంద్రియములు, 3. అంతరింద్రియములు.

౧. జ్ఞానేంద్రియములు ౫ - ౧. శ్రోత్రము (చెవి), ఈ ఇంద్రియము గ్రహించు తన్మాత్ర శబ్దము. ౨. త్వక్కు (చర్మము) ఇది గ్రహించు తన్మాత్ర స్పర్శము(తాకుట) 3. చక్షు(నేత్రము), ఇది గ్రహించు తన్మాత్ర రూపము. ౪. జిహ్వ (నాలుక), ఇది గ్రహించుతన్మాత్ర రసము (రుచి). ౫. ఘ్రాణేంద్రియము (ముక్కు), ఇది గ్రహించు తన్మాత్ర గంధము (వాసన).

౨. కర్మేంద్రియములు ౫ - ౧. వాక్కు (నోరు మాటలాడునది). ౨. పాణి (చేతులు పనిచేయునవి). 3. పాదములు (నడచునవి). ౪. పాయ్వింద్రియము (గుదము విసర్జనమొనర్చునది). ౫. ఉపస్థేంద్రియము (ఆనందమొనగూర్చునది). ఇవియైదు కర్మేంద్రియములు.

3. అంతరింద్రియములు- మనస్సు, బుద్ధి, అహంకారము (అహంభావము) అంతరింద్రియములనంబడును. దీనికి మతాంతరమున కొందఱు చిత్తముంగూడఁజేర్చి అంతఃకరణ చతుష్టయమందురు. జ్ఞానేంద్రియములైదును కర్మేంద్రియములైదును గలసి దశేంద్రియములనంబడుచున్నవి.

ఇంద్రియాత్మవాదిమతము – దీనికి లోకాయితమత మనియు, నిరీశ్వరవాదిమత మనియు వాడుకకలదు. ఇదియు చార్వాక మతముతో సంబంధించినమతమే. దానికిని, దీనికినిగలభేద మాత్మ నిర్వచనమునందు కలదు. చార్వాకులు ఇంద్రియసంయోగము (శరీరేంద్రియముల కూటమి) నాత్మ యందురు. విరోచన మతస్థులు స్థూలశరీరమునాత్మయందురు. వీరటుల గాక స్థూలశరీరమునుండి ఆత్మ వేఱందురు. శరీరేంద్రియముల కూటమియే యాత్మయయ్యెను, అది స్థూలశరీరమునుండి వేఱుగనుండును. దేనిని గల్గియుండుతరి జీవించుట సంభవించుచున్నదో, ఏది లేకుండుట మృతి సంభవించుచున్నదో అట్టి యాత్మ శరీరమునుండి వేఱుగ నుండకుండునేని మృతికిం బూర్వమువలెనే పిదపను శరీర మట్లే యుండుట సంభవింపనుగాన, ఇంద్రియసంయోగ మగు నాత్మ శరీరమునుండి వేఱుగనుండునని దీని సిద్ధాంతము. మఱియు మృతి ఇంద్రియముల యధీనముగాన దీనికింద్రియాత్మవాదిమతమని పేరు. తక్కిన వన్నియు చార్వాక మతమునుండియే గ్రహింపఁబడినవి. ఈ మతకర్త లోకాయితుఁడని చెప్పఁబడినది. (చార్వాకమతము దేహాత్మవాదిమతము, ప్రాణాత్మవాదిమతము చూడుఁడు).

ఇంద్రుఁడు — దేవతలకు ప్రభువు. తూర్పుదిక్కున కధిపతి. తండ్రి కశ్యపప్రజాపతి. తల్లి అదితీదేవి. అర్జునుఁడీతని యంశమున జనించినవాఁడు. రాజధాని అమరావతీపురము (దీనిని స్వర్గమనియు నందురు). భార్య శచీదేవి. ఈమె పులోముని పుత్రిక. ఆయుధము వజ్రము. ఏనుఁగు ఐరావతము (తెల్లఏనుఁగు). సభ పేరు

సుధర్మ. వాహనము ఉచ్చైశ్రవము (సముద్ర మథనమున జనించిన యుత్తమాశ్వము). ఉద్యాన వనము నందనవనము (పూఁదోఁట). కుమారుని పేరు జయంతుఁడు. రథసారథిపేరు మాతలి. సింహాసనముపేరు చింతామణీభద్రము. ఈతనికి సహస్రాక్షుఁడని పేరుకలదు. దుశ్చ్యవనుఁడనియుం బేరు కలదు. ఇంద్రుఁడు వాస్తుశాస్త్రమున కధిదేవత.

ఇంద్రుఁడు (ఋషి)— ఈతని నామముతో గ్రంథము లేవియు కానరాకున్నను, ఇంద్రనామముతో ఋగ్వేద దశమండలమునఁ గొన్ని సూక్తములు కలవు. వైకుంఠుడగు నింద్రుఁడొకఁడు, ముష్కములుగల యింద్రుఁడొకఁడు. ఇట్టిరువురు ఇంద్రులు ఋగ్వేద ఋషులలో కానవచ్చుచున్నారు. క్రీ. వె. ౧౬ వ శతాబ్దారంభమున నంది తిమ్మన్నకవి, ముక్కు పెద్ద దగుటచే, ముక్కుతిమ్మన్న యైనట్టులే అండములు పెద్దవగుటచే నీతనిని "ముష్కవానింద్రః" అని యప్పటి ఋషులు చెప్పియుండనోపుదురు.

సూక్తప్రవక్తలగు యమ, సవిత, ఇంద్రాదులను దేవతలనుగాఁ దలంపరాదు. ఇంద్ర, యమ, సవితాదిమునులు తమ సూక్తములలో ఇంద్ర యమాది దేవతలనే నుతియించుచున్నారు. యమేంద్రాదులగు నీమహర్షులే ధర్మజార్జునుల జనకులేలకాకూడదనియు, వాయువు అనునొక ఋషియుండుట నాతఁడే భీమునితండ్రి యేల కాకూడదనియు నొకవాదమింకను లేకపోలేదు.

ఇంపెర్సనల్ ఎకౌంట్సు — వాణిజ్య సంబంధపరిభాషాపదము. మనుష్యసంబంధము లేని సరకులలెక్కలు, సొమ్ములలెక్కలు మొదలగు లెక్కలు.

ఇంప్రెషనిజమ్ (Impressionism) - తా చూచుట, ఎఱుఁగుటకన్న నెక్కువగా చిత్రించి చూపు నేర్పరితనము.

ఇంప్రెషనిస్ట్రీ (Impressionistry) — కేవలము వ్రాసియె కాక, బొమ్మలం జిత్రించి చేయు Caricatures మూలమునను, వ్యంగ్యచిత్రముల (Cartoons) మూలమునను భావములను బలముగ వ్యక్తపరుచు వానికి impressionist అని పేరు. దానిం గూర్చిన కళ.

ఇంబ్రోద్వీపము — కేండియాద్వీపము చూడుఁడు.

'ఇ' అక్షరముకుంజెందిన క్రైస్తవ పురుష నామములు

— Eamonn- ఐరిషు నామము.

Earle, Eason, Eaton- నవీన కల్పిత నామములు.

Ebenezer- హిబ్రూ నామము, Stone of help అని యర్థము.

Edburgh- ట్యూటోనిక్కు నామము, Rich protection అని యర్థము.

Edgar, Edgard, Edgerton- ట్యూటోనిక్కు నామములు, Rich spear అని యర్థము.

Edmund, Edmond, Eadmund- ట్యూటోనిక్కు పదము (దీనినుండి కల్గినముద్దు పేరులు Ed- Ned- Neddy), St. Edmunds స్వామిపేరు, Rich protection అని యర్థము.

Edred- ట్యూటోనిక్కు పదము Rich council అని యర్థము.

Edric- ట్యూటోనిక్కు పదము, Rich ruler అని యర్థము.

Edward, Edouard, Eduard, Eadward- ట్యూటోనిక్కు పేర్లు. దీనంగల్గిన ముద్దుపేర్లు, Ed, Eddy; Ned, Neddy; Ted, Teddy పెక్కండ్రు భూపతు లీపేరింటి వారుండిరి, Rich Guard అని యర్థము.

Edwin, Edwyn- ట్యూటోనిక్కు పదము Rich friend అని యర్థము.

Edwy- ట్యూటోనిక్కు నామము, ఆంగ్లసీమ నేలిన యొక భూపాలుని పేరు, Rich war అని యర్థము.

Egbert- ట్యూటోనిక్కు నామము, వెసెక్సు రాజు పేరు, Formidably bright అని యర్థము.

Egerton- (Pro-Edgertun) నవీన కల్పిత నామము.

Egmond- ట్యూటోనిక్కుపదము, Formidable Protection అని యర్థము.

Eitel- ట్యూటోనిక్కు పదము, Vain అని యర్థము.

Eldred- Eldrid ట్యూటోనిక్కు పదము, Battle Councillor.

Eleazea- Eleazar హిబ్రూ నామము, Lord's help అనియర్థము.

Eli, Elia, Elias, Elie, Elihu, Elija, Elijah, Ellis, Ely హిబ్రూ పదము, Exalted God the Lord అని యర్థము.

Eliab- హిబ్రూపదము, God is his father అని యర్థము.

Elidor- లాటిను నామము, Lover of God అని యర్థము.

Elisha- హిబ్రూపదము, God's salvation

Ellison- నవీనకల్పితము.

Ellis- హిబ్రూనామము, God the Lord అని యర్థము.

Elphinstone- నవీన కల్పితము.

Elphin - కెల్టిక్కునామము, తెలుపున కర్థము.

Elswald- పురాతన ఆంగ్ల నామము.

Emanuel- హిబ్రూపదము, God is with us అని యర్థము.

Emerenteus-లాటినునామము, Deserving అని యర్థము.

Emery- Emeric ట్యూటోనిక్కు పదము, Work ruler అని యర్థము.

Emilius- Emil లాటినునామము, worker అని యర్థము.

Emlyn- ట్యూటోనిక్కు నామము, Work serpent అని యర్థము.

Emmanuel- Immanuel హిబ్రూనామము, God with us అని యర్థము.

Engelbert- ట్యూటోనిక్కుపదము, Bright angel అని యర్థము.

Enoch- హిబ్రూనామము Dedicated అని యర్థము.

Enrik- Enrique ట్యూటోనిక్కు నామము, Home ruler అని యర్థము.

Eusor- నవీనకల్పితపదము.

Ephraine- హిబ్రూ పదము, Twofold increase fruitful అని యర్థము.

Erasmus- గ్రీకు నామము, Amiable అని యర్థము.

Erastus- గ్రీకు పదము, Lovely అని యర్థము.

Eric -Erik, Erick ట్యూటోనిక్కు పదము, Powerful king.

Erling- ఆంగ్లో సాక్సనునామము, Earl's son అని యర్థము.

Ermin- కెల్టునామము, Lordly అనియర్థము.

Ernald- నవీననామము.

Ernest- ట్యూటోనిక్కు నామము.

Erskine- నవీనకల్పితనామము.

Esau- హిబ్రూనామము, Hairy అనియర్థము.

Esme- నవీనకల్పితనామము.

Esmeralda- గ్రీకునామము, Emerald అని యర్థము.

Essex- నవీనకల్పితనామము, దేశనామము.

Ethelbert- ట్యూటోనిక్కు-పదము, Noble and Bright అని యర్థము.

Ethelred- ట్యూటోనిక్కు-పదము, Noble Council అని యర్థము. ఆంగ్లసీమనేలిన భూపాలుర కీపే రిద్దరి కుండెను.

Ethelwolf, Ethelwulf- ట్యూటోనిక్కు-నామము. Noble woulf అని యర్థము.

Etienne- గ్రీకునామము, Crowned అని యర్థము.

Eugene- గ్రీకునామము, Well born అని యర్థము.

Eusebius- గ్రీకునామము, Pious అని యర్థము.

Eustace- గ్రీకునామము, Firm Happy అని యర్థము.

Evan, Evans- కెల్టిక్కు-పదము, వేల్సు దేశమున ప్రచారముకలది. Young Warrior అని యర్థము.

Evelyn- లాటిన్ నామము, Hazelnut.

Everard- ట్యూటోనిక్కు-నామము, Strong wild Boar అని యర్థము.

Ewan- కెల్టిక్కు-నామము, Warrior అని యర్థము.

Ewart- ట్యూటోనిక్కు- నామము, Firm wild Boar అని యర్థము.

Eyre- నవీనకల్పితనామము (ఉచ్చారణ Air)

Ezekiel-హిబ్రూపదము,God will support అని యర్థము. దీనినుండి గల్గిన ముద్దుపేరు Zeke.

Ezra- హిబ్రూనామము, Helper అనియర్థము.

'ఇ' అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల నామములు — Easter ట్యూటోనిక్కు- పదము. ఈస్తరనంబడు పండుగపేరు.

Edeline- ట్యూటోనిక్కు-పదము, ఉన్నతమగు (గొప్ప) జన్మమని యర్థము.

Edeltrude- ట్యూటోనిక్కు-పదము, ఉన్నత జన్మసంబంధమని యర్థము.

Edena- ట్యూటోనిక్కు-పదము, వెర్యపుకావలి యని యర్థము.

Edgetha- సాక్సనుపదము, Edith వంటిదేనని కొందఱు తలంతురు.

Edgina, Edgiva- సాక్సను పేరులు, తొల్లింట సాక్సను భూపతుల కుమార్తెల కీపేరు లుండెను.

Edith, Editha, Edythe, Edgytha- ట్యూటోనిక్కు పదములు, సుఖకరమగు ఈవి యని యర్థము. St. Edeth అని పేరుగల యొక ఆంగ్లరాకొమరిత యుండినట్లు తెలియుచున్నది. (ఆమె క్రీ. వె. ౯౮౪ లో మరణించెను.) దీనినుండి కలిగిన ముద్దుపేరు, Edie, Edy.

Edna- హిబ్రూపదము. సంతసమని యర్థము.

Edwina- Edwyna, ట్యూటోనిక్కు పదము, ఐశ్వర్యముగలవారితోడి మైత్రియని యర్థము. Edwin- Edward, ల యొక్క స్త్రీ వాచకపదము.

Eereenia- గ్రీకుపదము, శాంతి యని యర్థము.

Eefa, Effie- స్కాచిపదము, మంజులవాగ్ధోరణి యని యర్థము.

Egbertine- ట్యూటోనిక్కు-పదము,Egbert యొక్క స్త్రీవాచకపదము.

Eglantine- కవిత్వమని యర్థము. ఒక పువ్వు యొక్క పేరు.

Eguina- సాక్సనుపదము, ఒక సాక్సనుభూపతి కీపేరుగల యొక భార్య యుండెనట.

Eileen- ఐరిషుపదము, వెలుతురని యర్థము.

Eirene- గ్రీకుపదము, శాంతి యని యర్థము.

Ela- నార్వేపదము, పవిత్రత యని యర్థము.

Eleanor, Eleanora, Eleanore, Elinor, Elena, Elana, Elaine, Elayne-గ్రీకు పదములు, వెలుతురని యర్థము. దీనినుండి • కల్గిన ముద్దుపేర్లు Ellen, Nellies, Nell, Ella, Nora, Aileen, Helen.

Elfleda- ట్యూటానిక్కు-పదము, అభివృద్ధి అని యర్థము.

Elfrida- ట్యూటానిక్కు-పదము, వెరపించుట కర్థమని కొందఱనెదరు.

Elgina- సాక్సనుపదము, Edward అనుపేరు గల సాక్సనుభూపతి కొమరిత కీపేరుండెను.

Elgiva- ట్యూటానిక్కు-పదము, ఈవి యని యర్థము.

Elizabeth, Eisabeth, Elisa, Elise, Eloise- హిబ్రూపదములు, దేవసంబంధ ప్రమాణమని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేర్లు పెక్కు-గలవు. Bess, Bessie, Bessy, Beth, Betsy,Betty, Bethia, Bettine, Elsa, Elsie, Liz, Lizzie, Libby, Lisa, Liza, Lisette.

Ella, Ellie, Ellen- గ్రీకుపదము, వెలుతురని యర్థము.

Elma- గ్రీకుపదము. కలసిమెలసియుండుటయని యర్థము.

Elsie- ట్యూటానిక్కు-పదము, విశాలహృదయమున యానందమని యర్థము.

Elspeth- స్కాచిపదము, దైవసంబంధ ప్రమాణమని యర్థము. Elizabethయొక్క స్కాచిపదమని కొందఱనెదరు. దీనింగల్గిన ముద్దుపేరులు Elspie, Elsie.

Elvira- లాటిన్పదము, స్వచ్ఛమైన యని యర్థము.

Emerence, Emerentia- లాటిన్పదము, అర్హత యని యర్థము.

Emily, Emilia, Emilie, Emeline, Emelina- లాటిన్ పదములు, శరీరత్రాణ గల పనివంతురాలని యర్థము. దీనిం గల్గిన ముద్దుపేరులు Emm, Emma, Emmie.

Emlyn- ట్యూటానిక్కు- పదము, పనిచేయు సర్పమని యర్థము.

Emma, Emme- ట్యూటానిక్కు- పదము, ముసలవ్వ యని యర్థము.

Ena- కెల్టిక్కు-పదము, ప్రాణమని యర్థము.

Enid, Enaid, Oenide- కెల్టిక్కు-పదములు, ప్రాణి యని యర్థము.

Enriqueta, Enrichetta- ట్యూటానిక్కు-పదములు, గృహపాలనమని యర్థము. దీని నుండి కల్గిన ముద్దుపేరు Etta.

Eppie- స్కాచిపదము, మంచి ప్రతిష్ఠ యని యర్థము.

Erica, Erika- ట్యూటానిక్కు- పదము, Eric యొక్క- స్త్రీవాచకరూపము. బలమగు పరిపాలకురాలని యర్థము

Erina- దీనింగూర్చి ఏమియుం దెలియదు.

Ermelinda- ట్యూటానిక్కు-పదము, ప్రపంచ నాగమని యర్థము.

Ermentrude- ట్యూటానిక్కు పదము, జాతీయ వనిత యని యర్థము.

Ermin, Erminda, Erminia- వెల్షుపదములు ప్రభు చిహ్నములు గల్గిన యని యర్థము.

Ermyntrude- ట్యూటానిక్కు పదము, జాతీయ వనిత యని యర్థము.

Ernestine, Ernstine - ట్యూటానిక్కు-పదము, Ernest యొక్క స్త్రీవాచకపదము.

Esmay, Esme- గ్రీకుపదము, పచ్చ (రత్నమని) యర్థము.

Esmeralda- గ్రీకుపదము, పచ్చ (రత్న మని) యర్థము.

Esther, Estelle, Estella, Ester, Esterre- లాటిను పదములు, నక్షత్ర మని యర్థము. దీనంగల్గిన ముద్దుపేరులు Essie, Esther.

Ethel- ట్యూటోనిక్కు పదము, గొప్పజన్మపు అని యర్థము.

Etheldreda- ట్యూటోనిక్కుపదము, ఔన్నత్య వెరపింపు అని యర్థము.

Ethelinda, Ethelind — ట్యూటోనిక్కు పదము, ఔన్నత్యనాగమని యర్థము.

Ethelward- ట్యూటోనిక్కుపదము, కూతురని యర్థము.

Ethelwitha- ట్యూటోనిక్కుపదము, ఆల్బర్టు ది గ్రేటను భూపాలుని పుత్రికపేరు.

Ethelwyne- ట్యూటోనిక్కుపదము, ప్రసిద్ధి కరము.

Etiennette- గ్రీకుపదము, కిరీటమని యర్థము. మఱియు Stephen యొక్క ఫ్రెంచిరూప మనియు నందురు.

Etrenne- గ్రీకుపదము, ఈవి లేక బహుమాన మని యర్థము.

Eudora- గ్రీకుపదము, సంతస (లేక సుఖకర మగు) బహుమానమని యర్థము.

Eudoxia, Eudoxie, Eudocia- గ్రీకు పదములు, ఎక్కువగౌరవమని యర్థము.

Eugenie, Eugenia- గ్రీకుపదములు, ఔన్నత్యజన్మ మని యర్థము. దీనినుండి గల్గిన ముద్దుపేరులు Genie, Eugene యొక్క స్త్రీవాచకపదము. ఇది యొక ఫ్రెంచిచక్రవర్తిని పేరుగ వ్యాపకమందిన పదము.

Eulalia, Eulalie- గ్రీకుపదము, మంచివాగ్ధోరణి యని యర్థము.

Eunice- గ్రీకుపదము, సంతసమగు జయమని యర్థము.

Euphemia, Euphemie- గ్రీకు పదము, ఎక్కువ ప్రసిద్ధి అని యర్థము. దీనినుండిగలిగినముద్దుపేరులు Effie, Euphie, Phenie.

Euphrasia, Euphrasie, Euphrosine గ్రీకుపదములు.

Eva- Eve - హిబ్రూపదము, ప్రాణమనియర్థము. Adam యొక్క భార్య పేరు. దీనినుండి కల్గిన ముద్దుపేరు Evie.

Evangeline- గ్రీకు పదము, సంతసవార్తలం దెలుపు వనితయని యర్థము.

Eveleen, Evelina, Eveline, Evelyn- కెల్టిక్కుపదములు, మోదావహమైన యని యర్థము. దీనియందుగల్గిన ముద్దుపేరు Evie.

Everhilha, Everilda- ట్యూటోనిక్కుపదము ధైర్యవంతురాలని యర్థము.

ఇకన్ — ఐకన్ చూడుఁడు.

ఇకోనోగ్రాఫీ (Iconography) (విగ్రహ చిత్రలేఖనము) పటములు, విగ్రహములు, చిహ్నములు, రత్నములు మొదలగు ఆనవాళ్ళంబట్టి తొలింటి పవిత్ర స్థలములను, చరిత్రలను, విశేషములను పోల్చువిద్య.

ఇక్థియాలోజీ (Ichthyology) — మత్స్యజాతుల శరీరనిర్మాణ లక్షణాదులం గూర్చిన కళ.

ఇక్వు-ఆజు జలపాతము — బ్రెజిల్దేశమునకు ఆర్జెంటైనా దేశమునకును నడుమ సరిహద్దునంటిన రెండుమైళ్ల ప్రదేశమునందీ జలపాతము కలదని చెప్పంబడినది. రెండువందల అడుగుల ఎత్తునుండి జలములుపడు జలపాతమట. దీనింగూర్చిన వివరములు సరిగా తెలియరాకున్నవి.

ఇకోన్మీటర్ (Iconometer) — పరిమాణమును తానెరింగిన ఒక వస్తువునుండి కొంతదూరమునంగల వేఱొక వస్తువుయొక్క పరి

మాణమును ఆ దూరముయొక్క పరిమాణము నుండి ఎరుంగనగు పరికరము.

ఇక్నోలితోలోజీ (Ichnology or Iqhnolithology) a fossil foot print— శిప్పుడు రాళ్లుగ మారియున్న తొల్లింటికాలపు మట్టి ఇసుకలపై నాకాలపు Fossil జంతువుల అడుగులానిన ఆనవాళ్లు కాననగుచుండును. ఇది వానింబట్టి పోల్చెడి కళ.

ఇచ్చేవారినిచూస్తే చచ్చేవాడైన లేచివస్తాడు — ఆంధ్రలోకోక్తి.

ఇచ్చేవానికిపత్రము, చచ్చేవానికి ఔషధము అనవసరము లైనను ఉండకతీరనివి — ఆంధ్రలోకోక్తి.

ఇస్రేలులు (ఇస్రాయేలులు)—యూదుల దేవుడగు జెహోవ (యెహోవా) యాకూబు (Jacob) నకు ఇస్రేలని పేరిడినటుల బైబిలు నందు చెప్పబడినది. దీనికి హిబ్రూభాషయందు Perseverer with God అని యర్థమట. రానురాను ఆయన సంతతివారికి, యూదులకు, హిబ్రూలకుంగూడ నదియే వాడుకపేరయ్యెనట.

ఇటలీదేశపుపూర్వగాథ — ఐరోపా దేశమందలి రాజ్యము (తొల్లింట చాల పేరందిన బల్లాఢ్యుల మహారాజ్యము, సామ్రాజ్యముసై యుండెను). గొప్ప వక్తృత్వమునకును, కళల కును, ధర్మశాస్త్ర నిర్మాణమునకును, రాజ్యపా లనాతంత్రమునకును పేరందిన రాజకీయవేత్త లీ దేశమున పలువు రుండిరి. మధ్యధరాసముద్రము చుట్టు నీ సామ్రాజ్యరాజ్యము వ్యాపించియుం డినకతన మధ్యధరాసముద్రము రోమనుసర స్సన బడుచుండెను. ఇది గతకాలమునాటి సంగతి.

ఇటలీదేశము ఒకలక్ష పంతొమ్మిదివేల చతు రపుమైళ్ళ వైశాల్యముకలది యనియు, నాల్గు కోట్ల పదునొకండులక్షల ఏబదివేల జనసంఖ్య యనియుం జెప్పబడినది. ఇటలీదేశమునకు రోమకపురి (Rome) రాజధాని. ఇందు ఇటలీ దేశపు భూపతియు, రోమనుకాతలిక్కు మతాధి పతియగు పోపు జగద్గురుండును వసించుచుందురు. పోపుమహాత్ముని నివాసభవనము లన్నియుం గలిసి వెటికాన్ అను పేరం బరగెడిని. దీని నిటీవల పోపుమహాత్ముని ప్రభుత్వమున నొక సంస్థాన ముగ నేర్పరచిరి. ఈ వెటికాన్ సిటీ ప్రభు త్వమున నూటఎన్మిది చదరపుమైళ్ల వైశాల్య ప్రదేశము కలదు. ఎన్మిదివందల ప్రజలు వసించు చున్నారు. వెటికాన్ అనేక భవనముల సము దాయము. ఇందు చాలా సుందరతరమగు పెద్ద పెద్దసౌధములు కలవు.

ఇటలీ ఫారెన్ పొజిషన్సు — రెడ్సీ యొక్క నైఋతిదగ్గాగభూమి తన ప్రోకక్టరే టని చెప్పుచున్నది. తూర్పుఆఫ్రికాలో జూబా నది మొదలుగల ప్రదేశముల నిటీవల వదలివేసి నది. ట్రిపోలీరాజ్యమును టర్కీనుండి ఇటీవల నాక్రమించినది.

ఇటాలియనోసోమలీలాండు తూర్పుఆఫ్రికాయం దున్నది. ఇది ఇటలీరక్షితమై యుండెనట. ప్రజలు సోమలీలు, గల్లాజాతివారును కలరు. వారు క్రూరు లనియు, స్వేచ్ఛాప్రియు లనియుం చెప్పబడినవారు. ఇటీవల ౧౯౩౬-౩౭ సంవ త్సరములలో నిటలీవారు తూర్పు ఆఫ్రికాయందుం గల అబ్సీనియాపై దండెత్తి, యాక్రమించి దానిని తమవలసరాజ్యములలోం గల్పుకొనిరి.

ఇటలీదేశపు సామెతలు — అప్పు లేకపోవడ మొక వైశ్వర్యలక్షణమే. అబద్ధ మాడతలతువేని, నిజము దానిని బయలుపర్చ కుండానే త్వరపడుము. అమ్మవారి కొక నేత్ర మైనా చాలుగాని, కానేవానికి అనేక నేత్రము లుండవలయును. అరచే కుక్కలు వేటకుం బనికి

రావు. ఇంటికంతకూ ఒక బుద్ధిహీనుఁ డుంటేనే చాలును. ఒక్కటిగనే కల్గిన దురదృష్టమును దీవించబడవలసినదే. ఒకజోడు అందరికీ సరిపోదు. కంచె మంచిదికాకపోతే అంతా దాటుతారు. గెడ్డము పొడుగుగా పెరిగితే జ్ఞానియగునా? గొప్పవారితో మైత్రి సింహములతో సోదరత్వము వంటిది. చాలాకాలం మన్నేవస్తువే చౌకగా కిట్టినట్లు. ద్వారం పొట్టిదైతే వంగినడవడం అల వాటుచేసుకో. ధర బాగున్నా డబ్బుచూచుకుని కొనవలసియుంటుంది. నీటిలోదిగి యవ్వలి కేగినవానికి లోతు తెలియకుండునా? నేరం చేసినవానికంతా విరోధులవలె గన్పిస్తారు. నేర్పుగల న్యాయాధికారి తా నేవస్తువుపై నాశ వదలగలఁడు? పిల్లలు లేనివారికి ప్రేమ సరిగా తెలియదు. పిల్లికి చేప లిష్టమేగాని నీటిభయము. పెద్దవర్షము వేగమె ముగియుం గాని, చాలని వర్షము చాలాకాలము పట్టును. ప్రేమను కొనవలెనంటే ప్రేమయే ఖరీదు. బాగానడిచిన కార్యము బాగానే కలిసివస్తుంది. బాట బాగుండకపోతే పరుగెత్తరాదు. బురదనీటియం దేదీ ప్రతిఫలించదు. మంచిప్రారంభము సగముజయము వంటిది. మాటలే ఆడనివానికి అనృతదోష మెట్లారోపించుట? రెండవసారి కుదిరిన ఆలోచనలో దండుగరాదు.

ఇటలీ దేశము — ఐరోపాఖండమున దక్షిణభాగముననున్న ద్వీపకల్పము. ఇది ౧,౧౦,౦౦౦ చతురపు మైళ్ల వైశాల్యమని యందురు. ఈద్వీపకల్పమునందు దక్షిణపు కడను కలావోరియా ద్వీపకల్పము, అపూలియా ద్వీపకల్పము అను రెండు ద్వీపకల్పములు చిన్నవి కలవు. వీనినడుమను టారంటోసంయుక్తాగ్రగుడము కలదు. మధ్యధరా సముద్రమున సిసిలీ ద్వీపము, సార్డీనియా ద్వీపము, లిపారీ ద్వీపసమూహము (చిన్నవి), ఉస్టికా ద్వీపము దీనికిం జెందిన ద్వీపములు. ఇంకను ఇంచుక పశ్చిమమున సిసిలీ ద్వీపమునకు దక్షిణముగా Pantellaria అను పేరుగల వేఱొక చిన్నద్వీపముకలదు. ఇది ఇటలీ దేశమునకుం జెందినదియె. ఇట్టి ద్వీపములింకను పశ్చిమమున సముద్రతీరముననే విశేషముగా గలవు గాని, యవి అంత ప్రాముఖ్యమైనవి కావు. పశ్చిమ సముద్రపు బయలు ప్రదేశమంతయు మలేరియా జ్వరపీడితమై అనారోగ్యప్రదమైనదికలదు. ఇది టుస్కానీ మొదలు నేపిల్సు వరకునని చెప్పఁబడినది. దీని మారెమ్మాయని పేరిడియున్నారు మారెమ్మయనిన సముద్రతీరమని యర్థమట. ఈ ప్రదేశము కేవల సముద్రతీరమని యెఱుంగునది. ఉత్తరమున నీ ప్రదేశమును Campagna de Roma (రోమకపురిబయలు) నడుమను Pontine marshes అను భాగము దక్షిణమును కొద్దిగనో గొప్పగనో అనారోగ్యములుగ తలంపఁబడుచున్న ప్రదేశములే. ఆల్ప్సు పర్వతము ఉత్తరప్రదేశపు సరిహద్దులందు వంకరగా తిరిగెడిని. దేశము పొడుగునను ఎప్పినైను పర్వతము లగుపడుచుండుట కాననగును.

సిసిలీద్వీపమునందు ఎట్నా యను పేరుగల యగ్నిపర్వతము కలదు. ఇది ౧౧,౦౦౦ అడుగుల ఎత్తు. చుట్టుకొలత ౮౭ మైళ్లు. ఇది దిగువభాగమునందలి కొలత యని యెఱుంగున్నది. నేపిల్సుపురమునకుఁ బదిమైళ్ల దూరమున వెసూవి యన్ననంబడు వేఱొక యగ్నిపర్వతము నాల్గువేల అడుగుల యెత్తుననున్నది. చరిత్రకెఱుకయగు దీని యుద్ధృతము క్రీ. వె. ౭౯ వ సంవత్సరమున జరగెను. ఆయుద్ధృతమునకే హెరిక్యులేనియమ్ పట్టణమును, పొంపీపట్టణమును నాశనమైనవి. ఇంక స్ట్రాంబోలీ యను వేఱొక యగ్నిపర్వత శిఖరము చిన్నదియైనను చాల వడిగలదిగఁ జెప్పఁబడినది. ఇది సిసిలీకుత్తరమున లిపారీద్వీపములందు కలదు. ఈద్వీపములు అగ్నిపర్వతము

లుంట నీపేరందినవి. వీనినుండియే దక్షిణదేశ భాగములు భూకంపముల కాస్పదములని యనెదరు.

ఆల్ప్సు పర్వతములకు ఎప్పినైను పర్వతములకు నడుమగుండా పోనది, అడిగేనదియును పూర్వవాహినులై ఎడ్రియాటిక్కు సముద్రమున సంగమించుచున్నవి. ఎప్పినైను పర్వతములందలి పశ్చిమపు ఏటవాలు ప్రదేశముగుండా ఆర్నోనది, టైబరునది, వోల్టూర్నోనది ప్రవహించి మధ్యధరాసముద్రమున సంగమించుచున్నవి. ఇందు పోనది దేశమునగల నదులలో పెద్దనది. దీనికి మిన్సియోనది, అడ్డానది, టిసినోనది ఉపనదులై దీనియందు సంగమించుచున్నవి. ఈమూడు ఉపనదులును ఆల్ప్సు పర్వతములకడనున్న గార్డా సరస్సు, కోమోసరస్సు, మగ్గియోర్సరస్సులందు జనించిననదులు. పోనది వరదముంపులనుండి కాపాడుట కిరుదెసల గొప్ప ఏటికట్టులను నిర్మించియున్నారు. మఱియు దీనియుదకములు చాల సస్యోపయోగముగఁ దనరుచు పంటల నుద్ధరించుచున్నవి.

ఎప్పినైను కొండలు మార్బెలు రాళ్లగనులకు పేరందినవి. సిసిలీ దీవియందు గంధకము విస్తారముగ దొరకుగనులు కలవు. ఎల్బాద్వీపమున ఇనుపగనులు కలవు. గోధుమలు, జొన్నలు ముఖ్యములగు పంటలు. ద్రాక్షలు విస్తారము పైరుచేయంబడుచున్నవి. ఆలివుతోటలు నూనెకొఱకు విస్తారముగ పెంచఁబడుచున్నవి. పట్టుపురుగుల పెంపకమునకు మల్బెర్రీ తోటలపరిమితముగ గానవచ్చుచుండును. పట్టు ఐరోపాయం దెక్కువ యీదేశముననే నేయంబడుచున్నది. సముద్రములందు పగడములు, స్పంజి విస్తారము సిసిలీచుట్టును లభించుచున్నవి.

ఇటలీ ప్రజలు తొల్లింటి రోమనుల వారమనియెదరు. చాల రసజ్ఞులు. వీరిభాష లాటిన్భాషాజన్యము. శ్రావ్యమై కర్ణరసాయనమై యుండుటవిగ పేరందినది. పాశ్చాత్యు లాంధ్రభాషను Italian of the East. అని వారి ఐరోపాభాషగు ఇటలీభాష నతిశయోక్తిగ సాదృశ్యభాషగ బల్కుచుందురు. ఈదేశపు సంగీతపాటకు లైరోపాయందంతటను సంచారమొనర్చుచు ద్రవ్యార్జన మొనర్చుచుందురు. రోమన్ కాథలిక్కు క్రైస్తవమతము దేశమతమై యున్నది. ఈ మతాధ్యక్షుండగు పోపు జగద్దేశికుఁడు రోమకపురి పరిసరములనున్న వెటికాన్ నివాసుఁడు.

కొలఁదికాలము క్రిందటివఱకు ఇటలీదేశము ౧. సార్డీనియాస్టేటు, ౨. ఆస్ట్రియనిటలీస్టేటు, ౩. పార్మా, ౪. మొడేనా, ౫. టుస్కానీ, ౬. పాపస్టేటు, ౭. నేపిల్సురాజ్యమునను, ఏడుభాగములు ముఖ్యములుగను, కొన్ని ఇతరప్రదేశములుగను, సాన్మారినో యను పేరుగల యొక చిన్న ప్రజాప్రభుత్వముగను చీలియుండినది. క్రీ. వె. ౧౮౫౯ లో ఫ్రెంచివారి సహాయముంగొని లోంబార్డి ఆస్ట్రియావారి నుండి తిరుగ లాగుకొని సార్డీనియాకుం జేర్పంబడినది. ఆ మఱుసటి సంవత్సరమున పార్మా, మోడేనా, టుస్కానీ స్టేటును, పాపస్టేటునందలి విస్తారభాగమును సార్డీనియారాజ్యమునకుం జేరిపోయినవి. ఈ దేశమున సుప్రసిద్ధుండగు గారిబాల్డీసేనాని నెపోలియన్ రాజ్యమును బడద్రోసి సార్డీనియాభూపతి నిటలీభూనాథునిగ నొనర్చెను. క్రీ. వె. ౧౮౬౬ లో ప్రష్యావారి సహాయముం గొని ఆస్ట్రియావారినుండి వెనీషియా తిరుగలాగుబడెను. క్రీ. వె. ౧౮౭౦ లో పోపుగారినుండి రోము లాగుకొనఁబడి, ఇటలీకి చేర్చుకొనంబడి

తిరుగ రాజధానిగ నయ్యెను. ఈ సందర్భమున ఇటలీదేశమునకు భూపతిగ గారిబాల్డీమహాసేనానివలన చేయఁబడినది విక్టరు ఎమాన్యుయల్ భూపతియని చెప్పవలసియున్నది. సాన్మారినో ప్రభుత్వమట్లే నిలుపఁబడినది. ఛేంబర్ ఆఫ్ డిప్యూటీసు అను ప్రజాప్రతినిధి సభయు, ప్రభుత్వమువా రేర్పరిచిన సెనేటుసభయు రెండురాజకీయసభ లేర్పరుపఁబడి ఇటలీరాజ్య మెన్మిది ఖండములుగను, అవి తిరుగ ౬౭ జిల్లాలుగను భాగింపఁబడినవి.

౧. పైడిమాంటు ప్రోవిన్సు- ఇది వాయువ్యదిశగా ఆల్ప్సుపర్వతములకు మధ్యధరాసముద్రమునకు నడుమనున్నది. దీని పశ్చిమమున ప్రాన్సుదేశపు హద్దు కలదు. ఆల్ప్సుపర్వతపాదమునుండుకతన దీని కీపేరయ్యెను. తొల్లింట శావోయి, సార్డీనియాద్వీపములం గల్పుకుని ఇది సార్డీనియారాజ్యముగ నుండెను. ఆస్ట్రియావారితో కలహములో చేసిన సహాయమునకు గాను, శావాయిప్రాన్సుదేశమున కిచ్చివేయంబడి అందు కలసియున్నది. (౧౮౬౦) పైడిమాంటులోని ఆల్ప్సునకు తూర్పుననున్న లోవలందు నివసించుచున్న, వాల్డెన్సెస్ జాతివారు తొల్లింటి Pure form of Christianity మతస్థులని చెప్పఁబడినది. పైడిమాంటునందు టూరిన్ పురము ప్రధానపట్టణము, పోనదీతీరముచక్కని పురము. ఇట పట్టునేత లధికముగ్గాఁ గలవు. జెనోవాపురమునకు Superb అని యర్థము. ఇది ప్రధాన రేవుస్థానము. ఇట పట్టుముఖమలు, బట్టలనేతలకు పేరందినది. ఇటనే పరిసరగ్రామమున కొలంబసు జన్మించెనందురు. ఇది స్విసు రిపబ్లికునందు చేరిన పురము.

౨. లొంబార్డీ ప్రోవిన్సు- దీనిని Garden of Europe అనియెదరు. ఆల్ప్సుపర్వతములు మొదలు పోనదిదనుక వ్యాపించియున్న తోటలసీమ. మిలానునగరము, పోనదియొక్క ఉపనదిపైనున్నది. ఇచట క్రైస్తవదేవళము లోకప్రఖ్యాతినందిన విలువగలది కలదు. పాల్వాపురము- ఇట నొకటవ ఫ్రాన్సీసను పేరుగల పరాసుదేశ మేలుచుండిన భూపతి ఓడింపబడి, బందెగా గొంపోవఁబడిన తావు. కోమోపురము. ఆపేరుగల సరిత్తీరముననున్న పురము.

3. వెనీషియా ప్రోవిన్సు- ఇది లొంబార్డీకిని, వెనిస్ సంయుక్తాగ్రగుడమునకును నడుమనున్నది. లోకప్రసిద్ధమగు వెనిస్‌నగర మీప్రోవిన్సులోనిదే. ఇది ఎడ్రియాటిక్కుసముద్రమున, అనేక చిన్న చిన్న ద్వీపములం గల్పి నిర్మింపంబడిన నగరము; సౌందర్యవంతము. ఇందలి ఇండ్లు, గొప్ప ప్రాసాదములు, వీథులందలి బాటలు, నీటికాల్వలు, వాటియందు శకటములవలె నడచుచుండు పడవలకు Gondolas అని పేరు. మధ్యకాలములందిది గొప్ప ధనవంతమైన నగరమై, ఐరోపాయందసమాననగరమని పేరందియుండెను. ఇచటి ప్రజాప్రభుత్వమున కిది ప్రధాన కార్యస్థానమైయుండెను. ఇందలి సెంటుమార్కు దేవాలయము చూడఁదగిన వింత, గొప్ప వైభవోపేతమైన, డోగీస్‌పేలస్ (డూకుల పేలస్) చూడఁదగిన సుందరభవనము. వెనిస్ నగరమునకు పశ్చిమముగానున్న పాడువాపురము విశ్వవిద్యాలయమున్న పురము. అడిగీనదిపైనున్న వెరోనాపురమును, మిన్సియోనదీతీరముననున్న మంటువాపురమును, సైనికదుర్గములున్న తావులు.

౪. ఎమీలియా (Aemilia) ప్రావిన్సు- ఇందు వెనుకటికాలపు పార్మా, మోడెనా, డచ్చీలిందు చేరియున్నవి. ఇంకను పాప[illegible]టునందు ఒక చిన్నభాగమును కలిసియైనది. ఎమీలియాయందు బోలోనాపురము (Bologna) న చాల పురాతనపువిశ్వవిద్యాలయము కలదు. పార్మా

పురము తొల్లింటి పార్మాడచ్చి రాజ్యమునకును, మోడేనాపురము తొల్లింటి మోడేనాడచ్చీకిని, రాజధానులుగ నుండిన పురములు. ఎడ్రియాటిక్కు సముద్రతీరమున నున్న రావెన్నాపురము వెనుకటి రోమనుసామ్రాజ్యమునకుఁ గడపటిరాజధానిగ నుండిన తావు. రావెన్నాపురమునకు దక్షిణమున సేన్మార్నియో యను పేరుగల చిన్న ప్రజాప్రభుత్వము చిరకాలమునుండి కలదు.

౫. టుస్కానీప్రోవిన్సు- ఎమిలియాకు దక్షిణమున నున్నది. తొల్లింట నిది గ్రాండుడచ్చీరాజ్యమై యుండినది. మిగుల ఫలవంతమైన ఆర్నో లోవ ఈ ప్రోవిన్సులోనిది. కడు సుందరవంతము. ఆర్నోకు దక్షిణమున సముద్రతీరప్రదేశమగు మారెమ్మ (Maremma) సీమ బురద నేలలు, అనారోగ్యప్రదేశముల మయమైనది. ఫ్లారెన్సుపురము ఇందు ముఖ్యపట్టణము. సౌందర్యవంతమని యీమాట కర్థమని కొందఱును, పుష్పనగరమని యర్థమని కొందఱును తెల్పుచుందురు. ఆర్నోనదీతీరము. ఇట చిత్రకళా విగ్రహప్రదర్శనశాల కలదు. పైజానగరము ఒరగిన గోపురముకతన పేరందినది. (చూడుఁడు). ఇది గలీలియోపండితుని జన్మస్థానము. లెగ్హార్ను పురము గొప్ప ఓడరేవు. ఇట గడ్డి అల్లికచిత్రపు పనులు కలవు. లుక్కా పురము, ఆలివునూనె వర్తకమునకుఁ బేరందినది.

౬. పాపట్టేస్టేట్సు ప్రోవిన్సు- కొంతకాలము పోపుజగద్గురుని రాజ్యమైయుంట నీపేరయ్యెను. ఈ ప్రోవిన్సు ఇప్పుడు పశ్చిమమున రోముపరగణాగను, నడుమను ఉంబ్రియా పరగణాగను, తూర్పున మార్చెసు పరగణాగను మూఁడుగ భాగింపఁబడి యున్నది. (పోపు చూడుఁడు). క్రీ. వె. ౭౫౬ మొదలు ౧౮౭౦ వఱకు పోపు రాజ్యాధిపత్యముకూడ వహించియుండెను. కొంతకాలము ఫ్రెంచి ప్రభుత్వమువా రీపోపునకు చేయూత యొసంగి నిలువఁబెట్టి యుండిరి. కొంత సైన్యమును వారు రోమునం దుంచుచుండిరి. ఫ్రాంకోజర్మనుయుద్ధము తటస్థమగుకతన నాసైన్యములు యుద్ధరంగమునకుఁ బిలువఁబడు యదనున, ఇటలీదేశపుభూనాథుఁడగు విక్టరుఎమాన్యుయల్ ప్రభుఁడు అసహాయుండగు పోపున కింకను మిగిలియున్న రాష్ట్రముం గల్పుకొని, రోమకపురి నాక్రమించి, తన రాజధానిగ జేసికొనియెను. రోమునగరము (రోమకపురి) టైబరు నదీతీరమునం దున్నది. కొంతకాలము సామ్రాజ్యపురాజధాని, ఇప్పుడు ఇటలీదేశపురాజధాని. ఇట లోకప్రసిద్ధిగల సెంటుపీటరుదేవస్థానము చూడఁదగిన చిత్రము. పాడగుచున్న రోమునగరము ఏడు కొండలపై నిర్మింపఁబడి యుండెను. ఇప్పటి (క్రొత్త) రోమునగర మొక మైదానమున నిర్మింపఁబడినది. ఈ మహానగరము క్రీ. పూ. ౭౫౩ సంవత్సరమున రోమస్, రోమ్యులస్ అను పేర్లుగల ఇరువురు సోదరులచే ప్రారంభింపఁబడినది. గొప్ప వైభవమనుభవించి క్రీ. వె. ౪౭౬ లో నాశనమొనర్పఁబడినది. (వెటికాన్ భవనము చూడుఁడు) రోమకపురి వేసవికాలమున మలేరియాజాడ్యోద్రేకముననారోగ్యప్రదేశముగనుండునని వాడుక కలదు. సివిటావెక్చియాపురము రోముయొక్క రేవుస్థానము. అంకోనాపురము పాపట్టేస్టేటు ప్రోవిన్సునందు వేఱొక రేవుస్థానము.

౭. నెపోలియను ప్రోవిన్సు- ఇది ఇటలీదక్షిణభాగము. దీనిని సిసిలీద్వీపముతోఁ గల్పిన నేపిల్సురాష్ట్రమై యుండెను. దీనిం గొందఱు రెండు సిసిలీలనికూడ యనుచుండిరి. క్రీ. వె. పండ్రెండవ శతాబ్దమున నేపిల్సురాష్ట్రము నొక నార్మనుభూపతి స్థాపించియుండెను. ఫ్రెంచివారు పిదప స్పానియావారు దీని నాక్రమించియుండిరి. స్పానియావారి వశమున రెండుశతాబ్దముల కాలముండెను. క్రీ. వె. ౧౭౩౪ లో స్వతంత్రరాజ్య

మాయెను. తరువాత నిటలీరాజ్యమునకుం జేరి పోయెను. ఇందు నేపిల్సునగరము ప్రధాన పురము. ఇది ఇటలీయందు పెద్దనగరమై యున్నది. ఈనగరసౌందర్యమునకు, ఇచటి సముద్రసౌందర్యమునకును అచ్చెరువందినవారు See Naples and die అని యనుచుంట వాడుకయందుకలదు. బ్రిండిసిపురము ఓడలరేవు. దీనికిం దొల్లింట బ్రుందీసియమ్మని పేరుండెను.

౮. సార్డీనియాప్రోవిన్సు- సార్డీనియాద్వీపము చూడుఁడు.

ఇటుకలపరిశ్రమ (Brick Making)- ఇష్టకమను శబ్దమునుండి ఏర్పడిన పదము ఇటుక. వీనిం జేయు పరిశ్రమ భరతదేశము నందాది నుండియుం కలదు. ప్రాత్యాశ్చులిది యొక కళగ నిర్ణయించి దీనిని ఇంజనీరింగు Civil Engineering లోని శాఖగ నెన్నిరి.

ఇటుకలం జేయుటకు బంకమట్టి, ఇసుక, ఉదకమును అర్ధా భాగములుగ గలిసియుండుట యవసరము. ఇసుక లేని బంకమట్టి ఇటుకలు పగిలి బీటలిచ్చుం గాన ఇసుకతో మిళితమైయుండు భూములందు ఇటుకలం జేయుదురు. అందిసుకపాలధికమైన విచ్చిపోయి బలముగ నుండదు. పరిశీలనలనుండి ఐదురెట్ల మట్టి కొకపాలు ఇసుక యని తేలినది. ఇట్టిమట్టి నాంగ్లమున Brick Earth అనియెదరు. ఈపాళ్లు తూనిక బరువువలన గాక పరిమాణము నుండియని చెప్పఁబడినది. ఎట్లైనను ఈపాళ్లు కుదురుటకు రెండు లేక మూడుదినుసుల మన్నులం గూర్చియైనను చేయుదురు. ఇటుకలంజేయు పరిశ్రమ వీలగునంతవరకు కట్టడములకుఁ దగ్గిర నుండకుండిన ఇటుక లటకుం జేర్చుటకు కూలు లధికముగఁదగులును.

ఇటుకలంజేయు మన్నును నానబెట్టుచు కుమ్ముచు లేక పిసుగుచుం బదును కల్గువరకుఁ జెదరు. ఇది రెండు లేక మూడు దినములు పట్టును. దీనికాంగ్లమున Mellowing అనియు, Weathering అనియు, Preliminary preparation అని యనెదరు. మన్నునుకాళ్లతో కుమ్ముటకు Treading అనియు, చేతం బిసుకుటకు Kneading అనియు పేర్లిడిరి.

దీనిపదును- Tough and glue అని వివరించియున్నారు. మరియుం గాళ్లతో కుమ్ముటను Tempering అనియు ననుటకలదు. విస్తారపు పని జరుగుతరి Pugmill నందు చేయుట సుకరము. ఈ మట్టియందు రాళ్లు, పెంకులు మొదలగునవియుండినను, ఇసుక మోటుదైనను ఇటుకఁ గాల్చుతరి పేలి విచ్చిపోవును. కాన కడుజాగ్రతం గొనవలసి యుండును. సముద్రపు ప్రాంతపు ఇసుక ఇటుకలంజేయఁ బనికి రాదని చెప్పఁబడినది. కాల్చని పచ్చి ఇటుకలనుపయోగించు తరి నానఁబెట్టుట, కుమ్ముట, రాళ్ల చికాకు, ఇసుక చికాకు మొదలగునవి పాటింపనక్కర యుండదు.

ఇటుకల పని- వర్షములు అధికమగు ఎండలు లేని మంచి కాలమునఁ జేయబడిన నష్టము రాకుండెడిని. ఇసుకపాలధికమైన ఇటుక నీటినధికముగఁ బీల్చును. కాన నది గట్టిగ నిలువజాలదు. మూడడుగుల న్నర ఎత్తునుండి నేలంబడపైచిన నిటుక పగులరాదు ఇటుకపై బరువునిడిన (Superstructural weight) చితికిపోరాదు. ఇటుకలం ననేక పరిమాణములు కల వాడుక గోడ ఇటుకలు $9 \times 4\frac{1}{2} \times 3$ అంగుళములుగను, తారస ఇటుక (Terrace brick) $6 \times 3 \times 2$ అంగుళములును పరిమాణముంగల్గి చేయంబడుచున్న [illegible] ఇటుక అచ్చులకు Moulds అని పేరు. ఇవి కర్రతోను, ఇనుముతోను చేయంబడుచున్నవి. అచ్చులలో మన్ను వేసి కొసలు తీరునట్లు కొట్టియు బరు-

విచ్చియు ఇటుకలంజేతురు. లేకున్న ఇటుకకు నిక్కచ్చిగా కొనలు తేలకుండుచు.

ఇటుకల నెండించుట యూరు మొదలెన్నిది దినములు పట్టునందురు. నీడ నారించుట ఇంకను ఆలశ్యమైన నుత్తమము. గంగానది మొదలగు కొన్ని నదీతీరములందలి మట్టితో జేయంబడిన ఇటుకలు ఎక్కువగట్టిగ నుండి గునపముతో సైతము బగులక నిల్చును. ఇందలి మట్టియందు Iron మొదలగు లోహ పదార్థము లుండినవని పోల్చియున్నారు. ఇటుకకు శాశ్వతముగు గట్టి నీయఁదగినది కాలుపై యున్నది. ఇందు పేర్పు సైతము ఇటుక కిటుక యంటక నడుమ గాలి బారునట్లును కర్రలంబేర్చి నడుమ నడుమ పెద్ద సొరంగముల నుంచియు పేర్చుదురు. ఇదియు నేర్పరితనమే. ఇటుక ఆవములకు Brick kilns అనియెదరు.

ఒకలక్ష ఇటుకల ఆవమున ఇంచుమించు ౭౦,౦౦౦ గట్టి ఇటుకలును, ౨౦,౦౦౦ కొంత రద్దు కాల్పుతక్కువ ఇటుకలును, తక్కినవి ముక్కలు రద్దుగనగుట సర్వసాధారణము. ఇటుకలందిక్కాలమున Glazed Bricks, Fire Bricks, Pointed Bricks, Arch Bricks, Terrace Bricks, Tiles, English Bricks మొదలగు పలురకములు కలవు.

ఇడానాడి — అష్టాంగ యోగములు చూడుఁడు.

ఇడియమ్ (Idiom) — దేశీయపద లక్షణ ధర్మముల నాధారపడు నర్థముగల పద ములకు ఇడియమ్ము అనిపేరు. వానింగూర్చినకళ.

ఇడీస్ ఆఫ్ మార్చి (Ides of March)— రోమ[illegible]కాలమున మార్చినెల సంవత్సరమున మొదటినెలయై యుండునది. మే నెల, జూలై నెల, అక్టోబరు నెలలందు పదునేనవదినము ఇడీస్ అయియుండునవి. తక్కిన నెలలందు పదమూడవ దినము ఇడీస్ గ పరిగణింపఁబడుచున్నది. క్రీ.పూ. ౪౪ సంవత్సరమున మార్చి (ఇడీస్) ౧౩ వ రోజున సీజరు చంపఁబడెనట.

ఇతోవ్యాఘ్ర ఇతస్తటీ తిన్యాయము— ఇటు పులి, అటు లోతుగల సరస్సు. అనఁగా ఎటుపోవుటకు వీలులేని ఇరుకని భావము. ముందుకువస్తే నుయి వెనుకకువస్తే గొయ్యి యను నిట్టి తెలుఁగు సామెతకలదు.

ఇత్తడి (పిత్తళి) — ఆంగ్ల. Brass. సం. రిరీ, రీతిః అను పదములు. ఇత్తడి సామాన్యమునకును, సువర్ణకం అను పదము పసిమి ఇత్తడికిని పేర్లు. ఇత్తడి, రాగితో జింకును (తుత్తనాగమును) కల్పిచేయు నుపలోహము. ఇట్లయ్యు నీరెండును ప్రధానభాగములై ఇంక నితరలోహముల గూడ చేర్చి చేయు నితర ఉపలోహములకును తరుచు ఇత్తడనియె వాడుచుందురు. ఐరోపాఖండ దేశములందు క్రైస్తవ సమాధులపై సమర్చఁబడిన పేర్లందెల్పు రేకుల కిత్తడి యని (Brasses) పేరు వాడుకయుండెనట. ఇత్తడిచేయు కర్మాగారములందు తుత్తినాగపుకాల్పు గాలులం బీల్చుటవలన పనివాండ్ర కనారోగ్యము కల్గి జ్వరము వచ్చుచుండునని వాడుకగలదు. ఇత్తడికి పులుపుతగిలిన చిలుము పట్టును. అది లోనికివెళ్ళిన వికారముపెట్టి, వమనము గల్గించును. ఆయుర్వేద వైద్యులు ఇత్తడిని శాస్త్రోక్తముగ భస్మముచేసి రోగుల కిచ్చుదురు. సరిగా భస్మమైనతరి నది కడుపు లోనిబల్లలు, కామిర, గుదరోగములు (అనఁగా మూలశంఖ, ఆసనగండమాల మొదలగునవి), జ్వరములు, పాండురోగము, పైత్యరోగములు వాతజనితరోగములు, శ్వాస, సంగ్రహణి రోగ ముల నడంచునని చెప్పఁబడినది.

"ఇదుగో పులి" అంటే "అదుగో తోక" అన్నాఁడట ఆంధ్రలోకోక్తి.

ఇధ్మవాహ గోత్రము అగస్త్య ఉపగణము చూడుఁడు.

ఇధ్మవాహుఁడు— ఋషి. తండ్రి పేరు దృఢస్యుఁడు. తాత అగస్త్యుఁడు. ఇతనికి ఇధ్మవాహనుఁడనియు, తేజస్వి యనియు నామములు కలవు.

ఇనకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి (వైశ్యగోత్రములు చూడుఁడు). ఇనకులగోత్రము, ఏకార్షేయ గోత్రము (౨). దీనిని వినకుల, ఇనకోల, వినకోల యనియు నందురు. సంస్కృతగోత్రము సుందరస లేక సౌందర్యస, సుందరగణము, ఆపస్థంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ఆద్యప్రవరఖండ. విశ్వేశుఁడు దేవత, భార్య వీరాంబ. హేమాద్రి తపస్థానము, వీరసముద్రము తటాకము, జపముకోటి, దీపములు ౫౮, క్షేత్ర సంఖ్య ౬౦, అశ్వదానము, ఎఱ్ఱకలువ వర్జ్యము.

ఇనపకులగోత్రము— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (ఇషుపకుల చూడుఁడు.

ఇనాక్యులేషన్- వేక్సినేషన్ చూడుఁడు.

ఇనుప గుగ్గిళ్లుకాని మినపగుగ్గిళ్లు కావు — తనకు లొంగనివారిం గూర్చి చెప్పెడు సామెత. (ఆంధ్రలోకోక్తి.)

ఇనుపగోలు చెట్టు – లా. Plantago ispaghula. ఆంగ్ల. Ispaghul లేక Spogel tree. ఈదేశమున వీనిగింజలు వైద్యోపయోగమునకు వాడఁబడుటదప్ప ఈచెట్లం గూర్చి యేమియుం దెలియదు. గింజలందు జిగటుగలదు. చలువజేయును. మూత్రము వెడలించును. వేడిచేసిన కల్లు దగ్గు, గ్రహణి, పురాణగ్రహణి, పురాణరక్తగ్రహణి, మూత్రనిరోధము, సెగ మొదలగు మూత్రనిరోధరోగములను హరించును. గింజల నుడికించినగుంజు దుష్టవ్రణములు, సెలలు మాన్పును. ఆకుల కషాయముగాని, వేరుగంధముగాని సర్పవిషదోషము హరించుననియు, ఆహికజ్వరములు, క్షయదగ్గులు నివృత్తి యగుననియుఁ జెప్పఁబడినది.

ఇనుపబాట (Railway) వీనిలో ఎఱ్ఱ, ఆకుపచ్చ రంగుల యర్థము — ఎఱ్ఱరంగు భయంకరచిహ్నముగ నెల్లరకుందోపజేయునదే గాన ఎఱ్ఱరంగు జెండాయును, ఎఱ్ఱరంగు దీపములును అపాయసూచకములుగ నేర్పడియుండుట అందరెరుంగదగినదే.

ఇంక దానికి ఎదురగు రంగు ఆకుపచ్చ అపాయము లేదనియో, నెమ్మదిగనో, జాగ్రతగనో రావచ్చుననియు సూచించుగురుతుగ నుండదగినది. ఏలన, ఎరుపునుండి ఆకుపచ్చ నడుమనుండు రంగులలో నేదియు దూరమున కంత స్పష్టముగ గానరానివిగాన పాటింపబడలేదు.

ఈమధ్యకాలమున తెల్లరంగు క్షేమము లేక అనపాయమునకు చిహ్నముగ నుండెంగాని, ప్రమాదవశముల నేరంగు అద్దమైనను పగిలిపోయి పడిపోయినతరి గన్పించునది తెల్లరంగు దీపమేయగుట, అచట నచట ప్రమాదములు సిద్ధమై, పెక్కు ఇనుపదారిసంస్థలవారిచే తెల్లరంగు వదలివేయఁబడినది. ఊదారంగు కొన్ని ఇనుపబాటలయందు వాడబడెంగాని దూరమునకు అనర్హమని తేలుటం జేసి మానుకొనిరి గాన ఎరుపును, ఆకుపచ్చయు వాడుకయందున్నవి.

ఇనుము (ఉక్కు) — ఇనుము స్వతస్సిద్ధమగు పంచలోహములలో నొక [illegible] గట్టి లోహము. అన్నిలోహములకన్నను ఎక్కువ ఉపయోగకరమయ్యు, సర్వసాధారణముగ నెక్కువగ లభించునుగాన చౌకగఁ గూడ నైయున్నది.

ప్రాత్యాళ్చవిజ్ఞానులగు పరిశీలకులు మొట్టమొదట ఇనుమునుగూర్చి ఎఱుగనిదినములందు రాతితోను, ఇత్తడికంచులతోను, అయుధములు, పనిముట్లు చేసికొనుచుండిరనియు, బహుశః ఇనుము మొట్టమొదట Meteoric stones నుండి (ఆకాశము నుండిపడినవి) సంపాదింపఁబడియుండనోపుననియు, తలంచుచున్నారు. కాని, కృతయుగాలంకారభూతుఁడగు మాంధాతమహీపతియె చంద్రాయుధము ధరించినటుల చెప్పఁబడియుంటను, ఇంక నాయుధములంగూర్చియు, లోహముంగూర్చియు మనుస్మృత్యాదులం దుంట, యనాదిగ లోహముం గూర్చి భరతదేశస్థులగువారికి తెలిసియుండునని తేలుచున్నది.

ఇనుము భూమినుండి త్రవ్వి ఎత్తబడును. అట్టి గనులు ప్రపంచమునందు తరుచుగ గలవు. ఇంగ్లాండునందు ఇనుప గనులు, రాక్షసబొగ్గు గనులునుకూడ సమీపములుగ గల్గియుంటం జేసి, ఇనుము గరగించు కర్మాగారములు పెక్కులుగ నేర్పడినవి. భరతదేశమున ఇనుపగను లున్నను కరగించు కర్మాగారములు తగినన్ని లేవు. ఆంధ్రదేశమునను పెక్కుచోట్ల ఇనుపగనులు కలవు. త్రవ్వబడిన ఇనుమును Manganese ore అనెదరు. ఇనుము యొక్క గట్టి సుప్రసిద్ధముగాన సామెతలుగ వాడుచుందురు.

Iron cross అను బహుమానము తొలుత ప్రష్యాదేశమున నుండెను. దాని నాంగ్లప్రభుత్వమువారును అవలంబించిరి. ఇది సివిలియను ఉద్యోగులకు సైన్యమందలి యుద్ధవీరులకు బహుమానముగ నీయఁబడు వెండిఅంచులుగల ఇనుపక్రాసు (Cross) అయి యున్నది. దీని నతిశయ గౌరవచిహ్నముగ నెంతురు. గత ప్రపంచయుద్ధమున విరివిగ పంచిపెట్టఁబడినది. క్రొత్తగ పగుల గొట్టఁబడిన ఇనుమురంగును ఆంగ్లమున Iron grey colour అనెదరు.

న్యూజిలాండు దేశమునను, భరత దేశమున కొన్ని గనులందునను ఇనుము అతిచిన్నముక్కలుగ నిసుకతో కలసి దొరకెడిని. దీనికి ఇనుపఇసుక (Iron sand) అని పేరు. ఇనుము పెద్దముక్కలుగ రాళ్లం బోలి దొరకు సరకునకు ఇనుపరాయి (Iron stone) అని పేరు. ఇంగ్లాండునందు యార్కుషైరుసీమయందు క్లెవ్‌లాండుమండలమున దొరకు ఇనుము పెద్దపెద్ద రాళ్లవలె నుండెడిని. ఇందు ఎక్కువ Phosphorous ఉండునని కనిపెట్టఁబడినది. స్వీడన్ దేశమున లభించు ఇనుము ఉక్కు చేయుటకు ప్రశస్తమైనదిగ గనిపెట్టఁబడినది. ఇనుమునుండి లభించు ప్రత్యేక పదార్థములు- ఇనుపత్రుప్పు, ఇనుపచిట్టము, ఉక్కు నై యున్నవి. ఇనుమును పృథివ్యాపస్తేజోవాయురాకాశములను పంచభూతములకు అందిచ్చిన దానియందు త్రుప్పుపట్టును. ఇంకను సముద్రపుఉప్పుగాలి, చవిటినేలల ఉప్పు తాకుడులం గల్గించితిమేని అతివేగముగ త్రుప్పుపట్టి అసలుఇనుముం దినివేయును. ఇనుమును గాల్చుట, కాల్చి సాగించుటవలన ఇనుమునుండి కరగి జారి చిట్టము నేలం బడిపోవును. ఇది ఇనుము ఉపయోగించునటుల ఏ పరికరములకు చిట్టము పనికిరానిదని తలంపఁబడుచున్నది. ఇంక ఇనుమునందు కార్బన్ భాగములం గల్పిన నుక్కు అగును. ఇవి మూడును ఇనుమునకు ముఖ్యములగు నుపలోహములు (By products) అనఁబడుచున్నవి. అందు ఉక్కు ఎక్కువపనుల కుపయోగించునది.

ఇనుపత్రుప్పు — ఆంగ్ల Rust of iron- ఆయుర్వేదవైద్యులు ఇనపత్రుప్పును మెత్తగ చూర్ణముఁజేసి గోమూత్రములో పూసి తడిపి (పదునేను లేక ఇరువది దినములలో నెండునట్లు) ఎండించి లోనికిచ్చియు పైకి రాచియు, ఉపయోగింతురు. పుట్టవ్రణము (సెలలువేయు

వ్రణము) లకు లోనికిచ్చి పైన రాచిన మానుననియు, చాతుర్జాతక (దాల్చినచక్క, ఏలకులు, ఆకుపత్రికము, నాగకేసరములు) చూర్ణముతో కల్పి, తేనెతో లోనికిచ్చిన యెడల మేహ, పాండు, కామిలరోగముల నివారించి నిస్త్రాణ నడంచి బలము గల్గించుననియు. స్త్రీల ఋతురక్తమును చక్కగ వెడలించుననియు జెప్పుదురు. దీనికిం పథ్య మవసరమని చెప్పుదురు.

ఇనుపచిట్టము- ఇది అసలుంలోహమువలెనే పనికిం బనికిరాదు. ఆయుర్వేదవైద్యులు ఇనుపచిట్టమును భస్మముగను, సింధూరముగను నొనర్చి వాడుదురు. ఒకపాటియాదు, నూరు వత్సరముల తక్కువకాకుండ భూమియందు ప్రాతబడి, భూపుతమైన ఇనుపచిట్టముం దెచ్చి భస్మముగను, సింధూరముగను చేతురు. అట్లు చేయబడిన సింధూరమునకు మాండూరమని పేరు. సింధూరమన ఎర్రబడినది. ఇది కాల్పునందు కలుగవలసిన ఎరుపు. ఇంకచిట్టమును ఎర్రగ కాల్చి గోమూత్రములో గాని, మేకమూత్రములో గాని ముంచుటలు ఏడుసార్లు చేసి దానిం జూర్ణము జేసిన నది చూర్ణమగును. ఈచూర్ణ మాండూరములు లోనికిచ్చిన అగ్నిమాంద్యము, ఆమవాతము, ఉబ్బుజాడ్యము, జలోదరరోగము, కామిల, కార్శ్యరోగము, కాస, క్రిమి, గ్రహణి, జ్వరములు, ప్రమేహము, పైత్యరోగము, మూలవ్యాధి, రక్తపైత్యము, వాతరోగములు, శ్వాస, శరీరస్థూలత్వము, క్షయరోగములపై చక్కగ పనిచేసి నివారించి మంచి రక్తమును బుట్టించుననియు, సరిగా శుద్ధిగాని మాండూరము చూర్ణములు గల్గించు దోషగుణములకు కరక్కాయ చూర్ణము తేనెగల్పినది విరుగు (పరిహార) డనియుం జెప్పఁబడినది.

ఉక్కు- ఇనుమునకు కార్బన్ కలిపిచేయుటవల్లనైన ఉపలోహము. ఇది కాల్చి పదును గల్గి ఏయాకారమునకైనను సుత్తితో సాగగొట్టి చేయనగునది. పగులదు. ఉక్కుతో నగు ఉపయోగము ఇనుముతోనగుటకన్న నధికమనిపించును. ఆంగ్లవిద్వాంసులు మొట్టమొదట ఉక్కునుచేయుట కనిపెట్టినది Sir Henry Biosemer పరిశీలకుఁడని చెప్పుదురు. ఆయన విధానమునకు బిస్మీర్ విధానమని పేరిడిరి. కాని భరతదేశమున ననాదిగ ఉక్కుతో కత్తులు, గండ్రగొడ్డళ్లు, ఈటెలు, బల్లెములు, అంకుశములు, త్రిశూలములు మొదలగు నాయుధములు చేయుచుండినటులను పురాతనచరిత్రల గాన్పించుటచే నిది యీదేశమునకొక క్రొత్తవిద్య గాదని తేలుచున్నది.

ఉక్కు ఇనుమునకన్న బలమైనదిగను, పగులక గట్టిగ నిలచునదిగను ఉండుంగాన ఇటీవల ఇనుమునకన్న నెక్కువగా నుపయోగింపఁబడుచున్నది. కార్బన్ భాగ మెచ్చుతక్కువలుగ కల్పఁబడుటం జేసి యేర్పడు వివిధ భేదతరగతుల ఉక్కు వివిధ కార్యముల కుపయోగింపంబడుటయేగాక ఇనుము పనికిరానితావుల నుపయోగింపఁ బడుచున్నది. అధిక భాగము కార్బన్ చేరుకతన ఎక్కువ గట్టికల్గి పెళుసగుచుండును. ఇంకను ఈ ఉక్కునకు పదునిడుటయుం గూడ గలదు. ఆముదమున కాల్చిముంచి అధమపుపదును మొదలు అనఁటి దవ్వయందు పదునిడు ఆకరుపదునువర కనేక తరగతుల పదునులు వేయుదురు. ఈ పదునులు ఉక్కుగుణసంపద నినుమడింపఁ జేసి ఉపయోగము విస్తరింపఁజేసెడిని. తెగువకు ఆయుధములు, పనిముట్లు, గట్టిగనరగదీయు ఆకురాళ్లు మొదలగువాట్లకు సర్వజాతి ఉక్కు అర్హముగ నీయఁబడిన పదునుతో చక్కఁగ పనిజేసెడిని. లోహముల నరకుటకువలయు గట్టిపదునులు

అన్నిటికి నతిశయించియుండును. తొల్లింట ఇనుముతో కొనలను సంధులను భద్రపర్చఁబడు ఓడలిక్కాలమున నుక్కుతో భద్రపర్చఁబడు చున్నవి. అందునను ఉక్కుజాతియు దానికిడు పదునును మిగుల పరిశీలనలతో నతిజాగ్రతగ సమర్పఁబడుట ఆరిందాతనముం బ్రదర్శించుట చూడ ముచ్చటగ నుండును. ఉక్కుతో చేయఁబడు కత్తులలో నెక్కువ తెగువ దారు లోహము యొక్క స్వచ్ఛత, పరిశుభ్రతల సమానముగ గల్గియుండు కత్తిని చంద్రాయుధమందురు. ఇందు చిట్టము మొదలగు లోహపుమురికియు, తుప్పు మొదలగు లోహకళంకమును ఉండకుండును. అనఁగా స్వచ్ఛతంగల్గి యుండునని భావము. ఇటులనే ఇందు Tungsten, Chromium, Manganese, Nickel, Vanadium మొదలగు లోహభేదములు నిట్టివియే. Tungsten తో కల్పఁబడి పదునిడఁబడిన ఉక్కుతో యంత్రపు పనిముట్లు చేయఁబడును. ఇవి ఎంతగట్టిగనైన పనిచేయుటగాక మెట్టగ గాలిన లోహముపై తాకి పనిచేయుచున్నను, దానికిడినపదును గోల్పోవక నిలుపుకొనజాలియుండును. రేకులు మొదలగునవి చేయఁబడు మెత్తని ఉక్కునందు తక్కువ కార్బన్ కలియును. దూలములు మొదలగునవి చేయు ఉక్కు మధ్యరకముది. ఇందు కార్బన్పాలు కొంత ఎక్కువగనుండును. నరకు పనిముట్లు, ఆకురాళ్ళు, కత్తులు మొదలగునవి కఠినమగు ఉక్కు. ఇందు కార్బన్పా లధికమైయుండుటయేగాక పదును, బిగువు, ఇతరకూడికలుంగూడ చేరియుండును.

ఆయుర్వేద వైద్యులు- ఉక్కును భస్మముగను, సింధూరముగను చేసి వాడుదురు.

ఇది శరీరమున క్రొత్తరక్తముం బుట్టించి పరిశుభ్ర రక్తముం గల్గించుననియు, సర్పవిషము హరించి శ్వేతకుష్టువు మహాకుష్టువుల నివారించుననియు, సమస్త జ్వరముల నివారించి వీర్యపుష్టి బలము గల్గించుననియు, ఆమవాతము, ఉబ్బుజాడ్యము, గ్రహణి, గుల్మము, ప్రమేహము, పాండువు, ప్లీహ, పిత్తోద్రేకము, దగ్గులు, ధాతుక్షీణత, శరీరక్షీణత, శరీరస్థౌల్యము, శరీరదౌర్బల్యము, రక్తవికారము, వలీపలితము, శ్వాసలు నివారించుననియు జెప్పఁబడినది.

ఇనుము ఉక్కుల రాపిడిగుండా బాణాసంచా (అందు ముఖ్యముగ కాకరపూవత్తులందు క్రిందికి రాలు పూవులకుగాను) యందుచేర్చబడును.

ఇనుముకరిగే కొలిమిలో ఈగల కేముండును? — ఆంధ్రలోకోక్తి.

ఇనుముతో చేరినకతన అగ్నిహోత్రునకుగూడ సమ్మెటపెట్లు — ఇనుము నెర్రగ కాల్చి సాగగొట్టెదరు. అట్టితరి సమ్మెటదెబ్బలు అగ్నికింగూడ తగులునని భావము. ఆంధ్రలోకోక్తి.

ఇనుమువిరిగితే అతకవచ్చుంగాని మనస్సువిరిగితే అతకదు — ఆంధ్రలోకోక్తి.

ఇన్ కన్వర్టబుల్ పేపర్ – వాణిజ్య సంబంధపరిభాషా పదము. Inconvertible Paper Currency. కావలసినతోడనే నాణెములుగా మార్చుటకు వీలుగాని నోట్లు మొదలగు కాగితపు సొమ్మును ఎక్కువ డిస్కౌంటుకు బజారునందడిగెదరు. అట్టివాని కీపేరు వర్తించును.

ఇన్సల్టు టు ఇంజరీ– ఇ Adding insult to injury. ఆదివరకే అపాయమొనర్చి నష్టమో బాధయో గల్గించియుండి పిదప వంచన మాటలాడి మనోవేదన గల్గించుట యనిభావము.

ఇన్గాడ్వుయి ట్రస్టు చిహ్నము (In God we Trust) — అమెరికా సంయుక్త రాష్ట్రము వెండి, బంగారపు పెద్దనాణెములపై

నీమాటలుండుట గానవగును. అనగా దేవుని యందు నమ్మకము అని యర్థము. ఇట నమ్మకమన యాధారపడుట యను భావము స్ఫురించుచునేయున్నది. క్రీ. శ. ౧౮౫౮ మొదలు ౧౮౬౭ వరకు పెన్సిల్వేనియా గవర్నరుగ నుండిన James Pollock గారు భక్తుడు గాన అప్పుడు దేశమునందు వ్యాపించియున్న Civil War కలతలందు దైవసహాయమునర్థించి ట్రెజరీ సెక్రెటరీగారికి వ్రాయుచు "Recognition of God on national coinage is a national duty" అని వివరించి పై వాక్యమును సంయుక్తరాష్ట్ర ముద్రికలపై వేయంబడుటకు సలహానిచ్చెను. దీనిని కాంగ్రెసువారంగీకరించి ఏకగ్రీవముగ నొక శాసనమొనర్చిరి. ఇది రెండు సభల యామోదమునుంబడసి దీనిని Motto గా నేర్పర్చిరి. అది మొట్టమొదట క్రీ లో ప్రచారమందెను.

ఇన్వార్ లోహము (Invar) — ఇది కలుపుడులోహము. ముఖ్యమైనది. ఇందు ఉక్కు, నికెల్, కార్బనులు ప్రధానద్రవ్యములు. ఈ కలుపుడులోహము వేడికి విజృంభించుట యందు చాల తక్కువ పరిమితి (Low Coefficient of Expansion) కలదిగాన కొలుచుకునే Metal Tapes మొదలగునవి చేయువారు విస్తారముగ వాడుచున్నారు.

ఇన్క్లినోమీటర్ (Inclinometer)- ఇది త్రివిధభేదములం గల్గిన కొలతపరికరము. పైనుండి క్రిందికి పల్లముగనైన తావులందలి Magnetic force ను కొలచు పరికరమునకును, క్రిందికివంగియుండు మూలల (Angles) కొలచు పరికరమునకును, థియోడొలైటు యంత్రమును దగిలించుచు కొలచు పరికరమునకును ఈపేరు కలదు.

ఇన్నిస్ఫెయిల్ (Innisfail) — ఇది ఐర్లాండు ద్వీపమున కవిత్వమునందు వాడఁబడిన పేరు. Isle of Destiny అని యర్థము.

ఇన్ఫీరియర్ ప్లానెట్సు (Inferior Planets) - ఎస్ట్రానామీ శాస్త్రమున సూర్యుని నుండి భూమికన్న దగ్గరగా తిరుగు గోళములకు పేరు. అవి మెర్క్యురీ, వీనస్సు అనంబడునవి. తక్కినవి సుపీరియర్ గోళములు. (చూడుఁడు).

ఇన్సూరెన్సు (Insurance) — తరుచుగ నిన్సూరెన్సు, ఎస్యూరెన్సుల నొకే సంస్థగా భావించి పొరఁబడుచుందురు. ఇన్సూరెన్సు భవనములు, యంత్రశాలలు, ఉగ్రాణములు (Godowns) మొదలగువానిని అగ్ని మొదలగు ప్రమాదములు గల్గుచో వానిని ఇన్సూరు చేసియున్నయెడల అట్లు చేసిన సంస్థ వారింత సొమ్మిచ్చుకొనునటుల నేర్పాటై యుండును. మరియు తామాసంస్థవారికి కొంతసొమ్ము వాయిదాలమేర కేటేట చెల్లించుచుండుటకును ఏర్పాటైయుండును. ఇంకను ఇట్టి ఏర్పాటు మోటారు బండ్లకును చేయించి అపాయము గల్గినచో కొంతసొమ్ము సంస్థవారిచ్చుపద్ధతియుం గలదు. ఏఅపాయములు రాకుండినతరి కట్టినకట్టుబళ్ల సొమ్మంతయు ఇన్సూరుకంపెనీ సంస్థకే దక్కున్ను. ఎస్యూరెన్సు మనుష్యుల జీవితములపైఁ జేయంబడునది. (ఎస్యూరెన్సు చూడుఁడు).

ఇన్ఫ్లుయెంజా జ్వరము — Influenza. అతిత్వరితముగా నితరులకంటి వ్యాపించు జ్వరము. ౧౬ వ శతాబ్ద కాలము నుండి ఎరిగిన రోగము. తగిలినతరి నాప్రాంతము లందు గొప్ప వ్యాపకముగాంచునది. సంపర్కము గల్గిన ఇరువదినాల్గు గంటలలో జ్వరము తగులును. బహుశః రొంపయు, చలి, వణకు లక్షణములు, ౧౦౨ లేక ౧౦3 డిగ్రీల జ్వరముండును.

పచిక్కులు లేకుండినతరి త్వరితముగా మూడు రోజులలో నివారణమై యారోగ్యము కల్గును. Complications కల్గి Lungs effect మై న్యూమోనియా, పెన్యూమోనియాలు కల్గిన ప్రాణాపాయము కూడఁగల్గించును.

రోగి విశ్రాంతిగా పరుండుటయు, చులకని యాహారమిచ్చుటయు, విరేచన బద్ధము గలుగకుండ చూచుకొనుచుంటయు ప్రధానములు. టెంపరేచర్ నార్మలుకు వచ్చిన పిదపగూడ నీవిధులు ఆచరణీయములు. ఈ వ్యాధి క్రీ. వె. ౧౮౯౧ లో చీనాదేశమున బయలుదేరెనట. ౧౯౧౮ లో స్పానియా దేశమునం దగుపడి ఐరోపా యంతటంబ్రాకి ఖండాంతరములకుంగూడ నంటి భరతదేశమునగూడ నగుపడెను. ఆ సంవత్సరమున జూన్ నెలలో తొలుత బొంబాయిలో ప్రారంభమై దేశమంతటను పల్లెటూళ్లకు గూడ నెగబ్రాకి వేధించెను. ఇది అన్ని వయస్సుల వారికింగూడ నొకేతీరున నుండుననియు, పిల్లలకంటె వయస్సు మీరినవారి కెక్కువగా నంటుననియు, వేసవికంటె శీతకాలమున నుధృతమును బెందుననియు పరిశీలన లొనర్చిన వైద్యసంఘము వారు నివేదించిరి. ఈసూక్ష్మ జీవింగూర్చి రూఢిగా నెవ్వరును తెల్పియుండలేదు. Pfeiffer అను పేరుగల వైద్యుఁడు పరిశీలనలొనర్చి కణికను బోలియుండునని తెల్పియున్నాడు. ఎండ యందిది నిలువలేకఁ జచ్చునట. శరీరము నందభివృద్ధి బెందునటుల వెలుపలవృద్ధినందు చిరకాలము మనజాలదట.

రోగి ముక్కునుండి, ఊపిరితిత్తులనుండి వెలువడు ద్రవమునందు, రోగి నవ్వునప్పుడు, దగ్గునప్పుడు, మాటలాడునప్పుడు గాలిలోనికి తుంపురులగుండా చేరి అన్యులకుం వ్యాపించునుగాన పొటాషియం పెర్మాంగనేటుగాని, ఉప్పు సాల్టుగాని వేడినీటం గరిగించి పుక్కిలించుచు నుమియు చుండఁదగునని కొందరు వైద్యులనెదరు. (అంటు వ్యాధులు, సూక్ష్మజీవులు జ్వరము చూడుఁడు).

ఇన్స్పిరేషనిజమ్— (Inspiration-ism) ఏగ్రంథమునందు మైనను ప్రతిమాటయు దైవదత్తమనియు ఆవేశమువలననే కల్గినదనియు నమ్మువారి మతాభిప్రాయము.

ఇన్స్పెక్టింగు ఆర్డరు — వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Inspecting order Dock నందు, Bonded Warehouse నందు మొదలగు తావులందుగల సరకులం దనిఖీచేయ నధికారపర్చుచు నొసంగిన యుత్తరువు.

ఇన్వేలిడిజమ్ — (Invalidism) అశక్తతవలన తాటస్థ్యము వహించు (దేనికిని గల్గించుకొనని) వారి మతము.

ఇన్స్క్రైబ్డు స్టాకు– వాణిజ్య సంబంధ పరిభాషా పదము. Inscribed stock కొందఱికి సాముదాయికముగ నున్న సరకు. వాని యజమానులందరు రిజస్టరు చేయబడుదురే కాని సరకుతో నేసంబంధము గల్పించుకొనరాదు. సంఘము వారధికార పర్చినవారు మాత్రమే దానింగొను గోలు మొదలగుపనుల నెరపుదురు.

ఇన్సొల్యూబిల్కలర్సు– (Insoluble Colours) రంగులు. రంగులు చూడుఁడు.

ఇప్పచెట్టు — లా. Bassia longi-folia లేక Latifolla. ఆంగ్ల Indian butter tree సం. మధూక, మధుపుష్ప, మధుష్ఠిల. హిందీ, మోవా, లేక మహావాష్. ఇది అనేక విధోపయోగములు గలవృక్షము. అడవివృక్షము, ఇప్పపువ్వు, ఇప్పకాయలలోని గింజల నూనెయు, ఇప్పసారాయము ఉపయోగకరములే.

ఇప్పనూనె- పైత్యవాతములనడంచి చలువ వెంట్రుకలకు బలము, పుష్టినిచ్చును. ఇంచుక

శ్లేష్మమును జేయునందురు. క్రిమిరోగములు, వాపులు, దురదలు, వ్రణములు పై పూతలచే తగ్గును. ఇప్పకాయలు కూరగ నొనర్చి పుచ్చుకొనిన వీర్యమునకు చలువజేసి ఇంచుక విరేచన బద్ధముగల్గించి ఆమదోషము నుద్రేకించును. కఫము, పైత్యము, ప్రమేహము, వాతముల నడంచును. ఇప్పపండ్లు చలువజేసి దేహపుష్టి నొసంగి వాతపైత్యముల శమింపజేయును. ఇప్ప పువ్వు పైగుణములను బలముగ నొనర్చునది. దీనికి విరుగుడులు- ధనియాలు, వేపవిత్తులు, నెయ్యి, వేడినీళ్లు.

ఇమాదువంశనృపులు — తొల్లింట బహామనీరాజ్యము క్రీ. వె. ౧౪౮౯ లో నైదు చిన్నరాజ్యములుగ చీలుటతో నేర్పడిన రాజ్యములలో నొకటియగు బీరారురాజ్యమునేలిన ముసల్మానునృపులు.

ఇమాన్హుసేన్ మహాత్మునిగోరీ — ఇది మెసపొటేమియాయందు ఇరాక్ రైయిల్వే నంటియున్న తావుగనున్న కర్బాలాపురమునందున్నది. కర్బాలాపురము మహమ్మదీయశాఖలలో నొకశాఖవారికి యాత్రాస్థలము. ఇమాన్హుసేన్ మహాత్ముఁడు మహమ్మదుగారి దౌహిత్రుఁడు. బలాత్కారమరణ మందినవాఁడు.

ఇమామ్ — అరబ్బీ భాషాపదము- నాయకుం డని యర్థము. ఒకప్పుడు మహమ్మదీయపాలకులగు కాలీఫాలకు బిరుదుగా నుండినదట. అరేబియాపరిపాలకులకుగూడ తరువాత బిరుదముగా నుండెనట. మసీదులం దిక్కాలమున ప్రార్థనాదులం జరపి నడపు నుద్యోగికి వర్తించుచున్నది.

ఇమారీసామాను — (Porcelain) జపానుదేశమున చేయంబడు సామాను. తెల్లమట్టి ఫాల్స్పాతిక్కరాతిపొడుము మొదలగువానితో చేయంబడుచు, పోర్సిలైనుపేరం బరగుచున్నది. అందమై యుండును.

తొలుత జపాను నందలి హిజాన్ సీమలో (అనగా నాగసాకిదేశమున) ౧౬౦౦ సంవత్సరమున కనిపెట్టఁబడి ప్రారంభమైనది. మెరుగుగల్గి యుండును.

ఇమిటేషన్ సిల్వర్ — (కృత్రిమరజతము). ఈ క్రిందవివరింపఁబడిన లోహముల సమ్మేళనమువలన నిజమైన వెండివలె రంగును, తేటును, తళుకునుగల కృత్రిమ రజతలోహము (Imitation Silver) తయారగుచున్నది. రాగి 70 పాళ్ళు, నికిల్ 23 పాళ్ళు, అల్యూమినియమ్ 7 పాళ్ళు, కొంచెము వెలిగారము కలిపి మూసలోఁబెట్టి బొగ్గులకొలిమిలోఁ గరగింపవచ్చును. దీనిలో మఱియొకభేదము- రాగి 57 పాళ్ళు, నికిల్ 20 పాళ్ళు, తుత్తినాగము 20 పాళ్ళు, అల్యూమినియమ్ 3 పాళ్ళు. దీనిని కూడ మూసలో బొగ్గులకుంపటిమీఁదనే కరగింపవచ్చును. లోహము మూసలో కరగి నీరయిపోవును. ఇది మొదటిదానికన్న చౌక. ఇత్తడితో సమానముగా కట్టును. దీని రంగు వెండిని మరపించి యుండును. మిక్కిలి తేటుగా మెఱుగుపెట్టుటకు వలయునంత గట్టిదనము కలిగి యుండును.

ఇమేడియంటిజమ్ (Immediatism)_ తొల్లింటికాలమున బానిసత్వము వ్యాపించి యుండుతరి "తక్షణమే అందరు బానిసలను స్వేచ్ఛాపరులుగ జేసి తీరవలయు"నను అభిప్రాయము గల్గియుండినవారి పట్టుదల.

ఇయూబోయియాద్వీపము - గ్రీసుదేశము చూడుఁడు.

ఇయోనియన్ ద్వీపములు — ఐరోపాఖండమున గ్రీసుదేశమునకుం జెందిన ద్వీపములు. మధ్యధరాసముద్రమునందున్నవి. వీని యందు కోర్ఫూద్వీపము, ఇతాకాద్వీపము, కేఫలోనియాద్వీపము, జాంటిద్వీపము ఇందు పెద్దవి, ముఖ్యములైనవి. వీనియందు క్రెంటుతోటలు, ద్రాక్షతోటలు, ఓలివుతోటలు, విస్తారము పైరు చేయంబడుచున్నవి. తేనెయు విస్తారము లభించుతావులు కలవు. ఈ దీవులు తొల్లి యొకప్పుడు వెన్నిస్ ప్రజాప్రభుత్వమునకుం జెందియుండినవి. క్రీ. వె. ౧౮౧౫ లో వియన్నా కాంగ్రెసు వాటినొక ప్రత్యేకరాష్ట్రముగఁ జేసి బ్రిటిషు ప్రభుత్వమువారి రక్షణయందుండ తీర్మానించెను. క్రీ. వె. ౧౮౬౪ లో బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ దీవుల రాష్ట్రమును గ్రీసుదేశమున కిచ్చివైచిరి. (గ్రీసుదేశము జూడుఁడు).

ఇరా (ఐరా) వతీనది — ఇప్పుడు రావి యనుచున్నారు. పంజాబులోని నది సింధునదిలో సంగమించును.

ఇరాకజెమీా — పారశీకదేశములోని యొక ఖండము. (పారశీకదేశము చూడుఁడు).

ఇరాక్ దేశ ప్రభుత్వము (Iraq) — తొల్లింటి మెసపొటేమియా. ఇది ఇటీవల నేర్పడిన సంస్థానరాజ్యము. ఆశియాఖండమునందు అరేబియా, పర్షియా(పారశీకరాజ్యము)ల నడుమ నేర్పరుపబడినది. ఒకలక్షా నలువదిమూడువేల రెండు వందల నలుబది చతురపుమైళ్ళ వైశాల్యమనియు, ముప్పదిలక్షల జనసంఖ్య యనియుం జెప్పఁబడినది.

ఇరాక్ దేశము — ఆసియాఖండమందలి మెసపొటేమియా లోని కొన్ని సీమలుగల దేశము. ఇందు బాగ్దాదు, బస్రా, మసోల్, విలాయతులు చేరియున్నవి. బాగ్దాదు ప్రధానపురము. బసరా దాని ప్రధానరేవుస్థానము. ఇరాక్ దేశము ౧,౭౭,౧౪౮ చతురపుమైళ్ళ వైశాల్యమును, ౨౮,౪౯,౨౮౨ జనాభాయును, (క్రీ. వె. ౧౯౨౦ జనాభా) కలదని చెప్పఁబడినది. కెర్సు నైలు విస్తారము తీయఁబడుచున్నది. ప్రత్తి గోధుమలు మొదలగుపంటలు పండు భూములు కలవు.

ఐరోపామహాసంగ్రామమున టర్కీక్రిందనుండి లాగుకొనఁబడి ౧౯౧౯ లో మాండేటురాజ్యముగ జేయఁబడిన యీ దేశము ఆంగ్లదేశపు స్వాధీనమై క్రీ. వె. ౧౯౨౧ లో రాజ్యమై రాజు నెన్నుకొనియెను. ౧౯౨౨ లో గ్రేటుబ్రిటన్‌తో సంధి యొనర్చుకొనియెను. ౧౯౨౬ లో పర్షియా టర్కీలతో సరిహద్దుల నేర్పరుచుకొని ౧౯౨౭ న గ్రేటుబ్రిటనుచే స్వతంత్రరాష్ట్రముగ నంగీకరింపఁబడి, ౧౯౩౦ లో సంధిపత్రములను ముగించుకొని, ౧౯౩౨ లో తాను జాతిసమితి (లీగాఫ్ నేషన్సు) సభలో సభ్యత్వమంది స్వతంత్రరాజ్యమై యున్నది.

ఇరాకరాబీ (ఛాల్డియా) దేశము— ఆసియాఖండమందలి తొల్లింట ఛాల్డియా యనం బరగినదేశము. ఇరాకరాబీ యనునది అరబ్బులిడిన పేరు. టైగ్రీసు యూప్రటీసునదులు కలసి పోయినపిదప సముద్రసంగమమగును. (పారశీక సంయుక్తాగ్రగుడమున సంగమించును.) చాల ఫలవంతమగు సమతలప్రదేశము. తొల్లింటిరాజ్యకాలమునాటి బేబిలన్నగరము పాడుదిబ్బ లట గలవు. దేశమున ఇనుపదారి వేయఁబడినది.

బాగ్దాదుపురము ప్రధానస్థానము. తొల్లింట కలీఫాల రాజధానిగనుండిన నగరము. ఇప్పుడు వర్తకస్థానమై యున్నది. కేరవాన్వర్తక మిట విస్తారము నడచుచున్నది. హిల్లాపురము బేబిలను పాడులనడుమ నున్నది. తొల్లింటి బస్సొరాపురము ఇప్పుడు బస్రాయనంబడుచు గొప్ప వర్తకస్థానమై యున్నది. టైగ్రిస్ యూప్రటీసునదులు

కలసిననదిపై నున్న రేవుస్థానము. (ఛాల్డియా చూడుఁడు).

ఇరాకీస్ — అమెరికాసంయుక్తరాష్ట్రములలోను, కనడాదేశములోను వసించుచుండు మొహావక్కు మొదలగు ఇండియన్నుజాతులకు అమెరికానివాసులిడిన పేరు.

ఇరాన్ దేశము (పెరిశియా) .— పారశీకదేశమునకు ఆదేశపు స్వభాషానామము. దీనినే ఆదేశప్రభుత్వమును విదేశప్రభుత్వములును వాడుచుందురు. కాక్సస్ పర్వతములు, హిందూకుష్ పర్వతములు, పారశీక సంయుక్తాగ్రగుడము, ఖుర్దుస్థానము, టైగ్రిస్‌నది దీనికి ఎల్లలని చెప్పఁబడినది. ఈదేశపు ప్రధాననగరమునకు ఢా-ఇరాన్ అని పేరు. అనగా ఇరాన్ నగర మని యర్థము. దాని నాంగ్లమున టెహెరన్ అని పల్కుచున్నారు. (పారశీకదేశము చూడుఁడు. పాహ్లావదేశము చూడుఁడు).

ఇరాన్‌పాలి లిపి — అశోకచక్రవర్తి (క్రీ. పూ. ౨౭౨-౨౩౧) పాటలీపుత్రము రాజధానిగ మగధరాజ్య మేలినవాఁడు. ఈ మహనీయుఁడు బౌద్ధధర్మములను భరతదేశమునందు పెక్కు ధర్మశాసనములుగ వేయించినవాఁడు. ఉత్తరమున హిమవన్నగము, దక్షిణమున మైసూరుప్రాంతసీమలు, తూర్పున వంగదేశము, పశ్చిమమున ఘూర్జరదేశము గల భూమియందచ్చటచ్చట నీతని శిలాశాసనములు గానవచ్చుచుండును. అవి వాయువ్యదిశను (పశ్చిమోత్తర సరిహద్దు పరగణా) ఖరోష్ఠీలిపియందునను, తక్కిన ప్రాంతముల బ్రాహ్మి (దేవనాగరి) లిపియందునను, లిఖింపఁబడినవి. (బ్రాహ్మిలిపి, ఖరోష్ఠీలిపి, భరతదేశమందలి లిపులు చూడుఁడు). రెండు లిపులు కలియు సంధిప్రదేశము పంజాబుదేశము నందలి జలంధరుజిల్లా. ఇచట నీలిపికి ఇరాన్పాలీ లిపియని యందురు. అనగా రెంటిసంకరరూపమునకు ఇరాన్‌పాలీయని పేరని యెఱుంగునది. దీనికాంగ్లమున Ariano Pali అని పేరిడియున్నారు. శాసనములు పాలీభాష ధర్మశాసనములే యై యున్నవి.

ఇరిగేషన్ (Irrigation Engineering)— వ్యవసాయపు పొలములకు ఎరువులు, నీటివసతి ముఖ్యము. అందు నీటివసతి ఎక్కువ ప్రాముఖ్యమైనది. వ్యవసాయములకు నీటివసతింగల్గించు పనులంగూర్చిన శాస్త్రవిధానమున కాంగ్లమున Irrigation engineering అనిపేరు. ఇరిగేషన్ స్వాభావికమనియు (Natural), కృతకమనియు (Artificial) ద్వివిధము.

కేవల వర్షాధారముపై నాధారపడి పండించు పంటలస్థితి కాంగ్లమున Natural irrigation అనియెదరు. ఇట్టిది కేవలము మెట్టపంటలకే యని చెప్పఁబడినను, వర్షాధిక్యముగల ప్రదేశములందు పల్లపు వ్యవసాయములగుచుంట గాననయ్యెడిని. ఇట్టి ప్రదేశములు ఇప్పటి మధ్యరాష్ట్ర (Central Provinces) భాగములందు గానవయ్యెడిని. తక్కిన కృతక విధానము లిఫ్టు ఇరిగేషననియు, డైవర్షన్ ఇరిగేషననియు, స్టోరేజి ఇరిగేషననియు త్రివిధములుగఁ జెప్పఁబడినది. ఏతములమూలమున నీటిం దోడిగాని, గూడవేసి నీటిం బారించిగాని, దోనెలతో నీటిం బైకెత్తి పారించిగాని Water lifts మూలమున నీటిబైకెత్తుచు పారించిగాని, నీటిపంపుల మూలమున నీటిందోడి పారించిగాని, ఈజిప్టుదేశపు మడూపులమూలమున నీటింబారించిగాని పంటచేలకు నీటివసతింగూర్చు విధానమునకు లిఫ్టు (Lift) ఇరిగేషన్ అనియెదరు.

నదులకు ఆనకట్టలంగట్టి నీటిమట్టమును పంటపొలముల కనుకూలించునటుల నెత్తుచేసి

నిలిపి కాలువలంద్రవ్వి యానీటినిపారించి పొలములకందిచ్చు విధానమునకు డైవర్షన్ విధానము (Div ertion Works) అని పేరు. ఇంక నదీజలములు మొదలగు Natural Drainage ప్రవాహములను మరలించిగాని, కాలువలగుండా నీరుతెచ్చిగాని రిజర్వాయరు చెరువులందు (Reservoir Tanks) బాధించి నిలువచేసి దానిమూలమున పంటపొలములకు నీటివసతిం గూర్చుపద్ధతికి స్టోరేజివిధానము (Storage Works) అనిపేరు.

ఇర్రిగేషన్ ఏవిధానముచేతనైనను కాలవ్యతిరేకములు సంభవించి పంటపొలములందు నీరధికమైనచో నానీటింగొంపోయిసముద్రమునకుంగాని, ఇతర జలప్రవాహములకుఁగాని, పల్లపుప్రదేశములకుఁగాని చేర్చుటకుఁ గొన్నితావులందు కాలువలుండెడిని. వానికి మురుగు కాలువలని పేరు. రిజర్వాయరులనుండియు, పంటకాల్వలనుండియు నధికమగు జలములను పైకి వెడలించుటకు సర్ప్లస్వీర్సు, సర్ప్లస్లూసులు మొదలగు ఎస్కేప్సు నిర్మింపఁబడును. ఇంక డైవర్షన్ విధానమునను, స్టోరేజివిధాపమునను అవసరములగు కొన్ని నిర్మాణము లర్హస్థానములందు నిర్మింపఁబడి వాడుకొనఁబడుచుండును. వానింగూర్చి వానితావులందు చూడనగును. అవి- ౧. అక్విడక్టులు, ౨. ఆనకట్టలు, 3. ఏప్రనులు, ౪. గోడలు, ౫. టన్నెలులు, ౬. ట్యూబులు, ౭. డ్రాపులు, ౮. డాములు, ౯. డివైడింగుడ్రాములు, ౧౦. డ్యూటీ ఆఫ్ వాటర్వర్క్సు, ౧౧. ప్లడ్బాంకులు, ౧౨. లాకులు, ౧3. వంతెనలు, ౧౪. స్పైస్లూసు, ౧౫. సర్ప్లస్వర్క్సు, ౧౬. స్కవరింగుస్లూస్, ౧౭. సూపర్పేసేజి, ౧౮. సైఫనులు, ౧౯. హెడ్లూసెస్ మొదలగునవి.

ఇరిడెంటు సంఘము — ఇటలీ దేశము తిరుగ రాజ్యమై రాజు నేర్పాటుచేయు వరకు ఇటాలియను ప్రజలు నివసించు కొన్ని తావులారాజ్యమున చేర్పబడక వేఱుగనుండవలసి వచ్చెనట. ఆప్రదేశముల నిటలీరాజ్యమునకుం జేర్చుట కీయుద్యమము ప్రారంభమై అందలి వలకు ఇటాలియన్ ఇరిడెంట్సు అనిపేరుకలైనట. పిదప క్రీ. వె. ౧౯౨౦ సంవత్సరమునాటికి వీరి ఉద్యమము సఫలమాయెనట. వీరియరపు ఇటాలియా ఇరిడెంటాయని యుండెనట.

ఇరిడియం లోహము — ఇది Metallic Element అని చెప్పఁబడినది. దీని Chemical Symbol, Ir. Atomic weight 193.1, Atomic Number 77, Specific Gravity 22.40, Melting point సెంటిగ్రేడు థర్మామీటర్ రెండువేల డిగ్రీలని చెప్పఁబడినది. ఇది ప్లాటినమ్ రిఫైనుచేయుటయందు ఇది యొక By-product గా చేయఁబడుచున్న లోహము. మెరుగుగల తెల్లలోహము. ఉక్కువలెనుండి అధికతరమగు కఠినతగలది. వాతావరణపు దోషములను కెమికల్ దోషములకు చెడనిది. అధిక వాడుక కాగల లోహము. ఫౌంటెన్ పేనాల పాళీల కొనలందు వాడఁబడుచుండును.

ఇరుగుడు చెట్టు — లా. Dalbergia sissoo. ఆంగ్ల. Sisu Tree. సం. కృష్ణసార, శింశప. ఈ చెట్టుచేవ మ్రానికర్ర నల్లగ గట్టిగనుండి వడ్రపుపనికిచాల నుపకరించును. కొందఱు దీనిని రక్తచందనమనియు నందురు. ఈమ్రాని చెక్కయొక్క రసము, కషాయములు, వేడిచేసి కుష్టు, క్రిములు, పొత్తికడుపులోని రోగములు, తాపము, మేహము, మచ్చలు, వాంతుల నడంచును. గర్భస్రావము గల్గించును. అగరు, దేవదారు, బొంతచెమ్మడు, మామిడి, ఇరుగుడు చెక్కలరసములు సమభాగములుగ గల్పి నూనెతోఁ జేర్చి వండినన్నూనెను ఇరుగుడు

తైలమందురు. అది కుష్టువు, దుష్టవ్రణములు, దద్రుల నడంచును.

ఇరువది నాలుగు పరగణాల జిల్లా — బంగాళదేశములోనిది. కలకత్తా ప్రధానస్థానము. (బంగాళదేశము చూడుఁడు).

ఇల — దక్షప్రజాపతి కుమార్తెలలో నొకతె కిలయనిపేరు. ఈమె కశ్యపుని భార్య. ఈమెకు వృక్షములు, లతలు, గడ్డిమొక్కలు సంతానములని చెప్పఁబడినది. ఇంకను వైవస్వత మను పుత్రిక కిల యను పేరు. ఈమె బుధుని భార్య. ఈమె కుమారుఁడు పురూరవచక్రవర్తి. (చంద్రవంశపు రాజులలో మొదటివాఁడు). ప్రతిష్ఠానపురాధీశుఁడు. ఇలకు పురుషత్వము కారణాంతరమున గల్గెననియు, అత్తరి సుద్యుమ్ను డను పేరంబరగెననియు, అప్పుడు ఉత్కలుఁడు, గయుఁడు, విహ్వలుఁడు అనువారు పుత్రులనియుం జెప్పఁబడినది. ఇల యజ్ఞయాగము లొనర్ప జన్మించిన పుత్రిక.

మఱియు వసుదేవుని భార్యయు నిళాదేవియే. వేఱుచోట వైవస్వతుఁడొక యజ్ఞమొనర్పఁగా ఇల యను పుత్రిక యుద్భవింప వసిష్ఠుననుగ్రహమున నాతఁడామెనొక బుధునకిచ్చుటచే చంద్రవంశ మభివృద్ధిజెందెనట. తన వంశాభివృద్ధికై యాతఁడు తపమొనర్ప నాసుతయే సుద్యుమ్నుఁడను పుత్రునిగా జన్మించెనని చెప్పఁబడినది.

ఇలబిలాదేవి — తండ్రి తృణబిందువు. తల్లి అలంబసాదేవి. పెనిమిటి విశ్రవసుఁడు. కుమారుఁడు కుబేరుఁడు. (ఉత్తరదిశాధిపతి).

ఇలమంచకుల గోత్రము — యలమంచకుల చూడుఁడు.

ఇలావంతుఁడు— తండ్రి పాండవమధ్యముఁడగు అర్జునుఁడు. తల్లి నాగకన్యకయగు ఉలూపి లేక ఉలూచి.

ఇలివింద చెట్టు — ఇలివిందపండు రుచిగానుండును. ఉపరిగొట్టునొప్పి, వాతము, శ్లేష్మముల నడంచి, మలమూత్రనిరోధము జేసి ఇంచుక క్రిమిరోగముల నుద్రేకింపజేయును. దీనికి సజ్జాహారము విరుగుడని చెప్పఁబడినది.

ఇల్వలపురము— ఇల్వలుఁడు, వాతాపి యను రాక్షససోదరులు వసించినతావులు. వీరి నగస్త్యుడు వధించెనని చెప్పఁబడినది. అందిల్వల పుర మేలూరై నానాఁటి ఎల్లోరా Ellora యనంబడుచు నైజాము రాజ్యములోని దౌలతాబాద్ పురమునుండి ఏడుమైళ్లదూరమున నున్నది. ఇట గల గుహాలలో పర్వతోపరిభాగమున చిత్రింపఁబడిన కైలాసనాథుని దేవాలయగుహా కడు విచిత్రమగు పనితనము గల్గినది. దానిని బాదామీయందు రాజ్యమేలిన రాష్ట్రకూటవంశ నరపతి క్రిష్ణరాజు తానొనర్చిన దండయాత్ర యందు కల్గిన జయమునకుగాను భక్తితో నిర్మింప జేసినటుల తేలినది. ఫెరుగస్స్ పరిశోధకుఁడు దీనిని క్రీ. వె. ౬౦౦ మొదలు ౭౫౦ మధ్యకాలమున నిచటి గుహాలు నిర్మింపఁబడియుండవలయునని తెల్పుచున్నాఁడు.

ఇల్వలుఁడు — దానవుఁడు. తండ్రి విప్రచిత్తి, తల్లి సింహికయను రక్కసి, సోదరుఁడు వాతాపియను దానవుఁడు, అగస్త్యమహర్షిచే నిహతుడైనవాఁడు. మహారాష్ట్రభూమియందు ఇప్పటి బాదామీజిల్లా (బొంబై రాజధాని) లోని బాదామికడ నీతనియొక్కయు, నీతని సోదరుఁడగు వాతాపియొక్కయు ఆనవాళ్లు కలవు.

ఇల్లల్లా తట్టెడు వెంకులుకావు-. చిన్న ఇల్లని భావము. ఆంధ్రలోకోక్తి.

ఇల్లాలు గుడ్డిదగుట ఇంటికుండలకు చేటు — ఆంధ్రలోకోక్తి.

ఇల్లు కట్టిచూడు, పెండ్లి చేసి చూడు — ఆంధ్రలోకోక్తి.

ఇల్లు కాలుతూంది జంగమయ్యా అంటే, నాచంక జోలెయు నాచేతి గంటయు నాకడనే యున్నవన్నట్లు - ఆంధ్రలోకోక్తి.

ఇల్లు విప్పి పందిరి వేచినట్లు ఆంధ్రలోకోక్తి.

ఇల్లెక్కి కొరవిఁద్రిప్పినట్లు ఆంధ్రలోకోక్తి.

ఇశ్రాయేలులు— ఇస్రేలు చూడుఁడు.

ఇసింటారమ్మంటే ఇల్లంతా నాదే అనేవాఁడు — అనగా ఉపకారికి అపకారమొనర్చువాడని భావము (దురాశపరుఁడు). ఆంధ్రలోకోక్తి.

ఇషీకహస్త గోత్రము – పరాశరగణము చూడుఁడు.

ఇషుకారన్యాయము — ధనస్సులు చేయువాడని యర్థము. ఇతరజాగ్రతలందు మనస్సును పోనీయక ఏకాగ్రచిత్తుడై తానవలంబించిన పనిం జేయుచుండుట యని భావము.

ఇషుపకులగోత్రము— ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఇషుపకులగోత్రము, ఏకాన్షేయ గోత్రము (౮౯). దీనిని ఇసపకుల జనకులగోత్రమనియు నందురు. సంస్కృతగోత్రము, గృత్స్న మదస గృత్స్నమదగణము, విష్ణువృద్ధర్షి, ఆపస్థంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథములు, ధర్మసింధు, నిర్ణయసింధు, సమానగోత్రములు కృత్స్నస, విష్ణువృద్ధస, కపిలేశుఁడు దేవత, భార్య కపిలాంబ, నర్మదాతీరము తపస్థానము, కపిలాంబుధితటాకమ్ము, జపము కోటి,దీపములు ౬౩, క్షేత్రసంఖ్య ౫౫, షోడశమహాదానములు, ఇంగువ వర్జనీయము.

ఇషుమంతుఁడు యదువంశ క్షత్రియుఁడు. వసుదేవుని తమ్ముఁడగు దేవశ్రవసుని రెండవ పుత్రుఁడు.

ఇషువేగక్షయ న్యాయము — ధనస్సునుండి (బలమొసంగబడి) వదలబడిన శరవేగము రానురాను తగ్గిపోవుట యని యర్థము.

బాణమునుండి వదలబడిన శరము బాణపు నారిబిగువు బలము నుండి కొంత త్వరితగమన సామర్థ్యము నొసంగఁబడిన దగుట తెల్లమే. అట్టి శరవేగము సైతము పోనుపోను తగ్గిపోవుచుండు నని భావము.

కాలానుగతమున (బలక్షీణత) పటిమ క్షీణించుట కీన్యాయము వర్తించెడిని.

ఇష్యమాణస్యైవప్రాధాన్యం నత్విచ్ఛాయాః ఇతిన్యాయము — కోర్కెకంటె కోరినపదార్థము చాలా ముఖ్యమైనదని భావము.

ఇసుక — రాళ్లు ఒండొంటి నొరచుకుని యైన చూర్ణమున కిసుకయని పేరు. ఇసుకరేణువులు పెద్దవియైనను, చిన్నవియైనను, చిన్నత్రసరేణువులైనను రాతిపొడియె. ఈరాతిపొడి పర్వతసీమలందైనను, సెలయేరు, వాగు, నదులందైనను నీటిప్రవాహవేగమున రాళ్లు దొరలుచు నొండొకటిపైం బడి చితికి ముక్కలై పొడియైనది ఇసుకయగును. ఇయ్యది తెల్లరంగుగ, నల్లరంగుగ, ఇంచుక ఎఱ్ఱధాతువుం గల్గిన నలుపు తెలుపులు గలిసిన రంగులుగ నుండెడిని. ఇందు నల్లఇసుకయందు ముతుకఇసుక యుండదు. నల్లఇసుక చాలాసన్నముగ నుండును. అప్పుడు కాగితముల నెఱుంగనికాలమున సిరాతో వ్రాసి దానిపై నల్లఇసుకం జల్లుచుండెడి యాచార ముండెను. గాన సిరాబుడ్లతోసహా ఒక నల్లఇసుకబుడ్డియు దానిపై భాగమున చిన్న చిన్న రంధ్రములును

ఉండుట నంద తెలియగినదే. తెల్లని ఇసుకయందు ముతుకఇసుకయు, సన్నపుటిసుకయుం గూడ నుండెడిని. ముతుకఇసుకను గండ్రఇసుకయనియు నందురు. తెల్లఇసుక సర్వసామాన్యముగ నదులందు, సముద్రతీరములందు, ఎడారులందు, బయళ్ల యందు కూడ గాననయ్యెడిని. ఇదియె సర్వసాధారణపు టిసుక.

ఇంక నెట్టిజాతిగండ్రయిసుకకు చక్కని విలువ గలదు. ఏలనన ఇది కరుకులేక చాలమెత్తగ నుండి బంగారు వెండివస్తువులకు మెరుగుపెట్ట నుపయోగించెడిని. దీనిని మెరుగు యిసుక యనియు, కురంజియిసుక యనియుం గూడ వాడుదురు. ఇది దొరకుతావుల శుభ్రపర్చబడి ఎగుమతిచేయఁబడుచు, అంగడులందు చిక్కెడిని. ఇంక నీకురంజియిసుకంబోలిన సన్నయిసుక చాలా అరుదుగ గన్పట్టెడిని. కురంజియిసుక చకుముకి రాయి (Flint) సంబంధమందురు. ఆంగ్లపరిశీలకుల యిసుక Flint లేక Quartz రాళ్ళ గుండ యనెదరు. కందిపొడిరాయి (Sand Stone) గుండయుం గూడ నుండెడినని తోచక పోదు. కొవ్వురాళ్ళగుండయుం గాననగుచునే యుండును.

ఇసుకయొక్క ఉపయోగము లెన్నియోగలవు. ఇసుకనేలలందు సరుగుడుతోటలు, జీడిమామిడి తోటలు, కొబ్బరితోటలు, ఖర్జూరపుతోటలు, ఇతర పరిస్థితులు ప్రతికూలింపనిచో నాటిన పెరుగును. ఇసుకను గోనంకెములలో నింపి యుద్ధరంగమున రక్షణకైయడ్డుగవైచి యుపయోగింతురు. వంతెనలంగట్టు శిల్పశాస్త్రవేత్తలు, ఇసుకబస్తాలచే ప్రవాహపు అపాయముల నాపుదురు. ఇండ్లు కట్టుటకు సున్నము దంపుతరి ఇసుకపాలందు చేర్చబడును. నునుపుచేయు కరాసకాగితము (Sand papers) లిసుక నంటించి చేయఁబడినవి. అద్దములు చేయుతరి నిసుక చేర్చబడెడిని. విగ్రహములు చేయు మూసలకిసుక యవసరము ఇంక నెన్నియో ఉపయోగములు కలవు. ఉత్తరఆఫ్రికా ఖండమునను ఆసియాఖండపుమధ్యభాగమునను, ఆస్ట్రేలియాయందును, ఇంక నరేబియాదేశమునందు, బెల్జియమ్‌దేశమునను ఎన్నియో ఇసుకఎడారులు కలవు. ఆంధ్రదేశమున నదీతీరములనుండు పంటభూములు గాలికి యిసుకమయము లైపోకుండ నదీతీరముల సరుగుడుచెట్లను నాటి ఆపుదురు. మంచు విస్తారము పడు చలిదేశములందు, ఇనుపబాట మార్గమున బరువిడు ప్రతి రైల్వే ఎంజినును కొన్ని ఇసుకపెట్టెలం దగల్చుకొని యేగును. మంచు పడి ఇనుపపట్టీలు బురదవలె జారునేని వానిపై నీ యిసుకం గొట్టములగుండా కార్చుచు బర్విడునట. ఇక్కాలమున ఇసుకం ద్రవ్వి తీసివేయవలసివచ్చునేని ఒక Centrefugal sand pump నుపయోగించి తీసివైచెదరు. ఇది తడి ఇసుకం బీల్చివేయును.

ఇసుకగడియారము — రెండు గాజుబుడ్లవలె నుండుచు రెంటింగలుపుచు నడుమ నొక సన్నని గొట్టముంగల్గియుండు గాజుపనిముట్టునకు ఇసుకగడియారమని పేరు. తొల్లింటికాలమున గడియారములులేనితరి నిది వాడుకయందుండెను. ఒకబుడ్డియందు సన్ననిఇసుక పోయంబడి పైకి తిప్పఁబడియుంట నాగొట్టముద్వారా క్రిందిబుడ్డి లోనికి ఇసుక యంతయు కారిపోవువరకు గడియయో గంటయో అగుచుండునటుల ఇది చేయఁబడుచుండెడిది. అక్కాలమున కొన్నితావులందు నీరు ఇటులనే కారుచు కాలముందెల్పునట్టి నీటిగడియారములును ఉండినవి. కాని ఇసుకగడియారములను తిరుగవైచుచుంటయు, నీటి గడియారములందు తిరుగ నీరునింపుచుంటయు చేయఁబడుచునే యుండవలసియుండెను.

ఇసుకతక్కిడగానికి వేడతక్కిడగాడు — ఆంధ్రలోకోక్తి.

ఇసుకతుపాను (Sand Storm) — ఎడారులం దప్పుడప్పుడు వీచు ప్రచండమగు సుడిగాలులు మెత్తగనుండు ఇసుకలోని సన్నని త్రసరేణువుల నెగురవైచి పైకెత్తుకొనిపోవుచుండు తరి నాయిసుక మేఘములవలె దట్టమై కఠినమగు సూర్యరశ్మిని మరుగుపడఁజేయుచుండును. ఆయిసుక నేలంబడుచో సర్వము వేడియిసుకచే దహింపఁబడున టగుటయు, అసౌఖ్యము గల్గించుటయు, పిదప జిగటవిరేచనములం గల్గించి బాధించుటయు మార్గస్థులకు సంభవించుచుండును.

ఇసుకదారి చెట్టు — ఇసుకరాసికూరచెట్టు చూడుఁడు.

ఇసుకదాసరిచెట్టు — ఇసుకరాసికూర చూడుఁడు.

ఇసుకరాసి కూరచెట్టు (ఇసుకదాసరి, ఇసుకరాసి లేక ఇసుకదారి) — లా. Gisekia Pharmacioides. దీనిని కొందఱు కూరగఁజేయుదురు. దీని రసమును, కసాయమును మూత్రకృచ్ఛము, మూత్రాశ్మరి, మూలశంఖవ్యాధి వీనిని హరించి తేలికనిచ్చి అనులోమవాతమును గల్గించును. కూర చలువజేయును.

ఇసుకలో నుయ్యిత్రవ్వుటయుందు ఒడ్లు (అంచులు) కూలక మానవు— ఆంధ్రలోకోక్తి.

ఇసోథెరం — ఇసోబార్ చూడుఁడు.

ఇసోబార్, ఇసోహ్యెట్, ఇసోథెరం (Isobar, Isohyet, Isotherm) — గాలియొక్క ఒత్తిడి (Air pressure) గాలి వీచుట కెట్టి ప్రధానకారణమగునో, గాలి వీచుటకూడ వర్షమునకట్లె ప్రధానకారణముగాన నీమూటికి నవినాభావసంబంధము కలదు.

ఇసోబార్ అన సమానమైన వాతావరణపు టొత్తిడిగల తావులపై నుండిగీయంబడు లేక భావింపఁబడు గీత. ఇది భూమిపై నున్నటుల భావింపఁబడుచు పటములపై నిజముగనే గీయుదురు. ఇట్టి ఇసోబారులు కొన్ని వార్తాపత్రికలం దిక్కాలమునఁ గానఁగనగుచుండును. వాతావరణపు ఎక్కువ ఒత్తిడి, తక్కువ ఒత్తిడి గాలివీచుదెసలను (Wind direction) దెల్పెడిని.

ఇవి సముద్రపునీటిమట్టపు ఇసోబారులు; ఏలనన నివి బెరామీటరు రీడింగునుండి తెలియుంగాన ఆ తీసినతావు సముద్రపునీటిమట్టముపై నెంత ఎత్తుననుండునో దానికి వేయి అడుగుల కొక అంగుళముమేరకు తేడాను బెరామీటరు రీడింగునకుం జేర్చి కల్పుటవలన నేర్పడునది.

ఈ బెరామీటరు రీడింగులు భూమియొక్క ఉత్తరగోళార్ధమునందుకన్న దక్షిణ గోళార్ధమునం దెక్కువ నిష్కర్షగ నుండునని వాతావరణ శాస్త్రజ్ఞులు తలంచుచున్నారు. భూమధ్యరేఖకుం దక్షిణమున Tropic of Capricorn హద్దునకు దక్షిణముగా నొక High pressure belt దీని ఒత్తిడి సముద్రముపై నధికముగను భూమిపై నచో నించుక తగ్గియునుండునని కనిపెట్టంబడినది.

పిదపం జెప్పవలసిన ఇసోహ్యెట్లు గీతలు వర్షపాతముం దెల్పుతావులను పటములపై గీయంబడియు నుండుగీతలు. ఇవియు ఇసోబారీతలంబోలి అధికవర్షములు గురియు తావులను, అల్పవర్షపాతస్థలములను వివరించెడిని. ఇవి సముద్రతీరముతో సరిసమానము (Parallel) గా తరుచుండుననియు, సముద్రమువైపు వర్షాధిక్యమును భూమివైపు పోనుపోను క్రమముగ వర్షము తక్కువయుంగల్గియుండునని పరిశీలనలవలన తెలిసినది.

ఇంకను ఎత్తగు పర్వతములున్నచో నా పర్వత పజ్త్తియొక్క సముద్రపువైపు ప్రక్కను వర్షాధిక్యమును, అవ్వలిప్రక్కను తక్కువవర్షములును ధర్మములు.

ఇాకందక్కిన ఇసోథెరముగీతలు శీతోష్ణస్థితులంబట్టి గీయంబడునవి. ఇది నెలవారీ మీాన్ టెంపరేచరుంబట్టి గీయాంబడుచుండును. శీతోష్ణస్థితులు Maximum అనియు Minimum గను రెండువిధములుగ దీయంబడి, వీని ఏవరేజి సముద్రపునీటిమట్టమునుండి ఆ తీయఁబడిన ప్రదేశమెంత ఎత్తుండునో దానికి నూరడుగులఎత్తున కొక డిగ్రీ (ఫారెన్హైట్ థెర్మామీటరు) ప్రాప్తికి నసలు రీడింగునకుం జేర్పంబడి ఆమొత్తము మేరకు స్థలనిర్ణయములోనర్పంబడి ఈగీతలు గీయంబడుచుండును. (వెదర్ఫోరుకేస్టు వ్రాయుట, బెరామీటరు రీడింగుచూడుఁడు. సముద్రపు నీటిమట్టము చూడుడు. ఫారెన్హైట్ థెర్మామీటరు శీతోష్ణములం గొలుచు యంత్రము చూడుఁడు).

ఇసోమెరిడీస్ (Isomerides) — కెమిస్ట్రీ (రసాయశాస్త్రమున) "Same elements in same proportions to form different compounds" అని వివరించియున్నారు.

ఉదాహరణముగ Ethyl alcohol, Methyl అనంబడు రెంటికిని C2 H3 O అను Formula (ప్రమాణము) కలదు. ఐనను అవి రెండును వేఱ్వేఱు పదార్థములుగా చెప్పఁబడినవి. భేదము Atoms యొక్క భేదమగు ఏర్పాటునందు కలదు. ఇట్టి వానికీపేరు వర్తించును. ఇట్టివి కార్బన్కాంపౌండ్సు నందు గాననగుచున్నవి.

ఇసోమార్ఫస్ (Isomorphous) — ఒకేవిధమున నొకేలక్షణములతో ననేక Compounds అనఁగా Various Compounds of Various Elements Crystallising పరిస్థితిప్రదర్శనమునకీపేరిడఁబడినది. Arsenates and Phosphates of Sodium, Potassium and Ammonium ఒకేమాస్తరుగా Crystalline form నందును ఇవి మాష్మూలు పరిస్థితులందు Homogeneous mixed Crystals అగును.

ఇసోహ్యేట్ — ఇసోబార్ చూడుఁడు.

ఇస్థమస్ (భూసంధి) (Isthmus) — భూసంధి. రెండు గొప్ప భూభాగముల నడుమనుండి వానింగలుపునట్టి వెడలుపు తక్కువగను, పొడవు ఎక్కుగనుండు భూప్రదేశమునకు ఇస్థమస్ అనిపేరు. (Land Portions చూడుఁడు).

ఇస్పాహన్ పురము (Ispahan) — ఆర్యులగు పారసీకులు ఆదిని దీనికి ఆస్పాదనమని పేరిడిరని తెలియుచున్నది. ఇటీవలి మహమ్మదీయలు దాని నిట్లు మార్చిరి. తా ఇరాన్ (టెహిరన్) నగరమునకు దక్షిణముగా ౨౦౦ మైళ్ల దూరమున ౫,౫౦౦ అడుగుల ఎతుగల పీఠభూమిపైనున్న పురము. ఇది షాఅబ్బాస ప్రభుని రాజ్యకాలమున (క్రి. వె. ౧౫౮౭-౧౬౨౮) రాజధానివైభవముతో గొప్ప ఉచ్ఛదశననుభవించుచు పదిలక్షుల జనులకు నివాసమై యుండెను. సుందరప్రాసాదమయ మనిపించుకొనెనట. అందు నలువది స్తంభముల మేడ యనునది నేటికినిగలదు. ౧౭౨౨ లో కొంత పురము భగ్నమైనదందురు.

ఇస్లామాబాదు — తొల్లింటి అనంతనాగపురము. కాశ్మీరదేశము చూడుఁడు.

ఇస్తినమ్మా వాయన మంటే పుచ్చుకుంటినమ్మా వాయనమన్నట్లు — ఆంధ్ర లోకోక్తి.

ఇస్మైలీశాఖ మహమ్మదీయులు— ఇక్కాలమున సుప్రసిద్ధులైన హిస్ హైనెస్ ఆగాఖాన్‌గారి శాఖ ఇస్మైలీశాఖ యనంబడు చున్నది. వీరు పారశీకదేశస్థులవలెను, ఆంగ్లేయులవలెను గానవచ్చుచుందురు. మహమ్మదు జగద్దేశికుని అల్లుండగు ఆలీమహాత్ముని సంతతి వార మనుచున్నారు. వీరికి ఖోజాశాఖవారనియు వాడుకనామము గలదని కొందఱనెదరు. ఇక్కాలమున నీశాఖమహమ్మదీయులకు ఆగాఖానుగారే అధిపతులట. ఈశాఖవారు భరతదేశమునందు కూడ కలరు. సింధుదేశమునం దున్నారని తెలిసెడిని. ఇప్పటి ఆగాఖానుగారు వారిపూర్వపరంపరయందు నలుబదియెన్మిదవ వారట.

ఈసందర్భమున ఆగాఖాన్ బిరుదముంగూర్చి యించుక వివరింతుముగాక. ఇప్పటి ఆగాఖానుగారి పితామహుండు మహమ్మద్ హాసన్ అల్హుసేని గారు అప్పటి పారశీకభూపతి యగు ఫతేఆలీషా వలన మామూలు మేరకు శాఖాధిపతిగా నియమింపఁబడిరట. వీరి తండ్రిగా రగు షాఖలీలుల్లాగా, (శాఖాధిపతిగ) నుండినతరి ఇరాన్ దేశమునందలి యెజ్దుపురమున హత్యగావింపంబడిరట. దేశప్రభుం డగు ఫతేఆలీ (షా ఆఫ్ పరిశియా) గారు మహమ్మదు హాసన్ అల్ హుసేనీ గారికి తనసుత నిచ్చి పరిణయ మొనర్చిరట. వారికి బాల్యమునందు ముద్దుపేరుగ ఆగాఖాన్ అని వాడుకనామ ముండెడిదట. పిదప నాముద్దుపేరే తర్వాత వారికి బిరుదముగ వాడుకగా నుండెను.

ఇహాముత్రార్థ ఫలభోగ విరాగ శాస్త్రము — సాధన చతుష్టయము చూడుఁడు.

ఇక్షుగంధ — నీటి లేక నీరుగొబ్బి గాని గాలిమిడి చెట్టు గాని చూడుఁడు.

ఇక్షునది (Oxus, బక్షు, చక్షు) — దీనినిప్పుడు Oxus అనుచున్నారు. ఇది శాకద్వీపముగుండా ప్రవహించునదిగా విష్ణుపురాణము ౨, ౪ యందు ప్రశంసింపఁబడినది. ఇంకను కూర్మపురాణము ౨, ౩౯ యందు ఇక్షునది నర్మదానది కుపనదిగా చెప్పఁబడినది. బహుశః ఇది వేరు నదియై యుండును.

ఇక్షుమతీనది — దీనిని కాళిందీనది యనెదరు. (తూర్పు) కుమాన్ రోహిల్ఖండ్, కనూజమండలము వీనిగుండా ప్రవహించునది. దీనింగూర్చిన ప్రశంస రామాయణము అయోధ్య ౬౮ యందు కలదు.

ఇక్షురస న్యాయము (చెరుకు) — చెరుకురసము తీయగ మనోహరమైయుండుంగాని దానియందు తెట్టు (అనగా మలినము) కూడ నుండును. దానిని తీసివేయుచుండవలెను. ఏ సత్కార్యమునకైనను కొన్ని బాధకములుండకపోవు. వానిఁ దప్పించుకొనుచుండవలెనని భావము.

ఇక్ష్వాకుకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఇక్ష్వాకుకులగోత్రము ఏకార్షేయగోత్రము (గిరి), సంస్కృత గోత్రము కుత్సస లేక కౌత్సస, కుత్సగణము, మహాతేజస్కర్షి, ఆపస్తంభసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణగ్రంథము ధర్మసింధు నిర్ణయసింధు, సమానగోత్రము మహాతేజస్సస,భోగీశుఁడు దేవత, భార్యభోగాంబ, దండకారణ్యము తపస్థానము, భోగసరస్సు తటాకము, జపములక్ష, దీపములు, క్షేత్రసంఖ్య 23, ఏనుఁగు గుఱ్ఱము దానము, మంకెనపువ్వు, చెరకు, తామర, వర్జనీయములు.

ఇక్ష్వాకులు లేక ఇక్ష్వాకువంశ నృపతులు — వీరు ఆంధ్రదేశభాగముల నేలిన నృపతులు.

ఇక్ష్వాకుశ్యాఖక్షత్రీయులు— క్షత్రియ కులము చూడుఁడు.

ఈ కంటికీకను రెప్పలుదూరవా?- ఆంధ్రలోకోక్తి.

ఈక్వినోక్సు (Equinoxes) — ఇవి సమకాలస్థానములు రెండు. లాటిన్ భాషయందు Equns అనిన సమానమనియు Nox అనిన రాత్రి యనియు నర్థముగాన పగలు రాత్రియుఁగూడ సమానముగ పండ్రెండు గంటలు లేక ముప్పది గడియలు కాలము ఏదినమందు సంభవించునో ఆదినములకు ఈక్వినోక్సు (Equinoxes) అని పేరు. (అయనములు చూడుఁడు)



వేసవికాలమునకు శీతకాలమునకు నడుమను సెప్టెంబరు ౨౨ తేదీ ప్రాంతమునను, శీతకాలమునకు వేసవికాలమునకు నడుమను మార్చి ౨౨ తేదీ ప్రాంతమునను సమకాల దినములు సంభవించును. ఇట్టితరి Ecliptic రేఖలు భూమధ్య రేఖను దాటి (సంధించు) తావునకుపైగా సూర్యుఁడగుపడును. మఱియు నట్టితరిసూర్యుని క్రాంతి ఉత్తర దక్షిణధృవములకు సమముగాఁగూడ నొకేసారి గన్పించెడిని. వీనికి వెర్నల్ ఈక్వినోక్సు (Vernal Equinox) అనియు ఆటమ్నల్ ఈక్వినోక్సు (Autumnal Equinox) అనియుం బేర్లు. ఇది భూమధ్య రేఖను సూర్యుఁడు దాటుటయని చెప్పంబడినది.

ఈక్విటెబుల్ మార్టిగేజి - వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Equitable mortgage- ఒకవిధమగు తనఖా (కుదువ) వ్యవహారము. సర్వసాధారణముగ కుదువయందు తనఖా ఆస్తి అప్పిచ్చినవానికి పద్ధతులమేరకు హక్కుగ కొంతకాలము వర్తించును. కాని ఇందట్లుకాదు. Deeds, Tittle deedsకుదువ, Deposit చేసినగాని, ఎగ్రిమెంటు వ్రాసిగాని ఋణము తీసికొనిన యీ పేరంబరిగెడిని. ఇందు అప్పిచ్చినవానికి Temporary హక్కు కానేరదు.

ఈక్వేటరు గీత — భూమధ్య రేఖ చూడుఁడు.

ఈక్వెటోరియల్ కర్రెంట్సు — Equatorial currents- భూమధ్యరేఖ (Equator) కిరుదెసలనుండి బర్వెడు సముద్ర జల ప్రవాహములు. దీనింగూర్చి సముద్ర ప్రవాహములు చూడుఁడు.

ఈక్వెటోరియల్ కాసున్సు- భూమధ్య రేఖ (ఈక్వేటరు) కుత్తరమున పది లేక పండ్రెండు డిగ్రీల దూరపు పరిసరములు ఉత్తరాయణపు వేసవి కాలమునను, భూమధ్యరేఖకు దక్షిణ పరిసరముల దక్షిణాయనపు వేసవి కాలము నను భూగోళ శాస్త్రమున ఈక్వెటోరియల్ కాసున్సు అనుపేరఁ బరగు తావులని చెప్పంబడి యున్నది. ఈ స్థలముల దెసకు ట్రేడ్విండ్సు వీచెడిని. అక్కాలములం దిచటి వేడిగాలి ఆకాశ మునకు చల్లగాలి వలన నెట్టంబడుచుండును. ఈప్రదేశము అట్లాంటిక్కు మహాసముద్రమున డోల్డ్రిమ్సు అనంబడుచు గొప్ప వర్షములకు తావై యుండును. ఇందు ఓడల కవసరమగు నంత గాలి వీవక Depressing effect కల్గి యుండుట, తొల్లింట నావికు లీతావులకుపో వెర చుచుండిరట. మఱియు నిట సంవత్సరము పొడవు నను వేడి యధికమట.

ఇట్టి పరిస్థితి చెటుబాగుగా పెరుగుట కను కూలము గాన భూమియందీప్రదేశము తగులు జాడలందు భూమిజుట్టు ఈప్రదేశముల నరణ్యము లుండెడిని.

ఈక్వెడోర్ ప్రజాప్రభుత్వదేశము (Equador republic) — ఇది దక్షిణ అమె రికా యందున్న రాష్ట్రము (దక్షిణ అమెరికా చూడుఁడు). ఈక్వేటర్ (భూమధ్యరేఖ) పై నుంట స్వదేశభాషయందు ఆపేరననే బరగు చున్నది. ఉత్తరకొలంబియా పశ్చిమమున పసి ఫిక్కుమహాసముద్రము, దక్షిణమున పెరూరాష్ట్ర మును ఎల్లలు. ౧,౨౦,౦౦౦ చతురపుమైళ్ల వైశా ల్యము కలది. Galapagos ద్వీపము లీదేశము నకుం జెందినవి. పశ్చిమమున ఏండీస్‌పర్వత పజ్తులు రెండు వరుసలుగ నీరాష్ట్రమున గలవు. మధ్య గొప్ప లోవలుకలవు. తూర్పువరుసయందే లోకప్రసిద్ధమైన కోటోపాక్సి అగ్నిశిఖరమున్నది. ఇంకను అటనే పిచింఛాశిఖరము, చింబోరాజో శిఖరమును కొంచెము తక్కువగా నట్టివే. ఈక్వే టరురేఖపైనున్న క్వెటోపురము ప్రభుత్వ కార్య స్థానము, ౯౨౦౦ అ. ఎత్తుగల లోవలోనున్నది. గువాయాక్విల్పురము రేవుస్థలము. కోకో విస్తా రము దొరకు దేశము. గువాయాక్విల్ పురమం తయు వెదురుబొంగులచే నిర్మింపఁబడినది. ఏలనన భూకంపము లిట మెండుగ సంభవించుచుండును. లోపల తోలు, కుట్టంబడుచుండును. రాత్రి యిండ్లు ఇటుకయిండ్లు నిలువజాలవు.

ఈక్వేషన్ ఆఫ్ టైం (Equation of time) — కాలవిభజనము చూడుఁడు.

ఈక్వేషన్ లేక ఈక్వియేషన్ ఆఫ్ పేమెంట్సు — (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Equation of Payments. వేత్వేఱు వాయిదాలలో సొమ్ము చెల్లింపఁబడుచుండుటకు మాఱుగ అంతకు నొకేసారిగ చెల్లించుటకగు మొత్తమును లెక్కించుటకు లెక్కపద్ధతి.

ఈఁగ ఎక్కడ వ్రాలవలెనో అక్కడనే వ్రాలును — ఆంధ్రలోకోక్తి.

ఈఁగలు — ఈఁగలు ఇంటింట పగలు వాలుచుండుట నందరెరిఁగినదే. ఇది బాధకర మగు జంతువులలో నొకటి. ఎన్నిచోట్లనో వ్రాలి యటకాళ్లకంటుకొనినవానితో మరియొకవస్తువుపై

్రావలిన దోషపదార్థ మంటుచుండుట కలరా, మశూచికము, ఆటలమ్మ, వేపపువ్వు, కొన్ని జాతుల విషపుపుండ్ల దోషములు మొదలగునవి ఒకతావునుండి వేఱొకతావునకు వ్యాపించెడిని. భరతదేశమున ఆషాఢ, శ్రావణ మాసములందు ఇవి అధికసంఖ్యాకములుగ పెరిగి వృద్ధిబొంది మనుష్యులకు చికాకుం గల్గునటులను, రోగములు వ్యాపించునటులను బాధకరములై యుండును. ఈఁగలందు అనేక జాతులు కలవు. కొన్ని చాల పెద్దవిగ పెరుగునవి. వానికిం బెద్దయీఁగలని పేరు. కొన్ని సర్వసాధారణముగ గన్పడుచుండు మధ్యరకపు ఈఁగలు చాల అధికసంఖ్యాకములుగ నుండునవి. మఱియొక జాతి ఈఁగలు చాలచిన్నవి. ఆఫ్రికాఖండమందలి కొన్ని దేశములందు టిట్సీ అను ఈఁగలు కలవు. అవి పసువుల బైంబడి వాని రక్తముం బీల్చి వేయుటవలనను, వీనియందలి విషదోషము పసువులందు ప్రవేశించుటవలనను అవి చనిపోవును. ఇటుల పసునష్టము వాటిల్లుచుండును. పసువులే కాక మనుష్యులు కూడ నిట్టి ఈఁగలు కరచుట వలన మరణింతురట. పెద్దయీఁగలందు తళతళ మెరయు ఊదారంగువంటి రంగులుగల ఈఁగలుండుట మిఠాయిదుకాణములందు గాననగుచుండును. ఇంకను తేనెటీఁగలు చెట్లయందు తేనెం జేర్చి తేనెపట్టుపెట్టును. కొన్ని ఈఁగలు పుట్టలయందు పట్టుంబెట్టి పుట్టతేనెం గూర్చుచున్నవి. ఐరోపా దేశములందు, అమెరికా దేశములందు తేనెకై తేనెటీఁగలం బెంచుసంస్థలు కలవు.

కందిరీఁగలు మనుష్యులంగుట్టి బాధ కలుగ జేయునవి జోరీఁగలనంబడునవి పసువులంబట్టుకొని వానిరక్తముం ద్రావుచు వదలక వానింబాధించుచుండు దుష్టజాతి యొకటి కలదు గాని, వీనికాటునందు విషములేదందురు. ఇట్టిపనినే చేయుచు పసువులం బాధించు సమ్మెటయీఁగ యనంబడు వేఱొకజాతి ఈఁగ పెద్దది కలదు. తూనీఁగలనునవి వర్షములు గురియుముందు వర్షసూచనం దెల్పునటుల ఆకాశమున నెగురుచుండునవి. ఇవి నిర్బాధకములు.

ఈచేతఁ జేసి ఆచేత అనుభవించునట్లు — ఆంధ్రలోకో॰

ఈజిప్టు దేశపు పది ప్లేగుల శాపము — ఇశ్రాయేలీయులనఁబడు ప్రజలు ఈజిప్టుదేశమున ప్రభువగు ఫరో గారిచే నిర్బంధింపఁబడినకతన పరమేశ్వరుఁడగు యహోవా (జెహోవా నా మూఁడు) దేశమునందు పది ప్లేగు (ఆపద) లు కల్గునటుల శపించెనని బైబిలునందు కలదు. ౧. నైలు నదీజలములు రక్తమగుట, ౨. కప్పలు దేశమునం దధికమగుట, ౩. ఈఁగలు దేశమునం దధికమగుట, ౪. పసువుల రోగములు ప్రబలుట, ౫. గొప్ప కురుపులు ప్రాణులశరీరములం దగులుట, ౬. ఉరుములు, పిడుగులు అధికముగాపడుట, ౭. మిడతలదండ్లు చేలందినివేయుట, ౮. చీఁకటి గాఢమగుట, ౯. ప్రథమసంతానములు నశించుట, ౧౦. పసువుల తొలియీఁత పెయ్యలు చనిపోవుట.

ఈజిప్టుదేశపు పిరమిడ్లు — (Pyramids of Egypt) ఇది అనేక పరిమాణములుగ పెద్దవి చిన్నవి డెబ్బది కలవు. ఈశబ్దమునకు ఉన్నత మని యర్థమట. ఈజిప్టుదేశము ఇప్పటిరాజధానియగు కైరోనగరము నుండి కొంతదూరమున గిజేయను గ్రామపరిసరముల కడుదూరము వ్యాపించియున్నవి. అటకుం బదిమైళ్లదూరమున నున్న కొండలనుండి రాలం ద్రవ్వి వేత్వేఱు కాలములందు వీని నిర్మించిరి. ఇందు పెద్దదియగుదానిని నిర్మించుట కిరువదిసంవత్సరములు పట్టెనట. అది నలుపలకల చౌకముగ

ఒక్కొక్కప్రక్క ౭౫౩ అడుగులును, ఎత్తు ౪౮౩ అడుగులును కల్గియున్నది. అడుగుమట్టము పదునొకండుఎకరముల ప్రదేశమందురు. ఇందలిరాళ్లు కొన్ని ౩౦ అడుగుల పొడవు, ౪ అడుగుల వెడలుపు, ౩ అడుగుల దళసరిం గల్గినవి యున్నవి. ఇందులోని మధ్యగదియందు ఒక ఫరోమృతకళేబరము నుంచుట కీపిరమిడు నిర్మింపఁబడినది. అది ౪౬ అడుగుల పొడవు, పదునారడుగుల వెడలుపు, ౨౩ అడుగుల ఎత్తు ఒకేరాతియందు తొలువఁబడియుంట యాశ్చర్యమగును. ఇది మనుష్యనిర్మితము కాదనిపించును. వెలుపల ఆదికాలమును నునుపుచేయఁబడిన శిలాఫలకము లమర్పఁబడినటు లచ్చటచ్చట యానవాళ్లు కలవు. వీనిపై నెక్కి నక్షత్రముల గమనములను పరిశీలించుచుండిరట. గిజేగ్రామముకడ నారును; అబూశీర్ గ్రామముకడ నైదును, సక్కారాగ్రామముకడ పదునొకండును, దషూరుగ్రామముకడ నైదును పిరామిడ్లు లెక్కింపనగును. తక్కినవి చెదరియున్నవి. ప్రపంచములో గొప్ప కట్టడములని వీనికి ప్రతీతి కలదు.

ఈజిప్టు (ఐగుప్తు) దేశము —

దీనిని బైబిలునందు గోషెనుభూమి (Land of Goshen) అని చెప్పియున్నారు. ఆఫ్రికాఖండమునందు ఈశాన్యదిశనున్న రాష్ట్రము. సహారా ఎడారికి తూర్పుగా నున్నది. వైశాల్యము ౪,౦౦,౦౦౦ చతురపుమైళ్లు. ఈదేశమును శాస్త్రజ్ఞులు Gift of the Nile అని యున్నారు. ఆదికాలమున సముద్రము దేశమంతటను ఇంచుమించుగా నుండెనట. ఏలనన, ఇప్పటికొండలపై దొరకు సముద్రపుగుల్లలు దీనికి నిదర్శనము. రానురాను సముద్రము వెనుకకు పోవుచుంటయు, ఏటేట నదీప్రవాహమున కొట్టికొనివచ్చిన బురదనది కిరుదెసలను జేరుచుంటయు జరుగుచుండెను. ఇట్లు జరగిజరగి ఈదేశ మేర్పడుచు కడకు విసనకఱ్ఱవలె మధ్యధరాసముద్రములోనికి లంకపెరుగనటుల నైలునది, రోసెట్టా, డామియెట్టా అను పేర్లుగల రెండుశాఖలుగ చీలి, ఇరుప్రక్కలను లంకఁ బెంచుచు ముందునకు నడచి ఆపేర నే వహించుచున్న పురములకడ మధ్యధరాసముద్రమునం జేరుచున్నది. ఇంక నేకారణముననో ముందునకు లంకనుబెంచుటకు నైలునదికి దుస్సరమై యాగిపోయెను. ఇది ఈజిప్టు ఏర్పడిన వృత్తాంతము. నైలునదిచేసిన కార్యము- ఆదేశభూమి యంతయు వర్షములులేని ప్రదేశమగుట, నదీజలములచే భూమిని దడిపి సారవంతముగఁ జేయుటకు ఆనకట్టలను, డాములను, బారేజి పనులను నదియందు కట్టి నిర్బంధించిన నీటిని నిలిపియు, కాల్వలం ద్రవ్వియు, జలనిలయములు (రిజర్వాయర్) నేర్పరిచి త్రవ్వించియు, కట్టించియు, పొలములను దడిపి పెరులం బెంచుచున్నారు. ఈ జలాశయము లందు క్రీ. పూ. ౪౪౦౦ ప్రాంతములందు త్రవ్వంబడినట్లు తలంపంబడుచున్న యూసూఫ్‌బహారనుకాలువ ప్రాచీనమైనది. అది అప్పటి ఫరోవద్ద మంత్రిగనుండిన జోసెఫ్‌వల్ల త్రవ్వింపంబడి ఫయ్యూం పురమునకు నీటివసతిం గల్గించునది. ఈమహానుభావుడే స్వప్నఫలములందెల్పు జోసెపు ఇశ్రాయేలు కుమారుడు.

ఈజిప్టుదేశము నైలునది కిరుదెసల నుండు ఫలవంతమగు భూములును, ఆప్రాంతపుభూములనఁ దగును. నైలునదికి తొల్లింటిపేరు నీలానది. ఇప్పటిభాషలందు నైలుగ మారినది. ఈ నదియొక్క క్రిందిభాగమును సముద్రముకడ విసనకఱ్ఱరూపమున నేర్పడిన డెల్టాప్రదేశము నని చెప్పఁబడినది. ఇది నీలానదియొక్క రెండుశాఖలగు రోసెట్టా, డామియెట్టానదుల నడుమ నున్న లంక. నైలునదిలోవ ఉత్తరదక్షిణములకు వ్యాపించియున్నదాని కిరుదెసలందు తూర్పుపడమర

ఈజిప్టు

లందు పొడవునను రెండుపర్వతముల వరుసలు వ్యాపించియున్నవి. అవి కొన్నితావులం దెత్తైన పర్వతాకారములుగను, కొన్నితావులందు కేవలము పొట్టివియై ఉన్నతప్రదేశములవలెను గాననగుచుండును. ఎత్తైన తావులందు ౨,౦౦౦ అడుగుల ఎత్తుకొండలుగ నున్నవి. దిగువభాగమున నీలానదియం దొక యుపనదియైనను జేరుటలేదు. వ్యవసాయములకుగాను ఇరుదెసలనుండి నదీప్రవాహమునుండి తీసివేయుజలము రానురాను తరగిపోవుచు, సముద్రముం జేరుచోట నీరు కేవలము తగ్గిపోవుట గాననగును. నది ఏటేట వరదలు కల్గినతరి, ఇరుదెసలను పెద్దపెద్ద కాలువలు, జలనిలయములు నింపఁబడి సంవత్సరము పొడవున నుపయోగమునకు నిల్వ చేసికొనఁబడుచుండును. తక్కిన కాలములందు షాడోఫ్ అనఁబడు చక్రములు, నీటిపంపులు, ఏతాములు లెక్కకు మితిమీరి నీటిని పై వ్యవసాయపుఁ బొలములకుం దోడుచుంట ఈదేశమున నిత్యదృశ్యమే.

ఈదేశమున వర్షములు కురియవు. భూమి సారవంతమై నీరందినచోట మిగుల ఫలవంతముగ నున్నది. వేసవియందు వేడి యధికము గాని తక్కిన కాలమున మనోహరమై యుండును. రాత్రులందు దట్టమైన మంచు విస్తారము పడుచుండును. ఇది పంటల కిట చాల నుపయోగించుచున్నది. జొన్నలు, మొక్కజొన్నలు, గోధుమలు, చెరకు, ప్రత్తి, నీలిమందు, పొగాకు, ఉల్లిపాయలు, గుమ్మడికాయలు విస్తారము పైరు చేయుబడుచున్నవి. నారింజతోటలు, ఖర్జూరపు తోటలు విస్తారము కలవు. అరటితోటలును అచ్చటచ్చట వేయంబడుచున్నవి.

ప్రజలు ఆదిమనివాసులగు కోప్టుజాతివారు; ఇంకను అరబ్బుసంతతివారు, తురుష్కులు, ఐరోపాదేశస్థులు, దక్షిణసీమలవారగు నీగ్రోలునై యున్నారు. అరబ్బీభాష వాడఁబడుచున్నభాష. వ్యవసాయముచేయుచుండు రైతులను ఫెల్లా (బహువచనము ఫెల్లాహీన్) అనుచుందురు. బటానీపంట కొన్నిప్రదేశముల నపరిమితముగ పైరుచేయుచున్నారు. ప్రత్తి, బటానీలు, గోధుమలు, పంచదార, విదేశముల కెగుమతిచేయఁబడుచున్నవి. ఉల్లియుంగొంచెముగ నెగుమతి చేయుటకలదు. ప్రభుత్వము కాన్స్టిట్యూషనల్ మోనార్కీ (Constitutional Monarchy) పద్ధతి. భూపతికి ఖదీవని బిరుదనామము. పార్లమెంటు కలదు.

ఈజిప్టు పూర్వచరిత్రము వింతగొల్పును. ఫరోల కాలమున నిది చాల బలవంతముగు ప్రభుత్వమైయుండెను. పిరమిడులు, స్ఫినిక్సు కొన్ని ప్రాతదేవాలయములు వారినాఁటివేయై యున్నవి. ఆ కాలమునసే ఈజిప్టు నాగరికత నందినదేశమై విద్యావంతమైయుండెను. కడపటి ఫరో క్రీ. పూ. ౩౦ సంవత్సరములవఱకుండెనని పోల్చఁబడినది. క్రీ. పూ. ఐదువేల సంవత్సరములకు పైగా ఫరోభూపతుల పాలన ప్రారంభమని చెప్పవచ్చును. క్రీ. పూ. ౫౨౫ లో పారశీకచక్రవర్తిగనుండిన కాంబైసేను ఫరోలను జయించి రాజ్యమాక్రమించెను. క్రీ. పూ. ౩౨౨ లో అలగ్జాండరు దిగ్రేటునకీరాజ్యము వశమయ్యెను. ఆయన మరణానంతరము ఆయన సేనానియగు టోలెమీ (Ptolemy) వశమై చిన్నరాజ్యములుగ పిదప విభాగమయ్యెను. క్లియోపాత్రారాజ్ఞి ఆయన సంతతియందు కడపటిది. ఆమె క్రీ. పూ. ౩౦ లో చనిపోయెను. పిదప ఈజిప్టుదేశము రోమనుచక్రవర్తుల వశమాయెను. వారినుండి సరాసినుజాతి మహమ్మదీయుడగు కేలిఫు ఓమార్ వశమై క్రీ. వె. ౬౪౦ వలు ౧౫౧౭ వఱకు కొంచెమెచ్చుతక్కువగ [illegible]యుండి, పిదప తురుష్కసుల్తానుల వశమై

వారినుండి విముక్తి నిటీవలఁబడసి, కొంతకాలము బ్రిటిషువారి రక్షణకు లోఁబడి, ఇప్పుడొకఖడీవు పాలనమున స్వతంత్రరాజ్యమై యున్నది. ప్రభువు మహమ్మదాలీ సంతతివాఁడు. ప్రజలందు సర్వసాధారణముగ మహమ్మదీయమతమును ఆదిమనివాసులగు కోప్టునందొక విధమగు క్రైస్తవమతమును వ్యాపించియున్నవి.

తొల్లింటి ఫరోలకాలపుఁబనులలో పిరమిడ్సు గొప్పవి. (ప్రపంచమందలి యాదికాలపు వింతలు, మధ్యకాలపువింతలు చూడుఁడు). ఆ కాలపు తీబీసునగరము (అప్పుడు ఈజిప్టు) శతద్వారనగరమై యుండెను. స్ఫినిక్సు మనుష్యస్త్రీ ముఖముతో సింహశరీరముం గలదియై యున్నది. చనిపోయినవారి దేహములకేదియో పూసి, కుళ్ల కుండఁజేసి మమ్మీలంజేయుచుండెడివారు. ఆకాలపు పీనుగుమమ్మీ లెన్నియో పిదప బయలుపడినవి. అరబ్బులు వీనిందీసికొని పోయి పొలముల కెరువుగఁ జేసికొనినను ఇంకను కలవు.

కైరోనగరమీదేశమునకు రాజధాని. దీనికి తొల్లింట ఫేరాయనియు, అల్కవారా (జయస్థలము), ఉముద్దున్యా(భూమాత)యనియెన్నియో పేర్లు వాడుకనందినవి కలవు. ఇది క్రీ. శ. ౯౭౦ లో నిర్మింపఁబడినది. రాజనగరు సల్లాదీన్ భూపతి నిర్మించినది. ఉన్నతస్థానమునగలదు. అది క్రీ. శ. ౧౧౭౦ లో నిర్మింపఁబడినది. క్రీ. శ. ౧౨౫౦ మొదలు ౧౫౧౭ వఱకు ఈరాజ్యమును మహమ్మదీయులలో మేమ్లూక్ తెగ మహమ్మదీయులగు సుల్తానులు పాలించిరి. ఇందారు లక్షల జనులు వసించుచున్నారు.

మధ్యధరాసముద్రముపైనున్న అలెగ్జాండ్రియా పురము రేవుపట్టణము. ఇది గొప్ప వర్తకస్థలము. అలెగ్జాండరు దిగ్రేటుచే నిర్మింపఁబడినది. సూయజ్ పట్టణము: సూయజుకాలువకు తనపేరిచ్చిన రేవుపట్టణము. ఇది ఎఱ్ఱసముద్రముకడ నున్నది. సూయజుకాలువ పోర్టుసయ్యదు నుండి ఇటకు ౮౭ మైళ్లపొడవున త్రవ్వఁబడినది. అదిమధ్యధరా సముద్రమును, ఎఱ్ఱ సముద్రమును కల్పుచున్నది. ఈలువ పెద్దబిట్టరులేకు, చిన్నబిట్టరులేకు మంజెల్లాసరస్సులగుండా నడచును. కాలువతీరమున మధ్యగా ఇస్మేలియా యను రేవుపట్టణము కలదు. రొసెట్టా, డామియెట్టా అను పేరుగల రేవుపట్టణములు ఆపేర్లుగల నీలనదీ శాఖలు సముద్రగామియగు తావులందు గల చిన్న రేవులు.

అప్పరీజిప్టునందు సియూటు ప్రధానపురము. మొదటి కేటరాక్టుకడనున్న అసొఆన్పురము కడ గొప్ప నల్లశానమురాతి గనులున్నవి. కైరోనుండి ౧౦౦ మైళ్ల దూరమున రెండవ కేటరాక్టుకడనున్న వాడీఆఫాపురము ఈజిప్టు దేశపు దక్షిణముకడనున్న పట్టణము. రెడ్సీ తీరమున కొస్సీర్పురమును, సుఆకిన్పురమును ఒకపాటి రేవుపట్టణములుగ నున్నవి.

ఈజిప్టు ప్రత్తి వ్యవసాయము —

ఈజిప్టుదేశమునుండి తేబడి భరతదేశమునందు కొద్దిగనో గొప్పగనో నిలచియున్న ప్రత్తిజాతులు అబ్బాసి, అష్మోని, అఫీపి, సుల్తానీ, యమ్నోదీచ్ అనునవియై యున్నవి. ఇందు కొంతగా నిలచి సరిగా వర్ధిల్లుచున్న జాతి అబ్బాసి యొకటియె యని చెప్పనగును. వీనిని నాటుతరి పదునించుక యధికమైనచో వేళ్లు కుళ్లి చచ్చిపోవును. చెమ్మ తప్ప యెక్కువ తడియె పనికిరాదు. వి త్తనమే ప్రాటి పాతగిలినను మొలవనే మొలవదు. అట్టి గింజలం బగులఁ గొట్టి చూచిన లోన పుచ్చిపోయి యుండును. కృష్ణాజిల్లా వ్యవసాయసంఘపు కార్యదర్శిగ నుండిన వీరరాఘవాచార్యులుగా రొకతరి,

ఈజిప్టువి_త్తనములు, ఆజిల్లాభూములకు సరిపోవని నుడివియుండిరి. కాని చెట్లు ఎదిగినపైని వారమున కొకసారి నీరు కట్టుచుండవలయును. ఇంకను దీనిని చూడవలసియే యున్నది.

ఈజ్ మెంటు హక్కు — (వాణిజ్య సంబంధపరిభాషాపదము). Easement right. ఒకరి ఆస్థిపై నింకొకరికిగల హక్కునకు ఈజ్ మెంటు హక్కు అనియెదరు. ఇది సర్వసాధారణముగ నొకరి స్థలములోనుండి ఇంకొకరు నడచు మార్గము, హక్కుగా నుండెడిని, దీనికి సనాతనముగ ఆచరణయందుండుట మూలకారణముగ నుండెడిని.

ఈటెలు, బల్లెములు— బల్లెములు చూడుఁడు

ఈడరుడౌన్ (హంసతూలిక)—ఫారోయీ ద్వీపములు చూడుఁడు.

ఈడుపుకాళ్లు, ఏడుపు మొగము- దుర్లక్షణములందెల్ల సామెత. (ఆంధ్రలోకోక్తి).

ఈతకల్లు ముందర యిల్లాలైనా పనికిరాదు — త్రాగుబోతుకు భార్యయందు కూడ నక్కరయుండదని భావము. (ఆంధ్ర లోకోక్తి).

ఈతకుమించిన లోతు, గోచికి మించిన లాతియుండదు — (లాతి = తక్కువ). ఆంధ్రలోకోక్తి.

ఈతకొట్టు నేర్పు — సాధారణముగ మనుష్యుని ఊపిరితిత్తులు (Lungs) నిండి గాలి యుండిన నీటంబడుచో తేలగలఁడు. కాని శరీరపు బరువు నిరుదెసలను సమముగ నుంచుకొను నేర్పు కల్గియుండనిచో (ఈతరానిచో) నెచ్చుతక్కువయై జాగ్రతందప్పి నీటనొకతరి మున్గును. ఇత్తరి గొంతనీరు బలాత్కారముగ విధిలేక త్రావును. త్రావిన నీరూపిరితిత్తులలోనికిం జేరి నీటం దేలతగిన పరిస్థితిని కొంతతగ్గించును. కొట్టుకొనుచు, మఱియొకతరియు, ఇంకొకతరియు, బహుశః నాల్గవతరియుంగూడ పైకితేలియు జాగ్రత్తం దప్పుచు నిస్సహాయత చేదోడువాదోడుగనుంట తిరుగమున్గుచు, నీరుద్రావుచు, ఊపిరితిత్తులను నీటితో నింపుకొనుచు ఎట్టకేలకు పైకి తేలలేక నీటనా శరీరముండిపోవును. నీటనాని రెండుమూడు రోజులలో శరీరమంతయునుబ్బి నీటికన్న జులకనయై పైకిందేలును. ఈయపాయపరిస్థితులనుండి తప్పించుకొనుటయే ఈతనేర్పు. పశువులలో పెక్కు జంతువులకు ఈతకొట్టునేర్పునైసర్గికముగ శరీరతః కల్గియుండుంగాన నవి విపరీతపరిస్థితులలోఁగాని నీటంబడి ఈదనేరక చనిపోవుట సంభవింపదు. (ఈతకొట్టువిద్య చూడుఁడు).

ఈతకొట్టు విద్య (ఈదుట) — నీటియందుఁగాని, నీటిపైఁగాని తేలుచుకదలుట కీతకొట్టుటయని పేరు. ఈదుటయందు గాలితిత్తులు మొదలగు కృతకసాహాయ్యములుండుట కాదని చెప్పఁబడినది. ఈదుట ప్రాకుటంబోలిన క్రియయని తేలుచున్నది. పాశ్చాత్యులు Heart Stroke అనియు నొకవిధానముం జెప్పిరి. ఈదుట భరతదేశ విధానమున నిలువుటీత (నిలచుండి ఈదుట), పడకటీత (పరుండి ఈదుట) యని ద్వివిధములు. ఈపడకటీత బోర్లపరుండియు, వెల్లకిలపరుండియుఁ గూడ నీదుదురు. ఊపిరి బిగియఁబట్టుటయో లేక కొంతవఱకైనను గాలిని లోన నిర్బంధించుచుండుటతో నూపిరి మెల్లగ విడచుచుండుటయో ఈతయందు శరీరముం దేలగొట్టుచుండుటకు సాహాయ్యపడును. పాశ్చాత్య విధానమున Breast Stroke అనుదానియందు కాలుచేతుల కదలిక ముఖ్యము. ఒకతరి కదలి తిరుగ నారంభించుట మధ్యకాలమున ఊపిరి

దీసికొనుచుండవలెనని చెప్పఁబడినది. చేతులతో కాళ్లును సమకాలముననే కదలవలయునని చెప్పఁబడినది. చేతుల నిరుపార్శ్వములకుం జాచునప్పుడు కాళ్లను చాచవలయును. నీటియందు మున్గియుండుతరితప్ప, తేలి మునుకుఁజనుతరి తలయెత్తియే యుంచవలసియుండును. ఇంకను పాశ్చాత్యవిధానమున Back Stroke అనియు, Overturn Stroke అనియుం గూడ చెప్పఁబడినవి కలవట. (ఈతకొట్టునేర్పు చూడుఁడు).

ఈతగింజ నిచ్చి తాటిగింజ లాగే వాడు— ఇచట రెండును నిరర్థకములే యైనను ఈతగింజ చిన్నదియనియు తాటిటెంక పెద్దది యనియు భావము. ఆంధ్రలోకోక్తి.

ఈతచెట్టు — లా. Phoenix sylvestris. Eng. Wild Date. పండ్లు వగరు, తీపి గల్గి యుండును. చలువ, ధాతుపుష్టి, కొద్దిగ మేహశాంతి చేయును, మదముం బుట్టించును. వాతము, పైత్యము, రక్తపైత్యము, తాపము, దాహము, క్షయలను హరించి గురుత్వముగనుండును. కడుపులో ఉబ్బరము గల్గించును. పువ్వులరసము లోపలికిచ్చిన, మేహపైత్యము, రక్తపైత్యము, రక్తాతిసారము హరించునని చెప్పఁబడినది. మఱియు ఋతురక్తస్రావము తగ్గుననియు, నీళ్లవిరేచనములు, రక్తవిరేచనములు శమించుననియు చెప్పఁబడినది. ఇంకను నోటిపూత శమించుననియుం గూడ చెప్పఁబడినది. ఈతకల్లు కాకదగ్గు, పైత్యము, మేహవాతపునొప్పులు శమించునంతటి చలువజేయును. ఈతసారాయము తీవ్రమైన కఫరోగమునడఁచి జ్వరము మూలవ్యాధుల నడంచును. నీళ్లుకల్పిన తేనెయు, వసకషాయమును, విరుగుడు లని చెప్పబడినది. ఈతచెట్ల జాతి యందధమజాతియగు చిట్టీతచెట్టు జాతి కలదు. దీనికి సంస్కృతపు పేరు ప్రత్యేకముగ గానరాదు. కొందఱు పరూషక, పరాపరయని తెల్పిరిగాని, ఇవి పాలాస్త్రిచెట్టు పేర్లు. దీనిపండ్లు వాతపైత్యముల నివారించుననియు, లేతకాయలు వాతమును హరించి యించుక పైత్యము గల్గించుననియుఁ జెప్పుదురు.

ఈతచెట్టుక్రింద పాలు (ద్రావినా కల్లుత్రాగెనని యందురు — ఆంధ్రలోకోక్తి.

ఈత చేత్నైతే ఎంతలోతైనా ఒకటే — ఆంధ్రలోకోక్తి.

ఈతముల్లు విరగద్రొక్కేకాలము- (యౌవనమని భావము). ఆంధ్రలోకోక్తి.

ఈతిబాధలు ౬ — ౧. అతివృష్టి- వర్షాధిక్యమువలన కల్గుబాధ. ౨. అనావృష్టి- వర్షములు లేకుండుటచేఁ గల్గుబాధ. ౩. ఎలుకలవలన గల్గుబాధ. ౪. మిడుతలు- వరిచేలను కొరికివేసి నాశన మొనర్చునవి. ౫. చిలుకలు- తోటలలోని ఫలములను కొరికి పాడుచేయును. ౬. సన్నిహితరాజులు- ప్రభువులకు సమీపమున నుండుట బాధకరముగ నుండెడిని.

ఈథరు (Ether) – హైడ్రోజెనుగాలియు హీలియమ్ (Hydrogen and Helium) కలిసి ముఖ్యముగ నీథరగునని పరిశీలకు లనెదరు. ఇది ఆకాశమునుండి భూమివరకుఁగల మధ్యప్రదేశమున (సావకాశమున) వ్యాపించియుండునని చెప్పఁబడినది. ఇదియె సూర్యుని కాంతిని మనకడకు నడిపించునది. ఇది యదృశ్యమగు పరమాణుసముదాయమనియు, సూర్యచంద్ర నక్షత్రాది సమస్తమును కన్పింపజేయునది యని చెప్పఁబడినది. ఈథరు ఘనీభవించిన గాలికన్న సన్ననివగు మేఘము లగుననియు, వానినుండియె భూమివంటి గోళములు జనించుననియు,

తొల్లి భూమ్యాదు లిట్లే యేర్పడి పెరిగినవనియు పాశ్చాత్య పండితులు నుడువుచుందురు.

ఈదబోతే త్రాగనీరు దొరకనట్లు- (ఈదబోతే = ఈదుట కేగితే) ఆంధ్రలోకోక్తి.

ఈదురుపల్లి భవానీశంకర కవి— ఆంధ్రకవులలో నాధునికుఁడుగ పరిగణింపఁబడిన వాఁడు. ఆర్వేలనియోగి బ్రాహ్మణుఁడు. భారద్వాజసగోత్రము, తండ్రి శంకరయ్య. దిట్టకవి వేంకటరాయకవి కడఁ జదువుకొనినవాఁడు. ఈకవి శృంగారమంజరి యను ప్రబంధమును, ధర్మఖండము నాంధ్ర పద్యరూపమునను రచించెను. కూచిమంచి తిమ్మనకవి సార్వభౌముని కాలమువాఁడందురు.

ఈనగాచినక్కలపాలొనర్చినట్లు– (ఈనుట = ప్రసవించుట) ఆంధ్రలోకోక్తి.

ఈయని మొండికి విడువని చండి ఆంధ్రలోకోక్తి.

ఈయూరి కాయూరెంతో ఆయూరికి నీయూరంతే — ఎంతో=ఎంత దూరమో, అంతే=అంతదూరమే. ఒకరిమనస్సు తనపై నెట్లుండునో తన మనస్సును వారిపై నట్లేయుండునని భావము. ఆంధ్రలోకోక్తి.

ఈర్భటి గోత్రము — కుశికగణము చూడుఁడు.

ఈర్ష్యాహి వివేకపరిపం — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ఈర్ష్య వివేకమునకు శత్రువని భావము.

ఈలకూర చెట్టు — ఉప్పురుచిఁగల్గి యుండు కూర. అపథ్యకరమైనది. విదాహమును గల్గించును.

ఈవినింగ్ స్టార్ (Evening Star)- శుక్రుఁడు. వీనస్‌గోళము చూడుఁడు.

ఈవు జగన్మాత సమాధి (జిడ్డా) (Eve's grave, Jidda) — ఆదమ్ ఈవులు యూద, క్రైస్తవ, మహమ్మదీయ మతములందాదిమ దంపతులుగ జెప్పఁబడినవారు. అందు ఈవు (స్త్రీ) సమాధి అరేబియా దేశమునందలి జిడాపురమున కుత్తరముగ నొకమైలుదూరమునందు కలదు. జిడ్డా మక్కా నగరమునకు ౩౮ మైళ్లదూరమునందున్న రేవుపట్టణము. ఈవు జనని ౧౧౮ అడుగులపొడవని చెప్పఁబడినది. ఈమె సమాధి ౪౦౦ అడుగుల పొడవుగను, ౧౨ అడుగుల వెడలుపునను ఉన్నది. తలకడను, పాదములకడను చిన్న దేవతాస్థానములు నిర్మింపఁబడినవి.

ఈశత్వసిద్ధి – సిద్ధి స్థులు చూడుఁడు.

ఈశానుఁడు — పరమేశ్వరుండగు రుద్రుని ఎన్మిది యాకారములలో నొకటి. అష్టమూరులు చూడుఁడు.

ఈశావాస్యకర్పూరము– ఇది కర్పూరములలో నొకదినుసు. కర్పూరము కొంచెము పసుపురంగు కల్గి యిసుకంబోలి యుండును. ఇది శైత్యోపచార పదార్థము తాపము నడఁచి, ఇంచుక ధాతుపుష్టిం గల్గించునది. అతిసారము, క్రిమి, చెమట, దగ్గు, భ్రమ, మత్తత, శోషల నడంచును.

ఈశ్వరకళలు – కళలు చూడుఁడు.

ఈశ్వరచంద్ర విద్యాసాగరుఁడు – ఈయన గొప్ప విద్వాంసుఁడు. వంగదేశీయుఁడు. ఉత్తమకులీన బ్రాహ్మణుఁడు. తల్లి భగవతీదేవి. ఆమె ప్రోత్సాహమున స్త్రీ పునర్వివాహములు శాస్త్రసమ్మతమని వాదించుచు తాను చేయుచుండినవాఁడు. పెక్కు గ్రంథముల నీయన రచించెను. గొప్ప స్వార్థత్యాగి, సత్యవంతుడు నని పేరందిన.

వాఁడు. క్రీ. వె. ౧౮౯౧ లో మృతినందెను.

ఈశ్వరిచెట్టు — లా. Aristolochia indica- ఆంగ్ల. Indian Birthwort. సం. విసస్పిణి, మహాయోగేశ్వరి, నాగదమని, నాగదలం, నాగద. గ్రామ్యపదముగ ఈసరచెట్టని వాడుదురు. ఇది తెల్లయీశ్వరి, నల్లయీశ్వరి యని ద్వివిధముగ నుండును. ఇందు తెల్లయీశ్వరి శ్రేష్ఠమని వైద్యులందురు. వెగటు చేదు రుచులం గల్గి కాకఁజేయును. సర్వవిషములను ముఖ్యముగ సర్పవృశ్చికవిషములను హరించును. పాములు తెల్లయీశ్వరివేరనిన సహింపక వెనుక మొగం బిడును.

మఱియు, శ్వేతకుష్ఠు (బొల్లి), సర్పి, దద్రు, (పల్లికలు మొదలగు దద్దురులు) వ్రణములు హరించుననియు, విరేచనము జేయుననియు, శరీరమునందు గట్టిపడిన దోషపదార్థములను విడగొట్టి వెడలజేయుననియు, అజీర్తివిరోచనముల నాపుననియు, జ్వరములు, నొప్పులు, కంటికురుపులు శమింపఁజేయుననియు, గర్భస్రావము గల్గించుననియు, ఆకులు జ్వరములు హరించుననియుఁ జెప్పఁబడినది.

ఈషణత్రయము — ఈషణ మన ఇచ్ఛ, లేక కోర్కెయని యర్థము వీడకుండు వాంఛయని భావము. ౧. ధనేషణ- ధనముందలియాశ, ౨. దారేషణ- స్త్రీలయందలి వాంఛ, 3. పుత్రేషణ- సంతానము, కుటుంబవృద్ధి మొదలగు వాంఛ.

ఈస్ట్రన్ తురుష్కస్థానము — చీనాతురుష్కస్థానము చూడుఁడు. (తురుష్కస్థానము చూడుఁడు).

ఈసఫ్కథకుడు, ఈసఫ్కథలు — Easop's fables అను గ్రంథమునకు కర్త. తొలుత బానిసగనుండి విడుదలయై (సామోసునందు) తనజన్మస్థానమగు ప్రిజియాయందు తిరుగగొంతకాలముండి, వైడియాప్రభువగు క్రోయెసస్ భూపాలుని కొలువుం జేరి, ఆయన సన్మానము వడసినవాఁడు. మహమ్మదీయమతస్థుఁడు. అరబ్బని కొంద అనెదరు. బహుబుద్ధిశాలియు దూరాలోచనపరుఁడని పేరొందినవాఁడు. తండ్రిపేరు బారా. సుప్రసిద్ధుఁడగు జాబ్ అనువానికి బంధువు. దావీదు నెఱింగినవాఁడు. చిరకాలము జీవించెను. అంగవికలుఁడనియు, బానిసగ నుండినతరి ఎతియోఫ్ అను నామమున బరగుచుండెననియు, అసలుపేరు లోక్మాన్ యూసూఫనియు, ఖురాను నుండి కథలయూహల నందెననియు, అరబ్బులను చున్నారు. ఈతని కథల నన్నిదేశములవారును గారవించుచుందురు.

ఈస్టు ఇండియా కంపెనీ (East India Company). ఈపేరుగల సంఘములు బ్రిటన్ దేశమునను, హాలండుదేశమునను ఇంక కొన్ని ఇతరదేశములందునను కూడ నేర్పడినటుల తెలియుచున్నది. బ్రిటిషు ఈస్టు ఇండియాకంపెనీ, ఈస్టు ఇండీసుతో వర్తకవ్యాపారము సలుపుటకు క్రీ.వె. ౧౬౦౦ డిశంబరు కడను పట్టా(Charter) ను ఎలిజబెత్ రాణి (Queen Elizabeth) వారివలన పొందెను. వర్తకస్థలములు తొలుత సూరత్తుపట్టణమును, పిదప బొంబై, ఫోర్టుసెంటు జార్జి (చెన్నపట్టణము), గంగాతీరమున హుగ్లీపట్టణమున శాంతును చేయుంబడియెను. ఏబదిసంవత్సరములకుఁ బిదప హుగ్లీవర్తకస్థానము కలకత్తాకు మార్చబడియెను.

క్రీ. వె. ౧౭౬౫ లో ఈస్టుఇండియాకంపెనీ బంగాళాదేశమున పరిపాలన మొనర్చువారైరి. బ్రిటీషుపార్లమెంటునందు ౧౭౮౪ వ సంవత్సరమున (Pitt's India Act) పిట్సు ఇండియా

చట్టము ఇందుకొరకై శాసింపఁబడి, అందు తమ కుత్తరవాదిగ పార్లమెంటువా రేర్పరిచిన యొక బోర్డునకును, ఈస్టుఇండియాకంపెనీకిని జాయంటుగా పరిపాలనపరిశీలనాధికారము లీయఁబడెను. కాని ౧౮౫౭ సిపాయిల తిరుగుబాటు (Mutiny) తో పరిపాలనాధికారము బ్రిటీషుప్రభుత్వము వారివశము చేసికొనఁబడి క్రౌన్ పరిపాలనమై ౧౮౫౮ లో కంపెనీ రద్దుపర్పంబడి, అంత మయ్యెను.

ఈస్టు ఇండీసు (East Indies) — దీనికి సరియైనయర్థము పాటింపఁబడుటలేదు. ఈస్టు ఇండియాకంపెనీవారి కిచ్చిన ఛార్టరులో ఇండియా దేశముమాత్రము ఇండీసుగా వివరింపఁబడినది. కాని వాడుకయందు, ఇతరకాగితములందు ఇండూ చైనా, మలేపెనెన్సులా, మలే ఆర్చిపిలెగో ద్వీపము లన్నియును, సుమత్రా, జావా, బార్నియో, న్యూగినియా, ఫిలిప్పైన్సుద్వీపములపేర్లును ఇందే గాననయ్యెడిని.

ఇక్కాలమున డచ్చి ఈస్టుఇండీసు (హాలండు ప్రభుత్వమువారివి) నందు సుమత్రా ద్వీపము, జావాద్వీపము, బలిద్వీపము, మధురాద్వీపము, సెలిబీస్, బిల్లిటన్ ద్వీపములు, బాస్కాద్వీపము, లొంబొకుద్వీపము, సుండాద్వీపములు, మొలక్కా ద్వీపములు, టిమోరుద్వీపములందు కొన్నియు, బార్నియో ద్వీపభాగము న్యూగినియా చేరి ౭,౩౩,౦౦౦ చతురపుమైళ్లుగా నున్నవి.

ఈళినుఁడు — ఈతనికి రైభ్యుఁడనియు పేరుకలదు. పూరువంశపు క్షత్రియుఁడు. తండ్రి పేరు సుమతి. మఱియు రైభ్యుఁడను ఋషి యొకఁడు కలఁడు. ఆతనికి అర్థావసు, పరావసువు లను వారిద్దరు పుత్రులు.

ఉంగరములచేతితో మొట్టితే నెవ్వదరొదురు— ఉంగరములు గల చేయి యన భాగ్యవంతులచేయి యని భావము. (ఆంధ్రలోకోక్తి).

ఉంగరముల (లెక్క) పద్యము — దీనింగూర్చి యిటులఁ జెప్పఁబడినది. ఈపద్యము లెవ్వరు రచించిరో తెలియదుకాని యీలెక్క యనాదిగ గలదు.

క. మున్నూటరువదిమాడలు
ఎన్నఁగఁ బదియుంగరంబు లెంతెంతో భటుం
డెన్నాళ్లు జీతమడిగిన
నన్నాళ్లకు యుంగరంబు లాతండిచ్చున్॥

ఇంకను దీనిందెలియుట కీపద్యము చెప్పఁబడినది.

ఆ. ఒక్కటి రెండు మూడు నొనరంగనాల్గిడి
యవియుఁబెట్టి సున్నలమరఁబెట్టి
నూరుబెట్టి పిదప నూటయేబదిబెట్టి
ఉంగరంబులెత్తు లెఱుగవచ్చు॥

అనగా ఒక మాడ ఎత్తు ఉంగరము ఒకటి,
రెండుమాడల ఎత్తు ఉంగరము ఒకటి,

— —	,,	,,	,,	,,
నాల్గు	,,	,,	,,	,,
పది	,,	,,	,,	,,
ఇరువది	,,	,,	,,	,,
ముప్పది	,,	,,	,,	,,

నలువదిమాడల ఎత్తు ఉంగరము ఒకటి
నూరు ,, ,,
నూటఏబది ,,

ఇటులఁ బసియుంగరములు కల్పి మొత్తము మున్నూటరువది మాడలగును. మాడయనిన ఇంచుమించు రెండురూప్యములు విలువగల్గిన ఎత్తుగలది.

ఉంటేఊరు లేచిపోతే పాడు ఆంధ్రలోకోక్తి.

ఉండవల్లి గుహలు — ఆంధ్రదేశమున బెజవాడకు సమీపమున, ఇప్పటి గుంటూరు మండలమునకుంజేరి కృష్ణానదికవ్వల (దక్షిణ తీరమున) ఉండవల్లి యనంబడు గ్రామముకడ గల గుహలు. ఇందు ముఖ్యమగు పెద్దగుహ హిందువుల విష్ణుదేవాలయమై యుండెను. ఇది నాల్గంతస్తులుగ తొలువంబడినది. దీనియందు గాలరీలు కలవు. మూడవ యంతస్తునందు శయనించియున్న విష్ణుదేవుని విగ్రహమున్నది. రాబర్టుస్వెల్ పరిశోధకుఁడివి బౌద్ధులను వెడలగొట్టి హిందూమతము తిరుగ విజృంభించిన కాలమున అనగా క్రీ. వె. ఏడుమొదలు పదియవ శతాబ్దముల మధ్యకాలమున చాళుక్యభూపతుల పరిపాలననాఁటివని యభిప్రాయపడియున్నాఁడు. కాని శాసనములు స్పష్టపర్చ లేవు.

ఉండేదేగట్టి ఊడిపోయినదేపొట్టి- ఆంధ్రలోకో.

ఉండ్రముమలోకపిండివంటా? ఊదలోకపంటా? ఆంధ్రలోకోక్తి.

ఉండ్రాళ్ళతద్దె (తృతీయాతిథి) — భాద్రపద బహుళ తృతీయ. బాలికలు తెల్లవారుజామున మేల్కాంచి భుజించి యాటలాడుకొని గౌరీదేవిని బూజించి యుండ్రముల నివేదన మర్పింతురు. (పండుగలు, పర్వతిథులు, వ్రతదివసములు చూడుఁడు). వ్రతదివసము.

ఉండ్రాళ్ళచవితి (చతుర్థి) — విఘ్నేశ్వరుని చవితి చూడుఁడు.

ఉక్కు — ఇనుము చూడుఁడు.

ఉక్కుతోఁజేయబడినపొగయోడ నీటందేలుట — ఉక్కుంబోలిన బరువగునవన్నియు నీటియందు మున్గునుగాని, నీటిపైఁదేలవు. ఏలనన నవి నీటికన్న బరువగు పదార్థములు. మనము ఒక అడుగు పొడవు, ఒక అడుగు వెడలుపు, ఒకఅడుగు దళసరి గల యొకఉక్కుముద్దను నీటంబడవేసితిమేని యది తోడనే మునిగిపోవును. అనగా నది యొక ఘనఅడుగు (Cubic foot) నీటి నవ్వలికిం ద్రోసి యా ప్రదేశమును తానాక్రమించునని భావము. ఒక క్యూబిక్అడుగు నీరు రమారమి అరువదియైదు పౌనులును, ఒక క్యూబిక్అడుగు ఉక్కు అయిదువందల పౌనులు రమారమిగను తూగునుగాన, నీటికన్న బరువగు ఉక్కు నీట మునుఁగునేగాని, నీటిలోఁ దేలదు.

ఆ ఉక్కునే ఎనిమిది క్యూబిక్కు అడుగుల ప్రమాణముగల ఒక తొట్టెగఁజేసి నీటంబడవేసితిమేని అది (౮ × ౬౫=౫౨౦) పౌనులబరువు గల ఎన్మిదిక్యూబిక్ అడుగుల నీటిందొలగించవలయును. అది అయిదువందల పౌనుల బరువుమాత్రమే గాన (నీటికన్న తేలికయై) నీట మునుంగక తేలును. ఈ లెక్కపద్ధతి ననుసరించియే ఉక్కురేకులతో పొగయోడలం జేయుదురు. తొల్లి కఱ్ఱతో చేయుచుండిరి గాని, సముద్రజంతువులవలన నాయోడలు కన్నములు చేయబడి నీట మునిఁగిపోయెడివట. ఇప్పుడుక్కు ఓడల కాభయములేదు.

ఉక్కు,మచ్చలు,త్రుప్పు లేకుండుట- తొల్లింటికాలమున భారతదేశమునం దుక్కు

ఖడ్గములు, ఇతరవస్తువులుగను చేసి, అనటిదవ్వ రసము, కొన్ని జాతుల పసరులు, కొన్ని మూలికల రసములు, కొన్ని తైలములలో నెఱ్ఱగ గాల్చిన వస్తువులను ముంచి పదునిచ్చుచుండిరి. పశ్చిమదేశములందుఁ బదునిచ్చుపద్ధతి యున్నను, ఉక్కు అసలుఇనుమును కార్బైడ్ ఆఫ్ ఐరన్ (Carbide of iron) ను కల్పి కాల్చియుఁ జల్లార్చియు కల్పిసాగగొట్టినదిగా జెప్పఁబడుచున్నది. రానురాను ఉక్కును రచించు మార్గము లనేకములు గన్పెట్టఁబడినవి. అందు ప్రధానమైనది క్రోమియమ్ (Chromium) సగమును, ఇనుము సగమును కల్పి తయారుచేయ నుక్కగుచున్నది. ఇటీవల క్రోమియమ్ అధికముగా జేర్చి, త్రుప్పుపట్టని యుక్కు తయారుచేయ మొదలిడిరి.

ఉక్తుఁడు — పాండవసంతతి క్షత్రియుఁడు. తండ్రి నిమి లేక నేమిచక్రుఁడు. పితామహుఁడు అసీమకృష్ణుఁడు. కుమారుఁడు చిత్రరథుఁడు.

ఉగండా దేశము — తూర్పుఆఫ్రికా యందు విక్టోరియా న్యాసాసరస్సునకు వాయువ్య దిశగానున్న సీమ. ఇది బ్రిటిషుప్రభుత్వమువారి రక్షణయందున్న టెరిటరీ. స్వదేశ ప్రభుత్వ పాలితము. లేకుడిస్ట్రిక్టు అంతయు నిందులోనిది. (తూర్పుఆఫ్రికా చూడుఁడు).

ఉగాది — సంవత్సరాది చూడుఁడు.

ఉగ్రదోషము — జ్యోతిషశాస్త్రమున ముహూర్త భాగమునం దుపనయన ముహూర్త ముంగూర్చి చెప్పఁబడిన దోషములలో నొకటి. లగ్నాది కేంద్రములందు రాహువుండిన ఉగ్రదోషమనియు, వటువునకుం గీడనియు జెప్పఁబడినది.

ఉగ్రశ్రవుఁడు లేక ఉగ్రశ్రవసుఁడు- తండ్రి రోమహర్షణుఁడు. ఇతడు సూతకులజుఁడు. సకలపురాణవేత్త. ఈతనికి సూతుఁడనియు, రోమహర్షణి యనియు వాడుక నామములు కలవు. వ్యాస శిష్యుఁడు. నైమిశారణ్యమున శౌనకాదులకుఁ బురాణగాథ లెఱింగించినవాఁడు. సకల ఋషి ముని గణములకు వందితుఁడై వారి వలన బ్రహ్మాసనాసీనునిగఁ జేయఁబడినవాఁడు.

ఉగ్రసేనుఁడు - యదువంశ క్షత్రియుఁడగు రాజు. యమునాతీరమున మధురాపురి యందు రాజ్యమేలినవాఁడు. కనిష్ఠ సోదరుఁడు దేవకుఁడు. కుమారుఁడు కంసుఁడు. కుమార్తె కంసాదేవి, కంసవతి అనువారలు. దౌహిత్రుఁడు శ్రీకృష్ణుఁడు. కుమార్తె దేవకీదేవి. (కంస దేవభాగుని భార్య. కంసవతి దేవశ్రవసుని భార్య). ఇంకను జనమేజయ మహారాజు తమ్ముఁడును, పరీక్షిన్మహారాజు రెండవ సుతుఁ డొకఁ డుగ్రసేనుఁడు కలఁడు. మఱియుఁ గృష్ణుని సంతతి యందు సుబాహు వనువాని పుత్రుఁడొకఁ డుగ్రసేనుఁడను పేరుగల వాఁడుండెను.

ఉగ్రాయుధుఁడు — పూరువంశ క్షత్రియుఁడు. కృతికుమారుఁడు. భీముని చేఁ జంపబడినవాఁడు.

ఉగ్రుఁడు — పరమేశ్వరుండగు రుద్రుని ఎన్మిది యాకారములలో నొకటి. అష్టమూర్తి చూడుఁడు.

ఉచ్చనగరము — జనమేజయు సర్పయాగస్థలము. సంయుక్తరాష్ట్రములలో అహార్, బులాంద్‌షహార్, అనఁబడుచున్నపురము. ఇది ఢిల్లీ మీరట్‌పురములకు సమీపము. గంగాతీరము. బులాంద్‌షహార్ అనిన దేశభాషయం దుచ్చనగరమని యర్థము. అభిమన్యుని మనుమడును, పరీక్షిత్తు కుమారుఁడునగు జనమేజయ నృపాలుఁడు దీనిని నిర్మింపఁజేసెనట. బులాంద్‌షహారున కీశాన్యదిశగా నిరువదియొక మైలు దూరమున నిప్పు డహార్ అనంబడుచున్న తావున

జనమేజయుఁడు సర్పయాగమొనర్చిన తావుం జూపుచున్నారు. తొల్లింట నిదియె ఉచ్చనగరముండినతావనియు, ఇప్పటి బులాంసుషహాప్ పిథప నవీననిర్మాణమనియుఁ దలంపనగుచున్నది. ఒక జైనశాసనమున దీనిసంగతి కొంత గానవచ్చెడినిగాని, ఇంకను పరిశీలింపవలసియున్నది. ఉచ్చనగరమను పేరు మారి అహర్ అయ్యెనని తలంపఁబడుచున్నది. (శూద్రకదేశముచూడుఁడు)

ఉచ్చైశ్శ్రవస్య గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

ఉజని — బంగాళాదేశములోని బర్ద్వాన్ జిల్లా కట్వా డివిజనులోనిది. ఇప్పుడు ఉజనీ పీఠముండినపురము. కోగ్రామము, మంగళకోట (తొల్లింటి మంగళకోష్టమను పేరఁబతగిన రాజనివాసభవనముండిన తావు) అరాల్ అను మూడు గ్రామములై యున్నది. కోగ్రామము తొల్లింటి ఉజనిపురమున వర్తకులు నివసించు తావట. మఱియు నిదియె చైతన్యమంగలమను ప్రసిద్ధచైతన్యగ్రంథము రచించిన లోచనదాసు జన్మస్థలము. మఱియు నిచ్చానికిది తూర్పుగా రెండుమైళ్లు దూరము. ఉజనియందు మహాంకాళి శక్తిపీఠము కలదు. దీనిప్రశంస బృహద్ధర్మపురాణము(పూర్వ) ౧౮ అధ్యాయమున కలదట. ఇది ఉజ్జయిని యని పేర్కొనంబడి యున్నది. అజయనదీతీరము.

ఉజాలిక నగరము — దీని నిప్పుడు ఉజయిన్ అనుచున్నారు. సంయుక్తరాష్ట్రములలోని రాయిబరేలీపురమునకు తూర్పున ఇరువది మైళ్లదూరమునందున్నది.

ఉజ్జనక దేశము — ఉద్యాణదేశము చూడుఁడు.

ఉజ్జయంతపర్వతము — గిరినార్ (జూనగడ్) పర్వతమున కీపేరు కలదు. ఇది కథియవాడునందున్నది. దీనిప్రశంస మహాభారతము వనపర్వము నందుకలదు.

ఉజ్జయినినగరము (అవంతి) — ఉజ్జయిని మాళ్వ లేక అవంతిపురమను పేరంబరగిన నగరము. శిప్రాకాళ గంగానదీతీరము. పుణ్యక్షేత్రము. సప్త మోక్షదాయక పురములలో నొకటి. ఇచటి నగరమధ్యమందున్న మహాకాళలింగము ద్వాదశ తేజోలింగములలో నొకటియై యున్నది.

అశోకుఁడు తనతండ్రికాలమున రాజప్రతినిధిగ నిటనే యుండువాఁడు. అక్కాలముననే కుమారుఁడగు మహేంద్రుఁ డిటనే జన్మించుటంజేసి మహేంద్రున కుజ్జయనీనగరమే జన్మస్థానము. ఉజ్జయిని అవంతిరాజ్యమేలిన విక్రమాదిత్య మహీపతివలన నెక్కువపేరందినది. ఇట నామహారాజు నాస్థానమున నవరత్నము లనఁబడిన తొమ్మండుగురు మహావిద్వాంసులుండిరి. వారు ౧. కాళిదాసమహాకవి- ఈతఁడు రఘువంశ, కుమారసంభవ, మేఘసందేశాది కావ్యములను, శాకుంతలాది నాటకములును రచించినవాఁడు. ౨. అమరసింహుఁడు- నామలింగానుశాసనమను అమరకోశము రచించినవాఁడు. 3. వరాహమిహిరాచార్యుఁడు- బృహజ్జాతకము మొదలగు జ్యోతిష గ్రంథముల రచించిన జ్యోతిషవేత్త, బృహత్సంహితకర్త. ౪. వరరుచి- ఈతనికిం గాత్యాయనుఁడని వాడుక గలదు. పాణినీయ వ్యాకరణసూత్రములకు వార్తికము (వృత్తిగ్రంథము) లేక వాక్యకారుఁడను, ప్రకృతిప్రకాశమునురచించినవాఁడు. ౫. ఘటకర్పరుడు- యమక కావ్యము రచించినవాఁడు. ౬. ధన్వంతరి- వృద్ధసుశ్రుత సంహిత యను వైద్యశాస్త్రగ్రంథము రచించినవాఁడు. ౭. క్షపణకుఁడు- దిన్నాగాచార్యుడనియును బిరుదుగలవాఁడు.

ఈతడు బౌద్ధమహాస్వాములలో నొకఁడగు వసుబంధస్వామి శిష్యుఁడు;మహాపండితుఁడు. న్యాయ ప్రవేశమను ప్రసిద్ధ నైయాయిక శాస్త్రగ్రంథ కర్త. ౮. శంకుఁడు- మహావిద్వాంసుఁడు. ౯. భేతాళభట్టు. వీరు నవరత్నము లనంబడిన మహావిద్వాంసులు. ఉజ్జయిని నగరమధ్యముననే మహాకాళదేవస్థానము కలదు. ఆ శివలింగము బహు పురాణప్రసిద్ధము. శివపురాణము ప్రథమ పటలమున ౩౮-౪౬ అధ్యాయముల నీమహాత్మ్యము వివరింపఁబడినది.

భూమిలోనికి క్రిందికిం ద్రవ్వఁబడిన భూగర్భమున మహాకాళ శివలింగముకలదు. అద్దానిపైనున్న వేఱొకగదియందుఁ బరశునాథ మహాదేవుని విగ్రహముకలదు. దేవాలయావరణముననే కోటతీర్థమనఁబడుచున్న సరస్సు కలదు. దీనికిఁ బిదప ప్రసిద్ధినందిన పీక్షేత్రమున సిద్ధనాథ దేవస్థానమును, మంగళేశ్వర దేవస్థానమునై యున్నవి. అన్నియును గొప్ప దేవస్థానములే. ధనవంతములే. దేవస్థానముఖ ద్వారమున ౨౪ స్తంభముల మంటపద్వారము చక్కని పనితనముగల కడు పురాతన కట్టడము. నగరముయొక్క ఉత్తర భాగమున కాలీయహ్రద మను బ్రహ్మకుండము కలదు. అది స్కాందపురాణము అవంతీఖండమున ప్రశంసింపఁబడినది. మఱియు నటనే కాలభైరవ దేవస్థానము కలదు. అదియుం బ్రసిద్ధమైనదే. అవంతీక్షేత్రము కాళీగంగానదీ తీరమందు దశాశ్వమేధఘట్టముకలదు. అటవిధాతయె పది యశ్వమేధ యాగము లొనర్చెనట. అచటికి సమీపముననే అంకపాద మనఁబడు (ఇప్పటి అంకపాత్) తావున సాందీపముని యాశ్రమ ముండిన తావు గలదు. ఈయాశ్రమముననే శ్రీకృష్ణ బలరాములు విద్యాభ్యాస మొనర్చిరి. వారు వ్రాసికొను పలకలం గడుగుచుండిన సరస్సునకు దామోదరకుండమని పేరు. నగరమున కుత్తర దిశను రెండుమైళ్ల దూరమున నదీతీరముననే భర్తృహరి గుహగలదు. అటనాతఁడు యోగాభ్యాస తపము లొనర్చువాఁడట. ఈసందర్భమున విష్ణుశర్మ యను తపోనిధి సుతుఁడగు చంద్రశర్మ నాల్గువర్ణముల కన్యలం బరిణయమై బ్రాహ్మణస్త్రీయందు వరరుచిని, క్షత్రియ స్త్రీయందు విక్రమార్కుని, వైశ్యస్త్రీయందు భట్టుని, శూద్రస్త్రీయందు భర్తృహరిని నల్వురు సుతులం గనెను. అందు వరరుచి మహావిద్వాంసుఁడు, తపోనిధి యనఁబరగెను. విక్రమార్కుఁడు విక్రమాదిత్యుఁడు. అవంతీరాజ్యమేలిన మహారాజు. భట్టు ఆస్థానప్రధానమంత్రి. భర్తృహరి నీతిపరుఁడు. విక్రమార్కునకుం బిదప రాజ్యభారము కొంతకాలమువహించి, విరక్తుఁడై సర్వముందృజించి విరాగియైనవాఁడు. ఈయన భర్తృహరికావ్యము దేశప్రసిద్ధము. ఈ మహాయోగి సంయుక్తరాష్ట్రములలోని చునార్ కోట (Chunar Fort) లోని రాజభవనమున నొకచో కొంతకాలము వసించుటంజేసి నేఁటికి నాతావాతనిపేరం బరగుచునేయున్నది.

భర్తృహరి గుహకు భూమిలోనికిం దిగు ద్వారమును, సోపానములు, మార్గములు, గదులు చక్కని పనితనముగల్గి చూడఁదగి యున్నవి. ఈ క్షేత్రమునంగల హరసిద్ధిదేవి దేవస్థానము శక్తిపీఠములలో నొకటి. ఈమె విక్రమాదిత్యమహారాజున కిష్టదేవత యని భేతాళపంచవింశతియందుఁ జెప్పఁబడినది. నగరముయొక్క ఆగ్నేయభాగమునకడగా గోగాషహిద్ అని యిప్పుడు వాడఁబడుచున్న నొకపాటిగుట్టపై ప్రసిద్ధమగు విక్రమాదిత్యుఁడు గూర్చుండు సింహాసనము భూమియందుండిన తావనియు దానిని మాళవదేశపు నృపతియైన భోజమహారాజు

త్రవ్వించి తీసికొనిపోయెననియుం జెప్పి యాతావుం జూపుదురు. పట్టణమున నైఋతిదిశగా నక్షత్రశాలయు, జ్యోతిషవిషువచ్ఛాయామూలం దెల్పు (శంఖు) జ్యోతిషాలయముండెను. అది యిప్పుడు పాడై యున్నది. భరతదేశమున ప్రసిద్ధజ్యోతిష శాస్త్రవేత్తలు చాలకాలమిటనుండియే విషువచ్ఛాయాగ్రహణాంకములనిడి పంచాంగములను గుణించుచుండెడివారు. (అవంతిదేశము పురము చూడుఁడు).

ఉజ్జయకుంభకము — నోరుమూసి హృద్బలమున రెండుముక్కులగుండా లోనికి బీల్చిన వాయువును రెండుముక్కులుమూసి లోన నిరోధించి కుంభించుట; పిదప దీనిని నోటిగుండా రేచించవలెనని చెప్పఁబడినది. ఈ యభ్యాసమున హృదయస్థితమైన వాయువు మెడవరకువ్యాపించి సంచరించుచున్న సంగతి తెలియనగుననియు, దీని వలన కఫరోగములు, వాయురోగములు, అజీర్ణ, ఆమ, క్షయ, శ్వాసకాసలు, జ్వరములు, ప్లీహా, మొదలగు రోగములు నివారణమగుననియు చెప్పఁబడినది. (కుంభకముచూడుఁడు, అష్టాంగ యోగములు చూడుఁడు).

ఉట్టి కెగురలేనమ్మ స్వర్గమున కెగురునా? — చిన్నపనినే కొనసాగింపలేని వారు పెద్దపనులు చేయఁ దలపెట్టలేరనిభావము. ఆంధ్రలోకో

ఉడిపి (రజితపురము) - ఆనందతీర్థస్వామి చూడుఁడు. తులుదేశము చూడుఁడు.

ఉడుకొలోన్ పరిశ్రమ (Eaude Cologne)—జర్మనుదేశములోని కొలోన్ నగరమున నీ పాశ్చాత్యపరిమళద్రవ్యపరిశ్రమ ప్రారంభమగుట నిటుల పేరందెనుగాని, పిదప చాలదేశములందు చేయఁబడుచున్నది. వేఱ్వేఱు తావులందు వేఱ్వేఱు పరిమళముల నిచ్చునటుల నించుక భేదములతోఁ జేయఁబడుచున్నది. ఇందలి మూలసూత్రమగు ప్రధానద్రవ్యము లీక్రింద వివరింపఁబడినవి.

Orange flower water Triple 1 f. ఔన్సు
Terpeneless Bergamot oil 2 fi. డ్రాము
,, Lemon oil, 1 fi. డ్రాము
,, Neroli oil, 20 mins
,, Origanum oil, 6 mins
,, Rosemary oil, 20 mins
,, Rectified spirit, 1 pint.

తొలుత స్పిరిటును ఒక గట్టి మూతగల సీసా యం దిడుకొని పిదపఁ దక్కినవాని నొక్కొక్కటినే అందు కల్పుటవలన నేర్పడును. తొలుత దీనిం జేసినవాఁడు మేరియా ఫారినా (John Maria Farina), ఇటలీదేశస్థుడగు రసాయన శాస్త్రవేత్త; కోలోను నగరమున కాపురమునకు దిగినవాఁడు.

ఉడుత మనదేశమున నుడుతల నెఱుంగని వా రుండరు. ఇందనేక జాతుల యుడుతలు కలవు. మన దేశమునందుండు నుడుతలలోఁ బెద్దజాతి పదునెన్మిదంగుళములు పొడవుగ నుండునది. చిన్నజాతి పది. లేక పండ్రెండంగుళముల పొడవు; వీపుపైఁ జారలును, శరీరమంతయు వెండ్రుకలును, మచ్చతోకయుఁ గల్గి చెట్లపై వసించు జంతువు. కొన్నిజాతుల చెట్లపైనుండి కాయలు పండ్లందిని, కాపుపాడుచేయుచుండును. ఐరొపాయందు ఆల్పు్స పర్వతమునను, కార్పేతియన్ పర్వతములందునను పిరినీస్ పర్వతములందునను వసించు నొక జాతి ఉడుతలను మార్మట్ (Marmot) అనెదరు. అవి యిరువది యంగుళముల పొడవును గల్గియుండును.

ఉడుతలం దపాయకరమగు జాతి యొకటి కలదట. అది జర్మనీదేశపు తూర్పు హద్దునను, ఆ ప్రాంతములయందు నుండునట. దాని నా

దేశస్థులు బొబాక్ అనెదరట. ఈ బొబాక్మా రట్‌నందు అపాయకరమగు ప్లేగువ్యాధి క్రిము లుండునట. ఇవి సంచరించుచో నెలుకలు తటస్థ మగుతరి నాక్రిముల నా యెలుకలందు వ్యాపిం పఁ జేయునట. ఆ యెలుకలు చచ్చునట గాని వ్యాధి మాత్రము మనుష్యుల కంటుకొని, వేలు, లక్షలుగ ప్రజానాశనము గల్గించునట. ఉడుత లం దెగురునవి వేఱొకజాతివి కలవు; కాని, ఇవి యరుదుగ నుండెడిని.

ఉడుతకు ఉడుతభక్తి — ఆంధ్ర లోకోక్తి.

ఉడుతకు ఊరిలో పెత్తనాలు తిండికే — ఆంధ్రలోకోక్తి.

ఉద్వాండ — ఇది సుప్రసిద్ధ పారశీకజర థుస్త్రమతస్థుల యాత్రాస్థలము. ఆదిని భరత దేశమునకు వలసవచ్చిన వీరిపూర్వులిటనే స్థిర పడి కొంతకాలముండిరట. ఆనాఁటి యగ్నిదేవా లయము కలదు. అద్దాని యగ్నిజ్వాలలు నిరతము మండుచుండును. దాని నాతాష్బెహరామ్ (అగ్నిదేవతాస్థానము) అనెదరు. ఏఁటేట అడార్ మాసమునను, ఆర్దిబెహెస్తుమాసమునను గొప్ప యాత్రలు జరుగుననియు, పారశీకులు తండోప తండములుగ నత్తరి వచ్చెదరనియు నందురు.

బొంబై నుండి బొంబైబరోడా మధ్యఇండియా రెయిల్వేపై, ఉద్వాండస్టేషను ౧౧౫ మైళ్లును, అటనుండి గ్రామము నాల్గుమైళ్ళును దూర ముండును.

ఉడ్యాణదేశము — (ఉజ్జనకదేశము, ఉద్యానకదేశము). దీనిని కొందఱు ఉజ్జనకదేశ మనియు వాడుచుండిరట. కొందఱు గాంధార మని పిలువఁబడు దేశభూమికే యొకప్పు డుద్యాన మని పేరుండెననుచున్నారు. గజినీనుండి కాశ్మీ రమువఱకు నుడ్యాణముండెననిపెక్కండ్రతలఁపు. పెషావరున కుత్తరమునను, హిందూకుష్పర్వత ములకు దక్షిణమున నుండుదేశమనియు, అనగా చిత్రాల్ మొదలుకొని సింధునదివఱకుంగల సీమ యనియు, దర్దిస్థానము, స్వాత్సంస్థానభాగము, స్వాత్ లోవ యనంబడు యూసుఫ్‌జాయిదేశము కలిసి ఉడ్యాణమని పిలువఁబడుచుండెనని తలంపఁ బడుచున్నది. మంగళపురము రాజధానిగనుండును. స్వాత్నదికిఁ దొల్లింటిపేరు సువస్తు లేక శుభవస్తు. మహాభారతమున అనుశాసనపర్వమునందునను, పద్మపురాణము స్వర్గ ౧౯ అధ్యాయమునను దీని ప్రశంసలు కలవు. ఇందు పద్మపురాణమున ఉద్యానకదేశమని పేర్కొనఁబడినది.

డాక్టరు స్టెయిను (Dr. Stein) పండితుని పరిశోధనలనుండి ఉడ్యాణదేశము ఇప్పటిచిత్రాల్ రాజ్యభూములు, యాసిన్‌నుండి సింధునదీతీర ప్రదేశములగుండా, గిల్గిట్, బిలాస్, బుంచీలను గల్పుకుని కృష్ణగంగ (ఇప్పటి కిషన్‌గంగ) లోవ వరకును, కాశ్మీరదేశపు టుత్తరసరిహద్దున వ్యాపిం చియుండిన దేశమని చెప్పఁబడినది. దరదదేశ మొకప్పు డీదేశభాగమై యుండెనని కొందఱనిరి; కాని, నిదర్శనములు గానరాకున్నవి.

ఉడ్డియాణబంధముద్ర — యోగా భ్యాస విధానమునఁ జెప్పఁబడిన వింశతిముద్ర లలో నొకటి. నాభిస్థానమును వెన్నెముకకంటు నటుల లోనికి నొక్కుట ఉడ్డియాణబంధముద్ర యనఁబడును. ఈ యభ్యాసమువలన ప్రాణవా యువు సుషుమ్నామార్గమునఁ బ్రవేశించుననియు, ఇది యపమృత్యువు గల్గకుండ గాపాడుననియుఁ జెప్పఁబడినది.

ఉతకాలకుల గోత్రము — ఉద్వాహ కుల చూడుఁడు.

ఉతథ్యగోత్రము — ఔతథ్యఉపగణము చూడుఁడు.

ఉతథ్యుఁడు — తండ్రి ఆంగిరసుఁడు. సహోదరుఁడు బృహస్పతి. భార్య పేరు మమత. కుమారునిపేరు దీర్ఘతముఁడు. కారణాంతరమున ఉతథ్యునిభార్య బృహస్పతివలన భరద్వాజమహర్షి ని కనెను.

తీర్థము — పాండవులు ధౌమ్యుని పురోహితునిగఁ గైకొనినతావు.

ఉత్కటాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. రెండు పాదముల వ్రేళ్లను నేలకానించి, రెండు మడమలనుపై కెత్తి పిరుదుల క్రిందనుండునటుల నుంచి కూర్చునియుండుట యుత్కటాసన మనఁబడు ననియు, దీనియభ్యాసమున శ్వాసము స్తంభించు ననియు, ప్రాణవాయువు సుషుమ్నానాడీగతమగు ననియుఁ జెప్పఁబడినది

ఉత్కల దేశము (ఉఢ్ర లేక ఓఢ్ర, దేశము) — దీనిని సర్వసాధారణముగ, ఒడ్డె దేశమనుచున్నారు. ఇది ఓఢ్రశబ్ద పరిణామ రూపమేగాని వేఱుకాదు. ఈదేశస్థులు తమ దేశమున కృష్ణార్క, పార్వతీహర క్షేత్రములు నాల్గు మహాపవిత్రస్థలము లుండుకతన నద్దానిని పవిత్రభూమి యని గర్వముగ ననియెదరు. ఇట్టి మతావేశముగల్గిన దేశమునందనేక రాజధానులు మాఱియుండుకతన రాజధానులంగూర్చి వ్రాయుటకన్న పురములంగూర్చి వ్రాయుటయె సమంజసముగ నుండెడిని.

ఇక్కాలమున నీదేశమునఁగల పుణ్యక్షేత్రములలో నెల్ల కృష్ణక్షేత్రమగు జగన్నాథము ప్రధానమైనది. దీనినిప్పుడు పూరీ యనుచున్నారు. పురుషోత్తమక్షేత్ర మను పేరిటుల మాఱినది. ఇచట జగన్నాథస్వామి దేవస్థానము చాల గొప్పది. బహుధనవంతము. పెక్కు యాత్రస్థు లిటకు తండోపతండములుగ ననుదిన మేతెంచుచుందురు. విష్ణుదేవునికిది భోజనస్థానమందురు గాన మితిమీఱిన నైవేద్యములు (భోగములు) నడచుచుండును. మఱియు నిట ప్రసాదమును వర్ణవిభాగమును పాటింపక నెల్లరు కలిసిభక్తితో భుజించుచుందురు.

పిదపఁ జెప్పఁదగినది భువనేశ్వరము. ఇది హరక్షేత్రము. ఇచటి దేవాలయము గొప్పది; చాల పనితనముగల్గినది. ఈక్షేత్రమున దేవళములు పెక్కులుకలవు. పెక్కు దేవళములు పాడగుచున్నవి. ప్రధానదేవళము లింగరాజస్వామిది. ఎక్కువ పనితనముగల్గిన దేవళము రాజారాణి దేవళమనఁబడునది; ఇందు ప్రతిష్ఠ కానేలేదు. ఎక్కువ పురాతనమగు దేవళము పరశురామేశ్వర మనఁబడునది. ఇచట బిందు సరోవరమను పుణ్యతీర్థముకలదు. ఆసాగరమును లలితేందుకేసరి యను భూపతి విరివిగఁద్రవ్వించి బాగుజేయించెనందురు. మఱియొక స్నానతీర్థము గౌరీకుండమనఁబడు నీటియూట. ఇటనే కేదార కుండమను చిన్న నీటియూట కలదు. దాని జలము లారోగ్యప్రదములని యందురు. తొలి భువనేశ్వరముండిన తావునను, చుట్టుపట్ల నిప్పటికి నున్నయరణ్యము ఏకాంబ్రవనమని చెప్పఁబడినది. భువనేశ్వరమునకుఁ గతిపయదూరమున ఖండగిరి, ఉదయగిరి యను రెండు చిన్నమిట్టలపైఁ దొలువఁబడిన గుహలు కలవు. ఇవి యిప్పుడు ఖాళీగా నున్నవి. ఇట కొండపై జైనుదేవాలయమును, క్రింద జైనుల సత్రమును కలవు. ఇట జైనుఁడై స్వర్గమున కేగెనని యచటి జైనులందురు.

ఉత్కలమును కళింగరాజ్యముతోఁ గల్పి కొంతకాలమును, వేఱుగఁ గొంతకాలమును పరిపాలన నడచెను. భువనేశ్వరము రాజధానిగ కేసరివంశ నృపతులలో యయాతికేసరి (మొదటి

వాఁడు) లింగరాజ దేవాలయపు నిర్మాణము ప్రారంభించెను. ఈతఁడు క్రీ. శ. ౪౭౩ మొదలు ౫౨౬ వఱకుఁ బాలించెను. తర్వాతి రాజులును దేవళముపని సాగింప లలితేందు కేసరి పాలనమున ౬౭౪ వ సంవత్సరమున దేవాలయ నిర్మాణము పూర్తియయ్యెను. లలితేందు కేసరి క్రీ. శ. ౬౨౩-౬౭౭ పాలించినవాఁడు. యయాతికేసరి మొదలు లలితేందు కేసరి వఱకు కళింగరాజ్యమను పేర నేలిరట. యయాతికేసరి భువనేశ్వరమునుండి బౌద్ధులను, జైనులను దరిమివైచెనని ప్రతీతి కలదు. లలితేందు కేసరి యచట కోటను గట్టినవాఁడందురు. దాని యానవాళ్లు కలవు. కటకమను పట్టణ మిప్పుడుత్కల దేశమున ప్రధాన నగరమై యున్నది. ఇది నృపకేసరి యను భూపతిచే నిర్మింపఁ బడినదందురు. ఆతఁడు క్రీ. శ. ౯౪౧-౯౫౩ నడుమ పాలించినవాఁడు. రాజధాని నిటకుమార్చి యటనే యొక కోటను గట్టెను. కటకము కఠ్జూరీ మహానదుల నడుమ కలియు తావున నున్నది. కఠ్జూరీనది రాతి యంచును మహారాష్ట్రులు దీనిం బాలించుతరి నిర్మించిరట. వైతరిణీ నదీతీరమందలి యజ్ఞపుర మొకక్షేత్రము. దీనిని జాజిపూ రనుచున్నారు. ఇట దేవీక్షేత్రమగు విరజాదేవి పీఠముకలదు. ఇది శక్తి పీఠములలో నొకటి. ఆప్రక్కనేగల నాభిగయ యనఁబడు చిన్న దేవళమున పితృశ్రాద్ధ నయు, గయాపర్చితము లొనర్తురు. నదీతీరమందొక ద్వీపమున యజ్ఞవరాహస్వామి దేవస్థానమును, స్నానములరేవగు దశాశ్వమేధ ఘట్టమును కలవు. ఇఁక మిగిలిన సూర్యక్షేత్రము కొనార్క మనఁబడునదు; జగన్నాథమునుండి యిరువది మైళ్ల దూరము. ఇది పాడైయున్నది. ఇచట సూర్యవిగ్రహము జగన్నాథములోని దేవాలయావరణమున నొకచో స్థాపించిరి.

ఉత్కళ దేశమున ఖండగిరి యందుఁ బ్రారంభమై జాజిపురము వఱకు వ్యాపించిన పర్వత పఙ్క్తికి చతుష్పీఠ పర్వతమని పేరు. ఉత్కలమును క్రీ. శ. ౪౭౩ మొదలు ౧౧౩౨ వఱకు కేసరి వంశ నృపతులు జాజిపురము, కటకము, భువనేశ్వరము రాజధానులుగను, క్రీ. శ. ౧౧౩౨ మొదలు ౧౫౩౨ వఱకు గంగ వంశపు నృపతులు (చోడగంగదేవు మొదలు ప్రతాపరుద్రదేవు వఱకు), కటకము చౌదుఆర్ బరబాతిపురములు రాజధానులుగను పాలించిరట. మహాభారతము వనపర్వము ౧౦౪ యందు ఉత్కలము కళింగమునం జేరిపోయినదిగ చెప్పఁబడినది. బ్రహ్మపురాణము ౪౭-౭ యందు ఉత్కల, కళింగ దేశము వేఱైయుండెనని చెప్పఁబడినది. రఘువంశము ౪-౩౮ యందు మహాకవి కాళిదాసు ఉత్కలమును స్వతంత్రదేశముగఁ దెల్పెను. తారాతంత్రమున ఉత్కలమున కెల్ల శ్రీజగన్నాథమని చెప్పఁబడినది. కటకమున కెదురుగ మహానది కవ్వలనున్న చౌదుఆర్ మగధరాజులు, గంగులు ఏలుతరి రాజధాని. బ్రిటిషు పాలనక్రింద నిటీవల ఉత్కలమును ౧౯౩౬ వ సంవత్సరమున ప్రత్యేకరాష్ట్రముగఁ జేసి యొక గవర్నరు పాలనక్రింద నుంచిరి. ఆంధ్రదేశ భాగముకూడ కొంత యుత్కళమున నీసందర్భమునఁ జేరిపోయినది.

ఉత్కల (ఓఢ్ర) బ్రాహ్మణులు — పంచగౌడశాఖలలో నొకశాఖవారు (బ్రాహ్మణులు చూడుఁడు). వీరు ఉత్కల లేక ఓఢ్ర దేశవాసులగుట నీ పేరందినవారు. (ఉత్కల దేశము లేక ఓఢ్రదేశము చూడుఁడు). వీరు మత్స్యభక్షకులు. వీరియందుఁ బెక్కుశాఖాభేదములు కలవు. అందు ముఖ్యములుగ లెక్కింపఁదగినవి. పదునొకండు గానవచ్చెడిని.

౧. పండాబ్రాహ్మణులు- వీరియందుఁ బదునొకండంతశ్శాఖలు కలవు. ౧. శుద్ధపండా - వీరిని సర్వసాధారణముగ పండాలందురు. వీరు దేవస్థానములందుఁ బూజారులుగ నున్నారు. ౨. దేవతాపండా- జగన్నాథము మొదలగు దేవస్థానములం దర్చకులుగనున్నారు. వీరినుండి వేఱైనవారొక తెగగ బడ్డమహాపాత్రో లనిపించుకొందురు. కాని బడ్డమహాపాత్రోయను బిరుదము అన్యులగు నితరులందుఁ గాననగును. మఱియు వీరియంతశ్శాఖయగు బడ్డమహాపాత్రాంగము శివకుమారులనఁబడు కనిష్ఠజాతి పండాలయందు కూడ కలదు. వీరు భువనేశ్వరమున గాననగుదురు. ౩. సారవాపండా- వీరు బలరామసంతతివారమని యందురు. వీరిలో దేవస్థానమున వంటలుచేయువారు, చారకంద వ్యవసాయ మొనర్చువారు, పొత్తిపంచలవ్యాపారము చేయువారు, వైద్యముచేయువారు, జ్యోతిషము వృత్తులుగాఁగలవారు కలరు. వీరిని కొందఱు స్వారులనియెదరు. ౪. హెరాళువా పండా- వీరును బలరామ సంతతివారే యందురు. హాలికులు (వ్యవసాయ మొనర్చువారు) గాన హాళువా పేరందిరట. ౫. పాడియాశాఖ- చండప్రచండ శాఖలవారమందురు. కొందఱు సామవేదులును, కొందఱు శుక్లయజుర్వేదులును గూడ నున్నారు. ముఖ్యవృత్తి పౌరోహిత్యము. ౬. మహాస్థానులు- వీరు దేవస్థానములందుఁ దరుచుగ పూజారులుగఁ గాననగుచుందురు. వ్యవసాయ మొనర్తురు. ౭. వాఘలీపండా- ౮. వహాలీపండా- ౯. మారీపండా- ౧౦. తిపాడీ పండాలఁగూర్చి సరిగా తెలియరాదు. ౧౧. దాజపండా- చండప్రచండశాఖవారమందురు. కొందఱు సామవేదులు, కొందఱు కృష్ణయజుర్వేదులు గూడ గలరు.

౨. శిష్టకరణో- వీరు తొలుత గౌడబ్రాహ్మణులుగనుండి ఉత్కళదేశమునఁజేరి ఉత్కళులైరట. గ్రామోద్యోగులుగనుండి పట్టణనాయక్ (పట్నాయకో) యనియు, ఉపాధ్యాయులుగ నుంట పాఠకో యనియు, విద్వాంసులగుట పండితో యనియు బిరుదనామములు గల్గినవారు. ఆంధ్రదేశమున నివాసము కుదిరినవారు సర్వసాధారణముగ పట్నాయకు లనిపించుకొనుచున్నారు. (శిష్టకరణములు చూడుఁడు).

౩. శాసనీబ్రాహ్మణులు- వీరియం దేడంతశ్శాఖలు గలవు. ౧. ఆచార్యబ్రాహ్మణో- శుక్లయజుర్వేదులు, మాధ్యందినశాఖ. ౨. మిశ్రోబ్రాహ్మణో- ఇందు బారసగణోమిశ్రోయను చీలిన శాఖ యొకటి గలదు. మిశ్రోబ్రాహ్మణులందుఁ బదునొకండు ఉపశాఖలు గలవు. ౧. కోంత్రో, ౨. భరాడి ౩. రథో, ౪. ఉపాధ్యో, ౫. పొత్తిబ్రాహ్మణో, ౬. పొత్రీ, ౭. భేదీ, ౮. పత్రో, ౯. సంధిబిగ్రహో, ౧౦. పాణిగ్రాహి, ౧౧. పాధి లేక పాణీబ్రాహ్మణులు. ౩. కొరబ్రాహ్మణో- వీరిని కొరాలనియు నందురు. వీరు ఉత్తరపుతెగ లేక యాజ్ఞిపురశాఖ (జాజిపూర్) యనియు, దక్షిణపుతెగ యనియు (అనగా కటకము జగన్నాథముకు వచ్చిన తెగయనియు) రెండు తెగలుగ నున్నారు. ౧. జాజిపూర్ శాఖ- ఇందారు భేదములుకలవు. ౧. కార్యాంగో బ్రాహ్మణులు, ౨. కృష్ణాత్రేయ, ౩. ఘృతకోశి, ౪. కౌండిన్యబ్రాహ్మణులు, ౫. కౌశికబ్రాహ్మణులు ౬. బాత్సోసాంతోబ్రాహ్మణులు ౨. దక్షిణశాఖయందు మూఁడు భేదములు కలవు. ౧. కౌండిన్య బ్రాహ్మణులు, ౨. కౌశికబ్రాహ్మణులు, ౩. బాత్సోసాంతో బ్రాహ్మణులు. ౪. శతపస్తిబ్రాహ్మణశాఖ, ౫. నందబ్రాహ్మణశాఖ, ౬. నిశంకబ్రాహ్మణశాఖ, ౭. పర్ణగ్రాహిబ్రాహ్మణశాఖ వీనిగూర్చి సరిగా తెలియరాకున్నది.

౪. సాంతోబ్రాహ్మణశాఖ- ఇందా రంత శ్శాఖలు గలవు. ౧. గువాతోరియాసాంతోశాఖ, ౨. నోందోసాంతోశాఖ, ౩. బంకిణోపళియా సాంతోశాఖ, ౪. బొత్తోసాంతో, ౫. సోర్బా ఘోడియాసాంతోశాఖ, ౬. బాకిణోపళియా సాంతోశాఖ.

౫. అగ్రభక్షులు- శ్రోత్రియులలో నొక తెగ. గౌడబ్రాహ్మణులలోని అగ్రదానీలవలెనే అపర కర్మములు ప్రేతకార్యములందు, దానమునందు చుండుశాఖవారు.

౬. ఘాటియాలు- పౌరోహిత్యము ముఖ్య వృత్తి. వైతరిణీనది మొదలు, గంగానదివఱకు స్నానము లొనర్చువారికిఁ గర్మలం జరిపించు వృత్తిఁ గల్గి తీర్థములందుఁ గానవచ్చుచుందురు.

౭. తేలీబ్రాహ్మణులు- (తెలుకుల బ్రాహ్మణులు) శ్రోత్రియబ్రాహ్మణశాఖ, వృత్తిపౌరోహిత్యము.

౮. శ్రోత్రియబ్రాహ్మణులు- వీరి ముఖ్యవృత్తి పౌరోహిత్యము.

౯. సాహుబ్రాహ్మణులు- వర్తకులగుట నీ పేరవ్యో నందురు.

౧౦. కొటకీబ్రాహ్మణులు- వీరిం గూర్చి తెలియరాకున్నది.

౧౧. చిటికిబ్రాహ్మణులు- వీరింగూర్చి తెలియరాకున్నది.

ఉత్కలితము తీసివేయుట లేక తగ్గింపు. చతుర్విధ గణితములలో నొకటి (గణితము చూడుఁడు).

ఉత్కలుఁడు — తండ్రిపేరు ధృవుఁడు పెద్దకుమారుఁడు. కనిష్ఠసోదరుఁడు వత్సరుఁడు. బాల్యమునందే జ్ఞానియై తండ్రిరాజ్యమెల్ల నిరాకరించినవాఁడు.

ఉత్కృష్టదృష్టిర్నికృష్టేఽధ్యా సిత వ్యేతి న్యాయము — ఉన్న ఒకస్థితినిపీడి దానికిపై (ఉత్కృష్ట) స్థితినందవలెననిన, వేఱొక ఉత్కృష్టపదార్థము ఉన్నతావు నాధారముగ (పునాదిగ) నిడికొని దానిపై నుండి యందవలయు నని భావము. అనఁగా నొక ఉత్కృష్టస్థితి నాధారముగఁ జేసికుని దాని నవలంబించి తద్వారా ఉన్నతస్థితి నందవలెననుట కీన్యాయము వర్తించెడిని.

ఉత్తచేతి మూరకొలత — నిరర్థక మని భావము. (ఆంధ్రలోకోక్తి).

ఉత్తమకుల గోత్రము- ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. వైశ్యగోత్రములు చూడుఁడు. ఉతమకుల (ఉత్తమకుల, ఉతకాల కుల) గోత్రము, ద్వావ్షేయ (౧౩) గోత్రము, సంస్కృతగోత్రము ఉత్తమోజస, ఉత్తమోజ గణము, నారదర్షి, ఆపస్తంబ యజుశ్శాఖ, ప్రమాణగ్రంథమాద్యప్రవరఖండ. సమానగోత్రములు, నార్యజౌత్తమోజస, ఉత్తరేశుఁడు దేవత, ఉదకాంబభార్య, హేమాచలము తపస్థానము, ఉత్తరాబ్ధితటాకము, జపము కోటి, దీపములు ౩౫, క్షేత్రసంఖ్య ౭౯, జలము దానము, ఉత్తరేణి వర్జనీయము.

ఉత్తమమనువు తండ్రి ఉత్తముఁడనియు, తల్లి బహుళాదేవియనియు, ఈతని కాలమున సుశాంతి యింద్రుఁడనియు, వసిష్ఠసంతతి వారగు సుతేజ సంతపాదులు మహర్షులనియు మార్కండేయ పురాణమునఁ గలదు. ఇతర తావుల ఉత్తమమనువు ప్రియవ్రతుని పుత్రుఁడనియు, తామసమనువునకు జ్యేష్ఠసోదరుఁడనియు, విష్ణుభక్తుఁడనియు, ఈష, ఊర్జ, భూర్జ, శుచి, శుక్ర, మధు, మాధవ, నభస్య, నభ

సహు లను పదిమంది పుత్త్రులనియుఁ గానవచ్చెడిని. చైత్రశుద్ధ తృతీయ ఉత్తమమన్వాది.

ఉత్తమాంగాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. పద్మాసనమున మఠము వైచుకొని కూర్చొని (పద్మాసనము చూడుఁడు) అరచేతులను ఎదుటివైపు నేలకానించి యాచేతుల యూనికబలమున శరీరమును పైకిలేవనెత్తుట ఉత్తమాంగాసనము. ఇందువలన శరరమునకుఁ జల్లదనముగల్గి కుండలినీప్రబోధమగునని చెప్పఁబడినది.

ఉత్తమానసరోవరము — కాశ్మీరదేశమున నందికేశ్వరక్షేత్రముకడ లోవలోఁగల గంగాబాల్ సరస్సున కీపేరుకలదు.

ఉత్తముఁడు — ఉత్తమ మనువుపేరంద రెఱింగినదే. మఱియు నుత్తానపాదునకు సురిచికిని జనించిన సుతుఁ డొకఁ డుత్తముఁడను వాఁడుండెను. అతఁడు వేటకుఁజని యొకయక్షునిచే నిహతుఁడై యుండ నాతని తల్లి వెదకుచుంబోయి కళేబరముఁగాంచి దుఃఖితయై తానును మరణించెను.

ఉత్తమౌజుఁడు — తండ్రి ద్రుపద మహారాజు. భారత యుద్ధమున బదునెన్మిదవ నాఁటి రాత్రి యశ్వత్థామచే నిద్రించుతరి చంపఁబడిన వారిలో నొకఁడు. ద్రుపదుఁడు చూడుఁడు.

ఉత్తర — విరాట్రాజకుమార్తె. ఉత్తరుని చెల్లెలు. అభిమన్యుని భార్య. పరీక్షిత్తుమహారాజు తల్లి. ఈమె పరీక్షిత్తును గర్భమున గల్గియుండుతరి భారతయుద్ధమున నభిమన్యుఁడు నిహతుఁడాయెను. అట్టితరి నశ్వత్థామ యామెగర్భస్థుఁడైన (పరీక్షిత్తు) బాలుని జంప వదలిన యస్త్రమూమె గర్భశోధన మొనర్చుతరి శ్రీకృష్ణుఁడా బాలుని రక్షించి యస్త్రోపసంహార మొనర్చెను. దీనింబట్టి ఆబాలునకు పరీక్షిత్తని నామమిడిరి.

ఉత్తర (ఉత్తరఫల్గుణి) నక్షత్రము— ఇది ఫల్గుణీ నక్షత్రమందలి యుత్తరార్ధము. ఆకసమున నిదియు, పూర్వఫల్గుణియుం గలసి నేత్రాకారమున నిరువది యైదు నక్షత్రములు కూడియుండు నక్షత్రవితతి. దీనికింకను పర్యాయపదములు- ఆర్యం, ఆర్యమ్ణం, ఆర్యమణాం, ఉత్తరం, ఉత్తరఫల్గుణీ అనునవి కలవు. దీనికి ఆర్యమ్ణుఁ డధిదేవత, మనుష్యగణము, ఊర్ధ్వముఖము, స్త్రీస్వభావము, ఎద్దు, మాచుకత్తి, పక్షి, రేగుచెట్టు ఈనక్షత్ర సంబంధములనియు, ప్రవేశించిన పదునెన్మిది ఘడియలపై త్యాజ్యమనియు, నలువది రెండు ఘడియలపై నమృతమనియు, ఇది స్థిరస్వభావ నక్షత్రమనియుం జెప్పఁబడినది. పుబ్బ (పూర్వఫల్గుణి) నక్షత్రము చూడుఁడు.

ఉత్తర ఉరిమి వర్షించినా, పాము కరచినా ఊరకపోదు — ఆంధ్ర లోకోక్తి.

ఉత్తరకన్నడజిల్లా — దీనిని కార్వార్ (కార్వాడ) జిల్లాయనియు నందురు. బొంబాయి రాజధాని చూడుఁడు.

ఉత్తర కుమార ప్రజ్ఞలు — భారతమున విరాట్రాజ సుతుఁడగు ఉత్తరకుమారుఁడు (ఉత్తరుఁడు) ఉత్తర గోగ్రహణోన్ముఖుఁడై తనప్రతాపమును తాఁజెప్పుకొనినట్లు వివరింపఁబడినది. ఇక్కాలమునఁ దనశక్తికి మించిన ప్రజ్ఞలంజెప్పుకొను బడాయిమాటలను సామెతగా నుత్తరకుమార ప్రజ్ఞలని హేళనగా వాడుచున్నారు.

ఉత్తరకురుదేశము — గఢ్వాల్ హుందేశ దేశములందలి ఉత్తరభాగములు కలిసిన దేశభాగమునకు త్తరకురుదేశమని యొకప్పుడు పేరుండెనని చెప్పఁబడినది. తొల్లియొకప్పుడు

హిమాలయపంక్తికల్పి యవ్వలిప్రదేశము గూడ కొంత యిందు చేరియుండెనని తెలుచున్నది. ఐతరేయ బ్రాహ్మణము (౮-౧౪-౪) నందు చైత్రరథమను కాననమును, మందాకినీనదినిఁ గల్గిన దేశముగ జెప్పఁబడినది. మహాభారతము వన పర్వమున నీసంగతి కలదు.

ఉత్తరకొంకణము జిల్లా — థానా జిల్లా. బొంబై రాజధాని చూడుఁడు.

ఉత్తరకోసల దేశము — ఆదిని కోసలమంతయు నొకదేశముగ నుండినదో లేదో సరిగా తెలుపఁ బరికరములు లభింపకున్నవి గాని, దిలీపమహారాజునాఁటికే ఉత్తరదక్షిణ, కోసలములు రెండుగనైనటుల మహాకవి కాళిదాసు రఘువంశము చతుర్థసర్గ మొదటి శ్లోకమునవివరించియున్నాఁడు. పిమ్మట శ్రీరామునకుం బిదప ఉత్తరకోసలము తిరుగ నుత్తరకోసలమనియు, కోసలమనియు రెండుభాగములాయెను. దక్షిణకోసలము (తొల్లింటిది) మహాకోసలమనఁబరగెను. ఉత్తరకోసల బహ్రైచ్ మండల ప్రాంతము. దీనిరాజధాని శ్రవస్తి. ఇంక రెండవది యగు కోసలకు రాజధాని కుశావతీపురము. దీనిని కుశుఁ డేలెనందురు. రామాయణము ఉత్తరకాండము౧౦౭యందునను,పద్మపురాణము ఉత్తర ౬౭ యందునను వీనిప్రశంస కలదు. మఱియు "Sanskrit Buddhist Literature of Nepal" by Dr. R. L. Mitra. అను గ్రంథమునఁ జక్కఁగఁ జర్చింపఁబడినది. (ఇందు మహాకోసల చేరలేదు).

శ్రీరామ సుతులగు కుశ లవుల వఱకు నయోధ్య కలసియుండిన ఉత్తర కోసలకు రాజధాని యగుట తెల్లమే. అయోధ్యకు సాకేతపురమనియు పేరుండెను. ఇది సప్తమోక్షదాయకపురములలో నొకటి. సూర్యవంశపు రాజులకు రాజధాని యైయుండిన నగరము. ఆనాఁటి భూపతుల కిలవేల్పగు నాగేశ్వరనాథ శివాలయ మయోధ్య యందుఁ గలదు. సరయూ నదీతీరము. సరయూనదిని రామగంగ యనియునందురు. వైవస్వతముని మనుమఁడగు వికుక్షి కుమారుండగు కకుత్స్థుఁడు (పురంజయుఁడు) అయోధ్యను నిర్మించి రాజధానిగ జేసెనని తన పరిశీలనలనుండి జేమ్సు టాడ్ (Leut. Col. James Todd) పరిశీలకుఁడు నుడివియున్నాఁడు.

ఉత్తరకోసల- కోసల విభజింపఁబడిన పిదప ఉత్తరకోసలకు శ్రవస్తిపురము రాజధాని యయ్యెను. ఇక్కాలమున సాహెట్మాహెట్ అనుచున్నారు. తొల్లింట ధర్మపట్టణమని పేరుండెనట. అచిరావతి లేక ఐరావతి నదీతీరము. ఇది సరయూనది యందు చేరు ఉపనది. దీని నిప్పుడు రప్తీనది యనుచున్నారు. దీని ప్రశంస వరాహపురాణము ౨౧౪ యందు కలదు. రెండవది యగు కోసలకు రాజధాని యనఁబరగిన కుశావతికిం గుశాభవనపుర మనియు, కుశస్థలి యనియుఁ బేరులుండెను. ఇప్పటిపేరు సుల్తాన్పూర్. గోమతి (ఇప్పటి గుమ్తీ) నదీతీరము. క్రీ. పూ. ఆరు ఏడు శతాబ్దములనాఁడె గాక బుద్ధభగవానుని కాలమున సహకోసల బలమగు రాజ్యమై యుండెననియు, బనారస్, కపిలవస్తుపురములందుఁ జేరియుండెననియు, శ్రవస్తి రాజధాని యనియు బౌద్ధ గ్రంథములందుఁ గానఁగుం గాని క్రీ. పూ. ౩౦౦ నాఁటికి కోసల మగధకుం జేరిపోయి యుండెను.

ఉత్తరకోసల నేలిన భూపతులు సూర్యవంశపు రాజులుగాన వేఱుగ నుడువనక్కర లేదు. కాని ప్రసేనచిత్తుఁడను భూపతి బుద్ధభగవానుని సమకాలికుఁడు. ఈయన బౌద్ధమతము స్వీకరించినవాఁడు. బుద్ధభగవానునివిగ్రహము బంగారముతో

చేయించినటుల చెప్పఁబడినది. ఇది రెండవ విగ్రహము. మొదటి విగ్రహమును కౌశాంబీ పురాధీశుఁడగు ఉదయనమహారాజు మంచిగంధపు కఱ్ఱతోఁ జేయించెనట. మొదటి విగ్రహమును గూర్చి ఫాహియాన్ వ్రాసియున్నాఁడు. ఫైజాబాదుకు సమీపమునంగల గోప్రతార (ఇప్పటి గుప్తార) శ్రీరామ నిర్యాణస్థలము. ఇచట గోప్రతార మహాదేవుఁడను శివలింగము కలదు. సరయూనదీతీరము. రామాయణ, ఉత్తర ౧౧౦ యందునను, స్కాందపురాణ అయోధ్య. ౬ అధ్యాయమున గుప్తహరి యని ప్రశంస కలదు.

ఉత్తర గోత్రము — నిధ్రువ గణము చూడుఁడు.

ఉత్తర గోత్రము — శండిల గణము చూడుఁడు.

ఉత్తరఘూర్జరము — అనర్తదేశము చూడుఁడు.

ఉత్తరఁజూచి ఎత్తరా గంప — అనగా ఉత్తరకార్తియందలి వర్షముల స్థితిం జూచి వర్షముల ఆశలేకుండిన సచ్చోటువిడచి ఎచటికైనను లేచిపోఁదగుననిభావము. ఆంధ్రలోకోక్తి.

ఉత్తరధ్రువ మహాసముద్రము — ఉత్తరధ్రువమునుండి దక్షిణమున కిరువదిమూఁడున్నర డిగ్రీల దూరము (ఆర్కిటిక్ సర్కిల్) దనుక వ్యాపించియున్న సముద్రభాగము. మూఁడున్నర మిలియనుల చతురపుమైళ్ల వైశాల్యము కలదనియు, అందు రెండుమిలియనుల చౌకపుమైళ్ల ప్రదేశము తేలుచుండుమంచుచేఁ గప్పఁబడినదియనియు నంచనావేయఁబడినది. ఇది ఇంచుమించు చుట్టు భూమిచే నావరింపఁబడినదియె. అట్లాంటిక్కు మహాసముద్రమునుండి దీనిలోనికి మూఁడుతావులందు జలసంబంధ మార్గములు కలవు. గ్రీన్లాండు, నార్వేల మధ్య నొకటియు, గ్రీన్లాండు, కనడాల నడుమనున్న బాఫిన్బె యొకటియు, బేరింగుజలసంధి యొకటియు, అట్లాంటిక్కు మహాంబుధితో దీనికింగల సంబంధ మార్గములుగాన, నీయుత్తరధ్రువ మహాసాగరమును ఒక గొప్ప భూగోళశాస్త్రవేత్త అట్లాంటిక్కు మహాసముద్రముయొక్క ఒక శాఖయగు సంయుక్తాగ్రగుడము (Gulf) అని వివరించియున్నాఁడు. అట్లే తలంచినచో నిది ప్రపంచమంతటిలోఁ బెద్దదియగు సంయుక్తాగ్రగుడమై యుండును.

ఈ సముద్రతీరములు కొంతవఱకు లోతు లేనివిగ నున్నవి. ఆ ప్రదేశములందు నోవాయాజెమ్లియా, స్పిట్స్బర్గెన్, ఫ్రాంజుజోసెఫ్ లాండు, వ్రాంజెల్ ద్వీపము, న్యూసైబేరియా ద్వీపము, అమెరికాకుం జెందిన ద్వీపసమూహము మొదలగు ద్వీపములు పెక్కుగలవు. నార్వే దేశపు హద్దులలో ఉత్తరాగ్రము (నార్తుకేపు) కలదు. దానిపై కింగుఓస్కారుకాలమ్ అనఁబడు తావున నొక స్తంభమును నిర్మించియున్నారు. అటనుండి ఉ వము వఱకేమియు నడుమ యడ్డములు లేవందురు. మఱియు నంతదనుక నిక్కాలమున పొగయోడలు మనుష్యులం గొనిపోవుచు తిరుగ వెచ్చుచుండును.

ఇతరసముద్రములవలె నిందలినీరంత యుప్పగా నుండక చౌకలుగా నుండును. నదీప్రవాహములు భూమినుండి కరగించి తెచ్చినయుప్పును సముద్రములోనికిం జేర్చుచుండును. సముద్రమునుండి సూర్యరశ్మి మంచినీటి నావిరిగ జేయును; కాన ఉప్పు అటులనే నిలవయుండునుగాననె సముద్రపు నీరుప్పగానుండెడిని. ఇట నటులగాక నదీప్రవాహములు మంచుకరగిన నీటినే ఈ సముద్రమునం జేర్చుచుంటయు, ఇట సూర్యరశ్మిచాలక నీరావిరైపోవుటకూడఁ జాలమియు నిందలి నీరుప్పగ

నుండదు. కొందఱు పరిశీలకులు పైపొర నీరు చొకలుగనుంట క్రిందిలోతులందు నీరుప్పుగ నుండుననుచున్నారు. ఉత్తరధ్రువముం జుట్టి నీరు ఘనీభవించిన మంచును, దానిచుట్టు నీటి యందుం దేలుచుండు మంచుగడ్డ (Iceberg) ల సమూహమును కలవు. ఇవియన్నియు గ్రీను లాండునందలి గ్లేసియరులనుండి విడఁబడి నీటం దేలుచుండునవిగఁ జెప్పుచున్నారు.

ఉత్తరదక్షిణ ధ్రువములందు సూర్యుని ఉత్తర దక్షిణాయనముల మేరకుఆరు నెలలో కేపగలుగను, ఆరు నెలలోకే రాత్రిగను ఉండును. అట్టి పగటి యందర్ధరాత్రమునసహా సూర్యునిం జూడనగును. ఆదృశ్యమును Midnight Sun అనియెదరు.

ఉత్తరధ్రువరేఖ (Arctic Circle)— ఉత్తరధ్రువరేఖ ఉత్తరధ్రువమునకు దక్షిణపు ప్రక్కగా భావింపఁబడినరేఖ. ఇది భూమధ్యరేఖనుండి ఉత్తరముగా నరువదియారున్నర డిగ్రీలదూరమున నుండునది. మఱియు నుత్తర ధ్రువమునుండి దక్షిణముగా నిరువదిమూడున్నర డిగ్రీలదూరమునందుండు సరిహద్దును దెలుపు రేఖ. ఈ రేఖ పటములందు భావింపఁబడి లిఖంపఁబడునదియె గాని, నిజముగ భూమిపైఁ గాన్పించునదికాదు.

ఉత్తరపంచనదములు — పంచనదములు చూడుఁడు.

ఉత్తరపథము — కాశ్మీరము, అఫ్ఘనుస్థానరాజ్యప్రాంతముల కీపేరుండినటులఁ గుశీరవ శాసనమునుండి తెలియుచున్నది. దీనింగూర్చి Journal of Asiatic Society of Bengal 17- P. 492-498 యందు వివరింపఁబడినది.

ఉత్తరపాంచాల దేశము — ఈదేశముగూర్చి సరిగా నేమియుం దెలియరాకున్నది. ఇప్పుడీదేశమును రోహిల్లండమని యనుచున్నారు. ఈ పేరు రోహిల్లా మహమ్మదీయులవలనఁ గల్గిన నవీననామముగ నుండనోపు. ఉత్తరపాంచాలమున కహిచ్ఛత్రపురము రాజధానియైయుండెను. అహియనిన పాము. ఇట పాము పడగయని భావము. ఛత్రమనిన గొడుగు. మహాభారత కాలమున ద్రోణాచార్యుఁ డడవి నొకచెట్టుక్రింద నిద్రించువాని కొకపాము పడగవిప్పి మోమున కెండతగులకుండ గొడుగువలె ఆచ్ఛాదము పట్టుచుండఁ గాంచి, అది మహారాజయోగలక్షణముగ నెంచి, నీవు భూపాలుఁడవగుదువని యాతనితో ననెననియు, ఆతండట్లె భూపాలుఁడాయెననియు, ఆతనిపేరు ఆది లేక అధిరాజనియు, దానినుండియె అహిచ్ఛత్రపురమనియు, నతనినుండి కొందఱు వాడినటుల అధిఛత్రపురమని పేరయ్యెననియు బలమగు ప్రతీతి యాదేశమునఁ గలదు.

ఇప్పటి బరెయిలీపురమునకుఁ బశ్చిమముగా నిరువదిమైళ్లదూరమునఁగల రామ్నగర్ అను గ్రామ పరిసరములనున్న పాటిదిబ్బల నహిచ్ఛత్రపురముండిన తావుగఁ బోల్చియున్నారు. ఒకప్పుడీపురమున కధిరాజకోట లేక అధికోటయని కూడ పేరుండెనట. ఇప్పుడట నొక పాడైన దుర్గము కలదు. అద్దానినధికోటయనుచున్నారు. క్రీ. వె. ౬౪౦ ప్రాంతముల చీనాయాత్రస్థుఁడగు హ్యూయనచ్యాంగు దర్శించినట్లు తన యాత్రా చరిత్రమున వ్రాసియున్నాఁడు. అందు కోటవెలుపల నాగహ్రదము (సరస్సు) కలదనియు, అట నొక నాగవంశస్థుఁడగు భూపతి తానుబౌద్ధుఁడై గొప్ప పడగవిప్పిన నాగమును, దాని నీడను బౌద్ధవిగ్రహమును ప్రతిష్ఠించెననియు, క్రీ. పూ. ౨౫౦ లో నశోకచక్రవర్తి అత్తావున నొక స్తూపమును నిర్మించి. అహిచ్ఛత్రస్తూపమని పేరిడెననియు వ్రాసెను. కోట గోడలు పడిపోవుచున్నవి. కొంచెము కొంచెము లోపములతో చతురస్రమైనది. ముప్పదిరెండు బురుజులుండెననియు, అవి ముప్పది యడుగుల యెత్తుగలవనియు, పశ్చిమ

దిశను 3౯ అడుగుల ఎత్తుండెననియు, ఉత్తరపు బురుజు (సాహెబు బురుజు) ౪౭ అడుగుల యెత్తనియుఁ దెలుచున్నది. ఈ దుర్గము నవీన నిర్మితమని తోఁచెడిని. కోటలోపల మూఁడుశివాలయముల పాడుదిబ్బలుండుటవలన మహమ్మదీయుల నాఁటికే యుండిన కోటయేమోనని తోఁపకపోదు. ఇందొకదిబ్బ ఉత్తరపుగోడకు సమీపమునందున్నది. ఇది భూమట్టముపై నరువదియడుగుల ఎత్తున నుంటయు, అటనుండిన గొప్ప శివదేవాలయమందలి శివలింగమునకు భీమేశ్వరుఁడను పేరుండెనని యచటివారు చెప్పుటయును జూఁడ నీ శివలింగము కొన్నిమైళ్లవఱకు గనుపడుచుండునట్లు నిర్మింపఁబడెనాయని తోఁచెడిని. ఆ శివలింగము ఎన్మిదియడుగుల యెత్తును, మూఁడున్నర యడుగుల అడ్డకొలతంగల్గియుండెనట. ఈ పాటి ప్రదేశము త్రవ్వఁబడిన తావులందిదేశపు భూపతుల పాతకాలపు నాణెము లనేకములు దొరకినవట. ఇంక నిట మిహిరవిహారము (బౌద్ధులది) పరేశనాథ విగ్రహము (జైనులది) మొదలగునవి పోల్చియున్నారు. క్రీ. వె. ౧౦౦౪ వఱకు అహిచ్ఛత్రపురము నివసింపఁబడుచుండెడిదట. మహమ్మదీయులు దండెత్తివచ్చిన యదనున వదలివేయఁబడినదట. దీనిని క్రీ. వె. ౧౭౬౦లో రోహిల్లాప్రభువగు ఆలీ మహమ్మదు చాలధనము వ్యయపర్చి కోటంబాగుచేయించినను వదలివేయవలసివచ్చెనట.

ఉత్తరపాంచాలమును వేనుచక్రవర్తి యేలినట్లు తెలుచున్నది. ఈ వేనుఁడు ఏలిననాఁటి సంగతులు మనకు సరిగా తెలియవుగాని యీతనింగూర్చి పురాణగాథలలోఁ జెప్పఁబడినసంగతి నించుక నిత్తరుణమున వివరించుట సమంజసము. స్వాయంభువువంశస్థుండగు తండ్రిపేరు అంగభూపతి. తల్లి పేరు సునీథ. ఈమె మృత్యుకుమార్తె యని చెప్పఁబడినది. కుమాళ్లు, పృథుచక్రవర్తియు, నిషాదుఁడు ననువారలు, పృథుచక్రవర్తి సుప్రసిద్ధుఁడు విష్ణుదేవుని ఏకవింశద్యవతారములలో నొక యవతారముగఁ జెప్పఁబడినవాఁడు. నిషాదుఁడు నిషాదజాతివారికి మూలపురుషుఁడు. ఈతని పాలననుండియె నిషధరాజ్యమని పేరుకల్గెనని తలంపఁబడుచున్నది. వేనుఁడు దుర్మార్గుఁడగు చక్రవర్తి. శాపోపహతుఁడై మృతినందెనని చెప్పఁబడినది. పృథుచక్రవర్తికి వేన్యుఁడని పేరుఁ గలదు. బహుశః ఆయనయు నీతనిదేశమునే పాలించియుండవోపు. వేనునికాలమున రాజధాని అహిచ్ఛత్రమని చెప్పఁజాలము. కాని భార్యపేరు కేతపీదేవి యని తెలియుట కాన వాళ్లు కలవు. సగటున వేనుచక్రవర్తి కేతపీదేవి యానవాళ్లు రోహిల్ఖండుసీమయం దంతటను గానవచ్చుచున్నవి. కొందఱు వేనుచక్రవర్తి రాజధాని పురము. రోహిల్ఖండు కుమాన్ రెయిల్వే కురియా స్టేషనుకు రెండుమైళ్లదూరముననున్న మతియనం బను గ్రామమునుండి కడుదూరము వ్యాపించియున్న పాటి యానవాళ్లప్రదేశమై యుండవోపునని తలంచుచున్నారు. కాని యిది యింకను పరిశీలనలకు లోనుగావలసియున్నది. ఈదేశపు పాడులందు దొరకిన నాణెములంబట్టి చూచిన నీదేశమును మిత్రవంశపుభూపతులు, కుషానులుకూడ పాలించియుండిరని తోఁచెడిని.

ఉత్తరబ్రిటీషు అమెరికా, నార్తువెస్టు టెరిటరీ — ఇది చాలగొప్ప విశాల ప్రదేశము. కెనడాదేశమునుండి ఉత్తరముగా నుత్తరధృవమువైపు చాలదూరము వ్యాపించియున్నది. కడు శీతలప్రదేశము. ఆర్కిటిక్కు-సముద్రప్రాంతము. దీని తొల్లింటిపేరు Hudson Bay Territory అని యుండెను. ఇప్పుడు North-West Territory అనఁ బరగుచున్నది. అది తూర్పునకు ఉత్తరమునకు ఇంచుక ఏటవాలు

గల సమతలప్రదేశమని చెప్పనొప్పును. ఇందనేక సరస్సులు కలవు. వీనిపై మంచు ఎన్మిదడుగుల వఱకు ఘనీభవించుచుండును.

ఈప్రదేశమున నుత్తరభాగములం దెస్కిమో జాతివారును, దక్షిణభాగములందు అమెరికన్ ఇండియన్ జాతులవారును ఆదిమనివాసులు. వీరు చేపలను బట్టుట, వేటాడుట వృత్తులుగాఁ గల్గినవారు. ఇటీవల కొందఱు ఐరోపాజాతులవారు బ్రిటీషు తెగవారు కాపురము కుదిరిరి. పూర్వము చర్మములు (Furs) వర్తకపుదినుసులై యుండెను. ఇంగ్లాండుదేశ మేలిన రెండవ ఛార్లెసుభూపతి పాలనమున హడ్సన్ బే కంపెనీ యను నొక వర్తకసంఘమేర్పడి ఇట చర్మములు కొని ఎగుమతి చేయుచుంటయెగాక, ఈ ప్రాంతముల రాజ్యపాలనయు నెరపుచుండెను. పిదప క్రీ. వె. ౧౮౬౯ లో పరిపాల నాధికారమును బ్రిటీషుప్రభుత్వమువారి కీసంఘమువారు వశపర్చిరి. పిదప గొప్ప బంగారుగనులు అలాస్కా సమీపమున యూకాన్ నదీతీరములందు క్లోండైకు ప్రాంతముల దొరకుటం జేసి కొంతమార్పును, అభివృద్ధినిగల్గించినది. ఇప్పు డీప్రాంతసీమల పరిపాలన నెరపుట కొక గవర్నరును బ్రిటీషుప్రభుత్వమువారు నియమించుచుందురు. దీని కుత్తరమున పోలారుప్రదేశమునం దారునెలలు రాత్రియు, ఆరునెలలు పగలును గల్గియుండును. పరిపాలనా కార్యస్థానములు డాసన్ (Dawson City)అను తావున నిర్మించిరి. ఇది యూకాన్‌నది క్లోండికానదుల సంగమము దరిని చక్కనిపురమై తనరారుచున్నది.

ఈ సీమలు వ్యవసాయమున కనర్హము లని చెప్పఁదగియున్నను గోధుమలు, బార్లీ ధాన్యము, బంగాళాదుంపలు అనుకూల పరిస్థితులుగల ప్రదేశముల నాటి పైరు చేయుచున్నారు. ఈప్రాంతముల కస్తూరి ఎద్దులు కలవు. వాటియందు (వార్ధక్యమున) కస్తూరి మృగములందువలెనే కస్తూరి దొరకుచుండును. (కనడా దేశము చూడుఁడు).

ఉత్తరమద్రదేశము — పురాణప్రసిద్ధమగు మద్రశబ్దము, మదయై రానురాను మాదయై కడకు "మేడియా" గా మారినదని తలంపఁబడుచున్నది. మేడియా తొల్లింటి యార్య సంతతివారగు పారశీకుల నివాసభూమి యని యెఱుంగునది. దేవతాపక్షవలంబులగు నార్యుల నుండి వేఱైన రాక్షసపక్షావలంబులగు తొల్లింటి కాలపు టార్యులు పారశీకు లనఁబడుచున్నారు.

ఉత్తరవిదేహదేశము — ఈదేశము నేపాళదేశమందలి దక్షిణప్రాంతమని తలంపఁబడుచున్నది. ఆకాలమున దీనికి రాజధానియగు గంధవతీపురముండిన ప్రదేశపు పరిసరదేశము. ఇది విదేహా (మిథిల) దేశమున కుత్తరముగనున్న దేశభాగము. విదేహామునకు దక్షిణ విదేహాదేశమనియు, దీని కుత్తరవిదేహా మనియు పేరులు గల్గి యుండనోపు. ఆదియందు విదేహుఁడను భూపతి రెండు దేశముల నేకముగ నేలుకతమున నంతకుచు విదేహా దేశమని పేరు గల్గియుండుననియు, పిదప విభాగమై ఉత్తరభాగమున కుత్తరవిదేహామనియు, దక్షిణభాగమునకు దక్షిణవిదేహామనియు పేర్లు గల్గియుండుననియు, కాలానుగతముగ నుత్తర విదేహాము నేపాళముచే నాక్రమింపఁబడి యుండుటఁ జేరిపోయి పేరు మాసియుండును. పిదప దక్షిణ విదేహామె, విదేహాదేశమని వాడుక నందియుండు ననియు, మిథిలయను పేరు కారణాంతరమున గల్గియుండుననియు తలంపఁబడుచున్నది.

ఉత్తరాగమములు — ఆగమములు చూడుఁడు.

ఉత్తరాగ్రము — నార్తుకేప్ అగ్రము చూడుఁడు. ఉత్తరధ్రువమహాసముద్రము చూడుఁడు.

ఉత్తరాభాద్ర నక్షత్రము — ఇది భద్రానక్షత్రమునందలి యుత్తరభాగము. పూర్వోత్తర భాగములుకలసి, భద్రానక్షత్రము మంచపుకోళ్లను బోలి నాల్గు నక్షత్రముల కూడికగాఁ గన్పట్టును. దీనికింకను అహిర్బుధ్న్య యనియు, ఉత్తరాభాద్రక మనియు, నిశాముఖ మనియు పర్యాయనామములు కలవు. ఉత్తరాభాద్రకు అహిర్బుధ్నుఁ డధిదేవత, మనుష్యగణము, ఊర్ధ్వముఖము, దండాకారము పుంస్వభావనక్షత్రము, గోవు, గుడ్లగూబ, పిచుమందవృక్షము, ఈ నక్షత్ర సంబంధములనియు, ప్రవేశించిన ఇరువది నాల్గు ఘడియలపై త్యాజ్యమ (విషఘటికలు) నియు, నలువది ఘటికలపై నమృతమనియు, ఇది స్థిరస్వభావనక్షత్రమనియుం జెప్పఁబడినది. (పూర్వాభాద్ర నక్షత్రము, చూడుఁడు)

ఉత్తరాయణము — అయనములు చూడుఁడు. భూచలనము చూడుఁడు.

ఉత్తరాషాఢ నక్షత్రము - ఇది ఆషాఢ నక్షత్రము యొక్క ఉత్తరభాగము. పూర్వాషాఢ ఉత్తరాషాఢలు కలసి యాకసము నందొక చౌకమువలె నాల్గునక్షత్రముల కూడిక గోచరించును. దీనికింకను విశ్వమనుపర్యాయ నామము వాడియున్నారు. దీనికి విశ్వదేవతలు అధిదేవత, మనుష్యగణము, ఊర్ధ్వముఖము, స్త్రీస్వభావము, శయ్యాకారనక్షత్రము ముంగిస, కోకిలపక్షి, పేరుపనసచెట్టు ఈనక్షత్ర సంబంధము లనియు, ప్రవేశించిన ఇరువది ఘడియలపై త్యాజ్యమ (విషఘటికల) నియు, ఇరువదినాల్గు ఘడియలపై నమృతఘడియలనియు, స్థిరస్వభావ నక్షత్రమనియుం జెప్పఁబడినది. (పూర్వాషాఢ నక్షత్రము చూడుఁడు).

ఉత్తరుఁడు — మత్స్యభూపతియగు విరట్రాజపుత్రుఁడు. క్షత్రియున కుండదగిన ధైర్యస్థైర్యములు లేనివాఁడు. చెలెలు ఉత్తర. ఈమె అభిమన్యుని భార్య. (ఉత్తరకుమార ప్రజ్ఞలు చూడుఁడు).

ఉత్తరేణిచెట్టు — లా. Achyranthes aspera లేక Achyranthes bidentata. ఆంగ్ల. Prickly-chaff flower tree. సం. అపామార్గ, ఖరమంజరీ, మయూరక, అనియందురు. దీనిని వైద్యులు పలువిధముల వాడుచున్నారు. సమూలరసము లేక కషాయము- త్రిదోషములను హరించును. జిహ్వాదోషముబాపును, పైత్యమునడంచును. విరేచనముజేయును. మూత్రము వెడలించును. పుప్పిపంటిబాధ నివారించును ఉబ్బులుతగ్గును. ఉదరరోగములు శమించును. కందిరీగలు, తేనెటీగలు కరచినబాధ నివారించును. ఉత్తరేణి విత్తులలోని బియ్యము కాయసిద్ధికరమని చెప్పబడినది. పుంస్త్వమునడంచి శరీరపుష్టి గల్గించును. వెర్రికుక్కవిషము (Hydrophobia) హరించును. విషహరమై మంటతగ్గించును. పూత వెన్ననూనెముద్ద పట్టించిన సర్ప, వృశ్చికాదుల విషముల నడంచి బాధ శమింపఁజేయును.

ఉత్తరేణి సమూలము భస్మమొనర్చిన నది వ్రణములు మాన్పుననియు, కర్ణరోగముల మాన్పుననియు, మఱియు నుత్తరేణి చూర్ణము ఉబ్బరోగము, రక్తగ్రహణి నివారించుననియు, మూత్రమువెడలించి, ఇంచుక బలకరమగుననియుఁ జెప్పఁబడినది. ఆకునందు చలిజ్వరము, వరుసజ్వరములను రాకుండనాపు గుణముగలదనియుం జెప్పఁబడినది.

ఉత్పద్యన్తే ప్రలీయన్తే దరిద్రాణాం మనోరథాః — దరిద్రులుయొక్క మనోరథము (కోర్కెలు) లెట్లుజనించుచుండునో, అట్లే నశించు

చుండునని భావము. ఇది సంస్కృత భాషయం దలి లోకోక్తి.

ఉత్పన్నైకాదశి — మార్గశిర బహుళ ఏకాదశి. ఉత్పన్నగమయుని భార్యయని యెఱుం గునది. ఆ సతీమతల్లి పేరంబరగు పర్వదినము. కార్తీక మార్గశిర మాసములయొక్క ఉభయ పక్షములందలి నాల్గు ఏకాదశి తిథులందు శుక్ల, కృష్ణైకాదశీ వ్రతమాచరించుదురు. ఇటుల వ్రత దినములుగనైనది. (పండుగలు చూడుఁడు.)

ఉత్పలావతీదేవి – భర్త సురాష్ట్రుఁడు. కుమారుఁడు తామసమనువు. సురాష్ట్రునకు ప్రియవ్రతుఁడనియుం బేరుండెనని తెలియుచు న్నది. ఉత్పలావతీదేవికి కారణాంతరమున శాపము గల్గి మృగరూపధారిణియై భర్తయగు సురాష్ట్రుని స్పర్శమున గర్భము ధరించినదని చెప్పఁబడినది.

ఉత్పలావతీనది — దీని నిప్పుడు వైపార్ అనుచున్నారు. అరవదేశమున తిరునె ల్వేలిజిల్లాలోనున్నది. దీనిప్రశంసమహాభారతము భీష్మపర్వము ౯ అధ్యాయముననను, వామన పురాణము ౧౩ అధ్యాయముననను ఉత్పలావతీనది పేర్కొనంబడినది. కాని, ఇది యేనదియో యని పెక్కండ్రు సంశయించుచున్నారు.

ఉత్పలారణ్యము — కాన్పూరునకుం బదునాల్గుమైళ్లదూరమునం దున్న బ్రహ్మావర్తము (బిఠూర్) కడనున్న వాల్మీకాశ్రమప్రాంతారణ్య మునకుఁ బేరు. (నవారణ్యములు చూడుఁడు).

ఉత్పలావతీపురము – (పుష్కలావతీ) గాంధారదేశము చూడుఁడు. ఇప్పుడు కేలీ యనం బడు తావు.

ఉత్సంగహస్తము — హస్తాభినయమును చూడుఁడు. భరతశాస్త్రము చూడుఁడు.

ఉత్సరిగోత్రము — కుశిక గణము చూడుఁడు.

ఉత్తానపాదుఁడు — (మహారాజు) తండ్రి స్వాయంభువమనువు. తల్లి శతరూపాదేవి. ఈతఁడు రెండవపుత్త్రుఁడు. ఈతనికి సునీతి, సురుచి యను పేళ్లుగల యిర్వురు భార్యలు. పుత్త్రులు సునీతివలన ధృవుఁడును, సురుచివలన ఉత్తముఁడును కల్గిరి. ఈయన రాజధాని బ్రహ్మా వర్తపురము (ఇప్పటి బిఠూర్) గా పోల్చఁబడి నది సంయుక్తరాష్ట్రములలో కాన్పూరున కనతి దూరమునందున్నది.

ఉత్తానబర్హి — మరీచి సంతతి. సూర్య వంశ క్షత్రియుఁడు. తండ్రి శర్యాతి. పితామ హుఁడు వైవస్వతమనువు. సోదరులు అనర్తుఁడు, భూరిసేనుఁడు, సుకన్యకయనువారు.

ఉత్మాన్‌రాజవంశము — ఉస్మాన్ లేక ఉత్మాన్ రాజవంశము చూడుఁడు.

ఉత్రాక్షగోత్రము — ధనంజయ గణము చూడుఁడు.

ఉత్తీర్ణేచ జలేపారే నౌకాయాం కింప్రయోజనమ్ — ఏరు దాటిన పిదప నావతో నేమిప్రయోజనమున్నది? లేదనిభావము. ఇది సంస్కృతలోకోక్తి.

ఉదకమండలము — దక్షిణదేశము నందున్న సుప్రసిద్ధసమశీతోష్ణప్రదేశము. చెన్నపురి ప్రభుత్వమువారి వేసవి నివాసస్థానము. దీని నాంగ్లులు Queen of Hill Stations అనియె దరు. పశ్చిమకొండలయందు నీలగిరి యనఁబడు పర్వతముపైనున్న తావు. సముద్రపు నీటిమట్ట ముపై ౭,౫౦౦ అడుగుల ఎత్తు. ఎక్కువ చల్లని గాలి, వాతావరణము చాల పరిశుభ్రముగా నుండును. సగటున కొంపరేచరు (ఫారిన్హైటు థెర్మామీటరు) ౫౭–33 డిగ్రీలుండును. ౬౧–౬౬ డిగ్రీలకధికముగాదు. ౫౭–33 డిగ్రీలకు తగ్గదు. జూన్ మాసపు మధ్యభాగమున నైఋతి

మాన్సూను వర్షములు ప్రారంభమగు , తావు. రెండునెలలు వర్షించును. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలందు గాలి చాల పొడిగానుండును. చెట్లు చేమలు ఉదకమండలమున చక్కగాఁ బెరుగును. తోటలధికముగాఁ గలవు. బాటలు విశాలమైనవి. పట్టణమంతయు నుద్యానవనము వలెనే తోచెడిని. ఉదకమండలముంజుట్టియున్న దృశ్యము తమదేశమునుబోలునని ఆంగ్లులనెదరు. బోటానికల్ గార్డెన్సునందు వింతవింతచెట్లుకలవు.

ఉదకము (Water) — జలము. ఉదకము ఉప్పునీరనియు, తీయని నీరనియు ద్వివిధము. సముద్రము సర్వసాధారణముగ ఉప్పునీరు. నదులు ప్రవహించుతరి, తమతోఁ గొనితెచ్చిన భూమియం దలి లవణమును సముద్రమునవిడచి, ఉదకములు సూర్యుని వేడికి ఆకసమున కేగుచుండును. ఉప్పు సముద్రముననే నిలచియుండును. ఇటుల తరతరము లుగ, కాలములకొలది సముద్రమున జేరిన యుప్పువలన, సముద్రపునీరు సాధారణముగ నుప్పగనే యుండును. సూర్యరశ్మి తగిలి ఆవిరి కాకయు, నదీజలముల సంబంధము దూరముగ నుంటయుంగల ఉత్తర, దక్షిణ ధృవముల నీరంత యుప్పగా నుండక చౌకలుగా నుండును.

వర్షమున గురియు నది మంచినీరె. ఉప్పునీరు మహాసముద్రములుగను, సముద్రాఖాతసంయుక్తా గ్రగుడాది పలురూపముల దనరెడిని. మంచినీరు నది సరోవర కూప జలపాత జలబుద్బుదాదిరూప ముల దనరెడిని. జలములంగూర్చి ఉదకము దాని రూపములును, Sea portions ను చూడుఁడు.

ఉదకము దాని రూపములు — పంచభూతములలో రెండవదియగు నుదకము ఘనరూపము, ద్రవరూపము, వాయురూపము నను మూడురూపములుగ నుండునని తలంప బడుచున్నది. ఇందింకను భేదములుగల్గి పగ టున పదిరూపములై తనరెడిని.

ఘనరూపము (Solid form) మంచుగడ్డ మొదలగు గట్టిపడిన ఉదకముయొక్క రూపము గను, ద్రవరూపము (Liquid form) ఉదక రూపముగను, వాయురూపము (Gas form) నీటి ఆవిరిగను ఉండెడిని. అందు ఘనరూపము ౧. Ice, ౨. Hail, 3. Snow అని మూడు రూపములు గలది. ద్రవరూపము ఉదకమె. ఇది ప్రవహించదగిన ౧. ఉదకరూపముగను, ౨. మేఘరూపముగను, 3. Mist, ౪. Fog, ౫. Hoar Frost అనంబడు నయిదు రూప ములు గలది. ఇంక మూడవది యగు వాయు రూపము. ౧. ఆవిరి (Vapour,) ౨. Dew అనంబడు రెండు రూపములు గలది.

౧. Ice- ఇది భూమినుండి ఆకాశమువైపు చాల నెత్తగు ప్రదేశములనుండి శీతలమువలన నటకేగిన నీటిఆవిరినుండి ఏర్పడిన మేఘములందలి చిన్నచిన్న జలకణములు గట్టిపడి (ఘనీభవించి) మంచు యొక్క చిన్నచిన్న కణములై యుండును. ఇవి సిమ్లా మొదలగు ఎత్తుగనుండు శీతలప్రదేశ ముల వర్షముగ నొక్కొక్కప్పుడు వర్షించుటయుం గలదు. మరియు నీ ఐస్‌ను.గట్టిపడిన పెద్దపెద్ద పలకలుగ (Blocks) యంత్రసాహాయ్యమున జేయగలము. దీనిని పగులగొట్టి వేసవికాలమున (Artificial Ice) చల్లగ నుండుటకు Aerated Waters నందుంచి కరగించి త్రాగుదురు.

౨. Hail- ఒకప్పుడు భూమినుండి ఎగుర గొట్టఁబడిన బుగ్గియొక్క త్రసరేణువులు (బుగ్గి యొక్క పరమాణువులు) (Minute particles of dust) చుట్టును ఆకసమునుండి నేలకుం దిగుచున్న Ice particles చుట్టుకొని శీతలము వలన గట్టిపడి చిన్నచిన్న గట్టిముక్కలవలె నేలం

బడును. వీనిని వడగండ్లు (Hail stones) అనెదరు. కాని వడగండ్లు గట్టిపడిన వర్షబిందువులు కానేరవు.

3. Snow- ఐస్‌యొక్క పరమాణువుల సముదాయము, శీతలముయొక్కపనిగా దగ్గర చేరి ఒకటి నొకటి హత్తుకొనియును కలసిపోక, పెద్దపెద్దవిగూడ నగుచు, భూమియొక్క ఎత్తగు ప్రదేశములను, అతిశీతలప్రదేశములను పడియుండునది. దీనికిని యంత్రసాహాయ్యమున చేయబడిన Ice blocks కును గల ముఖ్యభేదము, Snow వసులుగానుండి Ice particles వేఱ్వేఱుగ దోచుచున్నను ఒకటికొకటి దగ్గరగానుండి హత్తుకొనుచు, బురదవలె మెత్తగ నుండుటయు, చేయబడిన Ice blocks నందు, Ice కలిసిపోయి, గట్టిబడి (ఘనీభవించి) రాయివలె కఠినమై యుండుటయు నని యెఱుఁగునది.

ఒకప్పుడు Snow పొరలు పొరలుగ నొకటిపై నొకటి పడఁతరి, పైపొరలయొక్క బరువువలన క్రిందిపొరలు నొక్కబడియు, అదుమబడియు (Hard pressed) గట్టిబడి కఠినమై యంత్రసాహాయ్యమున చేయబడిన Ice blocks వంటి కఠినతం గల్గినవగును. దీనిని Solid Ice అందురు. ఇంక మేఘములు ఐస్‌గను, స్నోగను మారగల శీతలప్రదేశము, భూమియొక్క వేఱ్వేఱు ఎత్తుప్రదేశములుగ నుండును. దీనికి Snow line అనెదరు. ఈ హద్దునుండి పై ప్రదేశముల వేసవికాలపు ఎండవేడిమికూడ, ఇచటి Snow ను గాని, Ice ను గాని కరగించి నీరుగ మార్చదగు బలము చాలనిదిగనుండును. భూమియొక్క ఉత్తర, దక్షిణ ధృవ ప్రదేశముల (North and South Frigid Zones) నీ Snow line సముద్రపునీటి మట్టముం దాకి, యటనుండియె ప్రారంభమగుచు. అటనుండి భూమధ్యరేఖ (Equator) వైపు ఏగుతరి, ఉష్ణప్రదేశములలోని కేగుచో సముద్రపు నీటిమట్టముపైనుండి ౧౩,౫౦౦ అడుగుల ఎత్తునుండి ౧౯,౦౦౦ వేల అడుగుల ఎత్తున కెక్కియుండును. భూమధ్యరేఖ ప్రాంతముల సముద్రపు నీటిమట్టముపై పందొమ్మిదివేల అడుగుల ఎత్తున గాని, మేఘములు Snow కరగిన, శీతల ముండనేరదు. అనగా నంత ఎత్తుగల పర్వతములుండెనేని, అట Snow line ప్రారంభమగుట గాననగును.

ఇటుల ఐస్, హెయిల్, స్నో మూడును ఉదకముయొక్క (గట్టిపడిన) ఘనరూపములుగా నెఱుఁగునది. పిదప నుదకముయొక్క ద్రవరూపము వివరింపఁబడును. ఇది రైదు రూపభేదములుగలది. దీని నాంగ్లమున Liquid form అనెదరు.

౧. ఉదకరూపము- ఇది ఎల్లరకు సర్వసాధారణముగ సముద్రములందు, నదులందుఁ గానఁబడు రూపము. ప్రవహించుటకు వీలగునంత పలచనగా నుండునది. ఉదకమునందలి శీతోష్ణ స్థితి మహా వాయుమండలము నందలి శీతోష్ణస్థితి ననుసరించి దానికన్న కొంతయెక్కువగ నుండును. ఏలనన ఉదకలక్షణము శీతము. ఉదకము ద్రవరూపమున ఉదకముగనే యున్నను, ఘనరూపమున మంచుగనున్నను, వాయురూపమున ఆవిరియై యున్నను బరువొకేరీతిం దూగును. ఒకప్పుడు ఉదకమును, దానియొక్క యావిరియు, దానితో చేయఁబడిన మంచుగడ్డయుఁ గూడ నొకటియే యుండెడిని. ఉదకమునకు వేఱె విరుద్ధ పదార్థమని సర్వసాధారణముగ నెల్లరచే తలంపఁబడుచున్నది. కాని, ఆర్యుల వేదమునందు. 'సృష్టియందాదిని ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః (సంభూతా)' అని చెప్పఁబడినది. అనగా

తొలుత ఆకాశమును, ఆకాశమునుండి అగ్నియు, అగ్నినుండి ఉదకమును, కల్గినవని చెప్పఁబడినది. ఇందువలన ఉదకమున కగ్ని మాతృస్థానమని తేలును. ఇంక నీయుదకమున కగ్నితో సంబంధముగల్గుతరి సంభవించు పరిస్థితులను వివరింతుము. ఒకపౌను మంచును థర్మామీటరుతో పరీక్షించిన ముప్పదిరెండు డిగ్రీల వేడి (32°F.) యందుంట గానవచ్చును. ఆమంచును మహావాయు మండలియందు మూయక యుంచితిమేని క్రమముగ మెల్లగ కరగి ఉదకమగును. ఇట్లుకరగి యుదకముగ మారుటకు బహిర్వాయుమండలి యందున్న వేడిని తొంబది డిగ్రీలవఱకు (90°F) మంచు గ్రహించుకొనును. ఇట్లు గ్రహింపఁబడిన వేడి ఘనీభవింప చేయంగల శీతలము (Freezing Point) నుండి ఉడుకునట్లు చేయుంగల వేడి (Boiling Point)వఱకుంగల వేడిలో సగమని (Half way between freezing point and boiling point) మనస్సునందుంచుకొనవలయును. ఇంతవేడి గ్రహించుకొని ఐస్ ఉదకముగ మారినదైనను, ఆయుదకమును మనము Thermometer తో పరీక్షింతుమేని పూర్వమువలె ముప్పదిరెండు డిగ్రీల (32°F.) వేడినే చూపించును. తక్కినవేడిని తనయందణచి కొనియుండునని భావము. అట్టివేడిని Latent Heat అని వాడెదరు. అనీటిం దిరుగ మంచు గడ్డగ (Ice block) మార్చినచో నందుండిన వేడి తప్పించుకొని బయటపడి తిరుగ మామూలు (Sensible Heat or Specific Heat) వేడిగమారును. ఉదకమునకు వేడింగూర్చి వెచ్చజేయుటకు తక్కిన ఇతరపదార్థములను, వెచ్చజేయుటకు వలయు వేడికన్న నెక్కువ పరిమాణముగల వేడి కావలయును. వేడియొక్క పరిమాణమును కొలచుటకు పాదరస ముపయోగపడును. ఫలసన పాదరసమునకు వేడితో సంబంధముకలుగగనే పైకి యెక్కు లక్షణము దానికిగలదు. కాన థర్మామీటరు నందు పాదరసముంబోసి దానిని వేడికడ నిడి, అందలి పాదరసము పైకిలేచుటనుండి ఇన్ని డిగ్రీల వేడి యని గ్రహింప గలుగుచున్నాము. ఇట్లు ఒక పౌను పాదరసమును ముప్పది డిగ్రీల వఱకు ఎత్తగల వేడితో ఒకపౌను ఉదకము ఒకడిగ్రీ ఎక్కువ వేడిగలదగును. అనగా పాదరసమును వేడిచేయుగల వేడియొక్క పరిమాణమునకు ముప్పదిరెట్లెక్కువ పరిమాణము గలవేడిచేఁగాని నీరు వెచ్చబడదని భావము.

ఇందువలన నొకపౌను ఉదకమునకు ఒకడిగ్రీ వెచ్చదనముం గల్గించనోపిన వేడి, ఒకపౌను పాదరసమునకు ముప్పది డిగ్రీల వెచ్చదనముం గల్గించనోపునని తేలుచున్నది. పాదరసము కన్న ఉదకమునకు ముప్పదిరెట్ల వేడి అధికముగ గావలయును. ఇది Specific Heat అని యెఱుంగునది.

పాదరసము చాల తక్కువవేడింగ్రైకొనునదని ఇందువలన గ్రహింపనగును. దీనిని కొలచుట యందుపయోగింతుముగాన దీనిందొలుత వివరింపనయ్యెంగాని, ఇతరపదార్థములతో పోల్చి చెప్పనెడ నుదకమునకు నాల్గురెట్లు వేడి యెక్కువ గావలయునని యెఱుంగునది. 5.36 పౌనుల ఉదకము ఘనీభవించుస్థితి (Freezing Point) నుండి, ఉడుకుస్థితి (Boiling Point) కిం జేరుటకు ఎంతవేడికావలయునో అంతవేడితో ఉదకము ఆవిరిగా మారును. తిరుగ ఆవిరి మంచు గడ్డయగునేని దానియందు Latent గా నడగి యుండిన వేడియంతయు బయటంబడి Sensible Heat అగును.

ఇందు వేఱొక చిత్రము గలదు. నీరు ఆవిరి యగుటతో శీతలమును, నీరు ఘనీభవించి మంచు గడ్డయగుటతో వేడియును, చుట్టుపట్ల ప్రదేశము

లకును భూమికింగూడ గలుగును. ఒక Porous పాత్రయగు మట్టికుండయందు నీరుపోసి, వేడిగ నుండు గాలిగల ఎండతగులక వేడిమాత్రము తగులునట్లు నీడయందుంచినచో కుండ ప్రక్కల గుండా పైకి చిమ్ముచున్న (Ooze out) చెమ్మ నీరా వేడిగల వాతావరణమునందావిరియగుచుండ లోని నీరు చల్లబడియుండును. నీటికి తిన్నగా ఎండ తగులునేని, నీరు వేడెక్కుంగాన నీపని జరుగుటకు వీలుండదు. దీనివలన పై సంగతి ఋజువుకాగలదు.

౨. మేఘము - (Cloud) ప్రపంచమందలి జలనిలయములనుండి సూర్యరశ్మిచేగాని, వేడి గాడుపులచేగాని, ఇంక వేఱ్వేఱు కారణములచేం గాని నీరు ఆవిరియై వేడిగలదియై తేలికయగుట నాకసమువైపు పైకివెడలిపోవును. నిజముగ నీటి ఆవిరి కండ్లకగుపడని చిన్న ఆవిరికణములైనను పైకిపోయినకొలఁది గాలియందుండుతరి గాలికిం గల్గిన చల్లదనమువలన ఆవిరియణువులు ఒకటి కొకటిహత్తుకొని దరిజేరి కొంచెము దట్టమగుట వలన చిన్నచిన్న ఉదకకణములుగ నేర్పడియు నతితేలికయగుట గాలియందుఁ దేలుచుండుంగాన బరువుగానుండమి క్రిందికి బడజాలకుండును. దీనికిం గొంతరూపముగల్గి కండ్లకు గన్పింపనారంభిం చును. వాయుప్రవాహమెటనుండి యెటువీచిన టు గొట్టుకొనిపోవుచు ఆకసమున దేలుచుం డును. వానికి మేఘములనిపేరు. మేఘములు నిజముగ అతిసూక్ష్మములగు ఉదకకణముల సముదాయమేగాని యావిరిగాదు గాన ద్రవ రూపమగు ఉదకములజాతియందే చేర్చంబడినది. Mr. Tyndal అను ప్రసిద్ధుండగు శాస్త్రపండి తుడు మేఘములను Water dust అనివచించి యున్నాఁడు. మేఘములు వర్షాకాలము సమీ పించుకతన గల్గెడి శీతలవాతావరణమున కలసి పెద్దవగు జలకణములై బరువగుట నేలపయిం బడును. దీనినే వర్షమందుము.

౩. Mist- మేఘము కొండప్రక్కలంగాని, భూమిపైఁగాని జేరియుండుతరి మిస్టు అనం బడును. ఇది మేఘముకన్న చాల పలుచనదై యుండును. సముద్రతీరప్రాంతములను, నదీతీర ములను పెద్దపెద్ద సరస్సులయొక్క తీరములందు నను Mist కూడుచుండును. సమశీతోష్ణమగు ప్రాంతముల నీ Mist కూడుంగాని వేడి అధిక మగు తావులంజేరదు. కొండలపై కొంత వేడి తగ్గియుండుంగాన అట Mist జేరుటగాననగును.

౪. Fog-mist ను, Fog ను ఒకటియె నని మున్ను వివరింపఁబడియెను. Fog దళసరిగా నుండును. ఇది ఎక్కువ భాగము, బుగ్గి మొద లగు అన్యపదార్థముల నాశ్రయించి, వానిం జుట్టుకొని యుండెడిని. యంత్రకర్మాగారములు (Factories) విస్తారముగ నుండు తావులందు ఆకసమున వాయుమండలిలోఁ దేలుచున్న బుగ్గి (Dust) కణములం జుట్టుకొని, దట్టమై Frost సూర్యరశ్మిం జొరనీయని దట్టము గలదియై, ఆకసము నావరించియుండుటయు పిదప ఎండవేడి మికి తిరుగ నందలి జలకణము లావిరియై, ఎగిరి పోవుటయు చూడనగును.

౫. Hoar frost- నీటియావిరి భూమినుండి ఎక్కువదూరము పై కేగకుండగనే, వాతావరణ మతి శీతలమై భూమి చల్లబడుట, ఆవిరి నాక ర్షించును. శీతలమె యుండెనేని ఆ యావిరి కణములు చిన్న చిన్న జలకణములై భూమియం దున్న గడ్డిపైనను చిన్నచిన్న చెట్లఆకులపైనను, చిన్న ముత్యములో యనునట్లు జలబిందువులు చిన్నవిగా గాననగుచుండును. ఇది తరుచు ఉదయ మున సంభవించును. దీనికిని Dew కును గల భేదము, ఇది ఉదకకణములుగ నుండుటయు, Dew బలఁపడిన యావిరి మంచురూపమునునుంట యునని ఎరుంగునది. Hoar-frost దట్టముగను,

జలకణములుగను గాననగును. Dew అట్లు గానరాక, పలుచనగ మంచుమాత్రమై యుండి యాకులపైనను, గడ్డిమొక్కలపైనను నిల్వయుండి ఎండవేడిమికి ఎగిరిపోవును. ఇటుల నీయుదకము మేఘము, Mist, Fog, Hoar Frost అనం బడు నైదును ఉదకముయొక్క ద్రవరూపములుగ నెఱుంగునది.

ఇంక నుదకముయొక్క వాయురూపము రెండు తెఱంగులు. ౧. ఆవిరి- ఉదకమునకు వేడిసంబంధము గల్గిన నావిరి (Vapour) గ మారెడిని. సముద్రజలములు, నదీజలములు, సరస్సులందలి జలములేగాక, భూమియందుండు చెమ్మయు సూర్యరస్మి కావిరియై గాలియందు తేలుచు పైకెగసి, మేఘములు మొదలగు పెక్కురూపములుగ మారును. ఎట్టి వాతావరణమునన్నైనను నీరు వేడికి నావిరియగునని కనిపెట్టంబడినది. వాతావరణము (Atmosphere) పొడిగా నుండెడిని. నీ రతి త్వరితముగ నావిరియగునని కనిపెట్టఁబడినది. గాలియందు సదా కొద్దిగనో, హెచ్చుగనో ఆవిరి యుండకపోదు. వాతావరణమున వేడి గాలివీచుతరి, అతి త్వరితముగ నీ రావిరియగు చుండుకతన వాతావరణమున (గాలియందు) ఆవిరి విస్తారముగ నుండెడిని. ఒక గ్లాసు నందొక మంచు ముక్క (Ice) నిడి చూచు చుంటిమేని ఆ శీతలము చుట్టుపట్లనుండు గాలినుండి యందలి యావిరి నాకర్షించును. ఆయావిరియు నాగ్లాసువెలుపలి ప్రక్కను ఆవిరి రూపముకన్న కొంచెము దట్టముగ జేరియుంట గానవచ్చెడిని. నీటియావిరి బలముగలది. యంత్రములంగూడ దీనిచే నడపుదురు.

౨. Dew- నీటియావిరి భూమినుండి ఎక్కువ దూరము పైకేగకుండగనే వాతావరణము శీతలమై భూమి చల్లఁబడునేని ఆచల్లదనము గాలియందలి నీటియావిరినాకర్షించును. ఆకర్షింపబడిన ఆవిరి భూమిపైఁజేరి పచ్చగడ్డిపైనను యాకులపైనను మంచువలె నిలచి పలుచనగ గాననగును. దీనికి Dew అనిపేరు.

ఒక గ్లాసునందొక మంచుముక్క నిడి చూచుచుంటిమేని లోనిశీతలము చుట్టుపట్లనుండు గాలినుండి యావిరినాకర్షించును. ఆవిరియు గ్లాసువెలుపలిప్రక్కను కొంచెముబలపడి దట్టముగనో, పలుచగనో చేరియుంట గాననగును. ఇది Dew భూమిపై జేరుటంబోలిన పనియే. ఇటుల ఉదకము పదివిధముల రూపములు గలదియని తెలుచున్నది. (జలము దాని రూపములు చూడుఁడు).

ఉదక్సేనుఁడు — విష్వక్సేనుని కుమారుఁడు. బృహదిషుని వంశస్థుఁడు.

ఉదఖండపురము — ఇప్పటి ఛింద్. ఉండనియు కొందఱనుచున్నారు. గాంధారదేశము చూడుఁడు.

ఉదఙ్కుఁడు — ఋషి. గురువులు పైలుఁడును, వేదుఁడును. ఈతఁడొకతరి పౌష్య మహారాజు భార్య కుండలము తన గురుపత్నికీయ నియమింపఁబడి కొంపోవుచో మధ్యమార్గమున తక్షకుఁడను నాగుఁడు అందుండు మణులకై యీతని వెరపించి దానినపహరింపఁ గల్గియుండ, ఎట్లెట్లో దానిందిరుగ సంపాదించుకొని గొంపోయి గురుపత్నికర్పించి, వారికడ సెలవుగైకొని జనమేజయమహారాజుకడకేగి, అతని తండ్రి పరీక్షిత్తునకు పామువలన గల్గిన మృతికి ప్రతిహతముగ సర్పయాగమొనర్ప ప్రోత్సహించి, సర్పకులనాశనమునకై సర్పయాగము చేయించినవాఁడు.

ఉదయగిరి గుహలు ఖండగిరి గుహాలు చూడుఁడు.

ఉదయపూర్ ఉదయపూర్ రాజ పుత్రస్థానదేశపు సంస్థానములలో నొకటి. దీనిం బరిపాలించు ప్రభువునకు మహారాణాయని పేరు. వీరు శ్రీరాముని సుతుఁడగు కుశుని సంతతి వారగు క్షత్రియులు. కాన సూర్యవంశపు క్షత్రియులలో జ్యేష్ఠ శాఖవారగుట క్షత్రియకులజులందరికిమాన్యులుగ నెన్నఁబడుచు కుశ్వాహ క్షత్రియులను పేరంబరగు చున్నారు. ఉదయపూర్ పట్టణము ఆసంస్థానమునకు రాజధాని. బొంబైబరోడా సెంట్రల్ ఇండియా ఇనుపదారిపైనున్న దిబారిస్టేషను నుండి ఆరు మైళ్ల దూరముననున్న పురము. సౌందర్యముల రాసి.

అక్బరుచక్రవర్తి చిత్తూరుఘడమును ధ్వంస మొనర్చిన పిదప మహారాజా ఉదయసింగను మహారాణా, క్రీ. వె. ౧౫౫౯ వ సంవత్సరమున తనపేర నీయుదయపూరు నిర్మాణమునకుంగడంగి క్రీ. వె. ౧౫౬౮ వ సంవత్సరమున తనరాజధానిని, కార్యస్థానముల నిటకుమార్చెను. ఈపట్టణము పిచోలా యనఁబడు మహాసాగరముచుట్టు నిర్మింపఁబడుట పాశ్చాత్యులీనగరమును వెనిస్ ఆఫ్ ఇండియా యని మెప్పుగా ననుటయుం గలదు. ఇది ప్రపంచమందలి సౌందర్య స్థలములలో నొకటిగఁ జెప్పఁబడినది. ఆంగ్లులు దీనిని Fairy-land City అని యందురు. పిఛోలా సరస్సు నందునుండి చూచు తఱి సూర్యాస్తమయ మగుకాలమున దాని విన్నాణము మహారాణానివాస భవనముపైని బడు కిరణముల వలనగల్గిన వింతరంగును జూడ నెన్నటికి మఱపురాని సౌందర్యము దృశ్యమగును. ఇంకను దీనిని City of Palaces అనుటయుం గలదు. ఇందలి ప్రాసాదము లొకటి కొకటి తీసిపోని వింతలుకలవిగ నున్నను మహారాణా నివాసమగు మహాసౌధము వింతలకు వింతగను, విన్నాణములకు విన్నాణమనియు చెప్పఁబడుచు చూచువారల కచ్చెరువు గొల్పుచుండును. దాని యావరణ మొకప్రత్యేక మనం జెల్లునందురు. ఇందలి వీధికడనున్న మహాద్వారము చూడ వింతగొల్పుచుండును. ఇది క్రీ. వె. ౧౬౦౦ వ సంవత్సరమున నిర్మింపఁబడినది. బారీపోల్ అను పేరున బరగుచున్నది. లోపలికిం జనిన త్రిపోలియా ద్వారమని మఱియొకటి కలదు. అందు మూడు ద్వారములు ఏకీభవించి యున్నవి. ఇటనే ఏనుఁగుల శాలయు కావలిరక్షకసైన్యముల నిరీక్షణ నివాసస్థానమును కలవు. వీటిపైనుండు డాబా ఏబదియడుగుల ఎత్తున Master piece of Engineering అని చెప్పఁబడినది. రాజ నగరునంటిన వాకిలికి రాయాంగణ్ (రాజాంగణము) అని పేరు. లోన మోతీమహాల్ (ముత్యాల మహాలు), మానిక్ మహాల్ (కెంపుల మాణిక్య) భవనము, చైనీకీ చిత్రశాల, చాల ముఖ్యమైన తావులు. వీనియందలి చీనాదేశపు, డచ్చిదేశపు అద్దపు పెంకులుపని, సౌందర్యవంతము. నిలువు టద్దములు, స్ఫటికపు పంకాలు, కుర్చీలు, బల్లలు, బొమ్మలు, పటములు, లస్టరులు, గ్లోబులు, వాల్లేమ్పు మొదలగువానిజూచి ఎఱుంగదగినదె గాని, వర్ణింపదరముగాదు. ఇందు ఎలెక్ట్రిసిటీ అన్నిటిలో నొక సౌందర్యగాని యనిపించెడిని. వీనిద్వారముకడ రాజపుత్ర శూరులాయుధములంగొని పహారాయిచ్చుచు నిలువంబడియుంటయొ యొకవినోద దృశ్యముగ నుండును. ఈమేవారు రాజ్యపు నాగరిక మిటమూర్తీభవించినట్లు గాననగును.

తెల్ల నెమళ్లు ఉదయపురమునందంతటను గాన నగును. అందు రాజాంగణమున నధికము. ఈ రాజనివాసభవనమున ఫౌంటానాలధికము గాన, వేసవియందు మిగుల చల్లగ నుండెడిని. ఈ ప్రాసాద భవనమునగల పటములలో ఒకటవ

ప్రతాపసింగుమహారాజుది, మిగుల పనితనము గలది. ఈయన క్రీ. వె. ౧౫౭౨-౧౫౯౭ ఈ మేవారు రాజ్యపాలనము సల్పినవాఁడు. ఈతఁడే అగ్బరు నెదిర్చి దరిఁజేరనీయక, నిలపియుంచిన వాఁడని చెప్పుదురు. ఇంక నిచటి దర్బారుహాలు చూడఁదగినది.

ఇచట ఉదయపూరునం దనేకప్రాసాదములును, వానింజుట్టి సుందరతరమగు పూఁదోటలును కలవు. చూచువారలు చక్కఁగఁ బరిశీలించిన, ప్రాసాదములకన్న పూఁదోటలు విన్నాణవంతములో, పూఁదోటలకన్న ప్రాసాదములు విన్నాణవంతములో యనిపింపకపోదు. అన్ని పూఁదోటలకు జలప్రవాహములు సమృద్ధిగ గల్గియుంటయు, భూమి యధిక సారవంతమై యుంటయు దీనికిఁ గారణము. ఉద్యానవనములలో సజ్జన్నివాసమనంబడు గులాబ్ బాగు కడు రమ్యమంతమని పేరందినది. ఇది సజ్జన్‌సింగు అను మహారాణా వృద్ధినందించి తనపేరం బరగ నేర్పరిచెనట. ఇందు బోనులందు నిర్బంధింపఁబడిన పులులు, చిఱుతలు, మొదలగు నడవి మృగములు, ఐరోపాదేశపు జంతుశాల లందుంచబడినవాటివలె నిర్వీర్యములై, పరాక్రమహీనత, మనుష్యులతో స్నేహమునకుఁ గడంగక పరాక్రమయుతములగుట నీరాజపుత్రదేశమున మేవారు సీమ పరాక్రమవంతమని తోపకపోదు.

ఈ సుప్రసిద్ధ సౌందర్యసీమయందు చూడఁదగిన భవనము లెన్నియో కలవు. విక్టోరియా హాలు, జగ్మందిరము, సరూప్‌సాగరఘట్టము, చంద్రద్వారపువంతెన, మోహానమందిరము, ముఖ్యములు. విక్టోరియాహాలునందు మ్యూజియమ్ కలదు. జగ్నివాసభవనము యువరాజ నివాసమునకై ఏర్పర్చఁబడిన గృహము. జగ్మందిరమున షాజహాన్ చక్రవర్తి తన బాల్యమున తండ్రితో కలహించి ప్రవాసమున గడపెనట. అతనిపేరు ఖుర్రాం అనియుండెనట. అతని పాగాటికి నందు భద్రపర్చఁబడియున్నది. సరూపసాగర్ ఘట్టము చాల సుందరమైనది. దానిని సరూపసింగుమహారాణా (క్రీ. వె. ౧౮౪౨-౧౮౬౧) నిర్మించెనట.

మేవారు పరిపాలకులు ఆంగ్లప్రభుత్వము పట్ల భక్తికలవారు. క్రీ. వె. ౧౮౫౭ లో సిపాయిల తిరుగుబాటుకాలమున వీరు లండనుకు స్నేహితుఁడు మేవాడయని తెల్పుటయే గాక పెక్కండ్రాంగ్లులకు రక్షణ యొసంగిరట. ఉదయపూర్ సంస్థానముంగూర్చి మేవాడ సంస్థానము చూడుఁడు.

ఉదయాశ్వుఁడు (మహారాజు) — అజాతశత్రుని మనుమఁడు. క్రీ.పూ. ౫౧౯-౫౦౩ నాఁటివాఁడు. క్రొత్త రాజరాజగృహనిర్మాణ మొనర్చిన భూపతి. ప్రపితామహుఁడు విధిసారుఁడు. బృహద్బలుని వంశమున (శైశునాగుల) అజాతశత్రుం డారవభూపాలుఁడుగ మగధరాజ్య మేలినవాఁడు. పాటలీపుత్రనిర్మాత యనియందురు. (మగధరాజ్యము చూడుఁడు).

ఉదయాస్తమయకాలముల సూర్యబింబము ఎఱ్ఱగానుండుట — మన కండ్లకగుపడు తెల్లని వెలుతురునందు అసంఖ్యాకములగు రంగులుకలవు. అందెఱుపు మొదలుకొని ఊదావఱకుంగల ప్రధానమగు రంగు లేడు అని విభజించియున్నారు. ఈరంగులన్నియుం గలసియె వెలుతురు (లేక తెల్లరంగు) అగుచున్నది. ఇంక మన భూమినిచుట్టియుండుగాలి పొరలుపొరలుగా నుండునదిగాని భూమినుండి యాకాశములోనికుండు గాలియంతయు నొకేపొరగాదు. కాన నీగాలిపొరలు వేర్వేఱు అద్దములవంటివని మనసునందుంచుకొన వలయును. ఈ గాలిపొరలన్నియుంగలసియె మహావాయుమండలి యగుచున్నది. మఱియు నద్దములగుణములనే గల్గియున్నవి.

ఆకాశమందలి సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు మొదలగువానిని మనము జూచుట యన అద్దములవంటి గాలిపొరలగుండా వెలుతురుకిరణములు మనకండ్లకడనుండి వానికడకుప్రయాణము చేయుటయగును. వెలుతురుకిరణములు ప్రయాణముచేయుటకు కాలపరిమాణ మక్కఱలేదు.

మధ్యాహ్నమున సూర్యబింబము నెత్తికి పైనుండుతరి మనము వాయుమండలములగుండా తిన్నగాఁ జూడగల్గుదుము. కాన రంగుల సముదాయమగు తెల్లవెలుతురు కల్గియుండును. చంద్రునకును తలపైనుండుతరి నిట్లే. ఇంక నుదయాస్తమయకాలముల తూర్పుపడమరలను క్రిందుగ సూర్యుఁడుగాని, చంద్రుఁడుగాని యుండుతరి జూచుటయన గాలిపొరలగుండా తిన్నగా జూడజాలము. కొన్ని అద్దములను కొంచెము పరుండునట్లుంచి (Slanting) వానిగుండా చూచునట్లుండును. ఇట్టితరి తక్కినరంగులు మరుగుపడ బలముగల ఎఱ్ఱరంగు నిలచియుంట మనకు బింబము ఎఱ్ఱనిరంగుతో గన్పించును. మఱియును భూమికి సమీపముననుండు గాలిపొరలు నీటియావిరికలిసిన వాతావరణముగుండా సూర్యచంద్రబింబము లగుపడుటయన భూతఅద్దముగుండా చూచినచో దర్పితమై (Magnified) పెద్దదిగ నున్నట్లే పెద్దబింబములై ఎఱ్ఱగ గన్పట్టెడిని.

బ్రిటీషుసీమలందలి గొప్పగొప్ప నగరములందు కర్మాగారముల పొగ గొట్టముల (Factory Chimnies) నుండి ఎగయుపొగతో నానగరముపైనుండు నాకాశమంతయు నిండిపోవునట్లు పొగయు, ఆవిరియు వెడలుచుంట వాయుమండలము స్వచ్ఛమైయుండదు. దానిగుండాకన్పించు సూర్యాస్తమయమాశ్చర్యవిభ్రమములు గొలుపదగిన పలువిధములగు వింత రంగులతోఁ గన్పట్టుచుండును. ఆకాశమును అత్తరి పలువిధములగు వింతరంగుల చూచిన వారికితప్ప నితరు లనుకొనజాలని ప్రదర్శన మొసగెడిని. సూర్యోదయకాలములకు రాత్రి కర్మాగారములు మూయబడియుంట అంతఆవిరి పొగల విపరీతమాకాశమున గ్రమ్మియుండక స్వచ్ఛమై యుండునుగాన మామూలుగనే గన్పట్టుంగాని రంగుల విపరీతములుండవు.

ఉదరగోత్రము — నిధృవగణములు చూడుఁడు.

ఉదరనిమిత్తో బహుకృతవేషాః— ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. కోటివేషములు కూటికొరకేనని తెలుగుసామెతకలదు.

ఉదరరోగము — ఇది జలోదరము వంటి జబ్బు. దానికిని దీనికింగూడ ఆంగ్లమున Abdominal dropsy అనిపేరు. గర్భమున దుష్టద్రవములు, దుష్టపదార్థములు చేరుటవలన ఉదరము పెద్దదిగనగుట, తక్కిన శరీరావయవములు క్షీణించి సన్నగిలుట మొదలగు లక్షణములు గల జబ్బు.

ఉదరే భృతే కోశో భృతః ఇతి న్యాయము — కడుపునిండితే కనకపుసంచి నిండినట్టే అని యర్థము. ఆశలేనివానింగూర్చిన న్యాయము.

ఉదవాస గోత్రము — శౌద్ధకగణము చూడుఁడు.

ఉదవేణు గోత్రము— శౌద్ధకగణము చూడుఁడు.

ఉద్గరగ్రీవి గోత్రము ఆత్రేయగణము చూడుఁడు.

ఉద్ఘట్ట తాళము తాళములు చూడుఁడు.

ఉద్దండపురము (బీహారు) — ఇట నుండిన విహారమునుండి ఈపేరయ్యెనట. పిదప విహారపురమయ్యెనట. మగధకొకప్పుడు రాజధానిగనుండెను. (మగధరాజ్యము చూడుఁడు).

ఉద్వహవ్యగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఉదావర్తము — మూత్రము, మలము, బద్ధావస్థనంది అతికఠినముగ వెడలుచుండుస్థితి సంభవించుటవలన పొత్తికడుపులోను, మర్మావయవములలోను పోట్లుకలుగుచుండును. దానికి ఉదావర్తమందురు.

ఉదావసువు — మరీచి, ఇక్ష్వాకు, నిమి సంతతి క్షత్రియుఁడు. తండ్రి సీరధ్వజుఁడనంబడిన జనకచక్రవర్తి. పితామహుఁడు మిథులుఁడు లేక విదేహుఁడు. కుమారుఁడు నందివర్ధన మహారాజు.

ఉద్ఘాతదంష్ట్రోరగన్యాయము — కోరలుతీసిన తాచని యర్థము. తాచు అపాయకరమైనదైనను కోరలం బెరికివైచిన దానివలన బాధకలుగదని భావము. దుర్మార్గుని బలము పోగొట్టిన వానివలన నపాయముకలుగు భయమక్కరలేదనుట కీన్యాయము వర్తించెడిని.

ఉద్యానము — ఉద్యానవనశబ్దమునుండి కల్గిన పదము. ఆంధ్రదేశమున పూర్వము గంజాము మండలమునకు ఇప్పుడు విశాఖపట్టణమునకుం జెంది, నౌపడానుండి ఉత్తరముగా ఇచ్ఛాపురము దనుక, తూర్పున సముద్రమును, పశ్చిమమున బెంగాల్నాగపూర్ రైల్వే ఇనుపదారి బాటయు, ఎల్లలుగాఁ గల్గిన దేశభాగమున కుద్యానమని పేరు. ఉద్యానమున కొబ్బరి, అనటితోట లెడతెరిపిలేక వ్యాపించియున్నవి. ఈసీమయందు కూరగాయ లధికముగ నుత్పన్నమగుట సుప్రసిద్ధము. బహుశః యీపేరు ఈప్రాంతమునకుం జేరుకొని స్థిరపడిన ఓఢ్ర జమీందారీలవారిని స్థిరపర్చిన పేరుగానోపు. ఈసీమయందు కాళింగులు, రెడ్లు విస్తారముగ నివసించుచున్నారు.

ఉద్దాలకుఁడు — ఋషి. ఇతనికి ఉపమన్యుఁడని పేరుకలదు. ఇతనికి గురుభక్తి మెండు. అశ్వినీదేవత లితని గురుభక్తికిమెచ్చి వరము నొసగుదుమనగా, తన గురుండగు ధౌమ్యర్షి ని (లోహ దంతములు గలవాఁడు) స్వర్ణదంతునిగ నొనర్పంగోరెను. కుమారునిపేరు శ్వేతకేతుర్షి. ఈతఁడు ధర్మశాస్త్రకర్త.

ఉద్ధానైకాదశి — కార్తీకశుద్ధ ఏకాదశి. బోధనైకాదశి చూడుఁడు. పండుగలు చూడుఁడు.

ఉదీచ్య దేశము — సరస్వతీనదికి వాయువ్య దిశగానుండు దేశమని అమరకోశమునఁ జెప్పఁబడినది.

ఉద్దీప్తే భవనే చకూపఖననే ప్రత్యుద్యమః కీదృశః — ఇల్లు అంటుకుని కాలుట ప్రారంభించిన పిదప నార్పుటకు నీటికై నూయి త్రవ్వుట ప్రారంభించినట్లనిభావము. ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి.

ఉదుంబరము ఎత్తు — రెండు తులములు. ఆయుర్వేదమానము చూడుఁడు.

ఉద్గరికాంత శిఖరము — రుద్ర హిమాలయశిఖరములలో నొకటి. గంగానది చూడుఁడు.

ఉదూర్ణవ గోత్రము — కథకగణము చూడుఁడు.

ఉద్యోగం పురుషలక్షణము, అది పాడుచేసుకుంటే అవలక్షణము
ఆంధ్రలోకో -

ఉద్రాహ గోత్రము — ౪ గణము చూడుఁడు.

ఉద్వాహకుల గోత్రము — ఆర్య వైశ్య గోత్రములలో నొకటి. ఇది వాసవ కన్యకాపరమేశ్వరి జనించిన గోత్రమగుట పవిత్ర వంతమై, అగ్రగణ్యముగ నెంచఁబడుచున్నది. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఉద్వాహకుల గోత్రము- ద్వాఌశ్లేయ(౧) గోత్రము. దీనిని పెండ్లికుల గోత్రమనియు నందురు. సంస్కృతగోత్రము, ప్రభాతస, ప్రభాతగణము, ఆపస్తంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణము ఆద్యప్రవరఖండ, కుసుమేశుఁడు దేవత, భార్యకుసుమాంబ,పినాకినీతటము తపస్థానము, కుసుమ సముద్రము తటాకము, జపము దశకోటి, దీపములు ౬౦, క్షేత్రసంఖ్య ౮౦, మౌక్తికదానము, కుసుమధాన్యము, పెండ్లిండ్లకాలమున బొద్దికూర వర్జనీయము.

ఉద్ధవుఁడు చంద్రవంశపు క్షత్రియుఁడు. తండ్రి నహుష మహారాజు. తల్లి ప్రియంవదాదేవి. మఱియు యదువంశ క్షత్రియుఁడగు దేవభాగుని కుమారునకును ఉద్ధవుఁడని పేరు. ఈతఁడు బృహస్పతికి శిష్యుఁడైనవాఁడు. వసుదేవుఁడు పెద్దతండ్రి.

ఉన్నతసంజ్ఞాస్థానములు ఆరు — షడున్నతసంజ్ఞాస్థానములు చూడుఁడు.

ఉన్నమాట చెప్పితే ఊరుమంచిది కాదన్నట్లు ఆంధ్రలోకో.

ఉన్నవారికొక్కటే యిల్లు అద్దెకున్నవారికన్నీ యిండ్లే—ఆంధ్రలోకోక్తి.

ఉన్నవూరివారికి కాటి (స్మశానము) భయము, పొరుగూరి వారికి నీటి భయము — ఆంధ్రలోకోక్తి.

ఉన్ని — మేకలయొక్కగాని, గొఱ్ఱెలయొక్క గాని, ఆల్పేకాజంతువులయొక్క గాని, అంగోరాజంతువులయొక్క గాని, రోమములను ఉన్నిగజేసి, దారము వడికి బట్టలు నేయుదురు. ఇంకను చెవులపిల్లి వెండ్రుకలు, ఒంటె వెండ్రుకలు కూడ ఉన్నియగునట. ఇవికాక Wood wool అనియు, Stag wool అనియుకూడ కలవు. ఉన్ని ముఖ్యముగ గొఱ్ఱెలబొచ్చు అని చెప్పఁబడినది. దీనికింకను బలముగ త్రాడగుటకు మెత్తని ఇతర బొచ్చు పదార్థములం గల్పి వడికి త్రాడుగ పేనుదురు. ఉన్నిబట్టలు అంత ఎత్తుగల నూలుబట్టల కన్న ఎక్కువ వెచ్చగ శీతకాలమునందునను, ఎక్కువ చల్లగ వేసవికాలమునందున నుండుంగాన ప్రాశస్త్యము వహించియుండును. లామాజంతువుల ఉన్ని ఎక్కువ వెచ్చదనమిచ్చుననియు, ఆల్పెకాజంతువుల ఉన్ని సన్నపుబట్టల నేయనగుననియు, అంగోరాజంతువుల ఉన్ని మంచి నాణ్యమును, మెరుగును గల బట్ట నేయనగుననియు నందురు. కాని ఉన్ని గొఱ్ఱెబొచ్చుగ సర్వత్రా తనరెడిని.

ప్రపంచమందలి దేశములం దన్నిటిలో ఆస్ట్రేలియాయం దెక్కువ ఉన్ని లభించెడిని. అచట ఎక్కువ గొఱ్ఱెలు పెంచఁబడునట. దాని ఉన్ని సంవత్సరమునకు ఏబదిఏడు కోట్ల పౌనులట. దక్షిణఅమెరికా ఖండమంతయును నలుబది కోట్ల పౌనుల ఉన్నిం గల్గించునట. ఇంక వేఱ్ఱేఱు దేశములు, వేఱ్ఱేఱు విధములుగ ఉన్ని యగునట. ఈభేదము ఆయాదేశముల శీతోష్ణస్థితి ననుసరించియును, గాలి ననుసరించియునుండునదిగ పోల్చుచున్నారు. ఆస్ట్రేలియా గొఱ్ఱె ఉన్నికి చాల అనుకూలముగాన ఎక్కువ ఉన్నిని సిద్ధపర్చుటయే గాక, ఎక్కువ ప్రశస్తమైన ఉన్నిగ చెప్పఁబడుచున్నది. ఇందువలన అన్నిగొఱ్ఱెలకు నొకేరీతిని

ఉన్ని యుండునని తలంపరాదని తేలుచున్నది. మొత్తమున ప్రపంచ మంతటను, ఉన్నిబట్టలు గౌరవింపబడుచునే యున్నవి. గొఱ్ఱెలకు చర్మవ్యాధులు మెండుగ గల్గుచుండుంగాన వానిం దొలుత నౌషధములం గల్పిన యుదకము లోనికిం ద్రోసి జలకము లాడింతురు. పిమ్మట ఆరిందాలగు కత్తిరింపుపనివాండ్లచే అంటకత్తిరింపింతురు. ఇంకను కొన్నిచోట్ల గొఱ్ఱెబొచ్చు కత్తిరించు యంత్రములు అమర్చబడినవి. ఈపని వేసవిప్రారంభమున జరుగుంగాన గొఱ్ఱెలు చలిచే బాధనొందుట సంభవింపదు. మఱియు సంతోషముతో కత్తిరించుట కియ్యకొనుచుండుట గాంచిన వారలకు, గొఱ్ఱెలకు బొచ్చు బరువొదిలిపోయి చులకబడుట ఇష్టమేమోనని తోంచకపోదు. తిరుగ శీతకాలము వచ్చుసరికి బొచ్చు తిరుగ పెరిగి సిద్ధముగ నుండును. పాశ్చాత్యులు నేసిన ఉన్ని వస్త్రములందు రెండు భేదములు కలవు. ఊలెన్ బట్టయనియు (Woollen cloth), ఒరుస్టెడ్ బట్ట (Worsted cloth) అనియునై యున్నవి. ఇందు ఉలెన్‌బట్ట చిక్కనినేత, ఎక్కువ వెచ్చగ నుండును. రెండవ ఒరుస్టెడ్ బట్ట ఎక్కువ మెరుగు అందము గలది. సగటునగొఱ్ఱెకు ఎన్మిది పౌనుల ఉన్ని వచ్చునని యందురు.

ఉన్ని పరిశ్రమ — హిందూదేశపు శీతోష్ణపరిస్థితులనుబట్టి ఉన్నిపరిశ్రమ విశేషముగా నభివృద్ధిఁబొందుటకు అవకాశములేదు. అవసరమునులేదు. ఈదేశపుస్థితులకు ప్రత్తి, పట్టుబట్టలే ఆచ్ఛాదనమున కనుకూలముగా నుండును. ఉన్నిదుస్తులు ధరింపవలసిన యవసరము ఉత్తరదేశములందును కొన్ని పర్వతప్రదేశములందేగాని తక్కినచోట్ల నంతవిశేషముగాలేదు; శీతకాలమునందు మాత్రము పలుచని యున్ని దుస్తుల నుపయోగింపవలసివచ్చును. పైకారణములనుబట్టి ఉన్నిపరిశ్రమ హిందూదేశమునం దంతగా నభివృద్ధిపొందుట కవకాశము లేకపోయినది. ఇప్పటికి హిందూదేశమునం దన్నిచోట్లను కలిపి తొమ్మిది యున్నిఫ్యాక్టరీలు మాత్రమే యున్నవి. వీనిలో 2 బొంబాయినగరమునను, 4 సంయుక్తరాష్ట్రములయందును, 3 పంజాబు నందును గలవు. ఇవిగాక స్వదేశసంస్థానముల యందు 5 ఉన్నిమిల్లు గలవు. వానిలో నొకటి బరోడాయందును, తక్కిన నాల్గును మైసూరు రాజ్యమునందును గలవు. ప్రభుత్వమువారి స్వంతము మూడు ఫ్యాక్టరీలున్నవి. వీనియందు బూర్నీసులు, రగ్గులు, పట్టీంగులు, ఫ్లానలులు తయారుచేయఁబడుచున్నవి. సంయుక్తరాష్ట్రములలో నీపరిశ్రమకు ప్రధానస్థానము కాన్పూరు. బొంబాయి, బెంగుళూరు నగరములు కూడ కేంద్రస్థానములుగానే పరిగణింపఁబడుచున్నవి.

ఉన్మత్తుఁడు — తండ్రి మాల్యవంతుఁడు. పితామహుఁడు సుకేశుఁడు. రక్కసుఁడు.

ఉన్మానము — ఇది ద్రోణపరిమాణము. అనఁగా ముప్పదరెండుశేరుల ప్రమాణము గల కొలత. (కొలశేరులు).

ఉన్మాదము (పిచ్చి) — ఆంగ. Insanity లేక Madness. దీనిని పిచ్చియనియు, భ్రమయనియు, వెఱ్ఱియనియు కూడ నందురు.

ఉపకారమునకుపోతే అపకారము వెంటబడినట్లు — ఆంధ్రలోకోక్తి.

ఉపకులగోత్రము — అగస్త్య ఉపగణము చూడుఁడు.

ఉపగవ గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

ఉపచారములు — చతుష్షష్ట్యుపచారములు. (దేవీపూజయందు ఉపచారములు ౬౪).

దేవతార్చనయందు సర్వసాధారణముగ షోడశోపచారము (౧౬) లొనర్చు పద్ధతి కలదు. అవి ౧. ఆవాహనము, ౨. ఆసనము, ౩. పాద్యము, ౪. అర్ఘ్యము, ౫. ఆచమనీయము, ౬. అభిషేచనము లేక స్నానము, ౭. వస్త్రము, ౮. యజ్ఞోపవీతము, ౯. గంధము, ౧౦. పుష్పము (పుష్పపూజ), ౧౧. ధూపము, ౧౨. దీపము (మంగళహారతి), ౧౩. నైవేద్యము, ౧౪. తాంబూల సమర్పణము, ౧౫. నమస్కారము, ౧౬. ఉద్వాసనము.

శైవధర్మమున శరీరస్థములగు ముప్పదియారు తత్త్వముల కార్యసమర్పణాత్మకముగ ముప్పదియారుపచారములు శివపూజయం దొనర్తురు. దేవీపూజ యొనర్చువారు చతుష్షష్ట్యుపచారము లొనర్తురు. అవి ౧. ధ్యానము, ౨. ఆవాహనము, ౩. సింహాసనము, ౪. అర్ఘ్యము, ౫. పాద్యము, ౬. ఆచమనీయము, ౭. మధుపర్కము, ౮. పునరాచమనీయము, ౯. ఆభరణారోపణము, ౧౦. అభ్యంగనవస్త్రపరిధానము, ౧౧. అభ్యంగనపీఠోపవేశనము, ౧౨. తైలాభ్యంజనము, ౧౩. ఉష్ణోదకస్నానము, ౧౪. పంచామృతస్నానము, ౧౫. ఉద్వర్తనము, ౧౬. దేవీసూక్తపఠనపూర్వక సకలతీర్థాభిషేచనము, ౧౭. ఆలేపన పీఠోపవేశనము, ౧౮. అరుణ దుకూల పరిమార్జనము, ౧౯. రక్తోత్తరీయము, ౨౦. అధోవస్త్రము, ౨౧. కంచుకధారణము, ౨౨. కేశధూపము, ౨౩. గంధానులేపనము, ౨౪. కాటుక, ౨౫. ఆభరణపీఠోపవేశనము, ౨౬. మణిమకుటము, ౨౭. చంద్రశకలము, ౨౮. సింధూరతిలకము, ౨౯. నాసాభరణము, ౩౦. పాళీయుగము, ౩౧. మణికుండలయుగము, ౩౨. తాటంకయుగళము, ౩౩. కనకచింతాకము, ౩౪. మంగళసూత్రము, ౩౫. గ్రైవేయము, ౩౬. తారావళి, ౩౭. ఏకావళి, ౩౮. కటిసూత్రము, ౩౯. కేయూరయుగళచతుష్టయము, ౪౦. వలయావళి, ౪౧. ఊర్మికావళి, ౪౨. సౌభాగ్యాభరణము, ౪౩. పాదకటకము, ౪౪. నూపురయుగళము, ౪౫. పాదాంగుళీయకము, ౪౬. కరాంగుళీయకము, ౪౭. ఒకచేతి పాశము, ౪౮. అంకుశము, ౪౯. పుండ్రేక్షుచాపము, ౫౦. (నాల్గవచేతికి) పుష్పబాణము, ౫౧. పాదుకలు, ౫౨. చక్రాధిరోహణము, ౫౩. తీర్థపూర్ణకలశము, ౫౪. గంధము, ౫౫. పుష్పపూజ, ౫౬. ధూపము, ౫౭. దీపము, ౫౮. నైవేద్యము, ౫౯. తాంబూలము, ౬౦. నీరాజనము, ౬౧. దర్పణదర్శనము, ౬౨. ఛత్రసేవ, ౬౩. చామరసేవ, ౬౪. తాళవృంత (విసనకఱ్ఱ) సేవ. ఇవి చతుష్షష్టి (౬౪) ఉపచారములు. ఈ చతుష్షష్ట్యుపచారములతో సంబంధము గల్గి, చతుష్షష్టికళ లుండుననియు, దేవిచతుష్షష్టికలామయి యనియు వివరింపఁబడినది.

ఉపజీవ్యవిరోధస్యాయుక్తత్వ మితి న్యాయము — దేనిపై నాధారపడి తానుండుటయో దానిపై విరోధభావము వహించుట యనర్థమని భావము.

ఉపత్వాయని గోత్రము — నిఘృవగణము చూడుఁడు.

ఉపదంశము — పురుషుల మర్మావయవ సంబంధ రోగమున కాయుర్వేద వైద్యశాస్త్రమున ఉపదంశరోగమని పేరు. మర్మావయవము లందు పుండువలె నుండెడిది.

ఉపదానవి — వైశ్వానరుని కుమార్తె. భర్త హిరణ్యాక్షుఁడు. కుమారుఁడు శకుని యనువాఁడు. వైశ్వానరుఁ డాంగిరస సంతతివాఁడని కొన్నిచోట్లను, శాండిల్యవంశస్థుఁడగు విశ్వానరుని కొమారుఁడని కొన్నిచోట్లను చెప్పఁబడినది. వైశ్వానరుఁడగ్నిత్వము చేసినవాఁడు.

ఉపదేవి — ఈమె దేవకుని పుత్రిక యనియు, భర్తపేరు వసుదేవుఁడనియు, కల్పవృష్టి మొదలగువారు పది మంది కుమారులు గలరని యుం జెప్పఁబడినది. వసుదేవునికి మదిరయను వేఱు భార్యవలన నందుఁడు, ఉపనందుఁడు అను కుమారులు కలరు. ఇళయను భార్యయందు ఉరువల్కుఁడను సుతుఁడుగలఁడు.

ఉపధానాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలో నొకటి. కుడి కాలు, కుడి చేయి చాచుకొని ఎడమకాలిని మెడమీఁద కెక్కించుకొని, కుడిప్రక్కకొత్తిగిలి పరుండుట. శ్వాసగతి విపరీతస్థితిం జెందునని చెప్పఁబడినది.

ఉపనది — Tributary of a river (ఉపనది). కొన్నినదులు సముద్రమువరకుం బోక మధ్యమార్గమున నడ్డమైన పెద్దనదియందు కలిసి పోవును. అట్లుకలిసిపోయిన నది పెద్దనదికి ఉపనది (Tributary) అనంబరగెడిని. (Rivers చూడుఁడు).

ఉపనివేశదేశము లేక పరశుస్థానము — ఈదేశమునకు పరశుస్థానమనియు, ప్రజలను పరశులనియు తొల్లింటపేరుండెనట. వీరు కలహప్రియులు. యుద్ధసన్నద్ధులై యుండువారని పాణినివ్రాసెను. రాజధాని ఉపనివేశము. దీనికి క్షత్రియోపనివేశమనియు వాడుకయుండెను. గ్రీకులనాఁడు వారి వలన హూపి యనంబడి, ఆంగ్లుల నాఁటికి ఓపియన్ అనంబడెనట. ఈదేశమునఁ అలెగ్జాండరు అలెగ్జాండ్రియా పురమును నిర్మించెనట. బౌద్ధగ్రంథమగు మహావంశము నదాని నలసంద (పురము) యని వాడియున్నారు. ఈపురమునసే మిళిందుఁడను నామాంతరముగల మేనందేర్ అనంబడిన ప్రసిద్ధుండగు బాక్ట్రియా దేశ భూపాలుఁడు జన్మించెనట. ఈదేశము భరతదేశమునకు త్తరమున చరికార్ కు త్తరదిశయందు పాఘ్మన్ పర్వతపఙ్క్తి కీశాన్యదిశగా నుండినట్లు తలంపబడుచున్నది. మత్స్యపురాణము ౧౧౩ యందునను, వాయుపురాణము ౨, ౩౭, ౨-౩౨ యందునను, దీనిప్రశంసలు కలవు. పాణిన్యాచార్యుఁడు ౫, ౩, ౧౧౭ యందు ప్రశంసించి యున్నాఁడు. పరశుస్థాన దేశపు ప్రజలును పరశులనంబడుచురు. తొల్లింట నీరెండును ఒకేదేశముగ నుండెనేమో.

ఉపనివేశపురము — ఉపనివేశదేశము చూడుఁడు.

ఉపనిషత్తులు — ఉపనిషత్తులు వేదము నందలి సారమని యందురు. ఉపనిషత్తులు ంపఁబడిన వేదధర్మములు. ఎవ్వరెవ్వరి మతములకుం దగినయట్లు వారు తమ ఉపనిషత్తులను వ్రాసికొనిరి. ఉపనిషత్తులకు వేదాంతమని ప్రతీతి కలదు. వేదముల పర్యవసానముం దెల్పునవి గాన, వేదశిరమనియు నందురు. ఇందొక మతము వారి ఉపనిషత్తులను వేఱొకమతమువారంగీకరింపఁజాలరు.

ఋగ్వేదమునకుం జెంది ఇరువదినాల్గు ఉపనిషత్తులును, యజుర్వేదమునకుం జెంది నూట తొమ్మిది ఉపనిషత్తులును, సామవేదమునకుం జెంది వేయి ఉపనిషత్తులును, అథర్వణవేదమునకుం జెంది తొంబది ఉపనిషత్తులును మొత్తమున పండ్రెండువందల యిరువదిమూడుపనిషత్తులు కలవందురు. కాని యిప్పుడన్నియు గానరాకున్నవి.

ఇందు ౮౮౦ కర్మప్రతిపాదకములనియు, ౨౩౨ ఉపాసనకాండయనంబడి ధ్యేయబ్రహ్మప్రతిపాదకములనియు, ౧౦౮ జ్ఞానప్రతిపాదకములనియుఁ జెప్పఁబడినవి. తక్కినవియుం గొన్ని కలవు. ఇందు జ్ఞానప్రతిపాదకములగు అష్టోత్తరశతసంఖ్యాకములగు ఉపనిషత్తులే ప్రాముఖ్యము

లుగ వాడఁబడుచున్నవి. అందు దశోపనిషత్తులు అన్ని సిద్ధాంతములవారికిని ఉపచరించు సాముదాయకార్థముల గోచరించుటంగాన, అందరు అంగీకరింతురు. వీట్లకే ద్వైతాద్వైతవిశిష్టాద్వైతాదిమతస్థులు ఉపనిషద్భాష్యములను వారి వారికి దగినట్లు వేర్వేరుగ రచించుకొనియున్నారు. మఱియును ౧. చిత్తి, ౨. శీక్ష, ౩. భృగువల్లి, ౪. కఠవల్లి, ఉపనిషత్తులను అద్వైతమతస్థులు పవిత్రములుగ నెన్నుదురు.

పంచోపనిషత్తులు - ౧. నారాయణోపనిషత్తు, ౨. బ్రహ్మోపనిషత్తు, ౩. తైత్తిరీయోపనిషత్తు, ౪. గార్గ్యోపనిషత్తు, ౫. వారాహోపనిషత్తు. ఈయైదుపనిషత్తులందు పరమేశ్వరుని రూపవర్ణన మొనర్పఁబడినది.

దశోపనిషత్తులు- ౧. ఈశావాస్యోపనిషత్తు, ౨. కేనోపనిషత్తు, ౩. కఠవల్ల్యుపనిషత్తు, ౪. ప్రశ్నోపనిషత్తు, ౫. ముండకోపనిషత్తు, ౬. మాండూక్యోపనిషత్తు, ౭. తైత్తిరీయోపనిషత్తు, ౮. ఐతరేయోపనిషత్తు, ౯. ఛాందోగ్యోపనిషత్తు, ౧౦. బృహదారణ్యకోపనిషత్తు. కొందఱు ౯. శ్వేతాశ్వతర, ౧౦. కౌశీతకి ఉపనిషత్తులని యందురు.

అష్టోత్తరశతోపనిషత్తులు- ౧. వాజసనేయ సంహితోపనిషత్తు (లేక) ఈశావాస్యోపనిషత్తు- వాజసనేయ సంహిత, పూర్ణమద ఇతిశాంతిః; ౨. తలవకారోపనిషత్ (లేక) కేనోపనిషత్తు- సామవేదము, ఆప్యాయంత్వితిశాంతిః; ౩. కఠోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౪. ప్రశ్నోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫. ముండకోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౬. మాండూక్యోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౭. తైత్తిరీయోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౮. ఐతరేయోపనిషత్తు- ఋగ్వేదము, వాఙ్మనసీతిశాంతిః; ౯. ఛాందోగ్యోపనిషత్తు- సామవేదము, ఆప్యాయంత్వితిశాంతిః; ౧౦. బృహదారణ్యకోపనిషత్తు- కాణ్వశాఖ, పూర్ణమదఇతి శాంతిః; ౧౧. బ్రహ్మోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౨. కైవల్యోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితి శాంతిః; ౧౩. జాబాలోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమదఇతిశాంతిః; ౧౪. శ్వేతాశ్వతరోపనిషత్తు-కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౫. హంసోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమద ఇతిశాంతిః; ౧౬. అరుణికోపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౧౭. గర్భోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౮. నారాయణోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౯. పరమహంసోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమదఇతిశాంతిః; ౨౦. అమృతబిందూపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౨౧. అమృతనాదోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౨౨. అథర్వశిరోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౨౩. అథర్వశిఖోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౨౪. మైత్రాయణ్యుపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౨౫. కౌషీతకిబ్రాహ్మణోపనిషత్తు- ఋగ్వేద, వాఙ్మనసీతి శాంతిః; ౨౬. బృహజ్జాబాలోపనిషత్తు-అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౨౭. నృసింహతాపనీయోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౨౮. కాలాగ్నిరుద్రోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౨౯. మైత్రేయ్యుపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౩౦. సుబాలోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమదఇతిశాంతిః; ౩౧. క్షురికోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౩౨. మంత్రి

కోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమదఇతిశాంతిః ౩౩. సర్వసారోపనిషత్తు- కృష్ణయజుర్వేద సహనావవత్వితిశాంతిః; ౩౪. నిరాలంబోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమదఇతిశాంతిః ౩౫. శుకరహస్యోపనిషత్తు- కృష్ణయజుర్వేద; సహనావవత్వితిశాంతిః; ౩౬. వజ్రసూచ్యుపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౩౭. తేజోబిందూపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౩౮. నాదబిందూపనిషత్తు- ఋగ్వేద, వాఙ్మేమనసీతిశాంతిః; ౩౯. ధ్యానబిందూపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౪౦. బ్రహ్మవిద్యోపనిషత్తు- కృష్ణ యజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౪౧. యోగతత్త్వోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౪౨. ఆత్మబోధోపనిషత్తు- ఋగ్వేద, వాఙ్మేమనసీతి శాంతిః; ౪౩. నారదపరివ్రాజకోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౪౪. త్రిశిఖీబ్రాహ్మణోపనిషత్తు- వాజసనేయ, పూర్ణమద ఇతిశాంతిః; ౪౫. సీతోపనిషత్తు-అథర్వణ, భద్రం కర్ణేభిరితిశాంతిః; ౪౬. యోగచూడామణ్యుపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిః; ౪౭. నిర్వాణోపనిషత్తు- ఋగ్వేద, వాఙ్మేమనసీతిః; ౪౮. మండలబ్రాహ్మణోపనిషత్తు- శుక్లయజుర్వేద, పూర్ణమదఇతిశాంతిః; ౪౯. దక్షిణామూర్త్యుపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౫౦. శరభోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫౧. స్కందోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౫౨. త్రిపాద్విభూతిమహానారాయణోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫౩. అద్వయతారకోపనిషత్తు- శుక్లయజుర్వేదము, పూర్ణమదఇతిశాంతిః; ౫౪. రామరహస్యోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫౫. రామతాపనీయోపనిషత్తు- అథర్వణ. భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫౬. వాసుదేవోపనిషత్తు, సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౫౭. ముద్గలోపనిషత్తు- ఋగ్వేద, వాఙ్మేమనసీతిశాంతిః; ౫౮. శాండిల్యోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౫౯. పైంగలోపనిషత్తు- శుక్లయజుర్వేద, పూర్ణమదఇతిశాంతిః; ౬౦. భిక్షుకోపనిషత్తు-శుక్లయజుర్వేద, పూర్ణమదఇతిశాంతిః; ౬౧. మహోపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః; ౬౨. శారీరకోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౬౩. యోగశిఖోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౬౪. తురీయాతీతావధూతోపనిషత్తు- శుక్లయజుర్వేద, పూర్ణమదఇతిః; ౬౫. సన్న్యాసోపనిషత్తు- సామవేదము, ఆప్యాయంత్వితిశాంతిః; ౬౬. పరమహంస పరివ్రాజకోపనిషత్తు- అథర్వణవేద, భద్రం కర్ణేభిరితి శాంతిః; ౬౭. అక్షమాలికోపనిషత్తు- ఋగ్వేదము, వాఙ్మేమనసీతిశాంతిః; ౬౮. అవ్యక్తోపనిషత్తు- సామవేదము, ఆప్యాయంత్వితిశాంతిః; ౬౯. ఏకాక్షరోపనిషత్తు- కృష్ణయజుర్వేదము, సహనావవత్వితిశాంతిః; ౭౦. అన్నపూర్ణోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౭౧. సూర్యోపనిషత్తు- అథర్వణవేద, భద్రం కర్ణేభిరితిశాంతిః; ౭౨. అక్ష్యుపనిషత్తు- కృష్ణ యజుర్వేదము, సహనావవత్వితిశాంతిః; ౭౩. అధ్యాత్మోపనిషత్తు- వాజసనేయి, పూర్ణమద ఇతిశాంతిః; ౭౪. కుండినోపనిషత్తు- సామవేద, ఆప్యాయం ; ౭౫. సావిత్ర్యుపనిషత్తు- సామవేద, ఆప్యాయంత్వితిశాంతిః;

౭౬. ఆత్మోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౭౭. పాశుపతబ్రహ్మోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౭౮. పరబ్రహ్మోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౭౯. అవధూతోపనిషత్తు-కృష్ణయజు,

సహనావవత్వితిశాంతిః; ౮౦. త్రిపురతాపిన్యుపనిషత్తు-అథర్వణ,భద్రంకర్ణేతిశాంతిః; ౮౧. దేవ్యుపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేతిశాంతిః; ౮౨. త్రిపురోపనిషత్తు- ఋగ్వేదము. వాఙ్మేమనసీతిశాంతిః; ౮౩. కఠోపనిషత్తు- కృష్ణయజు, సహనావవత్వితిశాంతిః,౮౪.భావనోపనిషత్తు-అథర్వణ,భద్రంకర్ణేభిరితిశాంతిః; ౮౫. రుద్రహృదయోపనిషత్తు - కృష్ణయజు, సహనావవత్వితిశాంతిః; ౮౬. యోగకుండల్యుపనిషత్తు- కృష్ణయజు, సహనావవత్వితిశాంతిః; ౮౭. భస్మజాబాల్యోపనిషత్తు-అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౮౮. రుద్రాక్షజాబాలోపనిషత్తు - సామవేద, అప్యాయంత్వితిశాంతిః; ౮౯. గణపత్యుపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతి; ౯౦. దర్శనోపనిషత్తు- సామవేద, అప్యాయంత్వితిశాంతిః; ౯౧ తారసారోపనిషత్తు- శుక్లయజు,పూర్ణమద ఇతిశాంతిః; ౯౨. మహావాక్యోపనిషత్తు- అథర్వణ,భద్రంకర్ణేభిరితిశాంతిః; ౯౩. పంచబ్రహ్మోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౯౪. ప్రాణాగ్నిహోత్రోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౯౫. గోపాలతపనోపనిషత్ - అథర్వణ, భద్రంకర్ణేభిరితి శాంతిః; ౯౬. కృష్ణోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౯౭. యాజ్ఞవల్క్యోపనిషత్తు- శుక్లయజుర్వేద, పూర్ణమద ఇతిశాంతిః; ౯౮. వరాహోపనిషత్తు- కృష్ణయజుర్వేద,సహనావవత్వితిశాంతిః; ౯౯. శాట్యాయనీయోపనిషత్తు- శుక్లయజుర్వేద, పూర్ణమద ఇతిశాంతిః; ౧౦౦. హయగ్రీవోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౧౦౧. దత్తాత్రేయోపనిషత్తు- అథర్వణవేద, భద్రంకర్ణేభిరితి శాంతిః; ౧౦౨. గారుడోపనిషత్తు- అథర్వణ, భద్రంకర్ణేభిరితిశాంతిః; ౧౦౩. కలిసంతరణోపనిషత్తు-కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౦౪. జాబాల్యుపనిషత్తు- సామవేదము, ఆప్యాయంత్వితిశాంతిః; ౧౦౫. సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు- ఋగ్వేదము, వాఙ్మేమనసీతిశాంతిః; ౧౦౬. సరస్వతీరహస్యోపనిషత్తు- కృష్ణయజుర్వేద, సహనావవత్వితిశాంతిః; ౧౦౭. బహ్వృచోపనిషత్తు- ఋగ్వేదము, వాఙ్మేమనసీతిశాంతిః; ౧౦౮. ముక్తికోపనిషత్తు- శుక్లయజుర్వేదము, పూర్ణమదఇతిశాంతిః. ఈ అష్టోత్తరశతోపనిషత్తులు శ్రీరాముం డాంజనేయున కుపదేశించి తరింపఁజేసెను. అవి ఋగ్వేదమునుండి పదియును, శుక్లయజుర్వేదము నుండి పందొమ్మిదియును, కృష్ణ యజుర్వేదము నుండి ముప్పదిరెండును, సామవేదమునుండి పదునారును, అథర్వణవేదము నుండి ముప్పదియొకటియు మొత్తము నూట యెనిమిదిగ నెఱుంగునది.

ఉపన్యాసమున వినుఁడు వినుఁడు అనునది — సభలయం దుపన్యాసములిచ్చు తరి, వినువారలలోఁగొందఱు "వినుఁడు, వినుఁడు" (Hear, Hear) అని అఱతురు. దీనికి శ్రద్ధగా వినుఁడు (Pay Attention) అర్థము స్ఫురించును. ఇది ఆంగ్లపార్లమెంటునందలి సాంప్రదాయము. తొలుత వినుఁడు (Hear) అని ఒకేసారి పల్కఁబడుచుండెననియు, పందొమ్మిదవ శతాబ్దకాలమునుండియు నామ్రేడితముగఁ (రెండు సారులు విధిగ) బల్కఁబడు (వినుఁడు, వినుఁడు; Hear, Hear) చున్నదనియుఁ దెలియుచున్నది. మఱియు నిక్కాలమున నిట్లు పల్కుటయం దుపన్యాసకుఁడు వక్కాణించినరీతిని తనకును యంగీకారమేనని సూచనగలదని తలంపఁబడుచున్నది.

ఉపపాండవులు — ద్రౌపదీదేవికి పాండవుల వలనఁగల్గిన సంతానమైదుగురు పుత్రుల కుపపాండవులనిపేరు. యుధిష్ఠురునివలన ప్రతివంద్యుడును, భీమసేనునివలన శ్రుతసోముఁడును, అర్జునునివలన శ్రుతకీర్తియు, నకులుని వలన

శతానీకుఁడును, సహదేవునివలన శ్రుతసేనుఁడును కల్గిరి. భారతయుద్ధానంతరమున వీరందఱును రాత్రి నిద్రించుచుండ నశ్వత్థామ కృపకృతవర్మల సహాయ్యమునచంపివైచెను. ఈవృత్తాంతము భారతము సౌప్తికపర్వమునఁగలదు.

ఉపపాతకము లైదు — మహాపాతకములు చూడుఁడు. పాతకములు చూడుఁడు

ఉపపురాణములు ౧౮ — ౧. సనత్కుమారము, ౨. నారసింహము, ౩. స్కాందము (ఇది సనత్కుమారీయస్కాందము), ౪. శివధర్మము (దీనికి నందికేశ్వరోపపురాణమని పేరు), ౫. దౌర్వాసము, ౬. నారదీయము, ౭. కాపిలము, ౮. మానవము, ౯. ఔశనము, ౧౦. బ్రహ్మాండోపపురాణము, ౧౧. వారుణము, ౧౨. కాళీపురాణము, ౧౩. వాశిష్టము (దీనినే మాహేశ్వరపురాణము, మాహేశ్వరము, మాహేశ్వరోపపురాణమనియు నందురు), ౧౪. సాంబపురాణము (దీనినే సూక్ష్మపురాణమనియు నందురు), ౧౫. పారాశర పురాణము, ౧౬. మారీచము, ౧౭. భార్గము, ౧౮. సౌరము లేక సూర్యపురాణము. మాహేశ్వరపురాణమును లైంగము లేక లింగపురాణమనుటయుం గలదు. (అష్టాదశపురాణములు, పురాణములు, పురాణలక్షణములు చూడుఁడు).

ఉపప్లవ్యదేశము, మత్స్య లేక విరాటదేశము — ఈ దేశమున కాదిపేరు ఉపప్లవ్యదేశము. పిదప మత్స్యదేశమనియు, విరట్రాజు పాలనమున విరాటదేశమనియుఁ బేర్లు వాడుకయయ్యెను. రాజధాని విరాట్పురము. ఇది ప్రస్తుతము రీవాసంస్థానమునకుఁజేరియున్నది. బెంగాల్నాగపూర్ రెయిల్వే బిలాసపూర్ కట్నీ బ్రాంచిపై మహాదోలు స్టేషనుకడనున్న సోహాగ్పూర్ పట్టణమున కు సమీపమునం బాడుపడియున్నది. ఇట బాణుగంగయను పవిత్రసరస్సు తీర్థమును, పాండవులిట యజ్ఞాతవాస మొనర్చుతరి యాయుధాస్త్రములందాచిన శమీ (జమ్మి) వృక్షసముదాయమును, ద్రౌపదింగూర్చి చంపఁబడిన (విరాట్మహారాజు బావమరదియగు) కీచకుని దేవస్థానమును నేఁటికానవాళ్లుగ నిలచియున్నవి. ఈ సమీపముననే పాండవుల యుద్ధములలో మొదటి కలహము (గోగ్రహణము) జరగిన తావుం జూపుదురు.

ఈ దేశమునందలి క్షేత్రమగు నమరకంటకము గలదు. ఇది బెంగాల్నాగపూర్ రెయిల్వే బిలాసపూర్ కత్నీబ్రాంచిపైనున్న పెండ్రారోడ్డుస్టేషను నుండి పదునాల్గులోగల మేఖలపర్వతముపై నున్నది. తొల్లి అమరకంటకుఁడను రక్కసుని విష్ణుదేవుఁడు వధించిన తావు. ఇట కపిలర్షి యాశ్రమముకడ కపిలధార గలదు. అందుండి నర్మద, జోహిల, శోణభద్రయను మూఁడునదులు కలసి జన్మించిన పవిత్రతీర్థమును, మార్కండేయ క్షేత్రమును కలవు. ఈ ప్రాంతముననే గులేబకావలీభవనముండిన స్థలము కలదు. ఈదేశమున మేఖలపర్వతోపరిభాగమున వంశగుల్మమనిపేరు గల పవిత్రకుండముకలదు. ఇది నర్మదాజన్మస్థానమగుకపిలధారకుఁ దూర్పుగా నాల్గుమైళ్ల దూరముండును. ఇది తీర్థము. దీనింగూర్చిన ప్రశంస మహాభారతము వనపర్వమునఁ గానవగుచున్నది. మఱియు స్కాందపురాణ రేవాఖండమునం దమరకంటక ప్రశంసకలదు. కపిలధారకడ కపిలర్షి యాశ్రమస్థలిని పిత్రర్చన లొనర్తురు.

ఉపప్లావ్యము — భారతయుద్ధ కాలమునఁ బాండవు లేర్పఱుచుకొనిన నివాసస్థలము. ఇటనే కడపటి రాయబారములు నడిచెనట. ఇది ఉపప్లవ్యదేశముకాదు.

ఉపప్లుతా — ఆయుర్వేదవైద్యశాస్త్రమున స్త్రీల మర్మావయవ సంబంధరోగమునకు ఉపప్లుతరోగమని పేరు.

ఉపమన్యు (ఉపమ) కులగోత్రము — ఆర్యవైశ్యుల (౧౦౨) గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఉపమన్యు (ఉపమ) కులగోత్రము, త్ర్యార్షేయ (౭) గోత్రము, సంస్కృత గోత్రము, వామదేవస, బృహానుక్థగణము, ఆపస్థంబసూత్రము, యజుశ్శాఖ, ప్రమాణ గ్రంథము మాత్స్యసూత్రము, కుంభేశుఁడు దేవత, భార్య కోనాంబ, మలయాద్రితపస్థానము, కోనసరస్సుతటాకము, జపములక్ష, దీపములు ౭౩, క్షేత్రసంఖ్య ౭౩, అన్నదానము, పిప్పలి వర్జనీయము.

ఉపమన్యు గోత్రము — ఉపమన్యు గణము చూడుఁడు.

ఉపమన్యు గణము — (వశిష్ఠసంతతి) ఇందు ౮౬ గోత్రములు కలవు.

బోధాయనసూత్రోక్త గోత్రములు ౨౩- ౧. అనుకుర్షి, ౨. ఆలవాయన, 3. ఉపమన్యు, ౪. ఉపగవ, ౫. ఔద్గాహాయని, ౬. కపికేశ, ౭. కాపినజల, ౮. కావాధి, ౯. కుండోదరాయణ, ౧౦. జయోలోక, ౧౧. జాలాగత, ౧౨. త్రైవర్ణ, ౧3. పాపాగిరి, ౧౪. భాగవిత్తాయన, ౧౫. మహాకర్ణాయన, ౧౬. మాండలేఖి, ౧౭. లాక్ష్మణేయ, ౧౮. లాహావి, ౧౯. పలాయని, ౨౦. వాకాశ్వి, ౨౧. వాలశిఖ, ౨౨. శైలాలి, ౨3. సురాక్ష.

కాత్రీయసూత్రోక్త గోత్రములు ౨౬- ౧. ఆప, ౨. ఔపలేఖి, 3. ఔలపి, ౪. కశానేయ, ౫. కౌరకృత్, ౬. కౌరవ్య, ౭. గోఅధ, ౮. దశేరక, ౯. దావాల, ౧౦. దాసకాయన, ౧౧. రుహిత్స, ౧౨. పార్ణాగారి, ౧3. పాదకాయన, ౧౪. ప్రాలంబాయన, ౧౫. బ్రహ్మావలి, ౧౬. భాగహి, ౧౭. భాగురాయణ, ౧౮. మాయశరావి, ౧౯. వాహ్యావాక్య, ౨౦. శాండోదరి, ౨౧. శావార్య, ౨౨. శైలావి, ౨3. సాఙ్ఖ్యాయన, ౨౪. సారాయణ, ౨౫. సాహ్యాపత్య, ౨౬. శిరి.

మాత్స్యసూత్రోక్త గోత్రములు ౨౦- ౧. ఉద్రాహ, ౨. ఉపలయ, 3. కృష్ణ, ౪. కాణ్వ, ౫. క్రోధిన, ౬. కోక్ష, ౭. కౌమార, ౮. తరోగణ, ౯. దాకాయన, ౧౦. బాలకి, ౧౧. మహాకణ్వ, ౧౨. మానేయ, ౧3. రావణ, ౧౪. వత్రేబల, ౧౫. వాకి, ౧౬. శాజ్కలీయ, ౧౭. శాకహాయ, ౧౮. శాకాయన, ౧౯. శ్యాబి, ౨౦. సుహాక.

ఇతరగ్రంథోక్త గోత్రములు ౧౭- ౧. కరచక్రదామి, ౨. కాజపాయన, 3. కారపులి, ౪. కౌలకి, ౫. గోపోదంతి, ౬. ధాతుహి, ౭. నాహులి, ౮. పాదకాయన ౯. పాధుశ్రవ, ౧౦. మారాయణ, ౧౧. ముంచికాయన, ౧౨. రాస్పేయ, ౧3. రౌక్ష, ౧౪. వాహులి, ౧౫. శాప్యాయన, ౧౬. స్కాంబాయన, ౧౭. హేమమణి.

ఈ ఉపమన్యు గణమునందలి గోత్రములు ౮౬ ప్రవర రూపములు 3- ౧. వశిష్ఠ- ఇంద్రప్రమద, ఆభరద్వసు. ౨. వశిష్ఠ- ఆభరద్వసు, ఇంద్రప్రమద. 3. ఆభరద్వసు- వశిష్ఠ, ఇంద్రప్రమద.

ఉపమన్యు గోత్రము — జాతుకర్ణ్యగణము చూడుఁడు.

ఉపమన్యువు ఋషి — ఈఋషిసత్తముఁడు గొప్పశివభక్తుఁడు. ప్రముఖులలో నెన్నఁబడిన వాఁడు. ఆయోధుఁడను నామాంతరము గల, ధౌమ్యుఁడీతని గురువని చెప్పఁబడినది.

ఆరుణి, వేదుఁడను వారలుగూడ ఆగురువునకే శిష్యులగుట, వారికినుపమన్యునకు సహాధ్యాయు లనియందురు. ఉపమన్యుఁడు మిగుల గురుభక్తి గలవాఁడట. అశ్వినీదేవతల వరము వలన ఉపమన్యునకు స్వర్ణదంతములు గల్గెననియు, సకల విద్యా పారంగతుఁడనియు మహాభారత ఆదిపర్వ, (పౌష్య) తృతీయాధ్యాయమునఁ జెప్పఁబడినది. ఈమహాత్ముఁడు మాహేశ్వర సూత్రములకు నందికేశ్వరకృత యుపోద్ఘాతమునకు వ్యాఖ్యను రచించినవాఁడు. (మాహేశ్వర సూత్రములు చూడుఁడు). ఈతనితండ్రిపేరు వ్యాఘ్రపాదర్షి యని తెలిసెడిని. ఆయనకు వ్యాఘ్రపాదములఁబోలిన పాదములుండెనందురు. ఈతఁడొక వ్యాకరణము వ్రాసెనట గాని యదికానరాకున్నది.

ఉపమితి గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

ఉపయన్నపయన్ధర్మో వికరోతిహి. ధర్మిణమితిన్యాయము — గుణముగాని, లక్షణముగాని కన్పించుట లేక అదృశ్యమగుట వలన (కథ లేక చరిత్రయొక్క)స్థితి లక్షణములును మార్పుఁజెందుననుట కీన్యాయము వాడుదురు.

ఉపయాజుఁడు — గంగాకూలమున నివసించుచుండిన యొక వానప్రస్థు. ద్రుపద మహారాజుచేత యాజునునితోసహా యాగము చేయించినవాఁడని తెలియుచున్నది.

ఉపరత్నములు — గోమేధికము, గౌణ రత్నము, పద్మరాగము, వైడూర్యము, ప్రవాళము (పవడము), కాచము (గాజురాయి), స్ఫటికము, శుక్తి (ముత్యపుచిప్ప), శంఖము (శంఖముతోఁ జేయఁబడిన పూసలు, పలకలు మొదలగునవి యని భావము) ఈతొమ్మిదింటి నుపరత్నములని చెప్పుదురు.

ఉపరసములు — ఆయుర్వేద వైద్య శాస్త్రమున (గౌణరసీషు) హింగుళ, అభ్రక, తాళక, శిల, స్రోత్రాంజన, టంకణ, రాజావర్త, కాంతలోహ, స్ఫటిక, శంఖ, ఖటీ (నావసుద్ద), గైరిక, కాసీస, రసక (కపరితుత్థము), కపర్ధ (గవ్వ), కంకుష్ఠ, సౌరాష్ట్ర ములను ఉపరసము లని చెప్పఁబడినది.

ఉపరిచరవసువు — అత్రి, చంద్ర, యదు, కురు సంతతి క్షత్రియుఁడు. తండ్రి, సుదనస్సు. కుమారులు బృహద్రథుఁడు, కుసుంబుఁడు, మత్స్యుఁడు, ప్రత్యగ్రుఁడు, చేదిషుఁడు అనువారైదుగురు. సత్యవతియనుకుమార్తెయును గలదు. ఈమె యమునానదియందు శాపవశయై యున్న అద్రిక యను నప్సరకు జనించినది.

ఉపరిశిష్టకులగోత్రము — విపరిశిష్టకుల చూడుఁడు.

ఉపలయగోత్రము — ఉపమన్యుగణము చూడుఁడు.

ఉపలావృతారణ్యము - నవారణ్యములు చూడుఁడు.

ఉపలోథ గోత్రము — శండిలగణము చూడుఁడు.

ఉపలోహములు — స్వర్ణము, తారము (వెండి), రాగి, నాగము (తగరము), రసము (రసాంజనము), కాంతం(కాంతలోహము), తీక్షణం (తీక్ష్ణలోహము), ముండా (మాండూర లోహము) వీనికుపలోహములని ఆయుర్వేద వైద్యశాస్త్రమునఁబేరు.

ఉపవాయువులు — పంచవాయువులు చూడుఁడు.

ఉపవాసము — హిందువులకుఁ గొన్ని పవిత్రదినములు ఉపవాసదినములుగఁ జెప్పఁబడినవి. శైవులందు మహాశివరాత్రి, కార్తీక సోమవారములు, మాసశివరాత్రులు. అరుదుగఁ గొందఱి కన్నిసోమవారములు పవిత్రదినములుగ

నుపవాసములుగఁ జెప్పఁబడినవి. వీరి ఉపవాసము పగలంతయు నని భావము. సాయంకాలమున వీరు శివపూజయొనర్చి భుజింతురు. వైష్ణవమతస్థు లేకాదశులు మొదలగు దినములందు పగలు రాత్రియుఁగూడ భోజనముజేయక యుపవసించి మరునాఁడుదయమున (ద్వాదశి) భోజనమొనర్తురు. మధ్వులు నట్లేచేతురు. ఇంక స్మార్తవులందివియు నవియుఁగూడ పాటించుట కలదు. శివసంబంధదినములందు శైవులవలెను, విష్ణుసంబంధ దినములను వైష్ణవులవలెను ఆచరింతురు. మహమ్మదీయులందు రమదాను మాసమున సూర్యోదయాత్పూర్వము భుజించి పగలంతయు అనఁగా సూర్యాస్తమయపర్యంత ముపవసించి పిదప భుజింతురు. ఇటుల వేర్వేఱు మతస్థులందు వేర్వేఱువిధముల నుపవాసము లాచరింపఁబడుచుండును. "ఉపస్సమీపేయోవాసో। జీవాత్మపరమాత్మనోః । ఉపవాసస్సవిజ్ఞేయః॥" అని చెప్పఁబడియుంట దైవసన్నిధిం గల్పించుకొని దైవచింతనతో నుపవాసమొనర్పవలెనని హిందువులపద్ధతియు, ఖురాన్పఠనమున రోజావ్రతము సలుపుచు రమదాన్ మాసపు ఉపవాసములు సలుపవలెనని ఇస్లాంమతపద్ధతియు నెఱుంగఁదగినది.

ఉపవాసాద్వరంభిక్షా — ఉపవాసముండుటకన్న భిక్షాటనము మేలని యర్థము. మరికొన్ని సందర్భముల భిక్షాటనముకన్న ఉపవాసము మేలనియుం గూడఁ జెప్పఁబడినది. ఈన్యాయము స్పష్టోపయోగము కలదికాదు.

ఉపవిందు గోత్రము — ఔతథ్య ఉపగణము చూడుఁడు.

ఉపవిషములు — ఆయుర్వేద వైద్యశాస్త్రమున అతివస, జిల్లేడు, గన్నేరు (వేళ్లు), ఉమ్మెత్త, పొత్తిదుంప, కాడచెముడు, ఉపవిషములందురు.

ఉపశమానుస్మృతి — దశబౌద్ధానుస్మృతులు చూడుఁడు.

ఉపసంజనిష్యమాణ నిమిత్తోఽప్యపవాదఉప సంజాతనిమిత్తముత్సర్గం బాధతేతిన్యాయము — ఇది వ్యాకరణన్యాయము. అపవాదులను చెప్పుకారణములు ప్రధానమై ఇదివఱకే యున్నవియై యుండుతఱి సాధారణ ధర్మముల నతిక్రమింపఁగలదు. ఇందువలన "దేవదత్త హంతృహత న్యాయము" అనఁగా దేవదత్తుని చంపినవాఁడు చచ్చెను. అనుతఱి నని భావము.

ఉపస్మృతులు — ఇవి వేదాంగముల లోనివి. (వేదములు చూడుఁడు). ౧. కణ్వస్మృతి, ౨. కపిలస్మృతి, 3. లోహితస్మృతి, ౪. దేవలస్మృతి, ౫. కాత్యాయనస్మృతి, ౬. లోకాక్షిస్మృతి, ౭. బుధస్మృతి, ౮. శాతాతపస్మృతి, ౯. అత్రిస్మృతి, ౧౦. ప్రచేతస్మృతి, ౧౧. దక్షస్మృతి, ౧౨. విష్ణుస్మృతి, ౧3. వృద్ధవిష్ణుస్మృతి, ౧౪. వృద్ధమనుస్మృతి, ౧౫. ధౌమ్యస్మృతి, ౧౬. నారదస్మృతి, ౧౭. పౌలస్త్యస్మృతి, ౧౮. ఉత్తరాంగిరస్మృతి.

ఉపహాలక — కుంతలదేశముచూడుఁడు.

ఉప్పరులు — వీరింగూర్చి తెలుఁగుగ్రంథములు లేవు. వీరియం దనుశ్రుతమున వాడుకగనున్న కథనముమేరకు సూర్యవంశపు రాజగు సగరచక్రవర్తికి రెండవభార్యవలనఁ గల్గి, కపిలమహర్షి శాపమున భస్మీభూతులైన అరువది యారువేలమంది పుత్రుల సంతతివారమని వీరనెదరు. వీరి పూర్వులగు సగరపుత్రు లరువది యారువేలమందియుఁ బాతాళలోకముదనుకఁ ద్రవ్వినది సముద్రమై సాగరమనుపేరం బరగుచున్నదనెదరు.

ఉప్పికూరచెట్టు — లా. Anona reticulata లేక Monetia barlerioides. సం. గ్రీష్మజా, లవణా. నల్లఉప్పి, తెల్లఉప్పి అని ఉప్పి ద్వివిధము. లేత ఉప్పికూర త్రిదోషము లను హరించి కండ్లకుఁ జలువనిచ్చును. రెంటి గుణము లించుమించు సమానములే. మఱియు తెల్లఉప్పి వేరుగాని, ఆకుగాని, రసకషాయములు గాని ఉష్ణముజేసి ,వాతము హరించుననియు, సూతికావాతము నడంచుననియు, ఉబ్బుజాడ్యము, ఉబ్బసము, దగ్గు, వాతకాసరోగము, క్షయరోగము నివారించుననియుం జెప్పఁబడినది.

ఉప్పు అధికము తినువాఁడే నీ రెక్కువత్రాగువాఁడు—ఆంధ్రలోకోక్తి.

ఉప్పుతోఁగలసిమంచుగడ్డ అతిశీతల మగుట — లవణమునకు నీటి నాకర్షించి తానును కరగి కలసిపోవునట్టి గుణముకలదు. కాన, గాలితగిలిన యుప్పు గాలినుండి నీటినాకర్షించుకొని చెమ్మగిలుం గాని యారి పొడిగా నుండఁ జాలదు. వేడిగల యెండయుండిడిన పరిస్థితులు వేఱుగాన పొడిగానుండెడిని.

ఉదకమునకు మూడురూపములు కలవు. ఘనీభవించిన (Solid) రూపము మంచు. ద్రవించిన (Liquid) రూపము ఉదకము. వాయు (Gas) రూపము గాలియందుండు నీటి యావిరి మొదలగునవి. ఈమూడును ఉదక రూపములే. ద్రవరూపముననున్న యుదకముతోఁ గాని, గాలియందు వాయురూపమున నున్న యుదకము నావిరితోఁగాని ఉప్పుకలియుటతోఁ దాగరగి దానిజేరుచో దానింగూడ తనరూపము నకుఁదెచ్చుకొనునటుల మంచుతో గలియుతరి తా నందుఁగరగి, దానింగరగించును. కరగుటకు కొంత శక్తి (Energy) కావలయును. ఈశక్తియే వేడియై యుండును. అది చుట్టు పట్లనుండు Atmosphere నుండి వేడిరూపమున రావల యును. మంచు అట నుండుకతన చుట్టుపట్ల వాతావరణమున వేడియుండనేరదు. కాన ఉప్పు నందున్న యీమాత్రపు వెచ్చఁదనమునే యుప యోగపర్చుకొనుచుఁ గరగిపోవును. ఇట్లనుట వలన తనయందలి వెచ్చదనముం గోల్పోయి మంచువలె తానును శీతల మగునని భావము. ఉప్పుతోఁగలసిన మంచు, ఉప్పుతోఁగలియని మంచుకన్న నెక్కుడు శీతలమై యుండును. ఈ సంగతి థెర్మామీటర్ నుండి తెలియనగును.

ఉప్పుపైపన్ను చరిత్ర—భరతదేశమునం దాదికాలముననుండియు నీపన్ను విధింపఁబడు చుండినటులఁ దెలియఁగలదు. [illegible]ని జన్మ మునకుఁబూర్వము సాళ్వభూపతి వైష్ణవమను నొక క్రతువాచరింపఁదలంచి వ్యయమునకై తన రాజ్యమగు మార్తికావతమున లవణ కర మును కొమ్మని యుత్తరువిచ్చెననియు, ప్రజ లాయనవైరియగు వసుదేవునిచేఁ బ్రోత్సహింపఁ బడి పన్నియక నిరాకరించిరనియుఁ జెప్పఁబడినది. మార్తికావతమున కాపురముండిరిన యాదవు లిట్లుచేసిరని యూహింపనగును. పిదప మఱి కొంతకాలము గడచినపైని శ్రీకృష్ణుఁడు సాళ్వుని సోదరుఁడగు శిశుపాలుని నిహతుంజేయుటయు గూడ సంభవించెను. ఇందువలన ప్రాతపగలు నూతనములుగ బలపడియుండనోపు. పిదప మఱి యొకతరి సాళ్వభూనాథుఁడు ఆ వైష్ణవక్రతు వొనర్పఁదలఁచితిరుగ నాయుప్పుపన్ను దాదీసికొన మొదలిడెనట. దానినెఱింగిన శ్రీకృష్ణుండును యాదవుల నాపన్నుం జెల్లింపనక్కఱలేదని ప్రోత్స హించి క్రతువునకైన ప్రయత్నములు యుద్ధ ప్రయత్నములుగ మారునట్లుఁజేసెనట. ఈకారణ ముననే వైష్ణవక్రతువునాపి మార్తికావత నృపా లుఁడగు సాళ్వుఁడు ద్వారకపైఁ దొమ్మిదిసారులు

దండమాత్రలొనర్చి ముట్టడించుచు తుదకా సంగరముననే శ్రీకృష్ణునిచే నిహతుండాయెనని చెప్పంబడినది. భారతదేశార్థిక చరిత్రలో ఉప్పుపై విధించిన ఎక్సైజుపన్ను విషయము మొదటినుండియు వింతగనున్నది. ఉప్పు నుండి ఆదాయము బ్రిటిషు పాలనయందేకాక తత్పూర్వముకూడఁ బ్రభుత్వమునకు వచ్చెడిది. భారతదేశమునందు ఉప్పు తయారు చేయుటకు నాలుగు ముఖ్యసాధనములు కలవు. పంజాబులో నున్న కోహాటుగనులలోఁ గల రాతిఉప్పు నుండియు, రాజపుత్రస్థానముననున్న సాంబరు సరస్సులోని ఉప్పునీటినుండియు, కచ్ఛిదేశములో నున్న ఉప్పునీటినుండియు, బొంబాయి మద్రాసు రాష్ట్రములలో సముద్రతీరముల సముద్రోదకమును సూర్యాగ్నిచే నెండించియు నుప్పును తయారుచేయుదురు. భారతదేశమునందుత్పత్తి యగుచున్న ఉప్పులో సగము ప్రభుత్వశాఖల వలనను, తక్కిన సగము ప్రభుత్వముచే లైసెన్సు లొసఁగఁబడిన సంస్థలచేతను తయారుచేయఁబడు చున్నది. బ్రిటిషుపాలనము వచ్చినప్పటినుండియు ననేక సమయముల ననేకవిధముల నుప్పుపై విధించిన పన్నుమొత్తము మార్చఁబడినటు లీ క్రింది యంకెలవలనఁ దెలియనగును.

౧౮౮౮-౧౯౦౩ సంవత్సరములలో ౮౨ పౌనులు బరువుగలిగిన మణుగు ఉప్పుపై పన్ను రు ౨-౮-౦ ఉండెడిది. అది ౧౯౦౩ సం॥లో ౨-౦-౦, ౧౯౦౫ సం॥లో ౧-౮-౦, ౧౯౦౭ సం॥లో ౧-౦-౦, ౧౯౧౬ సం॥లో ౧-౪-౦, ౧౯౨౩ సం॥లో ౨-౮-౦, ౧౯౨౪ సం॥లో ౧-౪-౦, ౧౯౩౧ (సెప్టెంబరు) లో ౧-౯-౦. ఈవిధమున ఉప్పుపన్ను మాటిమాటికి మారినది. నిత్యమును నిఖిలప్రజల కత్యవసరమగు నీఉప్పుపై పన్ను చాల తక్కువగానుండుట సమంజసమని తోపకపోదు.

ఉపాంగములు — భరత (నాట్య) శాస్త్రమున ౧. నేత్రములు, ౨. కనుబొమలు, ౩. నాసికము, ౪. అధరము, ౫. చెక్కిళ్లు, ౬. గడ్డము, ఉపాంగములని చెప్పఁబడినవి. (హస్తాభినయము, భరతశాస్త్రము, షడంగములు, ప్రత్యంగములు చూడుఁడు).

ఉపాంగరాగములు — మేళకర్తా రాగములు సంపూర్ణములనియు, వానినుండి జనించినవి జన్యరాగములనియు నందురు. సంగీత శాస్త్రమున మేళకర్తారాగములు, జన్యరాగములుగూర్చి వ్రాయఁబడినది (చూడుడు). ఉపాంగ రాగముల జనకరాగములనియు నందురు. జన్యరాగములు ౧. ఉపాంగరాగములు, ౨. భాషాంగరాగములు అని ద్వివిధము. ఉపాంగరాగములు తామేమేళకర్తారాగమునుండి జనించిన జన్యరాగమో, ఆ మేళకర్తారాగమందలి స్వరములలోని స్వరములనే గల్గియుండును గాని, అన్యస్వరములను గల్గియుండని రాగములు, సంగీతశాస్త్రమున ఉపాంగరాగము లనఁబడును. (భాషాంగరాగములు చూడుఁడు). ఇటులనే ధీరశంకరాభరణజన్యమగు ఆరభి జన్యరాగము. అందు ధీరశంకరాభరణ స్వరముల కన్యస్వరములు గానరావు. మఱియు హనుమత్తోడి, జన్యమగు ధన్యాసిజన్యరాగము, అందు హనుమత్తోడిస్వరములకు అన్యస్వరములు గానరావు. కాన నీ జన్యరాగములు రెండును ఉపాంగరాగములని యెఱుంగునది.

ఉపాయగోత్రము జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

ఉపాయములు — రాజనీతి, లోకనీతి వీనియం దుపాయములు నాల్గువిధములు. ౧. సామము- మైత్రివలన నితరులను స్వాధీనుల జేసికొని కార్యములుజరపుకొనుట; ౨. దానము-

ఎదుటివారికిఁ గావలసిన ధనాదుల నొసఁగియు, వారికి వలయు సహకారాదులొనర్చియు, స్వాధీనులుగఁ జేసికొని కార్యములు జరపుకొనుట; ౩. భేదము- ఎదుటివారి వర్గమునుండి చీల దీసియు, అన్యులకువారితో వైరముగల్పించియు వారిని స్వాధీనులుగఁజేసికొని కార్యములు జరపుకొనుట; ౪. దండము- ఎదుటివారిని బాధించియు వెరపించియు, శిక్షించియు, అడచివేసియు, స్వాధీనపర్చుకొని లేక దూరము తొలఁగునట్లొనర్చియు కార్యములు జరపుకొనుట. ఈనాల్గింటిని తంత్రములనియు నందురు.

సప్తవిధోపాయములు - పైనాలుగును, ౫. మాయ (చేయుట), ౬. ఉపేక్ష (చేసినట్లు నటించి కార్యమునతాత్తుగా జరపుట), ౭. ఇంద్రజాలము (మహామాయనడిపి మోసగించి కార్యము నెరవేర్చుకొనుట).

ఉపాయము తెలియనివారిని ఊరిలోనుండి పంపివేయుట (శ్రేయము - ఆంధ్రలోకోక్తి.

ఉపాయేనహియచ్ఛక్యం నతచ్ఛక్యం పరాక్రమైః — ఇది సంస్కృతభాషయందలి లోకోక్తి. ఉపాయముచేత చేయవలసినది బలముతో జేయ వీలుండకపోవునని భావము.

ఉపాస్యదేవతలు — కూర్మపురాణమున నృపులకు విష్ణుదేవుఁడు పురంధరుడును, దేవతలకువిష్ణువును, దానవులకుత్రిశూలపాణియు, గంధర్వులకు సోముఁడును, యక్షులకు సోముఁడును, విద్యాధరులకు వాగ్దేవి (సరస్వతి)యు, సాధ్యులకు శ్రీహరియు, రాక్షసులకు శంకరుఁ (రుద్రు) డును, కిన్నరులకు శక్తి (పార్వతి) యు, ఋషులకు బ్రహ్మయు, మనువులకు మాదేవి, విష్ణువు, సూర్యులును, గ్రహసులకు విధాతయు, బ్రహ్మచారులకు బ్రహ్మయు, వైఖానసులకంబికయు, యతులకు మహేశ్వరుఁడును, భూతములకు రుద్రుఁడును, కూష్మాండులకు వినాయకుఁడనియు నుపాసితులుగఁ జెప్పఁబడినది.

ఉపేంద్రద్వాదశి — భాద్రపదశుద్ధ ద్వాదశి- దీని నామలక ద్వాదశియనియు, కల్కి ద్వాదశియనియు, శక్ర (ఇంద్ర) ద్వాదశియనియుఁ గూడ నందురు. ఇక నీదినమున శ్రవణ నక్షత్రముకూడ సంభవించునేని శ్రవణద్వాదశి యనఁబరగి, కడు పవిత్రవ్రతముగ నెంచఁబడు పర్వదినమగును. ఇందు ఉపేంద్ర (వామన) పూజలొనర్తురు. (పండుగలు చూడుఁడు).

ఉపేంద్రుఁడు - వామనుఁడు — కశ్యప ప్రజాపతియు, ఉతని భార్య అదితియు విష్ణుదేవుఁడు తమకుఁ బుత్రుఁడై జనించుటకుఁ దపమొనర్చి కనిన కొమారుఁడు. బలిచక్రవర్తి కొఱ కవతరించిన విష్ణ్వవతారమగు వామనుఁడు. వామనావతార స్థలము ఇప్పటి బీహారులోని వాక్సారపురము. వాక్సార (ఇప్పటి బక్సార్) పురము చూడుఁడు. వ్యాఘ్రసారము చూడుఁడు.

ఉపేంద్రవ్యూహము — రామానుజీయవైష్ణవ, చైతన్య వైష్ణవ మతధర్మము లందు తదేకాత్మరూప మహావిష్ణువు. అందు ద్వితీయచతుర్వ్యూహములలో నొకటియనియు, సంకర్షణ వ్యూహము లెదింటిలో నొక యుప వ్యూహమనియు, విలాసమూర్తియనియు వరుసగ శంఖ, గద, చక్ర, పద్మము లాయుధములనియుఁ జెప్పఁబడినది. (విష్ణు దేవాలయ విగ్రహములు చూడుఁడు).



ఉపేక్ష్యయానము —రాజనీతియందుఁ జెప్పఁబడిన పంచయానములలో నొకటి. షడ్గుణములు లేక షడ్గుణైశ్వర్యములు చూడుఁడు.

ఉబ్బసము — (Asthma) ఇది శ్వాస రోగములలో నొకటి. ఇం దనేకరోగములు భేదములుగ వెలువడును.

ఉబేర్రి మేయి — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Uberrimae. ఒక కంట్రాక్టు పార్టీలలోఁగల యన్యోన్యమగు తలంపు. అట్టి అన్యోన్యనమ్మకమునకు Uberrimae Fedei అనిపేరు.

ఉభయతః పాశారజ్జున్యాయము — రెండువైపులను కట్టఁబడినత్రా యర్థము. ఇటునటు కూడ కదలలేని స్థితిం దెల్పుట కీన్యాయము వర్తించును.

ఉభయభ్రష్టు ఉపరిసన్యాసి — అన్నివిధములఁ జెడిపోయెనని భావము. ఆంధ్ర లోకోక్తి.

ఉభయవక్రరాగములు— వక్రరాగములు చూడుఁడు.

ఉభయ వేదాంతములు — ఇది సంస్కృత భాషలోని వేదములును, ద్రవిడభాషలోని వేదాంతములును కలసి ఉభయవేదాంతములనియెదరు. ఋగ్యజుస్సామాథర్వణములను సంస్కృత వేదములకు వలెనె ద్రవిడవేదములను కూడ పాటించు శ్రీరామానుజీయ మతస్థుల నుభయవేదాంత ప్రవర్తకులనియెదరు.

ఉభయశక్తిమూల - లశునచూడుఁడు.

ఉభయాభావే విశిష్టాభావః—విశేషము, విశిష్టము కూడ లేకపోతే కలయిక యనునది యుండదు. రెండును లేకపోయినచోఁ గలయిక యుండదని భావము.

ఉమరావతి పట్టణము (అమరావతి)- వర్హాడు. ఇప్పటి బీరారు దేశమున నమరావతియనుపురము కలదు. ఇది మహారాష్ట్ర సీమగాఁ జెప్పనొప్పును. దీని నిజమైనపేరు ఉమ్రావతియనియు, మహారాష్ట్రులట్లె వాడుచున్నారు. ఆంగ్లమున వ్రాయుతరి నమరావతియని యొకఁడు తప్పువ్రాయుటయు, పేరు తప్పురూపమున చాల దగ్గాగానుండుటయు, అన్నిటికన్న ప్రధానముగ ప్రభుత్వపుఁ గాగితములందట్లు తప్పురూపమున వ్రాయుంబడుటయు నేఁటికి నాంగ్లమున నాపేరట్లే నిలచినదందురు. గుంటూరుమండలమున కృష్ణాతీరమునందొక అమరావతి కలదు. అది ధాన్యకటకము. (అమరావతి స్థూపము చూడుఁడు).

ఉమాండి గోత్రము — హారిత ఉపగణము చూడుఁడు.

ఉమామహేశ్వరవ్రత పౌర్ణమి — భాద్రపదశుద్ధ పౌర్ణమి, వ్రతదినము. (పండుగలు చూడుఁడు).

ఉమావనము ఇది బాణాసురుని రాజధాని. బదరీకేదారపాదమందున్న ఉషావనత ప్రాంతారణ్యము. (శోణితపురము చూడుఁడు).

ఉమ్మడిగొఱ్ఱె పుచ్చి చచ్చినట్లు — సంరక్షించువారులేక నని భావము. ఆంధ్ర లోకో

ఉమ్మెత్త (ఉమ్మత్త) చెట్టు — ఉమ్మెత్తలు తెల్లఉమ్మెత్తఅనియు, నల్ల ఉమ్మెత్తయనియు, పచ్చ ఉమ్మెత్తయనియు త్రివిధములు. ఇందు తెల్లఉమ్మెత్త గుణముకన్న, పచ్చ ఉమ్మెత్తయు, నంతకన్న నల్లఉమ్మెత్తయు బలముగఁ బనిచేయునని చెప్పఁబడినది. మఱియు నిందు నల్లఉమ్మెత్త పూలు శివార్చనకు యోగ్యములందురు. ౧. తెల్లఉమ్మెత్త, లా. Daturalba

ఆంగ్ల. Thorn-apple white. సం. ఉన్మత్త, దుత్తూర, వెగటుగనుండి కాకఁజేసి మత్తుం గల్గించును. కుష్ఠురోగము, సర్వవ్రణములు, దద్దురు, ఉసిరికలు మొదలగు కురుపులు మాన్పును. ఆకుల పసరుకాని, కాయలుగాని, కాయలలోని విత్తులుగాని మితముగ లోనికిచ్చిన, మత్తును గల్గించి ఎక్కువ దినిన మతి భ్రమ గల్గించునని చెప్పంబడినది. మఱియు పూటకు మూడు గింజలకు మించక లోనికిచ్చిన జ్వరము నివృత్తి యగునందురు. ఆకుల కాముదము రాచి వెచ్చజేసి పైనకట్టిన వాపులు, వాతపు నొప్పులు మేహవాతపునొప్పులు తగ్గును. మఱియు వ్రణములు, కురుపులు మానుననియు లేక చితుకుననియు చెప్పుదురు. ఉమ్మెత్త సమూలముగ నెండించి ముక్కలుగఁ జేసి, కాల్చి పొగపీల్చిన నుబ్బసపుదగ్గు శాంతించునందురు.

౨. పచ్చని పువ్వులంబూచు నుమ్మెత్త- ఇది తెల్పునందు పసుపుపచ్చరంగు కల్పినటుల రంగు పూవులంబూచెడి ఉమ్మెత్త. తెల్ల యుమ్మెత్తను బోలిన గుణములనే గల్గియుండును. కాని దాని కన్న నెక్కుడుబలముగఁ బనిజేయును. దీనిని లాటిన్ భాషయందు Datura metel అనియు ఆంగ్లమున Thorn-apple yellow అనియు నందురు.

3. నల్ల ఉమ్మెత్త. లా. Datura fastuosa ఆంగ్ల. Thorn-apple purple అనియుం బేర్లు. సం. కృష్ణదత్తూర, త్రిపుష్టి, కృష్ణపుష్టిక, అని పేరు. నల్లఉమ్మెత్త వెగటుగనుండి విషపదార్థముగఁజెప్పఁబడినది. ఐన నతిమితముగవాడినతరి కఫము, కాస, క్రిమి, కుష్ఠు, తలనొప్పి, పిచ్చి, మూర్ఛ, వాతరోగము, విషదోషము, శ్వాసరోగముల నివారించునని చెప్పఁబడినది. నల్ల ఉమ్మెత్త ఆకులరసము పైనిపూసిన శరీరమందలి రసదోషము తగ్గుననియు, గజ్జి, చిడుము, తామర, సర్పి, దస్ర మొదలగు చర్మరోగముల నివారించెడిని. దీనిని సమూలముగఁగాని, ఆకులుగాని నీడను ఎండించి ముక్కలుగఁజేసి కాల్చి పొగ పీల్చిన మేఘసంజదగ్గులు ఉబ్బసము, క్షయదగ్గులు, ఒగరుపుదగ్గు శమించునని చెప్పఁబడినది. ఆకునందు గేదెపేడకల్పి యుడికించి కట్టిన సెగగడ్డలు, గండమాలలు, సెలలవ్రణములు, మూలశంకరోగము హరించును. ఆకుల కాముదము చరిమి వెచ్చజేసి కట్టిన చనుకుసురు బాధ, కీళ్ళ నొప్పులు శమించును. నల్ల ఉమ్మెత్త విత్తులు గ్రహణి జబ్బులు కట్టుననియు, తైలమున వండిన, నరములకు బలహీనమైన శరీరావయవములకు ధృడత్వమొసంగి ఉద్ధృతము నిచ్చుననియు, పుప్పిపంటి బాధ మానుననియు, ఘోరమగు తలనొప్పిబాధ నివారణ మగుననియు, వెఱ్ఱికుక్కబాధ నివర్తియై విషదోషము హరించుననియుఁ జెప్పుదురు. అన్ని ఉమ్మెత్తలకు నిమ్మపండ్ల రసము, నేరేడు చెక్క రసము, పుల్లపావిలాకు రసము, తామరాకు రసము, తామరవిత్తుల చూర్ణము, పచ్చిబియ్యపు కడుగు, ఆవుపాలు (శర్కరఁ గలపి) పైడిపత్తిపూవుల రసము, ఉప్పు విరుగుడులుగ జెప్పఁబడినవి.

ఉమ్రా లేక సుమ్రాశాఖయులు — ప్రమారశాఖ క్షత్రియులు చూడుఁడు.

ఉరగపురము (ఉరయూర్) — దీనికి భుజంగనగరము, నాగపురము అనియు వాడుకలుండెను. చోళదేశపు ఉచ్చకాలమున దాని ప్రధాననగరమై యుండెను. తిరుచినాపల్లి ప్రాంతమున నిప్పుడు పురయూర్ అని పిలువఁబడుచున్నది. (చోళదేశము చూడుఁడు.)

ఉరగ (సర్ప) శాస్త్రము — ఉరగములు నోట విషమున్న జంతువులు. పాములందుండి గరళము తీసి వైద్యులు మందులయం దుపయోగించుచుందురు. సర్ప విష వైద్యము ఆయుర్వేదమున వివరింపఁబడినది. ఈ యురగశాస్త్రమున పాదములంగూర్చిన ఇతరసంగతులు వివరింపఁబడినవి. ఈశాస్త్రము ఋషిప్రోక్తమే. తన కుడివైపున సర్పమగుపడినను, ఆసర్పము చుట్టుకొనియున్నను, తల నెత్తిచూచినను, పచ్చని చెట్టుపై కెక్కినను మేలు కలుగుననియు, ప్రయాణ మగుతరి పామును జూచి యన్యులెవ్వరేని "పాము పాము" అనియరచినను, ఆ పాముపడగ విప్పియుండగ తాఁజూచినను, ప్రయాణము సౌఖ్యముగ జరుగుననియు, ఆపాము తనవైపు చూచినచో మార్గగమనము కష్టముగ నుండుననియు, తానొక యూరంగాని, యింటఁగాని ప్రవేసించుతరి పాము కూత వినుట శ్రేయోదాయకమనియు, తా నింటినుండిగాని, ఊరునుండిగాని బయలు వెడలి బయటికేగుతరి పాముకూత వినుట యమంగళప్రదమనియు నా పయనము మానుట శ్రేయమనియుం జెప్పఁబడినది. ఇంకను కొందఱు సర్పశాస్త్రవేత్తలు ప్రవేశించుతరి పాముకూత కుడివైపున శుభమనియు, ఎడమవైపున నశుభమనియుఁ జెప్పిరి. ఒక పాము వేఱొక పామును మ్రింగుట చూచుట యమంగళకరమనియు, పాము ప్రవేశించుట జూచుట శుభప్రదము కాదనియు, పాము బైటికి వెడలుచుండుట గూడ జూచుటయల్లె యక్షేమకరమనియుం గూడ మతాంతరమున కలదు.

రెండుపాముల కలహము జూచిన అద్భుతములు విననగుననియు, పాము పారిపోవుచుండగా జూచుట నష్టకరమనియు, చచ్చినపామునుజూచుట మృతవార్తాశ్రవణమనియు, ఆడుపాము మొగపాము కలయికం జూచుట శుభము చేకూరుటకు ముందు జరుగు పనియనియు, అది శుభసూచకమనియు పెక్కండ్రు ఋషులు వచించిరి. ఒక చెట్టునుండి పాము దిగుటను భూపతులు చూచిన వారికిఁ బ్రబలమగు నష్టము సంప్రాప్తమగుననియుఁ జెట్టెక్కుతరి చూచుట శ్రేయోదాయకమనియుఁ జెప్పఁబడినది. ఇది సంసారులకునుగూడ కొద్దిగనో, గొప్పగనో ఫలమిచ్చునని మతాంతరము గలదు. ఇంకను కొందఱు ఋషులు, పాము ఇంటిలోనికిం జొరపడుట గాంచిన ధనపతిదరిద్రుఁడగుననియు, దరిద్రుఁడు ధనపతియగుననియుం జెప్పిరి. ఇంకను పుట్టపైకి పామెక్కుచుండుట చూచుట కిట్టిఫలమే చెప్పబడినది.

తన కెడమవైపున పాముం జూచి నడచిన యెడల తానేగు కార్యము చెడుననియు, పా మఱచుచు పోయనచో తానేగు కార్యము పాడగుననియు, పాము పొరలుచుండ దాని కడుపు కనపడిన కార్యనాశనమనియు, ప్రయాణములం దివి సంభమగునేని యంతటితో వెనుకకు మఱలుటయె శ్రేయమనియు నురగశాస్త్రవిశారదులగుఋషులు వచించియున్నారు. మార్గ మేగునపుడు దారిలోఁ బాము కనఁబడి బెదరి పారిపోక నిలచియుండిన సకలశ్రేయములు కల్గుననియు, కుడివైపునుండి సర్పము వచ్చిన తాఁదలంచిన తలంపులు నెరవేఱుననియు, పడగ నాడించిన సంపత్కరమనియు, తనను చూచి పాము పడగ విప్పి ఆడిన ఘనజీవనము, శుభము, ధనలాభము తప్పక కల్గుననియు ఋషులు నుడివియున్నారు.

యజమాని చేనువద్దకుఁగాని, తోటవద్దకుఁగాని యేగుతరి నట పాము పడగ విప్పి యాడునేని, ఆఫలితము మిక్కుటమై పండుననియు, అదివఱకే అట నాడుచుండిన పాము తానట కేగగనే తన్నుం జూచి పారిపోయినచో, ఆపంట తాఁ దినుటకు ప్రాప్తముండదనియు, పాము పడగ విప్పి యాడినఫలమున పంట పండదనుకొనిన

పొలములు సైతము అపరిమితముగఁ బండుననియు, నురగశాస్త్రవిశారదులగు ఋషులు అనుభవము వలన చెప్పియున్నారు.

ఉరయూర్— ఉరగపురము చూడుఁడు.

ఉర్గళిత్రి గోత్రము — వీతహవ్య లేక యాస్కగణము చూడుఁడు.

ఉర్జగుండదేశము — ఉర్జగుండులను ప్రజలదేశము. కాశ్మీరమున కృష్ణగంగానది లోవలోఁ బైభాగమున నుండెనని పోల్చఁబడినది. వీరు దరదులకు సమీపస్థులు. వీరికి గురిజను రాజధాని యుండెను. దీని ప్రశంస మత్స్య పురాణము ౧౨౦ యందుకలదు.

ఉర్దరి గోత్రము — కుశికగణము చూడుఁడు.

ఉరిమిడిచెట్టు లా. Capparis religiosa. సం. అశ్మరిఘ్న, తిక్తశాక, వరుణ సర్వసాధారణముగ ఉరుముడిచెట్టు, ఉరుముడి చెట్టు అని పెక్కండ్రు వాడుచుందురు. ఇది వైద్యులుపయోగించునది. దీని యాకులరసము లేక కషాయము వెగటుగల్గి వేడిఁజేయును. ఆకలినిఁ గల్గించి పైత్యము జేయును. మూత్రావయవమందు గల్గినరోగమును నివారించి మల మూత్రముల వెడలించును. నాభియందుత్పన్నమగు విద్రధియను పేరుగల వ్రణమును మాన్పును. ఆహికజ్వరములు, దోషజ్వరముల నివారించును. ఉదావర్తశూల, గుదరోగములు, గుల్మరోగములు, పైత్యరోగములు, జిహ్వాదోషము, అజీర్తి, మేధోరోగముల నడంచును. చెవిలోని పురుపులు దీనిపసరుబోసిన మానును. ఆకులను గుదస్థానమున లేక పొక్కులు, కురుపులకు పైనికట్టిన మానును. కూరగవండి తినిన నీగుణములు జేయునందురు. అది దేహపుష్టినిచ్చును. ఆకులు వేరు నూరి పట్టువేసిన నది ఆవాల పట్టు వలె వేడిచేసి నొప్పులమాన్పును. ఆపట్టుఎక్కువ కాలముంచిన పొక్కులుపొక్కు నంతటి వేడిం చేయును. ఆకుల కాముదము రాసి వెచ్చజేసి కట్టిన వాపులు, పొంటలు నివృత్తియగును. మఱియు నాకుల రసము లోనికిచ్చినను మహా వాతపునొప్పులు తగ్గునని కొందఱనెదరు. ఎండిన యాకులపొగ పీల్చి ముక్కుగుండా వదలుచుండిన ముక్కుయెముకయందు జనించు పుప్పి పుండ్లు మానును. దీనిమ్రానుచెక్క కషాయము కడుములను మెత్తబరచును. లోని కిచ్చిన నిద్ర దెచ్చును. జ్వరము హరించి బలమిచ్చుననియు, చర్మ వ్యాధులు, మూత్రకృచ్ఛ్రము, వమనములు, అజీర్తి కట్టుననియుఁ జెప్పఁబడినది.

ఉరిమ్, తుమ్మిమ్— బైబిలుయొక్క యేదోయొకపుస్తక మొకరాతిపెట్టెయం దొకరికిం దొరకెననియు, నాపుస్తకముం జదువ ఉరిమ్, తుమ్మిమ్ అను క్రిస్టల్‌రాతిపొర రేకులు రెండందుఁ దొరకెనని కొందఱనిరి. మరికొందఱు దైవసంకల్పము నెఱుంగ నివి Oracles అనియు కొందఱనిరి. ఆదికాలపు హిబ్రూజాతివారి ప్రథమమతగురుప్రవక్త ఈరెండుపవిత్ర పదార్థములను తనహృదయమునందే ధరించియుండువాఁడని తెలిసెడిని. వానిని చేతంబట్టుకొని సోదిచెప్పు వారు భవిష్యద్విషయములను ప్రవచించుచుండు వారట.

హారమ్సువర్త సైక్లోపేడియా దీనిని నిరసించి యివి నమ్మఁదగినవి కావనుచున్నది.

ఉరిసిపాలచెట్టు-లా. Cissus acida. దీనింగూర్చి యంతగాఁ దెలియదు. వైద్యులు దీనిమంపను ఆయుర్వేదవైద్యమున నుపయోగించుచున్నారు. ఉరిసిపాలదుంపను శర్కరతోఁ గల్పి నూరి లోనికిచ్చిన మూత్రశంకవ్యాధి నివృత్తి యగుననియు, పలుచగ బిళ్లలుగఁ దరిగి అడ్డగ్ర

యను సుఖరోగమున పైనవేసి కట్టిన నివారణ మగుననియుం జెప్పుదురు.

ఉరుకు ఉరుకు మనేవారేగాని ఉరికేవారుండరు—పనిఁజేయుటకన్న కబుర్లు చెప్పుట తేలికయని భావము. (ఆంధ్రలోకోక్తి).

ఉరుగ్వే దేశము (Urugway Republic) — దక్షిణ అమెరికా ఖండమున లాప్లాటా దేశభాగమగు ప్రజాపరిపాలన దేశము. ఇది దక్షిణముగానున్నది. ౭౨,౦౦౦ చతురపు మైళ్ల వైశాల్యము గలది. (లాప్లాటా దేశము చూడుఁడు, దక్షిణ అమెరికా చూడుఁడు). మోంటివిడో ప్రభుత్వ కార్యస్థానమున్న పురము. ఇది లాప్లాటానదీతీరము. వర్తకస్థలము.

ఉఱుము మెఱుపులకు ముందు గాలి వేడియగుట — భూమింజుట్టి గాలి యున్నదనియు, అది పెక్కు పొరలుగ నుండు ననియు నెల్లరెఱింగినదే. భూమిసమీపమున నుండు క్రిందివరుసలు వేడిగను, ఆకాశమువైపు పైకివెళ్లినకొలఁది చల్లగ నీపొరలుండును. వేడి గాలి తేలికయగుట నాకాశముపైకిఁ దేలిపోవు చుండుటయు, ప్రక్కలనుండియు, పైనుండియుఁ జల్లనిగాలివచ్చి ఎగిరి, తేలిపోయిన గాలియుండిన స్థానము లాక్రమించుచుంటయు(వాయుచలనము) నెప్పుడు జరగుచునే యుండును. చల్లని గాలి భూసమీపమునకుం జేరి సకాలమున వేడియై అదియును అట్లే పైకితేలిపోవుచుండ చల్లని గాలి తిరుగ జేరుచుండును. ఇది వాయుచలన విధానము. మేఘములుఁదట్టమై మెఱుపుల ఉఱుముల తరుణమున విద్యుత్ప్రభావము ఆకాశమునప్రబలి వ్యాపించి గాలిని విద్యుచ్ఛక్తిమయ మొనర్చును. ఈమార్పునందు భూమినుండి పైకేగుచుండిన వేడిగాలి చోరలేక నిలచిపోవును. భూమిపైకి మామ్యూలుమేరకు చల్లనిగాలి ప్రవేశించుటకు వీలుకాకుండును. దానినిమనము వేడిగానున్నదని పల్కుదుము. ఉక్కగా నున్నదనియు, గాలి లేదనియు (Close) తలంతుము.

ఉఱుము — వర్షాకాలమరుదెంచ నాకసమున మేఘములు దట్టమై కూడియుండుతరి విద్యుత్తు (Electricity) బలపడి మేఘముల గుండా పరుగిడనారంభించును. ఒకమేఘము నుండి వేఱొకమేఘమునకుఁ బర్విడుతరి సమతలముగనుండిన చక్కగ నడచుంగాని, ఒకమేఘము నుండి జారి పల్లముగనున్న వేఱొకమేఘముపైఁ బడుతరిగాని, కేవలము క్రిందికిజారి (భూమియొక్క ఆకర్షణశక్తికిలోనై) భూమిపైఁ బడుతరిగాని గాలిపైఁబడుతరి నావిద్యుత్తును (శక్తిని) గాలి యించుక ఎదిరించి నిల్వఁజాలకపోవును. అట్టి విద్యుద్వాయువులు రెంటికింగల్గిన ప్రతిరోధము వేడినుద్భవింపఁజేయును. వేడివలన నచటిగాలి వికసించి విస్తరించుటతో నస్వాభావికమగు చలన నిరోధములుగల్గి పెద్దధ్వనియగును. ఆ ధ్వని తరంగములు మహావాయువుగుండా మనకుఁ జేరుటకు స్వల్పమైనను కొంతకాలము పట్టును. దానిని ఉఱుమనుచున్నాము. విద్యుత్ మన కగుపడుట కతిస్వల్పకాలమే చాలుఁగాన ముందుగ నగుపడుచుండును. ఆయగుపడుదానిని మెఱపనుచున్నాము. మెఱయుట యన ప్రకాశించుట యని యర్థము. ముందు మెఱపుకన్పించి పిదప ఉఱుమువిన్పించుట సహజము. ఉఱుముటయు, మెఱయుటయు నొకేతరి గల్గినను మన కడకు చేరుటకు ఉఱుమున కించుక యాలస్యమగుటకు వేఱుకారణము లేదు. కొండఱు పొరపాటున తలంచునటుల మేఘము లొండొంటితో రాసికొనుటవలన నెంతమాత్రమును కాదు. జలమగు విద్యుత్తు భూమిపైఁబడుతరి కొంతవఱకు నాశన మొనర్చును. దాని కతిసమీపమునందుండిన ప్రాణులు మృతినొందుటయు, వృక్ష.

ముల్ల పైఁబడిన నవి చచ్చుటయు సంభవించును. అతరి వానిని పిడుగందురు. కొందరజ్ఞతచే పిడుగును ఇంద్రుని రథపుశిలయో, మేకో యని తలంచిరి. తొల్లింటి రోమనులు జ్యూపిటరను దేవత పిడుగు, ఉఱుము, మెఱపుల కధినాథుడనిరి.

ఉరుశ్రవుఁడు — నరిష్యంతుని వంశస్థుఁడు. తండ్రి పేరు సత్యశ్రవుఁడు. సత్యశ్రవర్షి ఋగ్వేదాధ్యాపకుఁడని తెలియుచున్నది. మఱియు నరిష్యంతుని సంతతియందే వీతిహోత్రుఁడను వాని పుత్రునకును ఉరుశ్రవుండని పేరు కలదు.

ఉరూఢ గోత్రము - భరద్వాజఉపగణము చూడుఁడు.

ఉర్మియాసరస్సు — పారశీకదేశము చూడుఁడు.

ఉర్ పట్టణమునందలి చంద్రుని దేవస్థానము ఉర్ పట్టణము ఛాల్డియా దేశములో నుండిన పురము. (ఛాల్డియనులు, ఛాల్డియాదేశము, ఛాల్డియారాజ్యము చూడుఁడు). ఇచట చంద్రునకు కర్పింపఁబడిన దేవాలయము కలదు. దానినిప్పు డచటివారు జగ్రాత్ అనుచున్నారు. అది క్రీస్తు మునుపు మూడువేల సంవత్సరములనాఁటి పనిగ పరిశీలకులు పోల్చిరి. ఇత్తావు నొకతరి దేవుని స్నేహితుఁడైన అబ్రహాముప్రవక్త దర్శించెనని యచటివారనెదరు. ఈపరిసరములఁ ద్రవ్వఁబడిన తావులందు బయల్పడిన గోరీలలో మానవశరీరచిహ్నములే గాక, ని ముల కవసరమగునవియు, తెలియనివియు నగు ననేకవస్తువులుకూడ దొరకియున్నవి. వీరిమతమేమో అప్పటివారికి పునర్జన్మములందు నమ్మక ముండెనో లేదో, చంద్రు నేల వీరు పూజించిరో పరిశీలన జరుగఁదగినది. అబ్రహాము దేవుని చెలికాడని బైబిలునందు చెప్పఁబడినది. ఈతావు మెసపొటేమియాదేశమున ఇరాక్రాయి నంటి యున్నది.

ఉలవలు (ఉలవ) చెట్టు — లా. Dolichos. unichos లేక, Dolichos biflorus, ఆంగ్ల. Horse-gram- సం. కులత్థిక తామ్రబీజ. అరవమున కొళ్లు.

సర్వసాధారణమున తెల్లఉలవలను ఉలవలని వాడుదురు. ఇవిగాక ఎఱ్ఱఉలవలు, నల్లఉలవలు, అడవిఉలవలు అని మఱిమూడుభేదములునుకలవు. ఉలవలు సామాన్యముగ నొకవిధమగు గుణమే గల్గియుండునుగాని, నల్లఉలవలు ఎక్కువబలముగ పనిచేయుననియు, అడవిఉలవలందు వేఱుగుణములు కలవనియు గనిపెట్టఁబడినది. ఉలవలను కషాయముగ నొనర్చియు, చూర్ణము (పిండి) గ జేసియు, ఉలవపప్పు, ఉలవకట్టు, ఉలవగంజి మొదలగు రూపములుగ నొనర్చియు వండియు వైద్యులు వాడుచుందురు. వెగటుగ నుండి వేడి చేయును. ఇంచుక పైత్యముగూడ చేయును. శరీరము స్థూలమగుట నివారించును. వీర్యనష్టము గల్గించును. రాతిని బద్దలుజేయు శక్తిగలదు.

ఉలవలయం దీక్రిందిగుణములు కలవని చెప్పఁబడినది. అనగా నీరోగములను హరించునని భావము. ఉదరరోగములు, ఊపిరిగొట్టునొప్పి, ఎక్కిళ్లు, కఫరోగములు, కుసుమ, గుదరోగములు, గుల్మరోగము, తూని, ప్రతూని, అనులోమము మొదలగు సర్వవాతములు, నేత్రరోగములు, పీనస, స్త్రీల బహిష్ఠరక్తస్రవదోషములు, మధుమేహము, మలబద్ధము, మూత్రకృచ్ఛ్రము, మూత్రబద్ధము మొదలగు మూత్రరోగములు, మూలవ్యాధి, రాజయక్ష్మ, శ్వాసకాసలు, శూలలు నివారించును.

అడవి ఉలవలకు లాటిన్ భాషయందు Dolichos uniflorus అనియు, ఆంగ్లమున Wild horse gram అనియు సర్వసాధారణముగ కలకొటిగింజ అని వాడుకపేరును కలదు.

ఇవి మలమూత్రబద్ధము నివారించి ఎక్కిళ్ళు, కఫ రోగములు, పైత్యదోషము, నేత్రరోగములు నివారించుననియు మేధస్సునందలి మొలకల రోగము నివారించుననియు, గింజలగంధము కండ్ల కలక, ఎఱుపులు, పొరలు నివారించుననియు, ఇంకను కండ్లపొరలుగూడ నయమగుననియుం జెప్పఁబడినది. ఇది చేయు దోషములకు విరుగుడులు- కలినీళ్లు, తేనె, నూనె, నెయ్యి అని చెప్పఁబడినది.

ఉలవలవ్యవసాయము — వర్షములు లేకున్నను మంచునంబుఁ బెరిగి పండుపంట. ఇది పశు, పక్ష్యాదుల యాహారముగ నుపయోగించు పప్పుజాతి పంట. ఇది నల్లరేగటలందు, గరప భూములందుకూడ ఫలించు తేలిక పంట. దీనిని పూతయదనున భూమిలోనికిం దున్నివైచిన భూమి సారవంతమగునని అనుభవజ్ఞులగు రైతులనుచుందురు. యకరమున కిరువది పౌనుల విత్తులంజల్లుదురు. ఇది వైను లేక నాల్గు నెలలకు పండి కోతకువచ్చును. యకరమున కారుటన్నుల పంటపండునని చెప్పఁబడినది. ఉలవకు భూమిని ఎక్కువగ మందలనాపి మరమ్మతు చేయనక్కర లేదందురు. ఉలవచెట్టు సాంగముగ పశువుల యాహారమగును. ఉలవల నుడకబెట్టక నానించి పశువుల కాహారమిడుట మంచికాదని పరిశీలకులనుచుందురు.

ఉల్కలు — ఏరోలైట్సు చూడుఁడు.

ఉల్కాపాతము— (Shooting Star) సూర్యుఁడు మొదలగు నాకాశజ్యోతుల నాశ్రయించుకొని భూమివలె వానిచుట్టు తిరుగునట్టి యసంఖ్యాకములగు భూములవంటివి, చిన్న చిన్నవి అనేకవేల కోట్లాకసమునఁ దిరుగుచుండుననియు, అందు కొన్ని కొన్నిటన్నుల బరువుండనోపుననెమోయనియు, తక్కినవి పెక్కులు కొన్ని గ్రేయినుల బరువుండుననియు ఖగోళ శాస్త్రవేత్తలు కన్పెట్టిరి. బరువుతక్కువయగుట యాకర్షణ విధియుంపు స్థిమితము జాలక ఒండొకటి రాసికొనుచుఁ దిరుగురీతినిఁ చలించుచుండు కతన నేదేని యితర గ్రహముల ఆకర్షణ లోనికిఁ జేరెనేని దారితప్పి దానిపై కేగును. పటిమగోల్పోయి బరుగున బడుట వేగమున మహావాయు మండలియందలి ప్రాణవాయువు (ఆక్సిజెన్) ఉదజని (హైడ్రోజన్) మొదలగు గాలులుప్రజ్వలింప మండుచు బూడిదయగుచు నాయాకర్షించు గ్రహముపైఁబడును. అట్లే భూమిపైఁగూడ పడుట మనమప్పుడప్పుడు జూతుము. దానికి ఉల్కాపాతమని (Shooting Star) పేరు. నక్షత్రము రాలినదని యందురు. కాలి బూడిదకాకుండ మిగిలిపోయి భూమిపైఁబడినముక్కకు మీటియోరైట్ (Meteorite) అనిపేరిడి యున్నారు. ఉల్కలను ఏరోలైట్సు (Aerolites) అనియు నందురు. జర్మను భాష నుండి యీపదము కల్గినది. Aer అన గాలికిని Lithos రాతికిని అర్థము. ఇవి తరచుగ భూమిని సమీపించు కతన భూమింజుట్టియున్న వాయు మండలియందు జేరికొనుచు, కాలి భగ్నమగుచునే యుండునని ఆంగ్లపండితులు కనిపెట్టిరి.

ఉల్కాయుని గోత్రము — నిధృవగణము చూడుఁడు.

ఉల్ముకుఁడు — తండ్రి చక్షుర్మనువు. తల్లి నడ్వలాదేవి. ఈతఁడు కనిష్ఠపుత్రుఁడు. భార్య పేరు పుష్కరిణి. అంగుఁడు, సుమనసుఁడు, ఖ్యాతి, క్రతువు, ఆంగిరసుఁడు, గయుఁడు నను నార్గురు పుత్రులుకలరు.

ఉలూకుడు — శకుని చూడుఁడు.

ఉలూఖరేఖ — పురుషసాముద్రికము చూడుఁడు, స్త్రీసాముద్రికము చూడుఁడు.

ఉలూతబభ్రు గోత్రము — కుశిక గణము చూడుఁడు.

ఉలూపి లేక ఉలూచి — తండ్రి వాసుకి. నాగకన్యక. అర్జునునివలన ఇలావంతునిఁ గనెను.

ఉల్లి ఉల్లి నీరుల్లి యనియు, తెల్లఉల్లి యనియు, అడవిఉల్లియనియుం ద్రివిధములు. ౧. నీరుల్లి (నీటిఉల్లి) దీనిని సర్వసాధారణముగ ఎఱ్ఱఉల్లి అనియునందురు. లా. Allium cepa. ఆంగ్ల. Onion. సం. పలాండు, ముఖదూషణ, సుకంద యని పేర్లుకలవు. ఇది సర్వసాధారణ ముగ నెఱ్ఱనిరంగు (Scarlet) గ నుండుంగాన నెఱ్ఱవుల్లి యనెదరుగాని దీనియందు కేవలము తెల్లరంగుగల ఉల్లిపాయలు ఒకజాతియు, పసుపు పచ్చరంగుగల ఉల్లిపాయలజాతి యొకటియు కూడ గలవు. ఇంకను, ఆంధ్రదేశమునం దెలుఁగనగు చిన్నజాతి ఎఱ్ఱఉల్లియు, విదేశములనుండి తెప్పించి సారవంతమగు భూములలో మంచిపరిస్థితులందుఁ బెంచఁబడిన పెద్దజాతి ఎఱ్ఱ (లేక నీరుల్లియు) వుల్లియు స్పష్టమగు రెండు భేదజాతులుగఁ గాన నయ్యెడిని. ఇట్టి పెద్దజాతివగు నీరుల్లిపాయల యందునను ఎఱ్ఱని రంగుగలవియు, తెల్లనిరంగు గలవియు, పచ్చనిరంగు గలవియు మూఁడుగ భేద జాతులును కలవు. నీరుల్లి చిన్నమొక్కగ తన యాకులనడుమనుండి యొక గొట్టమువంటి కాడ పొడుగుగనిలచి దానితలను గుత్తివలెఁబూచి కాచినచిన్న గింజలను నాటుటవలనను, మఱికొం దఱు సన్నపు చిన్నచిన్న ఉల్లిపాయలం బాతి మొలపించుటవలనను పైరుచేయఁబడునది. దీనిని భోజనపదార్థముగ పెక్కండ్రు వాడుచున్నారు. దీనియందౌషధోపయోగము గూడ కలదు. మఱియు నీరుల్లి కొన్ని దుర్గుణములు గూడ గల్గించునని చెప్పఁబడినది.

నీరుల్లిపాయలరసము- పైత్యశాంతియు, మేహ శాంతియుఁ గల్గించుననియు, మూత్రములోని సుద్దను హరించుననియు, రక్తనాళములం బరిశీ లించుననియు, ఇంద్రియములకు చురుకుదనముం బుట్టించుననియు, ఒంటికిపూసినచో ఓడవాండ్ర రోగము (Scurvy) నివారణమగుననియు, పురు గులు కుట్టినచోట రుద్దిన మంట శమించు ననియు, ముక్కులోపిండిన మూర్ఛనుండి తెలివి వచ్చుననియు, వడకొట్టినవారికి శరీరమునరాసిన శాంతికల్గుననియు, ఇంచుక కండ్లకిడిన రేజీకటి, కండ్లకలక, ముక్కులోనిడిన నాసరోగములు తగ్గుననియుఁ జెప్పఁబడినది. మఱియు నజీర్తి, కడుపుబ్బు, కర్ణరోగము, గర్భవాతములు, గ్రహ ణులు, జ్వరములు, మూలశంఖరోగము, రక్త మూత్ర, రక్తాతిసారములు, శ్లేష్మరోగముల నడఁచుననియుం జెప్పఁబడినది.

నీరుల్లిపాయ విరేచనము వెడలించి, దేహ పుష్టియు, వీర్యపుష్టియు గల్గించెడిని. కుట్టినచోట రుద్దినచో పాము, తేలు, జెఱ్ఱికాటుల విషములే గాక వెఱ్ఱికుక్క విషముగూడ శమించునందురు. ఉల్లివిత్తనములు నూరినముద్ద కండ్లకిడిన కను రెప్పలందలి పాండిమ నివర్తించును. ఉల్లిపాయల రసము దంతరోగములనాపును. తిమ్మెరపైరుద్దిన శమింపఁజేయును. మఱియు నీరుల్లియందు బుద్ధి మాంద్యము, అధికముగదినిన అజీర్తి, పరాకు, పార్శ్వపునొప్పి, శరీరమున క్రిములుకల్గించు దుర్గు ణములు కలవని చెప్పఁబడినది. నీరుల్లియందలి దోషములకు ఉప్పు (నీళ్ల) తోఁ గడుగుటయు, పులుసులో నుడుకుట, నేతిలో వేయించుట పరిహారములని చెప్పఁబడినది.

౨. వెల్లుల్లి. లా. Allium sativum. ఆంగ్ల. Garlic. సం. మహౌషధ, రసోనా, లశున, వెల్లుల్లిని తెల్లఉల్లి యని యందురు. మిగుల వేడిచేయును. విరేచనము గావించును. శరీర

ప్రకృతిని మార్చును. సర్వవాతములను హరించును. అన్ని వాతనొప్పుల నివారించును. దేహమును పచ్చ బారజేయు జ్వరమును హరించును. వీర్యము తగ్గించును. స్త్రీలకు ఋతురక్తమును శుభ్రపఱచును. కాలు సేతులు వణకురోగము నివారించును. మూత్రపుసంచిలో జనించు శిలలను హరించును. సర్పవృశ్చిక విషయములనే గాక వెఱ్ఱికుక్కల విషము విరుచునని చెప్పఁబడినది. మఱియు వెల్లుల్లి తరుచు తినుచుండు వారికి తలవెండ్రుకలు నెరయక నల్లఁబడునని యందురు. వెల్లుల్లి నూరి కట్టుటవలన గోరుచుట్టు, కణుపుజ్యేష్ఠ, మశమశూలలు, గడ్డలు, కంతులు కూడ నివారణమగునని చెప్పఁబడినది. ఇంకను సర్పవిషము హరించుట యుండిది మణి వంటిదనియు, పాము కరచినచోట కోసి యంటించిన విషముం బీల్చునవనియు జెప్పుదురు. గుదస్థానమునందలి దద్రు దీనిరసమున నివారణ మగునట. బహుమూత్రరోగము కూడ శాంతించునట. ఇందు ఒంటిరేక వెల్లుల్లిపాయ లని కొన్ని యుండెడిని. అవి పాముం జంపగలవని చెప్పబడినది. పాము లా వాసనకడకుం జేరక మఱలి పర్విడును. పార్శ్వపు తలనొప్పులు నివారణ మగును. అధికముగఁ దినిన నపుంసకత్వమును గల్గించి, తలనొప్పిగూడ బుట్టించును. కాళ్లు చేతులందు మంటల గల్గించును. రక్తప్రవాహమునకు త్వరితగతిం గలుగఁజేయును.

వెల్లుల్లి కల్గించు దుర్గుణములకు నేయి, పాలు, పులుసు, బాదముపిక్కలలోని నూనె, దానిమ్మకాయల రసము, ఉప్పుతో నీరున ఉడికించుట పరిహారములని చెప్పఁబడినదట. వెల్లుల్లియాకుల కూర పైత్యము, కాక జేసి శూలల నడఁచుననియు, విరేచనబద్ధము గల్గించుననియు చెప్పుదురు.

3. అడవివుల్లి గడ్డలం గరుగ జేయును. నూరి తలకు వ్రాసిన పేలం జంపును. తనకు మర్దన చేసిన మూర్ఛ, బెంగ నివారించి ధైర్యమును గల్గించును. మూత్రమును వెడలించును. అధికముగ వాడిన వాంతులు, వికారముల బుట్టించును. మఱియు నిది గుఱ్ఱముల మూత్రబద్ధమును నివారించునందురు. గుఱ్ఱముల జ్వరమును నివారించు నట.

ల్లి ఉంటే మల్లీ వంటలక్కే — ఆంధ్రలోకోక్తి.

ఉల్లేజి — వాణిజ్యసంబంధపరిభాషాపదము. Ullage- దీనికి waste అనియు, కారిపోవుటయనియు నర్థములుకలవు.

ఉవ్వచెట్టు — లా. Dillenia speciosa. దీని కాయ జిగురుగల్గి పుల్లగ నుండును. పైత్యశ్లేష్మములను హరించి నోటిని శుభ్రపఱచును. ఇంచుక గురుత్వముగ నుండి విరేచనబద్ధము చలువయుఁ జేయును. పండు వీర్యవృద్ధి గల్గించుననియుం జెప్పఁబడినది.

ఉశంకు — అత్రి, చంద్ర, యాదవక్షత్రియుఁడు. తండ్రి అహి. కుమారుఁడు చిత్రరథుఁడు. ఉశంకునకు భేరుశంకుఁడనియుఁ బేరు కలదు.

ఉశనస్సు — అత్రి, చంద్ర, యాదవ, హేహాయ (తాళజంఘ) వంశక్షత్రియుఁడు. వృష్ణి కుమారుఁడు. సుతునిపేరు రెండవమాహిష్మతుఁడు (చేదిదేశాధీశుఁడు).

ఉశనుఁడు — ఈతనికే శుక్రుఁడను (మారు) పేరవాడు "ఉశన" నామముతోఁ గొన్ని నామములును, శుక్రనామముతోఁ గొన్ని యధర్వసూక్తములుం గలవు. శుక్రునకు "ఉశన" నామము నిఘంటువులందుఁ గలదు. శుక్రనామముతోఁ నొక నీతిశాస్త్రమును (శుక్రనీతి), ఉశననామముతో నొక స్మృతియు (ఔశనస్మృతియు) ప్రసిద్ధములై యున్నవి. శుక్రునకు భార్గవ నామము ప్రసిద్ధమై యుండుటయు, భార్గవపురాణ

మను నొక పురాణముకూడ నుండుటయుం దలంచిచూడ, శుక్రుఁడే భార్గవపురాణకర్త యని కూడఁ దలంప వీలగుచున్నది.

ఉశినార — (పర్వతపఙ్తి) గంగానది పపర్వతములగుండా చొచ్చుకొని యివ్వలి సమతలప్రదేశమున కేతెంచునో ఆ సపాదలక్ష (శివాలిక్) పర్వతములభాగమునకు పేరు. హరిద్వారముకడ నున్నవి. దీనిప్రశంస కథాసరిత్సాగరమున గలదు.

ఉశీనరదేశము — ఉశీనరమహారాజు పాలనమునుండి పేరందిన దేశము. ఇంకను మహామనుఁడు, శిబిచక్రవర్తి ఈదేశము నేలిరని చెప్పఁబడినది.

ఉశీనర మహారాజు — అణువంశయుఁడు. తండ్రి మహామనుఁడు. కుమారుఁడు శిబిమహారాజు. ఈతనినుండియే యీతఁడేలిన దేశమునకు ఉశీనరదేశమని పేరయ్యెను. తితిక్షువు సోదరుఁడు. (యయాతిమహారాజు చూడుఁడు, ఉశీనరదేశము చూడుఁడు).

పురూరవచక్రవర్తి కుమారుఁడు ఆయువు. అతని సుతుఁడు నహుషుఁడు. అతని సుతుఁడు యయాతి. అతని సుతుఁడు అణువు. అణువునకు సభానలుఁడు, సభానలునకు గాలానలుఁడు, అతనికి సృంజయుఁడు, సృంజయునకు రంజయుఁడు, అతనికి జనమేజయుఁడు, జనమేజయునకు మహాకాలుఁడు, అతనికి మహామనుఁడు, అతనికి ఉశీనరుఁడును జన్మించిరి. ఇది వీరివంశక్రమము. ఇతని కుమారుఁడు శిబిచక్రవర్తి గొప్పయాగము లొనర్చిన వాఁడు. ఇంకను ప్రహ్లాదుని కుమారునకు శిబియని పేరు. శిబిచక్రవర్తికుమాళ్లు ౧. వృషదర్భుఁడు, ౨. సువీరుఁడు, (ఈతని దేశమునకు సౌవీరదేశమని పేరు కల్గెను,) ౩. కేకయుఁడు (ఈతనిదేశమునకు కేకయదేశమని పేరు కల్గెను), ౪. మద్రుఁడు (ఈతనిదేశమున కీతని నుండియే మద్రదేశమని పేరుకల్గెను). ఈతని సుతులు- శిబిచక్రవర్తి, నృగుఁడు, నవుఁడు, క్రిమిసువ్రతుఁడను వారలు.

ఉశీరకులగోత్రము — ఆర్యవైశ్యుల ౧౦౨ గోత్రములలో నొకటి. (వైశ్యగోత్రములు చూడుఁడు). ఉశీరకుల (ఉశిరికుల) గోత్రము, ఏకార్షేయగోత్రము (౩౪), సంస్కృతగోత్రము, దేవవల్క్యస, దేవవల్క్యగణము, హరివత్సర్షి, ఆపస్థంబ సూత్రము, యజుశ్శాఖ, ప్రమాణ గ్రంథము ఆద్యప్రవరఖండ. సమానగోత్రము హరివత్సస. భీమేశుఁడు దేవత. భార్య భ్రమరాంబ. సింహాచలము తపస్థానము. భ్రమరసరస్సు తటాకము. జపములక్ష. దీపములు ౩౫. సంఖ్య ౭౧. స్వర్ణము దానము. ఉసిరిక వర్జనీయము.

శేనస్సు — తండ్రి వేదశిరుఁడు.

ఉష్ట్ర కంటకభక్షణ న్యాయము — లొట్టిపిట్టను పూలతోటలోనికిఁ దోలినను, పండ్లతోటలోనికిఁ దోలినను, అది తిను ముండ్లనే వెదకుకొనునుగాని, తన కుపచరింపని యన్యములగు మంచిపదార్థములను, గొప్పవస్తువులను కాంక్షింపదు. అధములు గొప్పవాటిని గాంక్షింప రనుట కీన్యాయమును వాడుచుందురు.

ఉష్ట్ర లగుడ న్యాయము — లొట్టిపిట్టను లొంగదీయ కఱ్ఱ నుపయోగింపుమని భావము.

ఉషాదేవి — బాణాసురుని కుమార్తె. ఈతఁడు హిమాలయములపై నిప్పటి గఢ్వాలు సంస్థానరాజ్యమున బదరీకేదారమార్గమునం గల ఉఖీ (ఉషా) మఠమునకుం గతిపయదూరమున నుండెడు శోణితపురము రాజధానిగ రాజ్యమేలిన వాఁడు. ఉఖీమఠము గట్టించిన దీయుషాదేవియే

యండురు. ఈమె అనిరుద్ధుని భార్యయయ్యెను. అనిరుద్ధుఁడు శ్రీకృష్ణునిపౌత్రుఁడు. (బాణాసురుఁడు చూడుడు).

ఉష్ట్రాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. బోరగిల పరుండి కాళ్లనుమడిచి పాదములను పిరుదుల కానించి చేతులతో నాపాదములం బట్టుకొని ముఖము కొంచెము పైకెత్తియుంచుట ఉష్ట్రాసన మనఁబడును. ఇందువలన గమనశక్తి వృద్ధియగు టయు, ఆకలిదప్పులను సహించుశక్తి గల్గుటయు సంభవించునని చెప్పఁబడినది

ఉష్ట్రాక్ష గోత్రము — జమదగ్నివత్స ఉపగణము చూడుఁడు.

ఉష్ణోదకము — సర్వసాధారణముగ వేడినీళ్ల కుష్ణోదక మనెదరు. ఆయుర్వేదవైద్య శాస్త్రమున నాల్గువంతులలో మూడువంతుల నీరు రావిరియై యెగిరిపోయి నాల్గవవంతు నీరు నిలచునటుల గాచినఁ వేడినీళ్ళని చెప్పఁబడినది.

ఉష్ణోదకము యొక్క రుచి — దాహోదకమునందు గాలి కరఁగిపోయియుండును గాననే, అది Sparkle of nice drinking గా నుండుటయు, రుచిగానుండుటయు గల్గుచున్నది. ఇట్టిజలము లధికమగు లోతులేని నదీప్రవాహము నందుండునని కనుగొనఁబడినది. ఇట్టి దాహో దకము నేకారణముచేతనైన కాచితిమేని దాని నుండి వెడలు ఆవిరితో దానియందుఁ గరఁగియున్న గాలియంతయు వెడలిపోవును. కాన నాయుద కము రుచికరమైయుండదు. అట్టితరి దానియందలి బేక్టెరియా మైక్రోబ్సు చచ్చియుండును. దానిని చక్కగ వడకట్టి తిరుగ రెండు పాత్రములలో నొకటినుండి వేఱొకదానికి ఎత్తుగా తిరగబోయుదు మేని గాలిగుండా అది పడుతరి కొంతగాలిని తిరుగ లోనికిం జేర్చుకొని Sparkle of nice drinking గా నై తిరుగ రుచికరమయ్యెడిని. తేయాకు కషాయముగాని కాఫీకషాయముగాని ఇట్లు తిరుగబోయుటవలన నధికరుచికర మగుట కిదియె కారణమని కనిపెట్టఁబడినది.

ఉసిరిక చెట్టు — లాటిన్ పదము Phyllanthus emblica. ఆంగ్ల పదము Myrabolan tree. సంస్కృతమున, అమృత ఫల, ఆమలకీ ధాత్రి యని పేర్లు. ఉసిరిక. తులసీబిల్వము, వావిల, ఉత్తరేణి, కపిత్థము, శమీ, ఆమలకము, ధూర్వము నను నష్టబిల్వము లలో నొకటియై పత్రిపూజ కర్హమైనది. ఇది సర్వసాధారణముగ ఉసిరిక యని వాడఁబడు పెద్ద ఉసిరిక, లేక ఆమలకమైయున్నది. కానిఉసిరికలందు పెద్దఉసిరిక యనియు, రసఉసిరికయనియు, నేల ఉసిరికయనియు, మూడుభేదములుగఁ జెప్పుదురు. అందు నేలఉసిరిక యనంబడునది కేవలము వైద్యోపయోగకరమగు చిన్న జాతిమొక్కయే గాని, కాయ లుపయోగించునది కానేరదు.

౧. పెద్దఉసిరిక లేక ఆమలకము. దీని కాయల నెక్కువగ భోజనార్థ ముపయోగించు చున్నారు. వైద్యోపయోగమును మిగులగలదు. పెద్దఉసిరికకాయలు, లేక కాయలందలి రసము లేక కషాయము త్రిదోషముల నడఁచును. త్వ భ్రమ నివారించి నేత్రములకుఁ జలువఁజేయును. శరీరమునకుఁ బటుత్వము నిచ్చును. చర్మరోగ ముల నడంచును. విరేచనముజేసి, వీర్యమునకుఁ బుష్టిఁ నొసంగును. మేహశాంతి యొనర్చును. కఫము, మూలవ్యాధి, పురాణరక్తగ్రహణి నివా రించును. ఉసిరికకాయలు ఎండబెట్టిన వరుగు ఇంచుక విరేచనబద్ధ మొనర్చి పురాణరక్తగ్రహణిని నివారించును.

ఉసిరిగచెక్కరసము, లేక ఆకురసము, లేక కషాయము, చలువజేసి త్రిదోషముల హరిం చును. జ్వరము, అతిసారము, నీళ్లవిరేచనములు,

విదాహదోషము, సెగరోగదోషముల నడంచి కుళ్లిన వ్రణములను మాన్పును. ఉసిరికను పచ్చడి చేయుదురు. వడియములుగఁ జేసి యొండించి వాడుదురు. ఇవి పాతవియగుతరి పథ్యము.

౨. రసఉసిరిక - చలువఁజేసి పలలమేహము మొదలు సర్వమేహముల నడంచి వీర్యవృద్ధి నొసంగును. ఇంచుక శ్లేష్మవృద్ధియుం జేయు నందురు.

3. నేలఉసిరిక - ఇది చిన్న మొక్క. వైద్యోపయోగమున కనుకూలించునదియే గాని, ఊర గాయలకు పనికిరాదు. భోజనోపయోగము లేశమైనను లేదు. లా. Phyllanthus niruri సం. భూమ్యామలకీ, తమాలికా, వితున్నకా అని పేర్లు కలవు. వాతపైత్యముల ఉద్రేకమడంచి మేహశాంతి కల్గించును. మలమూత్రముల వెడలించును. తామరలు, ఉబ్బులు, గ్రహణి, పాండువు, సెగదోషముల నివారించును. వ్రణములు మాన్పును. స్త్రీల రక్తస్రావమును కట్టును. గజ్జి, పల్లికలు, పొక్కులు, నోటిపూత, తామర నివారించును. వీర్యవృద్ధిం గల్గించును. ఉసిరికకు విరుగుడులు- ఆవాలు, బాదము, పోగడపండ్లు, తేనె యని చెప్పఁబడినది.

ఉసురు (ప్రాణము) నిలిస్తే ఉప్పు అమ్ముకొన్నియైనను జీవింపవచ్చును- ఆంధ్రలోకో బ్రతికిఉంటే బలుసాకేరుకొని తినవచ్చునను సామెతయు నిట్టిదియే

ఉస్తి చెట్టు లా. Solanum trilobatum. దీనిని ఉచ్చ్వింత చెట్టనియు నందురు. ఇది కాశీఉస్తియనియు, ముళ్లఉస్తి యనియు, ద్వివిధము. ఇందు కాశీఉస్తి చెట్టునకు ముళ్లుండవు. రెంటికి నీగుణగణములు సమానమైనను కాశీఉస్తి శ్రేష్ఠమనఁబడుచున్నది. ఉస్తికాయలను నెండించిచేసిన ఉస్తివరుగు కూరగనుపయోగింపఁబడుచున్నది. ఉస్తివేరు, ఆకులు, పూవులు, కాయలు చేదుగనుండి త్రిదోషహరములనియు, దీనికషాయము నివేగుణములగల్గి వేడిచేసి జఠర దీప్తినిచ్చి బలముగల్గించుననియు, మూలవ్యాధి, శ్వాసకాసలు, చర్మరోగములు, ఎక్కిళ్లు, దురదలు, క్రిములు నడంచి విరేచనము జేయు నందురు. అధికమైన విదాహము, గుండెభారము గల్గును. దీనికి తేనెకల్పిన జలము విరుగుడని చెప్పఁబడినది.

ఉస్తిజాతియందు జిడ్డుఉస్తియని వేఱొకఁ తి కలదు. ఇది వంగ చెట్టు పోలికనుండి అధికముగ ముండ్లుగల్గి పసుపుపచ్చగ ఉస్తికాయలం బోలిన కాయలంగాచెడిని. ఇవి విరేచనకారి. శ్లేష్మను హరించును. పసిబాలుర దగ్గునకు, అగ్నిమాంద్యమునకును నేతియందు మరగించి పట్టుదురట.

ఉస్మాన్ లేక ఉత్మాన్ (Ottoman) **రాజవంశము** — ఈఉస్మాన్ మహనీయుఁడు క్రీ. శ. ౧౨౫౯-౧౩౨౬ కాలమువాఁడు. ఈరాజవంశమునకు మూలపురుషుఁడు. జన్మస్థానము బిత్తైనియా యనియు, తన స్వజనసంఘమునకు ౧౨౮౮ లో నాయకత్వమునకు వచ్చెననియు, క్రమమున చుట్టుపట్లనున్న తురుష్క (Turkish) సంఘమును, తార్తారులను జయించి వశపర్చుకొని ౧౨౯౯ లో సుల్తానను బిరుదము వహించి ఉస్మానాలీ లేక ఉస్మాన్ రాజవంశమును స్థాపించినవాఁడు. రానురానిదియే ఉత్మానుగమారి ఐరోపాదేశములవారిచే Ottoman అని పిలువఁబడుచున్నది. ఆంగ్లమున నీవంశము వారిచే పాలింపఁబడిన టర్కీప్రభుత్వ సామ్రాజ్యమును Ottoman Empire అనియనిరి. ఈ సామ్రాజ్యమొకప్పుడు విస్తీర్ణమునందును, వైభవమునందు నుచ్చదశయందుండి, యూరపుఖండము

నంగూడ వ్యాపించినది. కాని పాలకుల యశక్తతచే బందోబ్మ్సుదవ శతాబ్దాంతమునకు జీర్ణదశ నందెను.

ఉహానగోత్రము శండిల గణము చూడుడు.

ఉక్షాయనగోత్రము—వాధ్ర్యస్య లేక మిత్రయుపగణము చూడుడు.

ఊడికూర చెట్టు— దీని ఆకురసము గ్రహణి, గుల్మము, విద్రధి, కఫముల నడంచుననియు, నగ్నిదీప్తి నిచ్చుననియుఁ జెప్పఁబడినది. వేడిచేయును.

ఊడగచెట్టు — లా. Alangium decapetalum. ఆంగ్ల. Sage-leaved Alangium Hexapetalum. సం. అంకోల, దీర్ఘమూలక, నికోచక. ఊడుగ ఎఱ్ఱని, తెల్లని, నల్లని రంగుల పూవులుపూయును. అందెఱ్ఱని పూవులంబూయునది బల్మముగ పనిచేయునందురు. ఊడుగవేరుచెక్క సర్పవిషముల నడంచునని చెప్పఁబడినది. వేడిచేసి రక్తాతిసారము, కుష్ఠు, వ్రణములు, సవాయి మొదలగు చర్మరోగములు, జ్వరములు, ఉబ్బురోగము, వెఱ్ఱికుక్క వెఱ్ఱి నక్కకాటు విషములు, మేహవాతపునొప్పులు, మూలవ్యాధుల నడంచునని చెప్పఁబడినది. అధికమైన వమనముగల్గును. దీనిని వమనముచేయింప వలసినతరిఁ బాలతోఁగల్పి లోనికిత్తురు. ఊడుగకు కరక్కాయచూర్ణము, సజ్జాక్షారము, తేనె విరుగుడులని చెప్పఁబడినది.

ఊడుగవిత్తువంటివాఁడు — అనఁగా తుదకు తన స్వస్థలమునకు లేక తన స్వంత మనుష్యులం జేరుకొనువానింగూర్చిన వాడుకలోకోక్తి. (ఆంధ్రలోకోక్తి).

ఊదకూటి బలము, ఉద్యోగ బలము అట్టేకాలము నిలచునవి కావు — ఆంధ్రలోకోక్తి.

ఊపిరి (Breathing) - ఉఛ్వాసరూపకమై లోనికుంబీల్చు గాలియు, నిశ్వాసరూపకమై పైకి వదలుగాలియు (కలిసి) ఊపిరియనఁబడుట నెల్లరెఱింగినదే. ఇది నాశికారంధ్రములనుండిగాని, నోటినుండిగాని సరాసరి ఊపిరితిత్తుల (Lungs) కడకుం జేరుచున్నదని యనుకొనరాదు. నిజమున నీయూపిరిగాలి నాళముల యడుగుభాగమునకుం గూడ జేరజాలనంతటి బలహీనముగ విశ్రాంతి కాలములం దూపిరియాడుచుండెడిని. శ్రమపడి పనిపాటులొనర్చునపుడును, భోజనానంతరమున కొంచముకాలమును, అందుముఖ్యముగ శర్కర, నెయ్యి మొదలగు బలవత్పదార్థములం గల్గిన భోజనముకుంబిదపను (ఏలనన, నిట్టి పదార్థము త్వరితముగ దహనమై Carbon Dioxide గామారును) మనుష్యులు బలముగను లోతుకుంజనునటుల నూపిరిదీయుట గల్గుచుండును. వేడికల్గియుండు తావులను, చలిప్రదేశములను, బలముగ నుఛ్వాసము, నిశ్వాసముగల్గుట సంభవించుచుండును. వృద్ధులు, బలహీనులు, బలహీనముగ నూపిరిఁదీయుచుందురు.అదేపనిగశ్రమపడుచుండు పక్షిజాతులు, పాటంబాడుచుండువారు, ప్రసంగించుచుండువారును బలముగ నూపిరిఁ దీయు

చుందురు. ఊపిరిఁ దీయుతరి నుచ్ఛ్వాసమున లోనికింబీల్చినగాలియందలి ప్రాణవాయువు (ఆక్సిజెను గాలి) లోనదహింపఁబడుచు పరిశుభ్రస్థితిం గల్గించుచు ఏర్పడిన బొగ్గుపులుసు (కార్బొండియాక్సైడు) గాలి పైకినిశ్వాసరూపమున వెడలుచుండును. లోన నగు నర్దుబాటువ్యాపకమున కాంగ్లమున Diffusion అనియెదరు.

ఊపిరిగొట్టు నొప్పి (హిద్మ) — ఆంగ. Stitching pain లేక Catching pain. ఊపిరిఁ దీయుచు శ్వాసము విడుచుతరి గుండెలలో నెముకలనడుమను, ప్రక్కయెముకల నడుమను కల్గెడి నొప్పి. ఒకప్పుడు పోట్లుపొడిచినట్లు బాధించునది.

ఊపిరి బిగబడితే ఉదరము నిండునా ? — ఆంధ్రలోకోక్తి.

ఊరంతా బంధువర్గ మేకాని ఉట్టికట్టుకొన తావిచ్చినవారు కారు ఆంధ్రలోకోక్తి.

ఊరందరిదీఒకదారి ఓర్వలేనివాని దొకదారి — ఆంధ్రలోకోక్తి.

ఊర బిచ్చుకపై చంద్రాయుధ ప్రయోగమా? — ఆంధ్రలోకోక్తి.

ఊర్కసు గోత్రము—కపి ఉపగణము చూడుఁడు.

ఊర్ధ్వధనుష్పాసనము — యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యాసనములలోనొకటి. అరచేతులను, పాదముల అరికాళ్లను భూమినానించి వెల్లకిల మొగ్గవైచినటుల శరీరమును వెనుకకు వంచి, నడుము పైకెత్తియుంచుట. ఇందువలన అపానవాయువు నశించుటయు నిద్రాలస్యము లడఁగిపోవుననియు చెప్పఁబడినది.

ఊర్ధ్వపద్మాసనము యోగశాస్త్రమున చెప్పఁబడిన యాసనములలో నొకటి. అర్ధపద్మాస నాసీనుఁడై (అర్ధ పద్మాసనము చూడుఁడు), శిరస్సు భూమికానించి రెండు అరచేతులు నేలమోపి శరీరమునంతయు పైకి లేవదీసియుంచుట ఊర్ధ్వపద్మాసన మనంబడును. దీని నాచరించునపుడు వణకరాదు. దీని యభ్యాసమున ప్రాణవాయువు అధోగతియు, అపానవాయువు ఊర్ధ్వగతియుం గలవిగ నగునని చెప్పఁబడినది.

ఊర్ధ్వముఖ నక్షత్రములు — జ్యోతిషశాస్త్రమున ౧. రోహిణి, ౨. ఆర్ద్ర, 3. పుష్యమి, ౪. ఉత్తర, ౫. ఉత్తరాషాఢ, ౬. శ్రవణం, ౭. ధనిష్ఠ, ౮. శతభిషం, ౯. ఉత్తరాభాద్రలకు ఊర్ధ్వముఖ నక్షత్రములనిపేరు. ధ్వజస్థంభ, ద్వారబంధ, గజశాల, అశ్వశాల, పందిరి, వనము, పట్టాభిషేక ప్రారంభములకు అర్హములని చెప్పఁబడినది. (అధోముఖ నక్షత్రములు, తిర్యఙ్ముఖ నక్షత్రములు చూడుఁడు).

ఊర్ధ్వరేఖలు— పురుషసాముద్రికము, చూడుఁడు. స్త్రీసాముద్రికము చూడుఁడు.

ఊర్ధ్వశైవము ఇది చతుర్దశ శైవభేద మతములలో నొకటి (చూడుఁడు). ఈ మతమున త్రిపదార్థములు, మలత్రయము, శివసమవాది మతమునందువలెనే యుండును. పతియగు శివుఁడు తత్వాతీతుఁడనియు, పశువు (ప్రాణి) శివునిఁజేరుటకు భూతి, రుద్రాక్ష, జటా, యజ్ఞోపవీతధారియై శివార్చనయు, పంచాక్షరీస్మరణము నొనర్చుచుండవలెననియు, సన్యాసముగైకొనినను, సంసారమునందున్నను, ఒకటే యనియును, శివునిఁజేరుటయె ముక్తియనియు నందురు.

ఊర్ధ్వసంయుక్త పాదాసనము— యోగశాస్త్రమున జెప్పఁబడిన ఆసనములలో నొకటి. తలక్రిందుగాను, కాళ్లు పైకివచ్చునటుల

వృషాసనము వైచి (వృషాసనము చూడుఁడు) కాళ్లను గుదద్వారముకడకు మడిచి యట రెండరికాళ్లను జోడించుట. ఇందువలన కుండలినీప్రబోధము గల్గునని చెప్పఁబడినది.

— నరనారాయణులను మునులు బదరికాశ్రమమున తపమొనర్చుతఱి గంధర్వాది దేవతావనిత లటకు విహరించుచు నేతెంచి వారింగాంచి గేలిసేయఁగడంగి వారి తపోభంగ మొనర్ప హావ భావ విలాసాది చేష్టలచే తమ ప్రౌఢిమ ప్రదర్శింప, వారిర్వురు చలింపక నారాయణముని తనయూరువుం గోకికొన నందుండి యూర్వశి జనించెననియు, యామె సౌందర్యమున కచ్చెరువంది యావనితలిట తమ యాటలు సాగవని విన్నబోయియుఁ జేయునదిలేక నాయూర్వశీ వనితం దమ కగ్రగణ్యగ నొనర్చుకొని జనిరనియు భాగవతమునఁ జెప్పఁబడినది. ఒకతఱి నర్జునుఁడు కాలకేయ, నివాతకవచుల నంత మొందింప స్వర్గమునకుం గొనిపోవఁబడెనట. అట నాతని నూర్వశి వలచి కామించెనట. నాతఁడామెను నిరాకరింప నామె నీవు షండుఁడవు గమ్మని శపించెనట. అద్దానినింద్రుఁడెఱింగి పాండవాజ్ఞాతవాసకాలమున నీషండత్వ మతనిం జెందుటకును పిదప విముక్తి యగునట్లును సవరించెను.

ఊర్జాయనగోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఊరిలో కుంటడము అడవిలో పరుగెత్తడము — ఆంధ్రలోకోక్తి.

ఊరిలోనికి రావద్దంటే గుఱ్ఱాన్నెక్కడకట్టుట అనియడిగినాఁడట - ఆంధ్రలోకోక్తి.

ఊరిలో పెండ్లి ఊరి కుక్కల కదావడి — ఆంధ్రలోకోక్తి.

ఊరు ఉస్తికాయంతగాని, సిద్ధాంతములు, వచనములు తాటికాయలంత — ఆంధ్రలోకోక్తి.

ఊరికంతా ఒకర్తే భోగంది ఎవరికది ఉంపుడుకత్తెయగును? — ఆంధ్రలోకోక్తి.

ఊర్మిపై ఊరంత చందాపడినా కరణముపై కానైనా పడదు — అనగా కరణము అందరివద్దా దండుతాడు కాని తానివ్వడని భావము. ఆంధ్రలోకో

ఊరిబిడ్డలను రాజుకొడితే రాజుబిడ్డలను దేవుఁడు కొట్టును — ఆంధ్రలోకోక్తి.

ఊర్మిళాదేవి — జనకమహారాజున (విదేహదేశాధీశుడు) కీమె ఔరసపుత్రిక. సీతాదేవికిసోదరియు, తోటికోడలు నగును. శ్రీరామ సోదరుఁ డగు లక్ష్మణుని భార్య. శ్రీరాముఁడరణ్యవాసమున కేగుతఱి, ఊర్మిళాదేవి భర్తయగు లక్ష్మణుఁడు వెంటం జన వాగు తిరుగ నయోధ్య కరుదెంచుదనుక, నీమె యితర వ్యాపారములం బాటింపక నిద్రించుచుండెననియు, నక్కాలమున లక్ష్మణుఁడు నిద్ర నెఱుంగకుండె ననియు జెప్పఁబడినది. మఱియు నిటుల లక్ష్మణుఁడు నిదుర మానియుంట, నాతనిచే నింద్రజిత్తు మరణింపఁ గారణమాయెననియుంగూడ చెప్పఁబడినది. (ఇంద్రజిత్తు చూడుఁడు). యముని భార్యలలో నొక ఊర్మిళాదేవియుం గలదు.

ఊరు పొమ్మంటే కాడు రమ్మంటుంది — (కాడు = శ్మశానము) ఆంధ్రలోకోక్తి.

ఊరువిడచి పొరుగూరికిపోయినా కర్మము గాళ్లంజుట్టుకుని వచ్చును గాని వదలదు — ఆంధ్రలోకోక్తి.

ఊర్ములు ఆరు షడూర్ములు చూడుడు.

ఊలజీ (Oology) — పక్షుల యొక్కయు, పక్షుల గ్రుడ్లయొక్కయు పరిశోధక విధానము.

ఊషరవృష్టిన్యాయము — చవిటి పఱ్ఱ (భూప్రదేశము) పై వర్షించుటయని యర్థము. నిరర్థకము. ఉపయోగించుకొన వీలులేని ఉపకారమని భావము.

ఊషరక్షేత్ర బీజన్యాయము — దీనిని ఊషరవాపితబీజన్యాయమనియు నందురు. నిష్ఫలప్రదమగు నూషరక్షేత్రమున (గొడ్డుభూమి యందు) నాటినవిత్తనములని భావము. ఊషర వృష్టి (ఎడారిలో కురిసిన వర్షము) న్యాయమును ఇట్టిభావమునే (నిరుపయోగములని) తెల్పును.

ఊహ — ఊహ తలంపునకు తర్వాతకల్గు నవస్థ. ఇది మేదస్సు (మెదడు లేక బుద్ధి) యం దుద్భవించునది. దీని నాంగ్లమున Brain అనెదరు గాన పాశ్చాత్యులు మేదస్సును, త్రాగుడభ్యాసమున జెరుపరాదనియు, నిద్రమాని మెదడును బలహీనపర్చరాదనియు, అధికముగఁ దిని దానిని మొద్దుచేయరాదనియు సామెతగ వల్కుదురు. శరీరస్థములగు జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాదు లన్నియు మెదడుకు లోఁబడినవి. ఊహలకు యోచనలకు మెదడు జన్మస్థానము.తలంచునదేదియో, జ్ఞప్తియుంచుకొనునదేదియో సరిగా ప్రాశ్చాత్యవిద్వాంసులుగుర్తింపకున్నను, ఏదియో యొకటి కలదనుచుందురు. తలంపునుండి యూహా వృద్ధియగుటగా నెన్నుదురు. మేదస్సు యొక్క పరిశుభ్రత, బలములనుండి యూహ లుండెడిని. ఆలోచన రెంటి సముదాయము. ఒకదాని యొక్కయు, తత్సంబంధస్థితిని గూర్చి యూహించినది యాలోచనము. నిద్రయం దీయూహాలు పలువిధములుగ నుండును. గాఢనిద్రయం దే యూహా లు లేక మెదడు విశ్రాంతి నందియుండును పూర్తిగనుండని కలతనిద్రయందు కొంతవఱకూహాలు కల్గుచు బర్వెడుచుండుంగాన నాయూహాలు స్వప్నములందలివిగ నుపయోగించును.

సంగీతపు పనిముట్లను రేపినప్పుడే తప్పతక్కిన కాలముల కలుగనటుల, మెదడు గాఢనిద్రయందు విశ్రాంతి గొనుచుండును. మెదడునకు విశ్రాంతియు, బలము గల్గుచుండుటయు సత్యావసరములు గాన మానవశరీరమునందు, మెదడు చెడకుండ చూచుకొనుచుండుట ఊహాలు గల్గుచుండుట కత్యావసరములు. దక్షిణదేశములం దగస్త్యసాంప్రదాయ వైద్యమున కొన్ని గ్రంథములు రచించిన ఊహాముని యొక వైద్య శాస్త్రవేత్త. (అగస్త్యసాంప్రదాయ వైద్యము చూడుడు).

ఊహ ఉద్యోగానికి వ్రాతవాకిళ్ళూ ద్వడానికి, (గహచారం గాడిదలను కాయుడానికిఉండి లాగుతున్నట్లు — ఆంధ్రలోకోక్తి.

ఊహాపోహన్యాయము — ఊహ యనిన, ఒకదానియం దడగియుండి పైకి తెలియఁబడనిదానిని ఊహించుట. ఊహ లేనిదానిని ఉన్నదేమోనని అపోహ పడుట అపోహ. దూరాలోచనమని భావము.

ఊహాముని — కొన్ని యాయుర్వేద వైద్య గ్రంథములను రచించిన వాఁడు. అగస్త్య సాంప్రదాయ వైద్యవిధానవేత్త. (అగస్త్యసాంప్రదాయ వైద్యము చూడుఁడు).

ఊళ్లేలే కుమారునివద్దకన్న ఉపాదానంచేసుకునే భర్తవద్దనే స్త్రీలస్వంసాగడము — ఆంధ్ర లోకోక్తి.

ఋక్శాఖ విశ్వబ్రాహ్మణులు- వీరు విశ్వకర్మసంతతిలోని సానగర్షి సంతతివారని చెప్పఁబడినది. ఋక్శాఖవారి మత ధర్మగ్రంథ మునకు సానగసూత్రమని పేరు. వీరియందు బ్రాహ్మణవర్ణమనియు, లోహకారవర్ణమనియు రెండువర్ణములు చెప్పఁబడినవి. (విశ్వబ్రాహ్మణులు చూడుఁడు).

బ్రాహ్మణ విశ్వబ్రాహ్మణులు- పర్యాయవృత్తి వారనియు, వీరిది కాళీపీఠమనియు, శివసంతతి యనియు నందురు. వీరియందొక్క సమంత గణమును, అంబైదుగోత్రములును కలవు.

లోహకారవర్ణపు విశ్వబ్రాహ్మణులు- ఆదివృత్తి వారనియు, వీరిది ఆదిశక్తిపీఠమనియు, మనుసంతతి యనియు నందురు. ఈమనువే మనుస్మృతిని రచించెననియు, నాతఁడే తిథికధిపతియనియు వీర నెదరు. వీరియందు సానగగణము, మన్యు గణము, వనజగణము, సత్యకగణము నని నాల్గు గణములును, అందిరువది గోత్రములును కలవని చెప్పఁబడినది.

ఋగ్దాహ సన్నిపాతము — సన్నిపాతదోషము చూడుఁడు.

ఋగ్వేదము — దీనిని వ్యాసుఁడు తన శిష్యుఁడగు పైలునకొసంగెను. ఆతఁడు తనకుఁ బిదప శిష్యులగు భాష్కలునకును, ఇంద్రప్రమితికి నొసంగి వ్యాఖ్యలంగల్గించెను. ఇందు భాష్కలుఁడు తనశిష్యులగు బోధ, మాఠర, యాజ్ఞవల్క్య, పరాశరర్షులకిచ్చి వ్యాఖ్యవ్రాయించెను. రెండవయాతఁడగు నింద్రప్రమితి తన పుత్రుఁడగు మాండూకేయునకును, ఆతఁడు వేదమిత్రుఁడను నామాంతరముగల శాకల్యర్షికిని, శాకపూర్ణి ఋషికిని, భాష్కలర్షికిని యొసంగెను. వారును అట్లే వ్యాఖ్యలను సాగించిరి. ఇందు శాకల్యుఁడు, ముద్గల, గోముఖ, వాచ్య, శాలీయ, శారీరర్షులకును; శాకపూర్ణి, క్రౌంచ, వైతాళిక, బలాకర్షులకును; భాష్కలుఁడు, కాలాయన, గార్గ్య, కథాజిపులను ఋషులకును ఉపదేశించి నియమింప వారు వ్యాఖ్యలను సాగించిరి. ఇంతటితో వ్యాఖ్యలు ముగిసెనని తోచెడిని. వీరందఱు వేదవ్యాసమహర్షి శిష్యప్రశిష్యులని యనవలసియున్నది.

ఇట్టి ఋగ్వేదమునందలి మంత్రభాగమున శాకలులు, భాష్కలులు, ఆశ్వలాయనులు, సాంఖ్యాయనులు, మాండూకాయనులు అను నైదు శాఖలుగలవు. బ్రాహ్మణము, ఐతరేయ బ్రాహ్మణమనియు, సాంఖ్యాయనబ్రాహ్మణమనియు ద్వివిధములుగ నున్నది. ఋగ్వేదమునుండి యుపనిషత్తులు ఇరువదినాల్గు కల్గినవి.

ఋగ్వేదమున ౧౦ మండలములును, ౧౦౬౨ పనసలును, ౧౦౫౦౦ ఋక్కులును, ౨౦౦౬ వర్గలును, ౪౩౨౦౦౦ పదములును గాననగుచున్నవి. మఱియు నియ్యది ౮ అష్టకములుగను, ౬౪ అధ్యాయములుగను, ౨౦౦౬ వర్గలు లేక ౧౦ మండలములుగను, ౧౦౦౭ సూక్తములుగను విభజింపఁబడియుంట కాననగును. ఆశ్వలాయన సాంఖ్యాయనసూత్రములీ వేదసంబంధములే. ఋగ్వేదమున కత్రిగోత్రము, సోముఁడు దైవతము, గాయత్రి ఛందము, శ్వేతవర్ణము, పద్మనేత్రములు నని చెప్పఁబడినది.

ఋచేయువు- పూరువంశక్షత్రియుఁడు. తండ్రిపేరు రౌద్రాశ్వుఁడు. కుమారుని పేరతిసారుఁడు. (ప్రాచిన్వానుఁడు చూడుఁడు).

ఋజుమార్గేణ సిధ్యతోఽర్థస్య వక్రేణసాధనాయోగరితి న్యాయము తిన్ననిమార్గము (దగ్గిరమార్గము) న సాధింపఁగల కార్యమును వక్రమార్గము (దూరమార్గము) న

సాధింపఁబ్రయత్నించుట కర్థము. గోరుతోఁజీరఁగల్గునది గొడ్డలితోఁజీరుట యనుసామెత కట్టి యర్థమేకలదు.

ఋణ౹వణకలంకానాం కాలే లోపో భవిష్యతి — ఋణము, పుండు, అపయశములు కాలక్రమమున క్షీణించిపోవునని భావము. ఇది సంస్కృత భాషయందలి లోకోక్తి.

ఋణశేషము, ౹వణశేషము, అరిశేషము (శత్రుశేషము) అగ్నిశేషము నుంచుట అపాయకరము — ఆంధ్ర లోకోక్తి.

ఋణి గోత్రము — విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

ఋతుంజయుఁడు — ఋతుంజయ కృతమగు గ్రంథమేదియుఁ గానరాదు. ఇతని చరిత్ర సవిస్తరముగఁ దెలియరాకున్నను, విష్ణుపురాణములో ఋతుంజయ నామస్థానమున సంజయుఁడు అను నామము బేర్కొనఁబడియెను. సంజయకృత గ్రంథములేవియుఁ గానరాకున్నవి.

ఋతుధాముఁడు — యదువంశ క్షత్రియుఁడు. తండ్రిపేరు అనకుఁడు. పెదతండ్రి వసుదేవుఁడు.

ఋతుధ్వజుఁడు (ప్రతర్దనుఁడు) - కాశ్యుని వంశస్థుఁడు. ఈతనికి ప్రతర్దనుఁడను పేరుకలదు. శత్రజిత్ అనియు నందురు. తండ్రిపేరు దివోదాసుఁడు. కాశీ పట్టణవాసి.

ఋతుపర్ణమహారాజు — ఈతనికి రాజర్షి యని కీర్తినామము కలదు. తండ్రిపేరు అయుతాయువు. అయుతాయువునకు భంగాసురుఁడనియుఁ బేరుకలదు. పితామహుఁడు సింధుద్వీపుఁడు. ఋతుపర్ణుని కుమారునిపేరు సర్వకాముఁడు. ఋతుపర్ణుఁడు నలచక్రవర్తియొక్క యాపదలకాలమున నాయనకు అక్షహృదయమను మంత్రవిద్య నొసంగి, ఆయనవలన అశ్వహృదయమను మంత్రవిద్యఁ గైకొనెను.

ఋతుమహారాజు — విదేహదేశాధిపుఁడు. విజయమహారాజ పుత్రుఁడు; సుదేవుని పౌత్రుఁడు.

ఋతువులు ౬ — ౧. వసంతఋతువు, చైత్ర వైశాఖమాసములు, ౨. గ్రీష్మఋతువు, జ్యేష్ఠ ఆషాఢమాసములు, 3. వర్షఋతువు, శ్రావణ భాద్రపద మాసములు, ౪. శరదృతువు, ఆశ్వీజ కార్తిక మాసములు, ౫. హేమంత ఋతువు,మార్గశిర పుష్య మాసములు, ౬. శిశిర ఋతువు, మాఘ ఫాల్గుణ మాసములు.

ఋద్ధిచెట్టు — దీనిని ఋద్ధియనియు, వృద్ధియనియుఁ గూడ నందురు. సంస్కృతమున సర్వజనక్రియ యని పేరు. దీనివేరు రసము, చూర్ణము, కషాయము చలువఁజేసి కఫవాతము, జ్వరము, తాపము, రక్తపైత్యము, వమనముల నడంచి, ధాతుపుష్టి యొనర్చునని వైద్యులనియెదరు.

ఋషభ గోత్రము — జమదగ్నివత్స ఉపగణము, ముద్గల ఉపగణము చూడుఁడు.

ఋషభనాథుఁడు — ఆదినాథుఁడు. జైనతీర్థకరులలో నొకడు. (తీర్థకరులు చూడుఁడు). ౧. ఋషభనాథతీర్థకరులు- వీరి నాదినాథులనియు నందురు. వీరి చిహ్నము వృషభము (ఎద్దు). ఇక్ష్వాకువంశ క్షత్రియులు. తండ్రి పేరు నాభిమహారాజు, తల్లిపేరు మరుదేవి, జన్మస్థాన మయోధ్యానగరము. వీరు నిర్వాణమందిన స్థలము కైలాసపర్వతము. ౫౦౦ ధనస్సుల పొడవు గలవారనియు (ధనస్సు ప్రమాణము మూడుమూరలు), సువర్ణచ్ఛాయ శరీరులనియు, ఎనుబదినాలుగులక్షల యాయువనియు, గణధర్

౮౪ అనియు, అంతరాళము (కాలాంతరము) గిం లక్షలకోట్ల సాగర్ (సం. ౩ నె. ౮) అనియు, సగరచక్రవర్తి వీరి సంతతివారనియు జైనుగ్రంథములందుఁ జెప్పఁబడినది. మఱియు జైనగ్రంథములందు, నాభిమహారాజు విధాతయనియు, వారు ఉత్సర్పిణి (క్రమక్రమముగ రానురాను అభివృద్ధినందెడి కాలము, ఇది గత కాలముగను, ఇప్పు డవసర్పిణియనంబడిన క్షీణకాలమనియు జైనగ్రంథములందుఁ జెప్పఁబడినది) కాలమువారనియు, వీరి కాలమున జైనవిజ్ఞాన మధికమయ్యెననియుఁ దెలియుచున్నది.

ఋషభపర్వతము (వరాహపర్వతము) — మలయపర్వతము యొక్క ఉత్తరభాగమగు పళనికొండలు; దక్షిణదేశము. దీని యందే ప్రసిద్ధమగు సుబ్రహ్మణ్యక్షేత్రము కలదు. ప్రశంస మహాభారతము వనపర్వమున గలదు. ఇందిది పాండ్యదేశమున గలదని చెప్పఁబడినది. కాని యట దానిని వరాహపర్వతమని వాడుచున్నారు.

ఋషభ (వృక్ష)ము — ఇది ఓషధి యగు మూలిక. సంస్కృతమున, దీనికి ఇంద్రాక్షు, విషాణి, వృషభ యని పేర్లుకలవు. ఇంచుక శ్లేష్మము, వీర్యవృద్ధిని గల్గించి, జ్వరము, తాపము, యక్ష్మ, రక్తపైత్యము, వాతదోషముల నడంచునని యందురు.

ఋషభుఁడు — బ్రహ్మమానసపుత్రులలో నొక ఋషభుఁడు గలఁడు. నాభిమహారాజుకుమారుఁ డొక ఋషభమహారాజు కలఁడు. ఈతని తల్లిపేరు మేరుదేవి. జ్యేష్ఠపుత్రుఁడు భరతుఁడు. పితామహుఁడు అగ్నీధ్రమహారాజు. అగ్నీధ్రుని తండ్రి స్వాయంభువమనువు.

ఇంద్రునకు శచీదేవియందుఁ గల్గిన రెండవ కుమారునకు ఋషభుఁ డని పేరు. ఈతఁడు జయంతునికిం గనిష్ఠ సోదరుఁడు. మఱియు బుధునికిని ఋషభుఁ డని పేరుకలదు. ఋషభుఁడను దానవుఁ డొకఁడు గలఁడు. సుగ్రీవుని సైన్యమునందలి యొక వానరుఁ డీపేరుగలవాఁ డుండెను. ఇంకను ఉపరిచరవసుసంతతియందొక ఋషభుఁ డను నామముగలవాఁ డుండెను.

ఋషికుండము ఋష్యశృంగాశ్రమము చూడుఁడు.

ఋషికుల్యానది — మహేంద్రపర్వతశాఖయగు ఋక్ష లేక ఋషిపర్వతమున జనించి, దక్షిణముగా బ్రవహించుచు గంజాముమండలమునందలి గంజాముపట్టణము ప్రక్కగఁ నడచి, యటకుం గతిపయదూరముననే బంగాళాఖాతము (తూర్పుసముద్రము) న సంగమించు నది. కుల్య యనిన కాల్వయని యర్థము. దీనికి ఋషీక యనియుం బేరు కలదు. దీనిం గూర్చిన ప్రశంస బ్రహ్మాండ పురాణము పూర్వ. ౪౮ యందు కలదు.

ఋషిపంచమి — భాద్రపదశుద్ధ పంచమి. ఈ వ్రతదినమున సప్తమహర్షులం బూజింతురు. (పండుగలు, పర్వదినములు, వ్రతదినములు చూడుఁడు).

ఋషులు — మహర్షులు, ఋషులు చూడుఁడు).

ఋషులు ఏడువిధములు — (సప్తవిధఋషులు)-౧. మహర్షులు-వ్యాసాదులు, ౨. పరమర్షులు - భేలాదులు, ౩. దేవర్షులు - కణ్వాదులు, ౪. బ్రహ్మర్షులు - వశిష్ఠాదులు, ౫. శ్రుతర్షులు - శుశ్రుతాదులు, ౬. రాజర్షులు - ఋతుపర్ణాదులు, ౭. కాండర్షులు - జైమిన్యాదులు, (మహర్షులు, ఋషులు చూడుఁడు).

ఋష్యశృంగాశ్రమము — ఇప్పటి బంగాళాదేశములోని భాగల్పూరునకుఁ బశ్చిమ

ము గా ౨౮ మైళ్లదూరమున ఋషికుండమను తావున కలదు. ఇచట నేకకుండములందు నీటి యూటలుకలవు. అందు మొదటిది, కడనున్న కుండములు చల్లని నీరును, మధ్య నైదుకుండములందు వేడినీటి యూటలుం గలవు. అన్నియు జలబుద్బుదములనీరు నొకకుండమునకుం గలసి చేరెడిని. దానికి ఋషికుండమని పేరు. ఆనీరు దానియుత్తరదిశను బయటికివెల్వడి చిన్నప్రవాహమై అభినదియను పేరంబరగుచు గంగానది యందు సంగమించెడిని. అభినది పొడవైదు మైళ్లుండును. ఋషికుండమున కుత్తరముగ విభాండకర్షియు, ఋష్యశృంగుఁడును కూర్చుండిన పలకరాళ్లు కలవు. దీని ప్రశంస మహాభారతము వనపర్వమునందు గానవచ్చెడిని. (అంగదేశము చూడుఁడు). మఱియు మైసూరు రాజ్యములోని శృంగగిరి (శృంగేరి) కూడ తొల్లి ఋష్యశృంగాశ్రమమే యనుచున్నారు.

ఋష్యశృంగర్షి — తండ్రి విభాండకర్షి. అంగదేశమున నీతని యాశ్రమము గాననగుచున్నది. బ్రహ్మచారియై తండ్రి శుశ్రూష చేయుట, తపము తప్ప వేఱులోకవాసనల నెఱుంగక కాలముగడపుచుండు నీతని నంగరాజగు రోమపాదమహీపాలుఁడు తనదేశమునం దక్కాలమున వ్యాపించి ప్రజలంబాధించుచుండిన యనావృష్టియు,క్షామమును నివారింప వింతమార్గమున నీతనిరావించెనట. వర్షములుకురిసి క్షామనివారణమటతోడనే తన పెంపుడుకుమార్తె (దశరథ మహారాజు ఔరస పుత్రిక) శాంతాదేవినిచ్చి పరిణయమొనర్చెనట. (అంగదేశము చూడుఁడు). ఋష్యశృంగుఁడు దశరథునిచే పుత్రకామేష్టి చేయించెనని చెప్పఁబడినది.

ఋష్యాయణగోత్రము — ముద్గల ఉపగణము చూడుఁడు.

ఋక్ష గోత్రము — భరద్వాజ ఉపగణము చూడుఁడు.

ఋక్షుఁడు — అత్రి, చంద్ర, పూరువు సంతతి క్షత్రియుఁడు. తండ్రి అజమీఢుఁడు. సోదరులు బృహదిషుఁడు. నీలుఁడు కుమారుఁడు. సంవరణుఁడు పౌత్రుఁడు. ప్రసిద్ధిగల కురుమహారాజు (తండ్రికి మాఁడవసుతుఁడు). మఱియు నీపూరువుసంతతివాఁడగు పురుజుని కుమారుఁడు (భర్మ్యాశ్వుని తండ్రి) ఋక్షుఁడను పేరుకలవాఁడే. ఇంకను కురునిసంతతిలో దేవాతిథి కుమారుఁడును ఋక్షుఁడే.

ఎంగిలిచేతి మెతుకులు కాకికి విదల్చేవాఁడుకాఁడు — అనగా పరోపకారికాఁడనియు, లోభియనియు భావము. ఆంధ్రలోకోక్తి.

ఎంగ్రేవింగు కళ (Engraving) — గట్టిప్రదేశమున చిత్రరూపములు, ఆకారములు, లతలు మొదలగునవి చెక్కి ముద్రించు కళ. దీనిని చీనావారు చిరకాలముక్రిందనే యెఱింగియుండిరని చెప్పఁబడినది. క్రీ. పూ. ౧౦౦౦ సం॥ల నాఁడే వారొకవిధమున దీనిని చేయుచుండిరి. క్రీ. వె. ౧౫ వ శతాబ్దమున ఐరోపావారెఱింగిరని కొందఱనెదరు. పారిస్ కాపురస్థుఁడగు బౌర్డియర్ (Bourdier) అను పనివాఁడద్దములపై ఎంగ్రేవింగు చేయుటయందు క్రీ. వె. ౧౭౯౯ లో పేరందియుండెనని తెలియుచున్నది. ౧౮౨౩ వ సంవత్సరమున క్రీస్తుప్రభుని బాలవిగ్రహముతో

క్రిస్టఫరు సెయింటు (St. Christopher) విగ్రహ మొక కఱ్ఱపైఁజెక్కఁబడినది దొరకి నదట.

ఎం(గేవి(స్ట్రీ (Engravistry) — లోహము, శిల, కఱ్ఱలపై రూపములను చెక్కిగాని, మఱియొకవిధానమునఁ జెక్కఁబడినట్లు లేక పరస్థలములు మార్పుఁజెందునట్లు చేసిగాని చిత్రించు కళ. ఇది సర్వసాధారణముగ ముద్రణమునకుంబనికివచ్చును లేక యట్లేనిలచి తెలియ నగుచుండెడిని.

ఎం(గోస్ — దీనిని (Monopaly) మొనాపలీ యనియు నందురు. వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Engross- ఇది పురాతనపు వర్తకపదము. ఒకరే తప్ప ఇతరులెవరు నొకపనిఁ జేయకుండునటుల (కొంతప్రదేశమున) నధికార మిచ్చు వ్యాపార సందర్భము Monopoly.

ఎంచబోతే మంచమంతాకంతలే- ఆంధ్రలోకోక్తి.

ఎంజినీరింగుకల (Engineering) - ఈవిద్య కర్థములేని యీపేరేల నాంగ్లమున బెట్టఁబడెనో దురూహ్యముగ నున్నది. ఎంజిన్ అనిన యంత్రమున కర్థము. ఆంధ్రదేశమున శిల్పమునకుఁ బ్రత్యామ్నాయముగ నున్న శాస్త్రమని కొందఱును, కాదని కొందఱు నభిప్రాయపడు చుందురు. బహుశః వాస్తుశాస్త్రమునకు బదులుగ నున్న పాశ్చాత్య కళ యని చెప్పుట కే యభ్యంతరము నుండదు.

పాశ్చాత్యదేశములం దాదికాలమున నీ ఎంజినీరింగువిద్య ఇటలీదేశమునఁ బ్రారంభమైన దందురు. క్రీ. వె. పదునేడవ శతాబ్దారంభకాలమున నీవిద్యయందు నిపుణులను కొందఱి నాయత్తపఱచి, వారిలో బుద్ధిశాలురకడ నితరులకు నేర్పించి, తొలుత నదులపై వంతెనలను నిర్మింపఁ జేసియు, ఇండ్లు మొదలగు కట్టడములం గట్టించియు, నేర్పరులగువారిని కుదర్చి యొక సంఘముగఁ జేసిరట. పిదప బాటలువేయుట, రేవులను నౌకాశ్రయప్రదేశములకు వలయు గోడలు, దిమ్మలుంగట్టుట మొదలగుపనులు వీరిచేఁ జేయించుచుండిరి. ఇది సివిల్ ఎంజినీరింగు (Civil Engineering) ప్రారంభమని చెప్పఁబడినది.

ఇట్టి సివిల్ఎంజనీరింగు కెళ్లనను చిరకాలము గట్టిపనిగా నిలచియుంటకు కొంతనిదానము ఆలస్యము నగుట యత్యవసరము. యుద్ధరంగమున కాల్వలు (trenches) త్రవ్వి వానియందు దాగియుండి శత్రువులపై గుండ్లను వదలుటకు వీలగునట్లు గోతులు, కాల్వలు త్రవ్వుటయు, తాత్కాలికనివాసములు నిర్మించుకొనుటయు, సైన్యములు దాఁటినడచుతరి తాత్కాలికపువంతెనలు నిర్మించుకొనుచు, బాటలం జేసికొనుచు చేయు నేర్పాట్లు మొదలగు నవసరకార్యములకు మిలిటరీ ఎంజనీరింగని సైన్యకముగ పేరులు కల్గియుండ నోపు. ఇది మిలిటరీఎంజనీరింగు (Military Engineering) శాఖ.

కాలముగడచి ఆవిరిశక్తిచే నడచిపనిచేయు యంత్రవితతి బయలువెడలి యభివృద్ధి నందుచున్న కొలఁదియు, మెకానికల్ ఎంజినీరిం (Machanical Engineering) గేర్పడియెను. ఇంక విద్యుచ్ఛక్తిపరిపాకై మానవోపయోగమున కనుకూలింపఁజేయుటం దెలిసినకొలఁదియు, వేఱుశాఖగ నెలక్ట్రికల్ ఎంజినీరింగు (Electrical Engineering) ఏర్పడియెను. అట్లె మోటారుయంత్రములు పరిపాకైనకొలది మోటారుఎంజనీరింగును, ఏరోప్లేనులు పరిపాకైనకొలది ఏరోఎంజనీరింగును (Aero-Engineering) శాఖలుగ నేర్పడియెను. ఇంకను ఇనుపదారిబాట నిర్మాణ విధానములకు రెయిల్వేఎంజనీరింగని కొందఱు

వాడుచున్నారు. బాణసంచాయందునను, బాణసంచాలో చిత్రవిచిత్రనిర్మాణమునకును, ఫైరు వర్క్సు ఎంజనీరింగను (Fire-works Engineering) పేరు వినఁబడుచున్నది. సముద్రమున నడచు నోడలనిర్మాణవిధానమునకు వలసినపేరు నేవల్ ఎంజనీరింగని చెప్పఁబడుచున్నది.

ఎంటొమోలజీ (Entamology) — క్రిమికీటకములం గూర్చినచరిత్ర. ఇది జూఆలోజీ లోని వెన్నెముకలులేని జంతువుల సంబంధమగు (Invertebrate or Lower order) కళ. ఇందు Segmented Group అనఁబడు తెగకుం జెందిన నాల్గు Groups లోని ఒక గ్రూపునకుం జెందినకళ. ౧. Crustecea- వెన్నుపై పెంకు చిప్పలున్న పీతలు మొదలగువానిం గూర్చినకళ. ౨. Arachnida- తేళ్లు, సాలిపురుగులు మొదలగువానిం గూర్చిన కళ. 3. Myriopoda- విస్తారముగా కాళ్లు (సంఖ్య) గల రోకలిబండలు జెర్రెలు మొదలగు జాతుల గ్రూపుకుం జెందిన కళ. ౪. Insecta- క్రిమికీటకాదుల Group నకుం జెందినవానినిగూర్చిన కళ. దీనికే ఏంటమోలోజీ యని పేరు. ఇది వ్యవసాయమునకు సంబంధించినదిగఁ జెప్పియున్నారు. ఈజాతి పురుగులను వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఉపయోగముం బట్టియు, అవిగల్గించు నష్టములంబట్టియు, వాని తాటస్థ్యస్థితిని బట్టియు త్రివిధముగ విభజించి యున్నారుకాని, అది శాస్త్రీయ విభజనము (Scientific Classification) కాకుండుకతన ఎంటమోలజీ శాస్త్రజ్ఞులు ఈ త్రివిధవిభజనము బాటింపక తమశాస్త్రమున వానికింగల రెక్కలం బట్టి దశవిధములుగ విభజించి యున్నారు. కొందఱు కీటక సంఘమునకు ఆర్త్రోపోడ్ (Arthropode) అని పేరిడిరి.

ఈకీటకముల కారుకాళ్లుండును. శరీరము భాగభాగములుగ (Segmented) కలుపఁబడి యుండును. ఆరుకాళ్లు గలవిగాన హెక్సాపోడ్సు (Hexopodes) అనియు పేరందినవి. ప్రతి పురుగునకు రెండుజతల రెక్కలుండును. (Head) తల, (Thorax) గుండెకాయ, (Abdomen) పొత్తికడుపు అను మూఁడుభాగములు వేఱ్వేఱుగ శరీరమునం దమరి కలుపఁబడి యుండెడివి. కాళ్లును ముక్కలుముక్కలుగనేయుండి కలుపఁబడి గుండెకాయప్రాంతమున నమర్పఁబడి యుండెడివి. కొన్నిమాత్రముదక్క (అనఁగా చీమలు, నల్లులు, పేలు మొదలగునవి) తక్కిన కీటకజాతులన్నియు నెగురఁగల్గి రెక్కలను ధరించియుండును.

చీమలందు పనిచేయు చీమలనియు, మొగ చీమలనియు, ఆఁడుచీమలనియు, మూఁడు విధములు కలవు. అందు పనిచేయుచీమలకు రెక్కలుండవు. తక్కినరెంటికి రెక్కలు గల్గుటయు, రాలిపోవుటయు సంభవించుచుండును. నల్లులు, పేలు మొదలగువానికి రెక్కలుప్రారంభమైయెగుర నవసరములేకనే తిండిలభించుచుండుకతన రెక్కలెనుగక మొరడుబారియుండునని కనిపెట్టఁబడినది.

కీటకములన్నియు గ్రుడ్లను విస్తారముగ బెట్టుచు తమజాతి నభివృద్ధిపర్చును. కీటకములందు ముప్పాతికభాగము గుడ్లుపెట్టుటతో తల్లి చనిపోవుట సంభవించును. కొన్ని మగకీటకములు సంగమముతోనే మృతినందెడివి. ఎట్లైనను కీటకములు అల్పాయుష్యములని చెప్పఁబడినవి. గుడ్లనాహారముగ నుపయోగించుజాతి, ఆకుల పైననె పెట్టుంగాన తల్లిజాగ్రత అక్కరలేకుండగనే అవి జీవముగల్గినతోడనే తమయాహారముగ నాయాకునే యుపయోగపర్చుకొని పెరుగుచు పెద్దవియగును. కీటకముల రక్తమెఱ్ఱగ నుండదు. కీటకములు మనుష్యులవలె నూపిరితిత్తుల (Lungs) తో నూపిరి దీయుటయుండదు. ఏలనన వానికి Lungs ఉండవు. అవి గొట్టముల

ద్వారా శరీర భాగముల కూపిరి గాలిం బీల్చిపంపి రక్తమును శుభ్రపర్చుకొను చుండును. ప్రపంచమున నితరప్రాణులకన్నను నివి నూటికి డెబ్బదిమైనుగ నెక్కువ సంఖ్యాకములై యున్నవని పరిశీలనలవలన తేలి యున్నది.

కీటకజాతులను Complete metamorphosis అనియు, Incomplete metamorphosis అనియు ద్వివిధములుగఁ గనిపెట్టి యున్నారు. Complete metamorphosis జాతికి నాల్గువవస్థలు జీవితమునందు గల్గి యుండును. ౧. అండావస్థ (గ్రుడ్డునందుండుట), ౨. Larva or Caterpillar అవస్థ (పొడుగగు పురుగై యుండు అవస్థ), 3. Pupa or Cucoon or Resting stage అనఁగా కోషాణపుకాయంబోలు అల్లుకొనిన కాయయందుండి ఆహారపాన మలమూత్రవిసర్జనాదులను మాని విశ్రాంతిఁగొనుచు బ్రతికియుండు నవస్థ. ఇందే శరీరావయవముల మార్పులు గల్గును. (సిరికల్చరు చూడుఁడు). ౪. Adult or Butterfly Stage (రెక్కలు గల కీటకమై ఎగురఁగల్గియుండు అవస్థ). ఇంక Incomplete metamorphosis గ్రూపునందు కీటకములకు విశ్రాంత్యవస్థ (Resting stage) ఉండక మూఁడవస్థలుమాత్రమే యుండెడిని. వీనియందు రెండవఅవస్థయగు పొడుగుగా పురుగుగ నుండు నవస్థకు Nymph stage అని పేరు. ఈ Nymph అవస్థయందుఁ గీటకము చిన్నదిగా నుండుటయు, మూఁడవ దశ Adult stage యందు పెరిగి, పెద్దదిగానుంటయుం దప్ప భేదముండదు. ఈ Incomplete metamorphosis గ్రూపునందుఁ దల్లికీటకము గ్రుడ్లం బెట్టుటతోడనే చనిపోవుట తరుచుగా సంభవింపదుగాన తల్లికీటకమును, పిల్లకీటకమును ఒకసారిగ పెద్దాచిన్నలుగా చూడనగును.

క్రిమికీటకజాతులకు తమదేహచ్ఛాయమూలమున నాకులందు డాగుకొని యున్నట్లే తెలియంబడక, తమ నైసర్గికవైరులనుండి తప్పించుకొను శక్తి కలదు. ఈశక్తికి Mimicry అని ఆంగ్లమునఁ బేరు. కీటకజాతులకు తలపై రెండును, శరీరమునందితరభాగముల మఱికొన్నియు గుండ్రని నేత్రములుండుంగాన, నన్నిదిక్కులం జరగుచుండు సంగతులం జూడఁగల్గునని తలంపంబడుచున్నది. తలపైనుండునేత్రములు పెద్దవి. నేత్రములకు రెప్పలుండవు. ఈశాస్త్రమునకుఁ గొందఱు విద్వాంసులు Insectology అని వాడుచుండుటయుం గలదు. వీనియందు పదిజాతులు విభజించియున్నారు. అవి రెక్కలంబట్టి చేయఁబడిన విభజనయై యున్నది.

౧. Orthoptera- దళసరియగు రెక్కలు గలజాతి (Membraned winged creatures). జట్టమిడుత (Locust), గొల్లభామపురుగు, బొద్దింక (Cocroach) మొదలగునవి ఈజాతి కుదాహరణము. ౨. Neuroptera- రెక్కలందు నరములుగలజాతి (Nerved winged creatures). తూనీగ. (Dragon fly)దీని కుదాహరణము. 3. Lepidopterous- రంగులు, మచ్చలుగల పెద్దరెక్కలుగల కీటకములు (Colour - spotted and big - winged creatures). వీనియం దింకను రెండు భేదములు కలవు. పగలుసంచరించు సీతాకోకచిలుకజాతియు రాత్రులందుసంచరించు పట్టుపురుగులు మొదలగు moths జాతికీటకములు వీని కుదాహరణములు. ౪. Hemiptera- సగము రెక్కలు గలవి (Half - winged creatures) నల్లులు, పేలు మొదలగునవి వీనికుదాహరణములు. ౫. Diptera- రెండు రెక్కలు గలవి. (రెక్కలు కీటకములకు నిజమున నాలుగుండినను వీనికి రెండే కన్పించుచుండును. తక్కిన రెండు Rudimentary

స్థితియందు పెరుగ మొండిబారిపోవును). ఈగలు (Fly), జోరీగలు (Gadfly) దీనికి ఉదాహరణములు. ౬. Colioptera- చిన్న రెక్కలుగలవి(Small-winged creatures) పెంకిపురుగులు, లద్దెపురుగు లేక పేడపురుగులు, కొబ్బరిపురుగులు (Rhinoserous Beetle) దీనికుదాహరణములు. ౭. Thysonoptera- ఇందు మూడుమార్పులేయుండును. చిన్న రెక్కలు కడలను కుచ్చులు గలవి వీని కుండెడిని. ౮. Hymonoptera- రెక్కలు ప్రత్యేకముగ విప్పియున్నట్లే సదాఅమరియుండును. తేనెటీగలు, కందిరీగలు, రెక్కలచీమలు వీనికుదాహరణములు. ౯. Mecoptera- రెక్కలు పొడుగువిగనుండు జంతువులు. దీనికి Scorpion fly ఉదాహరణమని చెప్పఁబడినది. ౧౦. Isoptera- పని చేయు చెదపురుగు (చీమ) లకు రెక్కలుండవు. ఇందుగల ఆడజాతి, మొగజాతి పురుగులకు మాత్రమే రెక్కలు కలుగును. ఇది చెదపురుగుల లోని జాతిభేదము.

ఇటీవల పరిశీలకులు Segmented Group నకుం జెందిన తెగయందు నాల్గుగ్రూపులే కాదనియు, ఐదవగ్రూపు Onychophora యనం బడునది కలదనియుఁ జెప్పుచున్నారు. ఇదియు నిటీవలనే కనిపెట్టంబడినదనుచుందురు.

ఎ___ — (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Entry — కష్టమ్సుకచేరీ లెక్కలలో (పన్ను విధింపఁబడదగిన వైనను, అక్కరలేని వైనను) ఎగుమతి దిగుమతి సామానులను నమోదు చేసికొనుటకుం బేరు. సర్వసాధారణముగ దేనినైనను లెక్కలలో నమోదుచేసికొనుటకు ఎంట్రీ అనుచున్నారు. కష్టమ్సు కచేరీలెక్కలలో నమోదుచేసికొని సరకును Bonded ware house నందు నిల్వచేసి వాడుకనిమిత్తముపయోగించుకొనుటకుఁ గొంపోవు వఱకును పన్ను వసూలుచేయనక్కరలేని సరకులనమోదు చేసికొనుటకు Entry for ware-housing అని యందురు.

ఎండార్సీ — (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Endorsee: — హుండీలు మొదలగు వానిని ఎవ్వరిపేరున Endorse చేసి యిచ్చెదరో ఆఎండార్సు పొందినవాఁడు. ఎండార్సుచేయుచు వ్రాసిన వ్రాతకు ఎండార్సుమెంటు (Endorsement) అనియు నందురు. ఒకపోలిసీని ఇట్లు Endorse చేసినచో దానినిEndorsed policy అనియెదరు.

ఎండితే వస్తువు తగ్గితే తగ్గను గాని సంఖ్యతరుగునా?– ఆంధ్రలోకోక్తి.

ఎండురోగము — కార్శ్యరోగము చూడుఁడు.

ఎండోమెంటు – (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). ఎండోమెంటు (Endowment-) అనిన ఈవి (ఇచ్చివేయబడినది) అనియర్థము. Endowment policy యన కొన్ని లెక్కవాయిదాలుగా కొంతసొమ్ము ఒకభీమాకంపెనీ యందుచెల్లించి ఊరుకొను భీమా.

ఎంతచెట్టున కంతగాలి — ఆంధ్రలోకోక్తి.

ఎంత పెంద్రాళేలేచినా తుమ్మలగుంటవద్దనే తెల్లవారినట్లు — ఆంధ్రలోకో_

ఎందుకేడుస్తావురా అబ్బాయీ అంటే ఎల్లుండి మావాళ్లు కొడతారేమో అన్నాడట ఆంధ్రలోకోక్తి.

ఎంపైర్ డే (Empire Day)— మే నెల 24 తేది బ్రిటీషు సామ్రాజ్యోత్సవదినము. ఇది ఎవరి పరిపాలనమున బ్రిటీషురాజ్యపాలనము సామ్రాజ్యమయ్యెనో అట్టి విక్టోరియాచక్రవర్తిని గారి జన్మదినము. క్రీ. శ. ౧౯౦౧ ప్రారంభము.

ఎంబార్గో — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము) — Embargo- యుద్ధకాలము లందు ఓడను రేవునుండి వెడలనీయక నిరోధించుచు ప్రభుత్వమువారొసంగెడి యుత్తరువు.

ఎంబోలిజమ్ (Embolism) — ఏ యోచనకైనను కాదని అడ్డువాదముచేయుట అడ్డుపెట్టుట కాదనుటయె లక్షణముగా నున్న కళ.

ఎంబ్యులెన్సుశకటము-(Ambulance) జబ్బుపడినవారిని, గాయములు తగిలినవారిని వైద్యసహాయ స్థలములకు (ఆస్పత్రులకు) గొంపోవు శకటము. ఇవి సైన్యములు యుద్ధమునకేగుతరి వెంటపోవును. వైద్యశాలలందుండును.

ఎంబ్రియోలోజీ—(Embryology) ఉత్పత్తిమొదలు పెరిగి పెద్దవగువఱకు విత్తుల యొక్కయు, పురుగులయొక్కయు పోషణ లేక అభివృద్ధులంగూర్చి (Fertilisation) న కళ. అనగా Vegetable and Animal kingdom యొక్క Fertilisation అని భావము.

ఎంబ్రాయిడరీ ఇంకు పరిశ్రమ —(Embroidery ink). వర్తక పరిభాష యందు దీనిపేరిట్లున్నను, సర్వసాధారణముగ వాడుకయందు Stencil-ink అనియు వాడుట కలదు. దీనినికుంచెతో Stencil నందలంబడిన రంధ్రములగుండా యవ్వలి తావున కంటుటయుం దితర సిరాలవలె హద్దులనుమీరిచెదరి ప్రాకక సరిగా అక్షరస్థలములందే నిలచును. నగిషీరూపములను స్టెన్సిలు ద్వారా వ్రాసి చిత్రించుతరి నీసిరాస్పష్టముగ నారూపములనే జూపుంగాని కొంచెము చెదరి యలుకకుపోయి చిత్రరూపములను లతలు మొదలగువానిం బాగుచేయందగిన దీనికి ఎంబ్రాయిడరీ సిరా యని తొలుత పేరిడంబడెనట. షెల్లాక్ (Shellac) ౨ ఔన్సులు, పటిక ($Bora_x$) ౧ ఔన్సులు, నీరు (Water) ౨౪ ఔన్సులు, జిగురు (Gum Arabic) ౨ ఔన్సులు.

తొలుత షెల్లాక్ (Shellac) ను, పటిక (Borax) ను కొంచెము నీటియందు గుండ చేసివైచి పిదప Gum Arabic చేర్చి యానీటిని నిప్పులపైనిడి, అన్నియుం గరంగి కలిసిపోవునట్లు ఉడికించవలెను. దానిందించి చల్లారనిచ్చి మిగిలిన నీటిం జేర్చవలయును. పిదప ఎఱుపు (Venetian Red), నలుపు (Lamp black) లేక నీలి (Prussian Blue) మొదలగు రంగులను కల్పుకొందురు. ఇవి Distemper colours. ఇట్లే Aniline colours ను dextrin mucilage తో నూరి కల్పి వాడుదురు.

ఎంబ్లెమెటోలోజీ— (Emblematology). చిహ్నముల (Emblems) ఉత్పత్తి, చరిత్ర, మార్పులు మొదలగువానిం గూర్చినకళ.

ఎకరము (Acre) — జర్మను భాషాపదమగు ఎగ్రాస్ (Agros) పొలమునుండి కల్గిన పదము. భూమికొలతయందు ౪,౮౪౦ చతురపు గజముల ప్రదేశమున కాంగ్లమున ఏకర్ అని పేరు. దానిని తెలుంగున ఎకరము లేక యకరము అని వాడుచున్నారు. ఇది ౪ రూడులు(Roods) ఐర్లాండు దేశమునను, స్కాట్లాండు, ఇంగ్లాండు దేశములందునను Statute Acre అనంబడు పెద్దకొలత ఎకరము వాడుకయందున్నది. అది పెద్దది. ఒకనాగలితో (ఏరువాకి) దున్నగల యాగా ఎకరమని తొలుత నేర్పాటాయెనని చెప్పంబడినది. భూమిని ఎకరములుగ కొలచుచున్నారు.

తొల్లింటికాలమున నాగలితో నొకసారి దున్నఁగల భూమి నొకకొలతగాఁ గొలచుచుండిరట. ఇది సర్వదేశములందు వాడుకగనే యుండెనని తెలియుచున్నది. భరతదేశమునం దుత్తరసీమలందు బీఘాలను కొలత వాడుకయందున్నది. అగ్రహారములిచ్చుతరి నొక్కొక్కరికిచ్చిన భూమికి వృత్తి యనిపేరుండెను. ఆయా భూసారముల ననుసరించి వేర్వేఱుతావుల నొక్కొక్కవృత్తికి కొన్నియకరములని లెక్కయుండెను.

మనదేశమునందలి ఎకరమున ౪,౮౪౦ చౌకపు గజములుండెను. ఇవి నూరుసెంట్లుగా విభజింపఁబడుచుండునవి. తొలుత ౨౨ గజముల కొల పరిమాణముతో కొలుచుచుండిరి. ఇటుల నొక చౌకము ఒక చౌకపుచైను అనుచుండిరి. ఇట్టి చౌకపుచైనులు పది యగుతరి నొక ఎకరమగుచుండెను. కాలానుగుణముగ ఎకరమును నాల్గు (Rood) రూడులుగను, రూడును నలువది (Perches) పెర్చెస్ గను భాగించిరి. ఇట్టి పెర్చియందు ముప్పదింబాతిక చౌకపు గజములుండును. ఇది ఇంగ్లీషుఎకరము. ఎకరములు వేర్వేఱుదేశములందు వేర్వేఱుకొలతలుగ నుంట వానినిట వివరించుట సమంజసము.

ఇంగ్లీషు	ఎకరము	1.00
స్కాట్లండు	,,	1.27
ఐర్లండు	,,	1.63
అమెరికా సం. రా.	,,	1.00
హాలండుదేశపు		2.10
హానోవరు	,,	0.64
బాడెన్ దేశపుమోర్గన్ (Morgen)	,,	0.80
హాంబర్గు (జర్మనీ)	,,	2.38
పోలాండు (Poland)	,,	1.38
ప్రష్యా (జర్మనీ) చిన్నమోర్గన్	,,	0.63
,, పెద్దమోర్గన్	,,	1.40
శాక్సోనీ (జర్మనీ). మోర్గన్	,,	1.36
ఉట్టెంబర్గు (జర్మనీ) మోర్గన్	ఎకరము	2.40
బెల్జియమ్ హెక్టారు (Hectare)		2.47
ఫ్రాంసు హెక్టారు		2.47
ఆస్ట్రియా జోచ్ (Joch)		1.42
ఫ్రాన్సుదేశపు ఆర్పెంటు (Arpent)		0.99
నేపిల్సు మొగ్గియా (Moggia)		0.83
పోర్చుగల్ దేశపు గెయిరా (Geira)	,,	1.43
రష్యాదేశపు డిక్లేటినా (Declatina)	,,	2.70
సార్డీనియాదేశపుగ్లోర్నాటి (Glornate)	,,	0.93
స్పానియాదేశపు ఫెంగాడా (Fenegada)	,,	1.06
స్వీడన్ దేశపు టన్నిలాండు (Tunneland)		1.13
స్విజర్లాండు ఫాక్సు (Faux)	,,	1.62
జెనీవాప్రాంతపు ఆర్పెంటు (Arpent)	,,	1.27
టస్కానీ సక్కాటా (Saccata)	,,	1.27
రోమనుల జుగేరం (Jugerum)(Anc't)		0.66
గ్రీకుల ప్లేత్రోన్ (Plethron) (Anc't)	,,	0.23

ఎకనామిక్సు (Economics) — ఆర్థిక సూత్రములు, ఎకానమీ, అర్థశాస్త్రము చూడుఁడు.

ఎకాడమీ (Acadamy) — ఈ "ఎకాడమీ" అను శబ్దమునకు సంస్కృతమున "విద్వత్పరిషత్తు" అననగును. ప్రాచీనకాలమున అటీకాదేశవీరుఁడగు "ఎకాడిమస్" అనువాని నామగౌరవముగ నిది స్థాపింపఁబడెను. తత్వజ్ఞాన భౌతికశాస్త్రాది సమస్త విజ్ఞానాభివృద్ధుల నిమిత్తము, ఆయాశాస్త్రపరిశోధనలకై పాశ్చాత్య దేశములందు పండితులచే నేర్పాటుకావింపఁబడిన విద్వజ్జనసంఘము లీపేరనే ప్రఖ్యాతములయ్యెను. ప్రాచీనకాలమున భారతదేశమున ...లు సమితి, సదస్సు, పరిషత్తు అను పే... పాశ్చాత్యదేశముల మొదటి ఎకాడమీలో ప్రధానుఁడుగా పనిచేసిన మహాపండితుఁడు. సోక్రటీస్ శిష్యుఁడగు

ప్లేటో నామక తత్త్వవేత్త. ఈ పండితశిఖామణి ౫౦ సంవత్సరములకాలము తత్రోపదేశికుఁడై యుండెను. ఈ మొదటి ఎకాడమీ ఏథెన్సు నగరమందలిది. "పైలం" అను ద్వారమునుండి దక్షిణ పశ్చిమముగా నొక మైలుదూరమున "సెఫెసస్" అను నదియొడ్డున నున్నది. ఇది తొల్లి యొక పెద్ద తోటగానుండి, కాలక్రమమున సుందరారామముగ మారినది. ఇందు తత్త్వజ్ఞాన వేత్తలు పెక్కండ్రు సేరి, భగవద్విషయములు చర్చించుచుండిరి.

ఇట్లే మన భరతఖండమునఁగూడ ఎకాడమీలు పెక్కు లుండియుండెడివి. అందు బదరిక మొదటిది. ఈ బదరికకే బదరీనాథ్ అను మఱియొక పేరుకలదు. హరిద్వారమున కొక నెలప్రయాణములో, శ్రీనగరమునకు ౫౫ మైళ్ల దూరమున నున్న హిమవన్నగ శిఖరములలో నొకటియే యీబదరిక. ఈ తావుననే నరనారాయణులు తపముచేసియుండిరని మనము పురాణముల వినుచుందుము. ఇందే యాదినుండియు మహర్షులు వాసముసేయుచుండి, పరమేశ్వర ధ్యానమున నిమగ్నులై యున్న సమయాన దమకు స్ఫురించిన విజ్ఞాన మెల్లలోకములకు వెదజల్లిన తావిదియే. వ్యాసమహర్షి కీతావు మిక్కిలి ప్రియమైనదనియు, తానిచ్చటనున్న కాలముననే మనకిపుడు కానవచ్చుచున్న ౧౮ పురాణములను ౧౮ ఉపపురాణములను రచియించినట్లు తెలియుచున్నది. అట్టి పురాణములు, రాజసపురాణములనియు, సాత్త్వికపురాణము లనియు, తామసపురాణములనియు త్రివిధములుగా విభాగీకరణ మొనర్పవచ్చును. (పురాణములు, పురాణ లక్షణములు చూడుఁడు).

ఎవరెవరి కేయేసందేహములు దోచినను పెక్కండ్రు మహర్షులతోఁగూడి యుండిన యట్టి పరిషత్తులలో సంప్రదించుకొనిన గాని అట్టి విషయములు విశుద్ధములు కావనియు, పవిత్రత నొందజాలవనియు, అప్పటివారి కట్టుబాటులు. పరమాత్మను గూర్చిన విజ్ఞానము నందగోరిన పెక్కండ్రు సన్యాసులిప్పటికిని బదరికకుపోయి, అటనే నివాస మేర్పరచుకొని, భగవద్విషయమైక చింతనము చేయుచుందురు. రెండవ మహావిద్యాపీఠము లేక విద్వజ్జన పరిషత్తుండిన తావు నైమిశారణ్యము. ఈ 'నైమిశము' గూడ హిమాలయ ప్రాంతముననే యున్నది. ఇందనేక మహర్షులు నివసించుచుందురు. ఇట్టి ఋషి సంఘములకు వృద్ధుఁడును, బ్రహ్మతత్త్వవేత్తయు నగువాఁడు కులపతిగా నుండెను. అట్టికులపతి యాదేశముల మన్నించి, యాతని నుపాసించుచు నాతనివలననే విద్యాబుద్ధుల గరచుచుండిరి. జగత్కళ్యాణము కొఱకును, తన్మూలమున స్వశ్రేయము నిమిత్తమును కులపతియాధిపత్యముక్రింద నీమహర్షులాంగిరస క్రతువు, సాకమేధము, పంచశారదీయము, విశ్వజిత్తు, పౌండరీకము, భర్తృద్వాదశాహము ననువానినే గాక, సంవత్సరసత్రము, మహావ్రతము, రాత్రిసత్రము, శతరాత్రము, స్తోమము, ద్వాదశ సంవత్సరక్రతువు, సహస్ర సంవత్సరక్రతువు ననువివిధములగు దీర్ఘక్రతువు లొనర్చుచు, విరామకాలములందు ధర్మార్థ నిరూపణములొనర్చుచు లోకకళ్యాణ ప్రదమగు ప్రయత్నములఁ బ్రవర్తించుచుండిరి. ఇవియన్నియు పరిషన్మహిమలే. ఇట్టి పరిషత్తులలో కొన్నియిట చేర్చుటన సమంజసమని తోచెడిని. ౧. బదరిక, ౨. నైమిశము, 3. తక్షశిల, ౪. కాశ్మీరము, ౫. కాశీ, ౬. నాలందా, ౭. తామ్రలిప్తి, ౮. సుధాన్యకటకము, ౯. వేంగి, ౧౦. విక్రమశిల, ౧౧. ఉద్దండపురము, ౧౨. నవద్వీపము, ౧3 రాజమహేంద్ర పురము, ౧౪. మిథిల ౧౫. వేదారణ్యము.

.౧. బదరిక: -ఈబదరికాశ్రమముననే అద్వైత మతసిద్ధాంతస్థాపకులగు శ్రీశంకర భగవత్పాదు లెనిమిదవ శతాబ్దమున నేగి నరనారాయ ణాలయము గట్టించిరని తెలియుచున్నది. పదు నొకండవ శతాబ్దమున శ్రీరామానుజాచార్యుల వారీబదరిక కేతెంచి తమస్థాపించిన విశిష్టాద్వైత మతసిద్ధాంతమునకుఁ దగిన గౌరవమును సంపా దించిరి. ఇట్లే పదమూడవ శతాబ్దమున మధ్వా చార్యులవారును యిచ్చటికేతెంచి తన రచించిన గీతాభాష్యమును వ్యాసునకు స్వయముగఁ జదివి వినిపించినట్లు ద్వైతభాష్యమున వ్రాయఁబడి యున్నది.

౨. నైమిశము:- ఇదియును హిమాలయ ప్రాంతముననున్నది. భిన్న భిన్నాశ్రమముల నున్న ఋషులందఱును దాముతిరిగిన దేశాలకథలను, తీర్థస్థలముల చరిత్రములు నీతావునకుఁజేరి ఇట నున్న మహర్షులకు నివేదించి తద్విశేషముల నెఱుంగుచుండిరి. అప్పటి కులపతియగు శౌనక మహర్షి ఆజ్ఞలచొప్పున ఉగ్రశ్రవసుఁడను సూతుఁడు, రోమహర్షణియొక్క పురాణములకు కథకుఁడు.

తక్షశిల:- ఇది రావల్పిండికి సమీపమున నున్నది. ఈవిద్వజ్జన పరిషత్తు శ్రీమద్రామా యణ, మహాభారత కాలములనుండియు లేక తత్పూర్వ మెంతోకాలమునుండియు బ్రసిద్ధిఁజెంది యున్నట్లు మనకు నిదర్శనములు కలవు. ఈ విద్వత్సభ లేక విద్వత్పరిషత్తు శ్రీరామచంద్రుని సోదరుండగు భరతుని పుత్రుండగు తక్షకుఁడు కట్టించెననియు, సింధు వితస్తా నదులమధ్యనుండె ననియు మహాభారతమున వాకొనఁబడియెను.

బుద్ధునకు వైద్యము చేసిన జీవకుఁడీ విద్యాపీఠముననే యాత్రేయ ఋషియొద్ద విద్య నేర్చెను. ఆత్రేయమతానుయాయి యగు చరకుఁ డిచ్చటనే కాయచికిత్సా ప్రధానమైన యష్టాంగవైద్యక విషయములను బోధించెను. చంద్రగుప్తుని మహామంత్రియు, అర్థశాస్త్ర మను మహాశాస్త్ర నిర్మాతయు నగు చాణక్యుఁ డీవిశ్వవిద్యాలయమునఁ జదువుకొనిన వాఁడే. స్ట్రాబో, ప్లినీ, టోలమీ, డయోనిసియసు, నను నిటలీదేశపు పూర్వచరిత్రకారులందఱును ఈనగర మహోన్నతదశ గూర్చి వ్రాసియేయున్నారు. అలెగ్జాండరుకుఁ బూర్వము పాణిని ఈ విద్యాపీఠము నుండియే హాలాపురమున తన రచించిన వ్యాకరణశాస్త్రము నీ విద్యాపీఠము కడఁ జదివి వినిపించి తదామోదము పొందెను.

ఈ తక్షశిలా విద్వత్పరిషత్కాలముననే, విశ్వ విద్యాలయ స్థాపనమును, విద్వత్పరిషత్తునకును, విశ్వవిద్యాలయమునకును గల భేదము సూచిం పఁబడుటయు, ఇవి భిన్నభిన్న సంస్థలని యేర్పడు టయు, నీసంస్థలొనర్పవలసిన కార్యములు ప్రత్యే కముగ నిర్వచింపఁబడుటయు జరగినది.

ఇంగ్లాండుదేశముననేమి, తక్కిన పాశ్చాత్య దేశములయందేమి ౧౬౮౨-౧౯౧౨ వఱకును విద్వద్పరిషత్తులకును, విశ్వవిద్యాలయములకును (అనగా Acadamies and Universities కు) గలభేదమును, తద్విశిష్టతయునిర్వచింపఁబడక అభే దముగను, అవ్యక్తముగను, తారుమారుగను ఉండెడిది. ౧౮౦౧ లో రాయల్ బ్రిటిష్ ఎకాడమీ ఒకటి తత్కార్యక్రమము సంపూర్ణ ముగ విభాగకరణములతో స్థాపింపఁబడినది. (విశ్వవిద్యాలయములు చూడుఁడు) ప్రాచీన విద్యాపీఠములలోఁ దక్షశిల కాశ్మీరము మొదలు రాజమహేంద్రవరము వఱకును గల పరిషత్తులును, విద్వత్పరిషత్తు,విశ్వవిద్యాలయము, నను భేదము గమనించియే స్థాపింపఁబడి ప్రత్యేక సంస్థలుగానే పనిచేయుచుండెను.

ఎకానమీ (Economy) — ఏకార్య మును నిర్వహించుటయందైనను అందుకగు వ్యయమును వీలగునంతవరకుఁ దగ్గించి యాకార్య నిర్వహణమువలన యాదాయ మెక్కువయగు

నట్లుచేయుట లేక అకార్యము వీలగునంత చవకగ పరిపూర్తిచేయబడుట ఇందునుగూర్చిన కళ. ఎకానమిక్సు చూడుఁడు.

ఎకార్టే (Ecarte) – పేకాటలలో నొక యాట.

ఎకాలొజీ (Ecology)— Oecology చూడుడు. ఇది Botany, Zoology and Geography ల సంబంధముకలది. వృక్షములు-జంతువులు మొదలగువానికి సమీపముననుండు నితరములగు వృక్ష-జంతువులవలన నెట్టిసంగతులు సంభవించుచున్నవో తమవలన నవి యెట్టిఫలితము లనుభవించునో ఆ అన్యోన్య సంబంధ ఫలితములు (Neighbourhood) యోచించుకళ.

ఎకిన్కాకస్ పురుగు (Echnococcus worm) — ఇది సూక్ష్మజీవుల (Worms) జాతికిఁజెందిన పురుగులనుండి కల్గు అంటువ్యాధి బద్దెపురుగువంటిదే. (బద్దెపురుగు చూడుఁడు). కొందఱాజాతిలోనిదేనందురు. ఇది చాల చిన్న జాతిపురుగు. బాగుగ పెరిగినచో పావు అంగుళము పొడవున నాల్గు తునుకలు కలసిన శరీరము గల్గి మనుష్యులు, కుక్కలు, గుంటనక్కలు మొదలగువాని శరీరము లాశ్రమస్థానములుగా గల్గి కడుపులోని కార్జమున నివాసమేర్పఱ్చుకొనియుండును. ఇంకను గొఱ్ఱెలయొక్కయు గొడ్లయొక్కయు శరీరములందు కూడ నివీవల నుండుట గన్పడినది. తక్కిన స్థితిగతులన్నియు బద్దెపురుగులవంటివే యనియు, ఊరకుక్కలం జంపించు పద్ధతి యీ పురుగులవలన గల్గు రోగముల నాపుటకేననియుఁ జెప్పఁబడినది (అంటువ్యాధులు, సూక్ష్మజీవులు చూడుఁడు).

ఎకూయెడోర్ (Ecuador)— దక్షిణ అమెరికా ఖండమునందలి ప్రజాప్రభుత్వ దేశము. ఒక లక్షాతొమ్మిది వేల ఆరువందల ఇరువది యైదు చతురపుమైళ్లు వైశాల్యమనియు, పదునారులక్షల జనసంఖ్య యనియుఁ జెప్పఁబడినది.

ఎకౌంటబిల్ రసీట్ — వాణిజ్య పరిభాషాపదము. Accountable Receipt. జమాకర్చులు చెప్పవలసిన రసీదు. సొమ్ముగాని, సరకులుగాని తాను పుచ్చుకొనినటుల నొప్పుకొనుచు, వానిజమాకర్చు తానిచ్చుటకేర్పాటుతో నొసంగిన యొప్పుదలపత్రము. ఉదా- ఒక రైతు తనపొలము పంట నొకపట్టణవాసి యగు ఖాయిదావర్తకుని కడంజేర్చి, వానిధర రాఁజూచి యమ్ముమని యప్పగింప నిచ్చిన రసీదును ఒక కంట్రాక్టరు పని తావుననున్న తనయుద్యోగి కచటి వ్యయకార్యములకుఁగా నొసంగియుండిన రసీదును, ఇట్టివని యెఱుంగునది. అట్టివారు జమాకర్చులు చెప్పవలసి యుండును.

ఎకౌసిమీటర్ (Acousimeter) — జర్మనుభాషాపదమగు Akouein అన వినుట కర్థము. Metron అన కొలతకర్థము. వినుట-శ్రోత్రేంద్రియ జ్ఞానమున వినఁబడు చైతన్యస్థితిని కొలచి పరిమాణములం దెల్పుయంత్రము.

ఎక్కౌంటు (**లెక్కలు**) — లెక్కలన జరిగినస్థితిగతులను వరుసగ నొకరికొకరు బాకీయున్న మొత్తముల నెఱింగి వివరించుటకైన యాంకెల సముదాయము. ఇవి అంకెలతోను, లేక విశేషములయిన యక్షరములతోను మొత్తముల వ్రాయుదురు. వర్తకవ్యవహార సంబంధములగు కార్యములనెల్ల మఱపురాకుండ నివి జ్ఞాపకము చేయుచుండుటయును, బాకీ సాకీలను నిర్ధారణపఱచి ముందుస్థితికి మార్గదర్శకములుగ నుండును. లెక్కలనేక విధములుగను, అనేకపద్ధతులపైని వ్రాయబడవచ్చును. దీని ప్రాముఖ్యత వేఱ్వేఱు సంస్థలతో లావాదేవీ లధికముల్తై నతరిగాననగుచుండును. ఆంగ్లవర్తకు లీలెక్కలు

వ్రాయుటయందు సింగిల్ ఎంట్రీ (Sing entry) అనియు, డబుల్ ఎంట్రీ (Double entry) యనియు రెండు విధానముల నేర్పరచుకొనియున్నారు. ఇందు తొలుత సింగిల్ ఎంట్రీ లెక్కలను వ్రాసికొని పిదప చేయవలసిన పనిని తోడనే యందే చేసికొనుటకు డబుల్ ఎంట్రీ యని పేరు. ఈవిధానము లెక్కలందు సంభవించు పొరపాట్లను వెంటవెంటనే చూపుచు సహాయపడుచుండును గాన డబుల్ ఎంట్రీ లెక్కలు నిర్దుష్టములై యుండెడిని. వీనికి ఆంధ్రమున చిఠా ఆవర్జాలనియు, రోజుముఖర్జులనియు వాడుట కలదు. ఈ రెండువిధముల లెక్కలు లాభనష్టములను సరిచూచుకొనుట కుపయోగించెడిని. వ్యాపారమునందలి కార్యముల కాంగ్లమున ట్రాన్సేక్షను (Transactions) అని వాడుచున్నారు. చెల్లించబడిన సొమ్మునకు (Payment) అనిపేరు. ఇది చిఠాపుస్తకమునందు జమ వ్రాసియు, ఇతరులకొసంగబడిన, లేక పంపబడిన సరకునకుగాని, మూల్యమునకుంగాని విలువగట్టి ఖర్చువ్రాసెదరు. ఒకరితోడి వ్యాపారము సింగిల్ ఎంట్రీగను, ఒకరితోనొక రన్యోన్యము కొనుగోలులు పలువిధములుగ నడపికొనుచుండుట డబుల్ ఎంట్రీగను లెక్కలం దనుకూలించెడిని. క్రీ. వె. పదునేనవ శతాబ్దకాలమున ఇటలీదేశములోని లొంబార్డీసీమ యందలి వర్తకు లీడబుల్ ఎంట్రీని ప్రారంభించిరని తెలియుచున్నది.

వ్యవహారసంబంధపు లెక్కల నాయత్తపర్చుటయందీక్రింది సంగతులు ముఖ్యముగ గమనించవలసియుండును.

ఒక వాణిజ్య సంస్థగాని (Trading company), పరిశ్రమ సంస్థగాని, సబరులు చేయు ఓడల వ్యాపారము గాని, ముద్రణ వ్యాపారము (Printing press) గాని, సమస్త వ్యాపారముల నడపుట కేర్పడు ప్ర. సంస్థయందు మూలధనమనియు (Capital), రాబడులనియు (Income), సాదరులనియు (Expenditure) మూడు భేదములు గల ద్రవ్యములుండుననియు నెఱుంగదగును. అందు మూలధనము (Capital) ఆ సంస్థను ఏర్పర్చుటకు వలసిన ద్రవ్యము. పిదప దానిచే పనింజేయించుటకుఁ గొన్ని అమరికలింకను వలసియుండును. ఇవి ఓడలను నడుపుట కర్మాగారముల పనిచేయునటుల నడుపు యంత్రముల నడపుట కగు ద్రవ్యములు, అందలి వారి జీతములు, పన్నులు, సుంకములు, మరమ్మత్తులు, చమురులు (Oils) మొదలగు వాటికగు యావత్తు వ్యయమునకు Working capital అనియు, Running capital అనియు నందురు. ఇవి లేనిది ఆ సంస్థ నిర్మాణమున లోపములేని ద్రవ్యము పనిఁజేయజాలకుండెడిని. ఈ రెండు నిధులకు పెట్టుబడులనియు నందురు. వీటిపై వడ్డీలను లాభమునుండి మినహాయించుటయుంగలదు. పిదప నట్టి సంస్థల పనులనుండి వచ్చు రాబడులు అనగా ఓడల కేవులు, ఓడలందుఁ దీసికొనిపోబడు సరుకుల రుసుములు మొదలుగాగల రాబడులు Revenues అనంబడును. ఇవియే యీ సంస్థలు గడించు న్యాదాయములు. లెక్కలను వ్రాయుటయందు ఆదాయపురాబడినుండి తొలుత Capital పై నగు వడ్డీయును, పిదప Working capital గా వ్యయపర్చబడిన మూల్యమును తీసివైచి శేషించిన ద్రవ్యమును Earnings అనియెదరు. (అనఁగా గడించిన ద్రవ్యమని యర్థము). పిదప గమనింపఁదగిన ముఖ్యాంశ మొకటిగలదు. ఇట్టి సంస్థలు, కర్మాగారములు, ఓడలు, ముద్రణయంత్రములు మొదలగునవి యన్నియు పనిచేసినకొలది అరగిపోవుచుండును. గాన కొంతకాలమునకు హీనతంజెంది పని నిలచి

పోవలసివచ్చును. అత్తరిమూలధనము (Capital) నిరర్థకమై భగ్నమగును. కాన అట్టిసంస్థ చిరకాలము పనిచేయవలయుననిన అరుగుదలద్రవ్యనిధి నేర్పర్చవలసి యుండును. దీనికాంగ్లమున Depreciation fund అనిపేరు. ఒక కర్మాగారముగాని, సబురులొనర్చు ఓడగాని, యంత్రశాలగాని పది సంవత్సరములు పనిఁజేసిన యరిగి పోవునని తలంపంబడినచో Capital ద్రవ్యము నందలి ఇరువదియవభాగము నేఁటేట Depreciation మూల్యముగ Earnings నుండి మినహాయించుచు, దానిని వేఱుగ నిల్వయుంచవలసి యుండును. ఇది యేఁటేట నధికముగ జరుగుచు కర్మాగారాదు లరిగిపోవుచున్నకొలది నధికమగుచు, నీపరిమితకాలము కడకు పూర్తియగు Capital మొత్తమంత మూల్యమగును. Earnings నుండి ఈడిప్రీషియేషన్ తీసివేయగా మిగిలిన సొమ్మునకు లాభమనియు (Profit) తగిలిన సొమ్మునకు నష్టమనియు నాంగ్లభాష యందు పేరులు. లెక్కలువ్రాయుతరి నీవిధులం బాటించుట యవసరమని ఎఱుఁగవలెను. ఇట్టి విధులు వేర్వేఱు సంస్థలకు వేర్వేఱుగ పెక్కులై యుండెడిని. వాని నన్నిటిని వివరించుట విజ్ఞాన గ్రంథమున వీలుండదు. కాన వాని నెఱుఁగుట సమంజసమని చూపుటతో నీసంగతి ముగింపఁబడ వలసి యుండును.

ఇంక నీ సందర్భమున నిట్టిలెక్కల నమూనాలసంఖ్యాకములుగ నుండుననియు వానినెల్ల నొక్కచోఁ జేర్పవలెననిన పెద్దదియగు ప్రత్యేక గ్రంథమగుననియుఁ దెల్పుచు వదలుట సమంజసము. లెక్కలను జాగ్రతగ వ్రాయుటయందలి లోపమున ననేక వర్తకసంస్థలు దివాలాతీసిన వనియు వాని దుస్థితికి నష్టములు కారణములు గావనియు దెల్పు నొక లోకోక్తి ఆంగ్లమునందు కలదు. మఱియు నీ లెక్కలు Statistics సంబంధమనియెఱుఁగునది. (స్టాటిస్టిక్సు చూడుఁడు).

ఎక్కౌంటెంటు- ఎకౌంట్సు చూడుఁడు.

ఎక్కడ పశువు పొర్లినా మన మందలో ఈనితే వెయ్య మనదే— ఎక్కడ పశువు మేసినా మనపెరట్లో వేసిన పేడ మనదే — ఆంధ్రలోకోక్తి.

ఎక్కడ్నైనా బావగాని, వంగ పెరటివద్ద కాదు — (అనగా డబ్బువద్ద బంధుత్వము పాటింపని కఠినుఁడని భావము) ఆంధ్రలోకోక్తి.

ఎక్కాబండి — ఇది ఉత్తర హిందూస్థానమున వాడుకయందున్న ఒకపాటిబండి. ఒక్క గుఱ్ఱముచే లాగఁబడును.

ఎక్కితే గుఱ్ఱపురౌతు - దిగితే కాలిబంటు — (అనగా అన్నిపనులకు బనికి వచ్చు వాఁడని భావము) ఆంధ్రలోకోక్తి.

ఎక్కిన వానికి (మావటీడునకు) ఏనుఁగే లోకువ — ఆంధ్రలోకోక్తి.

ఎక్కుమంటే (బండి) ఎద్దుకు కోపము - దిగుమంటే ఎక్కబోయిన వానికి కోపము — ఆంధ్రలోకోక్తి.

ఎక్జిక్యూషన్ — (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Execution. అమలుజరపుట యని యర్థము. తీర్పుమేరకు అప్పులవాని బాకీ తీర్మానమును, బాకీఉన్నవారి ఆస్తులను స్వాధీన పర్చుకొని వేలమువేసి అమ్మి బాకీతీర్చు న్యాయస్థానమునందలి పని, లేక తీర్పుమేరకు ఉరిశిక్ష విధింపఁబడిన నేరస్థుని ఉరిదీయుట మొదలగు అమలుజరపు కార్యములు. ఇంకను శాసనముల నమలుజరపు ఉద్యోగములకు Executive Departments అనెదరు.

ఎక్లిప్టిక్ (Ecliptic)— (భూచలనము చూడుడు). భూమధ్యరేఖ కుత్తరదక్షిణములం దిరువదిమూడున్నర డిగ్రీల దూరములందు మొదలుకొని భూమధ్యరేఖయు, ఏక్లిస్ రేఖయుకలియు సంధిగుండా కడవఱకు రెండురేఖలు భావింతుమేని వానికెక్లిప్టిక్ (Ecliptic) రేఖలని పేరు. ఇవి ఉత్తరాయణ దక్షిణాయనముల హద్దులం దెల్పును. (ఎస్ట్రోనమీ చూడుడు, గ్రహములు చూడుడు).

ఎక్విడక్టు (Aqueduct) — అక్విడక్టు చూడుడు.

ఎక్వేరియుమ్ (Aquarium) — నీటియందే వసించు జంతువులు, మొక్కలు మొదలగువానిం బరిశీలించుటకు భూమిపై నేర్పరుపం బడిన పంజరస్థానము. ఇది చేపలు మొదలగు జలచరములనుంచి వానిస్థితిగతుల నెఱుంగుటకు పరిశీలనలు సల్పుచుండుతావు. ఇట్టి జలాశయములం జూచుచుంట కద్దములతికించిన కట్టడములు కలవు.

ఎక్సాల్— (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Ex-All. తక్కిన లాభములు మొదలగునవి మినహాయించగా అసలుది అని యర్థము. Ex-all Share అన వాటాపైపద్దు ఆదాయము గాని, వడ్డీగాని కాకుండ అసలువాటా(మూలము) అనియర్థము. ఇది Stock Exchange పదము.

ఎక్సాలోనైట్ — ఇది సెల్యూలోయిడ్ (Celuloid)కు ప్రతినామము. (సెల్యూలోయిడ్ చూడుడు).

ఎక్స అక్షరమునకుం జెందిన ఒక్రైస్తవనామములు-పురుషులవి—

Xavier- అరేబియాదేశపుపదము, Bright అని యర్థము. St. Xavier బోధకుని పేరు సుప్రసిద్ధము.

Xerxes- పరిషియాదేశపు పదము, Venerable అని యర్థము. ఈపేరు పరిషియా చక్రవర్తుల కుండెను.

"ఎక్స" అక్షరమునకుం జెందిన ఒక్రైస్తవస్త్రీలనామములు Xantheppe గ్రీకుపదము. పసుపుపచ్చరంగు గుఱ్ఱమనియర్థము. ఇది ఏథెన్సునగరమున గొప్ప తత్వశాస్త్రవిదుడని పేరందియుండిన సోక్రటీసు పండితుని భార్య పేరై యుండి ప్రచారమందెనందురు. Xenia గ్రీకుపదము - అతిథి సత్కారమని యర్థము.

ఎక్స్(డ్రాయింగ్- (వాణిజ్య సంబంధ పరిభాషాపదము) Ex-drawing. వడ్డీ, డివిడెండు, బోనస్సు, వడ్డీ, డ్రాయింగు లాభములు మొదలగు నాదాయములతో నిమిత్తములేకుండా అప్పుపత్రముల కొనుగోలు వ్యాపారము.

ఎక్సున్యూ—(వాణిజ్య సంబంధ పరిభాషా పదము.) Ex-New. క్రొత్తవాటాలు issue చేయుతరి పాతవాటాల యజమానులకు ముం దివ్వవలయునన్న పద్ధతిని, ఇందు కలుపుకొన కుండానని యర్థము.

ఎక్స్చేంజి - (వాణిజ్య సంబంధ పరిభాషా పదము.) Exchange. మార్పు, మార్పుకొనుట. ఒకటియిచ్చి మఱియొకటి గైకొనుట. ఇంకను వర్తకులుకూడి కొనుగోలువ్యాపారములం జరుపుకొనుట చక్కపెట్టుకొనుటకు ఏర్పరచుకొనిన గృహమునకును Exchange అనెదరు.

ఎక్సుపార్టి (Exparte) — (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). తాను జోక్యము కల్గించుకొనక విముఖతతో నుండుట కర్థము.

ఎక్సు - మేరో - మోటు (Ex-mero Motu)— (వాణిజ్యసంబంధ పరిభాషాపదము) ఒకనియొక్క స్వకార్యము లేక ఒకడు తానై చేసికొనినపని. స్వకీయమైన కృత్యమని యర్థము.

ఎక్సురే (X-Ray) — వీనిని ఐరోపా దేశములందు రోంట్జెను కిరణము (Rontgen Rays) లనుచున్నారు. ఆంగ్లేయులు తమ భాష యందు ఎక్సురే అనియెదరు. ప్రొఫెసరు విల్లెమ్ గోనార్డు రోంట్జెను (Professor Wilhelm Konard Rontgen) అను గొప్ప పరిశీలకుఁడు క్రీ. శ. ౧౮౯౫ వ సంవత్సరమున High Votlage Electric Light యొక్క కిరణములందలి చొచ్చుకొనిపోవు శక్తిని పరిశీలించుచు నీకిరణములం గనిపెట్టుటంజేసి వానిని ఐరోపాదేశస్థులు రోంట్జెన్ రే అని వాడఁదొడఁగిరట. దానికి ఆంగ్లప్రతినామమే X-Ray అని యున్నది. మామూలు వెలుతురును పోనీయక ఆటంకపర్చెడి కొన్ని వస్తువులగుండా కూడఁ జొచ్చుకొనిపోవు శక్తి ఎక్సురేయందుఁ గలదట. శరీరముగుండా చూచినతరి లోనగల పుండ్లు, ఎముకలసీడలు, లోనగల ఇతర విశేషములు, లోపములు మొదలగునవి దృగ్గోచరములగుట వలన నాంగ్లవైద్యులు దీనిని వాడుచున్నారు. ఈవెలుతురు ఫొటోగ్రాఫులందలి రంగు మార్చి పాడుచేయును. కొన్ని Chemicals పై మార్పులంగల్గించునట్లొనర్చును. శరీరముగుండా X-Ray వెలుతురు జొప్పించినకతన కన్పించు లోనిసంగతుల విశేషములయొక్కయు, లోపముల యొక్కయు దృశ్యమును ఫొటోగ్రాఫు తీయవచ్చును. అనగా అంతకుఁదగిన వెలుఁగుఁగల్గి యుండునని భావము. లోహములలో నున్న దోషపదార్థములనిట్లు దీనితోఁ బరిశీలించి తెలిసికొందురట.

ఎక్సుషిప్పు– Exship (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Ex-Ship- ఓడపైనున్న సరకులను కొనుటకు, అమ్ముటకు వాడఁబడు పదము. దానికి తగులు కర్చులు కొనువారే భరించుట యాచారమై యున్నది. ఇటులనే Ex-warehuse అనగా వేరుహౌసులో నున్న సామానులను అమ్ముటకు, కొనుటకు వాడంబడు పదము. తగులుకర్చులు కొనువారే భరింపవలసి యుండును.

ఎక్సెలెన్సీబిరుదము (Excellency)- గౌరవసూచక బిరుదము. ఆంగ్ల సామ్రాజ్య ప్రభుత్వమున పరిపాలకోద్యోగులకు మంత్రులకు వాడఁబడుచున్న బిరుదము. భరతదేశమున రాజప్రతినిధికిని, రాష్ట్రపాలకులగు గవర్నర్లకుఁ గూడ నీగౌరవపదము నుపయోగింతురు.

ఎక్సైజుడ్యూటీస్– (వాణిజ్య సంబంధ పరిభాషాపదము). Excise duties- స్వదేశమున నుత్పత్తియై స్వదేశస్థుల ఉపయోగమునకు వినియోగించు పదార్థములపై విధింపంబడు పన్నులకు పేరు. ఉప్పు, కల్లు, సారాయము, మున్నగు వానిపై విధించిన పన్నులు ఎక్సైజు పన్నులే.

ఎక్స్టెన్సోమీటర్ (Extensometer) లోహములను తీగెల వలెగాని రేకుల వలెగాని సాగదీయుటకు ముందాయా పరిమాణములతో సాగదీసిన నెంతెంత పరిమాణముల సాగగలవో లెక్కించినట్లు తెలుపగల యొక పరికరము.

ఎగదీస్తే బ్రహ్మహత్య దిగదీస్తే గోహత్య — అనగా ముందునకు వెనుకకుం గూడపోలేనివిషమ సందర్భమనిభావములోక్తి.

ఎగురువాతము (కంపవాతము.) - దీని నొక యాంగ్ల వైద్య వేత్త (Wind born disease attended with shivering limbs or body) మలినమగు గాలుల వలనఁ గలిగి శరీరావయవములకు వణకుఁబుట్టించు రోగముగ వివరించి యున్నాఁడు. శరీరావయవములలోఁ గొన్నిగాని, అన్నియుగాని ఎగురుచుండెడి వాతరోగము. కంపవాతమనియుదీనికిఁబేరు. వణకు

చుండుట కొట్టుకొనుచుండుటయుంగూడ రోగ లక్షణములందురు.

ఎగ్రికల్చర్ (కర్షకపరిశ్రమము)

ఒక చక్కని పద్ధతిమేరకు మనుష్యులయొక్కయు, పశుగణములయొక్కయు నాహారాములకు సస్యములను సేద్యమొనర్చి పెంచుశాస్త్రమున కాంగ్లమున Agriculture అనిపేరు. ప్రపంచ కర్మలలోనిది ప్రాతిపదికయని చెప్పవచ్చును. ఇది పెక్కు మార్పులనంది యున్నది. ఇంకను మార్పుల నందగలదు. పచ్చికమేత, పాడిసంస్థ, ఫలవృక్ష దోహదవిధానము, తోటలదోహదము, కోళ్లం బెంచు దోహదము మొదలగునవన్నియు వ్యవసాయమునకుం జెందినవియె యని యాంగ్లవ్యవసాయ శాస్త్రవిదు లేర్పఱచియున్నారు. పచ్చిక బయళ్ల నాయత్తపఱచి, అందుఁ బశువులం బెంచుచు వాటినభివృద్ధికిం దెచ్చు కళకు Animal husbandry యనియు, Stock rearing అనియును, సస్యములం బెంచుటకు పొలములందు సేద్యమొనర్చు కళకు Arable farming అనియు, పై రెంటిం గల్పిన కృషికి Mixed farming అనియు, ఫలవృక్ష దోహద కృషికి Horticulture అనియు, కోళ్లను, ఇతరపక్షులం బెంచు కృషికి Poultry అనియు, కూరగాయలంబండించు కృషికి Garden cultivation అనియు, లేక Vegetable gardening అనియు, మేకలు, గొఱ్ఱెలు మొదలగు జంతుజాలమునుపెంచి ఉన్ని మొదలగు పదార్థములను సేకరించు కృషికి Animal husbandry యనియు, Sheep farming అనియు, పట్టుపురుగులం బెంచు కృషికి Sericulture అనియు, తేనెటీగలంబెంచి తేనెగైకొను కృషికి Bee farming అనియు, మొక్కలంజేసి నాటించి పెంచు కృషికి Nursery farming అనియు వివిధ శాఖాకళలకు వివిధసాంకేతిక నామములం గుదిర్చి వాడుచున్నారు.

పరిణామములు, అభివృద్ధి, మార్పులు— ప్రతి దేశమునను సేద్య మనేకమార్పులం జెందుచు పెక్కు పరిణామములం జెందుచునేయున్నది. మాంసాహారములపై నాధారపడు ప్రజ లసంఖ్యాకములుగ నభివృద్ధినంది మాంసాదులు ప్రియములగుట భరింపఁజాలక శాకాహారులుగ నుండవలసివచ్చుట వ్యవసాయాది కృషు లనేక విధముల నభివృద్ధిఁజెందక తప్పనిదిగ నగుచుంటయే దీనికి కారణము. అందు యభివృద్ధి జనసంఖ్యలకుం దగిన ట్లింకను అతిశయస్థితియందు లేదని పెక్కండ్రు తలంచుచున్నారు. దీనికిందోడు అభినవ పద్ధతుల వ్యవసాయాధిక్యత అధికద్రవ్యముంబోగుచేయ నొత్తిడిం గల్గించుచున్నది.

వ్యవసాయమునకుం బ్రధానపరికరమనందగిన నాగలి ఇప్పటి అభివృద్ధుల నందుటయే దీనికొక సాదృశ్యము. సేద్యకృషి మానవజీవితమునకు రక్షణయని చెప్పవలయును. అట్టికృషి విద్యాహీనుల చేతంబడుట కొంతయభివృద్ధికి భంగముగ నున్నను అభివృద్ధిం జెందుచుంట మానలేదు.

పాశ్చాత్యసేద్యవిధానము నెఱుంగ వలెనని నేఁడు ప్రధానాంశములను పూర్తిగనో, యవసరమగునంతదనుకనో ఎఱుంగనిదే సేద్యమొనర్ప నసర్హమని తలంపఁబడుచున్నది. అవి ౧. వృక్షశాస్త్రము (Botany), ౨. ఫంగసు మొదలగువ్యాధులంగూర్చిన కళ (Mycology), 3. జంతుశాస్త్రము (Zoology), ఇందలిభాగమే యగు ౪. క్రిమికీటకములం గూర్చిన కళ (Entamology), ౫. పశువైద్య శాస్త్రము (Veternary), ౬. భూరసాయన శాస్త్రము (Soil Chemistry), ౭. భౌతికశాస్త్రము (Physics), ౮. భూమియందలి లోహాపాషా

ణాదులంగూర్చిన కళ (Geology) యు నై యున్నవి. ఇంకను కొందఱు ఎంజినీరింగు (మెకానికల్ అండు సివిల్) కళయు, Bacteriology కళల విజ్ఞానములుకూడ వ్యవసాయకళ కవసరములని నిర్ధారణ లొనర్చుచున్నారు. ఇంక వ్యవసాయక్రియాభ్యాసస్థానమును (Farm) గూర్చి తెల్పుట సమంజసము. ఈ ఫారములందు ముఖ్యములగునవి నాల్గుగలవు.

౧. ఎక్స్పెరిమెంటల్ ఫారమ్స్ (Experimental Farms)- ఇవి మచ్చునకు వేఱ్వేఱు వ్యవసాయములఁ జేయుచు నెటులకిట్టునో పరిశీలించి లెక్కలందెల్పునవి. ఇందువలన నెట్టి భూములు ఎట్టిపరిస్థితులు ఏయేపంటల కనుకూలములో, ఎట్టివి నిష్ప్రయోజనకరములో తెలియ నయ్యెడిని.

౨. డిమాన్‌స్ట్రేషనుఫారమ్స్ (Demonstration Farms)- ఇవి సేద్యగాండ్రకు సేద్యము యొక్క పరిస్థితులను విధివిధానములను కల్గు ఫలితములను సుబోధకముగను అనుభవ పూర్వకముగను తెల్పి అనుభవ జ్ఞానముంగల్గించు సాధనములుగనుంట వీనినుండి ఆర్థికమగులాభముండదు; ఐనను దీనిం గాంచుచుండు సేద్యగాండ్రకు విజ్ఞానప్రదమై చక్కని యభివృద్ధిఁ గల్గించుఁగాన నుపయోగకరములని చెప్పకతప్పదు. దీనిని నడపుటయందు Experimental Farm నందు వలెనే వ్యయాధిక్యమును తక్కువ లాభమును గల్గును.

3. కమ్మెర్షియల్ ఫారమ్ (Commercial Farm). — ఇది సర్వసాధారణముగ సేద్యగాండ్రంద ఱొనర్చు వ్యవసాయము. ఆర్థికమగు లాభమే యిందుప్రధానము. పెట్టిబడిమూల్యము తక్కువగను చేయుపరిశ్రమలుతోడుగను కావలి మొదలగు జాగ్రతలు రక్షణముగనుకలిగి పండిన పంటలను అధికమూల్యమునకమ్మి లాభమునందుటయె యిందు జరుగుచుండును. ఇది విస్తారపు పరిమితింగల్గినకొలది ఎక్కువపంటలంబండి అధిక లాభము వచ్చును గాన దీనికి భూమియు, జలము మొదలగు సహాయములును అధికముగ నుండవలసివచ్చును.

౪. రీసెర్చి ఫారమ్ (Research Farm)- ఇది కేవల పరిశీలనలకై నడపు సంస్థ. ఎక్కువ మూల్యమును వ్యయపఱచుచు వ్యవసాయాదికముల నడపుచు పరిశోధనల నొనర్చుచు కనుఁగొనిన ఫలితములను సేద్యగాండ్రకెఱుఁగఁజేయుచుండుటకైన యేర్పాటుగాన నార్థికముగ నిది లాభించునదికాదు. కాని సగటున వ్యవసాయమునకు విజ్ఞానప్రదమైయుండెడిని. దీని నుపయోగించుట వలన సేద్యగాండ్రు విజ్ఞానవంతులగుట కుపయోగించుటయెగాక శాస్త్రాభివృద్ధికింగూడ నుపయోగించుచుండుటచే నెక్కువమూల్యము నీసంస్థలపై నుపయోగించుచున్నారు.

ఇటీవల Mixed Farms అని కొన్ని సంస్థలు వాడుకలోనికి వచ్చియున్నవి. ఇవి సేద్యముతో ఆవులు, ఎద్లును పెంచుటగాని లేక ఆయాదేశ విధానములుగ పోతులను, గేదెలను పెంచుటగాని, గుఱ్ఱములను పెంచుటగాని మొదలగునవిగ నుండును. ఇక్కాలమున నవీనపద్ధతులమేరకు Tractors నుపయోగించుచు, పశువులచే దున్నించు పద్ధతిని వదలివేయుచున్నారు. ఇప్పటి పరికరములన్నిటిని సాముదాయికముగ Labour saving implements with motive power అని వాడెదరు.

వ్యవసాయములన్నింటికి- ౧. మూలధనము (Capital), ౨. అర్హతగల భూమి, 3. ఆర్గనైజేషన్ (Organisation), ౪. మంచి పనితనముగల కార్మికులు (Efficient Labour) అని నాలుగంశములుగఁ జెప్పఁబడినవి. అందు

మూలధనమనిన- వ్యవసాయమునకగు పెట్టుబడి వ్యయములు. అర్హతగల భూమియనిన- నేయే పంటల కేయేభూములర్హములో యట్టి భూములందా వ్యవసాయములే చేయవలయును. లేకున్న నాకృషియు, సేద్యమును నిష్ప్రయోజనములుగనై నష్టమార్థికముగఁ గల్గెడిని. అర్గనైజేషననిన- దుబారావ్యయములు రానీక, అవసరమగు కార్యములను మాననీక, ఎరువులు, నీరు, కలుపు తీత మొదలగుపనులు సకాలములందుఁ జక్కగ జరగుచుండునటులఁ జేసికొనునేర్పాటులు. అవి యన్నియు సరియగురీతినిఁ దప్పక జరగుచున్నవో లేదో యని పరిశీలించుకొనుచుండు తనిఖీ. పంటలను భద్రపఱచు తావులు, ధర లనుకూలింపఁ జూచుకొని చేయువిక్రయాదులు నైయుండును.

ఇంకఁ గడదియగు Efficient Labour- స్వతస్సిద్ధమగు పరిస్థితు లనుకూలించునే గాని, కుదురుట యసంభవము. ఫారమునందు పని చేయు పనివాండ్రు నేర్పరులుగాకుండిన దుబారా సిద్ధమగుచునేయుండును. అతరి వారికిం బని నేర్పుట యసంభవము. చేతగాని వాండ్రచేఁ బనిం జేయించుటయన దీనికింకను లోపని వ్రాయుట కన్న చేయుపనియుండును.

ఈసందర్భమున వేఱొకసంగతియుఁ గూడ వివరింపఁదగినది కలదు. ఐరోపాసీమలం దుదక స్వాస్థ్యమునకంత ప్రాముఖ్యత యొసంగఁబడలేదు. ఏలనన నవి శీతలప్రదేశములగుటఁ గొంతవఱ కుదకముయొక్క ప్రాముఖ్యతను ఎండలాక్రమించి యుండ నాదేశమున వ్యవసాయపుఁ బరిస్థితులం గన్నులారఁ జూచినవారలకుం దెలియగలవు. భరతదేశమం దట్లుగాక, వ్యవసాయక్రియ కుదక స్వాస్థ్య మెక్కువప్రాముఖ్యత నీయఁదగినది. కాన నాయాచోట్టుల పరిస్థితులకు వీలగురీతిని పంటలకుందగిన నీటివసతు లేర్పాటుచేసికొనఁ దగును. కేవలము వీలుగానితావులందు, ఆతావుల కనుకూలములగుపంటలనే ప్రయత్నింపవలయును.

వ్యవసాయ సస్యములు- ఆంగ్ల వ్యవసాయ శాస్త్రవిశారదులచేఁ ద్రివిధభేదములు గలవిగ విభజింపఁబడియున్నవి. ఉదకపరిస్థితు లనుకూలించుతావులందు ధాన్యము, చెఱకు, మొదలగు బల్లపువ్యవసాయములును, ఉదకస్వాస్థ్యములేని తావులందుఁ బ్రత్తి, పొగాకు, పెసలు, కందులు, మినుములు మొదలగు కాయధాన్యములు, జొన్నలు, రాగులు మొదలగు మెట్టపంటలును, కొంతదనుక నుదకస్వాస్థ్యముండి పల్లపుపంటలకు నీరుచాలని తావులందు అనఁటి, బంగాళాదుంప, గోధుమ, మొక్క (మక్కా) జొన్న, కూరగాయలు మొదలగు (Garden Cultivation) నవి అర్హవ్యవసాయములని చెప్పఁబడినవి. భూములను రేగటిభూములనియు, బంకమట్టి భూములనియు, నిసుకకొండిభూములనియు త్రివిధములుగఁ జెప్పఁబడినవి. ఇంక వీని మిశ్రమములం గల్గిన భూములుకూడ ననేకరకములుగఁ జెప్పఁబడి యనేకపంటలకు వేర్వేఱులక్షణములు గల భూములర్హములని వివరింపఁబడినవి. ఇవి నల్లరేవడిభూములు, బంకమట్టి, ఇసుకలను సమభాగములుగఁ గల్గిన భూములను Loamy Lands అనియు, చవిటిభూములను Alkaline Lands (Saline Lands) అనియు, సున్నపు లేక సుద్దను తనయందుగల భూములను Marly Soils అనియు Calcarious Soils అనియు, ఇనుముతోఁ గలసిన భూములను Ferringuous Soils అనియు, కంకరభూములను Gravelly Soils అనియు, ఆకులు మొదలగు జీర్ణపదార్థములు (Decomposed organic matters) కల భూములకు Peaty Soils (Humus)అనియు, ఒండుమట్టి నేలలను Silt Deposited or Alluvial Soils అనియు

నీరింకని గట్టిభూములను Impervious Soils అనియు, నీరుపీల్చుకొను గుల్లనేలలకు Pervious Soils అనునిట్టిసాంకేతిక నామములుండివాని కను కూలించు వ్యవసాయములను వివరించియున్నారు. దీనికి Physical లేక Machanical analysis అనియెదరు.

ఇంక భూములందడఁగియున్న Nitrogenous salts, Phosphatic salts, Potassium salts ననుసరించి ఆయా ప్రదేశముల భూముల కాయాసంబంధనామములే సాంకేతికములయ్యెను. వీనిలోని వస్తువుల ననుసరించు సర్వమగు వ్యవసాయములు సస్యములు కూడ వివరింపఁబడినవి. దీనికి Chemical analysis అనియెదరు.

ఇంక వ్యవసాయభాగములను (Allied subjects) గూర్చి ఇంచుక వివరించుట సమంజసము.

— Botany-ఇది వృక్షములయొక్క అంకురము, జీవచరిత్ర, దేహపరిస్థితులు, పెరుగువిధానము, మృతులంగూర్చి తెల్పు కళ. ఇందు అనేక జాతులు కలవు.

Mycology - ఇది వృక్షముల తెగుళ్లం గూర్చి, అనగా ఫంగస్సు, కాటుక తెగుళ్లు, మొదలగు రోగములం గూర్చిన కళ.

Zoology - జంతువుల గూర్చిన శాస్త్రము. ఇందు వేర్వేఱు జాతుల జంతువుల పుట్టుకలు, పెరుగుటలు, జీవచరిత్రలు, శరీర నిర్మాణ విధానములు, రోగములు, చావులంగూర్చి వివరించు శాస్త్రము.

Entamology- క్రిమికీటకాదుల వృద్ధి, బ్రతుకు విధానములు, నశించు మార్గములు, తినుయాహారములు, మొదలగువానిని వివరించు శాస్త్రము. ఇది Zoology లోని యొక భాగముగ నెన్నబడుచున్న కళ.

Veternary- మనుష్యులుగాక తక్కిన సర్వజీవజంతువులకుంగల్గు రోగముల వైద్య విధానము.

Soil Chemistry- ఇది భూరసాయన శాస్త్రము. భూమియందు మిళితమైయున్న లవణముల పరిశీలన కళ. ఇది ముఖ్యముగ ఎరువులతో సంబంధముకలది.

Agricultural physics- ఇది భౌతిక శాస్త్రము. భూమియొక్క భౌతికసంబంధముతో భూమియందు చేయఁబడు వ్యవసాయములకుం గల్గు లాభనష్టములను భౌతిక సంబంధముల నెట్లుపయోగించు నటులఁ జేయనగునో వానిందెల్పు కళ.

Geology- భూమియందున్న ఖనిజపదార్థములు, రాళ్లు, వానిజాతులు ఉపరిభాగసంబంధమున్నంత వరకుంగల వస్తువులంగూర్చిన కళ.

Civil Engineering- కాలవలు, నీటిపారుదలలు, వ్యవసాయ గృహానిర్మాణములు మొదలగు వానిందెల్పు కళ.

Mechanical Engineering ట్రాక్టరులు, ఇనుపనాగళ్లు, నీళ్లపంపులు మొదలగు వానికి Engine లను నడపుటకు వలయు విజ్ఞానముందెలుపు కళ.

Bacteriology- భూమియందే యుండు Bacteria (Micro organism) ను గూర్చి తెలుపు కళ.

ఎగ్రిప్పా (అగ్రిప్పా) — Agrippa. లాటినుపేరు. Born with the feet foremost అని యర్థము. పురుషనామము. రోమనుల యందీ పేరెక్కువ ప్రచారమునం దున్నది. (క్రైస్తవనామములు చూడుఁడు.)

ఎటన్పాఠశాల (Eton School) — ఇది యొక సుప్రసిద్ధాంగ్ల పాఠశాల. లండను నగరమునకుఁ గతిపయదూరమున థేమ్సునది

తీరమునందు ఎటన్‌కడనున్నది. ఇందలి విద్యార్థులలో పెక్కండ్రు గొప్పవారగుట దీనిప్రసిద్ధి అధికమయ్యెను. దీనిని ఆంగ్లదేశపు భూపాలుండగు ఆరవ హెన్రీ స్థాపించెను. మరియు నాతండే కేంబ్రిడ్జి పురమున King's College కూడ స్థాపించెనట. ఈ భూపాలుండు చెరయందుంచబడి గతించినవాఁడట.

ఎటర్నీ (అటర్నీ పవర్) — వాణిజ్య సంబంధ పరిభాషాపదము. అటర్నీ చూడుడు.

ఎటాచిమెంటు లేక జప్తు — వాణిజ్య సంబంధ పరిభాషా పదము. జప్తు (Attachment) ఒకనియాస్తి యాదాయములను వేఱొకరి బాకీతీర్మానార్థ మాంక్షచేసి స్వాధీనము తప్పించి నిల్వయుంచుట.

ఎటావాజిల్లా — ఎటావాపురము ప్రధానస్థానము. (ఆగ్రా ప్రోవిన్సు చూడుడు).

ఎటావిజం (Atavism) — ఇప్పటి కాలపు జంతువులు, మనుష్యులు మొదలగు వానిస్థితి పద్ధతులను తొల్లింటి స్థితితోఁబోల్చి, కలభేదముల నెఱుంగు పరిజ్ఞాన కళ.

ఎటిమొలజీ (Etymology) — అక్షరములను కూర్చి శబ్దములు (మాటలు) గ నొనర్చుటకు వలయు లక్షణము. వాని అర్థభేదములు విచారించు కళ.

ఎటియొలజీ (Aetiology) — శరీరములకు సంభవించు వ్యాధుల మూలకారణములను దెలుపుశాస్త్రము.

ఎటువంటి భక్తికటువంటి ప్రత్యక్షమే ఫలము — ఆంధ్రలోకోక్తి.

ఎటెస్టేషన్ — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. Attestation- తన యెదుట నొక (దస్తావేజు) కాగితమునందు వ్రాసినవారు సంతకముచేసినట్టు ఒకసాక్షి తానందువ్రాసి సంతకముచేయుట.

ఎట్మోస్ఫియర్ — మహావాయువాతావరణము చూడుడు.

ఎట్మోస్ఫియరిక్ ఇంటరు ఫియరెన్సు — రేడియోవైర్లెస్ చూడుడు.

ఎట్మోస్ఫియరిక్ రిఫ్రాక్షన్సు (Atmospheric Refractions) — వాతావరణవక్రతలు చూడుడు.

ఎట్రోఫీ (Atrophy) **జనరల్** - బయాలోజీ (Biology) విధానమున నొక జంతువుయొక్కగాని, ఒక వృక్షముయొక్కగాని, జీవితమునఁ గొంతకాలమునకది తగ్గిపోవుట లేక ఫలము తగ్గుట సంభవించును, దానింగూర్చిన విజ్ఞాన శాస్త్రమునకు ఎట్రోఫీ యనిపేరు ఇది జనరల్ ఎట్రోఫీ యనియు, లోకల్ ఎట్రోఫీ యనియు ద్వివిధము. ఆహారలోపముగాని, రోగముగాని జనరల్ ఎట్రోఫీ యనఁబడును. శరీరభాగములలో కొన్నిగాని, ఒకటిగాని అట్లగుట లోకల్ ఎట్రోఫీ యనఁబడును.

ఎట్రోఫీ లోకల్ (Atrophy) — శరీరముగాని, మనస్సుగాని కాలవశమునఁ గొన్నాళ్లకుఁ బటిమచెడి, పాటికిచెడిపోవును. దానింగూర్చిన కళ.

ఎడారి (డెజర్టు) — Desert. నిరుపయోగమై, చెట్లు చేమలు లేక వదిలివేయఁబడిన (నిరాకరించబడిన) భూమికి ఎడారి (Desert) అని పేరు. ప్రపంచమందలి సహారా మొదలగు గొప్పగొప్ప ఎడారులన్నియు నిసుకమయములుగ నుండుట సామాన్యమె. ఇవినిర్జల ప్రదేశములు. ఎడారులందచ్చటచ్చట నీటివసతిగల ప్రదేశములుండును. వానిని ఒయాసిస్సు లని యందురు.

ఈప్రదేశములందు ఖర్జూరపుచెట్లను పెంచుదురు. (Land portions చూడుఁడు.)

ఎడిటోరియల్పోలిసీ — పత్రికా విద్యాభ్యాసము చూడుఁడు.

ఎడీమోనిజం (Eudemonism) - యూడిమోనిజమ్ చూడుఁడు.

ఎడెన్ (Eden) **తోట** — బైబిలు మొదటి గ్రంథమున Yahweh Elohim ఒక తోటను నాటెననియు నది పాలస్తీనా దేశమునకుఁ దూర్పునియు నందురు. అంద స్వర్గమనియర్థము కలదట. అందే ఆదాముహవ్వలు వసించి సంతానముం గనిరట. ఇప్పుడు దానిని ఎరిడు అనఁబడు తావున బాబిలోనియా దేవతయగు ఇయాయొక్క పవిత్రోద్యానవనముగ పోల్చుచున్నారు. దానిం దడపుచుండినది పరిశియన్ గల్ఫ అనియు, దాని నాల్గుశాఖలు టైగ్రిస్‌నది, యూప్రటీసునది, ఖోస్పీస్, పల్లకోపాస్ అని తలంచుచున్నారు.

ఎడెన్సాదేశము — అల్జజీరా దేశము చూడుఁడు.

ఎడ్జూడికేషన్ ఆర్డరు — (వాణిజ్య పరిభాషాపదము). Adjudication Order. ఒకఆసామీ దివాలా అయినట్లు ప్రకటించుచు నతని ఆస్తిని అప్పుల తీర్మానమునిమిత్త మొక ట్రస్టీకి స్వాధీనపర్చునట్లు న్యాయస్థానమువారి ఉత్తరవు.

ఎడ్మిరల్ (Admiral) — అరబ్బీభాషా పదమగు అమీర్-అల్-బహర్ పదమునుండి గల్గిన పదము. సముద్రమున ఆజ్ఞనిచ్చువాఁడని యర్థము. నావికోద్యోగులలో నున్నతోద్యోగి. మఱియు నీయుద్యోగిని ఫ్లాగ్ ఆఫీసరు (Flag Officer) అనియు ననుటకలదు.

ఎడ్రసోగ్రాఫీ (Addressography) - పేరులను, పైవిలాసము (Address) ను ముద్రించుటకుగాని, రబ్బరు రేకులపైనిన్ని, కొన్ని లోహముల రేకులపైనిన్ని వానిం జెక్కి చిత్రింప సిద్ధపఱచిన రేకులను (Plates) ఎడ్రసోగ్రాఫీ అనియెదరు. వానిని పనిముట్లతో (పరస్థలముఖం దీసివైసి) చెక్కుటగాని, Nitric Acid పోసి పరస్థలములం గొంతవఱకుఁ గొరికించివైచిగాని రచించుదురు. ఈ విద్యకు, అనఁగా రచించు విధానమునకు Addressography అనిపేరు.

ఎడ్వర్టైజుమెంటు విద్య — ఇది ఆంగ్లదేశపు కళయని చెప్పఁదగును. పిదప ప్రాశ్చాత్య దేశములం దలుముకొని భరతదేశమునకు వ్యాపించినది. దీనికిం దొల్లింటి కాలము మొదలు క్రీ. వె. ౧౬౩౦ వఱకు ఎడ్వరుటైజుమెంటు శబ్దమునకర్థము. జాగ్రతం దెల్పుటయని యుండి పిదప ప్రకటనయనెడు వర్తమానార్థమునకు దారితీసినట్లు కనఁబడుచున్నది. ఇంక నచిరకాలముననే ప్రోత్సహించుట లేక ఉద్బోధించుట ఆకర్షించుటల కర్థముగ మారునని తోపకపోదు. పాశ్చాత్యసీమలందాదిని గురుతులు బొమ్మలుగాఁ తా మమ్ము వస్తువులం దెలుపుట కెడ్వరుటైజుమెంటని గ్రహించుచుండిరట. ఆదిని రెయిల్వేబండ్లు పోవునట్టియు చేరునట్టియు కాలములను బహిరంగపరచుట, అంచుకు నిర్ణీతమూల్యములం దెల్పుట మొదలగు ప్రకటన పత్రములు, కరపత్రములు, ఎడ్వరుటైజుమెంటులోనివిగనే యుండెను. చాటించుటయు, దండోరామూలమున వెల్లడించుటయు ఎడ్వరుటైజుమెంటులోనివిగనే యుండెను. కాలములుమారి నేఁటికి క్రొత్తమార్పునందినది. అమ్ము వస్తువుల గుణముల నతినేర్పునం దెల్పుటయు, వాని యుపయోగములను వివరించుటయు, కొను వారిమనస్సుల నీవస్తువులంగూర్చివివరించు మాటలచే నాకర్షింపఁ జేయునటుల నేర్పరులగు ఆరిందాలు, దీనిని వెల్లడించు చతురత నొక కళగా

(విద్యగా) వాడుకకుఁ దెచ్చిరి. వెనుకటి కాలపు వర్తకమునకు ఇప్పటికాలపు వర్తకమునకు విధానమొక్కటియె యైయున్నను, ఒకరిపై నొకరు పోటీలంగల్గిన ఇక్కాలమున నేర్పరితన మవసరమగుట ఎడ్వరుటైజుమెంట్ల యందిక్కాలపు చతురత, వాగ్గంభీరము, నేర్పు అత్యావశ్యకములై మార్గము లనేకములుగ నేర్పడి ఇదియొక విద్యగా నేర్పడి యున్నది.

ఆదికాలమున సంగడులందునను, కరపత్రములను పంచిపెట్టుటమూలమునను, చేయఁబడుచుండిన ఎడ్వరుటైజుమెంట్లు ఇక్కాలమున దేశావసరములగు వార్తాపత్రికలందునను, రెయిల్వేప్లాటు ఫారములపైనను, స్టీమరులు, వీధిట్రాముకారు పైనిన్ని, బండ్లగూడులపైనిన్ని, వీధిగోడలపైని కూడ ఎడ్వరుటైజుపత్రములు యధిష్టించియుండుట కాననగును. మార్గస్థుల దృష్టుల నాకర్షించుటకు జక్కనిబొమ్మలు, అందవికారపు వస్తువులు మొదలగు విపరీతదృశ్యముల నమర్చి వానికడ నీఎడ్వరుటైజుమెంట్లం జేర్చుట మనదేశమున సర్వసాధారణమే. వస్తువుల చౌకధరలం గూర్చియు ప్రాశస్త్యముంగూర్చియు బాలురచేనఱపించుటయు నిక్కాలమున నెడ్వరుటైజుచేయుటయందే చేరియున్నది. ఎంతదూరమునందున్నను జనసమ్మర్ధముగల్గు తావులందు ఎడ్వరుటైజుమెంటు సిద్ధముగుచునేయుండును. ఇక్కాలమున నిది ముఖ్యముగ వార్తాపత్రికల మూలమునను, బహిరంగ ప్రకటనల మూలమునను, పుస్తకములు కరపత్రముల మూలమునను, యోగ్యతాపత్రముల మూలమునను నడచుచున్నది. ఇక్కాలపు ఎడ్వరుటైజుమెంట్లు బహిరంగలేఖలుగనున్నవి. కాని వర్తకసంబంధపు బహిరంగ లేఖలని చెప్పఁదగును. ఒరుల మనంబుల నాకర్షించుచో తమరమ్ము వస్తువుల గుణగణములను నచ్చఁజేయుట ప్రధానోపయోగమై యున్నది. ఈలక్ష్యమును జయప్రదముగ నెరవుటకు చక్కగా పరిశీలింపఁబడి అనుభవ పూర్వకముగ వాడఁబడిన ఎత్తులను, సాధనములను ప్రయోగించుచున్నారు. వర్తకవ్యాపార రహస్యలక్షణములను బాగుగ నెఱిఁగిన వారే ఎడ్వరుటైజుమెంట్లు రచించుటయం దగ్రస్థానము నాక్రమించెదరు.

అర్థమగుభాష, వ్రాఁతయందలి మెళుకువలు, క్లుప్తముగాఁ జనువందగియుండుట, పదగుంభన, వివరణ చాతుర్యము, మర్యాదం గల్గియుండుట, అనుమానము, సంశయము, కల్గుకుండునటుల జాగ్రతంగొనుట, ఆకర్షణ మార్గములు, అమ్మకమునకు సులువగు తావులందు ప్రాతినిధ్యపు యేర్పాటులు, నమ్మకము ఇవి యిక్కాలమున ఎడ్వరుటైజుమెంటునం దవసరములుగఁ గమనింపఁదగియున్నవి.

ఎడ్వాన్సు బిల్ ఆఫ్ గుడ్సు — (వాణిజ్యపరిభాషాపదము) Adventure Bill of Goods. ఒకరికిగాను సరకులను తనపేర రవాణా చేయవలసివచ్చుతరి నట్లుచేయుచో నాసరకులు తనవికావనియు, ఫలానావారివనియు, అవి తెచ్చెడి లాభముగాని, నష్టముగాని వారివేకాని తనకునిమిత్తము లేకుండ, ఒక్కవాని విలువకే తాను బాధ్యతహక్కులం గల్గియున్నాడననియు, ఓడ అధికార్లకు వ్రాసియిచ్చుపత్రము.

ఎడ్వైస్ — (వాణిజ్యపరిభాషాపదము)-Advice. ఇచట నీశబ్దార్థము భోగట్టాయిచ్చుట యని యగును. Advice Despatch of Goods అన సరకులు రవాణాచేయఁబడినటుల భోగట్టా యిచ్చుట. Advice Despatch of Bill of Exchange అన హుండీని అమ్మినటుల భోగట్టాయిచ్చుట, ఏపనియైన చేసినతోడనే ఆపని చేయబడినట్లు భోగట్టావ్రాయుట వర్తక

వ్యాపారమున చాల ముఖ్యకార్యము. ఇది జరగనియెడల చాలనష్టకష్టములు సంభవించెడిని.

ఎత్తైన పర్వత శిఖరములు — ప్రపంచమందలి పర్వతశిఖరములఎత్తు చూడుడు.

ఎత్నోగ్రాఫీ (Ethnography) — వివిధజాతుల మనుష్యులు, వారి లక్షణములు, అభ్యాసములంగూర్చిన కళ.

ఎత్నోలోజీ (Ethnology) — ఈ పాశ్చాత్యవిజ్ఞానకళ మనుష్యులందలి తెగలం గూర్చి తెల్పునది. ఫ్రెంచిభాషా పదమగు Ethnographie యనుపదమునుండి జనించినది. సృష్ట్యాదిని మనుష్యులు పురుషజాతి స్త్రీజాతిగ నేర్పర్చి పరమేశ్వరుడు వారి సంగమమువలన సంతానాభివృద్ధి నేర్పఱచి మనుష్యులను ప్రపంచమున స్థిరనివాసులుగ నేర్పఱిచెను. ఇది దైవికము.

ఇటుల నాదియందేగలిగిన స్త్రీపురుషులు ఆదియందే వేర్వేఱు భేదములతో సృజింపఁబడిరని కొందఱును, పిదప దేశభేదములు వేర్వేఱు శీతోష్ణస్థితులు, జీవనదుర్భరత్వములు మొదలగు వారి పరిస్థితులనుండి భేదాకారములు, గుణలక్షణములు కల్గియుండునని కొందఱు నభిప్రాయభేదములం గల్గియున్నారు.

ఎట్లైనను పరిశీలనలవలన భేదములుగల తెగలలో నుండి యన్యోన్య స్త్రీపురుష సంగమములు సంతానము అభివృద్ధిగను, బలకరముగను కొనసాగుచుండునని తేలుచుంట ఒకేతెగనుండి (అనగా భేదములేని) వివాహ సంబంధములు తగవనియు, అట్టివి బల, గుణ, లక్షణాదులు గల సంతానప్రదములు కావనియు త్వరలో ఆ సంతతి యంతరించుననియు తలంపఁబడుచున్నది.

తెగ ఒకటేయైనను అన్యసంబంధజనిత భేద లక్షణములుగల స్త్రీపురుషసంగమములు సంతాన ఫలప్రదములని కనిపెట్టంబడినది. ఈసందర్భమున భరతదేశపు యార్యుల సుప్రసిద్ధాచారమగు గోత్రప్రవర సంబంధములేని వివాహసంబంధ నిబంధనయును, **మాతులసుతోద్వాహ** శ్రేష్ఠతయును, భరతదేశమునందనాదిగ నున్న సదాచారధర్మ మచ్చెరువుఁ గొల్పకపోదు.

ఈ సందర్భముననే మెండాలీజమ్‌సిద్ధాంతముం గూర్చి ఇంచుక వివరించుట సమంజసము. దీనిం గనిపెట్టినవాఁడు Rev. Gregor Mendel. ఈయన ఆస్ట్రియాదేశమున మొరావియా సీమ యందు బ్రూన్ పట్టణమున నబ్బాటు (Abbot) బోధకుఁడై క్రీ. శ. ౧౮౨౨-౧౮౮౪ నడుమ జీవించియుండెను. అచటి మోనాస్ట్రీతోటయందు పరిశీలన లొనర్చుచు ఎన్ని మార్పులం గల్గించి ఎన్ని అంట్లు కట్టిచూచినను పొడుగు బటాణీ జాతినుండి పొడుగుబటానీజాతియే సంతానము కల్గుచుండునని కనిపెట్టెను. ౧౯౦౦ నుండి సుప్రసిద్ధములై Theory of Descent (సంతాన సిద్ధాంతమనియు, Law of Heridity)యనియు పేరిడంబడియున్నది.

దీనింగూర్చిన తరువాతి పరిశీలనలందు ఈ ధర్మము చెట్లయందేగాక జంతువులందు, మనుష్యులందు కూడ వర్తించునని తేలి, ఆ సిద్ధాంతమునకు Mendel and Suffixism అనిపేరిడి యున్నారు. ఈ సందర్భమున భరతదేశపు ఆర్యులు ఆచరణయందుంచిన "బీజము ప్రధానము గాని క్షేత్రము ప్రధానముగాదు" అనుధర్మము భరతదేశపు పూర్వుల విజ్ఞానముం దెలుపకపోదు.

ఇటీవలి పరిశీలకులు శాస్త్రదృష్ట్యాగాకున్నను సదుపాయముకొఱకు మనుష్యులను తెల్లవారనియు, నల్లవారనియు, పచ్చవారనియు వారి శరీరచ్ఛాయలంబట్టి మూడు తెగలుగ భాగించి యున్నారు. వారిలో కొంద ఱీవిభాగమును

Primary division అనియు, మఱికొందఱు ఆదియందే ఇటుల నుండినందున కల్గినవిభాగముగ నెంచుదురు. ఇటుల రంగులనుండి చేసినవిభాగమునకు Japheth Shem Ham Division అని కొందఱు పేరిడిరి. సుప్రసిద్ధ పరిశీలకుండగు Prof. E. G. Conklin మహాశయుఁడు చేసిన పరిశీలనలు, గ్రహించిన సంగతులు చిరస్మరణీయములు. భేదజాతి లక్షణములు, ఆకారములు వీని సంపుటీకరణసంజాత సంతానము, వాని ధర్మములు, గుణభేద వివరణముల నీయనచక్కగ బరిశీలించి విమర్శించి తెల్పియున్నాఁడు.

తెల్లజాతి- ఈ తెగవారిని Caucasian race అనియు, White race అనియు నందురు. నిఋపైన తిన్నని వెండ్రుకలు, వెనుకకుందగ్గియుండు దవడఎముకలు, సన్నపు పెద్దముక్కులు, చిన్నవియగు పలువరుసలు, విశాలఫాలభాగములు వీరి లక్షణములుగ జెప్పఁబడినవి. ఐరోపా ఖండము ఉత్తరదేశముల తెల్లరంగువారు, దక్షిణదేశములందుండు ఇంచుక నల్లరంగువారు, ఆల్ప్సు పర్వత సీమలవారు, మధ్యధరాసముద్ర ప్రాంతవాసులు ఇందు చేరియుందురని చెప్పఁబడినది. వీరి మిశ్రసంతానము లించుక నల్లరంగు గైకొనినను సగటున Scientifical గా తారతమ్యము లెక్కువ లేనివారై యున్నారు. ఇంచుక భేదముతో బ్రిటీషువారి సమీప లక్షణలయుతులగు పారశీకులును, లోకవిదితులును అసాధువులునగు అరబ్బులును, మానవిద్యాభ్యాసముచే నిగూఢాంతఃకరణ యుతులగు చీనావారును ఈ తెగకుం జెందినవారేనని తలంపఁబడుచున్నారు.

నల్లతెగవారు_ వీరిని Negroids అనియు కూడ నందురు. నల్లరంగులుగల శరీరచ్ఛాయలు, ఉంగరములుతిరుగు తుప్పవెండ్రుకల్లు, వెడలుపుగనుండు చిటుకముక్కులు, దళసరి పెదవులు, విశాలనేత్రములు, పెద్దవిగనుండు నోటిపండ్లు, సన్నపు నుదురులుగల పొడవగు శిరస్సులు (Dolicho cephaly) వీరికి లక్షణములని చెప్పఁబడినది. వీరియందు పెక్కుతెగలు కలవు. ఆఫ్రికాఖండపు నీగ్రోజాతులు, దక్షిణాఫ్రికా Bushmen జాతులు, పెక్కులుగనున్న Pigmy తెగలు మెలనీషియన్జాతులు తుప్పతలలులేని ఆస్ట్రేలియా ఖండపు నల్లజాతులు ఈ తెగకుం జెందినవారేనని చెప్పఁబడినది.

పచ్చవారు- వీరిని Mongolian races అనియు, Yellow race అనియు నందురు. పసుపుపచ్చని లేక Brown రంగుశరీరచ్ఛాయ, నలుపురంగు తిన్నని వెండ్రుకలు, విశాలముఖములు, చిన్నముక్కులు, విశాలములగుదవడలు, వెడలుపు తక్కువయగు పల్లముగనుండు నేత్రములు, సమపరిమాణముగల పలువరుసలు, పెక్కురకములగు తలలు వీరి లక్షణములుగఁ జెప్పఁబడినది. ఇందు చీనాజాతులు, జపానుదేశపు జాతులు, టిబెట్టుదేశస్థులు, న్యూజీలండు ద్వీపపు మావోరీ జాతులు, Brown Polynesian జాతులు, ఎస్కిమో జాతివారు, Red Indian జాతులు చేరియుందురని చెప్పఁబడినది. ఇంకను చీనావా రిందులోనివారు కారనియు, తెల్లజాతి తెగలోనివారనియు తలంచువారు కొందఱుకలరు. కొందఱు శాస్త్రవేత్తలగు పరిశీలకులు, ఫిన్లాండు దేశస్థులు, లప్ప్సుజాతి (Lapps)వారు, హంగేరీ దేశపు మాగ్యారులు, టర్కీదేశపు తురుష్కులు నీపచ్చతెగవారే నందురు.

ఎథిక్సు (Ethics) - Moral conduct, duty లం గూర్చిన కళ. ఇది మన స్తత్వము పై నాధారపడియుండును. స్థితిగతుల ననుసరించి సన్మార్గ దుర్మార్గముల (Right and wrong, and natural obligations) నెఱుంగు ధర్మముం గూర్చినది.

ఎథిక్సు డిడక్టివ్ లిటరేచర్ (Ethics Deductive Literature)-హితోపదేశము చూడుఁడు.

ఎథిమెరియిజమ్ (Euhemerism)- గ్రీసు, రోమనుదేశములందు దేవతలుగ నెన్నఁబడినవారు. తొల్లింటి యొక కాలమున జీవించియుండిన మనుష్యులేననియు, వారు రాజులుగ దేశపాలన మొనర్చినవారుగనో లేక జాతీయతాభిమానపూర్ణులగుమహాపరాక్రమశాలురుగనో ఉండియుండినవారుగాని, దేవతలు కారనియు కాలానుగతముగ అట్టినమ్మకము ప్రబలి అట్టు తలంపఁబడుచున్నారని తలంచునట్టి నమ్మకము.

ఎథీజమ్ (Atheism) — దేవుఁడు లేడను మతముం గూర్చిన నమ్మకము. ఇది త్రివిధభేదములు కలది. ౧. దేవుఁడు లేడను సిద్ధాంతము. ౨. దేవుఁడు ఉన్నాడనుటకు నిదర్శనములు లేవనలేక దేవుఁడు లేడనుటకు బాధకములేమియు లేవనుసిద్ధాంతము. 3. దేవుఁడుండుటకు హేతువులగు తత్సంబంధజ్ఞానము అసత్యమనియు, ఉండవీలుకలది కాదనియు సిద్ధాంతము.

ఎథోలొజీ (Ethology)-Character. యోగ్యమైన లేక అయోగ్యమైన మనస్సుయొక్క వృత్తినిశ్చలత, అట్టివి యెటులనేర్పాటగునది వీనింగూర్చి విచారించు కళ.

ఎథ్నొలొజీ (Ethnology) — మానవుల,మానవజాతుల పూర్వవిధానము. ప్రపంచమునందు వేర్వేఱుభాగములకు వారెట్లెట్లు చేరినది, శరీరావయవ భేదములు వేర్వేఱు జాతుల మనుష్యులందెట్లుండునది వివరించు కళ.

ఎథ్నొసైకాలజీ (Ethno-psychology) వివిధజాతుల మనుష్యుల మనస్సు లక్షణములు, మనోవృత్తులం గూర్చియు, తలంపుల విధానమునం గూర్చియు తర్కించుశాస్త్రము.

ఎదుట అనినది మాట, ఎదాన పెట్టినదివాత — మొఖముచాటున అనిన నిందావాక్యములు విలువలేనివని భావము. ఆంధ్రలోకోక్తి.

ఎదుగుట (To Grow) ఎదుగుట ఒకనియొక్క పొడవు (Height)తో సంబంధము కలది. శరీరమందలి ఎముకలందును అవి ఎదుగగల పరిమితి ఏర్పాటుకలదని కనిపెట్టఁబడినది. అనఁగా ఎముకంబట్టి స్కెలిటన్ (Skeleton) పరిమాణము గుణించి చెప్పందగును. స్కెలిటన్ పరిమాణమే ఒకరు ఎదుగగల శరీరపు ఎత్తు అని భావము. బాల్యమున ఎముకలందు గట్టిలేక మెత్తనివై యుండును. అవి రానురాను ఎదుగుటతోపాటు వలముగూడ నగును. గట్టిపడుచునుండును. ఇట్లగుచుండుట ఇరువదియొకటవ సంవత్సరము ముగియువఱకు సరియనియు, పూర్తియగుననియు కనిపెట్టఁబడినది. పిదప శరీరము వలమైననగుంగాని పొడవుఎదుగుట సంభవింపదు. అరుదుగ నొక్కొక్కనియందేదో యొక రోగముండి యీపరిమితిందాటి ఇంకను ఎదుగుట సంభవించునని శరీరశాస్త్ర పరిశోధకులు ఇంకను తలంచుచున్నారు. ఇంకను పోలిక యనునది కొంతవఱకెదుగుటతో సంబంధముకలది. తల్లిదండ్రుల పోలికవలెగాక ఒకప్పుడెప్పుడో చనిపోయి జ్ఞాపకమేయుండని పూర్వుల పోలికలలో కొన్నిటింగల్గి కొందఱుందురు. ఈ పోలిక తల్లిదండ్రుల సోదరులంబోలి కొన్నియుండును. ఇవి ఒకవిధముగ నిర్ధారణగల్గియుండవు. కాని పోలికమాత్రము కొంతవఱకు తప్పదనియే కానగును. సోదరులలో కొందఱు పొట్టిగను, కొందఱు పొడుగుగనుకూడ నుండుట నిదర్శనమే.

ఎదుటివారిపొయ్యిమండుటచూచి తనపొయ్యిలో నీళ్లుపోసుకున్న—ట్లు ఓర్వలేనితనమునకు చెప్పు సామెత. లోకోక్తి.

ఎద్దీనినదంటే దూడనుకట్టివేయు మన్నారట — ఇద్దరు తెలివిలేనివారని భావము. ఆంధ్రలోకోక్తి.

ఎద్దు ఎండకులాగితే ఎనుపోతు నీడకులాగుతుంది — ఆంధ్రలోకోక్తి.

ఎద్దు కటుకులరుచి యేమి తెలుసును? — ఆంధ్రలోకోక్తి.

ఎద్దు తన్నునని గుఱ్ఱము కాళ్ల వెనుకదాగినట్లు — గుఱ్ఱపుతాపు ఎద్దు తాపుకన్న చాలా అపాయము. ఆంధ్రలోకోక్తి.

ఎద్దును అడిగి గంతగట్టుదురా? - గంత అనఁగా తెలుకులగానుగకు ఎద్దు పూయఁబడుతఱి ఒడలు తిరుగకుండ కండ్లకుఁగట్టు అడ్డు. ఆంధ్రలోకో-

ఎద్దునాల్కచెట్టు - లా. Cacalia kleinia. ఆంగ్ల. Elephant scaber. సం. గోజిహ్వా, దర్వికా, వాతోహా అనిపేర్లుకలవు. మఱికొందఱు దీనిని గేదెనాలుకచెట్టనియు ననుట కలదు. గబ్బువాసనగల్గియుండును. దీని ఆకు గుండెదడ నడఁచును. వాతములు, మేహవాతముల నడంచును. కుష్ఠురోగమును నివారించునని చెప్పఁబడినది. దీని కషాయము గాని చూర్ణముగాని ఎక్కువపనిచేయునందురు. ఆకుల రసమును పనిచేయును.

దీని హిందీ లేక ఉరుదుపేరు యిజ్బాన్ లేక గాజుబాన్. శరీరేంద్రియములకన్నిటికిఁ బలము గల్గించును. ఊపిరిగొట్టునొప్పి నడఁచును. అశ్మరీరోగమడంచును. దీనిని కషాయముగగూడ వాడుదురు. దీనికి శ్రీగంధమువిరుగుడని చెప్పఁబడినది

ఎద్దుపుండు కాకికి నొప్పియా? - ఒకరిబాధ వేఱొకరిని బాధింపదని భావము. ఆంధ్రలోకోక్తి.

ఎద్దువలెతిని మొద్దువలె నిద్రించుట — ఆంధ్రలోకోక్తి.

ఎనాటమీ (Anatomy) — ఫ్రెంచి మాటయగు Anatomie నుండి కల్గిన పదము. మానవశరీరములగాని, జంతుశరీరములంగాని బరిశీలించి, అందలి వివరములను వేర్వేఱుగ నెఱుంగజేయు కళ. ఎముకలు, నరములు, కీలులు, మొదలగు, శరీరభాగము లేయేపనులం జేయనేర్పడినవో యెఱుంగఁజేయు శాస్త్రము. ఇందు రోగములవలన శరీరమునంగలుగు మార్పులం గూర్చిదెల్పు భాగము Morbid Anatomy అను పేరంబరగెడిని. ఇంకను మానవ శరీరమందలి భాగముల నితరజంతుశరీరభాగములతో పోల్చి పరిశీలించుచు కళభేదముల నెఱుంగజేయు భాగమునకు Comparative Anatomy అనియుం బేరుగలదు. తొలుదొలుత అరబ్బి గ్రీకు, రోమను దేశస్థులీశాస్త్రము నెఱింగి వివరించినవారుగాన, నేఁటికిని ఈ శాస్త్రమందరబ్బీ గ్రీకు, రోమనుభాషాపదము లెక్కువగఁ గానవయ్యెడిని.

ఎనార్కిజమ్ Anarchism) — దేశమునందొక ప్రభుత్వము బలముగనుండెనేని తమతమ స్వేచ్ఛావృత్తిని ఇతరుల బాధించి కసి దీర్చుకొనుట, ధనాశ, అధికారత్వపు కోర్కెలు మొదలగునవి తీర్చుకొనవీలుండదు. కాన ప్రభుత్వముం గూలదోసి న్యాయబద్ధమగు నిర్బంధమును తొలగించుటకు ప్రయత్నించి సాగించుకొనగల్గుట Anarchism అనెదరు. దీని కరాజకమని బేరుకలదు. దాని మార్గమును వివరించుకళ. ఇందు తిరుగుబాటు, అపాయములు ప్రధానములు. దీని గ్రంథము లున్నట్టుగానరావు గాని అప్పటప్పట పలుదేశముల నరాజకత్వము గానవయ్యెడిని.

ఎనాలొజీ (Analogy) — రెండు (వేర్వేఱు) వస్తువులందుగల సమానధర్మ లక్షణములను వివరించు విద్యంగూర్చిన కళ. అనగా నొకేగుణములు అన్నిగాని, కొన్నిగాని రెండు వస్తువులయందుండుట నెఱుంగు నేర్పును గూర్చి దెల్పు శాస్త్రము.

ఎన్‌స్టైన్ సిద్ధాంతము — దీనిని Einstein Theory యనియు, Theory of Relativity అనియు నందురు. Albert Einstein విజ్ఞాని జర్మనుదేశస్థుడు; ఆదేశమునందే క్రీ. శ. ౧౮౭౮ లో జన్మించినవాఁడు. తన పను నెన్మిదవ సంవత్సరమునుండియు ఈపరిశీలనలను మొదలిడి తన ప్రథమ గ్రంథముగు Special Theory of Relativity అను గ్రంథమును ప్రకటించెను.

ఐనను ఈమహానీయుని సిద్ధాంతమునకుఁదగిన గ్రంథములు చాలవు. అంతకుమున్నే యున్న న్యూటన్సిద్ధాంతమును యూక్లిడ్ పండిత విరచిత జ్యామెట్రీ శాస్త్రమును ఎఱుంగని వారికిది కొంత చీకాకుగ నుండకపోదు. (న్యూటన్సిద్ధాంతము, జియోమిట్రీ శాస్త్రము చూడుఁడు).

ఇది న్యూటన్సిద్ధాంతము నెదుర్చునది. న్యూటను జయోమిట్రీ శాస్త్రమును తన సిద్ధాంతము కవసరమగునంతవఱకు గౌరవించెను. ఎన్‌స్టైను పండితుడట్లొనర్చలేదు. ఇంకను యూక్లిడు పండితుని Straight lines తన సిద్ధాంతమునగాని, న్యూటను సిద్ధాంతమునగాని వర్తింప జేయుట యసంభవమనెను. ఇది జామిట్రీ నెదుర్చుటయె యని పెక్కండ్రు పొరబడి యనెదరుగాని అది సరిగాదు. దానినీతఁడు గైకొనలేదనుటయే సమంజసము.

Relativity యన వీడరాని యన్యోన్య సంబంధముండుటం దెల్పును. ఇందు న్యూటన్సిద్ధాంతమునందువలెనే వస్తువు (Matter), కాలము (Time), దూరము (Space or Distance) అని త్రిపదార్థములుచెప్పంబడినవి. ఇందు కాలము దూరము ననునవి వస్తువునకు స్వామ్యములగు స్వధర్మములై దానిని వీడక యుండునవే కాని ప్రత్యేకములైనవికావని చెప్పంబడినది. ఉభయ సిద్ధాంతములందు మూడుపదార్థముల యైక్యతయె నైసర్గికముగ నున్నదనియు శాస్త్రదృష్ట్యా మూడుగ పరిశీలనలకొరకు విడదీయంబడినవే గాని వేర్వేఱుగాదనియు చెప్పంబడినది. ఈయన్యోన్య సంబంధము అన్యోన్యాధారమని తేలుచున్నది. దీనికె Relativity యని పేరు.

కదలికయు (Motion) దిక్కును(Direction) వీడని సంబంధము కలవనియు, కదలిక యంతయు రిలేటివ్ అనియు కదలిక కాస్పదమగు దూరమును కదలికయు తావునందే యుండునవి గాన, నామూడును రిలేటివ్ అనియు దూరము నెఱుగుటకు కొలకఱ్ఱలు, కొలగొలుసులు మొదలగునవి సాధనములనియు ఈ సిద్ధాంతమునందు చెప్పంబడినది.

కాలము ఒకకార్యమునందగు పరిమితియనియు దీని ఘటికాయంత్రములు, గడియారములు, ఇతరములగు నానవాళ్ల సహాయముచే నెఱుంగుచున్నాము. కాలము, దూరము అన్యోన్య సంబంధములు గలవిగాన స్వతంత్రస్థితికలవి కానేరవు, ఇవి దీనింగమనించువారి స్థితిగతులుతారతమ్యము నుండి హెచ్చు తక్కువలుగ బయల్పడుచుండునని చెప్పంబడినది.

ఇంక కాలమును, దూరమును దేనియొక్క స్వత్వములై లక్షణములుగ దనరుచుండునో అట్టి వస్తువు (Matter) దాని పరిమాణముం బట్టి తెలియందగినది. ఆ పరిమాణము చూచువారి స్థితి ననుసరించి బయల్పడుచుండును. అనగా నది

దగ్గరనుండి చూచువారికి పెద్దదిగను, దూరము నుండి చూచువారికి కొంతచిన్నదిగను గాన వచ్చును. కేవలము ఎక్కువదూరము నుండియు చాటుననుండియు చూచిన బయల్పడక యుండుట మొదలగునవని భావము.

వస్తువులయొక్క పరిమాణమన దానిపొడవు, వెడలుపు, ఎత్తు నైయున్నవి. ఈవస్తువుయొక్క పరిమాణముల నుండియే అది తెలియంబడు చుండుటగా చెప్పంబడినది. ఇంకను వస్తువు అక్రమించగలప్రదేశము, దానిగమన, వేగపు పరిమితిం బట్టి యుండునని చెప్పంబడినది. ఆ పరిమితి కాంగ్లమున Velocity యని పేరు. ఈవెలోసిటీ నెఱుగుట కనిపెట్టుచుండువారి స్థితి ననుసరించి యుండునను రహస్యధర్మమును ఎనిస్టైను పరిశీలకుఁడు తాఁగన్గొంటెననినుడివియున్నాడు. మఱియు నామహానీయుఁడు వస్తువు, కాలము, దూరము నను మూడుపదార్థముల యన్యోన్య సంబంధము వీడజాలదనియును దానికే Relativity యని పేరనియు దెల్పియున్నాఁడు.

ఈసిద్ధాంతమున వస్తువు గమనించుటయన త్రిపదార్థములుకూడ నున్నతావునుండి స్థలమును మార్చుటయెననియు, మఱియు నీమార్పు కాలము పైనను, దూరముపైనను జరుగు మార్పేయని నిర్వచింపంబడినది. న్యూటన్సిద్ధాంతమున వివరింపంబడిన గ్రావిటేషన్ ఒకశక్తి (Force) అనియు చెట్టనుండి పండు నేలంబడుటకుఁ గారణము భూమి దాని నాకర్షించుటయే యనియు (Attractive force) చెప్పంబడిన దాని నెను ర్చుచు ఇనిస్టైను సిద్ధాంతము గ్రావిటేషనని చెప్పఁ బడినది శక్తి కాదనియు, అది స్వధర్మమే [illegible] స్వామ్యమనియు పండు నేలంబడుట భూమి యొక్క ఆకర్షణవలనఁ గాదనియు, వస్తువు కదలిక కొఱకు దూరము (అనగా ప్రదేశము) వంగియె యుండుననియు అవంగియుండుట దాని స్వతస్సిద్ధ ధర్మమనియు వస్తువుయొక్క సన్నిధి జగత్తునందు కాల దూరముల (తావు) పైగల్గు వంపేననియు ఈవంపు Concave glass యొక్క వెలుపలి భాగపు వంపువలెనుండుట Straight line కాదనియు, వెలుతురుకూడ దూరమునుండి మనకడకేతెంచుటయందిటులనే వంగి కదలుచు వచ్చుననియు, చూచువారికి వంకరలేనటుల గన్పించు ప్రతి కదలిక (Motion) కూడ నిటులనే వంపుగ నుండుననియు ఇది కాలము, దూరము, వస్తువుల కూడికకుంగల్గు స్థలము మార్పే గమనమనియు చెప్పంబడినది. కాని ఇందీవంపు గల్గుటకు కారణము చక్కగ వివరింపంబడలేదు.

భూమి సూర్యునిఁజుట్టితిరుగుతరి Elliptical మార్గమున (అనఁగా Oval) గమనించుచుంట ఒక Force వలన ఆకర్షింపంబడికాదనియు, పెద్దవస్తువు (Matter) అగు సూర్యుని వలన నటుల నడచునటుల కలతపర్చఁబడి(Disturbed) యామార్గముగ నటుల గమనించుచుండుననియు, ఇందే యాకర్షణశక్తియు, నిటుల నడపుచుండ లేదనియు నీసిద్ధాంతమతము. మఱియు నెంత వస్తువు (Matter) ఉండునో అంతకుం దగిన వంపు గల్గుచుండునని చెప్పంబడినది.

ఈసిద్ధాంతమున శాస్త్రదృష్ట్యా దూరమునకు వస్తువుయొక్క పరిమాణపుకొలతకు వ్యత్యాసము లేదనియు, ఇవి దూరమునందలి కొలతలే యనియు చెప్పఁబడినది. ముందు, వెనుక, ఎగువ, దిగువ, ఈవైపు, ఆవైపు, ఎత్తు (క్రింద) ననంబడునవి. దూరముయొక్క కాలములతో కూడిన భేదములేనవియు, రెండువస్తువు లొకటికొకటి దూరముగను, దగ్గఱగనుండుట కాలదూరముల నిరూపణమేననియు చెప్పంబడినది.

సూర్యగ్రహణ కాలమున చీకటియందు సూర్యునికవ్వలనున్న నక్షత్రపువెల్గు సూర్యునిం

జుట్టి వంకరతిరిగి వచ్చినదేయనియు, దానింజూచి తిన్నగ నేతెంచినదని తలంతురనియు ఎనిస్టైను పండితుఁడనెను. ఈయన నక్షత్రదర్శన సానములం గూర్చి తెల్పినలెక్క సరిపోవుచున్నదనుచున్నారు.

సూర్యునింజుట్టి భూమితిరుగు వెలాసిటీ గంటకు 6,7000 మైళ్లు. ఈత్వరితగమనము ననుకరించవలెనన్న గడియారము రోజునకు $\frac{1}{2300}$ భాగపు సెకండుకాలముం గోల్పోవుచుండుననియు, ఈ దూరముం గొలుచుచో అడుగుబద్ద (Foot rule) అంగుళమునందు $\frac{1}{17000000}$ భాగముం గోల్పోవుచుండుననియు కనిపెట్టంబడినది. ఇట్లగుచో వెలుఁగు ప్రయాణమొనర్చు వెలాసిటీ వేగము ననుకరించు గడియారము రోజునందు పండ్రెండుగంటల కాలమును, అడుగుబద్ద ఆరంగుళముల పరిమితిని గోల్పోవుచుండును. కాననే వెలుఁగుయొక్క వెలాసిటీ Theoretical Obsolute Limit (హద్దు) అని పేరిడంబడినది. అనఁగా నింతకన్న నెక్కువ త్వరితగమనము దుస్సాధ్యమని భావము.

ఈవిషయమెటులఁ జెప్పఁబడినను ఒక సెకండు కాలము గంటయం దరువదియవ భాగమేననియు, అడుగుబద్ద పండ్రెండంగుళముల పరిమితి కలదియే ననియు నెఱింగినవారు కాలము, దూరము, సర్వత్రా ఒకేరీతిని గన్పించునవి కావనియు, ఆయాదేశస్థుల సంబంధములుగదనరుచు గన్పించు ననియు మనసునందుంచుకొనవలసి యుండును. ఇందింకను చిత్రమేమన, వస్తువునువీడక దానితో నరుగుచు నట్లు గన్పించుచుండుట విపరీతమని తోపకపోదు.

ధ్వని ప్రయాణమొనర్చు వెలాసిటీకన్న నధిక వేగముగ ప్రయాణమొనర్చువా రాధ్వనిజనించు తావునుండి దానిని వినజాలరు. దీనికింగారణ మాధ్వని వారికన్న తక్కువవేగముతో జనుచు, వెనుకఁబడుటయే. ఇటులనే వెలుఁగు ప్రయాణమొనర్చు వెలాసిటీకన్న నధికవేగముగ నరుగు పవస్తువునైనను ఎన్ని దూరదర్శన యంత్రములతో చూచినను చూడఁజాలరు.

వెలోసిటీ సందర్భమున Michelson Morley Experiment అనంబడు పరిశీలన, సుప్రసిద్ధమైనది కలదు. ఒక ఇనుపదారి, బండ్ల వరుసను (Train) ఒక పక్షి ఎగురుచు నొకకడ నుండి రెండవకడకు దాటుటను తలంతుముగాక. రెండునుఒకేదెసకు నొకేవెలాసిటీతోపరుగిడుచో నెప్పటికి దాటఁజాలకుండును. బండ్ల వరుసకన్న పక్షి యధికమగు వెలాసిటీతో పరుగిడుచో దాటిపోవుటకుం గొంతకాలము పట్టును. బండ్ల వరుస కెదురుగ నాపక్షి యట్లె ఎగురుతరి నంతకన్న త్వరితముగనే దానిం దాటగల్గును. బండ్ల వరుస నిలచియుండ పక్షిదానిం దాటుటకు ఎదుర్కొని దాటుటకన్న ఇంచుక యాలస్యముగను అనుకరించుచు దాటుటకన్న ఇంచుకవేగముగను కాలముపట్టును. ఇటులనె వెలుతురును, ధ్వనియుం గూడ లెక్కింపబడవలసి యుండును. ఇది నిస్సంశయమగు సత్యమైనను వేఱ్వేఱు తావులనుండియు, వేఱ్వేఱు దూరములనుండియు వేఱ్వేఱు విధములుగఁ గన్పట్టుట తప్పనిదని ఈ సిద్ధాంతము తెల్పెడిని. వెల్సు (H. G. Wells) గారను నొకగ్రంథకర్త ఈ ఎనిస్టైను సిద్ధాంతము లేని యాదికాలముననే Time Machine అను కథనమును వ్రాసి యందీసిద్ధాంత విషయములం జర్చించి యున్నాడు. ఇది చాల యాదికాలము నాటి సంగతియై యున్నది. ఎనిస్టైను సిద్ధాంతమున న[illegible]క్రొత్తసంగతి కలదు. వస్తువు గమనించుతరి [illegible]టి వెలోసిటీ ననుసరించి దాని బరువు పెరుగుచుండునని చెప్పఁబడినది. ఒక పౌను బరువు గల వస్తువు గంటకు ౬౨,౦౦౦ మైళ్ల

వెలాసిటీతోఁ బర్విడుచుండుతఱి పౌనునందు ౨౦,౦౦,౦౦,౦౦౦ భాగము బరువధిక మగునట. ఇట్లగునేని సెకెండునకు ౧,౮౧,౦౦౦ మైళ్ళ చొప్పున పర్విడుచో బరువు రెట్టింపగును. ఇటులనే Negative pole of Electric circuit అగు Cathode Rays నందునను రేడియం వలన తరుమఁబడిన కొన్ని త్రసరేణువులును ఇట్లే యగుచుండు నందురు. న్యూటన్సిద్ధాంతమున Straight lines గా వివరింపఁబడినవి, ఎనిస్టైను సిద్ధాంతమున నెదుర్కొనంబడి అవి కాంకేవ్ గ్లాసు ఉపరిభాగము వంటి వంకరగల గీతలని చెప్పఁబడినవి. మఱియు భూమి గుండ్రముగ బంతివలె నుండుం గాన దానిపైఁ గీయంబడిన ఏగీతలైనను వంగియుండకతప్పదు గాన ఎనిస్టైను విధానమున Straight lines గ కొనంబడ లేవు. ఇదియూక్లిడు పండిత విరచిత జామిట్రీశాస్త్రము నెదుర్చుటగా పెక్కండ్రు తలంతురు గాని నిజమున నిది ఎదుర్చుట కానేరదు. దానింగ్రె కొన లేదనవలసి యుండును.

ఎనిస్టైను సిద్ధాంత మెఱింగించు భవిష్య దృశ్యములం బరిశీలింప నింగ్లాండు దేశమునుండి పంపఁబడిన సుప్రసిద్ధ పండితులు పరిశీలించి, సూర్యగ్రహణకాలమున తీసిన ఛాయాపటముం గూర్చి యెల్ల రెఱింగినదే. ఆ పరిశీలనలు ఎనిస్టైను సిద్ధాంతమునే గౌరవించెనని చెప్పఁబడినది.

ఈ సిద్ధాంతమునందలి నిజము ప్రత్యక్షముగా ఐహిక సంబంధమునుగాని, పదార్థసంబంధముగాని ఉండనేరదనియు, అది ప్రపంచమునందలి వస్తు ప్రదేశకాలముల సంపుటీకరణ సంబంధము[illegible]గ నుండునదేయనియు, ఇందు ఇంకను పరిశీలి[illegible] జగత్తునందేదియో యొక వ్యక్తిత్వముకలదని[illegible], దానింగూర్చి సంపూర్తిగ నెఱుంగుట దుస్సాధ్యమైయుండుననియు చెప్పఁబడియున్నది.

ఎనీరోయిడ్ బారో మీటర్ — సెంటుగోథర్డు టన్నెలు చూడుఁడు.

ఎనెమో మీటర్ (Anemometer)- వీచుచుండు గాలియొక్క బలమునుగాని, వీచు కదలికె (Speed) గాని తెలుపు పరికరము.

ఎనోమెలెస్టిక్ సంవత్సరము (Anomalistic Year)- Sun's revolution relative to the apse line. ఇందు సూర్యుడు 360° + 11°.25 తిరుగు నని చెప్పంబడినది. ఎస్ట్రొనమీ సంబంధము.

ఎన్నికలు (Elections) — రాజకీయములందుగాని, వ్యాపారములందుగాని, దేవాలయ, సత్ర, పుస్తకభాండాగారాది సంస్థల పరిపాలనలకుగాని, తమ ప్రతినిధుల నెన్నుకొనుటకు ఎలక్షన్ అనిపేరు. ఇది వేర్వేఱు దేశములందు వేర్వేఱు విధములుగ నడచెడిని. కాని అన్నిటి యందు నెన్నుకొనువాడుసమ్మతి(Vote)నిచ్చుట, పిదప వాటిని సరిగానున్నటుల పరిశీలన లెక్కపెట్టుట ఎన్నికలందు ప్రధానములు. కొన్ని సభలందు తమ ఎన్నికలం దెల్పుటకు సభ్యులు చేతులం బైకెత్తుట మూలముననే జరగెడిని. ఎన్నుకొనువారింగూర్చి తొలుత నిజస్థితి పరిశీలింప వలసియుండును.

ఎన్నెమ్మ — ఈమె విప్రాంగన. కర్మవశమున నొక మాలనికి వివాహము చేయఁబడి వాని వలన నేడ్వుర పుత్రులంగని జీవములను భరింపఁజాలక యగ్నింబడి బలవంతముగఁ బ్రాణములను బాసి, మాలలచే సుంకలమ్మ యను దేవతగఁ గొనియాడఁబడుచుఁ నన్యజాతులవారిచే "ఎన్నెమ్మ" అని వాడబడుచున్నది. సుంకలమ్మ అనునది యీమె జీవించియున్నప్పటిపేరు. శిశుపీడాపరిహారార్థము పురిటిండ్లలో నీమె చరిత్రమును చెప్పచుందురు.

ఎన్నోవ్రణములం గోసితిని గాని నాకురువుట గోసినప్పటిబాధ ఎవ్వరికి గలుగలేదని డాక్టరుగారుఅన్నారట-
ఆంధ్రలోకో

ఎన్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Naaman- హీబ్రూపదము, Pleasant అనియర్థము.

Nahum- హీబ్రూపదము, Comforter అని యర్థము. ఈతేడు జ్ఞాని.

Napier- నవీనపదము.

Napoleon- Napoleone- గ్రీకుపదము, ఫ్రెంచి చక్రవర్తిపేరు.

Narcessus- గ్రీకుపదము, Daffodil అని యర్థము.

Nathan- హీబ్రూపదము, Gift అని యర్థము.

Nathaniel- Nathanial- Nathanael- హీబ్రూపదము, Gift of God అనియర్థము.

Navarino- నవీనపదము.

Neal- ఐరిషుపదము, Chief అని యర్థము.

Ned- (see Edward.)

Nehemiah- హీబ్రూపదము,God of Comforts అని యర్థము.

Neill, Neil- కెల్టిక్కుపదము, Champion అనియర్థము.

Nelson- నవీనపదము, Lord Nelson పేరు.

Nero- లాటిన్ పదము, Strong అని యర్థము. రోమనుచక్రవర్తి పేరు.

Nesbit- Nesbitt, Neville- నవీనపదములు.

Nicholas-Nicolas-Nikola- Nicomedi-Nicodemus- గ్రీకుపదములు, ప్రజా జయ మనియర్థము. దీనింగల్గినముద్దు పేరులు Nick, Nickel, Nicol అని. ఇది చక్రవర్తులు వహించినపేరు. సెయింటునికలాస్ ఋషి పేరు.

Niel – గ్రీకుపదము, Same as Nicholas, Iceland భాగరూపము; Nijal ఒక ఋషి పేరు.

Nigel - స్కాచినామము Black అనియర్థము.

Ninian - స్కాచినామము సెయింటునినియన్ ఋషి పేరు.

Noah - హీబ్రూపదము, rest అని యర్థము. మహాత్ముని పేరు.

Noel - లాటిన్పదము క్రిష్టమసు పేరు.

Norman, Normane - ట్యూటోనిక్కుపదము, Northman అని యర్థము.

Norris, Nowell - నవీనపదములు.

ఎన్ అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల నామములు —

Nada, Naida, Nadine- రష్యన్పదము. ఆశయని యర్థము.

Nancy, Nanelle, Nanetti, Nancie, Ninette- హీబ్రూపదము, కటాక్షమని యర్థము.దీనంగల్గినముద్దుపేరులుNan,Nani, Nanny, Nance, Nina, Netta.

Nanna- ట్యూటోనిక్కుపదము, నిర్భయమని యర్థము.

Naomi- హీబ్రూపదము. మనోహరరూపమని యర్థము.

Natalia, Natalie, Natale, Natalita, Natica- రష్యనుపదములు, క్రిష్టమసుబాల యని యర్థము.

Nea- ఐరిషుపదము, Neal యొక్క స్త్రీవాచక పదమని తలంపబడుచున్నది. అర్థము Neal అనిన పాలించు సామంతప్రభువు.

Neda-రష్యను పదము, ఆదివారమని యర్థము.

Nelly- గ్రీకుపదము, వెలుతురనియర్థము.

Neredah-Nerissa- నవీన కల్పితపదము.

Nessie - ఉత్పత్తి తెలియదు. పరిశుద్ధత యని యర్థము.

Netta, Netto- హిబ్రూపదజన్యము, కటాక్ష మని యర్థము.

Nicolina-Nicolette -గ్రీకుపదము, జయశీలు రాలని యర్థము. Nicholas యొక్క స్త్రీవాచక పదములు.

Nina- హిబ్రూపదము, కటాక్షమని యర్థము.

Nira- నవీనకల్పితపదము.

Nita- హిబ్రూపదము, కటాక్ష మర్థము. కొందఱీపదము Ninetta యొక్క రూపాంతర మని తలంచుచున్నారు.

Neolle- లాటిన్పదము, క్రిస్టమస్సని యర్థము. Noel యొక్క స్త్రీవాచకపదము.

Nora, Norah, Noreen- లాటిన్పదములు, గౌరవనీయమైన యనియర్థము. Honora వంటిపదమె. ఐర్లండునందెక్కువ వ్యాపక మందియున్నది.

Norma- ట్యూటోనిక్కుపదము. నిరోర్డు సంబంధపదము. Norman యొక్క స్త్రీ వాచకపదము.

ఎన్. బి. గురుతు — ఆంగ్లమున N. B. గురుతు తిరిగి వ్రాయబడుటం దెలుపు తాజాకలము అనుటవంటిది. ఇది Note Bene అను లాటిన్ భాషాపదము. దీనికి Mark well అని యర్థము.

ఎన్ఫేస్డు పేపర్ (వాణిజ్యసంబంధ పరిభాషాపదము) Enfaced Paper - కొంతకాల మీదేశమున ప్రచారము నందుండిన రూపాయి నోటు.

ఎప్పెక్యురియనిజమ్ (Epicureanism)—తత్వశాస్త్రము 3 భాగములనియు, ౧. Canonics అనగా తర్కము (Logic) ఇది Theory of knowledge, ౨. Physics and 3. Ethics అనియుఁ త్రివిధము. ఈవిధాన మున The basis of knowledge is evidence of sensual perception అనియు, Epicurus follows the Cyrenaics in Ethics అనియు, Pleasure (the only happiness) is the aim of life అనియు చెప్పఁబడిన సిద్ధాంతము.

ఎపిగ్రాఫీ (Epigraphy) — శిలాశాసనములు, రేకులశాసనములఁ జదివి వివరించు శాస్త్రము. జ్ఞాపకచిహ్నములంగూర్చి వివరించు కళ.

ఎపిడెమియోలొజీ (Epidemiology) — అంటువ్యాధులకు Epidemic Diseases అని పేరు. ఆవ్యాధుల ఉత్పత్తి లక్షణము, వైద్యము, పరిహారము, నివృత్తి మొదలగు సంగతులందెలుపు కళ.

ఎపిఫెనీ (Epiphany)— జనవరి ౬ వ తేదీని క్రైస్తవ దేవస్థానములందు జరుపఁబడు పర్వదినము. ప్రార్థన పుస్తకమునకు Epiphany లేక Manifestation of Christ to the Gentiles అని పేరుకలదు.

ఎపిస్కోపల్ (Episcopol) — ఎపిస్కోపల్ అన క్రైస్తవ చర్చిపరిపాలన మాచర్చి బిషప్పె నెఱపునదియని యర్థము. అనఁగా యితర మిషన్ సొసయిటీల సంబంధము లేనిదని భావము.

ఎపిస్టమోలొజీ (Epistemology)- జ్ఞానమును కూర్చు విద్యలనుగూర్చిన కళ.

ఎపొథియోసిస్ (Apotheosis) — ఫ్రెంచి మాటయగు Apotheose యొక్క వికారరూపము. మానవునకు దైవలక్షణము ల నారోపించు విధానధర్మముల దెలుపుకళ.

ఎ **ఎప్పటి వేనా ?**

ఆంధ్రలోకో క్తి

ఎప్రెంటిస్ (Apprentice) — వాణిజ్యసంబంధ పరిభాషాపదము. ఒకరినుండి పని నేర్చుకొనుట, ఒకరియొద్ద తరిఫీయతు అని యర్థము. ఇది పద్ధతులమేర కాలోచించితిమేని పనినేర్పువారికి నేర్చుకొనువానికి పనినేర్పుటయు దానికిఁ బ్రతిఫలము వారివలనఁ దాము చేయించుకొనుపనియున్నై యుండునట్టి యొక యేర్పాటు. ఇది కంట్రాక్టుగా పత్రములు స్టాంపుపై నైరోపా దేశములందు వ్రాసికొనుటగూడఁగలదనివిందుము. మఱియు నట్టితరి దీనిని రద్దుచేయుట కైదుమార్గములు కలవు. తొలుత నేర్పరుచుకొనిన కాలము ముగియుట, పార్టీలలో నెవ్వరైనను మరణించుట, నేర్పువారు దివాలాతీయుట, ఉభయపార్టీల అంగీకారమును, మఱియు నిట్టి కంట్రాక్టుకు ఏడు సంవత్సరముల పైబడిన వయస్సు పనినేర్చుకొనువానికవసరమట.

ఎప్రెయిజర్ (Appraiser)— వాణిజ్య సంబంధ పరిభాషాపదము. సరకుల విలువ యందు భేదాభిప్రాయముగల్గి తకరరు సంభవించుతరి వానిసరియైన విలువలంగట్టు మధ్యవర్తి Appraising అన సరియగు విలువగట్టుటయని యర్థము. మ్యూనిసిపాలిటీలయందు ఇండ్ల పన్నుల విధించుట సరిచేయుటకొఱకు ఇండ్ల విలువలంగట్టుటను To appraise అనెదరు.

ఎఫిజీ (Effigy)— సమాధులపై ఫలకములపైఁగల వివరణము లేక చనిపోయినవారి పోల్కి. ఇంకను సమాధులపైఁగల వ్రాతలకు ఎపిటాఫ్ (Epitaph) అనియు నందురు.

ఎఫిమీజం (Euphemism) — సరిగా నొక యభిప్రాయము (నొకఉపన్యాసమునందు)ను చెప్పుటకు వలసిన మాటలకన్న వేఱుమాటల నెక్కువ అందముగనో, రుచిగనో లేక కాలానుగుణ్యముగనో ఉండుటకు కుదిర్చి చెప్పు కళ.

ఎఫిలియన్ (Aphelion)- మోషన్సు ఆఫ్ ది ఎర్తు చూడుఁడు.

ఎఫెండిబిరుదము — ఇది టర్కీ దేశపు బిరుదము. గౌరవసూచకము.

ఎఫెక్టివురేంజి (Effective range)- సర్వీస్‌రేంజి, ఎఫెక్టివ్ రేంజి, చూడుఁడు.

ఎఫెమిస్ట్రీ (Ephemistry)– Neuroptere order కుంజెందిన జంతువులు Insects గూర్చినకళ. ఇవి Larval Condition లో రెండుమొదలు మూఁడుసంవత్సరముల దనుక జీవించెడిని. పెరిగి పూర్ణస్థితి కల్గగనే అవి ఒక వేసవి రాత్రియందు గుంపులు గుంపులుగ బయలువెడలు జంతువులు. అవి తిండి తినకనే వ్యాపించి మరణించును. ఈ జంతువులకు Ephemeridae అని పేరు. వీనింగూర్చిన శాస్త్రము Ephemistry అని వాడఁబడును.

ఎపేక్టు (Epact) — ఆంగ్ల జ్యోతిష శాస్త్రపు లెక్కమేరకు చంద్రమాన సంవత్సరపు దినములకన్న సౌరమాన వత్సరపు దినములు ఎన్ని అతిశయించునో ఆసంఖ్యకు పేరు. ఇంకను చాంద్రమాన మాసపు దినములకన్న కేలెండరు నెల (Calendar Month) దినములు ఎన్ని అతిశయించునో ఆసంఖ్యకును ఎపేక్టు అని పేరు. సాధారణముగ సంవత్సరమందలి తేడా పదునొకండు దినము లుండెడిని. జనవరి యొకటవ దినమున నమావాస్య సంభవించిన ఎపేక్టు సున్న వచ్చును. దానిని Zero అనియెదరు. ఇటుల చాంద్రమాన వత్సరములు పందొమ్మిదగువఱకు ఒక Cycle అనెదరు. అనఁగా ౧౧ దినములకన్న నెక్కువయగుచు పందొమ్మిది సంవత్సరములకు సరిపోయి తిరుగ నావరుసనే మరల ౧౯ సంవత్సరములవఱకు నెక్కువ యగుచుండును. ఇత్తరి చంద్రునికాలము ౩౦ దినములకన్న నెట్టితరిని

అధికముగాదని మనసు నందుంచుకొనవలెను. కాన ౨౨+౧౧=33 అగును. అందు 3౦ తీసి వేసిన మూడు మిగులును. క్రీ. శె. ౧౯౦౧ ఎపాక్టు ౧౦ - ౧౯౨౦ ఎపాక్టు ౧౦ - ౧౯3౨ ఎపాక్టు ౨౨ అగును.

ఎఫ్రైట్మెంటు — (వాణిజ్యపరిభాషా పదము) Affreightment- రైల్వేయందుగాని స్టీమరునందుగాని సరకులం దీసుకుపోవుటకగు మూల్యము. దీనికి Freight అనియునందురు.

ఎఫ్లుయెంటు ట్రిబ్యూటరీ — Affluent Tributary. ఒకనదిలో కలియు వేఱొక్కనది. దీనికి ఉపనది యనెదరు. (నదులు, ఉపనది చూడుడు.)

ఎఫ్ అక్షరముకుంజెందిన క్రైస్తవపురుష నామములు —

Fabian, Fabius- లాటిను నామము, Bean (బఠాణి) Grower అని యర్థము.

Fairfield, Falconer(ఉచ్చారణFawkaner

Falkland (ఉచ్చారణ, Fawkland)

Faushawe - నవీన కల్పిత నామములు.

Fanchon- ట్యూటోనిక్కు-నామము, స్వతంత్రురాలని యర్థము, స్త్రీ నామము.

Farquhar - స్కాచి నామము, Manly అని యర్థము.

Farrer- నవీన కల్పితము.

Felix - లాటిను నామము, happy అని యర్థము.

Fenton - నవీన కల్పితము.

Ferdinand, Ferrand - ట్యూటోనిక్కు-నామము. ఇది Valorous అని యర్థముగల నామము. పెక్కండ్రు స్పానియా, జర్మను, ఆస్ట్రియా భూపాలు రీనామము వహించిరి. దీనినుండి గల్గిన ముద్దుపేరు Ferdy అనునది.

Fergus, Feargus - కెల్టిక్కు- నామము. ఐర్లండు దేశమున నెక్కువ ప్రచారము కలది. Man of Strength అని యర్థము.

Ferrers - నవీన కల్పితనామము, Valarous అని యర్థము.

Ferrand - ట్యూటోనిక్కు- నామము. Valarous అనియర్థము.

Festus- లాటిను నామము, Joyful అని యర్థము.

Fingal, Fingall - కెల్టిక్కు- నామము, ఐర్లండునందెక్కువ ప్రచారముకలది. White stranger అని యర్థము.

Fionn- కెల్టిక్కు-నామము, ఐర్లండునందెక్కువ ప్రచారముకలది. White అని యర్థము.

Fitzalan- నవీనకల్పితము.

Fitz- కెల్టిక్కు-నామము, Son అని యర్థము.

Fitzgerald- నవీన Celtic నామము, Son of Cerald అని యర్థము.

Fitzroy- నవీనము, Son of Roy అని యర్థము.

Fitzwarrine- నవీనము, Warrine's son అని యర్థము.

Flavian, Flavius- లాటిను నామము, Yellow అని యర్థము.

Fleetwood, Forbes- నవీనకల్పితములు.

Fortescue (ఉచ్చారణ Fortiskew)

Foster- నవీన కల్పిత నామములు.

Francis- ట్యూటోనిక్కు- నామము, ఒక ఆస్ట్రోహంగెరీచక్రవర్తి పేరు. అచటను ఆంగ్ల సీమలందునను ఎక్కువ వ్యాపకము గాంచి యున్నది. స్వేచ్ఛయని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరు Frank.

Franklin, Francklyn- నవీనకల్పితము, Frank యొక్క పరిణామము.

Frederic, Frederick- ట్యూటోనిక్కు నామము, Peace ruler అని యర్థము. జర్మనుచక్రవర్తి పేరు.

Freeman- నవీనకల్పిత నామము.

Frewen- ట్యూటోనిక్కు నామము Free friend అని యర్థము.

Fridtjof- ట్యూటోనిక్కు నామము. ఒక గొప్ప వాని పేరని యందురు.

Fulbert- ట్యూటోనిక్కు నామము. Ought resolution అని యర్థము.

Fullarton, Fulton- నవీనకల్పిత పదము.

ఎఫ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల నామములు

Faith- లాటిన్పదము, నమ్మకమని యర్థము.

Fanny- ట్యూటోనిక్కు పదము, స్వతంత్రమైన అని యర్థము. Frances పదమునుండి కల్గిన ముద్దు పేరు.

Faustine-Faustina- లాటిన్పదము, అదృష్టశాలియని యర్థము.

Fedor-Feodor-Feodora- రష్యను పదము, దైవప్రసాదమని యర్థము.

Felicia-Felicie- లాటిన్పదము, సౌఖ్యమని యర్థము. రష్యాదేశమని కొందఱనెదరు.

Fenella- కెల్టిక్కు పదము, తెల్లని భుజములు గల యనియర్థము.

Ferdinanda-Ferdinandine- ట్యూటోనిక్కు పదము, Ferdinand యొక్క స్త్రీవాచక పదము.

Fidelia- లాటిన్పదము, నమ్మకమని యర్థము.

Filomena- ఇటాలియన్పదము, వెలుతురు యొక్క కుమార్తెయని యర్థము.

Flavia- లాటిన్పదము, పసుపుపచ్చయని యర్థము. Flavius యొక్క స్త్రీవాచక పదము.

Flora-Flore-Floria- లాటిన్పదములు, పుష్పములని యర్థము. ఇది ఒక రోమక దేశమునందలి దేవత పేరులు.

Florence- Florentine- Florentia- Florette- Florinda- లాటిన్పదములు, అభివృద్ధియని యర్థము. దీనినుండికల్గిన ముద్దు పేర్లు Florie - Florry - Flossie- Florence - Nightingale- క్రీమియన్ యుద్ధమున పేరందిన నాతి. ఈమె ఫ్లారెన్సు (ఇటలీ) పురవాసిని. ఆమెపేరుగ గొందఱు తలంచుచున్నారు.

Fortune- ఆంగ్లపదము.

Frances, Francisca, Francesca, Franziska- ట్యూటోనిక్కు పదములు, స్వాతంత్ర్యమని యర్థము. దీనియందు గల్గిన ముద్దుపేరులు Fanny అని కొందఱనెదరు. ఇది Francis యొక్క స్త్రీవాచకపదమని కొందఱి యభిప్రాయము.

Frederica, Freda- ట్యూటోనిక్కు పదములు, నెమ్మదియైన రాజ్యపాలనమొనర్చు ప్రభ్వి యని యర్థము. Frederick యొక్క స్త్రీవాచకపదము. దీనినుండి గల్గిన ముద్దు పేరు Freddy.

Frida, Frieda- ఇది ఫ్రెడరికా యొక్క రూపాంతరమని కొందఱును, Elfrida యొక్క రూపాంతరమని కొందఱును తలంచుచున్నారు.

Frideswide, Fredeswyde- ట్యూటోనిక్కు పదములు, శుక్రవారమున జన్మించిన ...

ఎబట్మెంటు (Abbetment) వంతెనలు చూడుము.

ఎబెల్ (ఆబెల్) (Abel)—హిబ్రూపేరు దర్పము, దాంభికముయని అర్థము. పురుష

నామము. యూదుల తొలి సృష్టివారగు ఆదం ఈవుల కుమారునిపేరు ఆబెల్ అనియు కొందరు అనెదరు. (క్రైస్తవనామములు చూడుఁడు).

ఎబోనైటు లేక వాల్కనైటు— (Ebonite or Volcanite) రబ్బరుతో మూడవవంతు గంధకముంజేర్చి ఫారన్హీటు థెర్మోమీటరు ౩౦౦ డిగ్రీల వేడియందు కొంతకాలము వేడిచేసి గట్టిపరచిన నెబోనైటనఁబడును. ఇది కొమ్ము, దంతము, మొదలగు వానివలెపనినిచ్చుగాన వాటివలె వాడుదురు.

ఎబౌపార్ (Above Par) — వర్తక పరిభాషాపదము. నిర్ణీతమగు ధరకన్న నెక్కువ అనఁగా నూరు రూకలు విలువగల గవర్నమెంటు పత్రము నూటికన్న నెక్కువగా నమ్ముడుపోయినను, ఒకవర్తకసంఘమున నూరు రూప్యముల (మూలధనమందలి) వాటా నూటికన్న నిరువది రూప్యము లెక్కుడుగ నమ్ముడుపోయినను,ఎబౌ పార్ అనిమెదరు. పార్ అన దానివిలువ ఎంతో అంతయని ఎఱుంగునది.

ఎబౌప్రూఫ్ — అండరు ప్రూఫ్ చూడుఁడు.

ఎమజానునది మైడల్బోరు

(ఎమజాను మహానది చూడుఁడు) ఈనది అట్లాంటిక్కు మహాసముద్రమున సంగమించు తావున నదియొక్క ఉత్తరతీరము నంటియొక మైడల్బోరు సుప్రసిద్ధమైనది కలదు. సముద్రపు పోటున నదీజలములు పదిఅడుగులఎత్తున నదికెదురుగా కొంతదూరము దనుక ఎగువకు నెట్టంబడుట ఉత్తర తీరము నీటియందు మున్గుచుంట సంభవించెడిని. ఇటులఎగువకు నెట్టంబడుట గంటకు పదిమొదలు పదునేనుమైళ్లు వేగమని లెక్కింపఁబడియున్నది.

ఎమజాన్ మహానది — దక్షిణ అమెరికాలో నున్నది. ప్రపంచమునందు పెద్దనదిగ పేరందినది. ఇంచుమించు నాల్గువేలమైళ్ల పొడవు. ఆండీసు పర్వతోపరిభాగ శీతభూమిం జన్మించి గొప్పగొప్ప Rapids, Cataracts గ దొరులుచు ప్రవహించి రెండువేల అడుగులలోతు నూరడుగుల వెడలుపు గల పర్వతపు కోతలోవ (Canon) గుండా నడచి బయలుప్రదేశములకుం జేరి ప్రవహించుచు ఒక మైలు మొదలు ఆరు మైళ్ల వఱకు వెడలుపుగలిగి అట్లాంటిక్కు మహాసముద్రముయొక్క దక్షిణభాగమున సంగమించును. దీనిముఖద్వారము ౧౭౦ మైళ్ల ప్రదేశమని చెప్పంబడినది. ఇందు లెక్కలేని యుపనదులు చేరుకొనును. ఇంచుమించు నది పొడవునను మహారణ్యము జన్మించి బలిసి యున్నది. నవంబరు మొదలు జూను నెలవఱకు దీని వెల్లువకాలమట. అప్పుడు మామూలుకన్న నేబది యడుగుల ఎత్తున నీరధికమగునట. ముఖద్వారమునుండి రెండువేల మూడువందల మైళ్లదూరము దనుక పెద్ద సముద్రపు స్టీమరులు నడచునట. దీని ముఖద్వారమున డెల్టా లంకలు లేవు, కాని కొన్ని ఇసుకగట్టులు, కొన్ని ద్వీపములు ఏర్పడియున్నవి. దీనికి గినియా తీరమని పేరు కలదు. (ఎమజానునది మైడల్బోరు చూడుఁడు).

ఎమితీస్టు (Amethyst) — ఇది Precious stone అని చెప్పఁబడినది. ఇది ఊదారంగు నేత్రముంబోలియుండునని చెప్పఁబడినది. దీనియందు పోల్పందగిన రంగుపదార్థము కలసియుంట ఇట్లగుపడును. ఇం దపరిశుభ్రత చాలా తక్కువగానుండి పరిశీలనకుఁ దొరకకుండెడిని. ఇందుగల ధాతువ (Purple tint), ఇందుగల Manganese నుండి కల్గినదనియు, Chrysopruse నందుగల Nickel ఆకుపచ్చరంగు

కల్గించుచున్నదనియు, పరిశీలనలవలన తెలియుచున్నది. ఎమితీస్టును Cat's eye అనియు నందురు. (రత్నము, రత్నములు చూడుడు).

ఎమీలియా ప్రోవిన్స — ఇటలీ దేశమునందలి యొక ప్రోవిన్సు (ఇటలీదేశము చూడుడు)

ఎమ్మెటర్ (Ammeter)- విద్యుచ్ఛక్తి- Electricity current యొక్క బలమును కొలచు పరికరము.

ఎమ్ - అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Macaire - ఐరిషు పదము, happy అని యర్థము.

Macaulay - (ఉచ్చారణ, Mac-aulay) నవీనపదము.

Macbeth - స్కాచిపదము, ప్రాణి పుత్రుడని యర్థము.

Madoc - వెల్షుపదము, Beneficent అని యర్థము.

Mael - ఐరిషు పదము, శిష్యుడని యర్థము. (ఉచ్చారణ Mail)

Maga - హిబ్రూపదము, చేదని యర్థము.

Magan - ట్యూటోనిక్కు పదము, బలశాలి యని యర్థము.

Magnus - లాటిన్పదము, గొప్పకర్థము.

Magwire - (ఉచ్చారణ Magwire) నవీన ఐరిషు పదము.

Mahon - ఐరిషుపదము, ఎలుగుబంటికర్థము.

Malachi - హిబ్రూపదము, Angel of God అని యర్థము.

Malcolm - స్కాచిపదము, St. Columbus's Disciple అని యర్థము. ఈతేడు స్కాట్లాండు దేశపు ఋషి.

Malise - స్కాచిపదము, యేసు శిష్యుడని యర్థము.

Manasseh - హిబ్రూపదము, మరచిపోవుట కర్థము.

Manfred - ట్యూటోనిక్కు పదము, Peaceful and Mighty అని యర్థము.

Manley, Mansfield - నవీన పదములు.

Manuel, Manoel - హిబ్రూపదము, God with us - అని యర్థము.

Marcellus, Marcel, Martia, Marcian, Marcius, Marcus, Marius, Mario- లాటిన్పదములు. రోమనుల యుద్ధదేవతయు, రక్షకుడును అగు Mars (గ్రహము) పేరు.

March- కెల్టిక్కుపదము, గమనమునకర్థము.

Mark- లాటిన్పదము, (Marcellus అర్థమే). Mars సంబంధము.

Marion, Marius-(Marcillus చూడుడు).

Marmaduke- కెల్టిక్కుపదము, సముద్రము నాజ్ఞాపించువాడని యర్థము.

Marriott- నవీనపదము.

Marten, Martin, Martyn, Martinus, Martius- లాటినుపదములు, Mars సంబంధమనియర్థము. (Marcellus చూడుడు).

Marvin- నవీనపదము.

Matthew, Matthia, Mattheas- హిబ్రూపదము. God's Gift అని యర్థము. St. Matthews పేరు.

Maur- లాటిన్పదము, Dark అని యర్థము. St. Maur పేరు.

Maurice, Mauritius, Maurus- లాటిను పదములు, నల్లశరీరమని యర్థము.

Maximilian, Maximus- లాటిన్పదము, గొప్పకర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరు Max.

Maxwell- నవీనపదము.

Maynard- ట్యూటానిక్కు పదము, Firm and Mighty అని యర్థము.

Mayne- ట్యూటానిక్కు పదము, Mighty అని యర్థము.

Meara- ఐరిషుపదము, Merry అనియర్థము.

Melfort, Melville- నవీన పదములు.

Meredith, Meredyth - కెల్టిక్కు పదము సముద్ర రక్షకుఁడని యర్థము.

Merewine- ట్యూటానిక్కు పదము, Famous friend అని యర్థము.

Meriton- నవీనపదము.

Merrick, Meyrick- ట్యూటానిక్కు పదము. Ruler who works అని యర్థము.

Merriman, Merry- నవీన పదము.

Mervyn- కెల్టిక్కు పదము, Sea hill అని యర్థము.

Meryon, Metford- నవీనపదములు.

Michael, Micah, Miguel- హీబ్రూ పదములు, St. Michael ఋషి పేరు. దీనింగల్గిన ముద్దుపేరులు Mike, Micky, Micaiah.

Mildmay - (ఉచ్చారణ Myld-may అని) నవీనపదము.

Miles, Myles, Milan, Milo - గ్రీకుపదములు, Crusher warrior అని యర్థము.

Milton - నవీనపదము, ఒక ఆంగ్లకవీశ్వరుని పేరు.

Modestus- లాటిన్ పదము, Modest అని యర్థము.

Molyneux (ఉచ్చారణ Mo-lneux), Moneckton (ఉచ్చారణ Munkton అని) Montague, Montagu (ఉచ్చారణ Montagu అని)- నవీనపదములు.

Moore- స్కాచిపదము, ఐరిషుభాషారూపము. Mor అని గొప్ప కర్థము.

Moreton, Morton - నవీనపదము.

Morgan - వెల్షు పదము, Dweller by sea అని యర్థము.

Morris - Moris- Moritez-లాటిన్పదము, Dark-skinned అని యర్థము.

Morough - ఐరిషు పదము, Sea protector అని యర్థము.

Morven- కెల్టిక్కు పదము, Man of the sea.

Morvren - కెల్టిక్కు పదము, Same as Mervyn.

Moses- హిబ్రూపదము, నీటినుండి తీయబడినవాఁడని యర్థము. దీనింగల్గిన ముద్దుపేరులు Mose, Mosey, Moses. The law giver పేరు.

Mowbray- నవీనపదము.

Mungo- స్కాచిపదము, Lovable అని యర్థము. St. Mango Patron (saint of Glasgow) పేరు.

Munro - నవీన స్కాచిపదము.

Murdoch - స్కాచిపదము, సముద్రరక్షకుఁడని యర్థము.

Murphy- Murtagh- Mortough- Murtough- ఐరిషుపదములు, Sea warrior అని యర్థము.

Murray- నవీనపదము.

ఎమ్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీలనామములు —

Mab- ఐరిషు పదము.

Mabel, Mabell, Mabelle- లాటిన్పదములు, అనురాగాస్పదమైన యనియర్థము. దీనంగల్గిన ముద్దుపేరు Mab.

Madeline, Madelina, Madaleine, Madalena, Maddalene, Maddalena, Madeleine, Maddalene, Magdalen,

Magdalene, Magdaleine, Magdalina, Manda, Mandelina, Magda, Madoline- హీబ్రూపదములు. Magadala సంబంధమని యర్థము. Magadala అను భక్తురాలిపేర్లు. ఈమె Jesus Christ నకు శిష్యురాలు.

Madge- గ్రీకుపదము, ముత్యమని యర్థము.

Maisie, Maizie, Maie- గ్రీకుపదము, చేదు అని యర్థము. ఇది స్కాట్లండు దేశమున నెక్కువ వ్యాపకమందియున్న పేరు.

Maletta- ట్యూటానిక్కుపదము, పని యని యర్థము.

Malvina, Malvine- కెల్టిక్కుపదము,సన్నిధి నుండు పడుచని యర్థము.

Manda- హీబ్రూపదము, ఒక భక్తురాలిపేరు.

Manna- లాటిన్పదము, మహాకటాక్ష మని యర్థము.

Marcella, Marcelli,Marcia,Martine- లాటిన్పదములు, Mars సంబంధి యని యర్థము. Mars రోమనుల యుద్ధదేవత. ఇది Marcellus యొక్క స్త్రీవాచక రూపము.

Margaret, Margaretta, Margarette, Margarethe, Margarida, Margarita, Margarite, Margarith, Margarete, Marguerite, Margrete, Margit, Margot, Margery, Marget, Marjory, Marjorie, Madge, Marjarita- గ్రీకుపదరూపములు, ముత్యమని యర్థము. దీనినుండి కలిగిన ముద్దుపేరులు Mag, Maggie, Mai, May, Maisie, Mysie, Magge, Meg, Meggy, Meta, Mete, Peg, Peggy, Rita, Margie, Gritty. ఈపేరు ఒక ఋషికిని, పెక్కండ్రు రాణులకు నుంట బహువ్యాపకము గాంచినది.

Maria, Marie, Marian, Marianna, Mariana, Mariane, Marietta, Mariette, Mariel, Maryann- హీబ్రూపదము, చేదని యర్థము.

Marina- లాటిన్పదము, సముద్రసంబంధమని యర్థము.

Marion, Mariota - హీబ్రూపదము, చేదని యర్థము.

Marjory - గ్రీకుపదము, ముత్యమని యర్థము

Martha, Marthe, Marta, Marthon - హీబ్రూపదము, చేదని యర్థము, యువతియని యర్థము కూడ కలదందురు. ఈ పేరుగల యువతి లాజరస్ చెల్లెలు, యేసుక్రీస్తుకు శిష్యురాలు, బేతని కాపురస్థురాలు. దీనినుండి కలిగిన ముద్దు పేర్లు Mat - Matty, Pat - Patty.

Mary, Marta, Maiore- హీబ్రూపదములు. మహోన్నత్యమనియు, చేదనియు నర్థములు. దీనంగలిగిన ముద్దు పేరులు May, Moll, Molly, Mamie, Polly. యేసుక్రీస్తు తల్లి పేరు Mary. దీనికి హీబ్రూ ప్రతినామము Mirian.

Mat - హీబ్రూపదము, ప్రభువొసంగిన బహుమానమని యర్థము.

Matilda, Matilde, Mathilda, Mathilde - ట్యూటానిక్కు పదములు, సంగర మందలి పడుచుయని యర్థము. దీనియందు గలిగినముద్దుపేరులు Tilly, Matty, Tilda, Mat, Maude. Matilda ఇంగ్లాండు దేశ మేలిన ఒకటవ హెన్రీరాజు భార్యయగు రాణి రెండవ హెన్రీ రాజమాత.

Maud, Maude, Maudi - ట్యూటానిక్కు పదము.

Maxine- లాటిన్పదము, ఔన్నత్యమని యర్థము Maximus యొక్క స్త్రీవాచక పదము.

May, Maie - గ్రీకు, హీబ్రూపదముల సంబంధము. నిత్యమగు ముత్యమనియర్థము.

Mahetable - హిబ్రూపదము, దైవఫలమందిన యని యర్థము.

Malania, Melanie- గ్రీకుపదము, నల్లనియని యర్థము.

Melissa, Melita - లాటిన్పదము. తేనెటీగ యని యర్థము.

Menie - స్కాచిపదము, చేదని యర్థము.

Mercedes, Mercede - లాటిన్పదములు. అనుగ్రహమందిన యని యర్థము.

Mercy, Meresia- నవీనాంగ్లకల్పితపదములు

Meta- గ్రీక్కుపదము, ముత్యమని యర్థము.

Michaela, Michaella, Michaeline- హిబ్రూపదము, దైవసమానయని యర్థము. Machael యొక్క స్త్రీవాచక పదము.

Mildred, Mildrid - ట్యూటానిక్కు పదములు. మందలించునది అని యర్థము. ఇందు గల్గిన ముద్దుపేరు Millie.

Milicent, Melicent, Millicent-ట్యూటానిక్కు పదములు, కార్యబలమని యర్థము, ఇందలి ముద్దుపేరు Milly.

Minella, Minette- ట్యూటానిక్కుపదములు, నిశ్చితముయొక్క శిరోవేష్టమని యర్థము.

Minervina- లాటిన్పదము, రోమనుల బుద్ధి విశేషమునకు దేవతపేరు.

Minnie, Minna, Mina, Minne-ట్యూటానిక్కుపదము, అనురాగయుతమగు స్మారకమని యర్థము.

Minnehaha- అమెరికాపదము, నవ్వులనీళ్లని యర్థము. ఇది రెడ్డిండియన్నామమని తలంపఁబడుచున్నది.

Miriam- హిబ్రూపదము, మహోన్నత్వమైన (Mary) అని యర్థము.

Mittie- నవీనకల్పిపదము, Martha యొక్క వికారరూపము.

Modestine, Modesty- లాటిన్పదము.

Modwenna, Morwenna- వెల్షు పదము.

Moina- స్కాచిపదము, మెత్తని యనియర్థము.

Molly- (Mary యొక్క రూపాంతరము) హిబ్రూపదము, మహోన్నతమయిన యని యర్థము.

Mona, Monica- లాటిన్పదము, సలహానిచ్చునదని యర్థము.

Mopsa - దీనింగూర్చి ఏమియుం దెలియదు.

Moreen- ఐరిషుపదము.

Morgana - వెల్షుపదము, సముద్రతీరవాసిని యని యర్థము. Morgan యొక స్త్రీవాచక పదము.

Morny - స్కాచిపదము, పరిపూర్ణానురాగ మనుభవించుచున్న అని యర్థము.

Mosina- హిబ్రూపదము, Moses యొక్క స్త్రీవాచకరూపము. నీటినుండి తీయబడిన యర్థమని కొందఱనెదరుగాని సరియగు యర్థముగానరాదు.

Moyra - నవీన కల్పిత పదము.

Muriel - గ్రీకుపదము.

Myra- ఆంగ్లపదము, నవీనకల్పితము.

Myrtle- నవీనకల్పితాంగ్ల పదము, పూల భాషలో అనురాగ మర్థము.

ఎయిత్రియోస్కోపు (Aethrio-scope)— చలనమువలనను, ఆకాశపరిస్థితులు మారుటవలనను గల్గుచుండు శీతోష్ణపరిస్థితుల హెచ్చుతగ్గులను వివరించి తెల్పు యంత్రము.

ఎయిడోగ్రాఫీ (Eidography)-పటములు ప్లానులును అంతేగనో లేక చిన్నవిగనో లేక పెద్దవిగనో సిసలుగ (To the correct scale)

ప్రాయుపనిముట్టు లేకసాధనమునకు Eidograph అనిపేరు. దానితో బనిచేయు నేర్పుంగూర్చినకళ.

ఎయిరోనాటిక్సు (Aeronautics)— ఆకాశమున గాలియంపు తేలుచు నేగుటంగూర్చిన కళకు ఎయిరోనాటిక్సు అనిపేరు. ఇది రెండు భాగములుగఁ జెప్పఁబడినది. ౧. బెలూను (Balloons) అనియు, ౨. బలువగు యంత్ర విమానములు (Heavier than air, Machines) అనియు నైయున్నవి. నిజము పరిశీలించిన నీవాయు విమానోద్యమము క్రీ. వె. ౧౭౮౩ వ సంవత్సరమున మాంట్‌గోల్ఫియర్సు (Mont-Golfiers) అనువారి ప్రయత్నములనుండి ప్రారంభమైనదని చెప్పనగును. వీరు వేడివాయువును బెలూన్ తిత్తియందునింపి పైకివదలుట అందు బరువునకుగాను జంతువులం బంపుట మొదలగు పనులతోఁ బరిశీలనచేసిరి. పిదప నూరడుగుల త్రాటిని బెలూనునకుం గట్టి అందు పైలటు డిరోజియర్ (Pilatre de Rozier)అను నాయన తానేఎక్కి నూరడుగులఎత్తున కేగెనట. పిదప పైలటు డిరోజియర్ అను నాయనయు మార్క్విస్‌డిఅర్లాండెస్ (Marquis d' Arlandes) అనువారును మొదట పిత్రాటినిర్బంధము లేక బెలూనుపై నేగినవారని చెప్పఁబడినది. తరువాత నిరువురు ఫ్రెంచివారు హైడ్రోజెన్ వాయువు నుపయోగించిన బెలూనునం దాకాశమున కేగిరనియు, అదియె ఇక్కాలమున వాడుకయందున్న స్ఫెరికల్ బెలూన్ (Spherical balloon) నకు పునాదిగ పరిగణించెననియు ననుచున్నారు.

పిదప నాంగ్లదేశమున క్రీ. వె. ౧౮౫౨ లో గిఫర్డు అనఁబడిన మహానీయుఁడొక గొప్ప బెలూనును పొగచుట్టయాకారమున రచించెనట. ఇది Navigable balloon అనియు, Airship అనియు ప్రజలచే పిలువంబడుచుండెనని చెప్పఁబడినది. దీనియందొక చిన్న ఆవిరియంత్రము (Steam Engine) అమర్పంబడి దానిబలముచే నడుపంబడెనట. ఆకాలముననే ఫరాసుదేశమున Depuy de Lome అనుయంత్రశాస్త్రవేత్తయు జర్మనుదేశమున హేన్లీను (Haenlein) అను యంత్రశాస్త్రవేత్తయు గొప్పగొప్ప పరిశీలనలను సల్పుచు వేర్వేఱు విధములఁ జేయుచుండిరట. వీటియందావిరి యంత్రములు, గ్యాసు ఇంజనులు, చేతిబలముచే ద్రిప్పఁబడు యంత్రము కూడ వాడుచుండిరట.

ఈ పరిశీలన ప్రయత్నములిట్టుల ౧౮౮౩ కడవఱకుం జరగి, ౧౮౮౪ లో రెనార్డు, క్రేబా (Renard and Kreba) యనువారు కలసి, ఎలక్ట్రిసిటీవలన నడపఁబడు విమానమును (Dirigeble airship) రచించిరి. ఇది క్రొత్త వఱకు మాంగ్గముగాఁగ యూహాలతిశయించి కడకు ౧౮౯౩ లో ష్వార్ట్సు (Schwarts) అను యాంత్రవేత్త అల్యూమినియము రూపమున నొక విమానము (Aeroplane) ను చేసి నడిపించి చూపెను. అదియే ఇప్పటి ఏరోప్లేనుల కాదియయ్యెనట. ౧౮౯౯ లో జెప్లినులు చేయఁబడియెనట.

ఇంక (Heavier than air, flying machines) గాలికన్న బరువై యెగుర గల విమానములను ఏరోప్లేను (Aeroplanes) లనెదరు. ఇందనేక రకములు గలవు. దీనినొక సుప్రసిద్ధపండితుఁడు "Virtually this is a power-driven Kite, capable of lateral and longitudinal control" అని వివరించియున్నాఁడు. ఇవి Glider improvement అనియెదరు. వీనిందొలుత చేసినవారు అమెరికా దేశస్థులగు Messrs. Wright Bros. అను వారని చెప్పఁబడినది.

వీనియందు Single set of planes కల వానిని Monoplane లనియు, Two sets of

Planes కలవానిని Biplane లనియు, Three sets of Planes కలవానిని Triplane లనియు నందురు. అనగా మోనోప్లేన్‌యందు One tier of wings ఉండుటయు, బైప్లేన్‌యందు Two tiers of wings ఉండుటయు, ట్రైప్లేన్‌యందు Three tiers of wings ఉండుటయు నని భావము. కొన్ని మోనోప్లేనులు లోహముతోనే చేయఁబడినవి కలవు:

నేలనుండి బయలుదేరు తరినిగాని, ఆకసము నుండి నేలకుం దిగునప్పుడుగాని తాము దొర లుచు తిరుగుటవలన చాలా సుళువుగల్గించు చక్ర ములను క్రింది భాగమున గల ఏరోప్లేనులకు Land Aeroplane అనిపేరు. ఇట్టి చక్రము లకు బదులుగ Floats అమర్పఁబడి వానితో సముద్రమునందిగి తేలు దానికి సిప్లేను (Sea-plane) అని పేరు.

ఇంకను ఈ ఏరోప్లేనులందు పడవను బోలిన శరీరాకారముంగల్గి నీటం దేలుచుకూడ ఆకాశము నందువలెనే పోగలుగునది యొకటికలదు. దానికి Flying boat అని పేరు. నీటియందుఁ దేలి పరుగిడునదియు, ఆకసమున గాలిలో నెగురగల్గి నదియునగు ఏరోప్లేనును Amphebian aeroplane అనియెదరు. తనరెక్కలకు ముందరగా Airscrew గల దానిని Tractor aeroplane అనుపేరం బిలుచుచున్నారు. వెనుకగా Airscrew కలదానిని Pusher aeroplane అనియెదరు. తొలుత ఏరోప్లేన్‌పై ప్రయాణము జయప్రదముగ నొనర్చినవాఁడు క్లిమెంట్ ఆడర్ (Clement Adar) అనుపేరుగల ఫ్రెంచి దేశస్థుఁడని చెప్పుదురు. ఈయన క్రీ. శ. ౧౮౯౦ అక్టోబరు ౧౧ వ తేదీని నూటఏబది అడుగుల యెత్తున కెగిరినవాఁడట. దీని రెక్కలు గద్దరెక్కలంబోలి యుండెనట. ఇది ఆవిరి యంత్రముమూలమున నెగిరింపఁబడినదట. తిన్నని రెక్కలతో పెట్రోలు మోటారు ఇంజనువలన నెగిరించి నడుపఁబడిన మొదటి ఏరోప్లేన్ ప్రయాణము ౧౯౦౩ డిశంబరులో జరుపఁబడె నని తెలియుచున్నది. ౧౯౧౪-౧౮ ఐరోపామహా సంగ్రామమున వీని ఉపయోగము చక్కఁగఁదెలిసి యుద్ధానంతరము వీనిని అభివృద్ధి పరచిరి. (ఏరోప్లేన్ చూడుఁడు.)

ఎయిర్గన్ (Air gun) — గాలి తుపాకీ చూడుఁడు.

ఎయిర్‌ఫోర్సు క్రాసు (Air Force Cross) — ఈ బిరుదము విక్టోరియాక్రాసుం బోలినది. ఎయిరుఫోర్సునందు పెద్ద ఆఫీసరులకు వారంటుగు ఆఫీసర్సుకు, ధైర్యసాహసకార్యము లొనర్చినందుల కీయఁబడు బహుమానము. ఎయిర్‌ఫోర్సమెడల్ బహుమానమునయితమట్టి దియేకాని, అంతకన్న నించుక తక్కువయని తలఁపఁబడుచున్నది. R. A. F. ఉద్యోగులు, N. C. O. ఉద్యోగులు వీని నాశించుచుండు రని తెలిసెడిని.

ఎయిర్‌ప్రెషర్ (వాతావరణపు ఒత్తిడి) భూమికడ వాతావరణపు ఒ_ (Air pressure) ఒక చౌకపు అంగుళముకొలత ప్రమాణమునకు పదునేను పౌనులుండునని కన్గొన బడినది. ఇది పాదరసపు భారమితి (Mercury Barometer) పై ముప్పదియంగుళములుగనయ్యె డిని. ఇది ప్రతి ౧౦౦౦ అడుగులు ఎత్తునకు ఒక అంగుళము ప్రాప్తికి తగ్గిపోవునని అంచనా వేయుచుందురు గాని ఇందు కొంత తేడా కలదు. ఏలనన ఎత్తు అధికమైన కొలఁదియు బరువు తగ్గి పోవుచునేయుండుట సుప్రసిద్ధమే. సముద్రపు నీటిమట్టమున (చూడుఁడు) ముప్పదియంగుళములు గనుండు ఒత్తిడి ఒకమైలు ఎత్తుకడ ఇరువది మై

దంగుళములును, ఆరుమైళ్ల ఎత్తున ఏడున్ముప్పాతిక అంగుళములును ఉండుననుట ఇటీవల కనిపెట్టం బడెను.

ఇందింకను గమనింప వలసిన సంగతి వేఱొకటి గలదు. (Warm air is lighter than Cold air. Damp air is lighter than dry air. Cold and dry air pressure approaches maximum; and warm and damp air pressure approaches mini_mum) వేడిగాలి చల్లనిగాలి కన్న తేలిక. తడిగాలి పొడిగాలికన్న తేలిక. చల్లనిగాలి పొడిగాలుల ఒత్తిడి అత్యధికము. వేడి, తడిగాలుల ఒత్తిడి అత్యల్పముగ నుండును. అను మూడు సూత్రములను మరువరాదు.

గాలులు వీచుట ఎయిర్ ప్రెషరు భేదము నుండియె కలుగుచుండును గాన ఎల్లప్పుడు హైప్రెషర్ (శీతల) ప్రదేశమునుండి లో ప్రెషరు (వేడి) ప్రదేశములకు వీచుచుండుననియు(దీనికి Inword అనిపేరు) మనసునందుంచుకొనవలసి యుండును. ఇందులకు వ్యతిరేకమైనది Outword అన బరగెడిని. మరియును తక్కువ ఒత్తిడి (Low pressure) అనుటను, గాలియొక్క పలుచదనముగ (Thinness of the air) కొందఱనెదరు. అనగా ఇందు ఆక్సిజెనుగాలి చాలా తక్కువయుంట ఊపిరి సరిగా ఆడక అటనుండుటమె గొప్ప ఆయాస మయ్యెడిని. ఇటీవల ఆక్సిజెన్ గాలిని అట్టితావులకుం గొంపోవు నుపాయములను నేర్చిరని వినుచున్నారము.

ఎరల్ బిరుదము (Earl) — ఇది బ్రిటిషు పీరేజి బిరుదము. బిరుదములలో మూడవ తరగతి. ఫ్రెంచిదేశమున నిట్టి సమానబిరుదము కామ్టే (Comte), జర్మనుదేశమున గ్రాఫ్ (Graf). ఎరల్ల భార్యలను కౌంటెస్ (Countess) లనియు, వారిపుత్రులను ఆనరబిల్ (Honourable) అనియు నందురు.

ఎరాండి (ఉరి లేక ఓర్) నది — ఇది నర్మదానదియందు సంగమించెడి ఉపనది. బరోడా సంస్థానరాజ్యమున నున్నది. దీని ప్రశంస పద్మపురాణము స్వర్గ ఆది ౯ యందు కలదు. ఈనదీతీరమందేగల కర్ణాళీక్షేత్రము, అటనేగల కర్ణాళీనదీ సంగమమును పవిత్ర స్థానములు.

ఎరియానో పాలి లిపి — ఇరాన్పాలీ లిపి చూడుఁడు.

ఎరుక పిడికెడు ధనమువంటిది — ఆంధ్రలోకోక్తి.

ఎరుకలమ్మ దేవత — విశాఖపట్టణ మండలమునందు శృంగవరపుకోటకడ యరణ్య ప్రాంతమున నీమె దేవాలయము కలదు. తొలుత నొక దాసరికి వరపుత్రికగ జన్మించి, ఒక కులజునకుఁ బరిణయమొనర్పఁబడి మహాపతివ్రతగ జీవనము జరపుచుండెను. త్రికాలవేత్తయై ఈమె తన భర్త వేఁటకరుగఁబోవ, వలదనివారించ, ఆతఁడు వినక నేగి పులివాతంబడ నాతనిశరీరము దహనపర్చుకతన తానును సహగమన మొనర్చి పేరఁటాలుదేవతగఁ బూజింపఁబడుచున్నది. ఆ ప్రాంతముల నీమె దేవస్థానము సుప్రసిద్ధము.

ఎరువునగలు బరువుకుచేటు — ఆంధ్రలోకోక్తి.

ఎరేటెడ్ వాటర్సు (Aerated Waters) — ఇక్కాలమున నాంధ్రదేశమున వీనినెఱుఁగని వారుండరు కాని, స్థూలదృష్టిచే యోచించిన నాపేరు ఖనిజ (Mineral Waters తో) సంబంధము కలదేమో నని స్ఫురింపకపోదు. నిజమారయ నేసంబంధము లేదని తెలియగలదు. లెమనేడు, కోలా, జంజిరేటు మొదలగువాని పేరులనుండియే ఈసంగతి స్పష్టమగును.

ఏరేటెడ్ వాటర్సు బొగ్గుపులుసు గాలి, ప్రాణవాయువులతోఁగలుపఁబడినవి. "Charged with carbonic acid gas (carbon dioxide) in excess or occasionally oxygen" అని నిర్వచింపఁబడియున్నవి క్రీ. వె. ౧౭౬౭ ప్రాంతముల నివి Natural mineral waters కు పోల్కి-కృతకములు (Imitation) గా చేయంబడుచుండినవి గాని ఇప్పుడు స్వతంత్ర ప్రత్యేకతలనంది వ్యాపించినవి.

ఏరేటెడ్ వాటర్సుగా వీని ఇంగ్లాండుదేశపు సీమలందు క్రీ. వె. ౧౯ శతాబ్దపు ప్రారంభకాలము నుండియు చేయుచుండుట తెలియుచున్నది. ఇవి క్రీ. వె. ౧౮౨3 సంవత్సరమున చేయంబడిన ౪౮౯౧ నంబరు పేటెంటునుండి తెలియనగును. దానింగూర్చి ఇటులవివరింపఁబడియుంట నిందల్లే వివరించుట సమంజసము.

The essential apparatus consists of a carbonic acid gas generator, a gas-holder, a saturator, and a bottler. The carbonic acid gas is made by the action of sulphuric acid on whiting (calcium carbonate or sodium bicarbonate), the advantage of using the sodium salt being that the by-product sodium sulphate, is useful. In smaller installations and soda fountains, liquid carbonic acid gas, prepared by the complete combustion of coke, is employed.

When the gas is generated it is passed into the gas-holder and the pressure applied which is required in the subsequent operations. The saturator contains the water which is to be saturated with the gas. It is fitted with an agitator or mixer to ensure that the water shall take up the maximum amount of gas. In practice four volumes of gas per volume of water is the amount allowed. If plain water is used in the saturator the product is simply aerated water, but for other varieties the different salts are first dissolved in the water.

ఇంకఁ దక్కిన సోడావాటరునందు సోడియమ్ బైకార్బనేటు ౮౦ గ్రెయినులును, లీతియావాటరునందు ౮౦ గ్రెయినులు లీతియమ్ కార్బనేటును, పొటేషు వాటరునందు ౩౨ గ్రెయినుల పొటాషియమ్ బైకార్బనేటును, సెల్టజరు వాటరునందు క్లోరైడు బైకార్బనేటు, సల్ఫేటు అండు ఫోస్ఫేటాఫ్ సోడియమ్‌లు కల్పిన మిక్చరును గేలనుకుఁ జేర్చుదురు. జింజరేటు, లెమినేడ్ మొదలగువానికి సాదా ఏరేటెడ్ వాటరు కావలసి యుండడిని. సిరప్ (పానకము) ముందుచేసి అందు రుచియు, వాసనయు గల్గింతురు. దానిని సీసాలలోగాని సైఫనులలోగానినింపి, బోటలింగు మెషినున కెక్కించుతరి Plain aerated water చేర్చి మెషిను నుపయోగించెదరు. కార్కుతో బిగించుటగాని పేటంటు గాజువుండ బిగిగాని సైఫన్సుమూతంగాని ననుసరించి తక్కిన పరియేషన్ పనియుండును. తరుచుగ ఏరేటెడ్ వాటరునకు నూతినీరే ఉపయోగించుచున్నారు.

ఎర్తుక్వేక్ — భూకంపము చూడుఁడు.

ఎర్నెస్టుమనీ (Earnest money) — ఏదేని యొక వ్యాపారసంబంధ (మూలధన) మున తాను భాగస్థుఁడగుటకు కొన్ని వాటాలం గొనదలంచి తనకందుగల నమ్మకము (Good faith) ను దెల్పుటకు ముందుగా చెల్లించు ధనభాగమునకు పేరు.

ఎర్బియుమ్ (Erbium) — లోహము. ఆంగ్లరసాయనవేత్తలు దీనిని Oxide of erbia earth అనియందురు. దీని Atomic weight 167.7 అనియు, Atomic number 68 అనియు, Specific gravity 4.77 అనియు

చెప్పఁబడినది. క్రీ. శ. ౧౮౪౩ లో కనిపెట్టఁబడినది.

ఎఱ్ఱనకవి (ఎఱ్ఱయామాత్యకవి) — ఆంధ్రకవి. నియోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రము శ్రీవత్సగోత్రము. ఆరాధ్యుండగు విద్యాచలానందస్వామి (యోగి) శిష్యుఁడు. తండ్రిపేరు కూచన. ఎఱ్ఱన అష్టభాషాకవిమిత్రుఁడు. తల్లి పేరు ముత్తమాంబ. రచించినవి కొక్కోకమనఁబడుచున్న కళాశాస్త్రము (రతిశాస్త్రము). ఇది వైశ్యదత్తుఁడు రచించిన సంస్కృత కొక్కోకమునుండి ఆంధ్రీకరింపఁబడినది. దీనిని కుంట ముక్కల భైరవమంత్రి సుతుండగు మల్లన మంత్రికిఁ గృతియిచ్చెను ఈ కవి క్రి. శ. ౧౫౬౦-౭౦ ప్రాంతపువాఁడని తలంపఁబడుచున్నాఁడు. ఇంకను పురాణసారమును పద్యకావ్యము రచించి కుంటముక్కల మల్లనమంత్రి (కొక్కోకకృతిభర్త) అన్నకుమారుండగు పిన భైరవమంత్రికిం గృతినిచ్చెను. ఇతఁడు కొండపల్లి దుర్గమును పాలించుపాలకుఁడుగా నుండినట్లు తెలియుచున్నది. మరియు కొక్కోక కళాశాస్త్రమునందిన మల్లనామాత్యుఁడు వినుగొండదుర్గ పాలకుఁడుగా నుండువాఁడట.

ఎఱ్ఱను ఎరబెట్టి చేపంబట్టినట్లు— ఆంధ్రలోకోక్తి.

ఎఱ్ఱర్సు అండ్ ఒమిషన్సు ఎక్సెప్టెడ్ —(వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Errors and Omissions Excepted. దీనికి గుర్తుగ E. & O. E. అనుచుందురు. ఇట్లు ఒక లెక్క లేక దస్తావేజు అడుగుభాగమున వ్రాయఁబడుటవలన పిదప నెప్పుడైనను తప్పులు, పొరపాటులు కనిపెట్టఁబడెనేని సవరణ చేయఁబడవచ్చునని యర్థము.

ఎఱ్ఱవుల్లి ఉల్లి చూడుఁడు.

ఎఱ్ఱాప్రెగ్గడ—భారతకవులలో కడపటివాఁడు. భారతకవులగు నన్నయ, తిక్కన, ఎఱ్ఱాప్రెగ్గడలను కవిత్రయమనుచున్నారు. ఆంధ్రకవులయందుఁ బూర్వకవులలో నెన్నుకొనఁబడినవాఁడు. నియోగిబ్రాహ్మణుఁడు. ఇంటిపేరు చదలవాడవారు. కాపురము నెల్లూరుమండలములోని కందుకూరి తాలూకాకుం జెందిన గుడ్లూరు. ఆపస్తంబ సూత్రుఁడు. శ్రీవత్సగోత్రుఁడు. తిక్కనసోమయాజికింబిదప నేబదిసంవత్సరముల నాఁటివాఁడని రా. బ. కందుకూరి వీరేశలింగం పంతులుగా రభిప్రాయపడియున్నారు. రచించినవి భారతమందలి అరణ్యపర్వశేషము, నృసింహపురాణము, హరివంశము. ఎఱ్ఱాప్రెగ్గడకు ప్రబంధపరమేశ్వరుఁడనియు, శివభక్తుఁడౌట శంభుదాసుఁడనియు బిరుదములు కలవు. నృసింహపురాణము నహోబల లక్ష్మీనృసింహపురాణమనియునందురు. ఎఱ్ఱాప్రెగ్గడ అద్దంకి రాజధానిగ రాజ్యమేలిన అనవేమారెడ్డి నృపాలుని యాస్థానకవి యనియు, అద్దంకియందే కాపురముండినవాఁడనియు, తొలుత వేమారెడ్డి తమ్ముఁడగు మల్లారెడ్డికడనుండి పిదప వేమారెడ్డికడ నుండ నాయెనని గురజాడ శ్రీరామమూర్తి పంతులు వారు అభిప్రాయపడియున్నారు.

ఎఱ్ఱాప్రెగ్గడ వంశావళి ఆపస్తంబసూత్రము. శ్రీవత్సగోత్రము.

మారనమంత్రి
- ఎఱ్ఱాప్రెగ్గడ
  - వీరరాజు
    - ఆదెయామాత్యుఁడు
      - కసువనమంత్రి
        - సింగన్న (భాగవత షష్ఠస్కంధ గ్రంథకర్త)
        - తెలగయ మంత్రి
      - వీరన్న
      - సింగరాజు

ఎట్టావడచెట్టు — ఇది వైద్యోపయోగకరము. ఆయుర్వేద వైద్యులు దీనివేరును ఆకురసమును, సమూలకషాయమును, చూర్ణమును గూడ నుపయోగింతురు. అరుచి, ఉబ్బురోగము, ఊపిరిగొట్టునొప్పి, ఎలుక కరచిన విషదోషములు, కాస జ్వరములు, పాండురోగములు, వమనములు, శ్వాస, శోష, సర్పవిషము నేగాక, సమస్త విషదోషములను హరించునని చెప్పఁబడినది.

ఎలకూచి బాలసరస్వతి కవి —

ఆంధ్రకవులలో మధ్యకవులందు పరిగణింపఁబడినవాఁడు, గొప్పవిద్వాంసుఁడు. మహామహోపాధ్యాయ బిరుదముగల వాఁడు. ఆతనికాలమున చాలాప్రసిద్ధికెక్కినవాఁడు. రచించినవి- రంగకౌముదియను పేరుగల నాటకము, చంద్రికాపరిణయము, మనుప్రబంధము, భాషావివరణము (లక్షణగ్రంథము), ఆంధ్రశబ్ద చింతామణి (వ్యాఖ్యసహా), రాఘవ యాదవ పాండవీయ మను త్ర్యర్థికావ్యము మొదలగు నింకకొన్ని గలవందురు.

చంద్రికాపరిణయము పత్రియాల జమీందారులగు జూపల్లి వెంకటాద్రికిం గృతియిచ్చెను. ఈ పత్రియాల ఇప్పుడు పరిటాల యనంబడుచు బెజవాడ కిరువదిమైళ్ల దూరముననున్నది. వెంకటాద్రి తండ్రి లింగన్న. చంద్రిక కాశీరాజు కుమార్తెయనియు, ఈమెను భీముఁడు పరిణయమాడెననియు చెప్పఁబడినది. ఆంధ్రశబ్దచింతామణిని నన్నయ రచించినటులను, దానిని సారంగధరునకాతఁడు పాఠముఁజెప్పి చదివించినటులను, దాని నింకెవ్వరెఱుఁగనటులను, పైనుండిన ప్రతిని భీమకవి గోదావరిలో కల్పివేసినటులను, పిదప, ఎలకూచి బాలసరస్వతికి సిద్ధుఁడైన సారంగధరుఁడు చెప్పినటులను నాతనివలన నెఱిఁగిన ఆంధ్రశబ్దచింతామణి సూత్రములకు బాలసరస్వతి మహామహోపాధ్యాయుఁడు వ్యాఖ్యరచించినట్టును ఒక ప్రవాదముకలదు. బహుశః దీనినే కాకునూరి అప్పకవి తన అప్పకవీయమున వివరించెను. కాని ఇటీవలి పరిశీలనలు ఆంధ్రశబ్దచింతామణి సూత్రములు గూడ బాలసరస్వతియె రచించి ఏలనో నన్నయభట్టు పేరిడెనని తేలుచున్నది. ఇట్లొనర్చుటకుం గారణమింకను దురూహ్యమని మాయభిప్రాయము.

ఎలక్ట్రికల్ ఇంటర్ఫియరెన్సు

(Electrical interference) — రేడియో వైర్లెస్ సంజ్ఞాకోశమున వాడఁబడు పదము. ఇది మనుష్యకల్పితమైన చికాకు. రేడియో వైర్లెస్ సెట్టును స్థాపించియున్న తావులందు ఎలక్ట్రిసిటీ దీపములకుఁగాని, విసనకఱ్ఱలకుంగాని, వంటలకుఁగాని, యంత్రములను నడపుటకుంగాని ఉపయోగించుకొను నేర్పాటులుండి వాటిని పనిచేయించుచున్నచో రేడియోయొక్క లౌడుస్పీకరు (Loud speaker) పరికరమునందు తరుచుగ లేనిపోని అనవసరపు ధ్వనులు కల్గుచు మాటలు, పాటలు విన్పించుటయందుఁ జికాకులం గల్గించుచుండును. ఇవి పట్టణములందగునేని ఇరుగు పొరుగు ఇండ్లయందలివిగూడ ఇట్టి Electrical interference కలుగజేయగలవని అనుభవము వల్లనే తెలియుచున్నది. దీనికింగారణము రేడియో సెట్టుయొక్క పరిసరములందు ఎలక్ట్రిక్కు కర్రెంటు ఉండుటయేయని పరిశీలనలవలన తేలియున్నది. దీనిం జక్కచేసుకొనుచుండవలసి వచ్చుచుండును.

ఎలక్ట్రిసిటీ (Electricity) - ఎలక్ట్రిసిటీని విద్యుచ్ఛక్తి యనెదరుగాని అంతకన్న ఎలక్ట్రిసిటీ యనుటయె సమంజసము. ఈఎలక్ట్రిసిటీ మహాశక్తి సర్వత్రా వ్యాపించియున్న పదార్థము. భూమింజుట్టి వాయుమండలమున్నట్లే ఎలక్ట్రిసిటీయును వ్యాపించి యున్నది. దీనింగూర్చి, అన్ని

వస్తువులకు రాపిడివలన ఎలక్ట్రిసిటీ కలుగును. All materials can acquire Electricity by friction అని చెప్పఁబడినది.

ఇటుల జగమంతయు సర్వత్ర వ్యాపించియున్న ఎలెక్ట్రిసిటీ శక్తింగూర్చి తెలుపుట దుస్తరము. నిష్ప్రయోజనము. తెలిసినను ఎవ్వరికీ ఉపయోగ ముండదు. కాన మనుష్యుల కీమహాశక్తి ఎంతవర కుపయోగించునో అంతదనుక ఎన్ని ఎన్ని విధ ముల వివరించినను సమంజసములే యగుగాక! మున్ముందు దీనిని మానవులెఱింగిన విధముయొక్క చారిత్రమెఱుంగఁదగును.

నల చక్రవర్తి (నిషధ) కాలమున ఆయన నివాస ప్రాసాదమున విద్యుద్దీప కళికలు వెల్గించు చుండెనని జెప్పఁబడి యుంటను సావకాశమున యోచింతురుగాక. క్రీ. శె. ౧౫౪౦ - ౧౬౦౩ కాలము వాఁడగు విలియం గిల్బర్టు (William Gilbert) పండితుఁడు దీని నెఱింగిన మొదటి విద్వాంసుఁడని చెప్పఁబడిన వాఁడు. క్రీ. శె. ౧౭౪౫ లో క్యూనకస్ (Cunacus) పండితుఁడు Leyden Jar అను పరికరమును కనిపెట్టి Electricity జ్ఞానమును అభివృద్ధి పరచెను. క్రీ. శె. ౧౯ వ శతాబ్దకాలమున ప్రారంభ సంవత్సరములందు వోల్టా (Volta) యను వాని పరిశీలనలు దీనిని మానవోపయోగమున స్థిరపర్చెను. ౧౮౩౪లో ఫేరడే (Faraday) విద్యుద్వేత్త Electrolysis విధానముల నేర్పర్చఁగలెను. (Laws of electrolysis). ౧౮౧౯ లో Ocrsted అను వారి పరిశీలన ఫలిత జ్ఞానములు Magnetic field నుగూర్చి వెల్లడించెను. ౧౮౨౦-౧౮౩౦ సంవత్సర కాలమున ఓమ్ (Ohm) మహనీయుని పరిశీలనలు ఆయన రచించిన గ్రంథము ఎలక్ట్రిసిటీని మానవోపయోగ విధానమునకు మరల్చి స్వాధీనములోనికిం దెచ్చి చూపెను. ఈయన ముఖ్యముగ ప్రతిఘటనము (Resistance) ను గూర్చి కన్గొనినవాఁడు.

Faraday పరిశీలకుఁడు Electromagnetic induction ను గూర్చి కన్పెట్టిన వాఁడు. ఈ మహనీయుని పరిశీలనను వెంబడించు మాక్స్వెల్ (Clark Maxwell) పండితుఁడు తన పరిశీలనల నంమచేర్చి ౧౮౭౩ లో ఎలక్ట్రిసిటీని గూర్చిన తన సుప్రసిద్ధ గ్రంథమును రచించి Electricity and Magnetism లం గూర్చి లోకము నచ్చెరువందజేసెను. ౧౮౮౮ లో Hertz అనుపేరుగల మహాత్ముఁడు సామకాశము లందంతటను విద్యుద్వ్యాపకమును కన్గొని వెల్గు సహాయముతో ఇప్పుడు Photo electricity అనంబడుచున్న విద్య వీలగునని సూచించెను.

వర్తమానవింశతి శతాబ్దమున ఎలక్ట్రిసిటీ మహాశక్తింగూర్చి వ్రాయఁబడిన గ్రంథములలో సర్, థాంప్సను మహాశయుని Electric Discharge through gases తొలుతచెప్పఁ దగిన సుప్రసిద్ధ గ్రంథము. పిదప రూథర్ ఫర్డు పండితునియొక్కయు, సాడీ పండితుని యొక్కయు Radio active materials పై వ్రాయంబడిన గ్రంథములు గొప్పవిజ్ఞాన ప్రద ములని చెప్పఁదగియున్నవి. X-ray spectra of elements ను పరిశీలించి విభజించి Atomic weights ను కన్గొన వీలుకలిగెనట. ఇందువలననే అదివరకెఱుంగని మరికొన్ని Elements కన్గొన వీలయ్యెనట. మఱియుఁ బ్రాముఖ్యతలేనివిగఁ దలంపఁబడిన కొన్ని Elements గల్గినవేయనియుం దెలిసెనట. ఈసందర్భమున నింకొకసంగతి వివరింపఁదగినది కలదు. క్రీ. శె. ౧౭౫౨ వ సంవత్సరముననే బెంజమిన్ ఫ్రాంక్లిన్ (Benjamin Franklin) అను పరిశీలకుఁడగు మహనీయుఁడు మెఱుపునందలి Electric spark ను Electricity ని మనమెఱిఁగినరీతిని దానియందలి

Electric spark ను ఒకేజాతివని కన్గొనెనని చెప్పఁబడినది. మఱియు నామహానీయుఁడే భూమియొక్క ఉపరిభాగమునకు, వాయువునకు నడుమన Potential difference లు కల వనియు, (ఈసందర్భమున) అవి భూమియొక్క Altitude తో మార్పుచెందుననియు కూడ కన్పెట్టెనని చెప్పఁబడినది. Electricty విద్య యొక్క ఈభాగమునకు తరువాతివారు Atmospheric electricity అని పేరిడి యున్నారు.

క్రీ. శ. ౧౮౧౯ లో Hans Christian Oersted అను డెన్మార్కు దేశపు పరిశీలకుఁడు Electric Telegraph వీలగునని కనిపెట్టిచూపె నట. ఆయన పరిశీలనలను వెంబడిన ఇతరులు దానినిస్పష్టపర్చిరి. కాని ౧౮౩౭ లో శామ్యూల్ మార్స్ (Samuel Morse)అను మహానీయుఁడు Long and Short pulses of current ను ప యోగించి నడిపించెను.

ఇంక ఎలక్ట్రిసిటీ లక్షణములను విచారింతము. ఇది ప్రవహించుచుండు లక్షణము గలది. ఎలక్ట్రోన్సు (Electrons)అనఁబడు పుద్గలములు లేక పరమాణువులచేఁ జేయఁబడినది కాన దీని ప్రవాహమన పుద్గల ప్రవాహము లేక పుద్గలకుల మార్పని తెలియఁగునది. ఒక విద్వాంసుఁడు Electron is the atom of Electricity అని నుడివియున్నాఁడు. ఇది యొకవిధమున శక్తియె గాని వస్తువుకానేరదు. మఱియును Electricity is not in itself a source of power but a product of mechanical or chemical energy అనిరి. Mechanical energy గాని Chemical energy గాని heat energy గాని డైనామోగుండా నడుపుటవలన నదియె ఎలక్ట్రిక్కు ఎనర్జీయయ్యెడిని. ఈ Energy చేత నిక్కాలమున లెక్కలేని కార్యములంజేయ నుప యోగించుచున్నారు. ఎంతదూరమైనను దీని నతి త్వరితముగనడపి యటపనులం జేయఁగల్గుట దీని యందలి యతిశయమని చెప్పఁదగినది. ఒక సుప్రసిద్ధవిద్యుద్విద్యావిశారదుఁడు విద్యుత్తునొకశక్తిగా (The physicial force called Electricity is one form of energy) నుడివి యున్నాఁడు. Electricity ఇట్టిదని వివరించుట దుస్తరము. It is an effect rather than a flow అని యందురు. అదిచేయు పనులనుండి దాని నెఱుఁగఁదగినది. కాని మఱియొక విధముగా దానిం జూడశక్యముగాదు.

ఎలక్ట్రిసిటీ లేక ఎలక్ట్రికు ఎనర్జీని కల్గించు తావునకు Generator అని పేరు. ఇది Line యొక్క ఒక కడనుండును. ఇటనుండి వేఱొక తావునకు దీనిని బ్రవహింపఁ జేయవలెనన్న Generator కడ ఎక్కువ Pressure ఉండ వలెను. ఎప్పుడును ప్రవహించుతఱి Electrical energy ఎక్కువ Pressure నుండి తక్కువ Pressure గలతావునకుం బ్రవహించును. అట్లు ప్రవహించు ప్రవాహమునకు Electric current అని పేరు. ఎలక్ట్రిక్కు కరెంటు వెండి, రాగి, ఉక్కు, ఇనుము, తగరము, సీసము, జర్మనుసిల్వరు, ఇత్తడి, ప్లాటినము లోహముల తీగెలగుండా చక్కగా ప్రవహించును. తరచుగ రాగి తీగెలు వాడుచున్నారు. వీనికి Conductors అని పేరు. కొన్ని పదార్థములగుండా Electric current ప్రవహించక నిలచి పోవును. పలకరాళ్లు, అద్దము, పట్టు, కాగితము, రబ్బరు, ఎండిపోయినకఱ్ఱ, కొమ్ము, ఎబనైటు, షెల్లాకు, అభ్రకము (Mica) మొదలగున వన్నియు Non-conductor లు. వానిని పరిభాషయందు Insulators అనియెదరు. Electric current ప్రవాహమును Amperes గాలెక్కింతురు. Current ను గల్గించు జనరేటరు

వద్దగాని, నిల్వయుంచిన Battery వద్దగాని ఉండుPressure of current ను Volts గా లెక్కింతురు.

Conductor తీగె వలమునుబట్టి దానిగుండా Current ప్రవహించుచుండును. తీగె సన్నమైన కొలది Current ప్రవహించుట తగ్గును. ఈ తగ్గుటను Resistance అనెదరు. ఈరెసిస్టెన్సును ఓమ్సు (Ohms) గా కొలచి లెక్కించెదరు. Electric current ను తమగుండా లోహము లన్నియు, ఉదకము Carbon కూడా ప్రవహింప జేయును. ఇవి యన్నియు Conductor లు.

ఇటుల కండక్టరు తీగెలగుండా ఒకదెసకుపోవు Current ను Positive current అనియు వేరొకతీగెనుండి దీనికెదురుగవచ్చు కర్రెంటును Negative current అనియు ననుచున్నారు. పొసటివ్ నెగటివ్ రెండు ప్రవాహములు కలసిన దానినొక సర్క్యూట్ (Circuit) అనియెదరు. ఏపనికైన నుపయోగించుటకు ఆయత్తపర్చఁబడు Electric energy యందు Current ఇటుల Circuit పూర్తిగ నుండి తీరవలయును. అనగా Positive current, Negative current కూడా నుండి తీరవలసినదే. ఇదియే విద్యుచ్ఛక్తి యనంబడుచున్న ఎలక్ట్రిసిటీ నుపయోగించుటకు విధానము. దీనిచే ననేక కార్యము లొనర్ప నుపయోగించుకొను చున్నారు. ఇంక దీనిం గూర్చి తెలియదగిన విషయములలో ముఖ్యము లీక్రింద వివరింపఁ బడును.

Induction- ఇది యొక ఉత్పాతము. ఒక సర్క్యూటు‧నందు ఎలక్ట్రిసిటీ ప్రత్యేకముగు వేఱొక సర్క్యూటుగా ప్రవహించుట.

Electric Battery - కొన్ని Voltaic cells గాని, Storage cells గాని, కొన్ని Leyden Jars గాని ఒకటి కొకటి కలుపఁ బడినవి ఎలక్ట్రిక్కు బేటరీయనంబడును.

Electric column- ఇది Particular Form of votic pile.

Charge of an accumalator- అనగా Storage cells మొదలగు Electric battery ని Accumulator అనియు దానియందు Electric energy current ను ఉంచి అందు నిల్వచేయు ప్రయత్నము నకు Charge అనియునందురు.

Electric line or conductor line- ఏకండక్టరు తీగెలగుండా ఎలక్ట్రికు ఎనర్జిని నడపెదరో ఆతీగెలకు Coils అనియు, లైను అనియు పేరులు.

Electric condenser- ఎలక్ట్రిక్కు స్పార్కు కల్గించవలసిన యెడనున కర్రెంటు అధికమై స్పార్కు తగినంతవఱకు రాక పెద్దదిగవచ్చుచో దానిం దగ్గించి వలసినంత చిన్నస్పార్కే వచ్చునట్లు చేయుటకైన యంత్రసాధనము.

Electric light- ఎలక్ట్రిక్కు కర్రెంటు యొక్క Passage వల్ల కలిగిన వెలుతురునకు Electric Light అనియెదరు. ఈసాధనమువలన ఇండ్లయందు, వీధులయందు కూడ Electric lights నిర్మించి వెలుగిచ్చునటు చేయుచున్నారు.

Loose contact- కలియదగిన తావుల తీగెల్లు కలియక ఇంచుక జరగుటకు లూజుకాంటాక్టు అనెదరు. ఇందువల్ల తీగెలు మొదలగునవి చెడును.

Electric discharge - దీనిని Release అనియు Escape అనియు ద్వివిధములుగఁ జెప్పుచున్నారు. ఒకచోట నిల్వచేయఁ బడిన Electric energy గాని ఒక Conductor line గుండా నడచు Current గాని ఏకారణము చేతనైనను తప్పించుకొనుటకుగాని, కారిపోవుటకుగాని Discharge అనెదరు.

ఇట్టి Discharge లకు తరుచుగా High pressure కారణమై యుండెడిని.

Electric power - ఎలక్ట్రికల్ ఎనర్జీవలన ఇతర యంత్రములు (మోటారులు, అచ్చు యంత్రములు మొదలగునవి) నడుపఁబడి పని చేయుచుండుతరి వాని Energy electric power అనంబడు చుండును.

Electro motive power - దీనిని ఎలక్ట్రో మోటివ్ ఫోర్సు అనియెదరు. దీనిం గూర్చి Pressure అనిచెప్పఁబడినది. Conductor lines గుండా Electric current ను ప్రవహింపఁజేయు Pressure ను Motive power అనియెదరు.

Electro metallurgy - వాని వాని Ores నుండి లోహపదార్థమును వెడలించుట, లోహములును పరిశుభ్రపర్చుట, Electro plating చేయుట, Electric furnace, Electric welding వీనిం జేయించుటకు Current ను ఉపయోగించుట కీపేరుకలదు. ఇది త్రివిధములుగ నుండునని చెప్పుచున్నారు.

Electrode - ఎలక్ట్రిక్కు సెల్సుయొక్క కొనలకు పేరు.

Electro Dynamics- Electricity in motion నుంగూర్చిన విధులు, విధానములం గూర్చి తెల్పు కళ.

Electrolysis — ఎలక్ట్రిక్కు కరెంటు వలన గల్గింపఁబడిన Decomposition. ఇది liquids కువర్తించెడిని. అనగా Decompose అగునటు చేయుటకైన Electric current నకు యీపేరు వాడు చున్నారు.

Electron- Atom of Electricity అని భావము. క్రీ. శ. ౧౮౯౧ సంవత్సరమున Johnstone Stoney అను శాస్త్రవేత్త ఈపేరిడెనట. అంతకన్న చిన్నదిగా నుండ వీలుకాని పరమాణువుగ నుండి Transfer చేయు (అనగా కరెంటు నడుపు) సావకాశ మిచ్చెడి Electric current నందలి భాగము.

Cut out — జనరేటరు ఎల్లప్పుడు హైప్రెష్షరు నందునను, బేటరీ లేక ఎక్యూమలేటరు ఎప్పుడూ లోప్రషరునందుననూ, ఉండినగాని Current జనరేటరునుండి బేటరీలోనికి పోదు. ఒక్కొక్కతరి బేటరీ High Pressure అయినచో బేటరీనుండియె కరెంటు జనరేటరులోనికి తిరుగపోవును. అట్లుపోకుండ సంబంధముకు ఆటంకము గల్పించుటకైన యీపరికరమునకు Cut out అని పేరు.

Switch - ఇదియు ఒకమోస్తరు Cut out. కరెంటు ప్రవహించకుండా ఆపు ఏర్పాటు. ఇది చాలా చిన్నది.

Fuse-ఇదిసన్నసితగరపుతీగెలతోగానిసీసపుతీగెలతోగాని చేయఁబడియుండు పరికరము. ఒకతావునకుదీనిగుండాCurrentపోవునట్లుద్వారమున దీనినమర్చియుంచెదరు. Current నకు వ్యత్యాసపుస్థితిగతులు సంభవించినతరి ఇది కాలిపోయి లోనికి ఆ కరెంటు పోకుండ నాపును. కాని లోని తీగలు, దీపములు మొదలగునవి చెడవు.

ఎలక్ట్రోకల్చర్ — ఇది విద్యుచ్ఛక్తిం బ్రసరింపఁజేసి అభివృద్ధి నందించుట, రోగములను నివారించుటయై యున్నది. విద్యుచ్ఛక్తివలన మనస్సంబంధరోగములం గూర్చిన వైద్యవిధానము కొన్ని వత్సరములుగ మనము వినుచున్నారము గాని ఇది యట్టిదేయైనను విధానమున వేఱుగనున్నది. దీనిం గనిపెట్టినవారు డాక్టరు నెహ్రూ పండితుడు. ఈ బుద్ధిశాలి, I. C. S. పరీక్షయందు తీర్ణులై అగ్రా, అయోధ్య

సంయుక్తరాష్ట్రములలోని మెయిన్పురిజిల్లా కలెక్టరుగ నున్నవారు. ఆయన దీనిని "Science of capturing and harnessing Cosmo-radio-magnetic energy and applying it towards the solution of problems" అని వివరించియున్నారు. దీనింగూర్చిన పరిశీలన లా మహనీయుఁడు పెక్కు లొనరించెనట. ఈవిధానము చెట్లకు, జంతువులకు మానవ శరీరములకుఁ గూడ నుపయోగించునని కనిపెట్టం బడినది. దీనిగూర్చిన పరిశీలన లింకనూ జరగుచునే యున్నను, మెయిన్పురి పండ్లసేద్యపు సంఘమువారి రికార్డునందలి రిపోర్టులు మొదలగు కాగితములనుండి ఇది సాధ్యమేకాని వేరు కాదని స్పష్టము కాగలదు.

దీని నిజతత్త్వమును పరిశీలకు లిట్లు వివరించుచున్నారు. జీవించియున్నకాలమున వృక్షముల యొక్కయు, మృగముల యొక్కయు, పక్షుల యొక్కయు, మనుష్యుల యొక్కయు శరీరములందు Life cells ఉండునని ఎల్లతెరింగినదే. వానియందు గల శక్తికి Cellular activity అని శాస్త్రవిదులు పేరిడియున్నారు. అట్టి సెల్యులర్ ఏక్టివిటీ ఎచటనుండునో అచటనే ఎలక్ట్రికల్ ఏక్టివిటీకూడ నుండితీరునని, ఇప్పుడు సిద్ధాంతము చేయఁబడినది. ఇందింకను వేఱొక రహస్యము కలదు. సెల్సు యొనరించెడి కార్యములం బ్రోత్సహించి బలపర్చునట్టి గాని, తగ్గించి పాడుచేయునట్టి గాని, కారణమగనున్న శక్తి, ఎలక్ట్రికల్ ప్రవాహముంగూడ ప్రోత్సహించి బలపర్చుటకుంగాని తగ్గించి పాడుచేయునట్లుగ గాని యుండునని కన్గొనం బడినది. శరీరమందలి ఏసెల్‌నందైనను (ఆ శరీరము జీవించియుండుతరి) అట్టి శక్తి నేవిధానముచేతనైనను ప్రోత్సహించి (Stimulate) బలపర్చితిమేని అందున్న ఎలక్ట్రికల్ ఎనర్జియును దానితోఁబాటు బలపడి ఆసెల్ ఏ అవయవమునందుండునో ఆ అవయవమునకు బలమొసంగెడిని. ఇది ఈ ఎలక్ట్రోకల్చరు విధానమునకు నిజతత్వ సిద్ధాంత రహస్యముగాఁ దనరెడిని.

విన్యచ్ఛ ఇట్టిపనుల కుపయోగించునని ఇదివరకే లోకమెఱిగియున్నను భరతదేశపు బీద పరిస్థితులందు రైతు చౌకగ సంపాదించుకొనఁ గల యంత్రసహాయముతో విద్యాపరిజ్ఞానము, నేర్పు నెఱుంగని ప్రజలు చులకనగ ఎలక్ట్రోకల్చరు నుపయోగించుకొనుట బయల్పడజేసిన నెహ్రూ పండితుఁడు మెప్పున కర్హుఁడు. పాశ్చాత్యవిధాన విద్యుద్దర్మవిధుల జనరేటర్సు, డైనామోలు, ఇన్సులేటర్సు అధికమూల్యముంబెట్టి కొన నక్కరలేదనియు, కడుబీదయగువాఁడుసంపాదించుకొని ప్రజ్ఞలేని మందబుద్ధినైత నుపయోగించుకొనఁదగినరీతిని నెహ్రూపండితుఁడు చూపియున్నాఁడు.

ఏ ప్రాతదైనను ఒకమోటారుకారు మేగ్నెటో యొకటియు, కొన్ని ఇండియా రబ్బరుముక్కలు (ఇవి తీసివేసిన మోటారుచక్రముల ట్యూబ్సు నుండి కోసికొనినవి చాలును), ఏ ప్రాతనైనను వైర్నెట్టింగు ముక్కలు, గాజుపూసలు, సన్నపు ఇనుపతీగెలుండిన నీ విధానమునకుఁ జాలును. నాల్గుమొద లారంగుళముల వెడలుపున వేళ్లకంటునటుల చెట్టుమొదట వైర్నెట్టింగు చుట్టం జుట్టిన నదియే Inflow of radio magnetic energy గల్గించు Electric field గ నేర్పడునవియు, అనగా This will attract and capture the energy wich the tree will absorb to be utilized to stimulate and sustain its growth, by passing on to every tissue to produce energy to make the tree productive అనిభావము. దీనికిం దోడుగ వేరుసంగతి కలదు.

బొంబై నగర నివాసియగు అగస్టార్ పండితుఁడు నీటిని ఎలక్ట్రిఫై చేయుటం గనిపెట్టినవాఁడు గాన అట్టి నీటికి నెప్రహూపండితుఁడు అగాస్టారై జుడ్వాటరు అని పేరిడియున్నాఁడు. నెప్రహూ పండితుఁడు ఎలక్ట్రిఫైడ్ నీటిని చెట్లకుం బోయుట వలనను, పశువులు పక్షులు మొదలగువానికిం ద్రాగించుటవలనను చెట్లు రోగములం బాసి చక్కగ వర్ధిల్లుటయేగాక విరివిగఁ బూచి కాచునని నెప్రహూపండితుఁడు కనిపెట్టెను. ఇంకను పశుపక్ష్యాది శరీరములందలి రోగబాధానివృత్తులం గల్గించి, వాని శరీరపు సెల్సు, టిష్యూలు బలపడి యభివృద్ధినందుననియు కన్గొనియున్నాఁడు. ఇంక మానవశరీరమునందలి టిష్యూలు చెడుచుండుట బాధల కాస్పదమై రోగకారణ మగుననియు, గాజుపూసలను, రబ్బరుముక్కలను ఇనుపతీగెలతో గ్రుచ్చి మేనం ధరించుటవలన నట్టిఫలితమేగల్గించు ననియు నుడివియున్నాఁడు.

నీటిని ఎలక్ట్రిఫై చేయుటయన ఒకకుండజాడీలో నీటిం బోసి ఇన్సులేటరు తీగనొకకొన నీటియం దుండజేసి రెండవకొనను మేగ్నెటోకంటించి కఱ్ఱపిడితో కొన్నిసార్లు త్రిప్పిన నెలక్ట్రిక్కు స్పార్కు లానీటం బ్రవేశించునదియె విధానము. ఒక్కస్పార్కైనం జాలుననియు, ఆ స్పార్కె నీటిగుణమునుమార్చగలదనియు నెప్రహూపండితుఁ డనియున్నాఁడు. ఇంక నీ స్పార్కులచే నూతులు కాల్వలందు ప్రవహించు జలములుకూడ నెలక్ట్రిఫై చేయ వీలుండునని ఆయన యూహించుచున్నారట.

ధాన్యాదులు పొలములందు విత్తనములుగ జల్లుతరి నొక గంటకాలమగాస్టారై జుడు (ఎలక్ట్రిఫైడ్) నీటియందుంచి జల్లిన నెక్కుడు ఫలము గల్గునని కనిపెట్టంబడినదందురు. అత్తరిని ఇండియా రబ్బరుతో చేయంబడిన చేతి Gloves తొడుగు కొనవలయునని యందురు.

ఇట్టిపరిశీలనలను పశ్చిమోత్తర సరిహద్దు పరగణాలందు, ఎగ్రికల్చరు, హార్టికల్చరు, ఇండస్ట్రీస్, డైరక్టరు ఉద్యోగమందున్న Col. Noel గారిట్టి నెప్రహూపండిత విధానమునసే సల్పి నీటియందలి నిజమారసి రని తెలియుచున్నది. పాడిపశువుల కట్టినీటిం ద్రావించుట వలనను, అవితిను యాహారము నానీటందడిపి యుంచుటవలనను, పాతిక రెట్లు పాడి యధికమై పశువులు బలపడుననియు, చిరకాలము జీవించుననియు, ఎక్కువ పనిచేయు ననియు, రోగములకు లొంగక నిలచుననియు చెప్పుదురు. అట్టి పశువుల పాడినుండివచ్చు వెన్నయు, నేయియు అధిక పరిమళము గల్గి యుండునని యనుచున్నారు. ఇట్టినీటితో తానొక కుష్ఠురోగి రోగముం గుదిర్చి బాగుచేయగల్గితినని ఫ్రెంచిదేశస్థుఁడగు డా. లేఖోప్స్కి వైద్యశిఖామణి ఇటీవల తెల్పియున్నాఁడు. ఆయన అట్టినీటి యందు Germicidal properties ఉండునని యనెనట.

ఎలక్ట్రో డైనామో మీటర్ (Electro dynamometer) ఎలక్ట్రిసిటీ కరెంటుయొక్క బలముం బరీక్షించుట కైన పరికరము.

ఎలక్ట్రో ప్లేటింగు — భరతదేశపు ఆదికాలపు అపరంజిపూత, రజితపుపూతలకు ఇక్కాలపు నవనాగరికపుకళ. ఒకలోహముపై ఇంకొకలోహపు పూతను Electro chemical action వలన ఎక్కించుటయని భావము. ఇందువలన లోపలి లోహము రక్షణనందుటయు, పై పూతపూసిన లోహమువలెనే వస్తువంతయు నగుపడుటయు ఫలితములుగఁ జెప్పఁబడినది. ఒకలోహముపై యింకొక లోహమును పై పూయుటయని భావము.

ఎలెక్ట్రోలొజీ (Electrology)- విద్యుచ్ఛక్తిసంపూర్ణ లక్షణాధర్మములం గూర్చిన కళ.

ఎలారిక్ (Alaric) — ట్యూటానిక్కు పేరు. ఇటలీని జయించి చక్కగా పాలించిన సైనిక భూపాలుఁడగు Alaric I పేరు. Noble Ruler అని యర్థమిచ్చు పేరు. పురుషనామము. (క్రైస్తవ నామములు చూడుఁడు).

ఎలిమెంటు(Element) -భూతపదార్థము పృథివ్యప్తేజోవాయు రాకాశముల నైదింటిని పంచభూతము లనుచున్నారు. వీని కాంగ్లమున Elements అనెదరు కాని అది సరియగు భావము దెల్పు అర్థము కానేరదు. ఎన్నివిధముల పరిశీలన లొనర్చినను చెడక(Decompose కాక) నిలచుదానిని Element అని చెప్పుదురు. "A simple part of a complex whole" అని యొక సుప్రసిద్ధపరిశీలకుఁడును, "A component of fundamental part" అని యొక సుప్రసిద్ధ పరిశీలకుఁడును దీనిని వివరించిరి. రసాయన శాస్త్రవేత్తలు దీనిని "A substance which cannot be decomposed by an analysis" అని దీనిని వివరించియున్నారు. "Chemical elements are the fundamental or basic substances which could not be further split up or decomposed" అని దీని నాంగ్లరసాయన శాస్త్రజ్ఞు లనెదరు.

క్రీ. శ. ౧౭౪౩-౧౭౯౪ కాలమున జీవించిన లెవాయిజర్ (Lavoisier) విద్వాంసుఁడు ఆ కాలమునకు తెలిసినన్ని Elements ఇరువదిమూఁడుగా వివరించెను. తర్వాత పరిశీలనలు ఇంకను కనుగొనిరి. ఇక్కాలమునకు Elements అని చెప్పఁబడఁదగినవి తొంబదిగా తెలియుచున్నవి. ఇనుము, జింకు, తగరము మొదలగునవి ప్రత్యేకముగ దొరకెడిని. మరికొన్ని అనేకరకములు కలసియుండి దొరకును. వానిని Compounds అనెదరు. Elements ను Elementary Substances యనుటయుం గలదు. ఇందు బంగారము, పాదరసము, ఆక్సిజెన్ లున్నట్లు Solids, Liquids, Gases కూడ నుండును.

ఎలిమెంట్సు (Elements) — రాబర్టుబోయల్ అను రసావాద శాస్త్రవిదుఁడు రసవాదశాస్త్రము నుద్ధరించినవాఁడు. ఈ మహనీయుఁడు ఈశాస్త్రమున ఎలిమెంట్సు అను పదమును A substance which so far had not been split up into any other substanceఅని నిర్వచించియున్నాఁడు. తరువాత వేఱొక రసాయన విద్యావేత్త Metal is a substance which cannot be decomposed at will అని నిర్వచించియున్నాఁడు. ఆంగ్లరసవాద విద్యయందు వివరింపఁబడినమేరకు ఎలిమెంట్సు ఐదువిధములుగ విభజింపఁబడినవి. ౧. మెటలిక్ ఎలిమెంట్సు - ఇవి బంగారు, వెండి, రాగి, ఇనుము, తగరము మొదలగునవి. ఇవి గట్టిగనుండునవి (Solids). వీనికి లోహములనియు. పేరుగలదు. ఇవి అయాలోహపు రంగు, కాంతిం గూడ గల్గియుండి వేడిని ఎలక్ట్రిసిటీని తమగుండా ఇటునటు ప్రసరింపజేయునవి "these possess certain definite chemical properties" అని చెప్పఁబడినది. ౨. మెటలిక్ ఎలిమెంట్సు వలె Certain definite chemical properties కల్గియుండని ఎలిమెంట్సును నాన్మెటలిక్ ఎలిమెంట్సని పేరిడి యున్నారు. (Non-metalic elements). 3. ఆర్సెనిక్కు (Arsenic), టెల్లూరియమ్ (Tellurium) మొదలగు కొన్ని ఎలిమెంట్సు ఉభయలక్షణములం గల్గియున్నవి. ౪. హైడ్రోజెన్, ఆక్సిజెన్, నైట్రోజెన్, క్లోరైన్ మొదలగు కొన్ని ఎలిమెంట్సు గాలి రూపములు (Gases). ౫. పాదరసము, బ్రోమైన్ (Bromine) అను రెండు ఎలిమెంట్సును ద్రవరూపకములు. ఆంగ్లరసవాద శాస్త్రము మేరకు ఎలిమెంట్సు తొంబది లెక్కింపఁబడినవి. అందు ఎనుబదినాల్గు ముఖ్యములనియు, ఆరు శాస్త్రదృష్ట్యా తప్ప పరిగణింపఁబడదగినవి కావనియుఁ జెప్పఁబడినది.

ఎలిమెంటు పేరు. ఆంధ్ర	ఆంగ్ల	కెమికల్సింబల్ గుర్తు	ఆటామిక్కు వెయిటు తూనిక	సంఖ్య Atomic No.	వివరణము
అల్యూమినియమ్	Aluminium	Al	26.97	13	మెటలిక్ ఎలిమెంటు
ఏంటిమొనీ	Antimony	Sb	121.77	51	
ఆర్గాన్	Argon	As	39.91	18	
ఆర్సెనిక్	Arsenic	Ba	74.96	33	ఉభయలక్షణోపేతము
బేరియమ్	Barium	A	137.37	56	
బెరిలియామ్	Beryliam	Be	9.02	4	
బిస్మత్	Bismuth	Bi	209	83	
బోరన్	Boron	B	10.82	5	
బ్రోమైన్	Bromine	Br	79.92	35	
కేడ్మియమ్	Cadmium	Cd	112.41	48	
కేక్సియమ్	Cacsium	Cs	132.81	55	
కేల్సియమ్	Calcium	Ca	40.07	20	
కార్బన్	Carbon	C	12	6	
కేరియమ్	Cerium	Ce	140.25	58	
క్లోరిన్	Chlorine	Cl	35.46	17	
క్రోమియమ్	Cromium	Cr	52.01	24	
కోబాల్టు	Cobalt	Co	58.94	27	
కొలంబియం	Columbium	Ch	93.1	41	
రాగి	Copper	Cu	63.57	29	
డైస్ప్రోసియమ్	Dysprosium	Dy	162.52	66	
ఎర్బియమ్	Erbium	E	167.7	68	
యూరోపియమ్	Europium	Eu	152	63	
ఫ్లోరియమ్	Fluorium	F	19	9	
గడోలినియమ్	Gadolinium	Gd	157.26	64	
గల్లియమ్	Gallium	Ga	69.72	31	
జర్మేనియమ్	Germanium	Ge	72,6	32	
బంగారము	Gold	Au	197.2	79	
హాఫ్నియమ్	Haffnium	Hi	180	72	
హెల్లమ్	Hellum	He	4	2	
హోమాల్మియం	Holmium	Ho	163.4	67	
హైడ్రోజన్	Hydrogen	H	1.008	1	వాయురూపము
ఇండియమ్	Indium	In	114.8	49	
అయోడీన్	Iodine	I	126.93	53	
ఇరిడియమ్	Iridium	Ir	193.1	77	
ఇనుము	Iron	Fo	55.84	26	

ఎలిమెంటు పేరు. ఆంధ్ర	ఆంగ్ల	కెమికల్ సింబల్ గుర్తు	ఆటామిక్ వెయిటు తూనిక	సంఖ్య Atomic No.	వివరణము
క్రిప్టన్	Crypton	Kr	89.92	36	
లాంతానమ్	Lanthanum	La	138.9	57	
లెడ్	Lead	Pb	207.2	82	
లితియమ్	Lithium	Li	6.94	3	
లిటీసియం	Letceium	Lu	175	71	
మెగ్నీషియమ్	Magnesium	Mg	24.32	12	
మేంగనీస్	Manganese	Mn	54.93	25	
పాదరసము	Mercury	Hg	200.61	80	
మోలీబ్డినమ్	Molybdenm	Mo	96	42	
నియోడైమియమ్	Neodymium	Nd	144.27	60	
నియోన్	Neon	No	20.2	10	
నికెల్	Nickel	Ni	58.69	28	
నైట్రోజన్	Nitrogen	N	14.008	7	వాయురూపము
ఓస్మియమ్	Osmium	Os	190.8	76	
ఆక్సిజన్	Oxygen	O	16	8	
పల్లాడియమ్	Palladium	Pd	106.7	46	
ఫోస్ఫరస్	Phosphorus	P	31.027	15	
ప్లాటినమ్	Platinum	Pt	195.23	78	
పొటాషియం	Potassium	K	39.1	19	
ప్రెసోడైమియమ్	Prascodymium	Pr	140.92	59	
రేడియమ్	Radium	Ra	225.95	88	
రేడన్	Rudon	Ru	222	86	
రోడియమ్	Rhodium	Rh	102.91	45	
రుబిడియం	Rubidium	Rb	85.44	37	
రుతినియమ్	Ruthenium	Ru	101.7	44	
సమేరియమ్	Samarium	Sa	150.43	62	
స్కాండియమ్	Scandium	Sc	45.1	21	
సిలేనియమ్	Selenium	Se	79.2	34	
సిలికన్	Silicon	Si	28.06	14	
రజితము	Silver	Ag	107.88	47	
సోడియమ్	Sodium	Na	23	11	
స్ట్రాన్షియమ్	Strontium	Sr	87.63	38	
గంధకము	Sulphur	S	32.064	16	
తంతాలమ్	Tantalum	Ta	181.5	73	
టెల్లూరియమ్	Tellurium	Te	127.5	52	

ఎలిమెంటు పేరు.		కెమికల్సింబల్ గురుతు	ఆటోమిక్కు వెయిటు తూనిక	సంఖ్య Atomic No.	వివరణము
ఆంధ్ర	ఆంగ్ల				
టెర్బియమ్	Terbium	Tb	159.2	65	
థాలియమ్	Thallium	Ti	204.39	81	
థోరియమ్	Thorium	Th	232.15	90	
థూలియమ్	Thulium	Tm	169.4	69	
టిన్ తగరము	Tin	Sn	118.7	50	
టిటానియమ్	Titanium	Ti	48.1	22	
టంగ్స్టెన్	Tungsten	W	184	74	
ఉరేనియమ్	Uranium	U	238.17	92	
వనాడియమ్	Vanadium	V	50.96	23	
క్సెనన్	Xenon	X	130.2	54	
యెట్టర్బియమ్	Ytterbium	Yb	172.6	70	
యెట్రియమ్	Yttrium	Yt	88.9	39	
జింకు	Zinc	Zn	65.38	30	
జిర్కోనియమ్	Zirconium	Zr	91	40	

ఎలిసీ ప్రాసాదము — (Elysee in Paris) — ఇది ప్రపంచమునందలి సుప్రసిద్ధ భవనములలో నొకటి. ఇప్పుడు ఫ్రెంచిదేశపు ప్రజాప్రభుత్వపు అగ్రాసనాధిపతిగారి యుద్యోగ కాలమున ఆయనకు పారిస్‌నగరమందలి నివాస భవనముగ నున్నది. దీనిం జుట్టియున్న ఉద్యాన వన ప్రధానద్వారము నంటిన చక్కని మార్గము నకును ఇదేపేరున Champs de Elysees అనియెదరు. మోలెట్ (Molet) అనువారిచే కట్టఁబడి Count of Evreux గారి యాస్తిగ నుండి, Madame de Pompadour గారి వశ మందుండెను. వీరియెడల చక్రవర్తి (౧౫ వ లూయీసార్వభౌముఁడు) కి చాల మోదమని యెదరు. క్రీ. శ. ౧౭౮౯ విప్లవమునకుంబిదప ప్రభుత్వముకుం జేరిపోయెను.

Tuileries రాజభవనములోనికి తానరుగక మున్ను నెపోలియన్ చక్రవర్తి ఇందు నివసించె నినియు, మఱియు నాయన రెండవసారి కిరీటమును వదలుకొనిన పత్రమున (క్రీ. శ. ౧౮౧౫) నీభవ నమునందే సంతకముచేసెననియు పిదప విప్లవము దనుక నీ భవనము ప్రభుత్వమువారి అతిథిగృహ ముగ వాడఁబడుచుండెననియుఁ జెప్పంబడినది.

ఎలుకచెవికూర చెట్టు — లా. Salvinia, Cucullata. సం. అఖుకర్ణి, ద్రవంతి, పత్రశ్రేణి. ఇది వైద్యోపయుక్తమగునది. దీని యాకులందు మల, మూత్రములు వెడల కుండ బద్ధమొనర్చు దోషముకలదు. దీనిసమూల రసము లేక సమూలమునూరిన ముద్ద ఉదరరోగ ములు, ఎలుకకాటు విషము, కఫదోషము, కడు పుబ్బరము, క్రిమిరోగము, జ్వరములు, ప్రమేహ దోషములు, పాండురోగము, పైత్యరోగములు, బహుమూత్రము, బహూదరరోగము, భగం ధరము, రసదోషములు, వాతదోషములు, శూలలు, సుఖవ్యాధులు (సెగ రోగములు

మొదలగునవి), నివారించుననియు, చలువజేయు ననియుం జెపఁబడినది.

ఎలుకపడ్చునని పిల్లికికనికరమా?- ఆంధ్రలోకోక్తి.

ఎలుకలవిూది కోపమున ఇంటికి చిచ్చుపెట్టుకొందురా?- (చిచ్చు=అగ్ని) ఆంధ్రలోకోక్తి.

ఎలుగుబంటి జాతులు — భరత దేశపు టడవులందు నల్ల ఎలుగు గొడ్లు సర్వసాధారణముగ నుండును. ఐరోపాఖండపు ఉత్తర దిశను అరణ్యములందు



తఱచుగ Brown, black, grisly రంగుల ఎలుగుబంట్లు కలవు. వానికి శాఖాహారమే తరుచుగ లభించుచుండును. అచటివారు ఇవి చేపలను, పులుగులను కూడ తినునందురు. భరతదేశపు నల్లజాతి చీమల బీళ్ళ నమలి మ్రింగుట సుప్రసిద్ధమే. ఐరోపాజాతులు శీతకాల మంతయు నిద్రించుచునే యుండుననెదరు.

ఎలుగుబంటికి తంటసము — ఆంధ్ర లోకోక్తి.

ఎల్యూవియమ్ — ఏటి ఒండుమట్టి చూడుఁడు.

ఎలోంజి (Allonge) — (వాణిజ్య పరిభాషా పదము). హుండీలు మొదలగువాటికి సంతకములు వ్రాతలతో నిండిపోయినతరి వేఱొక కాగితపుముక్కను తక్కిన సంతకములు వ్రాతల నిమిత్తము అతుకుదురు.

ఎల్టిమీటర్ (Altimeter)— భూమిపై నొక రేఖయు, దాని యొకకొననుండి సూర్యుని వైపు పైకినొక రేఖయుగీచి మూలను (Angle) ఏర్పఱచినదానిం గొలుచునది.

ఎల్లప్ప(శెట్టి)గారిలెక్క ఏకలెక్క- ఆంధ్రలోకోక్తి.

ఎల్లిప్సి (Ellipse) — కోలగ (Oval) నున్న గోళము. భూచలనము చూడుఁడు.

ఎలోట్మెంటు (Allotment)— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. ఒక కంపెనీ యందలి వాటాలను ప్రత్యేకించి ఒకరికిగాను ఏర్పఱచుట.

ఎల్ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Laban- హిబ్రూపదము, White అని యర్థము. రిబకాసోదరునిపేరు.

Lachlan, Lauchlan- కెల్టిక్కు నామము, War-like అని యర్థము.

Lacon- (ఉచ్చారణ Laykon) — రష్యా పర్యాయపదము, Laco (నవీన). Ruling with force అనియర్థము.

Ladislas, Ladislaus- రష్యాపదము, Famous ruler అని యర్థము.

Lambert- ట్యూటోనిక్కుపదము, Country's brightest అని యర్థము.

Lancelot, Launcelot- ట్యూటోనిక్కు పదము, (ఉచ్చారణ Lance-lot అని). సేవకుఁడని యర్థము.

Laugton- నవీనము.

Laodamas- గ్రీకుపదము, People's tamer అని యర్థము.

Latimer- నవీనపదము, St. Latimer చాల భక్తుఁడట.

Lavoslav- రష్యను పదము, Lion glory అని యర్థము.

Lawley- నవీనపదము.

Lawrence, Laurence, Laurens, Laurentius- లాటిన్పద రూపములు, Laurel crowned అని యర్థము. దీని ముద్దుపేరులు Larry, Laurie, Larkin. St. Laurence మహాత్ముని పేరు.

Lazarus, Lazar, Lazare- హిబ్రూ పదము, God will assist అని యర్థము.

Leander, Leandre- గ్రీకుపదము, సింహబలుండనియో, నరసింహుండనియో యర్థము.

Lebbeus- హిబ్రూపదము, సాగరమునకర్థము.

Leger- ట్యూటోనిక్కుపదము, People's spear అని యర్థము.

Leicester - నవీనము.

Leif - వెల్షు పదము.

Leigh- (ఉచ్చా lie); Leighton (ఉచ్చా Layton) నవీన పదములు.

Leith- నవీన పదము.

Lemuel- హిబ్రూ పదము, Unto God అని యర్థము.

Lennox- నవీన పదము.

Leo, Leon, Leone- గ్రీకు పదము, సింహమునకర్థము. పదముగ్గురు పోపుగురుస్వాములకు, ఆర్గురు రోమకచక్రవర్తుల కీపేరుండెను.

Leofric- ట్యూటోనిక్కు నామము, Beloved rule అని యర్థము.

Leofwini - ట్యూటోనిక్కు నామము, Beloved friend అని యర్థము.

Leonard, Leonhard, Leonarde, Leunard- ట్యూటోనిక్కు పదములు, Strong as a lion అని యర్థమిచ్చునవి. ఇందలి ముద్దుపేర్లు Leo, Leon, Leonidas. Leontius - గ్రీకు పదము, Sparta King యొక్క పేరు. సింహాబలుండనియర్థము.

Leopold- ట్యూటోనిక్కు పదము, People's prince అని యర్థము.

Leslie, Lesley- నవీన పదము.

Levi- హిబ్రూపదము, Joining అని యర్థము.

Lew - గ్రీకుపదము, సింహమర్థము.

Lewis, Lewin - ట్యూటోనిక్కు పదములు, Famous warrior అని యర్థము. దీని నుండి కల్గిన ముద్దు పేర్లు Lew, Lewie అనియై యున్నవి.

Lindley, Lindsay - స్కాచి పేరు, నవీన పదములు.

Lionel, Lyonel, Lyon - లాటిను నామములు, Young lion అని యర్థము.

Llewelyn, Llywelyn, Llewellyn కెల్టిక్కుపదము, Lightning అనియర్థము. దీని ఉచ్చారణ Lewellin.

Lloyd - కెల్టిక్కుపేరు, Grey అని యర్థము.

Lockhart - నవీన పదము.

Lorenzo, Lorenz - లాటిన్పదము (Lawrence చూడుడు).

Lot - హిబ్రూ పదము, Wrapped up అని యర్థము.

Lothaire, Lothairo, Luther - ట్యూటోనిక్కుపదము, Warrior అని యర్థము.

Louis, Luis, Ludovic, Lodovic — ట్యూటోనిక్కు పదము, Holy protector అని యర్థము.

Lovell - నవీన కల్పిత పదము.

Lucas, Lucanus, Lucianus, Lucian, Lucien, Lucius - లాటిన్పదములు, Light dawn అని యర్థము. Similar to Luke.

Lucifer, Luciferus — లాటిన్పదములు, వెలుగుం దెచ్చువాండని యర్థము.

Lucretius - లాటిను పదము, Gain అని యర్థము.

Ludovic- Louis చూడుఁడు.

Luke - లాటిన్పదము, St. Luke ఋషిపేరు. Light అని యర్థము.

Lumley - నవీన పదము.

Lupus - లాటిన్పదము, Woulf అనియర్థము.

Luther - ట్యూటోనిక్కు పదము (Lothaire చూడుఁడు) Warrior అని యర్థము.

Lutley, Lyall - నవీన పదము.

Lycurgus - గ్రీకుపదము, తోడేళ్లను తరుము వాఁడని యర్థము.

Lyndon, Lyulph - నవీన పదములు.

ఎల్ అక్షరమునకుం జెందిన క్రైస్తవస్త్రీల నామములు —

Lambertine- ట్యూటోనిక్కు పదము, దేశ మందలి ప్రకాశమానమని యర్థము. Lambert యొక్క స్త్రీవాచకపదము.

Laura, Laure, Laurentia, Lauretta, Laurette, Laurenza, Laurinda- లాటిన్పదములు.

La valette- నవీనకల్పితపదము.

Lavinia- లాటిన్పదము.

Leah- హెబ్రూపదము, Jacob యొక్క భార్యపేరు. అలసట యని యర్థము.

Leeta- నవీనకల్పితపదము.

Leila, Leilah, Leilia, Lelie- లాటిన్పద ములు, ఇందు Leilah అనునది ఐరిషు పదమని తోఁచెడిని.

Lena, Lenore, Leonora, Leonore, Leonor, Lenia- గ్రీకుపదములు, వెలుతు రని యర్థము. ఇవియును Eleanor, వంటి పదములే. దీనంగల్గిన ముద్దుపేరు Nora.

Lene- హెబ్రూపదము, Magdalen వంటి పదమే. తత్సంబంధమే.

Leonardine, Leonhardine- ట్యూటో నిక్కుపదము, సింహామువంటి బలమని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరు Lenny (Leonard పదసంబంధ స్త్రీ వాచకపదము).

Leontie, Leontine-గ్రీకుపదము. సింహాముం బోలెడి అని యర్థము. Leonidas యొక్క స్త్రీవాచకపదము.

Leopoldine, Leopoldina- ట్యూటోనిక్కు పదములు. ప్రజాపాలన యని యర్థము. Leopold యొక్క స్త్రీవాచకపదము.

Letitia, Laetitia, Lettice-లాటిన్పదము, సంతోష మర్థము. దీనినుండి కల్గిన ముద్దు పేరు Letty.

Leucha- Lezayre- నవీనకల్పిత పదములు.

Lidwina- రష్యన్పదము.

Lillian, Lilian, Lilias - లాటిన్పదములు, చెంగల్వపూవని యర్థము దీనంగల్గిన ముద్దుపేరులుLily, Lilly, Lilley, Lila.

Lilla, Lilah- హెబ్రూపదములు, దేవుని ప్రమాణమని యర్థము. (Lilah అనునది ఐర్లాండు దేశమునందలి రూపము).

Lina, Line- ట్యూటోనిక్కు పదము, మాన వత్వమని యర్థము.

Linda- ట్యూటోనిక్కు పదము, నాగమని యర్థము.

Lorinda- లాటిన్పదము. దీనినుండి కల్గిన ముద్దుపేరు Lorrie.

Lotta- ట్యూటోనిక్కు పదము, మానవత్వ మని యర్థము. దీనియొక్క స్పానియా భాషారూపము Lola. దీనంగల్గిన ముద్దు పేర్లు Lottie, Lo.

Louisa, Louise, Lois, Loiz, Lovisa, Loys, Luis, Luisa, Luese, Luiza- ట్యూటానిక్కుపదములు, పవిత్రమగు రక్షకు రాలని యర్థము. వీనియందుఁ గల్గిన ముద్దు పేరులు Lou, Louie. ఇది Louis యొక్క స్త్రీవాచకపదము.

Love- ట్యూటానిక్కుపదము, మక్కువ యని యర్థము.

Lucretia, Lucrece- లాటిన్పదము, లాభ మని యర్థము.

Lucy, Lucie, Lucia, Luciana, Lucienne, Lucile, Lucilla, Lucinda, Lucya, Lucidora, Lucinia, Lucetta, Lucette- లాటిన్పదములు, ప్రశస్తమగు ఆరంభమని యర్థము.

Ludomilla- రష్యనుపదము, ప్రజానురాగ మని యర్థము.

Luella, Lulu, Lula- నవీనకల్పితపదములు.

Lunette, Luned- వెల్షుపదములు, చక్కగా రూపమందిన యని యర్థము.

Lychorida- దీనిం గూర్చి ఏమియుం దెలియదు.

Lydia, Lidia, Lidiana- గ్రీకుపదములు, Lydia అనునది యొక్కపట్టణమందు సంగీతము, నాగరికత సుప్రసిద్ధములు. ఇంకను అపోసలు పౌలు క్రైస్తవ మతమునకుం జేర్చిన యొక భక్తురాలిపేరు.

Lyona, Lyonella, Lyonessa, Lyonetta-లాటిన్పదములు, Lionel (సింహము) అను పదమునకు స్త్రీవాచకపదము.

ఎవరబ్బసొమ్మని వెక్కి వెక్కి ఏడ్చుట? ఆంధ్రలోకో

ఎవరిపైబెట్టు వారికి బరువా? ఆంధ్రలోకోక్తి.

ఎవరిప్రాణము వారికిప్రియము- ఆంధ్రలోకో

ఎవరివెట్టి వారికానందము — ఆంధ్రలోకోక్తి.

ఎవాపరేటెడ్ మిల్కు (Evaporated milk) — Condensed milk చూడుఁడు.

ఎవార్డు — (వాణిజ్యసంబంధ పరిభాషా పదము). Award - మధ్యవర్తియొక్క తీర్మానము. ఇది Arbitration తీర్మానమని యర్థము. తొల్లింటి యేర్పాటు లేకుండిన నిది మూడుమాసములలో పూర్తికావలయును.

ఎవేంజెలికేలిజమ్ మతము (Evangelicalism)— బైబిలునందేమిచెప్పఁబడినదో వాటియందు దపనమ్మకమనునది, సంశయమనునది మాని త్రికరణ శుద్ధిగా నమ్మియుండు మతము. దానింగూర్చిన నమ్మకము.

ఎశ్చుఅరీ (Estuary)— నది సముద్రమునంగలియు తావున భూమిబలమైనది కాకున్నచో ప్రక్కలను విస్తారముగా కోసివేసి చాలవెడల్పుగనై యుండును. దానికి Estuary అనిపేరు. సాధారణముగ దీనినే స్కాట్లాండు దేశమున Frith లేక Firth అనియెదరు. (నదులు చూడుఁడు).

ఎస్స్యూరెన్సు (Assurance) — మనుష్యుల జీవితములపై చేయఁబడునది ఎస్స్యూరెన్సు. ఎవ్వరి జీవితము ఎస్స్యూరు చేయఁబడినదో అతఁడు జీవించియున్న కాలమున కొన్ని లెక్కవాయిదాల వఱకో లేక కొన్ని సంవత్సరములవఱకో లేక అతను జీవితకాల మంతయునో వాయిదాలమేరకు కట్టబడిన మూల్య మాసంస్థసంఘమువారికి చెల్లించుచుండుటయు, దాని ఫలితముగ కొంతకాలమునకో లేక ఎస్స్యూరు చేయఁబడినవారి మరణాంతర మాతని వారసులకో నిర్ణీతధనము ఎస్స్యూరు చేసిన సంస్థసంఘమువా రిచ్చుట కేర్పాటై

యుండును. ఈపద్ధతి సంస్థలు నిర్ణీతధన మెప్పటికైనను ఇచ్చి తీరవలసియుండును. కాని ఇన్సూర్న్సువలె అపాయము లేకుండిన అంతయు లాభమే అని తీసికొన వీలుండదు. ఏలనన ఎప్పటికైనను ఎస్యూరు చేయబడిన జీవితము, మృతిపాలుగాక తప్పదు.(ఇన్సూర్న్సు చూడుడు)

ఎస్కలేటర్ (Escalator) — దీనిని Moving Stair- Case అనియు నందురు. ఇది క్రొత్తగాఁ గనిపెట్టఁబడినది. ఇది మెట్లగుత్తము. ఇది ఎల్లప్పుడు తిరుగుచుండు నదియే గాన దీని పైకెక్కి నిలచుండిన నెత్తునకుం జేరనగును. మినిటుకాలమునకు నలువదియడుగుల చొప్పున కదలుచుంట దీనిపై నెక్కుట సులభముగనే యుండును. మఱియుఁ బట్టుకొనుటకు Side hand-rail కూడ గల్గియుండుంగాన దీనిపై నుండి మీఁది కెక్కుట సుకరముగ నేయుండును. Electric lift కన్న నిది చౌకగ నడపగల్గుదురట. మఱియు నిది తక్కువవ్యయమున నెల్లకాలమొకేరీతిని తిరుగుచుంట నెక్కువ యుపయోగమైనది. దీని నమెరికాదేశస్థులు మొదట నిర్మించిరి. ఇప్పుడు లండనునగరమున భూమట్టమునకుఁ గ్రిందుగ త్రవ్వఁబడి నిర్మింపఁబడిన ఇనుపబాటలవారు తమ స్టేషనులకడ నుపయోగించుచున్నారు. లండను ఇనుపబాటలువాడుచున్న ఎస్కలేటరులు గంటకు పదునొకండు వేల మనుష్యులను దాటించుచున్నవిగ చెప్పుచున్నారు.

ఎస్కాటోలొజీ (Eschatology) థియాలజీ లోనిది. ప్రపంచము అంతమైలయముం జెందు స్థితింగూర్చి యోచించుకళ.

ఎస్టాపల్ లేక ఎష్టోపల్ — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము) Estoppel- ఒకపనియందలి పరిహారముం గోల్పోవుటకు పేరు. తొల్లి యొనర్చిన యొకపనివలన ఒకపనియందలి పరిహారము గోల్పోవుట. ఇది వ్రాతమూలకముగ గూడ జరుపఁబడనగును.

ఎస్కిమోజాతి(Eskemo) లాప్లాండర్సు- ఉత్తరధృవప్రదేశసీమలందు వసించు జాతి మనుష్యులు, అనాగరికపు జాతులలోనివారందురు. పశ్చిమగోళార్ధమునను, తూర్పుగోళార్ధమునందలి

దేశభాగములందునను వీరు వసించుచుందురు. వీరి కనేక నామములు కలవు. ఎచ్చటనున్నను లక్షణము లేకరీతిని గానవచ్చుచుండును. వీరి తొల్లింటిపేరు Innuit అనియెదరు. అనగా మనుష్యులని యర్థమట. నార్వే, స్వీడన్, ఫిన్లాండు, రష్యా దేశభాగములగు ఉత్తర ధృవసీమలకు లాప్లాండనియు (Lapland) అందు వసించు నీ జాతివారికి లాప్లాండర్సు లేక లాప్సు (Laplanders or Laps) అనియుఁబేర్లు కలవు. వీరు వసించు దేశభాగము లన్నియుం గల్సి నలుబదివేల చతురపుమైళ్లుండుననియు, అనాగరకపు జాతుల కింతప్రదేశముండినది వీరికే ననియుం జెప్పుదురు. వీరిని ఫిన్లాండు దేశస్థులు "లప్పు" లని పిలచెదరు. లప్పు లనిన కడభూమి నివాసులని యర్థమట. వీరికి భవిష్యజ్ఞానము కలదని వారేయనెదరు. వీరు ప్రశ్నల కుత్తరువులు చెప్పుదురట. నార్వేదేశమున వీరిని లాప్లాండర్సు అనియు, వీరిదేశమును లాప్లాండనియు నను చున్నారు.

లాప్సు పొట్టివారు. వలముగల శరీరము గలవారు. బలాఢ్యులు. పరిశుభ్రత చాల తక్కువ. వీరికడ ఎస్కిమోజాతి కుక్కలును, రెయిన్‌డీరు మృగములును ఉండును. అవి వీరి బండ్లను లాగును. లాప్సులందు కొండలాపులనియు, సముద్రలాపులనియు, నదిలాపులనియు మూడు తెగలు కలవు. కొండలాపులు అరణ్యసంచారులు, తక్కినవారు చేపలవాండ్రు, సీలు (జలచరము)లం బట్టు వేటకాండ్రు. అమెరికాదేశపు వారికి ఎస్కిమోలని పేరు.

ఎస్టిమేటు — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Estimate- అంచనా లెక్క. ప్రారంభించకమునుపు దానికెంత యగునని అంచనావేయుట.

ఎసెటిసిజమ్ (Asceticism) —



దీనికి వేర్వేఱు కాలముల వేర్వే అర్థములు వర్తించినవి. తొల్లింటి యూది కాలముల గ్రీసు దేశమున వ్యాయామమున కన్వయించెను. పిమ్మట తనవాంఛలనడంచు నభ్యాసవిధానముగ నయ్యెను. పిదప క్రైస్తవ మతధర్మమునకు వర్తించెను. తర్వాతికాలములఆత్మవధ, ఆత్మపీడ మొదలగు దుష్కార్యములకునర్థమయ్యెను. రానురాను నరబలుల విధానమనంబడెను. ఈమధ్యకాలములందు ఆశ్రమవాస జీవనధర్మము, ఉపవాస, యాత్ర, తపస్సులకన్వయించెను. ఇప్పటికి చాల నిర్బాధకరరూపమున నున్నది.

ఎసెట్సు — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Assets- నిల్వఆస్తి యని యర్థము లేక, ఐవజు అనియర్థము. వర్తకసంఘ భాగస్వాముల ఉపయోగమునకుగాని, అప్పులవాండ్ర బాకీతీర్మానములకుఁ గాని ఉపయోగింపఁ దగిన ఐవజులు.

ఎసెన్షన్ ద్వీపము — ఆఫ్రికాఖండమునకుం జెందిన పండ్రెండుద్వీపములుచూడుఁడు.

ఎసేసిన్ (Assasin)— దీనికి చంపువాఁడని యర్థము. తొల్లికాలమున డెమకస్కస్ పురము, అంటియోబి పురముల నడుమదేశ భూములందు వసించుచు దుర్మార్గులను చేరఁదీసి మార్గస్థులపైఁబడి దోచుకొనుట, హత్యలొనర్చుట జరపునాయకుఁడు. వారినందఱి నీపేరున వాడుచుండినను, అందు ప్రధానియగువానిపేరు; నరహత్యలొనర్చుః సుప్రసిద్ధమాయెను.

ఎస్టేటు — (వాణిజ్యసంబంధ పరిభాషాపదము). Estate- ఆస్తి యని యర్థము. ఆస్తియొక్క విలువంబట్టి విధింపఁబడు పన్నులకు ఎస్టేటుడ్యూటీ (Estate Duty) అనిపేరు.

ఎ(స్ట్రోనొమీ Astronomy) — నభోంతరాళమునందుఁ దిరుగుచుండు గోళములంగూర్చిన శాస్త్రమును ప్రాశ్చాత్యులు ఎస్ట్రోనమీ యని పేరిడియున్నారు. ఈగోళములు జగత్తంతటను విరజల్లఁబడినట్లుండెడిని. ఇవి నక్షత్రములనంబడుచు నాకాశమంతటను కన్పించుచుండును. తొల్లింటికాలమున ఛాల్డియనులు, ఈజిప్టుదేశస్థులు ఎస్ట్రోనొమీ పరిశీలన లొనర్చిన విజ్ఞానులు. అది క్రీస్తుమునుపు ౨౨౩౮ వ సంవత్సరమని చెప్పఁబడినది. నక్షత్రములనుండియె కాలము నెఱుంగు విజ్ఞానము వారికుండెడిది. వారినాఁటి Constellations నేఁటికిని అట్లే యున్నవి. అభివృద్ధినందియున్న ఇక్కాలపు ఎస్ట్రోనొమీ మూడుభాగములుగ నున్నది.

౧. Descriptive astronomy — ఇది యూదికాలము నాఁటినుండియుఁగలదని తెలిసెడిని. ఇందు నభోంతరాళ గోళముల కదలికలు, వాని సంచారములు, తావులు, దూరములు, పరిమాణములు, కొలతలు వివరింపఁబడియుండును.

౨. Gravitational astronomy - ఇది Sir Isaac Newton గారి క్రీ. వె. పదునేడవ శతాబ్దకాలమునాఁటి పరిశీలనల విజ్ఞానముగా నెన్నంబడుచున్నది. ఇందు గోళముల శరీర పరిమాణములు, ఇవి తిరుగుటకు కారణములు, Dynamics రహస్యములు వివరింపఁబడినవి.

3. Physical astronomy - ఇది కేవలము క్రీ. వె. ౧౯-౨౦ శతాబ్దములందు జరిగిన ఆధునిక పరిశీలకులవలన గల్గింపఁబడిన విజ్ఞానము. ఇందు Physical Conditions, Nature, Chemical Constitution, Temperatures మొదలగునవి కలవు.

ఎస్ట్రోనామీ శాస్త్ర పరిశీలనలందు సూర్యుని కన్న గొప్పగోళములుకూడ కలవనియు, Fixed Stars అనంబడుచున్న గోళములలో కొన్ని సూర్యులేయనియు, Solar System వంటివనేకములు కలవనియు, ఇప్పటి సోలారు సిస్టమనంబడున దంతయుంగలసి సెకెండు కాలమునందు పండ్రెండు మైళ్ల చొప్పున Lyra Constellation వైపు నడచుచున్న దనియు, దానియందు ప్రధాన నక్షత్రము వేగా (Vega) యనియు, నిక్కాలమున నెఱింగియున్నాము. ఒకే నక్షత్రముగ నగుపడు Double Stars, Triple Stars, Multiple stars కన్గొనఁబడినవి. Star Clusters (Nebulae) అనగా A luminous Cloudy patch of Stars కన్గొనం బడినవి. Dark stars కన్గొనఁబడి అవికొన్ని గోళములకు భూమికి నడుమగా పోవుచుంటయు కన్గొనం బడినది. ఇవి యన్నియు నాధునిక పరిశీలనల ఫలితములు.

ఎస్ట్రోనోమీ శాస్త్రపరిశీలనలు సల్పినవారిలో చరిత్రకుం దెలిసిన మొదటిపండితుఁడు కోపెర్నికస్ (Copernicus) అనంబడునాయన. క్రీ. వె. ౧౫౦౦ సంవత్సరమునాఁటివాఁడని చెప్పంబడినది. పరిశీలనాపరికరములగు ఇక్కాలపు దుర్భిణులకు Transit instruments అనిపేరు. ఇంగ్లాండు దేశములోని గ్రీనిచ్, ఫ్రెంచి దేశములోని పారిస్ మొదలగు తావులందు గొప్పగొప్ప నక్షత్రశాలలు పరిశీలనస్థానములై పనిచేయుచున్నవి.

సూర్యుఁడు, చంద్రుఁడు, భూమి మొదలగు గోళములంగూర్చిన విజ్ఞానమే ఎస్ట్రోనమీశాస్త్రమని మున్ను తెలుపంబడినను, దీనిం దెలియుటకు గణితశాస్త్ర వేత్తయు, భూగోళశాస్త్ర (Geography) విజ్ఞానియు నై యుండనివారల ఎస్ట్రోనమీ అలవడదు. పిదప భూమితిరుగుట, అందువలన గల్గెడి దివారాత్రములు, సీజన్సు, వాతావరణ వక్రతలు (Atmospheric refractions), Phases of the moon, Time and its divisions, Zodical light, Twilight, తోకచుక్కలు (Comets), Fixed stars, Galaxy లేక Milky way Solar system, భూవలయరేఖలు(Horizons) దివారాత్రములు, Planets భేదములు, Meridians, భూమధ్యరేఖ (Equator), (Poles) ధృవప్రదేశములు, ధృవనక్షత్రములు, Declinations, Constellations, సంక్రమణ ప్రవేశములు మొదలగునవన్నియు నెఱుంగవలసి యుండును. వీనిం గూర్చి వేఱ్వేఱు తావులందు వివరింపంబడినది చూడుఁడు.

గోళముల గమనములం గూర్చి Bode's Law యనంబడువిధానమును, Kepler's three laws of Planetary motions అను విధానమును, Newton's Laws of Motion అనంబడు ప్రధాన ముఖ్యవిధానమును చక్కగ నెఱింగి యుండవలసి యుండును. సూర్య చంద్ర గ్రహణములం గూడ నెఱింగియుండుట శ్రేయము. చాల సహకారిగ నుండెడిని.

భూమి-ఇది సూర్యునివలె స్వప్రకాశముకలది కాదు. దీనిని శాస్త్రమున Opaque body అని యనియున్నారు. అందఱు భ్రమించు చున్నటుల భూమి కేవలమూ గుండ్రని యాకారము కలది కాదనియు, ఉత్తర దక్షిణ ధృవప్రదేశములకడ కొంతవఱకు Plane వలె నణుమఁబడినటుల సమతలప్రదేశములం గల్గి తక్కిన దేహమంతయుఁ

గుండ్రని యాకారముతో నున్నదనియు నీ శాస్త్రమునందు చెప్పంబడినది. భూపరిమాణము నెఱుంగుటకు దాని Magnitude, దాని చుట్టు కొలత (Circumference) యు, వ్యాసము కొలతయు నెఱింగిన వృత్తమునందున్న ౩౬౦ డిగ్రీల భాగ సంఖ్యచే వృత్తపరిమాణమును గుణించిన యావత్పరిమాణము రాగలదు.

చంద్రగోళము:- ఎస్ట్రానామీ శాస్త్రమున చంద్రుఁడు భూమినాశ్రయించి దానింబట్టి తిరుగుచుండు గోళముగ చెప్పఁబడినది. చంద్రబింబము నందగుపడు మచ్చలు, దానియందలి యున్నత ప్రదేశముల నడుమనున్నవి, పల్లపులోవలు, పర్వతాగ్రములునని తలంపఁబడుచున్నవి. వాటి క్రిందిభాగములు మరుగుపడి యుండునందురు. Dr.Herschel పరిశీలకుఁడు అందలియొక పర్వత శిఖరమును (St. Catharine Mount) మైక్రోమీటరను యంత్రపరికర సాహాయ్యమున కొలచి దానియెత్తు మూడుంబాతిక మైళ్లనియు, చంద్రుని డయామీటరు రమారమి రెండువేల మైళ్లుండుననియు తెలిపియున్నాఁడు. ఒక అగ్నిపర్వతము నాల్గుమైళ్ల ఎత్తుకలది కలదని వివరించెను. చంద్రుని శరీరమున భూమియందలి సముద్రములం బోలిన యుదకసముదాయము లున్నటుల తెలియరాదు. ఏలనన చంద్రునియందు దళసరి వాతావరణమును, మేఘములును ఉండినటుల కనంబడుటలేదు. ఉండిన నిజరూపదర్శనము దుర్లభమై యుండెడిది. భూమింజుట్టి తిరుగుటయందు చంద్రుఁడు తనకుతానై గిరగిరతిరుగుచు కూడనుండునని స్ఫురించెడిని. కాని భూమిపైకగుపడుట సర్వకాలములం దొకేముఖమైయుంట ఆతిరుగుటయం దేవిచిత్ర విధానము కలదో తెలియకున్నది. కొందఱు పరిశీలకులు చంద్రుఁడు తిరుగుట కిరువది ఏడున్నర దినములు పట్టునను చున్నారు. చంద్రమాసమున దిన౨౯- గంటలు౧౨- ని ౪౪ కాలముండునని లెక్కింపఁబడినది. ముప్పది దినములలోను గల యీ లోపము భూమి సూర్యునింజుట్టి తిరుగుటయందు చంద్రున కెదురుతిరుగుటయందు కల్గిన లోపమనియు, అనగా కాలము తగ్గిపోయినదనియుఁ జెప్పఁబడినది. చంద్రుఁడు పడమరనుండి తూర్పునకుఁ దిరుగు గోళమని పోల్చియున్నారు.

సూర్యుని వెలుతురును చంద్రుఁడు రాత్రులందు భూమిపై ప్రతిఫలింపంజేయుచు, వెన్నెలలు గాయులటులనే, భూమియు సూర్యకిరణములను చంద్రునిపై ప్రతిఫలింపఁ జేసియుండవలయునని స్ఫురింపకపోదు. చంద్రుఁడు భూమినుండి ౨,౪౦,౦౦౦ మైళ్ల దూరముననుండునని చెప్పఁబడినది. పౌర్ణమి యెల్లప్పుడును చంద్ర సూర్యులకు నడుమ భూమి వచ్చుతరిని, అమావాస్య యెల్లప్పుడు సూర్యునకు భూమికి నడుమ చంద్రుఁడు వచ్చుతరినిఁ గల్గుచుండును. సూర్యునకు వలెనే చంద్రునకును, ఇంచుక కుడి ఎడమ ప్రక్కలుగ నడచు నేర్పాటు కలదు. అటుల జరగక నడుమగ గమనించుతరి, గ్రహణములు సంభవించుచుండెడిని, చంద్రుఁడు భూమిచే మాత్రము గాక, సూర్యునిచేఁగూడ నాకర్షింపంబడుట భూమితో పాటుగ, సూర్యుని చుట్టును గూడ నీడ్వంబడుచుంట సహజము. కృష్ణపక్షమున చంద్రుఁడు వెలుతురుం గోల్పోవుచు తగ్గిపోవుచుంటను Retardation అనియు, Waning moon అనియు ననెదరు. (చంద్రగోళము చూడుఁడు). సూర్యగోళము చుట్టి తిరుగుచుండు నుపగోళములకు, సూర్యుఁడు వెలుతురు, వెచ్చదనములం గల్గించుటకు నాధారమై యున్నాఁడు. సూర్యుని శరీరము జ్వాలలమయమని యనుటకన్న దాని నిజతత్వ మిది యని

తెల్పుట కెవ్వరికిని తగు నిదర్శనములు లభింపకున్నవి. సుప్రసిద్ధ ఫ్రెంచిదేశపు ఎస్ట్రొనోమీ శాస్త్రవిదుఁడగు Laplace పండితుఁడు, మంటల క్రిందఁగా సూర్యుని శరీరమున మార్పులు గల్గుచుండుననియు, ఈ సూర్యుఁడు ఒకేతావున నిలచియుండ లేదనియు, తనకు తానై గిర గిర తిరుగుచుండునని, ఒకేసారి తిరుగుట కిరువదియైదు దినముల పది గంటల కాలము పట్టుననియు, సూర్యశరీర మగ్నిపిండమనియు నభిప్రాయపడెను. పెక్కం డితరపరిశీలకులు, సూర్యశరీరము నల్లని గట్టిపదార్థమనియు, దానిజుట్టి ప్రకాశమానమగు మేఘసముదాయముం బోలిన జ్వాలావరణ మొకటి దట్టమైనది కలదనియు, మధ్య మధ్య నప్ప టప్పట వెలితియగుచుండ, నల్లనిప్రదేశములు మచ్చలుగఁ గన్పట్టుచుండుననియు నభిప్రాయ పడుచున్నారు. దేనికిని నిదర్శనములులేక అన్ని అభిప్రాయములు సంశయగ్రస్తములుగ నుంట యంద అంగీకరించినదే.

సూర్యశరీరమం దగుపడుచుండు నీ నల్ల మచ్చలు కదలుచుండునటులను, మారుచుండు నటులను గన్పట్టెడిని. పదునాలుగు దినముల దనుకఁ గదలుచుండునవి యనియు, వాటి సంఖ్య ప్రదేశము పరిమాణమును మార్పునందుచుండు ననియు, ఒక్కొక్కతరి సంవత్సరములో లేకుండి పిదపఁ గన్పించుచుండుననియు, కొన్ని యనుదినము గన్పించుచు, కొన్ని చిన్నవి కలసిపోయి పెద్దవిగ నగుటయు, పెద్దవి భిన్నములై చిన్నవిగ నేర్పడు టయుంగూడ కలదని పరిశీలనలనుండి తేలుచున్నది. స్థూలదృష్ట్యా సూర్యుఁడు భూమింజుట్టి తిరుగుచున్నటుల గోచరించుచున్నను, నిజమున భూమియే సూర్యునింజుట్టి తిరుగుచున్నదని యీశాస్త్రమునందు చెప్పంబడినది. ఆతిరుగు నటుల గన్పించుమార్గమునకు Ecliptic అని పేరిడంబడినది. అది Heavenly Equator వెనుకకు వంగుచుండునని చెప్పంబడినది.

ఒకరితలపైఁ దిన్నగా నాకసమున సూర్య గోళముండుకాలమున కాంగ్లమున Midday యనియు, ఈశాస్త్రమున Noon అనియు పేర్లు. దానినే Zenith అనియెదరు. భరతదేశపు జ్యోతిషశాస్త్రమునందట్టి కాలమున కపరాహ్ణ మని పేరు. సూర్యుఁడు కొంచె మెక్కువతక్కువగా భూమధ్యరేఖకుంబైగా Summer solstice, Autumnal equinox, Winter solstice, Vernal equinox అనంబడు తావులగుండా తిరుగుమార్గముగఁ గన్పట్టునని చెప్పంబడినది. (సూర్యబింబము చూడుఁడు, తక్కినవి వానివాని తావులందు వేర్వేఱు చోటులఁ గననగును. చూడుఁడు).

ఎస్ట్రొనోమీశాస్త్ర చరిత్ర

ఎస్ట్రొనోమీశాస్త్ర చరిత్ర - ఖాల్డియనులు ఆదిని క్రీ. ము. ౨౨౩౮ సంవత్సర ప్రాంతములందు ఎస్ట్రొనోమీ పరిశీలనలు సల్పిన వారని చెప్పంబడినది. ఈజిప్టు దేశస్థులు, గ్రీకులు తరువాత పరిశీలనలు నెరపినవారు. వారినాఁటి వ్యవసాయములు, దేవాలయ నిర్మాణములు, మార్గ గమనములు ఈశాస్త్రము నతిక్రమించునవి గాకుండెను. ఈజిప్టులోని లక్సారు దేవాలయము, బ్రిటిషు దీవులందున్న స్టోనుహెంజి దేవాలయము ఎస్ట్రొనోమీ శాస్త్రము మేరకు నిర్మింపంబడినవే యని యందురు. నభోంతరాళ గోళములగుండా అవి యన్నియు నాకాశమున తిరుగుమార్గము లక్కాలపు గ్రీకులకు తెలిసి యుండెను.

అక్కాలమున గ్రీకు తత్వశాస్త్ర విదుఁడని పేరొందియుండిన అరిస్టాటిలు పండితుఁడు గొప్ప పలుకుబడి గల్గినవాఁడును, ఎస్ట్రొనోమీ శాస్త్రమును నిరాకరించువాఁడుగనుంట, ఈశాస్త్రాభి

వృద్ధికి బాధ కల్గుచుండెను. గ్రీకు ఎస్ట్రానమర్సు అలెగ్జాండ్రియా యందు వసించు చుండిరి. అరబ్బులు ఈశాస్త్రమును వీలగునంతదనుక సంగ్రహించుచుండిరట. రోమనుల కప్పు డీశాస్త్రముం గూర్చి తెలియనే తెలియకుండెను.

మహమ్మదీయులు స్పానియాదేశమాక్రమించు దనుక నీశాస్త్రము తల యెత్తనేలేదు. అటనిది మహమ్మదీయ శాస్త్రముగఁ దలంపంబడి క్రైస్తవుల నిరసనకు పాల్పడెను. క్రీ.వె. ౧౫-౧౬ శతాబ్దములలో విద్యలు తలయెత్తి అభివృద్ధినంద నారంభించెను. అత్తరి నీఎస్ట్రానామీశాస్త్రము ఐరోపావారిలో కొందఱిచే నామోదింపంబడినను చాలాభాగము నశించియుంటయు, అరిస్టాటిలుగారి తత్వమునకు వ్యతిరేకమై యుంటయు, మహమ్మదీయశాస్త్రమని అపయశముగఁ జూడంబడుచుంటయు నంతగా వ్యాపించలేదు.

ఆమోదించినవారియందగ్రగణ్యుఁడుటికో బ్రేహి (Tycho Brahe) యనుపేరుగల డెన్మార్కు దేశపు శ్రీమంతుఁడు. ఆయన చాల ముక్కోపియు, నెవ్వరిని సరకుజేయనివాఁడు నగు మూర్ఖుఁడని పేరందియుండెను. డెన్మార్కు, స్వీడను దేశముల నడుమగా ఎలిసినోర్ పరిసరముల, సౌండునందొక ద్వీపమున నొక పరిశీలనాలయము (Observatory) ను నిర్మించి అందర్వా పరికరముల నమర్చి ఇరువది వత్సరములు పరిశీలన లొనర్చెను. నేటికిని ఆ పరిశీలనల కాగితములు కోపనుహేగను నగరపు రాయల్ లైబ్రరీయం దుంచబడియున్నవి. నక్షత్రముల కేటలాగులు, వాటిస్థానములం గూర్చియు, చంద్రునింగూర్చియు, తోకచుక్కలంగూర్చియు పరిశీలనలందు వివరింపంబడినవి. అవి చాల నిష్కర్షగ నుండునందురు. అక్కాలమున దుర్భిణి యంత్రములు లేవు.

టికోబ్రాహిగారు ప్రభుత్వవిరోధియై ఆయన యాస్తులాక్రమింపంబడి ప్రేగుపురమున ప్రవాసమునందుంపబడి, ఆపరిశీలనాలయము కెప్లరు పరిశీలకునకు వశపర్చంబడెను. ఆయన తర్వాతి పరిశీలనలను సల్పి పనులను సాగించిరని చెప్పంబడినది. (కెప్లర్సులాస్ ఆఫ్ ప్లానెటరీమోషన్సు చూడుఁడు).

కెప్లరుగారు క్రీ. వె. ౧౬౦౮ లో చనిపోయిన యదనున హాలండుదేశమున Galileo పరిశీలకుఁడు Telescope (దుర్భిణి) యంత్రము రచించి దానిమూలమున జూపిటరుగోళమునాశ్రయించియుండు నాల్గు ఉపగోళములను (దాని చంద్రులను) కన్గొనియెను. ఆయనయు తన యభిప్రాయములను ప్రకటించినందులకు బాధలనందుచునే కష్టముల పాల్పడియెను. పిదప జర్మను దేశపు ఎస్ట్రోనమర్ Simon Marius గారు ఇతర ఉపగోళములం గన్గొనెను. వాని గమనములను పథకరూపమున వ్రాసెను. దుర్భిణి యంత్రముగుండా పరిశీలనలు జరిగి, చంద్రుని యందు పర్వతములు కలవనియు, సూర్యుని యందు నల్లమచ్చలు (Sun spots) కలవనియు, ప్లానెట్సు భూమింబోలిన గోళములేననియు, మిల్కీవే (Milky Way or Galaxy) యనంబడు వెలుతురునందు కొన్ని మీటియార్సు మొదలగు విశేషములు కలవనియు క్రొత్త విజ్ఞానము బయల్పడియెను.

పిదపం గొంతకాలమునకు Sir William Herschel పండితుఁడు బయలువెడలి విశేష విజ్ఞానమును బయలుదేరతీసెను. ఆయనయే Star clusters nebulae కన్గొని ఆకాశమును Pole to Pole survey చేసినవాఁడని చెప్పంబడినది. పిదప నాయనసుతుండగు Sir John గారును పరిశీలనలను సాగించినవారే.

ఈశాస్త్రము క్రీ. వె. ౧౯ శతాబ్దమున గొప్ప యభివృద్ధిగాంచినది. జర్మనుదేశమున Bessel పండితుఁడును, ఇంగ్లాండు దేశమున Airy పండితుఁడును పరిశీలనాలయము (Observatory) ల నెలకొల్పి పరిశీలనల సల్పుచుండిరి. ఇంగ్లాండునందు Adams పండితుఁడును, ఫ్రాంసుదేశమున Leverrier పండితుఁడును నెప్ట్యూను గోళములం గన్గొనిరి. ఐర్లాండుదేశమున Lord Rosse పండితుఁడు సుప్రసిద్ధమగు "ఆరడుగుల యద్దమును" జేసెను. శతాబ్దమధ్యకాలమున Kerchoff పండితుఁడు Spectrum analysis విధానమును గనిపెట్టుటయు, Huggins పరిశీలకుఁడు ఆవిధానమును నక్షత్రముల కనువర్తింపఁజేయుటయు సంభవించెను.

స్పెక్ట్రోస్కోపు పరిశీలన, ఎస్ట్రొనామీశాస్త్ర పరిశీలనల కెక్కువసహాయకారి యయ్యెననియు, ఇంకను ఫోటోగ్రాఫీని దీనికింగలిపి ఆకాశగోళములకు ఛాయాపటములందీయుచు చేసినపరిశీలనలిప్పటిస్థితికిం దెచ్చినవనియుం జెప్పవలయును. కొన్ని నక్షత్రములు సూర్యునివంటి స్వప్రకాశవంతములైన సూర్యులేయనియు, నెబ్యూలై Shining gasses గల Clouds నందున్న meteors అనియు, దానినుండి కొన్ని కిరణములు భూమికిం జేరజాలకున్నవనియు, భూమియొక్క ఉపరిభాగమున దొరకుచున్నటుల కొన్ని మెఱయు ఆవిరిపదార్థము లాకసమునందును కలవనియు తెలియనయ్యెను. Ramsay పరిశీలకుఁడు Helium కన్గొనుటతో చాల వింతలు బయల్పడెను. వీనికిందో డిక్కాలమున పరిశీలనలు కంటితోగాక ఫోటోలు తీయంబడుచు నాఛాయాపటముల మూలముననే చేయుచున్నారు.

ఎస్ట్రొనామికల్గడియారములు ప్రత్యేకముగ ఒక మెరిడియనునుండి మెరిడియనుకు సూర్యుఁడు చేయు సైడీరియల్ కాలములందెల్పుటకు చేయంబడుచు నక్షత్ర (పరిశీలన) శాలలంను నిక్కాలమున వాడంబడుచున్నవి. ఇవి గంటకు పదునేను డిగ్రీల గమనముమేరకు చేయంబడుచున్నవి.

ఎస్ట్రీటు (Estreat)— వాణిజ్యసంబంధ పరిభాషాపదము. జరిమానాలు మినహాలం గూర్చి వ్రాసికొనిన పత్రము (Bond). దాని మేరకు జరిమానాలు మినహాలు విధించుటకు గూడ నీపేరే వర్తించెడిని.

ఎసొటెరిజమ్ (Esoterism)— కొన్ని సిద్ధాంతములను, రహస్యములను బయల్పెట్టక మరుగుపర్చి తాను నిష్కల్మషముగ అంతయు మాట్లాడునట్లునటించుచు ఉపన్యాసాదులయందు వేఱుమాటలను జాగ్రతగ వాడుట లేక వినువారియందుకొందఱికర్థము గాకపోవునట్లును, అనుమానము కల్గకుండునట్లును జాగ్రతగా మాటలాడుట గూర్చిన కళ.

ఎస్త్రీశియొ మీటరు (Aesthesio meter) — శరీరమందలి చైతన్యమును, స్పర్శనుండి కలిగెడి చైతన్యచలనమును వివరించు యంత్రము.

ఎసైన్ లేక ఎసైనీ వాణిజ్య సంబంధ పరిభాషాపదము. Assign - ఒకరి ఆస్తి, ఐవజు లేక వర్తకపు సరకులు మొదలగు వానిని ఇంకొకరి కిచ్చివేయుటయని యర్థము. అట్లెవరికిత్తురో వారికి Assignee అని పేరు. ఇచ్చివేసినవారికి Assigner అనిపేరు. వ్రాసియిచ్చిన Deed (పత్రము) కు Assignment deed అనిపేరు.

ఎస్టొపల్ — ఎస్టాపల్ చూడుఁడు.

ఎస్ట్రోయిడ్సు (Astroids)- అల్ప గోళములు. (సోలార్ సిస్టమ్ చూడుఁడు).

ఏసోసియేటెడ్ ప్రెస్ — న్యూస్ ఏజన్సీలు చూడుఁడు.

ఎస్థోనియా (Esthonia)- ఐరోపాఖండ ముందలి ఫిన్లాండు కడనున్న స్వతంత్ర సంస్థానము. పదునెన్మిదివేల అయిదువందల చతురపు మైళ్లు వైశాల్యమనియు, పదునొకండు లక్షల పదునారు వేల ఐదువందల జనసంఖ్య యనియుం జెప్పఁబడినది.

ఏ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు. —

Aaron - హిబ్రూపేరు. యూదుల మొదటి ప్రధానగురుని పేరు. పురుషనామము.

Abel - హిబ్రూపేరు. దర్పము, దాంభికము.

Abelard - ఆంగ్లో శాక్సనుపదము, Noble firmness అని అర్థము.

Abiathar - హిబ్రూపేరు. యూదుల గురువులలో నొకని పేరు. సమృద్ధికి జనకుఁడని యర్థము.

Abihu - హిబ్రూపేరు. Aaron కుమారుని పేరు. ఈతఁడు దేవునియాజ్ఞను తిరస్కరించి యగ్నిచే కాల్పఁబడిన వాఁడు. నాతండ్రి యని శబ్దార్థము.

Abijah - హిబ్రూపేరు. యూదులకు రాజుగా నుండెను. నాతండ్రియె దేవుఁడు (ప్రభువు) అని యర్థము.

Abiram - హిబ్రూపేరు. ఔన్నత్యమునకు తండ్రియని యర్థము.

Abner - హిబ్రూపేరు. వెలుతురునకు తండ్రి యని యర్థము.

Abraham లేక **Abram** - హిబ్రూపేరు. జనసంఘమునకు జనకుఁడని యర్థము. మహమ్మదీయులయందీపేరు ఇబ్రహీంఅని రూపించును. యూదులలోనీపేరు విస్తారము వాడఁబడుచున్నది.

Absalom -హిబ్రూపేరు. శాంతికి తండ్రియని యర్థము. యూదులరాజగు దావీదు (David) కుమారుని పేరు.

Achille- లేక **Achilles** అనియు నందురు. గ్రీకుపేరు, గ్రీకులలో తొల్లింట గొప్పశూరుఁడగు సైన్యాధిపతి పేరు.

Adalbert, లేక **Adelbert**, లేక **Azalbert**- ట్యూటోనిక్కు పేరు, జర్మను భూపాలురలో నొకనిపేరు. Nobly bright అని యర్థము గల నామము.

Adalhard- ట్యూటోనిక్కు పేరు, Nobly stern అని యర్థము.

Adalrik- ట్యూటోనిక్కు పేరు, Noble king అని యర్థము.

Adam- హిబ్రూపేరు, మొదటిమనుష్యునిపేరు. ఇతఁడు సృష్టియందాదిపురుషుఁడనియు, ౯౩౦ సంవత్సరములు జీవించెననియు చెప్పఁబడినది. మనుష్యుఁడనియో, భూమియనియో యర్థమిచ్చు పేరు.

Adelfrid- ట్యూటోనిక్కు నామము, Noble peace అని యర్థము.

Adelhat- ట్యూటోనిక్కు నామము, Nobly firm అని యర్థము.

Adelwin- ట్యూటోనిక్కునామము, Noble friend అని యర్థము.

Adolphus, లేక Adolf, లేక Adolfine, లేక Udolphus- అని రూపములు కలవు. ట్యూటోనిక్కునామము, Noble wolf అని యర్థము.

Aelfwine - ట్యూటోనిక్కు నామము, Elf (darling) అని యర్థము.

Aeneas లేక Eneas- గ్రీకుపేరు. Commanded అని యర్థము.

Aga లేక Agar- ట్యూటోనిక్కుపేరు, Love (మక్కువ) అని యర్థము.

Agrippa- లాటిన్పేరు. Born with the feet foremost అనియర్థము. రోమనుల యం దీపే రెక్కువ ప్రచారమునందున్నది.

Aidan- కెల్టిక్కు పేరు, అగ్నియని యర్థము. (భయంకరుఁడని యర్థము.)

Ailwyn- Alywin చూడుఁడు.

Ajax- గ్రీకుపేరు, గ్రీసుదేశమున పెక్కండ్రు శూరులు సైనికుల కీపేరుండెను. ధైర్యవంతుఁడనియర్థము. Eagle కును అర్థముకలదు.

Alain, Alane, Alan, Allan- కెల్టిక్కుపేరు, Harmony యని యర్థము. స్కాట్లాండుదేశమున నీ నామ మెక్కువ ప్రచారమున గలదు.

Alaric- ట్యూటోనిక్కుపేరు, ఇటలీని జయించి చక్కగా పాలించిన సైనిక భూపాలుఁడగు Alaric I పేరు. Noble ruler అని యర్థమిచ్చు పేరు.

Alastair, Alaster- గ్రీకుపేరు. మనుష్యులకు సహాయ మొసర్చువాఁడని యర్థము.

Alban, Albany- లాటిన్ పేరు, తెల్లనియని యరము.

Alberic- ట్యూటోనిక్కుపేరు Elf king అని యర్థము.

Albert, Aldebert- ట్యూటోనిక్కు పేరు, Nobly bright అని యర్థము. Bert, Berty, Aby అనునవి ముద్దుపేర్లు.

Alexander, Alexius, Alexis, Alexia- గ్రీకు పేర్లు. Alexander the Great (King of Masidonia) యొక్క పేరు, Helper of men అని యర్థము. ఈపేరు రష్యాదేశమునం దెక్కువ ప్రచారమునం దున్నది. Aleck, Alick, Eck, Sandy, Sawnie అనునది దీని ముద్దుపేర్లు. ఇందు Sandy, Sawnie అను రెండును స్కాట్లండు దేశమున విస్తార ప్రచార మందియున్నవి.

Alfred, Elfred- ట్యూటోనిక్కుపేరు, Elf Council అని యర్థము. ఇంగ్లాండుదేశ మేలిన Alfred the Great పేరు. Alf అనునది ముద్దుపేరు.

Algar- ట్యూటోనిక్కుపేరు, Hall spear అని యర్థము. (సావిడిలోని బల్లెము).

Algernon- ఫ్రెంచిపేరు, మీసములు గల వాఁడని యర్థము. Algy అనున దిందలి ముద్దుపేరు.

Alick- స్కాట్లండుపేరు, అలగ్జాండరుచూడుఁడు.

Alison- స్కాట్లండుపేరు, పవిత్రమగు వాడుక యని యర్థము.

Allan- కెల్టిక్కుపేరు, Alain చూడుఁడు.

Alliston- నవీనముగ బయలుదేరిన పేరు, Alison యొక్క రూపాంతరము.

Almeric-ట్యూటోనిక్కు పేరు, Work ruler అని యర్థము.

Almroth- నవీనముగ బయలుదేరిన పేరు.

Alois, Aloysius, Aloys- ట్యూటోనిక్కుపేరు, యుద్ధప్రసిద్ధమని యర్థము.

Alpheus- హిబ్రూపేరు, Apostle James తండ్రి పేరు. మార్పు అని యర్థము.

Alphonse, Alphonsus- ట్యూటోనిక్కు పేరు, యుద్ధాతురత యని యర్థము.

Alric- ట్యూటోనిక్కు పేరు, Hall ruler అని యర్థము.

Alured- ట్యూటోనిక్కు పేరు, Elf of peace అని యర్థము.

Alwynne, Alyn, Alwine- ట్యూటోనిక్కు పేరు, Elf friend అని యర్థము.

Amadeus- గ్రీకుపేరు, Love God అని యర్థము.

Amalbert- ట్యూటోనిక్కు పేరు, Work Bright అని యర్థము.

Amaziah- హిబ్రూపేరు, Strength of Jehovah అని యర్థము.

Ambrose, Ambroise- గ్రీకు పేరు, Immortal అని యర్థము.

Amherst- నవీనకల్పితనామము.

Amos- హిబ్రూపేరు, భారవాహకుఁడని యర్థము.

Amyas, Amyot, Amyand- ట్యూటోనిక్కు పేరు. Love God అని యర్థము.

Anchitel- నవీనకల్పిత నామము.

Andrew, Andrea- గ్రీకుపేరు, మనుష్యున కరము. Andy ఇందలి ముద్దుపేరు. St. Andrews స్కాట్లాండుదేశపు రక్షకుడన్నంబడిన యతి. హిబ్రూపేరు అంద్రేయ యనంబడు యతి.

Angus- కెల్టిక్కు పేరు, Excellent virtue. స్కాట్లాండుదేశమున వ్యాప్తినందుగలదు.

Annesley- నవీననామము.

Anselm, Anshelm- ట్యూటోనిక్కు పేరు, ౧౧౦౯ వ సంవత్సరమున చనిపోయిన St. Anselm అను ఇటాలియను దేశస్థుని పేరు. ఈతఁడు Arch - Bishop of Canterbury ఆయెను.

Anstey, Anstys- ఆంగ్ల నామము, Resurrection అని యర్థము.

Anthony, Anton, Antonio, Antony- లాటిన్ పేరు, Inestimable అమూల్యము అని యర్థము. ఇందలి ముద్దుపేరు Tony అనునది.

Apollos- గ్రీకుపేరు, గ్రీసుదేశపు తొల్లింటి సూర్యదేవతపేరు.

Aquila - లాటిన్పేరు, Eagle అర్థము.

Arbuthnot - నవీన కల్పిత నామము.

Archibald- Archer - ట్యూటోనిక్కు పేరు, Holy Prince అని యర్థము. ఇందలి ముద్దు పేర్లు Archi, Archy అనునవి.

Arend - ట్యూటోనిక్కు నామము, Eagle power అని యర్థము.

Aristides - గ్రీకు నామము, Son of the best అని యర్థము.

Armesby - నవీన కల్పిత నామము.

Armine, Armyn, Arminius - ట్యూటోనిక్కు నామము, బహిరంగార్థము.

Armstrong - నవీన నామము.

Arnold - ట్యూటోనిక్కు నామము, Eagle strength అని యర్థము.

Arnolf - ట్యూటోనిక్కు నామము, Strong as a wolf అని యర్థము.

Arthgal - కెల్టిక్కు పేరు, High Courage అని యర్థము.

Arthur, Artha - కెల్టిక్కు పేరు, High, Noble అని యర్థము.

Asa - హిబ్రూపేరు, వైద్యుఁడని యర్థము.

Asaph- హిబ్రూపేరు, కలియువాఁడని యర్థము.

Ashburton - నవీననామము, Ashby - నవీననామము, Assheton - నవీననామము, Aston - నవీననామము, Ashton అనియు ననుట కలదు.

Athanasius - గ్రీకునామము, అమృతుఁడు అని యర్థము.

Athelstan - ట్యూటోనిక్కు పేరు, Noble stone అని యర్థము. శాక్సను రాజులలో నొకనిపేరు. ఇతఁడు Alfred the great మనుమఁడు (ప్రసిద్ధుఁడు).

Athelwold - ట్యూటోనిక్కు పేరు, Noble power అని యర్థము.

Atholl, Athile - నవీననామము.

Attila, Attile - లాటిన్పేరు, తండ్రి వంటి' అని యర్థము. ట్యూటోనిక్కు పదము, Scourge of God అని యర్థము.

Auberon - నవీనకల్పిత నామము.

Aubrey - ట్యూటోనిక్కు పదము, Elf ruler అని యర్థము.

Aubyn - నవీనకల్పిత నామము.

Augustus, August, Auguste, Augustin, Augustine, Augustyn, Austin - లాటిన్పదములు, Exalted Majestic అని యర్థము. Gus, Gussie అనునవి ఇందలి ముద్దుపేర్లు.

Aurelius - లాటిన్పేరు. ఒకరోమను చక్రవర్తి పేరు. బంగారపు అనియర్థము.

Ava - ఐరిషునామము, ఇందలిముద్దుపేరు Ahva.

Aylwin, Aylwyn, Ailwyn - ట్యూటోనిక్కు నామము. Formidable friend అని యర్థము.

Ayscough - నవీననామము.

Ayshford - నవీననామము.

ఏ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల నామములు —

Abigail - హిబ్రూపదము, Exaltation అని యర్థము. (స్త్రీనామము).

Ada, Adah - హిబ్రూపదము, Rich Gift అని యర్థము.

Adamina - హిబ్రూ పదము, భూమి యని యర్థము. Adam కు స్త్రీవాచకపదము.

Adelaide, Adela, Adele, Adelaida, Adelais, Adelayda, Adelicia, Adelia - ట్యూటోనిక్కు పదము, Noble Birth అని యర్థము. ముద్దుపేర్లు Addy, Addie అని.

Adelar - ట్యూటోనిక్కు పదము, Noble Eagle అనియర్థము.

Adelberta - ట్యూటోనిక్కు పదము, Nobly Bright అని యర్థము.

Adeline, Adelina, Adaline, Adine, Adelinde, Adelie - ట్యూటోనిక్కు పదములు, Noble manner అని యర్థము.

Adeltrude - ట్యూటోనిక్కు పదము, Noble maid అని యర్థము.

Adolphine, Adolfine - ట్యూటోనిక్కు పదము, Noble wolf అని యర్థము.

Adoncia - లాటిన్పదము, మాధుర్యమని యర్థము.

Adosinda - ట్యూటోనిక్కు పదము, Fierce strength అనియర్థము.

Adrienne, Adriana - Adriane - లాటిన్ పదములు. Adrin చూడుఁడు.

Affrica - కెల్టిక్కు పదము, Pleasant అని యర్థము.

Agatha, Agata, Agafia - గ్రీకు పదము, Good kind అని యర్థము.

Agnes, Agnesca, Agnese, Agnessa, Agneta, Agnete, Agnyta, Agnies- గ్రీకుపదము, Pure, Chaste అని యర్థము. దీని ముద్దుపేరులు Aggie, Aggy.

Aileen, Eileen- ఐరిషుపదము, వెలుతురని యర్థము (Same as Helen).

Ailie- స్కాచిపదము Holy Fame అని యర్థము. Alison యొక్క స్త్రీవాచక పదము.

Aine- కెల్టిక్కుపదము, సంతసమని యర్థము.

Aire- నవీనకల్పితాంగ్లపదము.

Alberia, Albiria- లాటిన్పదము, తెలుపని యర్థము.

Alberta, Albertha, Albertine-ట్యూటోనిక్కు పదము. Nobly Bright అని యర్థము. Albert యొక్క స్త్రీవాచకములు.

Albina, Albinia- లాటిన్పదము. తెలుపని యర్థము.

Albreda- ట్యూటోనిక్కు పదము, Nobly bright అని యర్థము.

Aletha, Alethea, Alatea- గ్రీకుపదము, సత్యమని యర్థము.

Alexandra, Alexa, Alexandria, Alexandrina, Allesandra- గ్రీకుపదము, Alexiander యొక్క స్త్రీవాచకపదము, Helper of men అని యర్థము.

Alfreda- ట్యూటోనిక్కు. Elf council అని యర్థము. Alfred యొక్క స్త్రీవాచకము.

Alice, Alicia, Aline, Alys - ట్యూటోనిక్కు పదము Of Noble birth అని యర్థము. ముద్దుపేరులు Allie, Ally, Elsie అనునవి.

Alida- ట్యూటోనిక్కుపదము, Noble అని అర్థము.

Alix- ట్యూటోనిక్కు పదము, Noble manner అని యర్థము.

Alkelda - సాక్సను పేరు.

Alma, Almina - లాటిన్పదము, Good అని యర్థము.

Aloisia - ట్యూటోనిక్కుపదము, Famous war.

Amabel, Aimable, Amable - లాటిన్పదము, Jovable అని యర్థము. ఈపేరును Mable గా వాడుచుందురట.

Amala - ఇటాలియను పేరు, work అని యర్థము.

Amalberta- ట్యూటోనిక్కుపదము, Work bright అని యర్థము.

Amalina - ట్యూటోనిక్కు పదము, Work serpant అని యర్థము.

Amaltrude- ట్యూటోనిక్కుపదము, Work maiden అని యర్థము.

Amanda, Amand in - లాటిన్పదము Worthy to be loved అని యర్థము.

Amelia, Amelie, Amalie, Amalia - ట్యూటోనిక్కు పదములు, Energetic అని యర్థము.

Amy, Ame, Amye, Aimee, Aymee, Amina, Amica, Amicia, Amicie- లాటిన్పదము, Beloved అని యర్థము.

Anastasia - గ్రీకు పదము, Anastasius యొక్క స్త్రీ వాచకపదము, St. Anastasius ఋషి యొక్క పేరు. ౧౫ ఏప్రియల్ ఆయన దినము.

Anatolia - గ్రీకుపదము, Eastern అని యర్థము.

Andalusia - నవీనము, కొంచెముగా ప్రచారమునందున్న పేరు.

Andromache - పురాతన పదము, సంగర మని యర్థము.

Angelica, Angelina, Angela, Angele, Angelena - జర్మను పదము, Lovely Angel అని యర్థము.

Ankaret - కెల్టిక్కు పదము, సిగ్గుపడని యని యర్థము.

Ann, Anna, Anne, Ane, Annie, Annapple, Annette, Annetta, Aneta, Anita, Anah, Annice, Annis- హిబ్రూపదము, Grace sweet అనియర్థము. దీని ముద్దుపేరులు Nan, Nina, Nancy Nanny, Hannah అనునవి. Grace అని యర్థము.

Annabel, Annabella- ఇది Anna, Bella అనుపదములు కల్పిచేయబడిన పదము, Anna అన Grace అనియు, Bella అన Fair అనియు నర్థములు.

Antoinette, Antonetta, Antonia, Antonie, Antoinetta, Antonina, Antonica- లాటిన్పదము. Inestimable అని యర్థము. దీనం గల్గిన ముద్దుపేరు Netty, ఇది ఫ్రెంచిదేశమున వాడుక విస్తారముగ నున్నది.

Apollonia- గ్రీకుపదము, Apollo శబ్దమునకు స్త్రీవాచకపదము.

Arabella- లాటిన్పదము, Fair shrine అని యర్థము. దీనినుండి గల్గిన ముద్దుపేరులు Belle, Bella అనునవి.

Ardyn- కెల్టిక్కుపదము, High అనియర్థము.

Areta- గ్రీకుపదము, Virtuons rule అని యర్థము.

Arethusa- గ్రీకుపదము, Virtuous అని యర్థము (ఉచ్చారణ Arrythusa).

Ariana- గ్రీకుపదసంబంధము, Ariadne వంటిది.

Armyne- ట్యూటానిక్కుపదము, Public అని యర్థము.

Arnoldine- ట్యూటానిక్కుపదము, Eagle power అనియర్థము. Arnold స్త్రీపదము.

Artemise, Artemisia- గ్రీకు పదము, Apollo (గ్రీకుదైవము) యొక్క కేవల సోదరి పేరు.

Arthurine- కెల్టిక్కుపదము, High అని యర్థము. Arthur యొక్క స్త్రీవాచక పదము.

Audrey, Audry- ట్యూటానిక్కు పదము, Noble Threatener అని యర్థము.

Augusta, Augusteen, Augustina- లాటిన్పదము, Exalted అని యర్థము. Augustus యొక్క స్త్రీవాచకపదము. ఈపేరు చక్రవర్తులకును, కాంటర్బరీ మొదటి ఆర్చిబిషప్పునకు నుండెను. దీనినుండి గల్గిన ముద్దుపేరు Gussie అనునది.

Aurelia, Aurea, Aurelle, Aurelie- లాటిన్పదము, Golden అని యర్థము. Aurelius యొక్క స్త్రీవాచకపదము.

Aurora, Aurore- లాటిన్పదము, Roman Goddess of Dawn యొక్క పేరు.

Aveline- హిబ్రూపదము, Pleasant అని యర్థము.

Avice, Avicia, Avis- ట్యూటానిక్కు పదము, War refuge అని యర్థము.

Azalea- Temperance అని యర్థము. ఒక పుష్పమర్థము.

ఏంగిల్సు (కోణములు) Angles — రెండు రేఖలు కలియు తావున మూల సర్పడును. ఈమూలలు ౧. సమకోణము (Right angle).

తొంబది డిగ్రీలుగల సమకోణము.

౨. గురుకోణములు (Obtuse angles).

తొంబదికన్న నెక్కువ డిగ్రీలుగల గురుకోణము.

౩. లఘుకోణములు (Acute angles). అని త్రివిధము.

తొంబది డిగ్రీలకన్న తక్కువ డిగ్రీలుకల లఘుకోణము.

ఈ ఏంగిల్సు డిగ్రీలుగా విభజింపఁబడినవి. ఒక సమకోణము నందు తొంబది డిగ్రీలు చెప్పబడినవి. నాల్గు సమకోణములు కలసిన పరిపూర్తిగ సరిపోవును గాన 4 × 90=360 డిగ్రీలు ఒక వృత్తమని యందురు (Circle). అట్లు రెండు రేఖలు కలసిన కోణమునకు మూలముగానున్న కలయికస్థానము నకు వెర్టెక్సు (Vertex) అని పేరు. వెర్టెక్సునకు కోణమువైపున గాక, వెలుపలి వైపునకు రిఫ్లెక్సు (Reflex) లేక Re-entrant అని పేరు.


రెండు రేఖలు కలియు ప్రదేశము నకు వర్టెక్సు (Vertex) అని పేరు.

ఏంగ్యోస్పెర్మిస్ట్రీ (Angeospermistry) కొన్ని చెట్ల విత్తనములు. తొడుగు లేక సంచులలో జుట్టఁబడి యుండును. ఇందువలన నాబీజము రక్షితమై త్వరితముగఁ జెడిపోదు. అట్టిచెట్లకు Angeosperms అనిపేరు. ఇవి వానింగూర్చిన శాస్త్రము.

ఏంట్వర్పు పురము (Antwerp)— బెల్జియం దేశమునందు షెల్టు నదీతీరమందున్న పట్టణము. ఆదికాలమున నిది యొకరాక్షస నివాసమై యుండెననియు, ఆనదియం దేతెంచిన ప్రతియోడ కప్పము కడనుండియు నాతఁడు కప్పముంగొనును, ఈయనివారి చేతిందెగనరికి ఏటిలోఁబారవేయుచుండు వాఁడనియు, వానిని బ్రాబోయను బుద్ధిశాలి హతమొనర్చెననియు బలమగుప్రతీతి కలదు. డచ్చిభాషయందు వెర్పన్ (Werpen) అన పారవేయుటయని యర్థము. అచటి గ్రామమునకు Hand werpen (చేతిం బారవేయుట) యని పేరయ్యెనట. అదినానాఁటికి మారి ఏంట్వర్పు అయ్యెనట. ఆరాక్షసునిజంపిన బ్రాబోయొక్క విగ్రహము ఏంట్వర్పునందు కలదు. ఈపురమున ప్రసిద్ధమగు నొకదుర్గముకలదు. ౧౯౧౪-౧౮ సంవత్సరములలో జరిగిన ప్రపంచ యుద్ధమున నీదుర్గము జర్మనీసైనికులచే నాశన మొనర్పఁబడినది.

ఏంటిట్రేడువిండ్సు (Anti-Trade Winds)— భూమధ్యరేఖవైపున కీశాన్యదిశనుండియు, నైరుతిదిశనుండియు వీచుగాలులకు ట్రేడు విండ్సనిపేరు (చూడుఁడు). అవి భూమధ్యరేఖ స్థానమునకుం దగిలి యాకాశమున కెగసి తిరుగ తాము వచ్చినదెసకే మఱలి పైభాగమునందు వెనుకకు వీచును. ఈ సంగతి ఆ తావులందు క్రిందిగాలి ఒకదెసకు వీచుచుంటయు, ఆ తావు నందే ఆకాశమునందలి మేఘము దానికెదురుగా పర్విడుచుంటయు గాననగుచుండును.

ఈ ఏంటిట్రేడు విండ్సు గాలులు భూమధ్య రేఖనుండి నలువది డిగ్రీల దూరప్రదేశములందు ఆయాదిక్కుల భూమట్టము లేక సముద్రపునీటి మట్టములకుందిగి అటులనే వీవనారంభించును. అటుల నేలకుందిగిన తావులకు (౪౦ డిగ్రీల దూరప్రదేశము) అట్లాంటిక్కు మహాసముద్ర మున Horse Latitudes అని యందురు. మఱియు నట్టి ప్రదేశములు కర్కాటక మకర

రేఖల (ట్రోపిక్ ఆఫ్ కేన్సరు, ట్రోపిక్ ఆఫ్ కేప్రికారను) లనడుము నుండెడిని. (ట్రేడ్విండ్సు చూడుడు).

ఏంటి్ైక్లైను — సిన్క్లైను, ఏంటిక్లైను చూడుడు.

ఏంటిడేట్ - వాణిజ్యసంబంధ పరిభాషా పదము. Antedate. ఏరోజున కాగితమువ్రాయ బడినదో దానిపై నా తేదీ వ్రాయుట సహజపద్ధతి. అట్లుకాక వేఱుకారణమున నంతకు పూర్వపు వేఱుతేది వేయవలసి వచ్చినచో దానిని లిఖించుటకు Antedate అనెదరు.

ఏంటినోమియనిజమ్ (Antinomianism) — క్రైస్తవ మతమునందు, ప్రభుఁడగు ఏసుక్రీస్తు వలన శరణ్యముపొంది, ఆయనయందు నమ్మకము గల్గియుండుట వలననే రక్షణ గలుగుచుండగా నింక దేవుని నియమము (Law) యందు విధి కల్గియుండుట యనవసరమను సిద్ధాంతము.

ఏంటీపతీ (Antipathy)- ఫ్రెంచిమాటయగు Antipathie నుండి కల్గినవికారరూపము. జర్మను భాషయందు Anti = వ్యతిరేకపు, Pathos = తలంపు లేక అసూయత. కొన్ని జాతుల జంతువు లొకటి కొకటి జాతివిరోధము లగునట. నైసర్గికముగ మానవులందు గూడ కొన్ని లక్షణముల మధ్య విరోధభావము లక్షణమైయుండును. దానికి ఏంటిపతీ (Antipathy) అనిపేరు.

ఏంటిపోడ్సు (Antipodes) — (లాటిన్భాషయందు Ante=అవ్వలి,Podes = పాదములు). భూమియొక్క ఒక భాగమందలి యొకతావునకు అవ్వలనుండు (రెండవ) భాగమున తిన్నగానుండుతావు. దానికిదియు, దీనికదియు ఏంటిపోడ్సు అనఁబడును. అనఁగా నాయాతావుల నిలువంబడియుండువారల కొకరి పాదములు వేఱొకరి కవ్వలిదిశ నుండునని భావము.

ఏంటిమనీ (Antimony) — దీనిని Tartar Emetic అనియు నందురు. తొల్లి వె. పదునారవ శతాబ్దమున నుండిన బేసిల్ వెలెన్టైన్ (Basil Valentine) అను నొక రసాయనశాస్త్రవేత్త (Alchemist) ఒక క్రైస్తవసన్యాసి మఠిమొక సన్యాసికి నప్రయత్నపూర్వకముగ నీయౌషధము నొసంగి గుణము గాంచ నాశ్చర్యముగ దీని గుణమెంతింగెనట. నాఁడాదిగ తలవనితలంపుగ నప్రయత్నపూర్వకముగఁ జేసిన యొకపనివలన బాధనివారణకల్గు దానికీపేరు ప్రసంగములందు సామెతగా వాడుచున్నారు.

ఏంటి్ైసెక్లోన్ (Ante-Cyclone)— సైక్లోన్ (Cyclone) చూడుఁడు.

ఏంథ్రొపొలోజీ (Anthropology)- ఫ్రెంచిమాటయగు Anthropologie యొక్క వికారరూపము. Anthropos= మనుష్యుఁడు. logy=కళ. జర్మనురూపము. మానవునకు పూర్వపురూపము, ఉత్పత్తి, మార్పులు, అభివృద్ధి క్షీణతలు మొదలగు స్థితుల వివరించు కళ.

ఏంథోలోజీ (Anthology)— (ఫ్రెంచి మాట Anthologie యొక్క వికారము). Anthos = పూవు, Logia = కూర్పఁబడినది. పూవులవలె కూర్పఁబడినవని యర్థము. చక్కని కవిత్వనిచయమని తాత్పర్యము. దీనిం గూర్చిన శాస్త్రము. ఈకళ మృదుమధురకవిత్వముం గూర్చినదిగాని ఛందస్సు (Prosody) మాత్రము గాదు.

ఏకచక్రపురము మహాభారతము, ఆదిపర్వమున ఏకచక్రము బకాసురునిదిగ, జెప్పఁ

బడినది. ఇచటనుండువారలను ఒక్కరొక్కరి నా బకాసురుఁడు భక్షించువాఁడట. క॥ బకుఁడేకచక్ర పురమున। బ్రకటితముగ నొక్కనొకని భక్షించు తరి। న్నొక్కరైననూరువిడువరు। సుకరమె?యాజన్మ భూమి సుఖమెట్టిదియో॥ అని లోకోక్తిగా వాడుచున్నారు. పాండవులు లాక్షాగృహ దహన మున చావుఁదప్పించుకొని వెడలి కుంతీదేవితో గూడ బ్రాహ్మణ వేషధారులై కొంతకాలమిఁట వసించుతరి బకాసురుఁడు భీమునిచేఁ జంపఁబడియె నని చెప్పఁబడినది. ఎటావాపురమునకు నైఋతి దిశగా పదునారు మైళ్లదూరముననున్న చక్ర న్నగర్ అను గ్రామము ఏకచక్రపురమని ఫ్యూరర్ (Dr. Fuhrer) పండితుఁడు పోల్చెను. ఇదియె పెక్కండ్ర యభిప్రాయమై యున్నది.

ఏకచక్రుఁడు — దానవుఁడు - తండ్రి కస్యపమహర్షి. తల్లి దనువు; దక్షప్రజాపతి కుమార్తె.

ఏకత గోత్రము— విష్ణువృద్ధ ఉపగణము చూడుఁడు.

ఏకతాళము— ఇంద్రైదు జాతులుకలవు. జాతి (లయ) ప్రాణము చూడుఁడు. తాళములు చూడుఁడు.

ఏకత్రింశన్మహర్షులు - మహర్షులు చూడుఁడు.

ఏకదేశ వికృత మనన్యవ దితి న్యాయము — ఒక దాని నొక భాగమున మార్పు గల్గించితిమేని, అంతటితో నది మారి వేఱొకటిగ నైన నదివీలుకాదని భావము.

ఏకపాద వృక్షాసనము — యోగ శాస్త్రమునఁ జెప్పఁబడిన ఆసనములలో నొకటి. వృక్షాసనము నందువలెనె రెండు అఱచేతులు భూమికానించి అఱచేతులమీఁద శిరస్సు నానించి శరీరమును ఆకాశమువంక పైకి నిలువంబెట్టి ఒక కాలును పైకి నిలువంబెట్టి రెండవ పాదమును గజ్జయందుంచునట్లు ముడచుట ఏకపాద వృక్షా సన మనంబడును.

ఏక మనుసంధిత్సతో అపరం ప్రచ్యవతేతి న్యాయము - ఒకవస్తువుకై వెతకికొను (ప్రయత్నించు) చు వేఱొక వస్తువును బారవైచుకొనుట (గోల్పోవుట)కీ న్యాయమును వాడుచుందురు.

ఏకలవ్యుఁడు— బోయకులజుఁడు. ధను ర్విద్యాభ్యాసమునకై ద్రోణాచార్యుల కడకేగి యర్థింప నాతఁ డుపదేశింప నిరాకరించు కతన, మట్టితో ద్రోణాచార్యునిఁబోలిన యొకవిగ్రహముఁ జేసి, దానిం బూజించుచు గురువుగ భావించి, దానికడ తానే విలువిద్యాభ్యాస మొనర్చి విలు విద్యాపారంగతుఁడైన వాఁడు. భారతయుద్ధమునకు ముందే శ్రీకృష్ణునిచే నిహతుఁడైన వాఁడు.

ఏకలుఁడు - తండ్రిపేరు దేవశ్రవసుఁడు. పెద్దతండ్రి వసుదేవుఁడు. యదువంశ క్షత్రియుఁడు. ఈతఁడు నిషాదులచేఁజంపఁబడెనని చెప్పఁబడినది.

ఏకవింశతి మహాదోషములు — (ముహూర్త దోషములు) జ్యోతిశ్శాస్త్రమున ముహూర్తభాగమునందు వివాహాది శుభకార్య ముల ముహూర్తములకుండరాని ఇరువదియొక మహాదోషములు.

౧. పంచాంగశుద్ధిదోషము- తిథివారనక్షత్ర యోగకరణము లర్హములైనవి గాకపోవుట కీదోషము చెప్పఁబడెను.

౨. సంక్రాంత్యహస్సుదోషము- సూర్యసంక్ర మణప్రవేశమునకు పూర్వాపరములయందు పదు నారు ఘటికల పదునేను విఘటికలు శుభకార్య ముల కనర్హకాలము (దినకృత్సంక్రాంతి).

3. పాపషడ్వర్గ దోషము - (షడ్వర్గ చూడుఁడు). శుభకార్య ముహూర్తములు షడ్వర్గములలోని భాగములలో దేనియందుపడునో, ఆ తావు శుభగ్రహాధిపతిదై శుభస్థానమై యుండవలయునని భావము. ఈ సందర్భమున రవి, కుజ, రాహు, శని, కేతువులు పాప (క్రూర) గ్రహములనియు; చంద్ర, గురు, బుధ, శుక్రులు సౌమ్య (శుభ) గ్రహములనియు నెఱుఁగునది.

౪. కునవాంశదోషము- (షడ్వర్గ, వర్గోత్తమాంశ, పుష్కరాంశ చూడుఁడు). నవాంశ దోషయుక్తము కారాదు.

౫. అష్టమకుజదోషము - దీనిని కుజాష్టమ దోషమనియు నందురు. శుభకార్యలగ్నమున కష్టమస్థానమున కుజుడుండరాదని, ఉండినకీడనియు భావము.

౬. భృగుషట్కదోషము - శుభకార్యలగ్నమున కారవస్థానమున శుక్రుఁడుండరాదనియు, ఉండిన కీడనియుఁ జెప్పఁబడినది.

౭. కర్తరిదోషము - ఒక పాపగ్రహము లగ్నమునకు పండ్రెండవస్థానమున వక్రింపక యుండుటయు, రెండవపాపగ్రహము లగ్నమునకు రెండవస్థానమున వక్రించియుండుటయు సంభవించి, ఆ రెండు క్రూరగ్రహముల నడుమను లగ్నముండుట కర్తరిదోషమనియు, ఇది మృత్యుప్రదమనియుఁ జెప్పఁబడినది. మఱియు రెండు క్రూరగ్రహములనడుమ చంద్రుఁడుండెనేని యది కర్తరిదోషమందురు.

౮. లగ్నాష్టమి లేక అష్టమలగ్నదోషము - జన్మలగ్నమునకుఁ గాని, చంద్రలగ్నమునకుఁ (చంద్రుడుండుస్థానము) గాని, ఎనిమిదవస్థానము శుభకార్య ముహూర్తలగ్నము కారాదు. ఇందెన్ని శుభలక్షణము లమరినను దోషమని చెప్పఁబడినది. లగ్నాధిపతి లగ్నమందుండిన మృత్యుప్రదమగునంతటి దోషమనియుఁ జెప్పఁబడినది.

౯. అష్టమచంద్రదోషము- దీనినిచంద్రాష్టమ దోషమనియు నందురు. చంద్రుఁడు జన్మరాశి ఎన్మిదవరాసిఁబొందిన నిత్యదరిద్రప్రదమనియు, జన్మద్వాదశరాశియు, స్వజన్మలగ్నమును అశుభకరమనియుఁ జెప్పంబడినది.

౧౦. షడష్టరిఃఫ చంద్రదోషము - చంద్రుఁడు వివాహాది శుభకార్య ముహూర్తములందు ఆరవయింట, ఎన్మిదవయింట, పండ్రెండవయింట నుండరాదు. అదిమృత్యుప్రదమని చెప్పఁబడినది.

౧౧. చంద్రసగ్రహదోషము - చంద్రుఁడు ఏ గ్రహముతోను కూడియుండు లగ్నము తగదు. అది శుభగ్రహ యుక్తమైనను దోషమేయని చెప్పఁబడినది.

౧౨. వారజనిత దుర్ముహూర్త దోషము- రెండుఘటికల కొకముహూర్తము చొప్పున ౧. రుద్రము, ౨. ఉరగము, 3. మిత్రము, ౪. పిత్రియము, ౫. వసువు, ౬. వారము, ౭. విశ్వదేవము, ౮. విధి, ౯. బ్రహ్మ, ౧౦. ఇంద్రము, ౧౧. ఇంద్రాగ్ని, ౧౨. దైత్యము, ౧3. వరుణము, ౧౪. అర్యమము, ౧౫. భగముహూర్తము, ౧౬. ఈశ్వరము, ౧౭. అజచరణము, ౧౮. అహిర్బుధ్న్యము, ౧౯. పూషము, ౨౦ అసత్యము, ౨౧. అంతకము, ౨౨. వహ్ని, ౨3. ధాత, ౨౪. శశి, ౨౫. ఆదిత్యము, ౨౬. జీవము, ౨౭. అచ్యుతము ౨౮. అర్కము, ౨౯. త్వష్ట, 3౦. సమీరణము.

ఇందు రుద్ర, ఉరగ, పిత్రియ, ఇంద్రాగ్ని, దైత్య, భగముహూర్త, ఈశ్వర, అజచరణ, యమ, అగ్ని ముహూర్తములు దుర్ముహూర్తములు; తక్కినవి శ్రేయస్కరము లగు సుముహూర్తములు. మఱియు నాదివారమున అర్యమముహూర్తమును, సోమవారమున బ్రహ్మ, దైత్య ముహూర్తములును, మంగళవారమున

పిత్రియ, వహ్ని ముహూర్తములును, బుధవారమున విధి యనంబడు ముహూర్తమును, గురువారమున దైత్య. వార ముహూర్తములును, శుక్రవారమున బ్రహ్మ, పిత్రియ ముహూర్తములును, శనివారమున రుద్ర, ఉరగ ముహూర్తములును కేవల దోషకరములని చెప్పఁబడినది.

౧3. ఖర్జూరస్థ నవమాంఘ్రిభము- దీనిని సర్వసాధారణముగ ఖర్జూరిక సమాంఘ్రి దోషమనుచున్నారు. ఖర్జూరపత్రముం బోలిన చక్రమువ్రాసి తెలియఁదగినది. కాలామృతముం జూడవలెను.

౧౪. గ్రహణదోషము- సూర్యచంద్ర గ్రహణములు సంభవించినతరి గ్రస్తోదయమైనను, గ్రస్తాస్తమయమైనను, అర్ధ గ్రహణములు పూర్వపరముల మూడేసిదినములును, పూర్ణ గ్రహణముల పూర్వపరముల నేడేసిదినములును శుభకార్యములు తగవు. ఇంకను అర్ధగ్రహణ నక్షత్రము పిదప మూడునెలలదనుకను, పూర్ణ గ్రహణనక్షత్రముపిదప నారుమాసములదనుకను శుభకార్యముల కనర్హమని చెప్పఁబడినది.

౧౫. ఉత్పాతభ దోషము- భూకంపము, ధూమకేతుదర్శనము, సూర్యచంద్రగ్రహణములు ఘని భావము. ఇవి పూర్వ పరముల నేడేసి దినములును శుభకార్యముల కనర్హములుగ నొనర్చెడినని చెప్పఁబడినది.

౧౬. క్రూరయుక్తధిష్ణ్యదోషము- పాపగ్రహములున్న నక్షత్రమునకు జ్వలితమనియు, దాని వెన్కనున్న నక్షత్రమునకు భస్మమనియు, దానికి ముందుగనున్న నక్షత్రమునకు ధూమితమనియుం బేర్లు. ఇవి మృత్యుప్రదములనియు, శుభకార్యములకుం దగనివనియు చెప్పఁబడినవి.

౧౭. పాపగ్రహావిద్ధము, లేక అశుభవిద్ధ దోషము- దీనిని పంచశిలాకచక్రము రచించి తెలియవలయును.

౧౮. విషయుతలగ్న దోషము, లేక విషనాడీ దోషము- నక్షత్రత్యాజ్యఘటికలచే విషయుతమైనరాసులందు శుభకార్యము లొనర్పరాదని (లగ్నమునకు వర్జము తగిలినచో) చెప్పఁబడినది.

౧౯. లగ్నాంతదోషము- ముహూర్తలగ్నముగాని, దాని నవాంశగాని క్రూరగ్రహయుతమును క్రూరగ్రహములచే చూడఁబడినదియు కారాదని చెప్పఁబడినది.

౨౦. గండాంత దోషము- ఆశ్లేష జ్యేష్ఠ రేవతీ నక్షత్రములందలి కడపటినాల్గు విఘడియలును; అశ్వని, మఖ మూలనక్షత్రము నందలి ప్రారంభము లందలి నాల్గు ఘడియలును నక్షత్రగండాంతము లనఁబడును. కర్కటక, వృశ్చిక మీనరాసులందలి కడపటి యరఘడియలును, మేష, సింహ, దనస్సు రాసుల ప్రారంభము లందలి అరగడియలును రాశిగండాంత కాలము లనఁబడును.

నంద తిథుల ప్రారంభపు రెండు ఘటికల, పదిహేను విఘటికల కాలములును, పూర్ణతిథుల కడపటి రెండు ఘటికల కాలమును తిథిగండాంత కాలములనఁబడును. ఈ గండాంత కాలములందు శుభకార్యములు తగవని చెప్పఁబడినది.

౨౧. వ్యతీపాత వైధృతి దోషము- ఇవి శుభకార్యములకు కేవలము అనర్హములని చెప్పఁబడినది. దోషములు చూడుఁడు.

ఏకవింశద్యవతారములు - ౧. బ్రహ్మ, ౨. యజ్ఞవరాహ, 3. నారద, ౪. నరనారాయణ, ౫. కపిల, ౬. దత్తాత్రేయ, ౭. సుయజ్ఞ, ౮. ఋషభ, ౯. పృథుచక్రవర్తి, ౧౦. మత్స్య, ౧౧. కూర్మ, ౧౨. ధన్వంతరి, ౧3. మోహిని, ౧౪. నృసింహ, ౧౫. వామన, ౧౬. పరశురామ, ౧౭. వ్యాస, ౧౮. శ్రీరామ, ౧౯. బలరామ, ౨౦. శ్రీకృష్ణ, ౨౧. బౌద్ధావతారములు విష్ణుదేవుని ఏకవింశద్యవతారములని చెప్పంబడినది.

ఏకవింశన్మహాదీక్షలు - మహాదీక్షలు చూడుఁడు.

ఏకవృత్తగతఫలద్వయన్యాయము- ఒక తొడిమయందే రెండు పండ్లుండుట కర్థము. ఒక ప్రయత్నముతో రెండు ఫలితముల నందుటకు గాని, రెండర్థము లిచ్చునటుల నొకమాటను ప్రయోగించుటకుఁగాని, ఈన్యాయమును వాడు చుందురు. కొంచ మెచ్చు తక్కువగ "ఏక క్రియాద్వ్యర్థకరీ బభూవ" అను అర్థమీయ నీ న్యాయము నుపయోగించు చున్నారు.

ఏకశిలానగరము- దీనికి ఓరుగల్లు (ఒకే కొండ) అనియుం బేరుండెనట. ఒరుగల్లు ఓరుగల్లు గను ఇప్పుడు వరంగల్‌గను మారి నైజాం రాజ్యమున నొక శుభ ప్రధాన నగరమై వర్తకస్థానమై యున్న పురము. ఈమధ్యకాలమున ఏకశిలానగరము కడప మండలములోని ఒంటిమిట్ట యనఁబడు పురమనియు, ఆకొండపై నున్న శ్రీరామాలయము నందే భాగవతము రచించిన బమ్మెర పోతరాజు దానికృతి నర్పించిన భక్తుఁడనియు, ఆతఁడు ఒంటిమిట్టనివాసియె యనియు, కొందఱు తలఁచుచుండిరి; కాని, యది సరికాదనియు, దేవాలయము నవీనప్రతిష్ఠితమనియు, ఇప్పటి వరంగల్లు ఏకశిలానగరమనియు, పోల్పఁబడినది.

ఇట శంభులింగస్వామి ఆలయము వరంగల్లు కోటలోనున్నది. పురముంజుట్టి రెండు, మూడు కోటలుండిన యానవాళ్లు కలవు. గొప్ప గొప్ప కందకములు కలవు. ఓరుగల్లు తొల్లింట తెలింగానా యనఁబడిన త్రిలింగ దేశమున ప్రధాన నగరమై, ప్రతాపరుద్ర మహారాజు మొదలగు కాకతీయవంశ నృపతులకు రాజధానియై యుండినది. ఇట నప్రతిష్ఠతమగు బ్రహ్మదేవుని యాలయము కలదు. ఇచటికి కతిపయ దూరమున నాకే అన్నుమకుందపురము కలదు. అది యిక్కాలమున హనుమకొండగ మారియున్నది. అందు గొప్ప శివలింగమును, దేవస్థానమును పాడై వదలివేయఁబడియున్నవి. ఈప్రాంతమున నేగల బమ్మెర బమ్మెర పోతరాజుకవికి జన్మభూమి.

వేర్వేఱు కాలములం దీపురమునకో లేక వేఱు పట్టణభాగములకో (సరిగా తెలియదు) వరంగల్లు, ఓరుగల్లు, చోడగంగపురము, అనుముకుందపట్టణము, కోరుంకోలపురము, అక్షలింగ నగరము, వేనాకటకములను పేర్లుండెనట. (తెలింగానదేశము చూడుఁడు).

ఏకసంబంధిదర్శనే ౨ న్యసంబంధిస్మరణ మితిన్యాయము — ఒక దానిం జూచిన తత్సంబంధమగునది వేఱొకటి జ్ఞాపకమునకు వచ్చునని భావము. దీనిని ఏకసంబంధిజ్ఞాన న్యాయమనియు నందురు.

ఏకాకినీప్రతిజ్ఞా హి ప్రతిజ్ఞాతం నసాధయేదితి న్యాయము — ఒట్టి ఒప్పుదల. ఒప్పుకొనినసంగతికి ఋజువుపర్చఁబడిన స్థితిం గల్పింపనేరదని భావము. ఇతర పరిస్థితులు కూడ ఋజువుకావలయునని దీని తాత్పర్యము.

ఏకాదశపితృలు – పితరులు చూడుఁడు.

ఏకాదశ వైరాగ్యములు – వైరాగ్యములు చూడుఁడు.

ఏకాదశి తిథి - ప్రతి మాసమునను ఉభయ పక్షములందలి పదు నొకండవ దినము నేకాదశి తిథి యందురు. దీనిని ద్వైతులు హరివాసరమని చెప్పుకొనెదరు. సర్వసాధారణముగ నేకాదశి తిథులన్నియు పర్వములుగ నెంచఁబడుచు విష్ణుభక్తికల వారిచే నుపవసింపఁబడుచున్నవి. రామానుజీయ శ్రీవైష్ణవులును ద్వైతులగు మధ్వవైష్ణవులును మతావేశపరత్వమున ఏకాదశియందుపవసించుటయె ప్రధానముగ నెంచి, పితృకార్యములను సైతమునిలిపి మఱునాఁడు

జరిపించెదరు. ఇంక వేత్త్వేఱు నామములచేఁ దనరు వేత్త్వేఱు మాసములందలి ఏకాదశులం గూర్చి ఆయా తావులందుఁ గాననగును. (పండుగలు చూడుఁడు).

ఏకాదశులు —

౧. ఆషాఢ శు ౧౧ ప్రథమైకాదశి, శయనైకాదశి (విష్ణుదేవుని నిద్ర ప్రారంభము).
౨. ఆషాఢ బ ౧౧ చాతుర్మాస్య ఏకాదశి.
౩. శ్రావణ శు ౧౧ ,,
౪. శ్రావణ బ ౧౧ ,,
౫. భాద్రపద శు ౧౧ ,,
౬. భాద్రపద బ ౧౧ ,,
౭. ఆశ్వీజ శు ౧౧ ,,
౮. ఆశ్వీజ బ ౧౧ ,,
౯. కార్తీక శు ౧౧ ,, కడపటి ఏకాదశి, ఉద్ధానైకాదశి(విష్ణుమూర్తి నిద్ర లేచును).
౧౦. కార్తీక బ ౧౧ చాతుర్మాస్య ఏకాదశి.
౧౧. పుష్య శు ౧౧ వైకుంఠైకాదశి, ముక్కోటి ఏకాదశి. శ్రీరంగమున వైకుంఠద్వారము తెఱతురు. వైకుంఠమున ద్వారములన్నియుం దెఱతురట. ముక్కోటిదేవతలు శ్రీరంగమున కేగుదురని చెప్పఁబడినది.

ఏకామసిద్ధం పరిహారతో ద్వితీయాపథ్య తేత్రిన్యాయము — హేత్వాభాసము మిథ్యయునగు నొక భ్రమను వదలుసరికి వేఱొకభ్రమ సిద్ధమైనటుల నని భావము. ఒక భ్రమనుండి తెల్విగోని, వేఱొకభ్రమలోఁ దగుల్కొనుట కీన్యాయము వర్తించును.

ఏకామ్రకాననము లేక వనము- ఇది ఉత్కళదేశమునందలి భువనేశ్వరారణ్యము. దీనిగుండా గంధవతీనది ప్రవహించెడిని. బ్రహ్మపురాణము ౪౦ యందు దీని ప్రశంస కలదు. భువనేశ్వరము, ఉత్కళదేశము చూడుఁడు.

ఏకాలుజారినా శరీరమునకేబాధ- ఆంధ్రలోకోక్తి.

ఏకోహిదోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః — గుణములు అధికముగా నున్నప్పుడు ఒకదోషము పాటింపఁబడఁ జనదు. చంద్రునియందనేక గుణములుండియు నొక మచ్చయుండిన లెక్కఁజేయరు. ఇది అలంకారశాస్త్ర సంబంధమగు సంస్కృత లోకోక్తి.

ఏక్చుఅరీ — (వాణిజ్య పరిభాషాపదము) Actuary- ఇన్సూరెన్సు, ఎస్యూరెన్సు, బ్యాంకివ్యాపారము, ట్రస్టు మున్నగువానిం జక్కగ నెఱిఁగినవాని పేరు.

ఏక్టాఫ్‌గాడ్ — వాణిజ్య పరిభాషా పదము. Act of God- ఇట్టిఆపద సంభవించునని ఎవ్వరికిం దెలియరాని, ఓడబద్దలై నష్టమువచ్చుట, తుపాను, భూకంపము మొదలగువాటివలన గల్గిన నష్టముకు Act of God అనియెదరు. అట్టి నష్టములంగూర్చి మొదట సమాఖ్యయందు ఏర్పాటు చేయఁబడకపోయినచో Act of God పద్ధతిక్రింద నన్యథా జరగవలసియుండును.

ఏక్టినో మీటర్ (Actino meter)- సూర్యకిరణములందలి Chemical properties ను, ఉష్ణశక్తిని (Direct heating power) కొలచు యంత్రము. దీనిని క్రీ. శ. ౧౮౨౫ వ సంవత్సరమున సర్ జాన్ హెర్స్చెల్ (Sir John Herschel) అను పరిశీలకుఁడు కనిపెట్టెనట. దీనితో Actinograph అను యంత్రమును గూడ వాడుచున్నారు. అది Variations in power of Solar rays తెలుపును.

ఏక్టినోలైట్ (Actinolite) — ఇది యొక జాతిరాయి. దీనిని Lithos stone అనియు ననుటకలదు. దీనిని ఆంగ్లరసాయనవేత్తలు

Natural silicate of calcium, magnesium and iron అని యందురు. ఇందు అల్యూమినా యుండదనియు పోల్చఁబడినది. ఆకుపచ్చ రంగుగనుండి Monoclinic amphiboles తెగ రాయిగఁ జెప్పఁబడినది.

ఏక్టివ్ బాండు — (వాణిజ్యపరిభాషాపదము) — Active Bond- పత్రము పుట్టిన (Issue) తేది మొదలు ఒక నిష్కర్షయగు వడ్డీతో తీర్మానము (అంతయు నొకేసారిగ) కాగల అప్పు పత్రములు. ఇందు ప్రోమిసరీనోట్లు (Pronotes) కూడ చేరును.

ఏక్సిస్ (Axis) — జ్యామిత్రీ శాస్త్రమున ఏదేని యొకరూపమును సరియైన ఒకేపోలిక గల్గునటుల రెండుగ భాగించెడిగీతకు ఏక్సిస్ అని పేరు.

ఉదాహరణము:-



Axis- భూమి తనకుతానై గిరగిరఁదిరుగుచు సూర్యునిం జుట్టి వచ్చుచుండును. తనకుదాగిరగిర దిరుగుతరి వంకరలుగాఁ దిరుగక భూమిగుండా ఉత్తరదక్షిణముల కొక రేఖను భావింతుమేని ఆరేఖనువీడక దానినంటియె బొంగరమువలె తిరుగు విధానముగలది. భూమిగుండా ఉత్తర దక్షిణములకు భావింపఁబడిన ఆరేఖకు ఏక్సిస్ అనిపేరు. దాని యొక్క ఉత్తరపుకొనకు ఉత్తర ధృవమనియు (North Pole), దక్షిణపుకొనకు దక్షిణధృవమనియు (South Pole) పేర్లు. ఇవి సాధారణముగ భూమియొక్క ఉత్తర, దక్షిణ ప్రదేశములు. కడభాగములని గ్రహింపఁబడుచుండును. ఈధృవములకు తిన్నగా నొక నక్షత్రముండును. అది తిరుగక సూర్యునివలె స్థిరముగ నిలచియుంటయు, ధృవములు దానివైపె సరిగానుంటయు నానక్షత్రమునకు Pole Star (ధృవ నక్షత్రము) అనియెదరు.

ఏక్సెప్టెన్సు- (వాణిజ్యపరిభాషాపదము). Acceptance. అంగీకరించుట యని యర్థము. చూడఁగనే సొమ్ము చెల్లించు హుండీ ఎవరిపైఁ గలదో ఆతనికి దానిం జూపగనె దాని నంగీకరించినట్లు సంతకముచేసి, ఏ బాంకినుండి ఆసొమ్ము చెల్లింపఁ బడునో ఆబాంకిపేరును వివరించును. ఇకను వాయిదా హుండి అయినచో, దానిం జూచి అంగీకరించినటుల సంతక మొనరించును. ఇట్టివానికి ఏక్సెప్టెన్సు అనెదరు. ఇది మూడు లేక నాలుగు తెఱంగులుగ నున్నది.

౧. Acceptance General - జనరల్ ఎక్సెప్టెన్సు. తొలుత హుండీపై నిర్ణీతమగు షరతులమేర నంగీకరించుట.

౨. Acceptance Special - హుండీ మొత్తముయొక్క కొంతభాగమునే ఈయ నంగీకరించి తక్కినదాని నీయ నిరాకరించుచు, కారణములను వివరించుట లేక హుండీలో వివరింపఁబడిన కారణముల నిరాకరించియు వేఱు కారణములను వివరించి అందు కొఱకుగాను తానంగీకరించిన మొత్తము నీయ నంగీకరించుట. దీనినే Acceptance qualified అనియు ననెదరు.

3. Acceptance of Honour - హుండీ ఎవ్వరిపైకి వచ్చినదో అతడు చెల్లింపఁజాలకుండిన తరి నతని పేరుప్రతిష్ఠలుపాడై హీనత గలుగకుండునటుల మఱియొక రా హుండీ చెల్లింప సమకట్టి నంగీకరించుట.

౪. Acceptance of Surity - దీనిని సర్వసాధారణముగ నందఱును 'Accommodation Bill' అనెదరు.

ఎవ్వరిపై హుండీవ్రాయబడవలయునో అతఁడు తగు ధనవంతుఁ డను పేరు ప్రతిష్ఠలు చాలక, దానిం గొన వర్తకులు వెరచినచో నా హుండీ నొక ప్రసిద్ధుఁ డగు పెద్ద వర్తకునిపైకివ్రాసి యాతనిచే సంగీకరింపఁజేసి, అసలు మనుష్యుఁడు (చెల్లించవలసినవాడు) చెల్లించునటుల, పంపబడునట్లు ఏర్పాటుచేయుట. ఈహుండీనే Bill of Accommodation అనియెదరు. ఇట్లంగీకరించెడి మధ్యవర్తియగు పెద్ద వర్తకుఁడు తాను హామీనిచ్చినవాఁ డగుచున్నాఁడని ఎఱుఁగునది.

ఏగనీ కాలమ్ (Agony Column) – ప్రసిద్ధవార్తాపత్రికలందుఁదప్పిపోయినవారింగూర్చి విలపించుచు భోగట్టాచేయు సంగతులు ముద్రింపఁబడుచుండు తావున కీపేరు వాడుచుందురు. ఈ వాడుక వార్తాపత్రికలందు సుప్రసిద్ధము.

ఏగాలికా తెరచాపపడవయందెత్తగలవాఁడే – (అనగా గడుసువాడని భావము) ఆంధ్ర లోకో.

ఏగ్నోస్టిసిజమ్ (Agnosticism)-తనకు (అనగా మానవ శరీరమునకు) స్పష్టముగఁ గానరానివన్నియు కల్లలేగాని నిజమని నమ్మని సిద్ధాంతము. ఈశకళను క్రీ. వె. ౧౮౬౯ హాక్స్లీ పండితుఁడు కనిపెట్టి స్థాపించెను. ఇదియె ఆయనమతమునై యుండెను. ఈమత ధర్మమునదేవుఁడు కలఁడని గాని లేఁడనిగాని స్పష్టముగ ననవీలు లేదట.

ఏచ్చూరిసింగనమంత్రి – ఆంధ్రకవులలో మధ్యకవిగఁ బరిగణింప బడిన వాఁడు. భాగవతములోని షష్ఠస్కంధమును తెనుగుపద్యములుగ రచించెనట. ఈతఁడు ఎఱ్ఱాప్రగ్గడవంశపు జ్ఞాతియేమోనని సంశయము కలదు. భాగవత రచన కాలమందేయుండిన వాఁడుగఁ దోచును గాని నిదర్శనములు లేవు.

ఏజ్ ఆఫ్ మూన్ (Age of Moon)- అమావాస్యనుండి గడచిన దినముల చంద్రుని Age అనంబడునని ఖగోళ (ఎస్ట్రానొమీ) శాస్త్రమున చెప్పంబడినది. సూర్యునుండి ౩౬౦ డిగ్రీలు $29\frac{1}{2}$ రోజులలో నడచుంగాన దినమునకు $12\frac{1}{5}$ డిగ్రీలగును అనగా గంటకు 30' ($\frac{1}{2}$ డిగ్రీ) మినిట్లయ్యెడిని.

ఏటిబండుమట్టి (Alluvium) — నదులు పర్వతములనుండి తమ జలప్రవాహము నందుఁ గరఁగించుచు సముద్రతీరములకుఁ దెచ్చెడి బండ్రుమట్టికి నాంగ్లభాషయందు అల్యూవియమ్ (Alluvium) అని యందురు. నదుల మధ్య భాగములందు వడి యధికముగను, ప్రక్కలందుఁ దక్కువగ నుండునుగాన నట నీబండుమట్టి క్రిందికి దిగి, అటనుండి గడ్డి మొక్కలు మొదలగు వాటికిం జిక్కుకొనుచు పొరలు పొరలుగ నేర్పడ మొదలిడును. వరదలు ఎత్తగు ప్రదేశములందు గూడ నీబండుమట్టి పొరలం జేర్పఁజాలును. ఇట్లేర్పడిన ప్రదేశములకు లంకభూములందురు. ఇంకను కొంత బండుమట్టి ప్రవాహముతోఁ గొట్టుకొనిపోయి నదీముఖద్వారమున సముద్రపు పోటుపాటులవలన ప్రక్కలకు నెట్టంబడుచు గొప్ప గొప్ప లంకభూములను విరివిగఁ బెంచును. గంగానది, బ్రహ్మపుత్రానది మొదలుగాఁ గల గొప్ప నదీముఖద్వారములం దేర్పడిన గొప్పలంక ప్రదేశములకు, ద్వీపముల (Delta lands and islands) కిదియె కారణము. నదుల వెల్లువ జలముల బండుచే మెరకలయి ఫలవంతములుగ నేర్పడిన పల్లపు భూములను River valleys అని వాడుచున్నారు. పొలములకుఁ గాల్వల గుండా కొంపోయిన జలముల గుండా వరదల కాలమునం జేరిన బండుమట్టిపొరలా పొలముల నధిక సారవంతములుగఁ జేయుచుండుట నెల్ల తెఱింగినదే.

ఏటికవ్వలి ముత్యాలు తాటికాయ లంతేసి — నమ్మరాని డంబపుమాటలగూర్చి దీనిని వాడుదురు. ఆంధ్రలోకోక్తి.

ఏడమ్ అండ్ ఈవ్ (Adam and Eve)- ఆదము, ఈవు లాదిమ దంపతులుగ క్రైస్తవ, మహమ్మదీయ గ్రంథములందుం జెప్పం బడినది. మహమ్మదీయు లీయనను మొదటి ప్రవక్తగం జెప్పిరి. రెండవవారగు క్రైస్తలీవు దంపతు లాదిని సృష్టింపంబడి ఈడెన్ తోటయం దుంచం బడిరనియు, వారిసంతతివారే నరులనియుననెదరు.

బైబిలు మొదటి నిబంధన, జెనిసిస్ ప్రథమాధ్యాయమున సృష్ట్యాది యారవ దివసమున దేవుండు తన యాకారముననే మనుజుని సృజించెననియు స్త్రీనికూడ నట్లె సృజించెననియు రెండవ యాధ్యాయమున భూమియందలి బుగ్గితో మనుష్యులను రచించి నాసికరంధ్రముల గుండా ప్రాణమునులోని కూద వారు జీవించిరనియుం జెప్పం బడినది. ఇందువలన దేవుండు వీరికి నిమిత్తకారణమని తేలుచున్నది. ఏది ఎట్లైనను ఆదము ముందు సృజింపంబడిన తర్వాత ఈవు సృజింపం బడినదట. ఆయాదిమ దంపతులు ఈడెన్ తోటయందుంచం బడిరట. వారు దేవునిచే వలదని వారింపబడియు వినక జ్ఞానవృక్షము (Tree of Knowledge) పండ్లనుదిన దేవుండు కుపితుండై వారినాతోటనుండి వెడలనంపెను. దీనిపై ననేక విమర్శనలు బయలుదేరినవిగాని వానిని వదలి యవ్వలి కథనముకుంజనెదము. ఆదము మహాత్ముండెట్లో ఈవు నెడబాసి భార్యావియోగ దుఃఖాక్రాంత చేతస్కుండై తిరిగి తిరిగి, భరత భూమియొక్క దక్షిణసీమల నడచి అటనుండి శ్రీరామసేతువుగుండా సింహళ ద్వీపమునకరుగ నామహాత్మునుండియె యామార్గమునందలి సముద్రపు టిసుకగట్టు ఆదమ్సు బ్రిడ్జిగా పేరంద నోపును.

సింహళమున శ్రీపాదగిరిగా నీకాలమున పేరందిన పర్వతశిఖరమున నొక శిలపై నొంటి కాలున నిలువంబడి ధ్యాననిష్ఠాగరిష్ఠుండై కొంత కాలముండెననియు, నాతనినుండి యాశిఖరమునకు ఏడము శిఖరము (Adam's Peak) అని పేరయ్యెనందురు. పిదప యెహోవా కృపచే ఆదమ్ మహాత్ముండటనుండి వెదుకకు మఱలి అరేబియాదేశపు మక్కానగరమున కవ్వలనున్న అరఫాత్ పర్వతమున తన ఇల్లాలగు ఈవుంగలసి యామెంగైకొనిచనెనట. వారికుమాళ్లగు ఆబెల్ కాబెలు లన్యోన్యముకలహించి మృతినంది రామేశ్వరము రెయిల్వేస్టేషను కెదుట నొక తాటి తోటలో సమాధిచేయంబడిరట. వారి పొడవగు గోరీల నటంజూపుచున్నారు. ఈవు సమాధి పాలస్థాన (Palestine) దేశమునందుం జూపుచున్నారు.

ఏడమ్సుపీక్ - శ్రీపాదశిఖరము (Adam's Peak) — బౌద్ధగ్రంథములందు సామంతకూటశిఖరమని చెప్పంబడినది. సింహళ ద్వీపమునందున్న పర్వతశిఖరము దీని శిఖరమున నొక చిన్న యింటియం దొక మనుష్యపాదముం బోలిన యానవాలు రాతియందు చెక్కబడినది. అది బౌద్ధుల స్వాధీనమం దున్నది. కొలంబో పట్టణమునుండి ౭౭ మైళ్ల దూరము.

ఇది ఆదమ్‌తపం బొనర్చుతరి, ఏకపాదముపై నిలువంబడిన యానవాలని మహమ్మదీయులును, బుద్ధభగవానుని పాదమని బౌద్ధులును, తమ ప్రవక్తపాదమని క్రైస్తవులును చెప్పుచు నిటుల త్రిమతస్థులును యాత్రసల్పి పూజించుచున్నారు. పాదము పొడవు ఐదడుగులును, వెడల్పు రెండున్నర అడుగులును కలదు. దీనిని శ్రీపాదశిఖరమనియు ననుట కలదు.

ఇటనుండి చూడందగిన వింతదృశ్య మొకటి కలదు. ఆకాశమున మేఘములు లేనిదినమున

సూర్యోదయకాలమునందు ఈ పర్వతచ్ఛాయ పశ్చిమదిశగా మంచుపై రెండుసార్లు దూరమునం గానవచ్చి, మాయమగును. అనగా ఎండ కిరణములు ప్రసరించుదనుక నీపర్వత పశ్చిమభాగమున మంచు దట్టమైయుండి, సూర్యకిరణప్రసారముతో నంతమగుట నామంచుపై నీ నీడ యూని ఆనవాలుగఁ గన్పట్టునని యెఱుంగునది.

ఏడమ్ముబ్రిడ్జి (శ్రీరామసేతువు) — తొల్లింటికాలమున సింహళద్వీపమునుండి భరతదేశమునకు సముద్రమున నేర్పడియుండిన ఇసుకగట్టు. శ్రీరాముఁడు నిర్మించిన సేతువుగ నిది రామాయణమునఁ జెప్పఁబడినది. సింహళద్వీపము నందలి మన్నారుద్వీపముకడ (తలమన్నారు నుండి పశ్చిమోత్తరముగా) రామేశ్వరదీపపు తూర్పుకడవఱకుం గలదు. ఇప్పుడు శిథిలమైనను, లోఁగల రాళ్లిప్పుడప్పుడు పైకిఁ గన్పట్టుచుండెడిని.

ఏడవశతాబ్దమున భరతదేశమునందుండిన సంస్థానములు — హ్యూయనత్స్యాంగు వీటిని డెబ్బదిగను, తాను దర్శించినట్లును వివరించెఁగాని, అందు ముఖ్యమైనవిగ ముప్పది యేడింటిని మాత్రముపేర్కొని యున్నాఁడు. ఇచట ఏడవ శతాబ్దమున, హ్యూయనత్స్యాంగు వివరించుటం జేసి క్రీ. వె. తెలుచున్నది. అవి ౧. స్థానేశ్వరము, ౨. విరాట, ౩. శృఘున, ౪. మదవార్, ౫. బ్రహ్మపురము, ౬. గోవిశాన. ౭. అహిచ్ఛత్ర, ౮. పిలోశన. ౯. సంకిస, ౧౦. మధుర (ఉత్తర మధుర), ౧౧. కనూజి, ౧౨. అయుటో, ౧౩. హాయముఖ, ౧౪. ప్రయాగ, ౧౫. కౌశాంబి, ౧౬. కుశాపురము, ౧౭. వైశాఖ, ౧౮. శ్రవస్తి, ౧౯. కపిల. ౨౦. కుసినగర, ౨౧. వారణాశి, ౨౨. యోధప త్రిపుర, ౨౩. వైశాల, ౨౪. వ్రిజి, ౨౫. నేపాల, ౨౬. మగధ, ౨౭. హిరణ్యపర్వత, ౨౮. చంప, ౨౯. కాంక్జోలు, ౩౦. పౌండ్రవర్ధన, ౩౧. జాఝోతి, ౩౨. మహేశ్వరపురము, ౩౩. ఉజ్జయని, ౩౪. మాల్వా, ౩౫. ఖేడ ఖైరా, ౩౬. ఆనందపుర, ౩౭. వడాడి (ఎడార్).

ఏడవ సంఖ్య— క్రైస్తవ మతధర్మమున ఏడు మిగుల పవిత్రమగు సంఖ్య. ఏడవదినము అనగా ౧. సోమ, ౨. మంగళ, ౩. బుధ, ౪. గురు, ౫. శుక్ర, ౬. శనివారములు గడచిన పైని ఏడవదియగు ఆదివారము విశ్రాంతి దినము. (Sabbath). ఇది దైవారాధన దినము. దీనిని సంపూర్ణ దినమని వాడుదురు (Perfect day). ఒకనియొక్క ఏడవ సంవత్సరమున ఏడవనెలయందేడవదినము బహు పవిత్రమాతము. ఏడు అదృష్టకరమగు సంఖ్య. అట్లే ఏడవకుమారుండగువాని ఏడవకుమారుఁడై జన్మించుట గొప్ప యదృష్టము. ఆతనికి దివ్యదృష్టియు, గొప్ప రోగములను బాపు సామర్థ్యమును గలుగునందురు. అట్టివాఁడు సంభవించునెడ తొల్లింటివారు తమరోగములను గుదర్చుమనియు, తమ భవిష్యత్తు నుడువుమనియు ప్రార్థించుచు తండోపతండములుగ నాతనికడ కేగుచుండెడి వారట. ఇక్కాలమున నట్టిజన్మము గలవాడుండుటయె యరుదు. ఉండిన వైద్యుఁడై, జ్యోతిష వేత్తయై యుండునేమో చూడవలసి యుండును.

ఏడాకుల పొన్నచెట్టు అశోక వృక్షము చూడుఁడు.

ఏడిస్తే వెలక్కాయచిప్ప చేతికిచ్చి ఊరుకుంటే ఊడలాక్కునే ఆపేక్ష. ఆంధ్రలోకోక్తి.

ఏడుగురు క్రైస్తవఋషులు — గ్రీసుదేశపువారు. ౧. ఏథెన్సునందుండిన సోలన్ (Solon). ఈ మహాత్ముని సిద్ధాంతము "నిన్ను

నీవే తెలిసికొనుము" అనియుండెనట. ౨. షిల్లో (Chillo of Sparta) - ఈ మహాత్ముఁడు "ఆశయమును సాధింపుము" అనిచెప్పెను 3. థేల్సు (Thales of Mileton) — గొప్ప రేఖాగణిత శాస్త్రజ్ఞుఁడుగను జ్యోతిష వేత్తగను వన్నెకెక్కెను. ౪. బయస్ (Bias of Priene) ఈయన సూక్తి "మనుజులలోఁ జాలమంది చెడ్డవారు". ౫. క్లియోబ్యులస్ (Cleobulos of Lindos) "గొప్పవారెందునను తీవ్రముగ పోరు." అని చెప్పెనట ౬. పిటాకస్ (Pittacose of Mitylene) ఈయన సిద్ధాంతము "Sieze time by the forelock" అని యుండెనట. ౭. పెరియాండర్ (Periander of Corinth). ఈ మహాత్ముని సిద్ధాంతము "పరిశ్రమ కసాధ్యముగునది లేదు" అనియుండెనట.

వీరేడుగురు ధీశాలురుగ పరిగణింపఁబడుచుందురు. వీరు క్రీ. పూ. ఆరవశతాబ్దమువారనియు, సోక్రటీసు (Socrates), అరిస్టాటిలు (Aristotle) అనువారికి పూర్వులు. ఇందు థేల్సు రేఖాగణిత శాస్త్రజ్ఞుఁడు, ఖగోళశాస్త్రవేత్త (Geometrician and Astronomer) అనియు Meletus నివాసియనియు, సోలన్ ఏథెన్సునగరమున ధర్మశాస్త్రగ్రంథము రచించెననియు, పిటాకస్ కౄరుఁడనియు చెప్పంబడినవారు.

ఏడుస్తూ వ్యవసాయం (ప్రారంభిస్తే కాడీ మోకులు దొంగలెత్తుక పోయినారట — ఆంధ్రలోకోక్తి.

ఏడూకము — లోపల కొయ్య, లేక కఱ్ఱపెట్టి కట్టినగోడకు ఏడూకమని పేరు. "ఏడూక మంతర్న్యస్త కీకసం" అని అమరుఁడు నిర్వచించియేయున్నాఁడు. మఱియు 'కీకస' శబ్దమునకు 'కొయ్య' యని కూడ యర్థముకలదు. ఏడూకమనఁగా బౌద్ధమతస్థులెవరుచనిపోయినను, వారియస్థికలను పాతిపెట్టిదానిపైఁగట్టినస్థూపము అని యర్థము. ఈస్థూపమునకు పాలీభాషలో దాగోబా యనిపేరు. ఈదాగోబాలు అనఁగా స్థూపము లీభరతఖండమునఁ గలవని మహాభారతమున నుండుటచేత బౌద్ధమత విజృంభణానంతరమే, మన మహాభారతమున గొన్నిభాగములు విరచింపంబడి యుండనోపునని పండిత సీతానాథ తత్వభూషణరాయివంటి మహాపండిత విమర్శక మహాశయుఁడే వ్రాయుటకు కారణమయ్యెను. ఏడూకమంతర్న్యస్తకీకసం అను అమరవచనమునకు సార్థకత ఈస్థూపమున గాన వచ్చుటచేతను, స్థూపములు పెక్కు లీ భరతఖండమున నుండుటచేతను, బౌద్ధమతస్థుల యస్థికల పూడ్చిపెట్టి, ఆపై స్థూపములంగట్టు నాచారమట్లుండుటచేతను, మహాభారతగ్రంథ రచనాకాలమునకే యింతవింత జేకూరగత్యమైనది. కాని బౌద్ధమతధర్మములు భారతీయ సాంప్రదాయయుక్తములగుటచేత బౌద్ధకాల ప్రారంభమునకుఁ బూర్వమే యేడూక శబ్దము, లేక తచ్చిహ్నము లుండియుండవచ్చునేమో యనియైనను పండిత సీతానాథ తత్వభూషణరాయిగారు శంకింపనైన నొల్లరైరి. ఇంకెంతదూర మీయేడూకశబ్దము బర్విడియుండునో ఒకింతఁబరికించి చూచెదముగాక. త్రేతాయుగమున, గృహనిర్మాణ మొనర్చునప్పుడు, గుంజలపై బొంగువెనుళ్లనువేసి, వానిని మట్టితోఁగప్పి గోడలను కట్టుచుండు నాచారముకలదు.

మయునిచేనిర్మింపఁబడి ధర్మజునకొసంగఁబడిన మయసభయే గోడలంబెట్టి గృహనిర్మాణ మొనర్చుటకు భరతఖండమున ప్రథమోదాహరణము. మహాభారతమున మయసభా వర్ణనము పఠించిననో గోడలు వర్ణింపటయే గానవచ్చుచుండును.

అనంతరం మొకింత కాలమునకు ద్యూతమునకని దవ్వులనున్న పాండవులం దెప్పించుటకు ధృతరాష్ట్రుడు అద్భుత సభానిర్మాణము గావించెను. ఈ కృత్రిమ ద్యూత సభ నిర్మించినపుడు అందు స్తంభములే కాని గోడలు లేవు. ఆకాలమున గృహకుడ్యములైనను నడుమ నడుమ స్తంభములు నిలువం బెట్టుచు గోడలు కట్టు నాచారముండి యుండవచ్చును. అందువలననే 'ఏడూకమంతర్న్యస్తకీకసం' అను నమరవాక్యము సముచితమైనది. మహాభారత రచనా కాలమునకు ధర్మజుని సభయొక్క నమోనా ననుసరించి, దేశమంతయు కొయ్యలను నడుమ నుంచినగోడలచేతనే రాజమందిరములును ధనికుల మందిరములును కట్టబడుచుండుట జూచి యాకవి దేవగృహములం బూజింపక యేడూకములనే గౌరవించు చుండెనని వ్రాయుటకుం గతంబైనది. ఇప్పటికాలమున పాశ్చాత్యవాస్తు విధానముచే గట్టబడిన మండువా లేని గృహములు (బంగాళాలు) ఎటుల భారతీయ వాస్తు శాస్త్రవిరుద్ధములో నాడటుల 'అంతర్న్యస్తకీకసములు' గల గృహము లార్య వాస్తు శాస్త్ర గర్హితములు. నేటికిని పూర్వాచారపరులలోం గొందఱుబంగాళా పంకిణీగల యిండ్లను నిందించుట చూచుచునే యున్నాము. అట్లే నాటివా 'రేడూకముల' నిందించు చుండిరి. అంతర్న్యస్తకీకస భిత్తులపై గట్టిన గృహములు దత్తమండలాంధ్రులకును, నైజాం రాజ్యవాసులకును క్రొత్తలుకావు. బౌద్ధమత విజృంభణ కాలమునందుఎముకలపైం గట్టిన గోడల యందును, అందుపై నిర్మించిన గృహములయందును, గౌరవము అత్యధికమను మాట సత్యమే కాని, ఏడూకము మాత్రము మయునిచే నిర్మింపబడిన మయసభయందే ప్రప్రథమ మని చెప్పక తప్పదు.

ఏదుపంది (ముండ్లపంది) — దీనిశరీరమందు ముండ్లనుబోలిన రోమసముదాయముండునుగాన దీనిని ముండ్లపందియనుట వాడుకయయ్యెను. దీని రోమములనదగు ముండ్లు ఒక అంగుళము లేక ముప్పాతికఅంగుళము చుట్టుకొలతంగల్గి ఆరుమొదలు తొమ్మిదివఱకు అంగుళముల పొడవుంగల్గి కొనలందు వాడితేరి యుండును. ఈ ముండ్లు తఱుచుగ ముడుచుకొని యుండుతఱి నేదుపందిసామాన్యపు పందివలెనేగాననగుంగాని కోపముగల్గి ఆ ముండ్లన్నియు విప్పినతఱి నిక్కంబొడుచుకుని పెద్ద ముండ్లగుత్తివలెనే గాన్పించును. ముండ్లపైం దెల్లనివియు నల్లనివియు మచ్చలుండును. ఆ ముండ్లతో నలంకారయుతమగు పెట్టెలం జేయుదురు. వానింజీరి పెట్టెలపై నంటించి యలంకరించుటయుం గలదు.

ఏదుపంది యడుగు లించుమించు పసిబాలుర యడుగులంబోలి యుండును. దీనికి సాటివైరులపైం గోపము గల్గిన వెఱపించుటకు తోకఝూడించి యందలిముండ్లను గలగలలాడించుచు బెదరించును. మనుష్యుల నెదుర్కొనుతఱి ముండ్లనువిప్పి రెండుకాళ్ల మధ్యకుం జొచ్చుకొని వచ్చి, వానిని నేలంబడంజేసి పైంబడి ముండ్లను గ్రుచ్చి బాధించును. వీటియందు పెద్దజాతివియు, మధ్యరకపుజాతివియు, చిన్నజాతివియునని మూడు జాతులు కలవు. మనదేశమునందున్న ఊరపందులు ఈ ఏదుపందిజాతినుండి క్షీణమై ఏర్పడినవియేయని కొందఱు పరిశీలకులు తలంచుచున్నారు. అమెరికాదేశమునందుం గల యేదుపందిజాతి ముండ్లు పొట్టివిగనుండును. ఇవిచెట్లెక్క గలవట. అందొకజాతి తఱుచుగ చెట్లపైననే గానంబడునట. ఇవి చెట్లయాకులం దినును. వీటిని చెట్లపందులను పేరున వాడుచుందురట. ఏదుపందులు వర్షములధికమైనతఱి తమ కన్నములందుండజాలమి సంభవించునేని పెద్దపెద్దపాముల పుట్టలంజొచ్చి వానిని వెడలగొట్టి తాను సుఖముగ నందు వసించునని ప్రతీతికలదు.

ఏదుపందివర్ణాలకు పాములపుట్ట లో దూరినట్లు — ఏదుపందిముండ్లకు వెరచిపాములే పుట్టవిడచి పారిపోవును. ఆంధ్ర లోకోక్తి.

ఏనిబిసెంట్ (Annie Besant) — డాక్టరు ఏనిబిసెంటు (Mrs. Besant) అమ్మ గారు దివ్యజ్ఞానసమాజమతము (Theosophy)ను భరతదేశమున వ్యాపింపఁజేసిన ముఖ్యురాలు. విలియమ్ పేజ్‌వుడ్ (William Pagewood) అను వారి కుమార్తె. క్రీ. వె. ౧౮౪౭ అక్టోబరు ౧ తేదిని జన్మించెను. ౧౮౬౭ లో ఫ్రాంకు బీసెంట్ (Rev. Frank Besant) అను వారికి వివాహము చేయఁబడియెను. ఈయన లింకన్ షైరునందు వికార్‌గా నుండినవాఁడు. ఈయన ఆకాలమున సుప్రసిద్ధుండగు సర్ వాల్టరుబిసెంటు అనువారి సోదరుఁడు.

ఏనిబిసంటమ్మగారు ౧౮౭౪లో National Secular Society యందు చేరెను. ప్రసిద్ధుండగు ఛార్లెస్ బ్రాడ్లాఫ్ అను రాజకీయవేత్త కడ రాజకీయపరిజ్ఞానమున కృషిసల్పెను. కొంతకాలమీదామె సామ్యవాద (Socialist) సిద్ధాంతములం జదువుచుండెనట. క్రీ. వె. ౧౮౮౯ నుండి బ్లావట్స్కీసతి (Madame Blavatsky) గారి సాహచర్యమున దివ్యజ్ఞాన సమాజమతము స్వీకరించి ఆమతవ్యాపకమునకై కృషిసల్పుచుండెను అనేకచోట్ల నాశ్రమము లేర్పఱచెను. బనారసునం దొక కాలేజీ ఏర్పరిచెను. ౧౯౦౭ సంవత్సరమునుండి ఆసమాజమున కగ్రాసనాధిపతియయ్యెను. ఈమహాత్మురాలు భరతదేశమున గొప్ప పేరుగాంచి చెన్నపురి అడ్యారునందు తన ప్రధానాశ్రమము నేర్పఱచుకొని నివసించుచు గొప్ప రాజకీయదేశసేవ నొనర్చి భరతదేశపు కష్టకాలములంబ్రజాపక్షమునవిలచిప్రభుత్వము వారిని ఖండించుచు న్యూ ఇండియా పత్రికను చాలకాలము నడపి కడకు ౧౯౧౭ నందు కొంతకాలము ప్రభుత్వమువారి నిర్బంధమున నుండి, ౧౯౧౭ లో దేశీయమహాజనసభాధిపత్యము వహించెను. ఈమహాదేవి ౧౯౩౩ యందు పరమేశ్వరసన్నిధికిం జేరెను.

ఏనిమల్ ఆయిల్సు (Animal Oils)- వీటినింకను Animal fats అనియు నందురు. తిమింగిలము క్రొవ్వు, ఎద్దుక్రొవ్వు, పులిక్రొవ్వు, పందిక్రొవ్వు మొదలగువాటి కీపేరు కలదు. వెజిటబిల్ ఆయిల్సు, మినరల్ ఆయిల్సు చూడుఁడు.

ఏనిమల్ హస్బెండ్రీ (Animal Husbandry)— ఎగ్రికల్చర్ (కర్షకపరిశ్రమ) చూడుఁడు.

ఏనిమిజమ్ (Animism)- ప్రాణములు, ప్రాణులు వీని పూర్వోత్తర ధర్మములు, స్థితి, లక్షణాసులం గూర్చిన జ్ఞానము.

ఏనిమోగ్రాఫీ (Animography)— క్రౌంచపదజన్యము. తనంతటతాను కాగితముపై గాలివేగుచుండు దిక్కును, వీచుచున్న గాలి యొక్క బలమును గుర్తించుపరికరము. ఈవిద్యా విధానము (లేక కళ) నకు ఏనిమోగ్రఫీ యని పేరు.

ఏనుఁగుబాదము— బాదముఁజూడుఁడు.

ఏనుఁగకు కాలువిరగడందోమకు రెక్క విరగడం వాట్రిమట్టి కొక్కట్రివే - ఆంధ్రలోకోక్తి.

ఏనుఁగకు వెలగకాయలు గొంతుక పడతవా? ఆంధ్రలోకోక్తి.

ఏనుఁగకొక సీమ, గుఱ్ఱానికొక గ్రామము, బఱ్ఱెకొకబానిస ఉంటేనే గాని జరగవు - ఆంధ్రలోకోక్తి.

ఏనుఁగ దాహమునకు చూరు నీళ్లేపాటివి ?—ఆంధ్రలోకో

ఏనుఁగను జూచి కుక్కలు మొఱిగి నట్లు — ఆంధ్రలోకోక్తి.

ఏనుఁగు అనంతకవి — ఆంధ్ర కవులందు నాధునికులలో బరిగణింపఁబడినవాఁడు. ఏనుఁగులక్ష్మణ కవి కితఁడు జ్యేష్ఠసోదరుఁడు. (ఏనుఁగులక్ష్మణకవిఁ జూడుఁడు) రచించినది- గౌరీపరిణయమను ప్రబంధము.

ఏనుఁగు కాలాకు చెట్టు — లా. Elephantopus scaber. ఇది వైద్యోపయోగ మగునది. దీని ఆకులు నూరిన ముద్దను పైనవేసి కట్టిన గాయములు మానునవనియు, సమూల కషాయము మూత్రకృచ్ఛ్రమును, మూత్రబద్ధ మును నివారించుననియుఁ జెప్పఁబడినది

ఏనుఁగు చెవి చేమ (బలాకాసి) చెట్టు - లా. Arum macrorhizon అరవ మున వెప్పుఁగు అని పేర్లుకలవు. దీని యాకుల పోలిక చేమ ఆకులఁ బోలియుంటయు, ఏనుఁగు చెవులఁబోలి పెద్దవిగనుంటయు, సంస్కృతమున దీనికి హస్తికర్ణియని పేరుంటయు, దీనికి పెక్కండ్రు ఏనుఁగుచెవి చేమచెట్టని పేరిడిరి గాబోలును. దీని నలంకారార్థము తోటలలో వేతురు. కొంత వైద్యోపయోగమును కలదు. ఏడడుగుల ఎత్తు నకుంగూడ పెరిగి, పెద్దఆకులను విప్పి, తెల్లని పూవులను నెత్తిపై బూచి రమ్యమై గాన్పించు చుండెడిని. దీని దుంపను కొండఱు కరవు దినము లందు తినిరని చెప్పఁబడినది. దుంపలను నూనె యందు మరగించి తలకుమర్దనచేయుటవలన వరుస జ్వరములు హరించుననియు,ఆకులకు ఆముదము రాసి వెచ్చజేసి ప్రసవించు స్త్రీల పొత్తికడుపు నకుంగట్టిన (రెండు గంటలకన్న నధికముంచరాదు) మైలరక్తము చక్కగ వెడలుననియుం జెప్పఁ

బడినది. బలాకాసిచెట్టు అనునది పచ్చపూవులు ముండ్లు ఆకులుంగల్గి ఏఱేటమొలచు వేరుచెట్టు. దీనితో నేసంబంధమును కలదికాదు.

ఏనుఁగు దంతము — దీని నాంగ్లమున Ivory అనుచున్నారు. ఆంగ్లవిద్యా వ్యామోహకాలమున ఐవరీ యనుటయె ఎక్కువ వాడుకయందున్నది. కాని ఐవరీ పదము ఏనుఁగు దంతములకే గాక ఏనుఁగు ఎముకలకును, ఇంక ననేకజంతువుల దంతములకు, ఎముకలకుంగూడ వాడుచున్నారు. హిప్పోపోటమస్, నర్వహాల్, వాల్రస్ మొదలగు గట్టి, తెలుపులంగల్గి నునుపు మెరుపువచ్చు నన్ని ఎముకలు ఐవరిగా నగుచున్నవి. ఏనుఁగుదంతము శ్రేష్ఠముగా పనినిచ్చును. చక్కని మెరుగు గల్గియుండును. పాతబడిన పసుపురంగు ధాతువును వహించును. ఏనుఁగు దంతమున కనేకరంగులు, కెమికలుగా వేయుదురు. కాని పాతవి పచ్చబడిన ఏనుఁగు దంతమును తెలబడునట్లు చేయుట దుస్తరము.

ఏనుఁగు బలము ఎలుక కెట్లు తెలియును? — ఆంధ్రలోకోక్తి.

ఏనుఁగుబీర — ఇది వైద్యోపయోగ కరమగు పాదు. దీని వేరురసము లేక ఆకుల రసము ఇంచుక జిగటగనుండి కడుపుబ్బరమడంచి వ్రణములను ఆరజేసి వాతహరమై యుండును. మఱియు వీర్యవృద్ధి నొసంగును.

ఏనుఁగు లక్ష్మణకవి — ఆంధ్ర కవులలో నాధునికునిగఁ బరిగణింపఁబడినవాఁడు. ఆర్వేలనియోగి. ఆపస్తంబసూత్రము. వాధూలసగోత్రము. తండ్రిపేరు తిమ్మకవి. తాతపేరు లక్ష్మణకవి. మాతామహునిపేరు మాచిరాజ నృసింహము. తల్లిపేరు పేరమాంబ. అన్నపేరనంత కవి. తమ్మునిపేరు వీరభద్రరాజు. వీరింటిపేరు పైడిపాటివారు. వీరిపూర్వులలో నొకఁడగు

నలపాలామాత్యుఁడు పెద్దాపుర సంస్థానాధీశు లచే నేనుఁగును బహుమతిగా నందుటంజేసి, తదాదిగ నేనుఁగువారని వీరికి బిరుదనామము కల్గెను. రచించినవి రామేశ్వరమాహాత్మ్యము, గంగామాహాత్మ్యము, సుభాషితరత్నావళి, విశ్వేశ్వరో దాహరణము, గీర్వాణసూర్యశతకము, రామవిలాసము మొదలగు గ్రంథములనేకములు కలవు. గొప్ప కవి. వైభవోపేతుఁడు.

ఏపాటుతప్పినా సాపాటుతప్పదు— పాటు= పని, సాపాటు (అరవభాషయందు) నకు భోజనమని యర్థము. (ఆంధ్రలోకోక్తి).

ఏపిచెట్టు (గుగ్గిలపు చెట్టు) — లా. Shorca robusta. ఆంగ్ల. Sal tree. సం. సాల, సర్జ, కలలజోద్భవ యనియు, పెక్కండ్రచే గుగ్గిలపుమ్రానియు పేరందిన కలపవృక్షము. దీనిమ్రానికలప దూలములు, వాసములు, పలకలు (బల్లలు) మొదలగు పెక్కు ఉపయోగములు కలది. గుగ్గిలపుకలప టేకుకన్న నించుక నాణ్యము వన్నెలందు తగ్గియు, మిగుల బలముగునదిగ పేరందినది. గుగ్గిలపుచిగుళ్లు లేక గుగ్గిలపుటాకుల రసము ఇంచుక వెగటుగనుండును. ఆమ్లపైత్య రోగము, కఫము, క్రిమి, కుష్ఠురోగము, దురదలు, రక్తపైత్యము, నడంచునని చెప్పఁబడినది.

ఏప్రన్ (Apron) — Irrigation (పంటకాల్వల) Engineering నందుఁ జెప్ప బడిన యొక నిర్మాణము. (ఇర్రిగేషన్ చూడుఁడు). ఆనకట్లు, డ్రాపులు మొదలగువానికి వెలుపలి (దిగువ) భాగములందు నీరు మెరకనుండి పల్లము నకుఁ బడుచుండును. అట్లు పడుతరి నాప్రదేశమున గొలికి కోరివేసినచో నాకట్టడమున కపాయము కలుగనోపుగాన నావైపున రాళ్లను సున్నముతో నంటించుచు నేటవాలుగ జలప్రవాహము పల్లమునకు క్రిందికి దొరలునటుల Masonary ఏటవాలును కొంతదూరముదనుక నిర్మించుదురు. అట్టిదానికి ఏప్రన్ అనిపేరు. అపాయమెక్కువగ లేని కొన్ని తావులందు సున్న మక్కరలేకయే రాతిపేర్పు చాలునని కూడఁ జెప్పఁబడినది. ఇంకను ఇట్టి ఏప్రనులు నీటిపారుదల బలము నెదిరించు ఆనకట్టునకు దన్నుగఁ గూడ నుండెడిని.

ఏప్లెట్సు (Epaulets)-పాశ్చాత్యదేశము లందు ప్రభువులకు సైనికోద్యోగులందు గొప్ప యధికారులకు చొక్కాలుపై భుజములకుఁ బైగా వీటినిధరింపఁజేతురు. ఇవి సైనికచిహ్నము. రణవీరులు ధరించునదియుగా నున్నది. ఇవి భరతదేశపు భుజకీర్తులం బోలినవికావు. భుజకీర్తులు ప్రభుత్వలాంఛనములు.

ఏప్థొలొమీ (Aptholomy) నేత్రములు, వానినిర్మాణము, అవిచేయుపనులు వానిబాధలు మున్నగువానిని గురించిన కళ.

ఏఁబదిరెండు మహాశక్తి పీఠములు — మహాశక్తి పీఠములు చూడుఁడు.

ఏమీలేని విస్తరి ఎగిరిపడును విస్తరి అణగియే యుండును (అనగా లేనివానికి తుళ్లిపాటధికము. కలవారు ఓర్పుఁగలిగి యుందురని భావము) ఆంధ్రలోకోక్తి. ఓటికుండలకు చప్పుడెక్కువ యనెడిసామెతయునిట్టిదే.

ఏరండబీజన్యాయము - ఆముదపు గింజ పైకి శుభ్రముగాఁ గన్పించినను లోన జిడ్డు గల్గియుండును. దీనికి వేషధారి యని భావము.

ఏరియల్ స్టేషను (Aerial station-Wireless)- అనగా తీగెలు లేని టెలిగ్రాపు

స్టేషనని భావము. ఇట్టివి Wireless telephone స్టేషనులుంగలవు. రేండుస్టేషనులనడుమ గాలియందలి Electric waves నుండి ధ్వనుల ఘూలమున వార్తలంగొనుటయుండిచ్చుట యిచటి పని. ఈ Broadcasting work నకు పోస్టుమాస్టరుజనరల్ లైసెన్సులిచ్చుట ౧౦౦ అడుగులని తెలియుచున్నది. (రేడియో చూడుఁడు).

ఏరియాలజీ (Aerology)—మార్సు నక్షత్రము గూర్చియు దాని శరీర నిర్మాణము వైఖరి మొదలగు విషయములం దెల్పు కల.

ఏరియోగ్రాఫీ (Aerography) — జర్మను Ares = Mars, Graphein = వ్రాయుట. మార్సు నక్షత్రముంగూర్చిన జ్ఞానము. Mars కు (Planet) Ares అని జర్మను రూపము.

ఏరియోమీటర్ (Eriometer) — అతిసన్నపు దారములను పరిశీలించి కొలచి లెక్కించుటకైన పరికరము. మఱియు ద్రవరూప పదార్థములను పరిశీలించి వాని Specific gravity ని కొలచు పరికరమునకును ఏరియోమీటరని పేరుకలదు.

ఏరుదాటి తెప్పతగలవేయుడము- కృతఘ్నతం దెల్పుసామెత. (ఆంధ్రలోకోక్తి).

ఏరెన్నివంకరలుగ నడచినా సముద్రమునకే దారి — ఆంధ్రలోకోక్తి.

ఏరోక్లినోస్కోపు (Aeroclinoscope) — బెరోమీటరు (Barometric) యొక్క ఒత్తిడి మేరకు గాలియొక్క గమనాగమనముల దిశలను దెలుపుట లేక చూపుట మొదలగు పనులంజేయగల యంత్రము.

ఏరోడైనమిక్సు (Aerodynamics)- ఏయిర్ క్రాఫ్టు (Air craft) గూర్చిన విషయములం దెల్పు శాస్త్రము. ఇందు కదలుచుండుతరి వాతావరణముయొక్కయుఇతరగాలులయొక్కయు పరిస్థితులు Clastic fluids యొక్క శక్తులం బరిశీలించి గణితశాస్త్రముమేరకు వాటి శక్తులం బరిశీలించుట, గాలియందు చరించుచుండు వస్తువులపై వాతావరణ మెంతబరువు మోపునో ఆవిధి విధానములు కదలుచున్న వస్తువుల భారమును వాతావరణమెటులఎంతవఱకుభరించుచు వహింపగలదో ఆ వివరణములును ఉండును. (ఏరోనాటిక్సు చూడుఁడు. ఏరోప్లేను చూడుఁడు).

ఏరోడ్రోమ్ (Aerodrome) — వాయువిమానములు (Air craft) దిగుటకును, బయలుదేరుటకును, ఏర్పఱ్చబడిన ప్రదేశము. వాయువిమానము లాగెడితావని భావము. ఇందు వాయువిమానము దిగు ప్రదేశము (అనగా దిగుటకు, బయలుదేరుటకు అర్హమగు రీతిని బాగుచేయఁబడిన తావు), వ్రేలాడదీయుట కేర్పాటులు గల ప్రదేశము, మరమ్మతులం జేయు ప్రదేశము కర్మాగారము (Work shop), వీని సంబంధ వస్తువులను నిల్వయుంచు గృహము మొదలగువియు, పెట్రోలు గైకొను స్తంభమును ఉండును. ఒక్కొకచోట కస్టమ్సు ఆఫీసుకూడ నుండి సరకులపై డ్యూటీలు వసూలుచేయు నచ్చం లుండెడిని. రాత్రులందు విద్యుద్దీపములు ఈ ప్రదేశముం జూపుచుండును. (ఏరోప్లేను, ఏరోనాటిక్సు చూడుఁడు).

ఏరోప్లేనులు (వాయు విమానములు)- జగత్తునందు నీట నీదగల జలచరములం దొకశక్తియు, ఆకాశమున నెగురుపక్షులందు వేఱొకశక్తియు పరమేశ్వరుఁడు సహజముగ నొసంగియున్నాఁడను నది యెల్లరెఱింగినదే. ఇట్లే మానవులందు నిర్ణీతశక్తి భూమిపై నడచుటయగును. ఐనను మానవాధిక్యత ఇతరసాధనము

లను, అభ్యాసాదులను ఊతగఁగొని జలచరముల వలె నీట నీదుశక్తి నాదినుండియు గల్గియె యుండు నట్లొనర్చినది. ఇది అభ్యాసపూర్వకము. ఈ పని ఇంతటితో నాగక అన్యోపసాధనములగు పడవల మూలమున నీటిపైఁ దేలుచు గమన మొనర్పఁజేసినది. నానాఁటికది యభివృద్ధినందుచు కళయై గొప్ప గొప్ప పొగయోడలలోఁ గడు దూరయాత్రలు కూడఁ జేయ సులభసాధ్యముగ నేర్పడినది.

ఇంకగాలియందెగురుటను గూర్చి విచారింతము గాక! మనకుఁ జక్కగాఁ దెలియక పురాణ ద్యోతకములుగ నున్న కుబేర పుష్పకాది గగన సంచారవిమానములను, నారదాదిఋషుల గగన సంచారములను వదలి సర్వసామాన్య మనుష్య మాత్రుల కలవడఁదగిన యంత్రసాధన మూలక ములగు నిక్కాలపు కళలంగూర్చి విచారింతము. ఈతవలె శరీర సాధన మాత్రమున, గాలియం దెగురగల శక్తి యీనాటికెవ్వరికి నిక్కాలమున యలవడలేదు. ఇంక యంత్రసాధనములగు నేరోప్లేన్సు (Aeroplanes), బెలూన్సు (Balloons) మొదలగు వాటిమూలమున నెగురవీలుగల్గుటయె గాక, దూరస్థలములకుం గూడ పోవీలగుచున్నది. దీనిచరిత్ర వింతఁగొల్పక పోదు.

గాలియందెగురు యంత్రసాధనములం గని పెట్టుటకు మనుష్యులుచేయు ప్రయత్నములందు వందలకొలది సంవత్సరములు గడచెను. చేసిన ప్రయత్నము లనేకులు చేయుచుండిరి. వానిని పదిభేదములు గలవిగ పరిశీలకులు లెక్కించు చున్నారు. వేఱ్వేఱు తావులందు వేఱ్వేఱు పద్ధతుల ప్రయత్నములు నడచినవని చెప్పఁబడి నది. కొందఱు గాలికన్న తేలికగల Gases చే నింపఁబడిన బెలూనులంగూర్చి పరిశీలనలు ప్రయత్నములొనర్చిరి. మఱికొందఱు గాలికన్న బరువుగ నున్నను యంత్రమూలకసాధనములను ప్రయత్నిం చిరి. గాలికన్న బరువుగలవైనను, ఆయంత్రము లను కదలికచేతను, గాలియందుఁగల ప్రతిఘటన శక్తి (Resistance) చేతను గాలియందుఁ దేలు నట్లు చేయఁ బ్రయత్నించిరి.

పక్షు లాకసమున గాలియందుఁ దేలి యెగుర గల్గుటకు ద్వివిధమైన నేర్పుకలదు. రెక్కలతోఁ గొట్టుకొనుట అనగా రెక్కలను క్రిందికి పైకి ఆడించుచుంట యొకటియు, పైకుబుకుటకు ప్రయత్న మొకటియు రెండు సాధనములచే పక్షి గాలియందు తేలుట సంభవించుచుండును. మొట్టమొదటి ప్రయత్నములు పక్షులు రెక్క లాడించు పద్ధతివంటి పద్ధతినే యంత్రము లమర్పఁ బడెను. కాని, అది అంతగా జయప్రదము కాదయ్యెను. తర్వాత చేయఁబడిన ప్రయత్నము ముందునకు లంఘించుటయై కొంతవఱకు పనిఁ జేయఁ గల్గెను.

ఇరువదియవ శతాబ్దారంభకాలమున Otto Lilienthal అను పేరుఁగల జర్మను నగర నివాసి యొకఁడు పెక్కుప్రయత్నముల నొన ర్చెను. అవి Gliding లేక Soaring విధాన ములు. ఇందు పెద్దరెక్కలుపయోగింపఁబడినవి. ఏఁబదియడుగుల ఎత్తగు ప్రదేశమున బయలు వెడలి ఎగిరి క్రిందికిం దిగుటకు నైయున్నది. కాని ఆయన ఇట్టి ప్రయత్నములలో నొకదానియందే బలాత్కార మరణమునందెను. పిదప అమెరికా సంయుక్తరాష్ట్రములలోని వాషింగ్టను నగరవాసి యగు ప్రొఫెసరు లాంగ్లే (Prof. Langley) మఱికొన్ని ప్రయత్నములం జరపి పరిశీలించెను. ఆప్రయత్నములు ఈ యాంత్రికకళాభివృద్ధికి మిగుల సాహాయ్యపడెను. ఆయన చిన్నచిన్న ఆట వస్తువులంబోలిన మచ్చుయంత్రములం జేసి నిలచి యున్న వాతావరణపు గాలియందెగిరించెను. క్రీ. వె. ౧౯౦౦ నను, తరువాతి సంవత్సరము లందును రైటు సోదరులు(Wright Brothers

ఓవిల్లీ, విల్బమ్ (Messrs. Oville and Wilbum) అనువారును ఓహియో పురమున చాల ప్రయత్నములొనర్చియు, పరిశీలించియు Gliding నందు కృతార్థతంగాంచిరి. ౧౯౦౨ లో వారు ౩౦౦ గజములు గ్లైడు చేయఁగల్గిరి. ౧౯౦౩ లో వారి మెషీనునందొక ఎంజిను (Engine) నమర్చి మొదటి ప్రయాణమును (Flight) నిరపాయముగ సాగించిరి. ౧౯౦౫ లో నిరువదినాలు మైళ్లు ఎగిరి గమనించి నిరపాయముగ దిగుట జరగినది. గాలికన్న బరువుగల యంత్రముల (Heavier than air Machines) యొక్క ప్రారంభదశ. పిదప నాంగ్ల దేశమునుండి ఫ్రాన్సు దేశమునకు ౧౯౦౮ లో విల్బరు (Wilbur) తన మెషీనుంగొంపోయి ఏరోప్లేనుయొక్క పనియు, విలువయుఁ బ్రదర్శించెను. అందుఁ గొందఱు మనుష్యులం గొంపోయియు నాల్గువందల అడుగుల ఎత్తున పయనమొనర్చుచు రెండుగంటలకన్న నధికకాలము వాయుపథమునం దెగురుట నచటివారికిం జూపఁగల్గెను.

ఆకాలమునుండియు నేరోప్లేనుల యభివృద్ధి యతిశయించుచునేయున్నది. మధ్యమధ్య నాగకనీకేబిగి నేగుటయందును, వేగమునందును, ఎత్తునకేగుటయందును, మహావాయు పథమునందెక్కువ కాలముండుటయందును, బరువు మోయుటయందును, క్షేమాధిక్యతం బెంపొందించుచుండుటయందును ఆశ్చర్యకరమగు నభివృద్ధుల నందుచున్నది

సం.	దూరము.	పేరు.	వివరము.
1905	25 మైళ్లు	Wright Bros.	అమెరికా.
1909	ఇంగ్లీషు ఛానల్	Louis Bleriot.	ఫ్రాన్సునుండి ఇంగ్లాడు.
1919	1960 మైళ్లు	H. Cock Brown.	అట్లాంటిక్కు సముద్రము
1934	12000మైళ్లు	Scott & Black.	ఇంగ్లాండునుండి ఆస్ట్రేలియా.

ఇందు గడపటి ప్రయాణము కడుసుప్రసిద్ధము. ఇది మిల్డెనుహాల్ నుండి మెల్బోర్న్ వఱకు జరిగినది. వీటిమధ్యనున్న దూరము ౧౨౦౦౦ మైళ్లు. డెబ్బదిగంటల ఏబదితొమ్మిదిమినిట్ల ఏబదిసెకండ్ల కాలము పట్టెను. అనగా కొంచ మించు మించు గంటకు ౧౮౯ మైళ్ల చొప్పున ప్రయాణము నడచి యుండును. ఇంక త్వరితముంగూర్చి విచారింతుముగాక.

సం.	వేగము.	పేరు.	తావు
౧౯౦౯	౪౭ మై.	Mr. G. H. Curtiss.	Rheims.
౧౯౧౬	౧౩౭ మై.	Mr. Carlston	అమెరికా
౧౯౨౪	౨౭౮.౫ మై.	Mr. Bonnett	ఫ్రాన్సు.
౧౯౩౪	౩౦౬.౨ మై.	Mr. Dougles Davis.	

ఇందు కడపటి ప్రయాణమున మినిటునం దైదు మైళ్ల వంతున ప్రయాణ మొనర్చినటులం దేలుచున్నది. ఇటీవల ఇంగ్లాండు నుండి ఇండియా దేశమునకు ఇంచు మించు ఒకరోజులో చేరినట్లు వినుచున్నారము.

మహావాయుపథమునందు ఏరోప్లేను ఎక్కువ కాలముండగల్గుట యందునను, ఎక్కువ అభివృద్ధి గల్గినదని చెప్పవచ్చును. దీని ప్రధానరహస్యము ఒక ప్లేనునుండి వేఱొక ప్లేను ఆకాశమున నెగురుచుండుతఱినే గాసోలైను (పెట్రోలు) ను గొట్టములగుండా తీసికొని నింపుకొనుట యందిమిడి అట్టియేర్పాట్లపై నాధారపడియుండును. ఇట్లు తీసుకొనుట భూమికిదిగకుండనె జరుగునని ఎఱుంగవలయును. ఇంక నీఏరోప్లేను లెగురు ఎత్తును

గూర్చి విచారింతము. ఎత్తునకెగురుట యందునను అధికముగనే అభివృద్ధిగాంచినదని చెప్పవలసి యున్నది. క్రీ. శ. ౧౯౦౮ లో ౪౦౦ అడుగుల ఎత్తునకుమాత్రమే యెగురగల్గిన ఈయంత్రములు ౧౯౧౯ లో ౩౮,౯౦౦ అడుగుల ఎత్తువరకు గాలియందెగురుచు తేలఁగల్గెను. పిదప ౧౯౨౩ వ సంవత్సరమున ౩౬,౫౬౫ అడుగుల వరకు ఎత్తునకెగురగల్గుటయు, ౧౯౩౪ వ సంవత్సరమున ఏబదివేల అడుగుల ఎత్తునకెక్కఁ గలుగుట నిందలి యభివృద్ధి వెల్లడికాఁగలదు. ఇఁకఁగడపటి దగు బరువుమోయుటను గూర్చి విచారింతము. ఆదినొందొక్క పైలటు మాత్రము ఎక్కిన ఏరోప్లేనులు ఇప్పుడు ఏబదిమందికన్న నధికముగ ప్రయాణస్థులం గొంపోవ గల్గియుంటయు, దానిస్వంతభారమునకు లెక్కసేయక ఐదు టన్నుల నధికభారముగ సరకులను గొంపోవు చుంటయు వినుచున్నారము.

ఇంక ఏరోప్లేను నిర్మాణముంగూర్చి విచారింతము. వెడలుపు తక్కువగను, పొడవెక్కువ గను నిర్మించుచుందురు. ఇంకను ముందువైపు గల రెండుకోణములు సమకోణములుగ నుండ వలయుననియు, పడవలవలె ముందుభాగము ఇంచుక వంగియుండిన ప్లేనులు చక్కగపనిచేయు నని అనుభవజ్ఞులగు పరిశీలకులు తెల్పుచున్నారు. కఱ్ఱయును, ఎల్యూమినియముయొక్క కలుపుడు లోహమగు డ్యూరాల్యూమిన్ (Duralumin) లోహమును ఏరోప్లేనులు చేయుటయందుపయో గింపఁబడుచున్నది. డ్యూరాల్యూమిన్ లోహము కడు చులకనై అల్యూమినియముకన్న నెక్కువ గట్టిగ నుండునుగాన దీనికిఁ జక్కగనమరియున్నది.

ఏరోప్లేనులందు గాసొలైను ఎంజినులు అమ ర్పంబడుచున్నవి. ఏలనన నవి తేలికగను ఎక్కువ బలమిచ్చునవిగను ఉండును. ఎగురుచుండు తరి పెద్ద బలముగు గాలులు వీఁచిన వాని నెదుర్కొ నుచు నిలువవలయునుగాన ఎక్కువ శక్తి (Horse Power) గల ఎంజినులనే ఏరోప్లేను లందుపయోగించవలసి యున్నది. గ్రద్ద యెగురు తరి ముందునకు ఉబుకునటుల ఏరోప్లేనునందు ముందున కుబుకు శక్తిగలుగునటుల ఒక Propeller ఉపయోగించుచున్నారు. ఇది Electric fan నందువలె గిరగిర తిరుగుచుండు రెక్కలంగల్గియుండును. ఈరెక్కలు (Blades) సర్వసాధారణముగ రెండేయుండి అయిదు మొదలు పదివఱకు డయామీటరు (Diameter) కొల తం గల్గి యుండెడిని. ఒక్కొక ప్లేనునందొక్క బ్లేడుకూడ నుండుటకలదు. ఇవి ఏరోప్లేనుయొక్క ముందుభాగమునందే అమర్పఁబడుగాన వీనిని Propellers అనుటకన్న Tractors అనుట సమంజసముగ నుండెడిని.

ఎగురుచుండుతరి నొక్కొకమారు గొప్పగాలుల నెదుర్కొనవలసి యుండును. తఱచుగ శీఘ్ర గమనమున గాలి ఎదురుగ వీచునది బలముగ నుండును. కాన నీబాధ నుపశమింపఁ జేయుటకు ప్లేనులను (Plane) ఏరోప్లేనున కిరుపక్కల నమర్చుచున్నారు. ప్లేను పక్షి రెక్కలవలె గానంబడుచు నట్లే ఉపయోగించును. ఇవి కాక రెక్కలవలె కొట్టుకొనునవికాక గ్రద్ద రెక్కలవలె స్థైర్యముంగల్గి ఇరుదెసల నిలచియుండి ఎంతవడి గాలినైనను, ఎంతసుడిగాలినైనను ఏరోప్లేనును ఇటునటు తొణకనీయక స్థిరముగనుండి పరుగిడు నట్లు చేయును.

ఇరుదెసలందు నొక్కొక ప్లేనుంగల్గిన ఏరో ప్లేనునకు మోనోప్లే (Monoplane) నని యు, ఒకటిపై నొకటిగ నిరుదెసల రెండేసి ప్లేనులం గల్గిన ఏరోప్లేనులను బైప్లేను (Biplane) లనియు, అట్లే మూడేసి ప్లేనులంగల్గిన వానిని

ట్రిప్లేను (Triplane) లనియు నందురు. ఇవి Horizontal గా నమర్పంబడును. అనఁగా తూర్పుపడమరలకు ఏరోప్లేను నడచుతరి ఉత్తర దక్షిణములకు పొడవుగావ్యాపించి గ్రద్దరెక్కలం బోలియుండునట్లమర్పంబడును. ఇంకను కొన్నిటి యందు ఏరోప్లేను తోకకడ చిన్న రెక్కలురెండ మర్పంబడియుండెడిని. ఇవి బైప్లేనులందు చాల ముఖ్యమని తెలియుచున్నది. ఇవి పైకెత్తుటకు గాని, క్రిందికి దిగవేయునటులగాని అమర్పంబడి గాలిపాటుయొక్క అవసరము వెంబడి వీలుగా నుపయోగింపంబడుచుండునని చెప్పఁబడినది. ఇంక నిట్టి శరీరాంగములనుగల్గిన వాయువిమానము లెట్లు పనిఁజేయునో యోచింతము.

ఇంక నీ పైసంగతులవలన వాయువిమానములు గాలికన్న తేలికయైనవి, గాలికన్న బరువైనవి యని రెండు భేదములుగఁ దేలినవి. గాలికన్నఁ దేలికయగు బెలూనులందు గాలికన్న తేలికయగు వాయువులు ఉండుటంజేసి యవిగాలి యందుఁదేలుచున్నవి. వాటినట్లువదలి, గాలికన్న బరువగుఏరోప్లేనులంగూర్చి యోచింతము. ఏరోప్లేనులన్నియు Heavier than air machines అనఁబడుచున్నవి. ఇవి గాలియందుఁదేలియుండు పద్ధతియే వేఱు. గ్రద్ద గాలిలో నెగురుచుండు ధర్మముంబోలిన రహస్యమె ఏరోప్లేను గాలియందుఁ దేలుటకుం గారణమైయున్నది. ముందున కుబుకుటకు ప్రోపెల్లరు పనిచేయుచుండ, దానిని క్రిందఁబడకుండ నుంచుశక్తి లోనిగ్యాసోలెను యంత్రసాహాయ్యమున ఇతరపరికరములు గల్గించుచున్నవి. ఇరుదెసలందు రెక్కలవలె నమర్పంబడిన ప్లేనులు స్థైర్యమునొసఁగుచున్నవి.

ముందునకుఁబోనిచ్చుచుండుటకుగాని, ప్రక్కలకుం ద్రిప్పుటకుగాని స్టీరింగు (Steering) అనియెదరు. వానిని ద్రిప్పుసాధనములకు చుక్కానులకు రడ్డర్సు (Rudders) అనియెదరు. ఏరోప్లేనునందు రడ్డరులు రెండుజతలుండును. ఒకజత ఇరుప్రక్కలకు మరలించుటకును, వేఱొకజత పైకి క్రిందికి ఎత్తిదించుటకును ఉపయోగించును. రెండు జతలును లీవరుకంట్రోలుం గల్గి నడుపువారికడనే అమర్పంబడియుండును.

ఏరోప్లేను కదలినపిదప నీయంత్రభాగములిట్లుపనియొనర్చుచునడపు విధానము వివరింపఁబడినదిగాని, మొట్టమొదట యంత్రముంగదుపుట ఇంతవఱకు వివరింపఁబడలేదు. ప్రారంభించుటయన కొంతశక్తిం బ్రయోగించుటయు నగును. తొలుత రైటు సోదరులు(Wright Brothers) మెషినులకు త్రాటింగట్టి లాగించుటవలన కదలుటను ప్రారంభింపఁజేయుచుండిరట. తొలుత కదలుటకు Gliding అనుపేరు ప్రసిద్ధమైనది. అప్పటి ఏరోప్లేనులు ఒక బాటపైనుండి త్రాటిచే లాగఁబడి గాలిలోనికి విసరబడునట్లగుచుండినవి. ఇక్కాలపు ఏరోప్లేనులు చక్రములం గల్గిన ఇరుసులపైనమర్పంబడి చక్రములు దొరలుటతోనిది Gliding జరగెడిని. తోడనే ప్రొపెల్లరులు అందుకొని ముందుకు దుముకఁజేయును. ఈ కదలిక కిక్కాలమున Taxing అని పేరిడియున్నారు.

ఇంక తక్కిన డేష్‌బోర్డు (Dash board) సర్వసాధారణముగ ఆటోమోబైల్ బండ్లలోని డేష్‌బోర్డువలెనే యుండునుగాని, కొంతవఱకు ఎక్కువ చిక్కుగానుండును. ఇందు పదికన్నవెక్కువగ నడపవలసిన పరిస్థితి ఉపకరణములు అమర్పఁబడియుండును. ఒకతావునఁగల యున్నతత్వ (Altitude) మును, గమనమునందలి వేగము (Speed), గమనించు దిశయు (Direction), ఏలెక్కమేరకు ఎక్కుచున్నదో దాని వివరము (Rate of climbing), ఉష్ణమాప

కము (Thermometers) లు, ప్రషరుగేజి (Pressure gauge), పెట్రోలుగేజి (Petrol gauge), దిక్కులంజూపు యంత్రము (Compass) మొదలగునవి ఈ డాష్బోర్డు నందమర్పం బడియుండును. వీటిని సరిగా కంట్రోలుచేయుచు ప్లానును చూచుకొనుచు నడపుచుండవలయును.

మఱియు నిటీవల Earth Induction Compass అనఁబడు నొక యంత్ర పరికరము కనుగొనఁబడి డాష్బోర్డు కడనే యమర్పఁ బడు చున్నది. ఇంకు పొగ మంచు (Fog), మంచు (Snow), వర్షము, వడగండ్లవాన (Hail) లందు నడపు పైలటునకు తన మార్గమును వీడి తప్పు దారులం ద్రిప్పకుండ నిజపరిస్థితులం దెల్పుచు దిశలు, ఎత్తు మొదలగు వాటిని యథాస్థితిగా నిలుపతోడ్పడుచు నపాయమునకు లోనుగాకుండఁ జేయును.

ఇంక నీ ఏరోప్లేనులం దమర్పఁబడఁ దగిన వేఱొక పరికరము కలదు. అది Condense Actometer, దీనిని గూర్చి వివరించుట సమంజసము. ఇందు ఏరోప్లేనెంత ఎత్తున ఎగురుచున్న దియు, ఏదేని వస్తువునుండి ఎంతదూరముగా నడచుచున్నదియు, తెలియును. కొండలు, రాళ్లు, భూమి, నదులు, వృక్షములు మొదలగు వాని దూరము, సమీపస్థితి, సరిగా సందు ద్యోతక మగుచుండు కతన, అనేక అపాయముల నుండి పైలటు (డ్రైవరు) తప్పించుకొనుచు నేగఁగల్గును.

మోనోప్లేను లతి త్వరితముగ నేగునుగాని బరువు అధికముగ మోయఁజాలవు. మఱియు వీనికి స్థైర్యము బలము కూడ చాలనిది. బైప్లే నులు వాటికంటె కొంత త్వరితము తగ్గినదైనను ఎక్కువ భారము మోయగల్గి క్షేమకరములై యుండును. ట్రైప్లేనులు అధిక క్షేమకరములు, సౌఖ్యకరములు నని చెప్పఁబడునవి.

ఏరోమీటర్ (Aerometer)

వాయువు మొదలగు గాలుల (Gases) ను కొలుచునది.

ఏరోలైట్సు-ఉల్కలు (Aerolites)—

జర్మనుభాషలో Aer= గాలి, Lithos=రాయి. ఉల్కలు లేక ఉల్కాపాతము. భూమి మొదలగు పెద్దపెద్ద గోళములవలెనే సూర్యునిజుట్టి యసంఖ్యాకములగు చిన్నచిన్నగోళములు తిరుగు చుండును. అవి తఱచుగ పెద్దవగు నితరగోళముల యాకర్షణలోనికిం జేరుకొనుచు వానిపైఁబడు చుండును. అట్లే భూమింజుట్టుకొను వాతావరణములోనికిఁ గూడ కొన్నితగుల్కొని భూమిచే నాకర్షింపఁబడి త్వరితపువేడికి కొంతగాని అంతయుఁగాని కాలి బూడిదయైపోవును. కొంత కాలిపోక భూమిపైఁబడునేని దానికి ఏరోలైటు (Aerolite) అనియు, మీటియర్ (Meteor) అనియు నందురు. మండుచు భూమిపైఁబడుచుండు తరి నది విద్యుద్దీపమువలె కాంతితోఁ బడును. దానిని నక్షత్రము వ్రాలుచున్నదని (Shooting Star) యును, ఉల్కాపాత మనియు నందురు.

ఏరోస్ నక్షత్రము (Eros)—

భూమికిం గడుసమీపముననున్న చిన్న నక్షత్రము. క్రీ. శ. ౧౮౯౮ లోఁ గనుఁగొనఁబడినది.

ఏలకీలత (ఏలకుల లత) —

ఏలకులు దేశప్రసిద్ధమైనవి. తాంబూలమునందునను, కొన్ని పిండివంట లందునను, క్షీరాన్నము నందునను పరిమళమునకై ఏలకిగింజలపొడిం జేర్చెదరు. తొల్లింటికవులు ఏలకితీగెలని పూఁదోటల వర్ణన ముననుడివిరి. తీగెఏలకచెట్టు ఇప్పుడంతగ నెచ్చటను గానరాదు.

ఏలకులచెట్టు- పెద్దఏలక యనియు, చిన్నఏలక యనియు రెండుజాతులుగ నున్నది. పెద్దఏలక గింజలు గోగుగింజలంత పెద్దవిగ నుండెడిని.

అవి పరిమళమున చిన్న ఏలకిగింజలకుతగ్గియుండును. చిన్న ఏలకులగూర్చి అందఱెఱింగినదే. మళయాళ దేశపు సముద్రతీరప్రాంతముల నీ ఏలకులపంట అధికముగ నుండెడిని.

పెద్దఏలకులు- లా. Alpina cardamomum అనియును, చిన్న ఏలకులకు Eleotari cardamomum అనియును పేర్లు కలవు. ఆంగ్ల. Cardamom అని సర్వసాధారణముగ ననియెదరు. అందు పెద్దజాతికి Large అనియు, చిన్న జాతికి Small అనియు చేర్చి వాడుదురు. సంస్కృతమున రెంటికిని సాముదాయికముగ ఏలా యనియు, గంధాలీగర్భ యనియు, హిమా యనియుఁ బేర్లున్నను, హిమా యనునది చిన్న ఏలకులకే గ్రంథములందు వాడియున్నారు.

ఏలకులు కొద్దిగ కారము, చేదు, వగరు రుచులనుగల్గి పరిమళముచే పూరితమై చలువఁ జేసి మనోల్లాసముంగల్గించును, మేహాపైత్యముల నడంచి, జీర్ణమొనర్చి, బలకరమై వీర్యమున కుద్రేకముంగల్గించును. ఇంచుక మలబద్ధముం గూడ జేయును. మూత్రము వెడలించును.

ఏలకులు అరుచి, కాకలు, కఫము, గర్భ వాతము, చర్ది, జ్వరదోషము, దురదలు, నేత్ర రోగములు, ప్రదరమను యోని (కుసుమ) రోగము, ప్రమేహము, పైత్యపుఎక్కిళ్లు, పొత్తి కడుపునందలి దోషములు, మూలవ్యాధి, మేహ శూల, రక్తపైత్యము, రక్తాతిసారము, వమనము, వాతదోషము, విదాహము మొదలగు దోషములు, విషవ్రణములు, మూత్రకృచ్ఛ్రము, శ్వాసకాసలు, శిరోరోగములు, శూలలు, నడంచునవిగ జెప్పఁబడినవి.

ఏలకులు గల్గించు గుణదోషములకు విరుగుడులు- పటికపంచదార, బాదముజిగురని చెప్పఁబడినవి. వైద్యగుణములందుసహా పెద్దఏలకుల కన్న చిన్న ఏలకులు బలముగ పనిజేయుననియు, ఏలకగింజలయందు వీర్యముయొక్క ఉద్ధృతముం దగ్గించు గుణము కలదనియు కొందఱు బుధు లభిప్రాయపడియున్నారు.

ఏలడంకష్టంగాని ఎత్తుకుతినడం కష్టమైన పనిగాదు — ఆంధ్రలోకోక్తి.

ఏలడానికి ఊళ్లుండవేమోగాని ఎత్తుకుతినడానికుండకపోవు – ఆంధ్రలోకోక్తి.

ఏలము ఆక్షన్ చూడుఁడు.

ఏలిక పాములు (నెమిడిక పాములు)(Round worms)- ఇవిసూక్ష్మజీవుల (Worms) జాతికిఁజెందిన పురుగులనుండి కల్గు అంటువ్యాధిగ్రుడ్లనుండి జనించును. అంగుళమునోని ఆరవ వంతు చుట్టుకొలతఁగల్గి బాగుగా నెదిగినచో నడుగు పొడవుం గల్గియుండును. మనుష్యగర్భమున, ప్రేగులనడుమ జనించును. తీపిపదార్థములం దినుటవలనగల్గునందురు. గ్రుడ్లు, పాములు, మలముతో బయటికివచ్చి తిరుగ సంపర్కదోషమున లోన జేరునందురు. ఈ రోగము వలన అజీర్తి, సన్నిపాతజ్వరము, కడుపునొప్పి గల్గుచుండును. ఆంగ్ల వైద్యులు సాంటొనైను లోనికిచ్చి వీనింజంపి విరేచనమున బయటికి వెడలఁజేయుదురు. దీనిని పాముల మందనియు నందురు. (అంటువ్యాధులు, సూక్ష్మజీవులు చూడుఁడు.)

ఏలిస్ద్వీపములు(Ellice Islands)- పసిఫిక్కు మహాసముద్రములోని పగడపు చక్కువలన నేర్పడిన ద్వీపములు. ౧౪ చతురపు మైళ్ల వైశాల్యము. బ్రిటీషువారు వీనిని క్రీ. వె. ౧౯౧౫ లో నాక్రమించిరి.

ఏలేశ్వరోపాధ్యాయుఁడు - శ్రీశైలమునకుఁ బశ్చిమమున నున్న ఏలేశ్వర మనుతని

జన్మస్థానము. గొప్పపండితుఁడనియు, సంస్కృత కవి యనియుఁ దెలియుచున్నది. పేరు తెలియదు. వచ్చిన పెక్కండ్రకు విద్య చెప్పుచుండు వాఁడు గావున ఉపాధ్యాయుఁడని వాడుకగల్గి ఏలేశ్వరోపాధ్యాయుండనిపేరు నేఁటికిని నిలచియున్నది. గౌతమ స్మృతికి దర్పణమను వ్యాఖ్యాన మొనర్చిన వాఁడు. ఆంధ్రదేశ భూగోళ శాస్త్రము రచించెనట.

ఆంధ్రులలో వెలనాటి, కాసరనాటి, మురికినాటి, వేగినాటి మొదలగు శాఖలేర్పడి విభాగములగుట కీతఁడే ప్రధాన కారకుండని ప్రతీతి కలదు. ఈతఁడాంధ్రుఁడు.

ఏవరేజి లేక దామాషాయి — (Average) వాణిజ్యసంబంధ పరిభాషాపదము. దామాషాయి సగటు అని యర్థము. ఇది General Average అనియు, Particular Average అనియుం ద్వివిధము. జెనరల్ ఏవరేజి అన్నిటి మొత్తమును వాని సంఖ్యచే భాగింప నేర్పడినదియు, పర్టిక్యులర్ ఏవరేజి కొంత భాగమునకైనదియు నై యున్నది. వర్తక నష్టముం జెందిన వారు కొన్ని సరకుల నెగుమతి చేయుచు దాని మోతచార్జీల నెవ్వరి వాటా వారు చెల్లించుదుమని వ్రాసి యిచ్చిన ఒప్పుదల పత్రమునకు Average bond అని పేరు. ఒక పత్రమునందు కొన్ని హంశములకు మాత్రమే Average చెల్లునని వ్రాసి కొనిన విధికి Average clause అనిపేరు. లాభ నష్టముల తకరరులను పరిశీలించి చేయ వలసిన వాట్లకు ఏవరేజి కుదిర్చి చెప్పు లెక్కల పరిశీలన నిపుణునకు Average Stater లేక Average Adjuster అని పేరు.

ఏష్యాటిక్కుటర్కి — ఆసియాఖండమునఁబశ్చిమ దిశగానున్న దేశము. ఇందు ఏష్యామైనరు (చిన్నఆసియా), సిరియా (పాలస్తినా దేశము), తొల్లింటి ఆర్మీనియాదేశములోనుండి కలుపుకొనినభాగదేశము (ఆర్మీనియాచూడుఁడు), కురుదుస్థానము, అల్జజీరాదేశము, మెసపొటేమియా, ఖాల్డియా (లేక ఇరాకరాబిదేశము), అరబిస్థాన్, (లేక టర్కీవారి అరేబియా), చేరియున్నవి. ఇవి (ఐరోపాఖండములోని) టర్కీదేశమునకుం జెందిన దేశములు. ఇవి యన్నియుం గలసియే తొల్లింట టర్కీసామ్రాజ్యమై యుండెను. ఇప్పుడు టర్కీ రిపబ్లికునకుం జెందిన దేశములై యున్నవి. సగటున ఏష్యాటిక్కుటర్కీ అంతయుం గల్పుకొనిన దేశమునందు వాయవ్యదిశ యందు పీఠభూములును, అందు పర్వతములును నైరుతిదిశయందు సారవంతమైన భూములును కొన్ని ఇసుకబయళ్లును కలవని చెప్పవలసి యుండును.

వైశాల్యము ౭,౦౦,౦౦౦ చతురపుమైళ్లుండునని అంచనా వేయఁబడినది. ఇందు తురుష్కులు (టర్కీ దేశస్థులు), అరబ్బులు, గ్రీకులు, ఆర్మీనియనులు, టర్కోమెన్ జాతివారు, కురుదులు, సిరియనులు, యూదులు ప్రజలుగ వసించుచున్నారు. డ్రూసీలను క్రైస్తవులు కొలదిగ గలరు. దేశము విలాయతులనఁబడు భాగముల క్రింద విభజింపఁబడి, ఒక్కొక్కటి వేలి (లేక పాషా) చేతఁ బాలింపఁబడుచున్నది. టైగ్రిసునది యూఫ్రటీసునది ప్రవహించుచు దేశమును సస్యానుకూలముగ నొనర్చుచుండ, తొల్లింట నీ ప్రాంతసీమలందే బేబిలోనియా అస్సీరియారాజ్యములును, బైబిలుసంబంధమగు పాలస్తినాదేశమును, ఉండినవి. ఇది గ్రీకులనాగరికతకు స్థానమైయుండినది. హోమరుపండితుఁడు మొదలగు కొందఱు గ్రీకులందలి గొప్పవా రాశియామైనరు నందే జన్మించిరి. ఆయా దేశములు మూడుఁడు

ఏష్యాటిక్కు రష్యా—అనగా ఆసియా ఖండమునందలి రష్యారాజ్య భాగమని యర్థము. (రష్యాదేశము చూడుడు). రష్యా ఐరోపాలోనున్నది. ఏష్యాటిక్కు రష్యాయందు సైబీరియాదేశము, కాకాసియనుప్రావిన్సు (ట్రాన్సు కాకాసియనుప్రావిన్సు) లేక తుర్కుస్థానము నందలి రష్యావారిభాగరాజ్యమును చేరియున్నవి. (వాటిని వేర్వేఱు తావులందు చూడుడు). వైశాల్యము ౬౫ లక్షల చతురపుమైళ్లనియు జనాభా చాల తక్కువయనియు నందురు.

ఏష్యామైనరు (చిన్నఆసియా) — ఇది యొకద్వీపకల్పము. మధ్యధరాసముద్రము బ్లాక్సీలనడుమ నున్నది. మధ్యభాగమున పీఠభూములు, వాటింజుట్టిన పర్వతములు కలవు. కజీలిర్మాకునది పెద్దనదియని చెప్పవలయును. కజీలిర్మాకనిన ఎఱ్ఱనినది యనియర్థము. తొల్లింట దీనికి హాల్యాసునదియని పేరుండెను. పిదపఁ జెప్పఁదగినది సెకేరియానది రెండును బ్లాక్సీలోఁ గలియునదులు. ఇంకను మేయాండరునది, హార్మసునది, సరబత్నది, ఆర్కిపిలెగో సముద్రమునంగలియునదులు. దేశమున శీతోష్ణములు అనుకూలముగ సౌఖ్యతరములై యుండును.

పీఠభూముల ఉపరిభాగము చదునుగ నుండి, అందు వృక్షములు అనునవియే లేక పచ్చికబయళ్లప్రదేశములుగ తమ మందలతోఁ దిరుగుచుండు టర్కోమానులకు పశుగ్రాసము నిచ్చుచున్నవి. కాని అందు బ్లాక్సీవైపేటవాలు గల ఉత్తరపు ప్రదేశమంతయు మహారణ్యమయమై ప్రజలచే వృక్షసముద్రమని చెప్పంబడుచున్నది. అంగోరా ప్రాంతములందు శాలువలు నేయుటకుం బనికివచ్చు పట్టువంటి పొడుగైన బొచ్చుగల మేకలు విస్తారము కలవు. వీని నంగోరామేక లనెదరు. దేశమున వర్తకము ఐరోపా ప్రజల యధీనమై యున్నది. వారిని స్వదేశస్థులు ఫ్రాంకులనెదరు. దేశమున ఇనుప బాటల అనుకూలత బాగుగనేయున్నది.

ప్రజలందు పాలకులగు ముఖ్యులు టర్కీవారు. వారు సున్నీతెగమహమ్మదీయులు. స్వల్పసంఖ్యాకులుగ నున్నారు. గ్రీకులు, ఆర్మేనియనులు, క్రైస్తవులు, గ్రీకుచర్చి, ఆర్మేనియనుచర్చివారు. యూదులు యూధ (జెహోవా) మతస్థులు, దేశప్రజలు. వీరధిక సంఖ్యాకులుగ నున్నారు. కొంచెముమంది పర్షియను మహమ్మదీయులు కలరుగాని వారు షియామహమ్మదీయులౌట టర్కుల యసూయతకుఁ బాత్రులు. వీరు వర్తకపు పనులకు వచ్చియున్నవారు.

దేశము పరిపాలనకు అనటోలియాయనియు (పశ్చిమము), మధ్యభాగమున కరమేనియాయనియు, ఈశాన్యదిశగా రూమ్ అనియు (లేక శివాస్) మూడు భాగములుగ నున్నది. కరమేనియాయందున్న అంగోరా టర్కీరాజ్యమునకంతకును ఇటీవల ప్రజాప్రభుత్వమునకు ప్రధాన ప్రభుత్వకార్యస్థానముగ జేయంబడియెను. సినోపుపురము, ట్రెబిజోండుపురము బ్లాక్సీయందలి రేవుపట్టణములు. తొల్లింట ఇకోనియమ్మనఁబడుచుండిన కొనియాపురము అంగోరాకు దక్షిణముగ నున్నది. కిజిలిర్మాకునది జన్మస్థానము దరినేయున్న శైవాస్పురము రూముదేశమున ప్రధానస్థలము.

సైడ్నస్పైనున్న టార్సస్పురము అపొస్తలు పౌలుగారి జన్మస్థానమని పేరందినతావు. ఇచటికీశాన్యదిశగా టారస్పర్వతములు దాటుటకు సుప్రసిద్ధమగు సిలిషియనగేట్సు కొండలోవమార్గము కలదు. పశ్చిమముననున్న స్మర్నాపురము చాల పెద్దదియు, గొప్ప వర్తకస్థలమునైయున్నది. ఎండించఁబడిన పండ్లు, పట్టు, అంగోరామేక ఉన్ని, మూలికలు వర్తకము

విశేషముగాఁ గలవు. ఇటనుండి లోనికి ఇనుప బాట వేయఁబడినది. ఇస్తంబూల్నగరపు బోస్ఫరసుయొక్క ఆసియా తీరముననున్న స్కూటారీపురము (ఇస్తంబూల్నగరపు తూర్పుపరిసరమై యున్నది). ఇస్తంబూలునకు దక్షిణముగా నున్న బ్రూసాపురము క్రీ. శ. ౧౩౨౬ మొదలు ౧౩౬౬ వరకు ఓటోమాను సామ్రాజ్యమునకు రాజధానిగ నుండినది. అనటోలియాయందు ప్రధానపురము శకేరియానది తీరమున నున్న కుటేయాపురము. కచ్చేరీలున్నతావు.

సైప్రసుద్వీపము, రోడ్సుద్వీపము, సామోస్ పములు, స్కియోద్వీపము (తొల్లింటికియోస్ ద్వీపము), మైటిల్నీద్వీపము (లేక లెస్బోస్ ద్వీపము) ఆర్కిపెలెగోయందు ముఖ్యద్వీపము లీదేశమునకుఁ జెందియున్నవి. (సైప్రసుద్వీపము బ్రిటిషువారిది).

ఏసిటిక్ ఏసిడ్ (Acetic acid) — ఇది అనేక చెట్లనుండిన రసమునందు దొరకు పులుపు. స్వతంత్రముగ దొరకుటయును గలదు. తఱచుగ పొటాషియముతోఁ గాని, కేల్సియము తోఁగాని కలసి దొరకుచుండును. వినిగర్ నందు 3 Percent మొదలు ౧౦ Percent వఱకుఁ గల్గియుండును. దీనిని కఱ్ఱ Destructive distillation వల్ల తీయుచున్నారని తెలిసెడిని. దీనిం గాచిన Acetic ether అగునని చెప్పఁబడినది.

ఏసిడ్ (Acid) — (ఆమ్లము) లాటిన్ భాషాపదమగు Acidus నుండిగల్గిన పదము. సాధారణముగా పులుపునకర్థము చెప్పుదురు. కాని Chemical acids అన Hydrogen salts అయి యుండును. ఏసిడ్‌లు అనేకములు కలవు.

ఏసిడ్కలర్సు (రంగులు)— రంగులు చూడుఁడు.

ఏస్బెస్టోస్ (Asbestos)— ఇది కాలని పదార్థము. నారవుబోలియుండునది. Serpentine రాళ్లతోడను, Magnesia కల యితరజాతి రాళ్లతోడను గలసి భూగర్భమున దొరకును. ఆంగ్ల రసాయనవేత్తలు దీనిని Amphiboles తెగకుఁజెందినవిగఁ జెప్పుదురు. మఱియు వారు "Its value lies in its high melting point, and low conductivity of heat" అనియెదరు. నారవలెనున్న దీనిని బట్టవలెఁజేసి నేసి పెంకులుగఁజేసి, అగ్నిప్రమాదము తర్చుగ గల్గు యంత్రశాలలపై కప్పుటయు Corrosive acids వడకట్టుట, యంత్రశాలలు అగ్నికొలుములు మొదలగు అపాయకర ప్రదేశముల పనిఁజేయువారలకు చేతితొడుగులు, కాలితొడుగులు, దుస్తులు మొదలగునవి చేయుట మొదలగుపనుల కుపయోగించుచున్నారు. ఇది అగ్నివలన దహింపఁబడక, ఎదిరించి అగ్నియాఁకు నిర్లక్ష్యముగనిలచును. ఇక్కాలమున అమెరికా సంయుక్తరాష్ట్రములందు, కెనడాయందు, రష్యాయందు, దక్షిణాఫ్రికాయందు దొరకుచున్నది.

ఏస్బెస్టోస్ సిమెంటు పరిశ్రమ (Asbestos Cement Plates) — ఏస్బెస్టోస్ సిమెంటు ప్లేటులు అను మాటవల్లనే వీనిలో ఏస్బెస్టోస్ (Asbestos) అనఁబడు నారతాయియును, (Cement) సిమెంటుయు నుండునని తెలియుచున్నది. కట్టడపు పరిభాషయందు వీనికి ఎరోన్లిట్, ఆస్బెలిత్, యూరాలిట్, ఇటెర్నిట్, ఫల్గరిట్, కోరానిట్ మొదలగు పేళ్లచే నిది వ్యవహరింపఁబడుచున్నది. మొట్టమొదట ఇండ్లకప్పులు నేయుటకు ఏస్బెస్టోస్ పెంకులు మాత్రమే తయారుచేయఁబడి వాడుకలోనుండెడివి. ఇటీవల నిందులో ననేక రకములు తయారుచేయఁబడుచున్నవి. ఇవి మిక్కిలి

తేలికగానుండును. అగ్నివలన కాలవు. జలము వలన కరుగవు. పొగమంచునకు లొంగవు. మేకులు కొట్టుటకుగాని, మెఱుగుపెట్టుటకుగాని, రంపముతో కోయుటకుగాని పనికివచ్చును. ఏస్బెస్టోస్‌ను సిమెంటుతో మిళితముచేయుట వలన నిట్టిశక్తి వీనికికలిగినది.

ప్రస్తుత ఏస్బెస్టోస్ సిమెంటుతో దృఢమైన పైపుగొట్టములు కూడ చేయఁబడుచున్నవి. గదుల నడుమనడుమ గోడలు గూడ తయారు చేయఁబడుచున్నవి. ఇది కారుగేటెడ్ ఇనుము (Corrugated Iron) నకు ప్రత్యామ్నా వాడుకచేయఁబడుచున్నది. ఏస్బెస్టోస్ సిమెంటు వస్తువులను తయారుచేయు మార్గమతిసులభమైనది. సిమ్మెంటు ఫ్యాక్టరీలయందు ఎంతకావలసియున్నను క్రయమునకు సిద్ధముగానే దొరకును. ఇంక నాస్బెస్టోసును మన పనికుపయోగించుటకు ముందు చిన్నచిన్న శిథిలములుగా పొడిచేయ వలసియుండును. ఈశిథిలముచేయుపని మొదటి పొరలను విడదీయుటకు ఒక Edge Runner Set లో దానిని పెట్టవలయును. తరువాత పెద్ద సన్నికంటినిపోలు Bast stone పై గ్రానైట్ పాత్రములతో ముక్కలు చేయవలెను. నిర్మించుటకు నిశ్చయించిన వస్తుస్వభావము ననుసరించి పదిమొదలు నలువది నిమిషముల వరకు శిథిలముచేయు నీపని యాచరింపఁబడును.

ఈపనియైన యనంతరము మృదంగాకారము గలిగి యొకదానిలో నొకటి యిమిడియుండు ననేకములగు డ్రమ్ములతో నమర్పఁబడియున్న Disintegrator అను యంత్రములోనికి దీనిని చేర్పవలయును. అక్కడ పొరలను వేఱుచేసి మెఱుగుబెట్టుపని సున్నితముగా జరుపఁబడును. వేఱుచేయఁబడిన ఏస్బెస్టోసు (నారరాతి) పొరలు శిథిలములైన పిమ్మట సిమెంటుతోఁగలిపి వలసినంత నీరుచేర్చి Pulp Engine లో పెట్టి ద్రవరూపమైన దానిగా మార్చుదురు. ఆపల్పునకు ఏరంగు కావలసినయెడల ఆరంగు నందులోఁ గలుపుదురు. ఈయంత్రమునుండి దీని Agitating Drum Mixer అనఁబడు నుపయంత్రములలో ప్రవహింపఁజేయుదురు. పైనుదహరించిన యుపయంత్ర గర్భితమగు నీప్రధాన యంత్రమే ఏస్బెస్టోస్ సిమెంటు ఫ్యాక్టొరీకి గుండెకాయ యని చెప్పనొప్పును. దానిపనిమీదనే అక్కడ చేయఁబడు వస్తువుల నాణ్యముమాత్రమే గాక ప్లాంటుయొక్క ప్రధానకార్య ప్రదర్శనమంతయు నాధారపడియుండును. ఈయంత్రమునకు తంత్రి భాగము (Wire part) వెట్ ప్రెస్ (Wet press) భాగము అను రెండు సెక్షనులుండును. తంత్రిభాగమునందు పలువిధములగు జల్లెడ లమర్పఁబడి యుండును. ఆజల్లెడలన్నియు ద్రావకపు పల్పు ముంపఁబడుటకు మరల మీఁది కెత్తఁబడుటకును అవకాశముకలిగియుండును. అవి యెత్తఁబడినపుడల్ల ఆద్రావకమునందలి పలుచని పొరయొకటి వచ్చి, అక్కడ నమర్పఁబడిన విస్తృతమైన రోమపు నాడా (Felt Band) మీఁద పడుచుండును. ఆనాడా రోమముతోఁచేయఁబడిన దగుటచే నీటిని పీల్చివేయును. మిగిలిన స్థూల పదార్థము పొరలుపొరలుగ నేర్పడి కావలసిన దళసరికి వచ్చుచుండును. కావలసిన దళమునకు వచ్చినతరువాత నొకCylindrical Raw Plate సహాయమున మనకుఁగావలసిన పరిమాణముల మేరకుఁ గోయఁబడును. అంచులు కూడ సరిగా కత్తిరింపఁబడును. తయారుచేయఁబడిన చిన్న ప్లేటులను సమమట్టముగల కుప్పలుగావేసి హైడ్రాలిక్ ప్రెస్‌మీదఁ నడిపించి లోననుండునీరు నార్చి వేయుదురు. తయారైన పలకలను నిలువచేయు గదులలోనికి గొంపోయి ౧౨, ౧౮ గంటలకాల మచ్చట నుంచుదురు. Pressing వలన పలకల

యంచులు సరిగా నుండక మోటుగా నుండుటచే తిరిగి వానియంచులు దిద్దితీర్చుట యవసరము. ఈపని చేతితోఁగాని ప్రెస్సులవల్లగాని చేయఁబడవచ్చును. ఇరువది యెనిమిది దినములు స్టోరు రూములోనుంచి రవానాచేయుటకు సిద్ధపరతురు. Asbestos cement ఆరినకొలఁదిని గట్టిపడుచుండును.

ఏస్టెరోయిడ్సు (Asteroids)- జర్మను భాషయందు Aster = నక్షత్రము, Star-eidos = రూపము. సూర్యునివంటి ప్రధాన గోళముం జుట్టి తిరుగుచు దానినుండి వేడి, వెలుతురులం గ్రహించుచుండు భూమివంటి ఆశ్రిత గోళములను Planets అనెదరు. జర్మన్ భాషయందు Planetesయన తిరుగునది యనియర్థము. సూర్యుని జుట్టి తిరుగు Planets లో ముఖ్యమగునవి Jupitor, Saturn, Earth, Mars, Venus, Mercury అనంబడునవి.

ఇవిగాక ఇంకను చిన్నివియగు కొన్ని గోళములు సూర్యునిం జుట్టియె తిరుగు చుండినవి Asteroids అనంబడును. గ్రహములు యందు Mercury, Venus అను వాటికిందప్ప దక్కిన గోళములకు తమ్ముం జుట్టి తిరుగుచుండు ఆశ్రిత గోళములు కొన్ని కలవు. (ఉదా. భూమికి చంద్రుడు). వానికి Satellites (ఆశ్రిత గోళములు) అనిపేరు. లాటినుభాషయందు Satelles =ఆశ్రితులు అనియర్థము.

ఎస్ట్రో ఫోటో మీటర్ (Astro photo meter) - నక్షత్రములనుండి భూమిపై మనకుప్రసరించు వెలుఁగు కొలచునట్టి పరికరము.

ఎస్ట్రోయిడిస్ట్రీ (Asteroidstry) — క్రీ. వె. ౧౮౦౧ సం॥న Piazzi అను నాతఁడు Asteroids ఉన్నట్లుకనిపెట్టెను. ఇక్కాలమున ౫౦౦ లెక్క తేలియున్నవి. Photograph లంకిసి వీటిం గనెదరు. వీట్లయందు కడు చిన్నవిగ మైళ్ల వ్యాసమును మాత్రము గల్గియుండునంతటి చిన్నవట. ఇవి ముఖ్యముగ Mars, Jupitor ల నడుమ నుండెడిని. ఇవి యాది నుండి ప్రత్యేకములుగ నుండినవో, లేక పెద్దగోళముల నుండి వీడి రాలి యిట్లయ్యెనో, లేక పెద్ద గోళములు భిన్నములయి క్షీణించి యింతగా నిలిచి యున్నవో పరిశీలనల వలన ఇంకను తేలకున్నది.

ఎస్ట్రొలేట్రీ (Astrolatry) - నక్షత్రములం బూజించు మత విజ్ఞానము.

ఐ అక్షరమునకుం జెందిన క్రైస్తవ పురుష నామములు —

Iago- హిబ్రూపదము, Supplanter అని యర్థము.

Ian, Iain- స్కాచిపదము,(Same as John) Lord's Grace అని యర్థము.

Ichabod- హిబ్రూపదము, Departed glory అని యర్థము.

Ignatius, Ignace, Inigo- లాటినుపదము, Fiery అని యర్థము. St. Ignatius ఋషిపేరు.

Ilaria, Ilario- లాటినుపదము, Cheerful అని యర్థము.

Immanuel- హి[బ్రూపదము, God with us అని యర్థము. ఇటలీదేశపు రాజులపేరు.

Ingram- ట్యూటానిక్కు నామము, Ing's raven అని యర్థము.

Inigo- (see Ignatius).

Innocent- లాటిన్నామము, Harmless అనియర్థము.

Ira- హి[బ్రూపదము, Watcher అనియర్థము.

Irvin, Irwin, Irving- కెల్టిక్కు పదము.

Isaac, Izaac- హి[బ్రూపదము, Laughter అని యర్థము. దీనినుండి కల్గిన ముద్దుపేరు I-key. అ[బహాం, సారా కుమారుఁడగు Isac మహాత్మునిపేరు.

Isaiah- హిబ్రూపదము, Salvation of Lord అని యర్థము.

Isherwood - నవీన కల్పితపదము

Isidor- [గీకు పదము, Strong gift అని యర్థము.

Israel- హి[బ్రూపదము, Who has seen God అని యర్థము.

Ivan- హిబ్రూపదము, Grace of God అని యర్థము. ఇది John కు రష్యా [పతిరూపము.

Ivo, Ives- ట్యూటానిక్కు పదము, Archer అని యర్థము.

Ivor-ట్యూటానిక్కు పదము, Bow bearer అని యర్థము.

Iwan- Ivan యొక్క రూపాంతరము, నవీనకల్పితపదము.

ఐ అక్షరమునకుం జెందిన క్రైస్తవ స్త్రీల నామములు —

Ianthe - కొందఱు Ian యొక్క స్త్రీవాచక పదమని తలంచుచున్నారు. Ian అన దైవకటాక్ష మని యర్థము.

Ida, Idina - కెల్టిక్కు పదము, సుఖమని యర్థము.

Ide, Idette - ట్యూటానిక్కు పదము, సమృద్ధి యని యర్థము.

Idonea - ట్యూటానిక్కు పదము, ఎప్పుడూ పని చేయుచుండునది యని యర్థము.

Ierne - ఐరిషు పదము.

Imogen, Imogene - ఆంగ్లోశాక్సనుపదము.

Ina - [గీకు పదము. పరిశుద్ధ మని యర్థము. Agnes యొక్క మారురూపము. Inas, Ines, Inez అను నవి స్పానియా భాషా రూపక స్త్రీ వాచక పదములు.

Ingunna - ట్యూటానిక్కు పదము. Ing సంబంధమగు పడుచు అని యర్థము.

Inna, Ino, Ione - నవీన కల్పిత పదములు

Irene, Eirene - [గీకుపదము, శాంతి యని యర్థము. ఏథెన్సు ([గీసుదేశము) లోని ఒక తలిదం[డులు లేని బీదబాలిక, రూపవతి, గుణవంతురాలు. ఈమెను నాల్గవ లియో చ[కవర్తి పరిణయమయ్యెను. ఆమె పేరని తలంపఁ బడుచున్నది. పరిణయము ౭౬౯. ఈమె ౮౦3 లో చనిపోయెను.

Iris, Iras - [గీకు పదములు, [గీసుదేశపు దేవత పేరు.

Isa, Iza - ట్యూటానిక్కు పదము, ఇనుమ (లోహము) ని యర్థము.

Isabel, Isabella, Isabelle, Isobl, Isabeau, Isabelita, Izabella - హిబ్రూ పదములు, దైవ[పమాణమని యర్థము. దీని నుండి గల్గిన ముద్దు పేరులు. Isa, Bel, Bella, Tib, Tibble. (Isabella అను పేరు స్పానియాదేశపు రాణి పేరు. ఈమె Ferdinand రాజుగారి పత్ని).

Isadore, Isidore, Isadora, Isidor - గ్రీకు పదములు, బలమగు ఈవి లేక బహుమాన మని యర్థము.

Ivanna - హిబ్రూపదము, దేవుని కటాక్షమని యర్థము. John యొక రష్యాభాషా రూప పదమగు Ivan యొక్క స్త్రీ వాచకపదము

Ivy, Ivie - ఉత్పత్తి అర్థములు, తెలియవు. పూలభాషయందు మైత్రి యని యర్థము.

Ivory - ఐరిషుపదము, ఏనుగు దంతమును బోలిన తెలుపని యర్థము.

ఇంద్రాలి గోత్రము — గర్గఉపగణము చూడుడు.

ఐ. ఓ. యూ. (I. O. U.) — వాణిజ్య సంబంధ పరిభాషాపదము. I. O. U. ఇది I owe you (నేను నీకు బాకీ యున్నాను) అనుదానికి గుర్తు. దీనికి స్టాంపు మొదలగునవి లేవు. ఇనను ప్రోనోటువలె వ్యాజ్యమున కర్హమగును. మొత్తము, వడ్డీ, తప్పీల్లు; తీర్మాన విధానము, సంతకము ఇం దవసరములు.

ఐకనోగ్రాఫీ (Ikonography) — పటములందు దైవలక్షణములుసహా దేవతా రూపములను చిత్రింపఁబడెనేని, ఆపటమునకు Ikon అని పేరు. అట్టి విద్యకు లేక శాస్త్రమునకు Ikonography అనియెదరు.

ఐకమత్యమానందమునకు దగ్గర మార్గము — ఆంధ్రలోకోక్తి.

ఐక్యవాది శైవము — ఇది చతుర్దశ శైవ, భేద మతములలో నొకటి (చూడుడు.) ఈమతమునందు శివసమవాది శైవమునందువలెనే మలత్రయము, పదార్థత్రయము వివరింపఁబడినవి. (శివసమవాదిశైవము చూడుడు.) మఱియు నీమతమునందు మాయయనునదియు, కర్మయనునదియు నధికముగఁ జెప్పఁబడినది. విశేషదీక్షను గురునివలనఁగైకొని శివార్చన మొనరించుచుండిన అధ్వ (మార్గము) శుద్ధిగల్గి నిర్వాణము సిద్ధించును. అనఁగా కర్మనిగ్రహమును (ముక్తి) పొందనగునందురు.

ఐగుప్తు దేశము (Egypt) — దీనిని పిరమిడ్డుగలప్రదేశము (Land of Pyramids) అనియు, Land of Pharos అనియు, నైలు లేండ్ (నీలానదీభూమి) అనియు వాడుచుండుట కలదు. ఇది ఆఫ్రికా ఖండములోని దేశము.

ఐటికిగోత్రము — ఔతథ్యఉపగణము చూడుడు.

ఐడియోగ్రాఫీ (Idiography) — సంతకము, ట్రేడుమార్కు, లాంఛనము (Coat of Arms) మొదలగు గుర్తుచిహ్నములను Idiograph అనియెదరు. దీని గురుతు అని యర్థము. వీట్ల లక్షణధర్మములు మొదలగు సర్వస్థితులంగూర్చిన కళ.

ఐడియలిజము (Idealism) — "Objects are not there till they are thought". "ఒకపదార్థమునుగూర్చిన జ్ఞానము బయల్పడకపూర్వ మాపదార్థమే లేదు" అను నమ్మకము లేక సిద్ధాంతము.

ఐతాయువు మగధబార్హద్రథసంతతి క్షత్రియుఁడు, తండ్రి శ్రుతశ్రవుఁడు, పితామహుఁడు మార్జాలి, పుత్రుఁడు నిరమిత్రుఁడు.

ఐతికాయనగోత్రము జమదగ్ని వత్సఉపగణము, కపిఉపగణము చూడుడు.

ఐతిశాయన గోత్రము — జమదగ్ని వత్స ఉపగణము, నిధ్రువ ఉపగణము, వీతహవ్య లేక యాస్కగణము చూడుడు.

ఐదువ — ౧. మంగళ సూత్రము, ౨. పసుపు, 3. కుంకుమ, ౪. గాజులు,